రామాయణం

వాల్మీకి రామాయణము-అరణ్య కాండ



ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్
www.freegurukul.org

సదాశివ సమారంభాం

గురు దక్షిణామూర్తి

గురు వేదవ్యాస మహర్షి

గురు శుక మహర్షి

గురు నారద మహర్షి

గురు వాల్మీకి మహర్షి

గురు శ్రీకృష్ణ

శంకరాచార్య మధ్యమాం


గురు దత్తాత్రేయ

గురు బాబాజి

గురు గౌతమ బుద్ధ

గురు ఆదిశంకరాచార్య

గురు రామానుజాచార్యులు

గురు జ్ఞానేశ్వర్

గురు రవిదాస్

గురు కబీర్ దాస్

గురు చైతన్య మహా ప్రభువు

గురు నానక్

గురు రాఘవేంద్ర స్వామి

గురు వీరబ్రహ్మేంద్ర స్వామి

యోగి వేమన

అస్మదాచార్య పర్యంతాం


గురు త్రైలింగ స్వామి

గురు లాహిరి మహాశయ

గురు రామకృష్ణ పరమహంస

అమ్మ శారదా దేవి

గురు వివేకానంద

గురు సాయిబాబా

గురు అరబిందో

గురు రమణ మహర్షి

గురు యోగానంద

గురు భక్తివేదాంత ప్రభుపాద

గురు మళయాళ స్వామి

గురు విద్యాప్రకాశానందగిరి

గురు చంద్రశేఖర పరమాచార్య

వందే గురుపరంపరాం..

Free Gurukul

"ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్" ద్వారా విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందించే సేవా కార్యక్రమంలో బాగంగా ఈ పుస్తకాన్ని భారత ప్రభుత్వపు వెబ్ సైట్(డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా) నుంచి సేకరించి అందిస్తున్నాము. ఇందుకు మేము వారికి కృతజ్ఞత తెలియచేసుకుంటున్నాము.

సాయి రామ్ వారి సేవల విస్తరణలో బాగంగా ఈ ఫౌండేషన్ స్థాపించబడినది. ఈ స్వచ్చంద సంస్థ ద్వారానే అన్ని సేవలు అందించబడును. ఇటువంటి పుస్తకాలు మీరు వ్రాసినట్లయితే (లేక) సేకరిస్తే మాకు తెలియచేయండి. మేము ప్రతి విద్యార్థికి ఉచితంగా అందేలా చేస్తాము, తద్వారా ఉన్నత విలువలు, నైపుణ్యాలు కలిగిన విద్యార్థులను మన దేశానికి అందించవచ్చు. మాతో కలిసి నవ భారత నిర్మాణ కార్యక్రమంలో పనిచేయుటకు, భాగస్వామ్యం అగుటకు ఆసక్తి ఉంటే సంప్రదించగలరు.

ఈ గ్రంధాలను ఉచితంగా ఆన్ లైన్ లో చదువుటకు, దిగుమతి(డౌన్లోడ్) చేసుకొనుటకు గల మార్గాలు:

1) భారత ప్రభుత్వపు వెబ్ సైట్: http://www.new.dli.ernet.in
2) ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ వెబ్ సైట్ : www.freegurukul.org
3) సాయి రామ్ వెబ్ సైట్ : https://sites.google.com/site/sairealattitudemanagement
4) మొబైల్ ఆప్: Free Gurukul

గమనిక: భక్తి,జ్ఞాన,ధర్మ ప్రచారార్థం ఉచితంగా eBook రూపంలో భారత ప్రభుత్వపు డిజిటల్ లైబ్రరీ సహాయంతో ఇవ్వడం జరిగింది. ఇది లాభార్జన దృష్టిలేని ఉచిత సేవ. ఈ సేవలో అంతర్జాలంలోని(ఇంటర్నెట్) లైసెన్సు / కాపీరైటు అభ్యంతరాలు లేనివి అనుకొన్న పుస్తకాలను గ్రహించటం జరిగినది. అనుకోకుండా ఏవైనా అభ్యంతరకరమైనవి ఉన్నచో మాకు తెలుప మనవి, వాటిని తొలగించగలము అని మనవి చేసుకొంటున్నాము.

Website: www.freegurukul.org Mobile App: Free Gurukul email: support@freegurukul.org
Facebook: www.facebook.com/freegurukul Help Line / WhatsApp: 904 202 0123

" మన లక్ష్యం: విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య అనేది ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందరికి అందించబడాలి "

ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ – Free Gurukul Education Foundation

సర్వం పరమాత్మ పాద సమర్పణమస్తు

భారత ప్రభుత్వపు వెబ్ సైట్ - డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా

http://www.new.dli.ernet.in

అతి విశిష్టం ఈ దానం!

స్వామి వివేకానంద

"దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం" అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.

రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని జళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజూ పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!

మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, జవసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!

ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన 'ఇచ్ఛ' (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. "నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది" అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖

మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014

SREEMATH ANDHRA VALMIKI

RAMAYANAMU

ANDHRA VALMIKI

VASUDASA SWAMY

ARANYA KANDAMU

A LITERAL METRICAL TRANSLATION OF

VALMIKI'S SANSKRIT RAMAYANAM

by

VAVILICOLANU SUBBA ROW,

alias VASUDASA SWAMY

late Telugu Pandit, Presidency College, Madras,

AND THE AUTHOR OF

Sree Kumarabhyudayam, Sree Kausalya Parinayam,
Bhagavad Gita (Dwipada), Sree Krishna Leelamritamu,
Krishnavatara Thathwamu Subhadra Vijaya Natakamu,
&c., &c., &c.,

WITH AUTHOR'S OWN COMMENTARY

CALLED

MANDARAM

IMPROVED SECOND EDITION

PUBLISHED BY

Sree Kodanda Rama Sevaka Dharma Samajam,

ANGALAKUDURU - TENALI

1954

(ALL RIGHTS RESERVED)

శ్రీరస్తు

శ్రీ ముద్రాంధ్ర వాల్మీకి రామాయణము

విషయసూచిక

సర్గసంఖ్య	ఆరణ్యకాండము	పుట సంఖ్య
1.	మందరవ్యాఖ్యానారంభము	1
	శ్రీరాముఁడు దండకారణ్యముఁ జొచ్చుట	4
	మునులు తమ్ము రక్షింప శ్రీరామునిఁ బ్రార్థించుట	11
	న్యాస వివరణము	13
	రాజలక్షణము—మారుతాది వ్రతవివరణము	18
	భగవద్దేశవాసము తరణోపాయ మనుట భగవదనుగ్రహమే రక్షణోపాయ మనుట	21
	సిద్ధసాధన వివరణము	27
2.	విరాధుండు సీత నెత్తికొనిపోవుట	28
	రాజ్యశ్రీహరణముకంటె సీతాహరణ మెక్కుప దుఃఖము కలిగించె ననుటచే రాజ్యహరణము కొంచెమైన దుఃఖము కలిగించెఁ గదా? అయోధ్యాకాండమందుఁ దనవలనఁ బరులకుఁ గలిగిన దుఃఖమునకై తాను దుఃఖించెను గాని రాజ్యము పోయెనని దుఃఖింప లేదని చెప్పఁ బడెనే అది యెట్లు?	
	ఆపదలందు ధైర్యము సజ్జనలక్షణమని నీతిశాస్త్రముండ శ్రీరామచంద్ర మూర్తి యేల యేడ్చెను?	36
	కైక విషయమందు ముప్పురు ప్రసన్నులు గారు. నిష్ఠురములాడు చుండినవారే. ఏల?	38
3.	రామలక్ష్మణులు విరాధుని వధించుట	41
4.	విరాధుఁడు లక్ష్మీభక్తుఁ డనుటను గుఱించి విరాధుఁడు శ్రీరామునకుఁ దనశాపవిధంబు నెఱిఁగించుట	45
5.	సీతారామలక్ష్మణులు శరభంగాశ్రమమునకుఁ బోవుట	52
	శరభంగుఁడు శ్రీరామునితో నింద్రుని రాకకుఁ గారణంబుఁ జెప్పుట	56
	వానప్రస్థుఁడు తానై శరీరమువిడుచుట యాత్మహత్యగాదు—అనుటను గుఱించి	60
	అర్చిరాదిమార్గవివరణము	61

సర్గసంఖ్య	ఆరణ్యకాండము	పుట సంఖ్య
6.	మునీంద్రులు శ్రీరామునితో దమ కష్టంబులు చెల్పి శరణుఁ జొచ్చుట	63
	వైఖానస శబ్ద విచారము	64
	ఆనన్యత్వ వివరణము	72
	శ్రీరాముఁడు మునుల కభయం బొసంగుట	73
	శ్రీరామపసవాసమున కాశ్రితరక్షణము ముఖ్యకారణమా ? పితృవాక్య పరిపాలనమా ?	74
7.	శ్రీరాముఁడు సుతీక్ష్ణాశ్రమమునందుఁ జేరుట	77
	మానసస్నాన మహిమ	77
8.	భగవదారాధన విభవము	82
9.	సీతాదేవి శ్రీరామునకు హితోపదేశము చెయుట	89
	సీత శ్రీరామునకు స్త్రీసాంగత్య దోషమును దెలుపు నితిహాసముఁ జెప్పుట	94
10.	శ్రీరాముఁడు సీతకు నాశ్రితరక్షణము పరమధర్మంబని చెప్పుట	101
11.	ప్రణవార్థ విచారము	111
	మాండకర్ణి వృత్తాంతము భర్మభృతుఁడు శ్రీరామునకుఁ దెలుపుట	118
	శ్రీరాముఁ డగస్త్యాశ్రమంబునకుఁ బోవ సుతీక్ష్ణుండే యనుజ్ఞ గొనుట	123
	భగవత్పూజకుఁ బనికివచ్చు పుష్పాదుల వివరణము	126
	శ్రీరాముఁడు లక్ష్మణునకుఁ బాతాళస్వర్గ చింత్రం జెప్పుట	127
	శ్రీరాముఁ డగస్త్యాశ్రమముఁ జూచుట	132
12.	శ్రీరాముఁ డగస్త్యునకుఁ దనరాకఁ దెలుప లక్ష్మణుఁ బంపుట	136
	శ్రీరామలక్ష్మణు లగస్త్యాశ్రమంబులోనికిఁ బోవుట	137
	అగస్త్యాశ్రమములోని బ్రహ్మోదిస్థానవిషయిక చర్చ	139
	సీతారాములక్ష్మణు లగస్త్యు డర్చించుట	141
	అతిథిపూజావిచారము	142
	అగస్త్యుఁడు శ్రీరామునకు వైష్ణవాయుధంబులు సమర్పించుట	146
13.	అగస్త్యుఁడు శ్రీరామునితో సల్లాపంబు లాడుట	147
14.	శ్రీరాముఁడు జటాయువుం జూచుట	154
15.	సీతారాములక్ష్మణులు పంచవటిఁ బ్రవేశించుట	159
	లక్ష్మణుఁడు పంచవటిఁ బర్ణశాల నిర్మించుట	166
	పంచవటి	168
16	లక్ష్మణుఁడు హేమంతఋతువు వర్ణించి యన్నకుఁ జెప్పుట	170
17.	శూర్పణఖ శ్రీరామునిఁ జూచుట	186

సర్గసంఖ్య	ఆరణ్యకాండము	పుట సంఖ్య
	శ్రీరాముఁడు శూర్పణఖకుఁ దమ వృత్తాంతముఁ జెప్పుట	190
	శూర్పణఖ శ్రీరాముని మోహించుట	192
18.	లక్ష్మణుఁడు శూర్పణఖ ముక్కు చెవులు కోయుట	201
19.	ఖరుఁడు శూర్పణఖ వికృతవేషమును జూచి కోపించుట	203
	శూర్పణఖ ఖరునకు సీతారామలక్ష్మణుల వృత్తాంతముఁ జెప్పుట	205
	ఖరుండు పదునల్వురు రాక్షసుల శ్రీరాముని మీఁదికిఁ బంపుట	216
20.	శ్రీరాముఁడు పదునల్వురు రాక్షసులఁ జంపుట	219
21.	శూర్పణఖ ఖరుని రాముని మీఁదికి యుద్ధమునకుఁ బోవఁ బ్రేరించుట	223
22.	ఖరుఁడు సేనతోడ శ్రీరామునిమీఁదికి యుద్ధమునకుఁ బోవుట	225
23.	ఖరునకు దుశ్శకునంబు లగుట	230
24.	రాముఁడు లక్ష్మణునకు దుర్నిమిత్తశకునంబులఁ జూపుట	235
	శ్రీరాముఁడు సీతాలక్ష్మణుల గుహనుండఁ బనిచి యుద్ధసన్నద్ధుఁడగుట	237
	ఖరసైన్యము రామునిం జూచుట	242
25.	ఖరుఁడు సేనతోడ శ్రీరాముఁ దాఁకుట	244
	శ్రీరాముఁడు ఖరసేనను నుఱుమాడుట	246
26.	దూషణుఁడు శ్రీరామునితో యుద్ధముఁ జేసి చచ్చుట	253
	కాలకార్ముకాది సేనాపతులు పన్నిద్దఱు శ్రీరామునిచేఁ జచ్చుట	256
27.	త్రిశిరుండు శ్రీరామునితోఁ బోరి చచ్చుట	258
28.	ఖరుఁడు శ్రీరామునితో రణం బొనర్చుట	261
	ఖరుఁడు శ్రీరామకవచంబు ఛేదించుట	264
29.	ఖరుని శ్రీరాముఁడు నిందించుట	266
30.	ఖరుఁడు శ్రీరాముచే హతుం డగుట	278
	మహర్షులు శ్రీరామునిఁ బ్రశంసించుట	280
	సీతాలక్ష్మణులు శ్రీరాముఁ జేరవచ్చుట	282
31.	అకంపనుఁడు రావణునకు ఖరాదిపృత్తాంతముఁ జెప్పుట	288
	అకంపనుఁడు రావణునకు శ్రీరాము పరాక్రమంబు వర్ణించి చెప్పుట	292
	అకంపనుఁడు రావణునితో సీతాపహరణము శ్రీరామ వధోపాయంబుగఁ జెప్పుట	300

సర్గసంఖ్య	ఆరణ్యకాండము	పుట సంఖ్య
	రావణుఁడు మారీచుం జూడబోవుట	309
	మారీచుఁడు రావణునకు శ్రీరామునితోడి విరోధంబు పలదని చెప్పుట	310
32.	శూర్పణఖ లంక కేగి రావణుఁ జూచుట	314
33.	శూర్పణఖ రావణు నిందించుట	320
34.	శూర్పణఖ రావణుతో శ్రీరాముని వర్ణించి చెప్పుట	329
	శూర్పణఖ రావణుతో సీతను వర్ణించి చెప్పుట	331
35.	రావణుఁడు రహస్యంబుగ మారీచాశ్రమంబునకు బోవుట	336
36	రావణుఁడు మారీచుతో జనస్థాన వృత్తాంతముఁ జెప్పుట	344
	రావణుఁడు మారీచుని బోడుపడ వేఁడుట	348
37.	మారీచుఁడు రావణునకు శ్రీరాముని బలపరాక్రమములు దెల్పుట	350
38.	మారీచుఁడు రావణుతో శ్రీరామునిచేఁ దానుబడిన పాట్లు దెలుపుట	357
39.	మారీచుఁడు రావణుతోఁ దాను రాముని బారిబడి తప్పించుకొన్న విధముఁ దెలుపుట	364
40.	రావణుఁడు మారీచునిఁ బరుషంబు లాడి బలాత్కరించి తోడుపడ సంగీకరింపఁ జేయుట	370
41	మారీచుఁడు రావణు నిందించుట	375
42.	రావణ మారీచులు పంచపటికిఁ బ్రయాణ మగుట	380
	మారీచుఁడు మాయామృగం బగుట	382
43.	జానకి మాయామృగంబును జూచుట	384
	సీత మాయామృగంబును బట్టితెమ్మని కోరుట	386
	శ్రీరాముఁడు లక్ష్మణునకు సమాధానముఁ జెప్పుట	389
	శ్రీరాముఁడు లక్ష్మణునిఁ బారిపు మాయయేని మాయామృగం బవశ్యవధ్యంబని చెప్పుట	392
44.	శ్రీరాముఁడు మాయామృగము వెంటఁ బోవుట	397
	శ్రీరాముని బాణముచే మారీచుఁడు 'హా లక్ష్మణా' యని యఱచి చచ్చుట	400
45.	సీత లక్ష్మణుని రామునకు సహాయుండుగఁ బొమ్మనుట	405
	సీత లక్ష్మణునిఁ గోపించి పలుకుట	406
	లక్ష్మణుఁడు సీతకు సమాధానముఁ జెప్పుట	408
	సీత లక్ష్మణుని నిష్ఠురంబులు పలుకుట	410

సర్గసంఖ్య	ఆరణ్యకాండము	పుట సంఖ్య
	లక్ష్మణుఁడు సీతపైఁ గోపించి రాము నొద్దకుఁ బోవుట	413
46.	రావణుఁడు యతివేషము ధరించుట	418
	సన్న్యాసివేషాదుల గుఱించి	419
	రావణుఁడు యతివేషంబున సీతయొద్దకు వచ్చుట	423
	సీత యతివేషంబున నున్న రావణు సత్కరించుట	429
47.	సీత మాయాయతికిఁ దన వృత్తాంతముఁ జెప్పుట	434
	రావణుఁడు సీతకుఁ దన వృత్తాంతంబు జెప్పి యామెను దురుక్తులాడుట	441
	సీత రావణు నిష్ఠురంబులు పలుకుట	443
48.	సీతకు రావణుఁడు తన స్వరూపముఁ జూపి భయోక్తులాడుట	451
	సీత రావణు నిందించుట	458
49.	రావణుఁడు సీతను బలాత్కారముగ నెత్తికొనిపోవుట	461
	సీత రామలక్ష్మణులఁ బెనొ్కొని యేడ్చుట	468
	సీత జటాయువుం జూచి పలవించుట	472
50.	జటాయుపు రావణుని దూషించుట	474
51.	జటాయు రావణుల యుద్ధము	482
	రావణుని జటాయువు పరుషోక్తు లాడుట	486
	రావణుఁడు జటాయువు రెక్కలు నఱకుట	490
52	సీత రామలక్ష్మణులఁ గూర్చి యాక్రోశించుట	491
	రావణుఁడు సీత నెత్తుకొని పరువెత్తుట	495
53.	సీత రావణు నిందించుట	502
54.	సీత తన యాభరణంబులు కపులమీఁదఁ జల్లుట	507
	రావణుఁడు సీతతో లంకఁ జొచ్చుట	509
	రావణుఁడు జనస్థానమునకుఁ గాపు పంచుట	511
55.	రావణుఁడు సీతకుఁ దన సౌధంబుఁ జూపుట	513
56.	సీత రావణునిఁ బరుషోక్తు లాడుట	522
	రావణుఁడు సీతమీఁద రాక్షసస్త్రీల కావలి యుంచుట	530
57.	రాముఁ డపశకునములఁ గని పరితపించుట	536
	రాముఁడు లక్ష్మణుఁ జూచి సీతఁ దలంచి దుఃఖించుట	538
58.	సర్గము	

సర్గసంఖ్య	ఆరణ్యకాండము	పుట సంఖ్య
59.	రాముఁడు లక్ష్మణుని సీతను విడిచి యేల వచ్చితివని యడుగుట	544
	రాముఁడు లక్ష్మణునితో నతఁడు సీతను విడిచి వచ్చుట తగనిపని యని చెప్పుట	547
60.	రాముఁడు పర్ణశాలలో సీత లేమిఁ గని దుఃఖించుట	550
	రాముఁడు సీతను వెదకుట	553
61.	లక్ష్మణుఁడు రామునకు సమాధానము జెప్పుట	567
62.	రాముఁ డున్మత్తుపలె దుఃఖించుచు సీతను రోయుట	570
	రాముఁడు లక్ష్మణుని సయోధ్యకుఁ బొమ్మనుట	573
63.	రాముని శోకమునుగూర్చి	574
64.	అడవిమృగములు రామునకు సీత పోబడి సూచించుట	584
	రాముఁడు సీతాదేవి భూషణాదుల నేలపైఁ జూచుట	588
	రాముఁడు దేవతలపైఁ గోపించి జగత్సంహారముఁ జేయఁ బూనుట	591
65.	లక్ష్మణుఁడు శ్రీరాముని శాంతునిఁ జేయుట	597
66.	సర్గము	602
67.	రాముఁడు లక్ష్మణు వాక్యంబుల శాంతుఁడై సీతను వెదకుట	607
	రామలక్ష్మణులు జటాయువును జూచుట	609
	జటాయువు రామునకు సీతాపహరణ వృత్తాంతముఁ జెప్పుట	613
	జటాయు దుస్స్థితికి రాముఁడు దుఃఖించుట	611
68.	జటాయువు రామునకు సీతావృత్తాంతము సవిస్తరంబుగఁ జెప్పుట	614
	జటాయు మృతికి రాముఁడు శోకించుట	618
	రాముఁడు జటాయువున కగ్నిసంస్కారాదులు చేయుట	623
69.	లక్ష్మణుఁ డయోముఖిని విరూపఁ జేయుట	662
	రామలక్ష్మణులు కబంధుని చేఁజిక్కుట	628
70.	రామలక్ష్మణులు కబంధుని బాహుపులు నఱకుట	632
	లక్ష్మణుఁడు కబంధునకుఁ దమ వృత్తాంతముఁ జెప్పుట	634
71.	కబంధుఁడు రామలక్ష్మణులకుఁ దన వృత్తాంతముఁ జెప్పుట	635
72.	కబంధుఁడు స్వస్వరూపంబు నొందుట	640
	కబంధుఁడు రామునకు సుగ్రీవునితో మైత్రి చేసికొనఁ జెప్పుట	641
73.	కబంధుఁడు రామునకుఁ బంపామార్గంబుఁ జెప్పుట	644

సర్గసంఖ్య	ఆరణ్యకాండము	పుట సంఖ్య
	కబంధుఁడు రామునకుఁ బంపాసరస్సు పర్ణించి చెప్పుట	646
	కబంధుఁడు రామునితో శబరిక దర్శన మిమ్మని చెప్పుట	648
74.	రామలక్ష్మణులు శబరిం జూచుట	652
	ఆహారపదార్థ విచారము	653
	శబరి రామలక్ష్మణులకు మతంగాశ్రమముసుండలి వింతలు చూపుట	659
	శబరి (భక్తిసంజీవని సముద్ధృతము)	662
	అంతేవాసి లక్షణము	681
	గురులక్షణము	692
	దీర్ఘబంధువగు గురువు లక్షణము	694
75.	రామలక్ష్మణులు పంపాతీరంబుఁ జేరుట	695
	ఆరణ్యకాండాంత పద్యములు	700
	గద్యము	702

శ్రీరామసేవ

శ్రీః.

శ్రీ సీతా లక్ష్మణ భరత శత్రుఘ్న హనుమత్సమేత శ్రీరామచన్ద్రపరబ్రహ్మణే నమః

శ్రీమతే రామానుజాయ నమః

శ్రీ శారదాయై నమః

శ్రీ హయగ్రీవ ప్రసన్న

శ్రీమదాంధ్రవాల్మీకిరామాయణము

సవ్యాఖ్యానము

ఆరణ్యకాండము

నారాయణ ! కరుణా
ధీనా ! దీనార్తిహరణ ! ధీమజ్జన ర
క్షానియమా ! యపవర్గ వి
ధానక్షమ ! యెంటిమిట్ట ! దశరథరామా !

మందరము

వ్యాఖ్యానారంభము

శ్రీరామచంద్ర ప్రభో పాహి పాహి !

సీ. తనపాదభక్తుల తనయునిగాఁజేసెఁ, జేట్లూరి నరసింహ శిష్యుఁజేసె
దయ దీనిఁ దా నంకితంబుగా గ్రహియించె, జగములఁ దనకీర్తి నెగడఁజేసె
మందరభారంబు మహిమతో వహియించె, జనితవిషంబును సమయఁజేసె
వానుదానుని దాను వానుగాఁజేసెఁ బ్రజలందుఁ దనభక్తిఁ బ్రబలఁజేసెఁ

గీ. తనదు నీ గ్రంథమునకును దాన వ్యాఖ్య
గరిమ వ్రాయించుకొన వనకాండమునకు
వాసుదానునిచే దర్భ బ్రహ్మశరము
చేసి యప్రతిహతముగఁ జేసినట్లు.

తే. గీ. అలసించుట నొండె మాంద్యమున నొండె
నించుక యుపేక్ష చేసితినేని లెమ్మా
టంచుఁ బేర్వెట్టి లేపెడి యవనితనయ
రామచంద్రుఁడు గలుగ నా కేమిభయము ?

శ్రీనారాయణ=లక్ష్మీవిశిష్టుఁడవైన నారాయణా ! ఇచ్చట నీ నారాయణ శబ్దము ద్వ్యయములోనిది, కేవలనారాయణుఁడైనచో హితబుద్ధిచేనైనను దనయాజ్ఞ నుల్లంఘించి యపరాధులైనవారిని "న క్షమామి" నేను క్షమింపను. "క్షీపామ్యజస్ర మశుభా నాసురీష్వేవ యోనిషు" శాశ్వతముగా నసురయోనులందే పడవేసెదను. అని తండ్రియందువలె శిక్షకత్వమే యుండును. ఆయన యామాట లనఁగానే "దేవ్యా కారుణ్యరూపయా" యన్నట్లు మూర్తీభవించిన దయ యగు శ్రీదేవి ప్రక్కనే యుండి చేతిని బట్టుకొని 'యేమి నాథా ! మీరిట్టులనెదరు. హేయగుణరహితులకు– కల్యాణగుణసహితులకు నగు మీ వాక్కున నిట్టి కఠినోక్తులు రావచ్చునా ! తప్పుచేసినవారి నెల్ల దండింపఁ బూనిన లోకమునఁ దప్పుచేయని వారెవ్వరు ? అందఱిని శిక్షింపఁబూనిన మీరు రక్షించునది యెవరిని ? ఎవనియం దేమి మేలి గుణమున్నదో అది యాధారము చేసికొని వానిని రక్షింతునా యని మీరు సద్గుణ ములను వెదకవలయునుగాని యెవఁ డేమి తప్పు చేసెనో యని వెదకి యా మాత్ర మున వాని దండింపఁ బూనరాదు. దండము తమోగుణ భూయిష్ఠునకుఁదగును గాని శుద్ధసత్త్వగుణైక నిష్ఠ గలిగి జగద్రక్షాకార్యమే కృత్యముగా నుంచుకొనిన మీకుఁ దగినదికాదు. ఇంతకు నీ యపరాధము చేసినవారెవ్వరు ? నీ బిడ్డలుగారా ? మీ యంశ సంభూతులుగారా ? 'అహం స్మరామి – అహం సర్వభూతేభ్యో దదామి – అహం సర్వపాపేభ్యో మోక్షయిష్యామి' యనిన మీ వాక్యములను స్మరించి రక్షింపు"మని సామ్యునిఁ జేయును.

కరుణాధీనా = అన్ని గుణము లాయనకు వశములై యాయన సంకల్పము ప్రకారము వర్తించును. కరుణకు మాత్రమే యాయన వశపడి యది యాడించినట్లు లాడుచుండును. కావున నాయన కరుణ కధీనుండయ్యెను. "ఏవం సంసృతి చక్రకే భ్రామ్యమాణే స్వకర్మభిః, జీవే దుఃఖానులే విష్ణోః కృపా కాప్యుపజాయతే" ఈ విధ ముగ సంసార చక్రమందుఁ దగులుకొని తన కర్మములచే దిమ్మతిరుగుచు దుఃఖముచే గలవరపడుచున్న జీవులను చూచి విష్ణువునకుఁ గృపకలుగును. ఈ విధముగ జగ త్సృష్టికి, రక్షకు, సంహారమునకుఁ గరుణయే కారణము. అంతియకాదు– అటుల

కరుణకు వశుఁడైనవాఁ డేమి చేయు ననిన:—సీనా ర్తిహరణ=కష్టదశయందుండువాని బాధను హరించువాఁడా? ఇతరుల దుఃఖమును బోఁగొట్టుట దయచేతనే కదా. బాధ వచ్చిన పిమ్మట దీనులేడ్చిన నపుడు రక్షించునే గాని నిజముగా దయగలవాఁడైనచో బాధరాకయుండఁ జేయుట యుత్తమపక్షము గదా. అట్టులుచేయును. ధీమజ్జన రక్షా నియమా=బుద్ధిమంతుల రక్షించు నియమము గలవాఁడా! తన కనుకూలముగ వర్తించు వారికి నాపదరాకుండఁ గాపాడును. తక్కినవారు మొఱపెట్టినపుడు కాపాడును. ఆయన యేమి మేలుచేయును. ఎట్లు కాపాడునందురా! అపవర్గ విధానక్షమ=మోక్ష మిచ్చుటయందు శక్తిగలవాఁడా! మరల జనన మరణములకు వచ్చి సంసారములో పడి పరితపింపకుండునట్లు మోక్షమిచ్చును. ఇంతటి మేలుచేయువాఁడు మఱి యెవ్వఁడు లేఁడుగదా. ఇంతకంటె మేలు లేదుగదా. నే నాయన నాశ్రయించినఁగదా మోక్షమిచ్చును. ఎక్కడనో మనకు గోచరుఁడుగాక వైకుంఠములోను బాల సముద్రములో నుండువానిని నేనెట్లు లాశ్రయింపఁగలను? ప్రజలయం దనురాగము కల వాఁడైనచో వారికి సులభసాధ్యుఁడుగా నుండవలయునుగాని యెక్కడనో గహన ప్రదేశమునఁ గానరాకయుండి మీరిక్కడికి రండని నివరుపోఁగలరు? దయగల వాని లక్షణ మిదియా యనరాదు. ఒంటిమిట్ట దశరథరామా = భక్తులకు సులభుఁడై కనులకు గోచరించుచు నొంటిమిట్టయందు దశరథరాముఁడై సాక్షాత్కరించి యున్నాఁడు. ఇంతకంటెను సౌలభ్య మెందుఁగలదు. దశరథరామా=దశరథుని కుమా రుఁడవైన రామా యని మధ్యమపదలోపసమాసముగ నైనఁ జెప్పవచ్చును. దశరథునియొక్క రాముఁడని శేషషష్ఠియైనఁ జెప్పవచ్చును. ఇచట శేషషష్ఠి పితృ పుత్ర భావసంబంధార్థకము. లేక దశరథునకు రామా ఆనందకరుఁడా యని యైనఁ జెప్పవచ్చును. రథశబ్దమునకు దేహ మనియు నర్థములకలదు. 'రథః పౌరుష దేహయోః' త్రికాండశేషము. "ఆత్మానం రథినం విద్ధి శరీరం రథమేవచ" భ. గీ. 'రథస్థం కేశవం దృష్ట్వా పునర్జన్మ నవిద్యతే' ఇత్యాది ప్రయోగములవలన రథమనఁగా దేహము. మత్స్యకూర్మాది దశవిధ దేహములుగల రామా యని యర్థము. దశ రథ=పక్షివాహనుఁడా. ఈ యర్థము బాలకాండమందు వ్రాయఁబడెను. కావున గరుడవాహనుఁడవైన రామాయని యర్థము. కావున నొంటిమిట్టయందు వేంచేసి యుండు రాముఁడే గరుడవాహనుఁ డనియు, దశరూపధారి యనియు శ్రీమన్నా రాయణుఁ డనియు గ్రాహ్యము. ఇట్టి యో శ్రీరామచంద్రమూర్తీ! నీ వరణ్యమునఁ జేసినచర్య వినిపించెదను వినుము.

కరుణాధీనా యనునది నాశ్రితరక్షణార్థము, పితృవాక్యము నెపముగాఁగొని యరణ్యమునకు వచ్చుట తెలుపును. "పనిగొని యాత్మకార్యముగఁ బాపులనెల్ల నడంచు మీకు శోభన మొనగూర్ప పుజ్జనకువాక్యము సాకుగ నేను వచ్చితి." (ప. ౮౮) అను రామచంద్రు వాక్యమే యీ యర్థమును దెలుపుచున్నది. "శక్తోపి

రాఘవ స్తస్మై, రాజ్యం సంత్యజ్యధర్మతః । దశగ్రీవవధార్థాయ పితుర్వచన హేతునా". అను పాద్మవాక్యము దీనిని బలపఱుచుచున్నది.

దీనా ర్తిహరణ=ఇది "రమ్మనివిగో రాఘవ కనుఁగొమ్ము వనంబునను నమరకోటు లచే నా। శమ్మునుగన్న ముసీంద్రచయమ్ముల దేహము లెమ్ము"లను దానిని సూచించు చున్నది. ప. ౮౫. ధీనుజ్జనరక్షణీయమా = ఇది రామచంద్రమూ ర్తి శరభంగా శ్రమవాసులయెడఁ జేసిన ప్రతిజ్ఞయు ఆ విషయమున సీతాదేవి చెప్పిన కొన్ని వాక్య ములకు రామచంద్రమూ ర్తి ప్రత్యుత్తర మిచ్చుటయు సూచించును. అపవర్గ ... ర్తిహరణ=ఇది జటాయువునకు మోక్ష మిచ్చిన విషయముఁ దెలుపును.

—♦ శ్రీరాముఁడు దండకారణ్యముఁ జొచ్చుట. ♦—

ఉ. ధీరుఁడు రామభూవరుఁడు ♦ తీవ్రపరాక్రమశాలి చొచ్చి దు
ష్ప్రారమహావనిన్, భయద ♦ ఘోరమృగావిలదండకాటవిన్,
హారివిహారి తాపస జ ♦ నాశ్రమమండల మందుఁ గాంచె నా
నారమణీయభూమిరుహ ♦ నవ్యము భవ్యము భూతసేవ్యమున్.

అవతారిక:—పూర్వకాండమున జగజ్జన్మాదికారణుండును, వేదాంత వేద్యుండును పరబ్రహ్మమగు శ్రీరామచంద్రమూ ర్తికి నవిద్యాదోషగంధశూన్యతయు, ఆనందపరిపూ ర్తియు, సర్వాంతర్యామిత్వము, అత్యుత్తమ ధర్మప్రవర్తకత్వము ననునిటువంటి యనేకగుణములు చెప్పఁబడెను. ఈ కాండమున సజ్జనరక్షణమనెడిధర్మము చెప్పఁబడును. పరిత్రాణాయ సాధూనామ్మను నవతార ప్రథమ ప్రయోజన మిందుఁ జెప్పఁబడును. సజ్జనసంరక్షణ మీ కాండమందలి సారాంశ మగుట నది మొదటి పద్యమున నే చెప్పఁబడెను.

అయోధ్యాకాండమందు సామాన్యలౌకిక ధర్మములు – పుత్రధర్మము – రాజ ధర్మము – భ్రాతృధర్మము – మిత్రధర్మము – సత్య ధర్మనిష్ఠ లోనైనవి చెప్పఁబడెను. ఇందు విశేషధర్మములు చెప్పఁబడును.

శ్రీ మద్రామాయణమందు శ్రీ సీతారామలక్ష్మణులు ముఖ్యులు. తక్కిన వారు సందర్భానుసారముగ వచ్చినవారు. ఈ మువ్వుర సంబంధము చిదచిదీశ్వరుల సంబంధమును దెలుపుచున్నది. ప్రకృతి కధిష్ఠానదేవత లక్ష్మి – సీత. ఈమె చైతన్య స్వరూపిణి – ప్రకృతిబద్ధాత్మస్థానమున నీమె చెప్పఁబడెను. లక్ష్మణుఁడు ప్రకృతి సంసర్గము లేని జీవుఁడు. కావునే యీయనభార్యతోడి జంజాటము లేనివాఁడుగాఁ జెప్పబడెను. శ్రీరాముఁ డీశ్వరుఁడు. ప్రకృతిబద్ధజీవుఁడు, శుద్ధజీవుఁ డిరువురు నీశ్వరు నాశ్రయించి యాయనకు శేషభూతులైయుండువారే. ఈ తత్త్వము తెలిసినవాఁడు ముక్తుఁ డగునని భగవద్గీతయందుఁ బదునైదవయధ్యాయమునఁ జెప్పఁబడెను.

ద్వా విమౌ పురుషౌ లోకే క్షరశ్చాక్షర ఏవచ
క్షరాణి సర్వాణి భూతాని, కూటస్థోఽక్షర ఉచ్యతే.

ఉత్తమః పురుషస్త్వన్యః, పరమాత్మేత్యుదాహృతః
యో లోకత్రయ మావిశ్య బిభర్త్యవ్యయ ఈశ్వరః
తస్మాత్ క్షరమతీతోహ మక్షరాదపి చోత్తమః
అతోస్మి లోకే వేదే చ, ప్రథితః పురుషోత్తమః
యో మా మేవ మసంమూఢో జానాతి పురుషోత్తమమ్
స సర్వవి ద్భజతి మాం సర్వభా వేన భారత
ఇతి గుహ్యతమం శాస్త్ర మిదము క్తం మయాఽనఘ
ఏత ద్బుద్ధ్వా బుద్ధిమాన్స్యాత్, కృతకృత్యశ్చ భారత ॥

అర్థము

క్షరుఁ డక్షరుఁడని యిరువురు పురుషులు లోకమునఁ బ్రసిద్ధులు. అందు క్షరుఁ డనువాఁడు అచిత్తు (ప్రకృతి) సాంగత్యము నొందిన బద్ధజీవుఁడు. ఈ యచిత్తు సంసర్గము లేని జీవుఁడు, ముక్తుఁడు,నిత్యుఁడు, రెండవవాఁడు-ఈ యిరువురకంటె నుత్తమపురుషుఁడు మఱియొకఁడు గలఁడు-ఆత డవ్యయుఁడు-ఆయనయే ప్రకృతినిఁ,బ్రకృతి బద్ధజీవునిఁ బ్రకృతి ముక్తజీవుని భరించువాఁడు.

నేనుమీఁదఁజెప్పిన క్షరాక్షరముల రెంటికంటె నుత్తముఁడను గావున లోకము లందు వేదములందు నేను పురుషోత్తముఁడని ప్రసిద్ధిచెందితిని.

ఎవఁ డంతయు నొకటియే యని ప్రమాదపడక నన్నిట్టివానిఁగాఁ దెలిసికొను చున్నాఁడో వాఁడు సర్వము తెలిసినవాఁడై నన్నన్నివిధముల భజించును.

ఇది మిక్కిలి రహస్యమైన శాస్త్రము – నీకుఁజెప్పితిని – దీనిఁదెలిసికొనిన బుద్ధి మంతుఁడు కృతకృత్యుఁడు.

శ్రీమద్రామాయణ మీ మువ్వురసంబంధమునే యాదినుండి యంత్యమువఱకు బోధించుచున్నది. ఈ విషయము మనస్సునం దుంచుకొనక రామాయణము చదువు వాఁడు ఆఖ్యాయిక చదువువాఁడే. ఇందు సీతాలక్ష్మణులకు శ్రీరామచంద్రమూర్తి యందుగల ప్రేమ భక్తులు, బాలకాండమున సామాన్యముగ సూక్ష్మముగ వర్ణింపఁబడెను.

(చూ. ప. బాల. ౫౩-౫౩-౨-౫౩౪-౧౩౬౫ – ౧౩౬౬-౧౩౬౭ – ౧౩౬౮)

అవల నయోధ్యాకాండమందుఁ దమ సర్వసౌఖ్యములు వదలుకొని శ్రీరామచంద్ర మూర్తి వెంటఁ బోవుటయేగాక నీకైంకర్యములేక నేనుండజాలనని లక్ష్మణుఁడు నిన్ను విడనాడి నేనుండజాలనని సీత చెప్పుటచే ఆ ప్రేమభక్తులు విశేషించి చెప్పఁబడెను.

(చూ. అయో. ౩౯-౩౯౧-౨-౪౨-౨౩౧- ౨౪౭- ౨౭౩- ౨౭౬- ౨౭౭- ౧౪౨-౪౬.)

ఆరణ్యకాండమందుఁ గబంధుఁడు రామలక్ష్మణులఁ బట్టుకొన్నప్పుడు నన్ను వీనికిఁ దిననిచ్చి, వాఁడు నన్నుఁ దినులోపల నీవు తప్పించుకొని పాతిపొమ్మని రామ ప్రాణరక్షణార్థము తన ప్రాణములు లక్ష్మణుఁ డియ్యఁబూనుటయు (౧౧౯ ప.) సీతా దేవి తా నొంటిగ నుండియు స్త్రీయయ్యు భయములేక కామములేక రాముని భూషించి రావణుని దూషించుటయు (ప. ౮౦౧) వారి భక్తిప్రేమలు విశేషముగఁ దెలుపుచున్నవి.

ధీరుఁడు=ధైర్యశాలి, ఘోరమృగములతోనిండిరాక్షసభూయిష్ఠమైనఘోరారణ్యముఁ బ్రవేశించుచున్నను భయపడనివాఁడు. ఆపదలందును మనసు చలింపని గుణము ధైర్యము. ఈ ధైర్యమునకుఁ గారణమేమనిన.— భూపరుఁడగుటయే = రాజగుటయే, రాజులకు ధైర్యము ప్రథమగుణము, ఉత్తరకుమారునివంటి పిరికిపందలు లేరా యందురేమో, తీవ్రపరాక్రమశాలియగుటయే, తీవ్ర=తీక్ష్ణమైన, పరాక్రమశాలి=ఎట్టివిరోధులనైన నాక్రమించు తీక్ష్ణమైన శౌర్యాదులచేఁ బ్రకాశించువాఁడు, దుష్కారమహాటవిఁ = ఇటువంటి వానికిని మిక్కిలి క్రూరమని తోఁచునట్టి పెద్ద యడవిని, క్రూరమగు నడవి యనఁగా క్రూరమృగములచేతను క్రూరరాక్షసులచేతను నిండిన దనిభావము, బహుళఘోరమృగావిల = మిగుల భయంకరమైన యడవిమృగములచేఁగలఁత నొందినది యగు, దండకాటవిఁ=దండకయను పేరుగల యడవియందు, సప్తమ్యర్థమున ద్వితీయ, హరి విహరి=మనోహరమగు సంచారముగలవాఁడు. ఇంత ఘోరారణ్యమందుఁ దిరుగుచున్నను నది యాయన కుద్యానవన మందు సంచరించుట వలె మనోహరమైయుండెనేకాని వికటముగ నుండలేదు, చొచ్చి=ప్రవేశించి, అందు=ఆ యరణ్యమందు, తాపసజనాశ్రమమండలము=తపస్సుచేసికొను వారి యాశ్రమప్రదేశము, కాంచెఁ=చూచెను,అదియెట్టులున్నదనిన, నానా=పలువిధములైన,రమణీయ=అందమైన, భూమిరుహ=చెల్లచే, నవ్యము=సుందరమైనది, భవ్యము=శుభకరమైనది, భూతసేవ్యమునఁ = సమస్తభూతములచేతను సేవింపఁబడ యోగ్యమైనది, ఇట్లనుటచే సహజవిరోధములుగల జంతువులును దమవైరము మానుకొని స్నేహభావముచేఁగలసి మెలసి తిరుగుచున్నవని భావము. (౨) మృగములందు మైత్రిగానవచ్చునుగాని యంత కంటెఁ గ్రూరులగు రాక్షసులున్నవారుగదా యనిన వారును ఆశ్రమము పాలిమేర లోఁగా రాఁజాలరు. అది విడిచి యావలఁబోయినచో బాధింతురు. కావున రాక్షసులకు భయపడువారుకూడ నిర్భయముగా నందు వసింపవచ్చునని భావము. అటుగాక యాశ్రమములోనికి వారు రాఁగలిగియుండిన ఋషి, ముని, యని పేరులే లేకపోయి యుండవలెను. మండలము=ఆశ్రమముల సమూహము, 'చక్రవాళంతు మండల'మ్మని నిఘంటువు. దండకఁ=దండుఁడను రాజు శుక్రాచార్యుని కూఁతును బలాత్కారముగఁ జెఱచిన కారణముచే జనస్థానమందుఁ దప్ప నతని రాష్ట్రమునై మట్టివాన గురియునట్లు

శుక్రుఁడు శపించెను. అట్లు పాడుపడినభూమి యతని పేర దండకారణ్యమయ్యెను. ఈ విషయ ముత్తరరామాయణమునఁ జెప్పఁబడెను. చూ. ప. ౧౩౬౯.

తా త్ప ర్య ము

తీవ్ర పరాక్రమముగలవాఁడును ధీరుఁడు నగు శ్రీరామచంద్రమూర్తి మిక్కిలి భయంకరములయిన మెరుఁగులచేఁ గలఁత నొందియు మిగులఁ గ్రూరమగు దండకాటవిలోఁ బ్రవేశించి యందు నానావిధములైన సుందరములగు వృక్షములచే నందమై శుభమై భూతసేవ్యమైన ముసీంద్రుల యాశ్రమ సమూహమును జూచెను.

కం. చీర కుశ వ్యాప్తంబై, సారాగమకాంతిపూర సంపద మింటన్
భూరిద్యుతిదుర్దర్శం, బౌ రవిమండలము భాతి సమరెడుదానిన్. 3

చీరకుశవ్యాప్తంబై =ఉదికియారవేసిన నారచీరలచేతను యజ్ఞమునకై తెచ్చిన దర్భలచేతను వ్యాపించినదై, సారాగమ=సారవంతములైన వేదాధ్యయనముచేఁ గలిగిన, కాంతి=బ్రహ్మవర్చస్సుయొక్క, పూర=ప్రవాహముయొక్క, సంపదన్ =అతిశయముచే, భూరిద్యుతి=అధికమైనకాంతిచే, దుర్దర్శంబు=చూడరానిది, రవిమండలము భాతి=సూర్యమండలమువలె, అమరెడుదానిన్ =ఒప్పుచున్నదానిని, ఋషులసమూహమునకు సూర్యమండలమునకు బ్రహ్మతేజస్సునకు సూర్యరశ్మికి నుపమానోపమేయములు. ఇరువుర తేజస్సునకు వేదోక్తతపస్సే కారణము.

భూరిద్యుతి దుర్దర్శంబౌ రవిమండల మనుటచే నిది గ్రీష్మర్తువని యేర్పడుచున్నది. కావున నిది కార్తికమాసమను తిలక వ్యాఖ్యానము సందేహింపఁదగినదే. చెప్పవలసినదానిని ప్రత్యక్షముగాఁ జెప్పక మఱియొకవిధముగాఁ జెప్పుట వాల్మీకి శైలియైయున్నది. లంకలో హనుమంతుఁడున్నప్పుడు సూర్యోదయము మఱికొన్ని చోటుల నిట్లే చెప్పియున్నాఁడు.

సూర్యుఁడు దర్శింపరాకుండుట మధ్యాహ్నమందేకదా. ఉదయాస్తమయముల సూర్యునకు మందేహాదిరాక్షసబాధ గలదు. కాని మధ్యాహ్న సూర్యునకు వారిబాధ యెట్లులేదో యట్లే యాశ్రమవాసులకు రాక్షసబాధ లేదని భావము.

అడవి కావున సారాగమ = సారవంతములైన చెట్లయొక్క యని యర్థము చెప్పవచ్చునుగాని యుపమానోపమేయములకుఁ బోలిక లేకపోవును.

తా త్ప ర్య ము

నారచీరలచేతను దర్భలచేతను వ్యాపించినదై సారవంతములైన వేదాధ్యయనములచేఁ గలిగిన బ్రహ్మవర్చస్సంపదచే నొప్పి మిగులకాంతిచే దుర్దర్శమగు సూర్యమండలమువలె నొప్పుచున్నదానిని.

సీ. నానామృగాకీర్ణమై నవ్యవిష్కర, కాంతమై యప్సరఃకంజముఖుల
యాటల బాటలనర్చావిధంబుల, హర్షదం బై విశాలాగ్నిశరణ

ములచేత స్రుగ్భాండ ♦ ములచేతఁ గృష్ణాజి,నములచే దర్భశం ♦ తతులచేత
నొప్పారి సమిధల ♦ నుదకకుంభంబుల, ఫలమూలతతుల రా ♦ జిలుచు స్వాదు
తే. ఫలసమావృతవన్యస ♦ ల్లలితభూరి, ధారణీరుహవారసం ♦ భార మగుచు
హోమబలిసత్కృతం బయి ♦ యుదితవేద, నాదమయి నీరజోజ్జ్వలనళిని యగుచు.

నానామృగాకీర్ణమై=భూతసేవ్యమనునది వివరింపఁబడుచున్నది, నానా=అనేక ములగు, మృగ = జంతువులచే, ఆకీర్ణము = వ్యాపించినది, నవ్య = క్రొత్తక్రొత్తలగు, విమిశ్ర = పక్షులచే, కాంతము = మనోహరమైనది, అప్సరఃకంజముఖుల = అప్సరసలనెడి స్త్రీలయొక్క, ఆటలక్ = క్రీడలచేతను, పాటక్ = గానములచేతను, అర్చావిధు = పూజలచేతను, హర్షదము = సంతోషము నిచ్చునది, ఒక ఋషిగాకున్న మఱియొక ఋషి యతఁడు గాకుండిన వేఱొకఋషి విమువక యజ్ఞము చేయుటచే దానికై యాహ్వానింపఁబడి వచ్చినదేవతలవెంట దేవతాస్త్రీలు వచ్చి యాటలచేతను పాటలచేతను వారికి సంతోషము కలిగించుచుండిరని భావము, విశాల=వెడలుపైన, అగ్నిశరణములచేత = అగ్నిగృహములచేత అగ్నులు సర్వదా కాపాడఁబడవలసినవి కావున వానికై వేఱు గదు లేర్పాటు చేసియుంచఁబడును, స్రుగ్భాండములచేత, స్రుక్కులు = హోమసనుయముల నేతిని నగ్నిలో హోమము చేయుటకై యుపయోగించు కొయ్యమిళ్లులు, భాండము = పాత్ర=స్రువము = "పాత్రం స్రువాదికమ్" అని యమరుఁడు, ధ్రువ, ఉపభృత్తు, జుహూ; ఇవి స్రుక్కులందు భేదములు, కృష్ణాజినములచే = జింకచర్మములచే, దర్భసంతతులచే = దర్భసమూహములచే, సమిధల్ = కొయ్యపుల్లలచే.

పలాశము=మోదుగు, ఖదిరము=చండ్ర, అశ్వత్థము = రావి, ఉదుంబరము = మేడి, అత్తి, విశంకటతరు = పుల్లవెలగ, బిల్వ = మారేడు, శమి = జమ్మి, అర్కము = జిల్లేడు, వేతసము,=ప్రబ్బ, అపామార్గము = ఉత్తరేణి, దర్భ = దర్భలు, వీని పుల్లలు మాత్రమే హోమమునకుఁ బ్రశస్తములు, ఇందువెనుక వెనుకవానికంటె ముందు ముందువి శ్రేష్ఠములు ఇని జుత్తిలి జిట్టెఁడు పొడుగుండవలయును. పైబొప్పుతోడ నుండవలయును. వీనిలో పురుగులు రంధ్రములు పుప్పు లుండరాదు. జీర్ణములైనవి తాముగ నేలరాలినవి పనికిరావు, వెలయిచ్చికొన్నవి శూద్రులు తెచ్చినవానితోను హోమము సేయువాఁడు పతితుఁ డగును. ఆజ్యధార నాలుగంగుళములపొడుగు మినుపగింజంత లా వుండవలయును. అన్నాహుతి పచ్చి యుసిరికాయంత యుండవలెను. అవు నెయ్యి శ్రేష్ఠము, అది యభావమైనచో మాహిషము, ఉదకకుంభంబుల=నీటికడవ లచే, రాజిలుచు = ప్రకాశించుచు, స్వాదు = తియ్యనైన, మంచి రుచిగల, ఫల = పండ్లచే, సమావృత = ఆవరింపఁబడిన, వన్య = అడవియందుఁ బుట్టిన, సల్లలిత=మిగుల మనోహరమైన, భూరి=గొప్పవగు, ధారణీరుహ=చెట్లయొక్క, వార = సమూహ ముచే, సంభారము = నిండినది, హోమబలిసత్కృతంబు = వైశ్వదేవము మొదలగు హోమములచేతను, బలి=భూతబలి మొదలగు బలులచేతను, సత్కృతము=పూజింప

బడినది, ఉదిత = పుట్టిన, వేదనాదము = వేదములధ్వని, అయి = కలిగి, నీరజ = కమలములచే, ఉజ్జ్వల = ప్రకాశించు, నళిని = సరస్సులు గలది.

తా త్ప ర్య ము

పలుతెగలగు మృగములచే వ్యాపించి పురములం దెన్నఁడు కానరాని క్రొత్త క్రొత్త పక్షులచేఁ జూడఁ గనులకుఁ బండువై యజ్ఞార్థమైవచ్చిన దేవతలవెంట వచ్చిన యప్సరస్త్రీల యాటలు-పాటలు- పూజలు మొదలగువానిచే సంతోషము గలిగించు నదియై విశాలములైన యగ్నిహోత్ర గృహములచేతను- స్రుక్కులు - స్రువములు - దర్భలు - సమిధలు - జలకుంభములు - పండ్లు - కందమూలములు గలదై తియ్యని పండ్లచే నిండిన యడవియందుఁ బుట్టిన పెద్ద చెట్ల గుంపులచే నిండి హోమములు బలులు వీనిచే సత్కరింపఁ బడినది - వేదపాఠరవము గలిగి కమలములు గల కొలఁకులచే ప్రకాశించుచు,

కం. ఫలమూలాశనులును దాం, తులుఁ జీరాజినధరులును ♦ ద్యుమణికృశానూ
జ్జ్వల తేజు లగు పురాణము,నులు నిలుప నీడయయి మ♦ నోహర మగుచున్. ౫

ఫలమూలాశనులును = పండ్లు, కందమూలములు ఆహారముగాఁ గలవారును, దాంతులు = ఇంద్రియనిగ్రహము గలవారు, చీరాజినధరులు = నారచీరలు, జింక చర్మములు ధరించినవారు, ద్యుమణి = సూర్యునివలె, కృశాను = అగ్నిహోత్రమువలె, ఉజ్జ్వల = ప్రకాశముగల, తేజులు = బ్రహ్మవర్చస్సుగలవారు నగు, పురాణమునులు = దీర్ఘకాలముగ వేలకొలఁది సంవత్సరములుగ తపోబలముచే జీవించియుండు మునులు, నిలువన్ = నిలుచుటకు, నీడయయి = ఉనికిపట్టయి, మనోహరము = మనస్సు నాకర్షించునది.

తా త్ప ర్య ము

ఫలములు కందమూలము లాహారముగా నింద్రియ నిగ్రహము గలిగి నార చీరలు జింకచర్మములు గట్టి బ్రహ్మవర్చస్సుచే సూర్యాగ్నులవలెఁ బ్రకాశించుచుండు పురాతనమునులు నిలువ నునికిపట్టయి మనస్సున కింపై,

కం. బ్రహ్మభవనతుల్యం బై, బ్రహ్మరవస్థిత మగుచు ♦ బ్రహ్మజ్ఞము లౌ
బ్రాహ్మణకదంబములచే, బ్రహ్మర్షులచేతఁ గడు శు ♦ భం బగు తలమున్. ౬

బ్రహ్మభవనతుల్యంబై = బ్రహ్మలోకముతో సమానమై, సన్న్యాసులుగానుండి తపస్సులుగానుండి మరణించినవారందఱు బ్రహ్మలోకమందుఁగదా చేరుదురు. అట్టులే యిక్కడ నున్నారని భావము, బ్రహ్మరవస్థితము = వేదముచే నతిశయించినది, బ్రహ్మజ్ఞములు = పరబ్రహ్మము నెఱిఁగినవారు, కడుశుభము = మిగుల మేలైనది, తలము = ప్రదేశము.

ప్రాజాపత్యం గృహస్థానం, బ్రాహ్మం సన్న్యాసినాం స్మృతమ్ ।
యోగినా మమృతం స్థానం, తద్విష్ణోః పరమంపదమ్ ॥

ఏకాంతిన స్సదా బ్రహ్మధ్యాయినో యోగినో హి యే
తేషాం తత్పరమం స్థానం యద్వై పశ్యంతి సూరయః
గత్వా గత్వా నివర్తంతే చంద్రసూర్యాదయో గ్రహాః
అద్యాపి ననివర్తంతే ద్వాదశాక్షరచింతకాః॥ వి. పు. ౧-౭-3-౭

గృహస్థులకుఁ బ్రాజాపత్యలోకము, (భృగ్వాదిలోకము) సన్న్యాసులకు బ్రహ్మలోకము (ఇరుపురు వ్యాఖ్యాత లిది సత్యలోక మనియే వ్రాసిరి. 'సన్న్యాసాత్ బ్రహ్మస్థానం' అని యనేక ప్రమాణములు గలవు.) ప్రతీకోపాసనచేయు యోగులకు ధ్రువమండలమునకు మీఁదనుండు విష్ణుపద మను లోకము. సదా భగవంతు నుపాసనముచేయు ఏకాంతులకు (ప్రపన్నులకు) నిత్యసూరులు చూచుచుండు పరమాకాశస్థానము. చంద్రసూర్యాది గ్రహము లన్నియుఁ బోయిపోయి మఱల మఱల వచ్చుచుండును. ద్వాదశాక్షరమంత్రోపాసకు లిప్పటికి మఱల వచ్చినవారు లేరు. ఇట్లు చెప్పుటచేఁ బరమాకాశ ముపాసకుల (నిష్కామభక్తులయుఁ బ్రపన్నులయు) దని యేర్పడుచున్నది.

తాత్పర్యము

వానప్రస్థ సన్న్యాసాశ్రమములనుండి మరణించినవారిచే నిండిన బ్రహ్మలోకమువలె జీవించియుండు తపస్వులచేతను హోమసమయమునందును అధ్వర్యుల సమయమునందును వెలువడు వేదనాదముచేతను, బరబ్రహ్మజ్ఞానము గల వారిచేతను మిగుల శుభకరమైన ప్రదేశమును,

ఉ. దాపునఁ గాంచి యా దశర థప్రభవుండు తదాశ్రమంబుఁ దాఁ
జాపము నెక్కు-డించి చన సంయమివర్యులు దివ్యతత్త్వమే
ధాపరిణీతు లెంతయు ము దంబున వే యెదు రేగి కాంచి రా
త్మాపహుమాను రాముని య శస్విని జానకిఁ దమ్ము లక్ష్మణున్, ౭

దాపునక్=సమీపమందే, తదాశ్రమంబు = ఆ యాశ్రమము, దివ్యతత్త్వమేధాపరిణీతులు, దివ్య=అమానవమైన, దేవతాసంబంధమైన, తత్త్వమేధా=తత్త్వజ్ఞానముచే, పరిణీతులు = విస్తారముగఁ గూడినవారు. ఇట్లు చెప్పుటచే శ్రీరామచంద్రమూర్తి సాక్షాద్భగవంతుఁడని సీతాదేవి సాక్షాల్లక్ష్మీయని లక్ష్మణుఁడు భగవదంశమని యవతారరహస్య మెఱిఁగినవారు "జన్మకర్మచ మే దివ్యమేవం యో వేత్తి తత్త్వతః"యను భగద్వాక్య మనుసంధింపఁబడెను. యశస్విని=విస్తారకీర్తి గల దానిని.

తాత్పర్యము

ఇట్టి యాశ్రమమండలము సమీపమందే చూచి యా దశరథరాజకుమారుఁడు రామచంద్రమూర్తి యా యాశ్రమములలోని మృగములు తమ్ముఁజూచి భయపడకుండునట్లు చాప మెక్కు సడలించి సవినయముగాఁ బ్రవేశింపఁగా దివ్యదృష్టిగల యా ఋషీశ్వరు లవతార రహస్యమెఱిఁగినవారగుటచే వారిరాక ముందుగానే తెలిసి

కొని యిన్ని జన్మాలకు సాక్షాద్భగవద్దర్శనాలాపములు సమకూరెఁగదా, మనము వెదకుచుఁబోయినను దొరకనివాఁడు మనల ననుగ్రహింపఁ దానే వచ్చుచున్నాఁడు గదా! ఆహా యేమిదయ, యేమి దీనజనరక్షాపరత్వము, ఏమిసౌలభ్యము, ఏమిభక్త వాత్సల్యమని సంతోషించుచు నెమరుగాఁ బోయి సీతారామలక్ష్మణులను జూచిరి.

రాముని, జానకిని, లక్ష్మణుని జూచిరని చెప్పుటచే ముందు శ్రీరామచంద్ర మూర్తి రాఁగా నాయన వెనుక సీతాదేవి వచ్చెననియు, ఆమివెనుక లక్ష్మణుఁడు వచ్చెననియు గ్రహింపనగును. ఈ విషయము స్పష్టముగ ౧౨.౨ వ పద్యంబున వివరింపఁబడెను.

—♦ మునులు తమ్ము రక్షింప శ్రీరామునిఁ బ్రార్థించుట. ♦—

ఉ. భానుర సంభవత్కుముద బాంధవ తేజుని రామచంద్రునిఁ
శ్రీసహితుఁ సుమిత్రసుతు ♦ స్ఫీతయశస్విని జానకీసతిఁ
మానసరక్తిపూర్ణ బహు ♦ మానపురస్సరయుక్తి మంగళా
శాసన సంప్రయుక్తిని బ్ర ♦ శస్త మతుల్బజియించి రాష్టమై. ౮

భానుర=ప్రకాశించునట్టి, సంభవత్ = పుట్టుచున్న, కుముదబాంధవ = కలువ లకుఁ జుట్టమైన చంద్రుని కాంతివంటి, తేజుని = కాంతిగలవానిని, 'తస్మాత్సోమ రాజానో బ్రాహ్మణా'యని శ్రుతి చెప్పినట్లు చంద్రుడు బ్రాహ్మణులను రక్షించునట్లు రామచంద్రుఁ డీ ఋషిమండలమును రక్షించువాఁడని యీ యుపమానము సూచించును. కు + ముద + బాంధవ=కు=భూమికి, ముద = సంతోషమిచ్చు, బాంధ వుఁడు=చుట్టమగువాఁడు, భూమిశంతయు ననఁగా సమస్త జీవజంతుపులకు సంతోష మిచ్చువాఁడు. ఇట్టివాఁడు శ్రీరామచంద్రమూర్తి యని భావము. ఈ యుపమానము చంద్రోదయమును సూచించెడిని. కావున నే యాతిథ్యసమర్పణము ఫలములదానము చెప్పఁబడెను. ఇది బహుళప్రథమయో ద్వితీయయో యని తోఁచెడిని. బాల చంద్రుఁడు పూజ్యుఁడైనట్లు లీ రామచంద్రుఁడు పూజ్యుఁడని భావము. శ్రీసహితుఁ= భార్యసేవాయూపకలక్ష్మిఁ గూడినవానిని, స్ఫీతయశస్విని = అధికమైన పతివ్రతా కీర్తిగలదానిని, మానసరమగు, రక్తి = అనురాగముచే, పూర్ణ=నిండిన, బహుమాన పురస్సరయుక్తి=గౌరవము ముందుగాఁగల, మంగళాశాసన సంప్రయుక్తిని=శుభము కలిగించు దీవనలచే దీవించుటచేత, సీతారామలక్ష్మణులయం దా ఋషులు మిగుల ననురాగము గలవారగుటచే నిటువంటి దివ్యమంగళాశీర్వాదములు గలవారికి నీ రాక్ష సులు నిండిన ఘోరారణ్యమందు నేమిలోపముగలుగునో యని శంకించి యవి పరిహార మగుటకై శుభకరములైన యాశీర్వచనములు చేసిరని భావము. ఇదిగదా పరమభక్తి లక్షణము. ఇందు మానసరక్తి పూర్ణశబ్దము. 'పరానురక్తి రీశ్వరే' 'సా పరమప్రేమ రూపా' యనుభక్తిలక్షణములఁ దలఁపించి వీరు భక్తులని తెలుపుచున్నది. ప్రశస్త మతుల్=మిక్కిలిఁ గొనియాడఁబడిన మనస్సులు గలవారు. భక్తి పూర్ణులగుట

చేతనే ప్రశస్తమతులైరి. కావున భక్తిలేని జపతపస్సులు యోగములు ప్రశస్తములు గావని భావము; ఉదయించుచున్న చంద్రునివంటి తేజస్సుగల రామచంద్రుననుటచే నాయన తేజస్సు త్తరోత్తరాభివృద్ధి గాంచు నని భావము.

తాత్పర్యము

ఉదయించు చంద్రునివంటి కాంతిగల శ్రీరామచంద్రమూర్తిని సీవాలక్ష్మీ సమేతుఁడయిన లక్ష్మణునికిని విశేషయశోవతి యగు సీతాదేవికిని వారు నిండారు ప్రేమచే సగౌరవముగ మంగళాశాసనములు గావించి నిండు మనస్సుతో సేవించిరి.

ఉదయించుచున్న చంద్రుఁడు చీఁకట్లను హరించునట్లు రామచంద్రమూర్తి యరణ్యప్రవేశము రాక్షసనాశసూచక మని భావము.

కం. ఆ వనవాసులు (శ్రీ) సీ, తావల్లభు సౌకుమార్యధామ సువేష
(శ్రీ)వపు సంహననము లా, పోవక కని విస్మయాబ్ధి మునిఁగిరి చిరముఁ. ౯

అందు ఋషు లేకవాక్యముగా మంగళాశాసనము చేయుచలసినంత పని యేమి కలిగెననినఁ గవి చెప్పుచున్నాఁడు.

వనవాసులు = అడవియందు దుండువారు కావునసే యిట్టిదివ్యమంగళ విగ్రహో పేతుని వారెన్నఁడుఁ జూచినవారుకారని భావము, (శ్రీ) సీతావల్లభుఁ = (శ్రీ)యగు సీతయే యతిరూపవతి, 'అతిరూపవతీ సీతా' యని కలదు కదా! అటువంటి సీత వలచినవాఁ డెంతటి సుందరుఁడై యుండవలెను. కన్యకలు తమరూపము లెట్లున్నను వరుఁ డందగాఁడుగ నుండఁగోరుచుందురు. ఇఁక సుందరియగు కన్యక దనకంటె సుందరుఁడు తనవిభుఁడుగా నుండఁగోరుట సహజమేకదా! సౌకుమార్యధామ సువేష శ్రీవపుఁ=సుకుమారత్వమునకు స్థానమైన యాకారము కాంతిగల దేహముయొక్క, సంహననములు=అవయవము లెచ్చు తగ్గులులేక యేవేవి యెంతెంత యెట్లెట్లుండ వలయునో యంతంత యట్లట్లుండుటలు, ఆపోవక = తృప్తిలేక, కని = చూచి, విస్మయాబ్ధిఁ = ఆశ్చర్యసముద్రమందు, చిరముఁ = దీర్ఘకాలము.

శ్లో. అంగప్రత్యంగకానాం, యస్య నివేశో యథోచితః
సుశ్లిష్ట సంధిబంధస్త, త్సౌందర్య మితి చోచ్యతే॥

తాత్పర్యము

అడవియందు నివసించు నా ఋషీశ్వరులు లక్ష్మీదేవియగు సీతాదేవికిఁ బ్రియుడైన వానిని, కోమలత్వమునకు స్థానమయిన యాకారము యొక్క కాంతిగల దేహసౌష్ఠవముగలవానిని నెంత చూచినను నింకను జూతమని తృప్తిలేక చూచి చూచి యాశ్చర్యసముద్రమున దీర్ఘకాలము మునిఁగిరి.

కం. జనకసుతామణిసిఁ ల, క్ష్మణునిఁ శ్రీరామచంద్రు సర్వఋషీశుల్
కనుఁగొని యచ్చెరుపాటున, ననిమేషత్వంబుఁ గనిరి యాఋషితృప్తిఁ. ౧౦

తాత్పర్యము

సీతాదేవిని లక్ష్మణుని శ్రీరామచంద్రమూర్తిని ఋషీశ్వరు లందఱు చూచి చూచి యాశ్చర్యపడి తెప్పఱివాల్పక మఱిమఱి తృప్తిలేక చూచిరి.

దీనివలన రామచంద్రువిషయమైన యాశ్చర్యము సీతాలక్ష్మణులవిషయమై కూడఁ గలిగెను.

ఇంతసేపు తామిట్లు చూచుటచేఁ దల్లికన్నులు దయ్యపుఁగన్నులన్నట్లు తమ దృష్టియే తాఁకినేమో యని మంగళాశాసనములు గావించిరి. చూచిన పిమ్మట మంగళాశాసనమా? మంగళాశాసనము చేసి చూచుటయా? పూర్వాపరవ్యతిక్రమ మని యాక్షేపింపరాదు. కార్యము ముందుచెప్పి యట్టికార్యము చేయవలసిన కారణము వెనుకఁజెప్పఁబడెను. అనిమేషత్వము = (౧) తెప్పపాటులేకుండుట, (౨) దేవత్వము, శ్రీరామచంద్రమూర్తిని దర్శించినమాత్రమునఁనే వారికి దేవత్వ మిహలోకమందే ప్రాప్తించెనని భావము.

తెప్పలు వ్రాల్చిన శ్రీరామచంద్రదర్శనానందమునకు విఘ్నములుగునేమో యని వారలు తెప్పలు వ్రాల్పరైరి. 'కృష్ణా, నిన్ను తెప్పపాటులేక చూడకుండఁ గంటి కడ్డముగ తెప్పల నేల సృజించె విధాత క్రూరుఁడై' యని కదా గోపికలు విలపించిరి.

దీనివలన భక్తులకు నానందానుభవమే ముఖ్యమని యేర్పడుచున్నది. "పరిపూర్ణ బ్రహ్మానుభవాత్మికా ముక్తి" యనికదా ముక్తిలక్షణమును బూర్వులు చెప్పిరి. పరి పూర్ణ బ్రహ్మము ననుభవించుటే ముక్తియని భక్తముక్తిలక్షణము—నిరవధిక నిరతి శయ నిరంతరాయానంద మిందే కలదు.

ఇంతటి మహాభిలాషతో ఋషులు చూచి కొఁగిలింపఁగోరి రనియు నాకోరిక యీ యవతారాంతరమునఁ గాదనియుఁ గృష్ణావతారంబునఁ దీరఁగల దని రామ చంద్రమూర్తి చెప్పెననియు వీరందఱు గోపికలై బృందావనమునఁ గృష్ణునిఁ గౌఁగి లించిరనియుఁ గృష్ణోపనిషత్తునందుఁ గలదు.

"ఓం శ్రీ మహావిష్ణుం సచ్చిదానంద లక్షణం రామచంద్రం దృష్ట్వా సర్వాంగ సుందరం మునయో వనవాసినో విస్మితా బభూవుస్తం హోచు ర్నోవద్యమవతారా న్వై గణ్యంతే అలింగామో భవంత మిహ భవాంతరే కృష్ణావతారే యూయం గోపికా భూత్వా మామాలింగథ" దీనివలన గోపికలకు శ్రీకృష్ణునితో నాలింగన ప్రాప్తియేకాని సంభోగప్రాప్తి లేదని యేర్పడుచున్నది.

చం. అతిథిని నమ్మహాత్ముని సమస్తచరాచరభూతరక్షణో
న్నతిఁ దమపర్ణశాలకు ధర్మరతుల్ దొనిపోయి యాసన
స్థితు నొనరించి యా యనల తేజులు మూలఫలప్రసూనసం
హతుల నిజాశ్రమంబులను నర్పణచేసి మొగిడ్చి హస్తముల్. ౧౧

ఈ ౧౧-౧౩ పద్యములందు ఋషీశ్వరులు శ్రీరామచంద్రమూర్తికి శరణాగతి చేసిరని తెల్పఁబడును.

సమస్త చరాచరభూతరక్షణోన్నతిక్ = సమస్తములైన చరములు అచరములు నను భూతముల రక్షించుటయందు విశేషసంతోషము గలవానిని, ఎట్టివాఁడైనను అతిథి పూజ్యుఁడే. అందు మహాత్ముఁడు పూజ్యుఁడు; అతిథులు తమనిమిత్త మనఁగా స్వార్థులయిదో స్వకార్యార్థులయిదో వచ్చువారు. ఈ యతిథి యట్టివాఁడు కాఁడు; చరాచరములనెల్ల రక్షింపవలయు నని సంతోషముతో వచ్చినవాఁడు. ఈయనరాకవలన లాభపడువారు ఆశ్రమస్థులే. సమస్త చరాచర రక్షకుఁడనుటచే భగవంతుఁడనియే యర్థము గ్రహింపవలయును. చరములను రాజులు రక్షింతురుగాని యచరములయిన వృక్షపర్వతపాషాణ గుల్మాదులను రక్షించు రాజెవఁడు? కావున నట్టి వృక్షపాషాణాది శరీరములను దాలిచి జీవాత్మల నెల్లరక్షించి వాని కభ్యుదయము గోరువాఁడు భగవంతుఁడే. అనలతేజులు = అగ్నిహోత్రుని తేజస్సునంటి తేజస్సు గలవారు. వీరే యింతటి తేజస్సుగలవారయినచో వీరాశ్రయించు రామచంద్రమూర్తి యిఁక నెంత తేజస్సుగలవాఁడయి యుండవలయునో, ధర్మరతుల్ = ధర్మమందుఁ బ్రీతిగలవారు, అనలతేజులు గావున రాక్షసులను దమ తపశ్శక్తిచే నాశము చేయఁగలిగియు మనము దాసులము బిడ్డలము మనదుఃఖము స్వామితోఁ దండ్రితోఁ జెప్పుకొనుటకు మనకు ధర్మముగాని స్వతంత్రునివలె వర్తించుట భక్తధర్మము గాదనియు "యోగక్షేమం వహామ్యహం" మ్మని యాయన చెప్పచుండఁగా నావని తాము చేయుటవలన భగవదాశ్యమునందు విశ్వాసములేమిని, క్రోధదాస్యమును స్వాతంత్ర్యమును తెలుపు నని తలఁచియు భగవంతునిమీఁదనే యాధారపడి యుండుటే మనకు ధర్మమనియు నుండువారు.

"అజ్ఞశ్చాశ్రద్ధధానశ్చ సంశయాత్మా వినశ్యతి" యన్నట్లులు శాస్త్రవిశ్వాసములేనివారు చెడుదురు. త్రివిధం నరకస్యేదం ద్వారం నాశన మాత్మనః కామః క్రోధస్తథాలోభస్తస్మా దేత త్త్రయం త్యజేత్॥ భ. గీ. ౧౬-౨౧. ఆత్మను నాశము చేయుటకు నరకమునకు మార్గములు మూఁడు, కామము క్రోధము లోభము. కావున నీ మూఁటిని వదలవలెను. జీవుఁడు తాను భగవంతునకుఁ బరతంత్రుఁడనియు, భగవంతుఁడు స్వామియనియు నాయనయే సర్వస్వతంత్రుఁ డనియు నుండవలెను, తాను స్వతంత్రుఁ డనుకొనినేని చెడును.

'ఏష సర్వేశ్వరః, ఏష భూతాధిపతిః, ఏషభూతపాలః' శ్రుతి,ఈయనయే సర్వేశ్వరుఁడు. ఈయనయే భూతముల కధిపతి. ఈయనయే భూతములఁ బాలించువాఁడు.

లక్ష్మ్యా హృషీకేశో దేవ్యా కారుణ్యరూపయా । రక్షక స్సర్వసిద్ధాంతే వేదాంతేషుచ గీయతే॥ వి. పు.

కరుణారూపిణియైన లక్ష్మితోఁగూడిన నారాయణుఁడే సర్వసిద్ధాంతములందు వేదాంతములందు రక్షకుఁడని చెప్పఁబడెను.

సర్వేషు దేశకాలేషు సర్వావస్థాను చాచ్యుత
కింకరోస్మి హృషీకేశ భూయోభూయోఽస్మి కింకరః॥

సర్వదేశ, సర్వకాల, సర్వావస్థలయందు నారాయణా! నీకు నేను గింకరుఁడను. మఱిమఱిఁ జెప్పుచున్నాఁడను, కింకరుఁడను, కింకరుఁడను.

ఇట్టివిషయము తెలిసినవారు, తమ పర్ణశాలకుఁ=తమ ఆకుటిండ్లకు, దీని వలన నతిథి గొప్పవాఁడని యాయనయోగ్యతకుఁ దగినట్లు సత్కరింపవలయు ననునిర్బంధము లేదు. తమకుఁగలిగినదే శ్రద్ధాభక్తులతో నతిథికి సమర్పింపవలయునని సూచించుచున్నది.

యదాహారోభవేత్తేన, పూజయే త్పితృదేవతాః
తేనైవపూజయే న్నిత్య, మతిథిం సముపాగతమ్॥ శంఖ.

తన కేది యాహారమో దానిచేఁ బితృదేవతలను అతిథులను బూజింపవలెను.

ఆసనస్థితుఁ = ఆసనమందున్న వానిని, అనఁగా గూర్చుండుటకు బీటయో కృష్ణాజినమో సమర్పించిరని భావము. మూలఫల ప్రసూన సంహతులఁ = కంద మూలములయుఁ, బండ్లయుఁ, బువ్వములయు గుంపులను, నిజాశ్రమంబులను = తా ముండు నాశ్రమంబులను, అర్పణచేసి = తీసికొమ్మని యిచ్చి, మొగిడ్చి=మోడ్చి, అతిథులకు, భోజనవస్తువులు, లేక వారు కోరిన వేనైన నిచ్చుట గృహస్థులకుఁ దగినకార్యమే, కాని తమకుఁదామే తమ యిండ్లు వాఁకిండ్లు భూములు పుట్టలు గొడ్డు గోద లిచ్చుట శాస్త్రీయముకాదు. ఆచారముకాదు. సర్వ మొకనికే యిచ్చిన గృహస్థ ధర్మమందుండు వాఁడు తక్కిన యతిథుల నెట్లు పూజింపఁగలఁడు? తన్ను మాలిన ధర్మము లేదుగదా. అదియునుగాక వామనునివలె మీసర్వము నాకిమ్మని రామచంద్రమూర్తి యడుగనులేదు గదా. ఇట్లుండ వారంతటవారే యాశ్రమ సమర్పణముచేసిరిన నది "మదీయత్వేనాభిమతేన వస్తు సర్వస్వామినే నారాయణాయ తుభ్యమేవ" "మాం మదీయంచ నిఖిలం చేతనాచేతనాత్మకమ్, స్వకైంకర్యోపకరణం వరద స్వీకురు స్వయ"ను ప్రపత్తి వాక్యమును స్మరింపఁజేయుచున్నది. 'ఏది నాదని మదిఁదలతునో యది సర్వము స్వామివైన నారాయణ! నీయది కావునఁ గైకొనుమా' యనికదా ప్రపన్నులు చెప్పుదురు. మఱియును వారు నేను నాది యనుకొను చేతనాచేతనాత్మకమైన సర్వము (చేతనాత్మకము = జీవాత్మ భార్యలు పిల్లలు గొడ్డులు లోనైనవి. అచేతనాత్మకములు = దేహము, ఇల్లు, భూములు లోనైనవి). నీకైంకర్యమునకుఁగాను దీసికొనుము, అని శరణాగతి భావమును దెలుపును.

"పితరం మాతరం దారాన్ పుత్రాన్ బంధూన్ సఖీన్ గురూన్
రత్నాని ధనధాన్యాని క్షేత్రాణి చ గృహాణి చ
సర్వధర్మాంశ్చ సంత్యజ్య సర్వకామాంశ్చ సాక్షరాన్
లోకవిక్రాంతచరణౌ శరణంతే వ్రజం విభో॥"

తండ్రిని తల్లిని, భార్యలను కొడుకులను బంధువులను, సఖులను గురువులను రత్నములను ధనధాన్యములను క్షేత్రములను, ఇండ్లను, మోక్షసాధనములని చెప్పఁబడు సర్వధర్మములను కర్మజ్ఞాన భక్తులను సర్వకామములను కైవల్యాదులను వదలి నేను విభూ ! లోకముల నాక్రమించిన నీ చరణములనే శరణుజొచ్చితిని, అని కదా ప్రపన్నుఁడు చెప్పును.

మన సొత్తేదియు భగవంతున కీయలేదు. అజ్ఞానముచే భగవంతుని సొత్తును అహంకార మమకారదాసులమై మన దని తలఁచుచున్నాము. ఈ యజ్ఞానము తొలఁగి స్వామీ నీసొత్తు నీవు తీసికొమ్ము, అనుటే ప్రపన్నుని కార్యము. అతఁడు నా సొత్తు నీ కిచ్చుచున్నా ననఁడు. "అంతఃపుఱు నాది యని నేను మరభిమానము వహించిన దానిని నీ కైంకర్యార్థము తీసికొనుము" అని మాత్రమే చెప్పును.

అనాత్మన్యాత్మబుద్ధిర్యా చాస్వే స్వమితి యా మతిః
సంసారతరు సంభూతిబీజ మేత ద్ద్విధా స్థితమ్॥ వి. పు. ౬-౭-౧౧.
సంసార విషవృక్షస్య. పాఠాంతరము.

ఆత్మకాని దేహము నాత్మ యనుకొనుట, తన సొత్తుకాని వానిని దేహపోషక ధారణాది వస్తువులను తన వని యెంచుట యీ రెండు సంసారవృక్షము పుట్టుటకు బీజము.

స్వాతంత్ర్యం నిజరక్షణం సముచితావృత్తిశ్చ నాన్యోచితా
తస్యైవేతి హరే ర్నివిచ్య కథితం స్వస్యాపి నార్హం తతః॥

అను పూర్వాచార్యశ్లోక మనుసంధించునది. స్వాతంత్ర్యము, నన్ను రక్షించుకొనుట నా సర్వవిధ మనోవాక్కాయవృత్తులు ఇవన్నియు నాయనకే కాని యితరులకుఁగాదు. నాకుఁ గాదు.

ఈ కారణములచే నిటువంటి యభిప్రాయము గల యా ఋషీశ్వరులు తమ యాశ్రమములను శ్రీరామచంద్రమూర్తి కర్పణముచేసిరి. అటుగాదేని యా యాశ్రమములను రామచంద్రుని కేలా? దీనికే న్యాసమనిపేరు. ఇదియే నిజమైన సన్న్యాసము.

తాత్పర్యము

అతిథిని, నందు మహాత్ముని, నందుఁ దనంతటఁదానే సమస్త చరాచరముల రక్షించుటయందు సంతోషముగలవానిని అగ్నిహోత్రమువంటి బ్రహ్మవర్చస్సు గలిఁగి ధర్మమందు బ్రీతిగల యా ఋషీశ్వరులు తమ పర్ణశాలకు రామచంద్ర

మూర్తిని చిలుచుకొనిపోయి యాసనము సమర్పించి కూర్చుండఁజేసి కందమూల ఫలములు, పుష్పములు, తమ యాశ్రమములు సమర్పించి చేతులు జోడించి,

ఉ. ఈ మునికోటి కింతటికి ♦ నీవె శరణ్యుఁడ వీవె ధర్మ ర
క్షామహితుండ వో నుతయ ♦ శా ! గురువర్యుఁడు బూజనీయుఁడున్
స్వామియు మాననీయుఁడును ♦ శాసకుఁడు న్నృపుఁ డీవ నుమ్మ మ
త్స్వామివి నీవ, నీవు వన ♦ ధారుణి నుండిన నూర నుండినన్. ౧౪

శరణ్యుఁడవు=రక్షించు యోగ్యత గలవాఁడవు, ధర్మరక్షామహితుండవు = వారివారి స్వధర్మమందు వారువారుండునట్లు రక్షించుటచే గొప్పవాఁడవు, నుత యశా=పొగడఁబడిన కీర్తిగలవాఁడా, గురువర్యుఁడు=గురువులందు శ్రేష్ఠుఁడవు, గురువుల కందఱికిఁ బరమగురువగువాఁడు భగవంతుఁడే కదా ! ఈ యభిప్రాయము లేదేని యీ విశేషణము వ్యర్థము. గురువులందు రాజమాత్రుఁడు చేరఁడు. పూజనీయుఁడున్ = ఆ కారణముచేతనే పూజింపఁదగినవాఁడవు, స్వామివి=స్వమ్ముగలవాఁడవు స్వామి, స్వమ్ము అనఁగా సొమ్ము. సొమ్మెవరిదో వానికి స్వామి యనిపేరు. నిర్విశిష్టముగ స్వామివని చెప్పుటచే సమస్తలోకములు నీసొమ్ము, నీవే యంతకు స్వామివి, నిన్ను విడిచి వీని కధికారి మఱియొకఁడు లేఁడని భావము. మాననీయుఁడు=గౌరవింపబడఁ దగినవాఁడవు.

అయోధ్యా పట్టణమందు సింహాసనమునఁ గూర్చుండి ప్రజల రక్షించునవు డైన మీకు సాహాయ్యము చేయఁగలను గాని యొంటరిగ నడవులపాలై వచ్చిన నే నేమి చేయఁగల నందువేమో? వనధారుణినుండినన్ = నీ వడవియందుండినను, ఊర నుండినన్ = పట్టణమున సింహాసనమున నుండినను, నీవే స్వామివి, ఇట్లు సంపూర్ణ భర సమర్పణము వాకు-చేతను, మనస్సుచేతను, గ్రియారూపముగను భరన్యాసము చేయఁబడెను; తన్ను రక్షించుభారము భగవంతునియందే యుంచుట భరన్యాసము.

తాత్పర్యము

ఈ మునికోటుల నందఱి రక్షించు శక్తిగలవాఁడవు నీవే. వారివారి స్వధర్మము వారువారు చేయునట్లు రక్షింపఁగల గొప్పతనము గలవాఁడవు నీవే. కావున మా స్వధర్మమున మేము నిర్బాధముగ వర్తించునట్లు చేయుము. ఇట్టివాఁడ వని నీ కీర్తి నందఱు నిదివఱకే పొగడుచున్నారు. నీవు గురువులకెల్ల గురుఁడవగు పరమ గురువు కావున పూజార్హుఁడవు. కావున మాచేయుపూజ సంగీకరించి బిడ్డలను దల్లి దండ్రులవలె రక్షింపుము. నే నేల రక్షించవలయునందువేమో, నీవు స్వామివి మేము మాది యనుకొనునది యంతయు నీ సొమ్ముకాని మాసొమ్ముగాదు. నీసొమ్మును నీవు కాపాడుకొనక న్న మఱెవరు కాపాడఁగలరు? నీసొమ్ము నీవు కాపాడుకొనుటకు మా మనవేల ! అది నీవే చేయవలసిన పనికదా, సర్వస్వామివి కనుకనే గౌరవింపఁబడఁ దగినవాఁడవు, మాయం దేదైన లోపముండిన శాసింపఁదగినవాఁడవు, నృపుఁడు =

నరులను పాలించువాఁడవు, నరులు అనఁగా జీవకోటులు, ఈ రక్షాభారము నీ వడవియందుండిన నున్నది, పట్టణమందు సింహాసనస్థుఁడవై యుండిన నున్నది, సింహాసనస్థులై రక్షించు సోపాధికరక్షకులు తా మితరుల రక్షించుటకుఁ జతురంగ బలములతో రావలె, నీకట్టికార్యము లేదు. నీవసహాయుఁడవై యెంతకార్యమైనఁ జేయఁగలవు. కావున నిరుపాధిక రక్షకుఁడవగు నీవు మమ్మెల్లర రక్షింపవలసినది విధియై యున్నది.

కం. ఇంద్రుచతుర్భాగము ధర, ణీంద్రుఁడు గొని ప్రజలఁ బ్రోచి ♦ నృపతనయా! ని
స్తంద్రత నతలోకుం డయి, సాంద్రసుఖము లనుభవించు ♦ సంతస మానన్. ౧౩

నేను రాజమాత్రుఁడనే నన్నేల మీరు విశేషముగఁ జెప్పెద రనిన నట్లైనను నా భారము నీకుఁ దప్పదనుచున్నారు.

ఇంద్రు చతుర్భాగము = ఇంద్రునియొక్క నాలవభాగము, ధరణీంద్రుఁడు = రాజు, నిస్తంద్రత = హెచ్చరికతో, నతలోకుఁడు = నమస్కరించు లోకము గల వాఁడు, సాంద్ర=దట్టమైన, అధికమైన, సుఖములు=భోగములు, సంతసము = సంతోషము, ఆరన్ =పూర్ణముగా.

ఇచ్చట నింద్రశబ్దము తక్కిన దిక్పాలుర కుపలక్షణము. "అష్టాభిర్లోకపాలానాం మాత్రాభి ర్నిర్మితో నృప" యని ప్రమాణము. చతుర్భాగమనుటచే నొక్కొక్క దిక్పాలుని తేజములో నాలవభాగము రాజు గ్రహించు నని భావము.

శ్లో. ఇంద్రానిల యమార్కాణా, మగ్నేశ్చ వరుణస్యచ
చంద్రవిత్తేశయోశ్చైవ, మాత్రా నిర్హృత్య శాశ్వతీః॥ మను. ౭-౪,

రాజు లేక ప్రపంచము మర్యాదమీఱి చెడిపోవుచుండఁగా బ్రహ్మ జగమును రక్షించుటకై యింద్రుఁడు, వాయువు, యముఁడు, సూర్యుఁడు, అగ్ని, వరుణుఁడు చంద్రుఁడు, కుబేరుఁడు వీరియంశములను గ్రహించి రాజును సృజించెను.

శ్లో. తపత్యాదిత్యవ చ్చైష, చక్షూంషిచ మనాంసిచ
నచైవం భువి శక్నోతి, కశ్చిద ప్యభివీక్షితుమ్॥

ఇతఁడు సూర్యునివలెఁ దన్నుఁజూచువారి చూపుకులను మనస్సులను జుఱి చుఱి దహించుచున్నాఁడు. ఎవఁడును వీనిని దలయెత్తియైనఁ జూడఁజాలఁడు.

శ్లో. ఇంద్రస్యార్కస్య, వాయోశ్చ, యమస్య వరుణస్యచ
చంద్రస్యాగ్నేశ్చ పృథివ్యాశ్చ, తేజోవృత్తం నృప శ్చరేత్॥ మను. ౯-౩౦౩

రాజు ఇంద్రుఁడు, సూర్యుఁడు, వాయువు, యముఁడు, వరుణుఁడు, చంద్రుఁడు, అగ్ని, భూమి వీరి తేజస్సును వర్తనమును గలవాఁడై మెలఁగవలయును.

శ్లో. వార్షికాం శ్చతురో మాసాన్, యథేంద్రోధిప్రవర్షతి
తథాఽభివర్షే త్స్వం రాష్ట్రం, కామై రింద్రవ్రతం చరన్.

ఇంద్రుడు వర్షాకాలము నాలుగు నెలలు వర్షము గురియించి సస్యాదుల ఫలింపఁ జేయువిధముగ రా జింద్రునివలెఁ దన రాజ్యములోని ప్రజల కోరికలు వఁడు నట్లు చేయవలయును.

శ్లో. అష్టౌ మాసాన్ యథాదిత్యః, స్తోయం హరతి రశ్మిభిః
తథాహరేత్కరం రాష్ట్రాత్, నిత్య మర్కవ్రతం హి తత్.

సూర్యుఁడు తక్కిన యెనిమిది నెలలు తనకిరణములచేఁ గొంచెము కొంచెము గానే భూమినుండి జలమును గ్రహించునట్లు రాజును నీతిమార్గము దప్పక ప్రజలకు బాధలేకుండునట్లు తనకు రావలసిన పన్నులను రాఁబట్టుకొనవలెను. దీనిపేరు సూర్య వ్రతము.

శ్లో. ప్రవిశ్య సర్వభూతాని, యథాచరతి మారుతః
తథా చారైః ప్రవేష్టవ్యం, వ్రత మేతద్ధి మారుతమ్.

ప్రాణవాయువు సకల ప్రాణులలోను బ్రవేశించి జీవింపఁజేయు విధముగ రాజు వేగుల మూలమున నందఱిలోను బ్రవేశించి వారి కష్టసుఖములు తెలిసి భరింప వలయును. దీనికి మారుతవ్రత మనిపేరు.

శ్లో. యథా యమః ప్రియద్వేష్యౌ ప్రాప్తేకాలే నియచ్ఛతి
తథా రాజ్ఞా నియంతవ్యాః, ప్రజా స్తద్ధి యమవ్రతమ్.

యమునికి శత్రువు లని మిత్రులని లేకున్నను వారివారి మరణకాలమున వారి వారి పుణ్యపాపములకొలఁది పక్షపాతములేక సమముగా నియమించునో అట్లే రాజును నేరము లొనర్చినవారిని స్నేహద్వేషములు లేక వారివారి దోషములకుఁ దగినయట్లు దండింపవలయును. ఇది యమవ్రతము.

శ్లో. వరుణేన యథాపాశైర్బద్ధ ఏవాభిదృశ్యతే
తథా పాపా నిగృహ్ణీయా ద్వ్రత మేతద్ధి వారుణమ్.

ఎవఁడు వరుణుని పాశములకుఁ గట్టువడ నియ్యకొనునో యతఁడు నిస్సంశయముగా వరుణపాశములచేఁ గట్టఁబడినవాఁడే. కావున రాజు పాపకారులెట్లు తమ యధికారమును నిర్వహింపరో యట్లు వారి నవ్విధంబున దండింపవలయును. ఇది వరుణవ్రతము.

శ్లో. పరిపూర్ణం యథాచంద్రం, దృష్ట్వా హృష్యంతి మానవాః
తథా ప్రకృతయో యస్మిన్, స చాంద్ర వ్రతికో నృపః.

పూర్ణచంద్రునిఁ జూచిన జను లెట్లు సంతోషింతురో యట్లు తన్నుఁ జూచిన వారు సంతోషించునట్లు రాజుండవలయును. ఇది చంద్రవ్రతము.

శ్లో. ప్రతాపయుక్త స్తేజస్వీ, నిత్యం స్యా త్పాపకర్మసు
దుష్టసామంత హింస్రశ్చ, తదాగ్నేయ వ్రతం స్మృతమ్.

రాజు ప్రతాపము తేజస్సు గలవాఁడై యెల్లప్పుడు పాపాత్ములను దుష్టులగు సామంతులను హింసించువాఁడై యుండవలయును. ఇది యాగ్నేయవ్రతము.

శ్లో. యథా సర్వాణి భూతాని, ధరా ధారయతే సమమ్
తథా సర్వాణి భూతాని బిభ్రతః, పార్థివం వ్రతమ్.

స్థావరములను జంగమములను నుత్తమనీచులను భూమి యెట్లు సమముగా భరించునో యట్లు రాజు పండిత మూర్ఖులను ధనిక దరిద్రులను దీనుల ననాథులను అందఱి భరింపవలయును. ఇది పృథ్వీవ్రతము. చూడుము మనుస్మృతి —

౭;౪-౫-౬-౭-౮

"ఆత్మానం మానుషం మన్యే రామం దశరథాత్మజ"మని నీవు మనుష్యుఁడ వని సాధారణరాజ వని నీవు చెప్పుకొన్నను నీ వింద్రునిలో (పరమాత్మలో) నాలుగవ భాగ మని మే మెఱుంగుదు మని భావము. అందఱి యైశ్వర్యము పరమాత్మ యైశ్వర్యములోని యంశమేకదా. "ఇంద్రో మాయాభిః పురురూప ఈయతే" యని శ్రుతి యందు నింద్రశబ్దము పరమాత్మపరమేకదా. ఇందతీంద్రః = పరమైశ్వర్య యుక్తుఁడు. ఇతి పరమైశ్వర్యే, గురుబాల॥ అని యుండుటచేఁ బరమైశ్వర్యయుక్తుఁడు భగవంతుఁడే. విశ్వర్య మాయన యాఱుశక్తులలో నొకటికదా. స్వర్గమందలి యింద్రుఁడు రాజ్యము పోఁగొట్టుకొని యెన్నిమార్లో యల్లాడినట్లు గ్రంథములందుఁ గలదు. అట్టివానికిఁ బరమైశ్వర్య మెట్లు చెప్పవచ్చును? కావున వాస్తవమున నింద్రుఁడు భగవంతుఁడే. "సమానానా ముత్తమశ్లోకో అస్తు" అన్నట్లు దిక్పాలకుల కంటె నధికైశ్వర్యము గలవాఁడు కావున నతనియందు నింద్రశబ్దము గౌణార్థమున నే; ముఖ్యార్థము భగవంతునందే యన్వయము. ఈ యభిప్రాయముతోనే ఋషు లీ వాక్యము చెప్పిరి. అటుగాక యుండిన సాధారణ రాజమాత్రునకు వారు నమస్కరింతురా! ఇంద్రు వాకిండ్లు నీవే యని సమర్పింతురా, నీ గర్భమందు మే మున్నామందురా. "దివ్యత్వ మేధాపరిణీతులు" గావుననే భగవంతుఁ డిట్లవతరించె నని యెఱింగి గౌరవించిరి, శరణుచొచ్చిరి.

తాత్పర్యము

రాజు దేవేంద్రాది దిక్పాలుర యందలి నాలుగవయంశము తేజస్సు గ్రహించి మిగుల హెచ్చరికతోఁ బ్రజల రక్షించుచు లోకులచే శ్లాఘింపఁబడి విశేష సుఖ సంతోషము లనుభవించును.

కం. కావున మే మెల్లరమును, నీ విషయమునందు నుంట ♦ నీచే నెవుడుగా
గావంబడ నర్హులమో, భూవరతనయాగ్రణీ! ప్ర ♦ భూతపుఁగరుణన్. ౧౪

నీ విషయమునందును=నీ యధీనమున నీ పాలనమునకు లోబడియుండు దేశము నందు, ప్రభూతపుఁగరుణన్ = విశేషదయచే.

తా త్ప ర్య ము

మే మందఱము నీ దేశవాసుల మగుటచే నీచే రక్షింపఁబడ యోగ్యులము. కావున నీ వధికదయచే రక్షింపుము.

ఇచ్చట తాము రక్షింపఁబడుటకుఁ గారణము, భగవద్దేశవాసముగాఁ జెప్పఁ బడినది. తక్కినచోటియుండినను లేకున్నను రక్షింపఁబడ్డవారికి దివ్యదేశవాసము చాలును. ఆ యొక్కటి గ్రహించి మా యందు నుపాసనాదు లెవ్వియు లేకున్నను నీవు రక్షింపవలయును. మేమెల్లరము = పెక్కు కష్టములు పడుచు వానిని నివారించుకొను శక్తి యుపాయము లేక నీ వెప్పటికైన వచ్చి రక్షింతువను నమ్మకముతోఁ బ్రాణములు బిగఁబట్టుకొనియుండు మేమందఱము. నీ విషయమునందు నుంట = నీ దేశమందున్న కారణమున. ఇది సమస్త జనులకు మోక్ష మేల యియ్యరాదను ప్రశ్నకు సమాధానము. అగ్ని తన్నాశ్రయించిన వారి చలి కదా పోఁగొట్టును. అట్టులే భగవంతు నేకారణముచేనైన నాశ్రయించినవారు రక్షింపఁబడుదురు. దూరస్థులు = దూరస్థులే, నీచేఁ = సర్వలోక రక్షణమే స్వభావముగాఁగల నీచేత, ప్రభూతపుఁగరుణఁ = వీరు రక్షింపఁబడుటకు యోగ్యులా యయోగ్యులా యని యాలోచింపఁవలదు. మాయం దీశక్తి సామర్థ్యము లున్నవి. మేమేమియు దోషముచేయలేదు. కావున రక్షింపుమని విధించు యోగ్యత మాయందు లేదు. మేము దీనులము, కావున నీవు దయామూర్తివి గనుక నీగుణము నాలోచించి నేను వీరిని రక్షింపకుండిన నా స్వభావగుణమునకు భంగము వచ్చునే యని రక్షింపుము. అయోధ్యయందుఁ బుట్టిన చరాచరములు సదా నిన్ను దర్శించుట సేవించుట లోనగు నుపాయములచే నీయందుఁ బ్రేమగలవై యున్నవి. మాకట్టి భాగ్యము లేదు. మన దేశమందున్నారు గదా యనునది కారణముగా గ్రహించి రక్షింపుము. ఇతరోపాయములం దపాయము లున్నవి. నీవిషయము నందునుంట= మనుష్యభావమునఁ జూచినచో దక్షిణసముద్ర మధ్యమువఱకు నిక్ష్వాకుల రాజ్యమే. కిష్కింధ రామ సుందర ౬౬ వ. చూడుము. భగవద్దేశవాసమం దట్టి యపాయము లేదని ఋషుల యభిప్రాయమని యొక పక్షము. పూర్వోత్తర శ్లోకములఁ బ్రపత్తిచేసి యుండుటచేత నదికారణముగా మమ్ము రక్షింప వలసిన దని మఱియొకపక్షము.

మునుపే ప్రపత్తిచేసియుండినచో నది యొకటే చాలునే. ఈ పద్యమందు భగవద్దేశవాసము రక్షహేతువుగాఁ జెప్ప నేల యని శంకింపరాదు. నీ యెదుటనుండునపుడు మేము కష్టపడుట నీకు మఱింతలోపము గాదా యని తెలుపుటకై భగవద్దేశవాస ప్రశంస చేయఁబడెనుగాని ప్రపత్తినిగాదని యిది ప్రశంసింపఁబడలేదు. భగవద్దేశావాస మొక్కటియే రక్షణహేతువుగాఁ జెప్పవచ్చునే. ప్రపత్తి నేల చెప్పవలెనని రాదు. భగవద్రక్షణమునకు భగవద్దేశవాస మొకటియే చాలినంత కారణమైనను ఇతరవిధ రక్షణములందు భగవద్దేశవాసముగాని యితరకారణములు గాని యెన్ని

యున్నను దోషముగాదు. ప్రవృత్తికి విరోధమైనది కూడదు. దాని కనుకూలమైనవి యెన్నియున్నను దప్పుగాదు. ఇంతకు నీ ఋషీశ్వరులు మోక్షమును గోరినవారు గారు. దుష్టనిగ్రహమునే కోరిరి. కాఁబట్టి ప్రవృత్తియు భగవద్దేశవాసము రెండును జెప్పుట యుక్తమే. ఇది తచ్ఛ్లోక వ్యాఖ్యానుసారము.

ఓ ఋషీశ్వరులారా! మీ నడవడిచూడ దాఁగఁబోయినచోట దయ్యాలపో రనునట్లున్నది. నే నన్నిజంజాటములు వ్యసహారములు పదలించుకొని యేకాంత మున నిశ్చింతముగ నుండవచ్చితిని. ఇచ్చట మీరు యుద్ధకార్యమునందు దించు చున్నారు. నేనెట్లు చేయఁగలనందువేమో? అది సరిగాదు. మేము నిన్ను భగవం తుఁడవని కేవల ధర్మరక్షణార్థమై యవతరించితివని నమ్మి శరణుచేసితిమి.

పరిత్రాణాయ సాధూనాం వినాశాయచ దుష్కృతామ్
ధర్మసంస్థాపనార్థాయ సంభవామి యుగేయుగే. భ. గీ.

యని నీవు చెప్పలేదా.

అకారణా త్కారణా ద్వా, కారణాకారణా న్నచ
శరీరగ్రహణం వ్యాపిత్ ధర్మత్రాణాయ కేవలమ్॥ వి. పు. ౫-౧-౫౦

పాపులవలె నరక మనుభవించుటకుఁగాని పుణ్యులవలె స్వర్గ మనుభవించుటకుఁ గాని మనుష్యులవలె సుఖదుఃఖము లనుభవించుటకుఁగాని నీవు శరీరము గ్రహించిన వాఁడవు కావు. కేవల ధర్మరక్షణ నిమి త్తమే శరీరము ధరించితివి.

ప్రభూతపుఁ గరుణత్ = భగవంతుఁడు దన స్వభావ నిరవధిక నిరతిశయకరు ణచే మనల రక్షింపవలెనుగాని మన శక్తిసామర్థ్యములచే జ్ఞాన, బల, క్రియాదులచే మనము కృతార్థుల మగుదుమనుట కల్లమాట. నీ దేశమం దున్నారముగావున నీవు మమ్ము రక్షింపవలసినది నీకు విధియని చెప్పియుండినది పూర్ణప్రవృత్తియై యుండదు. అట్టి యభిప్రాయము ఆకించన్యము విరోధము. కావున నట్టి విరోధము రాకుండుటకై ప్రభూతకరుణ చెప్పఁబడెను. ఋషీశ్వరుల యభిప్రాయ మేమన:— మమ్ము రక్షింప వలసినదని మేము చెప్పుకొనుట మాకు విధి. (గో ప్రతృత్వవరణము) కావునఁ జెప్పి తిమి. ఏమి నెపముపెట్టి మిమ్ము రక్షింతును, ఏవ్యాజములేక మిమ్మురక్షించిన లోక లందఱు మీవంటివారు గారా? కావున లీలావిభూతి మానుకోవలసివచ్చునే యందు వేమో? అట్టి నెపము నీకుఁ గావలసియుండిన వీరు మన దేశవాసులను నెపముపెట్టి రక్షింపుము. అదియును మేమది మాకు స్వత్వముగా (హక్కు = right) గాఁ జెప్పము. నీ స్వభావసిద్ధకారుణ్యముచేఁ జేయుమనియే మా ప్రార్థనము. ఈ విషయ మున విష్ణుపురాణమందలి యీ శ్లోకములు ముఖస్థములు చేయఁదగినవి.

శ్లో. యస్మాద్బ్రహ్మాచ, రుద్రశ్చ, చంద్రేంద్ర మరుదశ్వినః
వసవశ్చ సహాదిత్యై స్తస్య స్తోష్యామి కిన్వహమ్॥

బ్రహ్మ, రుద్రుఁడు, చంద్రుఁడు, ఇంద్రుఁడు, మరుత్తులు, అశ్వినులు, ఆదిత్యుల తోడి వసువు లెవనివలనఁ గలిగిరో యట్టివాని నే నేమని స్తుతింతును ?

ఏకావయవ సూక్ష్మాంశాద్యస్యైద మఖిలం జగత్
కల్పనావయవస్యాంశ స్తస్య స్తోష్యామి కిన్వహమ్॥

ఎవని యవయము లందలి యొక నగణ్యాంశముచే సమస్త ప్రపంచము కల్పితమయ్యెనో యెవని యవయవాంశ కల్పనము సంకల్పసిద్ధమో యట్టివాని నే నేమని స్తుతింతును?

సదసద్రూపిణోయస్య, బ్రహ్మాద్యా స్త్రిదశోత్తమాః
పరమార్థం నజానంతి, తస్య స్తోష్యామి కిన్వహమ్॥

సత్తు, అసత్తు తన రూపముగాఁ గల బ్రహ్మముయొక్క పరమార్థమును దేవ తోత్తములు కూడ నెఱుంగరో యట్టివాని నే నేమని స్తుతింతును?

బ్రహ్మాద్యై ర్చితో యస్తు గంధపుష్పానులేపనైః
నందనాది సముద్భూతై స్సోర్చ్యతే వా కథం మయా.

నందనవనాదులందలి సుగంధపుష్పానులేపనముల బ్రహ్మాదు లెవనిఁ బూజిం తురో యట్టివాని నే నేమి యర్చింపఁగలను?

యస్యావతార రూపాణి దేవరాజ స్సదార్చతి
నవేత్తి పరమం రూపం సోర్చ్యతే వా కథం మయా.

ఇంద్రుఁడు పరమరూపము యెవని తెలియనివాఁడై యవతార రూపముల సదా యర్చించునో యట్టివాని నే నెట్లు లర్చింపఁగలను?

విషయేభ్య స్సమాహృత్య సర్వాక్షాణిచ యోగినః
యమర్చయంతి ధ్యానేన సోర్చ్యతే వా కథం మయా.

ఇంద్రియములను విషయములను నియమించి ధ్యానముచే యోగు లర్చించు వాని నే నెట్లు లర్చింపఁగలను?

హృది సంకల్ప్య యద్రూపం ధ్యానే నార్చంతి యోగినః
భావపుష్పాదినా నాథ సోర్చ్యతే వా కథం మయా.

ఏ రూపమును యోగులు హృదయమందు సంకల్పించుకొని భావపుష్పము లచే నర్చింతురో నాథా, యట్టివాని నే నెట్లు లర్చింతును?

సోహం దేవదేవేశ నార్చనాదౌ స్తుతౌ నచ
సామర్థ్యవాక్ కృపామాత్ర మనోవృత్తి ప్రసీద మే॥

దేవదేవ, యట్టి నేను నీ యర్చనాదులందు స్తోత్రాదులందు సమర్థుఁడను గాను కావునఁ గేవల కరుణయే మనోవృత్తిగాఁ గల నీవు న న్ననుగ్రహింపుము.

అటుగాక నీవు మనుష్యభావమున మమ్ము మోసగింపఁజూచెదవా, నీ పాల నకు లోబడిన మమ్ముఁ గాపాడవేని నీకు నరకము తప్పదు.

అగోప్తారశ్చరాజానో బలిషడ్భాగతస్కరాః
సమర్థాశ్చాప్యదాతార స్తేవై నిరయగామినః॥ భార. ౧౩-౨౩-ఏం.

దొంగలై యాఆవభాగము పన్ను దీసికొనుచుఁ బ్రజారక్షణము చేయకుండు రాజులును సమర్థులైయుండి యీ ప న్నియ్యనివారును నరకముపా లగుదురు,

అరక్షితారంరాజానం, బలిషడ్భాగహారిణమ్
తమాహుఃసర్వలోకస్య సమగ్రంపాపచారిణమ్. భార. ౧-౨౧౩-ఏ.

ఆఆవభాగము కప్పము తీసికొని రక్షింపనిరాజు సర్వలోకములలో సంపూర్ణ పాపాత్ముఁడు.

ఉ. నిర్భర తేజ ! దండము ముఁనిప్రవరంబుల మైన మా కసం
దర్భపుఁజేత, యీగ్రహముఁ ♦ దాల్పఁగలేము జితేంద్రియాప్తి, నీ
గర్భముఁ బోలె నీ కెపుడుఁ ♦ గావగ మమ్ముఁ దగు న్మహాత్మ ! ప్ర
దుర్భవదుత్కృపాపరతఁ ♦ దోయజనేత్ర ! తపోధనాధ్యులన్. ౧౫

మీ రెంతో తపశ్శాలులే, ఏల తపోబలముచే దుష్టులను ధ్వంసము చేయ రాదు. ఏల బహుకాలము బాధపడుచుండవలయుననినఁ జెప్పుచున్నారు.

నిర్భరతేజ=అతిశయించునట్టి తేజము గలవాఁడా, ఇట్లనుటచే మా తేజస్సు కంటె నీ తేజస్సే గొప్పదని భావము, మునిప్రవరులము = మననశీలుఁడు ముని, ధ్యానము చేయుచుండువాఁడు. అందుఁ బ్రవరులము=శ్రేష్ఠులము, మాకు ధ్యానమే ప్రధానము, దండము=శిక్షించుట, శపించుట, అసందర్భపుఁజేత = తగని కార్యము; జితేంద్రియాప్తి=ఇంద్రియజయము నొందుటచే, కామక్రోధములను వదలుటచే, ఆగ్రహము=కోపమును, కోపమునకు ధ్యానయోగమునకు మిగులదూరము, మేము జయించిన కామక్రోధాదులకు మేము వశపడిన మే మిన్నాళ్లు శ్రమించినది వ్యర్థమే యగునుగదా! మేము కోపించుటచే మాచిరకాలార్జిత తపస్సులు నాశము లగునుగదా! కాఁబట్టి మేము శాపమిచ్చుటకు వలను పడదు. ఎపుడు=సర్వకాల సర్వావస్థలందు, నీ గర్భముపోలె = నీ కడుపునందున్నశిశువువలె, కుక్షిభ్రూణార్భగర్భాః అమరుఁడు. మహాత్మ=గొప్ప యుదారస్వభావము మనస్సుగలవాఁడా, ప్రాదుర్భవత్ =పుట్టుచున్న, ఉత్కృపాపరత = అతిశయించిన దయాగుణమే విశేషముగఁ గలవాఁడవగుటచేత, తపోధనాధ్యుల=తపస్సే ధనముగాఁగల సంపన్నుల మగువారిని, కావఁగాఁదగు=రక్షించుట యోగ్యమగును. ఇందుఁ జెప్పఁబడిన తపస్సువవాసాదులు ప్రాణయామాదులు కావు. అన్ని తపస్సులలో శ్రేష్ఠమైన తపస్సేదియో దానినే యిచట గ్రహింపవలెను.

తస్మాన్న్యాస మేషాం తపసా మతిరిక్త మాహుఃతైత్తి॥అను శ్రుతిప్రకారము అన్ని తపస్సులలో శ్రేష్ఠమైనది న్యాసమే. అనగా భగవంతుఁడా ! నీవే మాకు రక్షకుఁడవు, మమ్ము రక్షించు భారము నీయందున్నది యని రక్షణభారము భగవం

తునిపై వైచి నిర్భయముగా భగవంతుఁ డవశ్యము రక్షించును. మోసగింపఁడను మహా విశ్వాసము గలిగియుండుట. ఇది గొప్ప తపస్సు, ఇట్టి తపస్సు మాకు ధనము. ఆధన మును నీయొద్ద దాఁచియుంచినవారము. ఇట్టి విశ్వాసము గలవారమగుటచేత మమ్ము మేము రక్షించుకోరాదు. దానికై యత్నింపనురాదు. నీవు రక్షించెదవని నమ్మి యుండి మురల ముమ్ము మేము రక్షించుకొనుట స్వాతంత్ర్యము వహించిన ట్లగుటయే కాక నీయందు విశ్వాసము లేనట్లేకదాయగును. ఇది స్వరూపహానికదా! నీయందు విశ్వాసము లేకపోయిన నీవేల రక్షింతువు? రక్షింపవు. మమ్ము మేము రక్షించుకొనఁ జాలము. తల్లిగర్భము నందుండు శిశువు తల్లి తన్ను రక్షించునను నమ్మకములేక తన్నుఁ దాను రక్షించుకొనఁగలదా? మా తపస్సుచేత మే మిందఱి నని దండింపఁగలము? తపస్సు వ్యర్థమగుటయే ఫలమయి రెంటను జెడుదుము. కావున మమ్ము నీవే రక్షింప వలయును.

ఇట్లనుటచే మునుల రక్షణము నిర్వ్యాజ మనుట సరికాదు. ఈ ఋషులు మోక్షార్థులే. కాని ఖరాదివధము మాత్రమే వారియుద్దేశము గాదు. ఖరాది శిక్షణ మును శరభంగాశ్రమవాసులు ప్రార్థింపఁగలరు. ఇది గోవిందరాజాభిప్రాయము.

ఇది ౧౪ వ పద్యవ్యాఖ్యానము. (తనిశ్లోకి)తో విరోధించుచున్నది.

శ్లో. సాధనంచ ద్విధా కార్యం, ధర్మద్వేషి నిరాకృతౌ
శస్త్రేణైవ వ్యూహరూపేణ, శాస్త్రరూపేణచైవహి. అహిర్బు.

ధర్మరక్షణము రెండు విధములఁ జేయఁబడును. శాస్త్రముచే హితాహితములు దెలుపుట, ధర్మమును విరోధించు వారిని శస్త్రాస్త్రములచే సంహరించుట. పైరు రక్షించుటయందు గడ్డి గాదము తీసివేయుట యెట్టిదో సాధు పరిత్రాణమందు దుష్ట శిక్షణ మట్టిది. కావున మోక్షార్థులు దానిని వేఱుగఁగోరరు.

బ్రాహ్మణస్యతు దేహోయం నకామార్థాయ జాయతే
ఇహక్లేశాయ తపసే, ప్రేత్య త్వనుపమం సుఖమ్.

బ్రాహ్మణుని యీ దేహము కామార్థములకుఁగాను గలుగలేదు. ఈ లోక మునఁ దపోరూపకష్టమైన దుఃఖము కొఱకును పరలోకమున నిరుపమాన సుఖమున కును గలిగినది.

తాత్పర్యము

చూచి భరించుటకు సాధ్యముగాని తేజస్సుగల శ్రీరామచంద్రమూర్తీ! సర్వదా ధ్యానతత్పరులమై మామనస్సులన్నియు నీయందే యుంచి యుండు కారణ ముచే నీసత్త్వగుణము కొంచెము మాయందును సంక్రమించుటచేతఁ దమోగుణ కార్యమైన దండము చేయుట మాకుఁ దగినదికాదు. అట్లు చేసితిమేని మాతపస్సు నాశమగుటయేకాక మేము స్వతంత్రుల మను నహంకార మొకటి జనించును. దానిచే

మాకు స్వరూపహానియే కలుగును. కావున మే మట్టిపనిఁ బూనఁజాలము. నీగర్భము దుండువారము (నారాయణశబ్దార్థ మనుసంధించునది.) తల్లిగర్భముందుండు శిశువును దల్లిగాక మఱియెవరు రక్షింపఁగలరు? శిశువు తన్నుఁదాను రక్షించుకొనఁగలదా? కావున మమ్ము రక్షించుభారము సర్వకాల సర్వావస్థల నీయందే యున్నది. కావున నీవు మమ్ము రక్షింపఁదగును. నీవు మిగుల దయగలవాఁడవు గదా. నీయందు మా రక్షాభారమువైచి నిన్నే నమ్మియుండు మాయందుఁగాకున్న నీ యపారదయ యెవరి యందుఁ బ్రసరింపఁజేయఁగలవు."

క్రం. అని యీగతి సీతాపతి, ననుజయుతుం బూజచేసి ♦ యమ్మును లెల్లన్
వనభవసుమఫలతతులను, గొనబగు మూలములఁ దన్వి♦గూరఁగఁ బ్రీతిన్. ౨౬

ఈగతిన్=ఈ విధముగ, సీతాపతిన్ = ఆ రఘుపతి ననక సీతాపతి ననుటచే సీతతోడంగూడిన రామునికి శరణాగతి చేయవలయుగాని యొకరికి మాత్రమే చేయ రాదని సూచన. దంపతులను వేఱువేఱుగ విడఁదీసి పూజింపరాదు. అనుజయుతున్= తమ్మునితోఁ గూడినవానిని; శరణాగతి యుత్తమాటలతో ముగింపక క్రియారూప ముగను జూపుట ముఖ్యముగాన 'పత్రం పుష్పం ఫలం తోయం యో మే భక్త్యా ప్రయచ్ఛతి' యన్నట్లు వారికిఁ గలిగిన ఫలాదు లర్పించుచున్నారు. ఆ యుద్దేశము లేకున్న రెండవసారి ఫలములీయఁ బనిలేదుకదా. వనభవ=అడవియందుఁబుట్టిన, సుమ ఫలతతులను=పూలు పండ్లయొక్క సమూహములను, గొనబగు=చూచుటకు భుజిం చుటకు నింపైన, మూలములన్=కందమూలములను, తన్వీగూరఁగన్=తృప్తికలుగు నట్లు, ప్రీతిన్=యో మే భక్త్యా ప్రయచ్ఛతి యనుదానిని దెల్పుచున్నది. 'యద్భక్ష్యం స్యాత్తతో దద్యాత్ బలిం భిక్షాంచ శక్తితః అమ్మూలఫలభిక్షాభి రర్చయే దాశ్రమాగతాన్॥ మను. ౬-౭.

తన కేది యాహారమో బలిభిక్షములు దానితో చేయవలెను. జలము మూల ములు పండ్లు వీనిచే ఆశ్రమాగతులకు భిక్ష చేయవలెను.

తాత్పర్యము

ఈ విధముగఁ జెప్పినవారై సీతారామలక్ష్మణులను బూజించి శుష్కాలాప ములు శూన్యహస్తములు గాకుండునట్లు తమకుఁగల కందమూల ఫలాదులను వారు తృప్తిపడునట్లు లిచ్చిరి.

దీనివలన భగవంతుని బత్నీసమేతుఁగాఁ బరివారసమేతుఁగ నర్చించి భక్తితో దమకు భగవంతుఁ డిచ్చినదానిని నివేదింపవలయునని యేర్పడుచున్నది.

ఈ ఋషిచర్య భగవదారాధన క్రమము సూచించుచున్నది.

"ఆసనస్థితు నొనరించి" (౧౧-వ పద్యము) యనుటచే "కూర్మాదీన్ దివ్య లోక"మ్మను శ్లోకమ్మునఁ జెప్పఁబడిన యాసనము సూచింపఁబడెను. అనలతేజ లనుటచేఁ బూజకుల యుపనిషన్మంత్రపూర్వక భూతశుద్ధి తెలుపఁబడెను. ఆవల వారి

వాక్యములు = త్వయ్యారాధన కామోయం । వ్రతం చరితు మిచ్ఛతి । సంకల్ప సిద్ధ్యైభగవత్ । పూరయాస్య మనోరథాన్॥ అను వాక్యములు. "అనన్యశరణ స్త్వత్ పాదారవింద యుగళం శరణం ప్రపద్యే" యను గద్యసూక్తులను దెలుపుచున్నవి. "సీతాలక్ష్మణసమేతు శ్రీరామచంద్రమూర్తి నర్చించుట" సపరివారం భగవంత మ్మను వాక్యార్థమును సూచించుచున్నది. సుమము లర్పణచేసి యనుట పూజావిధా నమును సూచించుచున్నది. ఫలమూలాది సమర్పణము, నైవేద్య సమర్పణము తెలుపుచున్నది. ప్రతిదినముచేయు భగవదారాధన క్రమ మిదియేకదా.

వీరందఱు తపస్సులు యోగులు కావున హృద్యాగమునఁ బ్రతిదినము చేయు చున్నట్లు బాహ్యయాగమును జేసి రని సూచన.

తే. సిద్ధసాధననిష్ఠులు ♦ శిష్టసమానులు, నన్య తాపసవర్యులు ♦ న్యాయ్యవృత్తు
లీశ్వరుని రాము నర్చించి♦రెలమి మిగుల, వారువారు యథాన్యాయ♦ పద్ధతులను.

సిద్ధసాధననిష్ఠులు=సాధ్యమని సిద్ధమని మోక్షసాధనములు రెండువిధములు. సాధనమనఁగా సాధించునుపాయము, సాధ్యమనునది మనుష్యప్రయత్న పూర్వక మైనది. కర్మయోగము, జ్ఞానయోగము, అష్టాంగయోగము, భక్తియోగము లోనైనవి, భగవత్ప్రాప్తికి మనము శ్రమించిచేయు నుపాయములు. ఉపేయము భగ వంతుఁడు. ఈ మార్గమందు నుపాయము ఉపేయము వేఱువేఱు; మంత్రుల సాహా య్యముచేఁ బ్రభువు ననుగ్రహము సంపాదించుకొన్నట్లు; రెండవదగు సిద్ధోపాయ మందు నుపాయము ఉపేయము రెండు భగవంతుఁడే. భగవంతు ననుగ్రహము సంపాదించుకొనుటకు భగవంతునే యుపాయముగాఁ గొని యాయన పాదముల మీఁదనే "అపరాధ సహస్రభాజనం । పతితం భీమభవార్ణవోదరే । అగతిం శరణా గతం హరే। కృపయా కేవల మాత్మసాత్కురు." భగవంతుఁడా ! వేలకొలఁదు లప రాధములు చేసి యీ సంసార మహాసముద్రమందుఁ బడితిని, నాకు వేఱుగతిలేదు. నీవేగతి కావునఁ గేవలకృపచే నాత్మసాత్కారము గలిగింపుము. "అధర్మనిష్ఠోస్మి నచాత్మవేదీ । నభక్తిమాన్ త్వచ్చరణారవిందే । అకించనోఽనన్యగతి శ్శరణ్య త్వత్పాదమూలం శరణం ప్రపద్యే॥ సర్వలోకశరణ్యా! నేను ధర్మనిష్ఠుఁడనుగానను, నేను ధర్మములు లోపములు లేక చేయలేను. ఆత్మజ్ఞానము నాకులేదు. నాయందు భక్తియు లేదు. ఏవిధమైన యుపాయము సాధించుటకు శక్తిలేదు. ఆ మార్గము తెలియదు, నిన్ను విడిచిన నాకు వేఱుగతిలేదు. కావున నీ పాదములమీఁదఁ బడితిని, తరువాత నీ యిష్టము.

అని చెప్పి యీ ప్రకారము భగవంతునిమీఁద మహావిశ్వాసము ఆత్మరక్షా భరము నుంచి తల్లిపొదిగిటి శిశువువలె నిర్భయుఁడై యుండుట. దీనికి సిద్ధసాధన మని పేరు; వీరే వాస్తవ సిద్ధులు. క్షుద్రములైన యణిమాదులు సాధించినవారు గారు; వారియం దది గౌణము. ఇట్టి సాధనమందు నిష్ఠగలవారు సిద్ధసాధన నిష్ఠులు.

నిష్ఠ=ని+స్థ=విశేషముగ నుండుట, దేనియందు మనస్సు విశేషముగ నుంచి తదనుకూలకార్యములు చేయుచుండుమో దానికి నిష్ఠయనిపేరు. ఇదియే భక్తి. తన్నిష్ఠస్య మోక్షోపదేశాత్. బ్ర. సూ. 1-1-7, శిష్టసమానులు = అగ్నిహోత్రిమునకు సమానమైనవారు, అనఁగా దోషస్పర్శములేనివారు, భగవంతుఁడుగాక వేఱొకఁడు తనకు రక్షకుఁడు గలఁడనియెంచుట, భగవత్ప్రాప్తికి భగవంతుఁడు గాక యితరో పాయములను వెదకుట, ఫలము భగవత్సాయుజ్యముగాక స్వర్గ కైవల్యాదులుగోరుట, సర్వమునకుఁ గర్తయు స్వామియు భగవంతుఁడని నమ్మక తాను గర్తయని స్వామియని తలఁచుట యివి దోషములు; సిద్ధసాధననిష్ఠు లీ దోషములు లేనివారై యుండవల యును. అన్యతాపసవర్యులు = మీఁదఁ జెప్పఁబడినవారికంటె నితరులు, పూర్వము చెప్పఁబడినవారు. తపోరూపక కాయక్లేశమును సహించినవారు. వీరు దానికి శక్తి లేనివారు, న్యాయవృత్తులు = సిద్ధసాధననిష్ఠకుఁదగి న్యాయముతోఁ గూడిన కార్యములు చేయువారు, అనఁగా స్తుతిప్రణామాదులు లోనైనవి, ఈశ్వరుని = సమస్త ప్రపంచమునకుఁ బ్రభువై సమస్తచరాచరములు తనయాజ్ఞయం దుంచుకొని తన యిష్టప్రకారము ప్రవర్తింపఁజేయువానిని ''ఈశ్వర స్సర్వభూతానాం హృద్దేశేర్జున తిష్ఠతి, భ్రామయన్ సర్వభూతాని యంత్రారూఢాని మాయయా''యని భగవద్వాక్యము గలదుగదా. ఇట్టి యీశ్వరుఁ డైవడసిన శ్రీరామచంద్రమూర్తియే కావున రాము నర్చించిరి=పూజించిరి. ఎలమిన్=సంతోషముతో, భగవంతు నీశ్వరు శ్రీరాముఁ జేతులతో నర్చించుభాగ్యము మనకుఁ గలిగెఁగదాయని యపారసంతోషము, జీవి కింతకంటె భాగ్యమిం కేదిగలదు! యథాన్యాయ్యపద్ధతులను=వారి వారి వర్ణాశ్రమాచార మార్గములను.

తాత్పర్యము

సిద్ధసాధననిష్ఠులు, అగ్నిహోత్రిసమానులు, ఇతర తాపసశ్రేష్ఠులు, న్యాయవృత్తులు వారివారి వర్ణాశ్రమాచార పద్ధతుల నీశ్వరు శ్రీరామచంద్రమూర్తిని మిగుల సంతోషముతోఁ బూజించిరి.

—♦ ౨-వ సర్గము. విరాధుఁడు సీత నెత్తుకొని పోవుట. ♦—

సీ. అంగీకృతాతిథ్యుఁ♦డై రామచంద్రుఁడు, వేగుఁబోకట గల్య♦ విధులఁ దీర్చి
విశ్వమానులచేత♦ వీడుకోల్వడసి యరణ్యంబునం బోయి♦ పుణ్యమూర్తి
నానామృగాకీర్ణ♦ నానాతరూదీర్ణ, శార్దూలసూకర♦ సైరిభాచ్ఛ
ల్లసమాకాంత♦ ఝిల్లీనినాదిత, నిషూ-జబహుళకు♦ నిపవీక

తే. ధ్వస్తవృక్షలతాగుల్మ♦ వార వారి, హీనసలిలాశయారణ్య♦ పృథివి దాని
నడుమఁ గనియెనుమిత్రాగ్ర♦నందనుఁడును, జానకియువెన్నఁడింపఁగ♦ సంతసమున.

అవతారిక:—ఇట్లు సిద్ధసాధన నిష్ఠులును మోక్ష మపేక్షించు వారు నగు ఋషులు సీతారామలక్ష్మణులయెడఁ జేసిన కైంకర్యము లక్ష్మీదేవితోఁ గూడిన భగ

వంతునివిషయమై చేసినదిగను మఱియు నది భాగవతుని పర్యంతము చేసినదిగను నింతకుఁ బూర్వము కవి చెప్పెను. ఇఁక శరభంగాశ్రమమునులు రాక్షసవధార్థమై శ్రీరామునియెడఁ జేసిన శరణాగతిఁ జెప్పఁబోవుచున్నాఁడు: దానికి రామునియెడ శరణ్యత్వశక్తి పూర్తిని జూపఁదలఁచి విరాధవధ చరిత్రమును బ్రారంభించుచున్నాఁడు. కావునసే సంక్షేపరామాయణమున శ్రీరామచంద్రమూర్తి విరాధవధ శరభంగ దర్శనమునకుఁ గానుకఁగాఁ జేసికొని యతని దర్శించె నను తాత్పర్య మిచ్చునట్లు విరాధుని స్మృక్కఁజేసి శరభంగు దర్శించి యని చెప్పఁబడెను.

అంగీకృతాతిథ్యుఁడై = అంగీకరింపఁబడిన యతిథిపూజగలవాఁడై, శ్రీ భూవల్లభుఁడైన భగవంతుఁడు భక్తులర్పించు పదార్థముల వెల చూడఁడు, శ్రద్ధాభక్తులే మాత్రమో చూచును. కావున ఋషులు పూలు, పండ్లు సమర్పించినను వారి భక్త్యతిశయమునుబట్టి సంపూర్ణమనుస్సుతో నంగీకరించెను. కావుననే యారాముఁ డాతిథ్య మంగీకరించి యని జెప్పక యంగీకారమునకుఁ బ్రాధాన్య మిచ్చుచుఁ దొలుత నది చెప్పఁబడెను. "కం. దళమైనఁ బుష్పమైనను । ఫలమైనను సలిలమైనఁ బాయని భక్తిం । గొలిచిన జను లర్పించిన । నెలమిఁ రుచిరాన్నముగ నె యేను భజింతున్" ॥ అను భగవద్వాక్య మిట స్మరింపనగు. వేగుఁబోకట = ఉదయకాలమందు, కల్య విధులు=ప్రాతఃకాల కృత్యములైన స్నాన సంధ్యానందనాదులు,అఘ కల్య మహర్ముఖే. నానా. విశ్వహానులు=సమస్తమునులు, వీడుకోలు=అనుజ్ఞ, అరణ్యంబునఁ=అడవియందు, అచ్చటనే యుండ నిష్టపడలేదని భావము.

నానామృగాకీర్ణ=అనేకములైన మృగములచే వ్యాపించినదియు, నానాతరూదీర్ణ=అనేకములైన చెట్లచే గొప్పదైనదియు, శార్దూల = పులులచేతను, నూకర = అడవిపందులచేతను, సైరిభ=కారెనుబోతులచేతను, అచ్ఛభల్ల=ఎలుఁగుగొడ్లచేతను, సమాక్రాంత = ఆక్రమింపఁబడినదియు, ఝిల్లీనినాదిత = ఈలపురుగుల ధ్వనులుగల దానిని, నిష్కూజ = ధ్వనిలేని, బహు=అనేకములైన, శకుని ప్రవేక=శ్రేష్ఠములైన పక్షులుగలదియును, విరాధుని భయముచేఁ బక్షులుకూడ శబ్దముచేయక యున్నవని భావము. ధ్వస్తవృక్షలతాగుల్మ=నశించినచెట్లు, తీఁగలు, పొదలు, వీని, వారము = సమూహము గలదానిని, వారిహీన = నీళ్ళులేని. సలిలాశయ = తటాకములు గలదియగు. అరణ్య పృథివి=అడవి ప్రదేశము, దాని నడుమన్=దాని మధ్యభాగమందు నడుమునన్ అనిరూపముండఁగా 'కేషాంచిదుదంతానాం నేతి విభక్తావనోలుక్స్యాత్- అ॥ కా॥ అను కారిక చొప్పున నడుమన్ అని యయ్యెను, వెన్నడింపఁగన్ = వెంట రాఁగా అనుటచే నిచ్చటను రామచంద్రమూర్తి పోవుచుండె నని యేర్పడుచున్నది.

తాత్పర్యము

శ్రీరామచంద్రమూర్తి యాతిథ్యము నంగీకరించి నిద్రించి యుదయమున స్నానసంధ్యాది కార్యములనెల్లఁ దీర్చుకొని మునీశ్వరు లందఱు సాగనంపఁగా వారి

యనుజ్ఞ దీసికొని యడవియందే పోయి యనేకవిధములైన మృగములచే వ్యాపించి నదియు నసేకవిధములైన వృక్షములు గలదియు, పులులు, అడవిపందులు, కారు చున్నపోతులు, ఎలుగులు విస్తారముగ గలదియు, గీయను నీలపురుగుల ధ్వనిగల దియు, ధ్వనింపని యనేకములైన గొప్ప పక్షులు గలదియు, విరాధుని భయముచే నెవరు వచ్చి తీసికొని పోకుండుటచేఁ బడి చివికి నశించు చెట్లు తీగలు పొదలు గల దియు, నీరులేని మడుగులు కలదియు నగు నడవి నడుమ దనవెంట సీతాలక్ష్మ ణులు రాగాఁ బోవుచుండెను.

సీ. ఆయెడ శైలశృంగాభు మహాస్వనుఁ, బురుషాదు గంభీర ♦ భూరినయను
వికటమహావక్త్రు♦విషమోదరు సుదీర్ఘ,విషమభీభత్సైక ♦ వికృతరూపు
హస్తగఁ గ్రొవ్వుక్రొ♦న్నెత్తురు వడిసెడి, పులితోలు గట్టి త్రి♦భువనములను
మ్రింగెడునో యను♦భంగి నాస్యము విచ్చి, యంతకరీతి భూ♦తాళిభీతి
తే. కారణుం డయి నాల్గువ్యా♦ఘ్రములు రెండు
వృకములును మూఁడు సింగముల్ ♦ పృషతదశము
హస్తిశిరమును శూలాగ్ర♦మందు గుదిగఁ
గ్రుచ్చి పెడబొబ్బ లిడుచున్న ♦ క్రూరు గనియె. ౧౯

శైలశృంగాభుఁ = కొండశిఖరముతో సమానుని, మహాస్వనుఁ = గొప్పకంఠ ధ్వనిగలవానిని, పురుషాదుఁ = మనుష్యులఁ దినువానిని, గంభీర భూరినయనుఁ = లోఁతై పెద్దవగు కన్నులుగలవానిని, వికటమహావక్త్రుఁ = భయంకరమైన పెద్దనోరు గలవానిని, విషమోదరుఁ = మిట్టలు పల్లములుగనుండు కడుపు గలవానిని, సుదీర్ఘ విషమ = మిక్కిలి నిడివియు నెచ్చుతగ్గులుగల, భీభత్సైక = మిక్కిలి భయంకరమగు, వికృతరూపుఁ = వికారస్వరూపము గలవానిని, ఆస్యము = నోరు, విచ్చి = తెఱచి, అంతకు రీతిఁ = యమునివలె, భూతాళిభీతికారణుండయి = ప్రాణికోటికి మిగుల భయము కలిగించువాఁడై, వృకములు = తోడేళ్ళు, పృషతదశము = పదిదుప్పులు, హస్తి శిరము = ఏనుఁగుతల, గుదిగ = గుంపుగ.

తాత్పర్యము

ఇట్లడవియందుఁ బోవుచుఁ బర్వతశిఖరమువలెఁ బొడవైన దేహము గలిగి గొప్పగా ధ్వనించుచు మనుష్యులఁ దినువాఁడును, లోఁతైన పెద్దకన్నులు భయం కరమైన పెద్దనోరు మిట్టపల్లములుగల కడుపు మిగుల నిడివియై భయంకరమైన వికా రాకారము గలిగి క్రొత్తగా నెత్తురుకాఱుచుండు పులిచర్మము గట్టికొని మూఁడు లోకములను మ్రింగుటకా యేమి యన్నట్టు నోరు తెఱచుకొని యమునివలె భూతము లకు భయంకరుఁడై నాలుగు పులులు, రెండు తోడేళ్ళు, పది దుప్పులు, ఏనుఁగుతల శూలము కొనయందు గ్రుచ్చి పెద్ద బొబ్బలు పెట్టుచున్న క్రూరు నొకని రామచంద్ర మూర్తి చూచెను.

చం. అతఁడును రామలక్ష్మణుల ♦ నా జనకాత్మజఁ జూచి క్రుద్ధుఁడై
క్షితితల మెల్లఁ బెల్లదర ♦ గేరి లయాంతకునట్లు భైరవా
తతనినదంబు నించుచు న ♦ దాటున మీఁదికిఁ బాఱి జానకీ
సతిఁ గొనిపోయి యంకమునఁ ♦ జయ్యనఁ జేర్చి వచించె వారితోఁ. ౧౦

క్రుద్ధుఁడై=కోపించినవాఁడై, క్షితితలము = భూప్రదేశము. పెల్లు+అదరఁ = మిక్కిలి యదరఁగ; కేరి=విజృంభించి, లయాంతకునట్లు=ప్రలయకాలయమునివలె, భైరవ=భయంకరమైన, తతినినదంబు = ధ్వని, అదాటునన్ = తటాలున, అంకమునన్ = (చంకను) ఒడియందు, చయ్యనన్ = త్వరగా.

తా త్ప ర్య ము

ఆ విరాధుఁడు సీతారామలక్ష్మణులఁ జూచి కోపించినవాఁడై భూమి గడగడ లాడునట్లు ప్రలయకాలము నాఁటి యమునివలె విజృంభించి భయంకర ధ్వనులు గావించుచుఁ దటాలున వారిమీఁదికి బరువెత్తి సీతాదేవిని గ్రహించి రొండియం దుంచుకొని శ్రీరామలక్ష్మణులతో నిట్లనియె.

ఇచ్చట విరాధుఁడు సీతాదేవిని దాఁకి చంక కెత్తుకొన్నట్లు స్పష్టముగఁ జెప్పఁబడెను. రావణానుచుఁడు సీతను దాఁకుట సహింపక రావణుఁడు భూమితోనే పెళ్ళగించుకొనిపోయినాఁడనియు, అగ్నిలో దాఁగినదనియుఁ గల్పించినవారు దీనికేమి చెప్పెదరు. సత్యచరిత్రము వేఱు, భక్తికల్పితము వేఱు. భక్తిభావనచే సత్యము చెఱుపరాదు.

ఉ. ఎవ్వరు మీర లీ యడవి ♦ నిట్లు జటాజినధారులై కడుం
గ్రొవ్వున ఖడ్గచాపశర ♦ కోటి ధరించి చరింప భార్యతో ?
జవ్వని యేల మానుల ? క ♦ సాధుచరిత్రకులార ! చూడ మీ
సవ్వడి వేఱు, పాపులరు ♦ చావఁగలారు, మునీశదూషకుల్. ౧౧

జటాజినధారులై=జడలు చర్మములు ధరించినవారలై, ఖడ్గచాపశరకోటిన్= కత్తి, విల్లు, బాణములును, జవ్వని=యువతి, అసాధుచరిత్రకులార = చెడునడవడిగల వారలారా, సవ్వడి = జాడ, మునీశదూషకుల్ = మునీశ్వరుల కపకీర్తి తెచ్చువారు, ఋషివేషమునకు విరుద్ధములగు నాయుధధారణము స్త్రీ సంగ్రహణ మపకీర్తికరము లని భావము, భార్యతో=విరాధుఁడు శ్రీరామలక్ష్మణులు నిరుపురను జూచి సంభో ధించుచు సీపద ముపయోగించుటచే వాఁ డిరువురు నొకతెనే భార్యగాఁ జేసికొని రని యభిప్రాయపడి, యది దుష్టకార్యము గావున నసాధుచరిత్రకులార యనెను. కొందఱు దీనిని మఱియొకవిధముగ సమర్థింపఁజూచెదరు. భార్యయనఁగా భార్యయు వదినెయు నగు స్త్రీతో నని లక్షణావృత్తిచే సర్థము. ఎట్లన 'ప్రాణభృతి ఉపపదాతి' యను శ్రుతివాక్యమున ప్రాణభృతి యనుపదమునకు ప్రాణభృత్తులు నుభయులు నని యర్థము చెప్పఁబడెనుగదా. మఱియు నీన్యాయము 'ఋతం పిబంతౌ' యనుశ్రుతి

వాక్యము ననుసరించియున్నది గదా. కాఁబట్టి యిట నట్లే యర్థము చెప్పుట యుక్త మందురు. ఎట్లర్థము చెప్పినను సీత లక్ష్మణు భార్య యని విరాధుఁడు చెప్పెనని తప్ప ర్థము తోఁపకమానదు. అది ధ్వనిదోషమగును. కావున నీయర్థము సరిగాదు. వీరి వావివరుసలు విరాధున కేమి తెలియును! ఇరువురు పురవారు ఒక స్త్రీ యుండుటచే వా రిరువురకు నామె భార్య యనియే తలఁచెననుటయే సరియగు విధము. విరాధుఁడు లక్షణ గ్రంథములు చదివి లక్షణావృత్తి నెఱిఁగి సీతాలక్ష్మణులు వదిన మరఁదులని గ్రహించియుండెనేని మునీంద్ర దూషకులని యేలదూషించెను? విల్లు బాణములు ధరించుటచే నందు రేని అగస్త్యుఁడు విల్లు బాణములు ధరించి వేటాడుచుండినవాఁడు కాఁడా - అది పూర్వకాలమున మునివిరుద్ధ చర్యకాదు. పరశురాముఁ డెవ్వఁడు?

తాత్పర్యము

మీ రెవ్వరు? ఋషులవలె జడలు, చర్మములు ధరించి మిక్కిలి పొగరుపట్టి కత్తి విల్లు బాణములు పూని భార్యతో నడవియందు సంచరించుచున్నారు. మునీశ్వరులకు వయస్సాఁడుది యేల? దుష్టప్రవర్తనము గలవారలారా! మీజాడ వేఱుగాఁ గానవచ్చుచున్నది. మీరు పాపాత్ములు, మునుల కపకీర్తి తెచ్చువారు, మీరు నాచేఁ జావఁగలరు.

ఋషీశ్వరులకు భార్యలులేరా? అగస్త్యుఁ డాయుధములు ధరించి వేటాడ లేదా. ఇందేది ఋషులకు విరుద్ధచర్య? ఋషులకు భార్య లున్నను వారి నాశ్రమము లందే యుంచి మగవారు మాత్రమే బయట సంచరింతురుగాని వెంట వేసికొని తిరుగరు. ప్రయాణమై పోవుచున్నా రనిన నిరువురకు నొక భార్య యుండదు. ఇది వాని దృష్టికి విరుద్ధచర్యగాఁ దోఁచినది.

చం. వినుఁడు విరాధనామకుఁడ ♦ వీరుఁడ సంభృతశస్త్రపాణి నై
ముని జనమాంసభాది నయి ♦ మోదమునం జరియింతు నీ వనిఁ
మునుకొని పాపశీలుర మి ♦ ముం బొరిగొం చని నల్ల దార్చి యీ
వనితను నాదు పెండ్లముగ ♦ వారక కైకొనువాఁడ నమ్ముఁడీ. 3_9

సంభృతశస్త్రపాణినై = శస్త్రములను జేత ధరించినవాఁడనై, మునిజనమాంస భాదిని = మునుల మాంసమును భక్షించువాఁడను, అనిఁ = యుద్ధమందు, నల్ల = నెత్తురు.

తాత్పర్యము

నా వృత్తాంతము చెప్పెద వినుఁడు, నా పేరు విరాధుఁడు, వీరుఁడను గావున నాయుధములు చేత ధరించి మునిజనులఁ జంపి వారి మాంసమును దినుచు సంతోష ముతో నీ యడవియందు సంచరించుచుందును. పాపాత్ములగు మిమ్ము యుద్ధమందుఁ జంపి మీ నెత్తురు ద్రావి యీయాఁడుదానిని నాపెండ్లముగఁ జేసికొందును, నమ్ముఁడు.

కం. అనుచు విరాధుఁడు గావర, మునఁ బల్కినపల్కు విని ప్ర ♦ భూతభీతిఁ
జనకసుత యొరుగాలికిఁ, బెనుపటి కంపించు కదలి ♦ విధమున వడఁకెన్. ౨౩

గావరమునన్ = గర్వమున, ప్రభూతపు భీతిన్ = అధిక భయముచే, పెనుపు అటి = పెంపు చెడి, కంపించు = వణకు, కదలి = అరటిచెట్టు.

తా త్ప ర్య ము

ఆ విరాధుఁడు చెప్పిన మాటలు విని సీతా దేవి మిగుల భయపడి పెద్దగాలికి నరటిచెట్టు వలె వడఁకెను.

కం. సీతాసతి సాధ్వసమతి, ద్రై తేయాధిపతియంక ♦ తలమున వణఁకన్
వీతసహజముఖరుచియై, సీతాపతి యనుజుతోఁ వ ♦ ల్కించెను వనట. ౨౪

సాధ్వసమతి = భయపడిన మనస్సుగలది, ద్రై తేయాధిపతి = రాక్షసశ్రేష్ఠుని యొక్క, వీత = పోయిన, సహజ = స్వభావసిద్ధమైన, ముఖరుచియై = ముఖకాంతిగలదై, వనట = దుఃఖముతో.

తా త్ప ర్య ము

సీతా దేవి భయపడినదై స్వభావసిద్ధమైన ముఖకాంతి చెడి తెల్లఁబోయి రాక్షసుని రొండియందు వణకుచుండుట చూచి శ్రీరామచంద్రమూర్తి దుఃఖించుచు లక్ష్మణునితో నిట్లనెను.

ఉ. కంటివె లక్ష్మణా జనకు ♦ గాదిలిపుత్రిక నాదు భార్య వా
ల్గంటి నితాంత సౌఖ్యరత ♦ త్ర్యంబవరనందిని భవ్యశీల లో
నటిసభీతిఁ గ్రూరదను ♦ జాధము నంకమున న్వణంకెడిన్
బంటవలంతిక న్నె కెటు ♦ వంటి మహాపద వచ్చెఁ దమ్ముఁడా. ౨౫

గాదిలి = ప్రియమైన, వాల్గంటి = సిడుపాటి కన్నులు గలది, నితాంతసౌఖ్యరత = మిక్కిలి సౌఖ్యమందుఁ బ్రీతిగలది, త్ర్యంబవరనందిని = రాచకూఁతురు, భవ్యశీల = శుభకరమైన నడవడి గలది, లోన్ = మనస్సులో, పంటపలంతి కన్నెకు = భూమిపుత్రికకు.

తా త్ప ర్య ము

లక్ష్మణా ! జనకమహారాజు ప్రియపుత్రి, నా భార్య, నిడివికన్నులు గలది, రాచబిడ్డ, మిగుల సుఖ మపేక్షించునది యగు సీతా దేవి మనస్సులో నాటిన భయముచే రాక్షసు రొండియందు నెట్లు వణకుచున్నదో చూచితివా ? తమ్ముఁడా! భూమి కన్యకకు నెటువంటి గొప్ప యాపద వచ్చెరా !

ఉ. వీయది కోరి కానలకు ♦ నేగు మనె న్నను మధ్యమాంబ కై
కేయి ఫలించె నిప్పు డది, ♦ క్ష్మీప్రవతిం దన పట్టి రాజ్యముం
జేయుటమాత్ర గోరక వి ♦ శిష్టజనప్రియు నన్నుఁ గానలన్
ద్రోయఁగ దీర్ఘదర్శిని మ ♦ నోవిభుఁ గోయుట దీనికే కదా. ౨౬

మధ్యమాంబ=నడిమితల్లి, కౌసల్యాసుమిత్రలతోడఁ జెప్పినపుడు కైక మూఁడవది, భార్యల నందఱి నుద్దేశించి చెప్పినపుడు మధ్యమ లేక మఱియొక విధమున సమాధానము చెప్పవచ్చును. భారతమందు 'కుంతీసుతమధ్యముండు సమరస్థేమాభిరామాకృతి,' అని యర్జునుఁడు చెప్పఁబడెను. కావున మధ్యముఁడనఁగా మూఁడవవాఁడని సమాధానము చెప్పవఱు. అటుగాకున్నఁ గుంతీపుత్రులలో నర్జునుఁడు కడపటివాఁడే కదా. క్షిప్రగతి=శీఘ్రముగా, తనపట్టి=తనబిడ్డ, తన కొడుకు. పట్టి శబ్దము బిడ్డశబ్దమునలెఁ గొడుకునందుఁ గూఁతునందు వర్తించును. అపత్యశబ్దము వలె. విశిష్టజన ప్రియుఁ=అందఱి జనులకుఁ బ్రియుఁడైన వానిని. కైక రామచంద్ర మూర్తిని నడవులకుఁ బంపఁగోరుటకు నాయన విశిష్టజనప్రియుఁ డగుటయే కారణము, దీర్ఘదర్శిని = దూరాలోచనగలది, మనోవిభుఁ = భర్తను, దీనికే = సీతాదేవియిట్లు హరింపఁబడుటకే.

తాత్పర్యము

కైకేయి యే ప్రయోజనమునఁగోరి నన్నడవులకుఁ బొమ్మనికోరెనో యది మిగులఁ దడవులేక యల్పకాలముందే లభించెను. ఆమె దూరాలోచన కలది కావున సర్వజనప్రియుఁడగు నేను నగరంబున నున్న భరతునకు రాజ్యము స్థిరపడదు. ప్రజలందఱు నతనికి వశపడరు; పైపెచ్చు నాయందలి ప్రీతిచే నతనితో విరోధించుదురు, కావున నన్ను నడవులకుఁ బంపిన నాపెంట సీతాదేవి పతివ్రత కావునఁ దప్పక వచ్చును. ఈ యడవులం దే రాక్షసులవాఁతఁబడియో కష్టములు సహింపలేకయో చచ్చును. ఆమె చచ్చినా రాముఁడు బ్రతుకఁడు. ఆమె తోడ వాఁడును జచ్చును. రాజ్యము భరతునకు స్థిరపడును. అని యిట్లాలోచించి కదా తనకొడుకునకు రాజ్యమాత్రము గోరక నన్ను నడవులకుఁ బొమ్మనెను. ఆమె కోరిక కొలఁదికాల మందే ఫలించెను.

కైకేయి తొలుతఁ దెలివితక్కువ దగుటచేఁ గాముకయై రాముని రాజ్యభ్రంశము గోరినను మిగుల సౌమ్యయై యీ యభిప్రాయము వదలినట్లు చిత్రకూటంబునందలి చరిత్రమువలనఁ దెలియనగును గదా! అట్లు పశ్చాత్తాపపడిన పిమ్మట దోషుల దూషింపవచ్చునా?

చిత్రకూటమందలి చరిత్రము వలనఁ గైక యభిప్రాయము మాఱిన దని చెప్పవలనుపడదు. ఆమె కట్టి మనస్సుండినఁ దన దోషమును జెప్పి యొప్పుకొని యూరికి రమ్మని ప్రత్యేకముగఁ బిలిచి యుండవచ్చును. ఆ మాట యీమె నోర రాలేదు. భరతుఁడు తల్లికి బుద్ధిచెప్పితి ననెను. కాని యీ బుద్ధి యెంతమాత్ర మామె తల కెక్కెనో తెలియదు. రాముఁ డూరికి రాకపోయిన భరతుఁడు రాజ్యముచేయక యేమి చేయఁగలఁడు అను నభిప్రాయ మామె గలదై యుండవచ్చును. అట్టులే యనుకొందము. అయినను,

సత్పురుషులకుఁ బరులు నింద్యులైనను నిందింపవచ్చునా? కావున రాముఁడు పరుల దోషములను హృదయమునఁ గలవాఁడు కాకపోలేదు, అవి మనస్సున నాఁటి యుండినను బైకి నిర్మత్సరునివలె నటించెను.

అట్లు చెప్పఁబనిలేదు. ఎదుటివారి దోషములు మఱచిపోయినను కష్టములు ప్రాప్తించినపుడు అవి మనస్సునకు రాకపోవు. మన స్వవిషయముంచుఁ బరావకారమో బాధయో మఱచియుండినను వీడైన సందర్భము పడినపు డది జ్ఞప్తికి వచ్చుట లేదా?

సామ్యదశయందు మనోగత మెంతదాఁచినను తీవ్రశోకమునందు స్వప్న మందుఁ బానాదులచేఁ గాని యితర కారణములచేఁ గాని మనస్సు స్వాధీనమందు లేనపుడు మనస్సునందున్నట్లు బయలుపడును, అను నీతి దీనివలన నెఱుఁగనగును.

కం. జనకుని మరణముకంటెను, గన రాజ్యశ్రీ హరణము ♦ కంటెను సీతా
వనజాక్షి నన్యుఁ డంటుట, ఘనతర మగు దుఃఖమునకుఁ గారణ మయ్యెన్. ౨౭

ఇప్పు డేమి యంత విపత్తు వచ్చెను? వీల దుఃఖించెద వనఁ జెప్పుచున్నాఁడు. రాజ్యశ్రీ = రాజ్యలక్ష్మి, హరణము = అపహరింపఁబడుట.

తా త్ప ర్య ము

జనకుని మరణవార్త వినుటవలనఁ గలిగిన దుఃఖముకంటెను రాజ్యము పోవుట వలనఁ గలిగిన దుఃఖముకంటెను సీతాదేవి నితరుఁడు తాఁకుట మిగుల దుఃఖమును గలిగించెను.

ఇచ్చటఁ జిన్నసందేహము: రాజ్యశ్రీ హరణముకంటె సీతాహరణ మెక్కువ దుఃఖము కలిగించె ననుటచే రాజ్యహరణము కొంచెమైన దుఃఖము కలిగించెఁ గదా! అయోధ్యాకాండమందుఁ దనవలనఁ బరులకుఁ గలిగిన దుఃఖమునకై తాను దుఃఖించెను, గాని రాజ్యము పోయెనని దుఃఖింపలేదని చెప్పఁబడెనే, అదియెట్లు?

శ్లో॥ మాత్రాస్పర్శాస్తు కౌంతేయ శీతోష్ణ సుఖదుఃఖదాః
ఆగమాపాయినోఽనిత్యా, స్తాం తీతిక్షస్వ భారత. భ॥ గీ.

చలివేఁడుములు సుఖదుఃఖములు లోనైనవి మనము వల దన్నను గావలయు నన్నను వచ్చును బోవును, నిత్యములు గావు. కావున వీనిని సహించుకొనుము, అని కృష్ణభగవానుఁ డుపదేశించెను. సహించుకొమ్మని చెప్పెనుగాని యవి యంట కుండఁ జేసికొమ్మని చెప్పలేదు. వీల? అది యసాధ్యకార్యము. కావున బుద్ధిమంతుఁ డగువాఁ డవి వచ్చినపుడు రానిమ్మని వానిని దనవశమున నుంచుకొనును గాని వానికి వశపడి యజ్ఞుని వలె సంతోషశోకములకుఁ బాలుపడఁడు. ఇది యోగిలక్షణము. సుఖము దుఃఖము మనస్సునకే తగులదేని యీ జీవి హాయిగై యుండవలయును. చెట్లు కూడ శీతోష్ణబాధలు గల చిహ్నములు కనఁబఱచును, మనస్సున కంటనిది లేనట్లే.

కం. అని శోకబాష్పయుతలో, చనుఁదెం వగపడెడి రాము ♦ చంద్రుని మోమున్
గని క్రుద్ధుండై లక్ష్మణుఁ, డనియెఁ రోఁజుచును మారుతాశనలీలన్. ౨౨

శోకబాష్ప=శోకముచేఁ గలిగిన కన్నీళ్ళతో, యుత=కూడిన, లోచనుఁడై=కన్నులు గలవాఁడై, వగపడెడి=దుఃఖించు, రోఁజుచును=బుసకొట్టుచు, నిట్టూర్పులు విడుచుచు, మారుతాశనలీలన్ = పాములవలె, పాములకు గాలి యాహారము.

ఇచ్చట శ్రీరామచంద్రమూర్తి కన్నీరుగాఁ నేడ్చెనని యున్నది. ఆపదలందు ధైర్యగుణము సజ్జనలక్షణ మని నీతిశాస్త్రము చెప్పుచుండ శ్రీరామచంద్రమూర్తి యేల యేడ్చెను?

1. విరాధుఁడు సీత నెత్తికొనిపోయెను. ఇఁకఁ దనకు భార్య యనునది లేదనియా?

2. విరాధుఁడే దాను వధించినను విరాధుఁడు సీతను దాఁకెను గావున నామె పాతివ్రత్యము చెడెను. ఆకారణముచే నిఁక నామెను భార్యగా స్వీకరింపరాదనియా?

3. సవతితల్లి కోరికయే నెఱవేఱెననియా?

4. రాక్షసుని చేతిలోఁ జిక్కి సీత యేమి బాధపడునో యనియా?

5. వానప్రస్థాశ్రమమునం దుండి హింసమాని తపంబుసేయఁ దలచుఁ నాకీ హింసాకర్మము దాపరించెనే యనియా?

ఉత్త:— మొదటిదికాదు. పదునాలుగు సంవత్సరములు సీతారాములు బ్రహ్మచర్యదీక్ష వహించియుండిరి. సీతాదేవి తనకు వనయాత్ర దేహయాత్ర సుఖముగా జరుగుటయందు సహాయురాలని దుఃఖించెనే కాని రతిసుఖము లేదాయెనని యేడ్చిన వాఁడు కాఁడు. (ప. ౯౯౯-౧౦౦౦)

రెండవదికాదు. పదినెలలు తన పరోక్షమున రావణాసురు స్వాధీనమందుండిన సీతయందుఁ దనకుఁ సందేహము లేదని చెప్పెను. అట్టివాఁడు తన యెదుటనే యున్నప్పుడు సందేహించునా? ఆమె దుఃఖ మా సందేమును బరిష్కరించుచున్నది.

మూఁడవదికాదు. కైకకోరిక నెఱవేఱునని తోఁచియే యుండినయెడలఁ బదునైదవ సంవత్సరము ప్రథమదినంబున నయోధ్యకు వచ్చెదమని చెప్పియే యుండఁడు. కనుక నా సందేహ మాయనకు లేదు.

నాలవదికాదు. సీతాదేవిని రాక్షసుఁడు చంపునని బాధపెట్టునని శ్రీరాముఁడు భయపడ లేదు. వాఁడట్టి కార్యము చేయఁజాలఁడని తెలియును.

ఐదవదియుఁగాదు. వానప్రస్థాశ్రమ మందుండిన ఋషీశ్వరు లగస్త్యాదులు మాంసశ్రాద్ధము పెట్టుచుండిరి. అంతియగాక శ్రీరామచంద్రుఁడే మాంసాహారము గ్రహించినటు లొకటిరెండు చోటులఁ జెప్పఁబడెను. (ఇది సందిగ్ధవిషయము.) కావున నిదియు సరియైనఁకారణము గాదు. అసాధుహింస హింస గాదు. 'అహింసాఽసాధుహింసేతి శ్రేయాఁన్ ధర్మ పరిగ్రహః॥' భా. 12-15-49.

అటయిన వేఱొక కారణ మేమియునఁ గొందఱు విరాధుఁడు సీతాభక్తుఁడు,అట్టి వానిని జంపవలసి వచ్చెనే యని దుఃఖించె నందురు. వా స్తవకారణము రామచంద్ర మూర్తియే పంటవలంతి కన్నె కెటువంటి మహాపద వచ్చెఁ దఃఖ్మోఁడా యని తెలి పెను. ఇది యాశ్రిత విరహాసహన మను మార్దవ గుణమును పరదుఃఖాసహన మను కారుణ్యమును దెలుపును. "వ్యసనంబులు జనములకును బొసఁగినఁ దా నధిక దుఃఖమును బొందును." (అయోధ్య. ౬౬.) అనుదాని కిది లక్ష్యము.

తా త్ప ర్య ము

ఈ ప్రకారము చెప్పి శోకముచేఁ గన్నీళ్లు కన్నులఁ గ్రమ్మఁగా వ్యసనపడుచున్న శ్రీరామచంద్రమూర్తి ముఖమునుఁజూచి కోపించి పామువలె బుసకొట్టుచు లక్ష్మణుఁ డిట్లనియెను.

శా. గీర్వాణాధిపతేజ! భూతములకుం ♦ గీర్తింప నాథుండవై
గర్వంబేది యనాథు నట్లు కడు దుఃఖం బందె దేలన్నఁ కొ
కుర్వాణుండను నేను లేనఁ? యిదె మ ♦ త్రూక్రూరాస్త్రధారాహతిఁ
దుర్వారోద్యమబాహుకేళిని విరా ♦ ధున్నేలపా లేసెదన్. ౪౯

గీర్వాణాధిపతేజ = దేవతలకుఁ బ్రభువైన విష్ణుని తేజస్సువంటి తేజస్సుగల వాఁడా, గీర్వాణులు=దేవతలు, వీరిలో బ్రహ్మేంద్రాదులు చేరినవారే, వీరి కందఱకు నధిపతి భగవంతుఁడు విష్ణువే. కావున విష్ణుతేజా యనియే యర్థము చెప్పవలయును. అటుల చెప్పినచే భూతములకు నాథుండవై యనువాక్యముతో సామరస్యము కుదు రును. విష్ణుపు భూతముల కన్నిటికి నాథుఁడు కదా, భూతములకు సమస్త చరా చర రూపక ప్రాణులకు, గర్వంబేది = గర్వముచెడి, అనాథునట్లు = దేవతలె, కింకు ర్వాణుఁడను=దాసుఁడను=ఏమి చెప్పినను జేయువాఁడు, మత్=నాయొక్క, క్రూరా స్త్రధారా=క్రూరములైన కఱకు బాణముల, హతిఁ=దెబ్బచే, దుర్వార = అడ్డగింప రాని, ఉద్యమ = ప్రయత్నముగల, బాహు=భుజముల, కేళిని = ఆటలయందు, నేల పాల్ చేసెదను = నేఁబడఁగొట్టెదను.

భూతములకుం గీర్తింప నాథుండవై యనుటచే స్వరూపజ్ఞానమును స్మరింపఁ జేయుచున్నాఁడు. తన్ను నమ్మివచ్చిన దాని కింతకష్టము వచ్చెనేయని శోకావేశముచేఁ గలిగిన స్మృతి దొలఁగ స్వరూప స్వభావము స్మృతికిఁ దెచ్చుచున్నాఁడు. కావున వా స్తవార్థము వారు తెలియనివారు గారు. ఈ ప్రకారము లక్ష్మణుఁడు యుద్ధ కాండమందు సీత నింద్రజిత్తు చంపెనని హనుమంతుఁడు చెప్పినపుడు రామచంద్రమూర్తి శోకావేశముచే మైమఱచియుండ "నిను మహాత్ముఁడైన యాత్మునిఁ బాఱుఁగలేక కట నీవ యిట్లు తపియింపఁజేయ నేనేమి నేర్తు"నని చెప్పెను. 'స్మారయే త్వాం నశిష్యయే' నీకు జ్ఞప్తికిఁ దెచ్చుచున్నాను. కాని నేర్పలేదని సీతాదేవి చెప్పినట్లు లది స్మృతికిఁ దెచ్చుటమాత్రమే. పులదుఃఖము తన దుఃఖముగా నెంచుకొనుటే దయ.

తా త్ప ర్య ము

విష్ణుతేజా! సమస్త భూతకోటికి నీవే దిక్కయ్యు చిత్తైస్థ్యము విడచి దిక్కులేని వానివలె నేల యిట్లు దుఃఖించెవు. ఇప్పు డేమి చెడినదని నీకీత దుఃఖము, ఏ పనియైనఁ జేయుటకు నీ సేవకుఁడు వీఁడులేఁడా? నీసేవచేయుటకేగదా వీఁడువచ్చుట. అటైన నిష్ఫుడు నీ వేమి చేసెద వందువా, నా కఱకుబాణములచే వీనిని నా భుజ ప్రతాపకేళి నేల బడఁగొట్టెదను. వీఁడెక్కడికిఁ బోఁగలఁడు.

కం. భరతునిపైఁ బుట్టినదు,ర్భరకోపము నేఁడు వీఁ♦పై, శైలముపై
సురపతి వజ్రము విడిచిన, కరణిని నే విడుచువాఁడ♦ గాకుత్థ్సవరా. ౩౦

దుర్భరకోపము=సహింపరాని కోపము

తా త్ప ర్య ము

ఆనాఁడు భరతునిపైఁ బుట్టిన కోపమునకు నాయన శరణాగతుఁ డగుటచేఁ బరిహారము లేక వ్యర్థమయిపోయెను. ఆ కోపమును నింద్రుఁడు కొండమీఁద వజ్రమును విడిచినట్లు వీనిపై విడిచెదను.

భరతుఁడు శ్రీరామచంద్రమూర్తిని చిత్రకూటమందు నీవయోధ్యకు వచ్చి రాజ్యమేలు మని ప్రార్థించెను గదా. దీనివలన ముందు చేసినది యజ్ఞానకృత మని యేర్పడెను గదా.

అట్లుండ రామలక్ష్మణులు భరతాదులు రాజ్యాపహారకు లని యూహ్యపించుట తప్పుగాదా యని యాక్షేపము.

సీతారామలక్ష్మణులకు ముప్పురికుఁ జిత్రకూటమునకు భరతుఁడు వచ్చి పోయిన పిమ్మట నాయన విషయమై సదభిప్రాయమే కాని దురభిప్రాయము లేదు.

భ్రాతలందఱు భరతుని పాటిగారని శ్రీరామచంద్రమూర్తి చెప్పెను. లక్ష్మణుఁడో (ఆరణ్య. పద్యములు ౨౭౦ మొదలు ౨౭౯ చూడుఁడు) "మనుజులలోను దండ్రిని గుమారుఁడు పోలఁడు పోలుఁదల్లినే యనియెడి లోకవార్త వృథయై చనఁ గైకయిపట్టియందు" నని చెప్పెను. సీతాదేవియు "భ్రాతృవత్సలుఁడైన భరతుండు నాకయి యక్షౌహిణీ సేన నంపునయ్య" అని ప్రీతితోనే పలికెను.

కైక విషయమందు ముప్పురు ప్రసన్నులు గాను, నిష్ఠురము లాడుచుండిన వారే, ఏల?

కైక చిత్రకూటమందు నేను దెలివిమాలిన పనిచేసితిని క్షమింపుమని శ్రీరామచంద్రమూర్తిని గోరలేదు. భరతునకు భయపడి యూయనకు నెదురాడలేక మౌనము వహించి యుండెనుగాని వాస్తవముగ నామె పశ్చాత్తప్తయైనదా యనునది సందిగ్ధ విషయమే. తన కొడుకుకూడ వానప్రస్థాశ్రమస్థునివలె సర్వభోగములు వదలి దుఃఖపడుచున్నాఁడే. శ్రీరామచంద్రమూర్తి మరల నయోధ్యకు వచ్చినఁ రాజ్యము లేకున్న మానెను. కడుపునిండఁ గూడు కంటినిండ నిద్ర ఒడలినిండ గుడ్డయైనఁ

గట్టుకొని సుఖపడనిమ్మని రామచంద్రమూర్తి యయోధ్యకు వచ్చుటకు సమ్మతించి యైన నుండవచ్చును. లేదా తా నాలోచించిన ప్రకారము శ్రీరామచంద్రమూర్తి యడవిలో మరణించినా భరతుడు రాజ్యము గ్రహింపక యేమి చేయఁగలఁడు. కావున రామచంద్రమూర్తి యయోధ్యకు రాకపోనిమ్మని తలచినను దలఁచియుండ వచ్చును. ఇది యిట్లని నిర్ధారింపఁదగిన యాధారములు లేవు. ఆమె పశ్చాత్తాపపడి నట్లు భరతుని వాక్యము దప్ప మఱి యే యాధారములేదు. ఒకవేళ పశ్చాత్తప్తయైనదనియే గ్రహింతము. పగవానిఁ గొట్టుగాల్చి వాతవేసి నాయనా తెలియక చేసితినిరా యని చెప్పినంత మాత్రమున బాధపోవునా! తెలియక చేసెనని సమాధానపడినను వ్రణము సహింపరాని బాధకలిగించినపు డామె యిట్లు చేసెఁగదా యని స్మరణముసకు రాకయుండునా? కావునఁ గైకను సీతారామలక్ష్మణు లెగ్గాడుట స్వభావవిరుద్ధము కాదు. దీనిపై నొక యూహాపము. ఓయీ నీవు చెప్పినది లోక సామాన్యవిషయము. శ్రీరామచంద్రమూర్తి లోకసామాన్యుఁడుగాఁడు, "అపకార శతము సల్పిన విపరీతము నెంచఁ డాత్మవిజ్ఞుం డగుటఁ" అని కదా యాయన విషయము చెప్పఁబడిను. "వాసియెడ నుండెనేని నేదేని దోష మద్ది గర్హ్యంబుగాదు సదాళులకును" యుద్ధ 3౬-౫ ప. ఇట్టి రామచంద్రమూర్తి కైకయందు దోష మెంచవచ్చునా? శ్రీరామచంద్రమూర్తి యపరాధము లెంచమి యెప్పుడు? యావజ్జీవము దోషములే చేయుచుండినను వాని నెంచఁడా? కొంతకాలముచేసి పశ్చాత్తప్తుఁడై రక్షింపుమని కోరినప్పుడా? అపరాధమే మనస్సునకు రాదనిన విరాధ రావణ వాలి ఖరదూషణ లసదృశుల దండింపవలసిన కారణమేలేదు. 'వినాశాయచ దుష్కృతా'మ్మను మాటయే వ్యర్థమగును. లోకమున నింటింటఁ బాపములు ప్రబలిపోవును. గృహమునందు భార్యలు బిడ్డలు సేవకులు దండనమునకు వెఱచి లోబడియున్నవారే కాని యధర్మమునకు వెఱచి ధర్మమార్గమందుండువారు నూటికొక్కరులేరు. అట్టిలే దేశమందును ప్రజలు రాజదండభీతి ధర్మమందున్నవారు కాని ధర్మము నిమిత్తమై ధర్మమందుండువారు లేరు. భగవంతునియందుఁ బ్రభుత్వమందు గృహస్థునియందు నిగ్రహశక్తి లేకుండిన లోకయాత్ర యొకనాఁడైన జరుగదు. కావున నెవ రెన్ని దోషములు చేసినను బాహి పాహి యని పాదములపైఁ బడిన వారిని వారి దోషము లెంచక రక్షించును. సీత రావణుని కిదియేకదా బోధించెను.

'తా నహం ద్విషతః క్రూరాన్ సంసారేషు నరాధమాన్ క్షిపామ్యజస్రమశుభా నాసురీష్వేవ యోనిషు.' భ-గీ. అట్టి విరోధులను క్రూరులను నరాధములను సంసారమందు సర్వదా యసురయోనులందుఁ ద్రోయుదును' అనియే భగవంతుఁడు చెప్పెనుగదా. "చెల్లియుండియు సైరణసేయునతఁడు" పుణ్యపురుషుఁడుగాని యసమర్థుని సైరణ శ్లాఘ్యమా? కావున శ్రీరామచంద్రమూర్తి కైకయందిదప్పించుట తప్పుగాదు. మఱియును నిది లోకవిడంబనార్థమని యెఱుంగవలయును.

కావున నిట్టి సందర్భముల నిట్లు తలఁచుట దోషముగాదని మనము గ్రహింప వలయును.

కం. విస్ఫుట మద్భుజబల వే, గస్ఫురదిషునికర మితసిఁ ♦ గ్రక్కున వక్షి
ప్రస్ఫోటంబుగ నాటుచుఁ, బ్రస్ఫీతజవంబునం బ ♦ రాసువుఁ జేయున్. 3౧

విస్ఫుట=స్పష్టమైన, మద్భుజ=నా బాహువులయొక్క, బల = బలముయొక్క, వేగ=వేగముచే, స్ఫురత్ = పోవుచున్న, ప్రకాశించుచున్న, ఇషునికరము = బాణ సమూహమును, వక్షి ప్రస్ఫోటంబుగ=ఱొమ్మునీల్చునట్లుగ, ప్రస్ఫీతజవంబున = మిక్కిలి యధికమైన వేగమున, పరాసువు=ప్రాణమును (ప్రాణములు పోయినవాని)'

తాత్పర్యము

స్పష్టమైన నా భుజబలముచే విడువఁబడి వేగముగఁ బోవు బాణముల సమూహము శీఘ్రముగ వీనిఱొమ్మును బగులఁజీల్చుచు మిక్కిలి త్వరతో వీని ప్రాణంబును బోఁగొట్టును.

3–వ సర్గము.

కం. అని బలియుండు సుమిత్రా, తనయుఁడు రాక్షసునిఁ జూచి ♦ దరహాసముతో
నన నెవ్వఁడ వోరీ యీ, వనమున నీ వేల తిరుగు ♦ వాఁడవు సుఖివై. 3౨

దరహాసము = చిఱునవ్వు.

తాత్పర్యము

ఈ ప్రకారము శ్రీరామచంద్రమూర్తితోఁజెప్పి రాక్షసునంకఁ దిరిగి బలవంతుఁడైన లక్ష్మణుఁడు చిఱునవ్వుతో ఓరీ! నీ వెవ్వఁడవు. ఈ వనమునందు నీ వేల తిరుగుచున్నాఁడవు.

కం. అని యడుగ నా విరాధుఁ, డన వారలఁ జూచి యెవఁడ ♦ వని నన్నడుగం
గను జాలెడి మీ రెవ్వరు, చనియెద రెట కనిన రాము ♦ చంద్రుం డనియెన్. 33

తాత్పర్యము

ఈ ప్రకారము లక్ష్మణుఁడడుగఁగా వారినిఁజూచి విరాధుఁడు నావనమునకు మీరు వచ్చి నన్నెవ్వఁడ వని మీరడిగెదరే; మీ రెవ్వరు? మీ రెచ్చటికిఁ బోవుచున్నారు. అనిన శ్రీరామచంద్రమూర్తి యిట్లనియె

కం. తెలియుము రా యిక్ష్వాకుసు, కులులము క్షత్రియులము నన ♦ గోచరులము ని
ర్మలసత్పుత్రుల మెవఁడవు? కా, నలలోనఁ జరింపఁ గార♦ణం బేమి? యనన్. 3౪

తాత్పర్యము

ఓరీ వినరా! మే మిక్ష్వాకువంశమునఁ బుట్టిన క్షత్రియులము, అడవియందుఁ జరించువారము. నీ వనుకొన్నట్లు మేము పాపాత్ములముగాము. నిర్దోషమైన నడవడి గలవారము, నీవేమి ప్రభావము గలవాఁడవు. ఈ యడవిలో నేల తిరుగుచున్నాఁడవు, అనిన వాఁ డిట్లనియె.

వసంతమంజరి. వినుము నాజనకుండు జయుఁ డనుఁ బీరుఁ డంబ శతహ్రదా
ఖ్య నిఖలావనిఁ గల్గు దనుజని ♦ కాయ మొల్లవిరాధుఁ డం
చును వచించును నన్నుఁ దపమున ♦ సూర్యవంశ్య! వరంబు నేఁ
గొనితి శస్త్రముచేత మరణముఁ ♦ గూర కుండఁగ బ్రహ్మచేఁ. 3౫

తా త్ప ర్య ము

నా తండ్రి జయుఁడు, నాతల్లి శతహ్రద, విరాధుఁడని భూమియందలి దనుజు లెల్ల నన్నుఁబిలుతురు. నేను దపస్సుచేసి శస్త్రముచేతఁ జావకుండ బ్రహ్మచే వరముఁగొంటిని; వి + రాధుఁడు=ప్రేమలేనివాఁడు, క్రూరుఁడని యర్థము, కావునసే యారాధింపఁ దగనివాఁడు, గౌరవానర్హుఁడు, దనుజులు నన్ను విరాధుఁ డందు రనుటచే నిది తల్లిదండ్రులు పెట్టిన పేరుగాదు, వృత్తముచే వచ్చిన పేరు.

వసంత మంజరి, సభభసరసవ గణములు.

౧౩ వ యక్షరము యతిస్థానము.

కం. ఛేదనభేదనముల వ్యా, పాదింపఁ బడక యుండఁ ♦ బడసితి వరముఁ
బ్రైదలిని విడిచి పాఱుఁడు మేదిని బ్రదుకంగ నిష్ట ♦ మేనియు మీకున్. 3౬

ఛేదన = తునుకలు తునుకలుగ నఱుకుటచేతను, భేదనములఁ = పగులఁగొట్టఁ బడుటచేతను, వ్యాపాదింపఁబడక = చంపఁబడక, ప్రైదలి = స్త్రీ, సీతాదేవిని, పాఱుఁడు = పరువెత్తిపోండు.

తా త్ప ర్య ము

నఱుకఁబడుటచేతను జీల్చఁబడుటచేతను జంపఁబడక యుండుట్లు వరము సంపాదించితిని. బ్రదుకఁ నిష్టముండిన నీ స్త్రీని నదలి మీరు పరుగెత్తిపోండు, ఈ స్త్రీని నాకు వదలిరేని మిమ్ముఁ జంపను.

రామలక్ష్మణులు విరాధుని వధించుట.

చ. అన విని కోపరక్తనయ ♦ నాంబుజుఁడై రఘురాముఁ డిట్లనుఁ
దనుజకులాధమా! ఖలగు♦ణా! యిటు మృత్యువు రోసె దీవు, న
న్ననిమొనఁ దాఁకియుం జనెద♦వా మెయితోడ, నటం చధిజ్య మా
ర్గనువున శాతమార్గణక♦దంబముఁ గూర్చి సురారి నేయుచున్. 3౭

కోపరక్తనయనాంబుజుఁడు = కోపముచే నెఱ్ఱనైన నేత్రకమలములు గల వాఁడు, రోసెదవు = వెదకెదవు, అనిమొనఁ = యుద్ధముఖమందు, మెయితోడ = దేహముతో, అధిజ్యము = ఎక్కఁబెట్టఁబడినది, మార్గణ = బాణముల, కదంబము = సమూహము, సురారిఁ = రాక్షసుని.

తా త్ప ర్య ము

ఈ ప్రకారము వాఁడు చెప్పఁగాఁ గోపముచే నన్ను లెఱ్ఱచేసి శ్రీ రామ చంద్రమూర్తి యోరీ! నీచరాక్షసుఁడా! దుష్టుఁడా! నీవై మృత్యువును వెదకుచు వచ్చి

తివి. యుద్ధమున నా యెదుటఁబడి మరల దేహముతోడఁ బోఁగలవా యని విల్లెక్కు-
పెట్టి పదునైన బాణముల సమూహమున రాక్షసుని వేయుచు.

ఉ. వెండియు రుక్మపుంఖమయి ♦ విశ్రుతవాయుసుపర్ణ వేగితో
చ్చండము నైన స ప్తశిత ♦ సాయకపం క్తి బుధారివక్షము
ద్దండతఁ దూఱి వైన నది ♦ దారితదానవ దేహ శైల మై
దండిగ ర క్తదిగ్ధమయి ♦ ధారణిఁ జొచ్చెఁ గృశానుతుల్యమై. 3౮

వెండియుఁ = మఱియును, రుక్మపుంఖము=బంగారుపిడి, విశ్రుత=ప్రసిద్ధమైన, వాయు సుపర్ణ=గాలి గరుడులయొక్క, వేగితోచ్చండము=వేగముచే మిగుల భయం కరమైన, స ప్తశితసాయకపం క్తి = వాడు పదునైన బాణములవరుస, బుధారివక్షము = రాక్షసుని ఱొమ్ము, బుధస్యారా సురే సౌమ్యే॥నా॥ దారిత=చీల్పఁబడిన, దానవ = రాక్షసునియొక్క, దేహశైలమై=పర్వతమువంటి దేహము గలదై, ర క్తదిగ్ధము = నెత్తుటిచేఁబూయఁబడినది, కృశానుతుల్యమై = ఎఱ్ఱగా నుండుటచే నగ్నిహోత్రముతో సమానమైనదై.

తా త్ప ర్య ము

మఱియును బంగారుపిడులు గలిగి గాలి యొక్కయు గరుడుని యొక్కయు వేగముగలవైన యేడు పదునైన బాణములు వానిఱొమ్ము దూఱిపోవునట్లు వేయఁగా నవి గొండవంటి వాని దేహముఁ బగులఁ జీల్చుకొని నెత్తుటితోఁ దడిసి యెఱ్ఱనై పోయి భూమిలోఁ బ్రవేశించెను.

చం.శరజనితోగ్రవేదనను ♦ జానకి డించియుఁ గేల శూలముఁ
సరభసవృ త్తిఁ గొంచు రఘు ♦ స త్తమయుగ్మముఁ గిట్టి యూర్భటుల్
పరఁగ లయాంతకుం డనఁగ ♦ వ క్త్రిము విచ్చుడు నన్నదమ్ములుం
గురిసిరి నిర్జరారి పయిఁ ♦ క్రూరకలంబకదంబవర్షముఁ. 3౯

శర=బాణములచే, జనిత=పుట్టిన, ఉగ్రవేదనను=మిగులబాధచే, డించి = నేల విడిచి, సరభసవృ త్తిఁ = తొందరపాటుతోఁ గూడిన వ్యాపారముతో, రఘుస త్తమ యుగ్మము=ఇరువురు రాఘవులను, రామలక్ష్మణులను, కిట్టి = సమీపించి, లయాంత కుండు=ప్రలయకాలమునాఁటి యముఁడో యన, వ క్త్రిము=నోరు, నిర్జరారిపైఁ = రాక్షసునిమీఁద, క్రూర=తీక్ష్ణములైన, కలంబ = బాణములయొక్క, కదంబ = సమూ హమునొక్క, వర్షముఁ = వానను.

తా త్ప ర్య ము

బాణములు తాఁకుటవలనఁ గలిగిన బాధ సహింపలేక జానకిని నేల వదలి పెట్టి శూలము తీసికొని రామలక్ష్మణుల నిరువుర సమీపించి సింహనాదముచేయుచుఁ బ్రలయకాలమునాఁటి యమునిపలె మ్రింగుటకై నోరు తెఱువఁగా రామలక్ష్మణు లిరువురు నా రాక్షసుమీఁద బదునగు బాణముల వర్షము గురియించిరి.

కం. ఆ మార్గణవృష్టికి నగి, భీమవపుష్మంతుఁ డగుచుఁ ♦ బెంచిన మేనిఁ
భూమిని రాలెను విశిఖ, స్తోమము పతి పఱపె వెండి ♦ తోరపు ములుకుల్. ౧౦

మార్గణవృష్టికిఁ=బాణవర్షమునకు, నగి= నవ్వి, ఇంతమాత్రమా మీ శౌర్యమని నవ్వెను. భీమవపుష్మంతుఁడు=భయంకరమైన పెద్దదేహము గలవాఁడు, విశిఖస్తోమము = బాణసమూహము, తోరపుములుకుల్ = విశేషముగ బాణములు.

తాత్పర్యము

శ్రీరామలక్ష్మణులు వేసిన యీ బాణవర్షముచూచి మీబాణములు నన్నేమి చేయగలవని నవ్వి తన భయంకరమైన దేహమును బెంచెను. ఇట్లు దేహము పెరుఁగఁగా నాటియుండిన బాణము లన్నియు రాలి నేలఁబడెను. శ్రీరామచంద్రమూర్తి మఱియు విస్తారముగ నొప్ప బాణములఁ బ్రయోగించెను.

ఉ. వారలు వేయు శాతశర ♦ వర్షముఁ గన్గొని నవ్వి రక్కసుం,
డూరక వారునుం గురిసి ♦ యుగ్రఖగంబులు, దాన నొచ్చి దే
వారి వరంబు పెంపునను ♦ బ్రాణము లెంతయుఁ జిక్కఁబట్టి యా
శూరుల వైచె వజ్రనిభ ♦ శూలమున న్నగనంబు వెల్గఁగన్. ౧౧

శాతశరవర్షము = పదునుగల బాణములవాన, రక్కసుండు = రాక్షసుఁడు, ఉగ్రఖగంబులు = భయంకరములైన బాణములు, దేవారి = రాక్షసుఁడు, చిక్కఁబట్టి=బిగఁబట్టి, వజ్రనిభ=వజ్రముతోసమానమైన శూలముతో, నగనంబు=ఆకాశము,వరంబు పెంపునను = వరము బలమున వచ్చిన యాధిక్యముచే, ఇచ్చట నీ వర మిచ్చినవాఁడు శివుఁడని మహేశ్వర తీర్థమును. "విరాధో నామరాక్షసో విధివన్మా మపూజయత్ మదనుగ్రహావాప్తశిష్ట్యా దవధ్య స్స సురాసురైః" అను శ్లోక ముదహరింపబడెను. 3వ పద్యమున బ్రహ్మచేఁ దాను వరము గొన్నట్టు విరాధుఁడు చెప్పెను. వీఁడిరువురచేతను వరములు పొందెనేమో. ఖగము ఖ + గ = ఆకాశమునఁ బోవునది.

తాత్పర్యము

శ్రీరామలక్ష్మణులు కురియుచున్న పదునుగల బాణములవాన చూచి రాక్షసుఁడు నవ్వెను. వానిని వదలక మీఁదమీఁద బాణములను బ్రయోగించిరి. దానిచే మిగుల నొప్పిచెందినవాఁడై యీ రాక్షసుఁడు ప్రాణములు పోకుండ బిగఁబట్టుకొని యీ శూరులపై నాకాశము వెలుగునట్లు వజ్రముతో సమానమైన శూలమును విసిరివైచెను.

కం. మండుచు వచ్చెడి శూలము, గండున రెండంబకముల ♦ ఖండించెను గో
దండగురుఁ డశని మేరువు, గుండన నది భూమియద్రువఁ ♦ గూలె న్నేలన్. ౧౨

గండునన్ = పౌరుషమున, బలమున, అంబకములన్ = బాణములచే, ఖండించెను = తునుకలుచేసెను, కోదండగురుఁడు = విలువిద్యయందు నాచార్యుఁడు, అశని = పిడుగు.

తా త్ప ర్య ము

మండుచు వచ్చుచున్న యా శూలమునుజూచి శ్రీరామచంద్రమూర్తి దానిని రెండు బాణములచే నఱికెను. అదియును బిడుగు తాఁకున నేల దొరలు మేరువు సంపలి గుండువలె భూమి కంపించునట్లు నేలఁబడెను.

క. శూలమునుఁగూల్చి కృష్ణ, వ్యాలంబులఁ బోలు తమ కృపాణంబుల దో
ర్లీల వెలుఁగంగ నడిచినఁ, గాలాంతకతుల్యుఁ డప్రకంప్యులఁ గేలన్. ౪౩

కృష్ణవ్యాలంబులు=నల్లత్రాచుపాములు, కృపాణంబులన్=కత్తులచే, దోర్లీల=భుజబలముయొక్క విలాసము, అడచినన్=కొట్టగా, కాలాంతకతుల్యుఁడు=ప్రలయకాలమునాఁటి యమునితో సమానుఁడు, అప్రకంప్యులన్=చలింపజేయ సాధ్యపడని వారిని, కేలన్=చేతులతో.

తా త్ప ర్య ము

వాని శూలము విఱిగి నేలఁబడఁగా రామలక్ష్మణు లిరువురు వానిమీఁద దుమికి నల్లత్రాచుపాములవలె నున్న తమ కత్తులతో వానిని గొట్టిరి. ధైర్యముచే నేమియుఁ జలింపక తన సమీపమునకు వచ్చియున్న వారలను ప్రలయకాలము నాఁటి యమునివంటివాఁడగు నా రాక్షసుఁడు.

తే. పట్టుకొని యెత్తుకొని మింటఁ బాఱి వాని
తలఁ పెఱుంగుచు రఘుపతి దమ్ము ననియె
నితని యిచ్చకొలందిని నేగనిమ్ము
దనుజుఁ డరిగిన దే త్రోవ మనకు ననఘ.

మింటన్=ఆకాశమందు, పాఱన్=పరువెత్తఁగా, తలఁపు=ఆలోచన.

తా త్ప ర్య ము

వారి నిరువురను బట్టుకొని యెత్తికొని యాకాశమునఁ బరువెత్తెను. అడవి నడిమి ప్రదేశమునకుఁ దీసికొనిపోయి యక్కడ వధింపవలయు నన్న వాని యాలోచన తెలిసికొన్న వాఁడై శ్రీరామచంద్రమూర్తి 'లక్ష్మణా! వీనియిష్టము వచ్చిన త్రోవఁ బోవనిమ్ము! వాఁడు పోయిన దే మనకుఁ ద్రోవఁ యనెను.

ర-వ సర్గము.

ఉ. మూఁపున వారి బాలకుల ముచ్చటఁ దాల్చి వనంబుఁబట్టి పో
దీఁపుర మద్దిగాంచి భయ తీవ్రత జానకి దుఃఖభారమున్
సైఁపక యేడ్చె బిగ్గఱిగ సత్వరతన్ శుచి రాముఁ దమ్ము ని
ష్టోపఁగఁ గొంచుఁబోయెడిఁ గ దే దనుజుండు దయావిహీనుఁడై. ౪౫

బాలకుల ముచ్చటన్=పిల్లవాండ్రనువలె, పోన్=పోఁగా, తీఁపురము=ఆగడము, భయతీవ్రతన్=భయముయొక్క యాధిక్యముచే, దుఃఖభారమున్=అతిశయదుఃఖమును, సైఁపక=సహింపలేక, ఏఁపఁగన్=బాధింపఁగ.

తా త్ప ర్య ము

పిల్ల వాండ్ర నెత్తుకొన్నట్లు వారిని భుజములమీఁది కెత్తుకొని యడవిదారిఁ బట్టి పోవుచుండఁగా నా యాగడము చూచి సీతా దేవి మిగుల భయపడి దుఃఖాతిశయము సహింపలేక 'యయోధ్యా రాక్షసుఁడు సత్యవాదియైన శ్రీరామచంద్రమూ ర్తిని నిర్మలాంతఃకరణముగల లక్ష్మణుని హింసించుటకై తీసికొనిపోవుచున్నాఁడే యని గట్టిగా నేడ్చెను. సత్యవాది నిర్మలుఁ డను విశేషణములు శ్రీరామున కన్వయింపవచ్చును. కం. నను మ్రింగు నిచట బెబ్బులు, లును దోడేళ్ళును జీఱుత లును వీడుము వా
రిని నన్నుఁ గొంచుఁ బొమ్మా, దనుజో త్తమ నీకు మ్రొక్కి దయుఁగన వే.ర౬

తా త్ప ర్య ము

దానవో త్తముఁడా! నన్నింటిగ విడిచి వారిని దీసికొని పోయితివేని నన్నిచ్చటఁ బెద్దపులులు తోడేళ్లు చిఱుతపులులు మ్రింగిపోవును. కావున వారిని వదలి పెట్టి నన్నుఁ గొనిపోయి చంపుము. అట్టులైన వారైనను సుఖముగ జీవింతురు. వారులేనియెడ నేను బ్రచ్చనదానననే కావున నీకు నమస్కరించెదను. వారిని విడిచి నన్నుఁ గొని పొమ్మా.

చ. ధరణిసుతా ర్తవాక్యముల ♦ దాశరథు ల్వినఁ దైత్యుఁ జంపఁగాఁ
ద్వరపడి రందు లక్ష్మణుఁడు ♦ వామభుజంబును రామభద్రుఁ డా
శరు కుడిచేయియు న్నఱక ♦ సాంద్రబలాహకసన్నిభుండు భీ
కరపవిధారఁ బర్వతము ♦ క్రైవడిఁ గూలె ధరాతలంబునన్. ర౭

ధరణిసుతా = సీతా దేవియొక్క, ఆర్తవాక్యములన్ = వ్యసనముతోడి మాటలను, వామభుజము = ఎడమభుజము, ఆశరు = రాక్షసుని, అనఁగా, విరాధుఁడు లక్ష్మణుని గుడిభుజముమీఁద శ్రీరామచంద్రుని నెడమభుజముమీఁద నెత్తుకొనిపోవుచుండెను. కావున లక్ష్మణుఁడు వాని యెడమచేయి నఱుక సాధ్యపడెను. అట్లే శ్రీరామచంద్రమూ ర్తి కుడివైపు లక్ష్మణుఁ డుండెనని గ్రహింపఁగలు. సాంద్రబలాహక సన్నిభుండు = కారుమబ్బుతో సమానుఁడు. భీకరపవిధారన్ = భయంకరమైన వజ్రము యొక్క వాఁడి మొనచే.

తా త్ప ర్య ము

సీతాదేవి యేడ్చిన మాటలు విని శ్రీరామలక్ష్మణులు రాక్షసుని జంపఁగాఁ ద్వరపడిరవారైరి. అంత విరాధుని కుడిభుజమందున్న లక్ష్మణుఁడు వాని యెడమ చేతిని నఱికెను. శ్రీరామచంద్రమూ ర్తి యెడమభుజమున నున్నవాఁడగుటచేఁ గుడి భుజమును నఱికెను.

ఇక్కడ భుజమనఁగా సంసముగాదు, రెట్టయనియే యర్థము చెప్పవలయును. అంసములమీఁద వారు కూర్చుండిన కారణముచేతను చేతులతో వారిని బిగఁబట్టి యున్న కారణముచేతను రెట్టల నఱికి రని చెప్పవలయును. ఇట్లు నఱుకఁగా నల్లని

మబ్బులో సమానమైన దేహము గల యా రాక్షసుడు వజ్రముచే గొట్టబడిన పర్వతమువలె నేల దభాలున బడెను.

ఈ విరాధుడు రావణాసురుని వంటి బలముగలవాడని యుద్ధకాండమునఁ జెప్పఁబడెను.

అట్టిన రావణాసురుఁ డొక లక్ష్మణు మోయలేక పోయెను గదా. వీడు సీతారామలక్ష్మణుల ముప్పురి నెట్లు మోయుఁగలిగెను.

స్కాందపురాణమందలి యీ శ్లోకములను బట్టి దీనికి సమాధానము తెదుర్చుకొనవచ్చును.

అందు "సోపి తాం జానకీం దృష్ట్వా, శీఘ్రం సంజాత విక్రమః। ఇయం పరా మహాశక్తి స్సేయం స్వర్గస్యకారణం, అస్యావిబోధో మోక్షేపి కారణం బంధనేపిచ। తస్మా దిమాం భజిష్యామి, దిష్ట్యా ప్రాప్తంహి దర్శనమ్। ఇతి దర్శనమాత్రేణ విముక్తా ఘోఘ పంజరః, భక్తియుక్తో జహారైనాం సీతాం చైతన్యరూపిణీమ్॥ స్కాందము.

వాఁడును జానకిని జూచి విక్రమించి "ఈమె మహాపరాశక్తి. ఈమెవలన స్వర్గప్రాప్తికలదు. ఈమెను గుఱించిన విశేషజ్ఞానము మోక్షకారణము, తెలియమి బంధకారణము. ఈమెను నేను భజించెదను. నా యదృష్టమునొలఁది నాకీమె దర్శనము లభించెను." అని దర్శనముచేతనే పాపపుంజమునుండి విడివడి భక్తియుక్తుఁడై చైతన్యరూపిణి యగు సీతను హరించెను.

దీనివలన విరాధుఁడు లక్ష్మీభక్తుఁడని యేర్పడుచున్నది.

వీని పేరుకూడ భక్తుఁడనియే తెలుపుచున్నది. రాధశబ్దమునకు ఆరాధన మని యర్థము, వి + రాధుఁడు = విశేషముగ నారాధించువాఁడు, బ్రహ్మసూత్రమునందలి 'అపి సంరాధనే' యనుపద మీ యర్థము కలదై యున్నది. వీఁడు తమోగుణభూయిష్ఠుఁడగు తామసభక్తుఁడని వీని యాహారవిహారములు తెలుపుచున్నవి. అయినను భక్తుఁడు భక్తుఁడే. ఘంటాకర్ణుఁడు భక్తుఁడుగాఁడా? రావణాసురుఁడు భక్తిహీనుఁడు. కావున వానికి సాధ్యముకానిది వీనికి సాధ్యమయ్యెను. హనుమంతుఁడు అంగదుఁడు భక్తులౌటచే గదా రామలక్ష్మణుల మోయుఁగలిగిరి.

ఓయీ, విరాధుఁడు లక్ష్మీభక్తుఁడంటివి. భక్తిభావముతో సీతనెత్తికొనెనంటివి, సంతోషమేకాని, వాఁడు తన భక్తుఁడని సీతకుఁ దెలియునా? తెలిసియుండిన నేల యామె వాఁడెత్తికొన్నప్పుడు భయమున వణఁకెను? ఆమె భయముచే వణకలేదు. వాఁడు చంకకెత్తుకొన్నప్పుడు బిడ్డయను భావముతో నూరకయుండెను. వాఁడు రామలక్ష్మణులఁ జంపెదనని యెప్పుడు చెప్పెనో యప్పుడు నా యందలి భక్తిచే వీఁడు వక్రమార్గమునఁ బోవుచున్నాఁడే. నే నాయన సంకల్పానుసారము పోవలసినదాననే కదా. ఆయనను గాదని నేను దేనిని జేయుఁగలను. మా యిరువురను వీఁడు సమదృష్టిఁ జూచుటకు మాఱు వీఁడు భగవంతునితోను భాగవతునితో

విరోధము కట్టుకొనుచున్నాఁడు. వారివలన వీనికిఁ గీడు కలుగునే యని పుత్రవాత్స ల్యముచే వానికి రాఁగల కీడు తలంచి వణఁకెను. కాని తనకుఁగాని రామలక్ష్మణు లకుఁ గాని కీడు కలుగునని వణఁకినది కాదు.

అటులైన శ్రీరామలక్ష్మణులను విరాధుఁ డెత్తుకొనిపోయినపుడు తన్ను పులులు తోడేళ్ళు మింగు నని యేడ్చినే !

అట్లులేడ్చిన విరాధుఁడు తన దుఃఖము చూడలేక వారిని దనయొద్ద విడు చును. తన యెదుట శ్రీరామచంద్రుఁ డెవరిని హింసింపఁడు కావున వానికిఁ గీడు కలుగ దని యీ యుపాయముఁజేసెను. దమయంతి యుత్తమపతివ్రతయైనను మనుష్య స్త్రీయేకదా. ఆమె నన్ను మింగుఁడని పులులఁ దోడేళ్ళ సింహములయొద్దకుఁ బోయి నిలువఁబడినను నవి తొలఁగిపోయెనుగాని యీమెను దాఁకినవిగావు. అడవి యేనుఁ గులు బిడారునంతయు ధ్వంసము చేసినను ఆమెను సమీపించినవికావు. అగ్ని హోత్రుఁడు చంద్రమతిని నేమియుఁ జేయఁజాలఁడయ్యెను. ఇది పాతివ్రత్య మహిమ. ఇట్టి విషయము దెలిసిన సీతాదేవి మృగములకా భయపడును ?

విరాధుఁడు సీతాసమేతుఁడగు దన్ను శ్రీరామచంద్రమూర్తి చంపఁ డని యెఱింగియే వారిని దూరముగఁ దీసికొని పోయెను. శ్రీరామునిచే మరణము వాని కభీష్టము. రామలక్ష్మణులును వానిని దూరమునందే వధించి యావల సీతను జేర వచ్చిరి. వాని యభిప్రాయముఁ దెలిసికొని "యే యథా మాం ప్రపద్యంతే తాం స్తథైవ భజామ్యహమ్." ఏవ రెవ రేయేవిధముగ నాయెడ భక్తిసేయుదురో వారిని నేనట్లులే సేవింతు ననునియమము కలవాఁడు గనుక 'ఇతని యిచ్చకొలఁదిని నేఁగ నిమ్ము, దనుజుఁ డరిగినదే త్రోవ మనకు' నని రామచంద్రమూర్తి చెప్పెను.

సీతాదేవి పరోక్షమందే రామచంద్రమూర్తి విరాధ మారీచ ఖర కబంధ వాలి రావణాదుల సంహరించెను. ఆమె యనుగ్రహించిన కాకాసుర జటాయు సుగ్రీవ విభీషణులఁ దాను ననుగ్రహించెను; సుగ్రీవుని యందలి విశ్వాసముచేఁగదా సీతాదేవి తన యాభరణము లాయనముందు వైచెను. అది తెలిసి రాముఁడు సుగ్రీ వుని స్వీకరించెను. విభీషణుఁడు తన భార్యను బిడ్డను సీత కనుకూలురాండ్రుగా నుండఁజేసెను.

కం. ఆఁకరమున మోఁచేతుల, మోఁకాళులఁ బాదములను ♦ ముష్టులఁ బై పైఁ
గాఁకమెయిఁ గ్రుమ్మి గ్రుద్దుచు, వీఁకం బైకెత్తి యెత్తి ♦ విడుచుచు నేలన్.౮౮

ఆఁకరమునన్ = ఆగ్రహముతో, ముష్టులన్ = పిడికిళ్ళచే, కాఁకమెయిన్ = తీక్ష్ణముగ.

తాత్పర్యము

విరాధుఁ డాయుధములచేఁ జచ్చువాఁడు కాఁడు, చేతులు లేనివాఁడయ్యెను. కావున వాఁడు మఱియొకవిధముగఁ జావఁడని వానిని మోఁచేతులతోఁ మోఁకాళ్లతోఁ గ్రుమ్మి గ్రుద్ది వానిని పైకెత్తి క్రిందవైచిరి.

క. నఱికినఁ గరవాలంబుల, గుఱుకొని శితబాణములను ♦ గ్రుచ్చిన నేలం
బఱచిన నెట్టును జావని, కఱకుటసురఁ జూచి పలుకు ♦ గాదిలితమ్మున్. ౪౯

కరవాలంబులన్ = కత్తులచే, చఱచినన్ = కొట్టినను.

తా త్ప ర్య ము

కత్తులతో నఱికినను బాణములచేఁ గ్రుచ్చినను నేలపై మోఁదినను నే విధము గను జావని యీ కఠినరాక్షసుని జూచి శ్రీరామచంద్రమూర్తి లక్ష్మణుతో నిట్లనెను.

క. భీతజనాభయదుఁడు శ్రీ, సీతాపతి వరము బలముఁ ♦ జేసి యసుర దా
శాతశరాదులఁ జావఁడు, గోతిని బాతంగ మృతిని ♦ గూరెడు ననినన్. ౫౦

భీతజన = భయపడినవారికి, అభయుఁడు = అభయమిచ్చువాఁడు, శాతశరాదులన్ = పదును గల కత్తులచే, బాణములచే, గోతిని = గుంతలో, పాతంగన్ = పూడిచిన పక్షమున.

తా త్ప ర్య ము

ఎట్టి భయము గలవారికైనను నభయప్రదానము చేయు శ్రీరామచంద్రమూర్తి 'వీఁడు వరబలమున బాణములచేఁ గత్తులచేఁ జచ్చెడివాఁడు కాఁడు, కావున నొక గుంతదీసి దానిలో వీనిని బూడ్చినఁ జచ్చును' అని చెప్పెను.

తే. ఆ విరాధుఁడు రాము ప ♦ ల్కాలకించి, యిట్టు లను శక్రతుల్య స ♦ మిద్ధ తేజ
యేను నీచేతఁ జచ్చితి ♦ నెఱుఁగనైతిఁ, బూర్వ మజ్ఞానమున నిన్నుఁ బురుషసింహ. ౫౧

తా త్ప ర్య ము

శ్రీరామచంద్రమూర్తి చెప్పిన యీ మాట విని యావిరాధుఁ డాయనతో నిట్లనెను. 'ఇంద్రసమానతేజా! పురుషోత్తమా! నేను నీచేతఁ జచ్చినవాఁడనే. అజ్ఞానముచే నిన్ను నే నింతకుఁబూర్వ మెవఁడవైనది తెలిసికొనలేక పోయితిని.

ఈ సర్గమందు భగవంతుఁడగు శ్రీరామచంద్రమూర్తికి మహాభయకారణమున్నను నిర్భయత్వము చెప్పఁబడెను.

— ♦ విరాధుఁడు శ్రీరామునకుఁ దనశాపవిధంబు నెఱింగించుట. ♦ —

సీ కౌసల్యానందనా ♦ కరుణాత్మ శ్రీరామ, యెఱిఁగితిఁ దండ్రి మి ♦ మ్మిప్పు డేను
ఈ మహాభాగ సీ ♦ తామహాదేవిని, లక్ష్మణు నీతని ♦ లలితయశుఁడు
దొలుత గంధర్వుండఁ ♦ దుంబురుఁ డనువాఁడఁ, గ్రమము దప్పిచరింప ♦ రంభఁగూడి
శ్రీమంతు శపియించెఁ ♦ జేకొనుమీ రాక్ష,సాకృతి నని దాని ♦ కడలి నేను

తే. బలుకవే శాపమోక్షణ ♦ భంగి ననిన, దశరథసుతుండు రాముండు ♦ దర్పకలన
నెప్పుడు వధించు నిన్నని ♦ నప్పు డీవు, పొందెదవు తొంటిరూపని ♦ నుందలించె. ౫౨

కౌసల్యానందనా = కౌసల్యకు సంతోషము కలిగించువాఁడా, ఈమహాభాగ = ఈమహాభాగ్యవతి, మహాభాగశబ్దము లక్ష్మిని సూచించుచున్నది. శ్రీదుండు = కుబేరుఁడు, అడలి = భయపడి, శాపమోక్షణభంగిన్ = శాపము పదలిపోవు నుపాయము, తొంటిరూపు = మునుపున్న యాకారము, మందలించెన్ = చెప్పెను.

తాత్పర్యము

కౌసల్యానందనా! కరుణాస్వరూప! శ్రీరామచంద్రా! తండ్రీ! మీ రెవ్వరైనది యిప్పుడు తెలిసికొంటిని. శ్రీరాముఁడవగుట యవతారమూర్తివైన భగవంతుఁడవని సీతాదేవి లక్ష్మియని తెలిసికొంటిని. నేను బూర్వమునందుఁ దుంబురుఁడను గంధర్వుఁడను. రంభతోఁ గూడినవాఁడనై కామావేశమున మర్యాద దప్పి సంచరింపఁగాఁ గుబేరుఁడు రాక్షసుఁడవు కమ్మని శపియించెను. దానికి భయపడి శాపము తొలఁగిపోవు నుపాయము చెప్పుమనిన దశరథకుమారుఁడు శ్రీరామచంద్రమూర్తి యెప్పుడు నిన్నుఁజంపునో యప్పుడు నీకు రాక్షసత్వము పోయి యెప్పటివలె గంధర్వరూపము వహింతువనెను.

క. శ్రీరఘురామా నీదయ, దారుణశాపంబు దొలఁగె ధన్యుఁడ నైతిన్
నూరిమి సెల విచ్చెదవే, చేరెద నాకంబు మీకు శ్రేయం బగుతన్. ౫౩

దారుణశాపంబు = భయంకరమైన శాపమువలన వచ్చినరూపము, నాకము = స్వర్గము, కం = సుఖము, అదిలేనిది అకము, న + అకము = అకములేనిది నాకము, నాకము = కేవల సుఖముగలది, దీనివలన శ్రీరామచంద్రమూర్తి వీనికి శాపమోక్షణము కలిగింప నీప్రాంతములకు వచ్చెనని యేర్పడుచున్నది.

తాత్పర్యము

శ్రీరఘురామచంద్రమూర్తీ! నీ కరుణవలన భయంకరమైన శాపబాధ తొలఁగెను; మీ దర్శనమునఁ గృతకృత్యుఁడనైతిని. స్వర్గమునకుఁ బోయెదను. దయయుంచి యాజ్ఞయిచ్చెదవా? మీకు మేలు గలుగునుగాక.

చం. ఇటు లొకసార్ధయోజనము నేగి కనుంగొను మందు స్వప్రభా
పటలహసత్పతంగు శర భంగు శుభంబగు నీకు నమ్మహా
వటమున నావటించి రఘు భవర్య పదంపడి పొమ్ము, దీని మ
న్నటి పెదవారు ధర్మ మని పల్కిరి చచ్చిన సోకుమూఁకకున్. ౫౪

సార్ధయోజనము = ఒకటిన్నర యామడ, స్వప్రభాపటల = తనకాంతిసమూహముచే, హసత్ = నవ్వుచున్న, పతంగున్ = సూర్యుఁడుకలవానిని, శరభంగున్ = శరభంగుఁడను పేరుగల మహర్షిని, మహావటమున = పెద్దగుంతయందు, 'గర్తావటౌ భువివ్యక్తే' అమరుఁడు. ఆవటించి = ఉంచి, పదంపడి = ఆపల, పెదవారు = పెద్దవారు, సోకుమూఁకకున్ = దనుజుల సమూహమునకు.

తా త్ప ర్య ము

ఈ గోదావరి నొకటిన్నరయోజన దూరముపోగా నందు సూర్యతేజుడగు శరభంగమహర్షి యున్నవాడు. ఆయనను మీరు దర్శింపుడు, మేలగును. నన్ను గోతిలోఁ బాతి శ్రీరామచంద్రమూర్తి! యానలఁబొమ్ము. చచ్చినదనుజుల నీప్రకారము పూడ్చుటయే ధర్మమని పూర్వులగు పెద్దలు చెప్పిరి.

కం. ఏవాఁడు గుంత నిడఁబడు, నావాఁడు సనాతనంబు ♦ లగు లోకములం
దే వఱలు; సైఁపలేను మ, హావేదనఁ బ్రాణ మెగసి ♦ యరిగెడు సనినన్. ౩౩

తా త్ప ర్య ము

ఎవఁడు భూమిలోఁ బాతి పెట్టఁబడునో వాఁడు సనాతన లోకములకుఁ బోవును అని వారు చెప్పిరి. ఇది మా కులమర్యాద; దేహమంతయు మీరు ముక్కలుగా ఖండించుటచే బాధసంహింపరాక యున్నది, ప్రాణమెగసి పోవుచున్నది, కావున నన్ను శీఘ్రముగఁ బూడ్చిపొండు.

కం. ఏనుఁగునకువలె లక్ష్మణ, దానవునకు గుంత యొకటి ♦ద్రవ్వ మటంచున్
దా నతనికంఠసీమను, బూనికఁ బాదంబు నుంచె ♦ భూపవరుండున్. ౩౪

తా త్ప ర్య ము

'లక్ష్మణా! వీనుఁగులను బూడ్చుట కెంతగుంత త్రవ్వుదురో యంతది త్రవ్వుము; వీనిని దానియందు పైతము' అని వాఁడు లేవకుండ శ్రీరామచంద్రమూర్తి వాని గొంతుపైఁ గాలుంచి యణఁగ ద్రొక్కెను.

కం. సౌమిత్రి ఖనిత్రముఁ గొని, యా మానవభోజిపార్శ్వ ♦మం దొకబిల ము
ద్దామత్వరఁ ద్రవ్వ బల, స్థేమంబున వారు వాని ♦దృఢగతిఁ ద్రోయన్. ౩౫

ఖనిత్రము=త్రవ్వుసాధనము, గడ్డపాఱ, మానవభోజి=మనుష్యులఁ దినువాని, పార్శ్వమందున్=ప్రక్కన, వాని దేహమున కానుకొని, బలస్థేమంబున్=బలాధిక్యముచే.

తా త్ప ర్య ము

శ్రీరామచంద్రమూర్తి చెప్పిన ప్రకారము లక్ష్మణుఁడు విరాధుని దేహము ప్రక్కనే యొకగుంత శీఘ్రముగఁ ద్రవ్వెను. తరువాత శ్రీరామలక్ష్మణులు లికుపురుగలసి వాని దేహమును దానిలోనికి బలవంతముగాఁ ద్రోచిరి.

కం. భైరవరవమునఁ గూలెను; శ్రీరాఘవు లతఁడు శస్త్ర ♦బృందంబులచే,
గూరఁడు మృతి నని వానిఁ బ్ర, హారంబులఁ జంపి రా బి ♦లాంతరసీమన్. ౩౬

భైరవరవమున్=భయంకరధ్వనితో, శస్త్రబృందంబులచే=శస్త్రసమూహములచే, మంత్రితపంతములుగాని కత్తి, బాణము, శూలము లోనైనవి శస్త్రములు. మంత్రితపంతముగాఁ బ్రయోగింపఁబడునవి యస్త్రములు. ప్రహారంబులన్=చేతి దెబ్బలచే, బిలాంతరసీమన్=గోతిలోపలి ప్రదేశమందు.

తా త్ప ర్య ము

శ్రీరామలక్ష్మణులు బలవంతముగా ద్రోయఁగా వాఁడు భయంకర ధ్వని చేయుచు దానిలో దొరలెను. ఇట్లు వానిని గుంతలోఁ ద్రోచి కత్తులతోఁ గొట్టిన జావఁడని పిటికిటిపోటులచేఁ జంపిరి. ఊపిరియుండఁగా బూడ్చుట సరిగాదు గానఁ జంపి తరువాత వానిని బూడ్చిరి.

ఉ. రాముఁడు లక్ష్మణుండును విరాధుని సీగతిఁ జంపి హృష్టులై
మహితాశ్మసంతతుల నబ్బిల మెల్లను బూడ్చి, కాంచనో
ద్దామశరాసనంబులను దాలిచి, జానకిఁ జేరి చంద్ర భా
ధాములు మింటఁబోలె రుచిధాములు వెల్గిరి కాననంబునన్. ౫౯

హృష్టులైన = సంతోషించినవారివలెనై, ఇట్లుచెప్పుటచే వారికి విరాధవధయందు సంతోషము వాస్తవమున లేదని యేర్పడుచున్నది. మహిత = గొప్పవగు, అశ్మ = రాలయొక్క, సంతతులన్ = సమూహములచే, కాంచనోద్దామ = బంగారుచే నతిశయించిన, శరాసనంబులను = విండ్లను, శర + ఆసనము = బాణములను జిమ్ముసది, జానకిఁజేరి = జానకిని సమీపించి, ఇట్లు చెప్పుటచే నామె యీ ఘోర కార్యము చూడలేక దవ్వుగ నుండెనని యేర్పడుచున్నది. కేవల దయాస్వరూప గావున హింసాకార్య మామె చూడఁజాలదు. చంద్రభాధాములు = చంద్రునివంటి సూర్యునివంటి కాంతిగలవారు, భా = సూర్యుఁడు, "ఖరాంశుర్భా రవి ర్భగః" త్రి. శే చంద్రుని యుపమానము భార్యాసహితుఁడైన శ్రీరామచంద్రునికనియు సూర్యోపమానము భార్యలేని లక్ష్మణుని కనియు గోవిందరాజీయము. ఇరువురు చంద్రునివలెఁ గళాసంపన్నులనియు నిరువురు సూర్యునివలెఁ బ్రతాప సంపన్నులనియు నర్థమని మహేశ్వర తీర్థీయము.

ఫలశ్రుతి: "యో విరాధ వధం నిత్యం శృణోతి శ్రావయేతవా తస్య పాపాని సర్వాణి వినష్టాని నసంశయః" విరాధవధమును నెవఁడెప్పుడు వినునో వినుపించునో వాని పాపములన్నియు నశించును. సందేహములేదు. (స్కాందపురాణము.) రుచిధాములు = కాంతికి స్థానమైనవారు.

తా త్ప ర్య ము

శ్రీరామలక్ష్మణులు విరాధుఁ సీగతిఁ జంపి సంతోషించినవారివలెనై యాగోతిని బెద్దరాలు ఱువ్వలువేసి పూడ్చిరి. ఇట్లుచేసి దూరమునందుంచిన బంగారుమయమైన విండ్లను మరల గ్రహించి సీతాదేవి యున్నచోటికిఁ బోయి యాకానన మందు వా రాకాశమునఁ జంద్రసూర్యులవలెఁ బ్రకాశించిరి.

—♦ ౫-౭ సర్గము. సీతారామలక్ష్మణులు శరభంగాశ్రమమునకుఁ బోవుట ♦—

సీ. జానకి నూఱార్చి ♦ సౌమిత్రిఁ గని రాము, డిచ్చని దుర్గమం ♦ బేగ మనకు
సాధ్యంబుగాదు కి♦ష్టము శరభంగుని, దర్శింపఁ బద మని ♦ తరలి వేగ

మాశ్రమోపాంతంబు ♦ నందుఁ గనుంగొ ని, దివ్య సూర్యానల ♦ తేజ గగన
యానరథోత్సంగు ♦ నమరచయానుగు, నుర్వి యంటక మింట ♦ నుండువాని
తే. సుప్రభాభరభూషణు ♦ శుద్ధవసను
హరిహయునిఁ దన్నుఁ దనుఁబోల్మి ♦ హోత్మవితతి
యర్థి భజియింప వెలిఁగెడు ♦ హరిని, భాండు
రాభ్రశశిబింబ సన్నిభ ♦ చ్ఛత్రవిభవు. ౬౦

దుర్గమంబు = పోరానిది, వని = అడవి, ఆశ్రమోపాంతంబునందు = ఆశ్రమసమీపమున, సూర్యానలతేజున్ = సూర్యుని, అగ్నిహోత్రుని తేజస్సునంటి తేజస్సుగలవానిని, గగనయానరథోత్సంగున్ = ఆకాశమునపోవు రథముతోఁగూడిన వానిని, అమరచయానుగున్ = వెంబడివచ్చు దేవతలు గలవానిని, సుప్రభాభర = విశేషకాంతిగల, భూషణున్ = ఆభరణములు గలవానిని, శుద్ధవసనున్ = నిర్మల మైన వస్త్రము ధరించినవానిని, హరిహయని = ఆకుపచ్చ గుఱ్ఱములు గలవానిని, వితతి=సమూహము, అర్థిన్=ఆసక్తితో, హరిని = ఇంద్రుని, పాండురాభ్ర = తెల్లని మేఘముతోను, శశిబింబ = చంద్రబింబముతోను, సన్నిభ = సమానమైన, ఛత్ర = గొడుగుయొక్క, విభవున్ = సంపదగలవానిని.

తా త్ప ర్య ము

భయశోకములచే ఖిన్నురాలైయున్న సీతాదేవిని సమాధానపఱిచి లక్ష్మణుఁ జూచి యీ యడవి శ్రోవలులేక చెట్లు కంపలు బలిసి, పోవుటకు సాధ్యముగాక యున్నది. కావున శరభంగుని దర్శింప నా యాశ్రమమునకుఁ బోదమని యా యాశ్రమ సమీపమునకుఁ బోయి శ్రీరామచంద్రమూర్తి స్వర్గమందుండువాఁడును, సూర్యాగ్నుల తేజస్సుగలవాఁడును, నాకాశమున సంచరించు రథమునుండి దిగినవాఁడును, వెంటవచ్చుచున్న దేవతలు గలవాఁడును, భూమిని దాఁకక యాకాశమం దుండువాఁడును, విశేషకాంతిగల యాభరణముల ధరించినవాఁడును, ఆకుపచ్చగుఱ్ఱములు గలవాఁడును, మహోత్సవసమూహము తన్ను సేవించుచుండ వెలుంగువాఁడును, చంద్రబింబమువలె గుండ్రమై తెల్లనై తెల్లనిమేఘమువలె విరివికాంతి గల దగు గొడుగు గలవాఁడు నగు నింద్రుని జూచెను.

తే. చారురూపవతీకర ♦ సారసధృత, ధర్మదండమహోధన ♦ వ్యజనచామ
రావళీమృదులాందోళ ♦ నైకజనిత, మందమారుతచలితమి ♦ ళిండడింభు. ౬౧

ఇందును నింద్రుడే వర్ణింపఁబడుచున్నాఁడు.

చారు=మనోహరమైన, రూపవతీ = అందగత్తెలయొక్క, కరసారస = కమలములవంటి చేతుల, ధృత=ధరింపఁబడిన, ధర్మదండ = బంగారుబెత్తములుగల, మహా ధన=విశేషమువిలువగల, వ్యజనచామరావళీ=విసనకఱ్ఱలనెలనెండు చామరల సమూహముయొక్క, మృదుల = కోమలమైన, మెల్లని యని యర్థము. ఆందోళన = కద

లిక చే, ఏక=ముఖ్యముగా, జనిత=పుట్టిన, మందమారుత = మెల్లని గాలికి, చలిత = కదలుచున్న, ఎగుచున్న. మిళింద = తుమ్మెదల, డింభక = పిల్లలుగలవానిని.

తా త్ప ర్య ము

దేవకాసుందరులు తమ కరకమలములందు ధరించిన బంగారు పిడులు గలిగి మిగుల విలువగల చామరములు మెల్లగా విసరుటవలన జనించిన మెల్లనిగాలికి నెగురు చున్న పిల్ల తుమ్మెదలు గలవానిని

కం. సురగంధర్వులు సిద్ధులు, పరమర్షులు గుములు గట్టి ♦ పరమస్తుతులన్
గర మభినందింపింపఁగ, సరసన వెలుఁగొందువానిఁ ♦ జక్కఁగఁ గాంచెన్. ౬౨

సురగంధర్వులు = దేవగంధర్వులు, మనుష్యగంధర్వులని వేఱు జాతి గలదు, గుములు గట్టి=గుంపులై, అభినందింపింపఁగ = సంతోషపడునట్లు చేయుచుండఁగా, సరసన = సమీపమందే.

తా త్ప ర్య ము

దేవగంధర్వులు, సిద్ధులు, గొప్ప ఋషులు, గుంపులై గొప్ప స్తోత్రములచే మిక్కిలి సంతోషపడునట్లు చేయుచుండఁగా సమీపమందే ప్రకాశించు వానిని జక్కఁగా శ్రీరామచంద్రమూర్తి చూచెను.

చం. పరమవిభా=విభంగశర ♦ భంగునితోడుత ముచ్చటించు నా
సురపతిఁ గాంచి తమ్ముఁ గని ♦ చూచితె లక్ష్మణ! వింత జాజ్వల
ద్వరరుచిమంతుఁ దీవ్రకర ♦ వంతుని వంతున నంతరిక్షసం
చరణచణంబు నైన యొక ♦ స్యందనమందు వెలుంగు నాతనిన్. ౬౩

పరమవిభా=గొప్ప కాంతియొక్క, అవిభంగ=భంగములేని, ముచ్చటించు = మాట్లాడు, జాజ్వలత్ = మిక్కిలి ప్రకాశించు, వర = శ్రేష్ఠమైన, రుచిమంతుఁ = కాంతిగలవానిని, తీవ్రకర వంతుని = సూర్యుని, వంతున = విధముగ, అంతరిక్ష = ఆకాశమందు, సంచరణ=సంచారముచేయుటయందు, చణంబునైన=సామర్థ్యముగల, స్యందనమందు = రథమందు.

తా త్ప ర్య ము

విశేష బ్రహ్మతేజస్సుగల శరభంగునితో సంభాషించుచున్న యా యింద్రుని జూచి శ్రీరామచంద్రమూర్తి లక్ష్మణునితో నిట్లనియె. ప్రకాశించుచున్న మిగులఁ గాంతిగలవాఁడును సూర్యునివలె నాకాశమందే సంచరింప శక్తిగల తేరియందుఁ బ్రకాశించువాఁడును నగువానిని జూచితివా ?

ఉ. ఎట్టిహయంబు లుండు నని ♦ యింద్రునకు న్మన మెల్ల విందుమో
యట్టివ యాకుపచ్చనిహ ♦ యంబులు మింట రహింపఁ గంటివే
చుట్టి శతాంగమున్ గొలుచు ♦ శూరులు భూరి కృపాణపాణులున్
దిట్టలు శోణవస్త్రకులు ♦ దీర్ఘభుజుల్ యువకుల్ సకుండలుల్. ౬౪

హాయంబులు=గుట్టములు, రహింపన్=ప్రకాశింపఁగా, శతాంగము=తేరిని, భూరి=గొప్పవగు, కృపాణ=కత్తులను, పాణులు=చేతియందుఁ గలవారును, దిట్టలు =సమర్థులును, శోణవస్త్రకులు=ఎఱ్ఱవస్త్రములు ధరించినవారును, దీర్ఘభుజుల్=నిడివి చేతులు గలవారును, యువకుల్=నడిమి ప్రాయమునందుండు వారును, సకుండలుల్=కుండలములు ధరించినవారును.

తాత్పర్యము

ఇంద్రుని కేటువంటి గుట్టము లుండునని మనము శాస్త్రములందుఁ జెప్పఁగా విని యున్నామో యటువంటి యాకుపచ్చ గుట్టము లాకాశమందున్నవి, అదో చూచితివా, ఆ రథముచుట్టునుండి సేవించు వారు శూరులు, చేతులఁ బెద్ద కత్తులు గలవారు, నడిప్రాయమువారు, కుండలములు ధరించినవారు.

ఉ. హారవిహారహారివిపులాంచితపక్షులు శౌర్యదర్పదు
ర్వారులు వ్యాఘ్రములల్లగిదిఁ బ్రాయమునం గనఁ బంచవింశతి
స్ఫారసముల్ సురావళిసంతత మిచ్చయొదిప్రాయ మూటచే
వీరలు దేవత, ల్నిలుఁడు వీరుఁడ నీవును సీత యిచ్చటన్. ౬౫

హార=సరములయొక్క, విహారసంచారముచే, హారి=మనోహరమైన, విపుల=విశాలమై, అంచిత=ప్రకాశించు, పక్షులు=ఱెక్కలు గలవారు, శౌర్యదర్పదుర్వారులు=వారింపరాని శౌర్యము దర్పముగలవారు, పంచవింశతి=ఇరువదియైదవగుటచే, స్ఫార=ప్రకాశించు, సముల్=ఏండ్లుగలవారు.

తాత్పర్యము

పక్షస్థలమందుఁ బ్రకాశించు హారములు గలవారును అడ్డగింపరాని శౌర్యదర్పములు గలవారును, ఇరువదియైదు సంవత్సరముల వయస్సుగలిగి పురుషులలెనుండువారునైయున్నారు. దేవతల కెప్పటికి నిదేకదా వయస్సు. కావున దేవతలే. లక్ష్మణా! నీవిందే సీతతోడ నిలువుము.

ఉ. వానివిధంబు నే నెఱిఁగివచ్చిద నంచు మునీశు నాశ్రమం
బానృపసూతి చేరఁ జనఁనాతనిరాకను గాంచి శక్రుఁడ
మ్మానికి నేకతం బనియెమానపాలుఁడు రాముఁ డిందు రాఁ
బూనినవాఁడు న న్ననఁగఁబోలదు నా కీపు డీతనిం గనన్. ౬౬

శక్రుఁడు=ఇంద్రుఁడు, ఏకతంబు=రహస్యముగా.

తాత్పర్యము

ఆ యింద్రునివృత్తాంతము నాయన యిచ్చట కేల వచ్చెనో తెలిసికొని వచ్చెదను అని చెప్పి మునీశుని యాశ్రమము చేరఁబోఁగా నాయన వచ్చుట చూచి యింద్రుఁడు రహస్యముగా శరభంగునితో శ్రీరామచంద్రుఁడు నన్నుఁ జూడ వచ్చుచున్నాఁడు, ఈయనను నే నిపుడు చూడరాదు.

ఉ. ఈయన చేయఁగాఁ దగిన ♦ యెంతయు దుష్కర మైనకార్యముఁ
జేయఁగ నిమ్ముఁ ధన్యుఁడును ♦ జిష్ణుఁడు నై పొగ డొందఁ బిమ్మటన్
డాయుదు ముచ్చటింతు నని ♦ దానవవైరి వచించి మింటికై
పోయె శతాంగయుక్తి, నిటు ♦ పోవుడు నా పురుహూతుఁ డావలన్. ౬౭

దుష్కరము = ఇతరులు చేయుటకు నసాధ్యమైనది, జిష్ణుఁడు = జయశీలుఁడు, రావణుఁ జంపినవాఁడు, డాయుదుఁ = సమీపింతును, ముచ్చటింతును = సంభాషింతును, దానవవైరి = ఇంద్రుఁడు, శతాంగయుక్తిఁ = రథముతో పురుహూతుఁడు = ఇంద్రుఁడు.

తాత్పర్యము

ఈయన చేయవలసిన యసాధ్యకార్యము రావణవధాదికము ముందున్నది. అది చేయనిమ్ము, అది యితరులు చేయలేనిది. అందుఁ గృతకృత్యుఁడై జయించిన వాఁడై కీర్తిగన్నతరువాత నేను సమీపించి సంభాషించెదను. అని యింద్రుఁడు రథ మెక్కి యాకాశమునఁ బోయెను. ఇట్లా యింద్రుఁడు వెడలిపోవఁగా.

రావణవధ మగునప్పటి కగును, ఇప్పుడేల మాటలాడరాదనిన నిప్పుడు నేను మాటలాడిన నాయన పరత్వము ప్రకటనము గాక తప్పదు. అయిన నేమంటివా, ఇప్పుడు పరత్వము ప్రకటనమైనచో రావణాసురుఁడు చావఁడు. అది యితరదేవతలకు సాధ్యము కానిది. మనుష్యవేషమున నీయనయే చేయవలసియున్నది. కావున నది యైన పిమ్మటఁ బరత్వము బయటఁబడినను భయములేదు.

రావణుఁడు శ్రీరామచంద్రమూర్తి సామాన్య మనుష్యుఁడను భావము కలవాఁడయియే యుండవలయును.

కం. నృపకులతిలకుఁడు రాముఁడు, చపలాయతనేత్రతోడ ♦ సహజన్మునితో
సపరిచ్ఛదు సజ్వలనుం, దపసిం జేరంగఁ జనియెఁ ♦ దాత్పర్యమునన్. ౬౮

చపలాయత నేత్రతోడన్ = చలించు దీర్ఘములయిన కన్నులుగల సీతాదేవితోడ, సహజన్మునితోన్ = తమ్మునితో, సపరిచ్ఛదున్ = పరికరములతో గూడినవానిని, సజ్వలనున్ = అగ్నిహోత్రముతోఁ గూడినవానిని.

ఇట్లు దేవేంద్రుఁడు వెడలిపోగా శ్రీరామచంద్రమూర్తి వెనుకకు మరల వచ్చి సీతాలక్ష్మణులఁ గలసికొని వారితోడఁ బరికరములతోను నగ్నిహోత్రముతోను బ్రకాశించు శరభంగ మహర్షిని భక్తితోడఁ జేరబోయెను.

ఉ. చేరి ముసీకుపాదములు ♦ శీర్షము సోఁక నమస్కరింప న
వ్వారల నవ్వపీఠముల ♦ పై వసియింపఁగఁ బంచి మేని, సీ
తారమణుఁడు శత్రుఁడు క ♦ తం బెది యిచ్చటి కేగుదేర నా
వారక సర్వముం దెలిపె ♦ వాసవురాకకుఁ గారణంబులన్. ౬౯

శీర్షము = తల, అర్ఘ్యపీఠములపై = వారివారికిఁ దగిన పీఠలయందు, పంచి = ఆజ్ఞాపించి, ఇచ్చటఁ జెప్పఁగా నని యర్థము. కతము = కారణము. ఇచ్చట శ్రీరామచంద్రమూర్తి నమస్కరించుట తన మానవత్వము, క్షత్రియత్వము, లోక సంగ్రహార్థము.

తాత్పర్యము

ఇట్లు రామచంద్రమూర్తి శరభంగునిఁ జేరఁబోయి యాయన పాదములు తన శిరస్సంటఁ ముట్టక నిలువఁగా నా మూని యాముష్యురకు వారికిఁ దగిన పీఁటలమర్చి కూర్చుండుఁ డని చెప్పెను. అప్పుడు శ్రీరామచంద్రమూర్తియు మునిని జూచి యింద్రుఁ డిచ్చటికి వచ్చిన కారణ మేమని యడుగఁగా నాయన యా కారణముఁ దెలిపెను.

–♦ శరభంగుండు శ్రీరామునితో నింద్రుఁడాకకుఁ గారణంబుఁ జెప్పుట ♦–

సీ. దాశరథీ! నేను ♦ దపమున ఋద్ధిదు, రాసదం బైసయా♦బ్రహ్మలోక
ముఁ సమార్జించితి ♦ ననుఁ గొనిపోవఁగ, వాసవుం డిచటికి ♦ వచ్చినాఁడు
అధికప్రియుండ వౌ ♦ నతిథివి నీవున, కరుదెంచి యుండుట ♦ యాత్మ నెఱిఁగి
నిన్ను దర్శింపక ♦ నే బ్రహ్మలోకంబుఁ, జనఁగ నా కేమియు ♦ మనసు రామి
ఆ. నిలిచినాఁడఁ, గలిగె ♦ నీదర్శనం బిఁక; దేవసేవితంబుఁ ♦ ద్రిదివపదము
నరుగువాఁడ మత్స♦మార్జితాక్షయశుభ, లోకచయము గలదు♦లోకవంద్య. ౭౦

ఋద్ధిదురాసదము = నీచులు పొందరానిది, దేవసేవితంబు = దేవతలచే సేవింపఁబడినది, మత్సమార్జిత = నాచే సంపాదింపఁబడిన, అక్షయ = క్షయములేని, ఎప్పటికి ఫలముఁ బెడసని; స్వర్గాది లోకములకుఁ బోయినచోఁ జేసిన పుణ్యము క్షయింపఁగానే మరల భూమియందు జన్మింపవలసియుండును. అట్లు పుణ్యక్షయము కాని లోకములను సంపాదించితిని.

తాత్పర్యము

రామచంద్రదేవా! నేను తపస్సుచేసి ఋద్ధులు పొందరాని బ్రహ్మలోకమును సంపాదించితిని. అచ్చటికి నన్ను బిలిచికొనిపోవ నింద్రుఁడు దిచటికి వచ్చెను. ఆ బ్రహ్మలోకమునకంటెఁ బ్రియపడి కోరవలసిన నీ వతిథివై సమీపమునకు వచ్చియుండుట తెలిసి బ్రహ్మలోక ప్రాప్తికంటె నీ దర్శనము శ్రేష్ఠము కావున నిన్ను దర్శింపక యచ్చటికిఁబోవ మన స్సొల్లమిని నిలిచితిని. నీ దర్శనము కలిగెను. దేవతలు సేవించు త్రిదివమునకుఁ బోదును. నేను దపస్సుచే నార్జించినవి యెన్నటికి క్షయముకానివి పుణ్యలోకములు గలవు నిన్ను దర్శింపక నేను బ్రహ్మలోకమునకుఁ బోవ నేమియు మనస్సురాలేదనుటచే బ్రహ్మలోక ప్రాప్తికంటె శ్రీరామచంద్రమూర్తి దర్శనమే శ్రేష్ఠమని భావము. ఇఁక నీదర్శన మయ్యెను. దేవసేవితంబైన త్రిదివమునకుఁ బోయెద ననుటచే 'స్వరవ్యయం స్వర్గి నాక త్రిదివ త్రిదశాలయాఃʼ యని నిఘం

టువునఁ జెప్పఁబడిన యింద్రలోకము కాదు. ఏలన బ్రహ్మలోకమునకంటె శ్రీరామచంద్రమూర్తి దర్శనము శ్రేయస్కరమని కాచియుండి దర్శనము చేసికొనినవాఁడు బ్రహ్మలోకమునకైనఁ బోక స్వర్గలోకమునకుఁ బోయెదనని చెప్పినాఁడనుట తుచ్ఛము కావున, దేవసేవితము, "యత్రతే పూర్వే సాధ్యాస్సంతి దేవా"యనుచోఁ జెప్పఁబడిన పరమపదమే; త్రిదివమన్నప్పుడు త్రిపాద్విభూతి, "పాదోస్యవిశ్వాభూతాని త్రిపాదస్యామృతం దివి" యనుచోఁ జెప్పఁబడినదే. అక్షయపుణ్యలోకమనుటచే బ్రహ్మలోకమునకు మీఁదియప్రాకృతలోకములే. "ఆబ్రహ్మభవనాల్లోకాఃపునరావర్తినోర్జున" యని భగవద్గీతయందుఁ గలదుకదా! ఇంత రహస్య సంభాషణ కారణము రామపరత్వము ప్రకటనము చేయరామియే. రహస్యము తెలియని వారిది యతిథిరహస్కారముగా గ్రహింతురు.

ఆ. స్వర్గలోకభవము◆బ్రహ్మలోకభవంబు, నైనసుకృత మెల్ల◆మానసీయ
నీకు నొసఁగువాఁడఁ◆గైకొను మన సర్వ, శాస్త్రవేది రామ◆చంద్రుఁ డనియె. ౭౧

స్వర్గలోకభవము=స్వర్గలోకమునందు భోగప్రదేశ విశేషములు, బ్రహ్మలోకభవము = బ్రహ్మలోకమునందుఁగల భోగప్రదేశ విశేషములు, వీనిని సంపాదించుటకు నేను జేసిన సుకృతము=పుణ్యము, సర్వశాస్త్రవేది=సర్వశాస్త్రములు తెలిసినవాఁడు,

తాత్పర్యము

స్వర్గలోకమందలి భోగస్థానములను, బ్రహ్మలోకమందలి భోగస్థానములను సంపాదింప నేనేమి పుణ్యముచేసితినో యదియంతయు నీకు నిచ్చువాడఁ గ్రహింపు మనిన సకలశాస్త్రవేత్త యగు శ్రీరామచంద్రమూర్తి యిట్లనియె.

ఇది కర్మమునను భగవదర్పణము చేయుట యగును. అట్లులనఁగా ఫలసంగమును గర్తృత్వము వదలి భగవత్ప్రీత్యర్థం కర్మ మను తలంపుతోఁ గర్మములు చేయుట తనిశ్లోకి. దీనికే ఫలసమర్పణమని పేరు.

మహేశ్వరతీర్థ వ్యాఖ్యయందును సర్వేశ్వరుఁడగు శ్రీరామునందు ఫల సమర్పణాభిప్రాయమునఁ జెప్పఁబడెనని కలదు.

చం.కొనెదను నేన నీసుకృత◆కోటుల నెల్లను, మేము నిల్వ నీ
వనమున వాసయోగ్య మగు◆పట్టిది చెప్పు, మటన్నఁ బ్రాజ్ఞుఁ డి
ట్లనియె సుతీక్ష్ణనామక◆మహాత్ముఁడు మీ కెఱిఁగించు నాతనిన్
గనఁ జనుఁ డీవనంబునన ◆ కల్లు నతండు ఘటించు శ్రేయముల్. ౭౨

సుకృతకోటుల్ = అనేకపుణ్యసమూహములను.

తాత్పర్యము

"మునీంద్రా! నీసుకృతములనెల్ల నేనే గ్రహించెదను, మేము నిలుచుటకు వాసయోగ్యమైన స్థలము చెప్పుము." అనినఁ బ్రకృష్టజ్ఞానము గల శరభంగుఁడిట్లనియె. మీరుండుటకుఁ దగిన స్థలమును సుతీక్ష్ణుఁడను మునీంద్రుఁ డెఱిఁగించును.

ఈ యడవియందే యాయన యున్నవాఁడు. ఆయన మీకు శ్రేయస్కరమైనది చెప్పును.

శరభంగుఁ డెట్లు పరతత్వరహస్యము దాఁచి మాటలాడినో యట్లే శ్రీరామ చంద్రమూర్తియు నీ పుణ్యములన్నియు నేనే గొనియెదను అనెను. అనఁగా నీవియ్య వలసిన పనిలేదు. నీవు నీమనస్సున సంకల్పించినఁ జాలును, అది లేకున్నను లోపము లేదు; ఋత్రియధర్మము ననుసరించి పుచ్చుకోలు తగదు. కావున నట్లు చెప్పెనని ప్రతీతి; తనపుణ్యము లన్నియు నొకయతిథికి ధారపోసి యెవఁడు భ్రష్టుఁడగుటకుఁ గోరును. ఇచ్చట నట్లుగాదు. భగవంతునకు నిచ్చినది యొకటి గోటియగును. ఇది నష్టిలేని లాభకరమైన వ్యాపారము. భగవంతు నుద్దేశించి చేయు సాత్వికత్యాగము మనోవాక్కాయములలో దేనితోనైనఁ జేయవచ్చును.

నీ పుణ్యకోటులను నేనే తీసికొనెదను అనెనే, ఏల? అయ్యా! మునీంద్రా నీ వెంతకాలముగానో నాదర్శనము గోరి దానికై కాచి యుక్తకృత్యములన్నఁ జేయుచుండుట నే నెఱుఁగుదును. కావుననే నీకంత్యకాలమున దర్శన మీయ వచ్చితిని. అట్లు నేను జేయనైతినేని యింతకాలముగ నీవు నన్నుగుఱించి పడినశ్రమ మును ఋణము నేనెట్లు తీర్చుకోనఁగలను? కావున నీకోర్కి నెఱవేర్చి యనుగ్రహింపఁబడుటకే వచ్చితిని. ఎప్పుడు నిన్ననుగ్రహింప నిచ్ఛయించితినో యప్పుడే పుణ్యపాప రూపము లయిన నీ ప్రతిబంధముల నెల్ల నేను దొలఁగింపవలయును. ఇప్పుడు నా ప్రాప్తికి నీకుఁ దపస్సువలనఁ గలిగిన పుణ్యము ప్రతిబంధకము. ఎవ్వని నే ననుగ్రహింప నిచ్చగింతునో వాని సర్వస్వము నే నపహరింతునని చెప్పి బలివిషయమున నట్లే వర్తించితినిగదా. నీ ధనము నీ సుకృతము. కావున నీవిచ్చినను నీయకున్నను నేనే దాని హరింతును. ఆ విషయమున నీ ప్రయత్న మనావశ్యకము, నా కర్తవ్యము నాకు దెలియును

ఈ విషయమున నీశ్లోకములు స్మరణీయములు.
సత్యం బ్రవీమి మనుజాః స్వయ మూర్ధ్వబాహుః
యే మాం ముకుంద నరసింహ జనార్దనేతి
జీవఞ్ జప త్యనుదినం మరణే బుణీవ
పాషాణ కాష్ఠ సదృశాయ దదామి ముక్తిమ్॥

ఓ మానవులారా! చేతులెత్తి ప్రమాణచేసి చెప్పుచున్నాను. ఎవను నన్నుఁ దమ జీవితకాలమందు ముకుంద నరసింహ జనార్దన యని ప్రతిదినము జపింతురో వారు మరణకాలమునఁ గఫవాదులచే స్మృతిదప్పి కట్టెపలె రాతివలెఁ బడి యుండఁగా వాఁడు యావజ్జీవము చేసిన కృషి నేనే స్మరించుకొని యప్పుడీసి గొనినవాఁడు అప్పు చెల్లించినట్లు ముక్తినిచ్చెదను. ఇది నరసింహ చరమశ్లోకము. ఇతర చరమశ్లోకముల నిట్లే స్మరింపుఁడు.

ఇంత పరత్వము సూచించుమాటలాడి మెటనే యేమియుఁ దెలియని వాని వలె మాకుండుటకు స్థలము చెప్పుమని యడుగుట పరప్రతారణార్థము.

ఈ యీవాసవిషయమున ఋషు లందఱు తోడుదొంగలు. ఎట్టులైన సీతారామలక్ష్మణులను బంచపటీ చేర్చిన నచ్చట ఖరాదులతో నే కారణముచేనైనఁ గలహము గలుగును. అప్పుడు నారు చంపఁబడుదు రని వారు చేసిన యాలోచన. ఇది, వారే ౪౬౭ వ పద్యంబున జెప్పిరి. ఆ కారణముచే మెల్లమెల్లఁగా నగస్త్యాశ్రమముఁ జేరఁజేసి యక్కడినుండి పంచపటిఁ జేర్చిరి.

ఉ. ఈ కడ నుండి మీర లెదు రేగుఁడు పాఱుచు నున్న యుల్లమం
దాకిని కందునందును గ నం దగుఁ బూవుల తెప్ప, లద్దియే
మీ కరుగంగ మార్గము, ని మేషము నిల్వము తండ్రి! దేహముం
బోకడపెట్టుదుం గుబుస ముఁ ఫణిరాజము వీడునట్లుగన్. ౭౩

పోకడపెట్టుదుఁ = వదలిపెట్టుదును, కుబుసము = దేహముమీఁది పొర, కుప్పసము, ఫణిరాజము = శ్రేష్ఠమైన పాము, మందాకిని, ఇది భాగీరథిగాదు, పుణ్యనదులెల్ల గంగలే, చిత్రకూటమునందలి నదియు నిట్లే చెప్పఁబడెను.

తా త్ప ర్య ము

రామచంద్రా! మీ రిక్కడనుండి తూర్పుగాఁ బాఱుచున్న యీ పుణ్యనదికి నెదురెక్కి పడమటిముఖముగాఁ బొండు. నడుమనడుమఁ బూవుల గుంపులు తెప్పలు తెప్పలుగా నదియందు నందందుఁ గానపచ్చును. అదియే సరియైన మార్గము. రామచంద్రా! తండ్రీ! నాయనా, పోకుము, కొంచెముసే పుండుము. నాగుఁబాము కుప్పసము వదలినట్లు దేహము వదలెదను.

ఉ. దానిని నీవు చూచి మఱి తర్లు మటంచును వేఁడి మంత్రపూ
తానల మాజ్యధారల ర యంబునఁ బ్రజ్వలితంబుఁ జేసి య
ద్దానను మాంసర క్తసహి తంబుగ నస్థులతోడ భస్మమై
మానియు వహ్నిసన్నిభ మారకరూపముఁ దాల్చి క్రమ్మఱిన్. ౭౪

తర్లుము = పయనింపుము, మంత్రపూతానలము = మంత్రములచే బవిత్రమైన యగ్నిహోత్రమును, ఆజ్యధారల = నేతిధారలచే, ప్రజ్వలితంబు = మండునదిగా, మాంసరక్తసహితంబుగ = మాంసముతోడను నెత్తుటితోడను, అస్థులతోడ = ఎముకలతోను, భస్మమై = బూదియై, వహ్నిసన్నిభ = అగ్నిహోత్రముతో సమానమైన, కుమారక రూపము = "బాలోఽథ పంచదశభి, స్స్త్రీంశద్భిస్తు కుమారకః" రత్నాకరము; అని యుండుటచే నిరువదియైదేండ్ల ప్రాయపు రూపము.

తా త్ప ర్య ము

నే నీ దేహమును వదలుటను జూచి యాసలఁ బయనమై పొమ్మని ప్రార్థించి బ్రహ్మమేధ మంత్రములచేఁ బవిత్రమైన యగ్నిహోత్రమును బ్రజ్వలింపఁజేసి వరిస్త

రణాదులచే నలంకరించి యా యగ్నియందుఁ బ్రవేశించి మాంసము రక్తము ఎము కలతోడ భస్మమై శరభంగుఁడు మరలఁ గుమారుని రూపముదాల్చి,

సాధారణముగ శవమును గాల్చినపుడు నన్నయెముకలు భస్మమైనను పుఱ్ఱె లోనైన పెద్దయెముకలు భస్మముగాఁగావు. ఇక్కడ నట్లగుటకు యోగబలమే కారణము. భీష్ముని విషయమున "అమ్మహాత్ముం డవయవంబులఁ బ్రాణంబులు బాపి కొనుచు వచ్చు నయ్యె చోట్లు శల్యరహితంబు లగుచుండె నట్లగుటఁ గాంచి కృష్ణాదు లగు నఖిలజనంబులు నాశ్చర్యభరితాంతఃకరణు లగుచుఁ గీర్తించిరి."

వానప్రస్థుఁడు తానై శరీరము నగ్నిలో దుమికి విడుచుట యాత్మహత్య గాదు. "అనుపానాసమర్థస్య, వానప్రస్థస్య జీర్యతః, భృగ్వగ్నిజలసంపాతైః మరణం ప్రవిధీయతే" వార్ధకముచే ననుష్ఠానము జరుపుకొనలేనివాఁడు కొండమీఁదనుండి పడి గాని, అగ్నిహోత్రమునందుఁగాని నీళ్ళలోఁ బడికాని దేహము విడువవచ్చును.

"వృద్ధః శౌచక్రియాలుప్తః, ప్రత్యాఖ్యాత భిషక్రియః ఆత్మానం ఘాతయే దస్తు భృగ్వగ్న్య నశనాదిభిః."

అనియుఁ బ్రమాణము గలదు. ఇట్లు శక్తిలేనివారు మాత్రమేకాదు అనుష్ఠానశక్తిగలవారైనను దేహముతో సాధింపవలసినది యిఁక లేదు. ఇఁక మరల జన్మ భయములేదని దేహముపై విరక్తి పుట్టినవాఁడు తపోబలముచే సాధింపవలసిన దంతయు సాధించినవాఁ డెప్పుడైనను ద్యజింపవచ్చును. అది యాత్మహత్యకాదు. తపస్సుచే సాధింపవలసిన దంతయు సాధింపక పరలోకప్రాప్తి నిశ్చయములేక యవశిష్ట కర్మానుబద్ధులై కామక్రోధవశులై యుండువారు బలవంతముగ దేహమును వదల రాదు. దానివలన నధమలోకములు ప్రాప్తించును.

'ఆసన్న మరణార్థియైన యతీశుండు కాలదేశంబులఁ గాచికొనఁడు తనువు విసర్జించు తలఁపు జనించిన" నియు "ఇచ్ఛలేని యోగియొక్క ముహూర్తార్ధ,మింద్రి యానుమంగ మింతలేక, ప్రాణములను పంచి బ్రహ్మరంధ్రముఁ జించి, బ్రహ్మమందుఁ గలియుఁ బార్థివేంద్ర" యని కలదుగదా – కావుననే "యద్యుత్క్రాంతా తదావాప్తా, బ్రహ్మమేధానలం వ్రజేత్, నాభివక్ష్యాత్మగా నగ్నీనకరోప్యయథాస్థలం–" సంస్కార యేత్" అని చెప్పఁబడెను. ఈ కారణముచేతనే సహగమనము చేయు పతివ్రతలకును నాత్మహత్యాదోషము లేదు. సీతాదేవి యుర్విపోసికొనుటకు యత్నించినదియు సీతాదేవి చంద్రమతు లగ్ని ప్రవేశించినదియుఁ బాతివ్రత్య రూపక తపోబలము చేతనే.

చ. అనలమునుండి వెల్వడి మహర్షి సురాలిజగంబు దాఁటి చ
య్యనఁ జని బ్రహ్మలోకమున యందు సహానుచరుం బితామహుఁ

గనియె నతండు మానికిని ♦ గారవ మారఁగ స్వాగతంబుఁ బ
లెక్కను, ముఁనీశ్వరుకిని న్నగుఁదుఁ ♦ గీర్తన చేసిరి విస్మయాత్ములై. ౭౫

అనలమునుండి = అగ్నిహోత్రమునుండి, బ్రహ్మలోకమునయందు=పరబ్రహ్మ త్మకలోకమందు, సహానుచరుఁ = అనుచరులతోఁగూడిన వానిని, పితామహుఁ = బ్రహ్మను, ఇచట బ్రహ్మ పితామహశబ్దములు సవిగ్రహ పరబ్రహ్మమునే బోధించును. ఈ బ్రహ్మశబ్దము భగవంతుఁడు సగుణుఁ డనియు (బృహత్త్వాత్ బృంహణత్వాత్) పితామహశబ్దము జగన్మూలకారణ మనియుఁ దెలుపును. లేనియెడలఁ బూర్వోత్తర విరోధము సంఘటించును.

విస్మయాత్ములై = ఆశ్చర్యపడిన మనస్సుగలవారై, పితామహ మస్య జగతో మాతా ధాతా పితామహః. భ. గీ. ౯–౧౭.

దీనివలన నుపాసకులు సన్న్యాసులవలె బ్రహ్మలోకమందు నిలువక పరమ పదమును బొందెద రని యేర్పడును. (చూడు ౭౦ ప. వ్యాఖ్య – ఆరణ్య).

తాత్పర్యము

అగ్నిహోత్రమునుండి లింగశరీరమైన కుమారికరూపముతో బయలుదేఱి దేవతల లోకము లన్నియు దాఁటి శీఘ్రముగ నందందు నిలువక పోయి పరబ్రహ్మ లోకమందు భగవన్మూర్తిని జూచెను. ఆయనయు మునిని సుఖముగా వచ్చితివా యని ప్రశ్నించెను. ఈ ప్రశ్న కౌషీతక్యుపనిషత్తునందుఁ జెప్పఁబడిన ప్రశ్నయగును. సీతారామ లక్ష్మణులు మువ్వురును మునీశ్వరుఁడు కాశ్చర్యపడిరి.

ఇచ్చట సురాళి జగంబును దాఁటి బ్రహ్మలోకమందుఁ బితామహుఁ గనియె ననుటచే నర్చిరాది మార్గము సూచింపఁబడెను.

తేఽర్చిష మభిసంభవం త్యర్చిషోఽహ రహ్న ఆపూర్యమాణపక్ష మాపూర్య మాణపక్షాద్యాన్ షడుదఙ్ఙేఽతి మాసాం స్తాన్ మాసేభ్య స్సంవత్సరమ్ సంవత్సరా దాదిత్య మాదిత్యా చ్చంద్రమసం చంద్రమసో విద్యుతం తత్పురుషోఽమానవస్స ఏనాన్ బ్రహ్మగమయతి' ఈ యర్థమునే యీ శ్లోకము విశదీకరించుచున్నది.

"ముక్తోర్చిర్దినపూర్వపక్ష షడుదఙ్మాసాబ్ద వాతాంశుమ ద్గో విద్యు ద్వరు ణేంద్ర ధాతృసహిత స్సీమాంతసింధ్వాప్తగః। శ్రీ వైకుంఠముపేత్య నిత్య మజడ స్తస్మిన్ పరబ్రహ్మణ స్సాయుజ్యం సమవాప్య సంతతి సుఖం తే నైవ ధన్యాః పుమాన్."

దేహమును విడిచిన ముక్తజీవుని నతివాహికులను దేవతలు క్రమక్రమముగా నిదుకువచ్చి తోడుకొని తమ తమ పొలిమేరవఱకుఁబోయి యచ్చట నావలి యతి వాహికున కప్పగింతురు. ఆ దేవతలపేర్లేవన, అర్చిస్సు, దినమున పూర్వపక్షము, ఉత్తరాయణ మాఱు నెలలు, సంవత్సరము, వాయువు, సూర్యుఁడు, చంద్రుఁడు, విద్యుత్తు, వరుణుఁడు, ఇంద్రుఁడు, ధాత. ఈధాత ప్రాకృతమండలమునకు నధిపతి

మరెడలమునకు నడుమ విరజానదీతీరమున విడుచును. ఇంతవఱకుఁ బ్రయాణము సాగుటకై జీవున కత్యంత సూక్ష్మ ప్రాకృతశరీర మంటియుండును. ఇక్కడ నా లింగ శరీర మూడిపోవును. ఆపల సంకల్పముచేతనే విరజానదిని దాఁటిపోవును.

జీవుఁ డణు స్వరూపుఁడు గనుకనే యీ ప్రయాణము సాధ్యపడెను. జీవుఁ డణు స్వరూపుఁ డనియే శ్రుతులు స్మృతులు చెప్పుచున్నవి.

వాలాగ్రశతభాగస్తు కల్పితశ్చే త్సహస్రధా
తస్యభాగా చ్ఛతతమా జీవ స్సూక్ష్మ ఉదాహృతః ॥శంఖ॥

వెండ్రుక కొనను నూఱుభాగములు చేసి యందొకభాగమును వేయిభాగములు చేసి ఆయొకభాగమును నూఱుభాగములుగా విభజించితిమేని యెంత యుండునో జీవుఁ డంతటివాఁడు.

వ్రీహిర్వా యవోవా, శ్యామాకోవా, శ్యామాకతండులోవా, ఏవమయ మంతరాత్మా పురుషో హిరణ్మయో యథా జ్యోతి రధూమం॥ శతపథ. ౧౦-౬-3.

వడ్లగింజంతగాని యవధాన్యపుగింజంతగాని శ్యామాకధాన్యమంతగాని శ్యామాకపు బియ్యపు గింజంతగాని సూక్ష్మమగు వాఁడగు నంతరాత్మ (జీవుని) యందు హిరణ్మయ పురుషుఁడు పొగలేని జ్యోతిస్సుగా నున్నాఁడు.

వాలాగ్రశతభాగస్య శతధా కల్పితస్యచ
భాగో జీవ స్సవిజ్ఞేయః. ॥శ్వేశ్వ॥

వెండ్రుక కొనను నూఱుభాగములుచేసి యందొక్కక్క దానిని మరల నూఱు భాగములు చేసినచో జీవుని పరిమాణ మేర్పడును.

ఆరాగ్రమాత్రో వ్యవరోపి దృష్టః.
జీవుఁడు ముల్లుకొనయంత సూక్ష్మముగఁ జూడఁబడినాఁడు.
ఏషోణు రాత్మచేతసా వేదితవ్యః॥ ముండ॥
ఈ జీవుఁడు అణువు – మనస్సుచే దెలిసికొనఁదగినవాఁడు.

ఇట్లు చెప్పుటచేతను గమనాగమనములు చెప్పుటచేతను ముక్తపురుషునకు భోగము చెప్పుటచేతను, గాలిలోగాలి కలిసిన దను నాస్తిక వాదము నిరస్తము. అట్టులే దేహమంత యాత్మయనువాదము నిరస్తము–ఆత్మసర్వవ్యాపి యనువాదమునిరస్తము.

శరభంగున కిట్టి యుత్తమలోకప్రాప్తి రామచంద్రమూర్తి సాన్నిధ్యమునఁ గలిగెనని యెఱుంగవలయును.

శరభంగునికిఁ బ్రాప్తించినది యప్రాకృత కేవలచైతన్యము శరీరము.
ముక్తుల కిట్టి శరీరము వారి సంకల్పానుసారము లభించును.

ఇక్కడ నొక చిన్నసందేహము – మీఁద వివరించినట్లు యోగసిద్ధుఁడు యోగబలముచే జీవుని సుషుమ్నానాడిలోనుండి పయనింపఁజేసి బ్రహ్మరంధ్రము భేదించుకొని పోవచ్చుగదా. అట్లుపోక శరభంగుఁ డగ్ని ప్రవేశము చేసెనేల? ఇది

క్లిష్టమార్గముకదా. శరభంగుని వంటివాని కిది క్లిష్టమార్గముగాదు. శిష్టమార్గమే. ఏలన – ఆయన నిర్ద్వంద్వుడు. ప్రత్యాహార సంయుములం దాతితేటిన వాడు. తపోగ్నిచే బరివూర్ణమగు శరీరము కలవాడు. కావునఁ బాకృతాగ్ని బాధ యాయన కేమియులేదు. అది నిమిత్తమాత్రమే – సీతాదేవిని జంద్రనుతిని నగ్నిహోత్రాఁ డేమిచేయుగలిగెను? ఇక్కడ లౌకికాగ్ని నిమిత్తమాత్రమే. లౌకికాగ్నిచే భస్మముగాని యెముకలు పుట్టెలు నెన్నియో చూచుచున్నారు. ఈయన కట్టి శేష మేదియు మిగులలేదు. ఇది పార్వతీదేవి యోగాగ్నిచే దగ్ధమైనటువంటిది. యోగమువలనఁ బ్రాణము విడిచియుండిన శేషము మిగిలియుండును. ఆ శవమునకు దహనాద్యుత్తర క్రియ లావశ్యకమై యుండును. తక్కిన కర్మకాండము వెన్నంటియే వచ్చును – ఇప్పు డా బాధ బదనాయము తప్పినది.

ఒక కార్యమును సాధింప రెండుపాయము లుండిన నందు సుకరమార్గ మవ లంబించువాఁడు బుద్ధినుంతోఁడు కనుకనే మరణదండమునకు యోగ్యుడగు వాలిని వధించుటయందు రెండుపాయము లుండినను శ్రీరామచంద్రమూర్తి సుకరము శీఘ్ర ఫలదము శాస్త్రవిరుద్ధమునగు నుపాయము నవలంబించెను.

—♦ ౬-వ సర్గము మునీంద్రులు శ్రీరామునితోఁ దమ కష్టంబులు వెల్వి శరణుజొచ్చుట ♦—

ఉ. మాని దివంబుఁ జేర నతి♦మానుష తేజుని రామచంద్రు వై
ఖానసవాలఖిల్యులును ♦ గాత్రశయాను లశయ్యనీరప
వ్రాతనిలభోజనుల్, సురప ♦ థాలయులుఁ, మహిశయ్యు, లశ్మకు
ట్టానల తేజులుఁ, ఘనర ♦ సాంతరమగ్నులు యోగలగ్నులుఁ.

అతిమానుష తేజునిఁ = దివ్యతేజస్సుగలవానిని, వైఖానసవాలఖిల్యులును = "యేనఖాఃతేవైఖానసాఃయే వాలాఃతేవాలఖిల్యా" యను శ్రుతిప్రకారము భగవంతుని నఖములఁ బుట్టినవారు వైఖానసులు, భగవంతుని రోమములందుఁ బుట్టిన వారు వాలఖిల్యులు. ౨. వైఖానసులు = వికసనుఁడను ఋషిచే నిర్మితమైన సూత్రముల ప్రకారము వర్తించువారు, గాత్రశయానులు = కూర్చుండి తలఁను మోమ్మునందో భుజమునందో వ్రాల్చి నిద్రించువారు, వీరు నేలపైఁ బండుకొని నిద్రింపరు. అశయ్యులు = పండుకొననివారు, నీరపత్రానిలభోజనుల్ = నీరభోజనులు = నీళ్ళుమాత్రము వ్రాపి జీవించువారు, పత్రభోజనులు = ఆకులుతిని జీవించువారు, అనిలభోజనులు = గాలియే యాహారముగాఁ గలవారు, సురపథాలయులు = ఆకాశమే యిల్లుగాఁ గలవారు, మహిశయ్యులు = కటికినేలమీఁద నేమియుఁ బఱుచుకొనక పండుకొనువారు, ఆశ్మకుట్టులు = గింజలను రాతితో నలియఁగొట్టి తినువారు, అనఁగా నగ్నిహోత్రము కాని ధాన్యము తినువారు. ౩. రాలతోఁ దమ దేహమును ఛేదించుకొనువారు. అనఁ తేజులు = అగ్నిహోత్రము తేజస్సువంటి తేజస్సుగలవారు, ఘనరసాంతర = నీటి

లోపల, మగ్నులు = మునిగి తపస్సుచేయువారు, యోగలగ్నులు = యోగమభ్యసించువారు.

వైఖానస శబ్దవిచారము సందర్భోచితముగా నుండుటచే గొంత యావిషయము వ్రాయవలసివచ్చెను.

అయోధ్య ౧౩౧-వ పద్యమందు శ్రీరామచంద్రమూర్తి వైఖానస మార్గస్థితుఁడయ్యెనని చెప్పఁబడెను. అచ్చట వైఖానస మార్గమనఁగా వానప్రస్థ ధర్మమని వ్యాఖ్యాత లండఱు వ్రాసిరి. ఇది యిప్పటి వైఖానసులకుఁ గొందఱకభిమతము గాకున్నను దప్పని చెప్ప వలనుపడలేదు. గార్హస్థ్యమన్నట్లు వానప్రస్థ మనునది యాశ్రమముపేరు, గృహమునందుండు వాఁడు గృహస్థుఁడు. వనమందుండు వాఁడు వానప్రస్థుఁడు. గృహస్థుఁడు వానియిష్టమువచ్చిన దేవతలను సకాముఁడయియో నిష్కాముఁడయియో యర్చింపవచ్చును, వానప్రస్థుఁడు మోక్షార్థి కావున నేక దేవతోపాసకుఁడే కావలెను. ౭౬-౭౭ పద్యములందుఁ జెప్పబడినవారు వానప్రస్థులే, సన్న్యాసులుగారు.

అగ్నిపక్వాశనో వా స్యా త్కాలపక్వ భుగేవవా
అశ్మకుట్టో భవేద్వాపి దంతోలూఖలకోపివా
సద్యఃప్రక్షాళకో వా స్యా న్మాససంచయకోపివా
పాణ్మాస నిచయోవా స్యా త్సమానిచయ ఏవవా॥ వైద్య.

వ్రతభేదములను బట్టి నామభేదములు గలిగెను. అయినను వీరు మతమందు వైఖానసమతిమువారే. అది యెట్టిదనిన:—విఖనసుఁడని బ్రహ్మకుఁ బేరు. ఈయన నారాయణునిచే నుపదేశమునొంది మత మొకటి స్థాపించెను. దానికి వైఖానస మతమని పేరు. భృగువు, మరీచి, అత్రి, కాశ్యపుఁడు-వీ రా మతప్రవర్తకులు, వీరందఱు విష్ణుభక్తులు. వీరు విష్ణ్వారాధనము మోక్షోపాయములందు ముఖ్యముగ నెంతురు. ఈయారాధనము అమూర్తికిఁగాని సమూర్తికిఁగాని చేయవచ్చును. అమూర్తి పూజ యనఁగా సగ్న్యగ్నులందు భగవంతు నారాధించుట, సమూర్తిపూజ యనఁగా బింబపూజ. దీనినే విగ్రహారాధనమని బేరపూజయని యందురు. వీరిమత మున రెండవదియే యుత్తమము. మోక్షసాధనయు భగవదారాధన మనియే వీరి మతము. అనఁగాఁ దక్కినవాసికంటె నిది ముఖ్యము. దీనికి దక్కిన వంగములు.

వానప్రస్థ మాశ్రమమని యండలివారి మతము. వైఖానసమని మీఁదవ్రాసిన యభిప్రాయమును నీ కిందివాక్యములు బలపఱుచుచున్నవి.

వైఖానసో వనేవాసీ వానప్రస్థశ్చ తాపసః॥ యాదవ॥

క్రియలు మానఁదగదు గృహగతునికిఁ
దపసి కూర నుండఁదగదు సన్న్యసికి
ననితలోడి పొత్తు వలదు వలదు॥ భాగ.

ఇందుఁ దపసిశబ్దము వానప్రస్థపర్యాయముగఁ బ్రయోగింపఁబడెను.
వికసనోమతం వైఖానసం తత్రపరిష్ఠితాః వైఖానసాః వానప్రస్థాశ్రమిణ
ఇతి తావత్, తదుక్తం మనునా
పుష్పమూల ఫలై ర్వాపి కేవలై ర్వ ర్తయే త్సదా
కాలపక్వై ర్స్వయంశీర్ణై ర్వైఖానస మతే స్థితః
వికసనా ఇతి సకారాంతో వ్యస్తి. తథాచ శ్రుతిః
ధేను ర్వహూనా మదితి స్సురాణాం బ్రహ్మ ఋుషూణాం వికసనా
ముసీనా మితి వైఖానసమూత్ర వీవ.
వానప్రస్థాశ్రమస్యో క్తత్వాత్ తదాశ్రమానువర్తినాం వైఖానసత్వవ్యపదేశః
అని శ్రీనివాసాచార్యులవారు శాకుంతల వ్యాఖ్యయందు వ్రాసిరి.

ఈ వానప్రస్థాశ్రమము కలియుగమునఁ బరాశరులచే నిషేధింపఁ బడిన వానిలో నొకటి.

"మాంసదానం తదా శ్రాద్ధే వానప్రస్థాశ్రమగ్రహః॥

ఆశ్రమము నిషిద్ధమైనను వీరును, మనుస్మృతి, రామాయణమునందుఁ జెప్పఁ బడినవా రొకవిధమువారా? భిన్నులా? యను విషయము విచార్యము. వైఖానస సూత్రావలంబుల మనువారు ఆనియమములఁ బాటింపకున్నను నేటికిని గలరు. వారికి భగవదారాధనమే ముఖ్యవృత్తియై యున్నది.

ఇట్టిదే పాంచరాత్ర మని మతియొకటి గలదు. అది సాక్షా ద్భగవత్సృష్టము. దాని విచార మిచట నప్రస్తుతము.

యోగములన్నులు=ఈదృశః పరమాత్మాయం, ప్రత్యగాత్మా తథేదృశః, తత్సం బంధానుసంధాన మితి యోగః ప్రకీర్తితః॥ యోగోనామేంద్రియై ర్వశ్యైః బుద్ధే ర్బ్రహ్మణి సంస్థితిః, ప్రయుక్తై రప్రయుక్తైర్వా భగవత్కర్మ విస్తరః॥

తాత్పర్యము

శరభంగుఁడట్లు పరమపదంబుఁ జేరఁగా దివ్యతేజస్సుగల రామచంద్రమూర్తి నాయడవియందుఁగల ఋషులువాలఖిల్యులు, వైఖానసులు, కూర్చుండి నిద్రించువారు ఎప్పుడు పండుకొనని వారు, నీరు నాహారముగాఁ గలవారు, వానలు గురిసినను ఎండలు కాసినను ఆరుబయటనే యుండువారు, నేలపైఁబండుకొనువారు, గింజల నుడికింపక రాతిపై నలియఁగొట్టి తినువారు, అగ్నిహోత్రమువంటి తేజస్సుగలవారు – జలములో మునిఁగి (యనఁగా శిరస్సు మాత్రము మీదికి గానవచ్చునట్లుచేసి గొంతులోఁతు నీళ్లలోనుండి) తపస్సుచేయువారు, యోగమందే లగ్నమైన మనస్సులు గలవారు.

కం. వ్రతులును నపక్షాశులు, సతతార్ద్రపటుల్ మరీచిసంయమనులు నిర్జితషడింద్రియులును స,మ్మతదంతోలూఖలాన వేణ్యుల్. ౨౨

వ్రతులు = ఏ యాహారము తీసికొనక యెప్పు డుపవాస ముండువారు-సంప్ర క్షాళులు (౧) ఎప్పుడు దేహము కడుగుచుండువారు (౨) భగవత్పాద ప్రక్షాళము నుండి పుట్టినవారు (3) ఏ దిన మాహార మా దినము సంపాదించి సర్వము భగ వంతునకు నివేదించి మఱునాఁటికి నెత్తిపెట్టుకొనక వినియోగించువారు-నిర్జిత=జయింపఁ బడిన, సకలేంద్రియులు = అన్ని యింద్రియములు గలవారు - దంతోలూఖులు = దంత ములే తోలుగాఁ గలవారు - ధాన్యమును బొట్టు తీయక యట్టులే నమలి తినువారు.

తాత్పర్యము

నిరతోపవాసులు, జేపటి కనుమాట లేక యేదినము దొరికినది యా దిన మందే భుజించువారు, దేహము నెప్పుడు తడుపుచుండువారు - సూర్యకిరణములు ద్రావి (ultra violet rays) జీవించువారు, ఇంద్రియజయము గలవారు, దంతములే తోళ్ళుగాఁ గలిగి యెట్లదొరికినధాన్య మట్టులే నమలి తినువారును నగు మునిశ్రేష్ఠులు.

కం. ధర్మజ్ఞు లచలచిత్తులు, ధర్మభృదగ్రీయుఁ బరమ ధర్మజ్ఞుని స
త్కర్మాచరణధురీణుని, నిర్మలు శ్రీరామచంద్రు నిఁక బలశాలిన్. ౭౮

ధర్మజ్ఞులు=ధర్మమెఱిఁగినవారు - అచలచిత్తులు=చలింపని మనస్సుగలవారు - ఇట్టి మహర్షులు - ధర్మభృత్ + అగ్రీయుఁ = విల్లుపట్టినవాఁడులో మొదటి వానిని (౨) ధర్మమును జెడకుండ భరించువారిలో మొదటివానిని - పరమ ధర్మజ్ఞుని = శ్రేష్ఠ మైన ధర్మము - దెలిసినవానిని - ఇది విశేషధర్మము. శరణాగతరక్షణము పరమ ధర్మము. సత్కర్మాచరణధురీణుని = మంచికార్యములు చేయుటయందు సమర్థుని - నిర్మలు = దోషరహితుని-బలశాలిన్=తాము గోరఁబోవు కార్యమును సమర్థింపఁ గావలసిన బలముగలవానిని.

తాత్పర్యము

ఆత్మరక్షణమందు మనము సమర్థులము గాము - పరాధీనులము - సర్వ తంత్ర స్వతంత్రుఁడు సర్వజ్ఞుఁడు సర్వశక్తిమంతుఁడు ఆపద్బాంధవుఁడు భగవంతుఁ డొక్కఁడే-ఆపదలయం దాయనను రక్షరక్షయని శరణువేఁడుఁటే జీవునకు స్వధర్మ మను ధర్మము నెఱిఁగినవారు-ఈ విషయమునఁ జలింపని చిత్తముగలవారు నగు మహా ర్షులు యోగులు మానులు 'పరిత్రాణాయ సాధూనా'మ్మని సాధు పరిత్రాణ ధర్మ మందు మొదటివానిని, అట్లు పరిత్రాణమునకుఁ గావలసిన యాయుధము కోదం డము ధరించిన వానిని - "సాధనంచ ద్విధాకార్యం ధర్మద్వేషినిరాకృతౌ। శస్త్రాస్త్ర వ్యూహరూపేణ శాస్త్రరూపేణచైవహి॥ ॥అహి॥ ధర్మద్వేషులను రెండు విధముల సాధింపవలెను - శస్త్రాస్త్రములచే నొకటి - శాస్త్రముచే నొకటి - శాస్త్రమునకు లోపడనివారిని శస్త్రాస్త్రములచేఁ జక్కఁబఱుపవలయును - ఈ రెండు విధముల సామర్థ్యము శ్రీ రామచంద్రమూర్తియందుఁ గలదని, భావము - కృష్ణభగ

వానుఁడు నుపదేశముచే బాగుపడగలవారికి నుపదేశము, అది వ్యర్థమని తోఁచిన చోటఁ దాడనము చేసెను - శక్తియుండిన మాత్రమునఁ బ్రయోజనము లేదు. కావున శరణాగత రక్షణమే పరమధర్మమును జ్ఞానము గలవానిని (కనుకనే తమ శరణాగతి వ్యర్థముకాదని నమ్మకము గలవారైరి.) సత్కార్యములు చేయుటయందు సామర్థ్యము గలవానిని, త్రికరణశుద్ధి గలవానిని, తమ కార్యము నెరవేర్చుటకుఁ గావలసిన బలముగలవానిని - శ్రీరామచంద్రమూర్తిని.

ఉ. చేరి రఘూత్తమా! మనుజ ♦ శేఖర! వేల్పులలోఁ బలారి నా
శ్రీరఘువంశ్యకోటులను ♦ శ్రేష్ఠుఁడ, వుర్వికి భర్త, వీవ నీ
భూరి యశంబు విక్రమము ♦ భూనుతముల్, పితృభక్తి సత్యవా
చారతి ధర్మనిష్ఠయును ♦ సంతత మొప్పును బుష్కలంబుగన్. ౭౯

చేరి = సమీపించి - దీనిచే నాభిముఖ్యము - అభిగమనము చెప్పఁబడెను - బలారి = ఇంద్రుఁడు - నాఁ = అనునట్లుగ - పుష్కలంబుగన్ = దండిగ.

చేరి=స్వప్రకాశము పరబ్రహ్మ కకుత్థ్సనంశమునందుఁ బుట్టి మన భాగ్యవిశేషమున మన కన్నులకు గోచరించుచున్నాఁడు - కావున మన తపస్సులు దానములు నేఁడు ఫలించెను. అని తలంచి కృతార్థులుగాఁ దలంచి నిజోపదేశకు నిక్షేపము దొరికెనన్నట్లు నిర్భరానందముగ మునీశ్వరులందఱు నానాదిక్కులనుండి చేరిరి - మహేశ్వర తీర్థులు.

మనుజ శేఖర వేల్పులలోఁ బలారినాఁ = ఇది కాకువు. నీవు దేవతలలోఁ నింద్రుని వంటివాఁడవా? కావు. నీవు జగద్ధారణ పోషణకర్తవు.

తాత్పర్యము

ఆశేయబుద్ధి సమీపించి రఘువంశశత్తమా - పురుషరత్నమా దేవతలందింద్రుఁడో యనునట్లు రఘువంశమునఁ బుట్టిన వారిలో నీవు శ్రేష్ఠుడవు. కావున నీ యభిజాతత్వము (గొప్పవంశమునఁ బుట్టుట) శ్లాఘ్యమైనది - గొప్ప వంశమునఁ బుట్టినవారికి గొప్ప బుద్ధియేకదా యుండును - అట్లు వంశకీర్తికరమైన బుద్ధియుఁ గల వాఁడవు - అంతియకాక భూమికంతయు భర్తవు నీవే - శరభంగు ననుగ్రహించుటచే నీ కీర్తియు, విరాధవధచే నీ విక్రమమును లోకులు పొగడుచున్నారు.

అరణ్యమునకు వచ్చుటచేఁ దండ్రియందలి భక్తి, భరతుఁడు ప్రార్థించినను ప్రతిజ్ఞ భంగముసేయమి, సత్యవాక్కునందుఁ గల ప్రీతి, శరభంగానుగ్రహము వలన ధర్మమందు నిష్ఠ, యివి నీయందు సంపూర్ణముగాఁ గొఱతలేక నిండియున్నవి.

క. నిను ధర్మవత్సలు మహోత్ముని, ధర్మజ్ఞుని మఱుంగు ♦ మొగిఁ జొచ్చితి మో
జనకసుతాహృదయేశ్వర, వినుమర్థించెద మొకండు ♦ విషయము నాథా. ౮౦

ధర్మవత్సలున్ = శరణాగత రక్షణ ధర్మమును ప్రీతితోననుష్ఠించువానిని-మహోత్ముని = పరమాత్మ స్వరూపుని - గొప్ప యుదారస్వభావము గలవానిని-ధర్మజ్ఞుని=

శరణాగత రక్షణ ధర్మ మపరిత్యాజ్య మని యవశ్యాను పేయ మని తెనిసినవానిని – మఱుంగు చొచ్చితిమి = శరణుజొచ్చితిమి. బిడ్డలకు భయము తోఁచినపుడు తల్లిదండ్రుల చాటునకుఁ బోవునట్లు మేము నీ చాటున నిలిచితిమి – మొగిఁ = చక్కఁగా, త్రికరణశుద్ధిగా, జనకసుతావ్యాదయేశ్వర = జానకీవల్లభా – ఇది సీతాదేవి పురుషకారమును ప్రార్థించుట తెలిపెడిని – అర్థించెదము = యాచించెదము – నాథా = రక్షకుఁడా.

తాత్పర్యము

పరమాత్మ స్వరూపుఁడవై కావునసే గొప్ప యుదారగుణము గలవాఁడవై శరణాగతరక్షణ విధము దెలిసి దానిని ప్రీతితో ననుష్ఠించుచు మాకు నాథుఁడవగుటచే సీతావల్లభా ! నీ మఱుఁగును త్రికరణశుద్ధిగాఁ జొచ్చితిమి – నిన్ను మే మొక విషయము యాచించెదము.

ఉ. ఏ మొకమన్వి చేయ మది ♦ నించితి మిందుసక్తి జ్ఞమింపుమీ
భూమిధవుం డెవండు కర ♦ ముం గొని యాఱవపాలు పుత్తుల
ట్లా మనుజాళిఁ బ్రోవఁడో మ ♦ హత్తరపాపము వాఁడు పొందెడిన్
రామ ! య టౌట భూమిజన ♦ రక్షయె కార్యము నేలతేనికిన్. ౮౧

మన్వి = విన్నపము – కరమున్ = పన్నును – నేలతేనికిన్ = రాజునకు – భూపతికి.

తాత్పర్యము

రామచంద్రా! మే మొక విన్నపము చేయఁదలఁచినారము–సత్సు కార్యవతాం పుసామల మేవాగ్రత స్థితి" యను న్యాయమున మీరు వచ్చుటే చాలదా మిమ్ము జూడఁగనే మీ యభిప్రాయ మెఱుఁగలేనా, అంతమాత్ర మింగితజ్ఞానము నాకు లేదని తలఁచితిరా యని కోపింపకుము. మేము కార్యార్థులమై వచ్చినవార మగుటచే నీకుఁ దెలిసినను దెలియకున్నను అడిగినను నడుగకున్నను చెప్పుకొనవలసినది మాకు విధి– చెప్పుకొనలేదను లోపము మాయందుండరాదు – ఆఱవభాగము పాలు కప్పము తీసికొని యేరాజు ప్రజలను దన బిడ్డలనలె రక్షింపఁడో యా రాజు మహాపాతకమును సంపాదించినవాఁ డగుచున్నాఁడు, కావున రామచంద్రా ! ప్రజాపాలనమే రాజులకు ముఖ్యకార్యము.

అరక్షితారం రాజానం బలిషడ్భాగహారిణమ్
తమాహుఃసర్వలోకస్య సమగ్ర మలహారకమ్॥ మను. 8-308

ఏరాజు ప్రజలవలన నాఱవభాగము కప్పము గొని వారిని పాలింపఁడో వాఁడు సకలజనుల పాపములను గొని నరకముల పాలగును.

(ఈ విషయ మయోధ్యాకాండమందు రామభరతసంవాదమున వివరింపఁబడినది.)

క. తనప్రాణంబులపగిదిని, దనప్రాణముకంటె నిష్టతాపాత్రములౌ
తనయుల గతి మనుజులఁ బ్రో,చినపతి చిరకీర్తి బ్రహ్మఁజేఁ బూజఁ గనున్. ౮౩

ఇష్టతా పాత్రములు = ప్రేమకు యోగ్యులైనవారు-చిరకీర్తి = శాశ్వతమైన యశస్సు.

తా త్ప ర్య ము

ఏరాజు తన ప్రాణములఁ దాను రక్షించురీతిని దన ప్రాణములకంటె నెక్కువ ప్రీతితోఁ గొడుకులను రక్షించు విధముగను ప్రజలను బరిపాలించునో యా రాజు శాశ్వతకీర్తి సంపాదించి పరలోకమున బ్రహ్మలోకమునకుఁ బోయి యచట బ్రహ్మచే గౌరవింపఁబడును.

క. ఫలమూలంబులు మెసవుచు, నలఘుతపముఁ జేయు నా మహార్షులు తపమం
దలినాలవభాగముఁ బ్రజ, నెలమిని రక్షింప జేసి ధికమునుగాదే. ౮౩

తా త్ప ర్య ము

తాము వేసు వెల్లంకులు ఆకు లలములు తినుచు గొప్ప తపస్సుచేయు మహర్షులు తమంత కష్టించి సంపాదించిన తపఃఫలమందు నాలవభాగము రాజున కిచ్చుట యతఁడు ప్రజలను రక్షించునిమిత్తమైయేకదా.

౮౩-వ పద్యమం దాఱవభాగమని చెప్పఁబడెను. ఇందు నాల్గవభాగమని చెప్పఁబడెను. మఱికొన్ని చోటుల రెండవభాగము కప్పము చెప్పఁబడినది. ఇందేది నిశ్చయము ?

సందర్భానుసారముగ నన్నియు సత్యములే.
"యస్యాన్న పాన పుష్టాంగాః కురుతే ధర్మసంచయమ్
అన్నప్రదాతుస్తస్యార్ధం, కర్తు శ్చార్ధం నసంశయః॥

ధర్మకార్యములు చేయువాని నెవ్వఁడన్న పానము లిచ్చి రక్షించునో వాఁడా ధర్మమందు సగమభాగము పొందును, ధర్మము చేసినవాఁడు సగముఫలముఁ బొందును. అను స్మృతివాక్యప్రకార మన్నదాత సగము పంచుకొనును. ఉపవాసులు ప్రజల వలన భిక్ష గ్రహించి బ్రతుకువారు వీరి ధర్మమునందు నాఱవభాగము, రాజుచే రక్షింపఁబడు దేశమునఁ బుట్టినఫలములు దిని బ్రతుకువారి ధర్మమందు నాలవభాగము రాజునకుఁ బోవును. ఇది యిప్పటివలెఁ గొని తినెడివారి విషయముగాదు.

శా. దీనార్తావనదక్ష ! విన్మగలరీతిన్ బ్రహ్మభూయిష్ఠ మీ
వానప్రస్థగణంబు భూరిమహిమన్ ! వాసిల్లి త్వన్నాథమే
యైనన్ మిక్కిలి బాధలం గనెడి రా మా దుష్టమాంసాశిసం
తానం బేఁపఁగ మాకు ని ష్టభయదానం బీఁగదే ప్రేముడిన్. ౮౪

దీనార్తావనదక్ష = పరులరాపిడిచే దుఃఖించువారిని, బాధపడువారిని రక్షించు సామర్థ్యము గలవాఁడా, బ్రహ్మభూయిష్ఠము = బ్రాహ్మణులు విశేషముగాఁ గలది, బ్రహ్మజ్ఞానము గలవారిచే నిండినది, త్వన్నాథము=నీవే దిక్కుగాఁ గలది, దుష్టమాంసాశి సంతానంబు = చెడుగుణముగల రాక్షసుల సమూహము, వీవఁగన్ = బాధింపఁగా; అభయము = భయపడనలదు, అని వాక్యదానమును, ప్రేముడిన్ = ప్రేమచే.

బ్రహ్మభూయిష్ఠము = బ్రహ్మవిద్భూయిష్ఠము, త్వన్నాథము=నీవే దిక్కుగాఁ గలది, ఇట్లనుటచే అనన్యశేషత్వము చెప్పఁబడెను.

వారికి నాథుఁడ ననుటచే అనన్యసాధనత్వము, అనన్యభోగ్యత్వము చెప్పఁబడెను. దీనివలన మహానిరతిశయమహిమ చెప్పఁబడెను.

తాత్పర్యము

దుష్టులుపెట్టు బాధలచే దుఃఖించుచు బాధపడువారిని రక్షించు సామర్థ్యము గల శ్రీరామచంద్రమూర్తీ! యథార్థము చెప్పుచున్నాము, వినుము. ఈ వాన ప్రస్థుల సమూహమందు బ్రాహ్మణులు విశేషించియున్నారు. కొంచెముమంది క్షత్రియులు వైశ్యులుకూడ నున్నారు. ఈ యింటఅుకూడ గొప్ప తపోమహిమచేఁ గీర్తికాంచియు నీవే దిక్కని నమ్మియున్నారు. క్షత్రియులు వైశ్యులుకూడ స్వశక్తిచేఁ దమ్ము రక్షించుకోందమను తలంపు గలవారు గారు. ఇట్లు నిన్ననమ్మి నీవే నాథుఁడుగ నెంచియుండియు దుష్టులగు రాక్షసులు పెట్టిడి బాధ సహింపలేక మిగుల బాధపడుచున్నారు. ఇది యుపేక్షించుట నీకుఁ దగినదికాదు. మాయందుఁ బ్రేమగలవాఁడవై మా కభయదాన మిమ్ము, మాకు భయములేకుండఁ జేయుము.

కం. రమ్మవిగో రాఘవ కనుఁ,గొమ్ము వనంబునను నసుర◆కోటులచే నా
శమ్మును గన్నుసీంద్ర చ,యమ్ముల దేహమ్ము లెమ్ము◆లంతటఁ గననౌ. ౮౫

ఎమ్ములు = ఎముకలు, అంతటన్ = అన్నిప్రదేశములందు, కననౌన్ = చూడవచ్చును.

తాత్పర్యము

శ్రీరామచంద్రా! రాక్షససమూహములచే హింసింపఁబడిన మునుల దేహములందలి యెముకలు సర్వత్ర పడియున్నవి. అవిగో దూరమున గానవచ్చుచున్నవి. రమ్ము, చూపెదము.

కం. పెంపఱి మందాకినితటిఁ, బంపానదిఁ జిత్రకూట◆పర్వతమున వా
సింపఁగ ఋషు లవ్వారిం, జంపెను నొంచెను సురారి◆సంఘము లీళా. ౮౬

పెంపఱిన్ = పెంపుచెడునట్లు, వాసింపఁగన్ = వసింపఁగా, మందాకిని = శరభంగాశ్రమమునొద్ద నుండునది.

తా త్ప ర్య ము

మందాకినీ తీరమందు పంపానదియొడ్డున చిత్రకూటపర్వతమందు వసించు ఋషులను రాక్షసులు బాధించి చంపుచున్నారు.

ఇచ్చట బంప నదిగాఁ జెప్పఁబడెను. ఈ కాండమందే 23-వ సర్గమందు శీఘ్రోదకో హ్రాదకరం-వ శ్లో. చల్లనీళ్ళ మడుఁగు, పుష్కరిణీం పంపాం=పంపయను పుష్కరిణి (కొలను) 2౪-౪ లో పుష్కరిణ్యాశ్చ పంపాయాశ్చ; పంపా పుష్కరిణీ యని 2౫-వ సర్గయందు పంపాపా నీయవాహినీం అని, ఉదకవాహినీ యనియుఁ జెప్పఁ బడెను. ఈ వాక్యములు పంపయనునది కొలనా నదియా యను సందేహము గలిగించు చున్నవి.

పానీయవాహినీ, ఉదకవాహినీ శబ్దములు నీళ్ళను వహించునది యను నర్థమున గ్రహించినను ఇందు నది యని స్పష్టముగా నున్నది. పుష్కరిణీ శబ్దము నకుఁ గమలములు గలది యని నదీపర్యాయముగ నర్థము గ్రహింత మనిన హ్రాద శబ్దము బాధించుచున్నది. భవభూతి "తదేతత్పంపాభిధానం పద్మసర" యనియే వ్రాసెను. ఈ విషయమును కిష్కింధాకాండము ౨-న పద్యము వ్యాఖ్యయందు విచారింపఁబడును.

చ. మునిజనవిప్రకారము న ♦ మోఘబలా! సయిరింపలేమిచే
నిను శరణంబు జొచ్చితిమి ♦ నీవె శరణ్యుఁడ వాసురాళిచేఁ
బొనుఁగుపడంగనీకు, కృప ♦ భూమితలంబున నీవు తప్ప మా
కును గతిలేదు, మా వెతలు, ♦ కూలగ జేయవె జానకీపతీ. ౮౭

విప్రకారము=కీడు, అమోఘబలా=వ్యర్థముకాని బలముగలవాఁడా, శరణ్యుఁడవు = రక్షింప శక్తిగల యోగ్యుఁడవు, రక్షకుఁడవు, పొనుఁగుపడనీకు = నశింపనీయకుము, వెతలు = బాధలు, జానకీపతీ = ఈ పదము సీతాపురుషకారము సూచించుచున్నది, మమ్ము రక్షించువిషయమందు నీకు సందేహముండిన సీతాదేవి నడిగి చూడు మని భావము.

తా త్ప ర్య ము

దేహాభిమానము వదలి మృత్యువును లక్ష్యముసేయక తపస్సుచేయు మీ కేల యీ మరణభీతి యందువేమో, మాకుఁగా మేము దుఃఖింపలేదు. సంసారము రోసి యడవులం దుండి తపస్సుచేసికొందమని వచ్చిన మునిజనులకుఁ గలుగు నపకారము మేము చూచి సహింపలేక యున్నాము. కావున నీవు రక్షింపఁగలవాఁడవు. అమోఘబలుఁడవు కావున నిన్ను శరణుజొచ్చితిమి. మేము రాక్షసులచేఁ జావకుండ నీదయాగుణము నాలోచించి కాపాడుము. నీవు మెచ్చునంతటి తపస్సు చేసితిమే, మమ్మేల కాపాడవని నిర్బంధింపము. బలముగలిగి దీనుల నార్తుల రక్షింపక పోవుట దయావంతుల లక్షణముగాదు. కావున నీకల్యాణగుణము లాలోచించి

వానికి హాని రాకుండఁ గాపాడుకొనుము, ఎందఱో రాజులున్నారే వారిసహాయమేల కోరినవారుగారు, ఇన్నాళ్ళేల సయిరించితి రనెదవేమో ? నీవుతప్ప మాకు వేఱు గతిలేదు. మే మన్యులమగుటచే నీరక్షకత్వమే కోరి నీవెప్పు డవతరింతువా ఎప్పుడు దర్శనమిత్తువా ఎప్పుడు మమ్ము గృతార్థులఁజేసి రక్షింతువా, యని కాచియున్నారము. కావున మాదుఃఖములు దొలఁగఁజేయుము. మా విషయమున దయదలఁపవలయునా అక్కఱలేదా యను విషయమున సీతా దేవి నడిగిచూడుము.

ఇది యనన్యత్వమును బోధించుచున్నది – అనన్యత్వమనఁగా భగవంతునిఁదప్ప వేఱొకని 1. రక్షకుఁడుగ దలఁపకుండుట, 2. భగత్ప్రాప్తి తప్ప వేఱు ఫలము గోరకుండుట 3. భగవదనుగ్రహము సంపాదించుకొనుటకు భగవంతునే యుపాయముగఁగొని వేఱొక యుపాయము వెదకికొనకుండుట. మనము భగవంతుని వారమేకాని యితరులవారము కాము–ఆయనకు మనము స్వజనులము–కావున నన్ని భావముల నాయననే యాశ్రయించి యుండనలయు ననుట యనన్యభావము–భార్యా భర్తలు పితాపుత్రులు నె ట్లేకీభావము వహించియుందురో యట్టిభావ మనన్యభావము అభేదబుద్ధియని యర్థము – అనఁగా దండ్రి యెవఁడో నేనెవఁడో భిన్నపదార్థములని కొడుకు దలఁచుట భేదాభిప్రాయము. తండ్రివాఁడను నేను, నాజన్మస్థితి పోషణాదుల కాయనయే యాధారము–ఆయనయాధారుఁడనే కదా, కావున నభేదమని తలఁచుట యనన్యభావము. అట్టులే యల సముద్రము వేఱు, తాను వేఱని తలఁచుట ఎండ, తాను వేఱు, సూర్యుఁడు వేఱని తలఁచుట యన్యభావము – కారణమున కంశు మేము భిన్నులము కామని యవి తలఁచుట యనన్యభావము – సముద్రమే నేనని యల తలఁచుటవంటిదిగాదు.

నీవే శరణ్యుఁడవని యుపపదములేక చెప్పుటచే సర్వలోకశరణ్యుఁడనిభావము–అట్టి శరణ్యత్వమునకుఁ గావలసిన గుణములు బలము దయ యనునవి యమోఘబలా – కృపయను పదములచేఁ దెలుపఁబడెను – స్వామిత్వము – వేఱుగతి లేదనుట తెలుపును–శరణంబు చొచ్చితి మనుటచే నీవే యుపాయాంతర స్థానమందున్నవాఁడవని యర్థము – నీవే శరణ్యుఁడనుటచే మహావిశ్వాసములోనుగాఁగల యంగసంపత్తి పూర్వకమైన రక్షాభరసమర్పణము చెప్పఁబడియె. మాపెంతలు గూలఁగఁజేయవె యనునది గోప్తృత్వవరణమును దెలుపును. గోప్తృత్వవరణ మనఁగా దమ యభిప్రాయము దెలుపుట. ఇది యనిష్టనివృత్తిరూపమగు ఫలమును ప్రార్థించుట తెలుపును–తనిశ్లోకి.

నీవు తప్ప మాకును గతిలేదనుచో ''తమేవం విద్వా నమృత ఇహ భవతి నాన్యఃపంథా అయనాయ విద్యతే'' యను నూక్తమును స్మరింపవలయును.

—♦ శ్రీరాముఁడు మునుల భయం బొసంగుట. ♦—

చం. అన రఘునాథుఁ డిట్లను మ ♦ హాత్ముల రీతి నన్నుఁ బల్కఁగా
జను నె? త్వదాజ్ఞ వర్తిలుదు ♦ సంయములార! యరణ్యసీమకున్
బనిగొని యాత్మకార్యముగఁ ♦ బాపుల నెల్ల నడంచి మీకు శో
భన మొనగూర్ప మజ్జనకు ♦ వాక్యము సాకుగ నేను వచ్చితిన్. ౨౨

ఈసు=మీరు - తద్వాజ్ఞక్ = మీయాజ్ఞాప్రకారము-ఆత్మకార్యముగ = నా పనిగ - ఇందుఁ గృతిత్వమును భగవద్గుణము వర్ణింపఁబడినది.

తా త్ప ర్య ము

అని ఋషు లందఱు చెప్పఁగా శ్రీరామచంద్రమూర్తి యిట్లనియె. మహానుభావులారా! మీరు నన్ను నిటు గొప్పచేసి పలుకవచ్చునా? నేను మీ యాజ్ఞాప్రకారము వర్తించువాఁడనే - మీ రాజ్ఞాపింప నర్హులు గాని విజ్ఞాపింప నర్హులు గారు - నే నీయడవులకు నాస్వకార్యము మీఁదనే వచ్చితిని - ఏమి నీ స్వకార్యమందురా? ఈ యడవులందుండు రాక్షసులనెల్ల వధించి మీకు మేలు గలిగించుటే నా స్వకార్యము - అయ్యా! యివి యిచ్చకములు - ఇప్పుడు మేము ప్రార్థింపఁగా మాముఖప్రీతికై మాటలాడుచున్నావు - నీ తండ్రిని సత్యవాదిని జేయఁగదా నీవు వనములకు వచ్చితివందురేమో - అది నెపమేకాని యథార్థము గాదు - ఇందు నీ స్వప్రయోజన మే మందువా యాశ్రితుల రక్షింపవలసినది రఘుకుని విధిగదా!! నా కార్యము నే నింతవఱకుఁ జేయక మీరు ప్రార్థించువఱకు నూరకుండుట నా లోపమే - మీరు సంయములు గనుక క్షమింపుఁడు.

భగవంతుఁడు భక్తపరాధీనుఁడు. గర్భస్థశిశువు కోరకున్నను తల్లిదండ్రులు దానిని బోషించుపిధమున భక్తులు కోరకున్నను వారి యోగక్షేమములు నిర్వహించుట భగవంతుని కార్యము - అట్లు చేయకుండుట లోపము గదా - అయోధ్యాకాండమందలి ౨౬-౨౬ పద్యములం జూడుఁడు.

"శక్తోపి రాఘవస్తస్మై రాజ్యం సంత్యజ్య ధర్మతః దశగ్రీవవధార్థాయ పితు ర్వచనహేతునా॥" పద్మ - రామచంద్రమూర్తి రాజ్యము గ్రహింప శక్తుఁడయ్యును రావణుని జంపు నిమిత్తము పితృవచనము కారణముగాఁగొని రాజ్యమును వదలి పెట్టెను.

శ్రీరామచంద్రమూర్తి జనకవాక్య పరిపాలనార్థ మరణ్యముల పాలాయెనని పెక్కుతావులఁ జెప్పఁబడెను - ఇచ్చటఁ దనకుఁ బ్రధానకార్యములను రాక్షస వధ యనియుఁ దండ్రి వాక్యము నిమిత్తమాత్రమని చెప్పుటచే దండ్రివాక్య మప్రధాన మయ్యెను - వారి యెదుర నామాట వీరియెదుర నీమాట చెప్పవచ్చునా? రావణానుజుఁ జంపుట ముఖ్యకార్య మయ్యెనేని పట్టాభిషిక్తుఁడైన పిదప నేల చంపఁబోరాదు - లవణాసురవధ మట్లుగాదా చేసెను?

ఆశ్రిత రక్షణమును మునీశ్వర కార్యమునే ముఖ్యముగను దండివాక్యము దానికి నిమిత్తమగుట గౌణముగను శ్రీరామచంద్రమూర్తి యెంచె ననియే చెప్ప నలసియున్నది – మొట్టమొదట అయోధ్యాకాండమున సుమిత్రుఁడు పిలువ వచ్చి నపుడు శ్రీరామచంద్రుఁడు సీతాదేవితోఁ జెప్పిన వాక్యముల ధోరణిచూడఁ (ప. ౪౬౭–౪౬౮) గా నాశ్రితరక్షణకార్యముండే యాయనకు మనస్సు లగ్నమై నిమిత్తమున్నకై యెందరు మూములున్నట్లు కానవచ్చుచున్నది – ఇఁకఁ గైకతో సంభాషించునపుడు మీతండ్రి నాకు వరములిచ్చెను – నీ వరణ్యానుసకుఁ బొమ్మన గానే యీ మీ మాట యీమె నోరనుండఁగానే పోయెద నని చెప్పెను.

తల్లికిఁ బోషణాదులయం దధికారమేకాని యాజ్ఞాపించు నధికారము లేదని ముందే కౌసల్యావిషయమున విచారింపఁబడెను; కౌసల్యకులేని యధికారము కైక కెందుండివచ్చెను? తండ్రిచెప్పనిమ్మ పోయెద ననియుండవచ్చును. అట్లు చెప్పినచోఁ దండ్రి చెప్పఁడు – ఇంతలో వసిష్ఠుఁడు లోనగువారు వచ్చి కైక ప్రయత్నము సాగ నిచ్చియుండరు – అరణ్యయాత్ర నిలిచిపోయి యుండును – అది రామునియుద్దేశము గాదు. భరతుఁడు మొదలగువారు నిన్ను రాజ్యభ్రష్టుని జేయు నధికారము దశరథు నకు లేదని వాదించినపుడు దానికి సమాధానము నేను బ్రమాణము చేసియున్నానని చెప్పెను – ఈయనను బ్రమాణము చేయుమని యెవరు కోరిరి? – కైక చెప్పిన మాటలు విని యూరక వెలుపలవచ్చి వసిష్ఠాదులతో లోపలి సందర్భము లిట్లున్నవి, నన్నేమి చేయు మనెదరని చెప్పి యుండవచ్చునుగదా – అరణ్యమునకుఁ బోవుటయందుఁ బట్టుదల లేకున్న నిశ్చల చేసియుండరాదు – అప్పుడు నేను బ్రమాణము చేసితి ననుమాట పుట్టఁ గారణము కలుగదు కదా – కావున నేదియోని నెపము కలిగించుకొని యరణ్యములకుఁ బోవలయు ననియే రాముని సంకల్పము.

ఇఁక బట్టాభిషిక్తుఁడై రావణాసురవధ సలిపి యుండరాదా యనిన విరాధ వధ కబంధవధ ఖరాసురాదివధ వాలివధ వీనిని బరిశీలించినచోఁ బ్రతిపక్షుల దోషము స్వయముగఁ జూచికాని రామచంద్రమూర్తి దండించువాఁడు కాఁడు. రావణాసురు జంపఁ గారణము కలుగదు. ఒకవేళఁ బోయినను నీయనకుఁ గలది యక్షౌహిణీసేన – లేక్కన రాజులందఱు గలిసినను 6—6 అక్షౌహిణులగునేమో! వీరు రాక్షసుల నోళ్ళకు వడియాలుగాఁగూడఁ జాలరు. వాలియు సామంతరాజే కదా వాఁడు వానరసేనతో సహాయపడియుండఁడా యనిన మఱిదలిని జెఱిచి వధ్యుఁడైన దోషిని సాహాయ్యముచేయు నెట్లుకోరును? ఎప్పటికైన వాఁడు వధ్యుఁడే.

అదట్లుండఁ దన్నాశ్రయించి శరణాగతులైన మునీశుల యాశ్రమము లందుఁ బదిరంపత్సరములు సంచరించి వారికోరిక ప్రకారము వారికి దర్శనమిచ్చెఁ గదా – సాధు పరిత్రాణమునందు దర్శన మిచ్చుటేకదా ప్రధానము. పట్టాభిషిక్తుఁడైనచోఁ బదిసంవత్సరము లిట్లు తిరుగ సాధ్యపడునా? ఇప్పటి సౌలభ్య మప్పుడల

వడునా ? కావున నాశ్రితరక్షణము ముఖ్యమనియు దానికి నిమిత్తమగుటఁ బితృ వాక్యపాలనము గౌణమనియు నీ విధముగఁ దండ్రిని సత్యవాదిని జేసెను – ఆశ్రితుల రక్షించెను – దుష్టుల శిక్షించి సర్వకార్యములు చక్కఁబఱిచె ననియు నెఱుఁగ వలయును.

కం. కాన మహాఫలదం బగుఁ, గాననవాసంబు మాకు ♦ గం డడఁతు ననిన్
మానిజనశాత్రవుల నిఁక, సానుజముద్బాహుశక్తి ♦ సంపదఁ గనుఁడీ. ౮౯

మహాఫలదంబు = గొప్ప ఫలమును గలిగించునది – కాననవాసంబు = అడవి యందు వసించుట – అనిన్ = యుద్ధమందు – గండడఁతున్ = గర్వమణఁచెదను – శాత్ర వుల్ = విరోధులను – సానుజ = తమ్మునితోఁగూడిన – మత్ = నాయొక్క – బాహు శక్తిసంపదన్ = భుజబలముయొక్క యాధిక్యమును.

తాత్పర్యము

ఈ కారణముచే మాకు నరణ్యావాసము గొప్ప ఫలము గలిగించునది యగును. యుద్ధమందు మునులకు విరోధులగువారిని నా తమ్మునితోడఁ గలిసి వధించెదను – అప్పుడు నా భుజశక్తి చూడుఁడు.

ఇక్కడఁ జెప్పఁబడిన మహాఫలము – ఆర్తశరణాగత రక్షణమే – అనఁగా ననిష్టనివృత్తి – ఇష్టప్రాప్తి – నా భుజబలము చూడుఁ డనునది గర్వోక్తి కాదు – మునులకు ధైర్యము కలుగుటకై పూనినకార్యమందుఁ దనకుఁగల యుత్సాహము దెలుపుటకై చెప్పినమాట – ఇష్టులకు ధైర్యసంతోషములును విరోధులకు భయమును గలిగించు కార్యసాధకుని వాక్యము లాత్మస్తుతులు గావు.

౭–వ సర్గము.

తే. ఇట్టు లభయం బొసఁగి ము♦నీశ్వరులకు, సత్యనిరతుండు లక్ష్మణ♦సహితుఁడగుచుఁ
జని సుతీక్ష్ణాశ్రమంబున♦ జాడఁబట్టె, యెల్లస్వీజులును దన♦తోడ ♦ నేగుదేర. ౯౦

సత్యనిరతుండు=సత్యమందు విశేషాసక్తి గలవాఁడు – అనఁటచేఁ దాను మునీశ్వరులకుఁ జెప్పినమాట నిర్వహింప మిక్కిలి యభిలాష గలవాఁడు.

తాత్పర్యము

ఈ ప్రకార మాఋషీశ్వరుల కభయమిచ్చిన రామచంద్రమూర్తి తనమాట నిర్వహించుటయందు విశేషాభిలాషగలవాఁడై తనతోడ ఋషీశ్వరులందఱు రాఁగా లక్ష్మణుతోడ సుతీక్ష్ణాశ్రమమునకుఁ బోవు త్రోవఁబట్టి పయనించెను.

ఇచ్చట సీతాదేవిపేరు చెప్పలేదు – లక్ష్మణుని పేరుమాత్రము చెప్పఁబడెను. దీనివలన రాక్షసవధయందు శ్రీరామచంద్రమూర్తికున్నంత యుత్సాహము లక్ష్మణునకుఁ గలదని యేర్పడుచున్నది – సీతాదేవికో మునిజనరక్షణము సమ్మతమే కాని నిష్కారణముగ రాక్షసవధ చేయుట సమ్మతముగాదు–కావున నీ విషయమున నన్నదమ్ములకున్న యుత్సాహ మామెకులేదు – ఇది సీతాదేవి రామచంద్రమూర్తి

ఉపదేశించిన హితబోధవలన స్పష్టమగును - కావున నిది సూచించుటకే వాల్మీకి యిచ్చట సీతాదేవి పేరు చెప్పలేదు.

ఉ. ఒయ్యన దూరమేగి విపు ♦ లోదక వాహిని సంతరించెఁ దా
నయ్యెడ నంజనోన్నతఘ ♦ నాభమహీధ్రముఁ గాంచి సంతతా
మేయ్యఫలప్రతానసుమ ♦ సంతతి వింతలుగొల్పఁ గానలో
నయ్యమ రేంద్రవంద్యుఁడు శు ♦ భాశ్రమమున్ గనిఁ జీరమాల్యముక్. ౯౧

ఒయ్యనక్ = మెల్లగా - గుంపుగా మాటలాడుచుఁ బోవుచున్న కారణముచే మెల్లగాఁ బయనించి రని సూచన - విపులోదకవాహిని = విస్తారముగ నీళ్ళుగల యేటిని - సంతరించెక్ = దాఁటెను, అంజనోన్నత = అంజనపర్వతమువలె నెత్తైన దియు - ఘనాభ = మేఘముతో సమానమై వ్యాపించియుండునదియు - నగ మహీధ్రమున్ = పర్వతమును-సంతత = ఎల్లప్పుడు నెడఁదెగక - అమేయ్య=మేయముగాని ఫలప్రతాన సుమసంతతి = పండ్లసమూహము - పుష్పముల సమూహము - చీరమాల్యమున్ = నారచీరలపంక్తులు గలది - దూరము = శరభంగుఁడు సమీపమునసే సుతీక్ష్ణాశ్రమ మున్నదని చెప్పెనే యనిన మెల్లగాఁ బోవుటచే దూరమని తోఁచి యుండవచ్చును.

తాత్పర్యము

తోడ వచ్చిన వానప్రస్థులతో ముచ్చటలాడుచు మెల్లగాఁ దూరముపోయి యచ్చట రేవు చూచుకొని నదిని దాఁటి యచ్చటఁ గాటుక కొండవలె నల్లగా మబ్బువలె వ్యాపించియుండు పర్వతమును జూచి యా పర్వతము పైంతమందు సర్వకాలముల నుడిపోక ఫలములచేఁ బూలచే నిండియుండు చెట్లను జూచి వాని సౌందర్య సంపత్తులకు నాశ్చర్యపడుచుఁ బోయిపోయి యా యడవిలో గాలి కారఁగట్టిన నారచీరల వరుసలచే నందమయిన శుభాశ్రమమును రామచంద్రమూర్తి చూచెను.

—♦ శ్రీరాముఁడు సుతీక్ష్ణాశ్రమంబుఁ జేరుట ♦—

కం. డాసి యటఁ దపసి ధూళీ, ధూసరితజటాకలాపు ♦ ధుతపాపుని సౌ
ఖ్యాసనయుక్తునిఁ గని యి,ట్లాసీతాహృదయునేత ♦ యాడెం బ్రీతిక్. ౯౨

డాసి=సమీపించి - ధూళీ=వార్ధక బాధచే స్నానము చేయమిని దేహమందుఁ బుట్టిన ముఱికిచేతను గాలికివచ్చి పైపడిన దుమ్ముచేతను- ధూసరిత = బూడిదవర్ణము గల - జటాకలాపుక్=జడల సమూహము గలవానిని - ధుతపాపునిక్=చిమ్మివేయఁబడిన పాపములు గలవానిని - సౌఖ్యాసన యుక్తుని = సుఖాసనమం దుండువానిని - సీతాహృదయనేత = శ్రీరామచంద్రమూర్తి.

తా త్ప ర్య ము

ఇటువంటి యాశ్రమమును సమీపించి, యందు స్నానము చేయుకుండుటచేతను గాలికి వచ్చిన దుమ్ముచేత బూజుపట్టిన దేహము-జడల సమూహము గలవానిని భావరహితు యథాసుఖముగఁ గూర్చుండిన వానిని సుతీక్ష్ణుని శ్రీరామచంద్రమూర్తి చూచి ప్రీతితో నిట్లనియెను.

సుతీక్ష్ణుఁడు బ్రాహ్మణతపస్విగదా స్నానములేక నిత్యకర్మానుష్ఠానము చేసి కొనవచ్చునా యని సందేహము - స్నానము చేయుట శుచిత్వమునకే కదా.

అపవిత్రఃపవిత్రోవా, సర్వావస్థాం గతోపివా
యఃస్మరేత్పుండరీకాక్షం, స బాహ్యాభ్యంతరశ్శుచిఃll

అపవిత్రుఁడైనను పవిత్రుఁడైనను నే దశయం దుండినను భగవంతు విష్ణు నెవఁడు స్మరించుచుండునో వాఁడు లోపల వెలుపలఁ గూడ శుచియే.

జలస్నానము బాహ్యమలమును బోఁగొట్టునే కాని యాంతరమలమును బోఁగొట్ట జాలదు. 'మానసం విష్ణుచింతన'మ్మని భగవద్ధ్యానరూపక మానసిక స్నానము చేయువాఁడు లోపల వెలుపలఁ గూడ శుచియే యని ప్రమాణము.

"తత్పాద పద్మజాం గంగాం, నిపతంతీం స్వమూర్ధని
చింతయే ద్బ్రహ్మరంధ్రేణ, ప్రవిశంతీం స్వకాం తనూం
తయా సంక్షాళితం ధ్యాయేత్ బాహ్యాభ్యంతరం మలమ్
తత్క్షణా ద్విరజో మంత్రీ, జాయతే స్ఫటికోపమఃl
ఇమం మానసికం స్నానం, ప్రోక్తం హరిహరాదిభిఃl
ఇదం స్నానం వరం మంత్రా, త్సహస్రాదధికం స్మృతమ్
సార్ధత్రికోటితీర్థేషు, స్నానా త్కోటిగుణాధికమ్.
రజస్తమో మోహజాతా, జాగ్రత్స్వప్నసుషుప్తిజాl
వాఙ్మనఃకర్మజాl దోషాన్నవై వా న్నవభిర్హరేత్
యోనిత్య మాచరేత్తం తు, సవై నారాయణ స్సృతఃl
జ్ఞానహ్రదే, ధ్యానజలే, రాగద్వేషమలాపహే
యఃస్నాతి మానసే తీర్థే, స యాతి పరమం పదమ్ll

ఆయన పాదపద్మములందుఁ బుట్టిన గంగ తన శిరస్సునఁ బడి బ్రహ్మరంధ్రము లోఁ బ్రవేశించి తన దేహము లోపల వెలుపలఁ గడిగి నట్లు ధ్యానింపవలెను. ఇట్లు మంత్రధ్యానము చేయువాఁడు రజోహీనుఁడై స్ఫటికమువలె నిర్మలుఁడగును - ఈ మానసస్నానము హరిహరాదులచేఁ జెప్పఁబడెను - ఇది మంత్రస్నానమున కంటె వెయ్యంతలు శ్రేష్ఠము-మూఁడుకోట్ల యేఁబదిలక్షల తీర్థములలో స్నానము చేయుటకంటె దీనియం దెక్కువ గుణము గలదు - రజసు - తమస్సు - మోహము వలనఁ బుట్టినవియు జాగ్రత్స్వప్న సుషుప్త్యవస్థలయందుఁ బుట్టినవియు మనోవాక్కర్మ

ముల వలనఁ బుట్టినవియు నగు తొమ్మిది విధములైన పాపము లీ మంత్రములు హరించుచున్నవి-ఎవఁడు ప్రతిదిన మీ స్నానము చేయునో వాఁడు నారాయణుఁడే - జ్ఞాన మను మడుఁగున మీ రాగద్వేష మలినముల హరించు ధ్యానజలములందు మానసతీర్థమున నెవఁడు స్నానము చేయునో వాఁడు పరమపదము చెందును.

ఇట్లుండ సర్వదా భగవదారాధనమందుండు నమ్మహామునికి దేహము మఱతికిని పోఁగొట్టు నీళ్ళయందు స్నానము చేయకుండిన నేమి లోపము? అదియును గాక వానప్రస్థులకుఁ ద్రిసవన స్నానమేల చెప్పఁబడె నన దానియందు విరక్తి పుట్టి చాలించుటకే యని పతంజలి చెప్పెను.

అనఁగా మూఁడు మార్లు స్నానముచేసినను దేహమునుండి మఱతికి రాక తప్పదు-వచ్చునది వచ్చుచునేయుండును - అట్లుండ నెన్ని స్నానములు చేసి యేమి ప్రయోజనము? లోపల మలము పుట్టకుండు నుపాయము చేయవలయునని ప్రయత్నించుటకే యిన్ని స్నానములు చెప్పబడెను.

ఉ. రాముఁడ నేను దాపసవ ♦ రా యనఘా భవదీయదర్శనో
ద్దాముముదాన వచ్చితి, యథా ♦ మతి సాదరదృష్టిఁ జూడవే
నా మునితల్లజుండు రఘు ♦ నందనుఁ గ్రుచ్చి కవుంగిలించి సీ
తా మహిశేశ ! సేమము మ ♦ దంబు గదాయని వెండి యిట్లనున్. ౯౩

తాపసవరా = మునిశ్రేష్ఠుఁడా - అనఘా = పాప రహితుఁడా - భవదీయ దర్శనోద్దామముదాన = నిన్ను దర్శింపవలయు ననుగొప్ప సంతోషముతో-సాదర దృష్టిన్ = ఆదరముతోఁ గూడిన చూపుచేఁ జూడుము.

తాత్పర్యము

ఋషీశ్వరా - పాప రహితుఁడా - నేను రాముఁడను నిన్ను దర్శింపవలెనని మిగుల సంతోషముతో వచ్చితిని - కావున మునసార ప్రేమగల చూపులఁ జూడుము - అని వేఁడఁగా మునిశ్రేష్ఠుఁడు రాముని గౌఁగిలించుకొని సీతేశ్వరా! నీకు సేమమేకదా యని మతియు నిట్లనియె.

క. నీవచ్చినకతనమునఁ గడు. పావనమై యవ్వనాథ ♦ వంతంబై భూ
మీవర యీ యాశ్రమ మెం, తో వెలయుచు నున్న దివుడు ♦ దుర్భరతేజా!౯౪

దుర్భరతేజా = భరింపరాని తేజముగలవాఁడా.

తాత్పర్యము

ఇతరులకుఁ జూచియు సహింపరాని తేజస్సుగలవాఁడా! నీవు వచ్చిన కారణముచే నీయాశ్రమము మిగులఁ బవిత్రమై తగిన దిక్కుగలదై యిపుడు మిగులఁ బ్రకాశించుచున్నది.

తే. దేహమును వీడి యో వీర ♦ దేవలోక, మేగ నొల్లక నీవచ్చు ♦ టెఱిఁగి యింద
వేచి యున్నాఁడ నీకొఱ♦కై చుమయ్య, వచ్చి తీవిట మద్భాగ్య♦వశతఁ దండ్రి౯౫

తా త్ప ర్య ము

ఓ వీరుఁడా ! నీ విచ్చటికి వచ్చెదవని తెలిసి దేహమును వదలి దేవలోకమునకుఁ బోవుటకు సమ్మతింపక యిందే నీకొఱకై కాచియున్నాఁడను. నా పుణ్యము కొలఁది నాయనా ! వచ్చితివి.

దీనిచే స్వర్గలోక బ్రహ్మలోక ప్రాప్తికంటె శ్రీరామచంద్ర ముఖారవింద దర్శనము శ్రేష్ఠమని భావము.

శ్రీరాముని దర్శించినవారికి ముక్తిగలదు. దేవలోక బ్రహ్మలోకమునకు బోయినవారికి మఱల జన్మము గలిగినఁ గలుగవచ్చునుగదా. ఆకారణముచే రామ దర్శన నిమిత్తమై కాచియున్నాఁడు.

తస్యాంతరాయో మైత్రేయ, దేవేంద్రత్వాదికం ఫలమ్

మైత్రేయా దేవేంద్రత్వము లోనైనది మోక్షమునకు విరోధి. పునర్జన్మ కారణము. కావున స్వర్గమునకుఁ బోనైతిని గోవిందరాజీయము.

వాస్తవార్థ మేమనఁగా రావణవధ నిమిత్తమై రఘువంశమునఁ బుట్టిన నీ రాజ్యభ్రష్టత్వము చిత్రకూటవాసము నేను వింటిని. ఆ కారణముచే వానివధ నిమిత్తమై నీ వీప్రాంతములకు వచ్చెద వనియు వింటిని. కావున నీరాక కెదురు చూచుచు దేవలోకమునకుఁ బోనైతిని, పరమపురుషార్థమైన నీదర్శనమునకు స్వర్గము విఘ్నము. కావున దేహము విడువకయున్నాను. మహేశ్వర తీర్థీయము.

కం. వింటిని రాజ్యభ్రంశము, గొంటయు మునివేషపుఁ జిత్రకూటంబున వా
ల్గంటియుఁ దమ్ముండును నీ, వుంటయుఁ గాకుత్స్థవర్య ! యుగ్రసుశౌర్యా ! ౯౬

రాజ్యభ్రంశము = రాజ్యముపోవుట-మునివేషము = మునివేషము - వాల్గంటి = సిడుపైన కన్నులుగలది-కాకుత్స్థవర్య=కకుత్స్థునివంశమునఁబుట్టినవారిలో శ్రేష్ఠుఁడా, ఉగ్రసుశౌర్యా = మిక్కిలి గొప్ప పరాక్రమము గలవాఁడా - కాకుత్స్థవర్య యనుటచే కకుత్స్థునివలె నీవు దేవకార్యము తీర్పవలసియున్నదని భావము.

తా త్ప ర్య ము

కకుత్స్థవంశమునఁ బుట్టినవారిలో శ్రేష్ఠుఁడవును మంచిపరాక్రమము గలిగిన శ్రీరామచంద్రమూర్తీ ! రాజ్యమును వదలి మునివేషమునుదాల్చి చిత్రకూటపర్వత మున నీవు భార్యయగు సీతాదేవితోఁ దమ్ముఁడగు లక్ష్మణులతోనుండుటయు విన్నాను.

ఉ. రమ్మని పిల్వవచ్చె సుర రాజు ననుఁ సుకృతాప్తి దేవలో
కమ్ములు గెల్చినాఁడ నఁట కారుణి కాగ్రణి నీవు మత్ప్రసా
దమ్మున భార్యతో ననుఁగుదమ్మునితో విహరింపు వాన; నా
బమ్మను గశ్యపర్షి యనఁ బలెఁ మహర్షిని రామచంద్రుఁడున్. ౭౯

సుకృతా ప్తి = పుణ్యము లభించుటచే కారుణికాగ్రణి = దయావంతులలో శ్రేష్ఠుడా - మత్ప్రసాదమ్మునక్ = నాయందలి యనుగ్రహబుద్ధితో, వానక్ = వానయందు - విహరింపు మనుటచే గర్భ ఫలత్యాగము చెప్పఁబడినది.

తా త్ప ర్య ము

దయావంతులలో శ్రేష్ఠుఁడవైన రామచంద్రా ! నేను సంపాదించిన పుణ్యము లచే స్వర్గము సంపాదించితివని అచ్చటికి రమ్మని యింద్రుఁడు సన్నుఁ బిలువవచ్చెను. గాని నీపీయూశ్రమమునకు రాఁగలవని నే నెఱిఁగి యచ్చటికిఁ బోక నీదర్శనమునకై కాచి యున్నాను - నాయందనుగ్రహించి యీ లోకములందు నీవు నీభార్యతో లక్ష్మణుతో విహరింపుము - అని చెప్పఁగాఁ గశ్యపప్రజాపతితోఁ జెప్పినట్లు రామ చంద్రుఁ డిట్లు చెప్పెను.

మత్ప్రసాదమ్మునక్ = నా యనుగ్రహముచే నని చెప్పరాదు. ఈ లోకములను జీవికోటి యనుభవించుటకై భగవంతుఁడు సృష్టించెను - అట్టివానిలో నాయన సంచరించుట కొకరియనుగ్రహ మేల ? కావున నీయర్థము సరిగాదు, 'మదీయత్వే నాభిమతంచ వస్తు సర్వ స్వామినే నారాయణాయతుభ్య మేన నమమ' నాది యను నభిమానము నాకు దేనియందుఁగలదో యది సర్వస్వామివైన నీకేగాని నాకుఁ గాదని ప్రపన్న్ లందురు - కావున వానిని నాయందలి కనికరముచే గ్రహించి నన్నుఁ గృతార్థుని జేయు మని భావము.

రామచంద్రమూర్తి క్షత్రియ ధర్మము పురస్కరించుకొని దానమున వతని పుణ్యమును స్వీకరింప నొల్లక యిట్లు చెప్పుచున్నాఁడు.

చం. కొనెదను నేన నీసుకృత ♦ కోటి స్వయమ్ముగ, మేము నిల్వ నీ
నసమున వాసయోగ్య మగు ♦ పట్టిది ! నీహితబుద్ధిశక్తులక్
వినిచెను గౌతమాన్వయుఁడు ♦ విశ్రుతుఁ డాశరభంగు డన్న, నా
మునిమధురోక్తి నిట్లనియె ♦ మోదరసాప్లుతుఁడై రఘూత్తముక్. ౯౮

విశ్రుతుఁడు=ప్రసిద్ధి కెక్కినవాఁడు - మోదరసాప్లుతుఁడై=సంతోషరసమున మునిఁగి స్నానము చేసినవాఁడై.

తా త్ప ర్య ము

మునీంద్రా ! నీతపఃఫలము నీవు నాకీయవలసిన పనిలేదు. ఫలకాంక్షలేక రామార్పణ మని నీవు సంకల్పించినఁజాలు-అవియే వచ్చి నన్నుఁ జెందును. అప్పుడు నేను గ్రహించెదను - మేము నిలుచుటకు వాసయోగ్యమైన స్థలమెయ్యది చెప్పుము- నీకు నాయందుఁగల హితబుద్ధి - నీశక్తి గౌతమవంశము సందుఁబుట్టిన శరభంగుఁడు వినిపించెను - అని చెప్పఁగా నాముని యీ తియ్యనిమాటల కలరి సంతోషరసమున మునిఁగి శ్రీరామచంద్రునితో నిట్లనెను - 'కొనెదను నేన ' యనుటచే గర్భ ఫల స్వీకారము చెప్పఁబడెను.

సీ. రామ యీ యాశ్రమ♦భూమియే రమ్యంబు, గుణవంతమును ఋషి♦కోటు లిందుఁ
దప మాచరించు స♦తతము ఫలాదులు, దండిగా నుండు మా♦ర్తాండ తేజ
యకుతో భయంబైన♦యాశ్రమభూమి ని,చ్చావిహారంబులు ♦ సలుపు మెకము
పిండు మాత్రమ తపో♦విఘ్నంబుఁగలిగించు, నది తక్క మఱియేభ♦యంబులేదు

ఆ. నిలుమటన్న నినియె ♦ నిర్మల తేజ యా, మృగచయంబు శాత♦ఖగకదంబ
ములను జంప నీకుఁ♦గలుగు మనోవ్యథ, గానఁ బెక్క–నాళ్లు♦గాదు నిలువ. ౯౯

అకుతోభయము=భయము లేనిది – మెకముపిండు = జింకల సమూహము – మృగచయంబుల్ = మృగముల గుంపును – శాత = పదునైన – ఖగ = బాణముల – కదంబములను = సమూహములచే.

తా త్ప ర్య ము

శ్రీరామచంద్రా ! యీ యాశ్రమభూమియే రమ్యమైనది – గుణముగలది – ఋషు లనేకు లిందుఁ దపము చేయుచుందురు – ఫలమూలములు దండిగా నన్ని వేళల దొరకును – ఇందు భయమెట్టిదో తెలియరాదు – గావున నిష్టమువచ్చినట్లు తిరుగు మృగముల సమూహముమాత్రము వచ్చి దేహములు రుద్దుకొనుటచేఁ దపస్సునకు విఘ్నము గలిగించును – అదితప్ప మఱి యే భయములేదు – కావున నిందే నిలుము – అని చెప్పఁగానే నా మృగములను బాణములచేఁ జంపితినేని నీకు మనోవ్యథ గలుగును – కావునఁ బెక్కుదినములు నే నిందు నిలువరాదు.

కం. అని యచట నిలిచి సాయం, తనసంధ్యా వార్చి వచ్చి♦దత్తాహారం
బును గొని యా రే లక్ష్మణ, జనకసుతాయు క్తి రామ♦చంద్రుఁడు గడపెన్. ౧౦౦

సాయంతనసంధ్యా = సాయంకాల సంధ్యావందనమును – వచ్చి దత్తాహారం బును=ఆ సుతీక్ష్ణునిచే నీయఁబడిన యాహారమును – ఫలాదులను – ఆరే = ఆరాత్రి – వచ్చి దత్తమనుటచే నాయన యే తనచేతులార నాయనలార తినుఁడని బిడ్డలకుఁ దలి దండ్రులు బువ్వపెట్టునట్లు చేతిలో నుంచెనని భావము.

తా త్ప ర్య ము

ఈ ప్రకారము చెప్పి యాచోటనే నిలిచి సరసునకుఁ బోయి సాయంసంధ్యను వార్చి వచ్చి యాముని యిచ్చిన యాహారమును గొని యా రాత్రి సీతాలక్ష్మణుల తోడ శ్రీరామచంద్రమూర్తి గడపెను.

లక్ష్మణ జనకసుతాయు క్తి ననుటచే దాము మువ్వురు నాశ్రమవిశేషములు మున్ తపోమహిమ, తమయందలి ప్రేమ మొదలైనవానిని గుఱించి ముచ్చటలాడు చుండిరని భావము.

౮–వ సర్గము.

ఉ. వేవిన లక్ష్మణుండు పృథి♦వీజయుఁ దానును గమ్మకల్వపూఁ
దావులు గ్రాలు నంబువులఁ ♦ దాన మొనర్చి హుతాశ♦దైవపూ

జావిధిఁ దీర్చి పూర్వగిరిసానుతటంబున కేగుదెంచు ఛా
యావరుఁ గూర్చి మ్రొక్కి మునినంబలిఁ జేర్చి వచించె సీగతిన్. ౧౦౧

వేవినన్ = వేగినన్ = ఉదయముకాఁగా, లక్ష్మణుండు పృథివీజయుఁ దాను - అని చెప్పుటచే ముందు లక్ష్మణుఁడు లేచి స్నానము చేసెనని యిది నావల సీతయు లేచెనని గ్రహింపనగు - కమ్మ=మనోహరమైన రుచిగల, పూఁదావులు=పూలవాసనలు-అంబువులన్ = జలమందు-తానము = స్నానము-హుతాశ=అగ్నిహోత్రము - దైవ పూజావిధి = భగవదారాధనము - "విశాలాక్షిని బత్నిని గూడి రామభద్రుండనఘుఁడు నారాయణుని సమర్చన సలిపెన్" అని యయోధ్య ౧౫౫ - వ పద్యమున నున్నది - తీర్చి=చక్కఁగా నెఱవేర్చి, పూర్వగిరి = తూరుపుగొండయొక్క, సాను తటంబునన్ = చఱియ ప్రదేశంబునందు, ఛాయావరున్ = సూర్యుని; "ఛాయూకాంతి స్సూర్యజాయా, ప్రతిబింబమనాతపః" నానా॥ ఈ పద్యమందు ముంపు హోమము ఆవల సూర్యోపస్థానము చేసెనని చెప్పుటచేఁ గాత్యాయన సూత్ర పద్ధతి శ్రీరామచంద్రమూర్తి కర్మానుష్ఠానముఁ గావించెనని తెలియుచున్నది; సూర్యోదయము కాక ముందు హోమము చేయుట కాత్యాయన సూత్ర ప్రకారము; మునిన్ = మునిని నుద్దేశించి.

అగ్నిహోత్రము, దేవపూజ, సంధ్య చెప్పఁబడుటచే సాహచర్య బలమునఁ జిక్కిన రెండు నెట్లు నిత్యకర్మములో యట్టులే భగవదారాధన మని యేర్పడు చున్నది.

సహస్రాధనా త్పుణ్యం, విద్యతే కర్మ వైదికమ్ ।
తస్మా దనాదిమధ్యాంతం, నిత్యమారాధయే ద్ధరిమ్
తద్విష్ణో రితి మంత్రేణ సూక్తేన పురుషేణవా ॥ వ్యాసులు.

విష్ణ్వారాధనమునకంటెఁ బుణ్యమైన వైదికకర్మము లేదు; కావున నాది మధ్యాంతములు లేని హరిని నిత్య మారాధింపవలెను; ఇది తద్విష్ణో యను మంత్రి ముచేఁగాని పురుషసూక్తముచేఁగాని చేయవలెను. అని యుండుటచే భగవదారాధనము నిత్యకర్మమే. చేయకున్నఁ బ్రత్యవాయము కలదు. భగవంతునకు నివేదింపకఁ దినువాఁడు పందియై పుట్టును. యజ్ఞ వేదాధ్యయనాదులకంటె విష్ణుపూజ కోటంత లెక్కుఁడు.

స్నాత్వా నిత్యం శుచిఃకుర్యా ద్దేవర్షి పితృతర్పణమ్
దేవతాభ్యర్చనం చైవ సమిదాధానమేవచ ॥
బ్రహ్మచారీ గృహస్థోవా వానప్రస్థోఽథ భిక్షుకః
కేశవారాధనం హిత్వా న్నైవ యాతి పరాంగతిమ్॥ పుండరీక నారదసంవాదము.
యో మోహా దథవాలస్యా, దకృత్వా దేవతార్చనమ్
భుంక్తే స యాతి నరకాన్ సూకరేష్వపి జాయతే ॥ వ్యాసులు.

కేశవార్చా గృహే యస్య నతిష్ఠతి మహీతలే
తస్యాన్నం నభో క్తవ్య మభక్ష్యాణసమం హి తత్॥
అగ్నిహోత్రాశ్చ వేదాశ్చ తథా యజ్ఞా స్సదక్షిణాః
హరే ర్నిత్యార్చన స్యైతే నాపి కోట్యంశే నో సమాః॥

''మద్యాజీ మాం నమస్కురు''అను భ.గీ. వచనము నారాధనమునే బోధించు చున్నది.

వేవినక్=క్వచి ద్దకారో నః అను సూత్రప్రకారము వేగినక్ వేవినక్ అయ్యెను. 'వేవిన మేడపై వలభివేణిక జంట వహించి' ఆము క్త. ౧-౬౨.

తా త్ప ర్య ము

తెల్లవాఱుజాము రాఁగా లక్ష్మణుఁడు ముందుగాలేచి స్నానముచేసికొండఁగా సీతయు నిద్రలేచి యట్టులే చేసెను. శ్రీరామచంద్రమూర్తియు మనోహరమైన కలువపూవుల వాసనగల చల్లని తటాకజలంబులందు స్నానమాడి హోమము ఇష్ట దైవ మగు నారాయణు నర్చన గావించి సూర్యోదయము కాఁగా సూర్యోపస్థాన మొనరించి సూర్యునకు నమస్కరించి సుతీక్ష్ణమునిని సమీపించి యంజలి మోడ్చి యిట్లు చెప్పెను.

ఇందుఁ జెప్పఁబడినది యేకాగ్నియేకాని త్రేతాగ్నులు కాదని తెలియనగును.

దైవపూజ యనుచో మూలమున సురాక్ అని యుండుటచే సపరివారుఁడైన నారాయణు నని గ్రహింపనలెను. ''సహపత్న్యా విశాలాక్ష్యా నారాయణ ముపాగమత్'' అని యయోధ్యాకాండమందుఁ గలదుకదా.

మ. చెలువారక్ సుఖవృత్తి రేగడచె నీ ♦ నేఁ బూజలం బొందుటక్
సెలవా మాకిఁక, దీవరించిరి ముని ♦ శ్రేష్ఠుల్ స్వకీయాశ్రమం
బులకున్ రండని దండకాలయులు, నేఁ ♦ బోవం దలంతున్ ఋషీ
శులతో, మమ్ము ననుగ్రహింపుము తప ♦ శ్శుద్ధాంతరంగాంబుజా. ౧౦-౨

చెలువారక్ = మిక్కిలి చక్కఁగ, సంతోషకరముగ, తపశ్శుద్ధాంతరంగాంబుజా=తపస్సుచే బావనమైన హృదయకమలము గలవాఁడా, సుఖవృత్తిక్ = సుఖమైన విధముగ, దండకాలయులు=దండకయందు వాసముచేయువారు, స్వకీయ ఆశ్రమంబులక్ = తమతమ పర్ణశాలలకు, దీవరించిరి = త్వరపెట్టిరి.

మార్గప్రదర్శనము నెపమున నీయాశ్రమము విడిచినది మొదలు పంచవటి చేరువఱకు ఋషులు కూడ నుండి రని తీర్థీయము.

తా త్ప ర్య ము

తపస్సుచే బవిత్రమైన హృదయముగల మునీంద్రా ! నీవు మమ్ము గారవించి గారవించుటచే రాత్రి మాకు హాయిగా గడచెను. ఇఁక బయలుదేఱి పోవుటకు ననుజ్ఞ యిచ్చెదరా! ఎచ్చటికిఁ బోఁదలఁచితి వందురేమో తమతమ యాశ్రమములకు

రండని మమ్ము దండకారణ్యమున వసించు మునిశ్రేష్ఠులు తీపరపెట్టుచున్నారు. వారి వెంట నేనును బోవఁదలఁచినాను. కావున మాయందు దయయుంచి యనుజ్ఞయిమ్ము.

నేఁ బోవం దలంతుఁ బుషీశ్వరులకోఁ అనుటచేఁ దోవ తోడని మాత్రమే యర్థముకాదు; వారి కార్యము నెఱవేర్చుటకుఁగా నని తదనుసరనర్హత తదానుకూల్యము నూహించుచున్నది. నేఁ బోవందలతుఁ అని యేకవచనమునఁ జెప్పిన వాఁడు మ మ్మనుగ్రహింపు మని బహువచనమునఁ జెప్పుటచే బుషుల కార్యము సాధింప మందు నేను బ్రవర్తింపవలసి యున్నది. ననుఁ గాదని వీ రాకార్యమున స్వతంత్రించి వర్తింపరు. కావున మేము ముప్పురిము మునుల కార్యమున వర్తించు వారమే. అట్లు చేయుటకు మా కనుజ్ఞ యిచ్చి జయము నాశీర్వదింపు మని భావము. నీవు తపశ్శుద్ధాంతరంగుఁడవు. కావున నీ యనుగ్రహము వ్యర్థముపోవదు.

చం. అనుచిత మార్గవృత్తి నడు ♦ మంతరపు నిరిఁ గన్న దుష్కులుం
డన రవి చేతులం గొఱివు ♦ లాని దహింపక మున్ను పోదుమే
యని చరణంబు లంటినఁ బ్రి ♦ యంబునఁ గౌఁగిట నొత్తి యేకుఁడీ
జనకజ ఛాయవోలె నిను ♦ సంతతము స్భజియించి వెంట రాఁ. ౧౦౩

అనుచితమార్గవృత్తిఁ=అన్యాయమార్గమందు వర్తించుటచే, నడుమంతరపుఁ సిరి = తాతలుతండ్రులు సంపాదించినకాక మధ్యమునఁ జోర్యాదుల సంపాదించిన సంపద, దుష్కులుఁడు = చెడ్డకులమునఁ బుట్టినవాఁడు, రవి = సూర్యుఁడు, మున్ను = ముందే, ప్రియంబునఁ = సంతోషముతో, ఇది విశేషణమైనను భారతాదుల విశేష్యనుగాను బ్రయోగింపఁబడినది, "ప్రియములు పల్కి నిన్ననుసరింపఁగఁ బార్థుఁడఁ గాను జుమ్ము." దేవతల కల్పితములు గావించి మనుష్య లధముగతు లగుదు రిల" "పాండవధర్మపట్టి ధర్మరత నయోనిజ బ్రకృతి మానవ భూమినిఁగాఁ దలంచి దెప్పరములు పల్కఁగాఁ దగునె?" (దెప్పరములు=దెప్పరపుమాటలు. ఇష్టము= ఇష్ట కార్యము, బెట్టిదంబులంగాని చక్కంబడండు, బెట్టిదములు = బెట్టిదపు మాటలు. (ప్రౌ-వ్యా-శబ్ద ౧౭) పోదుమే = ప్రార్థనాద్యర్థకము, ఛాయవోలె = నీడవోలె.

తాత్పర్యము

పుట్టుపుచే దరిద్రుఁడయ్యు వయస్సు వచ్చిన తరువాత నధర్మమార్గముల ధనము సంపాదించినవాఁడు. నడుమంతరపు సిరి నరాలమీఁది పుఁడన్నట్లు పరులను విశేషము బాధించును. అంచు వాఁడు నీచకులమునఁ బుట్టినవాఁ డగునేని వాని క్రౌర్య మడుగవలసిన పనియేలేదు. ఆ విధముగ నూర్యుఁడు తనచేతులఁ గొఱివులు ధరించి లోకమును దహింపకముందే (అనఁగా నెండ యెక్కకముందే) పోవ నెల విమ్మని ప్రార్థించెదము, అని పాదములు దాఁకి నమస్కరింపఁగా స్నేహభావముచే దగ్గఱకుఁ దీసి గట్టిగాఁ గౌఁగిలించి రామచంద్రా! నీనీడ నిన్ను విడనాడక నీవెంటనే వచ్చునట్లు సీత నిన్నుఁ గొలుచుచురాఁగాఁ బోయిరమ్మ్మి.

ఈ పద్యమున రాఁగల కార్యము సూచింపఁ బడినది.

అనుచిత మార్గవృత్తి నడుమంతరవుఁ గిరి గన్న దుష్కులుఁడు రావణుఁడు. రాక్షసరాజ్యము పితార్జితముగాదు - రావణుఁడు వివాహితభార్యకుఁ బుట్టినవాఁడు కాఁడు. కావున దుష్కులుఁడు.

ఇఁక వీఁడు దుర్వృత్తిచేతనే సంపద సంపాదించినవాఁడు, అందు రాక్షసుఁడు కావున దుష్కులుఁడు, అనులోమజాతివాఁడు. ఇట్టి వీఁడు లోకమును బూర్ణముగాఁ దనదుర్వృత్తిచే నాశనముచేసి ఋషుల సందఱి బలివారకముండే వానివధ నిమిత్తమై పోవలసియున్న దని శ్రీరామచంద్రమూర్తి చెప్పఁగా సుతీక్ష్ణుఁడు "చేసెదను భాసక! సంజ్వల ద్వహ్నినేఁ, ననినేఁ రాముఁడు చొచ్చుచోఁ దలఁపుమా ప్రాగ్వర్తిగా ననన్నెద"", అని ప్రమాణముచేసిన లక్ష్మణుఁడు నీవుసంకల్పించిన కార్యము నెఱవేర్చుటయందు నీకంఱ ముందంజయే యిడును, సీత యిట్టులు ప్రత్యక్షముగఁ గార్య నిర్వహణ సమర్థురాలై రావణుని ద్రుంపఁజాలక పోయినను నీ నీడ ని న్నెడఁబాయక యెట్లనుసరించి వర్తించునో యట్టులే యీమెయు ని న్ననుసరించియే యుండును. ఒక వేళ వియోగము కలిగినను నిన్ను వదలి పోయినదని యీమె విషయమై సందేహింపకును, నీ కార్యార్థ మయియే యీమె యట్లు చేయును, నీ నీడ నిన్ను విడిచి వేఱొకని వెంటఁ బోవునా? అని సూచించెను.

వెన్నంటి యనుటచే నీడ యెప్పుడు వెనుక ప్రక్కనే యుండదు. సూర్యుఁడు వెనుకనుండిన నీడ ముం దుండును, సూర్యుఁడు ముందుండిన నీడ వెనుకప్రక్కనుండును. ఆ మాత్రమున నీడలేదని యర్థమా? రాత్రులందుఁ జీకటిలో నీడ కాన రాదు. అట్టులే సీత నీకుఁ గాన రాకపోయినను బొత్తిగ విడిచిపోయిన దని తలంపకును, అనిభావము. ఇట్టి అభిప్రాయము లేదేని నీ భార్య నీ వెంట వచ్చునని యీయున యదియొక విశేషవిషయముగాఁ జెప్పవలయునా! అడవుల కెవరు చెప్పిన నామె వచ్చెను?

ఉ. అచ్చవుఁబుణ్యు లీ ఋషులు ♦ హాయిగఁ బొమ్మ యరిష్టపద్ధతిన్
విచ్చిన తామరల్ మిసుల ♦ వేసుకఁ గూర్చుకొలంకులుల్ గిరుల్
నిచ్చలుఁ బూచువృక్షములు ♦ నెమ్ముల కేకలు నిర్ఝరాళి మీ
కిచ్చిన నిండుసన్ముదము ♦ నిచ్చును లక్ష్మణ! పోయి రావనా. ౧౦౮

అరిష్టపద్ధతిన్ = (౧) రిష్టనుగానిది యరిష్టము, రిష్టమనఁగా అశుభమునకు, క్షేమమునకు, నాశమునకు, కీర్తికి, పాపమునకును బేరు, రిష్టం స్యా దశుభక్షేమ నాశ నిస్త్రింశ పాప్మసు॥ అని నానా ॥౮॥ (౨) అరిష్ట మశుభే తార్క్ష్యే. నానా ॥౮॥ అరిష్టమనఁగా అశుభమని యర్థము, ఈ విధముగా నీ పదము మేలును గీడును రెండును సూచించుచున్నది. "అరిష్టం గచ్ఛపంథాన"మ్మని మూలము. ఆశీర్వదించువారు నీకు మేలగునుగాక యని దీవింతురుగాని యిట్లు సందిగ్ధముగా దీవింప

వచ్చునా! యందుకేని భవిష్యత్తు దెలిసియే యట్లాయన దీవించెను. ఎట్లన, నిప్పుడు శ్రీరామచంద్రమూర్తి పూనిన రావణవధకార్య మిప్పు డల్పకాల భార్యావియోగమునకు, ఆవల దీర్ఘకాలవియోగమునకుఁ గారణమై యశుభమునే సమకూర్చెను. కాని యిది లోకమునకు శ్లేమకరమైన దయ్యెను, ఆయనకుఁ గీర్తికరమయినదయ్యెను. ఆ కారణముచే నరిష్ట శబ్దమునకుఁ గల రెండర్థములు గ్రాహ్యములే, విచ్చిన = వికసించిన, కొలంకులు=సరస్సులు, ఎల్లప్పుడు=అన్ని ఋతువులందును, పూచు వృక్షములు=పూచిన పూచుచున్న పూచఁగల చెట్లు, పూచు తద్ధర్మాద్యర్థకము, గావునఁ ద్రికాలముల బోధించును, నెమ్మల=నెమిళ్లయొక్క, నిర్ఘరాళి=వంకల వరుసలు, రమ్మ+అన్నా=రావనా, మీఁది పద్యంబున సీతాదేవికిఁ జెప్పవలసిన బుద్ధి పరోక్షముగఁ జెప్పెను. ఈ పద్యమున లక్ష్మణునకు సమక్షముననే చెప్పెను.

తాత్పర్యము

శ్రీరామచంద్రా! యెవరివెంట నీవు పోదలఁచితివో యీ యీ ఋషులు మిగుల బుణ్యాత్ములు; వారు నిన్నుఁ బాపకార్యములందుఁ బ్రేరింపరు; కావున వారి యిష్టప్రకారము పొమ్మన్న; దానివలన నీకుఁ గీడులేదు; మేలే గలదు. లక్ష్మణా! వికసించిన తామరలు గలిగి మిక్కిలి యందమై సంతోషము గలిగించు సరస్సులు, ఈ ఋతు వా ఋతువనక యెల్లవేళల వికసించు వృక్షములు గల కొండలు, అందలి నెమిళ్ల కేకలు, నడుమ నడుమఁ గొండవంకలు మీ కత్యంత సంతోషము గలిగించును. కావున లక్ష్మణా! సుఖముగఁ బోయి రమ్మన.

చ. అనఘ మదాశ్రమంబునకు ♦ నాపట వెండియు మీరు రండటం
చును సెల వీయగా భువన ♦ సుందరి జానకి చాపదండముల్
ననిశితఖడ్గతూణము లు ♦ శూరవరాగ్యుల నన్నదమ్ములన్
గొనుఁ డని యీయ వారలును ♦ గొంచు ధరించి ససజ్యచాపులై ౧౦౫

అనఘ=పాపరహితుఁడవైన శ్రీరామచంద్రా, మదాశ్రమంబునకున్=నాయాశ్రమమునకు, ఆదటన్=ప్రీతితో, వెండియున్=మఱియొకసారి, భువనసుందరి=లోకైకసుందరి, లోకములో సంపఱకంటెను సౌందర్యము గలది. చాప దండములు = దండమువంటి విండ్లు, దండమూని చెప్పుటచే నిచ్చట నెక్కు పెట్టఁబడని విండ్లని గ్రహింపవలెను, ననిశిత=మిగుల బదునుగల. ఖడ్గ=ఖడ్గములు, తూణములు=అమ్ములపొదులు, శూరవరాగ్యుల=శ్రేష్ఠులగు శూరులలో మొదటివారు, ససజ్యచాపులై=ఎక్కు పెట్టఁబడిన విండ్లుగలవారై.

ఇచ్చట సీతాదేవి విల్లునమ్ములు తెచ్చి రామలక్ష్మణులను దీసికొండని చెప్పి యిచ్చినట్లున్నది. మఱి యెందు నిట్లు చెప్పఁబడలేదు. ఇట్లు చెప్పుటకుఁ గారణ మారయఁగా ఋష్యాశ్రమము ప్రవేశింపఁగానే యిచ్చట నొన్నినా ళ్లుండవచ్చును. ఖండాయుధములతోఁ బనియుండదని తలఁచి సీతాదేవి యాయుధములన్నెల్ల నాశ్రమ

మందొక చోటఁ బదిలపఱిచెను. శ్రీరామచంద్రమూర్తి యనుచిత మార్గవృత్తి యని చెప్పుటయు నిరువద్రవ మార్గమునఁ బొమ్మని ముని యాజ్ఞాపించుటయు, ఋషీశ్వరులు తమ బాధల గుఱించి చెప్పుమాటలు విని సీతాదేవి రాక్షసవధ జరుగఁ గలదని యోజించి యా యాయుధములను దాఁచిన చోటినుండి తెచ్చి యిచ్చిగో తీసికొండని వారి ప్రయత్నమునఁ దన సమ్మతియు నుత్సాహముఁ దెలుపఁ బిచ్చెను; శూరవరాగ్ర్యుల సనుటచే రామలక్ష్మణులు యుద్ధమునకు నుద్యమించియుండిరని నూచించు చున్నది. భువనసుందరి యనుట రాక్షసవధకు నత్యంత సుందరి యగు సీతయే కారణ మనియు నూచన; రావణుఁ బ్రేరించిన దామె సౌందర్యమేకదా. ససజ్యచాపులై యని యచ్చట విండ్లెక్కుపెట్టి రనుటచే రాక్షసవధయందుఁ వారికిఁ గల యుత్సాహము తీవరమాటు తెలియనయ్యెడిని.

మఱియొక కారణము గలదు. ధరించిన కాలమందుఁ దప్పఁ దకిన కాల మందు నాయుధములను బదిలపఱిచి దినదినము సీతాదేవి పూజించుచుండెను.

కం॥ "సత మేను గంధసుమనో। వితతుల నర్చింప నాకుఁ బ్రియముగు కన కాంచితమగు నీ కాష్మక మీగతిఁ బట్టెనె నేఁడు దిక్కుకానక వీరా" యని యుద్ధకాండ-వ పద్యమున సీతాదేవి విలపించెను. దీనివలన భర్త యగ్నిహోత్రమువలె నాయుధములను రక్షించుట భార్య కృత్య మని యేర్పడుచున్నది. కాఁబట్టి నవి యామె స్వాధీన మందుండుటచే నామె తెచ్చి యిచ్చెనని చెలియనగు.

తాత్పర్యము

పాపరహితుఁడ వగు శ్రీరామచంద్రా! నాయాశ్రమమునకు మరలఁ బ్రీతిమై రండు' అని సెలవీయఁగా లోకసుందరియగు సీత విండ్లను పదునుగల కత్తులు అంబుల పొదులు రాము లక్ష్మణులకుఁ దీసికొండని చెప్పి యాయఁగా వారలు వానిని దీసికొని ధరించి యెక్కుపెట్టినవారై.

పితృవాక్యపరిపాలనమును నా స్వకార్యము నిమిత్తముగ నే నడవిఁ బ్రవేశించి తిని; దైవవశమున రాక్షసుల వధించి మీ బాధ పరిహరముచేయు కార్యము తట స్థించినదని శ్రీరామచంద్రమూర్తి రాక్షస వధయందు మనస్సు పెట్టుట చూచి హింస వానప్రస్థధర్మమునకు విరుద్ధకార్యము, దానివలన వ్రతభంగి మగునని తలఁచి యహింస శ్రేష్ఠమనియు, వానప్రస్థుఁడుగా నుండునంతవఱకు హింసాకార్యము మానుఁ డనియుఁ బ్రేమ రూపిణియగు సీతాదేవి భర్తకు బోధించుచున్నదని మహేశ్వర తీర్థీయము.

రామలక్ష్మణులు విండ్లు ధరించిన విధముఁజూచి యాయుధముల పట్టువిడుపులు తెలిసిన సీతాదేవి వారు యుద్ధసన్నద్ధులై యున్నారని తెలిసి యిట్లు చెప్పుచున్నది.

నాథా! నీవేమో రాక్షసులతో యుద్ధమునకు సిద్ధపడి యున్నాఁడవు; మీ రిరువురు యుద్ధకార్యమందు మగ్నులైయుండ రాక్షసులు నాకేదైనఁ గీడు గావింతురు.

నన్ను వారు హరించిపోని పోయిరేని నా వియోగము నీకు దుఃఖకరము గాక మానదు. నా దుఃఖము నీ కెట్లో నీ దుఃఖము నాకట్లే కావున మన యిరువురకు దుఃఖకరమైన యీ కార్యమున కేల వూనెదరు? ఆయుధము లిండేయుంచి పోదమని సీతాదేవి బోధించుచున్నదని గోవిందరాజీయము.

—♦ ౯-వ సర్గము. సీతాదేవి శ్రీరామునకు హితోపదేశంబు సేయుట ♦—

క. అందఱు చనునెడఁ దమి రఘు,నందను వదనంబుఁ గాంచి ♦ నవలా ప్రేమా
స్పందితహృదయంబున మృదు,మందమధుర వచనరచన♦మానుగ నసియెన్. ౧౦౬

అందఱు = సీతారామ లక్ష్మణులు ఋషులు, చనునెడ = పోవు సమయ మందు, తమిన్ = స్నేహభావముచే, వదనంబు=ముఖము, నవలా = స్త్రీ, సీత-ప్రేమా స్పందిత హృదయంబునన్ = ప్రేమచే మిక్కిలి చలించుచున్న హృదయముతో, మృదు=మెత్తనైన, మంద=మెల్లనైన, మధుర = తియ్యనైన, వచనరచన = మాటల కూర్పుతో, మానుగన్ = చక్కగా.

తా త్ప ర్య ము

అందఱు బయలుదేఱి పోవ నున్న సమయమున సీతాదేవి శ్రీరాము చంద్రుని ముఖారవిందముఁ జూచి స్నేహభావముచేఁ ప్రేమచే నాందోళన మొందు చున్న డెందముగలదై మెత్తని మెల్లని తియ్యని మాటలచే నిట్లు చెప్పెను.

తమిన్ = సీతాదేవి చెప్పఁబోవు మాటలకుఁ గేవలస్నేహమే కారణము. చేయఁబోవునది కార్యమా యకార్యమా యను విచారము కాదు. కార్యమే యైనను అతిస్నేహము పాషండి గావున నా కార్యము యుద్ధము చేయుటయందు నాయనకుఁ గీడేమి కలుగునో యని యీయనకు రాఁగల విపత్తు సహింపలేక యని భావము.

రఘునందను వదనంబుఁగాంచి = అడవులందు బోవు సమయం ౧౫౬ పద్య మునఁ జెప్పినట్లు ముందు శ్రీరామచంద్రమూర్తి యీయన వెనుక సీతాదేవి యీమె వెనుక లక్ష్మణుఁడు పోవుచుండిరి. అట్టులే చెప్పినయెడల శ్రీరామునకు వెనుక ప్రక్క నుండి చెప్పినట్లగును. అప్పుడు సీతాదేవి ముఖమునందుఁగల దైన్యము స్నేహచంచల మయిన నేత్రముల తీరు శ్రీరామచంద్రమూర్తికి దృగ్గోచరములు గావు. తనవిధమును జూచిన శ్రీరామచంద్రమూర్తి మనస్సు కరఁగునని యీమె తలంపు గావున నాయన కెదుట నిలువఁబడి చెప్పుచున్నది. ఇది నడిదోవలో జరిగిన సంభాషణము గాదు. ఆశ్రమసమీపమునందే జరిగెననుట భాగ్యం.

ప్రేమాస్పందిత హృదయంబునన్ = మీఁది పద్యంబున శ్రీరాముని యభి ప్రాయంబుల గ్రహించి యుత్సాహముతోఁ దానే విల్లు నమ్ములు తెచ్చి యిచ్చిన సీతాదేవి యిప్పుడేల యిట్లు వితుపు మాటలు చెప్పుచున్న దనినఁ ప్రేమచేఁ జలించు

హృదయము కల దగుటచేతనే, అప్పటికి రాక్షసవధ నామోదించెను గాని దాని వలన రాఁబోవు కష్టముల నాలోచించి భర్త యన్నికష్టములకుఁ బాలుపడుట సహింప లేక కేవల ప్రేమావిష్టచిత్తయై చెప్పుచున్నదని భావము.

మృదువుగాఁ జెప్పె ననుటచే ధూర్తస్త్రీలవలెఁ బరుషముగాఁ జెప్పలేదని భావము. ధర్మరాజునకు హిత ముపదేశించిన ద్రౌపదివాక్యములఁ బోల్చునది.

మందముచే స్నేహముచే డగ్గుత్తికపడ మాటలాడెను సాధారణముగఁ బురుషులు స్త్రీలకు వశపడుట యిట్టి మధురవచనరచన చేతనే.

ఇప్పద్యంబున వృత్త్యనుప్రాసము గలదు.

మానుగ ననుటచే శాస్త్ర సమ్మతమైన రీతి నని గ్రాహ్యము. అశాస్త్రీయ హితము హితముగాదు.

సీ. నీవనుష్ఠించెడి ♦ నిష్ఠాప్రకారంబు, కామజవ్యసనముల్ ♦ కడకుఁ బాయ
వదలియు నొందఁగ ♦ వచ్చును గాదొకో, సూక్ష్మమార్గంబున ♦ శూరవర్య
కామజన్యసనముల్ ♦ గలవొక మూఁడందుఁ, బ్రథమంబు మిథ్యాభి ♦ భాషణంబు
దానికంటెను బర ♦ దారాభిగమనంబు,పగ లేకయును హింస ♦ పటుచుటయును

ఆ. గీడు; నీ వసత్య ♦ మాడిన యది లేద, యిఁక నాడఁబోవు ♦ టొప్పు లేదు;
తలఁచు టైనలేదు ♦ పలుక నేటికి నన్య,దారసంగమేచ్ఛ ♦ ధర్మనిరత. ౧౦౭

అనుష్ఠించెడి=ఆచరించుచున్న, నిష్ఠాప్రకారంబు = వానప్రస్థధర్మము కామజ వ్యసనముల్ = కామమువలనఁ గలిగెడి వ్యసనములను, కడకుఁ = దూరముగా, వదలియు=వదలిపెట్టికూడ, వదలి వదలక రెండు విధముల ననుష్ఠింపవచ్చునుగాని వానిని వదలి యనుష్ఠించుట శ్రేయస్కరము, శ్రేష్ఠముగదా, అగస్త్యుఁడు వానప్రస్థుఁడయ్యు వాతాపిల్వలుల వధింపలేదా, వేట లాడలేదా యని రామచంద్ర మూర్తియనునని తలఁచి యట్లుండుటకంటె నట్టిపనిచేయకుండుట శ్రేష్ఠమని సూచించు చున్నది. 'యు' అను సముచ్చయ మీ యర్థము నిచ్చుచున్నది, మిథ్యాభి భాషణంబు = అసత్యములు చెప్పుట, పరదారాభిగమనంబు = ఇతరుల భార్యలతోఁ గూడుట, ఆన్యదార = ఇతరుల భార్యలతో, సంగమ = కూడుటయందలి, ఇచ్ఛ = కోరిక, ధర్మనిరత=ధర్మమందు విశేషప్రీతికలవాఁడా, అభిభాషణ మనుచో, నువ సర్గమువలన నొక యర్థవిశేషము గాఁబచ్చెడి, నవ్వులకు నసత్యమాడుటయు మిథ్యా భాషణమే యగు, అయినను దానివలనఁ జెప్పినవానికిఁ బాపములేదు, పరులకు హానియులేదు, అటుగాక యభిభాషణ మయ్యెనేని యనఁగా నితరులకు నష్టకష్టములు కలుగునటు లసత్యము మాటలాడినచో నితరులకుఁ గలుగు నష్టకష్టములవలనఁ దనకుఁ బాపము కలుగును. ఇట్టి యసత్యము కామజన్యము అని యభిప్రాయము. దీనివలన సీతారామాంజనేయ సుగ్రీవు లాడిన యసత్యములు మిథ్యాభాషణము లయినను మిథ్యాభిభాషణములు గావు.

తాత్పర్యము

ప్రాణేశ్వరా నీ వనుష్ఠింపఁబూనిన వానప్రస్థధర్మము కామమువలనఁ గలుగు వ్యసనముల వదలికూడ సూక్ష్మమైన ధర్మమార్గమున ననుష్ఠింపవచ్చునుగదా, కామజ వ్యసనము లేవందువా, యవి మూఁడు. అందు మొదటిది యసత్యమాడుట, దాని కంటెను జెడ్డది పరస్త్రీలతో సంభోగించుట, దానికంటెఁ జెడ్డది పగలేక యితరుల నిష్కారణముగ హింసించుట, ఈనివలన నిష్కారణముగ నితరులు విరోధించి కీడు చేసిరేని హింసింపవచ్చునని యేర్పడుచున్నది.) ఈ మూఁటిలో మొదటి వ్యసనము మిథ్యాభిభాషణము నీయందు లేదు. ఇదివఱకు నీ వసత్యమాడినది లేదు, ఇఁక రెండవదియగు పరభార్యాసంగమము గుఱించి నీకట్టి కోరిక యే లేదు. ఇఁక మూఁడవ దగుట నీయం దట్టిపాపములు గాన రావు. కావున నధర్మకరదోషము లేదు. రెండవది అధర్మకరము, ధర్మనాశనము. కం. లేదిప్పు డింకఁ గలుగం,బో దెప్పుడు వలవు పరుల ♦ పూఁబోఁడులపై

భూదయితా ! నీమదినే, నోడించెద వాత్త దార♦మోదముఁ గూర్పన్. ౧౦౮

పూఁబోఁడులపై = స్త్రీలమీఁద; వలవు = మోహము.

తాత్పర్యము

ఇతరుల భార్యలపైఁ గామము నీకిపుడు లేదు, ఇఁకమీఁదఁ బెన్నఁడేని కలు గను బోదు, ఏలన:— నీ భార్య నీకు సంతోషము కలిగింప మనస్సునందే సంతో షించెదవు, వాచిక కాయిక వ్యాపారములు నీకు ముఖ్యములు గావు. నాతోడ నుండియు నీవిప్పు డనలంబించియుండు బ్రహ్మచర్య దీక్షయే దీనికి దృష్టాంతము. అట్టులైన భార్య నన్ను సంతోషపెట్టవలయునే కాని నానలన నాభార్య కెట్టి సంతో షము లేదా యందువేమో, స్వభార్యకు సంతోషముఁ గూర్ప నీవు మనసునందే సం తోషపడుచుందువు. నే నెట్లు సంతోషించిన నా భార్యయు సంతోషించునని భార్యకు సంతోషముఁ గూర్ప నీవు సంతోషింతువు. మనసులోని సంతోషము ముఖనయన వికాసములవలన వెలుపలికిఁ గానవచ్చును గదా.

మనుస్మృతియందు,

మృగయాక్షో దివా స్వప్నః, పరివాదః స్త్రియో మదః
తౌర్యత్రికం వృథాట్యాచ, కామజో దశకో గుణః॥.

వేట, జూదము, పగటినిద్ర, పరనింద, స్త్రీసంభోగము, మదము, నృత్త గీతాదులు, వ్యర్థముగఁ దిరుగుట యివి పది కామమువలనఁ గలుగు వ్యసనములు. ఇందు 'పాన మక్షాః స్త్రియశ్చైవ మృగయాచ యథాక్రమమ్, ఏతత్కష్టతమం విద్యా చ్చతుష్కం కామజేగణే॥ ఆ పదింటిలో పానము, జూదము, స్త్రీ సాంగ త్యము, వేట, యివి క్రమముగా సాధింపఁ గష్టమైన కామజగుణములు అని యున్నది. 7-47-50.

చ. నిరతము సత్యధర్మరతి ♦ నిశ్చలబుద్ధివి లక్ష్మణాగ్రజా!
గురువచనస్థితుండవు న ♦ కుంఠిత సత్యము ధర్మ మెల్లనున్
స్థిరముగ నిల్చె నీ యెడ బ ♦ తీ! విజితేంద్రియు లైనవారికిన్
దొరకొను నవ్వి, నే నెఱుఁగు ♦ దున్ భవదీయ జితేంద్రియత్వమున్. ౧౦౯

లక్ష్మణాగ్రజా=లక్ష్మణుఁ డన్నా, భార్య యొద్దలేని లక్ష్మణుఁడెట్టి బ్రహ్మ చర్యదీక్ష నవలంబించి యున్నాఁడో భార్యయొద్ద నుండియు నసిధారావ్రతనిష్ఠ నీ వట్టులే యున్నావు. గావున నీ వెంతకంటె గొప్పవాఁడవే, వీల నిరతము=ఎల్లప్పుడు, నీవు, సత్యధర్మరతిన్= సత్యము ధర్మము వీని యందలి ప్రీతియందు, నిశ్చల బుద్ధివి = చలింపని మనస్సు గలవాఁడవు, సత్య ధర్మములనుండి నీ మనస్సు చలింపదు, గురు వచనస్థితుండవు = తండ్రిమాటయం దున్నవాఁడవు, అకుంఠిత = మొక్కవోని, విజి తేంద్రియులు=ఇంద్రియములను జక్కఁగా జయించిన వాఁకి, దొరకొనున్=లభించును, ఈ యర్థము నసందర్భానుస్వారము లేదు.అవి=సత్య ధర్మములు, భవదీయ = నీయొక్క, జితేంద్రియత్వము = ఇంద్రియ జయముగల విధమును.

తాత్పర్యము

లక్ష్మణాగ్రజా! నాథా! నీవు సర్వదా సత్యమునంగు ధర్మమునందు జలింపని మనస్సు గలవాఁడవు. కావుననే కదా తండ్రి వాక్యము పరిపాలింపఁ బూనుకొని చున్నాఁడవు. తండ్రి నిమిత్తము సత్య ధర్మములు పూనుట మాత్రము కాదు. అవి నీయం దెట్టి కొఱత లేక స్థిరముగ నిలిచియున్నవి. ఇంతటి సత్య ధర్మస్థిరత్వము విజి తేంద్రియులకు లభించునే గాని యితరులకు లభింపదు నీ వెంతటి జితేంద్రియుఁడవో యది నే నెఱుఁగుదును.

సీ. మూఁడవయది యగు ♦ మూఢులు పగలేక, యితరుల ప్రాణంబు ♦ హింససేయు
రౌద్రికర్మము రామ ♦ భదాగ్ని దొరకొంటి, వీవిస్తు మానుల ♦ హేతువునను
దండకారణ్య వా ♦ స్తవ్యుల నసురులఁ, జంపఁ బ్రతిజ్ఞను ♦ జలిపి తీవు
యిది నిమిత్తంబుగా ♦ నిందు వచ్చితి వీవు, తమ్ముండు బాణ కో ♦ దండములను

తే. వాల్చి యిప్పుడు మీ రందుఁ ♦ బరలు చుండఁ, బాపకీనశుభంబు హి ♦తంబుగోరు
దాన వగుటను నామది ♦ దల్లడిల్లె,నాదు విన్నప మాలింపు ♦ నాథ కరుణ. ౧౧౦

రౌద్రకర్మము = తమోగుణప్రధానమైన క్రూరకార్యము దొరకొంటివి = చేయఁ బ్రారంభించితివి, ఈ యర్థము దీనిశబ్దమున నసందర్భానుస్వారము గలదు, వాస్త వ్యులన్ = నసించువారలను, తరలుచుండన్ = పరియాణమై పోవుచుండ, పాపకీన = నీ యొక్క, తల్లడిల్లెన్=సంకటపడుచున్నది, ఆలింపు=వినుము.

వ్యాకరణము. ఇందు వచ్చితి వీవు తమ్ముండు, ఇందుఁ గ్రియ యేకవచనము, కర్త లిరువురు, తమ్మునితో వచ్చితి వని యర్థము గ్రహింపవలెను "ఒకానొకచో

సహార్థంబున యుష్మదస్మదర్థంబు లభిహితంబు లగునపుడు క్రియలు తత్కర్మ కంబులు విభావనగు." పొ-క్రియ-౩౬.

విప్రకులుండ వెల్వడుము వేగమ నీవును నీ నిపాదియుఁ భార-ఆది. ౨ ఆ.నర సఖుఁడ నీవు నరసఖుఁడును నరలోకమునం జనించి పీడలుడువుము. ఈ దారివిడ ప్రాణాయామ మేల? వచ్చితి రీవు తమ్ముండన వచ్చునే యందురేని కర్త శ్రీరా ముఁడే, లక్ష్మణుఁడు తోడ వచ్చినవాఁడే, బహువచనప్రయోగ మిపుడురను సమాన కర్తలఁ జేయును, అది సరిగాదు. లక్ష్మణున కట్టి యుద్దేశము లేదు, ఆయనకు రాము కైంకర్యముచేయు నుద్దేశము మాత్రమే.

తా త్ప ర్య ము

రామచంద్రా! మిథ్యాభిభాషణము పరదార సంగమాభిలాష నీయందు లేవు. ఆ విషయమై నే నేమియుఁ జెప్ప రాలేదు కాని కామజవ్యసనములలో మూఁడవది తక్కిన రెంటికంటఁ గూరిమైనది. నీవు చేయఁబూనితివి, అది జ్ఞానహీనులు పగ లేశయును నితరుల ప్రాణముఁ దీయు కూరకార్యమగు. అది వారికిఁ దగును గాని నీకుఁ దగదు. అది నీ కెట్లు తెలిసెనందువా, మునీశ్వరుల నిమిత్తమై దండకారణ్య వాసులైన రాక్షసులఁ జంపఁ బ్రతిజ్ఞ పలికితివి, ఆ నిమిత్తముగా నిందు వచ్చితివి, ఇచ్చటికి వచ్చిన తరువాతఁగదా నేను వారికిఁ జెప్పితి నందువేమో నీ కట్టి సంక ల్పము లేకున్న మునివలెఁ జరించెదవన్న నీవు నీ తమ్ముఁడు విల్లు బాణములు లోనగు నాయుధము లేల తెచ్చితివి? అవి హింసించు సాధనములే కదా. ఆత్మరక్ష ణార్థమని తలఁపరాదా యందువేమో. ఈ మునులంద ఆత్మసంరక్షణార్థ మే యాయుధముల ధరించినారు! నేను సాయుధుఁడనై నచ్చుటచేత వీరువచ్చి రక్షింపు మని నన్నుఁ బ్రార్థించిరి, నన్ను రాక్షసులు హింసింప వచ్చినపుడు క్షత్రియుండనై నే నెవరిఁ బ్రార్థింతును, అందువా, అట్లు వారు వచ్చినపుడు నీ వాయుధము లెత్త వచ్చును. ఇప్పుడు మీరు విల్లు బాణములు పట్టినతీరు చూడఁగా యుద్ధసన్నద్ధులై పోవున ట్లున్నది. ఆ కారణముచే మీకు శుభము హితముఁ గోరుదాన నగుట నిష్కారణవిరోధముచే మీ కేమి దుఃఖము కలుగునో యని సంకటపడుచున్న దానను. నీవు సత్యమునందు ధర్మమునందు స్థిరుఁడవు. ఇంతవఱకు రెంటిని సమముగాఁ గాపాడుకొని వచ్చుచున్నాఁడవు, సంతోషమే, ఇప్పుడు రెంటికి విరోధము పొసఁగున ట్లున్నది. సత్యముతో విరోధించు ధర్మము ధర్మముగాదు, ధర్మముతో విరోధించు సత్యము సత్యము గాదు.

అహింసార్థాయ భూతానాం, ధర్మప్రవచనం కృతమ్

యస్యా దహింసా సంయుక్త స్సధర్మ ఇతి నిశ్చయః. మ. భా. 12-101-12.

శాస్త్రములు చేయు ధర్మ ప్రవచనమంతయు భూతహింస నివారించుటకే కదా. ఏది యహింసతోఁ గూడినదో యది ధర్మము. ఏది హింసతోఁ గూడినదో

యది యధర్మము, అని కదా యీ ఋషులే వచించిరి. నీవు సత్యమందు నిలిచితివా నిష్కారణముగ రాక్షసహింస సేయక మానదు, హింస మానితివా సత్యహాని కలదు ఈ ద్వంద్వములోఁ బడుట బాగా? నీ సంకటము తీరు నుపాయమేది యందువా, విన్నవించెదను. నాయందు దయయుంచి యూఁడుదాని మాటలకేమిలే యనకవినుము.

ఉ. ఈరలపోక నాకు రుచి ♦ యింపు, దదేల యటంటి నేని నే
గారణముల్ వచించెదను ♦ గార్ముక బాణకృపాణపాణులై
వీరుల రీతి పోవు చట ♦ వీచరులం గని యొక్క కొదియే
నారసము న్విడం గలరు ♦ నాథ యదే వగకారణం బగున్. ౧౧౧

ఈరల = మీయొక్క, పోక = ఋషులవెంటఁ బోవుట, మీరుయొక్క మొదటి రూపము ఈరు. కార్ముక బాణ కృపాణపాణులై = విల్లు, బాణము, ఖడ్గము చేత ధరించినవారై, అటవీచరులన్ = అడవియందు సంచరించువారిని, రాక్షసులను, నారసమున్ = బాణమును, నారాచశబ్దభవము.

తాత్పర్యము

మీ రిప్పుడడవులకుఁ బ్రయాణమై పోవుటయే సమ్మతమైన కార్యము గాదు. పోయినంత మాత్రమున నేమియందువా కారణము చెప్పెద వినుము. మీరు యుద్ధమునకు బోవు సన్నాహముతోఁ జేత విల్లు నమ్ములు కత్తులు ధరించిపోవుచున్నారు. త్రోవలో నెవఁడైన రాక్షసుఁడు కనఁబడెనా యిదిగో రాక్షసుఁడు దొరికెనని వానిపై బాణము ప్రయోగింపఁగలరు, ఆ డెబ్బ దిని వాఁడు చచ్చును. అదియే రాక్షసులకు మనకు విరోధకారణ మగును. రాక్షసులు మనకుఁ బ్రత్యక్షముగ నపకారము చేసినచో వారిని వధింపవచ్చును గాని యెవరినో ఋష్యీశ్వరులను నెవరో రాక్షసులు చంపినారని వారు చెప్పినంత మాత్రమున నెవరినో నిరపరాధి రాక్షసుని జంపి మనమై కొచ్చుకుఁ గాలు త్రెవ్వుట నాకు రుచింపలేదు. రాక్షసులమీఁద బాణము ప్రయోగింతుమని నీ వెట్లూహించితివి? నీవు రాక్షసుల జంపుదుమని ప్రతిజ్ఞ చేసితివి. నీవు సత్యప్రతిజ్ఞుఁడవు, కావునఁ జంపక మానవు, భయపడకుము, నిష్కారణముగ నే నెవరిని జంపను. మనలఁ హింసింపవచ్చిన వారినే హింసింతుమని ధైర్యము చెప్పెదవా. అట్లైన నీ ప్రతిజ్ఞ నెఱవేఱు టెట్లు? దానికి సరియైన కారణము కలుగవలెను. ఆ కారణము నేనే యగుదును. అప్పుడు నానిమిత్తమై నీవు రాక్షసుల వధింపవచ్చును గాని నీ వేకపత్నీవ్రతుఁడవు. నన్ను విడనాడి నీ వెల్లుండఁ గలవు? నా వియోగమున నీ వెంత దుఃఖింతువో నీ దుఃఖము నేను సహింపఁజాలను. కావున మీ రరణ్యమునకుఁ బోవుట నాకు రుచింపలేదు. నా వియోగమున మిమ్ము దుఃఖపెట్టియైనఁ బ్రతిజ్ఞ మీరు నెఱవేర్పఁజేయుట బాగా, ప్రతిజ్ఞ చెడినఁ జెడనీ మీరు దుఃఖము పడకుండుట బాగా యని నా విచారము.

క. గంధవహబాంధవునకును, బంధనములపోల్కి శ్రుతిధ♦యేశ్వరతతికిన్
బంధురశస్త్రబలసం,బంధము వర్ధిల్లఁజేయు ♦ బలతేజములన్. ౧౧౨

గంధవహ=వాయువుయొక్క, బాంధవునకున్ =మిత్రునకు, అనఁగా నగ్ని దేవునకు, బంధనములు =కట్టలు, బంధురశస్త్రములు =ప్రకాశమానములగుటచే నందములైన యాయుధములు, బలతేజములన్ =బలమును తేజమును, వర్ధిల్లఁ జేయును =వృద్ధినొందించును.

తా త్ప ర్య ము

అగ్నిహోత్రమునకుఁ గట్టెల సాంగత్యముచే నెట్లు బలము తేజము వృద్ధి యగునో యట్లే శ్రుతియప్రభువుల సమూహమునకుఁ జేత నాయుధములుండిన నది బలతేజముల వృద్ధినొందును. కావునఁ గలహము మానుటకై యాయుధముల నిండి యుంచి పోదము.

—♦ సీత శ్రీరామునకు శస్త్రసాంగత్యదోషమును దెలుపు నితిహాసముఁ జెప్పుట ♦—

సీ. ప్రాణేశ ము న్నొక్క♦యడవి సత్యాత్ముండు, ధర్మతుం డైన♦తపసి గలఁడు
కాననఖగమృగ♦కాండంబు లం దతికరుణయు నమితరా♦గంబుఁ గలఁడు
అతనితపంబున ♦ కంతరాయమునుఁ గూర్ప, భటరూపధరుఁ డయి ♦ కుటిలమతిని
వాసవుం డొకనాఁడు ♦ భాసమాన కృపాణ, మిల్లడ యుంచి తా ♦ నేగె దివికి

తే. న్యాసరక్షణతత్పరుం ♦ డైననియమి, దాని ధరియించి చరియించుఁ♦గాలలోన
ఫలములును మూలములుఁ దెచ్చు♦పట్లనైన, విడిచిపోనడు దానిన♦వ్వెడఁగుఁదపసి. ౧౧౩

కాన=అడవియందలి, ఖగ=పక్షులయు, మృగ=మృగములయు, కాండంబు లందున్ =సమూహమందుఁ అమితరాగంబు=మిక్కిలి యనురాగము, ప్రేమ, అంత రాయమున్=విఘ్నము, భటరూపధరుఁడయి=భటునివేషము ధరించినవాఁడై, కుటిల మతిని=వంచనబుద్ధితో, వాసవుఁడు=ఇంద్రుఁడు, భాసమాన =తళతళ ప్రకాశించు చున్న, కృపాణము=కత్తి, ఇల్లడ=కొన్నిదినము లుంచుకొని మరల నిమ్మని, దివికిన్ =స్వర్గమునకు, న్యాసరక్షణ తత్పరుండు =ఇల్లడసొమ్మును గాపాడుటయందు మిగుల నాసక్తిగలవాఁడు, నియమి=ఆ వ్రతస్థుఁడు, కాననలోన్=అడవియందు, చరియించున్=తిరుగుచుండెను, విడఁగుఁదపసి=పిచ్చితపసి తపసి గలఁడు ప్రబంధముల భూతము నకు వర్తమానమగు సు. వ్యా. వాక్య. ౮౩. పోవఁడు =పోయినవాఁడు కాఁడు "పాఱఁడులేచి దిక్కులకు బాహువు లొగ్గఁడు బంధురాజిలో దూఱఁడు" భాగ-౭.

రాజ చోర భయా ద్దాయాదా నాంచ పంచనాత్
న్యాస్య తేన్య గృహే ద్రవ్యం, న్యాసస్య పరికీర్తితః

అన్నట్లు రాజుల చోరుల భయమువలనఁగాని దాయాదుల వంచనమువలనఁ గాని యితరుల యింటిలో నుంచిన ద్రవ్యమునకు న్యాసమని పేరు.

తాత్పర్యము

ప్రాణేశ్వరా! రామచంద్రా!! పూర్వకాలమున సత్యధర్మములం దాసక్తిగల యొక తపసియుండెను. అడవియందలి మృగపక్ష్యాదులందు మిగుల దయయు, ప్రేమను గలవాఁడు, ఆయన తపస్సునకు విఘ్నము కలిగింప నొకనాఁ డింద్రుఁడు భటునివేషము ధరించి వచ్చి దీనిని నీయొద్ద నుంచుకొమ్ము, మరల నేనువచ్చి తీసి కొనెదనని యొక కత్తి యిచ్చి స్వర్గమునకుఁ బోయెను. ఇల్లడసొమ్ము జాగ్రత్తలోఁ గాపాడవలయు ననునాసక్తితో నా వెట్టితపసి పండ్లు వేళ్లు తెచ్చుకొనుటకుఁ బోవు సమయమైనను దానిని విడిచిపోక కూడఁదీసికొని పోవుచుండెను

చ. ప్రతిదిన మిట్లు లా మునికృ ♦ పాణముఁ దోకొని పోవునాడుకిఁ
రతి జనియించె దానివయి ♦ రౌద్రము దానన కల్గె, నైజ మా
మతి చెడి క్రూరకర్ముఁడయి ♦ మత్తత ధర్మవిధుల్ దొరంగ దు
ర్గతి కతడేగెఁ నెంతటి ని ♦ కారము కంటివె శస్త్రసంగతిఁ. ౧౧౪

తోకొని=వెంటఁదీసికొని, వాడుకఁ=అభ్యాసముచే, తృతీయార్థమున ద్వితీయ రతి=ప్రీతి, రౌద్రము=క్రౌర్యము, దానన=దానిచేతనే, అది ధరించియుండుటచేతనే, నైజము=సహజము, ఔ మతి=అయిన మనస్సు, అనఁగా దయతోఁ గూడిన మనస్సు, మత్తతఁ=మదముచే, ధర్మవిధుల్ = తాను దన యాశ్రమమునకుఁ దగిన కార్యములను, తొఱంగి = విడలి, దుర్గతి = అధోలోకమునకు, నికారము = కీడో, శస్త్ర సంగతిఁ = ఆయుధముతో గూడియుండుటచేత.

తాత్పర్యము

ఆతపసి ప్రతిదినము కత్తిని జేతిధరించి పోవుటకు వాడుకపడఁగా, 'సంగా త్సంజాయతే కామ' మన్నట్లు దానియందు కొక ప్రీతి జనించెను. అంతకు ముందు కాయలు గసరులు చేతితోఁ గోయుచున్న వాఁడు కత్తితోఁ గోయసాగెను. అట్టులే యగ్నిహోత్రమునకు సమిధలు చేతితో విఱుచువాఁడు కత్తిచేఁ గొమ్మలు కొట్ట నారంభించెను. ఆతరువాత నడవిమృగము లెదురుగా వచ్చినఁ దాన్ని తోలఁగిపోవు వాఁడు వానిని గత్తితోఁగొట్టి తఱుమసాగెను. ఆపల హింసకే ప్రారంభించెను. ఈ క్రూరవినోదముల మరగి యతఁడు తానుజేయవలసిన నిత్యకృత్యము లుపేక్షించెను. ఆ కారణమున వాఁడధోగతులకుఁ బోయెను. ఆయుధము చేతనుండుటచే నెంత యనర్థము కలిగెనో చూచితిరా! ఆయుధము చేతనుండినేని దానిని గొట్టుదమా దీనిని గొట్టుదమా యను క్రూరపు బుద్ధి పుట్టనే పుట్టును.

తే. ఇదియు నొండు పురాత న ♦వృ త్త మధిప, శస్త్రసంయోగకారణ ♦ సంకలితము
ఆశ్రయాశుసంయోగము ♦ నట్టి దండ్రు, శస్త్రసంయోగమును జూడ ♦ సారబుద్ధి ౧౧౫

పురాతనవృత్తము=పూర్వకాలమున జరిగినది, శస్త్రసంయోగకారణ సంకలితము=శస్త్రముతోఁ గూడియుండు కారణముచేఁ గలిగినది, శస్త్రసంయోగము = ఆయుధముతోఁ గూడియుండుట, ఆశ్రయాశుసంయోగముఁబట్టిది=అగ్నిహోత్రముతోఁ గూడి యుండుటవంటిది. ఆశ్రయాశుఁడు = ఆశ్రయమును నాహారముగాఁ గల వాఁడు, అగ్ని దేని నాశ్రయించునో దానిని దహించును. ఈపద మిచ్చట సార్థకము. అలంకారము పరికరాంకురము. అట్టులే శస్త్రము దన్నెవ్వరు ధరింతురో వారిని నాశము చేయ యత్నించును. సంయోగము నట్టిది:—షష్ఠీసమాసంబున నుగాగమంబు

తా త్ప ర్య ము

ఇప్పుడు నేను జెప్పిన యితిహాసము నాకల్పితముగాదు. పూర్వకాలమున జరిగిన చరిత్రమే. ఇది శస్త్రసంయోగమువలనఁ గలుగు కీడును దెలుపును. అగ్నిహోత్రుఁడు దాను దేనిని (కట్టెలనో వస్త్రమునో) నాశించునో దానినే దహించునట్లు శస్త్రముకూడఁ దన్నెవరు ధరింతురో వారినే చెఱచును.

చం. చనవున స్నేహభావమున ♦ సారసలోచన నీవు నఁ గదా
కను బహుమానదృష్టి నిది ♦ కాదని నిందలఁబించితిం జుమీ
మనమున నీవెఱుంగని సు ♦ మార్గము నేర్చుట గాద దెంత చూ
చిన రుచియింప దో సుజన ♦ శేఖర నీ దగునె త్తిరో లిటన్. ౧౧౬

చనవున = నీవు నాకిచ్చిన స్వాతంత్ర్యముచేఁ గలిగిన మచ్చికచేత, స్నేహభావమున = నాకు సహజముగా నీయందుఁగల యనురాగముచేత, సదా = ఎల్లప్పుడు, కను=చూచు, బహుమానదృష్టిన్ = గౌరవముతోడి చూపుచేత, ఇది = మీరు సంకల్పించిన రాక్షసవధ; కాదు = సరిగాదు, తలఁపించితిని = స్మృతికి వచ్చునట్లు చేసితిని, సుమార్గము = మంచి త్రోవ, ఎత్తిరో = ప్రయత్నము, ఇటన్ = ఈ సమయమం దీ ప్రదేశమందు.

తా త్ప ర్య ము

నేనజ్ఞుఁడనని నాకు నీవు నేర్పవచ్చితివా యనకుము. మీరు నాకిచ్చిన చనవు చేతను నన్ను నీవు సగౌరవముగఁ జూచి నామాటయం దాదరబుద్ధి వహించుట చేతను నాకు స్వభావసిద్ధమైన మీయందలి స్నేహముచేతను నేను మీకు మఱచిన దానిని జ్ఞప్తికి వచ్చునట్లు చేసితిని, గాన నీకుఁ దెలియని మంచి కొత్త విషయము నేర్పవచ్చిన దానఁగాను, కావున క్షమింపుము, నేనెంత దూర మాలోచించినను నీ సమయమం దిచ్చట మీ ప్రయత్నము నాకు రుచింప లేదు. నీవు సుజనశేఖరుఁడవే, కాని యేదో ప్రమాదవశమున సుజనకృత్యము మఱచితివి.

చం. ధనువు ధరించి పోవుటయు♦దర్పను నం బగ దేమి లేక యా
దనుజుల దండకాశ్రితులఁ ♦ దార్కొని చంపుట కాని కార్య మే
యనువున నెంతచూచిన ని ♦ రాగసులన్ వధియింపఁ బూనుటల్
జననుతశీల ! నామదికి ♦ సంతస మీయ దొకింతయేనియున్. ౧౧౭

దర్పమునన్ = బలగర్వముచే, కాని కార్యము = సరిగానిపని, అనువునన్ = విధమున, నిరాగసులన్ = నిరపరాధులను.

తా త్ప ర్య ము

మునివృత్తి నుండువారి కాయుధములతోఁ బనిలేదు. కావున నాయుధము లను మీరు ధరించుట మొదటి సరికాని పని, అవల మనము బలవంతులము మన కెవ్వ రడ్డమని బలగర్వముచేఁ బగలేకయును నెందో దండకారణ్యములోఁ బడియుండు వారిని రాక్షసులను బైపడి పోయి చంపుట రెండవ సరిగానిపని, నే నెన్ని విధము లనో యాలోచించి చూచితిని, రాక్షసులనైనను నిరపరాధుల దండించుట నాకు రుచింపలేదు. నా కొక కొంచెమైనను దృష్టి గలిగింపలేదు.

దీనివలన రామలక్ష్మణు లాయుధముల ధరించిన తీరు చూచి వీ రీ దినమే త్రోవలో నెవఁడో యొక రాక్షసుఁ డెమ్మరైన వానిని నిష్కారణముగాఁ జంపుదురని యత్యంతదయావతియు మూర్ఛవించిన కృపారసమగు సీత తలంచి, యది సరిగాని కార్యమని తన యసమ్మతమును దెలిపెనుగాని పూర్వాపరాధులైన రాక్షసుల దండింప రాదని కాదు. రామచంద్రమూర్తి తన విషయమున నపరాధము చేసినవారిని, దనయెదుటఁ దనవారి కపరాధము చేసినవారిని దండింపవచ్చునని సీతాదేవి యభి ప్రాయము. ఈ యభిప్రాయము శ్రీరామచంద్రమూర్తియుఁ గలవాఁడయి యే వాలి సుగ్రీవుల యుద్ధమందు వాలి సుగ్రీవుల హింసించు దశ వచ్చువఱ కూరకుండి యిఁక నూరకుండినఁ దనమిత్రునకు శరణాగతునకు నపాయము తప్పదని నిశ్చయించి వాలిని బడఁగొట్టెను. కాని సుగ్రీవుఁడు చెప్పినంత మాత్రమున వాఁ డెదురుగా రాఁగానే చంపలేదు, నిరాగసులన్ అను బహువచన ప్రయోగము. ఎవఁడు తప్పు చేసెనో వానినిమాత్రమే చంపవలెనుగాని వానివారను కారణముచే నిర్దోషు లను జంపరాదని సీతాదేవి యభిప్రాయము. ఆదండమైనను నేరమునకుఁ దగినదిగా నుండవలెనుగాని క్రూరముగా నుండరాదు. కావున సీతను మ్రింగవచ్చిన శూర్పణ ఖను చాటకనువలెఁ జంపక రామచంద్రమూర్తి ముక్కు చెవులు గోయించి పంపెను.

కం. వీరులు మఱి కాననసం,చారులు నగు క్షత్రియులకు ♦ సార్తివ్రజర
క్షారంభమునకుఁ గార్మిక,ధారణ మగుఁగాక రిత్త♦దండము తగునే. ౧౧౮

కాననసంచారులు = అడవియందుఁ దిరుగువారు, సార్తి = ఆర్తితోఁ గూడిన వారియొక్క, వ్రజ=సమూహమునియొక్క, రక్షారంభమునకున్ = కాపాడు ప్రయ

త్నమునకు, కార్ముకధారణము = విల్లుపట్టుట, దండము= దండించుట, రిత్త = నిష్కారణముగ.

తా త్ప ర్య ము

వీరులు, అడవియందుఁ దిరుగువారు, నగు క్షత్రియులు ఆ ర్తజనరక్షణమున్నకై విల్లు బాణములు పట్టవచ్చును, గాని తెఱతెఱగుఁ బరుల దండింపఁ బట్టవచ్చునా.

క. ఎక్కడి శస్త్రము కానన, మెక్కడ క్షాత్రం బదేడ ♦ నేటితపంబో
యిక్కార్య మనోన్యాయము, మిక్కిలి వికటంబు చూడు ♦ మీ ప్రాణేశా. ౧౧౯

వికటంబు = విరుద్ధము, అలం. విషమము.

తా త్ప ర్య ము

ప్రాణేశ్వరా ! శ్రీరామచంద్రా ! అడవులందు మునివృత్తి సంచరించుటకు శస్త్రము ధరించుటకు నేమి సంబంధము ? మునివృత్తి శాంతి ప్రధానము; ఆయుధధారణము క్రౌర్యప్రధానము; ఒకటి శుద్ధ సాత్త్వికము, మఱియొకటి శుద్ధ తామసము. ఇఁక నీకులోచితమైన క్షత్రియత్వమేడ ? బ్రాహ్మణోచితమైన తప మేడ ? రెంటికిఁ బొంతనము లెట్లు కుదురును ? నీవు చేయఁబూనిన యీ కార్యము పరస్పర విరుద్ధ గుణములు గలది. నీవే యాలోచింపుము; కావున రెంటిలో నొకటి విడువుము. వానప్రస్థమైన పదలుము, శస్త్రమైన పదలుము. క్షాత్రమైన పదలుము, తపమైన పదలుము; అటుగాని యెడల రెంటను జెడవలసి వచ్చును.

౫౦. ఏ దేశపు ధర్మంబుల, నా దేశమునందు నడప ♦ నర్హ్యము కాదే
కాదే యని మునివృత్తిని, మోదించెడి నీకు నడప ♦ మునిమార్గమునన్. ౧౨౮

'యత్రదేశే యదాచారః తత్రదేశే తథాక్రమః' అను న్యాయ మనుసరించి సీతాదేవి చెప్పుచున్నది. కాదే = కదా; కాదే కదార్థంబగు, ప్రో-వ్యా. క్రియ 3౧. శౌరి కృపఁగాదె నాకు నతీయ బలంబు-జై--౨ ఆ.

తా త్ప ర్య ము

ఏ దేశమునందు మనముందుమో యా దేశముల ధర్మముల ప్రకారమే మనము నడువవలయును. కావున ముని మార్గమున వర్తించెడి నీవు మునుల చర్య యగు సహింస నవలంబించుట సరియైన కార్యము గదా.

పూర్వార్ధమందలి యర్హ్యము యను పదమును ఉత్తరార్ధమందును గ్రహింప వలయును.

తే. శస్త్రసంభృతి మతి కలు ♦ షత్వ మొందుఁ
గానఁ గానల శస్త్రసం ♦ గతిని విడుము;
క్షత్రిధర్మంబు వహియింపఁ ♦ గార్యమగును
వెండియు నయోధ్యఁ జరియించు ♦ వేళ నీవు. ౧౨౯

శస్త్ర సంభృతిక = శస్త్రమును ధరించుటచే, మతి = మనస్సు, కలుష త్వము = పాపముతో గూడుటను.

తా త్ప ర్య ము

శస్త్రమును ధరించుటయే కలిగెనేని దాని నుపయోగింప వలయు నని పాపపు బుద్ధి పుట్టును. కావున నీవడవుల నుండు కాలమందు శస్త్రము ధరింపవలదు. అటేని నిక నెప్పుడు నాకులోచిత ధర్మమనుసరించి శస్త్రము ధరించుటయుండు వేని, నయోధ్యయందు నీవు మరల గృహస్థ ధర్మమందుండు సమయంబున ధర్మ రక్ష ణార్థము శస్త్రము ధరింపవచ్చును.

మంజుభాషిణి. సిరియుఁ ధరఁ విడిచి ♦ చేరి కానలఁ
జరియించు నీవిపుడు ♦ సంయమింబలెఁ
దిరుగం దపోనియతి ♦ దేవ మోదముం
బరఁగించు నత్తకును ♦ మామగారికిఁ. ౧౨౯

సిరి = శ్రీ = సంపద, ధరఁ = భూమిని, భూపరిపాలన కార్యమును, సంయమిం బలెఁ = మునీశ్వరువలె.

మంజుభాషిణీ వృత్తమునకు, సజసజగలు గణములు. ఁ-వ యక్షరము యతి, మంజుభాషిణి సీతగావున, మంజుభాషిణీ వృత్తము సమంజసమే.

తా త్ప ర్య ము

అనుభవింపవలసిన యైశ్వర్యము, పాలింపవలసిన భూమి వదలిపెట్టి మునివలె నడవులఁజేరిన నీవు మునివలెఁ దపస్సు చేయుచుంటివేని, రాముఁడు యథార్థవాది, నాయెదుటఁ జెప్పినట్లు చేయుచున్నాఁడని కైక సంతోషించును. నా కొడుకు విశేష శ్రమపడక సుఖముగా నున్నాఁడుగదా యని కౌసల్యయు సంతోషించును. వీరే గాక స్వర్గనుందలి నా మామగారును నా కొడుకు నన్ను సత్యవాదిని జేయుచున్నాఁడని సంతోషింతురు. కావున నట్లు చేయుము.

కం. ధర్మంబున నర్థం బగు, ధర్మంబున సుఖము గలుగు ♦ ధర్మముచే స
త్కర్మంబులు ఫలియించెడి, శర్మకరా! జగము ధర్మ ♦ సారంబె కదా. ౧౩

అహింసా పరమోధర్మ యను న్యాయము ననుసరించి ధర్మాచరణమే శ్రేష్ఠ మని చెప్పుచున్నది.

శర్మకరా=లోకమునకు సుఖమును గలిగించువాఁడా, అర్థము=ధనము, ధర్మ సారము = ధర్మమే సారముగాఁగలది.

తా త్ప ర్య ము

ధర్మముచే ధనము లభించును, ధర్మముచే సుఖము, కలుగును, ధర్మము నందు నిలిచినవాఁడుచేయు సత్కర్మములు మంచి ఫలము నిచ్చును. ధర్మహీనుఁడు చేయు

సత్కర్మములు ఫలింపవు, కావున శర్మకరా ! ప్రపంచము ధర్మమే సారముగాఁగలది, ధర్మము చెడిన జగమే చెడును.

క. సుఖమున సుఖము లభింపదు, ప్రఖరవ్రతములకు నియను ♦ పద్ధతులకు ను
న్ముఖుఁడై యాత్మ జయించిన, నఖలోత్తమ మైన ధర్మ ♦ మలవడు నాథా.౧౩౨

ప్రఖరవ్రతములకున్ = మిగుల కఠినములైన కృచ్ఛ చాంద్రాయణాది వ్రతములకు, నియమపద్ధతులకున్ = ఆహారవిహారాది నియమములకు, మార్గములకు, ఉన్ముఖుఁడై = అభిముఖుఁడై, వానిని బూనుకొన్న వాఁడైన, ఆత్మన్ = మనస్సును, అలవడును = లభించును.

తాత్పర్యము

రామచంద్రా ! యీ ఋషీశ్వరులవెంట హోయిగా నీ యాశ్రమమున కాయాశ్రమమునకుఁ దిరుగుచుండిన సుఖములేదు. పరలోకసుఖముఁ గోరినవారు కఠిన వ్రతములు నియమము లనుష్ఠింపవలెను. "సుఖానుఖే నేహాలభ్యం, దుఃఖేన సాధ్వీ లభతే సుఖాని. మ. భా. వన. ౨౩౩-౮. అని కలదుగదా వానివలన మనస్సు జయింపవచ్చును. మనస్సేకదా బంధమోక్షములకుఁ గారణము. మనస్సు జయించిన లోకోత్తరమైన ధర్మఫలము లభించును. కావున దానికై కృషిచేయుము.

క. మానిత సౌమ్యుఁడవుగ శుచి, ధీనియతుండవును నీకుఁ ♦ దెలియని దున్నే
ప్రాణేశ యుజ్జగంబుల, నే నెంతటిదాన నీకు ♦ నీతులు నేర్పన్. ౧౩౩

మానితసౌమ్యుఁడవుగ = గౌరవింపఁబడిన సాధుత్వముగలవాఁడవు, శుచిధీనియతుండవు=శుచిధీ=పవిత్రమైన బుద్ధిచే, నియతుండవు = నియమింపఁబడువాఁడవు, ఉన్నే = ఉన్నదా ? లేదని యర్థము.

తాత్పర్యము

నీ సౌజన్యము సాధుత్వము లోకముచే గౌరవింపఁబడునవి, మనస్సు వచ్చిన ప్రకారము చరింపక నిష్కల్మషమైన బుద్ధిచేఁ గార్యనియతిగలవాఁడవు. ఇట్టి నీకు మూఁడులోకములందుఁ దెలియని దేమున్నది, ప్రాణేశ్వరా ! నీకు నీతులు నేర్ప నే నెంతదానను.

చ. విపినతలంబులం దిరుగు ♦ వేళ సహింపఁ జరింపరాదె, స్త్రీ
చపలత నాకుఁ దోఁచినది ♦ సజ్జనవందిత యూడిగిఁ, ధర్
నిపుణుఁ డెవండు ధర్మములు ♦ నీ కుపదేశ మొనర్పఁ, దమ్ముఁడున్
నృపవర నీవు నారసి చ ♦ రింపుఁడు నీకు రుచించు చొప్పునన్. ౧౩౪

విపినతలంబులన్ = అడవిప్రదేశములందు, సజ్జనవందిత= సత్పురుషులచే నమస్కరింపఁబడువాఁడా, స్త్రీచపలత = స్త్రీలకు స్వభావసిద్ధమైన చపలబుద్ధిచే, నివుణుఁడు=సమర్థుఁడు, నేర్పరి, 'విదితేచాపివక్తవ్యం సుహృద్భిరనురాగతః'॥ భార.ర-౮-౯. తెలిసినవారికైనను వారియందుఁ బ్రేమగల సుహృత్తులు హితము చెప్పవలెను.

తా త్ప ర్య ము

నీ వడవులలోఁ దిరుగు కాలమందు హింసావ్యాపారము లేక యుండరాదా? ఇదియే నేను గోరునది, నీవు సజ్జనవందితుఁడవు. హింసారతుఁడ వయ్యెదవేని గర్జనులు మెచ్చరేమో! రాముఁడు క్రూరుఁ డందురేమో యని విచారపడెదను, స్త్రీలకు స్థిర బుద్ధిలేదు. ఇదమిత్థమని నిశ్చయింపఁజాలరు. కావున నాకు స్వభావసిద్ధమైన బుద్ధి చపలతచేఁ దోఁచినది చెప్పితిని. నీకు ధర్మములనేర్ప లోకమున గనుర్థుఁ డెవఁడు గలఁడు. కావున నీవు సీతమ్మఁడు నాలోచించి మీకు నేది మేలని తోఁచునో యట్లు జేయుము.

—♦ ౧౦ వ సర్గము. శ్రీరాముఁడు సీతకు నార్తరక్షణము పరమధర్మం బని చెప్పుట. ♦—

చం.అతులితభ ర్తృభ క్తి సతి ♦ యాడినపల్కులు వింను ధర్మసు
స్థితమతి రాముఁ డిట్లనియె ♦ దేవి తమిఁ భవదీయసత్కులో
చితముగ రాగతుల్యముగఁ ♦ జెప్పితి వియ్యెడ ధర్మబుద్ధి నా
మతిగతిఁ బల్కెద న్వినుము ♦ మానుగ నంతయు బోధ మయ్యెడిన్. ౧౨

రాముఁడా యాడినమాటఁ దప్పువాఁడు కాఁడు, కావున రాక్షసవధ చేయును గాని మానఁడు. అట్లని నిష్కారణముగా వారిని వధింపఁగోరఁడు. రాక్షసులా దుష్టులు, ఊరకుండువారుగారు, రాముని ధనుస్సునుజూచి తమకుఁ గీడుచేయునని భయపడి యేదైనఁ గీడుచేయఁ బ్రారంభింతురు, రాముఁ డూరకున్నను వారూరకొనరు. ఏ ప్రయత్నము లేక చిత్రకూటమం దూరక యల్పదినము లుండిన మాత్రముననే రాముఁ డందున్నాఁడని యచటి మునులను రాక్షసులు పలువిధముల బాధించి రని వారు చెప్పిరిగదా, రాక్షసులు రామచంద్రునకు ముఖాముఖి యెదురు కట్ల నిలిచి కీడుచేయజాలరు. రామచంద్రునకుఁ గీడుచేయవలయు ననిన వారు నాకుఁ గీడు చేయవలయును. సీతతో మీ రిందుండవలదని చిత్రకూట మునులు బోధించిరి గదా. ఏమాయోపాయములనైన వారు నాకుఁ గీడు గలిగించెదరేని రామచంద్ర మూర్తి మిగుల దుఃఖించి ప్రపంచసుఖమే మానును. ఆయనకట్టి కష్టదశ వచ్చుటకు నేనెట్లు కారణభూతురాల నగుదును. అని యాలోచించి రామునకుఁగల దుఃఖమాపుటకై యీ విధముగాఁ జెప్పెనుగాని శ్రీరామచంద్రమూర్తియో, నీ వియోగము కలిగినఁ గలుగునుగాక, దుఃఖించిన దుఃఖింతునుగాక, దుష్టరాక్షసవధ మానవని ప్రత్యుత్తర మిచ్చుచున్నాఁడు.

అతులిత భ ర్తృభ క్తి=అసమానమైనపతిభ క్తిచే, భ క్తిపరమప్రేమముగదా, ధర్మసుస్థితమతి=ధర్మమం దే (అర్థకామములందుఁగాదు.) చక్కఁగా నిలిచిన మనసుగల వాఁడు, తమిఁ=ప్రేమముతో, భవదీయ=నీయొక్క, సత్కుల = మంచివంశమునకు,

ఉచితముగ = తగినట్లు, రాగతుల్యముగ = నాయందు నీకుఁగల యనురాగమునకు సమానమైనట్లు, మతిగతిగ = ఆలోచనవిధము, మనస్సురీతి.

తా త్ప ర్య ము

పతివ్రతయగు సీతాదేవి కేవల పరమ్రేమచే దన క్షేమముఁ గోరి చెప్పిన మాటలు విని యామె యభిప్రాయమును గ్రహించి సీతాదేవి చెప్పిన యర్థకామ సుఖంబులందుఁ గోరికలేక ధర్మమే పరమార్థమని దానియందే నెలకొన్న మనస్సు గలవాఁడై శ్రీరామచంద్రమూర్తి యిట్లు చెప్పెను.

దేవీ! నీవు ప్రేమతోడను నీవు జనించిన గొప్పవంశమునకుఁ దగినరీతిని నా యందు నీకుఁ గల యనురాగమునకుఁ దగినట్లు చెప్పితివి. ప్రేమను బురస్కరించుకొని కులధర్మహాని కలుగఁ జెప్పినదానవుకావు. నాకు దుఃఖము కలుగునే శ్రమపడుదునే యని నాయిష్టను సహింపలేక నీకు నాయందుఁ గల యనురాగము కొలఁది చెప్పితివి. అటులని చెప్పరానిమాట చెప్పితివా, లేదు. ధర్మబుద్ధి చెప్పితివి, హింస మానుమంటివి, నిష్కారణవైర మెవ్వరితోను వలదంటివి. కాలము వ్యర్థముచేయక పరలోక సుఖమునకై తపస్సుచేయుమంటివి. ధర్మమార్గము వదలవలదంటివి. నా తల్లి దండ్రులకు సంతోషకరమైన మార్గమున నాశ్రమమునకుఁ దగిన ధర్మ మనుష్ఠింపుమంటివి, ఇందేది చెడ్డది, కావున నీవు చెప్పినది తప్పని నేను జెప్పఁజాలను, అయినను నా మనస్థితి నాయాలోచనవిధము చెప్పిద వినుము. చక్కఁగా నీకు బోధపడును.

శా. నీవే పల్కితి కాదె క్షత్రియులకు ♦ న్దీనార్తరక్షార్థమై
దేవీ! చాపముఁ దాల్పఁ దర్వమని, భీతిఁ బాసినాథుల్మహా
భావుల్ దండకవారు తారకదవే ♦ బాధార్తిమై వచ్చి న
న్నీవే దిక్కని మర్వ్ చొచ్చి, రిత వైఁనే వారిఁ బోపొం డనన్. ౧౩

దీనార్త రక్షార్థమై = దీనులను ఆర్తులను రక్షించుకొఱకై, మహాభావుల్ = గొప్ప మనస్సు, గొప్ప మహిమగలవారు, తారకదవే = వారంతటవారే, బాధ = అతిశయించిన, ఆర్తి = వ్యథచే.

తా త్ప ర్య ము

దేవీ! నీవు క్షత్రియులకు 'సార్తి ప్రజరక్షారంభమునకుఁ గార్ముక ధారణమగు' నని యంగీకరించితివిగదా! ఇప్పుడు దండకయం దుండు మహానుభావులు గొప్ప మనస్సుగలవారు, ఆకారణముచేఁ బరులను వారు బాధింపరు. అనిమిత్తముగ నితరుల ప్రేరింపరు. అట్టి యహింసాపరులైన ఋషులు రాక్షసులకు భయపడి వారంతట నా ప్రయత్నము లేకయే మిక్కిలి దుఃఖపడుచు వచ్చి నీవే దిక్కని శరణు చొచ్చిరి. ఇట్లు న న్నొక్కనినే దిక్కని నమ్మియున్న నా యాశ్రితులను నిట్టులైనఁ బాడై పోండని తిరస్కరించుట ధర్మమా! నీవే చెప్పుము.

హింస నిషేధించితివి, దాని నే నంగీకరించితిని. హింస యన నెటువంటిది? నిరపరాధులగు సాధువుల హింసించుట హింస యనఁబడును గాని యసాధువుల హింసించుట హింసయగునా?

అహింసాఽసాధుహింసేతి శ్రేయాఁ ధర్మపరిగ్రహాఃి. భా. 12-15-49.

అహింస, అసాధుహింస రెండును శ్రేయస్కరములైన ధర్మములని శాస్త్రము చెప్పదా.

రాక్షస వధయందు నా కుద్దేశమేమి? అది వినోదక్రీడగా నెంచితివా? వారి రాజ్యము సంపద నాక్రమింపఁ దలఁచితినా? వారిని నేను గామముచేఁ గాని క్రోధముచేఁ గాని లోభముచేఁ గాని మద మాత్సర్యములచేఁ గాని మోహముచేఁ గాని చంపఁ బూనలేదు కదా, సాధువుల మేలునకై చేయు కార్యమందు దోషముగలదా!

చ. అడవులఁ గాయ కూర కడు ♦ పార భుజించి శరీరయాత్రలఁ
నడుపుచు ధర్మవర్ధతి న ♦ నారతముఁ వ్రతులైన మానులఁ
విడువనివైర మెత్తి కడు ♦ నిష్ఠురవృత్తి వధించుచున్న యీ
చెడుగుల మానుషాదులను ♦ జెప్పు మధర్మమె త్రుంప బూనుటల్. ౧౨౯

ఋషీశ్వరులును దుష్టులైరేని వారు దుష్టులు, మీరు దుష్టులే యీయిష్ట మెట్టులైనఁ బొండనవచ్చును. అట్లు లేదనుచున్నాఁడు.

కడుపారఁ=కడుపు నిండ, అనారతముఁ = ఎల్లవేళల, వ్రతులు=వ్రతమూని యుండువారు, నిష్ఠురవృత్తిఁ=నిర్దయమైన విధముగ, మానుషాదులను=మనుష్యులఁ దిను వారిని, త్రుంపఁ = చంపుటకు.

తాత్పర్యము

దేవీ! యీ మును లడవులందు నందొక కాయు యిందొక కూర తెచ్చుకొని దానితోనే కడుపు నించుకొని దేహయాత్ర జరుపువారు. రాక్షసులో మృగములనే కాదు మనుష్యులను బీఁకి తిని భోగము లనుభవింపఁగోరువారు. వీరు ధర్మవర్ధతి నడుచువాను, వారో దయాదాక్షిణ్యములు లేక క్రూరవర్ధతి వర్తించువారు. వీరు సర్వదా వ్రతము లూనినవా రగుటచే నితరకార్యప్రసక్తిగాని యితరవిచారము గాని లేని వారు. వారో శిష్టోన్నదరపరాయణులై యితరుల బాధించుటయే వ్రతముగా గలవారు, (పరస్వ, పరదార హరణము మాకు ధర్మమని రావణుఁడు చెప్పెనుగదా.) ఇట్లు నిష్కారణ హింసాపరాయణులైన రాక్షసుల వధించి శిష్టపరిత్రాణముచేయుట యధర్మమా? నీవే చెప్పుము.

కం. దండక వసియించెడు ముని, దండంబులు మమ్ముఁ జేరి ♦ తనుమఖిలంబుఁ
గొండలుగఁ జెప్పుకొని కా, వుం డనుచుఁ వేఁడ నేను ♦ బూఁపుంగోణీ. ౧౩౦

దండంబులు = నమస్కారములు,

తా త్ప ర్య ము

దండకలో వసించు మునీశ్వరుల సమూహములు మా యిరుపురఁ జేరవచ్చి కొండలు కోట్లుగఁ దమ దుఃఖము చెప్పి రక్షింపవలసిన డని ప్రార్థించిరి, అప్పుడు నేను,

తే. అంఘ్రిశుశ్రూష దేర్చిసం♦యముల లజ్జ, యయ్యెమీరలెనఁజూడ♦నరుగుదేరఁ
గరుణ శమియింపుఁ డెవ్వి మీ♦కాంక్షితంబు, లేమిచేయుదునో వచి♦యింపుడంటి ౧౩౧

అంఘ్రిశుశ్రూష = పాదసేవ, కాంక్షితంబులు = కోరికలు, ఇట్లు చెప్పుటచేఁ బెద్దలు వచ్చినపుడు వారిని గౌరవించి శుశ్రూష చేయవలయునని యేర్పడుచున్నది. లజ్జ=ముష్టులవలన బాధలేకుండ రక్షింపవలసినది నా కార్యమైయుండ వారై యింత దూరము వచ్చి చెప్పికొనుటకంటె నా కర్తవ్యము నేను జేయక యూరకున్నాను గదా యని సిగ్గు

తా త్ప ర్య ము

వారి పాదములకు నమస్కరించి సంయములారా! నేను మిమ్ములఁజూడవచ్చుట ధర్మము. అట్టి నేను మీరు రాకముందే మిమ్ములఁ జూడ రాకపోయితినిగదా యని సిగ్గుపడుచున్నాను. నా యపరాధమును దయచే క్షమింపుఁడు. మీ కోరిక లెవ్వి? నేను మీకుఁ జేయవలసిన సాహాయ్యమేది చెప్పుఁడని ప్రార్థించితిని.

ఉ. మానిని వార లెల్ల నొక ♦ మాటగ దండకలోఁ జరించునా
మానవభోజు లెల్లపుడు ♦ మార్తురరీతిని హోమవేళలఁ
మానక బాధపెట్టుచును ♦ మారకులై రిది దిక్కటంచు మే
మూనినభీతి నుండఁగ నృ ♦ పోత్తమ మా సుకృతంబు పెంపునన్. ౧౩౨

మార్తురీతిని = విరోధులవలె, మారకులై = హింసించువారై, సుకృతంబు పెంపునన్ = పుణ్యాతిశయముచే.

తా త్ప ర్య ము

అప్పుడు దేవీ! వారందఱు నేక వాక్యముగ నిట్లనిరి. దండకలోఁ దిరుగు రాక్షసులు విరోధము పూని మేము హోమముచేయు సమయమందు మమ్ము బాధ పెట్టుచు హింసించుచున్నారు. ఈ బాధ పడలేక యెవఁడు మనకు రక్షకుఁడని భయ పడి విచారగ్రస్తులమై యుండఁగా, రాజేంద్రా! మా పుణ్యాతిశయముచే నీవు వచ్చి తివి. 'దుర్బలస్య బలం రాజా' యని కలదు కదా.

ఉ. వచ్చితి, వీవ దిక్కు, జన ♦ వర్య తపంబున రాక్షసాధముల్
చచ్చి పడఁ శపింపఁ గల ♦ శ క్తి వహించి చిరార్జితంబు నై
హెచ్చిన మత్తపంబులు వ్య ♦ యింపఁగ నొల్లక వారి చేతిలోఁ
జచ్చుచునున్న వార మది ♦ శాంతి వహించి సహించి బాధలన్. ౧౩౩

చిరార్జితంబు=దీర్ఘకాలముగఁ గష్టపడి సంపాదించినది, వ్యయింపఁగఁ=పెచ్చు పెట్టఁగ, ఒల్లక=సమ్మతింపక.

తా త్ప ర్య ము

మనల రక్షించువాఁ డెవఁడా యెవనిచేఁ జెప్పకొందమాయని యాలోచించు చుండఁగా బలహీనులకు రాజే దిక్కుగావున రాజవగుటచే వచ్చితివి. మీరు తపోబలము గలవారుగదా, మీరు శపించిన వారు చావరా. ఇతరుల మీరు వేఁడ వలయునా యందువేమో. సత్యమే. మా తపోబలము పెంపున నా రాక్షసాధములు చచ్చిపడ శపింపఁగలము కాని చిరకాలముగ నెంతో కష్టపడి యార్జించిన తపశ్శక్తి పెచ్చుపెట్ట నిష్టములేక వారిచేతఁ జిక్కి బాధలు సహించి శాంతి వహించి చచ్చు చున్నాము. ఈ దేహము పోయిన మా ప్రయత్నము లేకయే మఱియొక దేహము వచ్చున. తపస్సు పోయిన మరల నెంతో కాలము శ్రమింపకరాదు కదా. తపోహీను లమై జీవించుటకంటెఁ దపస్సంపన్నులమై చచ్చుటే శ్రేయస్కరము. అట్టిన మా సాహాయ్యమేల యందువేమో మరల జన్మము రాకుండుటకై కదా మేము తపస్సులు చేయుట. అట్టి తపస్సు పూర్తి కాకముందే చచ్చిన మరల జన్మము కలదు గదా. ఆ తపస్సులు పూర్తి చేసికొనుటకై నీ సాహాయ్యము కోరుచున్నాము.

కం. సులభంబు గాదు తపమును, జలుపుట దుష్కరము విఘ్నసంతతు లెపుడున్
గలిగెడుఁ గావున నసురలు, సోలయక మమ్ము మింగఁదిట్టఁజూడుము మరలన్.

దుష్కరము = దుఃఖముతోఁ జేయుదగినది, కష్టసాధ్యము. [౧౩౮

తా త్ప ర్య ము

రామచంద్రా! తపముచేయుట సులువుగాదు. అది మిగులఁ గష్టమైన కార్యము. అంత కష్టించి చేయుదు మనిన నడుమ నడుమ విఘ్నము లెన్నియో వచ్చుచుండును ఇంత కష్టించి సంపాదించిన తపశ్శక్తిని నేను పోగొట్టుకొనలేక వారిని శపింపక యున్నాము. ఒకరా యిద్దఱా యెందఱనని శపింతుము? వచ్చినవారి నెల్లఁదిట్టఁబూనిన మా శక్తియేమి మిగులును. జీవించినను వ్యర్థపుఁ జావు చావ వలసిన వారమే కదా.

కం. భావింపుము మాస్థితిఁ బ్రతి, భావింపుము మా తపంబుకడఁగను గతి సం
భావింపుము తమ్మునితో, నీవే మా కిచట దిక్కు నిర్మలకీర్తీ. ౧౩౯

నిర్మలకీర్తీ=ఆర్తత్రాణ పరాయణుఁడ వను నిర్మలమైన కీర్తిగలవాఁడా.

తా త్ప ర్య ము

నిర్మలమైన కీర్తిగలవాఁడా, మాస్థితిగతు లాలోచింపుము, రాక్షసులు చేయు కార్యములకు మాటుచేయుము. మా తపంబులు సాంతమగు రీతి మాయంచు దయ్య

దలఁచి మమ్ము గారవింపుము. నీవు నీతమ్ముఁడే మా కిచట దిక్కు. వేఱు రక్షకులు లేరు. మీరు తప్ప మఱి యేరాజు లైనను వీరి బారిఁబడి బ్రతికిపోలేరు.

ఇచ్చట లక్ష్మణప్రశంస పురుషకార సూచకము; హింసాత్మకమైన కార్యము గావున సీతాదేవి సహాయపడదు. ఇది స్త్రీలవలన నగు కార్యము కాదు,

కం. అన వీని సర్వమఁ దీర్పఁగ, ననఁబోణీ ప్రతిన చేసి ♦ నాఁడను జుమ్మీ
తనుపునఁ బ్రాణము లుండఁగ, నని తప్పుట లేదు సత్య♦మతిహిత మగుటన్. ౧౩౬

ననఁబోణీ=పుష్పకోమలా, పువ్వువలెఁ గోమలమగు దేహముగలదానా! ఇట్లనుటచే నీవత్యంత సుకుమారివి గావున రాఁగల కష్టములకు భయపడెదవే కాని కష్టించియైన నాశితరక్ష చేయువలయునని యాలోచింపవైతి వని భావము. ప్రతిన = ప్రతిజ్ఞ, బాస, అతిహితము = మిగుల హితము.

తాత్పర్యము

పూఁబోణీ! వారి ప్రకారము చెప్పఁగా వారికార్య మంతయుఁ జక్కఁబఱుపఁ బ్రతిజ్ఞ చేసితినిజుమీ! ఊరార్పుమాటలు చెప్పి కన్నీళ్ళు తుడిచి పంపినవాఁడఁగాను, నాకు సత్య మన్నిటికంటె నత్యంతహితకర మగుటచే దేహమునఁ బ్రాణము లుండఁగాఁ జెప్పి తప్పను.

కం. న న్నాశ్రయించి కీడుం, దెన్నఁగ నెన్నఁడును బోని ♦ దీనుల నసురుల్
పన్నుగఁ జంపిరి నీవే, యెన్నవు యింతకు విరోధ ♦ హేతువు సుమతీ! ౧౩౭

తెన్నఁగ=మార్గమందు, ఎన్నవు = లెక్కింపుమా, విరోధహేతువు= పగకు గారణము, సుమతీ = మంచిమనస్సుగలదానా, అసురులు= రాక్షసులు, (అసు + ర) ప్రాణములు దీయువారు.

తాత్పర్యము

నీవే దిక్కని న న్నాశ్రయించి యేసమయమందును బుద్ధులకు హాని కరమగు మార్గమ నఁబోక దిక్కు లేనివారిని జీవహింసాపరులైన రాక్షసులు పనివూని వధించిరి. నీవు నిర్మలమైన మంచి మనస్సు గలదానవుగదా. ఇంతకంటె విరోధకారణ మేది గలదో చెప్పుము.

నన్నాశ్రయించువఱకు నివ రేపాపములు చేసినను వారి పాపఫలము వారే యనుభవింతురని వారిని నేను రక్షింపఁ బ్రయత్నింపను. ఒకసారి నన్నాశ్రయించి నీవే దిక్కని వారిరక్షాభారమును నాయందు వైచి పాపకార్యములు చేయకయుండు దిక్కు లేనివారిని రక్షించుట నా కార్యము. దానికి నేను బూటపడియున్నాను. అట్టి నా యాశ్రితులను గావున నా పోష్యవర్గములోఁ జేరిన వారిని రాక్షసులు ప్రాణముదీయు చున్నారు. నా భక్తులు నాప్రాణములుగదా! నాభక్తులను బాధించుట నన్ను బాధించుటే కదా! కావునఁ బగకారణము దీనికి మించిన దేదికలదో నీవే వేలు మడఁచి యెంచి చెప్పుము. అట్లు చెప్పఁగలవేని, సుమతీ! నీవు చెప్పినట్లు చేసెదను.

నీవదిక్కు = నీవేదిక్కు, మాతపస్సులు మాకు రక్షకము లని మేము తలఁప లేదు. మాతపస్సులచే మమ్ము రక్షించుకొనఁదలంచుట మా స్వాతంత్ర్యము ప్రకటించుటేకదా. నీకుఁ బరతంత్రులమైయుండు మేము స్వతంత్రించి మాశక్తిచే మేము రక్షించుకొనఁబూనుట మాకు స్వరూపహానిగదా. మాతపస్సులు ఫలింపనీ ఫలింపకపోనీ, రాక్షసులచే మేము చావని బ్రతుకనీ నీపారతంత్ర్యము మేము వదల మని సూచన.

ఇచట రాయబారమువేళ శ్రీకృష్ణమూర్తి దుర్యోధనునకుఁ జెప్పిన వాక్యములు స్మరింపనగు.

"కం. అలుగుదు పాండవులకు వా,రలు నాకుం బ్రాణములు ధరావల్లభ! యి
ట్లలముగఁ దమ ప్రాణము లకు, నలుగు జనులు పగతు రనుట యనుమానంబే!

గీ. కారణంబులేక కొంతేయులకు బాల్య
మాదిగాఁగఁ గీడె యాచరింతు
పుణ్యపరులు తోడఁ బుట్టువు లార్యులు
వైరమెట్టఁదగునె వారితోడ.
ఇట్లున్న మీ యందలియన్నఁబులు దుష్టాన్నంబులు"

ఉద్యో. 3-౨౬-౨౭.

కృష్ణునకు దుర్యోధనుఁడు కీడుచేయకున్నను, ధర్మాత్ములైన పాండవులకుఁ గీఁడు చేయుటచే దుర్యోధనుఁడేకాక వానితోఁగలిసియుండు భీష్మద్రోణాదులుకూడ భగవంతునిచేఁ ద్యజింపఁబడిరి. రామాయణమున విభీషణునలె విదురుఁడుమాత్ర మనుగ్రహింపఁబడెను.

కం. విడిచెదఁ బ్రాణము లైన, న్విడిచెద నిన్నైనఁ దమ్ముఁనిఁక విడిచెద నే
విడుతునె ప్రతిజ్ఞ నందుం, బుడమిసురలతోడఁ బల్కఁ బోముగ్ధా! యెపుడే. ౧౩౮

ముగ్ధా = సుందరీ! తెలియనిదానా.

తాత్పర్యము

ఇఁక నామనోనిశ్చయము చెప్పెద వినుము. సత్యము రక్షించునిమిత్తము ప్రాణములైనను విడిచెదను. ప్రాణములకంటెఁ బ్రియమగు నిన్నైన విడిచెదను. నీకంటెఁ బ్రియుఁడగు తమ్ముని విడువవలసివచ్చినను విడుతును. కాని సామాన్య విషయమైన ప్రతిజ్ఞ విడువను. అందు ముఖ్యముగా బ్రాహ్మణులకు మాటచెప్పి తప్పను. కం. ఊరూరఁ గళత్రంబులు - నూరూరఁ బాంధవులును నొదవెదరకటా - యీరయ బ్రాత సహోదరుఁ - డారఁగ లభియించు దేశ మవనింగలదే॥ యుద్ధ. ౭౩౩ర ప. అనిచెప్పిన శ్రీరామచంద్రమూర్తి 'కం. చెడకుండ ధర్మవిధి నిను,విడిచితి సౌమిత్రి నాదు ప్రియసోదరుఁడా, పుడమిని సాధుల కిష్టుల విడుచుట చంపుఁటయు నొక్కవిధమై యునికిఁ. ఉత్తర. ౧౬౦వ పద్యము 'భ్రాతాస్యాన్మార్తిరాత్మ' యనుమను

స్మృతి స్మరించునది. రామచంద్రమూర్తి సీతాదేవిని విడనాడుట ధర్మలోప భయమునను లక్ష్మణు విడనాడుట సత్యలోప భయమునను గదా. అయోధ్య ౨౪శ్లో౨-౨౪శ్లో౪ పద్యవ్యాఖ్య చూచునది.

ప్రాణములైనను విడిచెదను = ఆత్మార్థం పృథ్వీంత్యజేత్, ఆత్మానం సర్వదా రక్షే ద్దారై రపి ధనై రపి. భార్యను ధనమును వదలియైనఁ దన్ను రక్షించుకొన వలెను అనునది స్మరణీయము. నిన్నైనన్ = అర్థోవా ఏష ఆత్మనో యత్పత్నీ = తన యాత్మలో సగము భార్యగదా, 'ఆత్మాహి దారా సర్వేషాం దారి సంగ్రహ వర్తినామ్' కుటుంబులకు భార్యయే ఆత్మ - అయోధ్య 32-౨౪.

'యోభర్తా సైవభార్యాస్మృతా-' వాజసనేయ బ్రాహ్మణము. 'యోభర్తా సాస్మృతాంగనా' మను ౯-౨౪.

భర్తయే భార్య.

శాస్త్రప్రయోగా ద్వివిధాచ్చవేదా

దాత్మాహ్యనన్యా పురుషస్య దారాః॥ కిష్కింధ. ౨౪ స. 3౬-

శాస్త్రప్రయోగములవలనను నానావేదములచేతను పురుషునకు భార్య తన మాత్మకంటె వేఱుగాదు. సత్యము విడువవలయునా, యిట్టి నిన్ను విడువవలయునా యని సందేహము వచ్చినప్పుడు నిన్ను వదలియైన సత్యమునే రక్షింతును. 'సజీవేయం క్షణమపి వినా తా మసితేక్షణా' మన్నట్లు నిన్ను విడిచి క్షణమైన నేను జీవింపఁజాల నన్నను ముందు నిన్ను విడిచి సత్యధర్మముల రక్షించి యాపలఁ బ్రాణములిడిచెదను. ఇట్టి గుణమునకు ధైర్య మనిపేరు. (అయోధ్య ౨౪శ్లో౨ వ వ్యాఖ్య చూచునది.)

౨. మునిజనకార్యము పరిపా, లన మే నొనరింపవలయు ♦ లలనా ! వారల్
ననుఁ నడుగకయుండిన నన్, జనకసుతా ! ప్రతిన సల్పి ♦ చనునే విడువన్. ౧౩౯

లలనా = సీతాదేవీ !

తాత్పర్యము

ఆశ్రితరక్షాభారమును వహించిన నేను నాయాశ్రితులై మత్పరతంత్రులై యుండు మునిజనులకార్యము రక్షింపవలసినది నాకువిధి. ఒకసారి వారు నీ యాశ్రిలము మారక్షాభారము నీదియని చెప్పినఁజాలదా; గడియగడియకు నాకుఁ జెప్పుఁబడవలయునా, నేనంతటి మఱపువాఁడనా, వారి యోగక్షేమములు నే నేవిచారించుకొనవలెను. అట్లుండ వారు వచ్చి నాకృత్యము హెచ్చరించిన పిమ్మట వారికిఁ బ్రతిజ్ఞ చేసికూడ నెట్లు నిఱవేర్పక విడుతును. నీవు జనకరాజు కూఁతురవే. ఇది నీకుఁ దెలి నివిషయమా ? అప్పు దీసికొనినవాఁడు పలుమా ఱడిగించుకొని యిచ్చుట శ్లాఘ్యమా ? ఇయ్యకయే యుంట శ్లాఘ్యమా ? రెండునుగావు. నన్ను నమ్మినన్ను స్మరించినన్ను స్తుతించి, యర్చించి, జపించి, సేవించి, వర్ణించి, కీర్తించి, నాపై ఋణమొక్కించిన వారి ఋణము నేను దీర్చుకొనవలదా ? "అహం స్మరామి మద్భక్తం" నాభక్తుని నేనుస్మరిం

చెదను. అని నేను జెప్పినమాట నెఱవేర్చుటయుం దాలస్యమైన దని నేను విచారపడు చుండ భారికార్యము నెరవేర్పక యెట్లు లుండెఁగలను ?

కం. స్నేహంబున మోహంబున, సోహార్దంబునను బోధ ♦ గలిపితివి వరా
రోహా ! మెచ్చితి బుద్ధులు, స్నేహవిహీనులకు నొరులు♦చెప్పనురటవే. ౧౭౦

వరారోహా = ఉత్తమసతీ.

తాత్పర్యము

నాకు నీయందు నీకు నాయందుఁ గల స్నేహము మోహము కారణముచేతను మంచి మనస్సుగలదాన వగుటను బోధపఱిచితివి. రక్షోవధకుఁబూనినపుడు నాకు నీయందు, నీకు నాయందుఁ గల స్నేహమోహాప్రవాహమునకు విఘ్నము కలుగునే యను నీయనుతాపము గ్రహించితిని. అది సహించియైనఁ గార్యము నెఱవేర్పవల యును. ఉత్తమస్త్రీనిగాఁబున నీ వెట్టిబుద్ధులు చెప్పఁగలిగితివి. స్నేహము మోహము భర్తకుఁ దమయందు లేకున్నను భర్తలపైఁ దమకు లేకున్నను జెప్పనత్తురా ? చెప్పరు. కావున నీ వుత్తమగుణసంపన్న వని నిమ్మపటవ్యాపార వని మెచ్చితిని.

చం. అనఘ భవత్కులంబునకు ♦ నంబుజపాణి ! భవచ్చరిత్రకున్
గన ననురూప మ్మగుట ♦ కైవడిఁ బల్కితి నాకు నెప్పుడున్
వసిత సధర్మచారిణివి ♦ ప్రాణచయంబునకంటె మిన్న వం
చును వచియించి లక్ష్మణుఁడు ♦ నుందరియుం జనుదేర ధన్వి యై. ౧౭౧

అనఘ=నిర్దోషురాలా, భవత్కులంబునకున్ = నీవంశమునకు, అంబుజపాణి= కమలములవంటి చేతులుగలదానా (౨) కమలములను జేతియందుఁగల లక్ష్మీదేవీ, దీనిచే నవతారరహస్యమును స్మృతికిఁ దెచ్చుచున్నాఁడు. నీవేకదా పతివ్రతల పాతి వ్రత్యము చెఱుచు రాక్షసుల దునుమ నేను సమిత్త మయ్యెదను, మీ రా కార్యము చేయ రండని ప్రేరించితివి. ఇప్పుడు నీవు వెనుకంజ పెట్టఁదగునా ? నీవు సహధర్మ చారిణి వని కదా నీ తండ్రి చెప్పెను. నీ తండ్రి వాక్యమును నీవు పాలించినట్లు సహ ధర్మచారిణినైన నా తండ్రి వాక్యమును నేను బరిపాలించెదనని నీవు చెప్పలేదా. దాని నిప్పుడు స్మరింపుము. దానికి సమయము వచ్చినది. వెనుదీయకుము. గుండెనిబ్బరము చేసికొమ్ము, అను నీ యర్థము నీ పదము సూచించుచున్నది. భవచ్చరిత్రకున్=నీ శీల మునకు, పతివ్రతయగు స్త్రీ పతిహితపరురాలై 'కార్యేషు దాసీ కరణేషు మంత్రీ' యన్నట్లు గదా యుండవలెను.

నీ వంశమునకు ననురూపము. నీ నడవడికర్హము. నీవు జనకరాజుకూఁతురవు. నీ తండ్రి "కర్మణైవహి సంసిద్ధి మాస్థితా జనకాదయ" యని కర్మయోగము చేతనే యోగసిద్ధి పొందిన మహానుభావుఁడు. విత్తోకటియైన చెట్టు మతియొక్కటగునా !

ఇఁక నీ నడవడియో–

కం.తన కపకార మొనర్చిన, మనుజున కపకృతినొనర్ప మదిఁ దలఁపఁడు స
జ్జనుఁ డీనియతిం బ్రోవఁగ, బొనరుఁ సజ్జనులు శీలభూషణు లెందుఁ.
కం.కపివర పుణ్యులలోఁ బా, పపుజనములలోన వధకు బాత్రులపట్లఁ
గృపఁజూపవలయు సజ్జనుఁ, డపరాధము జేయునట్టి యతఁడును గలఁడే.
గీ. పాపములె చేయుచును గామరూపు లగుచు
భువనహింసా విహారులై పొలుచుచున్న
యసురులకుఁ గీడుసేఁత కార్యంబుగాదు.

అను నభిప్రాయము గలదానవై యట్లే వర్తించుదానవుగదా! కాఁబట్టి నీవు చెప్పినది నీనడనడికిఁ దగియున్నది.

దీనివలన యుత్తమస్త్రీత్వము దృఢపడుచున్నది. నీవేమి చేయరానిపని చేసి చెప్పరానిది చెప్పితి వని నేను నిన్ను గోపింతును.

సహధర్మచారిణివి= నే నేధర్మమందుఁ బ్రవర్తింతునో యట్టి ధర్మమందే నీవు నుండు దానవుగదా. ఏదశయందును ననపాయినివైన నీవిపు డేల జంకెదవు, మిన్నపు= శ్రేష్ఠురాలవు, మణి శబ్దము మిన్న, ధన్వి = ధనువు ధరియించిన వాఁడు.

తాత్పర్యము

నిర్దోషురాలా! కమలహస్తా! నీవు పుట్టిన జనక వంశమునకు నీ శీలమునకుఁ దగినరీతిని జెప్పితివి. ఇందేమి దోషము గలదు. నీవు సహధర్మచారిణివి. ప్రాణముల కంటె నెక్కువ ప్రియమైనదానవు అని చెప్పి లక్ష్మణుఁడును సీతయుఁదోడ రాఁ దాను విల్లు ధరించి,

౧౧-వ సర్గము

తే. అగ్రవర్తియై శ్రీరాముఁడరుగుచుండె నువిద తనుమధ్య మధ్యమం ♦ దుండె సీత
మహితకోదండదండసం ♦ భరణహస్తుఁ, డోలి వెన్నంటి లక్ష్మణుఁ ♦ డొప్పుప్రేమ.
౧౧-౭

అగ్రవర్తియై = ముందు పోవువాఁడై, ఉవిద = యువతి శబ్ద భవము, తనుమధ్య=సన్నని నడుముగలది, మధ్యమందుఁ=నడుమ, మహితము = మిగులఁ బూజ్యమైన, కోదండ దండ=వింటి బద్దను, సంభరణ = ధరించిన, హస్తుఁడు = చేయిగల వాఁడు, ఓలి = వరుసగా, ప్రేమఁ = అనురాగముతో, వెన్నంటిఁ = వెనుక ప్రక్కఁ బోవుచుండెను.

తాత్పర్యము

ముందు శ్రీరామచంద్రమూర్తి పోవుచుండెను. ఆయన వెనుక రామలక్ష్మణులకు నడుమ సన్నని నడుముగల సీత పోవుచుండెను. ఆమెకు వెనుక ధనుర్ధరుఁడై లక్ష్మణుఁడు ప్రేమ వశమునఁ బోవుచుండెను.

విశేషార్థము

ఇంను ప్రణవ స్వరూపము. ప్రణవార్థము కలదని పూర్వులు చెప్పిరి.

'ఓం' అను నక్షరమునకుఁ బ్రణవ మనిపేరు. ఈ ఓం అనునది ఓమిత్యేకాక్షర మని చెప్పఁబడినను అది యొక యక్షరముగాదు. అందు "అకార ఉకార మకార ఇతి తానేకధా సమభవత్ తదేత దో మితి"అని నారాయణోపనిషత్తునందు చెప్పఁబడిన ప్రకారము అ-ఉ-మకారములు మూఁడక్షరములు గలవు. అ + ఉ = సంధికలిసి ఓ యయ్యెను, దానికి మ్ చేరఁగా ఓమ్ అయ్యెను. ఇందు అకారము ఉకారము రెండును అచ్చులగుటచే సజాతీయములు ఒక విజాతీయము గలిసి యొకటిగా నైనదే వీకాక్షరమని చెప్పఁబడును.

ఈ పద్యమున మొదటిపాదము మొదట అకారమున్నది. రెండవ పాదము మొదట 'ఉవిద' ఉకారమున్నది. మూఁడవ పాదము మొదట మకార మున్నది. ఈ మూఁడుకలసి ఓమ్మని యాయె నని నాలుగవ పాదము మొదటి యక్షరము కడ పటియక్షరము కలసి చెప్పుచున్నవి. ఈ విధముగా నీ పద్యము ప్రణవ స్వరూపము. ఇఁక నీప్రణవమున కర్థమేమో విచారింతము. అ ఇతి బ్రహ్మా. అ ఇతి భగవతో నారాయణస్య ప్రథమాభిధానం, అకారో విష్ణువాచకః ఇత్యాది ప్రమాణముల చేత అకారమునకు విష్ణువని యర్థము. భగవంతుఁడగు నారాయణుని మొదటి పేరు అ మనయే.

ఎట్లనఁగా అకారము రక్షణ గతి హింసా ద్యర్థము గల 'అవ'ధాతువులవలనఁ బుట్టినది. అవధాతువునకు రక్షణము గతి హింస యని యర్థములు గలవు. ఈ మూఁడు కార్యములు చేయువాని నా శబ్దము బోధించును. యతోవా ఇమాని భూతాని జాయంతే యేన జాతాని జీవంతి యత్ప్రయం త్యభిసంవిశంతి॥ ఎవనివలన నీ భూతములు పుట్టుచున్నవో ఎవనివలన జీవించుచున్నవో ప్రళయమం దెవనియందుఁ బ్రవేశించుచున్నవో.

విష్ణో స్సకాశా దుద్భూతం, జగ త్తత్రైవచ స్థితమ్
స్థితిసంయతికర్తా సోజగతోస్య జగచ్చ సః"

ఈ జగత్తు విష్ణువలనఁ బుట్టినది, ఆయనయందే యున్నది. ఈ ప్రపంచము నకు స్థితిసంయమికర్త యాయనయే, ఆయనయే జగత్తు, అనుటచే జగత్సృష్టి స్థితి సంహారములు చేయువాఁడు విష్ణు వనియు, నాయనయే అకారవాచ్యుఁడనియు నేర్పఁ డెను, పంచవింశోయం పురుషః పంచవింశ ఆత్మా భవతి, యన్నట్లు హాల్లులందు నిరు వదియైదవ యక్షరమగు మకారము జీవుని బోధించును. 'మకారో జీవవాచకః' యని కలదు గదా. ఇఁక నీ రెంటికి నడుమనుండు ఉకారము లక్ష్మీదేవిని బోధించు చున్నది.

అకారే ణోచ్యతే విష్ణుః సర్వలోకైకనాయకః
ఉకారే ణోచ్యతే లక్ష్మీ ర్మకారో దాసవాచకః॥
అని బ్రహ్మసంహితయందుఁ గలదు.
అకారే ణోచ్యతే విష్ణుః, సర్వదేవేశ్వరో హరిః
ఉద్ధృతా విష్ణునా లక్ష్మీ రుకారేణ తథోచ్యతే
మకారస్తు తయో ర్దాస, ఇతి ప్రణవలక్షణమ్॥

సర్వదేవేశ్వరుఁడగు విష్ణువు అకారముచేఁ జెప్పఁబడెను. విష్ణువుచే నుద్ధృతయగు లక్ష్మీదేవి ఉకారముచేఁ జెప్పఁబడెను. వారిరువురకు దాసుఁడు జీవుఁడు మకారముచేఁ జెప్పఁబడెను. ఇది ప్రణవలక్షణము.

కావున అకారము విష్ణువును ఉకారము లక్ష్మిని మకారము శేషుఁడగు లక్ష్మణుని సూచించును. విష్ణువే శ్రీరామచంద్రమూర్తి, లక్ష్మీదేవే సీత, శేషుఁడే లక్ష్మణుఁడు. ఈ తత్త్వము బోధింప వారీ పేరుసనఁ బయుక్తించిరి.

ఇందు విష్ణువు, సర్వదా లక్ష్మీవిశిష్టుఁడై యుండునుగాని విడిచి యుండఁడు. 'విష్ణో రేషానపాయినీ' యని కలదుకదా. భాస్కరేణ ప్రభా యథా' యని సీతయు రాముఁడు చెప్పిరికదా. ఈ కారణముచేఁ బ్రథమపాదంబున నూరక రాముఁ డనక అగ్రవర్తియనుటచే ఈయనకుఁ బైవారు లేరని యర్థము. కావున నాయనయే స్వతంత్రుఁడు.

పితాసి లోకస్య చరాచరస్య త్వమస్య పూజ్యశ్చ గురుర్గరీయాన్
న త్వత్సమో స్త్యభ్యధికః కుతో న్యో, లోకత్రయే ప్యప్రతిమప్రభావ.
భ. గీ. ౧౧-౪౩

ఇక ఉకారము లక్ష్మిని దెలుపు నంటిమి. ఈమె జీవునకు భగవంతునకు మధ్యమున నుండునది. ఆ కారణముచే జీవుఁ డీమెను దాఁటిగాని భగవంతుని జూడఁ జాలఁడు. ఈమెకే మాయ యని పేరు, "యామా" ఏమె లక్ష్మీదేవియో యామెయే మాయ. ఈమాయను దాఁటని వానికి భగవత్ప్రాప్తి లేదు. కావున జీవుఁ డామె ననుసరించి పోవలెను. జీవుని భగవంతుని బొందించుటయే యామె కృత్యము. దీనినే పురుషకార మందురు. కావున ఉకారము జీవాత్మ పరమాత్మలకు గతి నిత్యసంబంధమును దెలుపుచున్నది ఈమె యిరువురకును నడుమ నుండుటచే భగవదనుగ్రహమామె మూలముననే రావలయును. 'లక్ష్మ్యా కారుణ్యరూపయా' యని యుండుటచే మూర్తీభవించిన భగవంతుని కరుణయే లక్ష్మీదేవి. భగవంతుప్రాప్తి భగవంతుని కరుణచేతనేకదా కలుగవలయును. భగవంతుఁడను కరుణచేతనేగదా జీవుఁ డనుగ్రహింపవలయును. తనుమధ్యా శబ్దమునకు మతోక్తొకయర్థము గ్రహింపవలయును. తను వనఁగా దేహము. కావున దేహమధ్యమం దుండునది యని యర్థము. విష్ణువు వక్షస్థలమందుఁగదా లక్ష్మీదేవియుండుట, తన హృదయమునకుఁ దెలియక యెవఁ

డైన నేపనియైన నెట్లు చేయఁగలడు. కావున శిరస్సు విష్ణువనియుఁ గంఠము క్రింది నడిమిభాగము లక్ష్మీదేవి యనియు భగవత్సంకల్ప ప్రకారమే లక్ష్మీదేవియు (శిరస్సున సంకల్పించినదే చేతులు నడుము వగైరా;) చేయుచు నుండుననియు గ్రహింపనగు.

లక్ష్మ్యాసహ హృషీకేశో దేవ్యా కారుణ్యరూపయా
రక్షక స్సర్వసిద్ధాంతే వేదాంతేషుచ గీయతే॥

హృషీకేశుఁడగు విష్ణువు కారుణ్య రూపయగు లక్ష్మితోఁగూడి రక్షకుఁడగు చున్నాఁడని సర్వసిద్ధాంతములందు వేదాంతములందుఁ జెప్పబడినది, అనునది యిచట స్మరింపనగు.

అకారో విష్ణు రిత్యుక్తో, మకారో జీవవాచకః
తయోస్తు నిత్యసంబంధ ఉకారేణ ప్రకీర్తితః॥ అని ప్రమాణము.

మకారము జీవవాచకము, 'మకారో జీవవాచక' యనియు 'మకారోదాస వాచక'యనియు నుండుటచే జీవుఁడుదాసుఁడు. లక్ష్మీవిశిష్టుఁడైన భగవంతుని దాస్యమే జీవకృత్యము. వీఁడుచేయు కార్యము లన్నియు భగవంతుని కొఱకే యని యర్థము. ఈ దాస్యమును దెలుపుటకే మహిత కోదండ సంధరణ హస్తుఁడని లక్ష్మణుఁడు చెప్పఁబడియె. జీవుఁడు చేయుకృత్యములు భగవంతుని కొఱకే యను నర్థము ప్రణవ మందే కలదు. ఎట్లన:—

మీఁద నుదహరించిన "అవ" ధాతువునకు క్విప్ప్రత్యయముచేయఁగా 'లోపో వ్యోర్వలి' యని వకారము లోపింపఁగా అవయందు అకారము మాత్రము మిగిలెను. ఈ యకారమునకు తాదర్థ్య (దానికొఱకు) చతుర్థియం దేకవచనరూపము ఆయయగు చున్నది. 'సుపాంసులుక్' అని సుబ్లోపముచేయఁగా అ యని చతుర్థ్యంతమున పాలయిత (పాలించువానికొఱకు) లు ప్రథమైకవచనరూపమగుచున్నది. కావున అకార మున కెచట అకార వాచ్యునికొఱకు అని యర్థము చేయవలయును. ప్రథమగా నేల చెప్పరాదందు రేని ఓం నారాయణాయ యన్నప్పుడు విశేషణ విశేష్యములు సమాన విభక్తి యందుండవలయునుగదా. నారాయణునికొఱకు అని యర్థము చెప్పినపుడు ఆ యర్థమును దెలుపు అకారమున కా యర్థమునే చెప్పవలయును. "బ్రహ్మణే త్వామహ ఓమిత్యాత్మానం యుంజీత" యను ప్రణవవివరణరూపమగు శ్రుతివాక్యము నందు బ్రహ్మణేయని చతుర్థి చెప్పఁబడి యుండుటచే నిందును చతుర్థియే గ్రహింపవల యును. కాఁగా మకారవాచ్యుఁడగు జీవుఁడు అకారవాచ్యుఁడగు భగవంతునికొఱ కని కాగాఁ 'తదేవాగ్ని స్తదాదిత్యు స్తత్సూర్య స్తదుచంద్రమాఃʼ అనుచో 'ఉ'కా రము అవధారణార్థకమునఁ బ్రయోగింపఁబడినట్లు అ ఉ అన్నప్పుడు అ కొఱకే యితరులకుఁగాదు, అను నర్థము స్ఫురించుచున్నది. లక్ష్మణుఁడు శ్రీరామునకు దాసుఁడు గాని యితరులకుఁ గాఁడుగదా. శ్రీరాముఁడు ముందుపోవుటచేతను ఆయన నను సరించి సీతయు ఆమె వెనుక లక్ష్మణుఁడు పోవుటచే నీయిరువురకు రక్షకుఁడు రాముఁ

డైనట్లు, మా, ప్రకృతి, లక్ష్మి సమానార్థకము లగుటచే ప్రకృతి జీవునకును ధారణ పోషణకర్త భగవంతుఁడే యని యేర్పడుచున్నది. అందు లక్ష్మణుఁ డిరువురకు వెనుకఁబోవుటచే నాయనకు సీతారాము లిరువురు సేవ్యులే యని తెలియనగును.

సర్వేషా మేవ లోకానా మీశ్వరీ మమవల్లభా
అస్యా మను చ శేషంహి, విభూతి రుభయాత్మికా.

అనునది యిట ననుసంధించునది.

సా పరిమ్లానమాపాయను నాత్రప్రకారము ఇచటఁబేయయనునదిభక్తియే. భక్తిచే దానుఁడైకదా లక్ష్మణుఁడు సర్వము నేన తీర్చెదనని కైంకర్యపుఁ డగుట.

ఇదంతయు సత్యమేకాని దీనివలన మనము తెలిసికొనవలసిన దేమి? సీతారాము లక్ష్మణులు తోలుత దండకారణ్యమునఁ బ్రవేశించినపుడు లక్ష్మణుఁడు ద్రోవచూపుచు ముందు బోవుచుండెను. ఇది కింకరవృత్తికిఁ దగిన వ్యాపారమే? దండకయందుఁ బ్రవేశించి ఋషులతో సహవాస మేర్పడిన పిమ్మట రామచంద్రమూర్తి ముందు పోవఁజొచ్చెను. ఈ మార్పున కేమి కారణము?

శ్రీరామావతార మనస్థానావతార మనియు శ్రీకృష్ణావతార మాచార్యావతారమనియు ముందే చెప్పఁబడెను. తన నడవడిచేతనే లోకులు సందేహదూరులై ధర్మము ప్రతిపాదించినవాఁడు శ్రీరామచంద్రమూర్తి. గంగఁదాటి చిత్రకూటము చేరువఱకు నిషాదజనము లుండిరిగాని ఋషులు లేరు. దండకారణ్యము ఋషిసమృద్ధము, ఋషులు తనవెంట వచ్చుచుండువారు. వీరు భగవద్ధర్మకర్మనిష్ఠులేయైనను సందటు నొక్క తరగతివారు కారు. కావున దత్త్వవిచారమందు సందేహములు గలవారైరి. ఏమి సందేహమనిన:—

శ్రుతులొకచోట 'ఏక మే వా ద్వితీయం బ్రహ్మ' బ్రహ్మమొక్కటియే రెండవది లేదు. అని చెప్పెను. మఱియొకచోట 'సర్వంఖల్విదం బ్రహ్మ' ఈ ప్రపంచమంతయు బ్రహ్మమేయుగును. మఱియు పృథివియం దెవఁడున్నాఁడో తనయందుండు నెవనిని పృథివి తెలిసికొనలేదో యెవనికిఁ బృథివి శరీరమో, ఎవఁడు పృథివిని నియమించుచున్నాఁడో యసియు నీ ప్రకారమే ఆత్మయం దెవఁడున్నాఁడో యాత్మ తనయందుండు వానిని నెవనిని తెలిసికొనలేదో యెవని కాత్మ శరీరమో యెవఁడాత్మను నియమించుచున్నాఁడో వాఁడు బ్రహ్మమని అంతర్యామి బ్రాహ్మణము చెప్పను. సర్వప్రపంచము బ్రహ్మమైనచో నచేతనములగు స్థూలశరీరములుకూడ బ్రహ్మమా? బ్రహ్మము చేతనుఁడుకదా? చేతనబ్రహ్మ మచేతనప్రపంచ మెట్లులయ్యెనని వారి సందేహము. ఈ సందేహము ప్రణవార్థమును స్వానుష్ఠానముచేఁ జూపినఁగాని చక్కఁబడదని మీఁద జెప్పినట్లు వర్తించెను. దానినే వాల్మీకి సూచించెను. ఇప్పుడు వరత్వము బయలుపఱుపవలసిన కాలము కాదు.

శ్రీరామాదు లట్లుపోవుటచే ఋషులసందేహము లెట్లు తీతె ననిన:-- సంతతము ఋషులు బ్రహ్మవిచారమందుండువారు గనుక వీరి మగ్నస్థితి వారికిఁ బ్రణవము జ్ఞప్తికిఁ దేకమానదు. ప్రణవమున మూఁడక్షరములుండియు నేకాక్షరమని చెప్పఁ బడునట్లే ప్రకృతిపురుష విశిష్టుఁడయినను బ్రహ్మమున కవి శరీరి మని చెప్పుటచే శరీరము శరీరియొక్కటిగా లెక్కింపఁబడునట్లు బ్రహ్మమొక్కఁడేయని వారు గ్రహించిరి. శ్రీరాముఁ డరణ్యవాసము చేసెనని సీతాలక్ష్మణులతోడఁ జేసెద ననియేకదా యర్థము. అవుపోవుచున్న దనిఁ గొమ్మ్రిలు తోఁకపోవుచున్న పని చెప్పవలయునా? దేవదత్తుఁడు వచ్చెనని దేహమువిడిచి వచ్చెనని యర్థమా?

వానిని గుఱించి ప్రత్యేకముగాఁ జెప్పనలసినప్పుడు వేఱువేఱుగాఁ జెప్పఁబడును. అట్టిపని లేనిచో విశిష్టనస్తువే చెప్పఁబడును. అట్టులే ప్రపంచ మంతయు భగవంతుఁడన్నప్పుడు స్థూలముగ మనకు గోచరించు ప్రకృతిని దానికి జీవభూతుఁడైయుండు పురుషుని వీనిని శరీరముగాఁగల బ్రహ్మమును మూఁటిని నొక్కటిగ గ్రహింపవలెను. స్థూలశరీరము కానవచ్చుచున్నది. సూక్ష్మము (అంతర్యామి) మనకుఁ గానవచ్చుట లేదు. వ్యష్టిగా భేదదృష్టిచేఁజూచిన తత్త్వములు మూఁడుగాఁ జెప్పవలసియుండును. సమష్టిమీఁద నొక్కటనియే చెప్పవలయును. ఈ మూఁడేదశయందును వేఱు వేఱుగావు. ఏది యేకాలమునం దేయవస్థయందును వేఱుపడక నిత్యముగ సత్యముగ నంటియుండునో యది యీపదార్థముగానే చెప్పుట లోకవ్యవహారానుసారమై యున్నది. ఎండను జెప్పనపుడు సూర్యుఁడులేనిదిగాను సూర్యుని జెప్పనపు డెండ లేనివానిఁగా గ్రహింపఁజాలము. మొదటి అకారస్వరమే స్థానభేదముచేఁ బ్రయత్న భేదముచే ఉకార మకారము లని మనకు స్పష్టముగాఁ దెలియునట్లే యిదియును గ్రహింపనగు.

మూఁడు వేఱువేఱనినను అనవచ్చును. ఒకటియే యనినను అనవచ్చును, జీవుఁడు కడతేఱుమార్గము లక్ష్మణాచర్య క్రింకర్యమువలన నేర్చుకొనవలెను. ఇప్పుడు జీవుఁడగు లక్ష్మణునకు పరమాత్మయగు రామచంద్రమూర్తి నడుమ సీత (ప్రకృతి) యున్నది. ఆమె తెఱియడ్డముదీసినఁగాని రాముఁడు లక్ష్మణునకుఁ గానరాఁడు. వారిరువురకు సేవచేసినచే యీ యడ్డము తొలఁగిపోవును. ఇది వారియనుగ్రహమువలనఁ గావలసినదేకాని మన ప్రయత్నముచే సాధ్య మగునదికాదు, అని యీ విధముగ ఋషీశ్వరులు గ్రహించి తమ సందేహములు తీర్చుకొనిరి. ఈ విషయమే యర్జును రథ (దేహ) మందున్న శ్రీకృష్ణమూర్తి (పరమాత్మ) యర్జునునకు (జీవునకు) స్పష్టముగ నుపదేశించెను. ఈ ప్రణవార్థము పరమార్థతత్త్వమున విపులముగఁ జూచునది.

మానిని. సారము లానవసారసక్తి రవ । సౌరభవాసితభాసితకా
సారములుం దటినీతటసైకత । సంచరదంచిత చక్రయుగీ

వారములుఁ గిరిసుందరకందర ♦ పాతసుపూతరుధూరీలహరీ

పూరములుఁ సుమమంజులకుంజక ♦ పుంజిత గుంజదళింద్రములుఁ. ౧౪3

సవ=క్రొత్తగాబూచిన, సారస= తామరపూవులయొక్కయు, కైరవ = తెల్ల కలువపూవులయొక్కయు, సౌరభ = వాసనచేత, వాసిత = వాసనగలదిగాఁ జేయఁబడిన, భాసిత=ప్రకాశింపఁజేయఁబడిన, కాసారములుఁ = కొలఁకులును, తటినీ=ఏళ్ళయొక్క, తట = గట్లయందలి, సైకత = ఇసుకదిబ్బలందు, సంచరత్ = తిరుగుచున్నవియు, అంచిత=ఒప్పిన, చక్రయుగీ=చక్రవాకలజంటలయొక్క, వారములుఁ=సమూహములును, గిరి=పర్వతమునొయొక్క, సుందర=అందమైన, కందర=గుహాలయందు, పాత=పడుచున్న, సుపూత=మిగులఁ బవిత్రములైన, ధురీ=పెలయేళ్ళయొక్క, లహరీ = పెద్ద యఁలుగల, పూరములుఁ = ప్రవాహములును, సుమ = పుష్పములచేత, మంజుల=మనోహరములగు, కుంజక=పొదలయందు, స్వార్థకప్రత్యయము, పుంజిత = గుంపుగాఁజేరిన, గుంజత్ = అవ్యక్తముగా శబ్దించుచున్న, ఆళీంద్రములుఁ = గొప్ప తుమ్మెదలయును.

మాసినీవృత్తము - సప్తభగణములు - గురువు - ౧3 వ యతి.

తాత్పర్యము

సారపంక్తులచే క్రొత్తగా వికసించిన కమలసులయు కలువలయు పరిమళముల సమూహంపుచేఁ బ్రకాశించు కొలఁకులును, నదీతీరమునందలి యిసుకదిబ్బలయందుఁ దిరుగు సందములైన చక్రవాకదంపతుల సమూహములును, కొండలయందలి సుందరములైన గుహాలలోఁ బడుచున్న నీళ్ళుగల పవిత్రములైన కొండవఁకల ప్రవాహములును పూపులచే సందమయిన పొదలయందు గుంపులై ఝుంకారముచేయు తుమ్మెదలును,

క. భీకరసూకరపృథుద, ర్వీకర కాసరకరాగ్రవిస్మృతహిమవ
చ్ఛీకరకరికేసరినిక, రాకరగహ్వరవితానమాదటఁ గనుచుఁ. ౧౪౪

భీకర = భయముకలిగించు, సూకర=అడవిపందులయొక్కయు, పృథు=గొప్పవగు, దర్వీకర=పాములయొక్కయు, కాసర=అడవిదున్నలయొక్కయు, కర=తొండములయొక్క, అగ్ర=కొనసుండి, విస్మృత=విరివిగాఁ జేయఁబడిన, హిమవత్=చల్లని, శీకర=నీటితుంపురులుగల, కరి = ఏనుఁగులయొక్కయు, కేసరి=సింహములయు, నికర=సమూహమునకు, ఆకర=స్థానమైన, గహ్వర=గుహలయొక్క, వితానము = సమూహము, ఆదటఁ = ప్రేమతో, కనుచుఁ = చూచుచు.

తాత్పర్యము

భయంకరములైన యడవిపందులయు, పెనుబొములయు, అడవిదున్నపోతులయు, తొండములకొనల పూత్కారములచే విస్తారముగాఁజేయఁబడిన చల్లని

తుంపురులు గల యేనుఁగులయు, సింహములయు, సమూహములకు స్థానములైన గుహల సమూహములను భీతితోఁ జూచుచు.

తే. అట్లు చని చని దవ్వుగ ♦ నంబరంబు
లంబమానదివాకర ♦ బింబ మగుచు
డంబుమీఱి గ నొక యోజ ♦ నంబు చదర
మింబు గూర్చెడి యొక తటా ♦ కంబు దోఁచె. ౧౪౫

దవ్వుగ = దూరముగ, అంబరంబు = ఆకాశము, లంబమాన = క్రేలాడుచున్న, దివాకరబింబము = సూర్యబింబముగలది, డంబు = కాంతి, చదరము = సమముగానుండునది, ఇంబు = ఇంపు.

తా త్ప ర్య ము

ఇవియన్నియుఁ జూచుచు దూరము పోయిపోయి సాయంకాలమగుటచే క్రేలాడుచున్నట్లు కానవచ్చు సూర్యబింబముచేఁ బ్రకాశించుచు నొక యోజనము సమముగానుండు నొక యుదకముగు తటాకంబును.

కం. అలినీమలినీకృతముఁ, నలినీదళనీరజాత ♦ నవ్యము ద్విజరా
డ్లలనాకలనాదితముఁ, బలదానవదిభ్ధవిభాన ♦ బాధితతటముఁ. ౧౪౬

అలినీ = ఆడుతుమ్మెదచే, మలినీకృతముఁ = నల్లగాఁ జేయుబడినదియు, నలినీదళ = తామరాకులచేతను, నీరజాత = తామరపూవులచేతను, నవ్యము = మనోహరమైనదియు, ద్విజరాట్ = మగహంసపక్షులచేతను, లలనా = ఆడుహంసలచేతను, కల = అవ్యక్త మధురముగా, నాదితము = ధ్వనికలదిగాఁ జేయబడినదియు, బలదానవత్ = బలము - మదపునీళ్ళుగల, ఇభ = ఏనుఁగుల, విభాన = సమూహముచే, బాధిత = బాధ గలదిగాఁజేయఁబడిన, తటముఁ = ఒడ్డు.

తా త్ప ర్య ము

ఆఁడుతుమ్మెదలు గుంపులు గుంపులుగా మూసురుటచే నల్లగాఁ జేయఁబడినదియు, తామరాకులచేతను, తామరపూవులచేతను మనోహరమైనదియు, హంసల దంపతుల యవ్యక్తమధురధ్వనులు గలదియు, బలసి మదించిన యేనుఁగులు కోరాడుటచే బాధింపఁబడిన మీఁదఁ జెప్పఁబడిన తటాకముయొక్క యొడ్డును.

ఈవనతటాకవర్ణనము నారాయణశబ్దార్థమును సూచించుచున్నది. నారము = జలము, దానికి అయనము = స్థానము అయినవాఁడు నారాయణుఁడు, తటాకము నారాయణమేకదా. నరము = జీవకోటి, దానిసమూహము నారము, దానికయనమైనవాఁడు నారాయణుఁడు జీవకోటి ౧౪౪ వ వ. మున చెప్పఁబడెను.

కం. కని మనుజహీన మయ్యను, ఘనతతసంగీత జాత ♦ ఘనపూతరవం
బును నందు హృదయసమ్మద, జనకంబుగ నాలకించి ♦ సౌమిత్రియుఁ దాఁ. ౧౪౭

కని = చూచి, మనుజహీనము = మనుష్యశూన్యమైనది, ఘన = తాళములచేతను, ఇది మర్దలములోనగు వాని కుపలక్షణము. సంగీత = గానముచేతను, జాత =

వుట్టిన, ఘనపూతి = మిగులఁబవిత్రమయిన, రవంబును, అందు = ఆ తటాకమందు, హృదయసమ్మదజనకంబుగ = హృదయమునకు సంతోషము కలుగునట్లు, ఆలకించి = విని.

తా త్ప ర్య ము

తటాకమును దానితీరమును జూచి మనుష్యులు లేకయు మను కంచుతాళములయు వీణాదులయు మనోహరధ్వని విని రామచంద్రుఁడును లక్ష్మణుఁడును.

—: మాండకర్ణి వృత్తాంతము ధర్మభృతుఁడు శ్రీరామునకుఁ జెల్పుట :—

సీ. తమతోడఁ జనుదెంచు ధర్మభృతుం డను, మునివరుఁ గనుఁగొని ♦ యనఘశీల
యిది యేమి వింత మా కెదఁ గౌతుకంబయ్యె, దీనిచరిత్రంబుఁ ♦ దెలియ వినఁగ
వ క్తవ్యమేని గో ప్యంబును గాదేని, జెప్పవే యేమి యీ ♦ చిత్ర మనిన
జానకీనాయకు ♦ సల్లాప మాలించి, సరసినృత్తాంతంబు ♦ సర్వమిట్లు

ఆ. తపసి చెప్పఁదొడఁగె ♦ ధర్మాత్మ వినవయ్య, మాండకర్ణి యనెడి ♦ దండితపసి
గదుమఁదపము బలిమి గల్పించె దీనిని, సార్వకాలికంబు ♦ చారుతరము. ౧౨౮

అనఘశీల = పాపరహితమగు సదాచారముగలవాఁడా, కౌతుకము = కోరిక, వక్తవ్యము = చెప్పఁదగినది, గోప్యము = రహస్యము, చిత్రము = ఆశ్చర్యము, సరసి = సరస్సు యొక్క, సార్వకాలికంబు = సర్వకాలముండునది, ఎండిపోనిదని భావము.

తా త్ప ర్య ము

తమతో వచ్చుచున్న ధర్మభృతుఁడను మునిని జూచి సదాచారసంపత్తిగల వాఁడా! యిదియేమి యాశ్చర్యము. మనుష్యులు లేకయు తాళములు మొదలగు వానిధ్వని వినవచ్చుచున్నది. దీని వృత్తాంతము విన నాశయగుచున్నది. నీవు చెప్పఁదగినదియై రహస్యముగాకుండుటచే మేము వినఁదగునది యగునేని యీ చిత్రమేమో చెప్పుము. అనిన రామచంద్రుని మాటలు విని యా తటాకంబు చరిత్రసంతయు నాయన యిట్లుచెప్పఁ బ్రారంభించెను. ధర్మాత్ముఁడా! వినుము. ఇచట మాండకర్ణి యను గొప్పతపస్వి తన తపోబలముచే దీనిని గల్పించెను. ఇది వానలు లేకున్నను నెండిపోవునదికాదు. చూచుటకును మనోహరముగా నుండును.

కం. పంచాప్సర మనఁబడు నిది, యంచితమగు దీని జలము ♦ నం దాతఁ డహో
పంచేంద్రియనిస్పృహుఁ డొన,రించెం బదివేలయేండ్లు ♦ దృఢమతిఁ దపముక్. ౧౨౯

పంచేంద్రియనిస్పృహుఁడు = పంచేంద్రియములకోరికలు లేనివాఁడు, ఆహారాదులు లేనివాఁడు.

తా త్ప ర్య ము

ఈ తటాకముపేరు పంచాప్సరము. ఈ నీళ్ళలోనుండి యతఁడాహారాదులైన నాశింపక పదివేలయేండ్లు గాఢమైన తపస్సు గావించెను.

ఉ. సీర సమీరభక్షుఁ డయి ♦ నిష్పురమైనతపంబు సేయు నా
ధీరు సమీరమిత్రముఖ ♦ దేవత లెల్లరు గాంచి భీతులై

తా రొకచోటఁ బేరొక్కని పఁ దం బెది కోరెడినో యితం డదే
తీరున విఘ్నముం గొలుపఁ ♦ దెర్వగు నంచుఁ దలంచి వంచనన్. ౧౫౬

నీరసమీరభక్షుఁడు = జలము గాలి యాహారముగాఁగలవాఁడు, నిష్ఠురము= కఠినము, ధీరున్ = దృఢమైన మనస్సుగలవానిని, సమీరమిత్రు = వాయుసఖుఁడగ్ని, ముఖ = మొనలుగాఁగల, భీతులై = భయపడినవారై, వంచనన్ = మోసపు బుద్ధిచేత స్వర్గఫలముఁగోరి కర్మములు, యోగములు, యాగములు, త్యాగములు, ధర్మములు చేయువారు వారివారి పుణ్యాతిశయమున దేవత లగుదురు. ఈ పరీక్షలందుఁ గడ తేఱినవారి కీయుద్యోగ మనునట్లు ఈ మాత్రము తపస్సు చేసినవాని కింద్రత్వము, ఇంత మాత్రముచేసినవానికిఁ జంద్రత్వము అను నేర్పాటు గలదు. ఆమాత్రముచేసిన వా రా యా పదవులం దుండుచుందురు. (నహుషుఁ డింద్రుఁడైనట్లు) ఆ కారణముచే మఱి యెవ్వరైన భూలోకమున గొప్ప తపస్సుచేసి స్వర్గమునకు వచ్చినఁ దమ పదవులకు హానికలుగు ననియుఁ దమ దేవభోగములకంటె వారు హెచ్చుభోగము లనుభవింతు రనియుఁ దలఁచి దేవత లనూయూపరులై వారితపస్సులు చెఱుప యత్నింతురు. ఒక దేశమునం దాదేశీయున కన్న నన్యదేశీయుఁడు గొప్పపదవికి వచ్చునన్న దో నచ్చటి వారి కసూయయుండునుగదా. అట్లులే దేవతలును. దేవతలు భక్తుల మాత్రము బాధింపరు ఏల? వా రు తమపద్ర లాశింపువారుగాను. ఆత్రోవఁబడ్డ ద్రోహ్యులు. కావున దేవతలుకూడ సహాయముచేయుచు గారవింతురు.

తా త్ప ర్య ము

ఆ మాండకర్ణి జలము కొన్నాళ్ళు, ఆవల గాలి కొన్నాళ్లు, ఆహారముగాఁగొని కఠినతపస్సు గావించెను. దృఢచిత్తముతో నాయన చేయు తపస్సుచూచి తమ పద వులం దేదికోరునో తమలో నెవ్వనికి స్థానభ్రంశము గలుగునోయని భయపడి యగ్ని మొదలగు దేవతలు గుంపుగా నొకచోటఁజేరి యే నిధముగ వీనితపస్సు చెఱుపవచ్చు నని యాలోచించి వంచనచేసి యీయ నీకానునును జయింపనివాఁడగుటచే నామూల ముగ నతని తపస్సు చెఱుప నాలోచించిరి.

కం. మెఱుఁగులతుఱఁగలి గిఱికొను, తెఱఁగన్నుల తేజవపింపఁ ♦ దెంపుసఁ బ్రపఁ
మిఱుమిట్లు గొలుపు తేజన, బఱిగొని రాతపసిదిటముఁ ♦ బడఁతుక లెల్లన్ ౧౫౭

మెఱుఁగుల = మెఱుపులయొక్క. తుఱఁగలి = కాంతి, గిఱికొను = వ్యాపింపఁ జేయు, తెఱఁగన్నుల = దేవతల, తెఱవకన్నుల = తెఱఁగన్నుల, కన్నులు తెఱచుకొనియే యుండుటగాని మెప్పులు మూఁతలుపడనివారు, అనిమేషులు, తెఱవపిండుక = స్త్రీల సమూహమును (తెఱవ + వాయి = తెఱవ), తెంపునన్ = శీఘ్రముగ, మిఱుమిట్లు = దృష్టి చెదరఁజేయు, తేజనన్ = కాంతిచే, ఏవురు పడఁతుకలన్ = ఐదుగురు స్త్రీలు, దిటము = ధైర్యము, పఱిగొనిరి = కొల్లపెట్టిరి - అపహరించిరి.

తా త్ప ర్య ము

దేవత లాలోచించి యాయనయందుఁ గామముండుట తెలిసి యీ మూలమున నాయనను జెఱుపఁదలఁచి యైదుగురు అప్సరసలఁ బంపిరి. వారు మెఱుపుఁదీఁగల వంటి దేహములతోఁ దమ దేహాకాంతు లాయనదృష్టులను మిఱుమిట్లు గొలుపు చుండ వచ్చి యాయన ధైర్యమును జెఱిచి వశపఱుచుకొనిరి.

క. దృష్టపరావరుఁ డగు నా, శిష్టవరుఁడు సురలు కార్య ♦ సిద్ధిం గన నా
కృష్టగుణుఁ డైన మరుశర, వృష్టికి నచ్చెరువుదృష్టి ♦ కెంతయు వణఁకెన్. ౧౫-౨

దృష్టపరావరుఁడు = దృష్ట + పర + అవరుఁడు = సాక్షాత్కరింపఁబడిన పర మాత్మయు, అవరుఁడు = జీవాత్మయుఁ గలవాఁడు, శిష్టవరుఁడు = శిష్టులలో శ్రేష్ఠుఁడు - అగు నాఋషి, ఆకృష్టగుణుఁడు = లాగఁబడిన యల్లెత్రాడుగలవాఁడు, అగు మరు = మన్మథుని, శరవృష్టికిన్ = బాణవర్షమునకు, ఎంతయున్ = మిక్కిలి.

తా త్ప ర్య ము

శిష్టులలో శ్రేష్ఠుఁడగు నా ఋషి, ఆత్మసాక్షాత్కారము భగవత్సాక్షాత్కారము కలవాఁడయ్యుఁ గామమును జయింపని కారణమున దేవతలకార్యము ఫలించునట్లు మన్మథుని బాణములవర్షమునకు నప్సరసల దృష్టిపాతములకు గడగడ వడఁకెను.

క. చేరిన వారల దారల, గారామునఁ జేసి లోనఁ ♦ గల్పించి గృహం
బా రామలతో నీ కా, సారమున రమించు యోగ ♦ సారము పేర్మిన్. ౧౫-౩

రామలతో = స్త్రీలతో, కాసారమునన్ = సరస్సునందు, యోగసారము = యోగబలము, పేర్మిన్ = అతిశయముచే.

తా త్ప ర్య ము

తన్ను సమీపించిన యీ స్త్రీలను దన భార్యలుగాఁ జేసికొని యీ నీటిలో నొక గృహము నిర్మించి యీ స్త్రీలతోఁ దన యోగబలముచేఁ గ్రీడించుచున్నాఁడు.

ఎంతయోగము సాధించినవాఁడైనను భక్తశూన్యుఁడైనచోఁ గామరోషములకు వశపడి చెడుదురని దీనివలనఁ దెలియనగు.

చం. యమనియమాది యోగముల నాత్మనియంత్రితమయ్యుఁ గామరోషములఁ
బ్రచోదితంబ యగు శాంతి వహింపదు విష్ణుభక్తిచేఁ గ్రమమున శాంతిఁగైకొనిన
కైవడి॥ భాగ.

భగవంతునకు ఫలసమర్పణముచేసి 'నమః' అననివాఁ డిట్లు భ్రష్టుఁడగును. న + మః నాకుఁగాదు. భగవంతునకే యని ఫలము సమర్పింపవలెను. అట్లుచేయని వాఁడు ఫలానుభవముపాలై యిట్లు చెడును. ఆ యోగబలము కొన్నిదినాలకు సమసిపోఁగా నావల దేనికిఁ గొఱగాఁడుకదా.

క. పావనయోపనమున సం, భావన దేవనవిశేష ♦ పరుఁ డై ముని దా
నావనజాక్షులతోడ మ, హావనమున నుండు నాద ♦ మదియు మహాత్మా. ౧౫-౪

పావనయూవనమునక్ = నిర్మలమైన యూవనముచే సనఁగాఁ గోడవయస్సుని యర్థము. దానియొక్క సంభావనక్ = కూడికచే, దేవన = క్రీడలయందు, విశేష పరుఁడై = విశేషప్రీతి గలవాఁడై క్రీడాయూనపిదేవన మ్మని నానా॥ ర॥ వనజాక్షుల కోడక్ = కమలములవంటి కన్నులుగల స్త్రీలతో, మహోఽవనమునక్ = మిగుల నానందముతో, నాదము = ధ్వని.

తా త్ప ర్య ము

మహాత్మా! రామచంద్రా! యిది నడిమివయస్సు గలవాఁడై క్రీడాసక్తుఁడైన మునీశ్వరుఁడా స్త్రీలతో సంతోషముతో నుండు చప్పుడు.

కం. నాటలగంధుల యింపగు, నాటలరవళియును భూష ♦ ణాళీరవముల్
పాటల సినదము లీగతి, వాటంబుగ వినఁబడుఁ ది ♦ వాకరతేజా. ౧౩౫

పాటఁగంధుల = స్త్రీలయొక్క, రవళి = ధ్వని, భూషణాళీరవముల్ = సొమ్ముల సమూహముల ధ్వనులు, సినదము = ధ్వని, దివాకరతేజా = సూర్యుని కాంతి గలవాఁడా.

తా త్ప ర్య ము

సూర్యతేజా! యీ స్త్రీల యాటలయు పాటలయు భూషణములయు ధ్వని యిట్లు చక్కఁగ వినఁబడుచుండును. కిష్కింధాకాండము 3౬౧-పద్యమందు రామ లక్ష్మణులు సప్తజనాఖ్యులు ఋషు లుండిపోయిన స్థలమునకును సమస్కరించిరి గాని యిచట మాండకర్ణికి నమస్కరించిన వారు గారు. దీనిచేఁ గామవశులైన యోగులు సన్న్యాసులు సమస్కారార్హులు గారని తెలియవలయును.

చ. అనవుడు నీరజేక్షుఁడు ♦ నబ్బుర మందుచుఁ దోడఁ దమ్ముఁడున్
జనకజ రాఁగఁ జీరకుశ ♦ సంవృతముక్ బహువిప్రపూర్ణముక్
గనుఁగొని యాశ్రమంబు ఋషి ♦ కాండసమర్చితుఁడై యలే మతిక్
జనిన తలంబె చొచ్చుచు ది ♦ నంబులు పుచ్చి శరాసపాణియై. ౧౩౬

అనవుఁడు=అని చెప్పఁగా, అబ్బురము=ఆశ్చర్యము, చీరకుశసంవృతముక్ = చీరలచేతను దర్భలచేతను కూడినది. బహువిప్రపూర్ణముక్ = అనేక బ్రాహ్మణులతో నిండినది, ఋషికాండ = ఋషుల సమూహముచే, సమర్చితుఁడై = చక్కఁగ బూజింపఁబడినవాఁడై, శరాసపాణియై = విల్లు కేల ధరించినవాఁడై.

తా త్ప ర్య ము

ఆ మునియొక్క ప్రకారము చెప్పఁగా, శ్రీరామచంద్రమూర్తి విని యాశ్చర్యపడి తమ్ముఁడు భార్య కూడ రాఁగా, జెట్లయం దారవేయఁబడిన నారచీరలతోను దర్భలతోను కూడినదై బ్రాహ్మణసమూహముచే నిండినదైన యాశ్రమముఁ జూచి వారందఱు తెన్నుఁ జక్కఁగఁ బూజింపఁగా నా ప్రకారమే మఱికొన్ని యాశ్రమములకుఁ బోయిన చోటికే పోవుచు వారికి రాక్షసబాధ లేకుండుటకై విల్లు ధరించి యాశ్రమంబులందు సంచరించెను.

ఈ కాలమందు రామలక్ష్మణు లాశ్రమములఁ గావలికాచి తిరిగిరి. ఈ ప్రకారము చేయుచో నుత్తరమునుండి దక్షిణమునకుఁ బోయి మరలి యుత్తరముగను అట్టులే తూర్పునుండి పడమర, పడమరనుండి తూర్పు రాకపోకలు చేయుచుండిన కారణమునఁ బోయిన యాశ్రమమునకే మరలఁ బోవలసిన క్లేశ్వడైను. అదియును గాక శాశ్వసబాధ యెక్కువగా నున్నచోటఁ బెక్కునాళ్లును, వారి బాధ విశేషము లేనిచోటఁ గొలఁది దినము లుండిరి. ఈ సమయమునందే మారీచుండు తన స్నేహితుల తోడఁ బోయి చావు తప్పించుకొని పరువెత్తినది. చూ. పద్యము ౬౧౩

సీ. ఒకచోట బదుమూఁడు ♦ నొక్కచోఁ బదిరెండు
నొక్కెడ నాలు గిం ♦ కొక్కకడను
నైదును నాఱును ♦ నాఱు నొక్కటి యొక
పాతి కెక్కువగ ము ♦ ప్పాతికగను
మూఁడు నెన్మిది మాస ♦ ములు రాముఁ డలసుఖ
మారఁగాఁ గడపె నా ♦ యాయిచోట
నా ప్రకారంబు ఋ ♦ ష్యా శ్రమంబులయందు
జరిపెను బదియేండ్లు ♦ చాపగురుఁడు

తే. మరల నల్లసుతీక్ష్ణా శ్ర ♦ మంబుసకును
వచ్చి యచ్చోట నా ♦ మునివరుఁడు వేఁడఁ
గొంతకాలంబు వసియించె ♦ నంత నొక్క-
నాఁడు రఘువీరుఁ డామని ♦ నాథుఁ గోడ. ౧౧౪౨

ఒక పాతి కెక్కువగ=౧ । ఒకటియు మూఁడఁ బాతిక నెలయని యర్థము. అనఁగా నైదు వారములు. ఒకచోట ముప్పాతిక = మూఁడు వారములు. ఇందుఁ జెప్పఁబడిన మాసములు ౧౩-౧౨-౮-౫-౬-౨-౧౫-౫-౩-౮ కలిపిన ౬౦ యగుచున్నవి అనఁగా ౫ సంవత్సరము లగుచున్నవి. కొందఱు చిత్రకూటమున ౫ సంవత్సరము లున్నట్లు ప్రాసియున్నారు. అది సరియని తోఁపదు. ఈ యాశ్రమవాస కాలమే ౧౦ సంవత్సరము లని తోఁచుచున్నది. వీనఁ "ఋష్యాశ్రమములందు జరిపెను బదియేండ్లు" అనునది ౧౦ ఆశ్రమములందు అయిదు సంవత్సరములు జరిపెననియు నంతకు మించి దండకయం దాశ్రమములు లేవనియుఁ జెప్పటయు సరిగాఁ దోఁపదు. విషయము ప్రత్యేకముగఁ బర్చింపఁబడును.

తాత్పర్యము

ఒకచోటఁ బదుమూఁడు ఒకచోటఁ బండ్రెండు, ఒకచోట నాలుగు మఱి యొకచోట నైదు, మఱియొకచోట నాఱు మఱియొకచోట నేడు, ఒకచోట నొకటిం బాతిక, ఒకచోట ముప్పాతిక, ఒకచోట మూఁడు, ఒకచోట నెన్మిది నెలలు ఈ ప్రకారము రామచంద్రమూర్తి పది సంవత్సరము లాశ్రమములందుఁ గడపెను. ఇట్లు

జరపి మరల సుతీక్ష్ణాశ్రమమునకు వచ్చి యచ్చట సుతీక్ష్ణుతోరిక మేరకుఁ గొంతకాల ముండెను. ఇట్లుండు సమయమున శ్రీరామచంద్రమూర్తి ముసీశ్వరుతో నిట్లనియె.

—♦ శ్రీరాముఁడగస్త్యాశ్రమంబునకుఁ బోవ సుతీక్ష్ణునిచే ననుజ్ఞగొనుట. ♦—

ఉ. ఈ వనమం దగస్త్యుఁడు ముఁ♦నీశ్వరుఁ డుండెనంచు నిశ్చయమ్ము
నే వినుచున్నవాఁడను ముఁ♦నిప్రవరాగ్రగణ్యులం
దాభవుని యమ్మునీశ్వరుప♦దంబులఁ గొల్వఁగ గోరి,-- పుట్టి సీ
తావరజాన్వితంబుగఁ, దదా♦శ్రమమార్గ మెఱుంగఁ బల్కవే. ౧౫౮

సద్భావుని = మంచి మనస్సుగల, అమ్మునీశ్వరు = ఆ యగస్త్యునియొక్క, సీతావరజాన్వితంబుగన్ = సీతతోను, తమ్మునితోను, తదాశ్రమమార్గము = ఆ యగస్త్యుని యాశ్రమమునకుఁ బోవు త్రోవ.

తాత్పర్యము

ముసీంద్రా! యీ వనమందే యగస్త్యమునీశ్వరుఁ డున్నవాఁడని ప్రతిదిన మందఱు చెప్పుకొనఁగా వినుచున్నాను గాని యాయన యుండు ప్రదేశము నే నెఱుంగను. నేను నాభార్యతోను లక్ష్మణునితోను ఆయనను దర్శింపఁ గోరిక గలదు. అచ్చటికిఁ బోవు మార్గ మేదియో తెలుపఁగోరెదను.

శ్లో. నాపృచ్ఛతు సుతీక్ష్ణో మిల్లను, నీ విషయము నేన చెప్ప♦నెంచెదులోనన్
నీవే ప్రస్తావించితి, భూవర! సంతోషమయ్యెఁ ♦ బొమ్మచ్చటికిన్. ౧౫౯

నాపృచ్ఛతు = అని చెప్పఁగా.

తాత్పర్యము

అని శ్రీరామచంద్రమూర్తి యానతిగఁగా సుతీక్ష్ణుఁడు నేనే నీ కీవిషయము చెప్ప దలఁచియుంటిని. నీవే యడిగితివి. భళా! సంతోషమయ్యెను. నీ వచ్చటికిఁ బొమ్ము.

చం ఇట కొకనాల్గుయోజనము ♦ లేగితి వేసియు దక్షిణంబుగా
నట నొక రావితోఁపు గల ♦ దందు మిళిందక బృందసుందర
స్ఫుటదరవిందతుందిలవి ♦ శుద్ధజలాశయముల్ ఫలావళీ
విటపమనోహరోరుపృథి ♦ వీరుహముల్ జలపక్షిసంఘముల్. ౧౬౦

మిళిందక=తుమ్మెదల, బృంద=సమూహముచే, సుందర=అందమై, స్ఫుటత్=వికసించిన, అరవింద=కమలములచే, తుందిల=నిండిన, విశుద్ధ=నిర్మలమైన, జలాశయముల్=మడుఁగులు, ఫలావళీ=పండ్లగుంపులచేతను, విటప=చిగుళ్ళు మొదలగువానిచే నిండిన కొమ్మలచే, మనోహర=ఇంపైన, ఉరు=పెద్ద, పృథివీరుహముల్=చెట్లు, జలపక్షిసంఘముల్=నీటిపక్షుల గుంపులు.

తాత్పర్యము

ఇచటికి దక్షిణముగా నాలుగు యోజనములు పొమ్ము. అచట నొక రావితోఁపు గలదు. అందుఁ దుమ్మెదల గుంపులచే నందమై వికసించుచున్న కమలములచే

నిండిన నిర్మలోదకములు గల మడుఁగులు పండ్లచేతను చిగుళ్లచేతను నిండిన కొమ్మలచే పెద్దచెట్లు, నీటిపక్షుల గుంపులు కలవు.

చం. కల వదియే యగస్త్యుఁ డుదయంబున నాతిసహోదరునాశ్రమం బటన్
నిలువుము రేయి, వేగినను ♦ నీ వటపైఁ జను దక్షిణంబుగా
నల వనపాళిపార్శ్వమున ♦ నామడ యొక్కఁడు పోవ నం దగ
స్త్యులపమాశ్రమస్థలిని ♦ జూచెదు కన్నులపండువై తగన్. ౧౬౧

అగస్తి=అగస్త్యుని, అగస్త్యునకు అగస్తియనియుఁ బేరుగలదు. 'దీని నగస్తినా బఁగు' అని భారతప్రయోగము గలదు. వేగినను = ఉదయమునుకాఁగా, వనపాళి పార్శ్వమునన్ = తోఁపులగుంపుల ప్రక్కఁగా, అనఁగాఁ జెట్లులేనిచోట, అగస్త్యుల= పూజ్యతయందు బహువచనము.

తాత్పర్యము

అదియే యగస్త్యుని సోదరుఁడగు సుదర్శనమునియుండు నాశ్రమము, రాత్రి కందు నిలువుము. ఉదయముకాఁగా బయలుదేఱి దక్షిణముగాఁ దోఁపులపక్కఁ చెట్లు లేనిచోట నొక యామడ పొమ్ము. అందు అగస్త్యుని గొప్ప యాశ్రమమును కన్నులపండువుగాఁ జూడఁగలవు.

కం. బహుపాదపసంవృతమై, మహితంబై వనతఁ బ్రమాణగుచుండున్
మహికన్యామణిలక్ష్మణ, సహితముగ రమింపు నీకుఁ♦జను సౌఖ్యముగన్. ౧౬౨

బహుపాదపసంవృతమై = అనేకవృక్షములతోఁ గూడినదై, మహితంబై = గొప్పదై.

తాత్పర్యము

అనేకవృక్షములతోఁ గూడినదై గొప్పదియగు వనప్రదేశ మందమై కాన వచ్చును. సీతాలక్ష్మణులతో నీవందు సుఖముగఁ గ్రీడింపవచ్చును.

కం. యతిహిత! నీ సతనిం గన, మతిగల్గినయేని యిపుడ ♦ మంచిది చనఁగా
జతనం బొనరింపు మనన్, క్షితిపతితనయుండు మ్రొగ్గి ♦ సెలవుం గొనుచున్. ౧౬౩

యతిహిత=యోగులకుమేలుచేయువాఁడా! జతనము =యత్నము, సెలవు=ఆజ్ఞ.

తాత్పర్యము

యోగిప్రియా ! నీ వగస్త్యునిజూడ మనస్సు గలదేని యిది మంచి సమయము. ప్రయాణయత్నము చేయుము అని చెప్పఁగా నాయన యాజ్ఞ తీసికొని రామచంద్ర మూర్తి.

తరలము. మునివచించిన త్రోవచొప్పున ♦ మువ్వురున్ వనిఁ బోవుచున్
గనిరి త్రోవలఁ గేవలన్ ఘన ♦ కంధరాకృతబంధురం
బును ధరప్రచయంబునున్ సుమ ♦ పూర్ణ రమ్యవనంబులన్
గొనబుమీఱిన వంకలం దమి ♦ గూర్చు మేలికొలంకులన్. ౧౬౪

వనిక్ = అడవియందు, కేవలక్ = ప్రక్కల, ఘన = గొప్పదియగు, కంధరా కృతిక్ = మేఘమువలె, బంధురము=విస్తారమైనది, ధర ప్రచయంబునక్ = కొండల గుంపును, సుమపూర్ణరమ్యవనంబులక్ = పూలచేనిండి మనోహరమైన వనములను, గొనబుమీఱిన = అందముచే నతిశయించిన.

తరలము - న భ ర స జ జ గ - గణములు వండ్రెండింట యతి.

తాత్పర్యము

సుతీక్ష్ణుడు చెప్పిన ప్రకారము తూర్పుదిక్కునందున్న యడవియందు మువ్వగు బయలు దేఱిపోవుచు మార్గముల ప్రక్కల కారుమబ్బువలె విస్తారమైనది యగు కొండల గుంపును పూచేసిన మనోహరమయిన వనములను అందమైన వంకలను సంతోషము గలిగించు సరస్సులను జూచిరి.

చం. అవి గని రాఘవుండు హృద ♦ యంబు ముదంబునఁ బల్లవింపఁగా
నవరజతోడ నిట్లనియె ♦ నన్న యగస్త్యనితమ్ము నాశ్రమం
బవు నిది పిక్కటిల్లు మన కు ♦ న్ముని చెప్పిన చిహ్నలన్నియున్
సవరుగ నున్న వీవనిని ♦ జారుతరంబు ముదాకరంబునై. ౧౬౫

పల్లవింపఁగాక = చిగిరింపఁగా, వికాసమునొందఁగా, అవరజతోడక = తమ్మునితో, చిహ్నము = గుఱుతులు, చిహ్నలు చిహ్నములని రెండు రూపములు గలవు. ఇది చరితార్థులనుఁ బఠితము.

ముదాకరము = సంతోషమునకు స్థానము.

తాత్పర్యము

ఇవన్నియుఁ జూచి రామచంద్రుఁడు మనస్సు సంతోషముచే వికాసమునొందఁగా లక్ష్మణునితో నిట్లనియె లక్ష్మణా! మనకు సుతీక్ష్ణుఁడు చెప్పినగుర్తులిందుఁ గానవచ్చుచున్నవి. అగస్త్యసోదరు నాశ్రమము నిజముగా నిదియే, మనోహరమై సంతోషకరమై యున్నది. దీనిని జూడుము.

సీ. ఫలపుష్పకుట్మలభారావనతములై, తరులు గంటివె నేలఁ దాఁకు చుంటఁ
బరిపక్వపిప్పలి ♦ ఫలముల నొగరైన, గంధంబుఁ గొనివచ్చెఁ♦గంధవహుఁడు
యచ్చట నచ్చట ♦ వ్రచ్చినకొట్టిల, ప్రోవులుపడియున్న ♦ పొలుపుఁ గంటె
వైదూర్యకాంతులు ♦ వఱలికోయఁగఁబడ్డ, దర్భల నడె చూము ♦ ధరణిమీఁద
తే. నీలమేఘాగ్ర నిభమయి ♦ నెఱివహించు, పావకామలధూమాగ్ర ♦ పటలిఁ గంటె
యదె వివక్తంపు దేవుల ♦ యందు ద్విజులు, స్వార్జితామలపుష్పోప♦హార మిడిరి.

ఫలపుష్పకుట్మలభారావనతములై=పండ్లయొక్కయు,పూలయొక్కయు మొగ్గలయొక్కయు, భార=బరువువలన, అవనతములై=వంగినవై, తరులు = చెట్లు, పరిపక్వ = మిగులఁబండిన, పిప్పలిఫల=రావిపండ్లయొక్క, గంధవహుఁడు = గాలి, వ్రచ్చిన = చీల్చిన, ప్రోవులు=రాసులు, వైదూర్యకాంతులు=వైదూర్యమణులయొక్క కాంతులు,

నీలమేఘము=నల్లనిమబ్బుయొక్క, అగ్నిభమయి=కొనతోసమానమై, పావక = అగ్ని హోత్రుని, అనుల = నిర్మలమైన, ధూమాగ్ర=పొగకొనలయొక్క, పటల = సమూహము, దూరమునుండి చూచుటచే చెట్లకంటెబైటగా బొగకొనలు తెలియుచున్నవని భావము. వివిక్తంపు=జనుల సందడిలేని, ద్విజులు=బ్రాహ్మణులు, స్వార్జిత=తామైసంపాదించిన, ఇతరులిచ్చిన పూలుపయోగించినయెడల సగము ఫల మవి యిచ్చినవారికే బోవును. అమల=పరిశుద్ధములైన, పుగుగులులేక వాడినవిగాక చేతితోను వస్త్రముతోను దెచ్చినవిగాక యని భావము. ఇట్టివి దేవపూజకుఁ బనికిరావు. పుష్పోపహారము = పూలకానుక, అనఁగాఁ బూలతో బలి యని యర్థము.

ఈ విషయమున నీశ్లోకము లనుసంధింపఁదగును.

సమిత్పుష్పకుశాదీని, శ్రోత్రియః స్వయ మాహరేత్
శూద్రాహృతైఃక్రయక్రీతైఃకర్మ కుర్వన్ పతత్యధఃll సంవర్తుఁడు.

సమిధలు – పుష్పములు – దర్భలు – వీనిని బ్రాహ్మణుఁడు తానే తెచ్చుకోవలెను. శూద్రులు తెచ్చినవానితోఁ, వెలయిచ్చి కొనినవానితోఁ గర్మముచేయువాఁడధోగతుఁడగును.

త్యాజ్యం పర్యుషితం జంతుదూషితం పాదలంఘితమ్
మ్లానం స్పృష్టం తథాఽస్పృశ్యైఃనీతంచ ప్రతిలోమజైఃll

దినముమీరినపూలు, పుగుగులుగలవి, కాళ్ళతో దాఁటినవి, వాడినవి. అస్పృశ్యులు స్పృశించినవి, ఎక్కువజాతి స్త్రీలయందుఁ దక్కువజాతి పురుషులకుఁ బుట్టినవారు తెచ్చినవి త్యాజ్యము.

తులసీమాహాత్మ్యమందు,

ఉత్తమం స్వార్జితం పుష్పం, మధ్యమం నన్య ముచ్యతే
అధమంతు క్రయక్రీతం, పారక్యం త్వధమాధమమ్ll
హస్తానీతం పటానీతం, స్వయం పతితమేవవా
దేవారామోద్భవం పుష్పం, గృహదేవాయు నార్చయేత్ll

తాను సంపాదించిన పుష్పములు శ్రేష్ఠములు. అడవులందు బుట్టినది మధ్యమము, వెలయిచ్చికొన్నది యధమము, పరులు తెచ్చి యిచ్చినది యధమాధమము, చేతితోఁ దెచ్చినవి, గుడ్డలో వేసికొని తెచ్చినవి, నేలఁ తమంతట రాలినవి, దేవోద్యానములందుఁ బుట్టినవి యగు పుష్పములను గృహదేవార్చనమందు వినియోగింపరాదు.

అశ్వమేధమందు,

అర్కపుష్పాణి చాన్యాని, అర్కపత్రస్థితానిచ
నిర్గంధానిచ పుష్పాణి, సర్వాన్యేతాని వర్జయేత్ll

జిల్లేడుపూవులు జిల్లేడాకులలోఁ దెచ్చినపూలు, వాసనలేనిపూలు ఇవన్నియు దేవపూజయందుఁ ద్యాజ్యములు.

నగృహే కరవీరోత్థైః కుసుమై రర్చనం హితమ్

విశేషత స్సకామస్య, సిద్ధిభూతియుతస్యచ॥

ఇంటియందు ముఖ్యముగ సకాముఁడు సిద్ధిసంపదగలవాఁడు గన్నేరుపూలఁ బూజింపరాదు.

సాఁ, ందమున,

స్త్రీభిర్వా యదివా శూద్రై ర్దాస్యైతై స్తుశీదళైః

యేఽర్చంతి నరా విష్ణుం, తేవై నిరయగామినః॥

స్త్రీలచేఁగాని శూద్రులచేఁగాని తేఁబడిన తులసీదళములచే నెవఁడు విష్ణువును బూజించునో వాఁడు నరకము పాలగును.

తా త్ప ర్య ము

లక్ష్మణా! చూడుము. పండ్లు పూలు మొగ్గలు-వీనిబరువుచేఁ జెట్లకొమ్మలు నేల జీరాడఁ చున్నవి. పండినరావిపండ్లు యొగరువాసనను వాయుదేవుఁడు తెచ్చుచున్నాఁడు. అ దండఁ నగ్నిహోత్రమునకై చీల్చివేయఁబడిన కట్టెలరాసులు పడియున్నవి. వైడూర్య కాంతులుగలిగి కోయఁబడిన దర్భలు నేలమీఁదఁబడియున్నవి. నల్లని మేఘము లొనవలె నగ్నిహోత్రుని పొగకొనలు కానవచ్చుచున్నవి. జనులులేని రేవులందుఁ దాము సంపాదించిన పుష్పములను బ్రాహ్మణులు బలిగా నుంచినారు.

తే. మనము వినిన యగస్త్యుని♦యనుజనాశ్రమంబు యిదెపో యెవఁడు లో♦కంబు మేలు
పడఁగ నసురుల వధియించి♦ప్రజలఁజేర్చె, దక్షిణంబున సతనికిఁ ♦దమ్ముఁ డితఁడు.

ఇదెపో = నిశ్చయముగా నిదియే, పో నిశ్చయార్థమును దెలుపును.

తా త్ప ర్య ము

అగస్త్యుని తమ్ముని యాశ్రమ మని దేనిని వింటిమో యది నిశ్చయముగా నిదియే. ఇందున్న సుదర్శనుఁడు లోకము మేలునిమి త్తమై యెవఁడు రాక్షసుల వధించి ప్రజలు దక్షిణమున నుండఁజేసెనో యతని తమ్ముఁడు.

— ♦ శ్రీరాముఁడు లక్ష్మణునకు వాతాపీల్వలులచరిత్రఁ జెప్పుట ♦—

కం. వాతాపీల్వలు లసియెసి, భ్రాతలు బ్రహ్మఘ్ను లిచటఁ ♦ బ్రబలిరి దేవా
రాతులు మున్నొక్కఁ డప్పుడు, జాతిధరాములరూప ♦ సంపద వెలయన్. ౧౬౮

బ్రహ్మఘ్నులు = బ్రాహ్మణులఁజంపువారు, దేవారాతులు = దేవతలకు విరోధులు, రాక్షసులు, జాతిధరాముల = పుట్టువుచే బ్రాహ్మణులగువారి, రూప సంపద = ఆకార లక్ష్మీ.

తా త్ప ర్య ము

పూర్వ మొకప్పుడు వాతాపి ఇల్వలుఁడను సోదరులు బ్రాహ్మణవేషములు ధరించి బ్రాహ్మణులను జంపుచుండిరి.

ఉ. శ్రాద్ధము నేఁడు రండు ద్విజ ♦ సత్తములారి యటంచు నెంతయున్
శ్రద్ధ నటించి సంస్కృతము ♦ సం బిలుచుచు గృహమందు సర్వముఁ
సిద్ధ మటంచు మేషముగఁ ♦ జేసి నిజానుజు బ్రదుంచి యిల్వలుం
డద్ధరణీసురర్షభులకు ♦ నా పలలంబె భుజింపఁ బెట్టుచున్. ౧౬౯

వారేవిధముగ బ్రాహ్మణులను జంపుచుండిరో యది యిందు వివరింపఁబడును.

శ్రాద్ధము = పితృకార్యము, శ్రద్ధతోఁ జేయఁబడినది శ్రాద్ధము. అనఁగాఁ పైతృకకర్మమున శ్రద్ధ ప్రధానము, అదిలేకుండిన వది నిష్ఫలము, ద్విజసత్తములారా= బ్రాహ్మణశ్రేష్ఠులారా! నటించి= శ్రద్ధలేకున్నను నున్నవారివలె నటించి, సంస్కృత భాషయందు, దీనినలన బ్రాహ్మణులు సంస్కృతమునే మాటలాడుచుండిరనియు వీఁడు సంస్కృతము మాటలాడుటచే వీఁడు నిజమైన బ్రాహ్మణులని వారు మోసపోవఁగారణము కలిగెననియు నెఱుంగునది. ఇది తీర్థీయ వ్యాఖ్యానుసారము. గోవింద రాజీయమున 'వ్యాకరణ సంస్కారహీనా వాచం' అని కలదు. అప్పుడు వ్యాకరణ దోషములేక మాటలాడఁబడిన తెనుఁగు అపభ్రంశమునుకూడ సంస్కృతమే కాఁగలదు. అవి మాటలాడిన మునులు మోసపోదురా !

తా త్ప ర్య ము

ఇల్వలుఁడను వాఁడు బ్రాహ్మణవేషము వేసికొని బ్రాహ్మణులయొద్దకుఁ బోయి యీదినము మాయింట శ్రాద్ధము, మీరు నిమంత్రణమునకు రండని సంస్కృతముతోఁ బిలుతురు. సంస్కృతమునఁ బిలిచిన కారణముచే వాఁడు నిజమైన బ్రాహ్మణుఁడని వారు మోసపోయి యంగీకరించుచుండిరి. వాఁడు తెనతెమ్మని మేకఁగాఁజేసి చంపి వండి యా మాంసము బ్రాహ్మణులకుఁ బెట్టుచుండెను.

పూర్వకాలమున శ్రాద్ధాదులందు బ్రాహ్మణులు మాంసము భుజించుచుండిరి. దానియందలి చెడుగుణమును ఇటువంటి మోసమును దెలిసికొని దానిని నిషేధించిరి.

ఇట్టులే సారాయమువలని దోషమెఱిఁగి శుక్రాచార్యులు సారాయము త్రాగుట నిషేధించెను.

దేవతార్థమని యెంత సమాధానము చెప్పినను ఆత్మార్థ మనుభావము వీని యందు నిశ్శేషముగ సమయదు. ఆత్మార్థ మనుభావము లవముండినను హింసా దోషము తప్పదు. కావున మాంసభక్షణము మానుటే యెవరికైన శ్రేయస్కరము. తమోగుణభూయిష్ఠులు భుజింపవచ్చును. ఇంకను గొన్ని జన్మములు క్రూర మృగ ములవలె నుండవచ్చును. క్షుద్రశక్తులకుఁ దప్ప దక్కిన దేవతలకు మాంసము నివేదింపరాదు. శక్తులకైను మాంసము నిషేధించుటే శ్రేయస్కరము.

తే. కుడిచి కూర్చుండి కడుపులుబ్బదువుకొనెడి, ధరణిసురులను గాంచి వాతాపి రమ్మ
టంచుఁ బిలుచును వాతాపి ♦ యంతలోన, వారిపొట్టలు వ్రచ్చి తా♦వచ్చు వెలికి.

కుడిచి = తిని, ధరణిసురులను = బ్రాహ్మణులను.

తా త్ప ర్య ము

వారు నోరారఁ దిని పొట్టలు తడుపుకొనుచుఁ గూర్చుండఁగానే యిల్వలుఁడు వాతాపీ! రమ్మని, అని పిలుచును. వాఁడు పిలువఁగానే మాంసగూపమున వారి కడుపులోనున్న వాతాపి వారిపొట్టలు పగులఁజీల్చుకొని వెలికివచ్చును. ఆ బ్రాహ్మణులు చచ్చిపడుదురు. వారిని వారిరువురు పీఁకితిందురు. ఈక్రమని కడుపులోని కచుని వలె వాతాపి గండీనని విద్యచే మరల బ్రతికెనని యూహింపవలయును.

కం. ఈ విధముగఁ గ్రవ్యాదులు,చే వేలకొలంది విప్ర♦శేఖరు లెల్లన్
జావుం గూరి రగస్త్యుఁడు, దేవతి లర్థింప వారిఁ దీర్చెన్ మహిమన్. ౧౨౧

క్రవ్యాదులచే = రాక్షసులచే, (క్రవ్య + ఆదులు = మాంసముఁ దినువారు), అర్థింపన్ = కోరఁగా, మహిమన్ = తన ప్రభావముచే.

తా త్ప ర్య ము

ఈ ప్రకారము రాక్షసులచే వేలకొలఁది బ్రాహ్మణులు చచ్చిరి. అప్పుడు దేవతలు ప్రార్థింపఁగా నగస్త్యుఁడు వారిని దన తపఃప్రభావముచే సమయఁజేసెను.

మ. కలశీసూనునకున్ నిమంత్రణము ప♦ల్కన్ వార లచ్చోట్ల యం
ట్లుల కానిండని దోగి సర్వమును గు♦ప్పన్ మెక్కి హస్తోదకం
బుల నుంపన్న మటంచు నీయఁగొ నె న♦మోదంబుతో నంత ని
ల్వలుఁ డోతమ్ముఁడ! యన్న భ్రాతపయి నే♦లా భ్రాంతి రక్షోధవా. ౧౨౨

కలశీసూనునకున్ = కలశమునం దుదయించినవానికి నగస్త్యునకు (ఉత్తర కాండము ౧౧౦-౪ పద్యము చూడుఁడు.) హస్తోదకంబులన్ = ఉత్తరాపోశనమునకు నీళ్లు, ఆమోదంబుతోన్ = సంతోషముతో, అన్నన్ = అని పిలువఁగా, ఆపోశనజల మొకరియ్య వలయును గాని తానై తీసికోరాదు.

తా త్ప ర్య ము

ఒకనాఁడు వీరు అగస్త్యునకు నిమంత్రణము చెప్పఁగా నాయన యంగీకరించి భోజనమునకుఁ బోయి సర్వము భక్షించెను. అంతయు నయిన తరువాత 'అస్తు సంపన్నం - సుసంపన్న మని చెప్పి శ్రాద్ధము ముగించినతరువాత నిల్వలుండు వాతాపి యని పిలిచెను. అప్పు డగస్త్యుఁడు 'నీతమ్మునిమీఁద రాక్షసాధమా యింకను నేలరా భ్రాంతి. నీతమ్ముఁడు జీవించియున్నాఁడని తలఁచితివా? నీ భ్రాత ప్రేతమైన సంగతి యెఱుఁగవా?'

కం. నా కడుపునఁబడి వెడలఁగ, బూకా సాధ్యంబు? వాఁడు ♦ మేపాకృతితో
నా కుక్షినిబడి జీర్ణం, బై కాలునివురముఁ జేరె ♦ నది యెఱుఁగవుగా. ౧౨౩

మేపాకృతితో = మేకరూపముతో, కుక్షిని = కడుపునందు, కాలునిపురము = యముని పట్టణము.

తా త్ప ర్య ము

నా కడుపునఁ బడి మరల వెలికివచ్చుటకు మీకు సాధ్యమగునా? నీ తమ్ముఁ డెక్కడనున్నాఁడో చెప్పెద వినుము. మేకయై నా కడుపులోఁబడి జీర్ణమై యముని పట్టనమునకుఁ బోయినాఁడు. ఇది నీకుఁ దెలియలేదుగదా.

చం. అని చిఱుసవ్వడిం బలుక ♦ నాతఁడు భ్రాతృవధం బెఱింగి హృ
న్మని పటురోషవేగమున ♦ నమ్మునిముఖ్యుని హింసచేయఁ బూ
నిన నగలాధదృష్టులను ♦ నీఱుగఁ జేసె ఘటోద్భవుండు చ
య్యన నలమాఁసోదరుని ♦ యాశ్రమ మియ్యది చుమ్ము లక్ష్మణా. ౧౭౮

భ్రాతృవధ బు = తమ్ముఁడు చంపఁబడుట, అనలాధదృష్టులను = అగ్నిహోత్ర ముతో సమానమగు చూపులచే, నీఱుగ = బూడిదగ. ఘటోద్భవుండు = అగస్త్యుఁడు, చయ్యన = త్వరితముగా.

తా త్ప ర్య ము

అని మందహాసముతోఁ బలుకఁగా దన తమ్ముఁడు చచ్చెనని తెలిసికొని యిల్వలుఁడు కోపముతో హుమ్మని యగస్త్యునిఁ జంపఁ బ్రేరేపించఁగా నమ్మని నిప్పులు గ్రక్కుచూపులచే నతని భస్మము చేసెను. అట్టి మహిమగలవాని తమ్ముఁ యాశ్రమ మిదే లక్ష్మణా!

భారతంబున నీ చరిత్ర మిట్లు వనపర్వంబునఁ జెప్పఁబడినది. అగస్త్యుఁడు ధనార్థియై మువ్వురు రాజులఁ యాచించెను. మువ్వురు ధనములేనివారై ధనవంతుఁడని పేరుపడిన యిల్వలునొద్ద కాయనను బలుచుకొనిపోయిరి వాఁడు వాతాపిని జంపి కూరఁగా జేసిపెట్టఁగా రాజులు భయపడి తినరైరి. అగస్త్యుఁడు తిని వాతాపిని లోపలనే జీర్ణింపఁజేసికొని హతునిఁజేసెను. ఇల్వలుఁ డదియెఱిఁగి భయపడి వారు వచ్చిన కార్యంబడుగ నగస్త్యుఁడు ధనార్థులమై వచ్చితిమని చెప్పి యీ రాజులకుఁ దనకుఁ గావలసినంత ధన మిప్పించుకొనిపోయెనుగాని యిల్వలుఁ డారాటము పట్టఁ జాలక వారిని వెంబడించి చంపఁబోఁగా హుంకారముచే నగస్త్యుఁడు వానిని వధించెను.

చం. అనునెడఁ బ్రోద్దుగ్రుంకు సమ ♦ యు బరుషుం గృతసాంధ్యుఁడై మునీం
ద్రునిఁ గని మ్రొక్కి యాతఁ డిడు ♦ తోరపుమూలములక్ ఫలంబులం
గొని యట రేయి పుచ్చి రఘు ♦ కుంజరుఁ డర్కుఁడు దోఁప మానితో
ననియె మహాత్మ నీకృపను ♦ హాయిగఁ బుచ్చితి మిందు రాతిరిక్. ౧౭౯

ప్రోద్దు = ప్రబ్ధశబ్దభవము, నగస్యుఁడు, కృతసాంధ్యుఁడై = సంధ్యవార్చిన వాఁడై - తోరపుమూలములక్ = విస్తారములైన వేళ్ళను గడ్డలను.

తా త్ప ర్య ము

ఇట్లు చెప్పుచుండు సమయంబున సూర్యుఁ డస్తమించు సమయము కాఁగా సాయంసంధ్యవార్చి యా ముసీశ్వరుఁడు దండిగ నిచ్చిన ఫలములను మూలములను దనివిదీర భుజించి యా రాత్రి యచ్చటఁగడపి రామచంద్రమూర్తి సూర్యుఁడు కాన రాఁగా ముసీంద్రునిజూచి మహాత్మా! నీ దయవలన రాత్రి యిచ్చట సుఖముగాఁ గడపితిమి.

ప్రొద్దుగ్రుంకుసమయం బగుడుఁ అనుటచే సాయంసధ్య యర్ధాస్తసమయ ముస వార్వవలయుగాన నట్టి సమయమయ్యె నని భావము.

క౦. మీ యన్నను గనుఁగొనఁగాఁ, బోయెద మాజ్ఞ ప్తియేఁ త ♦ పోధన యనుడుఁ
జేయుం డటు లని యాసతి, యీయఁగ మును విన్న త్రోవ♦నేగుచు వారల్. ౧౨౬

ఆజ్ఞ ప్తియే = ఆజ్ఞ యిచ్చెదరా.

తా త్ప ర్య ము

మీ యన్నను దర్శించుటకై పోయెదము, ఆనతిచ్చెదరా యిన నటులే చేయుండు, పోయిరండని సెలవీయఁగా సీతా రాములక్ష్మణులు పూర్వము సుతీక్ష్ణుఁడు చెప్పఁగా వినిన త్రోవ బట్టిరి.

సీ మంజులవంజుల ♦ పుంజముల్ సూచవీ, కుంజముల్ బిల్వని ♦ కుంజములును
సాలంబు లుత్తాల ♦ తాలంబులును సుని, వారముల్ చిరిబిల్వ ♦ వారములును
సుందరతిందుక♦బృందముల్, కుందముల్, మధుపా త్తమధుపూర్ణ ♦ మధుకములును
సునుహోహారామల ♦ సుమనోవరాకల, నాగమతతులు పు ♦ న్నాగములును

తే. దిమిళపనసలు బహువిహం♦గమసమూహ
కలకలాంచితములు నైన ♦ శ్రీస్థిరుహాములు
కరికరాకృష్టములు కపి ♦ కంపితములు
గనులపండువుగాఁగ గ ♦ న్గొనిరి పనిని. ౧౨౭

మంజుల...పుంజముల్ = మనోహరములగు సశోకవృక్షముల సమూహములును, మాధవీకుంజముల్ = పూలగురివెందతీఁగల పొదలును, నికుంజములు = పొదలును, సాలంబులు = మద్దిచెట్లును, ఉత్తాలతాలంబులు = ఎత్తైన తాటిచెట్లును, నివార ముల్ = ఆపేరి వృక్షవిశేషములును, చిరిబిల్వవారములును = కానుగు తోఁపు లును, సుందర...బృందముల్ = అందములగు తుమ్మికి సమూహములును. కుందముల్ = మొల్లతీఁగలును, మధుప...మధుకములును = తుమ్మెదలచే, ఆత్త = గ్రహింపఁ బడిన, మధు = తేనెచేత, పూర్ణ=నిండిన, మధుకములును = ఇప్పచెట్లును, సుమనో హర = మిగుల నింపైనవియు, అమల=నిర్మలములు నగు, సుమనఃవర = మంచి వాసనగల, ఆగమ = వృక్షముల, తతులు = సమూహములు, పున్నాగములు= సుర పొన్నలు, తిమిళ...పనసలు=తిమిళవృక్షములు, పనసచెట్లు, తెనుఁగున కుశ, దర్భ

పనస, వీనికి మువర్ణికమురాము. కిరి...ఆకృష్టపాలు=ఏనుఁగుల తొండముచే నీడ్వఁబడినవి. కపికంపితములు = క్రోఁతులచే నూఁగులాడింపఁబడినవి.

తా త్ప ర్య ము

మనోహరములైన యశోకవృక్షముల సమూహములును, బండిగురివెందల పొదలును, మా రేడు తోఁపులును మద్దులును నెత్తైన తాటిచెట్లును, నివారములును, కానుగు తోఁపులును, అందములైన తుమ్మికిచెట్ల గుంపులును, మొల్ల తీఁగలను తుమ్మెదలచేఁ బొందఁబడిన తేనెతో నిండిన యిప్పచెట్లును, మిగుల మనోహరములయిన శ్లేష్మాతకములయి పూలుగల చెట్లును, సురపొన్నలును, తిమిశవృక్షములు, పనస చెట్లు అనేకములగు పక్షుల గుంపుల కోలాహలధ్వనులచే మనోహరములగు వృక్షములును, ఏనుగుల తొండములచే లాగఁబడినవియుఁ క్రోతులచే నూఁగులాడింపఁబడినవి యు నగు చెట్లను గన్నులపండువుగా వారా వనమందుఁ జూచిరి.

కం. తనవెనుకను గనుదాపునఁ, జనుదెంచెడి లక్ష్మణునకు ♦ జనవరుఁ డనియెన్
గనతివె స్నిగ్ధదళంబుల, ఘనశాంతమృగద్విజాళిఁ ♦ గావున నిటకున్. ౧౭౮

స్నిగ్ధదళంబుల = నునుపైన యాకులను, ఘనశాంత మృగద్విజావళిన్ = మిగుల శాంతిగల జింకలను పక్షులను.

తా త్ప ర్య ము

తనకు వెనుకగ మిగుల సమీపమున వచ్చుచున్న లక్ష్మణుఁజూచి శ్రీరామచంద్రమూర్తి యిట్లనియె లక్ష్మణా! చూచితివా? యిచట నాకులు తపసులు నీళ్లు పోసి పెంచుటచే నునుపులైయున్నవి. జింకలు పక్షులు మిగుల శాంతిగుణము గలవై యున్నవి.

వెనుకవచ్చు పిన్నవారు పెద్దలదాఁటిపోరాదు గనుక లక్ష్మణుఁడు వెనుక ప్రక్కగఁ గేవలము సమీపమునసే వచ్చుచుండెను. అడవియందలి మృగముల వలెఁ బక్షులవలెఁగాక మునిమాహాత్మ్యముచే నందలి మృగములు పక్షులు కూడ శాంతముల్లై యదరు బెదరు లేక యున్నవి. ఈ కారణముచే వీరు అగస్త్యుని యాశ్రమ ప్రదేశము పొలిమేర జొచ్చిరని భావము.

—♦ శ్రీరాముఁడగస్త్యాశ్రమంబుఁ జూచుట. ♦—

తే అనతిదూరంబునంద మహాత్ము నాశ్రమంబు గల దందు నిజమహిమంబు పేర్మి
నవనియందు నగస్త్యవిఖ్యాతిఁగాంచి,నట్టి మౌనీశ్వరుండుండునార్యవినుత. ౧౭౯

అనతిదూరంబునంద = సమీపమందే. అగస్త్యవిఖ్యాతి = అగస్త్యుఁడను కీర్తి, అగ + స్త=పర్వతము నణఁచుటచే నగస్త్యుఁడను పేరు పొందెనని యర్థము, అగం=పర్వతం, స్త్యతి = స్తభ్నాతి ఇతి అగస్త్యః అగః = కుంభః తత్రస్థానః సంభూతః, ఇది అగస్త్యః.

అగస్త్య, అగస్తి, అగస్త్యుని పేర్లు. ఈయన జన్మమును బట్టి యీయనకుఁ గుంభోద్భవుఁడు, కుంభోద్భవుఁడు, ఘటోద్భవుఁడు కలశీనూనుఁడు లోనగు పేర్లు గలవు. చర్యలఁబట్టి పీతాబ్ధి, వింధ్యదమనుఁడు అను పేర్లు గలవు. ఈయన భార్య పేరు లోపాముద్ర. ఆమెకు కౌశీతకి, వరప్రద యనియుఁ బేర్లు గలవు. రామాయణ కాలమున వింధ్యునకు దక్షిణమునఁ గుంజరపర్వత మీయన వాసస్థానము.

తాత్పర్యము

లక్ష్మణా! యిచ్చటికి సమీపమందే తన మహిమచే నగస్త్యుఁడని ప్రసిద్ధి గాంచిన మునీశ్వరు నాశ్రమ ముండును.

తే. ప్రాజ్యధూమాకులవనంబు ♦ శ్రాంతలోక
సుఖదమును జీరమాలికా ♦ సుందరంబు
శాంత మృగయూథయుతము ని ♦ తాంతరమ్య
విహగనాదిత మయి యది ♦ వెలసెఁ గంటె. ౧౪౦

ప్రాజ్యధూమాకులవనంబు=ప్రాజ్య=అధికమైన, ప్ర + ఆజ్య = నేతియొక్క. ధూమ=పొగచేత' ఆకుల = నిండిన, వనంబు = అడవికలది, విశేషముగ నాజ్యాహుతులవలన వెలువడిన పొగలచే నిండినవనము, శ్రాంత = గాసిపడిన, లోక = సమూహమునకు, సుఖదము = సుఖము నిచ్చునది. చీరమాలికాసుందరంబు = ఆరవేసిన నారచీరల వరుసలచే నందమైనది. శాంత=అదరు, బెదరు, పైపడి పొడువవచ్చుట, యిటువంటి గుణములులేని మృగసమూహముచేఁ గూడినది, నితాంత = మిక్కిలి, రమ్య = మనోహరమైన, మృగ=పక్షులచే, నాదితము=ధ్వని గలదిగాఁ జేయఁబడినది, విలసెత్ = ప్రకాశించుచున్నది.

తాత్పర్యము

ఈ వనము విశేషముగ హోమధూమముచే నిండియున్నది. బడలినవారు విశ్రమింపఁదగియున్నది. నారచీరల వరుసలచే నందమైనది. శాంతమైన మృగసమూహములు గలది. మిగుల రమ్యము లగు పక్షులధ్వని గలదియై ప్రకాశించుచున్నది. కావున నిది ఋష్యాశ్రమములలోఁ జేరిన భూమియే.

కం. ఈపుణ్యాం డీ దిక్కును, ప్రాపించిన మొదలు శాంతి ♦ పరులై యసురుల్
లోపలఁ దటతట మన వెఱి, చూపులఁ జూచెదర కాని ♦ చూపరు సూడుఁ. ౧౪౧

సూడుఁ = విరోధము.

తాత్పర్యము

ఈ పుణ్యాత్ముఁ డీ దక్షిణదిక్కును జేరినపిమ్మట రాక్షసులు క్రూరస్వభావము మాని భయమున గుండెలు కొట్టుకొన బెదరుచూపుల దూరమునుండి చూచుచుండుదురే కాని ఋషుల సమీపించి విరోధించి హింసింపరు.

అనఁగా వారివారి యనికిపట్టులందే వారుండి యచ్చటికి వచ్చినవారిని నశు చులుగా నుండువారిని భక్షింతురు. ఈయన వచ్చినది మొదలు అంతకు ముందుండి నంత రాక్షసోపద్రవము లేదు.

ద్రావిడభాషాత్పరోత్పత్తి కగస్త్యుఁడే కారణమందురు. ఆ భాషయందు నగస్త్యునిపేర గ్రంథములు గలవు. అగస్త్యవైద్యము దక్షిణమునఁ బ్రసిద్ధి. ద్రావిడము శాపదుష్టము.

తే. ఇమ్మునీశ్వరు పేరిట ♦ నెసఁగుఁ గాదె, దిక్కు- దక్షిణ మితనిని ♦ దేశమునను
దీవ్రకరుని నిరోధింపఁ ♦ దివిరి వింధ్య, శైల మిప్పటికిని నుండు ♦ నేల నంటి. ౧౪౨

తీవ్రకరుని = సూర్యుని.

తా త్ప ర్య ము

దక్షిణదిశ అగస్త్యుదిశ యనియొకదా పేరొందినది. సూర్యుని నడ్డగింపఁ బూనిన వింధ్యపర్వత మీమాత్రం యాజ్ఞచే నేలతోపాఱైనది.

సూర్యుఁడు మేరుపర్వతమునకుఁ బ్రదక్షిణము చేయనేల ? నాకేల చేయ రాదు. దానికంటె నేను గతి,-వనా యని వింధ్యపర్వతము మేరువుపై ననూయ వహించి సూర్యుఁడు తన్నుఁ జుట్టివచ్చునట్లు చేయవలయును అని సూర్యమండల మెత్తున వింధ్య మూరక పెరిగి సూర్యునిమార్గ మరికట్టెను. దానివలన సూర్య చంద్ర నక్షత్రముల ప్రయాణము సాగక రాత్రిపగలు తాఱుమాఱయ్యెను. వైదిక కర్మములకు హానికల్గెను. దేశమున క్షోభ జనించెను. అప్పుడు దేవతలు అగస్త్యుని ప్రార్థించిరి. అప్పు డాయన యుత్తరమునుండి దక్షిణమునకు బయలుదేరి వింధ్య పర్వతమార్గమున వచ్చి వింధ్యపర్వతమును పర్వతోత్తమా! నేను ముసలివాఁడను, నా భార్య లోపాముద్ర స్త్రీ. నినుదాఁటి మేము దక్షిణము పోఁజాలము. కావున మాకు శ్రమములేకుండ నణఁగుమా యని ప్రార్థించెను. ఆయన కోరినట్లు చేయ కున్న శపించునను భయముతో నాయన నడచిపోవ ననుకూలపడునట్లు వింధ్యము నేఁతోపా టయ్యెను. ఆయన దాఁటివచ్చి మరల నేను వచ్చువఱకు నీ విట్లే యుండు మనెను. మరల నగస్త్యుఁడు త్తరము పోనులేదు, వింధ్యము పెరుఁగను లేదు.

సీ. దీర్ఘాయువైన యా♦దీప్తతేజుని యాశ్రమమును వినీతజనస♦మంచితంబు
ఈ జగదర్చితు ♦ నెలమి సేవించిన, మనకు శుభంబులు ♦ మొనయఁగలవు
ననవాసశేషంబు♦దినము లీతనిఁ గొల్చి, యిందయుందము మహా♦నందముగను
సిచట గంధర్వాది♦నిచయ మీ మితభోజిఁ, బర్యుపాసించును ♦ భక్తితోడ

తే. శతుఁడు కల్లరి కూళ నృ♦శంసకుండు, కామవృత్తుండు నిట ప్రదు♦ష్కరుఁగఁ జాలఁ
డమరయతిపతంగనా♦గాదు లిచట, నలరు ధర్మైకనిరతి నియ♦తాశనముల. ౧౪౩

దీర్ఘాయువు = చాలఁగాలము జీవించువాఁడు, దీప్తతేజుని = ప్రకాశించు బ్రహ్మవర్చస్సు గలవానిని, వినీతజన = అణఁకువగల జనులచే, సమంచితంబు=ఒప్పు

నది. జగదర్చితుఁ = ప్రపంచముచేఁ బూజింపఁబడువానిని, నిచయము = సమూహము, మితభోజి = మితముగా భుజించువాఁడు. పర్యుపాసించును = మిగుల సేవించును, శఠుఁడు=వంచకుఁడు, కల్లరి=అసత్యమాడువాఁడు, కూళ=క్రూరుఁడు, నృశంసకుఁడు = ఘాతకుఁడు, కామవృత్తుండు = స్వేచ్ఛానుసారము నియమములకు లోబడక వర్తించువాఁడు. సురలు = దేవతలు, యక్ష = యక్షులు, పతంగ=గరుడాది పక్షిజాతులు, నాగాదులు=నాగజాతికిఁ జేరిన పాములు మొదలైనవి, ధర్మ్యాశ్రితి = ధర్మమునందే ప్రీతిగలవై, నిమిత్తాశనములక = ఆహారనియమముగలవై, అలరుఁ = సంతోషించును.

తాత్పర్యము

ఈయన చిరకాలముగ జీవించియుండువాఁడు. ఈ తేజోవంతుని యాశ్రమమందఱు వినయవంతులు భయభక్తులు గలవారు. ఈయనను వీరు వారనక లోకమునందలి యెల్లవారు సేవింతురు. కావున మనము సేవించిన మనకును శుభమగును. మనము వనవాసము చేయవలసిన పదునాలుగే ఁడ్లలోఁ గడచిపోయినకాలము పోను మిగిలిన కాల మీయనను గొల్చి యీ యాశ్రమమందే సంతోషముతో నుందము. ఈయన యాహారనియమము గలవాఁడై యల్పాహారముతో నుండువాఁడు కావున నీయనను గంధర్వులును గుంపులైవచ్చి భక్తితోఁ సేవించిపోవుచుందురు. ఉప్పునీళ్ళలోని చేప మంచినీళ్ళలో బ్రతుకలేనట్లు వంచకుఁడు అసత్యవాది క్రూరుఁడు ఘాతకుఁడు స్వేచ్ఛావిహారి యీ యాశ్రమమందు బ్రతుకలేఁడు. దేవయక్షపతంగాదులు కూడ నీ యాశ్రమమందు నాహారనియమముగలవై యీ కారణమున నిర్మలమనస్సులు గలవై ధర్మమందే ప్రీతిగలిగి వర్తించును.

క. ఈ యెడ సిద్ధులు తమతమ, కాయంబులు విడిచి సూర్య ♦ కల్పద్యుతి వై
హాయసమానములను నవ, కాయంబులఁ దాల్చి దివికి ♦ గనునించి రయా.౧౧౨౯

సిద్ధులు=యోగసిద్ధులు, సూర్యకల్పద్యుతి = సూర్యకాంతితో సమానమైన కాంతిగలవారై, వైహాయస యానములను = దేవతావిమానములపై, నవకాయంబులను = క్రొత్త దేహములను, దివికి = స్వర్గమునకు, గమనించిరి = పోయిరి.

తాత్పర్యము

ఇచ్చటఁ దపస్సుచేసిన యనేకులు తమ తపస్సిద్ధిచే దేహములు వదలి సూర్యతేజముగలవారై విమానములమీఁద దేవలోకమునకుఁ బోయిరి.

క. ఇందలి భూతావళిచే, వందితులయి దేవతలు ధ్రు ♦ వంబుగ నిడుమున్
బృందారక యక్షత్వము, లందంబుగ రాజ్యభోగ ♦ మైశ్వర్యంబుల్. ౧౧౩౦

భూతావళిచే = జీవుల సమూహముచే, వందితులయి = నమస్కరింపఁబడినవారై, వానికి దేవత్వము, యక్షత్వము, రాజ్యభోగము, ఐశ్వర్యము దీర్ఘకాలమనుభవింపనిత్తురు.

తా త్ప ర్య ము

ఇచ్చటి ఋషులుమాత్రమే కాదు. ఇతర భూతములును నిచ్చటికి వచ్చుచుఁ బోవుచున్నవి. దేవతలను దర్శించి వారిని స్తుతించి నమస్కరించుటచే దేవతలు వారికిని, దేవత్వము యక్షత్వము రాజ్యభోగము ఐశ్వర్య మనుగ్రహింతురు.

క్రం. వచ్చితి మాశ్రమమునకుఁ గచ్చరితా నీవు మున్ను ♦చని జానకి నే
వచ్చటలు విన్నవింపును, చెచ్చెరఁజను మన్న నట్ల ♦చేయుచు నతఁడుఁ. ౧౨౬

తా త్ప ర్య ము

లక్ష్మణా ! అగస్త్యుని యాశ్రమమునకు రానేవచ్చితిమి. నీవు ముందుగఁ బోయి నేను జానకి వచ్చియున్నామని విన్నవింపుము. త్వరగాఁ బొమ్మనిన నాయన యట్లులే చేయుము,

౧౨-వ సర్గము. శ్రీరాముఁడగస్త్యునకుఁ దనరాకఁ దెలుప లక్ష్మణుఁబంపుట.

శ్లో. ఆశ్రమపదంబునం జొచ్చి ♦యుచట నున్న, కలశసంభవుశిష్యుని ♦ గాంచి పలికె
దశరథునిపెద్దకొడుకు సీ♦తాధవుండు, రామచంద్రుండు చనుదెంచె ♦ రమణితోడ.
౧౨౭

తా త్ప ర్య ము

ఆశ్రమప్రదేశము ప్రవేశించి యచ్చటనున్న యగస్త్యశిష్యునిఁ జూచి యయ్యా ! దశరథమహారాజు పెద్దకొడుకు సీతాదేవి భర్త శ్రీరామచంద్రమూర్తి భార్యతోడ మునిదర్శనార్థమై వచ్చినవాఁడు.

సీతాదేవి నేను వచ్చినారమని చెప్పుమనుటచే నీవాలోచించు రావణ వధకుఁ గావలసిన కారయిత్రి, కర్త యిరువురము వచ్చితిమని చెప్పుమని భావము.

అగస్త్యుఁడు తక్కిన ఋషులు సీతారాములను బంచవటిఁజేర్చిన కారణ మదియె కదా.

క్రం. మునిదర్శనార్థముగ; రామునితమ్ముఁడ లక్ష్మణుండ ♦ మునివర నన్నుఁ
వినవే హితుఁడఁ భక్తుఁడ, ననుకూలుఁడ నతని గొల్తు ♦ ననవరతంబుఁ. ౧౨౮

తా త్ప ర్య ము

ఆ రాముని తమ్ముఁడను, నా పేరు లక్ష్మణుఁ డందురు. నే నాయనకు హితుఁడను భక్తుఁడను అనుకూలుఁడను, ఎల్లవేళల నాయనను సేవించువాఁడను, మా పేరు నీవు వినలేదా, హితుఁడు=మేలుకోరువాఁడు, ఇట్టివాఁడు పూజ్యులవిషయమునఁ బ్రేమగల వాఁడై యుండవలయును. ఇట్టివాఁడు భక్తుఁడు. వీడు అనుకూలకార్యములు చేయు తెలివిగలవాఁడై యుండవలయును. అట్టి యానుకూల్యము నాయంనుగలదని భావము. అనుకూలస్య సంకల్పము ప్రాతికూలస్య వర్జనమాగదా పరిసన్నుని లక్షణము.

క. సనయంబున జనకుని యా, జ్ఞను వనములఁ జొచ్చితిమి ప్ర ♦ శస్తచరిత్రా
ముని వరుఁ గనుగొనఁ గోరెద, మనఘాత్మక విన్నవింపు ♦ మా మాటలకల్.

సనయంబుగ = నీతితోఁ గూడినట్లు.

తా త్ప ర్య ము

జనకాజ్ఞఁ బాలింపవలయు నన్ననీతి ననుసరించి యడవులకు వచ్చినారము. మిగులఁ గొనియాడఁబడిన చరిత్రముగల మీ గురువును అగస్త్యమునీంద్రుని దర్శింపఁ గోరెదము. మేము వచ్చుట యాయనకుఁ దెలిపి పుణ్యము కట్టుకొమ్ము. అనఘాత్మక యనుటచే నిది సమయముగాదు, మరల రా పో యనవల దని భావము.

చం. అనఘుఁడు వల్లె యంచు నతఁ ♦ డగ్నిగృహంబును జొచ్చి యత్తపో
ధనుఁ గని మ్రొక్కుచున్ దశరథ ♦ పార్థివపుత్రులు రామలక్ష్మణుల్
వనజదళాక్షి సీతయును ♦ వచ్చినవారలు నీదు సేవకై
మనవియొనర్పుమీ యనిరి ♦ మౌనివరా! ముద లేదిఁ? నావుడున్. ౧౯౦

వల్లె=ఇది యంగీకారమును సూచించుపదము, సరి-అగ్నిగృహంబును జొచ్చి= ఆ సమయమునకు నగస్త్యుఁడు హోమముచేయుచున్న ప్రదేశమును బ్రవేశించి, ముదల = ఆజ్ఞ.

తా త్ప ర్య ము

అని లక్ష్మణుఁడు చెప్పఁగా నట్లులే చేసెద నని హోమగృహమందున్న యగస్త్యునిఁజూచి నమస్కరించి తిపోధనా! దశరథరాజకుమారులు రామలక్ష్మణులు సీతయు నీసేవకై వచ్చియున్నారు. వారిట్లు నీతో మనవిచేయుచునున్నారి. మీ రేమందురో యాజ్ఞ. తోడుకొనివత్తునా?

—♦ శ్రీసీతారామలక్ష్మణు లగస్త్యాశ్రమంబులోనికిఁ బోవుట. ♦—

ఉ. భాగ్యము! రామచంద్రుఁ డిట ♦ వచ్చెనె యిన్నిదినాల కేని, యీ
యోగ్యచరిత్రు రాకఁ గయి ♦ యుల్లమునం దొగిఁ గాచి యుంటి, స
మ్యగ్యుతిథక్రి వారలను ♦ నాదట సత్కృతిఁ దన్ప ముచ్చరిఁ
భోగ్యవిధిఁ జనంబునను ♦ బొమ్మిట దోడ్కొని రమ్మి శిష్యుఁడా. ౧౯౧

ఆదట = ప్రీతితో, సత్కృతిఁ = సత్కారముచే, తప్పఁ = తృప్తులఁజేయుటకు, జవంబునను = శీఘ్రముగా.

గురువును జూడవచ్చి నపుడు నమస్కారము, వెడలిపోవునపుడు నమస్కారము చేసినట్లు చెప్పుటచే నది శిష్యధర్మమని యెఱుఁగునది.

తా త్ప ర్య ము

ఔరా! నాయదృష్టము. ఇన్నాళ్ళకైనను రాఘవేంద్రమూర్తియిచ్చటికివచ్చెను గదా! అంతియే చాలును. సాధుయోగ్యమైన నడవడిగల యాయన యెప్పుడు

వచ్చునా యని యెదురుచూచుచుంటిని. ఆ మువ్వురను బూర్ణభక్తితో భోగ్యమైన విధముగా గౌరవింపవలయును. పొమ్ము, శిష్యుఁడా యిచటికిఁ దోడ్కొనిరమ్ము.

దీని వాస్తవార్థము: జొరా నాయదృష్టము. నాళంబైవత్తమై గర్వలోకశరణ్యుఁడైన శ్రీరామచంద్రమూర్తి సీతాలక్ష్మణులతో గొప్ప వ్యాధిచేఁ బీడింపఁబడువాని యొద్దకు వైద్యుఁడు వచ్చినట్లు దీర్ఘకాలమునకు నన్నుఁ జూడవచ్చెనా ? ఏమి నా భాగ్యము. శ్రవణానంద మనుభవించితి నని మహేశ్వరతీర్థీయము.

ఉ. వారిని లోను రం డనక ♦ వల్వని జా గొనరించి తే లనక్
గూరిమిభక్తి నాతఁడును ♦ గొబ్బున మ్రొక్కి ససంభ్రమంబుగన్
జేరి సుమిత్రపట్టి ! రఘు ♦ శేఖరుఁ డిచ్చట నున్నవాఁడొ యే
లేరుఁడు మీర లన్న మహి ♦ దేవకుమారునితోడ నాతఁడున్. ౧౨-౩

వల్వనిజాగు = అనావశ్యకమైన యాలస్యమును, ససంభ్రమంబుగన్ = తత్తఱపాటుతో, ఏలేరుఁడు = రండు, మహిదేవకుమారునితోడ = బ్రాహ్మణబాలునితో.

తాత్పర్యము

అనావశ్యకమైన యాలస్యమేలచేసితిని. సీతారామలక్ష్మణులను పేర్లు వినఁగానే వెంటనే లోపలికిఁ బిలుచుకొనిరావలెనా ? నీవు రానుపోను యింతకాలము వ్యర్థము చేసి వారిని వాకిట నిలువఁబెట్టవలయునా ? వారు మనవాకిట నిలువవలసినవారా ? యనఁగానే శిష్యుఁడు గురువునకు నమస్కరించి తత్తఱపాటుతోఁ బరువునఁ బోయి లక్ష్మణా ! ఱేఁడీ రామచంద్రమూర్తి ? రండు మీరు అని చెప్పఁగా నా బ్రాహ్మణకుమారునితో లక్ష్మణుఁడు.

చం. వెలుపల వచ్చి యందు రఘు♦పేరుని జానకిఁ జూపెఁ జూపినన్
సలలితరీతి మౌనివచ♦నంబులు శిష్యుఁడు చెప్పి రాము న
స్ఖలితవిధిన్ బహూకృతునిఁగా నొనరించిన వాసు ప్రోది జిం
కల నలువంకలం గనుచుఁ ♦ గ్రన్నన లోనికిఁ బోవు చయ్యెడన్. ౧౨-౩

అస్ఖలితవిధిన్ = లోపములేని విధముగా, బహూకృతునిఁగాన్ = గౌరవింపఁబడినవానినిగా, నలువంకలన్ = నాలుగు ప్రక్కలందు, క్రన్నన = త్వరగా.

తాత్పర్యము

వెలుపల వచ్చి యా విప్రబాలునకు రామచంద్రమూర్తిని సీతను జూపెను. ఆయనయు మునిచెప్పిన మాటలు వారికిఁ జెప్పి వారిని శాస్త్రవిధానము చొప్పున గౌరవించెను. వారును నాలుగుప్రక్కలనుండు సాకుడుజింకలఁ జూచుచు శీఘ్రముగ లోపలికిఁ బోవుచు నక్కడ.

సీ. పరమేష్ఠిస్థానంబు ♦ పావక శ్రీవిష్ణు, శక్రదివాకర ♦ స్థానములును
బద్మారిస్థానంబు ♦ భగునిస్థానంబును, ధనదు ధాత విధాన ♦ స్థానములును

ననిలునిస్థాన మ ♦ నంతుని స్థానంబు, గాయత్రిస్థానంబు ♦ గడచిపోవ
వసువులస్థానంబు ♦ వరుణునిస్థానంబు, స్కందుని ధర్ముని ♦ స్థానములును
తే. ననెడి పూజాప్రదేశముల్ ♦ గనుచుఁ బోవ, శిష్యపరివృతుఁడై ముని ♦ శ్రేష్ఠుఁడు
దనకు నెదురఁ దేరఁగ ♦ ననుజుఁ జూచి, కంటె వచ్చెడివాఁడె యఁగస్త్యమౌని.

దేవపూజాగృహమునందు శ్రీరామచంద్రమూర్తి చూచిన అగస్త్యుఁ డర్చించు దేవతలస్థానములు చెప్పుచున్నాఁడు. వీని నన్నిటిని దాఁటి యగస్త్యుని జూడఁ బోయెను' అని యేవనిన, పరమేష్ఠిస్థానము = బ్రహ్మస్థానము, పావక = అగ్ని హోత్రునియొక్క. శక్ర=ఇంద్రుని, దివాకర=సూర్యుని, పద్మారి = చంద్రుని, ధనద=కుబేరుని, అనిలుని = వాయువుయొక్క, అనంతుని = శేషునియొక్క, స్కందుని = కుమారస్వామియొక్క, శిష్యపరివృతుఁడు = శిష్యులచేఁ జుట్టఁబడినవాఁడు.

తా త్ప ర్య ము

బ్రహ్మస్థానము (ఇచట స్థానమునఁగా బ్రహ్మను ఆవహింపఁజేసి పూజించు ప్రదేశము) అగ్నిస్థానము శ్రీ విష్ణుస్థానము, ఇంద్రునిస్థానము, సూర్యస్థానము' చంద్ర స్థానము, భగునిస్థానము, కుబేరస్థానము, ధాతస్థానము,విధాతస్థానము,వాయుస్థానము ఆదిశేషునిస్థానము, గాయత్రీస్థానము దీనిని దాఁటిపోవ వసువులస్థానము, వరుణుని స్థానము, కుమారస్వామిస్థానము, ధర్మునిస్థానము అను పూజాప్రదేశములు చూచుచుఁ బోవుచుండఁగా శిష్యులతోఁగూడి యగస్త్యుఁ డెదురుగరాఁగా నాయనఁ జూచి శ్రీరామచంద్రమూర్తి లక్ష్మణునితో లక్ష్మణా ! యావచ్చుచున్నాఁడే, యాయనయే యగస్త్యుఁడు.

ఈ స్థానములందు శివునిపేరుగాని రుద్రుని పేరుగాని లేదు. దీనివలన శివుఁడు పూజార్హుఁడుగాఁడని గోవిందరాజభాష్యమునం దిట్లు వ్రాయఁబడినది.

బ్రహ్మ–అగ్ని–విష్ణు–మహేంద్రుఁడు–వివస్వంతుఁడు – సోముఁడు – భగుఁడు, కుబేరుఁడు–ధాత–విధాత – వాయువు–అనంతుఁడు – గాయత్రి – వసువు – వరుణుఁడు–కార్తికేయుఁడు, ధర్ముఁడు వీరు పదునేడుగురు దేవతలు 'యోవైస ప్తదశ' యను నను వాక్యమునఁ జెప్పఁబడిన పదునేడక్షరముల దేవతలు, యజ్ఞశీలుఁడైన మునిచే బూజార్థము వీరు ప్రతిష్ఠితులు. అని తెలియఁదగు. ఇందుఁ బూజ్యులగు దేవతలందు రుద్రునిపేరు చెప్పఁబడమిని నాయన యపూజ్యుఁ డని చెప్పఁబడెను. ఇప్పుడు కొంద ఱాయనను బూజచేయుట తామసశాస్త్రముల ననుసరించి యని గ్రహించునది.

దీనికిఁ బత్యుత్తరముగఁ గాఁబోలు నప్పయదీక్షితులవారు,

ఇచట గంధర్వాదినిచయ మీమితభోజిఁ
బర్యుపాసించును భక్తితోడ
అమరయక్షపతగనాగాదు లిచట
నలరు ధర్మైకరతి నియతాశనముల

నని (౧౯-3-వ) ముందే చెప్పఁబడియుండుటచే నిచట స్థానములని చెప్పఁబడిన దేవత లగస్త్యుని నుపాసింపవచ్చినవారే. శివుఁడు వీరికంటె గొప్పవాఁడగుటచే రాలేదు. అని సమాధానము వ్రాసిరి. ఆక్షేప మెంత బాగున్నదో సమాధానమంత బాగు గనేయున్నది. ఇందు శివుని పేరు చెప్పనంతమాత్రమున సర్వత్ర సర్వజనులకు శివుఁ డపూజ్యుఁ డనరాదు. ప్రపన్నులు భక్తులేకభక్తులు అనన్యభక్తులుకావున ముముక్షువు లొక్కభగవంతు నారాధించుటే తగును. ఆ కారణముచే నితర దేవతలఁ దూలనాడ రాదు. పాంచరాత్రసంహితలందే సంకర్షణావతారము రుద్రుఁడని యున్నది. శ్రీ భాగవతమందే వైష్ణవులందు శంభునివలె పురాణములందు భాగవతము శ్రేష్ఠమని చెప్పఁబడెను. దేనికిఁ గొఱగాని వైష్ణవనామధారి బాహ్యవేషయుక్తుఁడే పూజ్యుఁ డైనచో వైష్ణవసత్తముఁడని తామే చెప్పి శివుఁడెట్లు పూజ్యుఁడుగాఁడు? అట్లు చెప్పుట భాగవతాపచారముకాదా. తల చుట్టము తోఁక పగయన్నట్లు స్కందుఁడు పూజ్యుఁడైనచో నాయఁ తండ్రియేలగాఁడు? శ్రీవైష్ణవులు స్కందుని కుబేరుని వరుణుని బూజించుచున్నారా. వీరేయగస్త్యునకుఁ బూజ్యులైనపుడు శివుఁడేల పూజ్యుఁ డయ్యెను. 'యో వాఁదో అగ్నౌ యో అప్సుయ ఓవధీషు యోఽగ్రో విశ్వా భువనావివేశ తస్మైరుద్రాయ నమోఅస్తు' అని వైష్ణవులు చెప్పుచున్నారా లేదా? అగ్నిత్రితామహాం రుద్రరూపమ్మని చెప్పుచున్నారా లేరా? 'త్ర్యంబకం యజామహే' యనుచున్నారాలేదా. కావున శ్రీవైష్ణవులు శివుని భూషింపకుండినఁ బోనిండు, దూషింపరాదు.

సృష్టిస్థిత్యంతకరణాత్, బ్రహ్మవిష్ణు శివాత్మికామ్
స సంజ్ఞాం యాతి భగవాన్, ఏక ఏవ జనార్దనః॥

భగవంతుఁడగు జనార్దనుఁడొకఁడే సృష్టిస్థితిలయములు చేయ బ్రహ్మ విష్ణు శివనామములం బొందుచున్నాఁడు (వి. పు. ౧-3-౬౭.)

స ఏవ సృజ్యస్సచ సర్గకర్తా సఏవ పాత్యత్తిచ పాల్యతేచ॥ ఆయనయే సృజింపఁ బడుచున్నాఁడు సృజించుచున్నాఁడు రక్షించుచున్నాఁడు హరించుచున్నాఁడు పాలిం పఁబడుచున్నాఁడు. ఇట్టి ప్రమాణము లనేకములు గలవు. కార్యాంతరమునకే వేషాంతరము వేయఁగానే తత్త్వజ్ఞులు గౌరవింపఁదగదా? సర్వం విష్ణుమయం జగత్తని చెప్పిడి వైష్ణవసత్తమందు గడ్డిపోచనైన ద్వేషింప సందుగలదా? శివునందు మోక్ష ప్రదత్వము లేకుండునుగాక, పూజ్యత లేకపోలేదు.

దీక్షితులవారి సమాధానము సరిగాదు. ముప్పది మూఁడుకోట్ల దేవతలు నగస్త్యు నారాధింపవత్తురేని కర్మకాండప్రకార మనువాకమునఁ జెప్పఁబడిన పదు నేడుగురికే స్థానములు కల్పింపనేల? తక్కినవారి గతియేమి? అగస్త్యుఁడు నిత్య మర్చించు దేవతలపేర్లు చెప్పఁబడెనుగాని యాయనను గొల్వవచ్చినవారి పేర్లు చెప్ప బడలేదు. ఈ పద్యమునందలి సోమ శబ్దమునకుఁ జంద్రుఁడని చెప్పక శివుఁడని

చెప్పిన నవరేమి చేయఁగలరు? ఇందలి యగ్నిశబ్దమునకు 'అగ్ని ర్ర్ర్

తే. తాను దొలుదొల్తఁ గూర్చుండి ♦ తత్త్వవేది
యంజలి ఘటించి గూర్చున్న ♦ యమలధర్మ
కోవిదుని రాముఁ గనుఁగొని ♦ కూర్మిమీఱి
నిట్లు లనియెను ధర్మంబు ♦ లెఱుకపడఁగ. ౧౯౨

తత్త్వవేది = జీవాత్మ పరమాత్మల విషయమైన యథార్థజ్ఞానము గలవాఁడు. అమలధర్మకోవిదుని=నిర్మలధర్మమందుఁ బండితుని. కోవిదుఁడు=కోవిదుఁడు, బ్రహ్మజ్ఞానముకలవాఁడని యర్థము. నిర్మలధర్మజ్ఞానము బ్రహ్మజ్ఞానమేకదా.

తాత్పర్యము

ఆత్మతత్త్వముఁదెలిసిన యగస్త్యుఁడు తాను ముందుఁగూర్చుండి యావలఁ దన యనుమతిపై నంజలి జోడించి కూర్చుండిన నిర్మలధర్మజ్ఞానమందుఁ బండితుఁడైన శ్రీరామచంద్రునిఁ జూచి కూర్మితో వానప్రస్థ గృహస్థధర్మములు తెలియ నిట్లు పలికెను

శ్రీరామచంద్రమూర్తి యమలధర్మకోవిదుఁడని చెప్పుచు మరల నాయనకు ధర్మ ముపదేశింపఁ బ్రయత్నించుట వ్యర్థశ్రమము గదా యను సందేహము రావచ్చును. ఈ చెప్పబోవు ధర్మము రామునకుఁ జెప్పినను వాస్తవమున సీత నుద్దేశించి చెప్పెడు మాటలే. రాఁబోవు రావణవృత్తాంతము దెలిసి హెచ్చరించుచున్నాఁడు అటుగాకున్నను దెలిసినవారికైనను వారిమేలు కోరువారు హితముపదేశింపవలయును.

కం. ఎఱుకగలవారికైనను । గఱుపకతక్కఁ రుచితప్రకారములెల్లన్ ।
గొఱలు హితు లట్లగుట సం । దఱియును జెప్పంగవలయుఁ దగియెడు బుద్ధుల్॥

భార. విరాట ౧-౧౧౩.

కం. హోమంబు సలిపి యతిథికి. శ్రీమహితార్ఘ్యమిచ్చి ♦ సేవింపఁగ నే
నామెయిఁ జలుపని తపసి ని, జామిషమును గూటసాక్షి ♦ యటు లట మెక్కున్.

నిజామిషమును=తన మాంసమును, కూటసాక్షి = మోసపుసాక్ష్యము చెప్పువాఁడు, కూటము=మోసము, అటన్=పరలోకమందు, ఆ మెయిన్=ఆ విధముగా;

తాత్పర్యము

హోమము గావించి యతిథికి నావల నర్ఘ్యమునిచ్చి యాయనను సేవింప వలయును. ఆ విధముగఁ జేయని వానప్రస్థుఁడు పరలోకమందు మోసపుసాక్ష్యము చెప్పినవానివలె తన మాంసమును దానే తినుచుండును.

నయజ్ఞైర్దక్షిణావద్భి, ర్వహ్నిహోత్రపురస్సరైః
గృహీ స్వర్గ మవాప్నోతి, యథాచాతిథిపూజనాత్ ॥
తస్మా త్సర్వప్రయత్నేన గృహస్థోఽతిథిమాగతమ్
ఆహార శయనాద్యేన విధివత్ప్రతిపూజయేత్ ॥

అతిథిపూజచేత గృహస్థుఁడుపోవు స్వర్గలోకమునకు దక్షిణలతోడ యజ్ఞములు చేసినవారు, అగ్నిహోత్రముల సేవించువారు పోఁజాలరు. కావున సర్వవిధముల గృహస్థుఁడు తన యింటికిఁ వచ్చిన యతిథిని నాహారము నిచ్చియు శయ్యనమిచ్చియు యథావిధి పూజింపవలెను.

ఇష్ట్వోవా యదివా ద్వేభ్యో, మూర్ఖః పండిత ఏవవా
స ప్రాప్తో వైశ్వదేవాంతే, సోఽతిథిః స్వర్గసంక్రమః ॥
చోరశ్చైవాథ చండాలః, శత్రుర్వా పితృభూతుకః
దేశకాలేతు సంప్రాప్త, స్సోఽతిథి స్వర్గసంక్రమః ॥ పరాశరః.

తన మిత్రుఁడుగాని శత్రుఁడుగాని మూర్ఖుఁడుగాని పండితుఁడుగాని వైశ్వదేవము కడపటవచ్చినేని వాఁడే యతిథి. వాఁడు స్వర్గము నొందఁజేయును.

దొంగగాని చండాలుఁడుగాని శత్రువుగాని తండ్రిని జంపినవాఁడుగాని సరియైన వేళయందుఁ బ్రదేశమందు వచ్చినేని వాఁడు అతిథి. వాఁడు స్వర్గము నొందఁజేయును. 'ద్విషంతం నైవ భోజయేత్' వగవాని కన్నము పెట్టరాదనునది యదేశకాలముల వచ్చినవాని విషయము.

అశ్వమేధమందు,

దూరాద్ధ్వగం శ్రాంత మనుప్రజంత, దేవాశ్చసర్వే పితరోగ్నయశ్చ
తస్మిన్ద్విజే పూజితే పూజితాస్స్యుః దితేసిరాశా అపి తే ప్రయాంతి ॥

దూరము నడచి బడలినవానివెంట దేవతలెల్లరు పితరులు అగ్నులుకూడఁ బోదురు. కావున నాతని బూజించినవారు దేవతలనెల్లఁ బూజించినవారగుదురు. వారు నిరాశులైపోయిరా దేవతలును బోదురు.

అతిథి ర్యస్య భగ్నాశో, గృహా త్ప్రతినివర్తతే
స తస్మై దుష్కృతం దత్వా, పుణ్య మాదాయ గచ్ఛతి ॥

అతిథి యెవనియింట నాశ చెడినవాఁడై యాదరింపఁబడకపోవునో వాఁడు తన పాప మతని కిచ్చి యతని పుణ్యమును దీసికొనిపోవును.

శూద్రోవా ప్రతిలోమోవా యది శ్రాంతః క్షుధాతురః
భోజయే త్తం ప్రయత్నేన, గృహ మభ్యాగతో యది ॥ హారీతుఁడు.

బడలి యాఁకలిగొని యింటికివచ్చిన యభ్యాగతుఁడు శూద్రుఁడైనను, ఎక్కువ జాతి స్త్రీయందుఁ దక్కువజాతివానికిఁ బుట్టినవాఁడైనను వానికి నన్నము పెట్టవలెను. ఇది వామండులుగానివారి విషయము. పాషండః పతితోవాపి, క్షుధార్తో గృహ మాగతః। నైవదద్యా త్తపక్వాన్న, మామమేవ ప్రదాపయేత్ ॥ పాషండుఁడు గాని పతితుఁడుగాని ఆఁకలిగొని యింటికివచ్చినేని వానికిఁ బక్వాన్నము పెట్టరాదు, ధాన్యము పెట్టి పొమ్మనవలెను.

నపృచ్ఛే ద్బ్రోత్రచరణా, నస్వాధ్యాయా నచశ్రుతమ్
చిత్తే విభావయే త్తత్తి దేవోయం సముపస్థితః॥
అభ్యాగతో జ్ఞాతపూర్వం, అజ్ఞాతోఽతిథి రుచ్యతే॥

అతిథిని నీగోత్రమేమి నీమూత్రమేమి నీవేమి చదివితివి ఏమి వింటి వని యడుగ రాదు. దేవుఁడే యావిధముగ వచ్చినాఁడని యెంచవలెను. ముందు తెలిసినవాఁడు అభ్యాగతుఁడు. పూర్వపరిచయములేనివాఁడు అతిథి.

పాషండినో వికర్మస్థా న్బైడాలికవ్రతా న్శఠా న్
హైతుకాం బకవృ త్తీంశ్చ, వాఙ్మాత్రేణాపి నార్చయేత్॥

పాషండులను కర్మహీనులను పిల్లివలె వ్రతమును బూనినవారిని కపటులను హైతుకులను బకధ్యానము చేయువారిని మాటలచేనైన నాదరింపరాదు.

నష్టశౌచే వ్రతభ్రష్టే, విప్రే వేదవివర్జితే
దీయమానం రుదత్యన్నం కిం మయా దుష్కృతం కృతమ్॥

శుచియగు నాచారము వదలినవారికి వ్రతభ్రష్టులకు వేదమువదలిన బ్రాహ్మణునకు, నన్నము పెట్టితిమేని యయ్యో! వీని కడుపులోనికిఁ బోవుట కెంతపాపము చేసితినో యని యన్న మేడ్చును.

వేదవిద్యావ్రతస్నా తే, శ్రోత్రియే గృహమాగతే
క్రీడంత్యోషధయ స్సర్వా, యాస్యామి పరమాం గతిమ్॥

వేదవిద్యయందు స్నాతుఁడైన శ్రోత్రియుఁడు ఇంటికి వచ్చెనేని పరమగతి మాకు లభించునని యా యింటిలోని ధాన్యము సంతోషముతో నృత్యము సలుపును. బృహస్పతి.

భోజనార్థంచ స్వేవిప్రః కులగోత్రేణ నివేదయేత్
భోజనార్థం హి తే శంస వాంతాశీ త్యుచ్యతే బుధైః॥

భోజనార్థము వచ్చిన బ్రాహ్మణుఁడు తన కులగోత్రములు చెప్పరాదు. అట్లు చెప్పెనేని వాఁడు క్రక్కిన కూడు తినినవాఁడగును.

ఇది పూర్వకాలమునఁ జెల్లును. ఈ కాలమున నీచజాతివారునును బ్రాహ్మణుల మనియే వచ్చి మోసగించుచున్నారు. కావునఁ బరీక్షింపక విడువరాదు.

దేవపూజానంతరము గోదోహనమాత్రకాల మతిథి యభ్యాగతికిఁ గాచి యుండవలెను. గోదోహన మనఁగా ఆవును పాలుపిండునంతకాలము.

గోదోహనమాత్రే మధ్యాహ్నేఽతిథి ర్యత్ర తిష్ఠతి అపూజిత ఆసీత॥ శంఖుఁడు॥ నాడి కాయా శ్చతుర్భాగం గోదోహం ప్రవదే బుధాః॥ గడియలో నాలుగవభాగము గోదోహనకాల మని చెప్పఁబడును. అనఁగా ఆఱునిమిషములు అతిథి అభ్యాగతులకై కాచి యుండి ఆలోపల రాకేని భుజింపవచ్చును.

వైశ్వదేవకృతం పాపం, భిక్షురేకో వ్యపోహతి
నభిక్షుణా కృతం పాపం, వైశ్వదేవో వ్యపోహతి॥

అని యుండుటవలన వైశ్వదేవమునకు ముందు భిక్షువు వచ్చినేని యతనికి ముందు పెట్టవలయును. వైశ్వదేవము చేయకున్నను దోషములేదు. అయినను, ఇది ఏకపాత్రపక్వవిషయము. రెండు మూడు పాత్రములలో నన్నము చేయఁబడియుండి నేని వైశ్వదేవము చేయవలయును. ఇది యతివిషయము. కూటసాక్ష్యము చెప్పిన వానికిఁ బ్రాయశ్చిత్తము ముందొకచోఁ జెప్పఁబడెను.

ఉ. రాజవు సర్వలోకనికరంబులకీవు మహారథుండవున్
భ్రాజితధర్మమూర్తివి విరాజితకీర్తివి సూనృతోక్తివిన్
బూజకుఁ బూర్ణయోగ్యుఁడవు పూజ్యుఁడ వెచ్చటి కూర్మివింద వై
యోజ దలిర్ప మాకు సుకృతోదయ మింతకు నొందఁ గల్గునే. ౩౦౦

అతిథిగా వచ్చిన యథార్థ మనుష్యు నాదరించినచే యెంతో మహాఫలము చెప్పఁబడుచుండ నిక నీవంటి యతిథి నాదరించినఁ గలుగు ఫలమునకు మేరలేదను చున్నాఁడు. సర్వలోకనికరంబులకున్ = సమస్త జనసమూహములకు, 2 అనంతకోటి బ్రహ్మాండములకు, నీవు రాజవు = భర్తవు, పతివి 'పతిం విశ్వస్యస్య' యని శ్రుతి చెప్పు చున్నదికదా! మహారథుండవు = గొప్ప వీరుఁడవు, 2 మహోత్సాహుఁడగు గరుత్మంతుని వాహనముగాఁగలవాఁడవు. భ్రాజితధర్మమూర్తివి=(1) ప్రకాశించు ధర్మమే యాకారముగా గలవాఁడవు, 2 లోకశిక్షార్థమై ధర్మముల ననుష్ఠించువాఁడవు, విరాజిత కీర్తివి=1 ప్రకాశించు కీర్తిగలవాఁడవు, 2 పరమాత్ముఁడ వని ప్రసిద్ధికీర్తిగన్న వాఁడవు 'విశ్వతశ్చక్షురుతవిశ్వతోముఖో విశ్వతోబాహురుతవిశ్వతస్పాత్' నానా. ర॥ వి. అనఁగా పరమాత్మకుఁబోలు. 'రామపదేనాసౌ పరబ్రహ్మాభిధీయతే' యని యుగస్త్యవాక్యమేకదుగదా! మాన్యమూర్తివిక్ = 1 పూజింపఁదగినరూపము గలవాఁడవు, 2 యోగులకు ధ్యానింపఁదగిన యాకారముగలవాఁడవు. పూజకు = సర్వవిధపూజ్యకర్మములకు, పూర్ణయోగ్యుఁడవు = పూర్ణముగఁ దగినవాఁడవు, కొందఱు దేవతలు కొన్నిటికే యోగ్యులు, నీవన్నిటికి యోగ్యుఁడవు, ఏ దేవతలకుఁ జేయుపూజ నీపూజయేకదా! 'ఇష్టాపూర్తం బహుధా జాతం జాయమానం విశ్వం బిభర్తి భువనస్యనాభి' యనుశ్రుతి యిటఁ బ్రమాణము, భూమిప = 1 రాజా, 'శ్రీశ్చతే లక్ష్మీశ్చ పత్న్యౌ' యన్నట్లు శ్రీభూదేవులకుఁ బతియైనవాఁడవు. కూర్మివిందవు = ప్రియాతిథివి, సుకృతోదయము= పుణ్యఫలానుభవారంభము, ఇంతకున్ = ఇంతకంటె.

తాత్పర్యము

సమస్త ప్రపంచమునకు నందలి జనులకు నీవే ప్రభుఁడవు. నీవే మహారథుఁడవు. నీవే మూర్తీభవించిన ధర్ముఁడవు. విశేషముగఁ బ్రకాశించు కీర్తిగలవాఁడవు, సౌరవింపఁదగు నాకారము గలవాఁడవు. ఎంతటి పూజకును బూర్ణముగఁదగినవాఁ

డవు, భూపతివి. ఇట్టి నీవు ప్రియాతిథివై వచ్చితివి. ఇంతకు మించిన పుణ్యఫలోదయము మఱియొకటి గలదా?

క. అని ఫలమూలసుసంబులు, తనివి చనఁ వారి కిచ్చి ♦ తదనంతర మా
జనకసుతాధవునకు ముని, ఘనచాపాక్షయశరాదిఁ ♦ గనిపించి యనెన్. ౪౦౧

ఫలమూలసుసంబులు=పండ్లు, వేళ్ళు, పూలు, తనివి=తృప్తి, ఘన = గొప్పది యగు, చాప = విల్లు, అక్షయశరాది=తఱుఁగని బాణములు గల యంబులపొదులు, కనిపించి = చూపించి.

౧౯౭ వ పద్యంబున బూర్ణతుష్టి గలుగ భోజనమిడినట్లు చెప్పఁబడెను. ఇచ్చట ఫలమూలము లిచ్చునట్లు మరలఁ జెప్పఁబడెను. ఇది సీతా దేవికని యెఱుంగునది. భర్తలతోడ భార్యలు భుజింపరాదుగనుక నప్పు డామె భుజింపలేదు. స్త్రీలు పురుషులేకపంక్తి భుజింపరాదు.

తాత్పర్యము

అని యీ ప్రకారముచెప్పి వానికిఁ గడుపునిండఁ బండ్లను వేళ్ళను పూలను దినిచ్చి యావల శ్రీరామచంద్రమూర్తికి నొక గొప్పవిల్లు అక్షయబాణములు తూణీరములు చూపించి యిట్లనియె.

—♦ అగస్త్యుఁడు శ్రీరామునకు వైష్ణవాయుధంబులు సమర్పించుట. ♦—

సీ ఈ దివ్యమహనీయ ♦ హేమమణీభూషి, తాసమవిష్ణు శ ♦ రాసనంబు
సృష్టిలో మల విశ్వ ♦ కర్మచే నీ శర, రాజ మమోఘంబు ♦ రవినికాశ
మబ్జజదత్త మీ ♦ యక్షయ్యసాయక, ములు శితబాణ సం ♦ పూర్ణ తూణు
లనఘ సువర్ణాంచి ♦ తాసియుఁ గోశంబుఁ, బాకారిదత్తముల్ ♦ భానుతేజ
ఆ. యీశరాసనమున ♦ నింద్రవిరోధుల, సంగరమునఁ జంపి ♦ శార్ఙ్గధన్వి
జయముఁగొనియెఁ జుమ్ము ♦ శరములు నవ్వియు, యసియుఁ దరకసంబు ♦ లవియ రామ.

దివ్య= దేవలోకసంబంధమైన, మహనీయ = పూజింపఁదగినదియై, హేమమణీభూషిత = బంగారుచేతను మాణిక్యములచేతను నలంకరింపఁబడినదియు, అసమ = సమానములే, శరరాజము = శ్రేష్ఠమయినబాణము, అమోఘంబు = వ్యర్థము పోనిది, రవినికాశము=సూర్యునితోసమానమైనది, అబ్జజదత్తము=బ్రహ్మచే నీయఁబడినది, అక్షయ్యసాయకములు = క్షయముగాని బాణములు, శిత=పదునైన, బాణ = బాణములచే, సంపూర్ణ=నిండిన, తూణములు=పొదులు, సువర్ణాంచితాసియు=బంగారు పిడిచేఁ బ్రకాశించు కత్తియు, కోశంబు = ఒరయును, పాకారిదత్తము = ఇంద్రునిచే నీయఁబడినవి, భానుతేజ=సూర్యునికాంతివంటి కాంతిగలవాఁడా, శార్ఙ్గధన్వి=విష్ణువు, అసి = కత్తి, తరకసంబులు = అంబులపొదులు.

ఇది వైష్ణవధనుస్సు అని చెప్పుటచేఁ బరశురామునిసలన శ్రీరామచంద్రమూర్తి గ్రహించిన ధనుస్సును అప్పుడు వరుణునిచేతి కిచ్చెను. అదియే యిప్పు డిందు

వరుణునిచే నుంచఁబడి ఖడ్గాదివఘ్నకై రామచంద్రునకు మ్రొల నీఁబడినది. బ్రహ్మదేవుఁ డిచ్చినది బాణసమూహము. బాలకాండమున సంక్షేపరామాయణమందు ౧౧౧-వ పద్యము నైంద్రధను వనుట ఛత్రిన్యాయమున ననియొఱుంగవలయును.

తాత్పర్యము

దేవసంబంధమై, పూజ్యమై, బంగారు రత్నములచే నలంకరింపఁబడినదైన యసమానమైన యీ విష్ణుధనుస్సును విశ్వకర్మ నిర్మించెను. ఈ బాణసమూహము వ్యర్థముగఁ బోవునదికాదు. సూర్యుని కాంతివంటి కాంతిగలది. ఇది బ్రహ్మచే నీయఁబడినది. ఈ యక్షయబాణములు పదునైన బాణములతో నిండిన యమ్ములపొదులు, బంగారు పిడిగల కత్తియు దానియొరయు నింద్రుఁ డిచ్చినవి. సూర్యతేజా! యీ వింటిచే విష్ణుదేవుఁడు రాక్షసులను యుద్ధమందుఁ జంపి జయముగొనెను. ఈ బాణములు, కత్తి, పొదులు ఆయన యుద్ధమం దుపయోగించినవే.

ఆ వఱుల జయము నీకు ♦ వజ్రినివ్రజంబును, గొనినభంగి వీనిఁ ♦ గొను మటంచుఁ
దద్వరాయుధముల ♦ దశరథసుతరత్న, మున కొసంగి యిట్లు ♦ లనియె నుతియు

వజ్రి = ఇంద్రుఁడు, వరాయుధములు = శ్రేష్ఠములయిన యాయుధములు.

తాత్పర్యము

నీకును జయము గలుగుటకు నింద్రుఁడు వజ్రంబును గ్రహియించినట్లు వీనిని గ్రహింపు మని యాశ్రేష్ఠము లయిన యాయుధములను శ్రీరామచంద్రమూర్తి కిచ్చి మఱియు నిట్లు చెప్పెను.

వజ్రి వజ్రమువలెఁ గొను మనుటచే నీసొత్తు నీవే గ్రహింపుము. నీసొత్తు నీకిచ్చుటకు నేనెవ్వఁడను, అని భావము.

—♦ ౧౩-వ సర్గము. అగస్త్యుఁడు శ్రీరామునితో సల్లాపంబు లాడుట ♦—

శా. రామా! లక్ష్మణ! ప్రీతి సమ్మదము నా ♦ రంగంటి భూపుత్రితో
బ్రేమ న్నన్నగ మీరు వచ్చుటను, దా ♦ రిక్ గాసిపాలైతి రీ
రామారత్నముఁ జూడ వ్యక్తముగ వి ♦ శ్రాంతిన్ మనం గోరెడిన్,
భూమీశాత్మజ కోమలాంగి వ్యసనం ♦ బుం గాన దెప్పట్లునన్. —౧౦౪

తాత్పర్యము

శ్రీరామచంద్రా! లక్ష్మణా! మీరు సీతాదేవితోడ నన్నుఁజూడవచ్చుటచే మిక్కిలి సంతోషించితిని. మీరు త్రోవనడచుటచేఁ జాల బడలినారు. ఈ స్త్రీరత్నము సీతాదేవి స్పష్టముగ బడలిక పాపుకొన మనస్సునఁ గోరుచున్నది. ఏలన నీమె రాచకూఁతురు. సుకుమార దేహము గలది. ఎన్నఁడు కష్టపడినదిగాదు.

ఉ. అట్టి సుకుమారి కష్టనిచ ♦ యంబుల కెల్లను నాటవట్టులై
నట్టి వనంబులన్ ధవుని ♦ యండలి నిట్టలమైనభక్తిచే

నిట్టలు వచ్చి దుష్కరము ♦ నీమె ఘటించెను, గాన నీమె కే
ట్టిబ్బు సుఖ మో యట్లు చరి ♦ యింపును సొంపుగ నిందు రాఘవా. ౧౦౫

కుచారి = చిన్నవయస్సుది, ఇప్పటికి సీతాదేవికి ముప్పది సంవత్సరముల వయస్సు, కష్టచయంబులకున్ = కష్టసమూహములకు, ఆటపట్టులు = క్రీడాస్థానములు, నిట్టలము = గాఢము, దుష్కరము = కష్టకార్యము.

తాత్పర్యము

అటువంటి చిన్నవయస్సుది, కష్టసమూహములకెల్లను స్థానమైన యడవులందు భర్తయందుగల గాఢమైన భక్తిచే నీ ప్రకారము వచ్చి యసాధ్యకార్యము చేసిన దయ్యెను. కావున నీవు నుపేక్షలేక యీమె కేది సుఖమో దానినే శ్రీరామచంద్రా! చేయుచుండుము. మీ రిక్కడనే హాయిగా నుండుచున్నను.

క. సృష్టి మొదలొక్కని జగమున, స్పష్టస్త్రీలు పుగిని ♦ సౌఖ్యదశం దా
రిష్టుం డని రంజింతురు, కష్టంబులు సెచ్చెనేని ♦ కడ కీడ్తు రుమా. ౧౦౬

తాత్పర్యము

ప్రపంచము పుట్టినది మొదలు స్త్రీల లక్షణ మేమనుచుమా భర్తృసమ్మ సుఖదశయందుంచినా చయితేమి ప్రియుడడని సంతోషింపజేయుదురు తామును సంతోషింతురు – ఇక కష్టదశ ప్రాప్తించినా వానిని దూరముగా ద్రోచి స్వేచ్ఛగా జరింతురు.

క. మొఱపులు చూచెద్యంబును, గిఱుముఱుము లు ను ♦ కస్తూబిఱుసుక్
నెఱివడి గరుడానిలములు, పఱపును దెఱువలకు నెందు ♦ బ్రకృతిగుణంబుల్. ౧౦౭

నెఱివడి = మిక్కిలి వేగము, తెఱువలకు = స్త్రీలకు.

తాత్పర్యము

మొఱపు లెంత చంచలములో స్త్రీలమనస్సులంత చంచలములు – కఱుకుదనమునం బన్నెసకస్తూరి బిఱుసెట్టిదో వారిహృదయము లట్టివి – ఎన్నిదినాల స్నేహమైనను వారు సమిషమునం దెగఁగోయఁగలరు. ఇక విషయములందుగమనమునందు వేగము వాయువేగము గలవారి మనస్సులు నిందు సేగమునం బరువెత్తును. మొఱపుగల వక్రమైన బుద్ధిని నొకపురుషుఁడుగాఁదని డి నతియొక పురుషుని మీఁదకి మొఱపు మొఱిసినంతలో పూర్వగలం శ్నేహం తెగఁదీయుటయందుఁ బన్నెసకస్తూరితో నటికినట్లే – దయాదాక్షిణ్యములు జ కొంచెము లేకుండును. ఇవి స్త్రీలకుఁ బుట్టువుతోనే వచ్చిన స్వభావగుణములు.

క. ఈ నీ యిల్లాలియడం, గానంగా రాదు దోష ♦ కణమేనియు ని
మ్మానవతి సతీజనస, మ్మానితయ యరుంధతీస ♦ మాన తలంపన్. ౧౦౮

ఇది సాధారణ స్త్రీసముదాయముయొక్క లక్షణము – నీ భార్యయం దిట్టి లక్షణములు లే వనుచున్నాఁడను.

దోషకణము=అల్పదోషము-సతీజన=పతివ్రతాజనులచే, సమ్మానితయు=గౌరవింపబడినదే - పతివ్రతలగువారుకూడ నీకు గొప్ప పతివ్రత యని యీమెను బూజింతురు.

తా త్ప ర్య ము

ఈ సీ యిల్లాలగు సీతాదేవియందు నిట్టిదోష మొకటియైన నల్పమైన లేదు - ఈమి పతివ్రతలచే బూజింపబడినది - ఆ యరుంధతియో యీమెకు సమానురాలు.

ఈ ప్రకారము సీతాదేవి నగస్త్యుడు స్తుతించుట యామె మనస్సును భాతి ప్రత్యమునందు స్థిరపఱచుటకేకాక పరపురుషసాంగత్యము నొల్లక రావణునకు లోపడక చెఱసాలయందు సవయు దేవతాదిస్త్రీలనుగూర్చి చెప్పిన పిపిసి పలుకు సను బుద్ధి యీమెకుఁబుట్టుటకే - ఆమె చెఱ యనుభవించిది యీ యుద్దేశము తోనేకదా.

క౦. ఈ వై దేహియు లక్ష్మణుఁ, డీవును వసియింపఁ గలుగఁ నీ దేశము రా
మా! వితతాలంకృతమై, పావన మగునన్న రామభద్రుఁడు పలికెన్. ౨౦౯

తా త్ప ర్య ము

ఇటువంటి యీ సీతాదేవియు నీ సేవకై స్వార్థము సర్వము త్యజించుచేసిన యీలక్ష్మణుడు, ఇటువంటివారి సేవకు యోగ్యమగు నీవును, నీ దేశమును దండువేసి రామచంద్రా! యిది మిక్కిలి యలంకరింపబడినదై పవిత్రమగును - అని చెప్పగా రామచంద్రమూర్తి యిట్లనెను.

క౦. దారానుజయుక్తుడ నై, ఘోరాటవిఁ దిరుగు నాదుఘోరములు నీకున్
గూరిచె ముద మటుగాన, దారగుణా! నీయుక్తిఁ ధన్యుడ నైతిన్. ౨౧౦

దారానుజయుక్తుడనై=భార్యతోను దమ్మునితోను గూడినవాడనై-ఘోరాటవిన్ = భయంకరమైన యరణ్యమందు.

తా త్ప ర్య ము

భార్యతోను దమ్మునితో భయంకరమైన యడవియందుఁ దిరుగు నాగుణములు నీకు సంతోషము గలిగించే గావున నీ దయచే నేను ధన్యుడనైతి.

ఆ. నీటివలను గలిగి నిండార నడవులు, గలుగు నాశ్రమంబుఁ గరుణ మీఱి
నానతీయవయ్య యచ్చోటఁ గాలంబు, గడుపు నీకు వాఁకి గడపువాఁడ. ౨౧౧

తా త్ప ర్య ము

జలసౌకర్యముగలదై దట్టముగ నడవులుండు ప్రదేశమేదో దానిని దెలుపుము. అచ్చటనుండి వ్రతకాలము దీఱువఱకుఁ గాలముఁ గడపెదను.

క౦. ఇటు రాముఁ డడుగఁగా నొక, త్రుటి యాలోచించి విగత రోషుఁడు పనికెన్
స్ఫుటధీశక్తియుక్తులతో, బటుతరగుణధుర! రాము భద్రా! వినుమా. ౨౧౨

త్రుటి=అల్పకాలము, విగతదోషుఁడు=దోషములేనివాఁడు, స్ఫుట=స్పష్టమైన, ధీరతర = మిగుల ధైర్యముగల, ఉక్తులతో = మాటలతో.

తా త్ప ర్య ము

ఈ ప్రకారము శ్రీరామచంద్రమూర్తి యడుగఁగా నల్పకాల మాలోచించి దోషరహితుఁడగు నగస్త్యుఁడు స్పష్టమై ధీరములయిన మాటలతో మిగుల గొప్ప కల్యాణగుణములు గలవాఁడా! శ్రీరామభద్రా! వినుము.

ఒకత్రుటి యాలోచించి = ఋషీశ్వరులందఱు తోడుదొంగలు - సీతారామలక్ష్మణులను ఎట్టులైనఁ బంచపటిఁ జేర్పవలయునని యందఱు కలసి యాలోచించిన వారే. ఆ కారణముచేతనే దానికి సభోపమున నుండు నగస్త్యాశ్రమమునకుఁ గడపటఁ దెచ్చి చేర్చిరి. కాఁబట్టి స్థలవిషయమై యాలోచింపవలసినది లేదు. ఇఁక నాలోచన యేమనఁగా వీరక్కడఁ జేరినచో వీరికిఁ గష్టములు తప్పవు. రాక్షసులతోఁ బోరు సిద్ధము; సీతాపహరణము సత్యము; దుస్సహదుఃఖానుభవము సత్యము. దీనికిఁ గారణభూతుఁడను నేనె యాదోష మనుభవింపవలసివచ్చునేమోయని యాలోచన. అదియునుగాక యిక్కడనే యుండుమని వచ్చినవాఁడు వేఱొకచోటికిఁ బోయెదనను చున్నాఁడే యేమికారణమ్మున నుండునని యాలోచన.

విగతదోషుఁడు: ఇది దోషముగాదని యీ పదము తెలుపుచున్నది. సీతారామలక్ష్మణులను బంచవటిని జేర్చుటయందు వారు కష్టములపాలై దుఃఖము లనుభవింప వలయునను క్రోధ మగస్త్యునందు లేదు - ఆయనకు స్వార్థలాభము లేదు - అది లోకక్షేమంకరకార్యము - కావున దోషము లేదని తీరుమానించుకొనెను - అదియునుగాక రామచంద్రమూర్తియే యచటకుఁ బోవ నాలోచించినపుడు ప్రేరకత్వముకూడ నగస్త్యునందు లేదు - భగవత్సంకల్పమున కనుకూలుఁడగుటయే కదా భక్తునకుఁ బ్రథమకార్యము.

ఇట్లు దోషములేదని నిశ్చయించుకొని వారికిఁ గష్టము గలిగినను దానివలనఁ జెడిపోవునది యేదియును లేదు. సీతకును భయములేదు. రామలక్ష్మణులకు భయము లేదు. ఒకసంవత్సరము వీరు కష్టపడినఁ గలకాలము లోకము సుఖపడును. అని ధైర్యము తెచ్చుకొని నిస్సందేహవాక్కులతో ధీరుఁడై చెప్పెనని గ్రాహ్యము.

రామభద్రా యనుటలో భద్రశబ్దము మంగళాశాసనము. స్ఫుటతర గుణ భద్ర యనుటలో నీ కల్యాణగుణములే నీకు మేలుకలుగఁజేయును అని హెచ్చరిక.

కం. బహుమూలఫలోదక మై, బహుమృగసంకీర్ణ మగుచుఁ ♦ బంచవటి యనఁ
మహితమగు తెలము సౌఖ్యా,వహ మిట కామడలు రెండు♦వర్తిలు దవ్వై. ౧౧౩

బహుమూలఫలోదకమై = విస్తారముగ మూలములు ఫలములు జలములు గలదై - బహుమృగ సంకీర్ణము=అనేక జంతువులచే వ్యాపించినది, సౌఖ్యావహము= సుఖము గలిగించునది.

తా త్ప ర్య ము

విస్తారముగ మూలములు ఫలములు జలములు గల్గి నానా మృగములచేఁ గూడినదై పంచవటి యను పేరుగల యొక గొప్పస్థల మిచ్చటికిఁ రెండామడదూరమం దున్నది. అది సుఖమైన ప్రదేశము.

కం. చని యట నాశ్రమసంస్థా, పన మొనరించి యీ సుమిత్ర ♦ పట్టియు మీఁగ్
జనకుని వాక్యను నడపుఁడు, చనియెం బెద్దయుఁ ద్వదీయ♦సమయాబ్దంబుల్. ౨౧౪

త్వదీయసమయాబ్దంబుల్=మీరు నియమించుకొనిన గడువు సంవత్సరములు, పెద్దయు=చాలభాగము-౧౨-సంవత్సరములు-చనియెన్.

తా త్ప ర్య ము

మీరు నియమించుకొనిన గడువు పదునాలుగు సంవత్సరములలోఁ జాల భాగము గడచిపోయినది, తక్కినకాలము మీ రచట నాశ్రమము స్థాపించుకొని మీరు దంపతులను లక్ష్మణుఁడును దండివాక్యముఁ బాలింపుఁడు.

కం. ప్రతినను దీరిచి ధరకిం, బతివై సుఖపడెదు రామ ♦ భద్రా! మరలన్
క్షితిపతి యయాతివలెఁ దొలి,సుతుఁ డగు నీచేఁ దరించి♦సుగతిం బడసెన్. ౨౧౫

ప్రతినను = ప్రతిజ్ఞను, క్షితిపతి = దశరథుఁడు, సుగతిన్ = పుణ్యలోకమును.

తా త్ప ర్య ము

రామచంద్రా! నీవు పదునాలుగు సంవత్సరములు వనవాసము చేసెద ననిచేసిన ప్రతిజ్ఞను బూర్ణముగ నెఱవేర్చి రాజవై సుఖించెదవు. నీవు పెద్దకొడు కగుటచే నీ తండ్రి తనకొడుకు యయాతి తనకోరిక నెరవేర్చుకొని సుఖించినటు పుణ్యలోకమును బొందెను.

కం. ఎఱిఁగితి నీవృత్తాంతము, గొఱలెడి దశరథమహీశు ♦ కూరిమిచేతన్
గఱుకొని తపోబలంబున, మతియును నీ లోని తలఁపు♦మార్గముఁగంటిన్. ౨౧౬

తా త్ప ర్య ము

దశరథునిపై నాకుఁగల ప్రేమచే నతనికుమారుఁడవైన నీ చరిత్ర మంతయును నీలోని యాలోచనవిధమును నా తపోబలముచేఁ దెలిసికొంటిని. నే నేమి యాలోచించితి నంటివా. నీ విచ్చటికి వచ్చుచు "వనవాస శేషంబు దినము నీతినిఁ గొల్చి యిందయుందము మహానందముగను" అని చెప్పితివి. ఆ యభిప్రాయము ననుసరించి నేనును మీ రిందు నుండుఁ డంటిని. నీ వా యభిప్రాయము మార్చుకొని 'నీటివలను గలిగి నిండారు నడవులు గలుగు నాశ్రమంబు దెలుపు' మంటివి. ఇక్కడ నుండఁ దలఁచిన వాఁ డేల వేఱొకస్థల మడుగుచున్నాఁడని త్రుటి యాలోచించితిని. నీ యభిప్రాయము దెలిసికొని నేనును మీరు పంచవటికిఁ బొండని చెప్పితిని.

కం. కావున మీ రిట నాతో, నావాసము జేయుఁ డనుచు ♦ ననుమతి యిడియున్
బోవలయుఁ బంచవటి కని, నే వలసెం జెప్ప మీకు ♦ నీరజనే త్రా. ౨౧౭

తా త్ప ర్య ము

ఈ కారణముచే నాతోడ మీరు నివసింపుడని శ్రీలుతఁ జెప్పియు మరలఁ బంచవటికిఁ బొండని మీకుఁ జెప్పవలసివచ్చెను. నీ సంకల్పమునకు నన్యథా నేనేల వర్తింతును.

శా. రామా ! యయ్యది శ్లాఘనీయము, గడుఁ ♦ రమ్యంబు, గోదావరీ
శ్రీమన్నిమ్నగ దాపు, పండ్లు సుమనో ♦ బృందంబు గొల్లల్, ఖగ
స్తోమంబుల్ మృగముల్ మహోద్భవనముఁ గూ ♦ ర్చున్ నిచ్చ, లేకాంత, మెం
తే మోదంబు ఘటించు సీత, కిట కెం ♦ తే దూరముం గాదు నీ. ౧౭

శ్లాఘనీయము = పొగడఁదగినది శ్రీమన్నిమ్నగ = అందమైనది, దాపు = సమీపమందేయున్నది, సుమనోబృందంబు = పూలసమూహము, ఖగస్తోమంబుల్ = పక్షులగుంపులు, నిచ్చలు = సర్వదా, ఏకాంతము = నిర్జనము, ఎంతేఁ = మిక్కిలి.

తా త్ప ర్య ము

శ్రీరామచంద్రా! యది మిగులఁ గొనియాడఁదగిన ప్రదేశము. మిక్కిలి యందమైనది. గోదావరినది సమీపమందే యున్నది. పండ్లు పూలు దండి, పక్షులు మృగములు ఆశ్చర్యము కలిగించుచు, జను లుండినదికాదు, సీతకు మిక్కిలి సంతోషకరముగా నుండును, ఇచ్చటికిఁ బాలదూరమును గాదు.

కం. మీరును జానకితోఁ ద, ద్ధారిణి వసియించి కాచి ♦ తాపసజనముఁ
బేరిమి విహరింపుఁడు చను, దాని నెఱింగింతు నీకుఁ ♦ దర్శ్నలమునకున్. ౧౮

తా త్ప ర్య ము

మీరును జానకితో నా ప్రదేశమం దుండి తపస్వులను రక్షించి గొప్ప పేరు వహించి సంచరింపుఁడు – అచ్చటికిఁ బోవు మార్గముఁ దెలిపెదను.

మీ రా ధారిణి వసియించి యనినఁజాలునే– జానకితోనని యామెను బ్రత్యేకించి చెప్పనేల ? కాచి తాపసజనముఁ =నిర్మనుష్యమైన ప్రదేశము. అందు రాక్షస భూమి అక్కడనుండియే తపస్వులను రక్షింప నెట్లు సాధ్యము ? అక్కడనుండిన 'పేరిమి' యెట్లు గలుగును ? ఇవన్ని యాలోచించి చూడఁ గాఁగల విషయముల నెఱిఁగియే యగస్త్యుఁడు మాట్లాడుచున్నాఁడనుట స్పష్టము.

మ. అదిగో జూడుము యిప్పతోఁపు రఘురా ♦ మా ! కాన నౌ; దాని కా
యుదగాశం జనితేని మట్టి యట డా ♦ యుఁ మిమ్ము, నా పిమ్మటఁ
బొదలుఁ మిట్టుతలంబు నిర్వణము, ద ♦ ద్భూమిం దరింపంగ నం
దొదవుం బ్వాత మొండు, పంచవటి పో ♦ ల్పావ్యం జుమీ చేరువఁ. ౧౯

ఉదగాశ = ఉత్తరపు దిక్కుసంబం – నిర్వణము – నిర్ + వనము = వనము లేనిది – బయలు – తరింపఁగఁ = దాఁటిపోవ – చేరువఁ=ఆ పర్వతసమీపమందు.

తా త్ప ర్య ము

రామచంద్రా ! యిదిగో చూడుము – ఇప్పటిదగ్గరనే కానవచ్చుచున్నది – దానికి త్రక్కుగా బోయిన నొక మట్టిచెట్టు గానవచ్చును. ఆవల మిట్ట ప్రదేశము–చెట్లులేని బయలున్నది. అది దాటిపోయిన నొక పర్వతము గలదు – దాని సమీపమందే పంచవటి యున్నది.

తే. నావుడును ముని కభివాద♦నం బొనర్చి, సెలవుగొని రణవీరులు ♦ సీతతోడ
నుద్ధృతాయుధహస్తులై ♦ యొయ్యఁ జనిరి, పంచవటికిని నిర్దిష్ట♦పథముఁ బట్టి.

అభివాదనము = సాష్టాంగనమస్కారము, రణవీరులు = యుద్ధమునందు పరాక్రమము గలవాఁడు, ఉద్ధృతాయుధహస్తులై = ఎత్తఁబడిన యాయుధములు గల చేతులుగలవారై, నిర్దిష్టపథముఁబట్టి = అగస్త్యుఁడు చెప్పిన జాడపట్టుకొని.

తా త్ప ర్య ము

అని చెప్పఁగా రామలక్ష్మణులు ముసీశ్వరునకు నమస్కరించి యాయనయొద్ద సెలవు తీసికొని యెత్తఁబడిన యాయుధములుగల చేతులుగలవారై యా రణవీరులు సీతతోడ, అగస్త్యుఁడు చూపిన జాడపట్టుకొని పంచవటికి మెల్లగాఁ బోయిరి.

ఈ పద్యమునందలి రణవీరులు, ఉద్ధృతాయుధహస్తులు అనుపదములు వీరు యుద్ధసన్నద్ధులై పోయిరని తెలుపుచున్నవి. ఇచ్చట బాలకులు కొక సందేహము కలుగవచ్చును. అనసూయాదేవి సీతాదేవి నాదరించినట్లు లగస్త్యుని భార్య లోపాముద్ర యేల రామాదులను నాదరింపలేదు. ఆమె పేరు ప్రస్తావనకూడ లేదే, యేల ?

ఆశ్రమమందు లోపాముద్ర లేదు. అగస్త్యుని కనేకాశ్రమములు గలవు. బ్రహ్మగిరి (కూర్గునుండలమున) యను పర్వతమం దగస్త్యుఁ డొకసారి స్నానమునకు తన భార్యను లోపాముద్ర నొంటిగా విడిచియుండ నొల్లక యామెను దన కమండలు పాత్రమునందుంచి తపమునకుఁ బోయెను. ఆవల నొక కాకి వచ్చి యా పాత్రమును బోరగిలఁ ద్రోసెను. ఆ నిర్బంధమును సహింపలేకయుండిన లోపాముద్ర తన తపశ్శక్తిచే నేత్రజపాత్రను. ఆ నదికే కావేరియను పేరు. ఈ కావేరిపేరు సుగ్రీవుఁడు చెప్పుటచే (కిష్కింధ. ౧౦౫వ) నిప్పటికే యామె నదియైనట్లు తెలియనగు. ఉత్తరము వారికి గంగయెట్టిదో దాక్షిణాత్యులకుఁ గావేరియట్టిది. దానిని వారు గంగయనియే పిలుతురు.

—♦ ౧౫-వ సర్గము. శ్రీరాముఁడు జటాయువుం జూచుట. ♦—

సీ. అరుగుచో వాని మ♦హాకాయ గృధ్రేశు, భూరివిక్రము వట♦భూజసంస్థుఁ
గని దైత్యుఁ డనియెంచి కడిమి నీ వెవ్వాఁడ, వన నాతఁ డనియె న♦త్యంతసౌమ్య
భంగిని మధురోక్తి ♦ బరమసంప్రీతిని, నన్న! మీ తండ్రికిఁ ♦ బరమసఖుఁడ
నా విని వార లా♦నందంబుతో నాత్మ, జనకవయస్యుని ♦ సత్కరించి

ఆ. యేమి పే ర టన్న ♦ నెలమి నాతఁడు దన, పూర్వవంశకథను ♦ బూర్ణముగను
జెప్పఁ దొడఁగె నిట్లు ♦ శ్రీరాము తోడుత, సర్వభూతజన్మ ♦ సహితముగను.

మహాకాయుఁ=గొప్ప దేహముగలవానిని, గృధ్రేశుఁ = గ్రద్దలకు రాజైన వానిని, భూరివిక్రముఁ=అధికపరాక్రమము గలవానిని, పటభూజసంస్థుఁ = పుట్టిచెట్టు పై నున్న వానిని, అత్యంతి సౌమ్యభంగిని=మిక్కిలి మంచిమాటలతో, మధురోక్తి= తియ్యనిమాటలతో, వత్స=నాయనా, దీనిని గొందఱు శబ్దాసభిజ్ఞులు ప్రథను బహు యందు వత్సలనుచున్నారు. అది సరిగాదు, పరమసఖుఁడ = మిక్కిలి మిత్రుఁడను, ఆత్మజనక వయస్యుని=తమ తండ్రిస్నేహితుని, సత్కరించి=తండ్రిని గౌరవించునట్లు గౌరవించి, తండ్రికి ముఖ్యస్నేహితులు తండ్రివలెనే పూజ్యులు. సర్వభూత జన్మసహితమఁగను=సమస్తభూతములు పుట్టిన విధముతో.

తాత్పర్యము

అట్టివారు పోవునపుడు పెద్దదేహముగల గ్రద్దరాజును మహాపరాక్రమవంతుని అగస్త్యుఁడు చెప్పిన మట్టిచెట్టుపై నుండు వానిని జూచి రాక్షసుఁ డీరూపము ధరించి యున్నాఁడని తలఁచి బలముఁదెలియ నెవ్వఁడవు నీవు అని చనుదుఁగఁగా నతఁడు మిగుల మంచిమాటలతోఁ దియ్యనిపలుకులతో సంతోషముతో నాయనా! రామచంద్రా! మీ తండ్రికి నేను మిక్కిలి ప్రియమైన స్నేహితుఁడను అని చెప్పఁగా వారు మిగుల సంతోషించి తమతండ్రి మిత్రుని దండ్రివలె గౌరవించి, అయ్యా! నీ పేరేమని జటాయువు తన పూర్వకథను భూతములు పుట్టినవిధము మొదలుకొని చెప్పఁ దొడఁగెను.

సీ. భూతసృష్టికి బీజ ♦ భూతులై మును ప్రజా,పతు లనఁ గలిగిరి ♦ పరమయశులు
వారిలోఁ బ్రథముఁడు ♦ వఱలెఁ గర్దముఁ డన, విక్రీతుఁ డాతని ♦ వెనుక శేష
సంశ్రయుల్ పిమ్మట ♦ స్థాణుమరీచ్యత్రి,లును గ్రతువు పులస్త్యుఁ ♦ డును గలిగిరి
యంగిరుండు పరిచేతుఁ ♦ డావలఁ బులహుండు, దక్ష వివస్వంతు ♦ లక్షయసుధి

తే. కశ్యపుఁడు కడగొట్టుగాఁ ♦ గలిగి రందు
దక్షునకు నఱువదిగురు ♦ తనయ లుద్భ
వింప నెనమండ్రి వారిలోఁ ♦ బెండ్లి యాడెఁ
గశ్యపుఁడు వారి పేరులు ♦ కరుణ వినుము. ౨౩

బీజభూతులై = విత్తనమువంటివారై, కారణమై.

తాత్పర్యము

భూతసృష్టికిఁ గారణభూతులై పూర్వము గొందఱు ప్రజాపతులు గలిగిరి. వారిలో మొదటివాఁడు కర్దముఁడు, ఆవల విక్రీతుఁడు, శేషుఁడు, సంశ్రయుఁడు, స్థాణువు, మరీచి, అత్రి, క్రతువు, పులస్త్యుఁడు, అంగిరుఁడు, పరిచేతుఁడు, పులహుఁడు, దక్షుఁడు, వివస్వతుఁడు, కడవటివాఁడు, కశ్యపుఁడు. వీరిలో దక్షునకు నఱువదిగురు

పుత్రికలు పుట్టిరి. వారిలో నెనమండ్రను గశ్యపుఁడు పెండ్లియాడెను. వా రెవ్వరనిన వారి పేరులు వినుము.

తే. అదితి దితియును దనువును ♦ నతులచరిత !
కాళియును క్రోధవశ యను♦కలికి తామ్ర
మనువు సనలయు నందురు ♦ మానవతులు
నాండ్రఁ గనుఁగొని కశ్యపుఁ ♦ డనియు నిట్లు. ౨-౭౮

తా త్ప ర్య ము

అదితి - దితి - దనువు - కాళి - క్రోధవశ-తామ్ర - మనువు - అనల: ఈ యెనమండ్రను భార్యలుగా గ్రహించి కశ్యపుఁడు వారితో నిట్లనియె.

కం. మీరు త్రిలోకీరక్షణ, భూరిక్షము లైనవారిఁ ♦ బ్రతులఁ గనుఁడీ
పేరిమి మత్తుల్యుల నన, నారులు తొలినల్వు రొప్పి♦నం దక్కసతుల్. ౨-౭౯

త్రిలోకీ=మూఁడులోకములు, సమాహారద్విగుసమాసము, కావున త్రిలోకీ యని రూపము, రక్షణ=రక్షించుటయందు, భూరిక్షములు=మిగుల సమర్థులు, మత్తుల్యులన్=నాతో సమానులైనవారిని, నారలు=స్త్రీలు, తొలినల్వురు=మొదటఁ జెప్పఁబడిన నలువురు.

తా త్ప ర్య ము

మీరు మూఁడులోకములను రక్షించుటకు సమర్థులైన వారిని నాతో సమానులను గొడకులఁ గనుఁడు. అని చెప్పఁగా మొదటఁ జెప్పిన నలువురు అదితి దితి దనువు కాళి యనువారు దాని కంగీకరించిరి.

ఆ. సమ్మతింపరైరి ♦ సరవి ముప్పది మువ్వు,రైన సుతులఁ గనియె ♦ నదితి యందు
వారలైరి ముద్ద ♦ వస్వాశ్వినేయు లా,దిత్యు లనఁగఁ బరఁగ ♦ దేవవరులు. ౨-౮౬

తా త్ప ర్య ము

తక్కినస్త్రీలు భర్తమాట సంగీకరింపరైరి. అందు అదితి పదునొకండ్రు గుద్దులను, ఎనమండ్రి వసువులను, ఇరువు రాశ్వినేయులను, సంజ్ఞాంపుగురు ఆదిత్యులను, ముప్పదిమువ్వురను దేవతలను గనెను. వీరు స్వర్గవాసులు.

తే. దితికి దైత్యులు గలిగి రీ ♦ క్షితితలంబు, వారలదియు ససాగర♦వనము మున్ను
దనువునకు నశ్వ గ్రీవుం♦డనఁగఁబుట్టెఁ, గాళికకు నరకుండును♦ గాలకుండు. ౨-౮౭

తా త్ప ర్య ము

దితికి దైత్యులు గలిగిరి. సముద్రముతో వనములతోఁ దొలుత నీ భూమి యంతయు వారిదే. దనువునకు నశ్వగ్రీవుఁ డనువాఁడును కాళికకు నరకుఁడు కాలకుఁడు ననువారు జన్మించిరి.

దీనివలన భర్తయందలి భక్తిలోలఁది ఫలము గలిగెనని గ్రాహ్యము.

సీ. కలిగిరి తామ్రకుఁక్రౌంచియు భాసియు, శ్యేనియు ధృతరాష్ట్రి ♦ చెలఁగి శుకియుఁ
గన్యక లేవురు ♦ క్రౌంచి యులూకాళి, భాసి భాసంబులఁ ♦ బ్రభవ మయ్యె
శ్యేనియు గృధ్రాళి ♦ శ్యేనంబులను గనె, ధృతరాష్ట్రి హంసు ♦ నుతగుణాఢ్య
కలహంసచక్రవా ♦ కంబుల శుకియును, సతిఁ గాంచె, సతకు వి ♦ నత జనించెఁ

తే. గ్రోధవశకును బదుగురు ♦ కూతులైరి
సురస మృగమంద హరి శ్వేత ♦ సురభి భద్ర
మదయు మాతంగి శార్దూలి ♦ మఱియుఁ గద్రు
కయును మృగియును; మృగికి మృ ♦ గంబు లొదవె. -౩౫౮

తా త్ప ర్య ము

తామ్రయనుదానికి క్రౌంచి, భాసి, శ్యేని, ధృతరాష్ట్రి, శుకి యను కన్యక లైదు గురు గలిగిరి. అందు క్రౌంచి యులూకములను (గూబలను) భాసి భాసములను ప్రసవించెను. శ్యేని గ్రద్దలను డేగలను గనెను. ధృతరాష్ట్రి హంసలను కలహంసలను చక్రవాకములను గనెను. శుకి సతిను గనెను. సతి పిఱతిను గాంచెను. క్రోధయను భార్యకుఁ బదుగురుకూఁతులు సురస, మృగమంద, హరి, శ్వేత, సురభి, భద్రమద, మాతంగి, శార్దూలి, కద్రుక, మృగియుఁ గలిగిరి. మృగికి జింకలు గలిగెను.

సీ. మృగము దక్షుని గల్గె♦ఋక్షముల్ సృమరముల్, చమరముల్, హరికి సిం♦హములుఁ
భద్రమదకు రామ ♦ భద్ర! యిరావతి, దానికి నైరావ ♦ తంబు గజము [గపులు
మాతంగికిఁ బుట్టె♦మాతంగములు, వ్యాఘ్రములును గోలాంగూల♦ములునుగలిగె
శార్దూలికిని; దిగ్గజంబులు శ్వేతకు, సురభికి రోహిణి ♦ సురుచిరాంగ

తే. మఱియు గంధర్వి, నాలు గం ♦ భవము లయ్యె
రోహిణికిని, గంధర్వికి ♦ వాహవితతి;
సురస బహుఫణముల నాగ ♦ వరులఁ గాంచెఁ
గద్రువకుఁ బన్నగంబులు ♦ గలిగె నయ్య.

తా త్ప ర్య ము

మృగమంద యనుదానికి ఎలుఁగులు సృమరములు చమరములు జనించెను. హరి యనుదానికి సింహములు భద్రమదకు నిరావతి, దానికి రావతగజము, మాతంగములు, శార్దూలికి వ్యాఘ్రములు గోలాంగూలములు, శ్వేతకు దిగ్గజములు, సురభికి రోహిణి, గంధర్వి, అందు రోహిణికి రోవులు గంధర్వికి గుఱ్ఱములు జనించెను. సురస పెక్కు పడగలుగల నాగులఁ గాంచెను. కద్రువకుఁ బాములు కలిగెను.

సీ. మను నను దానికి ♦ మనుజులు పుట్టిరి, బ్రాహ్మణ క్షత్రియ ♦ వైశ్య శూద్రు
లనువారు సర్వపు ♦ ణ్యఫలస్పృక్కంబుల, సనలాఖ్య గనియెను ♦ వినతయనెడు
శుకి సుతాసుతకును ♦ సుతు లరుణుఁడును, గరుడుండు నాఁగను ♦ గలిగిరయ్య
సురస తోఁబుట్టువౌ ♦ సుదతికిఁ గద్రువ,కును ధరణీధరం ♦ బును వహించు

తే. వేయిపడగల శేషుండు ♦ వెలసె నందు, నరుణసుతుఁ డను సంపాతి ♦ కవరజుండ
ననఘ నన్ను జటాయు వం♦టండ్రు శ్యేని, కాత్మజుండ సిష్టమేని సా♦యం బొనర్తు.

తా త్పర్యము

మనుజనను దానికి మనుష్యులు పుట్టిరి. మానవులు మనుజులు అను శబ్దమునకు నిదియే సరియైన వ్యుత్పత్తిగా నున్నది. మనుస్మృతికారుఁడైన మనువుచే బాలింపఁ బడువారు మానవులు మనుజులు ననవచ్చును. ఈ మనుజులలో నాలుగుభేదములు, బ్రాహ్మణ క్షత్రియ వైశ్య శూద్రు లనువారు. వీరలకు సమస్తమైన భూమృక్షములు జనించెను. శుకి కూఁతురగు సతకూఁతురయిన వినతకు అరుణుఁడు గరుడుఁడను యిరు వురు కొడుకులు. సురస చెల్లెలగు కద్రువకు భూమిని మోయు వేయిపడగల శేషుండు వెలసె. కద్రూశబ్ద ముకారాంతస్త్రీలింగమున తత్సమముగా కద్రువయని రూపమేకాని కద్రువు అనికాదు. కద్రువ నాగమాత, భా. వ్యా. కద్రువవంశమును మరల జెప్పుటకు అట్టి లోకానిష్టకారులైన పాములను వధించి విష్ణువు వాహనమైన గరుత్మం తుని వంశమువాఁడను నేనని తన ప్రఖ్యాతికై జటాయువు చెప్పెనని కొందఱు తన వంశమువలెఁ గద్రువవంశము ప్రసిద్ధమని తెలుపుటకై యని మఱికొందఱు మరల జెప్పఁబడె నందురు. అరుణుని సుతుఁడను, తొడలు లేనివాఁడు కావున నీ యరుణునకు ననూరుఁడని పేరు. ఎఱ్ఱనివాఁడు కావున నరుణుఁ డనిపేరు. సంపాతి యనువానికిఁ దమ్ముఁడను, నా పేరు జటాయువని యందురు. శ్యేనికుమారుఁడను. నీకిష్టమేని నీకు నేను సహాయము చేసెదను.

జటాయు వంశ పరంపర.

కశ్యపుఁడు – శుకి – సత – వినత – అనూరుఁడు – జటాయువు, కావున గశ్యపునకు నాఱవవాఁడు జటాయువు.

శ్యేని శుకియను మా రిరువురు కశ్యపుని భార్యయగు తామ్ర కూఁతుండ్రు. ఈ శ్యేని మునిమనుమనిభార్య యెట్లయ్యె ననిసందేహము. తన తల్లిపేరు శ్యేనియని జటాయువు చెప్పెనేకాని తనకు ముత్తవ్వయని చెప్పలేదు. కావుని ఆమె పేరుగలది మఱియొకతె యని తలంపవలయును. అటుగాదు, శుకి సోదరి శ్యేనియందు రేని మనుజు లందఱు నొక మనువు బిడ్డలే కదా, సోదరన్యాయమేకదా ! ఎట్లు స్త్రీపురుషు లొకరి నొకరు వివాహమాడుచున్నారు. విధినిషేధములు మనుష్యులందేకాని మృగపక్ష్యా లందు లేవు పురాణాంతరములందు సృష్టివిధము మరియొకరీతిగా నున్నది. ఇది వైవస్వత మన్వంతర వృత్తాంతము.

కం. కాంతారము దుర్గము దు, ర్దాంతము రక్షోన్వితంబు ♦ రామా ! మృగయా
స్వాంతమున మీరు చన నే, కాంతంబుగ నున్నసీత ♦ గడిమి గొనున్. ౩౩౧

కాంతారము=అడవి, దుర్గము=చోరరానిది. రక్షి+అసిత్వము = రాక్షసు లలోఁగూడినది,దుర్దాంతము=త్రోవలుకొట్టుటకు రాక్షసబాధి యణఁచుటకు సాధ్యము

కానిది - మృగయూస్వాంతమునన్ = వేటయందలి మనస్సుచే - ఏకాంతంబుగ = ఒంటరిగ - కడిమిన్ = నా బలముచే - కాతున్ = రక్షింతును.

తాత్పర్యము

మా కితరుల సాహాయ్య మేల ? నీవేమి సహాయము చేయగల వందువేమో ? ఈ యడవి ప్రవేశింపరానిది. త్రోవలు డొంకలు సరిగాలేవు - జనసంచారము లేనిది - కందలుకొట్టి త్రోవలుచేయుటకు సాధ్యపడదు - అదియును గాక రాక్షసు లుండు చోటు. ఈ సందర్భమున మీ రిరువురు వేటకై పోయినపుడు సీతాదేవి యొంటరిగా గదా యుండును. అప్పుడు మృగబాధ రాక్షసబాధ లేకుండ నా బాణముచే నామెను రక్షింతును.

చం. అనుడు జటాయువాక్యముల నంతయు నాదట నాకించి యా
జనకహితుం గవుంగిటను సమ్మతిఁ గ్రుచ్చుచు మైత్రిగాథలన్
వినుచును నప్పగించి వృధి వీసుత నాతనికిన్ సహాయుఁడై
యనఘుఁడు తోడ రాఁగఁ జని రందఱుఁ బంచవటిం గనుంగొనన్. ౩౬

ఆకట = ప్రీతితో - మైత్రిగాథలన్ = జటాయువునకు దశరథునకుఁ గలిగిన స్నేహ విధము - ఎప్పుడేల యది యెట్లు గలిగెనో తెలియదు. కౌసల్యాపరిణయము చూచునది.

తాత్పర్యము

అని జటాయువు చెప్పఁగా నాయన వాక్యము లన్నియుఁ బ్రీతితో విని తన తండ్రి మిత్రుఁడగు నాయనను సంతోషముతోఁ గౌఁగిలించుకొని తన తండ్రికిని నాయనకును గలిగిన స్నేహవిధ మాయన చెప్పఁగా వినుచు నీతను సీతను రక్షింప వలసినది నీ భారమని యాయన కప్పగించి యా పుణ్యమూర్తి తమకుఁ దోడురాఁగా నందఱును బంచవటిఁ జూడఁబోయిరి.

కం. పడిగొని మండెడి జ్వలనుఁడు, మిడుతల దహియించుగతి నమిత్రజనములన్
బొడ యడఁగింపఁగ జొచ్చెం, దొడి తొడి రాముండు తమ్ముతోఁ బంచవటిన్.

జ్వలనుఁడు = అగ్నిహోత్రుఁడు - అమిత్రజనములన్ = విరోధులను - పొడ = రూపు - తొడితొడి = బిఱబిఱ - అగ్నిహోత్రుఁడు మిడుతలవలె నని చెప్పుటచే శత్రువధము రామునకుఁ గష్టకార్యముకాదని సూచితము.

అదియునుగాక మిడుతలున్న చోటికి నగ్నిహోత్రము పోదు. మిడుతలే పచ్చి యగ్నిలోఁబడి చచ్చును. అట్టులే రాక్షసులును రామునిపై పడి పచ్చి చత్తురని భావము.

తాత్పర్యము

గాలికి రేగి మండెడు మంట తనలోఁబడిన మిడుతలను దహించునట్లు విరోధి జనములు రూపుమాపుటకు శ్రీరామచంద్రమూర్తి లక్ష్మణుతో శీఘ్రముగఁ బంచవటిని ప్రవేశించెను.

-- ♦ ౧౫-వ సర్గము సీతారామలక్ష్మణులు పంచవటిఁ బ్రవేశించుట. ♦ --

కం. నానావ్యాళమృగాయుత, మహా నా పంచవటిఁ గాంచి ♦ యంబుజనేత్రుం
డానందితుఁ సౌమిత్రిని, మానిత మధురోక్తి ననియె ♦ మన ముప్పొంగన్. ౩౭౮

నానావ్యాళమృగాయుతము = అనేకములయిన పాములు మృగములు గలది. అయుతము=ఐదివేలు-శతం సహస్ర మయుత మ్మన్నట్లు లిక్కడ నానంత్యార్థకము - ఆనందితుఁ=సీతారాములకు సేవ యథేచ్ఛముగాఁ జేయుటకు దగిన స్థలము దొరికెనని సంతోషముచే నుప్పొంగువాని, మధురోక్తిన్ = తియ్యని మాటచే-లక్ష్మణునకు సంతోషముగుటచే రామునకును మిగుల సంతోషకర మయ్యెనని భావము- కార్యము చేయవలసిన చోటికి వచ్చితిమిగదా యని రామునకు సంతోషము - సౌమిత్రి ననుటచే 'రాముఁడ యెఱుంగు మీ దశరథుఁడు'అని సుమిత్ర చెప్పిన మాటలప్రకారము కైంకర్యముచేయ సిద్ధపడియుండు వానిని.

తాత్పర్యము

అనేకములగు సర్పములు మృగములు గల యీ పంచవటిని జూచి రామచంద్రుఁడు నిరంకుశ పూర్ణసీతారామశ్రీషకుఁ దగిన స్థలము దొరికెఁగదా యని యుప్పొంగు లక్ష్మణునితోఁ గార్యము చేయవలసిన చోటికి వచ్చితిమిగదా, ఇది లక్ష్మణునకు సంతోషకరముగా నున్నది గదా యని యుప్పొంగుచు గౌరవముతోడి తియ్యనిమాటల నిట్లనెను.

శా. అన్నా! పంచవటీ ప్రతీతి గల రి ♦ మ్యంబైన దేశం బిదే
కన్నారం గన నౌ సుపుష్పితలతా ♦ హ్లోజాతిజాతంబు లో
విన్నాణీ! పరికించి చెప్పు మిఁక బృ ♦ థ్వీకన్యకున్ నీకు నా
కు న్నిండార ముదంబు నాత్మ మెటఁ ♦ గూర్పంగ నౌ లక్ష్మణా. ౩౭౯

అన్నా = ఇది ప్రీతిని సూచించును. పంచవటీప్రతీతి=పంచవటియని ప్రఖ్యాతి గల - రమ్యము = మనోహరము - చూతపున్నాగాది వృక్షము లుండుటచే వనము రమ్యము. చదరముగా మిత్తని తెల్లని యిసుకగలదగుటచే స్థలము రమ్యము - పంచవటి యని ప్రఖ్యాతిగన్న ప్రదేశమనుటచే నీ పేరు మునులు పలుమాఱు చెప్పఁగా శ్రీరాముఁడు వినియుండె నని గ్రహింపనగు - ఈయనను ఇక్కడఁ జేర్పవలయు ననియే మునుల యాలోచన - ఆ కారణముచే దీనియందు రుచిపుట్టుటకై యీ పేరు నలువురు పలుమాఱు చెప్పుచుండిరి. సుపుష్పిత లతాహ్లోజాత జాతంబులు=మిగులఁ బుష్పించిన తీఁగలయు చెట్లయు సమూహములు - విన్నాణీ= నేర్పరీ; అనఁగా నడవులందు నిది మంచి స్థలము, ఇది చెడ్డస్థల మని నిర్ణయించుటయందు సామర్థ్యముగల వాఁడని భావము; పరికించి= పరీక్షించి - నలువంకలు శోధించి - పృథ్వీకన్యకున్ = సీతకు - ఔ = తగును.

తా త్ప ర్య ము

అన్నా! లక్ష్మణా! పంచనటి పంచనటి యను ప్రఖ్యాతిగన్న రమ్యమైన ప్రదేశమిదియే– చక్కఁగాఁ బూచిన తీఁగలు చెట్లు గుంపులు గుంపులుగాఁ గన్నులపండువుగాఁ గానపచ్చుచున్నవి. అడవులం దాశ్రమస్థలము నిర్ణయించుటయందు నేర్పుగల వాఁడా – ఇందు సీతకు నీకు నాకు మన మువ్వురకు ననుకూలమై సంతోషకరమైన స్థల మేదో చూచి చెప్పుము.

ఉ. నీటికి దవ్వుగాక రమ ♦ ణీయవనీహృదయంగమస్థలీ
వాటులు గల్గి మిట్టులును ♦ బల్లము లేక సమప్రదేశ మై
గాటముగాఁగఁ బూఁపులును ♦ గట్టియలుం గుశలుక్ సమీప మై
నేటగుసైకతం బయిన ♦ నిర్మలదేశముఁ జూడుమీ యనన్. ౩౬

నీటికి దవ్వుగాక = నీటియుపశ్రుతులు దూరమందుండినా మనము స్నానసంధ్యాదులకుఁ గోష్పదాదుల కవచ్చుటకు నెండియందుఁ జీకటివేళఁ గష్టముగా నుండును. కావున నీటిపట్టు సమీపమం దుండలెను – రమణీయవనీ = అందమైన యడవియందు కంపచెట్లు మొదలైనవి లేక ఫలవృక్షములు నీడలుగల వృక్షములుగల ప్రదేశములు. హృదయంగమస్థలీవాటులు = మనస్సును నాకర్షింపఁగల ప్రదేశము లుండవలెను – ఇట్లున్నయెడల సీతానిహారమునకు ననుకూలపడును – మిట్టులు పల్లము లేక = నేల చదరముగానుండిన నాకుఁ బండుకొనను ననుకూలపడును – గాటముగాఁగఁ బూఁపులు కట్టెలు కుశలు – సమీపమై = నీవు సేకరించుటకు దూరముపోవలసిన పనిలేక పూఁపులు కట్టెలు దర్భలు సమీపమందే లభించునవియై యుండనలయును – సైకతంబు = ఇసుక నేలగా నుండవలెను – గులకరాలు గలదియైనఁ బండుకొనుటకు ననుకూలపడదుగదా – నిర్మలదేశము = మృగసరీసృపాదుల పీడ పెంట లేనిది.

తా త్ప ర్య ము

నీటికి దూరముగా నుండరాదు – మనస్సునకింపైన దేశముగా నీటికి దూరముగాక యిచ్ఛావిహారమునమునకు యోగ్యమైనదిగా నుండవలెను – నేలచదర మైపండుకొన సుఖకరమైనదిగా నుండవలెను – నీవు తెచ్చుటకుఁ బూలు కట్టెలు దర్భలు దండిగా సమీపమందే యుండనలయును. రాత్రిపొట్టనేల గాక పండుకొనుటకుఁ గూర్చుండుటకు ననుకూలమైన మెత్తని నేలగా నుండవలెను – పెంటలు పేడ కుప్పలు లేక నిర్మలమైయుండనవలెను. ఇట్టి ప్రదేశముగా నిర్ణయింపుము – మనము కొన్నాళ్లందుండవలసినవారము. కావున ననుకూలప్రదేశము బాగుగదా! కావున మన మువ్వురకు సౌఖ్యకరమగు స్థలము చూడుము.

ఉ. అంజలిచేసి జానకి స ♦ మక్షమునన్ దను లక్ష్మణుండు భూ
రంజనశీల యియ్యెడఁ ది ♦ రంబుగ మీరు శతాబ్దముల్ ముదా

త్మ్రా జరియింప మీకుఁ బగ♦తంత్రుఁడ నే, నటుగాన మీరె నా
కుం జనవార నాజ్ఞ యిడఁ ♦ గోరెద మీకు రుచించుస్థానమున్. ౩౩2

అంజలిచేసి=చేతులు జోడించి నమస్కరించి, జానకి సమక్షమున=సీతాదేవి చూచుచుండఁగా, భూరంజనశీల=ప్రజలను సంతోషపెట్టు స్వభావముగలవాఁడా - తిరంబుగ=నిలుకడగ - శతాబ్దములు=నూఱుసంవత్సరములు - శత మానంత్యార్థకము - కావున పెక్కులేండ్లు - ముదాత్మక=సంతోషించు మనస్సుతో - పరతంత్రుఁడను=దాసుఁడను - మీరాజ్ఞ చొప్పున వర్తించువాఁడను.

తాత్పర్యము

ఈప్రకారము శ్రీరామచంద్రమూర్తి చెప్పఁగా లక్ష్మణుఁడు చేతులు జోడించి నమస్కరించి సీతాదేవి సమక్షమందు నిట్లనియెను. భూమీజనులను సంతోషింపఁజేయు స్వభావముగలవాఁడా - మీరిచ్చట నూర్లకొలఁది సంవత్సరములు సంతోషముతో స్థిరముగ నుండినను మీకు నేను దాసుఁడనే కాని స్వతంత్రుఁడఁగాను. కావున మీరే ప్రేమతో మీకు సన్నిహితమైన స్థలమం దాశ్రమమును నిర్మింప నాజ్ఞ యిడఁ గోరెదను.

విశేషార్థము

లక్ష్మణుఁడు - రామకైంకర్యమే చిహ్నముగాఁగలవాఁడు - సన్న్యాసులకుఁ గాపాయవస్త్రము దండకమండలువులు చిహ్నములైనట్లు లీయనకుఁ గైంకర్యమే చిహ్నము. దీనివలన దండకమండలువులను విడిచిన సన్న్యాసి యెట్లు పతితుఁడో యట్లే కైంకర్యము విడిచిన భగవత్పరతంత్రుఁడగు భక్తుఁడును పతితుఁడని భావము.

అంజలిచేసిన=నమస్కారముద, "అంజలిఃపరమాముద్రా" యని యన్ని ముద్రలలో నిది శ్రేష్ఠమైనది. ఇప్పు డంజలి చేయఁబలసిన కారణమేమి? గురువు నొద్ద శిష్యుఁడుకాని న్యాయాధీశుని యొద్ద భృత్యుఁడు కాని మాటలాడునపుడు అంజలి జోడించి వినయమున మాటలాడవలయును. 2. తప్పుచేసినవారు చేతులు జోడించి నమస్కరించి క్షమాపణ కోరుచుందురుగదా! తాను రామచంద్రునకుఁ బరతంత్రుఁడ నని యాయనకుఁ దెలిసియుండియు నీకు సుఖకర్మమైన తావు వెదుకుమని యనేనేతని సుఖమే నాసుఖముగాని నాకుఁ బ్రత్యేకసుఖ మెచ్చటిది? ప్రత్యేకసుఖము నేను గోరుట స్వతంత్రుఁడ ననుతలంపున్నఁగదా. నేను స్వాతంత్ర్యము వహించితినేని పతితుఁడనే కదా. నా పారతంత్ర్యమున కది శత్రువుగదా. నే నేదో యపరాధమును ఈయనయెడఁ జేసి యుండునలె. లేకున్న నట్లు చెప్పఁడు. చిత్రకూటమునఁ బర్ణశాల కట్టుమని చెప్పినే కాని నీకు సుఖకరమైనచోటఁ గట్టుమని చెప్పలేదే. ఇప్పుడు చెప్పుటకు నాయం దేదో మహాపరాధ ముండవలెను. ఆ యపరాధమునకుఁ బ్రాయశ్చిత్తము వీరిపురుకు నమస్కరించుటే. ప్రపన్నునకు దానికి మించిన ప్రాయశ్చిత్తము లేదు కదా యని తలంచి యంజలి మోడ్చెను. జానకి సమక్షమున = సీత యంగీకరింపకున్న రాము

పుత్రుడంగీకరింపడు. సీత యనుగ్రహించెనా రాముడనుగ్రహము నిశ్చయము. ''అలమేషా పరిత్రాతుం రాఘవాత్ రాక్షసీగణమ్'' రాముని వలని భయమునుండి రక్షింప నీమె సమర్థురాలని కలదుగదా. ఆకారణముచే ముందామెను జేమోడ్పుతోడ జూచి రామచంద్రునితో ననుచున్నాడు. ఆమె పురుషకారభూత కావున నామె యనుగ్రహ మావశ్యకము. అదియునుగాక రామవాక్యసరణిం బట్టి నే నేదో మహాపరాధము చేసితినని తోచుచున్నది. ఈయపరాధమునకుం బ్రాయశ్చిత్త మెట్లు?

ప్రాయశ్చిత్త ప్రసంగేతు, సర్వపాప సముద్భవే
మా మేకాం దేవదేవస్య మహిషీం శరణం వ్రజేత్॥

అని యుండుటచే ఏ పాపమును జేసినను ప్రాయశ్చిత్తము పెట్టుకోవలసివచ్చె నేని ప్రపన్నుడు లక్ష్మీ శరణమే కోరవలయును అను శాస్త్ర నియమ పరికారము ఆమె యనుగ్రహమును గోరెను. భూరంజనశీల = భూమీ జనుల రంజింపఁజేయుచు, రాజవై రాముఁడవై, ఇయ్యెడ = ఈలోకమునందు, ఈ లీలా విభూతియందు అనుటచే నీ పరస్వరూపమందు నిత్య విభూతియందు నేను శేషుఁడవై నీకు నివాసముగాను నీవు పండుకొనఁ దలఁచి పుడు శయ్యగాను, కూర్చుండఁ దలఁచినపుడు సింహాసనముగాను, లేచి నడచునపుడు పాదుకలుగాను, కావలసినపుడు ఛత్రముగాను, పండుకొనునపుడు తలదిండుగాను, మీరు బైటఁబోవునపుడు గొడుగుగాను నేను శరీర భేదముచే నీకు సేవచేయుదునో యదేవిధముగనే యిందును శేషవృత్తి నవలంబించి దాస్యము చేయుదును. అందు నింగుఁగూడ దాస్యమే నాస్వరూపము.

తిరంబుగన్ = ఎన్నాళ్లు మీరు లీలావిభూతిలో నుందుకో యన్ని దినాలు చేసెదను.

మీరు=భార్యాభర్తలు, ఇట్లు చెప్పుటచే సీతారాము లిరువురు సేవ్యులే. ఒకరిని విడిచి మఱియొకరిని సేవింపరాదు. నారదీయమందు.

గృహీత్వా గృహిణీంచైవ సలక్ష్మీకం హరిం యజేత్
అన్యథా దోషమాప్నోతి వసుదేవసుతం వినా
కృష్ణమూర్తౌ సలక్ష్మీక నియమో నాస్తి భూపతే
లక్ష్మ్యాయుక్తో ప్యయుక్తోవా కృష్ణ పూజ్యో నసంశయః॥

గృహస్థుడు గృహిణి (ఇల్లాలు) లక్ష్మీదేవితోడ గూడియుండు విష్ణువునే (వసుదేవ సుతుని విడిచి) పూజింపవలెను. కృష్ణమూర్తిపూజయందు లక్ష్మి యుండవలయునను నియమము లేదు. లక్ష్మి కూడనుండినను లేకుండినను కృష్ణుడు పూజ్యుడే. కావున రాముని విడిచి సీతను బూజింపరాదు. సీతను విడిచి రామచంద్రుని బూజింపరాదు.

శతాబ్దములో=ద్విగుసేకవచన మ్మను వ్యాకరణసూత్రప్రకారము శతాబ్ద మని యేకవచనముగానే యుండవలెను. బహువచనముచే నట్టినూర్లు అనేకములని గ్రహింపవలెను. పరతంత్రుఁడనే = ఎప్పుడు నేను నీకు నమస్కరించితినో యప్పుడే నీవు

స్వామివి, నేను భృత్యుఁడను, భాగ్యయు దాసుఁడు స్వతంత్రులుగారుగదా. సీతా దేవి సీ కెట్టులో మీయిరువురకు నే నట్టివాఁడనే కావున మీ యిష్టముప్రకారము నేను వర్తించువాఁడనేకాని నాకిష్టమనునది యేది గలదు. ఇట్లుండ నాకు సుఖమైనది నేను జూచుకొని యిది నాకు సుఖముగానున్నది మీరు నిందేయుండుఁడని చెప్పుదునా ? అది మహాపరాధముకదా. కావున మీరే నా కాజ్ఞయిండు. స్వాతంత్ర్యము మీకు స్వత్వమయినట్టు పారతంత్ర్యము నాకు స్వత్వము. దానిని మీరు విడువరాదు. దీనిని నేను విడువరాదు. నీకున్న స్వాతంత్ర్య మెట్లితరులకు లేదో నా కున్నంత పారతంత్ర్య మితరులకు లేదు. కావున నితరులకు దుర్లభమైన నా పారతంత్ర్యమును నాశముచేయుఁ గోరక నన్నాజ్ఞాపించి నాచే బనిగొనుము. ఈ యర్థమునే ద్వయ మందలి యుత్తరభాగము దెలుపుచున్నది. పరమార్థతి త్వము చూచునది.

భగవంతుఁ డీప్రకారము తనవారిని మోసగించి వారి మనస్సులు పరీక్షింపఁ జూచును. హెచ్చరిక గలిగి మోసపోనివాఁడు ధన్యుఁడు. అట్టివాఁడుకదా యథార్థ భక్తిగల లక్ష్మణుఁడు. కైంకర్యపరుఁడు. తనకు నష్టమైనను గష్టమైనను అనిష్టమైనను భగవంతుని యిష్టప్రకారము కైంకర్యము చేయవలయునుగాని తన యిష్టప్రకారము చేయరాదని యేర్పడుచున్నది.

చం. అనవుడు రాఘవుండును మహాత్ముని లక్ష్మణుమాట కెంతయుఁ
దనిసని హర్షమంది యుచితం బగుదేశము రోసిఁ దమ్ము కే
లిని దనకేలఁ బట్టుకొని లీలమెయిఁ వచియించె నీస్థలం
బనుజ ! సమంబు పుష్పితసగాన్విత మాశ్రమ మిందుఁ గూర్చుమీ. ౩౩

రోసి = వెదకి, సమంబు = చదరమై మిట్టపల్లములు లేక యున్నది. పుష్పిత సగాన్వితము = పూచిన చెట్లతోఁ గూడినది.

తాత్పర్యము

అని లక్ష్మణుఁడు చెప్పఁగా గొప్పమనస్సు గొప్ప స్వభావము గల లక్ష్మణుని మాటకు మిక్కిలి సంతోషించి వెదకి తగినస్థలము నిశ్చయించి లక్ష్మణునిచేయి ప్రేమసూచకముగఁ దనచేతఁ బట్టుకొని యిట్లుచెప్పెను. తమ్ముఁడా యీప్రదేశము మిట్టపల్లములు లేక చదరముగానున్నది. పూచిన చెట్లును గలవు. ఇం దాశ్రమము నిర్మింపుము.

తే. అదిగో నాదిత్యసంకాశమైన సురభి, గంధిపద్మాళిఁ గొమరయిబంధురముగఁ
బద్మసేవితమైనట్టిపద్మసరసి, దాపునం దున్నయది సుమిత్రాతిసూజ. ౩౪

ఆదిత్యసంకాశము=సూర్యునితో సమానము, అట్టి యెఱ్ఱని కాంతిగలది, సురభి గంధి=మంచివాసనగల, పద్మాళి=ఎఱ్ఱతామరలచే, కొమరయి=అందమై, బంధురముగ=మనోహరముగ, పద్మసేవితయు=లక్ష్మీచే సేవింపఁబడినది, లక్ష్మీ పద్మాలయ గదా, పద్మసరసి=తామరకొలను, పద్మసేవితము= (౧) ఇది సాధ్యసమాన మని కాని

(౨) "జ్ఞ్యోహ్రస్వశ్చ సంజ్ఞాచ్ఛందసో ర్బహులం" మను సూత్రప్రకారము పద్మాపద్మ హ్రస్వ మయ్యెననికాని గ్రహింపనగు. సంజ్ఞయనఁగాఁ బేరు. పద్మ యనునది పేరు గావున సమాసమున హ్రస్వమయ్యెను. నదిసుతగురుకర్ణశల్యనాగపురీశుల్ అన్నట్లులు,

తా త్ప ర్య ము

సూర్యకాంతియు మంచి వాసనయుఁ గల యెఱ్ఱతామరలచే నందమై లక్ష్మీదేవిచే సేవింపఁబడు తామరకొలను సమీపమందే యున్నది. ఏటికిఁ బోవ వలనుపడ నప్పుడు మన మీ జలమే వాడుకొనవచ్చును.

తుఁ సీ కాననం యత్ర యత్ర పద్మవనానిచ।
వసంతి వైష్ణవా యత్ర తత్ర సన్నిహితో హరిః॥

అను వాక్యమును బట్టి యిచ్చట 'ఆదిత్యసంకాశ'మనుటచే సూర్యమండలమందుండు విష్ణువువలె నిందును విష్ణు వున్నాఁడనియు, సురభిగంధిపద్మాళిఁ గొమరయి యనుటచే 'సర్వగంధ స్సర్వరస' యను శ్రుతిప్రకారము ఆకున పరిమళమే గుమాయించు చున్నదనిగూడ పద్మసేవిత మయినట్టి పద్మసరసియనుటచే పుట్టినింట నాఁడు బిడ్డ లున్నట్లు లిందు లక్ష్మీ కమలములందు వసింపుచున్నదనియు ఆ కారణముచే నిది సరసి కావున సర్వదా మనకు సేవ్యమనియు వ్యంగ్యము.

కం. సురుచిరపుష్పితతరువై, వరసారసహంసచక్ర ♦ వాకాన్విత యై
పరమర్షి యనిన గోదా, వరి యిదె కడురమ్య మగుచు ♦ వఱలెడిఁ గంటే. ౧౫౦

సురుచిర=మిగుల మనోహరముగ, పుష్పిత=పూచిన, తరువై=చెట్లుగలదై, వర=శ్రేష్ఠములైన, సారస=కమలములు, హంస=హంసలు, చక్రవాక=జక్కవలు, అన్వితయై=వీనితోఁ గూడినదై, పరమర్షి=మునిశ్రేష్ఠుఁడు, అగస్త్యుఁడు, వఱలెడిఁ=ప్రకాశించుచున్నది. ఉభయవిధ మహతీనా మ్నానుటచే చక్రవాకాన్వితయై యని చెప్పఁబడియె.

తా త్ప ర్య ము

మిగులఁ బూచిన చెట్లను తీరమందుఁగలదై, కమలములు, హంసలు, చక్రవాకములు గలదై యగస్త్యుఁడు చెప్పిన గోదావరి ప్రకాశించుచున్నది. చూచితివా! ఇది మిగుల దవ్వునుగాదు, దాపునుగాదు.

ఇది ముత్తైదువు దర్శనమువలె శుభసూచకమని చెప్పుచున్నాఁడు – గోదావరి కొప్పునందుఁ బూలు తుఱిమి కమలములవంటి కన్నులు హంస నడకవంటి నడక చక్రవాకములవంటి స్తనములు గల సువాసినివలె నున్నదని వ్యంగ్యము.

ఉ. సుందరకందరంబులను ♦ సొంపును నింపు రహింపఁ గేకికా
బృంద మమందనాదమున ♦ నెల్లెడ నల్లడ బూచి కాచి యా
నందము కందలింపఁగ ఘ ♦ నంబులు భూమిరుహంబు లొప్పఁగా
దండడి పర్వతంబు లివి ♦ దవ్వును దాపును గాక యుండెడిఁ. ౧౫౧

సుందరకందరంబులును=అందమైన గుహాలును, కేకీబృందము = ఆడు నెమిళ్ల సమూహము. అనుదనాదమునన్ = పెద్ద ధ్వనితో, ఎల్లెడన్ = ధ్వనింపఁగా, కందళింపఁగన్ = మొలకయెత్తఁగా, ఘనంబులు = గొప్పవి, భూమిరుహంబులు = చెట్లు, దండడి = తఱుచు.

తాత్పర్యము

అందమైన గుహాలు మిక్కిలి యింపుగా నాఁడు నెమిళ్లు బిగ్గరగా నలు పెక్కులఁ గూయు ధ్వనులు పూచి కాచి సంతోషము విస్తరింపఁజేయు పెద్ద వృక్షములు కలవై పర్వతంబులు మిగుల దూరముగాఁ దగ్గఱగాఁ యున్నవి.

తే. పెక్కుతావులఁ బైడియు ♦ వెండి రాగి, ధాతువులచేత నొప్పు ధా ♦ త్రీతలములు
పన్నెల నలంకరించిన ♦ వారణముల, చెన్ను వహియించుచున్న వోలె యున్నకంటె ..౨౪..

పెక్కుతావుల = అనేక స్థలములందు, పైడి = బంగారు, ధాతువులు = శుద్ధిచేయని లోహములు, వారణముల చెన్ను = ఏనుగుల కాంతి.

తాత్పర్యము

తమ్ముఁడా! యనేక స్థలములందు బంగారు వెండి రాగి యీ లోహములచే నొప్పు భూప్రదేశములు రంగులు పూసిన యేనుఁగుల విధమున నున్నవి, చూచితివా మత్తకోకిలము. సాలతాలతమాలతుంగర ♦ సాలజాలమధూకకు
ద్దాలవంజుల నక్తమాలవి ♦ తానసిందుక చందనో
ద్దాలచంపకపారిజాతక ♦ దంబనింబకపిత్థత
కోలకేసరజంభకింశుక ♦ కూలపాటలకోటులన్. ..౨౪౩

సాల=మద్దిచెట్లు – తాల=తాటిచెట్లు – తమాల=చీఁకటిమ్రాఁకులు – తుంగ=ఎత్తైన, రసాల=తియ్యమామిడిచెట్లు, జాల=సమూహము, మధూక=ఇప్ప, కుద్దాల=కాంచనచెట్లు, వంజుల=అశోకములు, నక్తమాల = కానుగుచెట్లయొక్క, వితాన = సమూహము, సిందుక చెట్లు, చందన = శ్రీగంధపుచెట్లు, ఉద్దాల = విరిగిన మ్రాఁకులు, చంపక=సంపంగిచెట్లు, పారిజాత=పారిజాతముల, కదంబ=గుంపు, నింబ = వేపచెట్లు, కపిత్థ=వెలగచెట్లు, తకోల=తకోలపుచెట్లు, కేసర = పొన్నచెట్లు, జంభ = నిమ్మిచెట్లు, కింశుక=మోదుగుచెట్లు, కూట=సమూహము, పాటల=పాదిరిచెట్లు: వీని యొక్క కోటులన్=సమూహములచే.

మత్తకోకిలము. ర స జ జ భ ర గణములు. ౧౧-వ యింట యతి (అన్నియుఁ జెట్లపేరులే కావునఁ దాత్పర్యము వ్రాయలేదు.)

చ. గిరులు రహించె నీతలము ♦ కీర్తితమృగపక్షిలోకసుం
దరమును బుణ్యదంబు నిటఁ ♦ దమ్ముఁడ పక్షివిభుండు బాస పై

పరఁగ వసింత మన్న వెసఁ ♦ బర్ణకుటీరము సద్విశాలముఁ
ఖరకరవంశవర్ధనుఁడు ♦ గట్టె సుమిత్రతనూజుఁ డన్నకై. ౨౭౮

గిరులు = పర్వతములు, రహించెఁ = ప్రకాశించుచున్నవి. తలము = స్థలము, కీర్తితము = పొగడఁదగినది. మృగపక్షి లోకసుందరము=మృగములయు పక్షులయు సమూహముచే నందమైనదియు, పుణ్యదంబు = పుణ్యమిచ్చునది. పక్షివిభుండు = జటాయువు, బాసట=సహాయుఁడు, వెసఁ=త్వరగా, పర్ణకుటీరము = ఆకుటింటిని, సద్విశాలము=మిగుల విశాలమైనది, ఖరకరవంశవర్ధనుఁడు = సూర్యవంశమునువృద్ధి చేయువాఁడు, సుమిత్రతనూజుఁడు=లక్ష్మణుఁడు అన్నకై=రామచంద్రుని నిమిత్తమై.

తా త్ప ర్య ము

పర్వతములు ప్రకాశించుచున్నవి. ఈ ప్రదేశము శ్లాఘ్యమైనది మృగములయుఁ బక్షులయు గుంపులచే నందమైనది. పుణ్యము నిచ్చునది. కావున నిచ్చట మనకు జటాయువుతోడుకాఁగా నుందము. త్వరగాఁ బర్ణశాల నిర్మింపుము. అనఁగా లక్ష్మణుఁడు శీఘ్రముగ నొక యాకుటింటిని గట్టెను.

—♦ లక్ష్మణుఁడు పంచవటిఁ బర్ణశాల నిర్మించుట 7—

ఉ. నేలఁ బునాది ద్రవ్వి కడు ♦ నేటుగ గోడలు పెట్టి బొంగుకం
బాలను నిల్పి వానిపయి ♦ ప్రక్క వెదుళ్లను బర్చి జమ్మివా
సాలు గుదిర్చి నారలను ♦ జక్క బిగించియు బోద తెల్లునున్
జాలఁగఁ గప్పి దిమ్మెసను ♦ సారెకు దంచి సపాటుగా మహిన్. ౨౭౯

పునాది = ఆస్థిధారము - నేటుగ = చక్కఁగా - సపాటుగా = చదరముగా- ఎచ్చు తెచ్చులు లేకుండ-

తా త్ప ర్య ము

భూమియందుఁ బునాది తీసి చక్కఁగ గోడలుపెట్టి లావువెదుళ్లు స్తంభాలుగ నాటి వానిమీఁద ప్రక్క వెదుళ్ళు సన్ననివి పఱిచి జమ్మిగొమ్మలు వాసాలుచేసి నారలతో గట్టిగ బిగించి యా వెదుళ్ళమీఁద బోదెతెల్లును దట్టముగఁ గప్పి నేలనుగట్టియు చదరము నునుపు నగునట్లు దిమ్మెసతో మూఁడు నాలుగుమార్లు నీళ్ళు చల్లిచల్లిదంచి,

నీ గోదావరిఁ బోయి ♦ క్రుంకి సత్వరుఁడయి,పండ్లుఁ బూవులుఁ దెచ్చి ♦ బలియొనర్చి
శాంతికార్యంబుల ♦ సాంతము ల్గావించి, యన్నకుఁ గాన్పించె ♦ నాశ్రమంబు
సీతాసమేతుఁడై ♦ శ్రీరాముఁ డది చూచి, యానందరసభరి♦తాత్ముఁ డగుచుఁ
దమ్ముఁ జేరఁగ దీసి ♦ తనకౌగిటను గ్రుచ్చి,యనురాగ ముప్పొంగ ♦ ననియె నిట్లు
తే. ఘనమతీ! భవత్కృతమహా♦కార్యమునకు, నీడుగాఁ బారితోషకం♦బేమి యీయఁ
గలను గావున నర్మిలిఁ ♦ గౌఁగిలించి,నాఁడ నీ శక్తి కేమును♦వాఁడఁ గుట్టి. ౨౮౬

క్రుంకి=స్నానముచేసి, సత్వరుఁడయి=త్వరతోఁ గూడినవాఁడై, ఆనందరసముచే నిండిన మనస్సుగలవాఁడు - భవత్కృత = నీచేఁ జేయఁబడిన - మహాకార్యము

నకుఁ=గొప్పవనికి-పారితోషకము=కానుక, అర్భకి=ప్రేమతో-కుఱ్ఱి=చిన్న వాఁడా-"తపోవనే-మమే - బ్రహ్మచర్యాదా వాశ్రమోస్త్రియా"మ్మని భాణుఁడు - ఆశ్రమ మనఁగా తపోవనమునకు మఱమునకు బ్రహ్మచర్యాదులకుఁ బేరు.

తా త్ప ర్య ము

ఇట్లు కుటీరమును సిద్ధముచేసి గోదావరికిఁ బోయి స్నానముచేసి జాగుచేయక పండ్లు పూలు తెచ్చి వాస్తుబలి యిచ్చి శాంతికార్యములు గావించి యాశ్రమము సన్నిధిఁ జూపించెను. ఇంతవఱకు సీతారాములు ప్రక్కతోఁటలో నుండిరి. సీతతోఁ గూడి రామచంద్రుఁ డడిచూచి మిగుల సంతోషించి తమ్ముని గాఁగిలించి ప్రేమ యప్పొంగుచుండ నిట్లనియె. గొప్ప మనస్సుగల లక్ష్మణా! నీవు చేసిన గొప్ప కార్య ములకు సమానమైన కానుక నేనేమి యీయఁగలను. కావునఁ బ్రేమతోఁ గాఁగి లించెదను. చిన్నవాఁడా నీ శక్తి నేమని మెచ్చుదును.

చం. అనఘ తలం పెఱుంగుదు సయజ్ఞ! కృతజ్ఞుఁడ వట్టి నిన్ దనూ
జునిఁగను గన్నతండ్రి యతిశుద్ధుఁడు ధర్మ్యుఁడు నాదుపాలికిన్
వినుమనియున్నవాఁడ యని నెమ్మి వచించి సుఖంబుగా వసిం
చెను సటఁ గొంతకాలము వసిష్ఠుఁడు వేల్పు దివంబునం బలెన్. -౩౪౭

అనఘ = స్వార్థమను దోషము లేనివాఁడా ! తలంపెఱుంగుదు = నా యభి ప్రాయము నేను జెప్పకున్నను అన్న కీప్రకారముండుట యిష్టముగదా! యీప్రకారము గట్టిన వదినెతోడ నాయన యేకాంత ముండ సంతోషించునుగదా యని తెలిసికొని చేయువాఁడవు. సయజ్ఞ = నీవు నావలె రాజకుమారుఁడవై భోగముల మరగిన వాఁడ వయ్యు నాశ్రమనిర్మాణమపుడు అన్న కిది, నా కిది యని నీకొక యనుకూలస్థలము నేర్పఱిచుకొనక నాకు సుఖముగలిగించు నేర్పాటులుమాత్రము చేసితివి. కృతజ్ఞుఁ డవు = ఏది యెట్లు చేయవలయునో తెలిసినవాఁడవు. రామచంద్రుఁడు దశరథునకు లేక లేక కలిగిన కొడుకుకావున నాయన విషయములో నేమి యనిష్టము కొట్టునో యన్ని కార్యములు చంద్ర తారాబలములు లోనైనవి విచారించి చేయును. ఇల్లును నల్లీ కట్టించి యిచ్చెను. ఇదంతయుఁ దెలిసినవాఁడగుటచే లక్ష్మణుఁడును అన్నయు నాలోచించి పర్ణకుటీరము నిర్మించెను. అతిశుద్ధుఁడు = మిగుల నిర్మలుఁడు - తండ్రి యంతటి శుద్ధుఁడుగనుకనే నీవు నింతటివాఁడవైతివి ధర్మ్యుఁడు=ధర్మాత్ముఁడు-మునియున్న వాఁడు=జీవించియున్నవాఁడు - తాను జీవించియున్నంతకాలము నావిషయమై యే కొఱతలేకుండ విచారించుచున్నవాఁడు. కావునఁ దాను బోవుచుఁ దన స్థానమున నిన్ను నుంచెనను భావము.

తా త్ప ర్య ము

పారహితుఁడా ! నా యభిప్రాయమెట్టిదో నేనుజెప్పకయే తెలిసికొనఁగలవు. నీతి నెఱిఁగినవాఁడవు. ఏది యెట్లు చేసిన నాకు హితమో తెలిసినవాఁడవు. ఇట్టి

నిన్నుఁ గని మిగుల శుద్ధుఁడును ధర్మాత్ముఁడునైన తండ్రి మరణించినను నా పాలిటికి బ్రతికియే యున్నవాఁడు. నీ వుండుటనుబట్టి యీయన లేఁడను కొఱత దోఁపలేదు. అని చెప్పి సుఖముగా స్వర్గమున విష్ణువువలె నందుఁ గొంతకాలము వసించెను.

పంచవటి

పంచవటీస్థల మేదియను విచారము చిరకాలముగ నన్నేకుల బాధించుచున్నది. భద్రాచలమునొద్ద పర్ణశాల యని కొందఱు నాసికయని కొందఱు సభిప్రాయపడుచున్నారు. ఇం దేది సత్యమో రామాయణముఁబట్టి స్థలశోధనముఁబట్టి నిర్ధారింప వలసియున్నది. (1) పంచవటి గోదావరీతీరస్థమనుట నిర్వివాదవిషయము. (2) పంచవటియొద్ద గోదావరి యుత్తరముననుండి దక్షిణముననకుఁ బాఱుచుండవలెను. ఏలన – రామలక్ష్మణులు సీతాదేవిని గోదావరివెంట వెదకుచు వచ్చిరి. (చూ. ౧౦౪౦–౧౦౪౧–౧౦౧ →) ఇట్లు వచ్చునపుడు మృగములు దక్షిణపుపైపు సీత పోయినదని చూపఁగా రామలక్ష్మణులు –

చక్క దక్షిణముపోక (ఏ అడ్డమునగనుక) నైఋతిదిశగాఁ బోయి జటాయువును గోదావరీతీరమందుఁ జూచిరి – ఈ కారణముచే గోదావరి జటాయుపడిన స్థలమువరకు దక్షిణాభిముఖముగానే పాఱుచుండవలయును – జటాయువునకు గోదావరి జలముతో నివాపములు విడిచిన కారణముచే గోదావరీతీరమై యుండవలెను – (చూ. ౧౧౭౮ 3–పాదము) ఇక్కడనుండి రామలక్ష్మణులు నైఋతిదిశయందే మూఁడుకోసులు పయనించిరి – ఇంతవఱకుఁ దూర్పుగాఁ బోవుటకు నే అడ్డమువచ్చును. కనుకఁ దూర్పుగాఁ బోలేదు. కొంత తూర్పుపోయినఁగాని జటాయువు చెప్పిన దక్షిణమార్గము లభింపదు – కావున నచ్చటనుండి మూఁడుకోసులు తూర్పుగాఁ బోయిరి. ఇప్పు డిప్పటి భద్రాచలమునొద్ద గోదావరికి దక్షిణదిశయం దున్నవారైరి. ఇట్లు వచ్చిన కారణముచే వారు గోదావరిని దాఁటవలసిన పనిలేదు. ఈ కారణముచేఁ బంచవటి గోదావరికిఁ బడమటితీరమం దేయుండెనని యంగీకరింపక తప్పదు. తూర్పునం దుండె నేని గోదావరి దాఁటియేయుండవలెను – ఆ విషయము వాల్మీకి చెప్పలేదు. అది యనుగాక యిప్పటి పర్ణశాలయే పంచవటి యని గ్రహించినచో వారు నైఋతి ప్రయాణము చేసియుండిరేని యేటిపాలు గావలసియుండును – భద్రాచలమునొద్ద నేఱు దాటిన ట్లొకరు వ్రాసిరిగాని యది విచారించి వ్రాసిన వ్రాతకాదు – ఇప్పటి పర్ణశాల కాదుకాని దాని కెదురొడ్డునఁ జక్కఁగఁ బంచవటి యుండెనని చెప్పవచ్చును– నవీనచంద్రదాసు, ఎం. ఏ., గారు ప్రకటించిన మనదేశపటమునందు నాసికను బంచవటిచేసి యక్కడనుండి చక్క దక్షిణముపచ్చినట్లు వ్రాసియున్నారు – ఇది రామాయణమునకు విరుద్ధము – పంచవటి గోదావరీ పశ్చిమతీరమం దుండె ననుటకు స్థలము సహాయపడుచున్నది – పర్ణశాల కెదురుగ రథగుట్టయని యున్నది – ఇందు రావణాసురుఁడు తేరిని దాఁచియుంచెనని చెప్పుదురు – ౮౧3–వ పద్యమున రావణుఁడు సీతా


పంచవటి వటము
పంచవటి
పాతగుట్టలు
రథముగుట్ట
జటాయుగుట్ట
గోదావరి
పర్ణశాల (ఇప్పటిది)
దండకారణ్యము
ఉత్తరము
భద్రాచలము తాలూకా
తూర్పు
భద్రాచలము
దేవపల్లి
దక్షిణము
శ్రీరామగిరి
పడమర

దేవి నెత్తుకొనివచ్చినో లేదో తెలు సిద్ధముగానుండెనని చెప్పబడెను. సమీపముందే యది కానరాకయుండుటచేత నీపనికొనసాగెనుగాని యేటికొకొయొడ్డునఁ దేరు,సీతయు రావణుఁడు మఱికొయొక యొడ్డున నుండిన నిది సాగియుండదు. కావునఁ బంచవటి పడమటివైపుననే యుండవలెను. హరణ మార్గమునకే యయియుండవలెను. అంతియ కాదు. దీనికి సమీపముండే సీతగుట్టలని పెద్ద పర్వతము గలదు. ఇందు ఖరుఁడు యుద్ధమునకు వచ్చినపుడు సీతాలక్ష్మణు లుండిరనియు నా కారణమున కా గుట్టల కా పేరు వచ్చెననియుఁ జెప్పిదురు. కాదనుటకుఁ గారణము కానరాదు. తూర్పుటొడ్డున నుండి దేని యేఱు దాటిపోయి యా యా గుట్టలలో నుండవలసియుండును. ఈ గుట్ట కింద పడమటివైపునఁ బెద్ద బయలున్నది. అందుఁ బదునాలుగువేల రాక్షసులు కలిచి యుద్ధముచేయ బిలువు స్థలము గలదఁట. సీతాలక్ష్మణుల కీ ప్రదేశమున జరిగు యుద్ధము కానవచ్చుచుండును.

అదియునుగాక ౭౩వ-వ పద్యమందుఁ బద్మసరస్సు పంచవటి సమీపమందే యున్నట్లు చెప్పఁబడెను. అదియే యింతవఱకున్నదో లేదో చెప్ప సాధ్యపడదు గాని యిటువంటి పెద్ద చెఱువున్నట్లు కోయలు చెప్పిరి. ఈ చెఱువునకు గోదావరికి నడుమఁ బంచవటి, వర్షకాలమందు నేటినీళ్లు బురదగా నున్నవ్వు డీ చెఱువు నీళ్లు సీతారామలక్ష్మణులు వాడుకొనుచు వచ్చిరి. ఇప్పటి పర్ణశాలకు దక్షిణమున గోదావరీతీరమున భద్రాచలమునకువచ్చుమార్గము నడుమ దుమ్ముగూడెమని యొక గ్రామము గలదు. దీని కెదురుగ నేటి కావలియొడ్డున నొక చిన్న గుట్టకలదు. దీని సమీప మందు జటాయు రావణుల యుద్ధము జరిగె నందురు. కాదనుటకుఁ దగిన కారణ ములు లేవు. ఇప్పుడు గోదావరి తూరుపుటొడ్డు కోసికొని వచ్చుచున్నది. ఇప్పటి యేటినడుమ దుమ్ముగూడెము వీధులు కొన్ని యుండెనఁట. అచ్చటఁ జూచిన వారే చెప్పుచున్నారు. ధూమగూడెము దుమ్ముగూడె మయ్యెను. ఆ గుట్టయొద్దనే జటాయు వును రామచంద్రమూర్తి సంస్కరించెను. ఇప్పటి హంపియే పంపయనియు ఁదఁ జెప్పినచోటఁ బర్ణశాలయుండెననియు జెప్ప మఱియొక నిరాకరింపరాని ప్రబల కారణము గలదు. రామలక్ష్మణులు లంకకుఁబోవునపు డేమార్గమునఁబోయినను లంక నుండి మరలునపుడు పిమ్మటి మార్గమున జక్కఁగాఁబయనించిరిగాని వంకరటింకరత్రోవఁ బోయియుండరనుట స్పష్టము. లంకనుండి సముద్రము దాఁటివచ్చినపిమ్మట రామే శ్వర ముండు స్థలమునుండి యయోధ్యకుఁ బయనించిరనుట యందఱు సంగీకరించి యున్నారు. అది సత్యమేని రామేశ్వరమునుండి చక్కఁగా నయోధ్యకు గీతగీచి నచో నాగీతకు సమీపముండే యెడమవైపునఁ గిష్కింధయుఁ గుడివైపునఁ బంచ వటియు నుండవలెను. ఈరెండు స్థలములను రామచంద్రమూర్తి సీతాదేవికిఁ జూపించెఁ గదా! (చూ.౫౨ ౦౦,౫౨౦౯,౫౨౧౩) ఈ మార్గమునకు నాసికకు సంబంధము లేదు. కావునఁ బంచవటి నాసిక కానేరదు. నాసిక యనునది మొదటిపేరుగాదనియు

నవశిఖ యనునది నాసిక=నాసిక యయ్యెననియుఁ బురాణములందుఁ బ్రసిద్ధికెక్కిన నాసిక శూర్పణఖ దే యగుటచే నా కథకు దానికి మూడిపెట్టిరిఁయు నాకరు వ్రాసి యున్నారు నాసిక పంచవటి కాదనుటకు మఱికొన్ని కారణములు గలవు. నవీన చంద్రదాసుగారు ప్రకటించిన పటమునందు సీతారామలక్ష్మణులు చిత్రకూటము నుండి దక్షిణముగా ఋష్యమూకపర్వతమునకు వచ్చి యచ్చటనుండి పశ్చిమాభిముఖులై నాసిక చేరినట్లు వ్రాసియున్నారు. వారు చెప్పినమార్గమునందు వింధ్యపర్వతమునే గాక నర్మదా తపతులను దాఁటి విదర్భలోనుండి నాసికకుఁ బోవలసియున్నది. ఇది చాల దుర్గమమార్గమటుండ వాల్మీకి సీతారామలక్ష్మణులు వింధ్యమునుగాని నర్మదా తపతులనుగాని దాఁటినట్లు చెప్పలేదు. వారు దాఁటియుండిన నాసుప్రసిద్ధనదులను వాల్మీకి చెప్పియేయుండును. అటియనుగాక నాసికనుండి బయలుదేఱి రామలక్ష్మణులు నిండు దఱీణమువచ్చి యావల నాగ్నేయముగఁ గిష్కింధకువచ్చినట్లు నవీనచంద్ర దాసుగారు వ్రాసియున్నారు. ఇది రామాయణమునకుఁ బ్రత్యక్షవిరుద్ధము. రాము లక్ష్మణులు నైఋతిమార్గమగ (౧౦౮౮-ప.) నావలఁ గొంత మరల నైఋతిగఁ (౧౧౮౦) బోయి యచ్చటినుండి తూర్పుగఁ (౧౧౮౧) బోయి కబంధుని జంపి యచట నుండి మరలఁ బడమటగాఁబోయి పంప (తుంగభద్ర)చేరి యచటకుఁ బడమటనుఁడి శబరి గుహకుఁ బోయిరి. (౧౨౫౩-ప.)

మీఁద వ్రాసినట్లు జటాయు గుట్టయొద్దనుండి నైఋతిగా వచ్చిననే కిష్కింధకు రాఁగలరుగాని నాసికావాదులు చెప్పినట్లు లాగ్నేయమూలగాఁ బోయి యుండిన సముద్రతీరము చేరియుందురు గాని కిష్కింధ చేరియుండరు. ఆగ్నేయ మూలగాఁ బ్రయాణముచేసినట్లు రామాయణమున నొక మాటయైనలేదు. నాసికా పత్ర్యాదులను పంప హంపి కిష్కింధ యనియే వ్రాసియున్నారు.

భద్రాచలమునొద్ద నుష్ణగుండము సీతాదేవి స్నానము చేయుచుండె ననుటయు రేకపల్లెయొద్ద జటాయు తెక్కఁ బడెననియుఁ జెప్పుట కల్పితములు.

—♦ ౧౬-వ సర్గము. లక్ష్మణుఁడు హేమంతఋతువును వర్ణించి యన్నకుఁ జెప్పుట. ♦—

క. కాంతానుజయుతుఁడై యే, కాంతసుఖము మీఱి నుండఁ ♦ గా శారదవే
ళాంతమున నిష్ట మగు హే, మంతము పొడసూపె సురుచి ♦ మంతం బగుచున్.

కాంతానుజయుతుఁడై = భార్యతోను దమ్మునితోను గూడినవాఁడై, ఏకాంత సుఖము=విస్తారసుఖము, సుఖము దుఃఖము ననునవి మనస్సునందున్నవిగాని బయటి పదార్థము లందులేవు తృప్తుఁడే సుఖపురుషుఁడు. సుఖస్య దుఃఖస్య నకోపి దాతా యని కలదుగదా. నిత్యతృప్తున కెందున్నను సుఖమే. శారదవేళాంతమున = శర త్కాలము కడచిపోయిన తరువాత, హేమంతము=మంచుకాలము=పొడసూపె = కానవచ్చెను, సురుచిమంతము=మిగులఁ గాంతిగలది, ఇష్టము=ఋషులకుఁ దపము

చేయ ననుకూలమైనది, ఖరాదుల సంహరించి జయముపొందుటకు మూలమగు శౌర్యణఖను తనయొద్దకు రప్పించుటచే రామునకు నిష్టమైనది.

ఈ ప్రకరణమున శౌర్పణఖాగమనసూచకముగ హేమంతాగమమును లక్ష్మణుండు వర్ణించుచున్నాఁడు.

తాత్పర్యము

ఆ పర్ణశాలయందు నిష్టురాలగు సీతతోను తమ్ముఁడగు లక్ష్మణుతోను మిగుల సుఖముగ శ్రీరామచంద్రమూర్తి యున్నసమయమున శరత్కాలము ముగిసిపోఁగా నిష్టమగు మంచుకాలము ప్రాప్తించెను.

ఉ ఆవల నొక్క వేపున ♦ హుతాగ్నుఁడు రాముఁడు స్నాన మాడ గో
దావరికిం జనంగ వని ♦ తాయతుఁ డై బడిఁ బాత్రహస్తుఁడై
పోవుచు లక్ష్మణుం డసియెఁ ♦ బొల్పయి యబ్దము దేన రాజిలున్
వావిరి నీ కభీష్ట మిది ♦ వచ్చెనుగా యల సీతు వీయెడన్. ౩౫

అబ్దము=సంవత్సరము, దేనన్=దేనిచే, వావిరి = మిక్కిలి, సీతువు = మంచు కాలము, నీ కభీష్టము=నీకుఁ బ్రియమైనది. మాసానాం మార్గశీర్షోస్మి యని మార్గ శిరము, తానే యని కృష్ణభగవానుఁడు చెప్పెనుగదా. నయనై దేవ నవోపగూహా నాని యన్నట్లు ఎండకాలమందువలెఁ గాక చలికాలమందు భార్యాభర్తలు కౌఁగి లించుకొని పండుకొందురు.

శ్రీరామచంద్రమూర్తి తపోవిశేషము తెలియుటకై హేమంతఋతువు వర్ణింపఁబడుచున్నది.

తాత్పర్యము

ఇట్లు హేమంతఋతువు రాఁగా ఆ ఋతువునం దొకనాఁటి తెల్లవాఱుజామున రామచంద్రమూర్తి గోదావరియందు స్నానముచేయ సీతాదేవితోఁ బోవుచుండఁగా లక్ష్మణుఁడు కమండలువు దీసికొని వెంటఁబోవుచుండెను. అప్పుడు లక్ష్మణుఁడు రామ చంద్రునితో నిట్లనియె. అన్నా ! యే ఋతువుచే సంవత్సరము ప్రకాశించునో నీకు నిష్టమైన మాస మేదియో యట్టి మార్గశిరము హేమంతఋతువు నగు మంచుకాల మిపుడు ప్రాప్తించెనుగదా. వ్యాకరణము

దేనన్=అది ఇది ఏది యనువానికిఁ దృతీయాసప్తమ్యేకవచనంబులందు దాన దీన దేన ననియు వాని బహువచనములందు వాన వీన వేన ననియు రూపంబులగు. త్రి. శే. ౬౨.

కం. బీఱు సెక్కఁ మేను ప్రజలకుఁ, గఱు కెక్కఁను నీటి కనవ ♦ గాహ్యముగ నిలన్
మిఱుఁ గెక్కఁ బైరుపచ్చలు, నఱుముఱులే కాప్తుఁడయ్యె ♦ హవ్యవహుండున్.

బీఱును=కాఠిన్యము,కఱుకు=క్రూరత్వము,అనవగాహ్యముగన్=స్నానముచేయ సాధ్యముగాకుండునట్లు, అఱుముఱులేక = భేదభావములేక, ఆప్తుఁడు = కావలసినవాఁడు మేలుకోరువాఁడు, హవ్యవహుండు = అగ్నిహోత్రుఁడు, స్వభావోక్త్యలంకారము.

అగు స్వభావోక్తి జాత్యాదులందుఁగల స్వభావ మెంతేని వర్ణింపఁబడియెనేని, 'హరిణములు చూచె నుత్తరాంగాక్షములును స్తబ్ధకర్ణములుచున్' చందమునను'

ఈ స్వభావోక్తి రసవంతమైన వర్ణనముగా నుండఁబడెను, గాని

మాహిష్మతీ పురీమధ్యే ముహూ ర్తాభూయ మేదినీమ్
ఏకపాదం సముద్ధృత్య శ్వా మూత్రం విసృజత్యహో॥

మహిష్మతీపురము నడుమ నొక కుక్క నేల పలుమాఱు వాసనచూచి యొక కాలెత్తి మూత్రము విడిచెను. ఓరా! అను సట్టులుండి రాదు.

తాత్పర్యము

ప్రజలకు దేహము కఠినమాయెను. స్నానముచేయుటకు సాధ్యపడకుండ నట్లు నీటికిఁ బండ్లువచ్చి కఱువసాగెను. పైరుపచ్చలు కాంతిహీనములాయెను. అగ్నిహోత్రుఁడు మునుపటివలెఁగాక యాపుఁడై దగ్గఱకుఁ బ్రజల రానీయసాగెను.

క. పొంగళ్ళును బొంగింతురు, ముంగడ దేవతలకు బిత్రాదులకు బుధుల్
రంగారు క్రొత్తధాన్యము, లం గడు గతపాపు లగుచు ♦ లాలితచరితా. ౭౫౧౧

రంగారు=కాంతిగన, బుధుల్=తమకు శ్రేయస్కరమగు దాని నెఱిఁగినవారు.

తాత్పర్యము

తమకు శ్రేయస్కరము లగు వాని దెలిసినవారు క్రొత్తధాన్యము రాఁగానే దానిని పాలలోఁ బొంగించి దానిని బిత్రాదేవతలకు దేవతలకు నివేదించి పాపరహితులగుచున్నారు.

దీనికే యాగ్రయణమనిపేరు. 'నాసిష్ట్వాగ్రయణే నాహితాగ్నిర్నవస్య ధాన్యస్యాశ్నీయా ద్వ్రీహీణాం యవానాం శ్యామాకానా మగ్రే పాకస్య యజేత॥' యను సూత్రమున నాపస్తంబు లీకార్య మవశ్యము చేయఁదగినదని చెప్పినాఁడు

తే. దండయాత్రాభిరక్షిని ♦ ధరణిపతులు
పరమగోరససంపన్న ♦తరులు ప్రాజ్య
కాము లయి జానపదులును ♦ గ్రాలుచుండ్రు
గాదె యన్నయ్య యీ మంచు♦కాలమునను. ౭౫౧౨

దండయాత్రాభిరక్షిని = యుద్ధయాత్రయందలి విశేషప్రీతిచే, ధరణిపతులు = రాజులును, పరమగోరససంపన్నతరులు=మిగుల శ్రేష్ఠమైన యాపుపాలు పెరుగు లోనైనవిగలవారు, ప్రాజ్యకాములు=మిక్కిలి కామముగలవారు, జానపదులును = ఊళ్ళయందుండువారు.

తాత్పర్యము

అన్నా! రాజులు యుద్ధమునకై యాత్రాపోవుటయందును బెద్దగ్రామములయందుండువారు పాలు పెరుగు మొదలయినవి తినుటయందును మిగులఁ గోరికగలవారై యీ మంచుకాలమందు వర్తింతురుకదా!

కం. దక్షిణదిశయందు జగ, చ్చక్షువు రాణించు చుండ ♦ శశ్వచ్ఛోభా
లక్షణతిలకచ్యుతహరి, ణాక్షి యనఁగ నుత్తరదిశ ♦ యమరెడిఁ గంటే. ౩౫౩

జగచ్చక్షువు = సూర్యుఁడు, శశ్వచ్ఛోభా = శాశ్వతకాంతి, లక్షణ = చిహ్నమైన, తిలక = నొసటనుంచుకొను బొట్టుచేత, హరిణాక్షి = స్త్రీ ఉత్ప్రేక్షాలంకారము వ్యంగ్యము.

తాత్పర్యము

దక్షిణదిశయందు సూర్యుఁడున్న కారణముచే నుత్తరదిశ ముత్తైదువుచిహ్నమైన ముఖమునకు శాశ్వతకాంతిని గలిగించు కుంకుమబొట్టులేని యాఁడుదానివలె నున్నది. ఇది దక్షిణాయనమగుటచే సూర్యుఁడు దక్షిణదిశయందే యుండును. శ్రీరామచంద్రమూర్తి యుత్తరదేశమున లేమిని నది విధవవలె నున్నది.

తే. సహజముగ మంచుగడ్డల ♦ స్థానమైన
వాఁడు హిమవంతుఁ డీ తతి ♦ వేఁడి వెలుఁగు
మిగుల దూరగుఁ డౌటను ♦ మిత్తె సార్థ
కాఖ్యుఁడై కాలసుహిమంబు ♦ నగ్గలికను. ౩౫౪

సార్థకాఖ్యుఁడై = సార్థకమగు పేరిచ్చోఁ గూడినవాఁడై, అగ్గలికను = అతిశయముచే, నిరుక్తియలంకారము.

తాత్పర్యము

హిమవత్పర్వతము స్వభావముగానే మంచుగడ్డలస్థానము. అందు నీకాలమున సూర్యుఁడు దూరమందుండుటచే మంచుకరఁగుట మానుటచే హిమవంతుఁడు(మంచుగడ్డలుకలవాఁడు)అను పేరర్థముతోఁ గూడినవాఁడై కాలసుహిమచేనొప్పుచున్నాఁడు.

సీ మధ్యాహ్నముల జనుల్ ♦ మలయ సుఖంబుగా, సింపైన నునువెచ్చ ♦ యెండలొప్పె
సలిలార్కాంబులై ♦ చాయల జిల్లను, జలములు గ్రాలె దు ♦ స్సహము లగుచు
మృదులసూర్యాంబు లై ♦ మిహికావృతంబు లై, వలిగాలి వీవఁగ ♦ వనము లెల్ల
మానవ సంచార ♦ హీనంబులుగ ముద్ద, కిట్లు కట్టిన నిజాం ♦ గములు గలుగు
తే. జనులతో దివసంబులు ♦ సాగు నిపుడు, కానఁగా రాని వెలిపడ ♦ కలను గలిగి
పుష్యనీతములయి మంచు ♦ బూఁజువాటి, యీఁదగాలిని రే లిప్డు ♦ వృద్ధిఁ జెందె.

మలయఁగ = సంచరింప, నునువెచ్చ = కొంచెము వేడిమి, సలిలార్కాంబులై = వేడిమిలేని సూర్యునిగలవై, చాయల = చెట్లనీడల, దుస్సహము = సహింపఁగష్టమైనది, మృదులసూర్యాంబులు = తీక్ష్ణముగాని సూర్యకిరణములుగలవై, మిహికావృతంబులై = మంచుచే నావరింపఁబడినవై, వలిగాలి = చల్లనిగాలి, మానవసంచార హీనంబుగఁ = మనుష్యులు తిరుగుటలేక, నిజాంగములు = తమ దేహములు, దివసంబులు = పగళ్లు, వెలిపడకలు = బయళ్ళయందలి పండుకొనుటలు, పుష్యనీతములయి = పుష్యనక్షత్రముచే జగుపఁబడినవియై, మంచుకాలమున రాత్రులు పుష్యనక్షత్రముచేఁ దెలిసికొందురు. బూఁజువాటి = బూఁజుపట్టినట్లు తెల్లనై, ఈఁదగాలి = చల్లనిగాలిచే

వృద్ధిచెందెన్ = పగటికాలముకంటె రాత్రులందుఁ బ్రొద్దెక్కువ యయ్యెను. "అహములు సన్నములయ్యెను, దహనుఁడు హితవయ్యె స్ఫుటదళలయ్యె నిశల్" భాగ.

తా త్ప ర్య ము

ఉదయమున సాయంకాలమున మంచు విశేషించి యుండును, గావున జనులకు సంచారయోగ్యములు గావు. మధ్యాహ్నమందు జనులు సుఖముగ సంచరించుటకుఁ గొంచెము వేడిమిగల యెండ లొప్పుచుండును. చెట్లనీడలయందు సూర్యకిరణములు విశేషముగఁ దగులని కారణమున నీళ్ళు జల్లుమని తాఁకుట కేకష్టముగా నుండును. ఎండలు కొంచెముగా వ్యాపించుటచేతను మంచుచే గప్పఁబడుటను జల్లనిగాలి విసరుట చేతను వనములందు మనుష్యసంచారము లేదు. ఇఁక వానియందలి పక్షులో వాయువునొప్పలచేఁ గీళ్లు పట్టుపోయినవారివలెఁ దమ యవయవములు ముద్దకట్టు కొని పడియుండును. పగ లీవిధముగా జరుగుచున్నవి. రాత్రులందు బయలందుఁ బండుకొనువారు లేరు. పుష్యనక్షత్రమును జూచి ప్రొద్దు తెలిసికొనవలసియున్నది. రాత్రులు బూఁజుపట్టినట్లు తెల్లనాఁటి చలిగాలిచే వృద్ధినిపొందుచున్నవి. పుష్యనీతము= పుష్యముతోఁ గూడిన పున్నమ ప్రధానముగాఁ గలది. పుష్యమాసమునకు సమీపించినవై.

లేలు వృద్ధిచెందెననుటచేఁ దమోగుణము ప్రధానముగాఁగల రాక్షసాదులకు వృద్ధియు, సాధుజనసంచారమాంద్యము, జ్ఞానహీనత గల కాలమును సూచించుచు రాక్షసబాధచే నిప్పుడు దేశమిట్లున్నదని భావము సూచితము.

క. వావిరి నిజసౌభాగ్యం, బీ విధుఁ డర్కున కొసంగి ♦ హిమబిందువులన్
గావి గొని తేజ మతె నో, టావిరిచే గ్రుడ్డియైన♦యద్దము పోల్కిన్. ౧౩౬

ఈ విధుఁడు=ఈ చంద్రుఁడు అనుటచే నింకను సూర్యోదయము కాలేదు. అంతకుముందేకదా స్నానముచేసి యుర్ధ్వమియ్యనలెను. నిజసౌభాగ్యము=లోకమునకు నాహ్లాదము కలిగించు తనశక్తిని, అర్కునకున్=సూర్యునకు, హిమబిందువులన్=మంచు తుంపురులచే, కావిగొని = ఎఱ్ఱబాఱి, తేజమతెన్=కాంతిహీనుఁడయ్యెను, నోటావిరిచే=నోటితో నూదఁగా నాయావిరిక్రమ్మినచే, గ్రుడ్డియైన=సరిగాఁ గాని, ఉపమాలంకారము.

తా త్ప ర్య ము

ఆహ్లాదము కలిగించువాఁడు కావునఁ జంద్రునకుఁ జంద్రుఁడని పేరు. ఇప్పుడా పేరు తనకు వ్యర్థముచేసికొని లోకుల సంతోషింపఁజేయు శక్తిని సూర్యున కిచ్చెను. ఆ కారణముచేఁ దపనుఁడను పేరు (తపింపఁజేయువాఁడు) సూర్యునందు వ్యర్థమై చంద్రునివలె నయ్యెను. అనఁగా సూర్యుఁడు చంద్రునివలెఁ బ్రజలకు సంతోషకరుఁడయ్యెను. చంద్రుఁడో మంచు కురియుటచే జనులకు బాధ కలిగించువాఁడయ్యెను. అంతియగాక మంచుతుంపరలు వ్యాపించుటచేఁ జంద్రబింబము నోటియావిరి క్రమ్మినఁగా

గ్రుడ్డియైన యద్దమువలెఁ గానవచ్చును. వ్యతిరేకాలంకారము. ఐశ్వర్యవంతుఁడని పేరుగల యింద్రుఁడు తన యైశ్వర్యమును రావణాసురుని కిచ్చి తాను దేజోహీనుఁడై యున్నాఁడని సూచితము.

తే. నిండుపున్నమనాఁటివె॥న్నెలలరేయి, యినముచే మలినం బయి॥యెలమి నీయ
దెండఁ గావిరివాతిన॥పృథివికన్య, మాడ్కి నుండియుఁ దత్కాంతి॥సహిమ లేదు.

ఇనము = మంచు, హిమళబ్దభవము.

తా త్ప ర్య ము

నిండుపున్నమనాఁటిరాత్రి మంచుచే మలినమగుటచే సంతోషము గలిగింప కున్నది. ఇది యొండచేఁ గావిగొన్న సీతాదేవివలె నున్నదికాని యామె కున్న కాంతి మాత్రము లేదు. దీనిచే సీతాదేవి యొండఁగొట్టుపడినను గాంతి యుత్సాహము గోలు పోయినదికాదు, అని యేర్పఱుచున్నది. దీనిచే సీతాదేవి రావణుచే బాధింపఁబడి నను దేహము గాసిపడినను ముఖవర్చస్సు, మనస్సునందలి ధైర్యోత్సాహములు తొలుపోవని వ్యంగ్యము.

కం. సహజంబుగ శీతలుఁడై, మిహికాయోగమున నిపుడు ॥ మిహిరకులేం[దా]
రహి ద్విగుణితశీతలుఁ డై, యహర్ముఖములందుఁ బశ్చి॥మానిలుఁ డొప్పెన్.

పశ్చిమానిలుఁడు=పడమటిగాలి, సహజముగ=స్వభావముచేతనే, శీతలుఁడై= చల్లనివాఁడై, మిహికాయోగమునన్ = మంచుతోఁ గూడుటచే, ద్విగుణీకృత శీత లుఁడై=ఇబ్బడించిన చలిమిరి కలవాఁడై, అహర్ముఖములందున్=ఉదయకాలములందు.

తా త్ప ర్య ము

పడమటిగాలి స్వభావముచేతనే చల్లనిది, (౧) వాయువునకు శీతస్పర్శ స్వభావ సిద్ధమని గోవిందరాజీయము, (౨) వాయువున కనుష్ణాశీతస్పర్శము స్వభావమని తీర్థీయము. వాయువునందు వేడిమికాని చలిమిరికాని స్వభావముగ లేదు. ఉష్ణ పదార్థసంగతిచే గాలియు వేడియగును, శీతపదార్థసాంగత్యముచేఁ జల్లనగును. తేజస్సు జలము వాయువునకు వెనుకఁబుట్టినవేకదా. అయినను ఉదయకాలమందు వేడిమిగలిగించు సూర్యకిరణములు లేవు. రాత్రులందు వేడిమిపోయి యుండు ముఖ్యముగ నాలుగవజాముననైన నెండకాలమందును గాలి చల్లగానే వీచును. ఇప్పుడో దానికిఁదోడు మంచుబిందువులును జేరినవి. కావున నుదయమువేళ గాలి యిబ్బ డించిన చలిమిరి కలదై యుండును.

శ్రీరామచంద్రమూర్తి స్వభావముచే దయగలవాఁడు, శాంతుఁడు. క్రోధ మాహారయ త్రీవం వధార్హం సర్వరక్షసా మన్నట్లు రాక్షసవధవేళ నాకార్యము నిమి త్తమై కోపము దెచ్చుకొనును. ఇప్పుడు ఋషీశ్వరులు తమబాధలు చెప్పుకొనుటచే నాయన దయాగుణ మతిశయించినదని భావము.

భగవంతుఁడు స్వాభావికముగఁ గృపాళు వనియు రామావతారకాలమున బ్రహ్మాదిస్తోత్రముచే నాయనకృప మఱింత యధికమయ్యె ని ఋష్యాశ్రమ ఋషుల ప్రార్థనచే నది మఱింత యధికతర్మమైనదనియు సూచితము. గోవిందరాజీయము.

క. యవగోధూమవిరాజిత, మవు బాష్పచ్ఛన్నవిపిన ♦ మరోకోదయమం
దవిరళక్రౌంచీసారస, రవముల శోభిల్లఁ దొడఁగె ♦ రాఘవ కంటే! ౧౬౯

యవగోధూమ విరాజితము = యవలచేతను గోధుమలచేతను, (ఈ పైర్లచే) ప్రకాశించునది, బాష్పచ్ఛన్నవిపినము = మంచుతుంపరలచేఁ గప్పఁబడిన యడవి, అరోకోదయమందు = సూర్యోదయకాలమున, అవిరళక్రౌంచీసారసరవములన్ = దట్టములయిన ఱాఁడు క్రౌంచపక్షులయు బెగ్గురులయు ధ్వనులచే, శోభిల్లఁదొడఁగెన్ = ప్రకాశింపఁ బ్రారంభించెను.

తాత్పర్యము

యవగోధూమములపైర్లచేఁ బ్రకాశించుచు మంచుబిందువులచేఁ గప్పఁబడిన యడవి సూర్యోదయసమయమునకాఁగా ఱాఁడు క్రౌంచపక్షులు బెగ్గురులు వీనిధ్వనిచేఁ బ్రకాశించుచున్నది.

మంచుకాలమున నీటిబిందువులనుండి యావిరిలేచునట్లు పైరులనుండియు నావిరిలేచి పొగవలెఁ గానవచ్చుచుండును.

యవగోధూమవిరాజితము; బాష్పచ్ఛన్నమైన విపినము అనుటచే రావణుని బాధకు వెఱచి లోకము గగ్గురుపాటొంది కన్నీరు గార్చుచుండెనని సూచించును.

అరోకోదయము – రామజననము సూచించును.

క్రౌంచీసారసనినాదములు = రాత్రివేళ మంచునకు వెఱచి గూళ్ళలోఁ బడియుండిన ఱాఁడు క్రౌంచములు బెగ్గురులు సూర్యోదయమున సంతోషముచే నెలుఁగు నిచ్చినట్లు రావణునిచే బాధింపఁబడిన స్త్రీలు పురుషులు రాముఁడుదయించెను. రావణుఁడు చచ్చెనని సంతోషముతో ధ్వనించిరని సూచితము.

బాష్పశబ్దముచే రామకృప సూచితము. యవగోధూమయనుటచే ఋషి తపోవృద్ధి సూచితము రవములనుటచే వేదాధ్యయనము సూచితము. ఇఁక రామకృపాతిశయముచే ఋషుల తపస్సులు వర్ధిల్లి యాశ్రమములు వేదఘోషములు గలవగునని సూచితము. గోవిందరాజీయము.

తే. కలితఖర్జూరసుమముల♦కాంతి గలిగి, పూర్ణతండుల మగు శిరం♦బును నొకింత
వంచి యపరంజిబంగరు♦వన్నె మెఱసి, యున్న వరిపైరు గంటి వే♦యుల్ల మలర.

కలితఖర్జూరసుమముల కాంతి = అందమైన ఖర్జూరపుష్పముల కాంతి, పూర్ణతండులము=వడ్లగింజలతో నిండినది, ఉల్లము + అలరన్ = మనస్సునకు సంతోషము కలుగునట్లు.

తా త్పర్యము

ఖర్జూరపుఁ బూలవంటి కాంతి గలిగి యెన్నులు వడ్లగింజలతో నిండి యూ బరువునఁ దలలువంచి పండుటచే సపరంజి బంగారునన్ని గలిగిన పైరు చూచితిరా?

విద్య యెసఁగును వినయమన్నట్లు సుజనులందు విద్యాధనసంపత్తి పక్వమగు కొలఁది వినయము హెచ్చుచుండును, అని సూచితము. జడలుగల వృద్ధఋషులును శ్రీరామచంద్రమూర్తికి నమస్కరించెద రని సూచిత మని గోవిందరాజీయము.

తే. మంచుతుంపర బెరసి వ్యా ♦ పించు చున్న
కిరణములతోడ నూర్యుఁడు ♦ కరము దవ్వు
నంగ నభ్యుదితుం డయి ♦ చందమామ
పోలె నున్నాఁడు గనుఁగొమ్మ ♦ పుణ్యశీల. ౧౬౧

అభ్యుదితుఁడు = ఉదయించినవాఁడు.

తా త్పర్యము

సూర్యుఁడుదయించినను మంచుతెయుఁ బోలేదు. తుంపరగా సన్నగా వ్యాపించియే యున్నది. ఆ కారణముచే సూర్యుఁడుదయించి చాలఁ బ్రొద్దెక్కినను జందమామవలె నున్నాఁడు.

నీ వడవికిఁబచ్చి బహుకాలమయ్యెను, దుర్బలులనివలె రాక్షసులచే నేల యవమానింపఁబడుచు నూరకున్నావని సూచితము.

తే రామ పూర్వాహ్ణమునఁ బస ♦ యేమి లేక
హాయిగా మేను సోకిమ ♦ ధ్యాహ్న వేళఁ
గించిదాపాండురంబులు ♦ నించుకంత
యెఱుపులై యున్నయవి చూడు ♦ మెండ లివుడు. ౧౬౨

పూర్వాహ్ణమునక్ = మధ్యాహ్నమునకు ముందటికాలమునందు, పస=సత్త, కించిత్ + ఆపాండురంబులు = కొంచెము తెల్లనైనవి.

తా త్పర్యము

శ్రీరామచంద్రా! మధ్యాహ్నమునకు ముందు ఎడవేడిమిలేక సుఖముగా దేహమునకు సోకుచు మధ్యాహ్నమందుఁ గొంచెము తెలుపు కొంచె మెఱుపునై సూర్యకిరణములున్నవి.

రాక్షసులు వర్ధిల్లి నీశక్తిలోకమునకుఁ గానరాకుండఁ జేయుచుండఁగా శక్తిగలిగియు వారిని పేక్షించి యూరకుండుట సరిగాదని సూచితమని గోవిందరాజీయము.

తే. ఇవము తువ్వర రాలుట ♦ నించుకంత, తడిసి యున్నట్టి పచ్చిక ♦ తావులందు
హేళి యీరెండ వ్రాలిన ♦ లీలఁ గంచె, మంచుబొట్లులు వజ్రాల ♦ మాడ్కిఁ దనరె.

ఇవముతువ్వర=మంచుతుంపర, హేళి=సూర్యుఁడు, ఈరెండ = కొంచెముండ.

తా త్ప ర్య ము

సుంచుతుంపర రాలుటచేఁ గొంచెము తడిసియున్న లేఁబచ్చిక పట్టులందు సూర్యుని యీరెండ పడినవిధము చూచితివా ! సూర్యకాంతి యీ బిందువులపైఁ బడుటచే నవి వజ్రాలవలెఁ గానవచ్చుచున్నవి.

రాక్షసోపద్రవముచేత ఋషులు దుఃఖింపఁగా నాపై రాముని కృపగల్గుట సూచిత మని గోవిందరాజీయము.

తే. అడవియేనుఁగు పెనుదప్పిఁ ♦ బడియు మిగులఁ
జిల్లు మని యున్ననీటిని ♦ నల్ల యదిగొ
నంటియును ద్రావకయ తొండ ♦ మల్ల ముడుచు
కొనుచు నున్నది తిలకింపు ♦ కులపతంగ. ౩౨

పెనుడప్పిఁబడి ము=మిగుల దాహముగొనియు, జిల్లుమని= చల్లగా (అనుకరణ శబ్దము), కులపతంగ = సూర్యునివంశమునఁ బుట్టినవారిలో శ్రేష్ఠుఁడా !

తా త్ప ర్య ము

అన్నా ! యీ యడవి యేనుఁగును జూడుము. అది మిక్కిలి దప్పిచే బాధ పడుచుండి నీళ్లు ద్రావవలె నని తొండము కొనఁజే నీటిని దాఁకియు నది జిల్లుమని యుంగుటచేఁ ద్రావక తొండమును ముడుచుకొనుచున్నది.

రావణభయ మధికముగా నున్నదనుట సూచితము, అని గోవిందరాజీయము. దేవత లిష్టభోగము లనుభవింప నెంతో కోరిక గలిగియు ననుభవించుటకై భోగ్య ములఁ దాఁకియు రాక్షసభయముచే మానుకొనుచున్నా రని భావము.

తే. నీటిపక్షులు గూర్చుండి ♦ నీటివెంట
మునుఁగఁగాఁ జంకుచున్నవి ♦ యనఘచరిత
దురమునను గోఁచలగువారు ♦ చొఱఁగలేని
తీరు దలపించుచును వాని ♦ తెఱఁగుఁ గంటె. ౩౩

దురమునను = యుద్ధమందు, గోఁచలు=పిఱుఁదులు, తలపించుచును = జ్ఞప్తికిఁ దెచ్చుచు.

తా త్ప ర్య ము

నీటిపక్షులు ఎప్పుడు నీళ్ళలో నుండునవియైనను నీటివెంటఁ దీరమునఁ గూర్చుండి నీటిలో దిగుటకు భయపడుచున్నవి. వీనినిజూడఁ బిఱికివారు యుద్ధరంగ మునఁ బ్రవేశింప జంకువిధమును జ్ఞప్తికిఁ దెచ్చుచున్నవి.

యుద్ధమునం దాతీతేతి లక్ష్యములేనివాఁడ వయ్యు రాక్షసులతోడి యుద్ధము నకు శంకించుచుండుటచే నీవు పిఱికివలెఁ గానవచ్చెద వనియు నా జంకు వదలి పూనిన కార్యము నిర్వహింపు మనియు భావము.

కం. లో నీహారపుఁజీకటి, పై ని యవశ్యాయతమము ♦ పటుగతిఁ గప్పం
గా నిద్రించెడివిధమునఁ, గాననము విపుష్ప మగుచుఁ ♦ గ్రాలెడి నన్నా. ౨౬౬

నీహారపుఁ జీకటి = మంచు అనెడి యంధకారము, అవశ్యాయ = మంచు యొక్క, తమము=చీకటి, పటుగతిన్=విస్తారముగ, విపుష్ప=పుష్పములు లేనిది, మంచుచేఁ బూ లన్నియుఁ జెడి రాలిన వని యర్థము.

తా త్ప ర్య ము

లోపలను బయటను మంచు అనెడి చీకటి, విస్తారముగఁ గప్పఁగా నడవి పూలులేని దగుచు నొప్పియున్నది. అన్నా ! చూచినావా ?

మంచుకురియుటచే నానీటిబరువునకు ఆకులు చిగుళ్లు కదలమిని నడవి చీకటి క్రమ్మఁగా నిదురించువారివలె నున్నది. మీఁద గ్రమ్మిన మంచుటావిరి నిదురించు వారు దుప్పట్లు కప్పుకొన్న ట్లున్నది. పుష్పములు లేకుండుటచేఁ గన్నులు మూసి కొన్నట్లున్నవి. ఈకారణముచే వనములు నిదురపోవుచున్నట్లున్నవి. గోవింద రాజీ యము, ఉత్ప్రేక్షాలంకారము.

నిద్రించువారికి రాత్రికాలపుఁ జీకటియు నిద్ర యనెడి చీకటియు రెండును నానశ్యకములే. అప్పుడు వారు కన్నులు మూసికొని నిద్రింతురు. ప్రకృతము రెండు విధములయిన మంచు లనెడి రెండు చీకట్లు క్రమ్ముకొనఁగా నడవి నిద్రించున ట్లుత్ప్రేక్షింపఁబడెను. విపుష్ప మనుట కన్నులు మూసికొనుట సూచితము. మహేశ్వర తీర్థీయము.

కం. ఆవిరి గ్రమ్మిననీటను, రావముచేఁ దెలియఁబడెడి ♦ రహి బెగ్గురులక్
తూవరమంచుఁ దడిసిన, యీ వాలుకపంక్తి నేఁడు ♦ లలరెడిఁ గనుమా. ౨౬౭

తూవర=తుప్పర తుంపర, వాలుకపంక్తి = ఇసుక వరుస

తా త్ప ర్య ము

నీళ్లలో నుండు బెగ్గురుపక్షులు మంచుయొక్క యావిరి కప్పుటచే వెలికిఁ గాన రాకున్నను వాని ధ్వనులచేఁ దెలియఁబడుచున్నవి. భూమియో మంచుతుంపరలచేఁ దడిసియున్నది.

ఇందు నదు లనుటచే ఋషులను గ్రహింపవలెను. వీటినీళ్లావిరిచేఁ గప్పఁబడుట, బెగ్గురులు ధ్వనులచేఁ దెలియఁబడుట వీనిచే ఋషు లాశ్రమంబు లందేయుండి దుఃఖా క్రాంతులై వెలికివచ్చిన రాక్షసులు చంపుదు రను భయముచే దాఁగి మూలుగు చుండుట సూచితము.

కం. ఇవ మిదె వయివయి రాలుట, రవికరములు మృదువు లగుట ♦ రామా చలికిన్
బ్రవిమల మగు శిలమీఁదం, దవిలినసలిలములు రసవి♦ధంబుగ నయ్యెన్. ౨౬౮

రవికరములు=సూర్యకిరణములు, మృదువులు=వేడిమిలేనివి, సలిలములు = జలములు, ఇవము = హిమము.

తాత్పర్యము

మీఁదమీఁద మంచు రాలుటచేతను సూర్యకిరణములందు వేడిమి లేకుండుటచేతను రాచుచున్నదా! నిర్మలమగు తామరమీఁదఁ బడిన నీళ్ళుగూడ విషములయియేయున్నవి.

మీఁమీఁద మంచుగురియుట మీఁదమీఁద రాక్షసులు పైపడి వచ్చుట. సూర్యకిరణములు వేడిమిలేకుండుట నీవు మాంద్యము వహించుట. కావునఁ గొండల మీఁదనుండు ఋషులగూడ దుఃఖింపవలసివచ్చెను.

రసమనఁగా విషమనుటకు, "శృంగారముఖ్యమధురాది సువర్ణరేఖో నిర్వ్యాస రాగ గరళద్రవపారదేషు" నానా॥

క. ప్రాలేయధ్వస్తంబును, జాల జరాజర్జరితము ♦ జాతెడి కింజ
ల్కాళిము బిసశేషం బగు, నాళీకముఁజోడఁ గొలను♦నాడెనుఁ బాసెన్. ౩౭

ప్రాలేయధ్వస్తంబు = మంచుచే నాశముచేయఁబడినది. జరా = ముసలితన ముచే, జర్జరితము = పంచికాంతి చెడినది, కింజల్కాళి = అకరుఫ్రేలు, దుద్దులు (దిమ్మెలు), బిసశేషము = తామరకాఁడమాత్రము మిగిలినది, నాళీకము = తామర, నాడెనుఁ = అఁదమును, కమలములకు మంచుకాలము నాశకాలము.

తాత్పర్యము

తామరపూఁపూచి వాఁడఁగాలమగుటచే మంచుచే నందముచెడి వాడి కాంతి బాసి యకరువులు దిమ్మెలు రాలిపోఁగా నాఁడలమాత్రము మిగిలిన తామరలతోఁ గొలఁకు లందము చెడియున్నవి.

ఇచ్చటఁ గొలఁకులు ఋష్యాశ్రమములు, రాక్షసులు తమవారి నందఱను జంపఁగా మునులివారి యింటరినింటరిగా ఋషులు మిగులుటచే నందము చెడిన యాశ్రమముల విధము సూచితము.

అవతారిక:—ఇంతవఱకు శ్రీరాముల యుపేక్షచే ఋషీశ్వరులు పడుబాధలు వారుండుస్థితి యన్యాపదేశముగఁ జెప్పఁబడెను. ఇఁక నక్కడ నయోధ్యలో భరతుని స్థితిఁ దెలుపుచు నాయనను జూడఁబోవుకాలము సమీపించుచున్నది కావున నీ విందువచ్చిన కార్యము పూర్ణముచేయ యత్నింపుమని హెచ్చరించుచున్నాఁడు.

చం. కన నిటు పుండువంటి చలి♦కాలమునన్ భరతుండయోధ్యలో
ఘనతరదుఃఖవేదనను ♦ గ్రాఁగుచు, రాజ్యము మాని, భోగముల్
గొనక, తపస్వియై, నిదురఁ ♦ గూరుచు నేలవయిన్, మితాన్నముఁ
గొనుచును, నీవయిం గలుగు ♦ కూరిమి పెంపున నున్నవాఁడుగా. ౩౮

క్రాఁగుచున్ = తపించుచు.

తాత్పర్యము

ఇటువంటి పుండువలె బాధాకరమైన మంచుకాలమందు నయోధ్యలో మిగుల

దుఃఖబాధచే దపించుచు రాజ్యసంపద వదలి భోగములాసింపక, యుపవాసము లుండి జడలు నారలు ధరించి మంచము లు సఱుపులు వదలి యీరుబయలే నేలమీఁదఁ బండుకొనుచుఁ గొంచెముగా ఫలాదులు దినుచు నీపయిఁగల భక్తిచే భరతుఁడు నవయుచున్నాఁడు గదా.

క. ఇదియే వేళ కతండును, నిదురఁ మేలుకొని దేటి ♦ నీట మునుంగఁ
గదుకొని ప్రకృతులు గొలువఁగ, సదమఁ మతిఁ జనుచు నుండు ♦ సరయువుఁ జేరఁ.

ప్రకృతులు = మంత్రులు మొదలగువారు, కొలువఁగ = ఆయనపైనున్న భక్తిగౌరములచే నా సమయమందును సేవించి వెంటరాఁగా.

తాత్పర్యము

అన్నయ్యా! మనము లేచినవేళకే భరతుఁడును నిద్రలేచి సరయూనదిలో స్నానముచేయుటకై మంత్రులు మొదలగువారు చుట్టు క్రమ్ముకొని సేవింపఁగా నిర్మల మగు మనస్సుతోఁ బోవలసివచ్చినే యతఁడు విచారములేక పోవుచుండును గదా.

భరతుఁడును నానప్రస్థచర్య జరుపు నందిగ్రామంబున నున్నవాఁడు. ఆశ్రమ స్వీకారము చేయలేదు కావున నాయన గ్రామమందుండుట దోషముగాదు, ఇంట నుండియు సన్న్యసింపలె నడ్డంపవచ్చును గదా.

క. గారామునఁ బెరిగిన సుకు, మారుఁడు భరతుండు సుఖము ♦ మఱిగిన యాతఁ
డేరీతి నపరిశేలన్, సారసనయనుండు గ్రుంకు ♦ సరయువునందున్. ౩౭

గారామున = అల్లారు ముద్దుగా, పెరిగిన = తండ్రి భరతుని ప్రేమతోఁ బెంచెను. నీవన్నను నతని విశేషప్రేమచేఁ బెంచితివి, సుకుమారుఁడు = ప్రేమరస భరితములయిన నీ చూపులు మీఁద సోకినను వాడిపోవునంతటి కోమలదేహము గలవాఁడు, అపరిశేలన్ = అపరరాత్రములందు, కొలవిధనలగు స్త్రీలు మనుష్యులు తెమ మొఖమును నుదయమునసే చూచిన జారత్వమున మగనిఁ జంపిన యీ ముండ ముఖము ప్రొద్దునసే చూచితిమి. నేఁడేమో కీడు కలుగునని యెల్లు తమ్ము దూషింతురని యెవరు నిద్రలేవకముందే లేచి వెలికార్యములు తీర్చుకొందుఁగా యట్లే జనులు నిద్రలేచిన తరువాతఁ దానును లేచి బయటవచ్చిన దన ముఖముఁ జూచువారు ఈ పాపివలనఁ గదా రాజ్యమునకు శ్రీరామచంద్రమూర్తికి నింతకష్టము వచ్చెనని దూషింతురని భయపడి మనుష్యసంచారములేని యపరరాత్రులందు స్నానమునకుఁ బోవునని భావము. సరయువునందుఁ గ్రుంకఁ = సరయువు వేగముగాఁ బొతు చున్నను తాఁబోళ్ళు విశేషముగ నున్నను మనస్సునందు గల దుఃఖాతిశయముచే దానిని లక్ష్యపెట్టక నిర్భయముగా మునిఁగి స్నానముచేయును. సారసనయనుండు = కమలములు రాత్రివేళ ముకుళించును.

అట్లు హాయిగా నిద్రింపలసిన కాలమందు నేటి చల్లని నీటిలో మునుఁగును, క్రుంకుఁ = మునుఁగును. ఒడ్డుననుండి చెంబుతో నీళ్ళుముంచి పోసి

కొనుట కాదు, సీళ్ళలో మునుఁగును. ఎంతసేపు? ఎంతలోఁతున మునిఁగినఁ బరులు వెలుపలికిఁ దీసికొని రాఁబలసియుండునో యంతసేపు మునుఁగును. ఇటువంటి వాఁ డెల్లు చల్లని యేటినీళ్ళలో మునుఁగును అని లక్ష్మణుఁడు సందేహించుచున్నాఁడు. వీలనఁ దనకు రామవిరహతాపము లేదు, ఇతరవిచారము లేదు. కనుక లక్ష్మణునకు నీళ్ళు చలి యని వేఁడిమి యని తెలియుచున్నవి. కావునఁ దనవలెనే భరతుఁ డనుకొని సందేహించుచున్నాఁడు. కాని రామవియోగతాపవహ్ని లోపలఁ బ్రజ్వరిల్లుటచే వెలుపలిచలి యాయన మనస్సునకుఁ దగిలినదే కాదు. అదియును గాక 'ఉపతప్తోదకా నద్యా"యఁ రామవిరహముచే నదులు కూడఁ దపించినవియని యుండుటచేఁ జలిప్రశంసయే లేదు. తీవ్రమనోవేదన గల కాలములో వెలుపలి సుఖదుఃఖములు మనస్సున నంటవు.

సీ. మహనీయతరసుకు ♦ మారుండు వీరుండు, సుచిరానుదరుండు ♦ సుందరుండు
రాజితధర్మజ్ఞుఁ, ప్రాజ్ఞుండు, సత్ప్రీమదాపాది ♦ సత్యవాది
నిర్దుష్టకార్యక ♦ నిరతుండు భరతుండు, మత్తారిమడశోషి ♦ మధురభాషి
యాజానుదీర్ఘబా ♦ హుండు డరాగుండు, హ్రీనిషేధుండు జి ♦ తేంద్రియుండు

ఆ. భక్తిమేదురుండు ♦ భవదీయసోదరుం, డఖలభోగరాశి ♦ యాసఁ బాసి
స్వర్గమును జయించె ♦ వనసీమఁ జరియించు, నిన్నుఁబోలి తపము ♦ నిష్ఠఁ దూలి.

మహనీయతర సుకుమారుండు = మిక్కిలి యతిశయించిన కోమలదేహము గలవాఁడు. పెద్దకొడుకవని నిన్నుఁ బెంచిన గోమునకంటెఁ దన ప్రియురాలగు కైక కొడుకను కారణమునఁ బ్రీతిగోను, వీఁడు యుపేక్షించినఁ గైక కోపించునో యను భీతిచేతను నెక్కువ గోమున మనతండ్రిచే బెంపఁబడినవాఁడు మహనీయ సుకు మారుఁడు, వీరుండు=అంతటి సుకుమారుఁడయ్యు యుద్ధరంగమున నెంతగానిక్కిన నోర్చు పరాక్రమముగలవాఁడు సుచిరానుదరుండు=సుందరమై స్వల్పమైన కడుపు గలవాఁడు. సుకుమారులు కష్టముచేయుక తిండిమాత్ర మెక్కువ దినుటచే బొట్టలు ముందఱికి వచ్చియుండును. ఈయన కట్లులేదు, అనఁగా కడుపే లేదని యర్థము కాదు. ఉదరము స్వల్పముగా నున్నదని యర్థము. నకారమునకు అల్పమనియు నర్థము గలదు. హేరంబేనఃపుమాన్నాస్త్రీ నాభానం జ్ఞానవాద్యయోఃపంధ్యా నూక్ష్మ పరిక్లిష్ట శూన్యభేదేషు నస్త్రీషు, నానా॥ ర॥ న+ఉదరుఁడు = అనుదరుఁడు, నకారమునకుఁ బరముగ వృత్తియందు నచ్చువచ్చెనేని 'న' అ అగును, అనుదరుఁ డనఁగా అరచేతివలె లోపలికిఁబోయియుండు కడుపుకలవాఁడు, సుందరుఁడు = అంద గాఁడు, రాజితధర్మజ్ఞుఁడు=ప్రకాశించు సమస్తధర్మములు తెలిసినవాఁడు, ప్రాజ్ఞుఁడు= చదువుటచేఁ దెలియుట మాత్రమే కాదు. వానిని జక్కఁగా నాలోచించి యవలోడ నము చేసినవాఁడు, సత్+ప్రమదాపాది = సత్పురుషులకు సంతోషము గలిగించు వాఁడు, సత్యవాది=ఇతరులకు సంతోషము గలిగింపవలయునని యసత్యము చెప్పు

వాఁడునుగాఁడు. నిర్దుష్ట = దోషములేని, కార్యైక = కార్యములందే, నిరతుండు = అతిప్రీతిగలవాఁడు, మత్తారి మదశోషి = మదించిన శత్రువుల గర్వమును నెండ జేయువాఁడు, మధురభాషి = శత్రువుల గర్వము నణఁచుటయందును కఠినముగ మాటలాడువాఁడు కాఁడు, ఆ + జాను + దీర్ఘ బాహుండగుఁడు = మోఁకాళ్ళనఱకుఁ గల నిడుపులైన చేతులుగలవాఁడు, అరాగుండు = మాత్సర్యము లేనివాఁడు, 'రాగోను రాగో మాత్సర్య' యని నిఘంటువు, హ్రీనిషేధుండు = చేయరాని పనులు చేయుట యందు సిగ్గుపడువాఁడు, జితేంద్రియుండు = ఇంద్రియముల జయించినవాఁడు, భక్తి మేదురుండు = నీయందు గాఢమైన భక్తిగలవాఁడు, భవదీయ సోదరుండు = నీతోడఁ బుట్టినవాఁడు, తమ్ముఁడు, అఖిలభోగరాశి = సమస్తభోగముల కుప్పయైనవాఁడు.

తాత్పర్యము

నీకంటెను మిగుల సుకుమారుఁడును వీరుఁడును పలుచని కడుపుగలవాఁడును చక్కనివాఁడును కావునఁ గష్టింపఁదగినవాఁడును, సమస్తధర్మములు తెలిసిన వాఁడును, వానిని జక్కఁగ నవలోడనము చేసినవాఁడును, సజ్జనులకు సంతోషకరుఁడును, సత్యవాదియు, దోషములేని కార్యములఁ జేయువాఁడును. మదించిన శత్రువుల గర్వ మణఁచువాఁడును, తియ్యని పలుకులు పలుకువాఁడును, మోఁకాళ్ల నంటు చేతులు గలవాఁడును, మాత్సర్యము దుష్కామము లేనివాఁడును, చేయరానిపనులు చేయుటయందు సిగ్గుపడువాఁడును, ఇంద్రియజయము గలవాఁడును, గాఢభక్తి గల వాఁడును, అఖిలభోగముల రాశియగువాఁడును నగు నీ తమ్ముఁడు భరతుఁడు ఆశను వసలి యడవియందుఁ దపించు నీవలెఁ దపమున నిష్ఠఁ బూని స్వర్గమును దిరస్కరించిన వాఁడయ్యెను.

నిద్రాహారము లుజ్జగించి, యుపవాసతపఃక్లేశముల బుజ్జగించి నీవిరహతాపాతిశయమున దేహము విడిచెనేని తపఃఫలముగ స్వర్గ మెచ్చట దాపరించునో యది నీ దర్శనమునకు విఘ్నకారి యగుటయే గాక నీ దర్శనమువలనఁ గలుగు ఫలముతో నది సరికాదు కావునఁ బ్రాణములు పోకుండ బిగఁబట్టుకొనియున్నాఁడు.

ఇట్లు నీ వడవులకు వచ్చి దీర్ఘకాలమైనను నీవు సంకల్పించిన ప్రకారము ఋషులు గోరినప్రకారము, రాక్షసవధయుఁ జేయువైతివి. నీకై ప్రాణములు బిగఁ బట్టుకొనియున్న తమ్ముని నాదరించిన వాఁడవు కావైతివి. కాలమా సమీపించు చున్నది. పెట్టుకొన్నకార్యమా బహుప్రయాస సాధ్య మైనదని హెచ్చరించి యందఱి యన్ని యనర్థముల మూలకారణమైన కైకను నిందించుచున్నాఁడు.

చం. మనుజులలోనఁ దండ్రిని గు ♦ మారుఁడు పోలఁడు, పోలుఁ దల్లినే,
యనియెడి లోకవార్త వృథ ♦ యై చనఁ గైకయిపట్టి యందు; నే
మన నుతశీలి యాజి పతి ♦ యై, గుణియౌ భరతుండు పుత్రుఁ డై
చనియెడి కైక యట్టి ఖల ♦ శాతమనస్విని యాట యెట్లొకో. ౨౭౮

యాజి = దశరథుఁడు, ఖల = దుష్టురాలు, శాతమనస్విని = తీక్ష్ణమైన మనస్సు గలది, అట్టి = అంతటి ఘోరకార్యము చేయఁ దెగించినది.

తా ల్ప ర్య ము

ధన్యా పిశృముఖీ కన్యా, ధన్యో మాశృముఖ స్సుతః.

తండ్రిని బోలిన కూఁతురు తల్లినిబోలిన కొడుకు ధన్యులని సామెతయుండఁగా, సముద్రములోఁ గలిసిన నీరు సముద్రమువంటిది కావలసియుండఁగా ధర్మస్వభావుఁడైన దశరథునకు భార్యయై యిటువంటి సుగుణసంపత్తిగల కొడుకునకుఁ దల్లియగు కైక యింతటి దుష్టురాలు, వాఁడిగల మనస్సుగలది యెట్లయ్యెనో.

సీతారాములు నిష్కారణముగ మంచములో గాలిలో నేఁడలలోఁ బడెడి కష్టములు చూచి సహింపలేక వీనికి మూలకందమైన కైకను దూషింపఁదలఁచి యారంభమందే యామె పేరెత్తిన శ్రీరామచంద్రమూర్తి కోపించునని తొలుత "అనారంభో మనుష్యాణాం ప్రథమం బుద్ధిలక్షణమ్, ఆరంభస్యాంతగమనం ద్వితీయం బుద్ధిలక్షణమ్॥ ఒక కార్యమునకుఁ బూనుకొనకయుండుట మొదటి బుద్ధిలక్షణము. పూనుకొనినా సాంతముగ నెఱవేఱ్చుట రెండవ బుద్ధిలక్షణము, అను న్యాయము ననుసరించి పూనినకార్యము నెఱవేర్పకున్నావని యన్యాపదేశముగ హెచ్చరించి యుపమాన ముచే భరతుని ప్రస్తావన దెచ్చి దాని కనుగుణముగఁ గైక ప్రశంసఁ జెచ్చి యామెను లక్ష్మణుఁడు నిందించుచున్నాఁడు.

లక్ష్మణుసందేహము న్యాయమైనదే కాని రామలక్ష్మణ భరతశత్రుఘ్నుల జన్మమునకు బీజము కారణముగాదు. క్షేత్రము కారణముగాదు. పాయసహవిస్సు వహించిన భగవత్తేజము కారణము కాఁబట్టి తల్లిదండ్రుల గుణములు వీరి నంట వలసినది లేదు.

చం. అన విని కైక నేల దురు ♦ సాడఁగ! రాఘవవంశనాథు త
త్తనయచరిత్రఁ జెప్పుము ము ♦ దం బగు, నే వనవాసనిష్ఠపై
మనము దిటంబు చేసియును ♦ మాన్యుని సభ్యతుం దలంచినఁ
వనటను మానసంబు కడు ♦ బాలిశవృత్తి భజించు లక్ష్మణా. ౭౭॥

అనఁ = తనయందలి భరతునందలి ప్రేమచే నిట్లు చెప్పఁగా, దురుసు + ఆడఁగఁ = కఠినవాక్కులు పలుకఁగా. రాఘవవంశనాథుతత్తనయచరిత్ర = రఘు వంశమున బుట్టినవారిలో గొప్పవాఁడైన, తత్ = ఆ కైకయొక్క, తనయు చరిత్ర= కొడుకు వృత్తాంతము, ముదంబుగఁ = సంతోషించెదను. ఆమె చేసిన కార్యము వలన మన కిప్పటి కేమియుఁ గీడు మూఁడలేదుగదా. నిష్కారణముగ నేల యామెను దూషింపవలెను! పుణ్యాత్ముఁభరతుఁడే ప్రశంసింపును. "ఆస్పోటయంతి పితరః ప్రసన్న త్యంతి పితామహాః" యనుట యట్టివాని విషయమేకదా, వనటను=శోకముచే, బాలిశ వృత్తిని=పామరవ్యాపారమును, సంయోగవియోగములు దైవకృతములు, దేహి

స్వభావగుణములని తెలిసియు నది తెలియని పామరుడు దుఃఖించునట్లు దుఃఖింప మన స్సగుచున్నది.

తా త్ప ర్య ము

ఆ ప్రకారము లక్ష్మణుడు చెప్పగా లక్ష్మణా యేల నిర్మిత్తముగ నీకును దూషించెదవు. రఘువంశనాథుడగు నామె కొడుకును బ్రశంసింపుము. అది నాకు సంతోషముం గలిగించును. వనవాసము సాంతముగ నెఱవేర్పవలయునని మనస్సు దృఢము చేసికొనియును భరతుని దలంచిన పు డయ్యో భరతునియొద్దకుం బోయిన భాగుండునే ఆయనను విడిచివచ్చితినే యని పాముకులకు వలె నాకును దుఃఖము గలుగుచున్నది.

క. ఆసుధురభాషణంబులు, నాసహిత ప్రియోక్తి హృద్యమై యమృతరస
స్తోమసమం బయి యెప్పుడు, నా మనమున మఱపురాదు నాయన వించే. ౩౨౬

ఆ సుధురభాషణంబులు=ఆనాడు భరతుడాడిన తియ్యని మాటలు, ఆసహిత ప్రియోక్తి=ఊ త్తమధుర మేఱుగు ప్రియముగులైన మాటలు, అమృతరసస్తోమసమంబు= అమృతరస సమూహముతో సమానమై, ఎప్పుడు = ఏకాలమందును.

ఛందస్సు. సహితె=ఇందలి తకారము లఘువు.

తా త్ప ర్య ము

నాయనా! లక్ష్మణా ! కొందఱుమాటలు వినుటకు వీనుల విందుగ మధురములుగానే యుండును గాని తుదకు వియోగమునకు పరిణమించును. భరతునిమాట లట్టి యిచ్చకములుగావు. కొన్ని పదార్థములు నాలుకకుం దియ్యగా నుండినను లోపలికిం బోయిన వికారకారణ మగునుగదా, భరతునిమాట లట్టివిగాక యమృతమునంటివి. లోపలికిం బోయినను దేహారోగ్యము గలిగించు నోషధివంటివి. అదియును నొక చుక్క రెండుచుక్కలు గాదు. అమృతరసప్రవాహము గాఁవున సర్వదా యాయన మాటలు నాకు నిప్పటికి మఱపురావు.

క. నిను భరతుని శత్రుఘ్నుని, జనకజ నే గూడియుండు గన్నాదమొన్నం
డొనరునొకో యని వగచుచుఁ, జనియెం గౌతమికి రామచంద్రుం డాడన్. ౩౨౭

తా త్ప ర్య ము

నిన్ను భరతుని శత్రుఘ్నుని సీతను నేను గూడుకొని సంతోషముతో నుండు చున్నాడొకదా యను వ్యసనపడుచు గోదావరికి స్నానార్థమై శ్రీరామచంద్రమూర్తి పోయెను.

ఉన్నవారిని విడిచి లేనివారికైన వగవనేల యనరాదు. ఇంటియం దేదైన పుడుగు జరిగెనేని పదిమంది కొడుకు లెదురుగానుండి యొకఁడు దూరమం దుండినను దల్లిదండ్రుల మనస్సు వానిమీఁదనే యుండును. ఆమాత్రమున నున్నవారిపైఁ బ్రేమ లేదనరాదు. చంద్రుని పదునాఱుకళలలో నొక కళ తక్కువైనను కొఱఁత కొఱఁతయేకదా.

క. చని సీతానుజయుతుఁడై, యినమునిపితృదైవతముల ♦ కెరఁగి కృతాసే
చనుఁడై గిరిజానందులు, తనుఁ గొలువంగ నుండు రుద్ర♦తెద్దతి నుండెన్. ౨౭

సీతానుజయుతుఁడై=సీతతోను దమ్మునితోను గూడినవాఁడై, ఇనమునిపితృదైవతములకున్ =సూర్యునకు ఋషులకు పితరులకు, దేవతలకు, ఎరఁగి=నమస్కరించి, కృతాసేచనుఁడై=స్నానముచేసినవాఁడై, గిరిజానందులు = పార్వతియు నందికేశ్వరుఁడు, రుద్రతెద్దతి=రుద్రునివలె. రుద్రుఁడు=ప్రజలను ప్రలయమందు నేడిపించువాఁడు.

తా త్ప ర్య ము

సీతాలక్ష్మణులతో స్నానము చేసివచ్చి సంధ్యాది కృత్యములను బ్రహ్మాయజ్ఞమును జేసినవాఁడై పార్వతీ నందులతోఁగూడిన రుద్రునివలె నుండెను.

ఇచ్చట రుద్రుని నుపమానముగాఁ జెప్పుటచేఁ గాఁబోవు సంహారకార్యము సూచింపఁబడుచున్నది.

—♦ ౧౭-వ సర్గము. శూర్పణఖ శ్రీరామునిఁ జూచుట. ♦—

ఉ. అహతలక్షణుండు వసు♦ధాత్మజ లక్ష్మణుఁ గూడి గౌతమీ
వాహినిఁ దాన మాడి నిజ♦వర్ణ కుటీరముఁ జేరి యందు ని
ష్టాహితకల్యకృత్యముల ♦ నన్నిటిఁ దీర్చి శాలలో వరా
రోహయుఁ దానుఁ దమ్ముఁడు ని♦రూఢమతిం జని యిష్టగోష్ఠికిన్. ౨౮

వనవాసమునకు సంకల్పించిన పదునాలుగు సంవత్సరములలో నిప్పుడు పదు మూఁడవ సంవత్సరము జరుగుచున్నది, అందిది మార్గశిరము.

తస్మిం స్త్రయోదశాబ్దాని, రామస్య సమతిక్రముః ।
గోదావర్యాస్తటే పుణ్యే, పంచమ్యాం మనోరమే ॥ పాద్మ.

ఏపాపిని సీతాసుఖలతా కుఠారమో ,యెవతె సోదరవంశముస్థాకుద్దాలమో, యెవతె సీతాపాతివ్రత్య శ్రీరామకల్యాణగుణ బలపరాక్రమ రత్నములకు నికషోపలమో, యెవతె కామకీవిధవలకు నెట్టిదండము సముచితమని లోకమునకు స్వానుభవమునఁ బ్రకటించెనో, చెడిపెలగు నాఁడుబిడ్డల మాట వినినఁ గొంపలు గూలుననుటకు నెవతె లక్ష్యభూత యయ్యెనో యట్టి శూర్పణఖ వచ్చుట యిఁక జెప్పఁబడును.

ఆహతలక్షణుండు=గుణములచే ప్రసిద్ధిచెందినవాఁడు శ్రీరామచంద్రమూర్తి, గౌతమీవాహినిన్=గోదావరియందు, తానము=స్నానము, ఆడి=చేసి, నిజపర్ణకుటీరమున్=తనయాకుటింటిని,నిష్టా-హిత-కల్య-కృత్యములన్=శ్రద్ధచేఁ జేయఁబడిన ప్రాతఃకాలమునఁ జేయదగిన కార్యములను, హోమము, బ్రహ్మాయజ్ఞాదులని కొంద ఱనిరి. రాముఁడు సూర్యోదయమునకుఁ బూర్వము హోమము చేయువాఁడని ముందు వ్యాఖ్యాతలు వ్రాసిరి. దాని ననుసరించి చూచిన నిప్పుడు చేయు కార్యములు బ్రహ్మాయజ్ఞాదు లనుట సముచితమేకాని ౨౬-౩-వ పద్యమువలన ౨౬-౧-వ పద్యము

వలన గోదావరికిఁ బోవు సమయమందే సూర్యోదయమైనట్లు లేర్పడుచున్నది. అంతియుకాదు. ప్రొద్దెక్కినట్లును నర్థముకాఁగలదు. ఇది యానాఁటి వర్తమానకాల వృత్తాంత మన వలనుపడదు. ప్రతిదినము జరుగునది యానాఁడు చెప్పెను, గాని యప్పుడే సూర్యుఁడు పుట్టి బారెఁడు ప్రొద్దెక్కినతరువాత స్నానానికిఁ బోయినారనుట విరుద్ధచర్యయేకాక పూర్వోత్తర విరుద్ధచర్యయు నగును. శాలలోఁ=ఇట్లు చెప్పుటచే నిత్యకర్మానుష్ఠానము పర్ణశాల వెలుపలనే చేసి యావల లోపలికి వచ్చిరని తెలియవలెను. నిత్యకర్మానుష్ఠానములు పర్ణశాలకు వెలుపలనే చేయవలెను. వరారోహాయు=సీతయు, వర + ఆరోహ = పెద్ద పిఱుఁదులు గలది, నిరూఢమతిఁ=గొప్ప మనస్సుతో, గౌతమమహర్షి తపస్సుచేసి తెచ్చినది, కావున గోదావరికి గౌతమి యని పేరు. భాగీరథివలె.

తాత్పర్యము

కల్యాణగుణములచేఁ బ్రసిద్ధికెక్కిన శ్రీరామచంద్రమూర్తి సీతాలక్ష్మణులఁ గూడి గోదావరిని స్నానముచేసి తన తపోవనముఁజేరి యందు నిష్ఠచేఁ ప్రాతఃకాల కృత్యములన్నిల్ల నాశ్రమమునసే వెలుపలఁ దీరిచి పడసాలలో సీతయుఁ దాను లక్ష్మణుఁడు పూర్వులు పెద్దల కథలు చెప్పుచు ముచ్చటలాడుచుండ.

క. ఆసీనుం డయి లసదితి, హాసంబులఁ జెప్పు చుండ ♦ నా సౌమ్యుఁడు సీ
తాసహితుం డయి దివిఁ జి,త్రాసంగతుఁ డైన చంద్రు♦రాణిఁ దనర్చెన్. ౨౮౧

ఆసీనుండయి=కూర్చుండి, లసత్=ప్రకాశించు, ప్రసిద్ధులగు పురుషుల, ఇతిహాసంబులు=చరిత్రములు, పూర్వమిట్లు జరిగెనని చెప్పఁబడునది యితిహాసము, చిత్రాసంగతుఁడైన = చిత్రానక్షత్రముతోఁ గూడిన.

తాత్పర్యము

శ్రీరామచంద్రమూర్తి కూర్చుండి పూర్వరాజులయు రాజర్షులయుఁ జరిత్రములు చెప్పుచుండ నా సాధుగుణలక్ష్మీతుఁడు చైత్రశుద్ధపూర్ణిమనాఁడు చిత్రానక్షత్రముతోఁ గూడియుండు చంద్రునివలెఁ బ్రకాశించెను. చిత్రా మూలికమేక మ్మన్నట్లు చిత్ర యొంటినక్షత్రమే శుద్ధమైన తెల్లని కాంతి గలది. అట్టులే సీతయు,

ఆ. కతలు చెప్పుచున్న ♦ కాకుత్స్థమణి దేవ, విభు నదాటుగాఁగ ♦ నిర్జరారి
యైన పంక్తిపదను♦ననుజాత శూర్పణ, ఖాఖ్య చూచి చొచ్చె♦నాశ్రమంబు. ౨౮౨

అదాటుగాఁగ=ఆకస్మికముగ, పూర్వసంకల్పములేక యాదృచ్ఛికముగ, పంక్తిపదను=పదిముఖములుగల రావణాసురుని, అనుజాత=చెల్లెలు, శూర్పణఖాఖ్య= శూర్పణఖ యను పేరుగలది, చేటలంత గోళ్లుగలది. కావున దీనికి శూర్పణఖ (శూర్ప + నఖ) యనిపేరు. దీని మగఁడు విద్యుజ్జిహ్వుఁడు. వీఁడు రావణాసురునిచేఁ జంపఁబడెను. ఈ కథ యుత్తరకాండమునఁ గలదు, చొచ్చెఁ = ప్రవేశించెను.

క. చని సీతానుజయుతుఁడై, యినమని పితృదైవతముల ♦ కెరఁగి కృతాసీ
చనుఁడై గిరిజానందులు, తనుఁ గొలువంగ నుండు రుద్రు♦తడ్డతి నుండెన్. ౨౭౮

సీతానుజయుతుఁడై=సీతతోను దమ్మునితోను గూడినవాఁడై, ఇనముని పితృదైవతములకుఁ =సూర్యునకు ఋషులకు పితరులకు, దేవతలకు, ఎరఁగి=నమస్కరించి, కృతాసీచనుఁడై=స్నానముచేసినవాఁడై, గిరిజానందులు = పార్వతియు నందికేశ్వరుఁడు, రుద్రతిడ్డతి=రుద్రునివలె. రుద్రుఁడు=ప్రజలను ప్రలయమందు నేడిపించువాఁడు.

తాత్పర్యము

సీతాలక్ష్మణులతో స్నానము చేసివచ్చి సంధ్యాది కృత్యములను బ్రహ్మాయజ్ఞమును జేసినవాఁడై పార్వతీ నందులతోఁగూడిన రుద్రునివలె నుండెను.

ఇచ్చట రుద్రుని నుపమానముగాఁ జెప్పుటచేఁ గాఁబోవు సంహారకార్యము సూచింపఁబడుచున్నది.

—♦ ౧౭-వ సర్గము. శూర్పణఖ శ్రీరాముని జూచుట. ♦—

ఉ. ఆహతలక్ష్మణుండు వసు♦ధాత్మజ లక్ష్మణుఁ గూడి గౌతమీ
వాహినిఁ దాన మాడి నిజ♦వర్ణ కుటీరముఁ జేరి యందు ని
ష్ఠాహితకల్యకృత్యముల ♦ నన్నిటిఁ దీరిచి శాలలో వరా
రోహయుఁ దానుఁ దమ్ముఁడు ని♦యూఢమతిం జని యిష్టగోష్ఠికిన్. ౨౭౯

వనవాసమునకు సంకల్పించిన పదునాలుగు సంవత్సరములలో నిప్పుడు పదు మూఁడవ సంవత్సరము జరుగుచున్నది, అందిది మార్గశిరము.

తస్మిం స్త్రయోదశాబ్దాని, రామస్య సమతిక్రముఃl
గోదావర్యాస్తటే పుణ్యే, పంచమ్యాం మనోరమే॥ పాద్మ.

ఏపాపిని సీతానుఖలతా కుతారమో, యెవతె సోదరవంశమునాకుద్దాలమో, యెవతె సీతాపాతివ్రత్య శ్రీరామకల్యాణగుణ బలపరాక్రమ రత్నములకు నికషోపలమో, యెవతె కామకేవిధవలకు నెట్టిదండము సముచితమని లోకమునకు స్వానుభవమునఁ బ్రకటించెనో, చెడిపెలగు నాఁడుబిడ్డల మాట వినినఁ గొంపలు గూలుననుటకు నెవతె లక్ష్యభూత యయ్యెనో యట్టి శూర్పణఖ పచ్చుట యిఁక జెప్పఁబడును.

ఆహతలక్షణుండు=గుణములచే ప్రసిద్ధిచెందినవాఁడు శ్రీరామచంద్రమూర్తి, గౌతమీవాహినిక్=గోదావరియందు, తానము=స్నానము, ఆడి=చేసి, నిజపర్ణకుటీరము=తనయాకుటింటిని,నిష్ఠా-హిత-కల్య-కృత్యములక్=శ్రద్ధచేఁ జేయఁబడిన ప్రాతఃకాలమునఁ జేయదగిన కార్యములను, హోమము, బ్రహ్మాయజ్ఞాదులని కొంద ఱనిరి. రాముఁడు సూర్యోదయమునకుఁ బూర్వము హోమము చేయువాఁడని ముందు వ్యాఖ్యాతలు వ్రాసిరి. దాని ననుసరించి చూచిన నిప్పుడు చేయు కార్యములు బ్రహ్మాయజ్ఞాదు లనుట సముచితమేకాని ౨౬౩-వ పద్యమువలన ౨౬౧-వ పద్యము

వలన గోదావరికిఁ బోవు సమయమందే సూర్యోదయమైనట్లు లేర్పడుచున్నది. అంతియకాదు. ప్రొద్దెక్కినట్లును నర్థముకాఁగలదు. ఇది యానాఁటి వర్తమానకాల వృత్తాంత మన వలనుపడదు. ప్రతిదినము జరుగునది యానాఁడు చెప్పెను, గాని యప్పుడే సూర్యుఁడు పుట్టి బారెఁడు ప్రొద్దెక్కినతరువాత స్నానానికిఁ బోయినారనుట విరుద్ధచర్యయేకాక పూర్వోత్తర విరుద్ధచర్యయు నగును. శాలలోఁ=ఇట్లు చెప్పుటచే నిత్యకర్మానుష్ఠానము పర్ణశాల వెలుపలనే చేసి యావల లోపలికి వచ్చిరని తెలియవలెను. నిత్యకర్మానుష్ఠానములు పర్ణశాలకు వెలుపలనే చేయవలెను. వరారోహయు=సీతయు, వర + ఆరోహ = పెద్ద పిఱుఁదులు గలది, నిరూఢమతిఁ=గొప్ప మనస్సుతో, గౌతమమహర్షి తపస్సుచేసి తెచ్చినది, కావున గోదావరికి గౌతమి యని పేరు. భాగీరథివలె.

తాత్పర్యము

కల్యాణగుణములచేఁ బ్రసిద్ధికెక్కిన శ్రీరామచంద్రమూర్తి సీతాలక్ష్మణులఁ గూడి గోదావరిని స్నానముచేసి తన తపోవనముఁజేరి యందు నిత్యచేఁ ప్రాతఃకాల కృత్యములనెల్ల నాశ్రమమునసే వెలుపలఁ దీరిచి పడసాలలో సీతయుఁ దాను లక్ష్మణుఁడు పూర్వులు పెద్దల కథలు చెప్పుచు ముచ్చటలాడుచుండ.

శ్లో. ఆసీనుం డయి లసదితి, హాసంబులఁ జెప్పు చుండ ♦ నాసౌమ్యుఁడు సీ
తాసహితుం డయి దివిఁ జి,త్రాసంగతుఁ డైన చంద్రు♦రాణఁ దనర్చెన్. ౪౧౧

ఆసీనుండయి=కూర్చుండి, లసత్=ప్రకాశించు, ప్రసిద్ధులగు పురుషుల, ఇతిహాసంబులు=చరిత్రములు, పూర్వమిట్లు జరిగెనని చెప్పఁబడునది యితిహాసము, చిత్రాసంగతుఁడైన = చిత్రానక్షత్రముతోఁ గూడిన.

తాత్పర్యము

శ్రీరామచంద్రమూర్తి కూర్చుండి పూర్వరాజులయు రాజర్షులయుఁ జరిత్రములు చెప్పుచుండ నా సాధుగుణలక్ష్మీతుఁడు చైత్రశుద్ధపూర్ణిమనాఁడు చిత్రానక్షత్రముతోఁ గూడియుండు చంద్రునివలెఁ బ్రకాశించెను. చిత్రామూర్తికిమేఁ మ్మన్నట్లు చిత్ర యొంటినక్షత్రమే శుద్ధమైన తెల్లని కాంతి గలది. అట్టులే సీతయు,

ఆ. కతలు చెప్పుచున్న ♦ కాకుత్స్థమణి దేవ, విభు నదాటుగాఁగ ♦ నిర్జరారి
యైన పం క్తివదను♦ననుజాత శూర్పణ, ఖాఖ్య చూచి చొచ్చె♦నాశ్రమంబు. ౪౧౨

అదాటుగాఁగ=ఆకస్మికముగ, పూర్వసంకల్పములేక యాదృచ్ఛికముగ, పంక్తివదను=పదిముఖములుగల రావణాసురుని, అనుజాత=చెల్లెలు, శూర్పణఖాఖ్య= శూర్పణఖ యను పేరుగలది, చేటలంత గోళ్లుగలది. కావున దీనికి శూర్పణఖ (శూర్ప + నఖ) యనిపేరు. దీని మగఁడు విద్యుజ్జిహ్వుఁడు. వీఁడు రావణాసురునిచేఁ జంపఁబడెను. ఈ కథ యుత్తరకాండమునఁ గలదు, చొచ్చెఁ = ప్రవేశించెను.

తా త్ప ర్య ము

కథలు చెప్పుచున్న విష్ణుసన్నభుండైన శ్రీరాముని నదాటున రానణాసుగుని చెల్లెలు శూర్పణఖ యను పేరుగలది చూచి యాశ్రమమునకు బ్రవేశించెను.

సీ. హార్యక్ష నిభవక్త్రు ♦ నరవిందపత్రాక్షు, సంతతోత్సాహు నా♦జానుబాహు
సలలిత దీప్తాస్యు ♦ సజ్జనతోపాస్యు, నింద్రసమానుని గ♦జేంద్రయానుని
వర్ణితసుకుమారు ♦ బహుళజటాభారు, సమధిక ప్రియదర్శు ♦ శత్రుకర్శు
నిందీవరశ్యాము ♦ సౌందర్యజితకాము, భూపలక్షణయుక్తు ♦ భూరిశక్తు

తే. రాముఁ గనుఁగొని కుసుమనా♦రాచశాతబాణదారితచిత్తయై♦పాపశీల
రాక్షసాంగన యతనిఁ జే♦రంగ వచ్చె, వృత్తిమధ్యు మహోదరి♦వికటవృత్త.

హార్యక్షనిభవక్త్రుఁ = సింహము ఱొమ్ముతో సమానమైన ఱొమ్ముగలవానిని, అనఁగా విశాలమైన ఱొమ్ముగలవానిని, అరవిందపత్రాక్షుఁ = తామర రేకులవంటి కన్నులు గలవానిని, సంతతోత్సాహుఁ = ఎల్లప్పు డుత్సాహముగలవానిని, ఆజానుబాహుఁ = మోఁకాళ్ళనంటు చేతులుగలవానిని, సలలితదీప్తాస్యుఁ = మనోహరమై ప్రకాశించు ముఖముఁగలవానిని, సజ్జనతా + ఉపాస్యుఁ = సత్పురుష సమూహ ముచే నుపాసింపఁబడ యోగ్యుఁడగువానిని, గజేంద్రయానుఁ = గొప్ప యేనుఁగు నడక గలవానిని, వర్ణిత = కీర్తింపఁబడిన, సుకుమారుఁ = కోమలదేహముగలవానిని, బహుళ జటాభారుఁ = విస్తారమైన జడలభారముగలవానిని, సమధికప్రియదర్శుఁ = మిక్కిలి ప్రియమైన దర్శనముగలవానిని, శత్రుకర్శుఁ = శత్రువులను కృశింపఁజేయువానిని, ఇందీవరశ్యాముఁ = నల్లకలువవలె నల్లనగువానిని, సౌందర్యజితకాముఁ = చక్కఁదనముచే జయింపఁబడిన మన్మథునిగలవానిని, భూపలక్షణయుక్తుఁ = రాజచిహ్నములు గలవానిని, కుసుమనారాచ = పూలు బాణములుగాఁగల మన్మథుఁడయొక్క, శాత = పదునైన, బాణ = బాణములచే, దారిత = చీల్పఁబడిన, చిత్తయై = మనస్సుగలదియై, పాపశీల = పాపముచేయుటే స్వభావముగాఁగలది, వృత్తిమధ్యుఁ = గుండ్రని నడుముగలవానిని. మహోదరి = పెద్ద పొట్టగలది, వికటవృత్త = భయంకర చర్యగలది.

తా త్ప ర్య ము

సింహము ఱొమ్మువలె విశాలమైన ఱొమ్ముగలవానిని, తామర రేకులవంటి కన్నులుగలవానిని, నెడఁదెగని యుత్సాహముగలవానిని, దీర్ఘములై మోఁకాళ్ళ నంటు చేతులుగలవానిని, అందమై ప్రకాశించు ముఖము గలవానిని, సత్పురుషులచే నుపాసింపఁబడువానిని, ఇంద్రునితో సమానుని, నేనుఁగు నడకవంటి నడక గలవానిని, కీర్తింపఁబడిన కోమలత్వము గలవానిని, విస్తారముగ జడలు ధరించినవానిని, నెంత చూచినను సింకను జూతమను నాళగిలిగించు ప్రియమైన దర్శనము గలవానిని, శత్రు వులఁ గృశింపఁజేయు వానిని, నల్లకలువల చామని చాయ గలవానిని, సౌందర్యమున మన్మథుని జయించినవానిని, రాజచిహ్నములుగలవానిని, మిగుల శక్తిగలవానిని,

సన్నని నడుము గలవానిని, శ్రీరామచంద్రమూర్తినిజూచి కామదగ్ధచిత్తయై పాపపు స్వభావము గల యా రాక్షసి పెద్ద పొట్టగలది భయంకరమగు రూపమును చేగవచ్చెను.

విశాలమైన ఆ మ్మనుటచే దానిని జూడఁగానే స్త్రీలకు గాఢాలింగనమందుఁ గోరిక గలిగించుచున్నదని భావము. ఇట్లే తిక్కనవి యూహించునది.

ఇందు శూర్పణఖ శ్రీరామచంద్రుని జూచి కామమోహితయైనట్లు చెప్పఁబడెను ఇది విధవగుటయేగాక తలవెండ్రుకలు నెరసిన ముసలిదియునికూడ రామాయణము యుద్ధకాండము ౨౨౦-వ పద్యములనఁ దెలియవచ్చెడిని.

సీ. తానేడ నిండారుఁదమ్ముల మోము కురూప
యతఁడేడ రాకాసుధాంశుముఖుఁడు,
తానేడ నరసిన తలవెండ్రుకల డొక్క-
యతఁడేడి నిందింది రాలకుండు.

అని లంకలో రాక్షసస్త్రీలు పలుకుచు శూర్పణఖ రహస్యమును దన దుశ్చేష్టను బయటపెట్టి బొంకెనుగాని యదియెట్లులో (బహుశః సీతాదేవి వలననై యుండును) రహస్యము బయలుపడెను. రాక్షసజాతి విధవలు తలవెండ్రుకలు ధరింతురని దీనివలనఁ దెలియనయ్యెడి.

దేహము ముడుతలు పడి తలవెండ్రుకలు నరసి ముట్లుడిగిన స్త్రీకిని గామము గలుగుననియు వయస్సునుసది కామమును జంపఁజాలదనియు దీనివలన నేర్పడు చున్నది. ఇది సత్యము. ఈయర్థమునే యష్టావక్రునకు త్తరదిక్కును నిట్లని బోధించెను.

స్థవిరాణామపిస్త్రీణాం, బాధతే మైథునజ్వరః
ముసలివారైన స్త్రీలనుగూడ మైథునజ్వరము బాధించును
ఇది మనుచితి మక్రమశ్చ పుంసాం
యదిహ జరాస్వపి మాస్మథవికారాః
యదపి చ నశ్యతం నితంబినీనాం
స్తనపతనావధిజీవితం వా రతంవా. భర్తృహరి.

ఈ విషయమే శృంగారశతకమున నీశ్లోకమందు దెప్పియున్నాఁడు.

చ. సుముఖుని దుర్ముఖమణి, వివిశుద్ధసుశీలుని పాపశీల, యు
త్తమశుభరూపవేషుని నితాంత వికార విరూప, సుస్వరున్
సముధిక భైరవస్వ, వివిశాలవిలోచను భీకరాక్షి, యా
ప్రమదపిసీతకుంతలవివిరాజితుఁ దామ్రశిరోజ, దక్షిణున్. ౩౮౩

సుముఖుని = చంద్రబింబమువలె నందమైన ముఖముగల వానిని, దుర్ముఖమణి=వికారముఖముగల స్త్రీలలో శ్రేష్ఠురాలు, విశుద్ధసుశీలుని = నిర్మలమైన మంచి నడవడిగల వానిని, పాపశీల=పాపముచేయు స్వభావముగలది. ఉత్తమ శుభరూప వేషుని=శ్రేష్ఠమై మంగళకరమైన చక్కఁదనము అలంకారము గలవానిని, నితాంత

వికార విరూప = మిక్కిలి యేవపుట్టఁజేయు కురూపము గలది. సుస్వరుఁ = మంచి కంఠస్వరముగల వానిని, సమధికభైరవస్వర=మిగుల భయంకరమైన కంఠస్వరము గలది. విశాలవిలోచనుఁ = వెడలుపాటికన్నులుగలవానిని, భీకరాక్షి = భయంకరము లైన మిడిగ్రుడ్లుగలది. భ్రమర = తుమ్మెదలవలె నల్లనైన, వినీతమంతలవిరాజితుఁ = అణఁగియున్న వెండ్రుకలచేఁ బ్రకాశించువానిని, తామ్రశిరోజ = గుఱ్ఱపువెండ్రుక లవలె నెఱ్ఱనైన రేఁగిన వెండ్రుకలు గలది.

తాత్పర్యము

మంచియందమైన ముఖముగలవానిని వికారమైన ముఖముగలది, పవిత్ర చరిత్రుని పాపస్వభావ, శ్రేష్ఠమైనయందము నలంకారము గలవానిని మిక్కిలి కురూప, వినినింపైన కంఠస్వరముగలవానిని భయంకర ఖరస్వర, వెడలుపాటికన్నులు గలవానిని గూబకన్నులంటి మిడిగ్రుడ్లుగలది, తుమ్మెదలవలె నల్లుపై నునుపైన వెండ్రుకలు గలవానిని ఎఱుపైన వెండ్రుకలు గలది. పైపద్యముతో నన్వయము.

తే. వామభాషిణి, తరుణుని ♦ బలితదేహ, దారుణాకార ప్రియునిను ♦ ద్దగ్ధభయద
వేష యిట్లనుఁ బంచశ ♦ రేషుదగ్ధ,చిత్తయగుచును మోహంపుఁద త్తరమున.౨౪౨

దక్షిణుఁ=కపటములేని మాటలవానిని, వామభాషిణి = వక్రభాషలుగలది, తరుణునిఁ=వయస్సువానిని, పలితదేహ=నరసిన దేహముగలది, దారుణాకార = భయంకరాకారముగలది, ప్రియునిను = చూడఁ బ్రియమైన యాకారముగలవానిని, ఉద్దగ్ధభయదవేష=మిగుల భయంకరమైన వేషముగలది, పంచశర=మన్మథుని, "అరవింద మశోకంచ చూతంచ నవమల్లికా, నీలోత్పలంచ పంచైతే పంచబాణస్య సాయకాః" కమలము, అశోకము, లేమామిడి, మల్లె, నల్లకలువ ఈ పుష్పములు మన్మథబాణములు, ఇషు=బాణములచే, దగ్ధ=కాల్పఁబడిన, చిత్త = మనస్సుగలది, మోహంపుఁదత్తరమునఁ = మోహమువలనఁగలిగిన తత్తఱపాటుతో.

తాత్పర్యము

ఋజుభాషిని వక్రభాషిణి, వయసువానిని తలవెండ్రుకలు నరసిన ముసలిది, భయంకరాకార ప్రియుఁడగువాని భయంకరవేషముగలది, మన్మథబాణములచే దహింపఁబడిన మనస్సుగలదై మోహావేశముచే నిట్లనెను.

దగ్ధచిత్తయనుటచే వివేకము పూర్ణముగ నాశమయ్యెనని భావము. కాముకునకుఁ గన్నులు లేవు. తన యయోగ్యత ఎట్టివానియోగ్యత పరిశీలించు వివేకము కాముకునకుఁ గలుగదు అని తెలుపుటకే యిరువురను గవి పోల్చి చెప్పెను.

దీనివలనఁ గామ మెట్లు బుద్ధిని నాశముచేయునో తెలియనగు

♦— శ్రీరాముఁడు శూర్పణఖకుఁ దమ వృత్తాంతముఁ జెప్పుట ♦—

ఉ. ఎవ్వఁడ వీవు? చెప్పుము ము♦నీశ్వరవేషముఁ దాల్చి భార్యతో
నివ్వనభూమిఁ జాపనిశి ♦ తేషుచయంబులఁ బూని రాక్షసుల్

క్రొవ్వున సంచరించు నెడఁ ♦ గ్రుమ్మర నేల ? నిమిత్త మేమి మీ
రివ్విధి నందు నుండ ? నన ♦ నిట్లనియెన్ ఋజుబుద్ధి రాముఁడున్. ౧౫

నిశితేషుచయంబులు = పదునైన బాణముల సమూహములు.

తా త్ప ర్య ము

నీ వెవ్వఁడవు, జడలచే మునీశ్వరులవేషము ధరించి కామకుఁడవై భార్య తోను క్షత్రియరూపమున విల్లు బాణములతోను రాక్షసులు స్వేచ్ఛగాఁ దిరుగు నీ స్థలమున కేల వచ్చితివి? ఈ ప్రకార మిచ్చటనుండఁ గారణమేమి? అని యది యడుగఁగా శ్రీరామచంద్రమూర్తి వంచనలేక యథార్థము నిట్లు చెప్పెను.

జడలు ధరించి నీవు మునివేషము వేసియుఁ గామమునకు వశుఁడవై భార్య తోడనున్నావు. క్షత్రియశూరునివలె విల్లు బాణములు ధరించియున్నావు. ఇచ్చటి రాక్షసులు నీ వొక మగవానివలె భార్యతోనుండుటయు సహింపరు, శూరునివలె విల్లు బాణములు ధరించియుండుటయు సహింపరు, అని భావము.

కం. రామున కసృతం బాడుట, ఏమాత్రం బైనఁ గా ద ♦ భీష్టం, బంచున్
రామానికటమునఁ దప, శ్శ్రీసుహితావస్థ నింక ♦ జెప్పఁగ నేలా. ౧౮

అసృతము=అసత్యము, ఏమాత్రంబైనఁ = ఎంత కొంచెమైనను, రామానికటమునన్ = స్త్రీసన్నిధానమందు, తపశ్శ్రీసుహితావస్థ = తపస్సంపదచే నుండు నుత్తమస్థితియందు. తా త్ప ర్య ము

ఎట్టి సుదర్భమందు నవ్వులకైనను అసత్యమాడుట రామున కిష్టమైన కార్యము గాదు. అందు నాఁడువారి యెదుటఁ దపస్సుచేయుచుండు స్థితియం దబద్ధ మాడఁ డని చెప్పనలెనా.

స్త్రీలయెదుట నసత్యమాడరా దనుటచే పరోక్షమున నాడనచ్చునని యభి ప్రాయముగాదు. పరోక్షమున నసత్య మాడువారుకూడ వారియెదుట నసత్యమాడ రాదు. వీఁడిట్టిపంచకుఁడా యని వారు తలఁచుటచే గౌరవహాని యగుటయేగాక భర్త లసత్యమాడిన మే మేల యాడరాదని వారు నసత్యమాడుదురు. ఆకారణమున వారిపాపము తాము పంచుకొనవలసివచ్చును. భార్యలయెదుట నసత్యమాడువాడును భార్య యుండియు జారత్వము చేయువాఁడును, వారి కసత్యమాడుటకు ఱంకాడు టకు ననుజ్ఞయిచ్చినవాఁడే, మార్గము చూపినవాఁడే. రెండవదియగు వ్రతదీక్షా కాలమందు నసత్యమాడినదపశ్శఫలము నాశనమగును. ఒకొక్కటియిట్టిదై యుండగా రెండును గలసియున్నదశలో శ్రీరామచంద్రమూర్తియై యెట్లసత్యమాడఁగలఁడు.

సీ. ధరణీతలేంద్రుండు ♦ దశరథనాముండు, త్రిదశతేజుఁ డొకండు ♦ తేజరిల్లు
నారాజుకొడుకుల♦యం దగ్రజుఁడ నేను, రాముఁ డందురు నన్ను ♦ భూమిజనులు
నాతమ్ముఁ డీతండు ♦ నావెంటఁ జనుదెంచె, లక్ష్మణాఖ్యాతుండు ♦ లలితగుణుఁడు
ఈతన్వి నాభార్య ♦ సీత యందురు పేరఁ, దల్లిదండ్రులయాజ్ఞఁ ♦ దపముకోడి

ఆ. ధర్మకాంక్ష జేసి ♦ ధర్మార్థమై యిట, వచ్చినార మేము ♦ వనిత పంచె
యిటి కెవ్వ మెవ లెఁ♦వీవు? నీవే రేఁ? తథ్యమాడు మెవరి♦దాన వీవు? ౨౧౭

తిదిశ తేజుఁడు = దేవతల తేజస్సునంటి తేజస్సుగలవాఁడు, అగ్రజుఁడును = పెద్దవాఁడును, ధర్మకాంక్ష=పితృవాక్యపరిపాలన మనెడి ధర్మము నిర్వహించుకోరికచే, ధర్మార్థమై=తపోరూపధర్మము సాధించుకొఱకు; శరణాగత రక్షోరూపక రాక్షసవధము నిమిత్తమని ధ్వని, తథ్యము = సత్యము.

తా త్ప ర్య ము

దశరథుఁడనుపేరుగల రాజు దేవసముఁ డొకఁడు గలఁడు. ఆయనకొడుకులలో నేను పెద్దవాఁడను. నన్ను రాముఁడని లోకులు పిలుతురు వీఁడు నా తమ్ముఁడు, లక్ష్మణుఁ డనువాఁడు, నావెంటవచ్చెను, ఈస్త్రీ నా భార్య, సీతయనుపేరుగలది. తల్లి దండ్రుల యా జ్ఞ మీఱఁజాలక పితృవాక్యపరిపాలన మను ధర్మము నిర్వహించుకోరికతోఁ దపోరూపధర్మము స్థాపించుకొఱకై మేము వచ్చినారము.

మాచరిత్రము వింటివిగదా. ఇఁక నీవేజాతిదానవు ? నీపేరేమి ? ఎవ్వరి దానవు? సత్యము చెప్పుము.

తే ఓయ్య నమనోజ్ఞ వేషంబు♦నొప్పుఁగాన, రాక్షసి వటంచుఁబల్కంగ♦రాదె చెపుము
యిచ్చటికి నీవు రాఁగతిం♦బేయొయసిన,సత్యము నచింతు నోరామ♦చంద్ర! వినుము.

తా త్ప ర్య ము

ఇది రాక్షసభూమియైనను నీ మనోహరాకారము చూచిన రాక్షసివవుటుపసి చెప్పరాదు. ఇచ్చటికి నీవు వచ్చుట కేమి కారణమని రామచంద్రమూర్తియడుగఁగా రామచంద్రా నిజము చెప్పెద వినుము.

ఓయ్య + నమనోజ్ఞ వేషము, కాఁ=కాఁగా, ఆ రాక్షసిని కావని చెప్పరాదు రాక్షసివవుటవని చెప్పవచ్చున ?

దీనివలన రామచంద్రుని సమీపించినపుడు శూర్పణఖ సుందరరూపము ధరించి వచ్చెనని యేర్పడుచున్నది. దానిని విరూపగా కవి వర్ణించుట వాస్తవార్థము తెలుపుటకే.

ఓయ్య + నమనోజ్ఞ వేషము = మనోహరముకాని వేషము, రాక్షసివి గావటంచుక=రాక్షసివి కావని చెప్పసాధ్యపడదు, రాక్షసివే, ఇదిరాక్షసులు సంచారము చేయు స్థలమని నీవు చెప్పుటచే నీవు రాక్షసివనియే తోఁచుచున్నది. కావునఁ గవి యున్నరూపమునే వర్ణించెను.

— శూర్పణఖ శ్రీరాముని మోహించుట —

సీ. నేను శూర్పణఖ నా♦నిగడిన రాక్షస, తరుణి నేరూపైనఁ ♦ దాల్పనేర్తు
నీయరణ్యంబున ♦ నేకతఁ జరియింతు, సర్వభయంకర ♦ చరిత నగుచు

వినలేదె నీ వల॰విశ్రవసుఁపుత్రు, రాక్షసనాయకు ॰ రావణాఖ్యు
నాతండె మాయన్న ॰ యధిక॰నిద్రాళువో, కుంభకర్ణుం డతి॰క్రూరబలుఁడు
తే. దనుజచేష్టితదూరుండు ॰ ధర్మచిత్తుఁ, డగు విభీషణుఁడును దోడు॰లమరరూప !
తోడఁబుట్టువు లా ఖర॰దూషణులును, నతులసంగ్రామశూరు లో॰యందగాఁడ !

ఏకతక = పింటరిగా, సర్వలోకభయంకరచరితను = సమస్తప్రాణికోట్లకు భయము కలిగించు నడవడిగలదానను, ఇట్లు చెప్పుటచే నేన జెప్పఁబోవు రతికార్యము మనము చేయునపుడు అడ్డమువచ్చులకు నెట్టివారును భయపడుదురు అని భావము. అధికనిద్రాళువు = విశేషముగ నిద్రించు స్వభావముగలవాఁడు, దనుజచేష్టితదూరుఁడు = రాక్షసకృత్యములకు దూరమైనవాఁడు, ధర్మచిత్తుఁడు = ధర్మమందు మనస్సుగల వాఁడు, తోడుఁబుట్టినవారు = తోడఁబుట్టినవారు, ఆ = ప్రసిద్ధికెక్కిన, అతులసంగ్రామశూరులు = యుద్ధమం దసమానశూరులు, విభీషణుఁడును = విభీషణుఁడుకూడ నను టచే, మా రాక్షసచేష్టలు లేనివాఁడు కావున మీ లో నుఁడఁదగినవాఁడని కాని నీవు ధర్మాత్ముఁడవని చెప్పుకొంటివే, అట్టి ధర్మాత్ముఁడు, మాలో నాకు సోదరుఁడై యున్నాఁడనికాని భావము.

తా త్ప ర్య ము

ఓ దేవస్వరూప, సుందరుఁడా ! నేను శూర్పణఖ యను రాక్షసస్త్రీని, కోరిన రూపము ధరింపఁగలను, ప్రాణికోటులకు భయము గలిగించుదానన్నై యీ యడవు లలో నేను నొంటరిగ సంచరించుచుందును. విశ్రవసునికొడుకు రాక్షసరాజు నగు రావణునిపేరు నీవు వినలేదా. అతఁడు మా యన్న. నిద్రురబోతు కుంభకర్ణుఁడు, ధర్మాత్ముఁడై రాక్షసచేష్టలులేని విభీషణుఁడుకూడ నా తోడఁబుట్టినవారు. ఖరదూషణులుకూడఁ నాకు దోడఁబుట్టువులే. వారు యుద్ధములందు మహాశూరులు.

ఉ. వారి నతిక్రమించి మది॰వచ్చినచొప్పు చరించుచుందు, నా
కారమునందు నీ సమునిఁ ॰ గానమి నెందును నిన్ను నేను గ
న్నారఁగ గన్నదాది హృది॰యంబున నీవ మగండు గాఁగ నే
గోరితి నిన్నుఁ జేరితి న॰కుంఠితవృత్తిని బూరుషోత్తమా. ౩౯౦

అతిక్రమించి = వారియాజ్ఞకు లోపడక, మదివచ్చినచొప్పున = నా యిష్టప్రకారము, అకుంఠితవృత్తిని = అడ్డములేని విధముగా, పూరుషోత్తమా = నుగవారిలలో శ్రేష్ఠుఁడా.

తా త్ప ర్య ము

వావివరుసలక్కై వారు నా యన్నలని చెప్పితినేకాని వారి యాజ్ఞకు లోపడి వర్తించుదాననుగాను, నా యిష్టప్రకారము నేను దిరుగుచుందును. కావున నీవు నన్ను గ్రహించితివా వారు నీపైఁ గోపింతురని నీవు భయపడవలదు. చక్కఁదనము నందు నీవంటివానిని నేను జూడలేదు. కావునఁ గన్నులార నిన్నుఁ జూచినది మొదలు దొడ్డమగవాఁడా! నీవు నాకుఁ దగిన మగఁడవని నిన్నుఁ గోరితిని. నీవు నన్నుఁ దిరస్క-

లించితివా మా యన్నల నందఱను నీ మీఁదికి యుద్ధమునకుఁ బిలిచికొనివచ్చి చంపిం చెదను.

ఉ. ఏ మనుకొంటివో నను మహీశ! యమేయతరప్రభావ ల
క్ష్మీమితి స్వైరసంచరణ ♦ సిద్ధబలాన్విత; నా మగండవై
హామిక సౌఖ్యముల్ పడయుఁమా, యిది యేమిటి సీత రోఁత, నీ
కీ మది రాక్షి యర్హ మగుఁనే వికృతాంగి విరూప యిస్సిసీ. ౨౪౧

మహీశ=రాజా, అమేయతర ప్రభావలక్ష్మీమిత=కొలఁది చెప్పరాని ప్రభావ సంపదచేఁ దెలియఁబడుదానను, స్వైర = నా యిచ్చచొప్పున, సంచరణ=తిరుగుట యందు, సిద్ధ=ప్రసిద్ధమైన లేక సిద్ధిపొందిన బలముతో, అన్విత=కూడినదానను, హామి కత=గర్వముతో, అహమహమికా శబ్దభవము, వికృతాంగి = వికారమైన దేహము గలది, విరూప = వెఱ్ఱిచక్కగు రూపముగలది, ఇస్సిసీ = ఛీ ఛీ.

తా త్ప ర్య ము

రామా! నన్నేమిగా నీవు తలఁచితివి ఎవతో త్రోవఁబోవు నాఁడుది యను కొంటివా? నేను మహీశుఁడ ననుగర్వము నీకక్కఱలేదు. నేను ఇంతంతని పరి మాణము చెప్పరాని ప్రభావసంపదచే స్తోత్రము చేయఁబడుదాననను, నీవు భూమికిఁ బ్రభు వైనచో నన్నుఁ బ్రభావలక్ష్మియే కొనియాడుచున్నది. అంతియకాదు. నీవు కాల్పఁ బోవలసినవాఁడవే. నేను నా యిష్టముచొప్పున సంచారముచేయు బలమునందు సిద్ధి పొందినదాననను, కాఁబట్టి నా మగండవై నేను శూర్పణఖ మగఁడనని గర్వపడుము. నా కిదివఱకే భార్య యిది యున్నదికదా యందువేమో, ఛీ ఛీ యిది యేమి సీత, చూడ రోఁతపుట్టుచున్నది. వ్రేలెఁడు ముక్కు, వెన్నంటు డొక్క, విఱిచిన బొండె, తుంటలవలె విఱుగు కాలు సేతులు, చింతాకంత కన్నులు, దీనికి గోళ్ళే లేవే, నా సొగసు నేనే చెప్పరాదుకాని నాడొక్క నాపిక్క నా ముక్కు నా చెక్కు నా గోళ్ళు నా కాళ్ళు నా కన్నులు నా చన్నులు నా చేతు లెట్లున్నవో చూడు. ఇది వికార రూప, దీనిని వదలిపెట్టు. పొమ్మనుము దూరముగ, నీవంటివానికి నిటువంటిదా తగిన పెండ్లాము. కాదు కాదు. నేనే యద్దమునుద్దు పెండ్లామను.

శా. ఏనే నీకనురూపభార్యను జుమీ ♦ యిల్లాలిఁగాఁ గొమ్మ న
న్నీ నీ సీతఁ గరాళ దుష్టవనితన్ ♦ హేయన్ మనుష్యాంగనన్
నే నీ తమ్మునితోడ మించెద నిదే ♦ నీ వేను శైలాటవీ
నానాకందరనుందరోర్వుల మగం ♦ డా! వేడ్కఁ గ్రీడింతమా. ౨౪౨

నీ కనురూపభార్యను = నీ రూపమునకుఁ దగిన రూపముగల భార్యను నేనే, కరాళ=భయము గలిగించుదానిని, దుష్టవనిత=దుర్మార్గురాలగుస్త్రీని, హేయ=నీచను, మనుష్యాంగన=మనుష్యస్త్రీని, శైల=పర్వతములందలి, నానా=అనేకము లయిన, కందర=గుహలయందును, ఉర్వుల=భూములయందును, లేక గుహాప్రదేశము

లందును, వేడ్క-గ=విలాసముగా, ఉల్లాసముగా, క్రీడింతమా! ముద్దుమగఁడా! మగఁడా! ఆలుమగనియాట లాడుకొందమా.

తా త్ప ర్య ము

నన్ను సరిగాఁ జూడుము. నేనే నీకుఁ దగినభార్యనుగదా? అవు ననుము. కావున నన్ను నీ భార్యగాఁ గైకొనుము. దీని నేమిచేయు మనెదవా? దీనిని జూచిన నాకే భయమగుచున్నదే, నీ వెట్లు భయపడకున్నావు. దానికి భయపడియే నీవు దానికి నణఁగిపడియున్నావు కాఁబోలు. చుర్రార్రురాలు కావున సవతి మచ్చరమున నన్ను హింసించును. నాకు వశబడితివని నిన్నుఁ బంపును. కావుననే నీచురాలు. అది యునుగాక మనుష్యస్త్రీ. నాకు భోజ్యమైనది. కావున దీనిని నీ తమ్మునితోడ నిపుడే గుటుక్కున మింగెదను. ఆపల నీ కీ జంజాటములేదు. కావున నాముద్దు మగఁడా! కొండలలో నడవులలో గుహలలో స్వేచ్ఛగా నాడుకొందమా?

౧౮-వ సర్గము.

కం అనవుడుఁ జిఱునవ్వులయఁగ, దనుజాంగన కసమబాణ ♦ తాడితకును వా
క్యనిపుణుఁడు మృదులవాక్యం,బున విస్పష్టార్థయు క్త ♦ ముగ నిట్లనియెన్. ౧౮-౩

అసమబాణ=బేసిబాణములుగల మన్మథునిచే, తాడితకున్=తన్నఁబడినదానికి, వాక్యనిపుణుఁడు=మాటలయందు నేర్పుగలవాఁడు, మృదులవాక్యంబునన్=మెత్తని మాటలచే, విస్పష్టార్థయుక్తముగన్=మిగుల స్పష్టమైన యర్థముతోఁగూడినట్లు.

శూర్పణఖ=నఖముఖా త్సంజ్ఞాయామ్. పాణిని, 4-1-58 ప్రకారము శూర్పణఖ యనియే రూపము. అటు సంజ్ఞార్థకముగఁ గాక శూర్ప ఇవనఖా యస్యాస్సాయని విగ్రహము చెప్పినెడల శూర్పనఖయని చెప్పవలెను. సంజ్ఞావాచకముకాదు గావున 'పూర్వపదా త్సంజ్ఞాయాం' మను సూత్రప్రకారము నకారము ణకారముగా మాఱదు.

తా త్ప ర్య ము

అని శూర్పణఖ చెప్పఁగాఁ గామవశ యయిన యా రాక్షసికి మాటలయందు నేర్పుగల శ్రీరామచంద్రమూర్తి కోపపడక మెత్తనిమాటలతో సందేహము గలుగకుండునట్లు తాను జెప్పినది స్పష్టముగ బోధపడునట్లు చెప్పెను.

ఉ. ఆడితి దీనిఁ బెండ్లి, ప్రియు♦రా లిది నా, కెటు వీడ నేరుతున్
జూడుము నిన్నువంటి పెను♦సుందరికిన్ సవతాలిపోరు నా
వీడనిదుఃఖకారణము ♦ వీనిఁ గనుంగొను శీలవంతు, నా
తోడుఁ, బ్రియావలోకను, సు♦దుర్భర తేజని, లక్ష్మణాఖ్యునిన్. ౧౮-౪

ప్రియావలోకనున్=చూచుటకుఁ బ్రియమైనవానిని, సుదుర్భరతేజునిన్=మిక్కిలి సహింపరాని తేజముగలవానిని, లక్ష్మణాఖ్యునిన్=లక్ష్మణుఁడను పేరుగల వానిని.

తాత్పర్యము

రాజసీ ! దీనిని ముందు మించి పెండ్లాడితిని, అయిన మించినదేమి విడువు మనెదవా? ఇప్పుడు ప్రియురాలైన దీనిని నేనెట్లు విడుతును. అది ధర్మముగాదే. అది యుండనీ నేను నుండెదనందువా? నీ వంటి యుత్తమునకు నందగ నొకపు సవతాలి పోరు సహింపరానిది. కావున నీకు దుఃఖము కలుగకపోవదు. నిన్ను దుఃఖ పెట్టుట కా పెండ్లిచేసికొనుట? కావున నా మీఁది భ్రాంతి వదలుము, నేను కామము నిలుపలే నందువా? ఇదిగో వీనిని జూడుము. మంచి శీలము గలవాఁడు. నాతమ్ముఁడు. చూచుటకుఁ బ్రియమైనవాఁడు. సహింపరాని తేజముగలవాఁడు. లక్ష్మణుఁ డను పేరుగలవాఁడు.

శ్రీరామచంద్రమూర్తి యిట్లు పరిహాసమాడవచ్చునా యందురేని "గురు ణాపి సమం హాస్యం కర్తవ్యం కుటిలం వినా" కౌటిల్యము అవమానింపు తలంపులేక గురువుతోనైనను నెగతాళిగ మాటలాడవచ్చును, అను న్యాయము కలదు.

ఉ. వీఁడను భార్యలేఁ, డతులవీర్యమునుండును, జూడ, ప్రాయపుం
బోఁడిమి గల్గునుందరుఁ, డపూర్వి, సతీమణిలాలసుండు, పూఁ
బోఁడి ! భవత్సరూపమును బోల్పఁగ నీకపతిత్వదోష మ
వ్వాఁడె, భజింపు వీని నన పత్నత నెండ సుమేగురీతిగన్. -౪౯౫

భార్యలేఁడు = భార్యలేనివాఁడు, పెండ్లికానివాఁడని శూర్పణఖ గ్రహించెను. నావలె భార్యసమీపమందు లేనివాఁ డని రాముని యర్థము, దీనికి మూలము 'అకృత దారః' అని అమరము అ + కృతదారః = అకారమునకు నంతఃపురమని యర్థము. అకారో బ్రహ్మవిష్ణ్వోశ కమతేష్వంగణే గౌరవేంతఃపురే హేతౌ అని నానా. ర. అనఁగా నంతఃపురమం దుంచఁబడిన భార్యగలవాఁడని యర్థము. అతులవీరవరుండు= శ్రేష్ఠులగు వీరులయం దుత్తముఁడు, జాణ = సమర్థుఁడు, ప్రాయపుంబోఁడిమి = యౌవనసమృద్ధి, 'నపితథా పరిహాస కథాస్వపి' పరిహాస విజల్పికథాభిలాషిగాఁడు. అనియు 'అనృతం నోక్తపూర్వం మే నచ వక్ష్యే కదాచన' అనృతము ముందు చెప్పినది లేదు, ఇఁక జెప్పఁబోవునదిలేదు అన్న రాముని వాక్కులం దసత్యదోష మారోపింపరాదు గనుక నిట్టి యర్థమే గ్రహింపవలెను. ఇట్లు రెండర్థములు కలుగునట్లు చెప్పుట యసత్య మగునా కాదా? రెండర్థములు కలుగఁజెప్పిన ధర్మరాజు దోషియగునేని శ్రీరామచంద్రమూర్తి యేలకాఁడు? రెంటను బులు మోసపోయిరికదా? యను సందేహము రావచ్చునుగాని యది సరిగాదు.

ధర్మరాజు స్వలాభతత్పరుఁడై సత్యము చెప్పవెఱచి మోసపుపథముగఁ జెప్పెను. అది ద్రోణునకుఁ బ్రాణహాని కలిగించెను. శ్రీరామచంద్రుఁ డాడినమాటలవలన శూర్పణఖకు వచ్చిన నష్టిలేదు. ఆయనకు వచ్చిన లాభములేదు. పరిహసించి పంప వలయుననియే యాయన యుద్దేశము. పరిహాసమునకై యాడు నసత్యమందు దోషములేదని శ్రీకృష్ణభగవానుఁడే చెప్పెను.

ఉ. ప్రాణభయంబు పట్టుల, వివాహము వేళల, సర్వ బంధువుల్
మానక నావ నున్నెడ, సమస్త ధనంబును మూలమట్టుగా
హానిగ, హోస్యమాడు సమయంబునయందు ససత్యమాడినన్
దానిని దోషముం చనరు ధర్మవిధిజ్ఞులు పాండునందనా.

కృష్ణలీలామృతము, సూతకృష్ణలీల.

అపూర్వి=ఇతరులముందు భార్యాసుఖమెఱిఁగినవాఁడు పూర్వి. అదిలేనివాఁడపూర్వి, అనఁగా జిరకాలముగ భార్యను జూచినవాఁడును గాఁడు, నాఁబట్టియే సతీమణిలాలసుఁడు = భార్యయందుఁ గోరిక గలవాఁడు. అనఁగా వేఱొకభార్యను గ్రహించు కోరికగలవాఁడని భావము ఆ భార్యనే మరలఁజూడఁ గోరికగలవాఁడనియు భావము. ఈ రెండును ఊర్మిళ నుద్దేశించి చెప్పఁబడెనని యంతరాశయము. భార్యాయుక్తుఁడై యుండు తన సౌఖ్యస్థితిని, భార్యాహీనుఁడై యుండు లక్ష్మణుని స్థితినిఁజూచి యయ్యో! యూర్మిళ మగనిముఖము సూడకుండు పుణ్యమైన లేదాయెఁగా యని యెంత తపించుచున్నదో, ఆమెను బిఱుదుకొని వచ్చియుండిన నామెకు సంతోషముగా నుండును. లక్ష్మణునకు సంతోషముగా నుండును. సీతయుఁ దోడుగానుండును గదా యని రాముఁడు తపించువాఁడు. ఆ యుద్దేశమును లక్ష్మణుని మీఁదఁ బెట్టి బయలుపఱుచుచున్నాఁడు, భవత్సౌభాగ్యమును=నీ సౌందర్యమును, నీక=నీకే, పతిత్వయోగ్యుఁడౌక=పతిగా నుండ నర్హుఁడగును, నీవు + అపతిత్వయోగ్యుఁడౌక=పతిగా నుండఁదగఁడు, ఫూ అనుదిఫూ=ఛీ,యనుకరణముగ గ్రహించి ('ఫూఅని')బోడీ = బోడిముండా! నీకా వాఁడు పతిగా నుండదగినవాఁడని యన్వయింపవచ్చును. శ్లేషఁ దను సఖుండి నిర్బంధులకు సమ్మేళనము శాస్త్రీయమును కావున నట్టి యర్థము యుక్తమే నాకిపు గ్రహింపవలెను. నీకా పతిత్వయోగ్యుఁడని భావము. అసపత్నీక=సవతిపోరులేకుండునట్లు, ఎండ సుమేరు రీతిగన్=ఎండ మేరువర్వతముమీఁదఁ గొంతభాగమునఁ గొంతసేపెట్లుండునో యట్లనిభావము. "ఆఁడుదాని బజీతు సేయంగఁజూడకున్న" మొదటచే పొమ్మనరాదా యనిన నది యెంతో కామాతిశయముఁ గొండంతయాసతో సుఖపడఁగోరి వచ్చెనుగాని ఎగ్గుబ్బిత్తియై వచ్చినదికాదు. కావునఁ దటాలున గద్దరించి పొమ్మనిన నది యెంత మనస్సులో నొచ్చుకొనునో, నుచి మాటలచేతనే కాదనిపించి పంపిన నంత మనోవ్యథ యుండదు. మంచి మాటలకేమి దారిద్ర్యమా యని దయాళువై యిట్లు రామచంద్రమూర్తి మాటలాడెనని తెలియవలయును.

తాత్పర్యము

ఈలక్ష్మణుఁడు భార్యలేనివాఁడు. అసమానశౌర్యవంతుఁడు, సమర్థుఁడు. యౌవనమందున్నవాఁడు, అందగాఁడు, ఇదివఱకు భార్యాసుఖమెఱుఁగఁడు, భార్యగావలెనని కోరువాఁడు, నీయందమైన రూపమును జూడఁగా వీఁడు నీకపతిత్వయోగ్యుఁడగును, ఫూ బోడీ! సవతిపోరు లేనికానివై యతని భజింపుము.

కం. అను రామునిపల్కులు విని, దనుజాంగన కామమోహితస్వాంతమునన్
జని కని లక్ష్మణుతో ని, ట్లనియె వృథాకాలయాపనాసహమతి యై. ౯౬

దనుజాంగన=రాక్షసస్త్రీ, కామముచే మోహింపఁబడిన మనస్సుతో, వృథా=వ్యర్థముగా, కాలయాపన = కాలముగడుపుటను, అసహన = ఓర్పులేని, మతియై = మనస్సుగలదై, చని=పోయి యనుటచే లక్ష్మణుఁడు పర్ణశాల వెలుపల నున్నాఁడని గ్రాహ్యము.

తాత్పర్యము

అని శ్రీరామచంద్రమూర్తి చెప్పఁగా విని యా రాక్షసి కామమోహము కన్నులఁగప్పి యుండుటచేఁ దన విధవాగర్భాధాన నూతన మహోత్సనము నిమిష మైన జాగగుట సహింపలేక లక్ష్మణుతో నిట్లనెను.

కం. నీచక్కఁదనమునకు సరి,యా చెలువను నేన నీకు నాలయ్యెద, న
న్నో చెలువుఁడ! క్రొమ్మి, వే చనుదమె వనుల గిరుల విహరింపంగన్. ౯౭

తాత్పర్యము

ఓయి యందగాఁడా! నీ చక్కఁదనమునకు సరియైన యందగత్తెను నేనే, నీకుఁ బెండ్లామయ్యెదను. నీవు వివాహము చేసికొమ్ము (క్రొ + కొమ్ము=పాణిగ్రహణముచేయు) (వే = త్వరగా) వనులయందుఁ గొండలయందు సంచారము చేయఁ బోదమా, రా-రా! పోదము!

చం. అన విని లక్ష్మణుండు పరిహాసముగా ననుఁ నేను బాసినీ
డను, ననుఁ బెండ్లియాడి యకటా చెలి బాసిన వీవు నౌదె? నా
యనువుననబ్జవర్ణిని మహాత్ముని కన్నకు నేను బంటనై
మనుట యెఱుంగవో యిటులు మాటలు చెప్పదె నీ వెఱింగినన్. ౯౮

తాత్పర్యము

శ్రీరామచంద్రమూర్తి పరిహాసముగా మాటలాడిన భావము తెలిసికొని లక్ష్మణుఁడును బరిహాసముగానే యనుచున్నాఁడు. ఓసీ! వెట్టిపిల్లా! నేను బాసిన వాఁడను. నన్నుఁబెండ్లాడి నీవు బాసినవై వీరిసేవ సేయుచుందువా? నీ చక్కఁదనమునకు నీవు బాసినగానా యుండఁగోరెదవు? అబ్జవర్ణ-అనబ్జవర్ణిని యని పరిచ్ఛేదము గ్రహింపనగు. ఈ మహాత్మునకు నేను బంటనై సేవచేయుచున్నానే, అది నీకుఁ దెలియదాయేమే! నీకుఁ దెలియదులే. తెలిసియుండిన నేనేమి బాసిన వానిని మగనిఁగాఁ జేసికొనుటయేమి యని తలఁచియుందువు.

తే. ఆ సమృద్ధార్థునకుసిద్ధార్థ! నిజము,ముదిత కమలవర్ణిని వీవముద్దు లొలుకు
భార్యవు కనిష్ఠురాలవై బ్రదుకు చుందు,వింత తలఁపవ నన్ను నే నేమటందు.

ఆ సమృద్ధార్థునకున = ఆ యధికలాభము గలవానికే. ఓసి సిద్ధార్థురాలా! నిజము=నిశ్చయము, ముదితవు = సంతోషపెట్టుదానవు. (౨) ఆ సమృద్ధార్థునకున్ +

అసిద్ధార్థురాలా, నిజము + అముదితవు, అని వా స్తవార్థము, అమల వర్ణినివి = నిర్మల వర్ణము (కాంతి) గలదానవు.

ముదితవు + అ = ముదితవ, మలవర్ణినివి = మైలతోఁగూడిన కాంతిగలదానవు, కనిష్ఠురాఁవు = చిన్న భార్యవు.

తా త్ప ర్య ము

అటువంటి సమృద్ధమైన యర్థముగలవాఁని సిద్ధార్థవు నీవే సంతోషింపఁజేయుఁ గలదానవు. నిర్మలకాంతిగల దానవు కావున నీ వాయనినే వరించితివా, నీవు చిన్న పెండ్లామువై కులుకుచు ముద్దులొలుకుచుందువు. మగవారికిఁ బెద్ద పెండ్లాలమీఁదనుండు ప్రేమకంటెఁ జిన్న పెండ్లాలమీఁదఁ బ్రేము యెక్కువ కదా. ఈ మాత్ర మాలో చింపలేవే, నిన్ను నే నేమందును.

తే. ఈవిరూపఁ గరాళను ♦ నీయసతిని, నిర్ణతోదరి వృద్ధను ♦ నెట్టి నిన్ను
భార్యఁ గైకొను నిటువంటి♦వరనురూప, విడిచి మానవి నెవ్వఁడే♦ వేడ్క-నీయు?

విరూపను = వికారస్వరూపముగలదానిని. కరాళను = భయంకరమైనదానిని, అసతిని = దుష్టస్త్రీని, నిర్ణతోదరి = పెద్ద పొట్టగలదానిని, వృద్ధను = ముసలిదానిని, అగు నిన్ను నెట్టి యని యొక యర్థము. ఇట్టి సీతను నెట్టి యని రెండవయర్థము, పరమ + రూపయని యొక యర్థము, పరమ్ + అరూప యని రెండవయర్థము.

అటుగాక విరూపాది శబ్దములు సీతాపర్యాయములుగా భావించు నెడ.

విరూపను = విశేషసౌందర్యము గలదానిని. "రూపస్యభావే శుక్లాదా సౌందర్యే నాటకేపిచ॥ నానా॥ ర॥ త్రిలోకైకసుందరి యని యర్థము.

అసతిని, "నవిద్యతే అన్యాసతీ సా" అటువంటిది మఱియొక స్త్రీలేనిది, అనుత్తమ, అఘోరశబ్దములవలె.

కరాళను = పొడవైన దంతములు గల దానిని, కరాళో దంతురే తుంగే దారు ణేపిచ కథ్యత ఇతి.

నిర్ణతోదరి=నిమ్నమైన యుదరము గలది. తనుమధ్య యని యర్థము.

వృద్ధను = జ్ఞానగుణశీలముల యందు వృద్ధను. ఎవ్వఁడే = (౧) ఎవ్వఁడైనను, (౨) వ్యతిరేకార్థము బోధించు ప్రశ్న.

ఈ యర్థము మహేశ్వరతీర్థీయానుసారము.

తా త్ప ర్య ము

ఇటువంటి వికారస్వరూపను భయంకరను నసతిని పెద్ద పొట్ట గలదానిని ముసలిదానిని జానకిని నెట్టి నిన్ను భార్యఁగాఁ గైకొనును. ఇటువంటి పరమసుందరిని విడిచి యెవఁడు మనుష్యస్త్రీకై వేడుకపడును, పడఁ డని భావము.

రెండవది ఇటువంటివికారను...అగు నిన్ను నెట్టి,భార్యయగు సీతను గైకొనును గాని పరమవికారస్వరూపవైన ని న్నెవఁడే గ్రహించునని వా స్తవార్థము.

కం. అని లక్ష్మణుండు పలికిన, విని యది పరిహాస మగుట ♦ వెఱలి యెఱుఁగకే
చని పర్ణశాలలో, జనకసుతాయుతుఁడ నైతి ♦ స్మరమర్దిత నైతి. ౩౦

వెఱలి = బుద్ధిలేనిది, స్మరమర్దితనైతి = మన్మథునిచే గొట్టఁబడినవాఁడ.

తాత్పర్యము

అని లక్ష్మణుఁడు పలుకఁగా నా బుద్ధిలేఁది యవి పరిహాసవచనము లని తెలిసి కొనలేక నిజమని నమ్మి పర్ణశాలలో సీతతోనుండు శ్రీరామచంద్రునొద్దకుఁ బోయి మదనతాపవశమున నిట్లనెను.

తే. ఈ విరూపను నసతిని ♦ నీకరాళ, నిర్ణతోదరిఁ జేపట్టి ♦ నీవు నన్ను
గారవింపవ త్రిమింగి యీ♦గరిత నిపుడు, నవతిపోరాటములు లేక ♦ సౌఖ్యపడుదు.

తాత్పర్యము

ఈ విరూపను నసతిని ఈకరాళను నిర్ణతోదరిని గ్రహించి నీవు నన్ను గార వింపకున్నావు, కావున దీని నిపుడే త్రిమింగి నవతిపోరు లేక సౌఖ్యపడుదును.

తరలము. అని కురంగకిశోరలోచన ♦ నా యలాతసభాక్షి హు
మ్మనుచు రోహిణినీఁదఁ బాఱు మ♦హత్తరోల్క యనంగ రాఁ
గని మహాబలశాలి రాముఁడు ♦ గ్రక్కునం బిగఁబట్టి కో
కను నమిత్రతనూజతో ననుఁ ♦ గంటె లక్ష్మణ రక్కసిన్. ౩౩

కురంగ కిశోరలోచన = జింకపిల్ల కన్నులవంటి కన్నులుగలదానిని, అలాత నిభాక్షి = కొఱివితో సమానమైన కన్నులుగలది, హుమ్మనుచున్ = హుంకారము చేయుచు, మహా త్తర = మిగుల గొప్పదగు, ఉల్క = కొఱివి నక్షత్రమువలె, రాక్ = వచ్చుటను, గ్రక్కునన్ = శీఘ్రముగ, కోపను = కోపముతో, రక్కసిని, రాక్షసీ శబ్ద భవము, దీనివలన నిప్పుడు శూర్పణఖ నిజస్వరూపముతో నున్నట్టి గ్రహింపఁదగు. తరలము. న భ ర స జ జ గ లు గతి–వ యింట యతి.

తాత్పర్యము

ఈ ప్రకారము చెప్పినట్టి జింకపిల్ల కన్నులవంటి కన్నులుగల సీతపైఁ గొఱివుల వంటి కన్నులుగల శూర్పణఖ రోహిణిమీఁదికి గొఱివి నక్షత్రముపోయినట్లు రాఁగాఁ జూచి మిగుల బలశాలియగు శ్రీరామచంద్రమూర్తి దానిని బిగఁబట్టి కోపముతో లక్ష్మణుఁ జూచి యిట్లనెను.

పరిహాసమాడిన వీరికిఁ దనయందుఁ గామము లేదని యెఱిఁగి పోవును గదా యని శ్రీరామచంద్రమూర్తి తలఁచెను గాని యది విపరీతముగఁ బరిణమించెను గావునఁ గోపగించెను.

కం. నీచులతో నెవ్వఁడుఁ బరిహాచక మాడంగఁ గూడ ♦ దక్కట యిదె నీ
కాచపలాక్షి యు స్వస్థత, నే చందంబునను బ్రతికి ♦ యెసఁగునొ కనుమీ. ౩౪

నీచులతోఁ = నీచకులము, నీచగుణము నీచబుద్ధి గలవారితో, పరిహాసకము = హాస్యము, హాస్య మెఱుఁగనివారితోను బరిహాసమాడరాదు, స్వస్థత = నెమ్మదిని.

లక్ష్మణా! నీచులతోఁ బరిహాసమాడుట తప్పు, అట్లు మనము చేయుటచే నీకష్టము కలిగెను. దీనివాతఁబడక సీతాదేవి యెట్లు బ్రతికి సుఖించునో యాలోచింపుము.

—♦ లక్ష్మణుఁడు శూర్పణఖ ముక్కు చెవులను గోయుట ♦—

తే ఈ మహోదరి నసతిని ♦ నీ విరూప
నీయదోన్మత్త రాకాసి ♦ నివుడ పట్టి
చేయుము విరూప నన్న న♦మేయబలుఁడు
కోపమున దాని ముక్కుచెవుల్ ♦ గోసె నసిని. ౩౦౫

మదోన్మత్త = గర్వముచే దేహము తెలియనిదానిని, విరూపను = రూపము మాతినదానిఁగా, ఇది తోలుతనే విరూప కావున దీనిని మఱింత విరూపనుగాఁ జేయుము, అమేయబలుఁడు = పరిమాణములేని బలముగలవాఁడు, అసిని = కత్తిచే.

తాత్పర్యము

ఇది స్త్రీ. ఆయుధము ధరించి యుద్ధమునకు వచ్చినదికాదు. కావునఁ జంపరాదు. శిక్షింపకున్న సిది పోదు కావున నీమహోదరిని నసతిని విరూపను బలగర్వముచే దేహము తెలియనిదానిని రాకాసిని నివుడే పట్టుకొని విరూపనుగాఁ జేయుము. అనిన మహాబలశాలిసమైన శూర్పణఖకంటె మహాబలశాలియగు లక్ష్మణుఁడు తటాలునఁ గత్తిదూసి యది యెదిరించినను విడువక పట్టి దాని ముక్కుచెవులు తెగఁగోసి ముక్కుడిసేసెను.

తాం ఖడ్గ ముద్గమ్య, కర్ణనాసాం ప్రచిచ్ఛేద॥ పద్మ, అని రాముఁడే ముక్కుచెవులు కోసెనని యున్నది. యుద్ధమున భటులు జయించిన రాజు జయించినాఁడందురు. భటులోడిన రాజోడె నందురు. అట్టులే యిదియు నని గ్రహించునది.

నేరములేక దండింపరాదను న్యాయ్యమును ననుసరించి యీతవఱకు వారు సైరించిరి. ఇప్పుడు సీతను భ్రమింగఁ బ్రయత్నించుటచే శిక్షింపవలసివచ్చెను. ఇది సీతాదేవికిని సమ్మతమైన కార్యమే.

శ్రీరామచంద్రమూర్తియందు శూర్పణఖ స్నేహబద్ధభావమేకాని విరోధభావము కలది కాదుగదా, అట్టిదానిని దండింపవచ్చునా?

తనయందుఁ బ్రీతిగలవారైనను దనవారియందుఁ బ్రీతిలేక వారిని ద్వేషించువారిని భగవంతుఁడు సైఁపఁడు. కావున శూర్పణఖ కీ దండనము. రామచంద్రుని ద్వేషించి సీతయందు మనస్సుంచిన రావణుఁడును దండ్యుఁడే. కావున సీతారాముల

నిరువురను సేవింపవలయును. అదియునుగాక దాని కామము ధర్మవిగుద్ధము. విధవయయ్యు రతిగోరుట దుష్టము కావున దండ్యయయ్యె.

ఇచట ముక్కు చెవులు గోసెనని కలదు. ఇవి స్తనోష్ఠముల కుపలక్షణము. అనఁగా ముక్కు చెవులు మాత్రమేకాక చన్నులు పెదవులుకూడఁ గోయఁబడెనని యర్థము. కామాంధులైన స్త్రీల కిటుసేసిన మరల వ్యభిచరింపకుందురని కాఁబోలు రాముని యభిప్రాయము. "నికృత్త కర్ణనాసోష్ఠాం చకార రఘునందనః" అను భారత వాక్యము మహేశ్వరతీర్థీయమం దుదాహరింపఁబడెనుగాని యేలొకో యిది ముదిత ప్రతులందుఁ గానరాకున్నది. శూర్పణఖ రావణుని జూచినపట్టున "హతేషు తేషు రక్షస్సు తత శూర్పణఖా పునః। యయౌ నికృత్తనాస్తోష్ఠీ లంకాం భ్రాతు ర్నివేశన" మ్మని కలదు. స్కాందమున, "లక్ష్మణః తూర్ణముత్థాయ కరవాలేన వీర్యవాన్, కర్ణౌ స్తనౌ నాసికాంచ అచ్ఛినద్రామశాసనాత్" అని కలదు. మహేశ్వరతీర్థీయము.

ఉ. ముక్కును వీను లీకరణి ♦ మొక్కలు వోయిన మొత్తుకొంచుఁ బే
రుక్కునఁ గారుమబ్బు వలె ♦ హోయని కానయ మాఱ్ఱిమోయ నా
రక్కసి బొబ్బ వెట్టుచును ♦ రక్తము గాఱి వికారరూపయై
యక్కసుతోడ నేడ్చుచు వనాంతరవీథులఁ బాఱి గ్రక్కునన్. 30౬

వీనులు=చెవులు, ఈ కరణిన్=ఈ విధముగ, కారుమబ్బు = వానకాలమందలి మేఘము, కానయున్=అడవికూడ, గోడలు కొండలు ఇటువంటి వస్తువులు ప్రతిధ్వని యిచ్చునుగాని నడుమ విచ్చితిగల చెట్లు మొదలయినవి ప్రతిధ్వని నీయవు అయినను దాని కూతదెబ్బకుఁ జెట్లుకూడఁ బ్రతిధ్వను లిచ్చునని తెలియునది. లేదా దూరముగనుండు కొండలు ప్రతిధ్వనించె నని యెఱుఁగనగు; అక్కసు=ఆక్రోశ శబ్ద భవము, శూర్పణఖ యింతగ నేడ్చినది గాయముల బాధచేఁగాదు. నలుగురు నవ్వుదురని మనుష్యులచే విరూపనైతినే యని యవమానముచే.

తాత్పర్యము

ముక్కుచెవు లీవిధముగా మొక్కలుపోఁగా లబలబ నోరుకొట్టుకొనుచు తొమ్ము గ్రుద్దికొనుచు వానకాలమందలి మేఘము మూసిమినట్లు, లడవి ప్రతిధ్వను లీనునట్లు పెద్ద ధ్వనితో బొబ్బలు పెట్టుచు నెత్తురు గాఱుచుండ వికారరూపము మఱింత వికారముకాఁగా మనుష్యులు తన్నిట్లు చేసిరే నలుగురు నవ్వుదురే యని యాక్రోశముతో నేడ్చుచు నడవులలోఁ బడి వేగముగఁ బరువెత్తెను.

తే. చని జనస్థాననందు రాక్షసపరీతుఁ, డైనసోదరు ఖరుఁ గని ♦ యార్తనాద
మడర దివినుండి పడియెడిఁపిడుగువగిది, నేలఁబడి పెద్ద యెలుఁగున ♦ నేడ్చుచుండె.

రాక్షసపరీతుఁడు = రాక్షసులచేఁ జుట్టఁబడినవాఁడు, పిడుగు - ఇది వేగమును రాఁగల యనిష్టమును దెలుపును.

తా త్ప ర్య ము

ఇట్లు వరుగె త్తిపోయి జనస్థానమందు రాక్షసులచేఁ జుట్టుకొనఁబడియుండు తన తమ్ముని ఖరుని జూచి యేడుపు ధ్వనితో నాకాశమునుండి పిడుగు పడినట్లు దబాలున నేలఁబడి పెద్దపెట్టున నేడ్చుచుండెను.

—♦ ౧౯-వ సర్గము. ఖరుఁడు శూర్పణఖ వికృతవేషమును జూచి కోపించుట ♦—

కం. తడియఁగ నెత్తుట దేహము, పుడమిం బడి వికృతరూప♦మున నేడ్చెడు న
ప్పడఁతుకఁ గని యాగ్రహమున, నుడుకుచు ఖరుఁ డిట్టు లనియె ♦ నుగ్రాకృతియై.

ఉగ్రాకృతియై = భయంకరమైన యాకారముగలవాఁడై.

తా త్ప ర్య ము

దేహము నెత్తుటఁ దడియుచుండఁగా నేలబొఁదఁబడి వికారరూపమున నేడ్చుచున్న దానిని జూచి ఖరుఁ డిట్టులనియె.

ఉ. ఎవ్వఁ డనాగసాచలమ ♦ హిష్మవిషోజ్జ్వలకృష్ణసర్పముల్
గ్రొవ్వున వేలితోఁ జెనకెఁ ♦ గ్రోలె నెవండు విషంబుఁ? గంతమం
దెవ్వఁడు చుట్టుకోఁ గలిగె ♦ హీనమనీషను గాలపాశ? మే
నెవ్వడి నేగి వాని యిడె ♦ నేలను గూల్చెద, నెత్తు పీల్చెదన్. 30

అనాగస=అపకారముచేయక (బుస్సుమనియైన ననక), అచల=కదలక యొక చోటఁ దనపుట్టలోఁ దానుండు, మహిష్ఠ=పెద్ద, విషోజ్జ్వల=విషముచేఁ బ్రకాశించు, కృష్ణసర్పముల్=నల్లత్రాచుపాములను, క్రొవ్వున=కండకావరముచేఁ బాముగదా కఱచు ననుభయములేక, వేలితోఁ జెనకెఁ=వేలితోగీఱెను, వేలితోఁ జెనకుటచేఁ బాము తటాలున దానిని గఱచుటకు ననుకూలపడును, హీనమనీషను=బుద్ధిలేమిచే, కాలపాశమును=మృత్యువుచేతియందలి త్రాళ్ళను మృత్యువుతానై వేయుక యూరకున్నను బుద్ధిలేనివాఁ డగుటచే దానిని దానే మెడకువేసికొనెను నెఱ + పడి=నిండు వేగమున, నెత్తు=నెత్తురు.

తా త్ప ర్య ము

ఎవరిని దఱుక బెదరింపక బుసకొట్టక తనంతటఁ దాను బుట్టలోఁ గదలక యుండు మహాభయంకర విషమును గల నల్లత్రాచుపామును నెవఁడు వేలితోఁ బొడిచెను? ఎవఁడు విషము త్రాగెను? ఎవఁడు తనకై తానే మృత్యుపాశమును దన కంఠమునకుఁ దగిలించి బిగించుకొనెను? చెప్పుము. నేనిప్పుడే లేప్పనఁ బోయి వానిని జంపి నెత్తురు త్రాగెదను.

కం. బలవిక్రమసంపన్నవు, వలచినచో వలచినట్లు ♦ వలచినవేషం
బులఁ దిరిగెద వీ దుర్దశ, గలికీ యర్థాయు వెవఁడు ♦ గలిగించె నొకో. 31

బలవిక్రమసంపన్నవు = నీకు దేహబలసంపత్తి, విశేషవిక్రమము గలవు. వలచి నచోట=కోరినచోట్ల, వలచినట్లు=నీ కోరినప్రకారము, వలచిన వేషంబుల్ = కోరిన రూపము ధరించి, దుర్దశ=కష్టస్థితి, అర్ధాయువు = సగము ప్రాయమునుండే చచ్చువాఁడు.

తా త్ప ర్య ము

నీవు బలము విక్రమము విశేషముగఁ గలదానవు. కావున సామాన్య బల వంతులు నిన్నుఁ బరిభవింపలేరు. నీవు కోరినచోట్లఁ గోరిన రూపముతోఁ గోరినట్లు తిరుగుదానవు నిన్నడ్డగించువారు లేరు. ఇట్టి నిన్ను నివఁడే దీర్ఘకాలము బ్రతుక నిచ్చలేనివాఁ డిట్టి కష్టస్థితికిఁ దెచ్చెను.

క్రం. సురవరగంధర్వాదులఁ, బరమర్షులనే నివండు ♦ పరమాపకృతిఁ
దురుసునఁ జేయ దెగించిన, గురుసాహసుఁ డెవఁడు చెప్పుము ♦ కూలెద వానిఁ.

పరమాపకృతిఁ = గొప్ప యపకారమును, దురుసునఁ = దుష్టతనముచేత, గురుసాహసుఁడు = గొప్ప తెంపు గలవాఁడు.

తా త్ప ర్య ము

సురలందుఁగాని గంధర్వులందుఁగాని పరమర్షులందుఁగాని దౌర్జన్యముచే నిటు వంటి గొప్ప యపకారము చేయఁ దెగించినవాఁడెవఁడు చెప్పుము. వానిని వధించెదను.

ఆ. సురలయందుఁ బాక♦సూదనుఁడును సహా
స్రాక్షుఁ డగు మహేంద్రుఁ ♦ డైన నాకు
నప్రియంబుఁ గూర్ప ♦ నడలెడి నా నివ్వఁ
డొక్కొ నాకనిష్ట ♦ మొనరఁజేయు. 3౧౭

పాకసూదనుఁడును=ఇంద్రుఁడును, అడలెడిఁ=భయపడును,అనిష్టము=అప్రియమైనకార్యము, పాకాసురుఁడు = వృత్రాసురుని సోదరుఁడు.

తా త్ప ర్య ము

దేవతలలోఁ బాకాసురుని జంపిన వేయిగన్నుల యింద్రుఁ డయినను నాకు నప్రియమైన కార్యముచేయ భయపడుచుండును. మఱియెవ్వఁడు నాకు నప్రియము చేయఁగలవాఁడు.

క్రం. నీరములు నున్న ప్రీరము, సారస మానెడు విధానఁ ♦ జయ్యన నిదె నా
నారాచంబుల నాతఁ, ధారణిఁ బడవైచి ప్రాణవిదఁ ప్రాణంబుల్. 3౧౮

తా త్ప ర్య ము

నీళ్ళలో నున్న పాలను హంస ప్రాణనిట్లు శీఘ్రముగ నిదిగో నిప్పుడే నాబాణములచే నతని భూమిని గూల్చి వాని ప్రాణవాయువులు ప్రాణవెదను.

ఉ. క్రూరరణాంగణంబునను ♦ గూలిచి వేని సఫేనర క్తముఁ
ఘోరమనాఁగ్నిగోత్ప్రరము ♦ గోల్పఁగఁ గోరెదు శాతబాణని
ర్దారితమర్మసంఘుఁ డయి ♦ దారుణగృధ్ర పత్రిజాతి కా
హారముగా నివండొ యిటు ♦ లాఱడిపెట్టెద నిన్ను సహోదరీ. 3౧౯

క్రూరరణాంగణంబునను=భయంకరమైన యుద్ధభూమియందు, వేనిఁ = ఎవనిని, సఫేన=నురుగుతోఁగూడిన, రక్తమునఁ = నెత్తుటిని, ఘోర = భయంకరమైన,

మదాశుగోత్కరము=నా బాణముల సమూహము, క్రోలఁగ్రక్=క్రావఁగా, శాత = పదునైన, బాణ=బాణములచే, నిర్దారిత = చీల్చఁబడిన, మర్మసంఘుఁడై=గుండెలు మొదలగు మర్మస్థానసమూహములు గలవాఁడయి, దారుణ=భయంకరమైన, గృధ్ర= గ్రద్దలయు, పత్త్రి=పక్షులయు, జాతికిన్=జాతికి, ఆటవిపెట్టెను=బాధించెను.

తాత్పర్యము

అయ్యో! నాముద్దుటక్కా! యుద్ధభూమియందు నెవ్వని జంపి వాని నెత్తురును నురుగుతోడ నాబాణములు క్రావఁగఁ గోరెదవు? నా పదునైన బాణములచేఁ జీల్చఁబడిన యెవఁడు గ్రద్దలు మొదలగు పక్షిజాతి కాహారము గాఁగోరెదవు. ముద్దు ముద్దుగా ముక్కరకు నోయమండ నెవ్వఁడు ని న్నిట్లు బాధపఱిచెను?

ఉ. కావఁగ వాని దేవతలు ♦ గారు సమర్థులు, కాదు రాక్షసుల్,
చావు నిజంబు వానికిని ♦ శాతశరాహతి; సేదదేఱి నీ
వే విధినైన వాని గుఱు ♦ తేర్పుడఁ జెప్పు మటన్న భ్రాతృవా
క్యావళి నాలకించి బహు♦శ్రాశ్రులు వెల్లిగొనంగ నిట్లనున్. ౩౧౫

తాత్పర్యము

అటువంటి వానిని రక్షించుటకు దేవతలు సమర్థులుగారు, రాక్షసులుగారు, నా బాణముల దెబ్బఁజే వానికిఁ జావు సత్యము, కావున బడలిక దీర్చుకొని ని న్నీప్రకారముచేసిన వాని గుఱుతులు చెప్పుము, అని ఖరుఁడడుగఁగా దోడఁబుట్టిన వాని మాటలు విని విస్తారముగఁ గన్నీళ్లు కాల్వలుపాఅ నీప్రకారము చెప్పెను.

—♦ శూర్పణఖ ఖరునకు సీతారామలక్ష్మణుల వృత్తాంతముఁ జెప్పుట ♦—

చం. తరుణులు ప్రాప్తరూపులును ♦ దాపసవేషులు సౌకుమార్య భా
స్వరులు మహాబలుల్ విశద ♦ వారిజ నేత్రులు వల్కలాజినాం
బరులును వన్యమూలఫల ♦ భక్షులు దాంతులు ధర్మ్ములుర్ సహో
దరులును రామలక్ష్మణులు ♦ దాశరథుల్ సుమి వారు రాక్షసా. ౧౩౬

తరుణులు=యౌవనవంతులు, ప్రాప్తరూపులు=సుందరులు, తాపసవేషులు = తపస్వులవేషములు వేసినవారు, సౌకుమార్య = సుకుమారత్వముచే, భాస్వరులు = ప్రకాశించువారు, మహాబలుల్ = మిగుల బలముగలవారు, విశదవారిజలోచనులు = వికసించిన కమలములవంటి కన్నులుగలవారు. వల్కలాజినాంబరులు = నారచీరలు, కృష్ణాజినము వస్త్రముగాఁ గలవారు, వన్య=అడవియందుఁ బుట్టిన, మూల ఫల భక్షులు=గడ్డలు పండ్లు దినువారు, దాంతులు = ఇంద్రియనిగ్రహము గలవారు, ధర్మ్ములుర్ = ధర్మమందుండువారు, సహోదరులు = అన్నదమ్ములును, శ్రీరామలక్ష్మణులును = శ్రీరాముఁడు లక్ష్మణుఁడను పేర్లుగలవారు, దాశరథుల్ = దశరథరాజకుమారులు.

తా త్ప ర్య ము

ని న్నీప్రకారము చేసినవా రెవ్వరనెదవా. చెప్పెద వినుము! రాక్షసుఁడా! వారు యౌవనవంతులు, చక్కఁదనము గలవారు, మునులవేషములఁ వేసినవారు, కోమలదేహులు, మహాబలసంపన్నులు, వికసించిన తామరపూవులవంటి కన్నులు గలవారు, నారచీరలు కృష్ణాజినములు వస్త్రములుగాఁ గలవారు, అడవియందుఁ బుట్టిన గడ్డలు పండ్లు దినువారు, ఇంద్రియనిగ్రహము గలవారు, ధర్మమార్గమున నుండువారు, అన్నదమ్ములు, దశరథరాజకుమారులు, శ్రీరామలక్ష్మణు లను పేర్లు గలవారు.

నిన్ను విరూపను జేసినవా రెవ్వరు అనుప్రశ్నకు సరియైన ప్రత్యుత్తరము దశరథ రాజకుమారులు శ్రీరామలక్ష్మణు లని చెప్పవలసియుండఁగా తరుణులు అని యేల వారి సౌందర్యవర్ణనము ప్రారంభించెను? కామము విఘ్నమై క్రోధముగాఁ బరిణమించినను లోని కామము చావలేదు; వైరాగ్యము జనింపనులేదు. గాఢముగ శ్రీరామలక్ష్మణ రూపములందు మనస్సు నాటియుండుటచే వారిమార్తులే దానికిఁ గన్నులయెదుటఁ గానవచ్చుచున్నవి. అట్లు కామమోహిత యగుటచే దానిని నిగ్రహింపలేక సోదరుని యెదుటను లోని భావమునే ప్రకటించుచున్నది. ఇచ్చట గోపికల "గురుణా మగ్రతోవక్తుం కింబవీమి న నః క్షమమ్! గురవః కింకరిష్యంతి, దగ్ధానాం విరహాగ్నినా" పెద్దవారియెదుట నిటుల మాటలాడుట మీకుఁ దగదని చెప్పెదవా! విరహ మనెడి యగ్నిచే దగ్ధమైన మమ్ముఁ బెద్దవా రేమి చేయఁగలరు? వి-వు. "కామాతురాణాం న భయం నలజ్జా" కామాతురులకు భయములేదు, లజ్జ లేదు. ఈ కారణముచే రామలక్ష్మణుల సౌందర్యవర్ణనముచేఁ బ్రారంభించెను. ఇది స్త్రీయగు శూర్పణఖయందు విశేషముగాదు శ్రీరామచంద్రమూర్తిని జూచినవా రందఱు అనుకూలురు గాని ప్రతికూలురుగాని యిట్టివారే యగుదురు. పురుషుఁడు బ్రహ్మచారి వానరుఁడైన హనుమంతుఁడు సీతాదేవితో నా మగని లక్షణము లెవ్వి యని యడిగినపుడు త్రిస్థిరుఁడు త్రిప్రలంబుఁడు అని చెప్పవలసియుండఁగా "రాముండు కమల పత్రవిశాలలోచనుండు" అని సౌందర్యమునే చెప్పెను.

2. "సు ప్త ప్రమ త్తకుపితానాం భావజ్ఞానాం ద్యుష్ట" మను న్యాయము ప్రకారము నిద్రించువారియందు ఒడలెఱుఁగని మత్తులందుఁ గోపించినవారియందు యథార్థము బయలుపడును. కావున శూర్పణఖ ముక్కు చెవులు ఛేదించుటచేఁ బ్రమత్తయుఁ గుపితయునై యిది చెప్పవచ్చును, ఇది చెప్పరా దను తెలివి మఱచి హృదయమున నుండినది బయలుపఱిచెను.

"కన్యా వరయతే రూప" మనునటులు కామినుల నాకర్షించునది పురుషుల వయసును, సౌందర్యముగదా, కావున వానినే చెప్పెను.

౫. తన్ను శ్రీరామచంద్రుఁడు కడా విరూపను జేయించినవాఁడు. ఆయన యాజ్ఞకు లోబడి లక్ష్మణుఁ డా కార్యము చేసెను. కావున నపరాధి శ్రీరాముఁడే. కావున శ్రీరామచంద్రు నొకనినే దూషింపవలసి యుండఁగా నిరువురను గలిపి చెప్పనేల ? కర్త కార్యముచేసినవాఁడు, కారయిత చేయించినవాఁడు, నిరువురు దోషులే, ఇరువురు రూపసంపన్నులే. ఇరువురు సమాన వయస్కులే, ఇరువురను శూర్పణఖ వలచినదే, ఇరువురు మహాబలులే, అన్నిట నిరువురు సమానులే, కావున నిరువురను గలిపి చెప్పెను.

ప్రాప్త+రూపులు, ప్ర+ఆప్తరూపులు ప్రకృష్టముగఁ బొందఁబడిన సౌందర్యము గలవారు, అనఁగా లోకమున సుందరపురుషు లని ప్రఖ్యాతిఁగాంచిన కంతు జయంత వసంత నలకూబరాదులకు సౌందర్యభిక్ష యీయఁగల పెట్టినదే. ముష్టిసౌందర్యమే యిట్లుండ నిఁక సౌందర్యసౌభాగ్యఖనుల సౌందర్య మెట్లుండవలె అంతటి సుందరు లని భావము.

భిక్ష మెట్లనిన "అంగాదంగాత్సంభవసి" అనునట్లు తండ్రి యంగములోఁ గొంత తీసికొనియేకదా కొడుకు పుట్టును. అట్టులే మన్మథుఁడు దండ్రి యందములోఁ గొంతయే గలవాఁడు. కావుననే కదా 'సాక్షాన్మన్మథమన్మథ' యని భగవంతుఁడు చెప్పఁబడెను.

ప్రాప్తరూపులు, "ఉత్పన్నం ద్రవ్యం ఋణ మగుణం తిష్ఠతి" పుట్టిన ద్రవ్యము ఋణకాలము గుణహీనమై యుండును, అను న్యాయము ప్రకారము లోకములోని వస్తువు లన్నియుఁ బుట్టినతరువాత గుణములను బొందినవే రూపదాక్షిణ్య సంపన్నుఁడగౌసల్య గనెను అని చెప్పుటచే వీరు గుణములతోనే పుట్టినవారు కాఁబట్టి వీరి కివి క్రొత్తగా వచ్చినవికావు, సహజములు. ఈ కారణముచే వారి సౌందర్యమునకు వయస్సు కారణము గాదు. దానివలన నది యెక్కువయుఁ గాలేదు.

"రామేతి రామేతి సదైవబుద్ధ్యా విచింత్య వాచా బ్రువతీ తమేవ," రాముఁడు రాముఁడని యాయననే బుద్ధియం దాలోచించి నోరను నాయననే చెప్పెను. అన్నట్లును స్త్రీలు సర్వదా స్మరింపఁదగినది సుమా ఆయన రూపము.

స్త్రీలు కామినులు, కాముకలు వారు మోహించుట గొప్పయా యనకుము "పుంసాం మోహనరూపాయ" పురుషుల దృష్టిని గూడ హరించునది సుమీ వారి సౌందర్యము, సౌందర్య మంతయు ననుభవింపగలవారెవ్వరు? కన్నో ముఖమో యే యవయవముమీఁద దృష్టిపడునో యా దృష్టి మనస్సాయవయవముపై నంతతో నిలిచిపోవును. దాని సౌందర్య మనుభవించుచు నందే మేఁకు కొట్టి బిగించినట్లు నిలిచి పోవునంతటి సౌందర్యము త్రిభువనసుందరి సీతయు.

"చూడదు రాక్షసాంగనలఁ జూడను పుష్పఫల ద్రుమంబులం, జూడదు రమ్య హర్మ్యముల సుందరి డెందము నందు నెప్పుడున్ జూడఁగఁ గోరుచున్ భువనసుందరు

రాముని నొక్కనిఁ" అన్నట్లు రాముని సౌందర్యమును జూచి సిగ్గుపడుచుండెను. మనుష్యులమాట యేల ?

ధన్యా దేవా స్సగంధర్వా స్సిద్ధాశ్చ పరమర్షయః
మమ పశ్యంతి యే నాథం రామం రాజీవలోచనమ్॥

అన్నట్లు లోకకన్నులను జూచినంత మాత్రమునఁనే దేవతలుకూడ ధన్యులగుదురు. వారు నేత్రాలోకముచేతనే ధ్యానధారణాసమాధులు కుదిరి బ్రహ్మానందవశులగుదురు. తక్కిన యవయవసౌందర్యానుభవము వారికి లేదు అట్టిదిసుమీ వారి సౌందర్యము.

అటయిన వారి కాసౌందర్యము వయస్సువలన వచ్చినదా? కాకుండిన వేషము వలన వచ్చినదా.

తాపసవేషులు = పాడుగోడక్కైనఁ బైపూఁత శృంగార మన్నట్లు కొందఱు విశేషసౌందర్యముగలవారు గాకపోయినను సామ్ములచేత వస్త్రములచేత నలంకరింపఁబడి విశేషసుందరులుగానే కానవత్తురు. పీరి దిట్లు పెట్టుసొగసా పుట్టుసొగసా యనిన వారికి వస్త్రభూషణాద్యలంకారములు లేవు రాజవేషములు లేవు. నీ వెప్పుడు చూచు మునులవేషముతోఁ జడలు ధరించి యున్నారు. ఈ వేషముతోనే యింత సుందరముగాఁ గానవచ్చు వా రలంకరించుకొన్నప్పుడు మఱియెట్లు గానవచ్చెదరో.

అట్టినఁ దపస్సులై గాలిలో నిండలో వానలోఁ దిరుగువారై దేని వారిదేహములు కఱుకులై యుండును గదా. అది సౌందర్యనికరముగాదా యందువేమో, కాదు సౌకుమార్యభాస్వరులు = సుకుమారత్వమునుచేఁ బ్రకాశించువారు. కన్నులు ముక్కు లోనైన యవయవములు పుట్టువులోనే నెట్లువచ్చెనో యట్లు సౌకుమార్యము పుట్టువుతోనే వచ్చినది. కావున గాలికి వానకుఁ బోవునదికాదు. కావున మీ దేహములవలెఁ గర్కశములైనవికావు. పుష్పములవలె సహజకోమలములు. కావు ననే కదా వారిదేహములను బూవులతోఁ బోల్చి "అతసీపుష్పసంకాశ"మ్మని చెప్పఁబడెను. ఎటువంటి సౌకుమార్య మనుకొంటివో వరులు వ్రేలితోఁ దాకుటచేఁగాదు పూలతోఁ దాఁకినను నక్కడ దేహము కందును, అంతియేకాదు. బ్రౌఢస్త్రీల దృష్టిపాతమునుగూడ సహింపలేనంతటి సౌకుమార్యముసుమా, సుకుమారత్వమే సౌకుమార్యము. సు + కుమారుఁడు=కుమారుఁడు మన్మథుఁడు, 'కుమారో మాసుతే స్కందే' నానా॥ ఆ మన్మథునికంటె సుష్ఠువైనవాఁడు. దేహములేని సౌందర్య మదియేమి సౌందర్యము ? దాని ననుభవించువారెవరు ? వీ రట్లుగాదు, సు + కు + మార + భాస్వరులు=సు=భాసురుఁగా, కు=భూమియందు, మారి భాస్వరులు = మన్మథత్వముచేఁ బ్రకాశించువారు. దేవలోకమున దేహములేక యెవరికిఁ గానరాకయుండు మన్మథుని వంటివారుగారు. భూమియం దందఱికిఁ గానవచ్చునట్లు లిరువురై యున్న

వారు. వారు నన్నుఁ బట్టుకొనినపు డా స్పర్శసుఖముచే నావంటిదానికిని దేహము తెలియకలేదు. అట్టిస్థితిలో వారు నా ముక్కు-చెవులు గోసిరి. అటుగాకున్న వారు కత్తియెత్తఁగానే పరువెత్తి రాకపోయితినా ? వారు నన్ను విడుచువఱకు నా ముక్కు-చెవులు పోయినవిషయమే నాకుఁ దెలియదు, అంతటి సుకుమారులు.

మహాబలులు=అంతటి కోమలదేహులైన నా బాణములభూత మేమి సహింపఁగలరు, నిమిషములోఁ జంపెద నందువేమో జాగ్రత్త సుమా.

మహాబలులు = మిగుల బలవంతులు, వారిబలము నీ వెఱుఁగవు, మారీచాదులెఱుంగుదురు. 'కింక గొనినేని యసాధ్యుఁడు నిందువెల్లినేఁ । ఘనతరబాణపంక్తి నరికట్టు సతారము సగ్గమాంబు నో । ఘనపదముఁ శరంబులఁ బగుల్చుఁ జుమీ రఘురాముఁ డుద్ధతిఁ.' కావున బలహీనులని తలంపకుము, మహాబలుల్ = ఇది తన కామోద్రేకము ననుసరించి చెప్పుచున్నది. "రామస్తు సీతయా సార్ధం విజహార బహూన్ సమాన్" అన్నట్లు లెఱఁదెగల స్త్రీలతో సంవత్సరముల కొలది భోగించినను శ్రీణింపని బలముగలవారు. అనుభవింప సామర్థ్యము బలము కావున నిట్టిబలము గలవాఁడు. దీనివలన దుర్బలులగు మనుష్యస్త్రీలకేగాక నావంటి రాక్షస స్త్రీలకుఁగూడ రతితృప్తి గలిగింపఁగలవాఁడు. సాధారణముగ లోకమున స్త్రీలు తమ చాతుర్యవిశేషములచే మగవారిని మఱపి తమయందు వారి కాశపుట్టించి లోపఱుచుకొనఁగలవారు. అట్టి స్త్రీలే వారిని జూడఁగానే తామే కామపరవశలగుచుండ నిఁక వారిని గెలుచు ప్రయత్నము లేమి చేయఁగలరు.

ఓసీ, సముదాయావయవశోభ బాగుగనే యుండవచ్చునుగాని యవయములఁ బ్రత్యేకముగఁ జూచిన నెట్లుండునో యనెదవా.

విశదవారిజలోచనలు = వికసించుటచే విశాలమైన కమలములవంటి కన్నులు గలవారుగాని 'సంరక్తనయనా ఘోరా' యున్నట్లు మీవలె నెఱ్ఱని మిడిగ్రుడ్లుకలవారు గారు. "ధన్యులు రాజీవాక్షునిఁగను దేవ సిద్ధ మౌనిప్రవరుల్" అన్నట్లు దేవసిద్ధ మౌనులను గూడ నా నేత్రసౌందర్యసంపత్తి ధన్యులను జేయఁగలదు. ఇచ్చట నేత్ర శబ్దమునకు సృష్టియనియే యర్థము గ్రహింపవలెను. ఇట్లు చెప్పుటచే సీతవలె రాముఁడును గాటుకకంటివాఁడని, రక్తాపాంగుఁడని చెప్పుటతో విరోధింపదు. అవి మహాపురుషలక్షణములు. విశదమనఁగా దెలుపు, "విశదో ధవళేష్వ్యక్తే శుచౌ త్రిషు గుణేతువా॥" నానా ॥ర॥ కావున దెల్లని కమలములవంటి దృష్టులు గలవారనుటచే సత్వగుణము కన్నులఁ గురియుచున్నదని భావము. తమోగుణము గల కన్నులందుఁ దూఁగుబోతుతనము, కావిరంగు నుండును. రజోగుణము ప్రబలిన కన్నులు కోపముతోఁ గూడినవై యుండును. అట్టివి లేక వారికన్ను లెల్లవేళ సత్వప్రసన్నములై యుండును. ఇట్లు చెప్పుటచే వీరి కన్నులయందు శాంతిరసము కుదురై నిలిచెనని భావము. "శాంతి నిర్మలహారకాంతిగతుల" నని, శాంతిరసము వర్ణనువలెఁ దెల్లనిది.

రహస్యవిషయములను మనస్సు స్థాపగలిగినను దానిగుట్టును కన్నులు రట్టు చేయును. రాముము కోపము లోనైనవి కన్నులవలననే తెలిసికొనవచ్చును. ఆ కారణముచే 'ఆత్మానం మానుషం మన్యే' నేను మనుష్యుడ నని తలచెదను, అని వర్ణము దాచి మాటలాడినను, ఈయన కన్నులు చూడగానే "యథా కప్యాసం పుండరీక మేవ మక్షిణీ" యను శ్రుతిని స్మృతికిదెచ్చి యీయన పుండరీకాక్షుడైన పరమపురుషుడని చాటిచెప్పుచున్నట్లున్నవి సుమా!

కన్నులు తేటగా నుండుటచే విశదవారిజనేత్రు లని చెప్పబడినగాని కమల మింతి వికసించినను మూరెడు వైశాల్యము గల దగునా, బారెడు వైశాల్యము గల దగునా? ఈ కన్ను లట్టివిగావు. లీలావిభూతిని నిత్యము ముక్త బద్ధాత్ములను వారిని నేక కాలమందు లోగొని యనుగ్రహించు సామర్థ్యము గలవి. కావున వాని వైశద్య మనిర్వచనీయము.

మహాబలులు, విశదవారిజనేత్రులు, భుజబలముచే నితరులపైఁ దూపులు ప్రయోగించకయు చూపులచేతనే వశపఱచుకొనఁగలవారు. వారి చూపులు సోకి నంతన నెట్టి స్త్రీలను బురుషులను బాధాక్రాంతు లగుచుఁరు.

చేతులు తమబలముచేఁ బరులఁ బాధాక్రాంతులఁ జేయఁగా ప్రసన్నదృష్టులు వారిభయముఁ బాపి యనుగ్రహించును.

వల్కలాజినాంబరులు = కృష్ణాజినమును వస్త్రముగాఁ గట్టుకొన్నవారు, 'ఇయ మధరస్తనోష్ణనిశ్వాసాన్ధ లేనాపి లక్ష్యే' "కిమివహి మధురాణాం మండనం నాకృతీనా" మ్మన్నట్లు, ఈ శకుంతల నారచీరలు గట్టుకొనియున్నను మిగుల రమణీయమై యున్నది. సౌందర్యమునకలవారి కేది యాభరణము కాఁజాలదు? శకుంతల. ఏది కట్టుకొన్నను ఏదిపెట్టుకొన్నను సుందరుల సౌందర్యము మాసిపోలేదు. అది యొక సొగసుగానే యుండును. సుస్వరముగలవా రేడ్చినను బాగుండునుగదా.

ఇట్లు వారు నారచీరలు గట్టుకొన్నను మిక్కిలి సుందరులుగానే కానవచ్చుచున్నారు.

మతీయొక యోజన :—

ఖరుఁడు రావణుఁడను మాపేర్లు వినఁగానే చేపతిలుపాడి గడగడలాడుచుండ మా సోదరి నిట్లు పరిభవించి దీసిమూలనుచు మమ్ము బరిభవింపఁదలఁచిన మహావీరు లెంతటి బలశాలులో యని ఖరుఁడు భయపడుఁగాని వాని పంపినక్షేత్రవికారములచే వాని మనస్థితిఁ దెలిసికొని వానికి ధైర్యమువచ్చునట్లు చెప్పి యుద్ధమునకుఁ బురికొల్పుటకై శూర్పణఖ యిట్లు చెప్పుచున్నది. తరుణులు = యౌవనదశయం దుండువారు, నీవలెఁ బ్రౌఢులుగారు. యౌవనే విషయైషిణా మనుష్యాణాం, స్త్రీలతోఁగూడి సుఖింతమను కోరిక గలవారేకాని, చావునకుఁ దెగించి యుద్ధమునకుఁ వచ్చువారు గారు.

ప్రాప్తరూపులు=ప్రాప్తరూప సురూపాభిరూపాశ్చ పండిత సౌమ్య మోశ్చ, ప్రాప్త రూప, సురూప, అభిరూపశబ్దములు పండితులనందును, సుందరమైన దానియందు వర్తించును. వీరు పండితులగుటచే వాక్కులహాయందు గెలువఁగలవారేకాని బాణ యుద్ధమందుగెలువ శక్తిగలవారు కారు. 'కన్యా కామయతే రూప'మ్మును నటులు సౌందర్యమున వీరు స్త్రీలను వశపఱచుకొనఁగలరు గాని పరాక్రమముచే శత్రువులను వశపఱచుకొను సామర్థ్యముగలవారు కారు.

వన్నె బొమ్మలవలె పైపైవన్నెల్ పచరించువారేకాని లోఁలఁ బసగలవారు కారు.

తాపసవేషులు ముక్కుపట్టుకొని యొకమూలఁ గూర్చుండనేర్చిన వారే కాని వీరులవలె రణరంగమున వ్యవహరించువారు గారు.

సౌకుమార్యభాస్వరులు. పుష్పములవలె మిగులఁ గోమలమైన దేహముగల వారు. నీ బాణహతము లేమి మోర్వఁగలరు? అదియును గాక శ్రీమంతులు = శ్రీమంతుని పుత్రులు. అల్లారు ముద్దుగా నెండకన్ను వానక న్నెఱుఁగక పుట్టిపెరిఁగినవారు. ఇట్టివారు ఖరకర్కుడవైన నీ బాణవర్షమునకుఁ బ్రతాపమునకు నేమి యోర్వఁగలరు? వారిని జూచితివా, వీరా మనతోఁ యుద్ధము చేయఁగలవారని నీకే తెలియఁగలదు.

మహాబలులు = కేవలము బాహీనులు, దేహబలము, ధనబలము, మనో బలము, బంధుబలము, సేనాబలము లోనగు బలములేవియు లేనివారు. ఇట్టివారు ఈ బలసంపత్తి పూర్తిగాఁగల నీతోఁ నేమి యుద్ధముచేయఁగలరు కేవలము దుర్బలులగుట నేకార్యమునందు సమర్థులుగారు. అదియునుగాక మహాతీ=రక్షణీయా + అబలా యయోనా మహాబలా, కాళ్ళబంధము మెడకురిత్రాడువలెఁ దమచే రక్షణీయ యగు భార్యగలవారు. మనము యుద్ధములోఁ జచ్చిన నిది యెవరిపా లగునో యని దానిని రక్షించుటకై పరువెత్తిపోదురుగాని చచ్చినఁ జచ్చితిమని సాహసము చేయఁ గలవారు గారు.

అంతటి దుర్బలులు గాకున్న నొక యాడుదానిమాటఁ దిరస్కరింపక యడ వుల పాలగుదురా? "న యుద్ధయోగ్యతా మస్యపశ్యామి సహరాక్షసైః॥" రాక్షసు లతో యుద్ధముచేయ నాకొడుకు సమర్థుఁడుగాడని వారితండ్రియే చెప్పునంతటి బలహీనులు. తమకొడుకులు మొనగాండ్రు సమర్థులని తండ్రులు చెప్పుట లోక ధర్మము. ఎంతో విశేషకారణము లేకున్న నిట్లు తండ్రి చెప్పునా! విదళవారిజ నేత్రులు, అయ్యయ్యో ముందు మించి యా రాక్షసి నవమానించితిమే. దీని కన్నులు ప్రబలు లున్నా రే! వా రందఱు మనపై వత్తురేమో. ఏమిరా ద్దైవమా యని ముఖ మంతయు కన్నులు చేసికొని భయముచే విశాలముగా విచ్చి తెప్పపాటులేక దిక్కులు చూచుచున్న వారు.

వారిజము=కమలము, వారియందు = నీళ్ళయందున్నప్పుడు స్వస్థానబలముచే భాగుగనే యుండును. కాని ఆస్థలము విడిచి వెలుపల వచ్చినఁ జెడును. అట్టులే వీరును దను పట్టనమందు గొప్పగ రాణించువారైనను వనములందు వీరిబల మేమి పనిచేయును. నీకా స్థానబలము గలదు. వారి కదిలేదు. ఇట్టి స్థితియందు వారి మనస్సు విధమును వారి కన్నులే తెలుపుచున్నవి.

వారు స్వదేహబలహీనులే యగుదురుగాక! ధనమూలమున బలము సంపాదింపవచ్చును గదా యందువేమో అంటునఁ వారు సమర్థులుగారు.

వల్కలాజినాంబరులు = పన్నములు కొనుటకు ధనములేక దరిద్రులై చెట్ల పట్టలు, మృగచర్మములు కట్టుకొని కప్పుకొని తిరుగుచున్నారు. కట్టుగుడ్డలకు గతిలేని వారు జీతముల నిచ్చి యుద్ధభటులనా తోడితేఁగలరు? కట్టుకొనను గప్పుకొనను ఏకవిధమైన యాచ్ఛాదనము లేదు. చెట్లను యాచించి నారపట్టలు మృగముల హింసించి చర్మములు సంపాదించి కాలక్షేపము చేయుచున్నారు.

వన్యమూలఫలభక్షులు = అంత దుర్బలత్వమునకుఁ గారణ మేమందువా? కడుపునిండఁ దిన బలకరమైన యాహారములేదు. అడవులలోనుండు కందమూలములఁ దినువారి కేమి దేహబల ముండును?

దాంతులు, - ఆ కారణముచే నింద్రియవ్యాపారము లుడిగియుండువారు.

ఆ కారణముచేతనే 'థగ్నాత్మ్కృష్ణే భాగవతా భవంతి' యన్నట్లు ధర్మ మార్గమం దున్నవారు.

వారిలో బలిష్ఠుఁ డెవ్వఁడు బలహీనుఁ డెవ్వఁ డంచువా? ఇద్దఱు సమానులే. మఱియొక యోజన :—

కయ్యమునకు నెయ్యమునకు వియ్యమునకు సమత వలయు నన్నట్లు నాతో సమానునితో యుద్ధముచేసినఁ బేరు ప్రతిష్ఠయుఁ గలుగునుగాని యిటువంటి దుర్బలులతో యుద్ధముచేసి గెలిచినను లాభమేమి యని నిస్స్పృహుఁ డగునేమో యని తలఁచి వానికి రోషపౌరుషములు వర్ధిల్లఁ జెప్పుచున్నది.

ఓరీ ఖరా! యిదివఱకు నీవు దండకయందు ముక్కుపట్టుకొని తపస్సుచేయుచుఁ బ్రతిజ్ఞచేయలేని పేదబాఁపలను హింసించినవాఁడవే కాని నిలువఁబడి యుద్ధము చేసినవారితోఁ బోరినవాఁడవు కావు. ఆ కారణమున నేను బలశాలిని, పరాక్రమవంతుఁడ ననుకొనుచున్నావు. ఇఁక నా యాటలు చెల్లవు. నా ముక్కుసెవులు గోసినవా రెటువంటివా రనుకొంటివో తెలియునా?

తరుణులు = మంచి కోడెవయస్సున నుండువారు, యౌవనమదముచే యుద్ధమనిన సిద్ధమనువారు. అట్టివారితో యుద్ధముచేసినఁగదా నీ మగతనము బయట పడును. వా రింకను నెటువంటివా రని తలఁచితివో, తరుణులు = బాలురుగారు, ముదుసళ్ళుగారు. క్రొవ్విన కోడెవయస్సునం దుండువారు పరిభవమును సహింపనీని

వయస్సునందుండువారు. 'యూవనే విజిగీషూణా' మ్మన్నట్లు యుద్ధముచేయువలె. గెలువవలె నను నుత్సాహముగల వయస్సునందుండువారు. నీశక్తి కిట్టివాఁడొక్కఁడే చాలియుండఁగా నిరువు రట్టివారున్నారు. నీవంటి పిఱికిపంద యటువంటివారితో నేమి యుద్ధముచేయుఁగలఁడు.

ప్రాయ మున్నంతమాత్రముననే లాభ మేమి? యుద్ధమునందు జయమిచ్చునది యిదియొకటియా యందువేమో, ప్రాప్తరూపులు. 'సింహోరస్కం మహాభాహు'మ్మన్నట్లు శత్రువులను గెలుచుటకు వారి కాయుధములతోఁ బనియేలేదు. వారుత్తచేతులతో వచ్చినను మీరు వారిని గెలువలేరు. వారి భుజములతీరు వఱుము సారు చూడఁగానే అబ్బా మహావీరు లని శత్రువులు భయపడి కాలికి బుద్ధిచెప్పుదురు. దేనిచే నిరూపింపఁబడుచుంగో యది గూపము. వీరు బాల్యమునుండి శత్రువుల గెలిచి కీర్తికి ముఖ్యస్థాన మను ప్రసిద్ధిగాంచినవారు. ఏ యప్రసిద్ధులను నెంతప్రయాసపడి గెలిచిరో యందువేమో సౌకుమార్యభాస్వరులు = అనాయాసముగ శత్రువుల గెలుచువారు. వీసాహాయ్యముచే వా రట్లు చేయుఁగల రందువేమో.

మహాబలులు = దేహబలము మనోబలము ఉపాయబలము వీనిచేత "కిన్ను సాగరమేఖలాం మహీం దహతి కోపేన" కోపించి సముద్రములతోడి భూమిని నింకను దహింపలేదా యను నంతటి శక్తిసామర్థ్యముగలవారు. అంతియకాదు.

కం. ఈనిఖిలావని యక్షుల, దానవ రక్షఃపిశాచపతులను వలతేఁ,
భానుజ యంగుళి కొనచే, నేనిమిషములోనఁ జిమ్మనే మిత్తిఁగనన్. యుద్ధ. అన్నట్లు లింతకార్యము చేయుఁగలవారు. ఇట్టివారియెదుట నీ చతురంగబలముతో నీవేమి చేయుఁగలవు. అవమానము సహించి ప్రాణభీతి నింటనే యుండుము. అదే నీకు శరణము.

మహాబలులు = ఎంతకాలము నిద్రాహారాదులు వదలి యుద్ధముచేసినను శ్రమము గలిగింపని అతిబల మహాబల యను విద్యలు గలవారు. మీ రట్లు లాఁకలి దప్ప లోర్వఁగలరా! ఇది నీ కెట్లు తెలియునందువేమో.

విశదవారిజనేత్రులు -ఇన్ని సంవత్సరములుగ వా రెండలో గాలిలో వానలో మంచులోఁ దిరిగి తగిన నిద్రాహారములు లేక కాల్నడఁ దిరుగుచున్నను గొంచెమైన నేత్రకాంతి సౌందర్యము తగ్గినదికాదు. మనస్సునకు నేమిసంకటము దోఁచినను గన్నులవలనఁ దెలియునుగదా? వారి కన్నులు నీటియందలి తామరలవలె నున్నవి. ఎంతటి శత్రులనైనను యుద్ధమందుఁ దృణప్రాయముగాఁ జూచువారు గావున వారికి వెఱపును గఱుదలును లేవు. వీరుం డగుటఁ అన్నట్లు వారి కన్నులకు సంకోచవికాసములు లేవు. ఎల్లవేళల నేకవిధముగానే యుండును.

'ప్రీతివిస్ఫారితేక్షణా' మ్మన్నట్లు వారి కన్నులు శత్రువులను జూచునపుడును క్రోధముచే నెఱ్ఱనగావు. క్రౌర్యము దోఁపదు. ఉత్సాహముచే మతిమతి యంత కంతకు వికాసము గల వగుచుండును. అయ్యో! వీ రెంతటి మతిహీనులు,శరణు అనిన

రక్షించెదనే, నిష్కారణముగ వీరు చావసిద్ధపడియున్నారే, పైబడి వచ్చినపుడు కొట్టకవిధిలేదు. నేనేమిచేయుదునని శత్రువుల విషయమందును 'రివ్వూగా మపి వత్సల' యన్నట్లు పరితాపమే యీయన కన్నులు తెలుపును.

నల్ల లాజినాంబరులు=తాపసులంటివే, ఆకస్మికముగ పైపడిన నేమిచేయఁగల రందువా? దేహాభిమానము, ప్రాణభయముగల భీరువులకుఁ గవచాదులు, వారికవియనావశ్యకములు. వా రెప్పుడును నారవస్త్రమును నడుమునకుఁగట్టి కృష్ణాజినమును బైన బిగించి శరీ యుందురు. వారి దేహరక్షణమున కవి చాలును, వానిని భేదించు మగవాఁడేడి. 'ధనుపా యుధి శాత్రవాణ' వంటిచేత రాముఁడు శత్రువులను గెలుచును. అని యుండుటచే వారికిఁ జేతవిల్లుండిఁ జాలును. కవచాదులు లేకున్న లోపములేదు. కనుక నీవు వారివిూఁదికి బోయితివా నేను ముక్కు కోయించుకొన్నరీతిని నీవు తల కోయించుకొనుపు. కనుక నీవింటనే యీఁడువారియెదుట దంభములు చెప్పుచుండుము. అదియే నీకు క్షేమమార్గము. నా యభిమానము నేనెట్లులైన సహింతును.

"ఒప్పని వాఁడెయైన, నొక యొప్పిమి దండితుఁడైన దూఱఁగా నెప్పుడెఱుంగ నే నెదుర నేవిధిఁ జూటుగనేని రామునిన్" అనునట్లు సర్వలోకస్పృహణీయుఁ డైన శ్రీరాముని కల్యాణగుణములు మిత్రులకు సమిత్రులకుఁ గూడ నానందకరములు గావునఁ దాను విరూపతనొందినను అయిన రూపగుణవర్ణనాదులచే నానంద మనుభ వింపఁగోరి యిట్లు వర్ణించె నని మహేశ్వరతీర్థీయము.

అంకాడుట, అందు విధవయై అంకాడుట దుష్టకార్యమని యే యీఁడుదానికి దెలియదు? తెలిసియుఁ గామబలంబునఁ దానై పైపడిపోయి పురుషుని వరించియు నతఁడు నిరాకరించెనేని యది చెడ్డయుఁ మానముగ నెంచి చిత్తాంగివలెఁ బ్రవర్తించుట దుష్టస్త్రీలయం దందఱియందు నుండుగుణమే. స్త్రీ మగవాఁడు తన్ను వలచి తన్నుఁ బ్రార్థింపవలయుననియే కోరుచుండును. అటువంటిది తానై కోరినను పురుషుఁడు నిరాకరించెనేని దానికిఁ గోపము రాకయుండునా? ఊర్వశి యర్జునుని శపింపలేదా? అట్లులే శూర్పణఖయును తన్నవమానించుటచే వారల దండింపవలయునన్న క్రోధ ముండినను శ్రీరామచంద్రమూర్తి సౌందర్యాదులను మనస్సునుండి త్రోసివేయఁ జాలక మఱియు నా థోరణినే చెప్పుచున్నది.

కం. భూవల్లభ చిహ్నాంకితు, లా వరగంధర్వనాయకాభులు వారల్
దివతలో మానవులో, భావింపఁగరాదు తేజ మరికించినచోన్. 3౧౨

భూవల్లభచిహ్నాంకితులు=రాజచిహ్నములు గలవారు, వరగంధర్వనాయకాభులు = శ్రేష్ఠుఁడగు గంధర్వరాజుతో సమానులు.

తాత్పర్యము

తాము దశరథరాజకుమారులమని చెప్పిరికాని వారి తేజస్సు చూచిన వారి మాట నమ్మరాకున్నది. అయినను వారసత్యమాడువారు గారు. కావున వారి మాట

ప్రకారము వారు మనుష్యులో, నా యభిప్రాయము ప్రకారము దేవతలో చెప్పఁజాలను. చూచుటకు రాజచిహ్నములు ధరించినను గంధర్వరాజులతో సమానులుగా నున్నారు.

శ్లో. వారలమధ్యంబున నొక, నారీమణిఁ గంటిఁ దరుణి ♦ సవ్యేతరసోజ్జ్వా
కార సమస్తాభరణో, దార సుమధ్యమ సరోజ ♦ దళనేత్ర నటన్. 3౧౮

సవ్యేతరసోజ్జ్వాకార = క్రొత్తయగు నింపైన యాకారముగలదానిని, సమస్తాభరణోదార = అన్నివిధములయిన సొమ్ములు ధరించుటచే గొప్పదనము గలదానిని, సుమధ్యమ = సన్నని నడుముగలదానిని, సరోజదళనేత్ర = తామర రేకులవంటి కన్నులు గలదానిని, అటన్ = ఆ యాశ్రమమందు.

తాత్పర్యము

ఆ యిరుపురునడుమను నొక ప్రాయంపుఁబడుచును సమస్తాభరణములు ధరించిన దానిని సన్నని నడుము గలదానిని తామర రేకులవంటి కన్నులు గలదానిని జూచితిని. అటువంటి సుందరిని నే నిదివఱకుఁ జూచియుండలేదు.

శ్లో. ఆ యువతి నిమిత్తంబుగ, నా యిద్దఱు నొక్కఁ టగుచు ♦ సనతిం బలె నీ
చాయ సనాథయునుంబలె, భాయని సురవస్థలకును ♦ బాల్పడిచి రయాఁ. 3౧౯

తాత్పర్యము

ఆ పడుచు నిమిత్తమై వా రిద్ద ఱొక్కటై సన్న ఱంకటాలినవలె దిక్కులేనిదాని వలె నిటువంటి దురవస్థల పాలుచేసిరి, అయా = తండ్రీ. జ్యేష్ఠభ్రాత కావున.

ఒకరు దండింపుమని చెప్పుట మఱియొకఁడట్లు చేయుటచే నిరువు రేకీభవించిరని భావము.

సీత యెట్లు నిమిత్త మాయెనో యామెకుఁ దనకు నేమి సంబంధమో చెప్పినది కాదు. రావణునొద్దఁ జెప్పిన కారణ మిక్కఁడ నొప్పదు. మఱి యేమి చెప్పుటకుఁ దోఁపలేదు. ఆ కుటాలినవలె ననుటచే ఱంకటాలి కిది తగినశిక్ష యని యేర్పఱుచుచున్నది.

శ్లో. ఆ కుటిలశీలర క్ష్మ, నీకహతుల వారి నురువు ♦ నెత్తురుఁ దమిచే
నాకంఠముఁ గ్రోలఁగ ని,మ్మా కోరితి నిదియె మొదటి ♦ యభిలాష సుమీ. 3౨౦

కుటిలశీలరక్ష్మ = వంచనము స్వభావముగాఁగల యాసీతయొక్క, నెత్తురును, అనీకహతుల = యుద్ధమందుఁ జంపఁబడినవారియొక్క, తమిచేఁ = కోరికిదీర, ఆకంఠము = కుత్తుకబంటిగ, క్రోలఁగనిమ్మా = త్రాగునట్లుచేయుమా? మొదటి యభిలాష = ముఖ్యమైన యభిలాష.

తాత్పర్యము

తాను రామలక్ష్మణుల వర్ణించినవిధమును బట్టియు తన పరిభవమునకు సీత యెట్లు నిమిత్తమయ్యెనో యదియు శూర్పణఖ చెప్పకుండుటచేతను నిది కండక్రొవ్వునఁ గాముకయైపోయి పరిభవింపఁబడెను. దీని కీ శిక్ష న్యాయ్యమే యని ఖరుఁడు దలంచునేమోయని వాని సందేహముదీరుటకై తానుసీతాదేవి నెత్తురు దాఁబోఁగా వారిరు

వురు తన్నుఁబరిభవించిరని చెప్పుచున్నది. దీని మాటలవలనను, ను త్తరకాండమందలి కుంభీనస వాక్కులవలన రాక్షసవిధవాస్త్రీలయందును జారత్వము విధవావివాహము గ ర్హ్యము లని యేర్పడుచున్నది.

ఆ కారణముచే నేను వంచనగుణము గల సీత నెత్తురు త్రాగవలెను. వారు జీవించియుండఁగా నది సాధ్యపడదు. కావున వారిని యుద్ధములో నీవు చంపవలెను. నురువుతోడి వారి నెత్తురు గొంతున కానుసట్లు నేను త్రాగవలెను. ఇది నాముఖ్యమైన కోరిక. దీనిని గొనసాగనిమ్మ్మ.

ఇట్లు చెప్పుటచే దీనికి సీతయందుఁ గ్రోధమేకాని రామలక్ష్మణులకు దీనికిఁ బ్రత్యక్షసంబంధములేదని ఖరు డర్థము చేసికొనవలె నని దాని యుపాయము.

సీతానిమిత్తమై తన కిట్టిపరాభవము గలిగెననుట కేవల మసత్యముగాదు. సీతను జంపఁబోవుటచేఁగదా వా రామెనిమిత్తమై దాని నిట్లు పరిభవించిరి. సీత లేకుండిన రామలక్ష్మణులు తన్ను భార్యగా గ్రహించియుందు రనియే దాని యభిప్రాయము. కావున దోషము సీతయం దారోపించెను.

మహేశ్వరతీర్థమహిమం దీ ఖరుని విషయ మిట్లు వ్రాయఁబడినది. "తస్మాద్యఃక్రూరరూపేణ దేహేన హరతామృతమ్ । విష్ణు ర్దాశరథి ర్భూత్వా, మోక్షయిష్యతి సువ్రత॥" అని విష్ణువు దశరథరాముఁడై పుట్టి శివశాపముచే రాక్షసత్వము నొందిన నీకు శాపమోక్షణము గావించుమని యాయనచే ననుగ్రహింపఁబడిన చంద్రకాంతుఁ డను యాజ్ఞవల్క్యుని కొడు కీ ఖరుఁడు. ఆ కారణముచేతనే రామవృత్తాంతమును పూర్ణముగ చెప్పఁగా విని శ్రీరామచంద్రమూర్తి విష్ణువని యెఱిఁగి సపరివారముగ శ్రీరామచంద్రునిచేఁ జావఁగోరి చెల్లెలి ప్రీతికై పోలె యుద్ధార్థము రాక్షసులను బంపుచున్నాఁడు. ఈ సందర్భమున శేషధర్మములందలి భీష్మయుధిష్ఠిర సంవాదమందలి ఈ శ్లోకముల ననుసంధింపవలెను భీష్ముఁడు – యాజ్ఞవల్క్య సుతా రాజన్, త్రయోవై లోకవిశ్రుతాఃl చంద్రకాంత మహామేఘ, విజయా బ్రాహ్మణోత్తమాఃl ఖరస్యదూషణ శ్చైతి, త్రిశిరా బ్రహ్మవిత్తమాఃl ఆసన్ తేషాంచ శిష్యాంచ చతుర్దశ సహస్రథాll ధర్మరాజా! యాజ్ఞవల్క్యసుతు చంద్రకాంతుఁడు మహామేఘుఁడు విజయుఁడను ముప్పురు కొడుకులు గలరు. వారే ఖరుఁడు దూషణుఁడు త్రిశిరుఁడు ననువారైరి. వారి శిష్యులు పదునాలుగువేవురు రాక్షసులైరి. కావున వారి వాక్యములు బాహ్యదృష్టికి బరుషములైనను వాస్తవమున సౌమ్యములే.

—♦ ఖరుండు పదునల్వురు రాక్షసుల శ్రీరాముని మీఁదికిఁ బంపుట ♦—

చం. అన విని దానిమాటలకు ♦ నాగ్రహమెత్తి ఖరుండు క్రూరులన్
దనుజవరేణ్యులం బదియు♦నల్వురి సంతకతుల్యతేజులన్
గని యని దుశ్చరిత్రయగు♦కామినితో మనుజుల్ శరాసనో
ద్ధనులు మృగాజినాంబరులు ♦ దారొకని నిల్చిరి దండకాటవిన్, ౩౨.

అంతకతుల్యతేజులక్ = యమునితో సమానమైన తేజస్సుగలవారిని, దుశ్చరిత్ర = చెడునడవడిగలది-శరాసనోద్ధనులు=కోదండములను ధరించుటచే గొప్పవారు, మృగాజినాంబరులు=జింకచర్మము వస్త్రముగాఁ గలవారు, దుశ్చరిత్ర=ఎటువంటి చరిత్రము కష్టసాధ్యమో యటువంటి చరిత్రముగలది సీతాదేవి. అనఁగా మహాపతివ్రత యని మహేశ్వరతీర్థీయము. తాత్పర్యము

అని యిట్లు శూర్పణఖ చెప్పఁగా ఖరుఁడు కోపించి కూర్చిరులు యమునితో సమానులు, నగు పదునలుగురు రాక్షసులను జూచి దండకారణ్యమందు నొక చెడు నడవడిగల యాఁడుదానితో నిరువురు మనుష్యులు కోదండధరులు కృష్ణాజినములు గట్టినవారు వచ్చినవారు.

తే. వారు హతులుగ మాయక్క♦వాంఛపడియెఁ, జుండు నెత్తురు ద్రావంగ♦శూరులార
యప్పకోరికి దీర్పంగ♦నరుగుఁడనిన, వీరు లరిగిరి యాసతి♦వెంట రాఁగ. ౩౨

హతులుగక్ = చంపఁబడఁగా, వాంఛపడియె = కోరెను, అప్ప = అక్క.

తాత్పర్యము

వారు చంపఁబడఁగా వారి నెత్తురుద్రావ మాయక్క కోరుచున్నది. కావున మీరు మాయక్కకోరిక నెఱవేర్పఁ బొండనఁగా వారు శూర్పణఖ రామలక్ష్మణులను జూపుటకై తమతోడ రాఁగా దండకారణ్యమునకుఁ బోయిరి.

రహస్యార్థము, హతులుగక్ =మనము చావఁగా, నెత్తురుద్రావంగక్ = మన నెత్తురుద్రావుటకుఁ గోరుచున్నది. కావున మీరు హతులుగక్ "హనహింసాగత్యోః" గత్యర్థములన్నియు జ్ఞానార్థకములు గావున హతులుగాఁగక్ = తెలిసికోఁబడినవారు అగుటకు, మీరు పోయి వారి వృత్తాంతముఁ దెలిసికొనిరండు పొండు. తీర్థీయాను సారము.

౨౦-వ సర్గము.

శా. వాతోత్క్షిప్తఘనోత్కరంబుపగిదిక్ ♦ వా రేగి యా భ్రాతలక్
సీతాయుక్తుల నాశ్రమస్థలసమా♦సీనప్రభావంతులక్
ద్వైతేయాంగన చూపఁ జూచి రల సీ♦తానాథుఁ డా రాక్షసా
స్వీతక్ శూర్పణఖం గనుంగొని యను ♦ స్దీప్తాస్యుఁ డౌ లక్ష్మణుక్. ౩౩

వాత = గాలిచే, ఉత్క్షిప్త = ఎగురఁగొట్టఁబడిన, ఘన = మేఘముల, ఉత్కరంబు = సమూహము, ఆశ్రమస్థల = ఆశ్రమప్రదేశమందు, సమాసీన = కూర్చుండిన, ప్రభావంతులక్ = తేజస్సుచేఁ బ్రకాశించువారిని, ద్వైతేయాంగన=రాక్షసస్త్రీయగు శూర్పణఖ, రాక్షసాస్వీతక్ = రాక్షసులతోఁ గూడినదానిని, దీప్తాస్యుఁడౌ = కోపముతో మండుచున్న ముఖముగలవాఁడగు.

తాత్పర్యము

గాలిచే నెగురఁగొట్టబడిన మేఘములవలె వారుపచ్చి సీతతోఁ గూడినవారిని, ఆశ్రమమందుఁ గూర్చుండిన తేజోవంతులగు నన్నదమ్ములను శూర్పణఖ చూపఁగా

జూచిరి. శ్రీరామచంద్రమూర్తి రాక్షసులతోడ వచ్చినదానిని జూచి కోపముచే మండుచున్న లక్ష్మణునితో నిట్లనుచున్నాడు.

ఉ. ఇంచుక నిల్వు మీ విచట ♦ నీ యెలనాగను గాచి వీరలం
ద్రుంచెద నన్న వల్లె యనఁ ♦ దూర్ణము సజ్యశరాసనుండు నై
కాంచనపుంఖబాణములఁ ♦ గైకొని కంజవిలోచనుండు దు
ర్వంచక రాక్షసాధముల ♦ నంకఁ గనుంగొని పల్కె సీ గతిన్. ౩౨౪

ఇంచుక = కొంచెముసేపు, ఎలనాగను = స్త్రీని, సీతనునట, వల్లె = సరి, తూర్ణము = త్వరగా, సజ్య = ఎక్కుపెట్టఁబడిన, శరాసనుండు = విల్లు కలవాఁడై, కాంచనపుంఖ = బంగారు పిడులు గల, కంజవిలోచనుండు = కమలములవంటి కన్నులు గలవాఁడు. యుద్ధము తటస్థించినను నేత్రములందు వికారములేక మునుపటివలెనే యున్న వాఁడని భావము, దుర్వంచక = చెడుమోసముగల.

తాత్పర్యము

లక్ష్మణా! కొంచెముసేపు నీవిచట సీతను రక్షించుకొనుచుండుము. వీరి నేను జంపి వచ్చెదను. అని చెప్పఁగా నాయన యఁగీకరించెను. అంతఁ గమలనేత్రుఁడగు శ్రీరామచంద్రమూర్తి విల్లెక్కుపెట్టి బంగారు పిడులు గల బాణములఁ దీసికొని ద్రోహులను రాక్షసులను జూచి యిట్లు చెప్పెను.

సీ. రాములక్ష్మణు లను ♦ భ్రాతల మే మల,దశరథు సుతులము ♦ దండకాట
వి ని సీతతోఁ గూడ ♦ విహరింపవచ్చిన, వారము ఫలమూల ♦ వారభక్ష
కులము తాపసులము♦లలి ధర్మరతులము, దాంతుల మే మిటు♦దండకవని
నిచ్చ నసింతు మి♦లేల మాపై మీరు, వచ్చుట మిమ్ముఁ♦వ ర్తనులను
తే ముందు లయూ దేశమునఁ జేసి ♦ యనిని గిట్టి, ప్రచ్చి వధియింప వచ్చిన♦వార మేము
ధైర్యవంతుల లేనియుఁ ♦ దలఁగకుండు, బ్రతుకుపై నాశ గలిగినఁ♦బాఱిపొండు.

ధర్మరతులము=ధర్మము దాసక్తిగలవారము. దాంతులము = ఇంద్రియనిగ్రహము గలవారము. అనఁటచే మీపలె నొకరిని మేమెప్పు బాధించువారము గాము. అనువర్తనులను = పనిపుఁ జెడవడి గలవారిని, కిట్టి = సమీపించి, ప్రచ్చి = చీల్చి.

తాత్పర్యము

ఓరాక్షసులారా! మే మన్నదమ్ములము, రాములక్ష్మణు లనువారము, ప్రసిద్ధుఁడైన దశరథమహారాజకుమారులము. ఈ దండకారణ్యమందు నీ సీతతో సంచారముచేయు వచ్చినారము; కందమూలఫలములను భక్షించువారము; తపస్సుచేయువారము; ధర్మమందాసక్తిగలవారము. ఇంద్రియనిగ్రహము గలవారము. కావున మాపలన నెవ్వరికే కీడును లేదు. మా యిష్టప్రకారము మేము సర్వజనసాధారణమైన దండకయందు వసింతుము. మీ యింద్లయొద్దకైన వచ్చినవారము గాము. మిమ్ము బాధించినవారము గాము. ఇట్టి మామీఁద నిష్కారణముగ మీరేల క్రోధమువహించి యిచ్చటికి వచ్చి

తిరి. ఇంత దండకారణ్యమున్నదే. అందే యెందైన నుండరాదా యందుకేమో. మీరై మమ్మీ జెనకితిరా మునులయాజ్ఞచే దుష్టనర్తను లగు రాక్షసుల మిమ్ము యుద్ధమందుఁ జంప వచ్చినవారము. మీరు ధైర్యముగలవారైతిరా నిలిచి యుద్ధము చేయుఁడు. బ్రతుకుమీదఁ గోరిక యుండినా పాఱిపొండు, మిమ్ము బాధింపను.

కం. ఆన నా పదునల్వురు కిం,కను రామున కిట్లు లనిరి ♦ కరముల వెలుఁగన్
సునిశితశూలాయుధములు, విను రామా! మేము వచ్చు♦వృత్తాంతంబున్. ౩౨

కింకను=కోపముచే. కరములన్ = చేతులందు, సునిశితశూలాయుధములు = పదునుగల యీఁటులను నాయుధములను.

తా త్ప ర్య ము

ఆ పదునాలుగుమంది రాక్షసు లామాటవిని కోపించినవారై చేతఁ బట్టుకొన్న శూలములు పట్టుకొని రామా మేము వచ్చిన వృత్తాంతము వినుము.

ఉ. కోనముఁ బుట్టఁ జేసితి వ♦ఖండపరాక్రమవంతుఁ డైన మా
భూపతికిన్ ఖరేంద్రునకుఁ ♦ బోయెద రెందిఁకమీఁద మేనితో
నీ పదునల్వురం గదిసి ♦ యెక్కటి నిల్వఁగనైన శక్యమే
యేపున సంగరస్థలిని ♦ నేడ్తెఱ మార్కొను మాట లేటికిన్. ౩౩

అఖండపరాక్రమవంతుఁడు = యెక్కనోని పరాక్రమము గలవాఁడు, మేనితోన్ = శరీరముతో, సంగరస్థలిని = యుద్ధభూమియందు.

రహస్యార్థమున, పోయెదరెందిఁకమీఁద మేనితో, అనఁగా మీరు దేహ మున్నంతవఱకు మాకు భయపడి యెక్కడికిఁ బోవలసిన పనిలేదు. ఇపుడే యథా సుఖముగా నుండవచ్చును.మీరు మిమ్మీ జంపవచ్చితిరే మేమెట్లు లిందు నుండఁగల మందురేమో, పదునల్వురన్ = ప్రథమార్థంబున ద్వితీయ, కావున నీ పదునాలు గురును సహాయుఁడైన నిన్నే గదిసి నిల్వఁగనైన శక్యమా, మా రాజు పంపెను. వచ్చితిమి, ఇఁక నీయొద్ద నిలుచుటకే సాధ్యముగానప్పుడు నీతో యుద్ధమునందు నెదిరించుట యనుమాటయేల? కావున నీవు సుఖముండవచ్చును.

తా త్ప ర్య ము

రామా! పూర్ణపరాక్రమవంతుఁడైన మా ఖరమహారాజునకు మీరు కోపము వచ్చునట్లు చేసితిరి. ఇఁక మీఁద దేహముతో నెందుఁబోగలరు మరణించిపోవలసిన వారే, ఈ వచ్చియుండు పదునాలుగురు రాక్షసులయెదుట నొంటరివాఁడవై నిల్వఁగానైన సాధ్యమా? అదియే సాధ్యము గానపుడు మమ్మెదిరించి యుద్ధము సేయుట యనుమాట తలంపనేల.

—♦ శ్రీరాముఁడు పదునల్వురు రాక్షసుల జంపుట. ♦—

మ. ఇవె మద్బాహువిము క్త ఘోరపరిఘా ♦ హీనోజ్జ్వలచూలముల్
దవుల్ వీర్యము విల్లు బాణములు బే♦లా వీఁడుదం చ ది ఁ

క్కవడిం జిమ్మిన శూలసంఘముల లోకస్తుత్యుఁ డాయన్నిటిఁ
రవలై నేలఁ దొరంగ నేసెను సువర్ణస్ఫారబాణావళిఁ.

మద్బాహువిముక్త = మాబాహువులచే విడువఁబడిన, ఘోర = భయంకర మైన, పరిఘ = ఇనుపకట్లగుదియలు, అహీన = గొప్పవగు, ఉజ్జ్వలత్ = మెఱయు చున్న, శూలముల్ = శూలములు, తపులఁ = సిన్నఁదాఁకఁగా, బేలా = మతి హీనుఁడా, ఒక్కవడిఁ = ఒక్కసారిగ, ఏకకాలమందు, లోకస్తుత్యుఁడు = లోకముల వారిచే స్తోత్రముచేయఁబడినవాఁడు, రవలై = చిన్న చిన్నతునుకలై, తొందరగఁ = పడునట్లు, సువర్ణస్ఫారబాణావళిఁ = బంగారుచేఁ బ్రకాశించు బాణసమూహములచే

తాత్పర్యము

ఇవె చూడుము, మేము ప్రయోగించు గుదియలు శూలములు నిన్నుఁ దాఁకఁగా నీవు వీర్యము విల్లు బాణములు నన్నియు వదలెదవు. అని యందఱొక్క సారిగ శూలములను విసరినవేఁగా జగద్వందితుఁడైన శ్రీరామచంద్రుఁడు బంగారు చెక్కఁబడిన బాణములచే వాని నెల్లఁ జిన్నచిన్నతునుకలై నేల రాలఁగొట్టెను.

సీతాదేవి నిరపరాధుల రాక్షసుల్గానను జంపరాదని బోధించియుండెను. దానిని శ్రీరామచంద్రమూర్తియు నామోదించెను. శూర్పణఖ నిర్నిమిత్తముగ సీతాదేవిని జంపవచ్చెను. కావున శ్రీరామచంద్రమూర్తి కాముకయగు విధవకుఁ జేయవలసిన శిక్ష చేసి పంపెను. అది దేహబలము బంధుబలము గలది కావున రాక్ష సులను గలహమునకుఁ దోడితెచ్చెను "నసామరక్షస్సుగుణాయ కల్పతే" యన్నట్లు రాక్షసులయందు సామము నిష్ప్రయోజనము, వారు దండైకసాధ్యులు, కావున రామచంద్రమూర్తి స్వరక్షణార్థము యుద్ధము చేయవలసివచ్చెను.

ఇప్పుడు రాక్షసులు తన్నుఁజంప నాయుధములు ప్రయోగించి ప్రథమావ రాధులైరి. వీరును సామసాధ్యులుగారు. కావున వారి యాయుధములను దొలుత ఖండించి తరువాత వారినే వధించుచున్నాఁడు.

ఉ. ఏసియు నంతఁ బోక మనుజేంద్రవరుండు శిలాశితార్కభా
భాసుర రుక్మపుంఖశిత బాణచతుర్దశ మూని వింటఁ గ్రూ
రాసురసంహతిం గని బలారి శతారమునట్లు వ్రేవఁగా
దూసి యురంబులఁ ధరణిఁ దూఱె శరంబులు, రాక్షసాధముల్. 3 ౨౯

శిలాశిత = (1) ఒఱపు రాతిమీఁదఁ బదునుపెట్టఁబడిన (2) రాతియందును వాఁడియైనది. అనఁగఁ బాషాణములనైన భేదించునది, అర్కభా = సూర్యకాంతితో, భాసుర = ప్రకాశించు, రుక్మపుంఖ = బంగారు పింజగలిగిన, శిత = కఱుకైన, బాణ చతుర్దశము = పదునాలుగు బాణములను, వింటఁ = ధనుస్సునందు, మూని = సంధించి, క్రూర = కఠినచిత్తులై హింసచేయు, ఆసుర = రాక్షసుల, సంహతిఁ = సమూహమును, బలారి = ఇంద్రుఁడు, శతారము = నూఅంచులుగల వజ్రమును.

తా త్ప ర్య ము

రాక్షసుల శూలములు తునుకలై పోవునట్లు వేసియు సంతతో నూరకుండుట ప్రమాద మని తలఁచి వారిపైఁ బడునై మెఱుఁగులీనుచు సూర్యునివలెఁ బ్రకాశించు బంగారు పిడులుగల పదునాలుగు బాణములను ప్రయోగింపఁగా నవి వారి తొమ్మిలందు దూఱి వీపున వెడలి నేలపై రాలెను.

తే ఛిన్నమూలద్రుమంబుల॥ చెలువు దోఁప, శోణితార్ద్రాంగులైగత॥ప్రాణు లగుచుఁ
బడిరి పుడమిని వారల॥పాటు చూచి, భీతిగొని పాఱె నాచుప్ప॥నాతి మగలి. 330

ఛిన్నమూల=వేళ్లు ఛేదింపఁబడిన, ద్రుమంబుల= చెట్లయొక్క, శోణితార్ద్రాంగులై = నెత్తుటిచేఁ దడిసిన శరీరములు గలవారై, గతప్రాణులు = ప్రాణములు పోయినవారు, పుడమిని = నేలమీఁద, చుప్పనాతి = శూర్పణఖ.

తా త్ప ర్య ము

ఆ రాక్షసాధములు వేళ్ళు ఛేదించినఁ బడుచెట్ల వలె నెత్తుటఁదడిసిన దేహములతోఁ ప్రాణములు పోయినవారై భూమిమీఁద బడిరి. ఈ రట్లు పడఁగాఁ జూచి భయపడి శూర్పణఖ తిరిగి పరుగెత్తెను.

రాక్షసుల శూలములు వితీసివేయఁగా వారు నిరాయుధులైరికదా వారిని రామచంద్రమూర్తి వధించుట న్యాయ్యమా? వారు నిరాయుధులుగారు. పరిఘములు వారియొద్ద నున్నట్లు మీఁదఁ జెప్పఁబడెను. అదిగాక రాక్షసులాయుధములు లేకున్నను జేతులతోఁగూడ యుద్ధముచేయుదురు. అట్టివారు నిరాయుధులా! వాలిసుగ్రీవులు లేయాయుధములతో యుద్ధముచేసిరి! శూలము వితెగిన తరువాతఁ గుంభకర్ణుఁడేయాయుధములతో యుద్ధము చేసెను? కబంధుఁడేయాయుధములు గలవాఁడు? నిరాయుధునఁగా యుద్ధము చేయలేక ప్రథమయుద్ధమందు రావణుఁడలెనిలఁబడిన వాని విషయమేకాని యాయుధము లేకున్నను యుద్ధోన్ముఖుఁడైన వాని విషయముగాదు. అట్లుగాదేని శత్రువులు ముష్టులచేఁ గొట్టుచున్నను, గొంతు పిసుకుచున్నను నిరాయుధులని సహించి యూరకుండవచ్చునా?

౨౧-వ సర్గము.

తే. పెద్దపెట్టున నఱచుచు ॥ భీషణముగ, నాజనస్థానమందు ఖ ॥ రాముఁ డారి
సన్నిధిని బడ నిర్వాస ॥ సల్లకీ యన, నాయనర్థసమాగత ॥ఖనియె నతఁడు. 331

పెద్దపెట్టునఁ=గట్టిగా, భీషణముగఁ=భయంకరముగ, జనస్థానమందు=దండకారణ్యమునందు నిప్పుడు రాక్షసులుండు స్థలము అయిడవిపైఁ జనులకు వాసయోగ్యమైనస్థలము. దీని చరిత్ర ముత్తరకాండమునఁ గలదు నిర్వాససల్లకీ = బంక కాఱుచున్న యందుగుతీఁగవలె, అనర్థసమాగతుఁ=రాక్షసనాశనముకై వచ్చినవానికి, జనస్థానము=ఖరుని రాజధాని త్రికంటకము ఇప్పటి త్ర్యంబక మని కొందఱు. ఇది నాసికకు సమీపమున నున్నది నాసికయే పంచవటి యగునేని రెండు సంవత్సరముల కాల

మంత సమీపమునందున్న వారిని రాక్షసులెఱుఁగకుండి గనుట విశ్వాసపాత్రముగాదు.

తా త్ప ర్య ము

భయంకరముగ గట్టిగ నఱచుచు నేడ్చుచు జనస్థానమందున్న ఖరాసురుని యెదుట బంక్తి కాఱుచున్నయందుగుఱిఁగవలెఁ బడఁగా రాక్షసనాశమునకై వచ్చిన దానినిజూచి ఖరుఁ డిట్లు లనియెను.

ఉ. ఏమిటి కేడ్చెదే మరల ♦ నెంతయు శూరులు రాక్షసేంద్రులన్
నీమత మాచరింప నటు ♦ నీబడిఁ బంచితిఁ గాదె ? వారలో
మామక భక్తులున్ హితులు ♦ మానరు కార్యముఁ జేయకుండ ధై
ర్యాములులున్ సురక్త లప♦రాజితు లాహవభూమి సోదరీ ! 33౨

అపరాజితులు = పరాజయము నొందనివారు.

తా త్ప ర్య ము

ఏనికే మరల నేడ్చుచు వచ్చితివి? నీకోరిన ప్రకారము మిగుల శూరు లయిన రాక్షశ్రేష్ఠులను నీ యిష్టప్రకారము చేయుటకు నీ వెంటనే పంచితినిగదా ? ఇంకను నేడువనేల ? ఆ పదునాలుగురు నాయందు భక్తిగలవారు నాహితము గోరువారు. నేను జెప్పిన కార్యముచేయకమానరు. మిగుల ధీరులు. అనురాగము గలవారు. యుద్ధమునందుఁ బరులకు జయింపరానివారు.

కం. ఈయేడ్చునకుం గారణ, మేయది ? హా నాథ యనుచు ♦ నిటు పొర్లెద వే
లా యాశీవిషభామిని, చాయను ధర వ్రాలి ? చెపుము ♦ సందర్భంబున్. 333

ఆశీవిషభామిని = ఆడుపాము. హా నాథ యనుటచే నామగఁ డుండిన నాకిట్టి గతి వచ్చియుండునా యనిభావము. తా త్ప ర్య ము

అయ్యో ! నాథా యని యాఁడుపామువలె నేఁబడి పొరలిపొరలి యేడ్చెదవే? ఏమి కారణము మరఁగ గలిగెనే ! ఉన్న విషయమేమో చెప్పుము.

కం. దిక్కై నే నుండఁగ నిల, దిక్కెవ్వరు లేనియట్లు ♦ దీనత నేలా
స్రుక్కెదు లే లెమ్మింక నా, కక్కడికథఁ దెలుపు విడువు ♦ మాస్మను భీతిన్. 33౪

తా త్ప ర్య ము

దీనురాలవై యయ్యో! నాకు దిక్కెవ్వరులేరేయని యేడ్చెదవే? నేనున్నాను గదా దిక్కు. లేవే? అక్కడ నేమిజరిగెనో చెప్పవే ? భయము విడవే ?

ఆ. అనినఁ గనుల నీరు ♦ హస్తతలంబులఁ, దుడిచికొనుచు లేచి ♦ తోడఁబుట్టుఁ
జూచి యనియె నాదు♦నూడుదీర్పఁగఁ బదు, నలువు రసురవరుల♦బలుల నీవు. 33౫

నూడు = పగ. తా త్ప ర్య ము

అని ఖరుఁ డడుగఁగఁగా గన్నీరు చేతులతోఁ దుడిచికొనుచు లేచి కూర్చుండి తోడఁబుట్టువును జూచి నా పగ దీర్చుటకై నీవు బలవంతులనే పదునలువుర రాక్షసులఁ బంపుట నిజమే.

—♦ శూర్పణఖ ఖరుని రామునిమీదికి యుద్ధమునకుఁ బోవఁ బ్రేరించుట ♦—

చం. పనుచుట నిక్క, మా యసుర ♦ పన్యలు రామనిశాత ఘోరరో
పనికరదారితాంగు లయి ♦ వ్రాలఁగ నేల క్షణంబులోన భీ
తిని గొని పర్వువాఱితిని ♦ దెప్పున నీకడ, కేమి చెప్పుదున్
దనువునఁ గంప మిప్పటికిఁ ♦ దాఱు దొకింతయుఁ జూడుమా ఖరా. 33

రాము = రామునియొక్క, నిశాత = పదునైన, ఘోర = భయంకరమైన, రోష = బాణములయొక్క, నికర = సమూహముచే, దారిత = చీల్చఁబడిన, అంగులు = దేహములు గలవారు, తాఱదు = తగ్గదు.

తా త్ప ర్య ము

అయిననేమి నీవు పంపినవారు రాముని పదునైన భయంకరములైన బాణములచేఁ జీల్చఁబడిన దేహములుగలవారై క్షణకాలములో నేలఁబడి చచ్చిరి. అది చూచియైన నక్కడనుండిన సన్నేమిచేయుదురో వెంటఁబడుదురో యను భయముచే, గాలి కొలఁది పఱువెత్తి వచ్చితిని. అప్పుడు పుట్టినవణఁ కిప్పటికిఁ దగ్గలేదు. ఖరుఁడా ! చూడుము నా మాట యసత్యమేమో ?

తే. ఘనతరవిషాదనక్రసంకలిత మగుచు, మహితతరపరిత్రాస్ఫోర్మి ♦ మాలి యయిన
భూరిదుఃఖాంబుసంధిలోనఁ దీసి ముంచఁగి, యున్న సన్నుద్ధరింపుమూ ♦ యూఱడించి.

ఘనతర = మిక్కిలి గొప్పదియగు, విషాద = ఏమియుఁ దోఁపకుండఁ జేయు మనోదుఃఖమ నెడి, నక్ర = మొసళ్ళతోడ, సంకలితము = కూడినది, మహితతర = మిక్కిలి గొప్పదగు, పరిత్రాస = భయమ నెడి, ఊర్మి = అలలయొక్క, మాలి = పరుసగలది, తీరిక = పూర్ణముగ, ఉద్ధరింపుము = లేవఁదీయుము.

తా త్ప ర్య ము

గొప్ప విషాదమను మొసళ్లను మహాభయమ నెడు నలలను గలదైన పెద్ద దుఃఖమను సముద్రములో మునిఁగిన నన్ను లేవఁదీయుము.

ఉ. నీ కయి కూలినట్టి రజ ♦ నీచరముఖ్యులయందు నాపయిన్
నీ కొకయింతయేని దయ ♦ నిక్కముగా మదిఁ గల్గె నేనియున్
నీకును రామునిం దొడరి ♦ నిల్వ బలంబు దిటంబు నున్న నే
దీ కనుఁగొందు వెల్వడుము ♦ దెప్పున జంప నిశాటకంటకున్. 33

నిశాటకంటకున్ = రాక్షసులపాలికి ముల్లైన వానిని.

తా త్ప ర్య ము

నీపనికై పోయి చచ్చిన రాక్షసులందు శోఁబుట్టిన నాయందు నీకుఁ గొంచెమైన దయ నిజముగా నుండెనా, నీవు రాముని నిదిరించి యుద్ధముచేయ ధైర్యముండెనా, యేనీ చూపును తక్షణమే యారాక్షసులపాలికి ముల్లైన రామునిమీదికి యుద్ధమునకై బయలుదేఱుము.

చచ్చిన రాక్షసులమీఁదను బ్రదికియుండు నా మీఁదను దయ లేకున్నను రాము నెదిరించి యుద్ధము సేయు ధైర్యములేకున్నను నాతోపాటు నీవు నింటనే యుండుము. నే నేమ్చుచునుందును. నీవు సంతోషముగ నవ్వుచుండుము. ఆయన నిశాటకంటకుఁడు గావున నీ వీటఁ గూర్చుండినను నిన్ను విడువఁడు. ఎప్పటికైనను బ్రక్క ముల్లు గ్రుచ్చుకొనక యూఁగకుండునా?

క. నాకుం బగవాఁ డగునా, కాకుత్థ్సుని నీవు చంపఁ ♦ గడఁగవయేనిన్
బోకడపెట్టుదుఁ బ్రాణము, నీకడ నే నిపుడు నిజము ♦ నిరపత్రపనై. 33

కడఁగవయేనిన్ = ప్రయత్నముఁజేయకపోయితివా? పోకడపెట్టుదున్ = పోఁ గొట్టుకొందును, నిరపత్రపనై = అవమానము విడిచినదానినై.

తా త్ప ర్య ము

నాకు శత్రువగు శ్రీరామచంద్రమూర్తిని నీవు చంపఁబయల్నింపక పోయితివా నీవు చూచుచుండ నీ యెదుటనే ప్రాణములు వదలుదును. ముక్కు చెవులు గోయించుకొనియుఁ బగదీర్చుకొనినేరనేని యీ యవమానపు బ్రతుకు బ్రదుకుట కంటెఁ జచ్చుటమేలుగదా?

క. నీవును నీ సైన్యముతో, నా వీరునిమోల సంగ ♦ రాననినిలువన్
లేవని నామదిఁ దోఁచెను, నీ వెచ్చట నాతఁ డెచట ♦ నెటి బలధృతులన్. 34

తా త్ప ర్య ము

నా యూరాటముకోలఁది నేను చెప్పుచున్నానుగాని వాస్తవ మాలోచించిన నీను నీ సేనతోడఁ బోయినను యుద్ధభూమియందు నాయన యెదుట నిలువలేవని తోఁచుచున్నది. ఆయనబలము ఆయన ధైర్యము ఎక్కడి? పిఱికిపందవు, దుర్బలుఁడవు, నీ వెక్కడ?

పౌరుషము హెచ్చింప నిట్లు చెప్పుచున్నది ఈకుయుక్తులు పౌరుషోద్రేకకరములగు వాక్కులు స్త్రీలయందు దండి. నిష్ఠుర మగు వారిభావము తెలిసికొనలేక ముందు వెనుక లాలోచింపక చెవులు ప్రేలవేయువారు ఖరునివలెఁ జెడుటయు సిద్ధము. స్త్రీలు విశేషస్వార్థపరలు. తమకార్యము నిమిత్తమై యెంత సాహసమైన నెట్టి యకార్యమైనఁ జేయుదురు. చేయింతురు. 'స్త్రీబుద్ధిః ప్రలయంకరీ' యనుట సత్యము. ఆఁడుదాని మాటలు నిని ముందువెనుక లాలోచింపక కలహామునకు దిగువాఁడు ఖరుఁడే (మగగాడిద). ఎవరెట్లు పాడైపోయినను దమపట్టు సాగవలెననియే వారిపట్టుదల. దీనికై యెన్ని వేషములైన వేయుదురు.

ఆ. శూరమాని వీవు ♦ శూరుండవా కావు, బలము గల దటంచు ♦ భ్రాంతి పడెదు
రాక్షసుండ వయ్యు ♦ రామలక్ష్మణులను, మానవులను జంవఁ♦ బూనలేవు. 35

దానినే యింకను విస్పష్టముగాఁ జెప్పుచున్నది.

శూరమానివి=శూరుఁడ నని నీవు ప్రగల్భములు చెప్పితివికాని నీవు నిజమైన

శూరుడవుకావు. నీకు బలము గలదని నీకు భ్రమమాత్రము గలదు గాని వాస్తవ మున నీకు బలము లేదు. మనుష్యులను దిను రాక్షసుడవుగాఁ బుట్టియు లక్షలుగారు కోట్లుగారు ఇరువురు మనుష్య లింత యవమానపఱిచి నిన్ను ధిక్కరించి నీవాగిని జంపి నను వారిని జంప నీవు యత్నింపలేకయున్నావు. వాస్తవశూరుఁడు బలశాలి యిట్లింత నీ వూరకుండునా ?

ఉ. రామునితోడ డీకొన దురంబున నీకును శక్తి గల్గినన్
భీమబలంబుతో వెడలు వేగ, బలంబు దిటంబు లేని నీ
కీ మహితాటవీస్థలము నేటికిరా ? కులపాంసనా ? వెస
బో మరి యొండుచోటి కిటఁ బూడ్చును రాముఁడు జాగుచేసినన్. 3వ-1

తాత్పర్యము

నాకేమి ? బలశౌర్యములు లేకపోవుటయేమి !! దేవతలను జయించినవాఁడ వందువా ? అట్లైన నేది నీ బలశౌర్యములు చూతము, వెంటనే శ్రీరామచంద్రుని యుద్ధమున నెదుర్కొన సేనతో బయలుదేఱుము. అటు చేయఁజాలవైతివా బలము ధైర్యము లేని పిఱికివందకు నీకీ దండకాటవి యేమిటికిరా ? ఓరి కులదూషకా ! రాక్షస కులమునకు నపకీర్తి తెచ్చుటకుఁ బుట్టితివా ? ఇఁక నిక్కడ జాగుచేసితివా ? అదిగో రాముఁడు వచ్చుచున్నాఁడు. నిన్నిక్కడనే పూడ్చును. మఱియొక చోటికిఁ బఱువెత్తుము.

ఉ. ఏ మనుకొంటివో రఘుకులేశ్వరు రాముని వాని తమ్మునిన్
నా ముకుపీనులన్ నఱకి నన్నిటుచేసిన వీరు నంచు ను
ద్దామపిచండ చండికయుదారతఁ గడ్పును మోఁదికొంచు దు
ర్ధామమితప్తయైన ననురాధివుఁ డిట్లను నా నెలంతకున్. 3వ-3

ఉద్దామపిచండ = పెద్దకడుపుగలది, చండిక = మొండికోపముగలది.

తాత్పర్యము

నా ముక్కు-చెవులు గోసి నన్నిటు లవమానించిన వీరుని రఘువంశనాయకుని శ్రీరామచంద్రమూర్తిని ఆయన తమ్ముని లక్ష్మణుని నీ వేమని తలఁచితివిరా ? సామాన్య మనుష్యులనుకొంటివా ? పదిమంది నూఱుమంది యాయనను గెలువఁగలరని తలఁచి తివా ? అని చెప్పి పెద్దపొట్టగల యాచండి దబాదబా యని పెద్ద నగారా వాయించి నట్లు కడుపుమీఁద బాదుకొనుచు దుఃఖాగ్నిచే దపించుచుండఁగా రాక్షసనాయ కుఁడు దాని కిట్లనెను. 3వ-వ సర్గము.

—♦ ఖరుఁడు సేనతోడ శ్రీరామునిమీఁదికి యుద్ధమునకుఁ బోవుట ♦—

చం. భవదవమానసంజనిత బాధమదాగ్రహాముగ సమృద్ధిమ
ల్లవణపయోధిభంగిని దలం బీఱఁ గా దణఁగింప, హీనమా
నవు నొక క్షీణజీవితు మనంబున రాముని లెక్కగొందునే
భువిఁ దన దుష్టచేష్టలన పోయెడిఁ గాక స్వనామశేషుఁడై. 3వ

భవత్ =నీయొక్క, అవమాన = పరాభవముచే, సంజనిత=పుట్టిన, బాధ = అధికమైన, మత్ =నాయొక్క, ఆక్రమామ్ =కోపమును, సమృద్ధిమత్ = ఉప్పొంగి పెచ్చుచున్న, లవణపయోధిభంగిని=ఉప్పునీళ్ళ సముద్రమువలె, తలము = సాధ్యము, 'తలమే బ్రహ్మాకునైన' నని అల్లసాని పెద్దన్న, హీనమానవున్ =నీచ మనుష్యుని, క్షీణ జీవితున్ =క్షయించిన యాయువుగలవానిని, స్వనామశేషుఁడై = తన పేరుమాత్రము లోకమున నిలిచినవాఁడై.

తాత్పర్యము

నా తోఁబుట్టు నగు నిన్ను నవమానపఱిచిరన్న యవమానముచేఁ బుట్టిన కోపమును, పొంగివచ్చు సముద్రము నణపరానట్లు లణఁప సాధ్యపడదు. నీచమనుష్యుని చచ్చినవారితో సమానుఁడైనవానిని నేను లక్ష్యపెట్టుదునా ? వానిని నేను జంపవలసిన పనిలేదు. వాని దుష్టచేష్టలచే వాఁడే లోకమునఁ జంపఁబడును. ఇట్టివాఁ డిట్టి కార్యము చేసి చచ్చినని పేరుమాత్రము నిలుచును.

ఉ. ఏడువ కేల యేడ్చెద వి♦దే చని రాము సహానుజుఁ జమున్
గూడఁగఁ బంపువాఁడఁ జుమి ♦ క్రూరకఠోరకుఠారధార న
క్కీడరి వేఁడినెత్తురులు ♦ కేలికొలందిని జుల్లుకొమ్ము నీ
నూడు దొలంగ నన్న విని ♦ శూర్పణఖాసతి హృష్టచిత్తయై. 3౮౫

జనుఁ=యమధర్మరాజును, క్రూర=పదునైన, కఠోర=కఠినమైన, కుఠార = కత్తియొక్క, ధారన్ =వాదరచే, కీడరి=కీడుచేయువాని, నూడు=పగ, హృష్టచిత్తయై= సంతోషించిన మనస్సుగలదై.

తాత్పర్యము

ఏలయేడ్చెద వేడుకకుము, ఇదిగో నివుడే పోయి తమ్ముని తోడ రామచంద్రుని నా పదునైన కఠినమైన కత్తిచే జంపెదను. ఆ దుష్టుని వేఁడివేఁడి నెత్తురులు చేతుల కొలంది నీ పగదీరి జుల్లుకొమ్ము. అని చెప్పఁగా విని శూర్పణఖ సంతోషించినదయ్యెను.

క. వెండియు మహార్ష్యంబున ఖరుఁ, గొండాడిన నతఁడు రోగి ♦ క్రూరతతోఁ ను
చ్చండుని దళవాయిని బలు,గండని దూషణునిఁ జూచి♦కడునడిఁ బలికెన్. 3౮౬

కొండాడినన్ =పొగడఁగా, రోగి=విజృంభించి, ఉచ్చండునిన్ =మిగుల భయంకరుని, దళవాయినిన్ =సేనానాయకుని, బలుగండనిన్ =మిగుల పౌరుషము గలవానిని, కడువడిన్ = మిగుల తొందరతో.

తాత్పర్యము

అట్లు వాఁడు చెప్పినదానితోఁ దృప్తిపడి యూరకుండక పట్టినపట్టు సాధింప వలయునన్న తలఁపుతో నది మిగులఁ బొగడెను. వాఁడు గ్రోధికి సారాయము పోసినట్టులై విజృంభించి మిగుల పౌరుషము కోపము గల సేనానాయకుని దూషణుఁడనువానిని జూచి మిగులఁ దొందరపాటుతో.

సీ. పదునాల్గువేవుర ♦ బలభీమవేగుల, సమరానివర్తుల ♦ సాహసికుల
నీలజీమూత స ♦ న్నిభవర్ణదేహులఁ, గ్రూరుల హింసావి ♦ హారరతుల
సింహవిక్రముల మ ♦ చ్చిత్తానువర్తుల, నుద్యోగవంతుల ♦ నుగ్రబలులఁ
గూర్పుమీ వేగమ ♦ కోదండశరఖడ్గ, వివిధసాధనముల ♦ వెలయునట్టి

తే. మద్రథంబును గొనిరమ్ము ♦ మహితతేజ
చనుదు మున్నగఁ బౌలస్త్య ♦ సంతతులకుఁ
జావు గూడఁగ శ్రీరామ ♦ చంద్రునకును
జయము వెలయఁగఁ బేర్కొందు ♦ జగములందు. 3౪౭

బలభీమవేగులన్ = బలముచే భయంకరమైన వేగముగలవారిని, సమరానివర్తులన్ = యుద్ధమునందు వెనుకదీయనివారిని, సాహసికులన్ = తెంపుగలవారిని, నీలజీమూతసన్నిభవర్ణదేహులన్ = నల్లమేఘమువంటి కాంతిగల దేహములుగలవారిని, క్రూరులన్ = దయలేనివారిని, హింసావిహారరతులన్ = హింసచేయు క్రీడలయందుఁ బ్రీతిగలవారిని, సింహవిక్రములన్ = సింహము పరాక్రమమువంటి పరాక్రమము గలవారిని, మచ్చిత్తానువర్తులన్ = నామనస్సు చొప్పున నడచువారిని, ఉద్యోగవంతులన్ = యుద్ధమునం దెక్కువ ప్రయత్నమును గలవారిని, ఉగ్రబలులన్ = భయంకరమైన బలముగలవారిని. పౌలస్త్యసంతతులకు = పులస్త్యవంశమునఁ బుట్టిన వారి గుంపునకు, పేర్కొందున్ = ప్రసిద్ధి వహించెదను.

తాత్పర్యము

బలముచే భయంకరమైన వేగము గలవారిని, యుద్ధమునందు వీపు చూపని వారిని, సాహసవంతులను, నల్లని మేఘమువంటి వన్నెగల దేహముగలవారిని, దయలేనివారిని, హింసచేయు క్రీడలయందుఁ బ్రీతిగలవారిని, సింహమువలె బరాక్రమించువారిని, నాయిష్టము చొప్పున నడచువారిని, రణప్రయత్నముగలవారిని, భయంకరమైన బలముగలవారిని, పదునాలుగువేల రాక్షసులను శీఘ్రముగ సమకూర్పుము. విండ్లు, బాణములు, కత్తులు, ఇతరానేకాయుధములు గల నా తేరిని దీసికొని రమ్ము. పౌలస్త్యవంశమునఁబుట్టిన యీ రాక్షసులకు ముందుగా నేఁ బోదును. నావెనుక వారు రావచ్చును. శ్రీరామచంద్రునకుఁ జావు గూడునట్లుచేసి జయముఁ గైకొని లోకమునఁ బ్రసిద్ధి వహింతును. ఇది వాఁడనుకొన్నవిధము. వాఁడన్న మాటలకు వేఱొకయర్థము గలదు. పౌలస్త్యసంతతులకుఁ జావు గూడఁగ, శ్రీరామచంద్రునకు జయము వెలయఁగ నేను ముందుగాఁ బోదును. శ్రీరామునిచేఁ జచ్చి లోకమునఁ గీర్తిని గాంపాదింతును. 'సత్యావాణీ సరస్వతీ' యని కలదుగదా ? కాఁగలది ముందుగానే సరస్వతి వాని నోరఁ బలికించెను.

చం. అన విని దూషణుండు ప్రళ ♦ యార్కనిభంబు మహారథంబుఁ జ
య్యన శబలాశ్వయుక్తముగ ♦ నాతని ప్రోలను నిల్పఁ దప్త కాం

చనలసితంబు హేమమయచక్రము మత్స్యసుమద్రు మాద్రివ
ర్ణినికర చంద్రసూర్యగమునం ధేతనఖడ్గ కృపాణకింకిణీ
వినిచయ యుక్తమున్ రథము వేఖరు డెక్కి నమర్షచిత్తుడై. 3౮౮

ప్రలయార్కనిభంబు=ప్రలయకాలమందలి సూర్యునితో సమానము, శబల+అశ్వయుక్తముగన్ = నానావర్ణములుగల గుఱ్ఱములయి కట్టఁబడిన దానినిగా, తప్తపుటము=వేయఁబడిన, కాంచన=బంగారమువలె, లసితంబు = ప్రకాశించునది, హేమమయ చక్రము = బంగారుమయమైన గాండ్లుగలది. మత్స్య...సూర్యగము = బంగారుతోఁ జేయఁబడిన చేపలు చెట్లు పూలు కొండలు పక్షిసమూహములు చంద్రుఁడు సూర్యుఁడుగలది, కేతన=ధ్వజము, ఖడ్గ=డాకు, కృపాణ=కత్తులు, కింకిణీవినిచయము=చిఱుగజ్జెల సమూహము, వీనితో యుక్తముగ = కూడినది, అమర్షచిత్తుఁడై=కోపముతోఁ గూడిన మనస్సుగలవాఁడై.

తాత్పర్యము

ఆప్రకారము ఖరుఁడు చెప్పఁగా విని దూషణుఁడు ప్రలయకాలమునాఁటి సూర్యునితో సమానమైన నానావర్ణములుగల గుఱ్ఱములను గట్టిన తేరిని నతని ముందటఁ దెచ్చి నిలిపెను. ఇట్లు నిలుపఁగా బుటమువేసిన బంగారువలెఁ బ్రకాశించునదియు బంగారుమయములైన చక్రములు కలదియు బంగారుతోఁ జేసిన చేపలు పూలు చెట్లు కొండలు పక్షులు సూర్యుఁడు చంద్రుడు ఇటువంటి బొమ్మలచేఁ గట్టఁబడినదియు, ధ్వజము డాకులు కత్తులు మువ్వలు గలదియు నగు తేరిని గోపముతో ఖరుఁ డెక్కెను.

ఉ. అంతట దూషణుండును మహాధ్వజినీయుతుఁడై ఖరేంద్రుత
త్రాణనిమిత్తమున్ జేరి నిల్వ నతఁ డాజ్ఞ యొసంగెఁ జనంగ నంత దు
ర్దాంతజవంబునం గదలె రావము దిక్కులఁ బిక్కటిల్ల సం
భ్రాంతము లౌచు సత్త్వములు బమ్మెరపోవఁగ సొమ్మసిల్లఁగన్. 3౮౯

మహాధ్వజినీయుతుఁడై = గొప్ప సేనతోఁ గూడినవాఁడై, ఖరేంద్రుతత్రాణము=ఖరాసురునిప్రక్కన, దుర్దాంతజవంబునన్=అణఁపరాని వేగముతో, రావము=ధ్వని, సత్త్వములు=అడవిమృగములు, బమ్మెరపోవఁగన్ = భ్రమళిబ్భవము బమ్మెర. భ్రమగొని తిరుగుడువడఁగా, సొమ్మసిల్లఁగన్ = మూర్ఛపోయి కూలఁగా.

తాత్పర్యము

ఖరుఁడు తేరెక్కఁగా దూషణుఁడు గొప్ప సేనతో ఖరుని ప్రక్కన నిలువఁ బడెను. అప్పుడు సేన కదలనిమ్మని ఖరుఁ డాజ్ఞాపింపఁగా నడ్డములేని వేగమున సేన పయనమయ్యెను. ఆధ్వని దిక్కులందెల్ల మిక్కుటము గాఁగా నడవియందలి మృగములు తత్తఱపాటుతోఁ గొని దిగ్భ్రమగొని యెటుపోవుటకుఁ దోఁపక తికమక లాడెను. కొన్ని భయమున మూర్ఛపోయెను.

౬. భాసుర శూలముద్గరకృ॰పాణపరశ్వధఖడ్గవజ్రఘో
రాసిక పట్టిసాళిపరి॰ఘాదిక కార్ముక బాణహస్తులై
వేసము భీతు గొల్పఁ బృథి॰వీతల మెల్ల వణంక రాక్షసుల్
రోసముతోడ వెల్వడిరి ॰ రూక్షమతుల్ పదునాల్గు వేవురున్. 3౫౦

భాసుర=ప్రకాశించు, శూల = సలాకువంటి మొనగల యాయుధము, ముద్గర = కుఱుచ యినుపదుడ్డుకఱ్ఱలు, కృపాణ=కత్తులు, పరశ్వధ=గండ్రగొడ్డండ్లు, ఖడ్గ = బాకులు, వజ్ర=వజ్రాయుధమువలె, ఘోర = భయంకరమైన, అసిక = చిన్నకత్తి, పట్టిస=బల్లెము, ఆళి = సమూహము, పరిఘ=ఇనుపకట్టగురియ, కార్ముక=విల్లు, భీతు = భీతి, రూక్షమతుల్ = కఠినమనస్సులుగలవారు.

తాత్పర్యము

సలాకులు, ముద్గరములు, కత్తులు, గండ్రగొడ్డండ్లు, బాకులు, వజ్రాయుధముల వంటి కత్తులు, బల్లెములు, ఇనుపకట్లగుదియలు, విండ్లు, బాణములు చేతులందు ధరించినవారై వారివేషములే చూచువారికి భయము కలిగించుచుండ భూమి గడగడ వడఁక రోషముతోఁ బదునాలుగువేలమంది రాక్షసులు వెల్వడిరి.

మొదట వచ్చినవారు పదునాలుగురు, ఇప్పుడు పదునాలుగువేవురు.

౭. ఖరుచిత్త మెఱిఁగి సారథి, సరభసముగఁ దేరు దోలె ॰ సైన్యము వెంటన్
ధరణియు దిశలు విదిక్కులు, నెర వయ్యెం దద్రథాంగ॰నిబిడధ్వనిచేన్. 3౫౧

సరభసముగన్ = తీవరముగ, విదిక్కులు=మూలలు, నెరవయ్యెన్=నిండెను.

తాత్పర్యము

ఖరుని మనస్సెఱిఁగి యతనిసారథి సైన్యమువెంబడి తీవరముగ రథమును దోలెను. ఆ రథగమన వేగమునఁ బుట్టిన ధ్వనిచే భూమియు దిక్కులు దిక్కుల మూలలు నిండెను.

చ. గురుతరకోపయుక్తుఁడయి ॰ క్రూరచరిత్రుఁడు నిర్జరారి భీ
కరఖరకంఠరావమున ॰ గాఢమహోపవనేరితంబు ప్ర
స్తరచయవృష్టిహేతుజల॰దంబు మతొండుఘనంబు పోడ్చున
క్కరణిని సారథిం బొడిచె ॰ గ్రక్కునఁ దోలుము తోలు మంచున్. 3౫౨

గురుతరకోపయుక్తుఁడయి = మిగుల నతిశయించిన కోపముతోఁ గూడిన వాఁడై, భీకర=భయంకరమైన, ఖర=కఠినమైన, కంఠరావమున్ = గొంతుధ్వనితో, గాఢ=అధికమైన, పవన = గాలిచే, ఈరితంబు=ప్రేరింపఁబడినది, ప్రస్తరచయ=తాల సమూహముల, వానకు హేతువైన, జలదంబు = మేఘము, ఘనంబు = మేఘము.

తాత్పర్యము

మిగుల నతిశయించిన కోపముగలవాఁడై క్రూరపునడవడి గల ఖరుఁడు భయంకరమైన గాడిదధ్వనివంటి కఠినధ్వనిచేఁ బెద్దగాలిచేఁ ప్రేరింపఁబడి తాలవాన

గురియు నొక మేఘము మఱియొక మేఘమును బొడిచినట్లు సారథిని దోలుము తోలు మని పొడిచెను.

—♦ 33-వ సర్గము. ఖరునకు దుర్నిమిత్తంబు లగుట ♦—

ఉ. ఈ నెఱి రాక్షసావళి సమీరకసముత్సుకితాత్మ నా జన
స్థానము వీడ గార్ధభముఛాయను మేఘము రక్తతోయ మా
వానను వెల్లుగాఁ గురిసె ♦ వామ్యచయంబు యదృచ్ఛఁ బుష్పసం
తానచితప్రదేశమున ♦ దబ్బున జాతిపడెఁ సమస్థలిన్. 3౹౩

ఈ నెఱి = ఈవిధముగ, సమీరక = యుద్ధమందు, సముత్సుకిత = మిక్కిలి సంతోషముగల, ఆత్మక = మనస్సుతో, జనస్థానము=ఖరాదులు కాపురము చేయు స్థలము పేరు, గార్ధభము = గాడిద, రక్తతోయము = నెత్తురువంటి నీళ్లు, వామ్యచయంబు=గుట్టముల సమూహము, యదృచ్ఛక = ఆకస్మికముగ, తమంతటఁదామే, పుష్పసంతాన = పూలసమూహమునుచే, చిత=నిండిన, సమస్థలిక=చదరపునేల.

తాత్పర్యము

ఈ విధముగ రాక్షసులు యుద్ధకాంక్షచే బోవుచుండఁగా గాడిదరంగుగల మేఘము రక్తవర్ణముగల నీళ్ళను వానగాఁ గురిసెను. తేరికిఁ గట్టిన గుట్టములు సమప్రదేశమునందు గుంతలు మిట్టలు లేకున్నను బూలచే నిండినచోటఁ దటాలున జాతిపడెను.

ఉ. శ్యామము లోహితాంత మయి ♦ యప్పుడు సూర్యు నలాతచక్రమై
భీమతరంబు నై పరిధి ♦ వేగమ చుట్టెను, గ్రద్ద లొక్కపు
న్హేమసమిద్ధదండమున ♦ నెమ్మది నొక్కని యుండె, విస్వరో
ద్దామము లై చెలంగె భయ ♦ దంబుగ నందుఁ బలాదసత్త్వముల్. 3౹౪

పరిధి = పరివేషము, గుడి, సూర్యచంద్రులచుట్టు గుండ్రముగాఁ గానవచ్చు వెలుతురు, ఇది శ్యామము = నల్లనిది, లోహితాంతము = అంచున నెఱుపుగలది, అలాతచక్రమై = కొఱివి త్రిప్పిన నేర్పరు చక్రమువంటి చక్రమై, భీమతరంబునై = మిగుల భయంకరమైన, హేమసమిద్ధదండమునక = బంగారుతోఁ గూడిన దండము నందు, నొక్కని = నెలవుకొని, క్రాలి, విస్వరోద్దామములై = వికారస్వరములచే గొప్పవై, పలాదసత్త్వముల్ = మాంసము దిను జంతువులు.

తాత్పర్యము

సూర్యునిచుట్టు కొరవిచక్రమువలె గుండ్రమై నల్లనై యంచున నెఱ్ఱనై భయంకరముగ పరివేషము గానవచ్చెను. బంగారు ధ్వజదండముపై గ్రద్ద క్రాలి కూర్చుండెను. మాంసము దిను జంతువులు వికారస్వరములు నిండించెను.

ఉ. నక్కలు గూయఁజొచ్చె దిన ♦ నాథు డెరుం గని, శైలపాళి పెఁ
పక్కలఁబోలి నెత్తురుల ♦ వర్షపు ధారలు గార్చె, మబ్బు పిం

డొక్కటఁ జిమ్మచీఁకటులు ♦ నుర్వియు దిక్కులు దోఁపకుండఁగా
రెొక్కొనె, వేళగామి దన ♦ రెక్ తుతజార్ద్రపటాభసంధ్యయున్. 3౩౫

దిననాథుడెసక్ = సూర్యునివంక, పిండు = సమూహము, రెొక్కొనెక్ = వృద్ధిచెందెను, తుతజ = నెత్తుటిచే, ఆర్ద్ర = తడిసిన, పటాభ = వస్త్రముతోసమానమైన, సంధ్యాకాలము.

తాత్పర్యము

సూర్యునికెదురై యాయసను జూచి నక్కలు కూయసాగెను. కొండల గుంపు వ్రజధారచే నింద్రుఁడు తెక్కలు నటికినపుడు నెత్తురు గాఁజినట్లు లప్పుడు నెత్తురు గార్పఁజొచ్చెను. ఇది భూమి ఇవి దిక్కు లని తెలియరాకుండునట్లు చిమ్మ చీఁకటులు గ్రమ్మ మబ్బుల పిండు వృద్ధిచెందెను. సంధ్యాకాలము కాఁపోయినను, ఆకాశము నెత్తుటఁ దడిసిన గుడ్డవలెఁ గానవచ్చెను.

కం. ఖరునకు నభిముఖ మగుచును, ఖరతర రవములను నినిచె, ♦ గంకవృకాదుల్
పరుసపుసుంటలు గ్రక్కుచుఁ, బరఁగించెను వఱుడు లెల్ల ♦ భయదస్వనముల్. 3౫౬

అభిముఖము = ఎదురు, ఖరతరరవములను = మిగులఁబరుషములయిన ధ్వనులను, కంక వృకాదుల్ = గ్రద్దలు తోడేళ్లు మొదలయినవి, వఱుడులు=నక్కలు, భయస్వనముల్ = భయంకరధ్వనులు.

తాత్పర్యము

ఖరున కెదురుముఖమై గ్రద్దలు తోడేళ్ళు మిగులఁ బరుషములైనధ్వనులు చేసెను. నక్కలు మంటలు గ్రక్కుచు భయంకరముగఁ గూసెను.

సీ. పర్వంబు గాకయు ♦ భానుస్వర్భానువు, పట్టి దినేశుని ♦ పట్టఁ గ్రమ్మి
నొక పరిఘాకార ♦ వికటకబంధంబు, తివ్వునఁ బెనుగాలి ♦ తోసె నెదుట
దేజంబు చెడియె నం ♦ భోజబంధువు నిశ, గామియుఁ దారకల్ ♦ గ్రహచయంబు
ద్యోతలంబునను ఖ ♦ ద్యోతకాంతిని దోఁచె, సంలీనపృథురోమ ♦ సంఘ మగుచు
ఆ. శుష్కకంజ మగుచుఁ ♦ జొప్పతెఁ గొలఁకులు, భూజతతులు విగత♦పుష్పములును
ఫలయుతంబు లగుచుఁ ♦ బాడతెఁ గెందూళ్ళు, లలమె గాలిరేక ♦ యభిముఖముగ.

స్వర్భానువు = రాహువు, దినేశుని=సూర్యునియొక్క, పరిఘాకార=గుదియవంటి యాకారముగల, వికటకబంధంబు = భయంకరమైన మొండెము వంటి మేఘము. అంభోజబంధువు=సూర్యుఁడు, నిశ = రాత్రి, ద్యోతలంబునను=ఆకాశమునందు, ఖద్యోతకాంతిని = మిణుఁగురుబూఁచులకాంతితో, సంలీన = దాఁగిన, పృథురోమ = చేఁపలయొక్క, సంఘము = గుంపుకలది, శుష్కకంజము= ఎండిన కమలములు గలది, చొప్పతెఁ = అందము చెడెను, భూజతతులు = చెట్ల గుంపులు, విగతపుష్పములు = రాలిన పూలు గలవి, కెందూళ్ళు = ఎఱ్ఱని దుమ్ములు, కుంపు + దూళి = కెందూళి.

తా త్ప ర్య ము

అమావాస్య రాకపోయినను రాహువు సూర్యుని బట్టెను. సూర్యునిం బ్రక్కన భయంకరంబైన మొండె మొకటి గానవచ్చెను. ఎదురు ముఖముగ బెద్ద గాలి జీవ్వునవీచెను. సూర్యకాంతి తక్కువించెను. రాత్రిగాకున్నను దారకలు గ్రహము లాకాశమున మిణుగురుపురువులవలె గానవచ్చెను. నీళ్ళలో డాగిన చేపలు కమలములు గలవై సరస్సు లుండెను. చెట్లనుండి పూలు పండ్లు రాలిపోయెను. గాలి లేకయున్నను నెడతెగ నెట్టని దుమ్ములు ప్రబలెను.

కం. శారీతతి వీచీకూ, చీరవముల నించె నపుడు ♦ చెలఁగెను భయదా
కారములను నిర్ఘాతో, ల్కారభసజ్యోతిరనిల ♦ కాండము లంతన్. 3౫౮

శారీతతి = ఆఁడుగోరువంకలు, వీచీకూచీరవములన్ = వీచి, కూచి యను ధ్వనులను, నిర్ఘాత=పిడుగు, ఉల్క=కొఱివి, రభస=వేగముతోఁగూడిన, జ్యోతిస్ = కాంతి, అనిల = గాలియొక్క, కాండము = సమూహము, ఉల్క యనునది యొక విధమైన తేజస్సు, నిర్ఘాతము వాయువిశేషము, "ఉల్కా శిరసి విశాలా, నిపతంతీ వర్ధతే తనుప్రభయా, పవనాభిహతా గగనా, దవనౌచ యదా సమాపతతి । భవతి తదానిర్ఘాత స్సచపాపో దీర్ఘుఖగవిరుతశ్" వరాహమిహిరుడు.

తా త్ప ర్య ము

గోరువంకపక్షులు వీచి కూచి యని యఱవసాగెను భయంకరాకారములతో నిర్ఘాతవాయువులు ఉల్కా తేజస్సులు నతిశయించెను.

చం. వడఁకె వసుంధరాస్థలి స ♦ పర్వతకాననమై యవార్య మై
యెడమభుజంబు బిట్టదరె ♦ నెంతయు గర్జల నింప బోయినన్
జడిమ గొనెం గళం బసుర ♦ నాథునకుం గనునీరు గాఁ తెఱ నో
వ్వడరె లలాటమందు జడుఁ ♦ డాఁగఁడు యాత్రను వీనిఁ జూచియున్. 3౫౯

గర్జల్ = సింహనాదముల, జడిమ = మొద్దుతనము, జడుఁడు = మూఢుఁడు, ఆఁగఁడు = నిలువఁడు.

తా త్ప ర్య ము

భూమి కొండలతో నదులతో వడఁకెను. ఖరునకు నెడమభుజ మదరెను. సింహనాదము చేయుచు మనిన గొంతు మొద్దుపాఱి ధ్వనిరాదయ్యెను; నిష్కారణ ముగఁ గన్నుల నీరు కాఁదెను; నొసట నొప్పిపుట్టెను; ఇన్ని యవశకునములు దోఁచి నను ఆ మూఢుఁడు ప్రయాణము నిలిపినవాఁడు కాఁడు.

కం. భీతిప్రద మైన మహో, త్పాతంబుల నన్ని దెసలఁ ♦ బరికించియునున్
దైతేయభర్త రక్షో, వ్రాతంబును గాంచి నగుచు ♦ బలగర్వమునన్. 3౬౦

భీతిప్రదము=భయము కలిగించునది, మహోత్పాతంబులు = గొప్ప యవశకు నములు, పరికించియును=చూచియును, తత్ప. పరీక్షించు; వ్రాతము = సమూహము

తా త్ప ర్య ము

ఈ విధముగ భయంకరములగు గొప్ప యవళకునములు నాలుగు వ్రక్కలఁ గలుగుట చూచియును ఆ రాక్షసనాయకుఁడు బలగర్వముచే వాని నలక్ష్యపఱిచి రాక్షసుల గుంపుతో వా రభైర్యపడుదురేమో యని తలఁచి యిట్లనుచున్నాఁడు.

కం. ప్రకటముగఁ దోఁచు నీ యవ,శకునంబుల కేను జంక ♦ సైనికులారా
వికలుఁడగు బిఱికి వీనికి, నకుటిలభుజబలుఁడు ♦ వీని నాత్మం గొనునే. 3క-౧

జంక = భయపడను. తా త్ప ర్య ము

స్పష్టముగఁ గానవచ్చు నీ యవళకునములకు సైనికులారా! నేను జంకువాఁడను గాను. పిఱికివాఁడు వీనికిఁ గలఁతపడును గాని వాస్తవముగ భుజబలము గలవాఁడు వీనిని మనస్సున లక్ష్యపెట్టునా?

కం. తారలనైనను మచ్ఛర, ధారల ధరఁ గూల్తు దండి ♦ దండింతుఁ జుఁడీ
యీ రాఘవుల వధింపక, క్రూరాహవమందు వెనుకఁ♦కుఁ మరలుదునే. 3క-౨

మచ్ఛరధారల = నా బాణవర్షముచే, దండి=యముని, దండముగలవాఁడు దండి, క్రూరాహవమందుఁ = క్రూరమైన యుద్ధమందు.

తా త్ప ర్య ము

నా బాణవర్షముచే నక్షత్రములనైనను నేలఁ బడఁగొట్టుదును, యముని దండింతును, అట్టి బలపరాక్రమములు గల నేను రామలక్ష్మణుల యుద్ధమందుఁ జంపక వెనుకకుఁ బోదునా?

ఉ. కోరిక దీర నా భగిని ♦ క్రోలెడిఁగావుత వారి రక్తముల్
ఘోరసమీకమందు మును ♦ గూరదు నాకుఁ బరాభవంబు లీ
మేరకు మీర సాక్షులు సు♦మీ యసృతంబు వచింప, నింద్రుఁడ్
బోర జయించినాఁడ నఁట ♦ పొల్లు మనుష్యులచేతఁ జత్తునే 3క-3

భగిని=అక్క, అప్ప, "అత్తికా భగినీ జ్యేష్ఠా" యని నిఘంటువు. క్రోలెడి = క్రావును, సమీకమందుఁ = యుద్ధమందు, పరాభవంబు = అపజయము, పొల్లు = నిస్సారము. తా త్ప ర్య ము

మా యక్క తన కోరికదీర వారి రక్తములను క్రావునుగాక. యుద్ధమందింతకుఁ బూర్వ మెప్పుడు నాకపజయము వచ్చినది లేదు. ఇది మీరే కన్నులారఁ జూచియున్నారు. అసత్యము చెప్పను. యుద్ధమందు నింద్రుని జయించినాఁడను. అట్టి వాఁడను నీ నిస్సారపు మనుష్యులచేఁ జత్తునా?

మ. అని గర్జింపఁగ దన్నినాదమున ర♦క్షోధీశు లానందవా
ర్ధిని దేలాడిరి కాలపాశముల బం♦దీభూతులై; యుద్ధద
ర్శన కాంక్షాగత దేవసిద్ధ ఋషిరాజ్రాత గంధర్వ లో
యన గోబ్రాహ్మణ లోకసంగత జనే♦భ్య స్స్వస్తియుంఁ గల్గి. 3క-౪

గర్జింపఁగఁ = సింహనాదము చేయఁగా, తత్ + నినాదమునఁ = ఆధ్వనికి, బంది భూతులై = కట్టుపడినవారై, యుద్ధదర్శన = యుద్ధము చూడవలయి నను, కాంక్షా = కోరిక చేత, ఆగత = వచ్చిన, గోవులకు, బ్రాహ్మణ = బ్రాహ్మణులకు, లోకసంగత = లోకమునకు మేలుచేయు జనేభ్యః = జనులకు, స్వస్తి = మేలు కలుగునుగాక, దేవతలు కావున వారి భాషలో వారు మాట్లాడిరి.

తేలాడు = ఇది శబ్దవల్లవక్రియ, వేఱు వేఱర్థములు గల రెండుక్రియ లొక యర్థ ముసే యిచ్చునపుడు శబ్దవల్లవక్రియ యనఁబడును, తేలు + ఆడు = తేలాడు, ఇట్టులే, అందు + ఇచ్చు = అందిచ్చు, ఇందుఁ గ్వార్థకసంధి గలదని కొందఱు భ్రమింతురు, ఇం దవయవార్థము గ్రాహ్యముకాదు. నిలుచుండు అనునది యు శబ్దవల్లవక్రియయే. నిలుచు + ఉండు. ఇందుఁ గ్వార్థకసంధి గలదేని నిలిచుండు అని కావలయును గాని నిలుచుండు అని కానేరదు గదా, నిలిచుండు అను రూప మాంధ్రంబున లేదు. చాసము + నా కందిమ్మనుచో, అందిమ్ము అనునది శబ్దవల్లవము. నాకు నందున ట్టిమ్మని యర్థమేకాని నీ వంది నాకు నిమ్మని యర్థముకాదు. సులభవ్యా — క్రియం ౧-౩౯-వ సూ.

తా త్ప ర్య ము

ఇట్లు చెప్పి సింహనాదము చేయఁగా రాక్షసశ్రేష్ఠు లందఱు యమునిపా శ ములచేఁ గట్టఁబడినవారై యా ధ్వనికి సంతోషసముద్రమునఁ దేలాడిరి. యుద్ధము చూడవలయునని వచ్చి యాకాశమున నిలిచిన దేవతలు సిద్ధులు ఋషిశ్రేష్ఠులు గంధర్వులు గోవులకు బ్రాహ్మణులకు లోకహితకారులకు మేలు కలుగునుగాక యని మతియిను.

మాలిని. జయతు జయతు రామ ♦ స్సంయుగే సర్వదైత్యా
న్నయగుణహిత చక్రీ ♦ వాశరా న్నంచు మింటన్
రయమునఁ జనుదేర ♦ రాక్షస క్రూరసేనా
చయములఁ గని రంతన్ ♦ సంభ్రమోత్సాహదీప్తిన్. 3౬౫

జయతు = జయించునుగాక, జయించునుగాక ఆదరమున ద్విరుక్తి, రామః = రాముఁడు, సంయుగే = యుద్ధమందు, సర్వదైత్యాన్ = సమస్తరాక్షసులను, అయగుణ హిత చక్రీవ = శుభముఁగలిగించు గుణములచేఁ బ్రకాశించు హితుఁడైన విష్ణువువలె, ఆశరాన్ = రాక్షసులను, మింటన్ = ఆకాశమునందు, మాలిని, ననమయయగణంబులు, తొమ్మిదవ యింట యతి.

తా త్ప ర్య ము

లోకహితముగోరి శుభకార్యములుచేయు సుదర్శనచక్రధారియైన విష్ణువు రాక్షసులను జయించునట్లు శ్రీరామచంద్రుఁడు సర్వరాక్షసులను యుద్ధమందు జయించునుగాక యని చెప్పుచు నాకాశమందుండి రాక్షససేన సంభ్రమముచేతను ఉత్సాహముచేతను ప్రకాశించుచు రాఁగాఁ జూచిరి.

సీ. ఖరుఁడు శతాంగ వే♦గంబున సైన్యంబుఁ, దలమోఁతి చన సమా♦త్యులును శ్యేన
గామి పృథుగ్రీవ ♦ కాలకార్ముక యజ్ఞ,శత్రు సర్వాస్య దు ♦ ర్జయులు మేఘ
మాలి పరుష మహా ♦ మాలి విహంగమ,రుధిరాశనులు యశో ♦ రూఢు లతుల
వీరుండు నా కర ♦ వీరాఢ్యుఁ డనఁ గను, బన్నిద్ద ఱాతని ♦ బడిని జనిరి

తే. యంత దూషణుఁ గొల్చి స్థూ ♦ లాక్షుఁడును బ్ర
మాథియు మహా పాలుండు ♦ మఱి త్రిశిరుఁడు
ననఁగ నల్వురు చనిరి యు ♦ ద్ధాభికాంక్ష
నిజపదోద్ధూతరజములు ♦ నిశ ఘటింప. ౩౬౬

శతాంగవేగంబునన్=రథవేగముచే, తలమోఁతి=సేన నంతయు దాఁటి. బడిన్=వెంట, నిజపద=తమ కాళ్ళచే, ఉద్ధూత = ఎగురఁగొట్టఁబడిన, రజములు = దుమ్ములు, నిశఘటింపన్=రాత్రిని గప్పిగింపఁగా.

తా త్ప ర్య ము

తాను గోరినంత వేగముగ సేన నడవకుండుటచే ఖరుఁడు జాగుసైఁపక మిగుల వేగంబున సేనయంతయు వెనుకఁబడునట్లు ముందుగాఁ దనదేరిని దోలించెను. అతని వెంటనే యమాత్యులు శ్యేనగామి, పృథుగ్రీవుఁడు, కాలకార్ముకుఁడు, యజ్ఞశత్రువు, సర్వాస్యుఁడు, దుర్జయుఁడు, మేఘమాలి,పరుషుఁడు, మహామాలి,విహంగముఁడు, రుధిరాశనుఁడు, కరవీరాక్షుఁడు, ననువారు పండ్రెండుగురు పోయిరి. అంత దూషణుని వెంట స్థూలాక్షుఁడు, ప్రమాథి, మహాకపాలుఁడు, త్రిశిరుఁడు ననునల్వురుపోగా వారి సాదఘట్టనచే రేగిన ధూళి రాత్రిపచ్చినదా యేమి యనునట్లు చీఁకట్లు గ్రమ్మఁజేసెను.

కం. ఖరకరనిశాకరులపైఁ, బురుగతిఁ జను గ్రహచయంబు ♦ బోలిక గ్రక్కో
వర్సైన్యము సరగం జనె, ఖరకరకులమణులఁ దాఁకఁ ♦ గలహప్రియమై. ౩౬౭

ఖరకరనిశాకరులపై = సూర్యచంద్రులమీఁద, పురుగతిన్ = అధికవేగమున, గ్రహచయము=రాహుకేతువులు, ఖరకరకులమణులన్ = సూర్యవంశములో శ్రేష్ఠులగు వారిని, కలహప్రియమై = యుద్ధమునం దాసక్తిగలదై.

తా త్ప ర్య ము

సూర్యచంద్రులపైఁ గ్రూరగ్రహముల గుంపు పరువెత్తునట్లు సూర్యవంశమునఁ బుట్టినవారిలో శ్రేష్ఠులగు శ్రీరామలక్ష్మణులమీఁదికి యుద్ధకాంక్షచే రాక్షస సైన్యము బయలుదేఱెను.

—♦ ఐర-వ సర్గము. రాముఁడు లక్ష్మణునకు యుద్ధశకునంబులఁ జూపుట. ♦—

ఉ. ఆ తరుణంబునన్ రఘుకు ♦ లాగ్రణి యెల్లెడ నారఁదోఁచు ను
త్పాతము లెల్లఁ జూపి పిన ♦ తమ్మున కిట్లనుఁ గంటె లక్ష్మణా
భూతభయావహం బగు ప్ర ♦ భూతనిశాచరనాశనూచకో
త్పాతము లెల్లెడం బ్రబలెఁ ♦ దప్పదు మూఢ్న ఘటిల్లు జూడఁగన్. ౩౬౮

ఆ తరుణంబునన్ = ఆ సమయమందు, దేశ్యముసందే యీ శబ్దమున కీయర్థము. నిజము, కరము, నిరతము, లంపట లోనగు శబ్దము లుభయభాష లందును గలవు. అర్థము భిన్నము. అది తెలియనివారు నిజానిజము లని దేహాలంపట యని వాడెదరు. ఆరక్ = బాగుగ, పినతమ్ముఁడు = లక్ష్మణుఁడు, పెద్దతమ్ముఁడు భరతుఁడు, భూతభయావహము = ప్రాణికోటికి భయముగలిగించునది, ప్రభూత = అధికమైన, నిశాచర = రాక్షసులయొక్క, నాశ = చేటును, సూచక = సూచించు ఉత్పాత = అపశకునములు.

తాత్పర్యము

ఆ సమయమందు శ్రీరామచంద్రమూర్తి యన్ని దిక్కులయందు స్పష్టముగాఁ గానవచ్చు నపశకునముల నన్నిటిని జూపి చిన్నతమ్ముని కిట్లనియెను. లక్ష్మణా! చూచితివా! రాక్షసులకు వినాశమును సూచించు నపశకునము లన్ని చోటుల విస్తారముగాఁ గానవచ్చుచున్నవి. వీదియో కీడు రాఁగలదు, ఈశకునములు వ్యర్థములగునవి కావు.

కం. చావఁగలవారిమోములు, వేవిన్నఁదనంబుఁ జెందు ♦ విగ్రహమందున్
నీవదనము సప్రభమై, శ్రీ వెలసి ప్రసన్నమగుచుఁ♦జెల్వారెఁ జుమీ! 3౬౯

విన్నఁదనంబు = దీనత్వము. విగ్రహమందున్ = కలహమందు, వదనము = ముఖము, సప్రభమై = కాంతితోఁగూడినదై, శ్రీ = శోభనమునే, ప్రసన్నము = నిర్మలము, సంతుష్టము, చెల్వారెఁ = అందమైయున్నది.

తాత్పర్యము

మరణము సమీపించిన వారి ముఖములు యుద్ధసమయమున వెల్లనై కాంతి హీనములై యుండును. నీముఖము కాంతితోఁగూడి శోభాయుక్తమై నిర్మలమై యందమైయున్నది. కావున జయము నాకు మాత్రమేకాదు, నీకును జయము గలదు. మనకు భయములేదు. తన ముఖము తనకుఁ గానరాదు. కావున లక్ష్మణుఁ జూచి చెప్పుచున్నాఁడు.

సీ. గర్దభారుణములై ♦ఖరనిస్వనంబులై, రక్తధారంబులై♦క్రాలెఁ గంఠ
చదల మేఘంబులు♦చలియించుచున్నవి, మచ్ఛాపములు సధూ♦మంబు లగుచు
జ్వలియించె శరములు♦వనరాజిఁ గలవిహం,గముల యులివుచం♦దంబుఁ జూడఁ
ప్రాణగొడ్డంబైన♦భయ ముప్పతిలు వేగ,శత్రువుల్ చత్తురు♦జయము మనకుఁ
తే. గల్గు గడు ఘోరమైన సం♦గ్రామ మొదవు
నదరెడిని మతీనుతీ కుడి♦ హస్త మిపుడు
రాక్షసాళి భయంకరా♦ రావములును
భేరికాభాంకృతులు నవె♦ వినఁగ నయ్యెఁ. 3౭౦

చదలన్ = ఆకాశమందు, గర్దభారుణములై = గాడిదవలె బూడిదరంగు గలవై, ఖరనిస్వనంబుల = గాడిదధ్వనివలెఁ గఠోరధ్వని గలవి, రక్తధారంబులు = నెత్తురువంటి

ధారలుగలవై, గభస్తిమంబులు=పొగతోఁగూడినవి. మచ్ఛాసములు = మన విండ్లు, నీది నాది యని భావము, జ్వలియించెన్=మండుచున్నవి, శరములు = బాణములు, వనరాజిన్=వనసమూహమందు, విహంగంబుల=పక్షుల, ఊలివు చందంబున్ = ధ్వని విధము, ప్రాణగొడ్డము = ప్రాణహింసకము, ఇది యనింద్య గ్రామ్య మని బాల వ్యాకరణము–ప్రాణకుట్టక శబ్ద భవమని ప్రౌఢవ్యాకరణము,ప్రాణగొడ్డమ గ్రామ్యంబు నాఁదగు, అంచపడము, అంచయాన లోనగువాని వంటిది. ప్రౌ. వ్యా. సంజ్ఞ. ౧౨ సూ, దీనికి భారతంబునఁ బ్రయోగము గలదు ''లోభనిరతిఁ బెద్ద కాసపడి పాడి దొఱంగినఁ బ్రాణగొడ్డపుం బనులగు భా. ఆను ర. ఆ. కం. విను రాజ్య మిమముం గొనఁ బలుపురచేతఁ బ్రాణగొడ్డంబైయున్నను ధీరుఁ డేనుఱమి, నది, దనకుం దక్కించుకొను బుభస్తుత్యముగన్'' శాంతి. ౨ ఆ. ౧౯౨ ప. సంగ్రామము = యుద్ధము, రాక్షసాళి = రాక్షసుల సమూహములయొక్క, భయంకరారావములును= భయముగలిగించు ధ్వనులును, భేరికాభాంకృతులు = నగారాల భాం భాం అను ధ్వనులును.

తాత్పర్యము

ఆకాశమునందు మేఘములు గాఢిదకాంతి గలవై, గాఢిదల కఠోరధ్వనులు గలవై నెయ్యగువంటి జలధారలుగలవైయున్నవి. మనవిండ్లు పొగ లెగయుచుఁ దమం తటఁ దామే కదలుచున్నవి. చాపములందు నుంట లెగయుచున్నవి అడవుల యందుఁ బక్షులధ్వనివిధము జూడఁ బ్రాణహింసాత్మకమైన భయము కలుగును. శత్రువులు చత్తురు, మనకు జయము గలదు. మిగుల భయంకరమైన యుద్ధము కలు గును. కుడిచేయి యదరుచున్నది. రాక్షసుల భయంకరధ్వనులు నగారాల మోఁతలు, వినవచ్చుచున్నవి. కావున శత్రువులు సమీపమందే వచ్చుచున్నారు.

కం. ఆపద రాఁగల దని, మది, లోపలఁ దోఁపఁగ మనీషి ♦ లోలుఁడు గా కా
యాపద దొలఁగు నుపాయము, వే వూర్వమ చేసికొనును ♦ విమలప్రజ్ఞన్. 32౧

మనీషి=ఆలోచనపరుఁడు, లోలుఁడు=చలించినవాఁడు.

తాత్పర్యము

ఆపద రాఁబోవుచున్నదని తెలియఁగానే యనాగతవిధాత యగు నాలోచన పరుఁడు చలింపక యీ యాపదఁ దొలఁగదోయునుపాయ మేదో దానిని ముందు గానే తనబుద్ధిచే నాలోచించి చేయును.

—♦ శ్రీరాముఁడు సీతాలక్ష్మణుల గుహ నుండఁ బనిచి యుద్ధసన్నద్ధుఁ డగుట. ♦—

కం. కావున శరచాపంబుల, వావిరి ధరియించి నీవు ♦ వై దేహిఁ బ్రభూ
తావనిరుహనిబిరీస,గ్రావాంతరదరికిఁ బొమ్ము ♦ కదలుము లెమ్మా. 32౨

ప్రభూత=విస్తారము, అవనిరుహ=చెట్లచే. నిబిరీస=దట్టమైన, గ్రావాంతర= కొండలలోనుండు, దరికిన్=గుహకు.

తా త్ప ర్య ము

కాఁబట్టి యిప్పుడు నీవు చేయవలసినపని చెప్పెదను. సీతాదేవి యిందుండినా యామెకు వారు కీడు గలిగింతురు. కావున నామె యిందుండరాదు. ఒంటరిగా నెందును బంపరాదు. కావున నీవామెను బిలుచుకొని విల్లుబాణములు ధరించిన వాఁడవై దట్టముగ బలసిన చెట్లగుంపులుగల కొండగుహలోనికి బొమ్ము. ఆమెను లోపలనుంచి నీవు వెలుపలఁ గావలియుండుము. ప్రయాణముకమ్ము, లేలెమ్ము, నే నొకపని నీ వొకపని చేయవలసియున్నది. రెండును ముఖ్యములైనవేసుమా.

వీని నిప్పుడు సీతమ్మగుట్టలందురు. రాక్షససేన తూర్పుముఖమై వచ్చెను. సీతా లక్ష్మణు లేటియొడ్డువెంట నుత్తరముఖముగఁ బోయిరి.

కం. బదు లాడితి వేనియు నా, పదములపై నాన సుమ్ము ♦ బలవంతుఁ డవుర
గదనప్రియ! శూరుఁడ వం, చెద నెఱుఁగుదుఁ గలవు వీరి ♦ నెల్ల వధింపన్. 323

ఆన = ఒట్టు.

తా త్ప ర్య ము

నేను జెప్పినమాటకు బదులుచెప్పితివా నా పాదములమీఁద నొట్టు. యుద్ధప్రియా! నీవు బలహీనుఁడ వని వీరితో యుద్ధముచేసి గెలువలేవని నిన్నావనికి నేర్పాటుచేయలేదు. నీవు బలవంతుఁడవు, శూరుఁడవు, వీరి నందఱను జయింపఁగలవు.

కం. అం దొకయింతయు నా యది, సందేహము లేదు చెప్ప ♦ స్వయముగ రక్షో
బృందంబుఁ జంపఁగోరెద, ముందుగ నీ వరుగు మన్న ♦ మునుకొని త్వరమై. 324

తా త్ప ర్య ము

ఇందు సందేహములేదు. అయినను నీరాక్షసులను నేనే స్వయముగఁ జంపఁ గోరెదను. అంతియకాని మఱి యేకారణములేదు. వారు రాకముందే బయలుదేఱి పొమ్ము. మునులకు వాగ్దానము చేసినవాఁడను నేను. కావునఁ బ్రభవుపర్యత్నము నాదిగా నుండుట నాకు యశస్కరము. అటుగాక నిన్ను యుద్ధమునకు విడిచి నేను బాటుగఁ బోయితినేని రాముఁడు మాటలవాఁడేకాని సమయమునకు ముఖము తప్పించి తాను దనపెండ్లాము గుహలో డాఁగి చిన్నవానిని ముందుఁ బోనిచెనందురు. నీవు న న్నిట్టి యపకీర్తిపాలు చేయవచ్చునా? కావున నేనే యుద్ధముచేసెదను.

కం. శరచాపంబులు దాలిచి, ధరణీసుతతో సుమిత్ర ♦ తనయుం డరుగన్
సరి వెళ్ళిరిగా వారని, పరమముదంబునను రామ♦భద్రుఁడు గడఁకన్. 325

తా త్ప ర్య ము

రామచంద్రమూర్తి చెప్పిన ప్రకారము త్వరపడి లక్ష్మణుఁడు విల్లుబాణములు ధరించి సీతాదేవితో వెళ్ళిపోయెను. సరి యిక సీతవిచారము లేదు. అని సంతోషపడి రామచంద్రమూర్తి యుద్ధప్రయత్నము చేసినవాఁడై.

వం. అనలనికాశభూరికవ ♦ చానృతుఁడై పెనుఁజీకటిం బొగ
గొనని కృశానుసన్నిభుఁడు ♦ గూరి యుదగ్రనిశాతబాణముల్
ధనువును గేలఁ బూని గుణ ♦ ధ్వానరవంబు దిగ్వితానభే
దన మొనరింప నిల్చె వసు ♦ ధావరపుత్రుఁ డుదీర్ణగాత్రుఁడై. 32

అనిలనికాశ = అగ్నిహోత్రముతో సమానమైన, భూరి = గొప్పదగు, కవచా
వృతుఁడై = కవచముచేఁ గప్పఁబడినవాఁడై, పెనుఁజీకటిన్ = దట్టమైన చీకటియందు,
పొగఁగొనని=పొగలేని, కృశానుసన్నిభుఁడు=అగ్నిహోత్రునివలె, రుచిన్ = కాంతిని, కూరి=
పొంది, ఉదగ్ర = భయంకరమైన, నిశాత = పదునైన, గుణ = అల్లెత్రాటియొక్క,
దిగ్వితాన=దిక్సమూహములయొక్క, ఉదీర్ణ=ఉత్సాహముచేఁ బెరిఁగిన, గాత్రుఁడై =
దేహముగలవాఁడై, పొగలేని కృశానుసన్నిభుఁడు అనుటచే శత్రునిశాసము క్షణమాత్ర
కార్యమని భావము.

తాత్పర్యము

మండుచున్న యగ్నితో సమానమైన గొప్పకవచము తొడిగికొనినవాఁడై
గాఢాంధకారములోఁ బొగలేని యగ్నిహోత్రునివలెఁ గాంతిని బొంది పదునైన
బాణములను వింటిని చేతులఁ బట్టుకొని యల్లెత్రాటి ధ్వనిచే దిక్కులు భేదిల్లఁగా
రామచంద్రమూర్తి యుత్సాహముచేఁ బెరిఁగిన దేహముగలవాఁడై విజృంభించి
నిలిచెను

ఏ. అప్పుడు గంధర్వ ♦ లాదిగా దేవతల్, చారణుల్ గుంపులై ♦ సమరదర్శ
నాసక్తిఁ జనుదెంచి ♦ యంబరమ్మున నిల్చి, ఋషు లొండొరులతోడ ♦ నిట్టు లనిరి
'స్వస్తి గోబ్రాహ్మణే ♦ భ్యస్తు యీ త్రిభువనా, నా మభిసంగతా ♦ భీకయూమి
నీచరాక్ పౌలస్త్య ♦ నిచయాక్ రణే రామ,చంద్రమహీశ్వరో ♦ జయతు జయతు

తే. చకితపాణి ర్వ్యథా రణే ♦ సర్వదైత్య, పుంగవా' స్మంచు మఱి ధర్మ్మ ♦ బుద్ధి నృపతి
వీరుఁ డొకరుఁడు పదునాల్గు ♦ వేలు చెనటి,సోకు లెట్లగునో యని ♦ చూతు మనుచు. 322

సమరదర్శనాసక్తిన్ = యుద్ధముచూచుకోరికచే, ఋషులు 'వారిలో' లేక
'అందు' ననుపద మధ్యాహారము.

భూతార్థసమాపకక్రియ పలయుచో వాక్యాంతర జనిష్టానంబగు, అగుచోఁ
గర్తతక్కర్తలందలిక్రియ యెద్దియే నొండగు. పాణి-వ్యా-వాక్య-౧౬-సూ. "ధవ
శాట్లుల్ చని కాంచి రంత నెదుటన్, దత్తీర దేశంబునం, దవదాతాంబుజ ఫేనపుంజ
నిభు నయ్యశ్వోత్తమున్ దవ్వులన్" కని కనుగొన వినతం జూచి' భార-ఆది-౩-ఆ,
కని యనుటకు ధవశాట్లుల్ అనునది కర్త. చూచి యనుటకు కనుగొన కర్తృపదము,
కని అందు కనుగొన యని యర్థము. "జీవలోకంబున కరుగు వా రెదురఁ ద్వాపరం

బుతో వచ్చు కలిం గని శక్తుం డిదియేమి యెందుఁబోయెద రని యడిగిన యింద్రునకుఁ గలి యిట్లనియెం భార-ఆరణ్య.

ఇచ్చట 'కవి' యనఁగా 'కనిరి' అందు నని యర్థము గ్రహింపవలెను. ఇట్టులే యిచ్చటను 'నిల్చి' యనఁగా నిల్చిరి. అనియు నందు నధ్యాహార మనియు గ్రహింప నగు. యే = ఎవ్వరు, త్రిభువనానాం = మూఁడులోకములకు, అభిసంగతాః = మేలు చేయువారో, అట్టి, గో బ్రాహ్మణేభ్యః=గోవులకు, బ్రాహ్మణులకు, స్వస్తిఅస్తు=శుభము కలుగునుగాక, రామచంద్రమహీశ్వరః = రామచంద్రభూపాలుఁడు, భీమయామినీ చరాణాం=క్రూరరాక్షసులను, పౌలస్త్యనిచయానాం = పుల స్త్యవంశమునఁ బుట్టినవారి గుంపును, రణే=యుద్ధమునందు, చక్రపాణిః = విష్ణువు, రణే సర్వదైత్యపుంగవాన్, యథా=యుద్ధమందు సమస్తదైత్యశ్రేష్ఠులనువలె, జయతుజయతు=జయించునుగాక జయించునుగాక, ఆదరమున ద్విరుక్తి. పుంగవాన్ + అంచు, అనుకరణంబునం దుది హల్లునకు ద్విర్వచనంబగు. సు-వ్యా సంధి లఁ శి-నూ కింతత్ + అనియె. కింత త్తనియె-క స్త్వమ్ + అసియె - క స్త్వమ్మనియె. ఇట్లే యిందును గ్రహింపవలెను, 'లుక్సంశ్లేషే నాచి' యను నూత్రమున కిది విషయముగాదు. పుంగవాన్ = ద్రుత ప్రకృతికముగాదు, సంస్కృతమునందు ద్రుతప్రకృతికములు లేవు, చెనఁటిసోఁకులు = దుష్టరాక్షసులు, గంధర్వులాదిగా ననుటచే 3౬-ర-వ పద్యమునఁ జెప్పఁబడిన దేవ సిద్ధ ఋషి రాజర్షి గంధర్వ లని గ్రహింపనగు. ఆకాశమున ఖరసేనల వెంట వచ్చుట జెప్పఁబడెను. 3౬-శి వ పద్యంబునందు దేవతలు ఇచ్చటవచ్చి రణభూమికి సరిగా మింట నిలుచుట చెప్పఁబడెను. కావునఁ బునరుక్తిదోషము లేదు.

గోవులు బ్రాహ్మణులు లోకమునకుఁ జేయు మేలేది యనిన,
అగ్నౌ ప్రాస్తాహుతి స్సమ్యగాదిత్య ముపతిష్ఠతే
ఆదిత్యాజ్జాయతే వృష్టిః వృష్టే రన్నం తతః ప్రజాః.

అని కలదు. అగ్నియందు, వేల్వఁబడిన యాహుతి సూర్యుని చెందును. సూర్యునివలన వర్షము, వర్షమువలన నన్నము, దానివలనఁ బ్రజలు కలుగుదురు. జీవించుదురు.

హోమమునకు గవ్యములే శ్రేష్ఠములు-కావున ఆవుపాలు - ఆవు నెయ్యి-ఆవు పెరుఁగు-ఇవియే ముఖ్యపదార్థములు. వీనిచే బ్రాహ్మణులు హోమము చేయుదురు. కావున గో బ్రాహ్మణులు లోకహితాభిలాషులు.

అన్నాద్భవంతి భూతాని, పర్జన్యా దన్నసంభవః
యజ్ఞాద్భవతి పర్జన్యో, యజ్ఞః కర్మసముద్భవః
కర్మబ్రహ్మోద్భవం విద్ధి, బ్రహ్మాక్షరసముద్భవమ్
తస్మాత్సర్వగతం బ్రహ్మ నిత్యం యజ్ఞే ప్రతిష్ఠితమ్॥ భ. గీ. 3-౧౫.

లోకా స్సమస్తా స్సుఖినోభవంతు. అని త్రిసంధ్యములందు వారు చెప్పుచుందురు.

తా. ఉత్సాహ ప్రబుద్ధుడై యుద్ధసన్నద్ధుడై నిలిచిన రామభద్రునిఁజూచి యుద్ధముఁజూచు కోరికచే వచ్చి నాకాశమున గంధర్వులు దేవతలు చారణులు లోనగువారు వచ్చి నిలిచిరి. అందు ఋషులు తమలో నొకరితోనొకరు మూఁడు లోకములకు మేలు గోరువారెవ్వరో యట్టి గోబ్రాహ్మణులకు శుభమగునుగాక. చక్రపాణి యగు విష్ణువు దైత్య శ్రేష్ఠులనెల్ల నెట్లు యుద్ధమున జయించెనో యట్లు రామభద్రుఁడు వు స్వసంకల్పముచేఁ బుట్టిన భయంకరి రాక్షసుల నెల్ల యుద్ధము నందు జయించునుగాక జయించునుగాక యనిని. ఇటీయు ధర్మాత్ముఁడు రాజ వీరుఁడు రామభద్రుఁ డొంటివాఁడు; అధర్మవర్తులగు దుష్టరాక్షసులు పదునాలుగు వేలురు. యుద్ధమెట్లగునో-ధర్మమే జయించునో అధర్మమే జయించునో చూడవలయు నని; చక్రపాణి విశేషణము లాభిప్రాయము గావున పరికరాలంకారము.

క. కౌతూహలజాతుఁడగుచు, జాతోగ్రరుషాపినాకి ♦ సమవేషం బౌ
భూతాధికభీత్యానహ, సీతాపతిరూపుఁ గాంచి ♦ చేష్పడె జగముల్. 32

కౌతూహలజాతుఁడగుచు = సంతోషముతో, జాత = పుట్టిన, ఉగ్ర = భయంకర మైన, రుషా = కోపముగల, పినాకి = రుద్రునితో, సమ = సమానమైన, వేషంబౌ = ఆకారముగల, చేయఁబోవునది సంహారకార్యము కావున - పినాకహస్తుఁడైన రుద్రుఁ డుపమింపఁ బడెను. భూత = ప్రాణికోట్లకు, అధిక = విస్తారమైన, భీతి = భయమును, ఆనహ = కలిగించు, సీతాపతి = రామచంద్రుని, రూపున్ = రూపమును, సంస్కృతములోసంబుధ గడపటిపదము వైకృతరూపము గలది యగును. చేష్పడెన్ = బాధపొందెను. చేటుపడు = చేష్పడునయ్యెనని తోఁచెడిని. పినాకి సమవేషము ఖరాదులు వధింప బూనిన రామచంద్రునందు ప్రళయకాల రుద్రుని వంటి రూపమే దోఁచినఁగాని వచ్చిను.

"రుద్రతేజోమిశ్రితం-సృష్ట్వా రామకళేబరమ్.
శంఖం చక్రంచ తూలంచ, పినాకం ఖేలమేవచ
ఖట్వాంచ ఘుటాం డమరుం బాణపాశాంకుశం తథా
చాపం విజ్రుంచ ఖడ్గంచ పరశుం త్రాసకారణమ్
జయశ్రియుంచ గంగాంచ దదృశుఃసిద్ధచారణాః"
అని స్కాందమునఁ గలదు. మహేశ్వరతీర్థయము.

తా. మిగుల నాశిగొనియుండిరి. కోపాతిశయముచే జగత్సంహార కార్యమున నున్ముఖుఁడైన పినాకహస్తుఁడైన రుద్రుని యాకారముతో సమానమైన భయంక రాకారము వహించి భూతములకు భీతిని గలిగించు రామభద్రునిరూపముఁ గాంచి లోకములు బాధపడెను.

—♦ ఖరసైన్యము రామునిం జూచుట ♦—

సీ. అంత గంభీరని ♦ ర్ఘాదయు ఘోరవ, ర్మాయుధధ్వజయుతౌ ♦ పనురసేన
చటులహుంకారంబు ♦ చాపటంకారంబు, భేరిభాంకారంబు ♦ భీమనధిక
పరులధిక్కారంబు ♦ పదఘక్కారంబు, తోడవ దోతెంచుడు ♦ దుములముగను
నారవంబునకుఁ గాం♦తారమందలిజంతు, నికరంబు భీతిల్లి ♦ నిఖలదిశల

తే. బఱచి పఱచి నిశ్శబ్దంపుఁ ♦ బట్టుఁ జేరి, తిరిగి చూచెను రాక్షస ♦ వరులసేన
రామచంద్రుఁ గదియ సం ♦ గ్రామకేళి, పండితుఁడు దాని నల్లడ ♦ పాఱఁజూచి.

నిర్ఘాదము = ధ్వని, వర్మ = కవచము, ధ్వజ = జెండ్రెము, చటుల = భయంకరమైన, తుములముగను = సంకులముగ, రవంబునకుఁ = ధ్వనికి, కాంతార మందలి = అడవియందలి, నికరంబు = సమూహము, భీతిల్లి = భయపడి, పఱచి = పరుగెత్తి.

తా. అంతట గంభీరధ్వనియు, భయంకరమైన కవచములు, ఆయుధ ములు, ధ్వజములు గలదియునైన రాక్షససేనయందలి భటులయొక్క హుమ్మను కంఠధ్వనులు విండ్లయల్లెతాడుల టంట మ్మనుధ్వనులును, నగారాల భాంభామ్మను ధ్వనులును, రథికుల ధిక్కారంబులును, వారు నడచునపుడు వారికాళ్ళ దభడభను చప్పుడులును గలుగఁగా పెద్దసంకులమయ్యెను. ఆ ధ్వనికి నడవులందలి మృగ సమూహము భయపడి నలుదిక్కులఁ బరువెత్తి పరువెత్తి యీ చప్పుడు వినరాని స్థలముఁజేరి తిరిగిచూచెను. అంత రాక్షసులసేన రాముని సమీపింపఁగా దాని సంతయు యుద్ధపండితుఁడగు రామభద్రుఁడు వారి నందఱఁ బాఱజూచెను.

శా. వింటఁ బాణముఁ గూర్చి యీడ్చి వలభు ♦ గ్వీరాసుపాళీమరు
ల్లుంటాకుండుగఁ దెచ్చికోంచుఁ గినుకఁ ♦ లోలాక్షుఁ డై కల్పపు
న్మంటల్ గ్రక్కుకృశానుచండమగుచు ♦ న్దక్షాధ్వరాలంభ ము
క్కంటింబోలి దిదృక్షు భీకరతరా ♦ కారంబునం గ్రాలినన్. 3౨౦

వలభుక్ + వీర + అసు + పాళీ + మరుత్ + లుంటాకుండుగఁ = మాంసభక్షకులైనరాక్షసవీరుల ప్రాణసమూహము లనువాయువును హరించువాఁడుగ, కినుకఁ = కోపమును, తెచ్చుకొని = కోపము స్వభావముగ నాయనయందు లేదు, కార్యార్థమై కావలసియున్నది కావున నాసమయంబునకుఁ జలిచే పణకు వాఁడు దూరమున నున్న వస్త్రమును లాగుకొని కప్పుకొన్నట్లు కోపమును దెచ్చు కొనెను. ఇది జితేంద్రియుని లక్షణము. వారు కావలయునప్పుడు కోపము వచ్చును. పొమ్మనినఁ బోవును. తక్కినవారికివలె వారి యనుమతిలేక రాదు. పనితీరిన తరువాత నిలువదు. లోల + అక్షుఁడై = చలించుకన్నులు గలవాఁడై,

కల్పపుస్ఫాటలక్ = ప్రలయకాలమందలి మంటలను, కృశానుచండమునక్ = అగ్ని హోత్రునివలె, దక్షాధ్వరాలంభ = దక్షునియజ్ఞము ధ్వంసముచేయు, ఆలంభ స్పర్శహింసయోగి; నానా. ర. ముక్కంటిక్ = మూడుకన్నులుగల శివుని,దిగ్వృషభు= మూడుకోరికగలవారికి, భీకరతర = మిగుల భయంకరమైన, ఆకారంబునక్ = రూపముతో, క్రాలినక్ = ప్రకాశింపగా.

తా. అల్లెత్రాటియందు బాణము సంధించి ప్రయోగమునకు సిద్ధముగా నీడ్చి రాక్షసుల ప్రాణవాయువు లవహరించుటకై కోపము దెచ్చుకొని చలించు కన్నులు గలవాడై ప్రలయకాలమునందలి అగ్నిహోత్రునివలె మండుచు దక్షా ధ్వరధ్వంసమునాటి శివునివలె చూపఱులకు భయంకరమైన రూపముతో నొప్పగా.

క. భీషణరోషుం డగురఘు, భూషణు వేషంబుఁ జూచి ♦ భూతములు మహా
ఘోష బురుబలుచెను సం,తోషముచెడి భూరిభీతిఁ ♦ ద్రొక్కటపడుచున్. 3౯౧

భీషణరోషుండు = భయంకరమైన కోపముగలవాఁడు.

తా. భయంకరమైన కోపముఁ దెచ్చుకొన్నవాఁడైన రామభద్రుని యాకా రముఁ జూచి భూతములు పెద్దధ్వనులతో సంతోషముచెడి యధికభయమునఁ ద్రొక్కటపడుచుఁ బరువెత్తెను.

క. ధ్వజకోదండాభరణ, వ్రజజాజ్వలదగ్నితుల్య ♦ వర్మాన్వితమై
రజనీచరసైన్యము వం,కజహితజనివేళ జలద ♦ గణ మన నొప్పెన్. 3౮౭

ధ్వజ = జెండాకఱ్ఱలు, కోదండ = విండ్లు, ఆభరణవ్రజ = భూషణముల సమూహములు, జాజ్వలదగ్నితుల్య = మండుచున్న యగ్నితోసమానమైన, వర్మ = కవచములు, వీనితో, అన్వితమై = కూడినదై, రజనీచరసైన్యము = రాక్షససేన, పంకజహిత = సూర్యునియొక్క, జనివేళ = పుట్టుపుసమయమందు, జలదగణము = మేఘసమూహము—సూర్యోదయముకాఁగానే మేఘములు క్షీణించును. వేఁడిమికి నంతయు నావిరియై కానరాక పోవును.

రామచంద్రునికి ప్రలయకాలవహ్నిని, దక్షాధ్వరధ్వంసకుఁడగు శివుని నుప మానములుగఁ జెప్పుటచే శత్రుసంహారము జయము సిద్ధమని యేర్పడెను.

రాక్షసులను ప్రాతికాలమేఘమునకుఁ బోల్చుటచే జయము సిద్ధమని సూచింపఁబడెను.

తా. ధ్వజములు, విండ్లు, ఆభరణసమూహము మండుచున్న యగ్నివంటి కవచములుగల రాక్షససేన సూర్యోదయమందలి మేఘములవలెఁ గానిపించెను.

—♦ ౩౫-వ సర్గము. ఖరుఁడు సేనతోడ శ్రీరామునిఁ దాకుట ♦—

క. క్రుద్ధుఁడు రిపుఘాతి రణస,న్నద్ధుఁడు నవష్టబ్ధచాపు ♦ నరపతితనయున్
బద్ధాంగుళిత్రుఁ గని ఖరుఁ, డిద్ధగతిన్ నూత వఱపు♦మీఁ యట కనియెన్. 3౫ 3

క్రుద్ధుఁడు = కోపించియుండు వాఁడును, రిపుఘాతి = శత్రుసంహారముఁ దలఁచునట్టి, రణసన్నద్ధుఁడు = యుద్ధమునకు సిద్ధపడియుండు వాఁడును, అవష్టబ్ధచాపుఁడు = వింటిని ధరించిన వాఁడును, బద్ధాంగుళిత్రుఁడు = చేతి వ్రేళ్ళకు రక్షకముగాఁ గట్టుకొనఁబడిన చేతి జిరా కలవానిని, వఱపుమీ = తోలుమా, అటకున్ = రామచంద్రుఁడున్న చోటికి.

తా॥ కోపించినవాఁడును, శత్రుసంహారకుఁడును, యుద్ధసన్నద్ధుఁడును, కోదండధరుండును, కట్టుకొనఁబడిన వ్రేళ్ళకవచము గలవాఁడునునగు రామభద్రునిఁ జూచి ఖరుఁడు సారథీ! తేరిని నాతఁడున్న చోటికిఁ దోలు మనెను.

ఉ. ఆతనిఁ జుట్టి రాక్షచరు ♦ లార్భటి సేసి రతండు తారకో
పేతకుజాకృతిన్ వెలిఁగి ♦ భీమశితేషుపరంపరల్ వెసన్
వ్యాతతరీతి వ్రేచె నృపు ♦ నందఱుఁబట్టిసశూలముద్గర
వ్రాతపరశ్వధాసు లని ♦ వారణ వ్రేచిరి వారిజాక్షుపై. 3౫ ౪

ఆర్భటిన్ = కంఠధ్వనిని, తారకా = నక్షత్రములతో, ఉపేత = కూడిన, కుజాకృతిన్ = అంగారకగ్రహమువలె, భీమశితేషుపరంపరల్ = భయంకరములైన పదునైన బాణముల వరుసలు, వ్యాతతరీతిన్ = మిగుల విస్తారముగ, పట్టిస...అసులు = అడ్డకత్తులు, శూలములు, ఇనుపగుదియలు వీని నుపయోగించుటలు, గండ్రగొడ్డండ్లు, కత్తులు, అనివారణ = అడ్డములేక.

తా॥ ఖరుఁడిట్లు రామభద్రుమీఁదికిఁ దేరు తోలింపఁగా నతని చుట్టు ముట్టుకొని రాక్షసులు సింహానాదములు గావించిరి. ఖరుఁడును నక్షత్రములతోఁ గూడిన యంగారకునివలె వెలిఁగి భయంకరములైన పదునైన బాణముల పరంపరలను విస్తారముగ ఆలస్యములేక రాముపైఁ వ్రేచెను. తక్కిన వారందఱు రాముని చుట్టు ముట్టి గుదియలు, శూలములు, గండ్రగొడ్డండ్లు, కత్తులు నాయనపై విసరి విసరి వ్రేచిరి. ఇవ్వఁడును అగరగొండ్లు రాక్షసులే; శ్రీరామునిఁ డాత్మరక్షణ పరాయణుఁడయియే నిలిచెను.

క. కాండములతోడ మదవే,తండంబులతోడ ఘన♦రథంబులతోడన్
మెండుగఁ బ్రేపడి రసురులు, చండాంశుకులాపతంసు ♦ జక్కాడంగన్. 3౫ ౫

కాండములతోడన్ = బాణములతో, మద = మదించిన, వేతండములు

తోడన్ = వేనుఁగులతో, చండాంశుకులావతంసున్ = సూర్యవంశమునఁ బుట్టినవారిలో శ్రేష్ఠుఁడగు రామభద్రుని, చక్కాడంగన్ = సంహరించుటకు.

తా. రామభద్రుని వధించుటకై రాక్షసులు బాణములతోడను, వేనుఁగుల తోడను, రథములతోడను నొక్కసారిగఁ బైపడివచ్చిరి.

క. ధారాధరసంఘము జల, ధారాపూరములచేత ♦ ధరణీధరమున్
బోరన ముంచెడిగతి శర, వారంబులు రాముమీఁద ♦ వర్షించి రొగిన్. ౩౮౬

ధారాధరసంఘము = మేఘసమూహము, జలధారాపూరములచేత = నీటి ధారల ప్రవాహములచేత, ధరణీధరమున్ = పర్వతమును.

తా. మేఘములు నీటిధారల ప్రవాహములచేఁ బర్వతమును బోరన ముంచు రీతిగ రాముమీఁద బాణవర్షము గురియించిరి.

దీనివలన నీయుద్ధమంచును బ్రథమాపరాధులు రాక్షసులే యని యేర్పడెను.

క. పారావారము తటినీ, పూరము లోఁగొనెడిరీతిఁ ♦ బురుషోత్తముఁ డా
క్రూరతరసాధనంబుల, నారాచవితానములఁ ♦ బొణంబున నణఁచెన్. ౩౮౭

పారావారము = సముద్రము, తటినీపూరమున్ = వీళ్ళ ప్రవాహమును, లోఁగొనెడిరీతి = లోపలు మఱొను విధముగ, నారాచవితానంబులన్ = బాణ సమూహములచే.

తా. తనను చేరవచ్చిన నదులను సముద్రుఁడు పేరు రూపము లేకుండఁ జేయునట్లు రామభద్రుఁడు తన బాణసమూహములచే వారిల సర్వాయుధములను రూపుమాపెను.

ఉ ధీరత దీప్తవజ్రనిహతిన్ వ్యధ మూరసభూరిశైలమో
నా రఘువీరుఁ డుగ్రముగ ♦ నాటినసాధనకోటి నింతియున్
గారణఁ బొందఁ డయ్యె మెయిఁ ♦ గాఱెడి రక్తముతో దినాంతమే
ఘోరుచయావృతార్కుఁ డన ♦ నొప్పె నవీనవిలాసభాసియై. ౩౮౮

ధీరతన్ = ధైర్యముచే, దీప్తవజ్రనిహతిన్ = మండుచున్న పిడుగుదెబ్బలచే, వ్యధ = బాధ, మనో వేదన-నాన్ = అనునట్లు, కారణన్ = వేదనను, "కారణాస్తు యాతనాతీవ్రవేదనా" అమరకోశము, దినాంత = సాయంకాలమందలి, మేఘోరుచయ = మబ్బులగొప్ప గుంపుచే, ఆవృత=ఆవరింపఁబడిన, అర్కుఁడు = సూర్యుఁడు, నవీన=క్రొత్తయగు, విలాస=సౌందర్యముచే, భాసి=ప్రకాశించువాఁడు.

తా. మండుచున్న పిడుగు దెబ్బలచే బాధనొందని పెద్దపర్వతమో యనునట్లు రామభద్రుఁడు ధైర్యవంతుఁడై తనకుఁ దగిలిన సాధనములచేఁ గొంచెమైన వేదనఁ

బొందినవాఁడు కాఁడయ్యెఁ. దేహమును నెత్తురు గాఁకుండ సాయంకాలమందలి మేఘములచే నావరింపఁబడిన సూర్యబింబమలెఁ గ్రొత్తయందముతోఁ బ్రకాశించెను.

ఉ. అక్కట రామచంద్రు సుగుణాంబుధి నొక్కఁడఁ జాల్చుముట్టి యీ
క్రుక్కడిసోఁకుమూఁక లిటు ♦ మోఁదెడినే యని దేవతల్ ఋషుల్
మిక్కిలి పొక్కి, రంత మిథిమీఁదికిఁ గ్రక్క రఘూత్తముండు దా
గ్రక్కున మండలీకృతసు♦ కార్ముకుఁడై విశిఖోత్కరంబులన్. ౩౮

అక్కట = అయ్యో, హాకష్టమ్. దీనితద్భవము అక్కట. సుగుణాంబుధిన్ = మంచిగుణములకు సముద్రుఁడైనవానిని, క్రుక్కడి = క్షుద్రమైన, సోఁకుమూఁకలు = రాక్షసులగుంపులు, మోఁదెడినే = కొట్టుచున్నవే, పొక్కిరి = పరితాపపడిరి, కిన్కఁ = కోపముచే, మండలీకృత = ఆకర్ణాంతముగాలాగుటచే గుండ్రముగాఁ జేయఁబడిన, కార్ముకుఁడై = విల్లుగలవాఁడై, విశిఖ + ఉత్కరంబులన్ = బాణసమూహములను.

తా. అయ్యో, మంచిగుణములనెడి రత్నములకు సముద్రుఁడైన శ్రీరామచంద్రమూర్తిని క్షుద్రరాక్షససమూహము చుట్టుకొని యాయుధములచేఁ గొట్టుచున్నదే యని దేవతలు ఋషులు మిగులఁ బరితపించిరి. అంతట రామభద్రుఁడు మిక్కిలి కోపించి వింటిని నాకర్ణాంతము లాగి బాణములను.

—♦ శ్రీరాముఁడు ఖరుసేనను నుఱుమాడుట. ♦—

ఉ. నూఱులు వేలు దుర్విషహ♦నూతననూర్యజదండతుల్యముల్
తేఱి గనంగరాక పటు♦తీవ్రత వైచిన రాక్షసాళుల
దూఱి కృతాంతపాశగతి ♦ దోఁపఁగ వారల మేను ప్రచ్చి న
ల్లేఱులఁ దోఁగి యభ్ర పద ♦ మేఁగె జ్వలద్దహనార్చులో యనన్. ౩౯

దుర్విషహ = ఏమియు సహింపరాని, నూతన = క్రొత్తయగు, నూర్యజ దండ = యమునిదండముతో, తుల్యముల్ = సమానములు, కృతాంతపాశగతిన్ = యమునిపాశమువిధమున, మేను = దేహము, ప్రచ్చి = చీల్చి, నెల్ల + ఏఱుల = నెత్తురునదులందు, తోఁగి = మునిఁగి, అభ్రపదము = ఆకాశము, జ్వలత్ = మండుచున్న, దహన = అగ్నియొక్క, అర్చులో = జ్వాలలో యనునట్లు.

తా. సహింపరాని యమదండములవంటివానిని, కన్నెత్తి చూచుటకైన సాధ్యపడకుండునట్లు నూర్లు వేలుగ మిక్కిలివేగముగ నైనఁగ నవి రాక్షసగుంపులను దూఱి యమునిపాశములవలె వారి దేహములను జీల్చి వారి నెత్తురు నదులందు మునిఁగి వెడలి మండుచున్న యగ్ని జ్వాలలవలె నాకాశమునకుఁ బోయెను.

ఉ. ఎన్నఁగరాని బాణములఁ ♦ నేసియుఁ గోసియు వ్రచ్చి క్రుచ్చియుఁ
బన్నుగ శత్రుసంఘముల ♦ బాహులఁ గాళ్ళుల నూరులం దలల్
క్రొన్నగలన్ ధ్వజాగ్రములఁ ♦ గుప్పలు తుప్పలు వెట్టఁ గ్రోధసం
పన్నహృదంతరాళుఁ డయి ♦ శత్రులు తత్తఱ మంద రాముఁడున్ ౩౯౧

ఎన్నఁగరాని = లెక్కింప సాధ్యముగాని, క్రోధ = కోపముచే, సంపన్న = కప్పఁబడిన, హృత్ + అంతరాళుఁడయి = హృదయముతోపలి ప్రదేశము గల వాఁడై.

తా. రామభద్రమూర్తి లెక్కలేని బాణములను బ్రయోగించి చీల్చి క్రుచ్చి శత్రుపుల కాళ్ళుచేళ్ళు, చేతులు వాతులు – తొడలు మెడలు – తలలు మొలలు – నగలు, ఒక్కొమ్మలపై భాగములు తెగనఱికి కుప్పలుతుప్పలుగాఁ బెట్టి క్రోధముచేఁ గప్పఁబడిన హృదయప్రదేశము గలవాఁడై విరోధులు తత్తఱిలాడునట్లు.

సీ. కాంచనభూషణో ♦ దంచితహాయనుల, సాదులతోడుతఁ ♦ జమరి చమరి
మూపటివాండ్రతో ♦ మత్తగజంబుల, నంతి లంతలు దునుఁ ♦ మాడి యాడి
రథికసారథులతో ♦ రథనికరంబులఁ, గఱుకు టంపరలచే ♦ నటికి నటికి
పటుతరగర్వదు ♦ ర్భరభటచ్ఛటలను, శూరబ్దులువోలెఁ ♦ గోసి కోసి

తే. మండలీకృతచండకో ♦ దండదండ, సర్వతోముఖనిర్గళ ♦ చ్చటులవిశిఖ
ఖరగభస్తిఖరాంశుని ♦ కరణి వెలుఁగ, నసురతతి భీతిఁ గూపెట్ట ♦ సంగలార్చె. ౩౯౨

కాంచనభూషణ = బంగారుసొమ్ములచే, ఉదంచిత=అలంకరింపఁబడిన, హాయనులన్ = గుఱ్ఱములను సాదులతోడుతన్ = రౌతులతో, చమరిచమరి = చంపిచంపి, అతిశయార్థకమున ద్విరుక్తి – అంతలంతలు = కొంచెము కొంచెము తునుకలుగా, తునుమాడియాడి = తునుమాడి తునుమాడి, శబ్దప్రకృతులు కొన్ని ద్విరుక్తంబులగుచో నుత్తమపదంబు పూర్వావయవంబునకు లోపంబగుం. త్రి – శే – క్రి ౩౪. తునుము + ఆడు = తునుమాడు, రథికుఁడు = రథస్వామి, సారథి = రథముతోలువాఁడు, కఱుకు + అంపరలన్ = వదునైన బాణములచే, పటుతర = మిక్కిలి యధికమైన, గర్వ = మదముచే, దుర్భర = అధికులైన, భట = భటులయొక్క, ఛటలను = సమూహములను, మండలీకృత = గుండ్రముగాఁ జేయఁబడిన, చండ = భయంకరమైన, కోదండదండ = దండమువంటి వింటినుండి, సర్వతోముఖ = అన్ని దిక్కులకు, నిర్గళత్ = బయలుదేఱు, చటుల = తీక్ష్ణమైన, విశిఖ = బాణములనెడి, ఖరగభస్తి = తీక్ష్ణములైన కిరణములుగల, ఖరాంశుని = సూర్యుని, కరణి = వలె, కూపెట్టన్ = కట్టో మొట్టో యని యఱచెను, అంగలార్చెన్ = దుఃఖించెను.

తా. బంగారుసొమ్ములచే నలంకరింపఁబడిన గుఱ్ఱములను జంపిచంపి,

మావటివాండ్రతోడ మదించిన యేనుఁగులను తునుకలు తునుకలుగాఁ గొట్టికొట్టి రథులతోడను సారథులతోడను రథసమూహములను పదునారు బాణములచే నటికి నటికి, మిక్కిలి మదించిన భటుల గుంపులను పండఁదడిగిన కూరుమక్కఁవలెఁ గోసి కోసి. యుల్లెత్తాడు చివివఱకు లాగుటచే గుండ్రమైన వింటినుండి నలుముఖముల వెలువడు బాణములనెడి వేఁడికిరణముల నూస్యభవలెఁ బ్రకాశింపఁగ రాక్షససేన యుఱచి దుఃఖించెను.

కం. శుష్కాంబగు దనశోచిపేక్కశునిచేతఁ బోలెఁ ♦ జిత్రాంబుగ నా
పుష్కరనేత్రుచేఁ నా, ముష్కరపరపాళి యూఁచి♦ముట్టుగ గూల్చెన్. 3-3

శుష్కాంబగు = యెండిన, దనశోచిపేక్కశునిచేత = కాఱుచిచ్చుచేత, పుష్కరనేత్రుచేఁ = కమలములవంటి కన్నులుగల రామభద్రునిచే, ముష్కర పరపాళి = మూర్ఖులగు శత్రువుల సమూహము, ఊచముట్టుగ = మొదలంట, దుష్కరపాళము.

తా. నిండినయడవి దావాగ్నిచేపలె నాశ్చర్యముగ నా రామభద్రునిచే నా మూర్ఖులగు రాక్షసుల గుంపు మొదలునుట్టుఁ జావఁగా.

ఉ. వారలలోనఁ గొంద ఱనివారణ వారణ విక్రమక్రముల్
శూరులు మండలాగ్రకృగ♦శూలపరశ్వధహస్తులై బలో
దారుని రాము వైచిన నిశాంతశితాశుగసంహతిఁ వెసఁ
వారల సాధనంబులను ♦ వారిశిరంబులఁ ద్రుంచె నొక్కటఁ. 3-౪

అనివారణ = అడ్డములేని, వారణ = యేనుఁగువొక్క, విక్రమక్రముల్ = బలముగలవారు, మండలాగ్ర = కత్తి, కృగ = పారు-భిండివాలము- పరశ్వధ = గండ్రగొడ్డలి, హస్తులై = వీనిని జేతులయందుఁ గలవారై, బల + ఉదారుని = అధిక బలము గలవానిని, నిశాంత=మిక్కిలి, శిత=పదునైన, ఆశుగసంహతిఁ = బాణసమూహముచే, వెసఁ = శీఘ్రముగ.

తా. వారిలో నేనుఁగుబలమంత బలముగలవారు కొందఱు శూరులు కత్తులు భిండివాలములు, శూలములు, గండ్రగొడ్డండ్లు లొనైనపు జేతఁ దీసికొని బల సంపన్నుఁడైన రామభద్రునిపై వైవఁగా నాయన మిగులఁ బదునైన బాణముల సమూహముచే వారి యాయుధములను, వారి తలలను నేకకాలమందు నటికి వైచెను.

కం. శరములు కరములు శిరములు, శరాసనములుగూలి యమునా♦శత్రులు చావఁ
బరికించి తక్కినసురో, త్కరము వెఱచి పఱవఁదొడఁగె ♦ ఖరుహాటమునకున్.

తా. రాక్షసుల బాణములు, చేతులు, తలలు, చావములు, నేఁగూలి చచ్చుటఁజూచి మిగిలిన రాకాసులగుమి భయపడి ఖరునిచాటునకుఁబోయి నిలిచిరి.

సుగంధి. మానవేంద్రము క్షశాత ♦ మార్గణాసహిష్ణు లై
వైనతేయపక్షజాత ♦ వాతధూత భూజ సం
తానరీతి భీతయాతుధానకోటి యోటమై
దీనవృత్తిఁ బాఱి జొచ్చె ♦ దేవవైరి డాయంగఁ. ౩౯౬

మానవేంద్ర = రామభూపాలునిచే, ముక్త = విడువఁబడిన, శాత=పదునైన, మార్గణ = బాణముల ఘాతకు, అసహిష్ణులై = సహింపలేనివారై, వైనతేయ = వినత కొడుకగు గరుత్మంతుని, పక్ష = రెక్కలపవన, జాత = పుట్టిన, వాత = గాలిచే, ధూత = ఎగురఁగొట్టఁబడిన, భూజ = చెట్లయొక్క, సంతానరీతి = సమూహము వలె, భీత = భయపడిన, యాతుధానకోటి = రాక్షస సమూహము, ఓటమై = పరాభవపడి, దీనవృత్తి = భయమున, దేవవైరి = దేవతలకు విరోధియగు ఖరుని; సుగంధి, రజరజర, తొమ్మిదిపాట యతి. సుగంధుల సుతాసహాము లనవచ్చునుగాని యుతాసహములన్ని యు సుగంధులు గావు.

తా. రామభద్రభూపాలునిచే విడువఁబడిన పదునైన బాణములను సహింప లేనివారై గరుడుని రెక్కల గాలిచే నెగురఁగొట్టఁబడిన చెట్లగుంపువలె భయపడిన రాక్షసుల సమూహము పరాభవపడి దుఃఖించుచు ఖరుని మాటునకుఁ బోయిరి.

సీ. వారల కెల్లను ♦ ధీరతఁ గల్పించి, భీషణరోషుఁ డై ♦ దూషణుండు
కాలుత్పతితులకుఁ బై ♦ గవిసినఁజోడన, సునుపటివారును ♦ మూఁగి తొడరి
సాలతాలశిలాది ♦ సాధనంబులఁ జోడఁ, బెపడఁ జొచ్చినఁ ♦ భార్థివుండు
ఘోరతరాకృతిఁ ♦ గురియించె శరవృష్టి, యసువులు పిఱుఁదోప ♦ కని యెసర్ప

తే. రోమహర్షణమయ్యె సం♦గ్రామ మప్పు, డంతఁ బోవక యసువు ల♦త్యంతరోష
మొదవ దెసలందుఁ జీకట్లు♦గదురఁ బొక్కఁ, బెట్ట పైపడి రాముసిఁ ♦ జుట్టుముట్టి

కల్పించి = కలుగునట్లుచేసి, భీషణరోషుఁడై = భయంకరమైన కోపము గల వాఁడై, సాలతాలశిలాది = వృక్షములు, తాడిచెట్లు, రాళ్లు మొదలైన, పిఱుఁదోపక = వెనుదీయక, అని = యుద్ధము, రోమహర్షణమయ్యె = భయముచే గగ్గురుపాటు కలిగించునది యయ్యెను.

తా. ధైర్యము గోలుపోయి వెనుకకుఁ దిరిగివచ్చిన వారి కందఱకు మరల ధైర్యము పుట్టునట్లుచేసి దూషణుఁడు భీషణరోషుఁడై రామభద్రునిపైఁ గవిసెను. వెంటనే యిదివరకు మరలినవారును గుంపుకూడి తమ యాయుధములు ముందు

ఖండితము లగునట్లు మద్దిచెట్లు, తాటిచెట్లు, తాలు నాయుధములుగాఁ దీసికొని రామభద్రునిమీఁదఁ బ్రేఁపడవచ్చిరి. రామభద్రుఁడును భయంకర బాణవర్షము వారిపైఁ గురియించెను. రాక్షసులు వెనుదీయక యుద్ధమొనర్చిరి. అప్పుడు యుద్ధము చూచువారికి గగుర్పాటు కలిగించెను. ఆ తఱిఁ బోరాక రాక్షసులు మన మిందఁ జాలుఁ. వీఁడొక్కఁడు. వీనిని గెలువలేమేని యసమానమగదా యని మిగులఁ గోపించినవారై రామభద్రునిపైఁ బడవచ్చి చుట్టుముట్టికొని.

స్రగ్ధర. ఘోరప్రాసాసిఖడ్గాభటిశరతతు ♦ ల్లుప్పగా మీఁద గుప్పఁ
జ్యారావోద్భిన్నశత్రూచ్చయహృదయపుటీ♦సద్మఁడై కంఠరావో
డాంబుండై శత్రుఘాతార్థముగ భయదగాం♦ధర్వనారాచ మేసెఁ
నీరంధ్రం బై దిశాభుల్ ♦ నిశితఖగతతిఁ♦నిండ నీతేరుఁ డంతన్. 3-౮

ఘోర=భయంకరమైన, ప్రాస-అసి-ఖడ్గ-అభటిలశరతతుల్ – ప్రాసము = ఈఁటె; గుప్పఁ = వేయుఁగా, జ్యారావ = అల్లెతాటి ధ్వనాతచేత, ఉద్భిన్న= పగిలిన, శత్రు + ఉచ్చయ = పగవారి సమూహమునియొక్క, హృదయపుటీ సద్మఁడై = దొప్పవంటి హృదయస్థానమునఁ గలవాఁడై, కంఠరావోడాంబుండై = సింహనాదముచే గొప్పవాఁడై, శత్రుఘాతార్థము = శత్రువులను సంహరించుటకొఱకు, నీరంధ్రము – నిర్—రంధ్రము = సందు లేనిది, నిశితఖగతతిఁ = పదునైన బాణ సమూహములచే; స్రగ్ధర. మరిభటయు యు యు ఎనిమిండ్రంట నెనిమిదింట యతులు.

తా. భయంకరములైన యీఁటెలు, కత్తులు, బాణపరంపరలు కుప్పలు కుప్పలుగా మీఁదఁ దెనమీఁద నేయఁగా రామభద్రుఁడు ధనుష్టంకారముచే వారి గుండెలు పగులఁజేసి సింహనాదము గావించి శత్రుసంహారమునకై దిక్కులందు సందులేకి కడుకుబాణములు నిండునట్లు గాంధర్వాస్త్రమును బ్రయోగించెను.

శా. ఆగాంధర్వమహాస్త్రసంజనితనా♦నాకారఘోరాస్త్రసం
పూగాంధీకృత మయ్యె వ్యోమము, దివిం ♦ బూషుండు మోహాంశుఁ డై
సాగెఁ, సేనయుఁ దూలి వ్రాలి పడి నా♦శం బంది తుత్తున్కలై
ప్రేఁగుల్ ద్రెస్సిన సోలి కూలి తము రై ♦ భీభత్స మై పాడతెఱ. 3-౯

గాంధర్వమహాస్త్ర=ఆగాంధర్వాస్త్రమువలన, సంజనిత=పుట్టిన, నానాకార = అనేకములగు రూపములుగల, ఘోరాస్త్ర = భయంకరములైన యస్త్రముల యొక్క, సంపూగ = సమూహముచే, అంధీకృతమయ్యె = చీఁకటిగాఁ జేయఁబడినదయ్యెను, వ్యోమము = ఆకాశము, దివిఁ = ఆకాశమందు, పూషుండు = సూర్యుఁడు, మోహాంశుఁడై = వ్యర్థములయిన కిరణములుగలవాఁడై.

తా. ఆ గాంధర్వమహాస్త్రమునందుఁ బుట్టిన యనేకాకారములు గల

భయంకరాస్త్రసమూహములచే, నాకాశము చీకట్లు క్రమ్మినదయ్యెను. ఆకాశమున సూర్యుడు భూమిపైఁ బడనివఱుగుచే వ్యర్థకిరణములు గలవాఁడై పోయెను. రాక్షససేన తూలి, వ్రాలి, పడి, తునుకలు తునుకలై ప్రేగులు దెగిపడఁగా మూర్ఛపోయి కూలి, పొడిపొడియై భయంకరమై నాశమైపోయెను.

కం. శరనికరాదానంబును, శరసంధానంబు మోక్ష ♦ శరగమనంబుల్
పరికింపఁ రాశరులు కర, చరణనికృంతనము దక్క ♦ స్వవ్యూహమునన్. ౮౦౦

శరనికర = బాణసమూహములయొక్క, ఆదానంబును = లాగుటను, శరసంధానంబు = బాణములను విండఁగూర్చుటయు, మోక్ష = విడుచుటయు, శరగమనంబుల్ = బాణములు పోవుటయు, ఆశరులు = రాక్షసులు, పరికింపరు = చూడఁజాలినవారు కారైరి, కరచరణనికృంతనము = కాలుసేతులు నఱుకఁబడుట, తక్క = తప్ప, స్వవ్యూహమునన్ = తమసేనయందు.

తా. రాక్షసులు తమ సేనయందు భటుల కాలుసేతులు తెగిపడుట తప్ప రామభద్రుఁడు బాణములు పొదులనుండి తీయుటగాని విడుచుటగాని బాణములు పోవుటగాని చూచినవారు కారు.

కం. ఆలోకభాంధవుఁడు దు, రాలోకుఁడుఁ గాఁగ దెసల ♦ నలమఁగ సిరులా
భీలపుగతి రఘుపతిశర, జాలమ్ములు గ్రక్కుచున్న ♦ చందముఁ దోఁచెన్. ౮౦౧

లోకభాంధవుఁడు = సూర్యుఁడు, దురాలోకుఁడు = కానరానివాఁడు, సిరులు = చీకటులు, అలమఁగన్ = వ్యాపింపఁగా.

తా. సూర్యుఁడు కానరాకుండునట్లు దెసలయందుఁ జీకట్లు వ్యాపించునట్లు రామచంద్రుఁడు బాణములు గ్రక్కుచున్నవాఁడా యేమి యనునట్లుండెను.

కం. తెగులుట నొగులుట చచ్చుట, పగతురు ప్రోవులుగ నేలఁ ♦ బడుటయుఁజూడన్
యుగపత్క్రియ వెలసెను గడు, వెగ డందిరి మింటఁజూచు ♦ వేల్పులు హర్షుల్.

యుగపత్క్రియ = ఏక కాలమందు జరిగినపని

తా. రాక్షసులకు బాణములతెగులుట, అవయవములు విఱుగుట, చచ్చుట, పగవారు కుప్పలు కుప్పలుగా నేలఁబడుట, యివి యన్నియు నాకాశమునందుండి చూచు దేవతలకు మునులకు నేక కాలమందు జరిగిన పనిగాఁదోఁచెను.

సీ. ఉష్ణీషములతోడి ♦ యుత్తమాంగంబులు, నసునిపైఁ బడి దొర్ల ♦ లాడు చుండ
సంగదకటకస ♦ మన్వితబాహువుల్, కట్టలు కట్టలై ♦ క్రాలు చుండ
తొమ్మరువక్షంధాళి ♦ కిరణీ గృత్తంబులై, కుఱుపులు ధరనిండఁ ♦ బఱచియుండ
వివిధవిభూషణా ♦ న్వితజానుసంఘములు, ఖండఖండంబులై ♦ కదిమియుండ

తే. చండ వేదండరథహయ ♦ చ్ఛత్రచామర,ధ్వజవ్యజనంబులు ♦ రవరవలుగఁ

బుడమి నిండారి ; నిశ్శేష♦భూతజాత, భీతిజాతకమయ్యె ద్రు♦గ్భీకరముగను. ౪౦౩

ఉష్ణీషములతోడి=తలపాగాలతోడ, ఉత్తమాంగంబులు=శిరస్సులు, అగద=భాహుపురులతో, కటక = కడియములతో, సమన్విత = కూడిన, బాహుపుల్ = చేతులు, త్స్యారుహా = చెట్లయొక్క, స్కంధాళి = బోదెల సమూహముల, కరణిక = విధముగా, కృత్తంబులై = నరకఁబడినవై, తుఱుఁపులు = తోడలు, వివిధభూషణ = పలు తెగలగు నాభరణములతో, అన్విత = కూడిన, జానుసంఘముల్ = మోఁకాళ్ళ గుంపులు, ఖండ ఖండంబులై = తునుకలు తునుకలై, కర్దమి = సంక్రమించుకొని, చండ = భయంకరములగు, వేదండ = ఏనుఁగులు, రథ = తేరులు, హయ = గుఱ్ఱములు, ఛత్ర = గొడుగులు, చామర = వింజామరలు, ధ్వజ = జెండాలు, వ్యజనములు = విసనకఱ్ఱలు, రవరవలుగఁ = తునుకలు తునుకలుగ, పుడమిఁ = భూమియందు, నిండారి = పూర్ణముగ వ్యాపించి, నిశ్శేష = సమస్త, భూతజాత = భూతముల సమూహములకు, భీతిజాతకము = భయము గలిగించునది, దృగ్భీమముగను = చూపునకు భయంకరము.

తా. తలగుడ్డలతోడి తలలు నేలబోఁద దొరలఁ గుండెను. భుజకీర్తులు, కడియములు, వీనితోఁగూడిన చేతులు కట్లలుకట్టలుగఁ బడియుండెను. చెట్లబోదెలవలె నరకఁబడి తోడలు భూమిమీఁదఁ బరచినట్లుండెను. నానాలంకారములతోఁ గూడిన మోఁకాళ్ళ తుంటలతుంటలుగాఁ గ్రమించుకొనియుండెను. భయంకరంబులైన ఏనుఁగులు, తేరులు, గుఱ్ఱములు, గొడుగులు, చామరములు, జెండాలు, వీసనలు, సన్ననిపొడులై భూమియంతయునిండి సమస్తభూతసంఘములకు భయజనకంబులై చూపునకు ఘోరముగ నుండెను.

కవిరాజవిరాజితము

వికిగిన తేరలు నూలినశూరులు ♦ వ్రీలిన కేతువులుఁ గొడుగుల్
తెఱిచినసోరులు పాఱెడివీరులు ♦ వ్రెళ్ళినగాఁలు పొర్లుహారుల్
లఱిగిన చేఁతలు తున్నినమూతులు ♦ తాఱెడిభీతులు మిక్కుటమై
తెఱఁగతి రాక్షససైన్యము సర్వము ♦ తీఱుచు నుండఁగ దూషణుఁడుఁ.

వ్రీలిన = పడిపోయిన, తెఱఁగు + అతి = మునుపున్న విధము చెడి, తీఱుచు = నాశమగుచు, గాఁ = ఏనుఁగు.

కవిరాజవిరాజితము. ఒక్క నగణము. ఆఱు జగణములు. వగణము గర-వ యిఁట యతి. దీని భేదము అయోధ్యాకాండమునఁ జర్చితము.

తా. విఱిగిన రథములు, చచ్చిపడిన శూరులు, నేల్కవాలిన ధ్వజములు, గొడుగులు, తెఱచిన నోరులు, పఱచెత్తుచున్న వీరులు, పడిపోయిన దోనుఁగులు,

దొర్లాడు గుట్టములు, కోయఁబడిన చేతులు, తునుకలైన మూతులు, ప్రక్కలకొదుగు పిఱుతులు, అధికమై మునుపటివిధము చెడి రాక్షససైన్యము సర్వము నాశమగు చుండఁగ నప్పుడు దూషణుఁడు.

-౩౬-వ సర్గము. దూషణుఁడు శ్రీరామునితో యుద్ధముఁ జేసి చచ్చుట.

ఆ. ఐదువేల కతుకుటనుయుల రామవధార్థ మంప హరి ♦ లశనితుల్య
శూలఖడ్గబాణజాలవర్షము మున్ను, గాఁగఁ గవియఁ జూచి ♦ కడిమి మెఱసి.

అశనితుల్య = వజ్రములతో సమానములైన, కడిమి = పరాక్రమము.

తా. ఐదువేలమంది కఠినదేహములు మనస్సులు గల రాక్షసులను రాము భద్రునిఁ జంపుటకై పంపఁగా వారు వజ్రములతో సమానములైన శూలములుఁగల ఖడ్గములయు బాణములయు వర్షము గురియించుచు తనమీదికి రాఁగాఁ జూచి పరాక్రమించి,

క. శరనిర్ఘాతముగ వారిసాధనములు ♦ చక్కాడి నిర్ఘాతము పై
రొరఁగం బోల్చి పృషదంబుధంగి రఘునా♦థుఁ డొప్పి సక్రోధుఁడై
శరధారాపృషదంబుధారలు గా ♦ సైన్యంబు భైన్యంబు నొం
దఁ బరణోద్యం జేలరేగి కార్ముకులుచం♦పఁ బారఁగా ముంచినన్. ౪౦౬

శరనిర్ఘాతముల్ = బాణములవానచే, చక్కాడి = నిఱికి, పృషదంబుధంగి = ఎద్దుపలె శరధారాపృషదంబుధారలు = బాణధారలనెడి నీటిధారల స్నానముచే; భైన్యంబు = భీతిని, కార్ముకులు = వానకాలమునందలి మేఘము.

తా. శ్రీరామభద్రుఁడు తన బాణవర్షముచే వాని ప్రయోగాయుధముల నన్నిటిని ఖండించి తా నీఁడ వానకారిమబ్బున్న జలించని కోడెవలెనై కోపించినవాఁడై దూషణుఁగోడ్డు సైన్యముంజేసుఁ దుముఖుఁడుశేకురాఁగా యుద్ధభూమియందు విజృంభించి మనుష్యులను దలి మేఘము వర్షధారలచే నుండుమట్లు బాణవర్షముచే స్నానము చేయించెను.

౫. రోషబుద్ధి శాత్రవభయ, దూషణుఁ డగుదూషణుండు ♦ దోర్బలీలా
భీషణుఁడై వజ్రసికా, శేషుప్రలం బజిప్రయుతయును ♦ నినకులుఁ డలుకన్. ౪౦౭

శాత్రవభయదూషణుఁడు = శత్రుసమూహములకు నాశమునుచేయువాఁడు, దోర్బలీలా = భుజబల విలాసముచే, భీషణుఁడై = భయంకరుఁడై, వజ్రసికాశ = వజ్రములతో సమానములైన, శిఖులకున్ = బాణములను, శిఖిప్రయుతయును = ప్రయోగింపఁగా, వినకులుఁడు = సూర్యవంశమున బుట్టినవాఁడు - శ్రీరామభద్రుఁడు.

తా. శత్రుసమూహములను నాశనము చేయఁగల దూషణుఁడు రోషముతో

భుజబలవిలాసముచే భయంకరుఁడై వజ్రముతో సమానములైన బాణములను ప్రయోగింపఁగా రామభద్రుఁడును గోపించినవాఁడై.

చం. త్రుంచుమునఁ జాపమును దునిమి ♦ క్రూర చతుశ్శిఖమూర్ణనాహతిఁ
హరులను నాల్గిటిం బదిపి ♦ యావలఁ గూలఁగ నేసి సూతకం
ధరమును సర్ధచంద్రమున ♦ ధాత్రి శరత్రిక మూని దూషణుఁ
బరువడి వక్షము జొరఁగఁ ♦ భార్గవపర్యుఁడు వైచె దైత్యుఁడున్. ౪౦౮

త్రుంచుమునఁ = మంగలిక త్తివంటి బాణముచే, చతుశ్శిఖమూర్ణనాహతిఁ = పదునైన నాలుగు బాణముల దెబ్బచే — హరులను = గుఱ్ఱములను, చదిపి = చంపి సూతకంధరమును = సారథికంఠమును, శరత్రికము = మూఁడు బాణములు.

మంగలికత్తివంటి బాణముచే విల్లుద్రుంచి పదునుగల నాలుగుబాణములచే నాలుగుగుఱ్ఱములను చంపి, తరువాత సారథికంఠమును సర్ధచంద్రబాణముచే నఱకి మూఁడు బాణములు దూషణునితోఁ మ్మున నాటునట్లు రామభద్రుఁడు వేయఁగా రాక్షసుఁడును;

ఉ. కాంచనపట్టవేష్టితము ♦ క్ష్మాధరశృంగనిభంబు దేవతా
సంచయమర్దనక్షమము ♦ శంకువికీర్ణము వైరిరాడ్వసో
దంచితము మహోశిశ ♦ తారసమంబు విరోధిపట్టన
ప్రాంచితగోపురోద్దళన ♦ బంధుర మూపరిఘంబు గ్రాలఁగన్. ౪౦౯

కాంచనపట్టవేష్టితము = బంగారుకట్టువేసినది, క్ష్మాధరశృంగనిభంబు = పర్వతశిఖరముతో సమానమైనది, దేవతాసంచయ = దేవతల సమూహమును, మర్దన = కొట్టుటయందు, క్షమము = యోగ్యమైనది, శంకువికీర్ణము = మేకులచే నిండినది, వైరిరాట్ + వసా + ఉదంచితము = గొప్పశత్రువుల క్రొవ్వుచే ప్రకాశించినది, మహోశిశతారసమంబు = గొప్పపిడుగుతోను, వజ్రముతోను, సమానమైనది, విరోధిపట్టన = శత్రువుల నగరములందలి, ప్రాంచిత గోపుర = గొప్పగోపురములను, ఉద్దళన = చీల్చుటయందు, బంధురము = గొప్పదైనది, పరిఘంబు = గుదియ.

తా. బంగారుకట్లుగలిగి కొండశిఖరములతో సమానమై దేవతలను మర్దింప శక్తిగలదై మేకులుగలిగి శత్రువుల క్రొవ్వుచే నొప్పి, పిడుగుతోను, వజ్రముతోను, సమానమై విరోధుల పట్టనమునందలి గోపురముల విఱుగఁదన్నుటయైన కట్లగుదియను ధరించినవాఁడై

కం. ఉక్కుమిగిలి సరభసముగ, నక్కరణిని మీఁదఁ బడఁగ ♦ నరుదేరఁగఁ దా
గ్రక్కున నిసుశరములఁ దొడి, రక్కసునిరుకేలు నఱకి ♦ రాముండు వడిన్. ౪౧౦

ఉక్కు = బలము, సరభసముగ = శీఘ్రముగ, ఇరుశరములన్ = రెండు బాణములను, తొడి = తొడిగి-సంధించి, ఇరుకేలు = రెండుచేతులు, కేలు ఇది నిష్ప్రయోజనవచనాంతరము. దీనికి బహువచనమున వేఱుపూపములేదు.

తా. బలముచే నతిశయించి మిగుల శీఘ్రముగ మీఁదఁ జెప్పినట్లు తన మీఁదఁబడుటకై వచ్చుచుండఁగా రామభద్రుఁడు తటాలున రెండు బాణములచే వాని రెండుచేతులను నఱికెను.

కం. కరయుగముతోడ నాయస,పరిఘము ధరఁ గూలె వాసవధ్వజ మనఁగన్
గరములు దెగ నసుగుఁడు వడె, ధరణిని నిర్వారదంతి యనఁగన్. ౪౧౧

కరయుగముతోడ = రెండుచేతులతో, ఆయసపరిఘము = ఇనుపగుదియ, వాసవధ్వజము = ఇంద్రధ్వజము, నిర్వారదంతదంతి = కొమ్ములూడఁబెఱికినయేనుఁగు.

తా. రెండుచేతులతో నినుపగుదియను బట్టుకొని పైకెత్తికొట్టుటకై తన యొద్దకు వచ్చుచున్న దూషణుని రెండుచేతులను రెండుబాణములచే రామభద్రుఁడు నఱికఁగా నది యింద్రోత్సవమందు నింద్రధ్వజమునుండి నేలఁగూలెను. చేతులు రెండు తెగుటచే దూషణుఁడును కొమ్ములు పెఱికిన యేనుఁగువలెనై చచ్చెను.

ఆ. అనుచు బహుతుఁజూచి యఖిలభూతంబులు, మేలు మేలటంచు మెచ్చి రాము
నంతలోని దూషణాంతకుపై రోష,విషశు లగుచు నమర పీఁపరులు. ౪౧౨

నిహతుక = చంపఁబడినవాఁడని.

తా. చచ్చినపడిన దూషణుఁజూచి భూతంబులన్నియు మేలుమేలని శ్రీరామభద్రుని బొగడెను అలోపలనే కొందఱు రాక్షసవీరులు కోపముచే దేహము దెలియువారై రామభద్రుమీఁదికి

కం. స్థూలాక్షుఁడు పట్టిసుఁడ, శూలంబు మహాహిపాల సుకవేరియు నా
భీలపరశుహ్రద బ్రమూథియుఁ, గేలం ద్రిప్పచును వేగ గిట్టి కవియుఁగన్. ౪౧౩

తా. స్థూలాక్షుఁడనుఁ బట్టిసుఁడును, మహాహిపాలుఁడను రాక్షసుఁడు శూలమును, ప్రమాథియనువాఁడు భయంకరమైన గండ్రగొడ్డలిని దీసికొని చేతులతోఁ ద్రిప్పుచు సమీపించి పైపడరాఁగా

సీ. మైథిలీపతి శిత మార్గణపం క్తి ము, హాహిపాలుశిరంబు నవనిఁ గూల్చి
మహితబాణమునఁ బ్రమాథిని వధియించి, స్థూలాక్షుకనుల గాణాళిఁ గూరి
పంచసహస్రరా త్రించరవరులను, బంచసహస్రరో పముల నొకట
ఖండింపఁగా దూషణుండు సైన్యంబై, రూపఱిపోక ఖ్యమండు మూచి

ఆ. కినుక గదుర నీచమనుజునిచేఁ జచ్చి, దూషణుండు సేన తోడ మీరు
చని వధింపుఁ డతని ననుచు యోధులఁ బంపి, తాను జనియె రాము దాఁకుమతిని.

పంచసహస్రరాక్షసులను = ఐదువేల రాక్షసశ్రేష్ఠులను, శరములను = బాణములచే, కస్సెన్నుండెడి = సేగతోడ, రూపుమాపివేయుటను, కినుక = కోపము, కదురుకొ = కలుగగా.

తా. రామభద్రుడు పదునైన బాణములనుగులచే మహాకపాలుని తల నేలఁ బడఁగొట్టి యొక గొప్పబాణమునఁ బ్రబుద్ధుని జంపి స్థూలాక్షుని కనులలో బాణమునఁ జొనిపి ద్వివిదుమేల రాక్షసునఁ బదునేలబాణములచే నొక్కసారిగ ఖండింపఁగా దూషణుఁడతనిసేనతోడ రూపుమాపివేయుటచూచి ఖరుఁడు క్షుద్ర మనుష్యులచే దూషణుఁడు సేనతోడఁ జచ్చెను. మీరు పోయి రామభద్రుని జంపుడని యోధుల కాజ్ఞాపించి రామునితో యుద్ధమునుచేసి దానే బయలుదేరెను.

—♦ కాలకార్ముకాది సేనానాయకులు పన్నిద్దఱు శ్రీరామునిచేఁ జచ్చుట ♦—

సీ. కాలకార్ముక మేఘ ♦ మాలి మహామాలి, దుర్జయ యజ్ఞశత్రులు వివాంగ
ముండును గుధిరాశ ♦ నుండు సర్పాస్యుండు, స్థిరపృథుగ్రీవుండు ♦ శ్యేనగామి
విశ్రుతబలికర ♦ వీరాక్షుఁడును బరు, షుండను వారు పం ♦ డ్రెండుమంది
దళవాయి లొక్కట ♦ దాశరథిని దాఁకి, విశిఖచయములబుల ♦ వృష్టి గురియ

ఆ. వారిబాణములను ♦ వారించి రాముండు, ప్రజతోల్యబాణ ♦ వర్షమునను
దరుఁగబోలె నటకి ♦ ధరణికి బలియిచ్చె, నిర్జరారిసులను ♦ నిమిషమునను. ౫౯౫

దళవాయులు = సేనానాయకులు, విశిఖచయంబులవృష్టి = బాణసమూహములవాన, తరుఁగబోలెఁ = చెట్లనలె, నిర్జరారిసులన్ = రాక్షసశ్రేష్ఠులను.

తా. కాలకార్ముకుఁడు, మేఘమాలి, మహామాలి, దుర్జయుఁడు, యజ్ఞశత్రుఁడు, వివాంగముఁడు, సుధిరాశనుఁడు, సర్పాస్యుఁడు, పృథుగ్రీవుఁడు, శ్యేనగామి, విశ్రుతబలికరుఁడు, వీరాక్షుఁడు, పరుషుఁడు ననువారు పండ్రెండుగురు సేనానాయకులు లొక్కసారి రామభద్రునిఁ జేకొని బాణవర్షముఁ గురియింపఁగా వారిబాణములను ఖండించి రామభద్రుఁడును వజ్రము తోఁ సమానములైన బాణములవర్షముఁ గురియించి చెట్లను నటకి పడఁద్రోచినట్లు వారిని నటకి భూదేవికి నిమిషములో బలియిచ్చెను.

కం. కర్ణికారేషుల నా, కర్ణాంతము లాగి నూటి ♦ ఖిలశతకంబుల్
దూర్ణమ వేయించును సము, దీర్ణ బలుం డగుచు నేసెఁ ♦ దెగ వేవురనిన్. ౫౯౬

కర్ణికారేషుల = గన్నేరాకులవంటి యాకారముగల బాణముల, ఆకర్ణాంతము = చెవికొనవఱకు, ఖిలశతకంబుల్ = నూర్వురదుష్టులను, తూర్ణము = వేగము, సముదీర్ణబలుండు = వృద్ధిపొందిన బలముగలవాఁడు, తెగ = ఖండములగునట్లు, వేవురు = వేయిమంది.

ఉద్దీప్తబలుఁడనుటచే యుద్ధముచేయుకొలఁది బలము హెచ్చుచుండెను గాని తీయింపలేదని భావము.

తా. గన్నేరాకులవంటి బాణములను నూటిని నాకర్ణాంతము లాగి నూఱు గురిని, వెయ్యిబాణములచే వేయిమందిని నఱకి భూమికి బలియిచ్చెను.

ఉ. కూలిన చాపదండములు ♦ గుప్పలు రాలిన భూషణంబులుఁ
ద్రావిలి పొక్కియంబులును ♦ బ్రద్దలువాతిన స్యందనంబులుఁ
జాలుగఁ గాఱు రక్తములు ♦ చా లిఁక నన్నవిధంబు దోఁపఁగా
గాలునివంటియల్లనఁగఁ ♦ గ్రాలె రణావని రక్తసిక్తమై. 248

చాపదండములు = దండములవంటివిండ్లు, స్యందనములు = తేర్లు, చాలుగఁ = ప్రవాహముగ, చాలును = సమృద్ధి, కాలుని = యముని, రణావని = యుద్ధభూమి, రక్తసిక్తమై = నెత్తుటితోఁ దడిసినదై.

తా. పడిపోయినవిండ్లు, కుప్పలుపడిన సొమ్ములు, ఒఱిగిన ధ్వజములు, తునుకలయిన తేరులు, వంకలుపాఱు నెత్తురులు. ఇఁకఁజాలును. దండియన్నట్లు కానరాఁగా సిదియేమి యముని వంటయిల్లా యనునట్లు యుద్ధభూమి నెత్తుటితోఁ దడిసి కానవచ్చెను.

ఆ. రక్తసిక్తులగుచు ♦ ముక్తకేశంబుల,తోడ ధరణిఁ బడిన ♦ దుష్టదివిజ
వైరిచయము కేశ ♦ వర్గంబుతో నిల, కుళసమేతవేది ♦ గొమరు దాల్చె. 249

రక్తసిక్తులు = నెత్తుటితోఁ దడిసినవారు, ముక్తకేశంబులతోడఁ = ముడివీడి వ్రేలాడు వెండ్రుకలతోఁ, దుష్ట = దుర్మార్గులయిన, దివిజవైరి = రాక్షసుల యొక్క, చయము = సమూహము, కేశవర్గంబులతోఁ = వెండ్రుకలగుంపులతో, కుళసమేతవేది గొమరు = దర్భలతోడి వేదివిధమును.

తా. నెత్తుటఁ దడిసి, విరిసిన వెండ్రుకలతోఁ నేలమీఁదబడిన దుష్టరాక్షస సమూహముయొక్క వెండ్రుకలతోఁ భూమి దర్భలతోడి వేదివలెఁ గానవచ్చెను.

కం. పదునాలుగువేపుర దుర్మదుల మహాక్రూరకర్మ ♦ రాక్షసవరులఁ
బదికుఁడు నెక్కటినరుఁ డగు, సదమలమతి రామమూర్తి ♦ చంపెం గడిమిఁ.

వేపురఁ = వేయినుందిని, దుర్మదులఁ = చెడ్డపొగరు గలవారిని, మహాక్రూరకర్మ = మిక్కిలి క్రూరములైన పనులుచేయు, పదికుఁడు = కాల్నడనుండువాఁడు, ఎక్కటి = అసహాయుఁడు, ఒక్కఁడు—నరుఁడు = మనుష్యుఁడు, సదమలమతి = నిర్మలమనస్సుగలవాఁడు, కడిమిఁ = బలముచే.

తా. దుష్టగర్వనిష్ఠులను మిగులఁ క్రూరకార్యములు చేయువారును నగు

రాక్షసులను వదునాలుగు వేలమందిని, కాలినడనుండువాడు ఒంటరిగాడు మను ష్యుడునగు నిర్మలమనస్కుగల రామమూర్తి భుజబలముచే జంపెను.

క. దురమునకుం బూనియా, యిరువాగుగ నప్పు డొప్పి ♦ రిల జీవముతో
ఖరుడు త్రిశిరుండు శ్రాంతన, హరుడగు రాముండుఁ దక్కి ♦ నంతయుఁ దీఱెన్.

దురమునకున్ = యుద్ధమునకు, ఇరువాగుగన్ = రెండుపక్షములందును, తీఱెన్ = సమసెను.

తా. యుద్ధమునకుం బూనుకొన్న రెండుపక్షములవారిలో నప్పుడు ఖరుఁడు, త్రిశిరుఁడు, రామభద్రుఁడు తప్పఁ దక్కిన యందఱుఁ జచ్చిరి.

—♦ ౨౭-వ సర్గము. త్రిశిరుఁడు శ్రీరామునితోఁ బోరి చచ్చుట. ♦—

చ. ఖరుఁ డది చూచి రామునకుఁ ♦ గట్టెదు రై చనఁ బూన వాహినీ
పరుఁడు త్రిశీర్షుఁ డడ్డపడి ♦ వానపమర్దన నేను గల్గఁగా
బరుపయి నీవు పోవ్రటిది ♦ భావ్యమె? రామని గీకొఁ బట్టి ను
చ్చరములఁ ద్రుంచి వైతు నిమి♦షంబున, బాస నొనర్తు వింటిపై.

కట్టెదురు = కడు + ఎదురు - ఎట్టెదురు. కడు, నడు, నిడు, కుఱు, చిఱు శబ్దంబులకు నచ్చు పరంబగునపుడు ద్విరుక్తటకారం బగు, వాహినీపరుఁడు = సేనా నాయకుఁడు, వానపమర్దన = ఇంద్రుని దండించినవాఁడా, పరుపయి = విరోధిమీఁదికి, భావ్యమే = తగియా. గీముఁ, నిందయుంచు గా, గీలగు. రాముఁడు గీముఁడు ఇట్లు.

తా. సేనయంతయు నాశనమైపోవుటచూచి ఖరుఁడు రామున కభిముఖుఁడై పోవఁ బ్రయత్నింపఁగా సేనానాయకుఁడగు త్రిశిరుఁడు ఇంద్రుని గెలిచినవాఁడా నేను జీవించియుండఁగా శత్రుప్రతిమీఁదికి నీవు పోవుట మర్యాదయా? ఇట్టి యాలోచన నీవు చేయవచ్చునా? తుచ్ఛుఁడైన రామునిఁబట్టి నా బాణములచే నిమిషములో నఱికివైచెదను. ఈ పంటిమీఁదఁ బ్రమాణముచేసి చెప్పెదను.

చ. అతనికి నేనొ నా కతఁడొ ♦ యంతకుఁ డయ్యెదు, నిల్చి చూడుమీ
హతుఁడుగ రాముఁడుం జనును ♦ పంత నిజాలయముక్ ముదాన, నే
మృతుఁడుగ నైన నీ పతని ♦ మేటిరణంబునఁ గిట్టి పట్టి యు
ద్ధతి నడగింపు, మన్న నలఁ ♦ డట్లగుఁ గావుతఁ బొ మ్మటం చనన్. ర-౨-౭

అంతకుఁడు = యముఁడు, చంపువాఁడు, నిజాలయమున్ = నీ యిఁటిని, ముదానన్ = సంతోషముతో, ఖరదూషణత్రిశిరులు మున్ను రేక కాలమున రాము చంద్రుని దాఁకియుండిన గెలిచియుందురేమో యని కొందఱకు భ్రాంతి. జయాప

జయము లెల్లండిను పూర్వకాలమున వీరులగు వారు వీరులతోఁ బోరునపుడు పరసహాయ్యమునపేక్షించుట యవమానకరమని తలఁచుచుండిరి. ఒకవీరునిమీఁదికి నొకవీరుఁడే పోవలెనుగాని యెక్కువమందిపోయి జయించుటయు నవమానకరమే. ఒకవీరునిపైఁ బిల్లరమూఁకయెందఱైనఁ బైపడవచ్చునుగాని వీరుఁడ ననుకొను వాఁడు రెండవవాని సాహాయ్యముకోరక "యశోవా మృత్యుర్వా" యని యుర హాయుఁడై యుద్ధముచేయును. మఱియెవఁడైన సాహాయ్యముచేసిన నది తన్నవ మానించినట్లెంచును. కావునఁ గాకదా లక్ష్మణుమీఁద రావణుఁడు శక్తి వైచి నపుడు రాముఁడూరక చూచుచుండెను గాని ఖండింపఁడయ్యెను. కుంభకర్ణుఁడు సుగ్రీవునిఁ బట్టుకొని పోవునపుడు హనుమంతుఁడు దూరక వెంటఁబోయెను గాని విడి పించినవాఁడు కాఁడు.

ఈధర్మము ద్వాపరమునఁనే చెడినది అభిమన్యువధయే దృష్టాంతము. ఏ విధమునఁనో యొకవిధముగ శత్రువును జంపుట యిప్పటివారికి ముఖ్యము ధర్మ ముతోఁ బనిలేదు. నేటికాలపు యుద్ధమును యుద్ధమనరాదు. వేట యనవల యును. వంచనము ప్రధానముగాని పౌరుషము ప్రధానముగాదు.

తా. రాముని నేనో నన్ను రాముఁడో చంపుట నిజము. దీని నీవు నిల్చి చూచుచుండుము. రాముఁడు చచ్చెనా నీవు సంతోషముతో నింటికిఁ బొమ్ము. నేను జచ్చితినా నీవు రామునిమీఁదికి యుద్ధమునకుఁ బోయి యతని గర్వమణఁ గింపుము. అని చెప్పఁగా ఖరుఁ డట్టులేయుగును గాక పొమ్మనెను.

చ. చనియెఁ త్రిశృంగపర్వతము ♦ చాడ్పున స్యందన మెక్కి రాముపై
సునిశితబాణజాలముల ♦ జోరున వర్షముఁ బోలె వైచి శ్రం
దున జలసిక్తమైన పెను ♦ దుందుభి నాఁ త్రిశిరుండు గర్జలక్
నినిచిన, విల్లు ద్రిప్పుచును ♦ నిష్ఠుర బాణము లూని రాముఁడుక్. ర ౨౩

త్రిశృంగపర్వతము=మూఁడుశిఖరములుగల కొండ, జలసిక్తమైన=నీటితోఁ దడిసిన, దుందుభి=నగారా.

తా. త్రిశిరుఁడు మూఁడు శిఖరముల కొండవలెనై రథమెక్కి-పోయి రామ భద్రుని మీఁద జోరున వర్షమువలె బాణములు గురియించి నీటఁదడిసిన నగారా ధ్వనివలె సింహనాదములు సేయఁగా రామభద్రుఁడును రారమ్మని తనవిల్లు గిర గిర ద్రిప్పుచు కఠిన బాణములు ధరించి.

చ. త్రిశిరుని వైచి నాతఁడును ♦ దీవ్రతరాగ్రహవృత్తి రేగినిఁ
దశరథు నాత్మ సూతికిని ♦ నాకవిరోధికి నద్భు తావహం

బళమితతీవ్రతం దగ మృగాధిపదంతిరణం బనంగ, నా
త్రిశిరుఁడు భల్లత్రయ మరీణగతిన్ నృపుఫాలభాగముల్. ౪౮

తీవ్రతర + ఆగ్రహ + వృత్తి = మిక్కిలితీవ్రమైన కోపముయొక్క వ్యాపారముచే, నాకివిరోధి = దేవశత్రువగు త్రిశిరునకు, ఆత్మసూతికిన్=కుమారునకు, అద్భుతావహంబు = ఆశ్చర్యకరమైనయుద్ధము, ఆశమితతీవ్రతన్ = అణఁగని తీవ్రత్వముచే, మృగాధిపదంతిరణంబు = సింహమునకు నేనుఁగునకు జగిగిన యుద్ధము, ఈయువమానము రామత్రిశిరుల బలతారతమ్యమును దెలుపుటేగాక జయము రామచంద్రునకే సిద్ధమనియుఁ దెలుపుచున్నది. భల్లత్రయముల్ = మూఁడు బాణములను, అరీణరీతిన్ = నూటిగా, ఫాలభాగముల్ = నొసటి ప్రదేశమును.

తా. త్రిశిరుఁడుమీఁద వేయఁగా నతఁడును మిగులఁగోపించి విజృంభింపఁగా రామభద్రునకు రాక్షసునకు యుడుగని వేగమున నద్భుతమైనయుద్ధము సింహమునకు నేనుఁగునకువలె జరిగెను. అప్పుడు త్రిశిరుఁడు మూఁడు బాణములను రామభద్రునినొసట నాటునట్లు వైచెను.

ఉ. క్రుచ్చినఁ గోప మెత్తి రఘు కుంజరుఁ డిట్లను రాక్షసాధమా
మెచ్చితి నిన్ను శూరుఁడవు మెత్తనిపూవులువోలె బాణముల్
గ్రుచ్చితి నాలలాటమునఁ గొమ్మిదె మచ్చరపాలి యుంచుఁ బెం
పచ్చపడంగ వాని యుర మందు శరంబులు నాలుగుం బదిన్. ౪౯

తా. ఇట్లు త్రిశిరుఁడు నొసట నాట బాణములు వేయఁగా రామభద్రుఁడు కోపించి యోరి నీచరాక్షసుఁడా, నిన్ను శూరుఁడవని మెచ్చితిని. (ఇది పరిహాసవచనము) మెత్తనిపూవులు వేసినట్లు బాణములు నానొసట నాట వేసితివి ఇదిగో నా బాణములను గ్రహింపుము అని పదునాల్గు బాణములను వాని యొమ్మునందు.

ఉ. నాటఁగ వైచి గుఱ్ఱములఁ నాల్గిట నూతుని నెక్కటిం బొ
క్కేటునఁ డెక్కి యుం దునిమి పృథ్వికి దాటుచు శూటువక్ష మా
స్ఫోటనుఁగాఁగ దీవ్రశర పూగము వైచిన వీతచేష్టుఁ డై
పోటఱి చచ్చి నేఁ బడియె బూర్వనికృత్తనిజోత్తమాంగుఁడై. ౫౦

నిశాటు = రాక్షసునియొక్క, ఆస్ఫోటముగాఁగ = పగులునట్లు, తీవ్రశర పూగము = తీక్ష్ణమైన బాణసమూహమును, వీతచేష్టుఁడై = చేష్ట లుడిగినవాఁడై, పోటఱి = శక్తిహీనుఁడై, పూర్వ = ముందే, నికృత్త = నఱకఁబడిన, నిజ = తనయొక్క, ఉత్తమాంగుఁడై = శిరస్సుగలవాఁడై.

తా. నాటునట్లు వేసి గుఱ్ఱముల నాలుగు బాణములచేతను, సారథి నొకమిడింటను, ఒక్కదెబ్బతో రెక్కిసును ద్రుంచి భూమిమీఁదికి దుముకఁబోవు రాక్ష

సుని వక్షము చీలునట్లు తీవ్రబాణము వైచిన పౌరుషహీనుఁడై చేష్ట లుడిగి ఖండింపఁబడిన శిరస్సుగలవాఁడై నేలఁబడెను.

ఉ. ఆతనిపాటుఁ గన్గొని ఖ ♦ రాశ్రయసేవక రాక్షసుల్ మహా
భీతిని బాతి రెల్లయెడ ♦ బెబ్బులిఁ జూచినలేళ్ళ వోలె నా
భీతుల నెల్ల ద్రిప్పికొని ♦ పేరలుక్క ఖరుఁ డిందు రాహున
ట్లాతతలీల నాదశర ♦థాధిసహంబను మారొక్కనం జనెన్. ౪౨

భీతులన్ = భయపడినవారిని, పేరలుక్క = పెద్దకోపముతో, పేర్వాదుల లుగాగమము విభాషనగుఁ గావున నిచట టుగాగమము లేదు. ఇందున్ = చంద్రుని, ఉభయసేనలయందు మువ్వురుతప్పఁ దక్కినయందఱుఁ జచ్చినట్లు ౪౨-వ పద్యమునఁ జెప్పబడెను. ఇచ్చటఁ గొందఱు శేషించినట్లు చెప్పఁబడినది. వీరెవ్వరు ?

౪౨-వ పద్యమున యుద్ధమునకై వచ్చిన వారిలో నని చెప్పఁబడెను. యుద్ధమునకై వచ్చినవారు పదునాల్గు వేవురు. వీరందఱు జంపఁబడిరి, ౪౧౯-వ పద్యమునఁ జెప్పఁబడెను.

యుద్ధయాత్ర పోవునపుడు యుద్ధభటులకు సహాయులై బాణములు మోసి కొని పోవువారు లోనగుపరిచారకులు గొందఱు పోవుచుందురు ఇందుఁ జెప్పఁబడినవా రా తెగలోని వారు. రామభద్రుఁడు యుద్ధమునకై వచ్చిన వారిని మాత్రమే చంపెనుగాని వారి సేవకులను జంపినవాఁడు కాఁడు. కావునఁ యిచ్చట ఖరా శ్రయ సేవకరాక్షసులని చెప్పఁబడెను గాని యుద్ధభటులని చెప్పఁబడలేదు. కావు నఁ వీరిపై బాణము ప్రయోగించినట్లు చెప్పఁబడలేదు ఇదియుఁ దా సీతోపదేశము. దోషముచేయని వానిని జంపరాదు. ఒకఁడు దోషముచేసినను వాని దోషమునకై వానితోఁ గలసియున్న మాత్రమున నిర్దోషులను జంపరాదు. ఇచ్చట రామచంద్రునిచే నీ ధర్మమనుష్ఠింపఁబడెను.

తా. త్రిశిరుఁడు పడిపోవుటఁజూచి ఖరుని నాశయించియుండు సేవకులగు రాక్షసులు రామభద్రుఁ డిఁకఁ దమ్మును జంపునే యని మహాభయమున పెద్దపులిని జూచిన లేళ్ళవలె నాలుగు దిక్కులకుఁ బరువెత్తిరి. నేనుండఁగా మీకేమి ప్రాణ భయమని వారికి ధైర్యముచెప్పి వారినందఱఁ బిలుచుకొనివచ్చి సిందుకోపమున ఖరుఁడు చంద్రునిమీఁదికి రాహువుపోవునట్లు పోయెను.

—♦ ౨౮-వ సర్గము. ఖరుఁడు శ్రీరామునితో రణం బొనర్చుట, ♦—

సీ. అని దూషణత్రిశి ♦ రాదుల గతిఁ జూచి, గుండె ఝల్లనఁగ ఖ ♦ రుం డి దేమి
విక్రమం బపుర దో ♦ ర్విక్రమవంతులఁ, బదులాల్లువేవురఁ ♦ బ్రధితబలులఁ

త్రిశిరుని దూషణుఁ ♦ త్రిక్కక ఖండించె, రాముఁ డెక్కటి నేమి ♦ భీమబలము!
కానిమ్మనుచూచెదఁ ♦ గాక యం చింద్రుని, సముచిమారొక్కనిం చం♦దంబుదోఁప

తే. గవిసి యాశీవిషోపమ♦కాండములను, గుప్పగూరలుగా వైచి♦గుణము మీటు
చన్త్రశస్త్రకళాదిసా♦మర్థ్య మెల్లఁ, బ్రకటితంబుగఁ జలిపెను ♦ రణము ఖరుఁడు.

అనిన్ = యుద్ధమందు, ఝల్లనఁగన్ = ఇది యనుకరణపదము గావున వర్ణచతుర్థాక్షరము గలదయ్యెను. ఋ ఋూ ఌ ౠ విసర్గ వర్ణము గ్ల ఇ + శమలు. తన్నామాన్యదేశ్యానుకరణంబులఁగూడి యాంధ్రభాషంజొచ్చు ను. వ్యా. సంజ్ఞా ౧౭ సూ.

దోర్విక్రమవంతుఁడ్ = భుజబలము పరాక్రమముగల వాడని. ప్రథిత బలుఁడ్ = ప్రసిద్ధులైన బలశాలురను, త్రిక్కక = తప్పక, ఎక్కటి = అసహాయుఁడై. నముచి = ఒకానొకరాక్షసుఁడు, ఆశీవిషోపమ = పాములతో సమానములైన, కాండములను = బాణములను, గుప్పగూరలుగాఁ = కుప్పలుపడునట్లు, గుణము = అల్లెత్రాడు.

తా. యుద్ధమునందు దూషణుఁడు త్రిశిరుఁడు చచ్చుటంజూచి గుండె ఝల్లుమన ఖరుఁ డిట్టులనుకొనెను: 'అహా! యదియేమి విక్రమము? ఔరా? ప్రసిద్ధికెక్కిన బలశాలులను బదునాలుగువేలమందిని, దూషణుని త్రిశిరుని నొక్కనిన్నైన నదలక యొంటరిగాఁడైన రాముఁడు ఖండించెను. ఏమి భయంకరబలము! నేనొక్కఁడను వీనికి లక్ష్యమా? అయినను గానిమ్ము చూచెదనుగాక' అని యుల్లమునకు సముచితంబయినట్లు కవిసిపాపమునకు ఘోరములైన బాణములను కుప్పలు కుప్పలుగాఁ బ్రయోగించి వారి మీటుచు తన యస్త్రశస్త్ర విద్యాపాండిత్యమంతయు వెల్లడియగునట్లు ఖరుఁడు యుద్ధముచేసెను.

మ. సకలాశాపరిపూరణంబుగ మహా♦శస్త్రాస్త్రసంతానముల్
భ్రుకుటీభంగముతోడ రాముపయిఁ జో♦ప్పం దప్పనీ కేసిన
వికలత్వం బొకయింత లేక నిజదో♦ర్విక్రాంతి దీపింప సా
యకముల్ దుర్విషహస్ఫులింగ చటుల♦వ్యాపారముల్ గ్రక్కుచున్. ర-౭-

సకల + ఆశా + పరిపూరణంబుగన్ = సమస్తదిక్కులు నింపునట్లు, మహా శస్త్రాస్త్రసంతానముల్ = గొప్పశస్త్రములయు నస్త్రములయు సమూహములు, భ్రుకుటీభంగముతోడ = బొమముడితో, వికలత్వంబు = నిబ్బరములేమి, నిజ = తన, దోర్ = భుజముల, విక్రాంతి = పరాక్రమము, దీపింపన్ = వెలుగఁగా, సాయకముల్ = బాణములు, దుర్విషహ = సైఁపరాని, స్ఫులింగ = మిణుఁగురులుగల, చటులవ్యాపారముల్ = వేగములగల మనస్సుగలవి.

తా. ఖరుఁడు కోపముచే కనుబొమలు ముడివైచి గను స్థదిక్కులు నిండు నట్లు గొప్ప యస్త్రములఁయు శస్త్రములయు సమూహములను రామభద్రుఁడు కొంచెమైన మనస్సు చెదరనీక తన భుజపరాక్రమము ప్రకాశించునట్లు లోరుపరాని మిణుఁగురులుగలవియు మహావేగముతోఁ బోవునవియునగు బాణములను జాగు లేక.

శా. ఆకాశం బవకాశశూన్యముగ నే ♦ యఁ బాణజాలావృతుం
డై కానంబడఁ డయ్యె సూర్యుఁ డటు ల♦న్యోన్యప్రభూతార్థు లై
మ్మోకాఁతుం డనురాధినేత వెనఁగఁ ♦ శాతాశుగాళిఁ ఖరుం
డాకొసల్యతనూజు నొంచె సృణి మ♦త్తానేకపంబుంబలెఁ. ౪౩౦

అవకాశశూన్యముగఁ = ఎడములేకుండునట్లు, బాణజాల + ఆవృతుండై = బాణసమూహములచేఁ గప్పఁబడినవాఁడై, అన్యోన్యప్రభూతార్థులై = ఒండొరులను గొట్టు కోరికగలవారై, శాతాశుగాళిఁ = పదునైన బాణముల వరుసచే, సృణిఁ = అంకుశముచే, మత్త = మదించిన, అనేకపంబుంబలెఁ = ఏనుఁగునువలె.

తా. ఆకాశమున సందులేకట్లు వేయఁగా నాబాణముల సమూహముచే నావరింపఁబడినవాఁడై సూర్యుఁడు కానరాఁడయ్యె. ఆప్రకార మొకరినొకరు కొట్ట వలయునను కోరికతో రామభద్రుఁడు ఖరుఁడు యుద్ధము సేయునెడ మదించిన యేనుఁగును నంకుశముతోఁ బొడిచినట్లు ఖరుఁడు పదునైన బాణముల వరుసలచే రామభద్రు నొప్పించెను.

ఉ. నొంచి యుగావసానశమ♦నుం దలఁపించుచు నిల్చి ఘోర రా
క్షించరకోటితోడఁ గడుఁ♦దీవ్రత నీతఁడు పోరి పోరి తా
నించుక డయ్యఁడై యనుచు ♦ నొంచె, మృగేంద్రపరాక్రముఁ ఖరుఁ
గాంచె నరేంద్రుఁ డల్పమృ♦గంబును సింహము చూచుకైవడిఁ. ౪౩౧

యుగావసానశమనుఁ = ప్రలయకాలమందలి యమధర్మరాజును, తలపించుచుఁ = జ్ఞప్తికిఁదెచ్చుచు, ఘోరరాక్షించరకోటితోడఁ = భయంకరులైన రాక్షసుల సమూహముతో, కడుఁ దీవ్రతఁ = మిక్కిలియధికముగ, పోరిపోరి = ఎంతోయుద్ధముచేసి, ఇంచుక = కొంచెమైనను, డయ్యఁడై = అలసట చెందిన వాఁడుగాఁడై, మృగేంద్రపరాక్రముఁ = సింహపరాక్రమునిఁ, కైవడిఁ = విధముగ.

తా. ఈ ప్రకారము నొప్పించి ప్రలయకాలయమునిఁ దలఁపునకుఁ దెచ్చు నట్లు నిలిచి భయంకరులైన యిందఱు రాక్షసుల గుంపుతో నెంతో యుద్ధము చేసియుఁ గొంచెమైన నీసింహవిక్రముఁ డలయకున్నాఁడే యేమి యీయనబల మని యాలోచించెను. రామభద్రుఁడును వాని సింహ మొక యల్పమృగమును

జూచినట్లు చూచెనేకాని వాఁ డొకబలవంతుఁ డగు రాక్షసుఁడని తలంచిన వాఁడును గాఁడు.

క. క్రించుఁడు భాస్కరసన్నిభ, కాంచనరథతలమునందుఁ ♦ గాండాసనముం
బంచద్గతిఁ ద్రిప్పుచుఁ బా, శాంచితకరశమనుభంగి ♦ నవనిపుఁ గదిసెన్. ౪౩౨

క్రించుఁడు = అల్పుఁడగు ఖరుఁడు, భాస్కరి = సూర్యునితో, సన్నిభ = సమానమైన, కాంచనరథతలమునందు = బంగారు తేరియందు, కాండాసనమున్ = వింటిని, కాండ + ఆసనము = బాణములను జిమ్ముసాది, చంచత్ + గతిన్ = గిరగిర తిరుగువిధముగా, పాశాంచితకర = పాశముచేఁ బ్రకాశించు హస్తముగల, శమనుభంగిన్ = యమునివలె, అవనిపున్ = రాజును, కదిసెన్ = సమీపించెను.

తా. అల్పుఁడైన ఖరుఁడు సూర్యునివలెఁ బ్రకాశించు బంగారుతేరిపైనుండి గిరగిర వింటిని ద్రిప్పుచు పాశమును చేత ధరించిన యమునివలె రామభద్రు సమీపించి,

—♦ ఖరుఁడు శ్రీరామకవచంబు భేదించుట. ♦—

చ. వనదహనంబు డాయుశల ♦ భం బన రామునిఁ డాఁకి విల్లు చ
య్యనఁ గరలాఘవంబు మెఱు ♦ యన్ దృఢముష్టితలంబు వ్రయ్యఁగా
సునిశితబాణముల్ వఱపి ♦ సూర్యనికాశకలంబసప్తకం
బున రఘువీరుకంకటము ♦ భూమివయిం బడ నేసెఁ దీవ్రుఁడై. ౪౩౩

వనదహనంబున్ = కారుచిచ్చును, డాయు = సమీపించు, శలభంబున్ = మిడుతయనునట్లు, సూర్యనికాశ = సూర్యునితోసమానమైన, కలంబస = ఏడుబాణములతో, కంకటము = కవచము, తీవ్రుఁడై = వేగముగలవాఁడై.

తా. కాఱుచిచ్చును సమీపించు మిడుతవలె రామునిఁ డాఁకి తన హస్తలాఘవము మెఱయునట్లు రామభద్రుఁడు పట్టినవిల్లు, వింటిని పట్టుకొన్న పిడికిలి చీలునట్లుగా కఱుకుములుకులఁ బ్రయోగించి, సూర్యునితోసమానమైనకాంతిగల యేడు బాణములచే రామభద్రుని కవచము నేలమీఁదఁ బడునట్లు వేగముగఁగొట్టెను.

చ. కవచము నేలఁ గూల్చి లయ ♦ కాలభయంకరగర్జలట్టిభూ
రవముల నించుచున్ శితశ ♦ రంబు లసంఖ్యముగాఁగఁ గప్పి భూ
ధవుఁడు ఖరారి శర ♦ తాడితుఁ డై గతధూమసహ్నినా
మివుల వెలింగె భీమగస ♦ మీక్షితలంబున కోపదీప్తుఁ డై. ౪౩౪

లయకాల = ప్రలయమందలియమునివలె, భయంకరమైన, గర్జలట్టి = సింహనాదములవంటి, ఆరవములన్ = ధ్వనులను, శర = బాణములచే, తాడితుఁడై = కొట్టఁబడినవాఁడై, గతధూమ = పోయినపొగగల, పొగలేని వహ్నినా =

ఆగ్నియో యనునట్లు, మిపుల = మిక్కిలి, రోషదిప్తుడై = కోపముచే మండుచున్న వాడై, భీషణసమీకతలంబునన్ = భయంకరమైన యుద్ధప్రదేశమందు, వెలిగెన్ = ప్రకాశించెను.

తా. ఇట్లు ఖరుడు రామభద్రుని శివచము నేలబడఁ గొట్టి ప్రలయకాల మందలి యముని సింహనాదములవంటి సింహనాదములు గావించుచు పదునుగల బాణములు లెక్కలేక గురియింపఁగా రామభద్రుఁడును రాక్షసునిబాణములచేఁ గొట్టఁబడి పోగలేనిమాటవలె రోషముచే మండుచు భయంకరమగు యుద్ధభూమి యందుఁ బ్రకాశించెను.

ఉ. కోపము రూపము గొనిన ♦ కోపున నాతెసి రూపుమాపఁగా
నేపున సస్యచాపము ము ♦ నీశ్వరదత్తము వైష్ణవం బనీ
తాపతి పూని గోపముల ♦ దారుణరీతి ఖరధ్వజంబు ధా
త్రీపతితంబుఁ జేయు నది ♦ ద్రెళ్ళె సురాజ్ఞను సూర్యుఁడోయనన్. ౨౩౫

కోపున్ = విధముగ, ముసీశ్వరదత్తము = అగస్త్యునిచే నీయఁబడిన వైష్ణవ ధనుస్సును, కోపములన్ = బాణములను, ధాత్రీపతితంబున్ = నేలఁబడినది.

తా. కోపము రూపము ధరించినట్లయి యతని జంపుటకుఁగాను అగస్త్యుఁ డిచ్చిన వైష్ణవధనుస్సును దీసికొని రామభద్రుఁడు బాణముల సంధించి ఖరుని ధ్వజము విఱిగి నేలఁబడునట్లు కొట్టఁగా నది దేవతలశాపముచేఁ బడు సూర్యునివలెఁ బడెను.

ఉ. సంగరమర్మకోవిదుఁడు ♦ శాతశరంబుల రామచంద్రు–ను
ర్మాంగము లోలి దూఁటఁ బ్రద ♦ రాగ్ర్యచతుష్కము వైచి రక్తసి
క్తాంగుఁడఁజేయ, మూర్ధమును ♦ నాయతిబాహు లురంబు నాటఁగా
రింగునఁ గ్రుచ్చె దానొకట ♦ రెంటను మూఁటను రాముఁ డాఖగున్. ౨౩౬

సంగరమర్మకోవిదుఁడు = యుద్ధరహస్యములందుఁ బండితుఁడు, శాతశరంబుల్ = పదునైనబాణములచే, మర్మాంగములు = ఆయువుపట్టులు, ఓలి = వరుసగా, దూఁటన్ = పొడుచునట్లు, ప్రదరాగ్ర్యచతుష్కము = నాలుగు మేలిబాణములను, రక్తసిక్తాంగుఁడన్ = నెత్తుటఁ దడిసిన దేహముగల వాఁడని, మూర్ధము = శిరస్సు.

తా. యుద్ధరహస్యము దెలిసిన ఖరుఁడు నాలుగు పదునుగల బాణములచే రామభద్రుని యాయువుపట్టులు పొడుచునట్లులేసి నెత్తుటఁదడిసిన దేహముగలవాఁడనిగాఁ జేయఁగా నాయనయు నొక బాణమును శిరస్సునందు, రెండు బాణములను బాహువులందు, మూఁడుబాణములు వక్షస్థలమునందు నాటనేసెను.

చ. ఉఱక విభుండు వెడిమురఁ ద్రయోదశ బాణములూని వైరిపై
ఎఱిగ నొకింటఁ గాడియు హతాయుధుల నాల్గిట నూతు నొక్కటన్
బిఱుసన మూఁటిచే నొగయు ! వేగమ యశ్వము రెంటఁ ద్రుంచి వ్ర
చ్చఱ సవలీల బాణ యుతి వాహనముఁ ద్రెంచెను ద్వాదశంబునన్. ౮౩౭

ఉఱక = లక్ష్యము చేయక, త్రయోదశ బాణములు = పదుమూఁడు బాణములు, పై పు + అఱిగన్ = విజృంభణ మణఁగునట్లు, వ్రచ్చఱన్ = శీఘ్రముగ, అవలీల = సునాయాసముగ, బాణయుతచాపమున్ = బాణములతోఁగూడియుండిన వింటిని, ద్వాదశంబునన్ = పండ్రెండవదానిచే.

తా. ఖరుఁడు వేయు బాణములను లక్ష్యపెట్టక రామభద్రుఁడు పదుమూఁడు బాణములు సంధించి శత్రుపు విజృంభణ మణఁగునట్లు ఒకదానితో కాఁడియు, నాలుగింటిచే గుఱ్ఱములను, నారది నొక్కదానిచేతను, మూఁడు బాణములచే నొగయు, ధనుస్సును రెండింటిచేతను, బాణముతోడి వింటిని పండ్రెండవబాణమునను ద్రుంచెను.

క. పతి వెండియుఁ బదుమూఁడవ, శితశరమున ఖరుని మేను ♦ చీల్చిన సతఁడున్
హతసారథి హతహయుఁడై, క్షితికిని లంఘించి గదను ♦ గేలం గొనుచున్. ౮౩౮

తా. పదునగుపదమూఁడవ బాణముచే ఖరుని దేహము చీల్చునట్లు వేయఁగా సతఁడు చంపఁబడిన సారథియు గుఱ్ఱములు గలవాఁడై చేత గద తీసికొని భూమి మీఁదికి దాఁటెను.

క. అమ్మతి సుగుకౌసల్యా ప్రోద్భవుచారిత్రమునకుఁ ♦ పుష్కరవీథిన్
ముద్భారంబునఁ బొదలుచు, సద్భావముతోడఁ బూజ ♦ సలిపిరి వేల్పుల్. ౮౩౯

కౌసల్యాప్రోద్భవు = కౌసల్య కుమారుడగు రామభద్రుని, పుష్కరవీథిన్ = ఆకాశమార్గంబున, ముత్ + భారంబునన్ = సంతోషాతిశయముచే, సద్భావముతోడన్ = మంచి తలంపుతో, వేల్పుల్ = దేవతలు

—♦ ౭౯-వ సర్గము. ఖరుని శ్రీరాముఁడు నిందించుట. ♦—

చ. గద గొని నిల్చియున్న ఖరుఁ ♦ గాంచి ధరాతనయాధవుం డనున్
హృదయపుగ హృద్వ్రణంబులఁగ♦నిష్ఠురవాక్కుల రాక్షసాధమా !
గొదగొని తేరులన్ హరులుఁ♦గు జరమిల్ పొలుపార గర్వి వై
ఖుదయత లోకదూష్య మగ♦నాఁటిచేతలు చేసి తిస్సిరో. ౮౪౦

హృద్వ్రణంబులు=హృదయమునఁ బుండువంటివి, గొడగొని = అతిశయించి, ఆఱడిచేతలన్ = చెడ్డకార్యములను, ఇస్సిరో = చీచీ, కుంజరములు = ఏనుఁగులు,

లోకదూష్యము = జనులచే నిందింపఁబడునది; ధరణీతనయావిభుండనుటచే సీతాదేవి రక్షణ ప్రధానకార్య మని చెప్పిన మాటలు స్మరించినవాఁడని భావము.

ఈ ఘోరయుద్ధమందు మాటల కెడములేకున్నను గర్వకారణములగు సర్వము, సేనయు, నాయుధములు సమయుటచే నిప్పుడైనఁ దెలివి తెచ్చుకొని బాగుపడునేమో రక్షింతమను నుద్దేశ్యముతో భయము భయము దోఁప రామభద్రుఁడు ఖరునితోఁ జెప్పుచున్నాఁడు-౨౮౫ వఱకు నీతిని బోధించునవి; ఆవల భీతిని కలఁగించునవి. ఇవియే యీ సన్నివేశమందు చ్యుతసంస్థాని, నిష్ఠుర వాక్యములని చెప్పఁబడెను.

తా. చేత గద బట్టుకొని నిలిచియుండు ఖరుని జూచి సీతాపతి మెత్తని మాటలచేతను హృదయమునఁ బుండుపంటి కఠినవాక్కులచేతను సట్లనెను. ఓరీ! నీచరాక్షసుడా! విస్తారముగ గర్వములు, గుజ్జితములు, వీనుఁగు లుండుటచే గర్వించినవాఁడవై, దయలేనివాఁడవై లోకులు నిందించు చెడ్డపనులు చేసితివి. ఛీ, ఛీ.

క. తాపముఁ గూర్చుచు జనులకుఁ, బాపంబులఁ జేయువాఁడు ♦ పరమేశ్వరుఁ డో
బ్రాపించుఁ గీడుఁ దప్పక, పాపాత్మా! నీవిధంబుఁ ♦ బలుకఁగ నేలా. ౨౨౧

తా. జనులకు బాధ కలిగించుపాపకార్యములను జేయువాఁడు పరమేశ్వరుఁడైనను దప్పక కీడులకుఁ బాలుపడును. పాపీ! ఇఁక నీవసఁగా నింతవాఁడవు?

చ. భువనవిరుద్ధ మైనపనిఁ ♦ బూని యొనర్చు దుష్టచిత్తుఁ డై
పొరుగున సంచరించుఖలు ♦ పొం గణఁగింపఁగఁ జూతు రెల్లరున్
భవనసమాగతోగ్రఫణి ♦ భంగిని; ధూర్తుస్వలోభకామసం
భవకలుషంబులం జెడును ♦ బ్రాహ్మణి దా వడగండ్లచే బలెన్. ౨౨౨

భువనవిరుద్ధము = లోకమునకు విరోధమైనది, పొంగు = గర్వము, భవనసమాగతి = ఇంటిలోఁజేరిన; ఫణిభంగిని = పామువలె, ధూర్తు = దుష్టుఁడు; వృద్ధ, నీచ, మూర్ఖ, ధూర్త, గృహస్థ చార్వాకశబ్దములకు ప్రథమావిభక్తి ప్రత్యయము "డు" లోపము రూపములుగలవు. ఇవి ఉకారాంతము లగును; ధూర్తుఁడు, ధూర్తు రెండును సాధురూపంబులే. స్వలోభకామ = తనలోభము కామముచే, సంభవ = పుట్టిన, కలుషంబులన్ = పాపములచే, బ్రాహ్మణి = వలికండ్లపాము.

తా. ఇంటిలోఁజేరిన పామును జంపుటకు నెట్లు జనములు యత్నము చేయుదురో యట్టులే లోకమునకుఁ గీడు కలిగించు కార్యములను జేయుచు చెడ్డ మనస్సు గలవాఁడై గర్వమై తిరుగు దుష్టుని గర్వ మణఁగింప లోకు లెల్లరు సాధువు లసాధువులుకూడఁ బ్రయత్నింతురు. దుష్టుఁడు, తా నొకరికి నీయఁ రా దనులోభగుణము

చేతను సరులది తనకు రావలయు ననుకాముచేతను కలిగినపాపములచే నలి కండ్లపాము పడగండ్లను దిసి చచ్చినట్లు చెపును.

ఉ. ఏమిఫలంబుఁ బొందెదవొ ♦ హీనసిశాటుఁడ! దండకాటవీ
భూమిఁ జరించుసాధుమునిఁ ♦ పుంగపులక్ వరధర్మనిష్ఠులక్
హామికఁ జంపి చంపి; కలు♦పాత్మ్యసంపద శీర్ణమూల మా
భూమిరుహంబుభంగి నిలఁ♦బోవదు దీర్ఘముగా దురాత్మకా. ౨౨౩

హీనసిశాటుఁడ = నీచరాక్షసుఁడా! హామికఁ=గర్వముచే, శీర్ణమూలము = వేరు తెగినది, భూమిరుహము = చెట్టు, దీర్ఘముగా = చిరకాలము.

తా. నేనేమి పాపము చేసితిని నేను పాపము చేసియుండిన నాకీసంపద యెట్లు వచ్చును? అందువేమో. ఓరీ నీచరాక్షసా! దండకారణ్యముసందు సంచరించు మునిశ్రేష్ఠులను గొప్ప ధర్మమునందు నిలుకడగలవారిని యీకారణముచే బలుల కెవ్వరికి నేబాధయుఁ గలిగింపని సాధువులను నీయిష్టము ప్రకారము గర్వించి చంపితివి కదా. దానిఫలన నేమి మేలు గలుగునని తలఁచితివి? సాధారణముగ నీజన్మమునఁ జేసిన పుణ్యపాప ఫలము లీజన్మమందే యనుభవమునకు రాఁపు. పోయిన జన్మములందుఁ జేసిన పుణ్యమువలన నీజన్మమున సంపద గలుగును. అయిన నేమి లాభము? పుణ్యముచేతఁగదా మన కైశ్వర్యము గలిగెనను జ్ఞానము లేక మదముచే భావములు చేయువారి సంపద వేరుచెడిన చెట్టువలె దీర్ఘకాలము నిలువదు. త్వరలోనే నశించును. అట్టులే పోయిన జన్మమున నీవు చేసిన పుణ్యఫలము తీఱినది. పాపఫల మనుభవించుకాలము వచ్చినది.

క. ఋతువులు సమకూరినచో, స్త్రీజనము తరుపూలు పూచు♦చెలువున సరుఁ డు
ద్ధతిఁ జేసినయఘములఫల, మతఁడ యపశ్యంబునొందు♦నయ్యయి వేళ్ళ. ౨౨౪

స్త్రీజనము = చెట్టు.

తా. విత్తనము నాటఁగానే పూలు వండ్లు చేతికి రానట్లు పాపముచేసిన వెంటనే పాపఫలము రాదు. చెట్లు ఋతువులు ప్రాప్తించినపుడు గదా పూలు పూచును. అట్టులే మనుష్యుఁడు తానుజేసిన పాపఫలము దానికాలము వచ్చినపుడు తప్పక యనుభవించును.

క. విసమును గూడినయన్నము, గ్రసియించినవానిపగిదిఁ♦గలుషఫలము లౌ
దొసఁగులు పాపాత్ముం డెటు, వెసఁగుడుచుం; బాపఫలము♦ వృథపో దెపుడుఁ.

గ్రసియించిన = తినిన, దొసఁగులు = కీడులు, వెసఁ = శీఘ్రముగా.

తా. విసముతోఁ గలసిన యన్నము దినినచోఁ దప్పక కీడెట్లు కలుగునో

యట్లులే పాపఫలములయిన కీడులను శీఘ్రమునందే యేవిధముగనైన మనుష్యుడనుభవించుననుగాని తప్పదు.

ఆ. పాప మాచరించు ♦ పాపాత్ములకు భువ, నాహితార్థులైన ♦ యట్టిఖలుల
సంహరించుటకును ♦ జననాథుచేనాజ్ఞ, బొందివచ్చినాఁడఁ ♦ బోలసుదండి. ౨౨౬

భువనాహితార్థులు = జనులకుఁ గీడుచేయఁగోరువారలు, ఖలులన్ = దుష్టులను, పోలసుదండి = మూఁగసభటుకుఁడ.

తా. పాపకార్యములుచేయు పాపాత్ములను లోకమునకుఁ గీడుచేయఁదలఁచు దుష్టులను జంపుటకై రాజాజ్ఞగొని, రాక్షసుఁడు వచ్చితిని.

"కుమతులకుం గర్తయగుచుఁ గోపింపంగా ! నమితాజ్ఞాపుణ్యుఁడగు ! శమునుండా వీఁడు నేఁడు జగములకెల్లన్" అన్నట్లు లోకములోని పాపాత్ముల దండించుటకు నీ వేమి యమధర్మరాజవా ? మే మెట్లుండిన నీ కేమి ? అదువేమో. పరలోకమున దండించువాఁడు యముఁడైనచో నీలోకమునఁ బాపులదండించువాఁడు రాజు. కావున నేను బాపాత్ముల దండింప రాజాజ్ఞ గొని వచ్చితిని.

రాజపుత్రమ్ము నీవు జనరాజికి, వన్యమృగాళి కయ్యెదన్ రాజను దండకాటవికి గ్రక్కునఁ, బోయెదఁ బొమ్ము వీటికిన్. అను (ఆయోధ్య ౨౨-౩౭ పద్యము) వాక్య మిచ్చట స్మరణీయము. ఇంతవఱకు సయముగఁజెప్పి వానియందు మిత్రని పాటుగానక యిక భయముచేసైన మంచిమార్గమునకు వచ్చునేమో యని కఠిన ముగఁ జెప్పుచున్నాఁడు.

ఉ. పాములు పుట్టలోనికిని ♦ బాతెఱుఁగంగి మదీయమార్గణ
స్తోమము నీశరీరమునఁ ♦ దూఱి నినున్ సహసైన్యమిత్రుఁగా
నీమనుచంపినట్టివ్రత ♦ నిష్ఠులవెంబడిఁ గాపు పుచ్చురా
నీమెయి కండగర్వమును ♦ నేఁడిటఁ జూపర చూతు రాక్షసా. ౨౨౭

మదీయ = నాయొక్క, మార్గణ = బాణముల, స్తోమము = సమూహము.

తా. పుట్టలోకిఁ బాములు పోవు విధముగ నా బాణసమూహము నీ శరీరమునఁ దూఱి నిన్ను నీ సైనికులతోడను, మిత్రులతోడను, ముందు నీవు చంపిన ఋషుల వెంటఁ గాపు పోనఁజేయును. నీ దేహమునఁ గండగర్వ మెంతయున్నదో యంతయు నిప్పుడే చూపుము చూచెదను.

ఇటువంటి దుష్టరాక్షసులు పుణ్యాత్ములైన మనుజులపాలి లోకమునకే పోదురా ?

"న్యాయవిహీనపురుషులకే, సామ్యమండల భేధినో, పరివ్రాద్యోగయుక్త శ్చ రణేచేవాభిముఖో హతః," అన్నట్లు యుద్ధమున వెనుకంజవెట్టక యభిముఖుడై చచ్చిన వీరునకు స్వర్గసుఖములు. ఇది సర్వవీరసామాన్యము. ఇక శ్రీరామునిచే యుద్ధమునఁ జచ్చినవారికి స్వర్గాపవర్గాదులో మోక్షప్రాప్తియుఁ గలుగును. మరణ కాలమున భగవద్ధ్యానము, భగవత్ప్రాప్తి గలవారికి సరకేల వచ్చును? కావున రాక్షసధ్యానమున రాక్షసచింతచే రాక్షసులచేతఁ జచ్చినమునులకంటె వీరికే గొప్ప ఫలము కలదు. కావుననే స్కాందమున "రామద్వాసిశచా భ్రాత్రేర్మర్మ్మ సుతా డితాః రామమాసాద్యసమరే సాయుజ్యపదవీ గతాః" యని రాక్షసులకు సాయుజ్యము వచ్చినట్లు చెప్పబడెను.

"యం యం వాపిస్మరన్ భావం త్యజత్యంతే కళేబరమ్
తం తమేవైతి కౌంతేయ సదా మద్భావితః" భ. గీ. ౮.

ఈ విషయమున శ్రీ భాగవతంబున

కం. వైరానుబంధసంబున
జేరిన చందమునవిష్ణుఁ జిరతరభక్తిన్
జేరఁగరాడని తోఁచెను
నారాయణభక్తియుక్తి నా చిత్తమునన్.

అను నారదసూక్తి స్మరణీయము.

పరమభక్తివలెఁ బరమవైరము వాయుజ్యము కల్పించును. "వీనకేనా వ్యుపాయేన మనఃకృష్ణే నివేశయే" త్తని యే యుపాయముచేతనైన సరియె మనస్సు భగవంతుఁడు నిలుపుట ప్రధానము. ఈ యుద్ధమునఁ జచ్చిన పదునాలుగువేల రాక్షసులకు సాయుజ్యము గలదా? లేదు. వీరికి శ్రీరామచంద్రమూర్తియందుఁ బరత్వబుద్ధిలేదు. తీవ్రధ్యానములేదు. యుద్ధమునఁ జచ్చినవారి విషయమై భారతంబున నిట్లు చెప్పఁబడినది.

హ్యేవ్తాని శరీరాణి హ్యాప్తేః పరమసంయుగే
దేవరాజసమూ లోకా తతాస్తే సత్యవిక్రమాః
యే త్వామాప్తేన మనసా మన్యన్త మితి భారత
యుధ్యమానా హతాః సంఖ్యే, గాంధర్వైః సహసంగతాః
యేచ సుగ్రీవభూమిష్ఠా, యాచమానాః పరాజ్ముఖాః
శస్త్రేణ నిధనం ప్రాప్తా గతాస్తే గహ్యకాస్థితి
పాత్యమానాః పరైర్ఘోరైతు హీయమానా సిరాయుధాః

హ్రీనిషేవా మహాత్మానః పరా నభిముఖారణే
ఛిద్యమానాః శరైః శస్త్రైః క్షత్రధర్మపరాయణా
హతాస్తే బ్రహ్మసదనం గతా వీరాః సువర్చసః॥

యుద్ధమందు శరీరములను సంతోషముతో శత్రువుల బాణాగ్నియందు హోమము చేసినవారికి నింద్రలోకము, మనస్సున సంతోషములేక చానబడిచేదే గనుక యుద్ధముచేయుద మని చేసి చచ్చినవారికి గంధర్వలోకము, సంగ్రామమందు వీపుచిమచునో పరాఙ్ముఖులయితిమో పోవుతలకి బాణములు తగిలి చచ్చినవారు గుహ్యలోకమునకు, క్షత్రధర్మమెఱిగి ఫలాపేక్షనుగుట యవమానకరి మని తలంచి శత్రువుల నెదిరించి నిరాయుధులై పోయి చంపబడినవారు బ్రహ్మలోకమునకుఁ బోదురు. అందియు కాని యందఱికిని సమానలోకము రాదు.

చ. నిరయము నొంద యుద్ధ ధర ♦ నిస్థలి మామక తీవ్రమార్గణో
త్కరములఁ గూలియున్న నిను ♦ గాఢముదాన విమానసుస్థితుల్
దురుసున నీవధించినవ్రతుల్ గనుగొందురు, తాటిపండుస
ప్పురుగ భవచ్చిరంబుఁ బడ ♦ వైచెద నీబల మింతొ చూపుమా. ౨౯౨

నిరయము = నరకబాధవంటిబాధ, మామక = నాయొక్క, తీవ్ర = పదునైన, మార్గణ = బాణముల, ఉత్కరములక = సమూహములచే, కూలియున్న = చచ్చిపడిన, గాఢముదాన = అత్యంతసంతోషముతో, విమానసుస్థితుల్ = విమానమందుఁ జక్కఁగా నున్నవారు, దురుసునక = దుష్టతనముచే, వ్రతుల్ = మునులు, ఇందు నిరయమనఁగా యమనరకముగాదు; బాణహతములచే గలుగు నరక బాధ వంటి బాధయని యర్థము. అటుగాకున్న మీఁది వద్యమునఁ జెప్పఁబడినది వ్యర్థమగును.

తా. యుద్ధరంగమందు నాబాణముల నేలఁగూలి బాధపడు నిన్నుఁ జూచి నీవు వధించిన మునులు ఆకాశమున విమానము లందున్నవారై మిగుల సంతోషముతోఁ జూతురు.

తాటిపండు నేలఁబడఁగొట్టినట్లు నీశరీరమును నేలఁబడఁగొట్టెదను. కావున నీబలమెంత యున్నదో దాని నంతయుఁ జూపుము. నీబలమంతయు నీవు చూపిన పిమ్మటనే నిన్నుఁ జంపెదను. బలమంతయుఁ జూపిన రాముఁడే మైమఱచి యుండునో యను భీతి నీకు నీవారికి లేకుండుటకు,

చ. అని తెను నాడు రామమను♦జాధిపుఁ గన్గొని కోపరక్తలో
చనుఁ డయి నవ్వి రాక్షసుఁడు ♦ చప్పిడిమూఁకను జంపినట్టినే

కనుఁగవ కానలేక కడు ♦ గర్వముఁ గ్ నిను నీవ మెచ్చుకో
ఘనత లభించునే? వినుఁ వికత్థనముల్ బలియుండు పల్కఁ నే? ౨౯౯

చప్పిడి = సారహీనమయినది, వికత్థనముల్ = తన్నుఁదాను బొగడుకొనుమాటలు, బలియుండు = బలవంతుఁడు.

తా. అని తన్ను నిష్ఠురములాడుచున్న రామభద్రునిఁ జూచి యవి తన మేలునకై చెప్పఁబడుచున్నవని తెలిసికొనలేని యాఖుఁడు యుద్ధమునందు సాధారణముగ నందఱిచేఁ జెప్పఁబడు బిభీషణోక్తులని (బెదరింపుమాటలని) తలఁచి కోపముచేఁ గన్ను లెఱ్ఱఁజేసి నవ్వి యిట్లనెను. ఓరీ! నిస్సారమైన యీ గుంపును జూపి నంతవే గర్వముచేఁ గన్నులు గానలేక మహాశూరుఁడ నని నిన్ను నీవు మెచ్చుకొనఁగానే గౌరవమువచ్చునా? బలవంతుఁడగువాఁడు తన్నుఁ దా మెచ్చుకొనునా?

ఘటోయొక యర్థము–నవ్వి = మహోత్సాహులుకూడ నొక్కొక్కసారి తమ యౌద్ధత్యతకుఁ దగనికార్యములు చేయుదురుకదా యని నవ్వి.

చప్పిడి...లభించునే = రామచంద్రా నీవు మహానుభావుఁడవు. భగవంతుఁడవు నీవు సంకల్పముచేతనే అనేకకోటి బ్రహ్మాండముల సృష్టింపఁగలవు. సంహరింపఁగలవు. అట్టి నీవీచమ్చుమాత్రులఁ గొందఱఁజంపి యదియొక గొప్ప కార్యమువఁ జెప్పెదవేల? అది నీయౌద్ధత్యతకుఁ దగినకార్యమా? నీవంటిబలిష్ఠుఁడు కూడ నాత్మస్తుతియను దోషమునకుఁ బాలుపడునా? నీ పరాక్రమము మమకారములు లేనివాఁడవే. ఈ యహంకారి మెందుండివచ్చెను. నిన్ను భయపెట్టుట కంచువా? నీవెవఁడవో నాకు వా స్తవము తెలియకుండినఁగదా నీకు భయపడుదును. నాశాప మోక్షణము చేయవచ్చిన విష్ణువవే. నామేలుకోరినచ్చిన నీకు భయపడుదునా? నన్ను భయముపెట్టి యింకను జీవింపఁజేసి శాపఫల మింకను ననుభవించుచు నీ పాపజన్మముసం దే యుండుమనెదవా? ఇట్టియభిప్రాయము నీకుఁదగునా?

నీ పౌరుషశాలి యౌ ♦ బలవంతుఁ డేయెడఁ, దాఁజెప్పనే స్వకృ ♦ త్యములఁ బొగడి
నీచులౌ ధారిణీ ♦ నేతలు నీయట్లు, రజ్జు లాడెదరు ని ♦ రర్థకముగ
దన మహాకులప్రసూ ♦ తత్వంబుఁ జాటుచు, ననవసరంబుగ ♦ మనుజుఁ డెవఁడు
మృత్యుకాలంబున ♦ మేగొనుఁ బొగడుకో! దర్పాగ్రమున నున్న ♦ దవానుమాడి క్-

తే. నిట్లు నిను నీవ పొగడుకోఁ ♦ బట్టి తెలిసె నీలఘుత్వంబు; గదఁగొని ♦ కేల నిలువ
ధాతుచితమ్ర ప్రకంప్యమా ♦ ధరణిధరము, చొప్పమైనున్న నన్నిటఁ ♦ జూడఁబోకు.

రజ్జులు = పొగడుకోలుమాటలు, నిరర్థకముగ = నిష్ప్రయోజనముగ, మహాకులప్రసూతత్వము = గొప్పవంశమునఁబుట్టుట, చాటుచున్ = ప్రకటించుచు,

అనవసరంబు = సమయముగానప్పుడు, దర్భాగ్రమునన్ = దర్భకొనయందు, దహనుమాడ్కిన్ = అగ్నివలె, లఘుత్వంబు = పలుచదనము, ధాతుచితము = ధాతువులతోఁగూడినది, అప్రకంప్యము = కదలింపరానిది, ధరణీధరము = కొండ, నీచులోధాన్యనీతులు = నీచు నీచుఁడవు రాజవుగావు, వారివలె మహాత్ముఁడవగు నీవేల నటించెదవు? మృత్యుకాలంబునన్ = శత్రువులకు మరణకాలము ప్రాప్తించినదని తెలిసియు వారియెదుట నెవఁడు తన్నుఁదాను బొగడుకొనును? అది నిష్ప్రయోజనకార్యముగదా. చచ్చెడివారియెదుటనా పౌరుషోక్తులు.

తా. మగతనముగల బలశాలి తన కార్యములను దాను జెప్పుకొనఁడు. నీచులురాజులే నీవలె నిష్ప్రయోజనముగ ప్యర్థభాషణము లాడుదురు. తాను గొప్పవంశమునఁ బుట్టితినని ప్రకటించుచు నసమర్థంబుగ నీవలె మరణము సమీపించినసమయంబునఁ దన్నుఁదాను బొగడుకొన నంగీకరించును. నిన్ను నీవు పొగడుకొనఁబట్టి దగ్ధకొనయందలి యగ్నివలె నీ వెంతటి నీచుఁడవో తెలిసెను. చేత గదఁబట్టుకొని ధాతువులతోఁగూడి కదలింపరాని పర్వతమువలెనుండు నేను నీకుఁ గాన రాలేదా.

ఆ. పాశహస్తుఁడైన భాస్కరనూనుఁడు, జగము లన్ని బారిసమరుమాడ్కి
నీగదానిహతిని నిప్పుడ నినుఁ జంప, జాలువాఁడఁ జూడు సత్త్వహీన. 813

భాస్కరనూనుఁడు = యముఁడు, బారిసమరుమాడ్కిన్ = హింసించురీతి, సత్త్వహీన = బలహీనుఁడా.

తా. ప్రలయకాలమందు యముఁడొక పాశముచేతనే లోకముల నన్నిటిని హింసించునట్లు నే నీయొకగదచేతనే లోకములనెల్ల హింసింపఁగలను గాని నిన్నుఁ జంపఁజాలువాఁడనా! కాను. అని యర్థము.

సత్త్వహీన = ఇచ్చట సత్త్వము తక్కిన రెండు ప్రకృతిగుణములకు నుపలక్షణము; అనఁగాఁ బ్రకృతిసంబంధములైన సత్త్వరజస్తమస్సులు నీయందు లేవు.

అప్రాకృతపురుషుఁడవగుట శుద్ధసత్త్వమయదివ్యమంగళవిగ్రహుఁడవు.

తా. ప్రలయకాలమున యముఁడు పాశము చేతఁ బట్టుకొని పరివంచమునఁ గల జీవులనెల్ల హింసించునట్లు నీ గదదెబ్బచేత నిప్పుడే నిన్నుఁ జంపెదను. బలహీనుఁడా! చూడుము.

ఉ. నిన్ననఁ బూనుకొన్నను నశేషము లున్నవి, వల్కనొల్ల, నా
సన్నదినాంత మయ్యె, రవిజాతిన యుద్ధవిభూత మబ్బెడిన్

జన్ననురారిపాళులకుఁ ♦ జయ్యన ద్వద్వధ నశ్రుమార్జనం
బున్నది చేయఁగాఁగలుగు ♦ నుత్తనుకార్యము, మాట లేటికిఁ? ౪౫

ఆసన్నదినాంతము = సమీపించిన సాయంకాలము, యుద్ధవిఘాతము = యుద్ధమునకు విఘ్నము, చన్న = మరణించిన, నురారిపాళులకుఁ = రాక్షస సమూహములకు, త్వత్ వధ = నిన్నుఁజంపుటచే, అశ్రుమార్జనంబు = కన్నీళ్లు తుడుచుట, ఉత్తనుకార్యము = గొప్పవని, నీవలనఁజచ్చుటచే దర్భాగ్రమున నున్న దహనుమాడ్కి = దర్భాగ్రమునందున్న యగ్ని బంగారువలె నతివేగముగామండి ప్రకాశించినను, నల్పకాలమందే చల్లాతి వేఁతోక వస్తువును గాల్పలేనట్లు, నీ పొగడు కోలుచే నీవు గొప్పవాఁడవుగా కొంచెమునేపు కానవచ్చినను, వెంటనే నీ వేమియుఁ జేయఁజాలనివాఁడవని యేర్పడునని గోవిందరాజీయము — బంగారును దహించునగ్నిచే బంగారువలెనుండు పిత్తళినిగాల్చిన నల్లగాఁ గానవచ్చును. అట్లే శూరులకుఁ దగినమాటలు నీవు చెప్పుటచే నీశూరమానిత్వము బయలుపడినని మహేశ్వర తీర్థీయము.

తా. నిన్ను నేనసఁబూనిన ననవలసినవెన్నియో యున్నవి కానియన నిష్టము లేదు. ఏలయందువా? సాయంకాలము సమీపించినది. సూర్యుఁడస్తమించెనా యుద్ధము నిలుపవలసివచ్చును. రాత్రి మీకనుకూలకాలమేకదా. వీల నిలుపవలెనందువా?

నీవు మనుష్యుఁడవు; రాత్రులందుఁ జీకటిలో నీవు యుద్ధముచేయలేవు. అట్టి ప్రతికూలసమయమందు నిన్నుఁ జంపుట నాపౌరుషమునకుఁ దగినదికాదు. అదియునుగాక నిన్ను ప్రొద్దుగ్రుంకులోపలఁ జంపి నీచేఁ జచ్చినవారిక్రియ్యడ్చువారి బంధువులకు నేను గన్నీళ్ళుదుడిచి సమాధానపెట్టవలసిన గొప్పకార్యమున్నది. నీతో ముచ్చటల పెట్టుకొంటినేని యది యెట్లు నెఱవేఱును?

వాస్తవార్థము — నీచేఁ జచ్చినవారిస్త్రీలు బాంధవులు నీపాపాత్మచే వీనిక్రియ్య మామగవాఁడంతకుఁ జచ్చిరని నన్ను దూషించుచున్నారు. వారనలె నేను నీచేఁ జచ్చితినా వారు సమాధానపడి నన్ను దూషింపకుందురు. నేనొకఁడు బ్రతికియింటికిఁబోయితినా వారిదుఃఖము నేను జూడలేను కావున నీచే నాకు మరణమే శ్రేయస్కరము. ఈ యర్థమున త్వద్వధ, త్వత్ = త్వత్తః, నీవలని వధను అని అన్వయింపవలెను. ఈ కారణముచే నీవు నాకు హితముపదేశించినను ఆ ప్రకారము వర్తింపఁజాలకున్నాను.

చ. అని గదఁ గేలఁ ద్రిప్పి మను ♦ జాధిపుఁ బిడ్డనుబోలె వైచినఁ
ఘనతరపృథుగుల్మముల ♦ నాశ మొనర్చుచుఁ గిట్టి రాఁగ మిం

టన రఘురామచంద్రుఁడు ఘనప్రదరప్రకరంబునఁ బడిఁ
దునుకలుగాఁగఁ గూల్చె ఫణిఁ ♦ దోరపుమంత్రబలంబునంబలెఁ. ౨౯౩

పిడ్డనుబోలె = పిడుగునుబోలె — ఆచ్ఛికంబులఁబదమధ్య నులుదురుల యుత్వంబునకు లోపంబు బహుళంబు. సు. వ్యా. సంధి ౪౧. అడుగడ్డునకు మాధవానుచింతన, భాగ; ఘనతరవృక్షగుల్మముల = గొప్పచెట్లను, బొదలను, కిట్టి = సమీపించి, మింటన = ఆకాశమునందే, ఘనప్రదరప్రకరంబునఁ = గొప్ప బాణముల సమూహముచే, ఫణిఁ = పామును, ఘనతరవృక్షగుల్మముల నాశమొనర్చుచు సనుటచే వీరు యుద్ధముచేయుస్థలము పెద్ద ఆరబయలుగాదని యేర్పడుచున్నది. అంతటి ఘోరారణ్యములో నిందఱు నిలుచుటకు యుద్ధముచేయుటకుఁ జాలినంత బయలు లెందుండి వచ్చును.

తా. ఈప్రకారము చెప్పి గదను చేతితోఁ ద్రిప్పి విసరి పిడుగును వైచినట్లు రామభద్రునిపై వైచెను. అదియును మార్గమందున్న చెట్లను పొదలను నాశముచేయుచు పైపడిరాఁగ దాని నాకాశమందే రామభద్రుఁడు గొప్ప బాణసమూహముచే మహామంత్రముచేఁ బామునువలెఁ దునుకలుగాఁ గూల్చెను.

ఉ. కూలిచి దిగ్భ్రమన్ బెగడు♦కూళను ధర్మరతాత్ముఁ డిట్లనున్
ప్రేలితి వేమియో బలము♦పెంపును జూపితి వింతమాత్ర కే
బాలిశ ! రజ్జు లాడితివి ♦ బాణవిదారిత మైధరాస్థలిన్
దూలినసీగదం గనుము ♦ తూర్ణమ రమ్మ వచఃప్రగల్భుఁడా. ౨౯౪

దిగ్భ్రమన్ = దిక్కు తెలియక, బెగడు = భయపడు, కూళను = క్రూరుని, ధర్మరతాత్ముఁడు = నిరాయుధుని వేయరాదను ధర్మము దెలిసిన రామభద్రుఁడు— ప్రేలితివి = వదరితివి, బాలిశ = మూర్ఖుఁడా, రజ్జులు = వ్యర్థభాషణములు, బాణవిదారితమై = బాణముచే జీల్వఁబడినదై, ధరాస్థలిన్ = భూమిమీఁద, తూర్ణమ = త్వరగా, వచఃప్రగల్భుఁడా = మాటలయందు సమర్థుఁడా.

తా. గదను నేలఁ బడఁగొట్టి యయ్యో గద పోయెనే యిఁక నేమిగతియని దిక్కుదోఁపక భయపడి సిలుచున్న ఖరునిఁజూచి, ఓరీ ! యేమేమియో వదరితివి గదా. నీబలాతిశయమంతయుఁ జూపితివిగదా. చెప్పినను దెలిసికొనలేని మూర్ఖుఁడా ! యీమాత్రమునకా యట్లు వ్యర్థపుమాటలాడితివి. నీయొక్క గదచేతనే లోకముల నెల్ల నాకులపఱిచెదనంటివే. అది యేగతిఁ బట్టెనో బాణములచేఁ జీల్వఁబడి యెట్లు నేలఁబడియున్నదో చూచితివా ? మాటలనేర్వరీ ! ఇఁక రమ్ము.

కం. కూలిన రాక్షసులకు బా,ష్పాళిని మార్జన మొనర్తు♦నని యాడిన నీ
యాలాపము లసృతములై, యాలోనన వెలసెఁ గంటు♦హీనచరిత్రా. ౨౯౫

తా. చచ్చినవార్కికి కన్నీళ్ళుతుడుచునని యున్నదంటివే. నీమఁడా నీమూట లెట్లసత్యములయ్యెనో యంతలోనె చూచితివిగదా.

క, గరుటామంతుం డపహృతము, హరియించినరీతి నీదు ♦ ప్రాణము లివిగో
హరియింప నాశరంబులు, నురుఁగుల నెత్తుటిని గ్రోల ♦ నుసలెము మహియ్.

గరుటామంతుఁడు = గరుడుఁడు, గరుత్మంతుని తద్భవము గరుడ = గరుటామంతుఁడు – గరుటాలమంతుఁడు, ఇవి రూపాంతరములు.

తా. గరుత్మంతుఁడు అమృతము హరించినట్లు నా బాణములు నీ ప్రాణములను హరింపఁగా నురుఁగులతోడి నెత్తుటిని ద్రాగుటకు భూమి యెదురుచూచుచున్నది.

ఉ. ధూళిని బ్రుంగ మేను నిజ♦దోర్యుగ ముర్విని జాఁచి దుర్లభా
లోలవిశాలనేత్ర నవి♦లోలతఁ గౌఁగిటఁ జేర్చుచాడ్పునన్
నేలను గ్రుచ్చి దీర్ఘముగ♦సిద్ధురవోయెద, వంత యోమ్మలన్
గేలిడి నిద్రవోయెదవు ♦ కీర్తితపుణ్యులు సంయమీశ్వరుల్. ౫౫౭

బ్రుంగన్ = మానఁగఁగా, నిజదోర్యుగము = నీ రెండుచేతులను – దుర్లభా లోల విశాలనేత్ర = కష్టపడి సంపాదించిన చలించు పెడలుపాటి కన్నులుగల స్త్రీని – అవిలోలిత = వీడమనస్సునిండ జపతపలేక – దీర్ఘముగ సిద్ధురవోయెదవు = చచ్చెదవు– సంయమీశ్వరుల్ = మునిశ్రేష్ఠులు.

తా. నీదేహము భూమిలో మునిఁగి చేతులు చాఁచుకొని యపురూపముగ నతి కష్టమ్మునఁ లభించిన స్త్రీని నేకచిత్తముతో గౌఁగిలించి పండుకొన్నట్లు బోర్లఁబడి భూమిని గౌఁగిలించుకొని చావఁగలవు. అంతట నీబాధ తోలఁగునని యోమ్మలు మీఁదఁ జేతులుంచుకొని నిర్భయముగా నిర్విచారముగ సుఖముగా ముసీంద్రులు నిద్రపోవుదురు. ప్రాణము పోయినఁగదా చేతులుచాఁచి నేలను గ్రుచ్చివడుట. ముంగవి చెప్పనేలయనిన గుఱుక నెట్టి నిద్రపోయినట్లని యెఱుఁగవది.

సీ. రాక్షసా! మచ్ఛర♦ప్రకరంబులను జన,స్థాన మిప్పుడు హతే♦స్థాన మైన
నిర్భయతను మునీ♦శకులసంబంధులు సంచ,రించు నీదండకార ♦ గాంచ కెదను
భయపెట్టరక్కసుల్ ♦ భయముపాటున నలు,దెసలఁ బాఱెదరు చూ ♦ దిక్కులేక
కన్నీళ్ళఁ దడిసిన ♦ విన్నపమోమాల, నీకనుఱూప లౌ ♦ నీయుభార్య

ఆ లీలమగని సిన్నఁ ♦ గట్టికొంటను సిగ్గు, తెలిసి శోకరసము ♦ తెఱఁగుఁగామ
సౌఖ్యములకుఁ బాసి ♦ చని నిరర్థకజీవ, లగుదు రింక రాక్ష ♦ సావసదుఁడ. ౫౫౮

మత్ + శర + ప్రకరంబులను = నాయొక్క బాణముల సమూహములచే, హతస్థానము = చచ్చినవారి గృహములు గలది. నికుంబములు = సమూహములు, కొంచక = సందేహింపక, రక్కసుల్ = రాక్షసస్త్రీలు, నిర్భీకజీవులు = విధవలగుటచే ప్రయోజనములేని బ్రదుకుగలవారు. రాక్షసులందును విధవావివాహములు లేవు ఉత్తర, శిశిర వ, చూడుము) రాక్షసాపశదుడ = నీచరాక్షసుడా.

తా. ఓరీ రాక్షసుడా! నాబాణములచే జనస్థానము ప్రేతస్థానముకాగా మునులగుంపులు నిర్భయులుగా నీదండకయందు నిండ సంకోచములేక తిరుగగలరు. ఇ తనిఱికుఁ మునులను భయపెట్టుచున్న రాక్షసస్త్రీలు ఇఁక వారు నచ్చి నాకు చెప్పుదు రేమో నేను దమ్ము చంపుదునేమో యని భయపడుచు దిక్కులేనివారై దిక్కుల వెంటఁ బరువెత్తుదురు. నీకుఁదగిన నీభార్యలు కన్నీళ్ళతోఁ దడిసి వెలవెలఁ బోయిన ముఖములతో దొంగ వానిభార్య యెవ్వనికిఁ గనుండయో యన్నట్లు నీవంటి మగనిఁ గట్టుకొనుటచే నిప్పుడు శోకరసమెట్టిదో తెలిసికొని కాసుసొమ్ములవదలి నీచరాక్షసుఁడా బ్రతికియు ప్రయోజనములేని బ్రదుకు బదికెదరు. తాను జచ్చినఁ దనపెండ్లాలు విధవలై దిక్కులేనివారై యల్లాడుదు రేయను విచారముచేనైన యుద్ధము చాలించి శరణాగతుఁడగునేమో రక్షింతమను తలంపుతో నాఁడు వారి ప్రశంస కావింపఁబడెను. అనురూపభార్యలందుఁ బ్రేమయుండునుగదా.

ఉ. ఓరి నృశంస నీచ వినుఁ ♦ మోరిదురాత్మక విప్రకంటకా
క్రూరమనీష మీవలనఁ ♦ గూరినభీతిని మౌనిపుంగవుల్
దారు హవిస్సు నగ్ని నిడు♦దాఁకను సంశయలోలచిత్తు లై
సారెకుఁ గంప మొందెదరు ♦ సాగు నొలో యిఁక నట్టిచేతలున్. రశి

నృశంస = ఘాతకుఁడా, విప్రకంటకా = బ్రాహ్మణబాధికా, క్రూరమనీష = దయలేని మనస్సుగలవాఁడా, కూరిన = కలిగిన, సంశయలోలచిత్తులై = సందేహముతోఁ జలించు మనస్సుగలవారై, చేతలు = చేష్టలు.

తా. నీకుఁదగిన భార్యలంటివే నేనట్టివాఁడనంటివా, ఓరీ ఘాతకుఁడా! నీచుఁడా, పాపాత్ముఁడా- బ్రాహ్మణద్వేషి- నిర్దయుఁడైన మనస్సుగలవాఁడా! మీవలనఁ గలిగిన భయముచే మునిశ్రేష్ఠులు హోమసమయంబులందుఁ దాము హవిస్సును నగ్నిలో వేయువఱకు నెక్కడ నేరాక్షసుండు వచ్చునో యెవఁడు విఘ్నము చేయునో యని సందేహముచేఁ జలించు మనస్సుగలవారై పలుమాఱు గడగడలాడుచుందురు. ఇఁక నట్టిచేష్టలు జరుగునని తలఁచితివా.

క. అన విని ఖరతరవచనం,బున ఖరుఁ డిట్లనియెఁ బ్రాణ ♦ములు వోయెడివే
ళను గూడ గర్వపడియెను, మనుజాధమ! నీ వడెట్టి ♦ మానిసి వోకో. ౯౬౦

ఖరతర వచనంబునన్ = మిగులఁ గఠినమైన మాటచే.

తా. ఈ ప్రకారము రామభద్రుఁడనఁగా మిక్కిలి కఠినములైన మాటలచే ఖరుఁ డిట్లనియెను. ఓరీ నీచమనుష్యుఁడా ! నీవెట్టిమనుష్యుఁడవురా. ప్రాణముపోవుటకు సిద్ధముగానుండు సమయమందుఁగూడఁ బొగరుపడుచున్నావు.

ఉ. కాలము దీతినాతఁ డొఱు ♦ గం గలఁడే యిది పల్కవచ్చు నీ
లీల నచింపరా దనెడి ♦ లీలలు, కార్య మకార్యముఁ మదిఁ
జాలు నొకో తలంప మతి ♦ స త్త్వము వాసి షడింద్రియ ప్రభల్
దూలుటఁ జేసి; నీవిధము ♦ దోఁచెడి నట్టులు గాఁగ రాముఁడా. ౧౬౧

కాలముతీతి నాతఁడు = జీవితకాలము ముగిసినవాఁడు, మతిసత్త్వము = మనోబలము, షట్ + ఇంద్రియ ప్రభల్ = ఆఱు ఇంద్రియముల తేజస్సు జ్ఞానము.

తా. మృత్యువాసన్నమై వచ్చినవాఁడు ఇదిమాటలాడవచ్చును ఇది మాటలాడరాదు అనువిధముగాని యిదిచేయఁదగును, ఇది చేయరాదను విధముగాని బుద్ధి బలముపోయి ఆఱింద్రియములు జ్ఞానము తొలఁగుటచే తెలిసికొనఁగలఁడా ? లేఁడు- నీవిధముకూడ నట్టులే తోఁచుచున్నది.

చ. అని కలయుఁగ నాల్గుదెస ♦ లారసి దవ్వున నున్న పెన్నగం
బును మొద లంటఁ బీఁకి కను ♦ బొమ్మలు నాట్యము లాడ తివ్వు తి
వ్వున నడిఁ ద్రిప్పి నెత్తురులు ♦ పుట్ట రదంబుల మోవి నొత్తి యే
పున గుఱి చూచి చచ్చితివి ♦ పో మనుజాధము యంచు వైచినన్. ౧౬౨

ఆరసి = పెదకి, దవ్వున = దూరమందు, రదంబుల=దంతములచే, మోవిన్ = పెదవిని.

తా. ఇట్లు పలికి నాలుగుప్రక్కలు పాఱఁజూచి పెదకి దూరమందున్న పెద్ద పృష్ఠము నొకదాని వ్రేళ్ళతోఁ బీఁకి కనుబొమ్మలు చలించుచుండఁగా తివ్వుతివ్వున వేగముగాఁ ద్రిప్పి నెత్తురుకాఱునట్లు పెదవులుకొఱుకుచు గుఱిచూచి నీచమనుష్యుఁడా చచ్చితివి పో యని విసరివైచెను. అంతట యినుపగదను నఱికినవానిక నీ చెట్లేమాత్రమని కాలబలమున వానికిఁ దోఁచినదికాదు. జూదమునందు యుద్ధమందు నెంతెంత యోటుపడునో యంతంత చలము హెచ్చుచుండును.

—♦ ఖరుఁడు శ్రీరాముచే హతుం డగుట. ♦—

ఉ. వచ్చెడు దానిఁ జూచి రఘు ♦ వర్యుఁడు శాతకలంబకంబులన్
బిచ్చలు పిచ్చలై పడఁగ ♦ వ్రేల్మిడిఁ ద్రుంచి యలంతిఁ బోడ యీ

కుచ్చితుఁ డంచుఁ దీవ్రముగు ♦ క్రోధముఁ దాలిచి మేనఁ జెమ్మటల్
పిచ్చిల రక్తనేత్రుఁడయి ♦ భీకరమార్గణసంచయంబులన్. ౨౬3

శాతకలంబకంబులన్ = వాఁడిబాణములచే, వ్రేల్మిడి = చిటికెవేయునంతలో, అలంతి = కొంచెముతో, పిచ్చిలన్ = ఉబ్బుచుండఁగా, భీకరమార్గణసంచయంబులన్ = భయంకరమైన బాణసమూహముచే.

తా. అట్లు వచ్చుచున్న యీ వృత్తాంతమును జూచి రామభద్రుఁడు వాఁడి బాణములచే చిన్నచిన్న తునుకలై పడునట్లు చిటికెవేయునంతలో నటకి యీ దుష్టుఁడు కొంచెముతోఁ బోవువాఁడు కాఁడు. వీనియందు దయ నిరర్థకమని నిశ్చయించుకొని మిగులఁ గోపము దెచ్చుకొని దేహమునఁ జెమ్మట లుబ్బుచుండ కన్ను లెఱ్ఱనగాఁగా భీతినిగలిగించు బాణముల సమూహముచే.

ఉ. చిల్లులు వోవ మేను వెసఁ ♦ జేసిన నెత్తురు కొండపంక నాఁ
బెల్లుగఁ దొర్ల వేదనను ♦ బెల్కుటకి తాళఁగలేక మత్తు సం
ధిల్లఁ గృతాస్త్రి పైపడఁగఁ ♦ జేకువ తివ్వున రాఁగ నెత్రు చి
ప్పిల్లెడుమేనివానిఁ గని ♦ వెన్కఁడు గుంచి జనైకగామి యై. ౨౬౪

తా. దేహమంతయు రంధ్రములు పడునట్లు కొట్టఁగా కొండవంకవలె నెత్తురు గారుచుండెను. ఆ బాధ సహింపలేక యవయవములు విలవిలఁబోవుచుండఁగా దేహము తెలియక వింట బాణము సంధించియుండు రామభద్రునిపైఁ బడుటకు ధైర్యముతో తివ్వునరాఁగా నెత్తురుకాఱుచున్న దేహము గలవానిని జూచి బాణము ప్రయోగించుటకు నెడమాండుటకై యొక యడుగు వెనుకకుఁ బెట్టి యతివేగగమనము గలవాఁడై ముందు పెట్టిన కాలు వెనుకకుఁ బెట్టుట వీరునికిఁ దగినకార్యము గాదు. అయినను జేనెడు సంధైనలేకున్న నస్త్రప్రయోగము సాధ్యము కాదు. కావున దానికై వెనుకడుగు పెట్టెనుగాని వెఱచి కాదు. దీనిని బురస్కరించుకొని "క్వచి దతిసంకటవిషయే సుభటానా మభితోయవపసర్వ" యని వేదాంతదేశికవాక్యము గలదు.

ఉ. కాంతిని బ్రహ్మదండమున♦కంటె ఘనం బగుపావకాభదు
ర్దాంతశరంబు శక్రదము♦గ్రక్కునవైవగ బిడ్డుమోలె నా
శాంతము మాఱుమోయఁ బని♦నాఖరువత్తము గాఁడఁ గూలె నా
ద్యంతము దగ్ధుఁడౌచుఁ ద్రిపు♦రాంతక దగ్ధశలాంధకుం డనన్. ౨౬౫

బ్రహ్మదండమునకంటె - బ్రహ్మాస్త్రమునకంటె, పావకాభ = అగ్నితో సమానమైన, దుర్దాంతశరంబు = అమోఘమైన బాణము, శక్రదము = ఇంద్రుఁడిచ్చినది, ఆశాంతము = దిక్కులకడవఱకు, గాఁడన్ = నాటఁగా, ఆద్యంతము =

తలమొదలు పాదమువఱకు, దగ్ధుఁడు = కాలినవాఁడు, త్రిపురాంతక = శివునిచే, దగ్ధ = హింపఁబడిన, ఖల = దుష్టుఁడైన, అంధకుంబలె = అంధకాసురునివలె. ఈ అంధకాసురుఁడు శ్వేతారణ్యమున నుండినవాఁడు. ఈ శ్వేతారణ్యము కావేరి సముద్రసంగమమునకు సమీపమునందుండు ప్రదేశము.

తా. బ్రహ్మదండమునకంటె నెక్కువ కాంతిగలదై యగ్నిహోత్రమువలె జ్వలించుచు నింద్రునిచే నీఁబడిన యమోఘబాణమును శీఘ్రముగ వేయఁగా పిడుగువలె దిక్కులు ధ్వని యిచ్చునట్లు ధ్వనించుచుఁ బోయి యా ఖరుని వక్షము నందు నాటఁగా దానిచే దేహమంతయుఁ గాలరుద్రునిచే దగ్ధుఁడైన యంధకాసురుని వలెఁ బడెను.

కం. ఫేనముగ సముచి పవిధా, రాసిపతిని వృత్రబలుల రమణను శ్రీ నీ
తానాథునివజ్రాయుధ, మానవభుగ్వరుఁడు గూలె మహిఁ భస్మితుఁడై.

ఫేనముగ = నురుఁగుచే, సముచిరమణను = సముచివలె, పవిధారానిపతిని = వజ్రాయుధమునందు దెబ్బచే వృత్రాసుర బలాసురుల రమణను, మానవభుగ్వరుఁడు = రాక్షసశ్రేష్ఠుఁడు = మనుష్యుల భుజించువాఁడు, మానవభుక్కు – కొన్ని యెడల నుపమానంబులు పెక్కులగుచో నివి కడ దాని కొక్కటిక చూపఁబడిఁ. ప్రౌ. వ్యా. సమాస రం సూత్రము ప్రకారము ఉపమావాచకము రమణ యను నది యొక్కచోటనే గూర్పఁబడియె.

సముచి యను రాక్షసుఁడు ఆర్ద్రముచే, శుష్కముచేఁ జావకుండ వరముఁ దీసికొనుటచే నింద్రుఁడు తడిది ఎండినది కాని నురుగును వజ్రాయుధమునకుఁ దగిలించి దానితో వానిని గొట్టి చంపెను.

తా. నురుగుచే సముచియు, వజ్రముచే వృత్రుఁడు బలుఁడను రాక్షసులు చచ్చినట్లు శ్రీరామచంద్రుని బాణముచే భస్మమై యా ఖరాసురుఁడు చచ్చిపడెను.

—• మహర్షులు శ్రీరామునిఁ బ్రశంసించుట. •—

ఉ. అంతట గుంపుగూడి విది•తాత్ములు రాజఋషుల్ మునుల్ ధరా
కాంతుని వీడ్కొ ని ట్లనిరి•గౌరవ మార మహాత్మ నిన్ను నీ
ప్రాంతముఁ జేరఁ బంప శర•ధంగుపఁ జూడఁగ వచ్చె నాఁడు పా
కాంతకుఁ డామహర్షులు ను•పాయమునన్ సినుఁ జేర్చి రీయెడన్. ౪౬.౭

విదితాత్ములు = ఆత్మసాక్షాత్కారము గలవారు, ధరాకాంతుని = రామచంద్రభూపాలుని, ప్రాంతము = ఈ సమీపప్రదేశము, పాకాంతకుఁడు = ఇంద్రుఁడు.

తా. ఇట్లు ఖరుడు చావఁగానే గుంపుగూడి యాత్మసాక్షాత్కారముగల రాజఋషులు మునులు శ్రీరామచంద్రభూపతితో గౌరవమున నిట్లనిరి. మహాత్మా నిన్ను నీప్రదేశమునఁజేరఁ బంపుమని కోరుటకై యింద్రుఁ డానాఁడు శరభంగుని జూడవచ్చెను. ఆ శరభంగసుతీక్ష్ణాగస్త్యాది మహాత్ములుపాయముచేసి నిన్ను నిచటఁ జేర్చిరి.

శా. త్రుంపింపఁ గలుపాత్మకంబు గసురస్తోమంబు ని న్నింకు రా
ప్పింపం గల్గెను, దీరె మాపనులు, నీ వేఁ బోనున్చుఁ హాయి రా
ణింపఁ బోనులు దండకాటవిని దండ్రీ ! యింక ధర్మంబు దీ
పింపఁ నిచ్చలు సంచరించెదరు నిర్భీతిన్ స్వధర్మంబులన్. ౪౬౮

త్రుంపింపఁ = సంహరింపఁజేయుటకై, కలుపాత్మకంబు = పాపస్వభావముగల, అసురస్తోమంబున్ = రాక్షససమూహమును, తీరెన్ = చక్కఁబడెను, హాయి=సుఖము, నిచ్చలు=సర్వదా, నిర్భీతిన్ = భయమువిడిచి, స్వధర్మంబులన్ = తనధర్మంబులందు, సంచరించెదరు.

తా. పాపస్వభావముగల రాక్షససమూహమును జంపించుటకై నిన్నిందు వచ్చునట్లు చేసితిమి. మా పనులు చక్కఁబడెను. నీ పేరు చెప్పుకొనుచు సుఖముగాఁ దండ్రీ ! మునులు దండకాటవియందు నన్నివేళల భయమువిడిచి వారివారి ధర్మంబులందు వారువారు తిరుగఁగలరు.

కం. అను నీలోసన చారణ, జనయుతముగ దేవతలును ♦ జననాథుని పై
ఘనపుష్పవృష్టి గురిసిరి, వినువీధిని నిండె దుందుభిధ్వానంబుల్. ౪౬౯

తా. వీరీప్రకారము చెప్పుచుండఁగనే యాకాశమునుండి చారణులతోడఁ గూడి దేవతలు రామచంద్రునపై పెద్ద పుష్పవర్షము గురియుంజేసిరి. ఆకాశమార్గమున దేవదుందుభిధ్వనులు నిండెను.

శా. ఓరా యేమి పరాక్రమం, బరరే యేఁ మాదాఢ్యసత్త్వంబు, ల
య్యారే యీ పదునాల్గువేలు మనుజాఁదానీకముల్ డాఁక నీ
శ్రీరాముండు పదాతియై యొకఁడ త్రుంచెన్ వాసిన్ భీకరా
కారుండై ఘటికాత్రయంబునను సాక్షాద్విష్ణు వో జూడఁగన్. ౪౭౦

దాఢ్యసత్త్వంబులు=దాఢ్యము, దఢిత్వము, కార్యసర్వసాధనశక్తి, అనఁగా రాక్షసులనందఱఁ జంపఁజాలినశక్తి, సత్త్వము=బలము, మనుజాద + అనీకముల్ = రాక్షసుల సేనలు, పదాతియై = కాల్నడగలవాఁడై, ఘటికాత్రయంబునను = మూఁడు గడియలలోఁ (రెండుబ్బది రెండు నిమిషములు,) సాక్షాద్విష్ణువు = ప్రత్యక్ష విష్ణువు.

తా. ఆహా! ఏమి పరాక్రమము! ఏమి కార్యసాధనసామర్థ్యము! బాగా! బలము ఏమని చెప్పవచ్చును! ఒంటరిగాఁడు కాళ్ళుమోఁద నిలఁబడి పదునాలుగు వేల రాక్షసులను మూఁడుగడియలలో సంహరించెనే యిది యితరులకు సాధ్యమా కాదు కాఁపున నీయన ప్రత్యక్షవిష్ణువే.

♦— సీతాలక్ష్మణులు శ్రీరాముఁ జేరవచ్చుట. ♦—

కం. అని కొండాడుచుఁ దమ తమ, మనుకులకుం జనిరి లోని ♦ మనికిత మాఱ్ఱి
గనవచ్చినసుర; లంతం, జనుదెంచెను లక్ష్మణుండు ♦ జానకితోడన్. ౪౭౧

కొండాడుచున్ = పొగడుచు, మనుకులకున్ = ఉనికిపట్లులకు, లోనిమనికి తము = మనస్సులోని దుఃఖము, ఆఱ్ఱి = తీయింపఁగా.

తా. అని పొగడుచు దేవతలు, తమమనోవేదన శమింపఁగాఁ దమతమ స్థానంబులకుఁబోయిరి. అంతట లక్ష్మణుండు సీతాదేవితో వచ్చెను.

కం. విజయి యయి యచటిమౌని, వ్రజములు పూజింపఁ దోడ ♦ రా లక్ష్మణుఁడున్
గజగమనంబునఁ జనియెను, నజితపరాక్రముఁడు స్వాశ్ర ♦ మావనిఁ జేరన్. ౪౭౨

విజయి = గెలుపొందినవాఁడు, గజగమనంబునన్ = ఏనుఁగు నడకవంటి నడకతో, అజితపరాక్రముఁడు = జయింపఁబడని పరాక్రమముగలవాఁడు, స్వాశ్ర మావనిన్ = తమ యాశ్రమభూమిని, దీనివలన నాశ్రమమునకు దూరము నందే యుద్ధము జరిగెనని తెలియనగు. సీతాలక్ష్మణులు యుద్ధము జరిగినచోటికే వచ్చిరి.

తా. గెలుపుగొన్నవాఁడై యచట మునిసమూహము పూజింపఁగా సీతా లక్ష్మణులు తనతోడరాఁగా నేనుఁగు నడకలవంటి నడకతో విలాసముగ నప రాజితుఁడగు రామచంద్రమూర్తి తన యాశ్రమముఁ జేరవచ్చెను.

కం. అంతట నాయనఁగని యరి, హంతను బరమర్షులకు సు ♦ ఖావహు హర్షా
క్రాంతయయి భర్త జగతీ, కాంతుని వైదేహి బిగ్గ ♦ కౌగిటఁ గ్రుచ్చెన్. ౪౭౩

అంతటన్ = ఆశ్రమముఁ జేరిన తరువాత, ఆయనన్ = శ్రీరామచంద్ర మూర్తిని, కని = చూచి, అరిహంతనున్ = శత్రువుల సంహరించినవానిని, పరమర్షులకున్ = ఋషిశ్రేష్ఠులకు, సుఖావహున్ = సుఖము కలిగించినవానిని, హర్షాక్రాంత = సంతోషముచే నాక్రమింపఁబడినది, అయి, భర్తన్ = పతిని, జగతీకాంతుని = రాజును, వైదేహి = సీత, బిగ్గ = గట్టిగా, కౌగిలఁగ్రుచ్చెన్ = కౌగిలించెను.

తా. ఆశ్రమప్రదేశమున్ జేరిన తరువాత సీతాదేవి శత్రుసంహారకుండును ఋషులకు సంతోషము గలిగించినవాడును, భర్తయు నగు శ్రీరామచంద్రమూర్తిని గట్టిగ గౌగిలించెను.

పరిత్రాణాయ సాధూనాం వినాశాయ చ దుష్కృతామ్ ।
ధర్మసంస్థాపనార్థాయ సంభవామి యుగేయుగే—భ.గీ.

సాధువుల రక్షించుటకును పాపాత్ముల నాశముచేయుటకును, ధర్మసంస్థాపనము చేయుటకును ప్రతి యుగంబున నేను బుట్టుచుందును. అని శ్రీకృష్ణభగవానుడు చెప్పెను. ఈ విషయమే యుత్తరకాండమున నిట్లు చెప్పబడెను.

అవతారము సార్థకముచేయ నుపక్రమించుట యీ పద్యముఁ దెలుపుచున్నది.

అరిహంతను ననునది దుష్టశిక్షణమును పరమర్షులకు సుఖావహు ననునది సాధురక్షణమును దెలిపెడి.

ఇ తకుముందు చెప్పబడిన చరిత్రము దీనికిఁ బీఠికవంటిదై దుష్టులెవరు ? శిష్టులెవరు ? వారికిఁగలిగిన బాధయెట్టిది ? అను విషయమును ఈ కార్యము నిమిత్తమై శ్రీరామచంద్రమూర్తి దండకకు వచ్చుటయునై యున్నది. మీఁది భగవద్గీతయందలి శ్లోకము సాధువులను రక్షించుటకై దుష్టుల శిక్షించుట యుద్దేశ్యముగాఁ జెప్పబడెను. దీనివలన దుష్టుల శిక్షించుట ప్రథమకార్య మగుచున్నది. కార్యముచేయఁబూనినపుడు మొదటఁ జేయవలసినది మొదటఁ జేయవలయునుగనుక నరిహంతను అని దుష్టశిక్షణము మొలుతఁజెప్పి దానివలనఁ గలిగిన సాధుపరిత్రాణము రెండవదిగాఁ జెప్పబడెను. ఖరాదివధకుఁ గారణము దానివలని ప్రయోజనము ఋషిసంరక్షణమె కదా.

శ్రీనుహోలక్ష్మీదేవి స్త్రీలను బాధించు రాక్షసుల సమూలము నాశముచేయఁగదా భర్తను భూమిపై నవతరింపఁగోరి తానును నవతరించెను. అట్టి తన కోరిక నెరవేర్పఁ బ్రారంభించుటచే సీతాదేవి తనకోరిక నెరవేరు కాలము సమీపించెఁగదాయని సంతోషించి తనకార్యమును స్వకార్యముగ నెంచిన భర్తను తన సంతోషము సన్మతి దెలుపఁ గౌగిలించుకొనుచున్నది.

ఆయననుగని కౌగిలించెను, రాక్షసులా వేలకొలఁది వచ్చుచున్నారు. రామచంద్రమూర్తియా యొంటరి వాఁడు. యుద్ధ మెట్లు పర్యవసించునో మరల నీయనను నేను గన్నారఁ జూడఁగలనాయని భయపడుచున్న సీత రామచంద్రమూర్తిని మరలఁ జూచి నీరుల తారతమ్యజ్ఞాన మెఱింగిన వంశమునఁ బుట్టినదగుటచే సగౌరవముగఁ గౌగిలించుకొనెను.

ఆయనను ౧. పూర్వము యుద్ధకాలమున గుంపులో గానరాకయున్న వానిని ౨. వీరవ్రణములచే కాఱుచున్న నెత్తుటిచే రోమకూపములనుండి వెలువడు చెమటబొట్లచే గూడియున్న వానిని 3. కోదండదండమునాధారముచేసికొని నిలఁబడి కొంచెము శ్రమముదీర్చుకొనుచున్న వానిని ౪. వ్రేలాడు వెండ్రుకలను దీఁగలచేఁగట్టినవానిని ౫. బిగించిన నడికట్టుగలవానిని ౬. బాహువులందు ధరించిన రెండమ్ములపొదులు గలవానిని ౭. యుద్ధము ముగియుటచే గోప ముప శమింపఁగాఁ బ్రసన్నమైన వదనముగలవానిని ౮. సీతాలక్ష్మణు లింకను రాలేదే యని తమ రాకకై యెదురుచూచువానిని ౯. పదునలుగురుపోయిన పదునాలుగు వేలసుంది పచ్చినట్లు లంకను రాక్షసులువచ్చెదరేమో యని కలుప్రక్కలఁ జూచు వానిని ౧౦ పూర్వము లోకులు రాముఁడు మహావీరుఁడని తాను వినియుండి యిప్పు డాపీరకార్యము జేసినవానిని.

కని = ఒకరు చెప్పఁగా విని కాదు. తానే కన్నారఁజూచి – ఆయనఁ గని రిపుహంతను ననుటచే నెందుండి చూచిన యుద్ధము కానవచ్చునో యట్టిచోట సీతా లక్ష్మణులుండిరని తెలియనగు. సీత గుహలోపలనుండుటచే యుద్ధము చూచి యుండదు. ఎటువంటివానిని జూచి యనిన అరిహంతను ౧. శత్రువులఁజంపినవానిని శత్రువుల జంపినవానిననుటచే తనయందు విరోధబుద్ధిలేక తనతో యుద్ధము చేయు కోరికతో రాక యుండు సేనానాయకులసేనకులు మొదలైనవారిని జంపలేదనిభావము. దీనిచే దుష్టనిగ్రహము చెప్పఁబడెను.

౨. అరిహంతను=అనుటచే హననవ్యాపారముమాత్రమే సీతచూచెనుగాని బాణముదీయుట, సంధించుట, విడుచుట, బాణముపోవుట, యిదియేమియు నామెనుఁ గానవచ్చినదికాదు. అత్యంతగమనవేగముచే నని యెఱుఁగవలయును.

పరమర్షులకు సుఖావహుఁ = తపోలేశముచే సర్వరాక్షసులను ధ్వంసము చేయుఁగలవారు ఋషులు, ఇఁక పరమర్షుల కసాధ్యమైనదేలేదు. అయినను ఎవరెవ రికి స్వధర్మముందు వారు వారు నిలువవలయుననియే వారివ్రతము. రక్షించుధర్మము. భగవంతునిది. రక్షింపఁబడు ధర్మము జీవునిది. కావున రక్ష్యుఁడగువాఁడు రక్ష కత్వమును వహించుట స్వధర్మముగాదు. పరధర్మమగును. "మరణమైనను స్వధర్మంబు మేలు, పరధర్మమెప్పుడు భయకారణం"బగుటచే భగవంతుఁడే రావలె, ఆయనకార్యమాయన చేయవలె. ఆయన చేయవలసినకార్యము మనము చేయ రాదు. అట్లు చేసిన స్వధూపహానియగునని యెన్నిబాధలైన సహించుచు శ్రీరామ చంద్రమూర్తికాకయు, నాయన ప్రతిజ్ఞానిర్వహణము వీనికై యెదురు చూచుచుండిన వారు. సీతాదేవియు నిట్లు చేసినదే కదా.

సుఖావహు = "మిక్కిలి బాధలంగనిడి రామా దుష్టమాంసాశిసంతానంబేపగ" నన్నట్లు "రమ్మనివిగో రాఘవ కనుఁగొమ్ము అసురకోటులచే నాశమ్మును గన్న మునీంద్రులయెమ్ము"లన్నట్లు దుఃఖపడువారి దుఃఖమును నాశముచేసి సుఖము కలిగించినవానిని,

హార్షాక్రాంత = సంతోషముచే నాశ్రయింపఁబడినది.

'సతి ధర్మిణి ధర్మా' ధర్మియుండును. ధర్మముండును. అను న్యాయముచే రామవిజయరూపమైన ధర్మి లభించుటచే దానిధర్మమైన హర్షము లభించెను. జయము హర్షమను గుణముకలది. గుణియుండిన గుణము దానితోడనే యుండును. (౨) హర్షమనఁగా = గగ్గురుపాటు, లోవలనుండు సంతోషము పొంగి రోమకూప ములమూలమున వెలుపలికి వచ్చినా యున్నట్లు దేహమునందు గగ్గురుపాటుగల దానిని.

భర్తృ = పతిని "లోకభర్తారం సుషువే యమున్నట్లు లోకముల నన్నిటిని భరించువానిని; భర్తృ భార్య నెట్లు భరించునో లోకములనన్నిటిని నట్లే భరించువాఁడని భావము. దీనివలనఁ జిదచిత్తులకు సీశ్వరునకు భార్యాభర్తృ సంబంధము చెప్పఁబడెను.

జగతీకాంతుని = కామ్యతే ఇతి కాంతః — కాంక్షింపఁబడునది కస్యసుఖస్య, అంతోనిశ్చయో, ఽత్రేతివాకాంతం — సుఖముయొక్క నిశ్చయము దీనియందుఁ గలదు. గురు. వ్ర.

ఈ వ్యుత్పత్తులవలన కాంతుఁడనఁగా నోరఁబడువాఁడనియు, వీల నోరఁబడునని సుఖనిశ్చయము, నిశ్చయసుఖము వానియందుఁ గలను కావునఁ నోరఁబడునని యు నేర్పడెను. ఎవరిచేఁ నోరఁబడినాఁడని జగతిచే, జగతిశబ్దము స్త్రీలింగ మగుటచే స్త్రీ తనకు సుఖము గలిగించు ప్రియు నెట్లు కోరునో యట్లు జగతిచేఁ నోరఁబడెనని భావము. స్త్రీ ప్రాయమితరత్సర్వం జగద్బ్రహ్మాపుంస్సగమ్మని కలదు కదా. భర్తయను పదమున భర్తృధర్మమునకుఁ బ్రాధాన్య మీయఁబడెను. జగతీకాంతుఁడనుచో సతీధర్మమునకుఁ బ్రాధాన్య మీయఁబడెను. ఇట్లు చెప్పుటచే జగదీశ్వరులకు సనోన్యాశ్రయత్వము చెప్పఁబడెను. అనఁగా రామునకు జగతితప్ప భరించవలసినది వేఱులేదు. జగతికి రాముఁడుతప్ప నిశ్చయసుఖమునకై కోరఁబడఁదగినవాఁడు వేఱొకఁడులేఁడు అని భావము.

"కోరె వసుమతీకాంత తనకుఁ బ్రభుఁడుగ" నని యయోధ్య ౨౭ వ పద్యమునఁ జెప్పఁబడెనుగదా.

కావున నిశ్చయసుఖము (మోక్షము) కోరువారు శ్రీరామచంద్రమూర్తిని దమకాంతుఁడుగ భర్తగా వరింపవలెనని భావము. కాంతుఁడు = మనోహరుఁడు, లోకములో భర్తలు పతివ్రతలగు స్త్రీలకు మనోహరులగుట వింతగాదు. శ్రీరామచంద్రమూర్తి యట్టివాఁడుగాఁడు. దర్శనమాత్రమునఁ జూచునట్టి యెల్లవారి మనస్సులు హరించువాఁడు.

వైదేహి = జనకరాజు కూఁతురు, స్త్రీలుసహజముగా భీరువులు, అందు ఘోర యుద్ధము చూచినపుడు భయపడుట స్వభావము. అట్టిచో సీతాదేవి మారణ వ్యాపారాసక్తుఁడైన రామచంద్రునిఁజూచి యెట్లు సంతోషించెను. సీతాదేవి బ్రాహ్మణస్త్రీ కాదు. 'మిథిలాధిపతిర్వీర' యన్నట్లు వీరుఁడైన జనకునింటఁ బెరిగినది. కావున యుద్ధవిషయము వీరధర్మము చక్కఁగాఁ దెలిసినది. అందు వీర్యశుల్క కావున రామచంద్రమూర్తిశౌర్యమునకు సంతోషించెను.

బిగ్గఁ గౌఁగిటఁగ్రుచ్చెక = గట్టిగాఁ గౌఁగిలించుకొనెను. హృదయమందు నిరవధికప్రేము యెంతగాఢముగనున్నదో యంతగాఢముగఁ గౌఁగిలించెను. లోకభర్త శ్రీరామచంద్రమూర్తి, లోకమాత సీత. కావునఁ దనబిడ్డలను రక్షింప శ్రమపడు భర్తవిషయమై ద్విగుణితప్రేముగలదై గట్టిగఁ గౌఁగిలించెను. గాయములకు వేఁడి వేఁడి నిమ్మకాయ పొల్లములు గాఁచుట లోకప్రసిద్ధము. అట్టులే శ్రీరామచంద్రమూర్తి దేహమునందలి గాయములను తన చనులవేఁడిమిచేఁ గాఁచునట్లు కౌఁగిలించెను.

అత్యంతప్రేమవశలయిన స్త్రీలు తమప్రేమ నెట్లు చూపఁగలరు? కౌఁగిలించుటచేతనే, కావునఁ గౌఁగిలించెను.

రామచంద్రమూర్తిలేని సీత గుహానుఁడివచ్చినచో రామునిఁ గౌఁగిలించె ననుటచే హృదయగుహానుండు జీవుఁడు పరతంత్రుఁడై ఆచార్యావలన సర్వస్వామిని దర్శించి దానిచే సర్వవిరోధివర్గము నశింపఁగా నందుండి వెలువడి నిత్యనూరుల గోష్ఠియందుండు స్వామిని దర్శించి తదేకపరివాహమనుభవించు ననిధ్వని. గోవిందరాజీయము. ఆయనక = " తేతుయాన్తి పరాంగతిం వాంస్తుదదృశేసతైః" అన్నట్లు తత్కాలమున స్వేచ్ఛగా గ్రహింపఁబడిన పదునాలుగువేల దివ్యమంగళవిగ్రహములు గలవాఁడై యొకొక్క రాక్షసునకుఁ బ్రత్యేకముగ నొకొక్క రామునిచలెనుండి కానవచ్చిన వానిని (2) ఇంద్రాదులందఱుఁగలసియు జయింపరాని పదునాలుగువేలరాక్షసులను సవలీలగా నొకటిన్నరముహూర్తములో జయించి తాను గాయపడక తనయెదుటనున్నవానిని (3) "నాదు జనకుండు మిథిలాధినాథుఁడు రామ ! జామాత పురుషవిగ్రహముగొన్న స్త్రీయటంచును దలఁ

పఁడే''యని యజ్ఞానముచేఁ దాను బరిహసించినవానిని (ర) ''ఎన్నఁగరానిబాణముల నేసియుఁ గోసియుఁ ప్రచ్ఛిక్రుచ్ఛియుఁ। బన్నుగ శత్రుసంఘముల బాహులఁ గాళ్ళుల సూదులందలల్ఁ ద్రొన్నగలఁ ధ్వజాగ్రముల గుప్పలుకుప్పలువెట్టి'' యన్నట్లు శత్రువుల వధించినవానిని (గి) 'పరిత్రాణాయ సాధూనా' మ్మన్నట్లు తన ప్రతిజ్ఞను బరిపాలింప నవతరించి దుష్టులగు రాక్షసుల సంహరించి సాధువులకు ఋషులకు జగన్మోహన దివ్యమంగళ విగ్రహసాక్షాత్కారముచేఁ బరమానందము కలిగించిన వానిని-కొంగిటఁగ్రుచ్చెఁ = ఆయుధములచేనైన గాయములను స్తనముల వేఁడిమిచే పరిహరించుటకై గాఢాలింగనము గావించెను.

క. ఱక్కసనఁ బేరికిఁగన యా,రక్కసులం ద్రుంచి మౌనిరాజినుతుం డై
చక్కఁ జెమర్పని రాముని, నక్కువలహితాస్య మతియు నక్కునఁ జొత్తెన్.

ఱక్కసనఁ = బలమునందు, పేరికిఁగన = ప్రసిద్ధికెక్కిన, చక్కఁ జెమర్పని = వీమియు ఘూతపడని, అక్కువలహితాస్య = ఆకలువల మిత్రుఁడైన చంద్రునివంటి ముఖముకలది, అక్కునఁ = ఱొమ్మునందే, కువలము = కువలయము,

మీఁది పద్యమునందలి విశేషమే మతియుఁ జెప్పుచున్నాఁడు.

తా. బలమునందుఁ బ్రసిద్ధులైన రాక్షసుల వధించి మునీంద్రులచే నుతింపఁబడి ఘూతపడని రామచంద్రమూర్తిని, చంద్రవదనయగు సీత ఱొమ్మునఁ జొత్తెను.

శ్రుత్వా శ్రీరామవిజయం, పాపబంధాత్ ప్రముచ్యతే।
తద్భవశృంఖలాబంధా, ద్భృణబంధా ద్విముచ్యతే।
శ్రుత్వా పుష్పవతీ నారీ, తనయం వంశవర్ధనమ్।
లభతే రాఘవేంద్రస్య, ప్రసాదా త్కీర్తివర్ధనమ్ ॥ స్కాంద.

శ్రీరామచంద్రమూర్తిజయమును విన్నవారు పాపబంధములవలనను కారాగృహబంధంబులవలనను ఋణబాధవలనను, విముఁడఁబడుదురు. పుష్పవతి యగు స్త్రీ వినినచో రామచంద్రమూర్తి యనుగ్రహమువలన వంశోద్ధారకుఁ గొడుకును గనును

శరణాగతిమంత్రవివరణరూపమగు శ్రీరామాయణమునందు వింతగ నీకుఁ జెప్పఁబడిన గ్రంథసందర్భము చే ఉత్తరఖండార్థము వివరింపఁబడెను. ఆ మంత్రము నందుఁగల రెండుఖండములలో ననుష్ఠానదశయందు ప్రథమఖండార్థము ముఖ్యము. వ్యుత్పత్తిదశయందు ఉత్తరఖండార్థము ముఖ్యము. ఫలానుసారముగా నుపాయ ప్రవృత్తి కావున వ్యుత్పత్తికలుగుటకై యుత్తరఖండార్థ మింతవఱకుఁగల గ్రంథ మునఁ జెప్పఁబడెను. అందు బాలకాండమందు మంత్రమందలి మొదటిమాటకు నర్థమగు పురుషకారయోగము దెలుపఁబడెను. అయోధ్యాకాండమందు రెండవ మాటకు నర్థమైన సౌలభ్యాదిగుణయోగము చెప్పఁబడెను. ఆరణ్యకాండమందు

శూర్పణఖ రాక్షసులందు జరిగిన వృత్తాంతముచే చతుర్థీవిభక్తి ప్రత్యయమైన పదమున కర్థమగు కింకరవృత్తి చెప్పబడెను. ఆపిమ్మట ఖరవధాంతవృత్తాంతముచే చరమపదమునకు నర్థమగు వికోధి నివృత్తి చెప్పబడెను. ఇంకమీఁద మిగిలిన గ్రంథముచే పూర్వఖండముయొక్క యర్థము చెప్పబడును. అది యెట్లన:- అరణ్యకాండశేషముచే విభీషణునికి లభించిన పురుషకారసాన్నిధ్యము చెప్పబడును. కిష్కింధాకాండముచే నారాయణపదమునకు నర్థమైన వాత్సల్యము — సుందరాకాండముచే చరణశబ్దముచే చెప్పబడిన దివ్యమంగళవిగ్రహముయొక్క విశిష్టత్వము — రాముఁడు కమలపత్రవిశాలలోచనుండు లోనగు వాక్యములచేఁ జెప్పబడెను. యుద్ధకాండమందు శరణాగతి చెప్పబడెను. ఉత్తరకాండమువలనఁ బ్రపన్నుని చర్య తెలియనగు. దేవతల శరణాగతికి ఫలము రావణవధ. ఇది యంగి. దీని కంగముగా మునుల శరణాగతి దానిఫలమైన ఖరాదివధ చెప్పబడెను. ఇంక రావణవధకు నిమిత్తమైన సీతాపహరణరూపబీజమును వేయుచున్నాఁడు.

— ♦ ౩౧.వ సర్గము. అకంపనుఁడు రావణునకు ఖరాదివధవృత్తాంతము జెప్పుట ♦ —

సీ. అట నకంపనుఁ డను ♦ నసురుండు వడి జన,స్థానంబునంచుండి ♦ తరలి పోయి
లంకాపురముఁ జొచ్చి ♦ లంకేశ్వరునిఁ గాంచి, రాజ! జనస్థాన ♦ రాక్షసాళి
ఖరుఁ డాదిగాఁగ సం ♦ గ్రామవీథిని జంపఁబడియె నెట్లొట్లో నేఁ ♦ ప్రాణములను
దక్కించుకొని యిాయ ♦ దంతయుఁ దెల్పఁగ, వచ్చితి నన దిశ ♦ వదనుఁ డదరి

తే. కనుల నిప్పులు రాల నా♦తనికి ననియె, నెవఁడురా యోరి మిక్కిలి♦హృద్యమైన
నాజనస్థాన మును గూల్చి♦నాఁడు నేఁడ, డెట్టిలోకంబునందు వాఁ ♦డింక బ్రదుకు.

అట్ల = ఇచ్చట, నాశ్రమమండలి సీతారామచర్య దెలిపి ఖరవధానంతరము జనస్థానమున జరిగినవిషయము చెప్పుచున్నాఁడు, అట్ల = జనస్థానమందు, హృద్యము = మనోహరము.

తా. జనస్థానమందుండి యకంపనుఁడను రావణు వేగులవాఁడు శీఘ్రముగ బయలుదేఱిపోయి లంకఁ బ్రవేశించి లంకాధిపతియైన రావణాసురునిజూచి రాజా! జనస్థానమందున్న రాక్షసులు ఖరుఁడు మొదలగు వారందఱు యుద్ధమునఁ జంపఁబడిరి. నే నెట్లొట్లో (స్త్రీవేషము వేసికొని) యతి కష్టమ్మునైన ప్రాణములను దక్కించుకొని యీ వృత్తాంతము నీకుఁ జెప్పవచ్చితిని అని చెప్పఁగా రావణుఁ డదరిపడి కన్నులందు నిప్పులు రాలుచుండ, నోరీ! నాకు మనోహరమైన జనస్థానమును నేఁడు నాశముచేసినవాఁ డెవఁడురా? వాఁడింక నే లోకమందును బ్రదుకురా.

వడిక = శూర్పణఖకంటె వేగముగ, అదియాడుది. కావున దానికంటె ముందరపనుడు పోగలెను. వీడు నుందుపోవుటకు వేఱొక కారణము గలదు. శూర్పణఖ లంకకుబోయి రావణున కీవార్త చెప్పునని అకంపనుడు డెఱుగును. అది ముందుచెప్పెనేని వేగులవాడవైయుండి యింతకార్యము జరుగగానే నాకేల వెంటనే చెప్పలేదని రావణుడు వీని దండించును. ఆ భయముచే ముందుగ వీడు పోయెను. రాజా! రాక్షసరాజా! నీవు రాక్షసులకు రాజవు. రాక్షసులు చచ్చిన నీ వెవరికి రాజవు? కావున నీ రాజత్వము కాపాడుకొన యత్నింపుము. నా రాక్షసరాజత్వమున కేమిరా హానివచ్చెను? జనస్థాన రాక్షసాళి చంపఁబడియె. బలవంతులగు సహాయు లొకరిద్దఱు పోయినను బలము తగ్గుచుండ నిఁక సందఱు జచ్చిన నీవు బలహీనుఁడ వగుట చెప్పనలయునా?

లంకాపురము = లంకానగరమొక్కటియె - దానికిఁ జేరికగాఁ బల్లెలుగాని పట్టనములుగానిలేవు. దానికి ద్వారమువంటిది జనస్థానము. అది చెడుటయనఁగా లంకకోట గవనివాకిండ్లు తెఱచినట్లు. ఉత్తరమునుండి రాజులెవ్వరు లంకమీఁదికి రాకుండునట్లు ఖరాదులు కాపాడుచుండిరి. వారు హతులగుటచే తెలుపులు దెఱచిన యింటిలోనికి నెవ్వరైన దూఱినట్లు లేఁక నెవ్వరైన నాటంకములేక రావచ్చును. ఇట్టిది జనస్థాన మొకటియె కాని పెక్కులులేవు. అది నాశనమగుట యసిన రాక్షసులకు లంకయందుఁదప్ప మఱి యెందును నిలువ నీడలేని దయ్యెనని యర్థము.

రాక్షసాళి చంపఁబడియె = రాక్షసులు చచ్చుచుండిన ఖరాదు లేమి చేయు చుండిరిరా

ఖరుఁడాదిగాఁగ = ఖరుఁడు, దూషణుఁడు, త్రిశిరుఁడు, వీరి మంత్రులు, సైనికులు, అందఱు హతులైరి.

అందఱు చచ్చిన నీవెట్లు వచ్చితివి? స్త్రీ వేషము వేసికొని యెట్లెట్లో తప్పించుకొని వచ్చితిని.

"స్త్రీవధంబు శంకచేసినట్టి యమ్మహాత్ముచేత నెమ్మెయినో విడువంగఁ బడుటనోర్తు బ్రదికి యిటకు వచ్చితి" నని శూర్పణఖ చెప్పును. ఇది గోవిందరాజీయానుసారము. అందొక సూక్ష్మము దోఁచెడిని. అకంపనుఁడు యుద్ధభూమి యందున్న వాఁడైనచో వీరికి స్త్రీ వేషమునకు గావలసిన చీర, పావటాగోడ తలనిండ వెండ్రుక లివి యెందుండి వచ్చెను? దీనికి సమాధానము కాసుగూపి కావున నని చెప్పవలయును.

నేను కేనలసాక్షిగాఁ జూచుచుండిన కారణముచే నాకు రామగుణములు తగులలేదని - మహేశ్వరతీర్థీయము - వీడు వేగులవాడు కావున నిరాయుధుఁడు.

శూరమునుండి యుద్ధము చూచుచుండినవాఁడు. కావునఁ దప్పించుకొనఁ గలిగెను. ఏఁడు రామచంద్రమూర్తియందు ప్రతికూలభావము లేనివాఁడు. రామచంద్ర మూర్తి యుద్ధము చేయువిధము చూచి యిది యనుకూలభావమునుగలవాఁడుగానుండవలెను. కావుననే వీనికి భగవద్జ్ఞానము లభించినది

ఉ. నాకపకార మేదియు నొనర్చి సుఖంపడ లేరు సిక్కఁ మా
నాకపదండపాణులును ధూమ్రవిష్ణులు, దండి దండితుఁ
వీకునఁ జేయుదుఁ దహను వేఁడిమి దగ్ధ మొనర్తు మృత్యువుఁ
జోక వధించెదం బవన నూన్యులఁ గట్టెదఁ గాలఁ బెట్టెదన్. ౫౭౬

నాకప + దండపాణులును = ఇంద్రుఁడు, యముఁడు, ధూమ్రవిష్ణులు = కుబేర విష్ణువులు, ఇచ్చటి విష్ణుశబ్దము వరుణుని బోధించుచున్నది. వీలను నాలుగు దిక్కుల యధిపతులఁ జెప్పుచు ఇంద్రుఁడు, యముఁడు, కుబేరుఁడు, విష్ణువని చెప్పుటపుడు వరుణునిగదా గ్రహింపవలెను. అదియునుగాక "ఇమం మేవరుణశ్శుధీహవ" యను మంత్రమును విశ్వామిత్రుఁడు శునశ్శేపున కుపదేశించెను. శునశ్శేపోహ్యాహ్వద్గృభీతస్త్రిష్వాదిత్యం ప్రుపదేషుబద్ధ అవైనంరాజా వరుణస సృజ్యాద్విగ్వాగ్ అదబ్ధో విము మోక్ష్యతాశ్శాత్ అని చెప్పఁబడెను.

ఇట్లు ఇంద్రుని వరుణుని నుపాసింపుఁడని విశ్వామిత్రుఁడు చెప్పఁగా శున శ్శేపుఁడు ఇంద్రుని నింద్రానుజుని (ఉపేంద్రుని) ధ్యానించి వారిచే బంధముక్తుఁ డయ్యెనని రామాయణమునఁ జెప్పఁబడెను. అదియునుగాక విష్ణువరుణ శబ్దములు సమానార్థకములు; వరుణ మనఁగా ఆవరణము. వరుణుఁ డనఁగా నావరించి యుండువాఁడు. సర్వవ్యాపియని యర్థము. విష్ణుశబ్దార్థ మిదియే కదా. కావున నిచట విష్ణు శబ్దమునకు వరుణుఁడని యర్థము గ్రాహ్యము. ఇట్టులే మహాదేవ శబ్దము ఇంద్రపర్యాయముగ వాల్మీకి యుపయోగించెను. అరణ్య ౭ సర్గ ౧౧ శ్లోకము - దేవరాజ శ్శతక్రతుఃశ, ఉపాగమ్యచ మాం దేవో మహాదేవస్సురేశ్వరఃశ అని కలదు. 'అత్ర పూర్వం మహాదేవ' యని సముద్రపర్యాయముఁగ బ్రయోగింపఁ బడెను. కావునఁ బ్రకరణానుసారముగఁ బూర్వోత్తర సందర్భము లాలోచించి యర్థము చెప్పుటొప్పు. అర్థాత్పత్తికరణాల్లింగా దౌచిత్యా దర్థనిర్ణయః, అని కదా యర్థనిర్ణయమం దాలోచింపవలసిన విషయములు. వాల్మీకి యమరకోశము చూచి పదములు ప్రయోగింప లేదు. వీకునఁ = పరాక్రమముచే, కాలఁబెట్టెదను = నేలఁబెట్టి కాలరాచెదను.

తా. దిక్పాలురైన యింద్ర యమ వరుణ కుబేరులు నా కేమొంచి మహ కారము చేసినను సుఖముగ నుండఁజాలరు. ధండము ధరించి యముఁడు వచ్చి

నను దండించెదను. దహనుని దహించెదను. మృత్యువునకు నేనే మృత్యువ నయ్యెదను. సూర్యచంద్రులను నేలఁబెట్టి కాలరాచెదను.

చ. అనిన నకంపనుండు భయశీలుఁడంది విభూ! యభయం బొసంగె దే
నిని నిజముగ వచింతు ననశీకభయం బిడినాఁడఁ జెప్పుమీ
మనమునఁ గొంత కెల్ల ననుమానవభోజననాథుతో నకం
పనుఁ డనియెం గరద్వయముధృక్షిభయంబుల మోడ్చి యాగతిన్. ౮౭౭

కరద్వయము = రెండుచేతులు, మోడ్చి = ముకుళించి.

తా. రావణుఁడిట్లు పలుకఁగా నకంపనుఁడు చెడ్డవార్త చెప్పిన నన్నేమి చేయునో యని భయపడి చెప్పక విధిలేకుండుటచే నిట్లనియె. "ప్రభూ! నీకు భయము లేదు. నిన్నేమియు ననను. నిజము చెప్పు"మని యభయ మిచ్చెదవేని యున్నదున్నట్లు చెప్పెదను. అనిన 'నీకభయమిచ్చితిని. సంకోచము లేక వాస్తవము చెప్పుము." అనిన రెండుచేతులు జోడించి భయభక్తులతో నకంపనుఁడిట్లనియె.

ఉ. మానితవృత్తబాహుఁడు మహశీమానబలుండు వృషాంసుఁడిందుతు
ల్యాననబింబుఁడున్ దశరథాత్మజుఁ డుత్తమకీర్తి భీణకీ
లానలమూర్తి రాముఁ డపరాజితవిక్రముఁ డాతఁడే జన
స్థానము బాడుచేసెను వెసన్ ఖరదూషణసంయుతంబుగన్. ౮౭౮

మానితవృత్తబాహుఁడు = గౌరవయోగ్యమైన గుండ్రమగు బాహువులు గలవాఁడు, వృష + అంసుఁడు = ఆఁబోతు మూఁపురములవంటి మూఁపురములు గలవాఁడు, ఇందుతుల్య = చంద్రునితో సమానమైన, ఆననబింబుఁడు = ముఖ బింబము గలవాఁడు, భీణకీలానలమూర్తి = భీణములనెడి జ్వాలలు గల యగ్ని హోత్రుఁడు, అపరాజితవిక్రముఁడు = పరాజయము లేని పరాక్రముఁడు, విష్ణు పరాక్రమమువంటి పరాక్రమము గలవాఁడు. అపరాజితో, హరిశ్రో, నానా ॥ర॥ అతఁడే = అతఁడొక్కఁడే—ఇతర సాహాయ్యము లేక.

తా. గౌరవింపఁదగిన గుండ్రని బాహువులు గలవాఁడు, సమానములేని బలము గలవాఁడు, ఆఁబోతు మూఁపురములవలె నెత్తైన మూఁపురములు గలవాఁడు, చంద్రబింబమువంటి ముఖము గలవాఁడు, దశరథమహారాజ కుమారుఁడు, మంచి కీర్తి గలవాఁడు, భీణములనెడి జ్వాలలుగల యగ్నిహోత్రుఁడు, పరాజయ మెఱుఁగని పరాక్రమము గలవాఁడు, అతఁడొక్కఁడే ఖరదూషణాదులతోడ మిక్కిలి వేగముగ జనస్థానము నాశముచేసెను.

కం. అన విని పెనుఁబా మన న,ద్దనుజవరుఁడు రోఁజుచుఁ యథాస్థితి చెపుమా
చనుదెంచెనొ యింద్రామర,జనయితుఁడై యటకు రామచంద్రుం డనికిన్.

రోజుచుఁ = బుసగొట్టుచు, ఇంద్రాదిసురజనయుతుఁడై = ఇంద్రుఁడు మొదలగు దేవతలతోఁ గూడి.

తా. అది చెప్పఁగా విని రావణానుఁడు పెద్ద పామువలె శ్వాసము విడుచుచు నోరీ నిజము చెప్పుము. రామచంద్రుఁడు యుద్ధమునకు నిన్ దాడులను దోడు తెచ్చుకొని వచ్చెనా ? నీవు చెప్పినది యింతరివానికి సాధ్యమగు పనికాదు. కావున నెవరి తోడు తెచ్చుకొనె నని భావము.

—• అకంపనుఁడు రావణునకు శ్రీరాముపరాక్రమంబు వర్ణించి చెప్పుట. •—

క. తెలుపుమయన రావణుతోఁ, బలికెఁ నకంపనుఁడు రామభద్రునితేజో
బలవిక్రమవిధ మంతయుఁ, గలది గలట్లుగను వీతగర్వుం గుచుఁ. ౪౮౦

తేజోబలవిక్రమవిధము = తేజము, బలము, పరాక్రమము, వీనితీరు. వీత గర్వుఁడు = గర్వము లేనివాఁడు.

తా. చెప్పుమని రావణుఁ డడుగఁగా నకంపనుఁడు రామచంద్రమూర్తి యొక్క తేజస్సు, బలము, పరాక్రమము విధము గర్వము విడిచి యున్నదున్నట్లు లెట్లు లనెను.

తే. విల్లు పట్టెడివారిలోఁ నెల్లమేటి, బహుళదివ్యాస్త్రసుగుణసంపన్నవర్యుఁ
డాహవమునఁ బురందరునంతవాఁడు, రామనామాఁడు దివ్యపరాక్రముండు.

బహుళ = అనేకములైన, దివ్యాస్త్రములు, సుగుణములు సను సంపత్తి గలవారిలో శ్రేష్ఠుఁడు, ఆహవమునన్ = యుద్ధమందు, పురందరునంతవాఁడు = ఇంద్రునితో సమానుఁడు, దివ్యపరాక్రముండు = దేవతల పరాక్రమమువంటి పరాక్రమము గలవాఁడు.

తా. రాముఁ డను పేరు గలవాఁడు. విల్లాయుధములు ధరించువారిలో నెల్ల గొప్పవాఁడు. అనేక దివ్యాస్త్రములు సుగుణసంపత్తి గలవాఁడు. యుద్ధమునందు నింద్రునితో సమానుఁడు. దేవతల పరాక్రమమువంటి పరాక్రమము గల వాఁడు.

ఉ. ఆలనిసోదరుండు తనయన్నకుఁ దుల్యుఁడు శక్తి, దుందుభి
స్ఫీతరవుండు రక్తసరసీరుహనేత్రుఁడు లక్ష్మణుండు కం
జాతముఖుండు, నన్నకును సంతతియుం గడుఁజూచు సగ్నికి
న్వాతమురీతి, రాముఁవెలసం జెడియెఁ మనపట్టు దండకన్.

తుల్యుఁడు = సమానుఁడు, దుందుభిస్ఫీతరవుండు = భేరిధ్వనివంటి గొప్పకంఠ

ధ్వనిగలవాడు, రక్తసరసీరుహనేత్రుడు = ఎఱ్ఱకమలమువంటి కన్నులు గల వాడు, కంజాతముఖుడు = కమలమువంటి ముఖము గలవాడు.

తా. ఆ రామునకుఁ దమ్ముఁడొకఁడు గలఁడు. వాఁడు శక్తియందు నన్నకు సమానుఁడు. ఎఱ్ఱతామరవంటి కన్నులు గలవాఁడు. అయన పేరు లక్ష్మణుఁడు. కమలమువంటి ముఖము గలవాఁడు. ఎల్లప్పు డన్నకు నగ్నికి వాయువువలె ననుకూలుఁడు. అయినను ఈయన యుద్ధమందు లేఁడు. ఒక రామునివలననే దండకయందు మనయనికిఁట్లు పాడయ్యెను.

ఉ. చారసిఁ దోడు దేవతలు ♦ రాఁడు బలారియు, రామఁ డొక్కఁడే
క్రూరనిశాతబాణములఁ ♦ గూల్చెను రాక్షసకోటి నెల్ల, బం
గారపుఁబిండజతూపులు తెఁ ♦ గఁ విడి వెల్వడి పంచవక్త్రియు
క్రోరగపంక్తి లోఁచు నసు ♦ రో త్తముఁ గబళించె నాజిలోఁ. ౪౩

అగ్రే = యుద్ధమందు, తోడు = సహాయము, బలారి = ఇంద్రుఁడు, బంగారపు బిండజతూపులు = బంగారు పిడులుగల బాణములు, తెగఁ = ఆల్లెత్రాటిని, విడి = విడిచి, పంచవక్త్రి = అయిదు తలలతో, యుక్త = కూడిన, ఉరగ = పాముల, పంక్తులు = వరుసలు, కబళించెఁ = మ్రింగెను, ఆజిలోఁ = యుద్ధమందు.

తా. నీవు సంహరించినట్టును రామచంద్రునకు దేవతలు సాహాయ్యము చేయలేదు. ఇంద్రుఁడును రాలేదు. రామచంద్రమూర్తి యొక్కఁడే పదునైన బాణములే యాయుధములుగాఁ గొని రాక్షససమూహమునంతయు వధించెను. ఆ బాణములను నాయన ప్రయోగించుటయు లేదు. బంగారుపిడులు గల యా బాణములు తమంతటఁ దామె యల్లెత్రాటినుండి బయలుదేఱి యైదుతలల పాములై యుద్ధమందు రాక్షసుల నెల్ల మ్రింగెను.

కం. ఏయే తెఱఁగుల దిగులున, నేయే తెరువులను బోవు ♦ నెల్లపగఱి కా
య్యాయి తెఱఁగుల మఱి నా, యాయిపథంబులను దోఁచు ♦ నని రాముండుఁ.

తా. ఏయేవిధముల యేయేమార్గములందు రాక్షసులు భయపడిపోవుదురో యాయా విధముల నాయామార్గముల శత్రువుల కందఱికి రామచంద్రుఁడు యుద్ధమందుఁ గానవచ్చుచుండెను.

ఇచ్చటఁ గొందఱు రామచంద్రమూర్తి పెక్కు రూపముల ధరించి రాక్షసులకుఁ గానవచ్చినట్లు చెప్పెదరు. కొఱవి త్రిప్పినప్పుడు నిప్పుకా చోటనున్నను అన్ని చోటుల నున్నట్లు కానవచ్చిన విధముగా నత్యంత గమనవేగముచే నట్లందఱి కన్ని చోటులఁ గానవచ్చెను. మూలబలయుద్ధమునందు నిట్టులే వర్తించెను. ఇది యింద్ర

జాలము గాదు యోగవిద్యకాదు. అమ్మలెగమనశక్తి. దీనులను నను విశేషగ సామర్థ్యముచే రామదర్శనమునకు భయము కారణమని గోవిందరాజీయము. కంస నకు సర్వత్ర కృష్ణదర్శనమునకు భయమే కదా కారణము.

ఏయే తెఱఁగుల నేయే తెరువుల, భయపడిన రాక్షసులు రాక్షసస్వరూప మును దాఁచుట కేయే రూపము లెత్తుదురో వారివాఁకి నెపుట రామచంద్రుఁడే కానవచ్చెను. ఎవరేయే వస్తువుల చాటున దాఁచుకొనఁబోవుదురో వారివారి కా యావస్తువు లందు రామచంద్రమూర్తి కాననచ్చు చుండెను. ఆవస్తువులే రామ చంద్రమూర్తిగాఁ గానవచ్చెను. ఏయే తెరువుల నెవరెవరు స్వరక్షణార్థము పోదురో వారివారి కాయా మార్గములం దెపుట రామమూర్తియే కానవచ్చెను. దీనిచే ప్రతి రాక్షసుని యెదుట "స్వేచ్ఛా గృహీత" దేహములతో రామమూర్తి కానవచ్చెను. మహేశ్వరతీర్థీయము. తనిశ్లోకి.

కం. ఈ నెఱిఁ బాడయ్యె జన, స్థానం బన నాలకించి ♦ దశవదనుఁడు రో
షాననమున నన నరిగెద, నేనిదె మానవులఁ బట్టి ♦ హింసింపంగన్. ౮౮౫

ఈ నెఱిన్ = ఈ విధముగ, ఆలకించి = విని, దశవదనుఁడు = రావణుఁడు, రోష + ఆననమునన్ = కోపముతోడ నెఱ్ఱనైన ముఖముతో.

తా. ఈ విధముగ జనస్థానమంతయుఁ బాడయ్యెను అని యకంపనుఁడు చెప్పఁగా విని రావణుఁడు ముఖ మెఱ్ఱఁజేసి యిదిగో యిప్పుడే యీ మనుష్యులను జంప బయలుదేఱెదను.

చం.అసిన నకంపనుం డసియె ♦ నాసృపువిశ్రుతవిక్రమంబులన్
వినుమసురేంద్ర! కింక గొనె ♦ నేని యసాధ్యుఁడు, నిండువెల్లినేఁ
ఘనతరభాణపంక్తి నరి ♦ కట్టు, సతారము సగ్రహాంబు నౌ
ఘనపదమన్ శరంబులఁ బగల్చుఁ జుమీ రఘురాముఁ డుద్ధతిన్. ౮౮౬

విశ్రుత = ప్రసిద్ధమైన, కింక = కోపము, ఇందలి పూర్ణబిందువు కినుక యందలి నువర్ణస్థానమున వచ్చినదిగాదు. కినుక = కిన్కయగునుగాని కింక కాదు. ఇక్కడఁ గింక యనఁగా మితిమీఱిన కోపమని గ్రహింపవలెను. అసాధ్యుఁడు = గెలువరానివాఁడు, వీరికివారికని వ్యవస్థ చెప్పకుండుటచే నీకే కాదు బ్రహ్మ రుద్రేంద్రాదులకైన నసాధ్యుఁడని భావము (తీర్థీయము) నిండువెల్లినేఁ = పూర్ణ ప్రవాహమునైనను, అరికట్టున్ = అడ్డగించును, ఘనపదమున్ = ఆకాశమును.

తా. రావణుఁ డిట్లు చెప్పఁగా రామచంద్రుని బలపరాక్రమంబులను వివ రించి యకంపనుఁడు చెప్పుచున్నాఁడు. రాక్షసరాజా! నీ వాయనమీఁదికి యుద్ధము

సకుఁ బోయిన మేలు లేదు. ఆయనకుఁ గోపము వచ్చినా నీవేకాదు. బ్రహ్మేంద్రాదులును ఆయనను గెలువలేరు. పొంగి పొరలివచ్చిన సంపూర్ణప్రవాహమునైనను బాణములచే రాకుండ నిలుపఁగలఁడు. గ్రహనక్షత్రములతోఁ గూడిన యాకాశమునైనను బాణములచేఁ జీల్చఁగలఁడు.

విశ్రుతవిక్రమంబుఁ = (1) అతిమానుషకర్మములను. (2) ఇతిహాస పురాణములందుఁ బ్రసిద్ధమైన యతని చర్యలను; విక్రమము = పరుల నాశించి లోపరచుకొను సామర్థ్యము — ఇది త్రివిక్రమావతారమును సూచించుచున్నది; విక్రమంబు = విక్రమము చూపఁ బ్రారంభించెనా నివారింప సాధ్యము కాని వాఁడు, నిండువెల్లి నరికట్టు ననుటచే రాఁగల కృష్ణావతారమో గడచిన కృష్ణావతారమో సూచితము. భయానకావర్తశతాకులనదీ మార్గందదౌసింధు రిహ శ్రీయఃపతే — యని భాగవతము. ఇది మత్స్యావతారమును సూచించునని కొందఱు. తారలు, అశ్విని మొదలుగాఁగల యిరువదియేఁడు నక్షత్రములు, గ్రహములు, సూర్యాదులు, ఘనపదము ఆకాశ మనుటచే నది యధిష్ఠానముగాఁ గల యండకోశమునని యర్థము. పగల్చు = దీనిచేఁ ద్రివిక్రమావతారమునఁ జేసిన కార్యము సూచితము. "యోఅస్కభ్రాయదు త్తరగ్ం సధస్థం విచక్రమాణస్త్రేధోరుగాయ" యని శ్రుతి. గోవిందరాజ తీర్థితము.

"విక్రమంబుల నిన్నుమసుకేంద్ర కింకగొనెనేసి" యనుచో నిత్యయతి యని యప్పకవి — ఇది యుభయ యతులలోఁ జేరినది – వాస్తవార్థమున నిది యఖండ యతియే.

శా. శ్రీమంతుం డతఁ డుద్ధరింపఁగలఁ డుర్వీ, లీలఁ గూపార వే
లామర్యాద నడంచి యంబుసిధి కీలాలంబుఁ వే జగ
త్సామం బెల్లను ముంపఁజాలు గుసుశక్తు, డంబురాశిస్మయం
బామూలంబు హరించు, మారుతమునేనాఁకట్టు బాణంబులఁ. ౪౮౭

శ్రీమంతుఁడు = ఆయన కెట్టు లీశక్తి గలిగెనందువేని యాయన శ్రీమంతుఁడు — అడవులలో కూటికి గుడ్డకు లేక తిరుగువాఁడు, ధనసంపన్నుఁడనరాదు. లక్ష్మీదేవియుక్తుఁడనియే చెప్పవలెను. ఇచట మతుప్రత్యయము నిత్యయోగమును దెలుపును. భూమనిందా ప్రశంసాసు, నిత్యయోగేతిశాయనే సంబంధేస్తి వివక్షాయాం భవంతి మతు బాదయ — సిద్ధాంతకౌముది. సర్వదా శ్రీతోఁ గూడి యుండువాఁడని యర్థము. 'విష్ణోరేపానపాయినీ' యని వి. పు. శ్రీమంతుఁడు గనుకనే యింతటి శక్తిరంపన్నుఁడు. ఆ శ్రీ లేదాయెనా నిర్వ్యాపారుఁడే. ఈ విషయమునే, అప్రమేయంహి తత్తేజో యస్య సా జానకాత్మజా – సీతాదేవి యెవనిదో

వానితేజ మప్రమేయము అను మారీచవాక్యము స్మరణీయము. ఉర్వీ = భూమిని, ఉద్ధరింపఁగలఁడు = సముద్రములో మునుఁగు భూమిని నెత్తఁగలఁడు. ఇది వరాహావతారమును సూచించుచున్నది. 'క్షాం వరాహో భూత్వాహర' త్తని శ్రుతి. కూపార = సముద్రము యొక్క, అకూపారశ్చ కూపారో యని ద్విరూపకోశము. వేలామర్యాద = చెలియలికట్ట దాఁటి రారాదను నియమము, కీలాలంబులన్ = నీటియందు, జగత్సంసుంభెల్లను = సమస్త ప్రపంచంబును, గురుశక్తుఁడు = గొప్ప శక్తి గలవాఁడు, ఉర్వీ = అనఁగా భూమియ దలి జనుల నని గ్రహింపవలెను. శ్రీమంతుఁడు కాపున సంసారసాగరమున మునిఁగిన జనుల నుద్ధరించుననుటచే లక్ష్మీపురుషకారమువలననే జను లుద్ధరింపఁబడుదురని సూచితము. కాపున దేవీయుక్తుఁడైన భగవంతుఁడే సేవ్యుఁడు - శ్రీమంతుఁ డుర్వి నుద్ధరించుననుటచే శ్రీదేవికి భూదేవికి సవతిమచ్చరము లేదని యెఱుఁగవలయు. శ్రీయంశమే భూమి.

సీతావిశిష్టుఁడగు రామచంద్రమూర్తి భూమిమీఁదఁ బుట్టి సంసారసాగర మున మునిఁగినవారి నుద్ధరించుననుటచే నాయన పరాత్పరుఁడని యాయన మోక్ష ప్రదానసామర్థ్యము చెప్పఁబడెను.

జగత్సంసుంభెల్లను కీలాలంబుల్ ముంపఁజాలు ననుటచే జగత్సంహార శక్తియుఁ జెప్పఁబడెను. సంహారకారణముకూడ శ్రీరాముఁడే యని తీర్థీయము. ఇందు సంకర్షణావతారమును సూచించునని. గో॥రా॥

గురుశక్తుఁడు = పరాస్య శక్తి ర్వివిధైవ శ్రూయతే స్వాభావికీ జ్ఞాన బల క్రియాచ॥ ఈయన పరశక్తియే యనేకవిధములఁ బ్రసిద్ధిఁ జెందినది. అవి యేవన, స్వభావసిద్ధములైన జ్ఞానము బలము క్రియ మొదలయినవి. అంబురాశిర్మయము = సముద్రగర్వము, ఆమూలము = మూలముట్టుగ, హరింపంజాలు ననుటచే రామచంద్రమూర్తి చేయఁబోవు సేతుబంధనకార్యము సూచింపఁబడియె. మారుతము నేర్ = వాయువునైనను, ఆఁకట్టు = అడ్డగించును, ఆఁగు + కట్టు = ఆఁకట్టు, ఇచ్చట మారుత మనునది అన్నిభూతముల కుపలక్షణము. పృథివ్యప్తులీయుతే ఆవస్తేజసి లీయంతే యని చెప్పిన క్రమపరికారము పరిలయము చేయఁగలఁడని భావము.

ఎల్లలోకసికరమున్ హరించి యని క్రిందిపద్యమునఁ జెప్పఁబడుటచే నిచట సంహారక్రమమే గ్రాహ్యము.

తా. శ్రీమంతుఁడగు రామచంద్రమూర్తి భూమిని నుద్ధరింపఁగలఁడు. అవలీలగ సముద్రము చెలియలికట్ట దాఁటి రారాదను నియమము నణఁచి భూమి సంతయు సముద్రములో ముంపఁగల శక్తిగలవాఁడు. సముద్రగర్వమును మొదలు

ముట్ట నాశము చేయ గలఁడు. బాణములచే వాయువ్యునైనను నడ్డగట్టఁ గలఁడు.

చం॥ ఘనతరవిక్రమంబునను ♦ గాధమహాయశుఁ డాతఁ డెల్లలో
కనికరముఁ ♦ హారించియును ♦ ప్రమ్మర సృష్టి యొనర్పఁ జాలు, నా
మనుజమృగేంద్రుఁ డీప్రజల ♦ మానుగ నట్టులె చేయు, నీకు నా
మనుజవరుం డసాధ్యుఁ డని ♦ మన్మత మియ్యది పంక్తికంధరా! ౨౮౨

ఘనతరవిక్రమంబునను = మిగులగొప్పది యగు పరాక్రమముచే, గాధ మహాయశుఁడు = అధికమైన గొప్ప కీర్తి గలవాఁడు, ఎల్లలోకనికరముఁ = సమస్తములైన లోకముల సమూహమును, మన్మతము = నా యభిప్రాయము, పంక్తికంధరా = పదితలలు గలవాఁడా, ప్రజలఁ = మనుష్యులను, ప్రజాస్యత్సంతతే జనే. అమరకోశము, అథ ప్రజానామధిపప్రభాతి॥ రుపు.

తా. అధికమైన పరాక్రమముచే విశేషకీర్తిమంతుఁడైన రామచంద్రుఁడు సమస్త లోకములను సంహరించి మరల సృష్టింపఁగలఁడు. ఈ ప్రజల నట్టులే చేయఁగలఁడు, రామచంద్రమూర్తి నీకు గెలువ సాధ్యముకాని వాఁడని నాయభిప్రాయము.

విక్రమంబునను = సంకల్పమాత్రముచే, "నారాయణోకామయత" – "ఇచ్ఛామాత్రప్రభోస్సృష్టి" ఇత్యాదులు, మహాయశుఁడు = మఱ్ఱుణైశ్వర్యసంపన్నుఁడని ప్రసిద్ధిగన్న వాఁడు, ఎల్లలోకనికరముఁ = ఇట్లనుటచే సండములలోఁ గూడిన సమస్త లోకములు సూచితము. ప్రమ్మర సృష్టి యొనర్పఁజాలు = ఇట్లు చెప్పుటచే పూర్వకల్పాంతమున సంహరించిన యీయనయే మరల సృష్టియుఁ గావించెను. ఈ రెండు కార్యములు చేసినవాఁడొకఁడేయని సూచితము. ఈ విధముగ సృష్టి స్థితి సంహారములకు మూఁటికిఁ గర్త రామచంద్రమూర్తియే యని చెప్పఁబడెను. ఇవియే కదా పరబ్రహ్మ లక్షణములు — టీయి.

"ఏకోహవై నారాయణ ఆసీత్, నబ్రహ్మా నేశానో, నాపో, నాగ్నీషోమౌ, నేమేద్యావా పృథివీ, ననక్షత్రాణి ననగారో్ నచంద్రమా స్స ఏకాకీ నరమేత", మహోపనిషత్తు.

నారాయణుఁ డొక్కఁడే యుండెను, బ్రహ్మలేఁడు, శివుఁడు లేఁడు. జలములు లేవు. అగ్నిసోములు లేరు. ఈ భూమి, యీ యాకాశము లేదు. నక్షత్రములు లేవు. సూర్యుఁడు లేఁడు. చంద్రుఁడు లేఁడు. ఆయన యొక్కఁడే క్రీడింపలేనివాఁడయ్యెను.

అని యీ ప్రకారము జగత్సృష్టి సంహారకర్తృత్వాములు నారాయణు కృత్యము లని యుపనిషత్తులు చెప్పుచుండ నీవు రామచంద్రమూర్తి యనియెదవే

యది యెట్లనిన - ఆ సరిసింహమూర్తియే యీయన 'రాక్షణుఁ జంప దేవతా బృందప్రార్థిత సనాతనుఁడు విష్ణువుద్భవించె ధరిత్రి నరాకృతిన్' అనుటచే (అయో-2) నారాయణుఁడే యీ రామచంద్రమూర్తిగాని తిర్భిన్నుఁడు గాఁడు. లోకనికర మని సముదాయముగఁ జెప్పుటచే తమస్సు మొదలుపృథివివఱకు నానా వికార ములు పొందిన ప్రకృతియనియుఁ బ్రజల ననుబంధవచనప్రయోగమునుచే (ప+జ) జీవాత్మలనియు గ్రాహ్యము. జీవప్రకృతులు నిత్యములైయుండ వానికి సృష్టి చెప్పవచ్చునా యందువేని సృష్టి శబ్దమునకు విడుచుట యని యర్థముకాని లేనిది నూతనముగా గల్పించుట యనికాదు. కావున హరించుట యనఁగా లోప లికిఁ దీసికొనుటయనియు, సృష్టి యనఁగా వెలుపలికి విడుచుట యనియు గ్రహింప వలయును. ఇచ్చటఁ జెప్పఁబడిన జీవాత్మలు ప్రకృతిలో లీనమై యుండినవి యని గ్రహింపరాదు. మనుజవరుండు=పురుషోత్తముఁడు = పురుషులకంటె (రాక్షసుల కంటె) నుత్తముఁడు. పురుషోత్తముఁ డన్నట్లు మనుజులకంటె శ్రేష్ఠుఁడు మనుజ వరుఁడు. వరశబ్దమునకు శ్రేష్ఠుఁడని యర్థము.

మత్+మతము=నా యభిప్రాయము ఆయనపరాక్రమమును గన్నులారఁ జూచిన నాయభిప్రాయము.

మన్మతము = (1) నేను రాక్షసజాతిలోఁ జేరినను పూర్వజన్మకృత సుకృత పరిపాకవశమున శ్రీరామమహత్త్వవిషయజ్ఞానము గలిగిన నాయభిప్రాయము.

నీవో 'అసురంయోని మాపన్నా మూఢా జన్మని జన్మని.' యన్నట్లు పాప వశమున నాసురప్రకృతిగల మూఢుఁడవు. నీవసుగుఁడవు కావున (అసు+ర) ప్రాణహింస చేయు టొక్కటే యెఱిఁగినవాఁడవు. కావున నీ వాయనమహిమ యెఱుఁగఁజాలవు. 'మాంసము సమలెడి దుష్టసృకంనులు కానంగలేరు ధర్మ' మన్నట్లు హింసాలోలురైన క్రూరులకు రామతత్త్వ మెట్లు తెలియఁగలదు? (2) సనత్కుమారాదులు చెప్పిన యితిహాస శ్రవణాదుల వలనఁ గలిగిన రామ పరత్వ జ్ఞానము గలిగిన నాయొక్క; వేఁటలవాఁడగుటచే మాఱువేషములతో ఋషుల యాశ్రమములకుఁ బోయి వారువారు చెప్పు తత్త్వజ్ఞానము వినికిడిగలవాఁడు. (3) మాల్యవంతుఁడు మొదలగువారు చెప్పిన మాలి - సుమాలి వధాది వృత్తాంత శ్రవణములవలన వాస్తవ విషయ మెఱిఁగిన నాయొక్క (4) విశ్వరూప దర్శనము వలెఁ బదునాలుగువేల రాక్షసుల యుద్ధమంను ప్రతి రాక్షసునకు రామ విగ్రహ భేదాది ప్రతివృత్తి గల నాకు-యుద్ధమందలి రాక్షసుఁ డొక్క రామునే చూడఁ గలిగెను. నేనో యొకొక్కరాక్షసుని యెదుట నొకొక్కరామని చొప్పున ననేకరాముల నేకకాలమందుఁ జూచితిని. అట్టి నాయొక్క యభిప్రాయము, అటు

గాదేని యుపేంద్రునని నెఱమున ఋషియే రామపరత్వము స్తుతించెనని యెఱుఁగ నగు. గోవిందరాజీయము. ఈ వ్యాఖ్యాత యభిప్రాయ మేమన:- అకంపనుఁడు తనకుఁ బ్రతికూలుఁడుగాక యేమి జరుగునో చూతమని సాక్షిగా వచ్చినవాఁడగుటచేఁ దనమహిమఁ జూచి యబ్బురపోయిన వీనిచేత వాస్తవ విషయము రావణునకుఁ జెప్పించిన నిఁక నైన వాఁడు మేలుకొని తన కనుకూలుఁడై ప్రవర్తించును గాక యని రావణు మేలుకోరి వీని కిట్టి జ్ఞానమును రామచంద్రమూర్తియే యును గ్రహించెను అని.

పంక్తికంధరా=రామఁ డొక్క తల గలవాఁడు. నేను బదితలలు గలవాఁడ నని గర్వపడెదవేమో. సహస్రశీర్షా యని చెప్పినట్లు రామలక్ష్మణు లిరువురు వేయేసి తలలుగలవారు (ఆదిశేషుఁ డగుటచే లక్ష్మణునకు వేయి తలలని యెఱుఁగ నగు) కంధర శబ్దమునకు మేఘు మనియు నర్థము. కావున వారు గట్టిగ శ్వాస విడిచిరేని యీ వాయువునకు మేఘమువలె నీ వెక్కడ నెగిరిపోదువో; ఎదుట నిలువ నైన నిలుపఁగలవా? ఇఁక యుద్ధమేమి చేయఁగలవు? అల్పశక్తి గల నీవు అనంతశక్తుఁడగు వానితో నెట్లు యుద్ధము చేయఁగలవు? అయిన మనుజవరుఁడు. నీకు మనుజులచేఁ జావకుండ వరము లేదుగదా కావున నీపాలిటి మృత్యుదేవత యే.

ఉ. ఈ యొకఁడంచుఁ బల్క నది యేటికి లోకమునందుఁ గల్గు ర
క్షోవరలోక మంతయును గూడియు నాతని డాయలేదు పా
పాపహకర్మశాలి దివిజాలయముం జొర నేరనట్లు; లా
భావిభుఁ జంపుయు క్తి బరిపూర్ణమనంబున విన్మ చెప్పెదన్. ౪౮

రక్షోవరలోకము = రాక్షసశ్రేష్ఠులు, సముచి హిరణ్యాక్షశిపు శంబర, బలి మొదలగువారిలు, అంతయు = అందఱుకలిసి యొక్కటిగఁ జేరియు, డాయలేదు = సమీపింపనైనఁ జాలదు. ఇఁక నీ వొక్కఁడ వేమి చేయఁగలవు? సమస్తార్థము న నేవచనప్రయోగము. లేదు అనునది యమహాదర్థకద్యోతకము. అచేతనము లెన్నియైన నొక చేతనమునకు సరి రాఁగలవు! అని భావము. పాపహకర్మశాలి= పాపము గలిగించు కార్యములు చేయువారి సమూహము, దివిజాలయమున్ = స్వర్గమును.

తా. రామచంద్రమూర్తిని గెలువలేనివాఁడవు నీ వొకఁడవే కాదు. లోక మునఁ గలుగు రాక్షసశ్రేష్ఠు లందఱును మనుష్యులును అందఱు నేకమైనను అయిన సమీపమునకునైనఁ బోలేరు. అయిన యొకఁడు; మే మిందఱము చేరిన నేల యాయనను గెలువలే మందువేమో — ఎందరు పాపాత్ములు గుమిచేరినను స్వర్గమునకుఁ బోఁగలరా! పాపాత్ములకు స్వర్గప్రాప్తి లేనట్లు పాపాత్ముఁడవైన నీకు

రామ సాలోక్యప్రాప్తియు లేదని భావము. కావున రామచంద్రమూర్తిని నీవు చంపఁదలఁచిన (చచ్చినవానితో సమానునిఁగఁ జేయఁదలఁచిన) నే నొక యుపాయము చెప్పెదను. ఏకాగ్రచిత్తముతో వినుము.

{అకంపనుఁడు రావణునితో సీతాపహరణము / శ్రీరామవధోపాయంబుఁగఁ జెప్పుట}

ఉ. ఏమని చెప్పువాఁడ నసురేంద్ర! రఘూత్తముభార్య సీత నా
భామ త్రిలోకసుందరి యిభప్రతిమాననయూన యౌవనో
ద్దామ నితంబినీమణి యుదంచిరత్నవిభూషితాంగి, యీ
సామజవైరిమధ్యకును సాటి జగంబున లేదు రాక్షసా. ౪౯౦

ఇభప్రతిమాననయూన = ఇభ = ఏనుఁగు నడకతో, ప్రతిమాన = సమానమైన, యూన = గమనము గలది, యౌవనోద్దామ = ప్రాయముచే గొప్పది, నితంబినీమణి = స్త్రీలయందు శ్రేష్ఠురాలు, ఉదంచిత = మిక్కిలి ప్రకాశించు, రత్న విభూషితాంగి = రత్నములచేఁ జెక్కఁబడిన భూషణములచే నలంకరింపఁబడిన దేహము గలది, సామజవైరి = సింహము నడుమువంటి, మధ్య = నడుము గలది.

తా. ఓ యసురరాజా! రామచంద్రుని భార్యయగు సీతను గురించి నే నేమి చెప్పఁగలను? రామచంద్రునిగురించి వృత్తభావుఁడని, పృథాంసుఁడని చెప్పితిని. సీతావిషయమై చెప్పుటకు నాకు సాధ్యము గాదు. అయినను చెప్ప నలయును గావునఁ జెప్పెదను. ఆమె సౌందర్యమువంటి సౌందర్యము గలది మూఁడు లోకములయందును లేదు. ఆమె నడక యేనుఁగునడక వంటిది. నడిమి ప్రాయమందున్నది.

'త్యజేదంత్యకులోద్భూతాం వృద్ధస్త్రీం కన్యకాంత్యజే' త్తనునట్లు ముసలిది గాదు. లేత వయస్సుది గాదు. నితంబినీమణి = స్త్రీలయందు రత్నము వంటిది. ఇప్పుడు నీకుండు స్త్రీలందఱు బంగారుముద్దలు. వీరిలో నామెను దెచ్చి యుంచి తివా రత్నములు చెక్కిన యాభరణమువంటి దగును. ఆమె స్వభావముచేతనే సుందరి. 'సామ్నోలాయుధములు ముద్దుగుమ్మలకు' నన్నట్లు భూషణములు ధరించుటచే మరింత సౌందర్యము హెచ్చినది. సింహము నడుమువంటి సన్నని నడుము గలది. ఆకొకు సమానమైనది లోకమున లేదు.

రఘూత్తముభార్య = రామచంద్రుని మహిమ నీకుఁ జెప్పితిని గదా. అటువంటివాఁడు 'ప్రాణేభ్యోపి గరీయసీ' యని తన ప్రాణముకంటె గొప్పగాఁ జూచుకొనునది మరి యెంత మహిమగలదిగా నుండవలెనో చెప్పుటకు నాకు సాధ్యమా?

త్రిలోక సుందరి = మూఁడు లోకములం దుండు సుందరపదార్థముల సౌందర్య మెల్ల నొక్కటిగ నొక్కచోఁ గుప్ప చేసినను ఆమె సౌందర్యమునకు సరిరాదు.

కం. సురులను గంధర్వుల న,చ్చరలను నాశుల నైన ♦ జానకి నెనయం
దరుణీమణి లేదనఁగా, నరసతుల వచింప నేల ♦ నమదము రేఁ్రడా. ౪౯-౧

సురులను = దేవతాస్త్రీలయంద్నైనను - మరిశబ్దమునకు స్త్రీలింగరూపము సురీ, దాని తత్సమము సురి. దాని బహువచనరూపము సురులు, దేవతలు అను నర్థమున సురలనియే రూపము. కొన్నియెడలనడంబు తృతీయాసప్తములకును బహుత్వంబున ద్వితీయ చూపట్టెడి, ప్రౌ. వ్యా కారిక ౧౮. 'బలిమిఁగొనినధనము పదివేలయొంటెలఁ బెట్టికొరాఁగ వైదిభీకుఁడు నిచ్చె నకులుఁడు' భార. సభా. ౧ ఆ. 'అనిన నలుగాలవాన గోవును సశేష శబ్దముల సూత్రమును లోహజాతిఁ గాంచ,న మును మనుజుల విభ్రుండు సమధికత్వభాజనములఁ్రడు వేదప్రపంచవిదులు,' భార - శాంతి. ౧ ఆ. గంధర్వులక్ = గంధర్వస్త్రీలయందు, అచ్చరలను = అప్సరసస్త్రీల యందు, ఆశరుఁక్ = రాక్షసస్త్రీలయు దు - నసుత్ + అమరేం్రడా = నమస్కరించుచున్న యింద్రుఁడు గలవాఁడా.

తా. దేవతాస్త్రీలయందుఁగాని గంధర్వస్త్రీలయందుఁగాని అప్సరసలందుఁ గాని రాక్షసస్త్రీలయందుఁగాని జానకితో సమానమైనస్త్రీ లేదు. ఇఁక మనుష్య స్త్రీలయందు లేదని చెప్పనలెనా.

దేవతాస్త్రీలకంటె గొప్పదనుటచే నాయొల్లఖ్మిరయే యని భావము.

కం. ఆమెను నీ విటఁ దెచ్చిన, గామి రఘూ త్తమఁుఁడు చచ్చుఁ ♦ గాంతావిరహో
ద్దామానలమునఁ బడి యస, నామాటల నాదరించి ♦ యసురేం్రడు డనఁ్.

ఆమెను - ఆ + అమ్మ - ఆ + అమ = ఆమి - కావున ఆమెను అనఁగా ఆ యన్నమును అని యర్థము. ఇట్టిమాతృబుద్ధి సీతయందుఁగలవాఁడగుటచే దానిని అని చెప్పక ఆమె అని చెప్పెను. ఇటక్ = ఈ ప్రదేశమునకు - లంకకు - కామి = ఆమె యందుఁ గామముగలవాఁడు, కాంతా విరహోద్దామానలమునఁ్ = ప్రియురాలి వియోగమను గొప్ప యగ్నియందు, ఆదరించి = ఆలోచన బాగున్నదని యూహించి.

తా. ఆమెను నీ విచ్చటికిఁ దెచ్చితివా యామెయందు గామముగల రాముఁడు ప్రియురాలిని నెడఁబాయుటచేఁ గలిగిన తాప మనెడి యగ్నిలోఁబడి చచ్చును. అని చెప్పఁగా రావణుఁ డాయాలోచన బాగున్నదని యూహించెను. లేక కాఁడుది దొరకుట యొకటి, యుద్ధము లేకయే శత్రువు చచ్చుట యొకటి. ఈ కారణములచే నా యాలోచన వానికి రుచించెను.

పూర్వపుణ్యవశమున జ్ఞానముగలిగి రామునందుఁ భరతత్వబుద్ధి గలిగిన యకంపనుఁ డిట్టి దురాలోచన మేల చెప్పెను?

ఁ. 'యథా రాజా తథా ప్రజా' యన్నట్లు రాజు లెటువంటివారో ప్రజ లట్టి వార లగుదురని చెప్పినపుడు ఇఁక రాజసేవకు లట్టివారగుట యేమి యాశ్చర్యము?

_ఴ. 'అర్థదాసా జనాస్సర్వే' యన్నట్లు కడుపుకూటికై యొకరియొద్దఁ గొలు వునకుఁ గుదిరినవాఁ డెంత గుణసంపన్నుఁడైనను దనయేలినవానికిఁ బ్రియముగ మాటలాడకుండిన సతనియనుగ్రహము రాదు.

3. జరిగినది చెప్పి యూరకుండవచ్చునుగదా. ఈ దురాలోచన యేల చెప్పవలెనని రావణానుకుఁడు తలంచినట్లు యుద్ధమునకుఁబోయెనా దండకలోనే రామచంద్రమూర్తియే హతుఁడగుట నిజము. తదువాత గుంభకర్ణుఁడు తూఁగుఁ బోతు. ఇంద్రజిత్తు బాలుఁడగుటచేఁ దండ్రిపగదీర్చుకొనుటకై వాఁడు, తక్కిన కొడుకులు, బంధువులు, యుద్ధమునకు వత్తురు. చత్తురు. విభీషణుఁడు రాజగును. తనకూటిలో మట్టిపడును. కావున మంథర తనసౌఖ్యమునకై కైకకు దురాలోచన చెప్పినట్లు వీఁడును రావణుఁడు యుద్ధమునకుఁ బోకుండునట్లు వానికిఁ బ్రియముగ నుండునట్లు చెప్పెను. రావణుఁడు దుష్కామి. స్త్రీవ్యసనాసక్తుఁడు గావున నది వానికి రుచించెను. తన కొకయాఁడుది లభించిన ట్లగును. రాముఁడు చచ్చిన ట్లగును. కావున నీయాలోచన నామోదించెను.

ర. ఇచ్చట నొక్కవిషయ మాలోచింపవలసియున్నది. నీవు సీతాదేవిని హరించితివేని రామచంద్రమూర్తి కామి గావున భార్యావియోగతాపమునఁ జచ్చునని యకంపనుఁడు చెప్పెనుగదా. ఇది శాస్త్రసిద్ధమా లోకసిద్ధమా? మరణించిన భార్యవెంట భర్త సహగమనముచేయవలయునని శాస్త్రము విధింపలేదు. కాముకుఁడయ్యేనేని రెండవవివాహము చేసికొనవచ్చును, "దేశేదేశే కళత్రాణి" యని రాముఁడే చెప్పెనుగదా. లేదా విధుఁడైనఁ బ్రహ్మచర్య మవలంబించి యుండవచ్చును. కావున నిది శాస్త్రసిద్ధముకాదు. లోకసిద్ధమా యనిన భర్తవెంట సహగమనముచేసిన స్త్రీలు గలరుగాని భార్యవెంట సహగమనముచేసినవారుకాని మరి వివాహమునఁ జచ్చినవారుగాని మగవారియందింతవఱకులేరు. శాస్త్రము లోకాచారమిట్లుండ సీతనపహరించిన రామచంద్రుఁడు చచ్చునని యకంపనుఁ డేమని యుపదేశించెను? అనుభవమునకు వచ్చినవిధముగ దీనివలన విపరీతఫలము గలిగినఁ గలుగవచ్చును. భార్య చచ్చినదనిన 'భార్యాదుఃఖం పునర్భార్యా' రెండవభార్య వచ్చునఱకే చచ్చిన మొదటిభార్యవిషయమైన దుఃఖ మన్నట్లు, కొన్నాళ్లేడ్చి యూరకుండును. అటుగాక పరుఁడు హరించికొని పోయినాఁడనిన నాయవ

మానముచే రోషముపెరిగి యీ దొంగను జంపఁబూనెను. కావున నీ యుపాయ మపాయముతోఁగూడినది. అయినదేమోయైనది పోయినదేమో పోయినదని యూర కున్నను గలహములేదు. నా చెల్లెలి ముక్కుచెవులు కోసితివిగావున నీ పెండ్లాము గొంతు కోసెదనని సీతాదేవిని జంపి పీనుఁగును అక్కడనే పాఱవేసియుండిన రాముఁడు దానిని జూచి యెవరో రాక్షసులు చంపిపోయినారని కొంతసే పేడ్చి యూరకయుండియుండును. లేదా యకంపనుఁడూహించినట్లు రామచంద్రుఁడుచచ్చినా వ్యసనములేదు. అటుగాక యిటుగాక లంకలోఁ దెచ్చిపెట్టుకొనుట చూడలోఁ గొఱవి చెక్కినట్లేగదా. ఈ ఊహాలోచన యకంపనుఁడు రావణు మేలుకోరి చెప్పెనా కీడుకోరి చెప్పెనా! వీనిక్షేమము సుఖము రావణుక్షేమముపై నాధారపడి యుండుటచే బుద్ధిపూర్వకముగా నతని కీడుకోరి చెప్పినాఁడనుట సమంజసము గాదు. కావున వానియాలోచన వేరువిధమై యుండనలయును. ''జనకాత్మజ సంబంధం బున రాముం డప్రమేయతేజుండయ్యెను'' అని మారీచునకుఁ గలిగిన జ్ఞానమే యకం పనునకుఁ గలిగియుండవచ్చును. రామచంద్రుఁడు శ్రీమంతుఁడని యకంపనుఁ డును చెప్పెను. అనఁగా శ్రీచేఁ బ్రసిద్ధికిపచ్చినవాఁడని యర్థము. శ్రీసీతాదేవి లేక పోయిన నప్రమేయతేజము రామునకు లేదు. ఆ యప్రమేయతేజ మెట్టిదైనది యనుభవ జన్యజ్ఞానము గలవాఁడగుటచే మారీచుఁడు సీతాదేవిని హరింపవలదని రావణునకు బోధించెను. అనుభవజన్యజ్ఞాన మకంపనునకు లేదు. కావున సీతా రాముల వేరుపరుపవచ్చునని యకంపనుఁడు తలఁచెను.

సృష్టిస్థిత్యంతకారిణ నిగ్రహానుగ్రహాత్మనా ॥అహి॥ అన్నట్లు భగవంతు నందు పంచవిధ సంకల్పశక్తులు గలవు. అనుగ్రహశక్తికే కృపయని పేరు ఈ కృపాశక్తిచేతనే భగవంతుఁడు సృష్టి, స్థితి, లయము, నిగ్రహము కావించుచుండును. ఇన్నిటికిఁ గృపయే కారణము. ఈ కృపాశక్తియే లక్ష్మి. ''లక్ష్మ్యాస్యహృష్కేశో దేవ్యాకారుణ్యరూపయా। రక్షకస్సర్వసిద్ధాంతే, వేదాంతేషు చ గీయతే'' కారుణ్యరూపిణియగు లక్ష్మీదేవితోడ నారాయణుఁడు జగద్రక్షకుఁడు అని వేద ములు వేదాంతములు సిద్ధాంతము చేయుచున్నవని యర్థము. కావున వాస్తవ మున సృష్టి స్థితి సంహారకార్యముల కవ్యవధానకర్త్రి లక్ష్మీదేవియే. ఎండచేత నూగ్యఁ డెట్లు కార్యములు చేయుచున్నాఁడో యట్టులే యీమెచే భగవంతుఁడు కార్యములు చేయుచున్నాఁడు. సీతోపనిషత్తునందు — ''శ్రీరామసాన్నిధ్యవశా జ్జగదాధారకారిణీ (జగదానందకారిణీ అని పాఠాంతరము) ఉత్పత్తి స్థితి సంహార కారిణీ సర్వదేహినామ్ సీతాభగవతీ జ్ఞేయా మూలప్రకృతి సంజ్ఞితా పరిణ వత్వా త్పరికృతిరితి వదంతి బ్రహ్మవాదినః'' సాదేవీ త్రివిధాభవతి శక్త్యాత్మనా ఇచ్ఛాశక్తి క్రియాశక్తి సాక్షాచ్ఛక్తిరితి; ఇచ్ఛాశక్తి స్త్రివిధాభవతి శ్రీభూమి

సీతాత్మికా శ్రీదేవీ త్రివిధం రూపం కృత్వా భగవత్సంకల్పానుగుణ్యేన లోకరక్షణార్థం రూపం ధారయతి.

శ్రీరామసాన్నిధ్యవశమున నీమె జగదాధారయు సర్వదేవతల యుత్పత్తి స్థితి సంహారకారిణీయు నగుచున్నది. భగవదీయగు సీతకే మూలప్రకృతి యని పేరు. ప్రణవమగుటచే ప్రకృతియని బ్రహ్మవాదులందురు. ఆమె త్రివిధ శక్త్యాత్మికా - ఇచ్ఛాశక్తి - క్రియాశక్తి - సాత్త్వికశక్తి - ఈ యిచ్ఛాశక్తి శ్రీ భూమిసీత లని మూడువిధములు - ఈ శ్రీదేవి త్రివిధరూపములు ధరించి భగవత్సంకల్పానుసారముగ లోకరక్షణార్థము రూపము ధరించుచుండును. సర్వభూతసృష్టి యీమెవలన జరుగుటచే నీమె సర్వలోకజనని యనబడుచుండును. ఇదియే సంగ్రహముగ మాయా యయ్యెను. మాంసూ యనగా, యా = ఎవతె, మా = తల్లియో యీమె మాయ — ''లోకమాతా మా రమా మంగళదేవతా'' దాని సంగ్రహరూపమే మా = అమ్మ.

తల్లిని బిలుచునపుడు అమ్మా యందుమేకాని నా యమ్మ యనముకదా. కావునఁ దల్లియను నర్థముగల మా శబ్దముచే లక్ష్మీదేవి పిలువఁబడును. ఈమె లోకమునకుఁ దల్లి యగుటచేగదా లోకమానకు సంతియుఁ జందమామ యయ్యెను.

మమయోనిర్మహద్బ్రహ్మ, తస్మిన్ గర్భం దధామ్యహమ్।
సంభవః సర్వభూతానాం తతో భవతి భారత॥
సర్వయోనిషు కౌంతేయ, మూర్తయః సంభవంతి యాః॥
తాసాం బ్రహ్మ మహద్యోనిః, రహం బీజప్రదః పితా॥ భ.గీ. ౧౪, శ్లో. 3॥౪

భగవంతుఁ డేయే యవతార మెత్తుచుండునో యామెయుఁ దదనుగుణమైన రూప మెత్తుచుండును. ఇంతటి శక్తి తన స్వాధీనమం దుండుటచేగదా రామచంద్రుఁ డింతటివాఁడైనాఁడు. ఈమె రావణుస్వాధీనమం దుండిన రావణుఁ డింతవాఁ డగును. అప్పుడు రాముఁడు జీవించినను మృతప్రాయుఁ డగును. ఇప్పుడు శ్రీమంతుఁడగువాఁడు సీతను వేఱుపఱిచిన నశ్రీమంతుఁడు అనఁగాఁ దరిద్రుఁ డగును. అంతియకాదు. శ్రీమంతునిలో శ్రీ పోఁగా మంతుఁడుమాత్రమే మిగులును. మంతుఁడు అనఁగా మనుష్యుఁడు - ''మర్త్యాపరాధమోర్మంతుః'' అని నానా - అనఁగా పరశురామునందుండిన భగవత్తేజస్సు పోఁగానే యాయన నిర్వీర్యుఁడై బ్రాహ్మణత్వమాత్రము మిగిలినవాఁడయినట్లు రాముఁడును మనుష్యమాత్రత్వము మిగిలినవాఁడగును. అప్పుడు సులభముగ జయింపవచ్చును. తమ రాజు బాగుండినఁ దాము బాగుండవచ్చు నని యాలోచించి సద్భావముతోనే

యీయాలోచన చెప్పెనుగాని సూర్యునినుండి యెండను విడఁదీసినట్లు వారి నిద్దఱు వేఱుపఱుప సాధ్యమా యనిమాత్ర మాలోచించినవాఁడు కాఁడు.

నీవిట్టి పొరపా టభిప్రాయముగలవాఁడవై యున్నావు. నీయభిప్రాయము సరిగాదని తెలుపుటకే "అనన్యా రాఘవే ణాహం భాస్కరేణ ప్రభా యథా" నూర్యునకు నెండవలె రామునకు నేనవన్యను నీవు వేఱుపఱుపలే వని సీతాదేవి రావణునకు బోధించెనుగాని యవి వానిచెవులలో దూఱినవికావు.

ఈ పద్యంబున నాదరించి యనుమాటకు మహేశ్వరతీర్థీయు వ్యాఖ్యయం దిట్లు వ్రాయఁబడెను.

అథాపరాం కథాం దివ్యాం, శృణు రాజన్ పురాతనీమ్,
యదర్థం రామమైదేహీ, రావణేన హృతా పురా
పురా కృతయుగే రామ, ప్రజాపతిసుతం ప్రభుమ్.
సనత్కుమారమాసీనం, రావణో వాక్య మబ్రవీత్.
రావణః॥ దైత్యదానవరక్షాంసి యే మయా సన్నుకేరయుః
కాం గతిం ప్రతిపద్యంతే, కేన తే హరిణాహతాః.

సనత్కుమారః॥ యేయేహతాశ్చక్రధరేణ రాజన్ । త్రైలోక్యనాథేన జనార్దనేన। తేతే గతా స్తన్నిలయం నరేంద్రా, క్రోధోపి దేవస్యపరేణ తుల్యః॥ శ్రుత్వా తత స్తద్వచనం నిశాచరః, సనత్కుమారస్య ముఖాద్వినిర్గతమ్। తథాప్రహృష్టస్య బభూవవిస్మితః కథం ను యాస్యామి హరిం మహావనే॥

మునిః॥ మనసశ్చింతితం యత్తద్భవిష్యతి తదాహవే।
సుఖీభవ మహాబాహో, కించిత్కాలం ప్రతీక్షయ॥
అథవా రాక్షసేంద్ర! త్వం యదీదం ప్రష్టుమిచ్ఛసి।
కథయిష్యామి తే సర్వం, శ్రూయతాం యది రోచతే॥
కృతయుగే వ్యతీతే వై,ముఖే త్రేతాయుగస్య తు।
హితార్థం దేవమర్త్యానాం, భవితా నృపరిగ్రహః॥
ఇక్ష్వాకూణాం చ మో రాజా, భావ్యో దశరథో భువి।
తస్య నూను ర్మహాతేజా, రామోనామ భవిష్యతి॥
ఏవం శ్రుత్వా మహాబాహుః, రాక్షసేంద్రః ప్రతాపవాన్।
త్వయా సహ విరోధేమ్చ, శ్చింతయామాస రాఘవ॥
సనత్కుమారా త్తద్వాక్యం, చింతయానో మహాబుద్ధిమాన్।
రావణే ముముదే మోహా, ద్యుద్ధార్థీ విచచారహ।
ఏతదర్థం మహాబాహో, రావణేన దురాత్మనా।

సుతా జనకరాజస్య, స్నుషా రామ మహాత్మనే॥
లంకామానీయ యత్నేన, మాతేవ పరిరక్షితా.

ఇత్యాది అతఏవ రావణస్య సీతారామభృత్యత్వేన తా వుద్దిశ్య తేన వక్ష్య మాణాని భాష్యదృష్ట్యా దుర్భాషణవత్ప్రతీయమానాన్యపి వాక్యాని, వస్తుతః స్తుతి పరాణ్యేవ, తథా తత్తత్ర తే వ్యాఖ్యాస్యామః''

అగస్త్యుఁడు, రామా ! సీతను రావణుఁడేల హరించెనో చెప్పెదనినుము. పూర్వకాలమునఁ గృత్తరుగయందు బ్రహ్మవుమార్గుఁడైన సనత్కుమారుని జూచి రావణుఁడు విష్ణువుచేఁ జచ్చినవారికతి యేమి యని ప్రశ్నింపగా విష్ణువుచేఁ జచ్చిన వారు విష్ణులోకమునకుఁబోదురు. భగవంతుని క్రోధమునకూడ ననుగ్రహమునఁ సమానమే అని చెప్పఁగా రావణుఁడు సంతోషించి మాయనతో నాకెట్లు యుద్ధము చేయఁ బొసఁగునని యడిగిన మునీంద్రుఁ డిట్లనియె. ఎవరికోరిక యెట్లున్నదో యట్లే కాఁగలదు. కొంచెము కాలమెదురుచూడుము. అయినను నిట్టిది నాకు నెట్లు లభించునందువా ? త్రేతాయుగారంభమున దేవమనుష్యహితార్థముగ నాయన మనుష్యరూపముతో దశరథరాజకుమారుఁడై రామనామమున జన్మించును. ఆ మాటలు రావణుఁడు విని సీతో యుద్ధముచేయఁ గోరికగలవాఁడై యెట్లు యుద్ధము తటస్థించునా యని యాలోచించుచుండెను. ఈ నిమిత్తమై దురాత్ముఁడగు రావ ణునిచే సీతాదేవి హరింపఁబడి తల్లివలె రక్షింపఁబడెను. దీనిబట్టి సీతారాములను రావణుఁడు పలుకుమాటలు దూషణములుగాఁ దోఁచినను వాస్తవమున స్తుతి వాక్యములే యగును గాన నచ్చటచ్చట స్తుతిపరముగఁ గూడ వ్యాఖ్యానము చేయుదుము అని మహేశ్వరతీర్థులు వ్రాసిరి.

మీఁద ననువదింపఁబడిన శ్లోకము లుత్తరకాండమున ప్రక్షిప్తసర్గములలో 3, ర సర్గములం దున్నవి.

'ఏతదర్థం మహాబాహో' అను శ్లోకము లందుఁ గానరాలేదు. ఈ ప్రక్షిప్త సర్గములకు మహేశ్వరతీర్థులు వ్యాఖ్యానమును వ్రాసినవారుగారు. గోవిందరాజీయ వ్యాఖ్యయులేదు. కావునఁ బ్రక్షిప్తములు ప్రమాణములు గావుఁగావు. అదియును గాక ఈ జన్మమున రావణునకు విష్ణులోకప్రాప్తి లేదు. మోక్షమే లభించి యుండి నచో మరల వీఁడు శిశుపాలుఁగాఁ బుట్టవలసినకారణము గలుగదు. జయవిజయులు శీఘ్రముగ మరల వైకుంఠప్రాప్తికోరి మూఁడుజన్మముల విరోధమునుగదా కోరిరి. ఇట్లులుండ హిరణ్యకశిపు శిశుపాలురు కేవల విరోధులైయుండి రావణుఁడెట్లు భక్తుఁడయ్యెనో – అదియునుగాక వీనికి విష్ణులోకప్రాప్తి లేనట్లు విష్ణుపురాణమున స్పష్టముగఁగలదు. ఎట్లన :—

తత్రితు హిరణ్యకశిపో విష్ణురయ మిత్యే తన్మనస్యభూత్ ॥౮॥ నిరతిశయ పుణ్యాజాతసముద్భూత మేతత్సత్యమితిజ్ఞోద్రేకాన్న గ్రహీన్యేకాగ్రమతి స్తద్భా వనాయోగా త్తతో ప్రాప్తవధ్యైహేతుకీం నిరతిశయమేవాఖిలత్రైలోక్యాధిక్యకా రిణీం దశాననత్వే భోగసంపద మవాప ॥౯॥ తత స్తస్మిన్న నాదినిధనే పర బ్రహ్మ భూతేభగవత్యనాలంబినిక్షతమనస్తల్లయం దశాననత్వే ప్యవంగపరాధీనయూ జానకీ సక్తచేతసో దాశరథియూపధారిణ స్తద్రూపదర్శనమేవాసీత్ నాయనుచ్యుత ఇత్యా సక్తి ర్విపదోన్తకరణస్య మానుషబుద్ధిరేవ కేవల మస్యాభూత్ ॥౭॥ పునరవ్య చ్యుత విపాతినమాత్రఫల మఖిలభూమండలశ్లాఘ్య చేదిరాజకులే జన్మావ్యాహతం ఐశ్వర్యం శిశుపాలత్వేప్యవాప॥

దీనివలన రావణుఁడు కామపరవశుఁడై సీతను హరించెనఁటయు నా జన్మ మున వానికి విష్ణుప్రాప్తి లేదనియు స్పష్టపడియెను.

రామునితో యుద్ధముచేసి చచ్చుటయే వానికి మఖ్యోద్దేశ్య మయ్యెనేని యీ ద్రావిడప్రాణాయామమేల? యుద్ధకారణము కిలిగేఁగాపునఁ చక్కఁగా సేనల తోనే యొంటరిగాఁ దిగ్విజయమునకుఁ బోవుచుండినపిదపుగఁ బోయి యుద్ధము చేసి చచ్చియుండవచ్చునే.

ప్రక్షిప్తశ్లోకములలో నున్నట్లు రావణునకు రామచంద్రమూర్తియందు మనుష్యభావములేక దేవభావముండెనేని యీయనచేఁ జచ్చుట యెట్లు సంభవించెను? ఇది బ్రహ్మవరమునకు విరోధముగాదా?

అదియునుగాక సీతాదేవిని లంకలోనుంచిన పిమ్మట రామచంద్రమూర్తి యచ్చటికి రాఁజాలఁడనికదా వాని యభిప్రాయము. ఇది కంఠోక్తిగా నన్ని మాఱులో రావణుఁడే చెప్పెనుగదా! యుద్ధముగోరినవాఁ డిట్లు చేయునా? తల్లి వలె సీతాదేవిని రక్షించెనఁటకదా ప్రక్షిప్తశ్లోకములు చెప్పుచున్నవి. అట్లు వానికి మాతృభావముండెనేని తల్లి నెట్లు గౌరవింపవలయునో యట్లు గౌరవించెనా? తన తల్లిని నీ ప్రకారమే వనములోనుంచి నిన్నుఁ జంపెదను కోసెదను తినెదనని బెదరించుచుండెనా? దుర్వినవాక్యములు పలికెనా?

తన్ను రావణుఁడు భక్తిచే గ్రహించెనో కాముకుఁడై గ్రహించెనో తెలిసికోలేఁనటి మూఢురాలా జానకీదేవి? ఏల రావణుఁడు సమూలము హతుఁడగువఱకు లంక విడిచిరానని యామె చెప్పెను! భక్తుసయం దింత కాఠిన్యము సీతాదేవియూ వహించును?

రావణునకుఁ దల్లి యను భావము సీతాదేవియం దుండెనేని నీ చన్నుల్లిట్లు

న్నవి, నీతొడలట్లున్నవి, నీపిఱ్ఱి లిట్లున్న వనునా ? తనతల్లి నిట్లెవ్వఁడైన నెంత పాపియైన ననునా ? తాయిగండమతమువాఁ డనునేమో.

భక్తుఁడు తాను మోక్షము గోరునుగాని నిర్వంశమై పోవు కార్యముఁ జేయునా ?

భారతంబున - వనపర్వంబున - ౨౮౮ అధ్యాయము.
రావణః కామబాణార్తో దదర్శోపవనసర్వచ.
దేవదానవగంధర్వయుక్తఁకింపురుషై ర్వృధి.

అజితోశోకవనికాం, యయూ కందర్పపీడితః. ఇందు రావణుఁడు కామ బాణార్తుఁడు. కందర్పపీడితుఁడని చెప్పఁబడెనుగదా.

రావణుఁడు సీతాదేవి భక్తుఁడో కాముకుఁడో ఈ క్రింద పద్యములవలనఁ దెలియఁదగు.

మహాపాప్యుఁడనువాఁడు నీవు సీతాదేవిని కోడిపుంజువలె బలాత్కార ముగఁ జెఱుపరాదా యని బోధింపఁగా రావణుఁడు తాను బహుస్త్రీలను బలాత్కరించి చెఱుపకుండఁ దనకుఁగల బ్రహ్మశాపమును జెప్పుచు.

కం. ఈ శాపభీతిఁగాదే, యాశింపకయున్న వాఁడ నవనిజఁగాదే
నాశయనంబున నెపుడో, యాశంపాదేహఁగూడనా జంతుడునా ?

యని ప్రత్యుత్తర మిచ్చెను.

ఇది రావణుఁడు సీతను దల్లివలె రక్షించిన విధము. ఇంద్రజిత్తు వధానంతరము రావణుఁడు సీతాదేవిని జంపఁబోయి తన మాతృభక్తిని వెల్లడించెను. సీత యందు భక్తిగలవాఁడైనచో రాముఁడు చచ్చెనని మాయాధనుస్సు - శిరము నేల సీతకుఁ జూపవలెను ! ఎట్టులైన నయభయముల సీతను దనకు వశపఱుపుఁడని యేల రాక్షసస్త్రీలకు బోధింపవలెను ?

రామచంద్రమూర్తిచే జావవలయునని కోరికగలవాని కార్యములా యివి ?

ప్రక్షిప్తశ్లోకములందు రామావతారము త్రేతాది నని వ్రాయఁబడెను. అది సరిగాదు. త్రేతాద్వాపరసంధియందు రామావతారము. తక్కినవి యందందు వ్రాయఁబడును. రావణుఁడు సీతాభక్తుఁడేని లోకవంద్యుఁడే కాని యిది నిలువఁగాళ్ళులేని కల్పితాభిప్రాయము.

రాము నాశ్రయించి సీతను ద్వేషించిన శూర్పణఖవలెను,సీతనుగోరి రాముని ద్వేషించిన రావణువలెను నగుదురు.

—♦ రావణుఁడు మారీచుం జూడఁ బోవుట. ♦—

శా. కానీ నేఁ బలువాత నేగి ధరటీ ♦ కన్యామణిం దెచ్చు మో
దానన్ నీ విఁక బొమ్మటం చనిపి పై ♦ త్యస్వామి సూర్యాభతే
జోనిస్తుల్యము రాసభాంచితము నై ♦ శుభ్రంబునౌ తేరిపైఁ
దా నొక్కండుగ సూతయుక్తుఁ డయి యథ్యాసీనుఁడై వెల్వడెన్. ౪౯-3

కానీ = కానిమ్ము, నీవు చెప్పినటులే చేసెదను. ఇచ్చటను సర్వత్ర యీ యగు, ఇవ్వు అనుట యపళ్దము. బలువాతన్ = ఉదయమున, సూర్యాభ = సూర్యునితో సమానమైన, తేజన్ = కాంతిచే, నిస్తుల్యము = అసమానమైనది, రాసభాంచితము = కంచరగాడిదలచే నొప్పినది, శుభ్రము = తెల్లనిది, అధ్యాసీనుఁడై = కూర్చున్నవాఁడై, వెల్వడెన్ = బయలుదేఱెను. అశ్వశాస్త్రమునఁ గంచరగాడిదల లక్షణమిట్లు చెప్పఁబడెను.

అశ్వసృగ్భ్యస్సముత్పన్నా, స్తస్మాదశ్వతరాఃఖరాః,
ఖరరూక్షస్వరా స్తీక్ష్ణాఃి, ఖరశీలా. ఖరాంక్రయాఃి.
ఆఁడుగుఱ్ఱములకు మగగాడిదలకుఁ బుట్టినవి యశ్వతరులు, కంచరగాడిదలు.

తా. నీవు చెప్పినటులే చేసెదను. ఉదయమునఁబోయి సీతాదేవిని దెత్తును. నీవు బొమ్మని వంపి రావణుఁడు సూర్యునివలెఁ బ్రకాశించు కంచరగాడిదలు కట్టిన తెల్లని తేఱిపై సారథితోఁ దానొక్కఁడే బయలుదేఱెను.

కం. వినువీదిఁ జనెడు నాస్యం,దన మయ్యెడఁ దోఁచె మేఘ ♦ తతియధ్వమునన్
గొనబారుచంద్రమండల, మన నటు చని తాటకేయు ♦ నాశ్రమమందున్.

వినువీది = ఆకాశమార్గము, వీధీశబ్దభవమువీది—స్యందనము = రథము, తాటకేయు = తాటకకొడుకైన మారీచుని, అవతార్యకతద్ధితము, ఆశ్రమము = తపోవనము.

తా. ఆకాశమార్గమునఁ బోవుచున్న యారథ మాసమయంబున మేఘముల నడుమనుండు చంద్రమండలమువలెఁ గానవచ్చెను. అట్లుపోయి మారీచుని యాశ్రమ మందు (చంద్రుఁడు పోకున్నను, పోవుచున్న మేఘముల నడుమ నున్నప్పుడు చంద్రుఁడు పోవుచున్నట్లు కానవచ్చును.)

తే. అవతరించిన మారీచుఁ ♦ డరుగుదెంచి, భవ్యము లగునమానుష ♦ భక్ష్య భోజ్య
ములను దృప్తుఁగాఁజేసి ♦ పూజసలిపి,యర్ఘ్యపాద్యాదు లర్పించి ♦ యనియెనిట్లు.

అవతరించిన = దిగఁగా, అమానుష = మనుష్యులకు దుర్లభములైన, ఇంపుఁ గ్రమ మనఁ బ్రీతము.

తా. తేరు దిగఁగా మారీచుఁడు వచ్చి యర్ఘ్యపాద్యము లిచ్చి యాసన మర్పించి మనుష్యు లకు దుర్లభములయిన మేలగు భక్ష్యములు భోజ్యములు సిచ్చి తృప్తునిఁగా జేసి యిట్లనెను.

కం. నేనుంబే యసురేశ్వర, నేనుంబే రాక్షసులకుఁ ♦ జెచ్చెర నీ విం
దీమెయి నరుదెంచుటచే, నేమో కలదనుచు శంక ♦ యెద జనియించెన్. ౪౯౬

చెచ్చెర్ = శీఘ్రముగ, ఈమెయిన్ = ఈ విధముగ, ఒంటరిగా, ఏమో = ఏదియో నిశేషము గొప్పకార్యము, ఎదన్ = హృదయమందు.

తా. రాక్షసరాజా! నీకు రాక్షసుల కండఱకు శ్రేష్ఠమేకదా. ఉపద్రవ మేదియు సంభవింపలేదుగదా. ఈ ప్రకారము తోడెవ్వఁడును లేక యొంటరివాఁడవై యెకాయెకిని వచ్చుటచూడ నేదియో గొప్పకార్యము తటస్థించినదని సందేహము కలుగుచున్నది.

ఉ. ఆనుడు లాలించి యసు♦రాధిపుఁ డిట్లనుఁ దండ్రి! రాముఁ డన్
మానవుఁ డొక్కఁడుం డుసుఱు♦మాలిచి రక్షకకోటులన్ జన
స్థానముఁ బాడుచేసె రణ♦శౌండత, నాతనిభార్యఁ దెచ్చుచో
మానుగ నాకుఁ దోడగుము ♦ మానుతు♦నాపగఁ దద్విధంబుగన్. ౪౯౭

నుడులు = మాటలు, ఉసుఱుమాలిచి = చంపి, రణశౌండత = యుద్ధసామర్థ్య ముచే.

తా. ఆమాటలు విని రావణాసురుఁ డిట్లనియె. తండ్రీ! రాముఁ డను మానవుఁడు రాక్షసులనందఱి యుద్ధసామర్థ్యముచే వధించి జనస్థానము పాడుపడఁ జేసెను. ఆతనిభార్యను నే నపహరించి తేఁదలఁచితిని. ఈ విషయమున నీవు నాకుఁ దోడగుము. ఆ విధముగ నా పగఁ దీర్చుకొందును.

—♦ మారీచుఁడు రావణునకు శ్రీరామునితోడి విరోధంబు వలదని చెప్పుట ♦—

కం. నావుడు మారీచుండును, నేవాఁ డొకో నీకుఁ దెల్పె ♦ హితశత్రుం డై
యీ వైదేహిని గూరిచి, యీవాఁ డొకో నీమచేటు ♦ నెదురుం జూచున్. ౪౯౮

నావుడు = అనవుడు, అని చెప్పఁగా, హితశత్రుండై = హితుఁనివలెఁ గనఁ బడు వాస్తవశత్రువు.

తా. రావణుఁ డీప్రకారము చెప్పఁగా విని సీతాదేవినిగూఱిఁచి నీకు లోపల శత్రుత్వము, వెలుపల మిత్రత్వముగలవాఁ డెవఁడు చెప్పెను. ఎవఁడు నీ వెప్పు డెప్పుడు చెడుదువాయని యెదురుచూచుచున్నాఁడు.

ఉ. నీకు హితుండు గాఁడు ధర♦ణీసుతఁ దెమ్మనిసట్టివాఁడు, ము
ల్లోకము లేలువాఁడిని♦లోలత శృంగము భంగ మొందఁగాఁ
జేసొనఁ జేయ నెవ్వఁడు? ప్ర♦సిద్ధవిషోరగదంష్ట్ర బీఁకఁగా
నీ కెవఁడో వచించె? నిటు♦నిద్రితుఁనిఁ దలఁ దన్ని నెవ్వఁడో? ౪౬

శృంగము = ప్రాధాన్యము. "శృంగం ప్రాధాన్యసోన్నోశ్చ" అమరకోశము. విషోరగ = విషముతోఁగూడిన పాముయొక్క, దంష్ట్ర = కోఱ, నిద్రితుఁనిఁ = హెచ్చరిక తప్పియుండువాని.

తా. సీతను దెమ్మనిచెప్పినవాఁడు నీ మేలుకోరినవాఁడు కాఁడు. ఇప్పుడు మూఁడులోకములు పరిపాలించు నీ ప్రముఖత్వమునుఁజూచి సహింపలేక యది భగ్నమై పోవఁ జేయు నెవ్వఁడు పరియత్నించెను? ప్రసిద్ధమైన విషసర్పముకోఱ పీకుమని నీ కెవఁడు చెప్పెను? ఏమఱి వాస్తవము తెలియక నిద్రిపోవువానివలె నుండు నీ తల నెవ్వఁడు తన్నెను?

చ. సురవరవైరి భూనుత♦విశుద్ధకులాభిజనాగ్రహస్తమై
యురుతరశౌర్యదాన మయి ♦ యుగ్రభుజార్గళసద్విషాణమై
పరజనభీకరం బగుచు ♦ వాలెము రాఘవగంధహస్తినిఁ
దురమునఁ దేఁతిచూచుటకు ♦ నూలొక్కొన కిప్పుడు రాక్షసోత్తమా. ౪౦౦

సురవరవైరి=ఇంద్రునకు విరోధీ! భూ = భూలోకములోని జనులచే; నుత = స్తోత్రముచేయఁబడిన, విశుద్ధ = ఎట్టిదోషములేని, కుల = వంశమున, అభిజన = పుట్టుక యనెడి, అగ్రహస్తమై = తొండము కొన గలదై, ఏనుఁగునకుఁ దొండ మెంత ముఖ్యమో మనుష్యులకు గొప్పవంశమునఁబుట్టుట యంతముఖ్యము. కావున రెంటికి రూపకము. ఉరుతర = మిగుల నధికమైన, శౌర్య = పరాక్రమ మనెడి, దాన = మదపునీళ్ళు గలది, పరాక్రమ మదములు జనులు తిరస్కరింపకుండుటకు హేతువులు. కావున రెంటికి రూపకము - ఉగ్ర = భయంకరమైన, భుజార్గళ = గడియయ్రాఁకులవంటి భుజములనెడి, సద్విషాణమై = మంచికొమ్ములు గలదై - ఏనుఁగునకు కొమ్ములెట్టివో భుజములట్టివని రూపకము. వాలెము = అతిశయించెడి, రాఘవగంధహస్తినిఁ = రామచంద్రమూర్తి యనెడు మదపుటేనుఁగును, దురమునఁ = యుద్ధమందు, తేఁతిచూచుటకుఁ = ఱెప్పలెత్తిచూచుటకు, నూలొక్కనకు = ప్రయత్నింపకుము.

తా. రాక్షసరాజా! జగత్ప్రసిద్ధమైన గొప్ప వంశమునఁ బుట్టుట యనెడి తొండముకొన, గొప్ప పరాక్రమమనెడి మదపునీళ్ళు, గడియయ్రాఁకులవంటి చేతులనెడి దంతములు, శత్రువులకు భయము గలిగించు రామునిఁ నెడి మదపుటేనుఁ

గును నింద్రవిరోధీ! యివ్వుడు కనుతెప్ప లెత్తియైనఁ జూచుటకు యత్నింపకుము; సురవర్గవైరి = అనుటచే నింద్రుని జయించితిని గదా, మనుష్యుఁ డెంతయని గర్వింపకు మని భావము. రాక్షసోత్తమా = నీవు రాక్షసులందు మాత్రము శ్రేష్ఠుఁడవు. రామచంద్రుఁడో భూజనుల యండఁజేత గొప్పవాఁడని స్తోత్రము చేయుఁబడు వాఁడు. నాలుగవపాదమున అనునాసికాక్షరయతి.

మ. కలహాంతస్థితిసంధివాలమును రక్షఃకాండసత్త్వావహం
బలఘుస్ఫారకలంబసన్నఖము వాఁతాసిస్ఫురద్దంష్ట్రిమ౯
బలితంబైన నృసింహమూర్తి నిదురక్ష్మాన్వాటమున్నై నుండఁగా
జలమం బూనుచు నీవు లేవఁదగునే ధర్చింపు లంకేశ్వరా. ౫౦౧

అంతకు నతిశయము చెప్పఁదలఁచి సింహముగా రూపించుచున్నాఁడు. కలహ + అంత + స్థితి = యుద్ధము మొదట నిలుచుట యనెడి సంధివాలము = నీవు పై నుండెడి వాలము. అనఁగా సింహము మిగులఁ గోపించినపుడు తోఁక పైకెత్తు కొనును. అది కలహమునఁ బైఁకి దూఁకుటను సూచించును. కావున యుద్ధ ముఖమున నిలుచుటకు - సింహము తోఁక పైకెత్తుటకు రూపకము. రక్షఃకాండ = రాక్షస సమూహమనెడి, సత్త్వ = జంతువులకు, అవహము = చంపునది, అలఘు = గొప్పవై, స్ఫార = ప్రకాశముగల, కలంబ = బాణములనెడి, సన్నఖము = వాఁడిగోళ్ళు గలది, శాతాసి = పదునైన కత్తియనెడి, స్ఫురత్ = ప్రకాశించు, దంష్ట్రిము = కోఱలు గలది, బలితము = బలము గలది, నృసింహమూర్తి = నరుఁడుగా జనించిన శ్రీరాముఁడనెడి సింహము, నిదురక్ష్మా = శ్రీరామచంద్రమూర్తి విషయమున, ఏ కార్యము చేయక యూరకయుండువాని స్థితియందు, మున్నాటమై = నిశ్చలత్వముచే, చలము = హఠము, చర్చింపు = చక్కఁగా నాలోచింపుము.

తా. యుద్ధముఖమున నిలుచుట యను పై కెత్తఁబడిన తోఁక గలదియు, రాక్షస సమూహమను మృగముల సంహరించునదియు, గొప్ప బాణము లనెడు వాఁడిగోళ్ళు గలదియు, వాఁడిగల కత్తులను కోఱలు గలదియు నగు బలిష్ఠమైన నరరూపమును వహించిన రాముఁడను సింహము తానెందో యొకరిని బాధింపక నిద్రించుచుండఁగా జెట్టు కొట్టి మీఁదఁ ద్రొచినొనట్లు దానిని లేపవచ్చునా. చక్కఁగా నాలోచింపుము.

కం. చాపావహారము భుజా, టోపాధిశవంకమును బటుశరోర్మిశ్రేణిన్
దీపితరణౌఘ మగు సీ, తాపతి పాతాళమందుఁ దగదు పడంగన్. ౫౦౨

సింహము బారినుండి తప్పించుకొనిన జంతువులు లేవా యను నే నేమో యని. సింహముబారిఁబడి తప్పించుకొనినఁ దిప్పించుకొనవచ్చునుగాని రాముని బారిని బడినవారు తప్పించుకొన రని పాతాళము నుపమానముగాఁ జెప్పు

చున్నాఁడు. చాప + అవహారము=విల్లనెడు మొసలికలది, సమీపింపఁగానే గబ
క్కున వాతవేసి కొనునది యని భావము. భుజాటోప = భుజబలముయొక్క వేగ
మనెడి, అధికపంకము = మిగుల బురద గలది, బురదలో దిగఁబడినవాఁడు మరల
నెట్లు వెలికి రాజాలఁడో యట్లులే రాముని భుజబలమున కగ్గమైనవాఁడు మరల
నూపిరితో రాఁడని భావము. సముద్రమునందు నలలమీఁద నలలువచ్చి, సముద్ర
ములోఁబడిన వానిని లోఁగొని యెట్లు హింసించునో యట్టులే రామబాణ వరం
పరలు పైఁబడి ముంచి హతునిఁ జేయునని భావము. పటు = దృఢములయిన, శర =
బాణము లనెడి, ఊర్మికమ్ర = అలలు గలది, దీపిత = బాణకాంతులచేఁ బ్రకా
శించు, రణౌఘ = యుద్ధమనెడి ప్రవాహముగల, సీతాపతి పాతాళమందు = సీతా
పతియను పాతాళమందు = సముద్రమందు (మహేశ్వర తీర్థీయము).

తా. పాతాళమందుఁబడినవారు మరలఁ బైకి రాఁజాలనట్లు రామ
పాతాళమున నీవు పడితివా మరల నూపిరితో వెలుపల రాఁజాలవు. రామపాతాళ
మెట్టిదనెదవా, విల్లే మొసలిగాఁ గలది. నీళ్ళలో నడుముపెట్టి పెట్టక ముందే వాత
వేసికొనును. దానిని దాఁటిపోయితివా భుజవేగ మను పెద్ద బురద గలదు. అందు
దిగఁబడితివా యంతతోనే చెల్లు. అది దాఁటి పోయితివా బాణపరంపరలను
నలలు మీఁదమీఁద వచ్చి పడి లోపలికి నీడ్చుకొని హతుని జేయును. ఇట్టి యుద్ధ
ప్రవాహము గల రామపాతాళమందుఁ బడిన జీవితాశ లేదు.

కం. క్షమియింపుము లంకేశ్వర, శమమున లంకకును బొమ్ము ♦ స్వసతులతోడన్
రమియింపుము వసుధను, రమియించుత భార్యతోడ ♦ రాముఁడు ప్రీతిన్. ౫౦౩

ఇట్లు వాస్తవార్థమును జెప్పి ప్రేమాధిక్యమునఁ బ్రార్థించుచున్నాఁడు.

తా. లంకాధిపతీ! నేను బరుషముగఁ జెప్పితి నని కోపింపకుము. క్షమిం
పుము. వాస్తవమును నీమేలుగోరి చెప్పితిని. కోప ముడిగి లంకకుఁ బొమ్ము. నీ
భార్యలతో నీవు పురమునఁ గ్రీడింపుము. అడవిలో నాయనభార్యతో నాయన
క్రీడించుఁ గాక. ఆయన భార్యతో నాయన క్రీడింపకుండఁ జేసితివా నీ భార్యలతో
నీవు క్రీడింపఁబోవు.

కం. అనుచును మారీచుం డిటు, తను బోధింపఁగను విబుధ ♦ దమనుఁడు వల్లె
యనుచును లంకాపురికిని, జని తనమందిరముఁ జొచ్చె ♦ సంతుష్టుండై. ౫౦౪

తా. ఇట్లు మారీచుఁడు హిత ముపదేశింపఁగా నట్టులె చేసెదనని యంగీకరించి
లంకకుఁ బోయి సంతోషముతోఁ దన గృహము ప్రవేశించెను.

ఇప్పటికి రావణునకు శూర్పణఖావిరూపకరణ వృత్తాంతము తెలియదు,
అకంపనుఁడు తెలిసియుఁ జెప్పలేదు. ఏల చెప్ప లేదు? రావణాసురుఁడు ఖరాదు

లను రామచంద్రునకు యుద్ధమేల తలపెట్టించిన వాడు కాడు. అందలి ఋషులను జంపఁబోయినట్లు రామునిఁ జంపఁబోయి చచ్చిరేమో యని తలఁచి రావణుఁడు ప్రశ్నింపలేదు. తాఁ నె చెప్పుటకు సకంపనుఁ డంతటి ధైర్యపుఁడు గాఁడు. నీతియుఁ గాదు. నీ చెల్లెలి ముక్కు చెవులు రామలక్ష్మణులు గోసిరి. ఆ కారణమున యుద్ధము పొసఁగెనని శూర్పణఖ వారియొద్ద కేల పోయెనని రావణుఁ డడుగును. నేనకుఁడు నీ చెల్లెలు ఱంకాడఁబోయినదని యెట్లు చెప్పను! మఱియొక్కొక్క గారణము చెప్పిన శూర్పణఖచ్చి యేమి చెప్పునో - అది వచ్చును. చెప్పును. ఆ పెంట మనకేల యని యకంపనుఁ డా విషయము ప్రస్తావించిన వాఁడు కాఁడు కాపున రామునితో బలవద్విరోధమేల? నే నొకఁడను బోయిన నందఱఁ జంపిన వానిని నేను జయింపఁగలనని యేమి నమ్మకమని యాలోచించి సంతుష్టుఁడై యింటికిఁ బోయెను.

—॥ 3 ౨-వ సర్గము. శూర్పణఖ లంక కేగి రావణుఁ జూచుట ॥—

సీ. ఈ రీతి వేపుగు ॥ క్రూరరాక్షసవరుల్, ఖరుఁడు దూషణుఁడు త్రి ॥ శిరుఁడు లోను
గా నొక్కరాముచేఁ ॥ గదనతలంబునఁ, గూలుట గనుఁగొని ॥ తోలిపోనుచు
భూరిరావమున వా ॥ పోవు చనన్యదు,ష్కరమైన రామవి ॥ క్రమముఁ గాంచి
యుద్విగ్న యగుచును ॥ నురవడిఁ జనె దశ, కంధరశ్రీతము లంకాపురంబుఁ
తే. గదియ నరిగి విమానాగ్ర ॥ గతుని దీప్త
తేజు సురపరిసృత సుర ॥ రాజుఁ బోలి
సచివయుతుఁ డగువాని భా ॥ స్కరనిభంబు
కాంచనాసనమున యథా ॥ కామితముగ. ౩౦॥

ఈ రీతి = రెండేడులు = పదునాలుగు, వేపుగు = వేయిమంచి, ఒక్కరాముచేఁ = ఒంటరివాఁడైన రామచంద్రమూర్తిచే, గతనతలంబునఁ = యుద్ధ భూమియందు, తోలిపోనుచుఁ = అఱచుచు, వాపోవుచుఁ = ఏడ్చుచు, అనన్యదుష్కరము = ఇతరులకు సాధ్యముకానిది, ఉద్విగ్న = మిక్కిలి భయపడినది, ఉరవడిఁ = మిగుల వేగముగ, విమానాగ్రగతునిఁ = పుష్పకమందున్న వానిని, సురపరిసృత = దేవతలచేఁ జుట్టఁబడిన, సురరాజు = ఇంద్రుని, సచివయుతుఁడు = మంత్రులతోఁ గూడినవాఁడు, భాస్కరనిభంబు = సూర్యునితో సమానమైనది యగు, కాంచనాసనమునఁ = బంగారుపీఠమునందు, యథాకామితముగఁ = ఇష్ట ప్రకారము.

తా. పదునాలుగువేలు క్రూరులైన రాక్షసశ్రేష్ఠులు ఖరుఁడు దూషణుఁడు త్రిశిరుఁడు మొదలైనవారొంటరివాఁడైన రామచంద్రునిచే యుద్ధమందుఁ జచ్చుట

చూచి బొబ్బలుపెట్టుచు గట్టిగ నేడ్చుచు సీతలకు సాధ్యముగాని రాము పరాక్రమము చూచి మిగుల భయపడి శీఘ్రముగ రావణుడు పాలించు లంకకుఁ బోయి దేవతలచేఁ జుట్టఁబడిన యింద్రునివలె పుష్పకవిమానమందు మంత్రులతోడ సూర్యునిబోలిన బంగారుపీఠమందుఁ దన యిష్టప్రకారము.

తే. జాతరూప వేదీస్థజా♦జ్వల్యమాన, జాత వేదునిగతి నొప్పు♦సకల దేవ
భూత గంధర్వ తాపస♦జాతముల కజయ్యుఁ డగువాని శమనుని♦సాటివాని. ౫౦౬

జాతరూప = బంగారుమయమైన, వేదీస్థ = వేదియందు, జాజ్వల్యమాన = మండుచున్న, జాతవేదునిగతిన్ = అగ్నిహోత్రునివలె, అజయ్యుఁడు = జయింప శక్యముగానివాఁడు, శమనుని = యముని.

తా. బంగారు టిటికలతోఁ గట్టబడిన వేదియందు డి నేతితో హోమము చేయుటచే మండుచున్న నగ్నిహోత్రునివలె సమస్తభూతములకు గంధర్వులకు తాపస జాతములకు = తపస్వుల సమూహములకు జయింప సాధ్యపడనివానిని యమునివంటి వానిని.

కం. అసుర సురవిషమసంయుగ, రస సతులిత నిశిత కులిశ ♦ ప్రహారణ కలితో
ల్లసిత వ్రణు సురకరి సర, భసదంత కృత కీణ కలిత♦పటు పత్సతలున్. ౫౦౭

అసుర = రాక్షసులయు, సుర = దేవతలయు, విషమ = భయంకరమైన, సంయుగ + రస = యుద్ధభూమియందు, అతులిత = అసమానమైన, నిశిత = పదునైన, కులిశ = వజ్రాయుధముయొక్క, ప్రహారణ = దెబ్బచే, కలిత = చేయఁబడిన, ఉల్లసిత = ప్రకాశించు, వ్రణుల్ = గాయములుగలవానిని, వజ్రాయుధముచే గాయము మాత్రమే కలిగెనుగాని మరణము లేదని భావము. సురకరి = ఐరావతముయొక్క, సరభస = వేగముతోఁగూడిన, దంత = దంతములచే, కృత = చేయఁబడిన, కీణ = కాయలచే, కలిత = కూడిన, పటు = దృఢమైన, పత్సతలున్ = పక్ష్మములుగల వానిని.

తా. దేవాసురులకు జరిగిన ఘోరయుద్ధమందు అసమానమైన పదునుగల వజ్రాయుధము దెబ్బచే గాయముమాత్రము పడిన వక్షముగలవానిని, ఐరావతము కొమ్ములచేఁ బొడువఁగా కాయలుకాచిన యొమ్ము గలవానిని.

కం. ఇరువది నిడుకరములు, పది,శిరములు వింజామరములు♦శ్వేతచ్ఛత్రం
బుగవిపులోరము భూపతి, వరలక్షణములును గలుగు♦వానిని వీరున్. ౫౦౮

ఉరు = గొప్పతనము, విపుల = విశాలమైన, ఉరము = యొమ్ము.

ఇందు రావణునకుఁ బదితలలు ఇరువదిచేతులు ఉన్నట్లు చెప్పఁబడినది. వీనికి నాలుగు కాళ్ళున్నట్లు కొన్ని ప్రమాణములు గలవు.

ఇత్యుక్తా మునినా తేన దుఃఖహర్ష సమన్వితా। అచిరేణైవకాలేన, సుషువే పుత్ర మద్భుతమ్। దశాస్యం వింశతిభుజం భిన్నాంజనచయోపమమ్। తామ్రోష్ఠం తామ్రమూర్ధజమ్॥ నారదీయే త్రైమిసీ రామాయణే ద్వాదశేధ్యాయే సప్తదశశ్లోకః॥ రఘువంశే అష్టాదశసర్గే — భుజమూర్ధోరు బాహూనాం దేహోపిధనదానుజః — జానకీపరిణయనాటకే. శిరోదశకమగ్రతః పదచతుష్టయం చాన్యత్రా

దశాస్యోవింశతి భుజశ్చతుష్పాన్నామందిరం. ఇత్యభిధాన రత్నమాలా.
పీనతలలగుటించిన చర్చ వేఱొకచోఁ గానసగు.

తా. దీర్ఘములైన ఇరువది చేతులు, పది తలలు, తెల్లని చామరములు, తెల్లగొడుగు, విశాలమై యెఱ్ఱని యొమ్ము రాజచిహ్నములుగల వీరుని.

తే. స్నిగ్ధవైడూర్యసంకాశనిగనిగత్సు, వర్ణ మణికుండలుని మహాపదను శుక్ల
దశను విష్ణుచక్రాదిసాధనశతాన్య, శస్త్ర తాడితు నాహతసకలదేహు. ౫౦౯

స్నిగ్ధ = మినమిన మెఱయుచున్న, వైడూర్యసంకాశ = వైడూర్యము తో సమానమైనవానిని, వైడూర్యము॥రూ॥ నిగనిగత్ = నిగనిగలాడుచున్న, సువర్ణ = బంగారుతోఁజేయఁబడిన, మణికుండలునిక = రత్నములు చెక్కఁబడిన చెవి కుండలములు గలవానిని, మహాపదను = పెద్దముఖము గలవానిని, శుక్లదశను = తెల్లని దంతములు గలవానిని, విష్ణుచక్ర = విష్ణుచక్రము, ఆది = మొదలుగాఁగల, సాధన శత = అనేకాయుధములచేతను, అన్యశస్త్ర = ఇతరములయిన శస్త్రములచేతను, తాడితక = కొట్టఁబడినవానిని, ఆహత = కొట్టఁబడిన, సకలదేహక = సమస్తావయవములు గలవానిని, వానిదేహమునందు దెబ్బతగులనిభాగము లేదని భావము. విష్ణుచక్రము = విష్ణుచక్రమనఁగా నారాయణు సుదర్శనమని భ్రమింపరాదు. మాల్యవదాదులతో యుద్ధముచేసినట్లు రావణునితో విష్ణువు యుద్ధముచేసినట్లు రామాయణమున లేదు. కావున సుదర్శనప్రయోగమునకుఁ గారణములేదు. ఈ విష్ణుచక్రమనునది ఆ పేరుగల యాయుధము. దీనిని విశ్వామిత్రుఁడు రామచంద్రమూర్తికుపదేశించెను. (బాల ౬౭-౩ పద్యము చూచునది.) దీనినే విశ్వామిత్రుఁడు వసిష్ఠునిపైఁ బ్రయోగించెను. (చూడు ప ౧౦౭౦. బాల.) సుదర్శనచక్రము విశ్వామిత్రున కెట్లు లభించె? అతఁడది ప్రయోగింప వ్యర్థమెట్లయ్యె? ఇంతకు సుదర్శనమనునది భగవంతుని సంకల్పశక్తి. అది తదితరుల కెట్లు లభ్యపడును?

ప్రాణో మాయా క్రియాశక్తిః। భావ ఉన్మేష ఉద్యమః
సుదర్శనం చ సంకల్పః। శబ్దాః పర్యాయ వాచకాః అహిర్బుధ్న్య॥౧॥

ఉన్మేషః పరమః శక్త్యోర్విష్ణోః కోట్యంశకోట్యశేః, । భావ్యభావక భేదేన సా ద్విధా వ్యవతిష్ఠతే, భావకోవిష్ణుసంకల్పః । సుదర్శనవరాహ్వాయ॥

కావున నీపేరటియస్త్రమును ఇంద్రుఁడో మఱియెవరో ప్రయోగించిన రావణు నది గాయపఱిచియుండును. అంతియకాని యది సుదర్శనచక్రముగాదు.

తా. వైదూర్యమువలె మినమిన మెఱయువానిని, నిగనిగలాడు రత్నములు చెక్కిన బంగారుకుండలములు గలవానిని, పెద్దముఖముగలవానిని, తెల్లని దంతములు గలవానిని, విష్ణుచక్రము లోనగు నసేకాయుధములచేఁ గొట్టఁబడి గాయఁబడిన సకలావయవములు గలవానిని.

కం. అక్షోభ్యార్ణవనిచయ, ప్రక్షోభణు సకలభూరి ♦ వసుధాధరసం
ప్రక్షేప్తను సురవరబల,విక్షేపకు రాక్షసైక ♦ విభు భీప్రదునిన్. ౩౧౦

అక్షోభ్య = ఇతరులకుఁగలఁతపెట్టసాధ్యపడని, అర్ణవనిచయ = సముద్ర సమూహములను, ప్రక్షోభణున్ = కలఁతపెట్టువానిని, సకల = సమస్తములైన, భూరి = గొప్పవగు, వసుధాధర = పర్వతములను, ప్రక్షేప్తను = విసరివేయుఁగల వానిని, సురవరబల = దేవతాశ్రేష్ఠులబలమును, విక్షేపకున్ = తిరస్కరించు వానిని, రాక్షసైకవిభున్ = రాక్షసుల కొక్కఁడే ప్రభువగువానిని, భీప్రదునిన్ = భయముకలిగించువానిని.

తా. ఇతరులకుఁ గలఁతపెట్ట సాధ్యపడని సముద్రములను గలవరపఱుచు శక్తిగలవానిని, సమస్తపర్వతములను నెగఁబీటఁగలవానిని, దేవేంద్రాదుల బలమును దిరస్కరించినవానిని, చూచువారికి భయముగలిగించువానిని, రాక్షసులకు నొక్కఁడే ప్రభువగువానిని.

తే. అన్యదారాభిమర్శను ♦ నఖిలదివ్య,శస్త్రయోక్తను దాపస ♦ సప్తతంతు
విఘ్నకరు భోగవతి సర్ప♦విభుని వాసు,కినిబరాజితుఁ జేసిన్ర ♦ ధనమునందు.౩౧౧

అన్యదార = ఇతరులభార్యలను, అభిమర్శను=అపహరించువానిని, అఖిల ... యోక్తను = సమస్తదివ్యములైన శస్త్రములతోఁగూడినవానిని, సప్తతంతు = యజ్ఞములను, ప్రథనమునందు = యుద్ధమందు, పరాజితుఁజేసి = ఓడించి.

తా. ఇతరులభార్య నపహరించువానిని, సమస్తములైన దివ్యాయుధములతోఁగూడినవానిని, ఋషుల యజ్ఞముల విఘ్నపఱుచువానిని, భోగవతీపురమున సర్పరాజైన వాసుకిని యుద్ధమందు నోడించి.

కం. తక్షకుని నొడిచి తద్వన,జేక్షణ హరియించి హరన ♦ గేంద్రమునందున్
యక్షపతి గెలిచి పుష్పక, మాక్షణమునఁ దెచ్చినట్టి♦యతిశూరవరున్. ౩౧౨

ఒడిచి = గెల్చి, తద్వనజేక్షణ్ = వానిభార్యను, హరనగేంద్రమునందున్ = కైలాసపర్వతమందు, యుఱిపితిన్ = కుబేరుని.

తా. తఱుకుని గెలిచి యాతనిభార్య నపహరించినవానిని, కైలాసమునందుఁ గుబేరుని గెలిచి పుష్పకమును విమానమును దెచ్చిన శూరుని.

క. నందనచైత్రరథంబుల, సుందరమగువలిని గిరుపు ♦ చొప్పడనాశం
బ నించిబలి నదయా, బాడెడిరవిశసులఁ గేలు ♦ నాఁగెసు బలియున్. ౧౫౩

నందన = దేవతల యుద్యానవనము, చైత్రరథము = కుబేరుని యుద్యానము, వలిని = సగ్గునను, రూ. వలినము, కినుపు = కోపము, రవిశసుల = సూర్యచంద్రుల 'పగాంత శి, బహుపచనంబున' యగు ఆఁగెసు = అడ్డగించు.

ఇంద్రుని యుద్యానవనమును, కుబేరుని యుద్యానమందుగల వలినియను సగ్గును, గోపించి నాశనముచేసిన బలిష్ఠుని, ఉదయించు సూర్యచంద్రులను, చేతితో నడ్డగింపఁగల శక్తిమంతుని.

సీ. హా యసహస్రలోకములఁ ♦ బాయనదిశసహస్రకము తపంబును ♦ జలిపి మున్ను
పరమేష్ఠి మూర్చి ♦ శిరములు దెగఁగోసి, యర్పించి పూజించి ♦ యతనిచేత
దైతేయదేవగం ♦ ధర్వపిశాచవ,తంగోరగములచే ♦ తను మనుష్య
జాతీతరములచే ♦ నగ్రామమున మృతి, లేకుండ వరములఁ ♦ జేకొనుచును
ఆ హోనములను జెఱిచి ♦ సోమంబు హరియించి, ప్రాప్తయజ్ఞములను ♦ బాడుచేయు
బ్రహ్మహంత దుష్టు ♦ బాధకర్కశు నయూ, హీను నహితరతుని ♦ నింద్రవైరి.

హా = అయ్యో, హాయసదిశసహస్రకము = ఇరువేలసంవత్సరములు — పరమేష్ఠిన్ = బ్రహ్మను, మనుష్యజాతీతరముల చే = మనుష్యజాతికంటె నితరములయిన జాతులచేతి, ప్రాప్తయజ్ఞములను = దక్షిణాదానమునఱకు వచ్చిన యజ్ఞములను, బ్రహ్మహంతన్ = బ్రాహ్మణులను జంపువానిని బాధకర్కశున్ = మిగులఁగఠినుని, దయాహీనున్ = దయ లేనివానిని—ఇంద్రవైరిన్ = ఇంద్రునకుఁ బగవానిని.

ఉ. రావణు సర్వభూతచయ♦రావణు నిర్జరలోకలోకవి
ద్రావణు నట్టహాసభృత♦దైవతకంజముఖాళిగర్భవి
స్రావణు భూరిదోశ్ఛయవ♦ర్మాక్రమభంజితగాఢదంతకి
రావణు లోకపీడన♦పరాయణుఁ గుత్సితధీతు రాయణున్. ౧౫౪

రావణున్ = రావణుఁడను బిరుదును బొందినవానిని, రావణుఁడను పేరు సమయమ వచ్చినదేకాని నామకరణము నాఁడు పెట్టఁబడినదికాదు. మొదటి పేరు దశకంధరుఁడు.

శం. విశదయశోండును ధాత్రిస,దృశోడగు నమ్మానివచ్చి ♦ దృష్టించి సుతుఁ ।
దశకంధరుఁడగుకతమున, దశకంధరుఁడనుచు నిడియెఁ ♦ దన్నామంబుఁ ॥
ఉత్తర. ౧౯-౩.

విశ్రవశ్శబ్దమనకు నపత్యార్థక తద్ధితము పుల్లింగంబున రావణుఁడయ్యె. ఇది వైయాకరణమతము. కైలాసపర్వతమునుక్రింద జేతులుపడి నలిగినపుడు లోకమునిండ ధ్వనించుటచేగాని, లోకమును హాహారావపూరితము చేయుటచేగాని, రావణుఁడయ్యెనని పౌరాణికమతము.

ఇది యుత్తర రామాయణమున శ. శైలాక్రాంతుఁడవై నీవీలీల మహారవంబు నెల్లజగంబుల్ వ్యాలోలంబుగఁజేయుట, హళిఁ ఘటియించు రావణాఖ్యను నీకుఁ ॥ "33౬" అని శివుఁడు చెప్పెను.

రామపత్నీం. వనస్థాం, నిన్హాయేతిరావణః॥ అని మాంత్రికులందురు. ఇది మాంత్రికమతము. రామపత్నిని, వనస్థను, నపహరించినవాఁడు రావణుఁడు.

రవణస్యాపత్యం పుమాఁ రావణిః, రవణుని కొమారుఁడు కావున రావణుఁడని యొక వ్యుత్పత్తి గలదు.

సర్వభూతచయభావణుఁ = సమస్తప్రాణులను మొత్తంబుని యణఁపించువానిని, సర్వలోక = స్వర్గమందలి, లోక = జనులను, విద్రావణుఁ = పరువెత్తునట్లు చేయువానిని, అట్టహాస = పెద్దనవ్వుచే, కృత = చేయఁబడిన, దైవత = దేవతలయొక్క, కంజముఖాళి = స్త్రీరమూహముల, గర్భ = గర్భముల, విస్రావణుఁ = జాఱిపోవుట గలవానిని, భూరి = గొప్పవగు, దోః + చయ = బాహు సమూహములయొక్క, పరాక్రమబలముచే, భజింత = విఱుగఁగొట్టఁబడిన, గాఢ = అధికమైన, దంతక = దంతములుగల, ఐరావణుఁ = ఐరావతమును నేనుఁగుగల వానిని, లోకపీడన = లోకములను బాధించుటయను, పరాయణుఁ = సర్వమునయినవానిని, లోకమును బాధించుటతప్ప వానికి వేఱు కోరిక లేదనుట. 'పరమాస క్తే రయనం పరాయణం' పరమాసక్తికి స్థానమైనవాఁడు, కుత్సితధీ = కుచ్చితపు బుద్ధియందుఁ దొందిరగలవానిని, తుర = త్వరగలవాఁ-తురస్యాయసం = తురాయణం.

తా. సమస్తప్రాణులను మొత్తంబుని యేడిపించువానిని, దేవతలను బాఱఁ దోలినవానిని, పెద్దనవ్వుచేతనే దేవతాస్త్రీలకు గర్భస్రావమగునట్లు చేయువానిని, (గర్భిణీస్త్రీలు పెద్దయఱుము పిడుగుధ్వని వినినను ఉన్నట్టుండి మిక్కిలి భయపడినను గర్భము పడిపోవును.) భుజశౌర్యముచేత విఱుగఁబడిన యైరావతము,

యొక్క దంతములు గలవానిని, జనుల బాధించుటయందే పరమాసక్తి గలవానిని, కుచ్చితపుటాలోచనయందు తొందరగలవానిని.

కం. రాక్షసకులవర్ధనుఁ బ్రత్యక్షలయాంతకుని భూషణాలంకృతునిఁ
వీక్షించి నిజభ్రాతను, రాక్షసి శూర్పణఖ భయభరంబునఁ బలికెఁ. 2గఁఒ

రాక్షసకులవర్ధనుఁ = రాక్షసవంశమును వృద్ధిచేసినవానిని, 'వర్ధనంచేద నేపిస్యాత్.' నానా ॥ర॥ అని యుండుటచే నింతవఱకు రాక్షసకులము వృద్ధిచేసిన వానిని, ఇఁక ఛేదించువాని నని గ్రహింపవలయును.

ప్రత్యక్షలయాంతకునిఁ = కన్నులకుఁ గానవచ్చు ప్రళయకాలమందలి యముని, ఆ యముని జూచినవారు లేరు. ఇప్పుడు వీనినిఁజూచిన వారలయకాలయముఁ డిట్టివాఁడు గదా యని తెలిసికొనవచ్చును. భూషణాలంకృతునిఁ = భూషణము లచే నలంకరింపఁబడినవానిని, భయభరంబునఁ = భయాతిశయముచే.

తా. ఇంతవఱకు రాక్షసవంశమును వృద్ధిచఱచినవాని, కన్నులకుఁ గాన వచ్చు ప్రళయకాలయము ని, ఆభరణములచే నలంకరింపఁబడినవానిని, తన యన్నను జూచి శూర్పణఖ రాముని వలనఁ గలిగిన భయాతిశయమున నిట్లనెను.

—• 33-వ సర్గము. శూర్పణఖ రావణు నిందించుట. •—

ఉ. మంతుకు లాలకింప నవ•మానము పాటును దుఃఖపాటు మ
ర్త్యాంతకుఁ డట్టిచూడఁగ దు•రాగ్రహ మెట్టి ప్రమత్త! దుర్మదా!
సంతతకామభోగముల • జాల్ముఁడవౌ మ నిరంకుశుండవై
చెంతఁ నిన్ను ప్రింగ వెసఁ • జేరినమృత్తిని గానలేవుగా. 2గ-2

మర్త్యాంతకుఁడు = రాక్షసుఁడగు రావణుఁడు, అట్టిచూడఁగ = ముఖ నయనవికారములు లేక చూడఁగా, అది మనస్సునందుఁ దన్నుఁ జూడఁగానే రావ ణుఁడు, ఏమే చెల్లెలా! ని న్నెవ్వఁడే యిట్లుచేసెను? అని లేచివచ్చి యాదరించునని తలఁచియుండునది. రావణుఁడు దాని నెగాదిగ చూచుచుండెను గాని యది యను కొన్నట్లు చేసినవాఁడుగాఁడు. ప్రమత్తా = దేహము తెలియనివాఁడా, దుర్మదా = చెడ్డగర్వముగలవాఁడా, జాల్ముఁడవు = మూఢుఁడవు, నిరంకుశుండవై = అడ్డము లేనివాఁడవై, మృత్తివి = మృత్యువును.

తా. తనకుఁ గలిగిన యవమానము తన దుఃఖము చూచికూడ నాదరిం పక యూరక చూచుచున్న రావణుఁజూచి మంత్రులు వినుచుండ మంత్రులా సన్నిధి నిట్లు పలుకవచ్చునా యనికూడఁ దలంపక దురాగ్రహముచే నిట్లనియె: ఓరి! కండక్రొవ్వున మదించి దేహము తెలియనివాఁడా (నీ దేహమే నీకుఁ దెలియ

నపుడు నన్ను నీ కెట్లు తెలియు నని భానము) ఎల్లవేళలఁ గామసుఖములందు నాసక్తిగలిగి యడ్డములేక దండించువాఁడును లేక మూఢుఁడవై నీప్రక్కన నిన్ను వాత వేసికొనుటకై కాచియుండు మృత్యుదేవతను నీవు తెలిసికోలేక యున్న వాఁడవుకదా.

చ. సతతము గ్రామ్యభోగముల ♦ సక్తుఁడు రక్తుఁడుఁ గామవృత్తుఁ డౌ
క్షితిపతినిఁ స్మశానపుశి♦ఖంబలె లోకులు గౌరవింతురే?
మతిచెడి రాజ్యకార్యముల ♦ మానుగఁ దాన యొనర్పనట్టి భూ
పతి సహకార్యజాలుఁ డయి ♦ పాడయి పోవు స్వరాజ్యయుక్తుఁడై. 14-వ

గ్రామ్యభోగంబులఁ = మైథునాది కార్యములయందు, సక్తుఁడు = తగిలిన మనస్సుగలవాఁడు, రక్తుఁడు = ప్రీతిగలవాఁడు, కామవృత్తుఁడు = ఇచ్చనచ్చినట్లు నడుచువాఁడు, క్షితిపతినిఁ = రాజును, స్మశానపుశిఖంబలె = వల్లకాటియందలి నిప్పవలె, అగ్నిహోత్రము సర్వదా పవిత్రమైనదే జనులచే నాదరింపఁ బడవలసిన దే అయినను స్మశానాగ్ని త్యాజ్యము గదా-అట్లు రాజు సర్వజనసేవ్యుఁడే యైనను గామాసక్తుఁడై లోకములవారికి నిప్పియోజకుఁ డగుటచే ద్వేష్యుఁడే.

మతిచెడి = బుద్ధిచెడిపోయి, అనఁగా నాలోకించు శక్తిలేక- 'విషువక్ సతులం దగిలెడి జనునకు నెక్కడివి బుద్ధిచాతుర్యంబుల్' అన్నట్లు స్త్రీలతో నెక్కువగా రమించువానికి బుద్ధిబలముండదు.

తా. ఎల్లప్పుడు స్త్రీలతో రతికేళికలనే మునిగి వానియందే ప్రీతిగలవాఁడై తనయిచ్చవచ్చినచొప్పున సంచరించురాజును ప్రజలు స్మశానాగ్నివలె గౌరవింతురా? నీయం దట్టి దోషములులేదు కావున అట్టులే నిన్ను లోకులు గౌరవింపరు. స్త్రీలలోనే విశేషముగ సంభోగి మటచే బుద్ధిబలముచెడి కార్యాకార్యము లాలోచించుశక్తిలేక రాజకార్యములు తాన్నే చేయని రాజు తాను జెడును. వాఁడు పూనిన కార్యములు చెడును. వాని రాజ్యము చెడును. నీ మేలుకే రానున్నాను.

ఇదివఱకే రావణుఁడు స్త్రీస్వభావమున మతిచెడినాఁడని దూషించుచు సీతాదేవిని భార్యగా గ్రహింపుమని తాను బోధించుచున్నది.

ఉ. చారుల నేరి నుంచక వివేకవిదూరత నీ కొకొటికిఁ
సారెకు దప్పినం బిడక ♦ చాటుగ మాటుగ నుండి కార్యపు
భారములందు నెవ్వరివొ ♦ మాటల నమ్ముచు నస్వతంత్రుఁడౌ
హ్యారమణేంద్రుఁ బంక్తిముఖు ♦ సామఁడరీతి నరుల్ ద్యజింపరే. 15-వ

చారుల = వేగువాఁడ్రను, విచారవిదూరత = ఆలోచనములేక, అస్వతంత్రుఁడు = పరాధీనుఁడు, ౧ భార్యాదివశతంత్రుఁడు, ౨. దోషినఁబోవువాఁడు

బరతంత్రుఁడు, 3. మంత్రులకుఁ బరతంత్రుఁడు, పంకమును=బురదను, సామజరీతి = ఏనుఁగువలె, త్యజింపరే = వదలరా.

తా. వేగులవారి నేర్పాటుచేసి యెక్కడెక్కడ నేయే కార్యములు జరుగుచున్నవో — యెవరు మిత్రులో యెవరు శత్రువులో మొదలయినవి తెలిసికొనక — ఆలోచనయు లేక — ప్రజలకుఁ బలుమారు దర్శన మీయక యంతఃపురమున కాంతాసంగతుఁడై చాటున నుండుచు కార్యములు తానై చేయవలసివచ్చినపుడు పూర్వోత్తరసందర్భములు తెలియకమిచే నెవరో సంబంధము లేనివారో, స్వార్థపరులో చెప్పిన మాటలు నమ్ముచు భార్యలు, మంత్రులు, ప్రోవనఁబోవువారు చెప్పినమాటలు నమ్మి పరాధీనుఁడైన రాజును, బురదనుండి యేనుఁగు దూరము నందే తొలఁగునట్లు లోకులు తొలఁగిపోదురు.

చ. తమతమ పెత్తనంబు చెడఁ ♦ దారు స్వతంత్రులు గాక ధారిణీ
రమణులు వేరిచేతఁ దమ ♦ రాష్ట్రము నేలఁగఁ జేయఁ జూతురో
క్రమమున వారిచేత జల ♦ రాశి నగంబులపోల్కి మున్ని రూ
పము చెడిపోవుచుండుదురు ♦ ప్రాభవముల్ మును మున్ని నాశిలన్. ౬౬-౭౦

పెత్తనము = పెద్దతనము, నగంబులపోల్కి = పర్వతములవలె, ప్రాభవముల్ = ప్రభుత్వ గౌరవసంపదలు.

తా. అన్ని కార్యములందుఁ దాను బెద్దగానుండి తన యిష్టప్రకారము స్వతంత్రించి కార్యములుచేయక యితరులకుఁ బెత్తనమిచ్చి వారిచేఁ గార్యములు చేయించు రాజులు సముద్రములోఁ బర్వతములు మునిఁగినట్లు వారిచేతనే చెడుదురు. వారి ప్రభుత్వము, అధికారము సంపద వారికంటె ముందుగానే నశించును.

ఉ. నీ కపకారము న్నెఱప ♦ నిచ్చలు నందులు రోయుచుండ నా
నాకనివాసదానవగ ♦ ణంబులు చారవిచారదూరతన్
బ్రాకటబుద్ధిచంచలతఁ ♦ గ్రాలెడు నీ వెటు లింక రాజవై
యీకరణిన్ మనంగఁ గల ♦ వీయిలఁ బ్రాణముతోడ నేనియున్. ౬౬-౭౧

నిచ్చలు = నిత్యము, నాకనివాస = దేవతల, చారవిచారదూరతన్ = వేగులవాండ్రుగాని యాలోచనగాని లేకుండుటచే, బుద్ధిచంచలతన్ = స్థిరమైన బుద్ధిలేమి.

తా. నీకుఁ గీడుచేయ నెపుడు సందుదొరకునా యని దేవతలు దానవులు నెల్లప్పుడు సమయము వెదకుచుండ వేగులులేక కార్యాలోచనపరత్వము లేక స్థిర బుద్ధిలేక చపలుఁడవై యుండు నీవు రాజవై యీ ప్రకారము ప్రాణముతోనైన నిలుచుండఁగలవు ?

కం. పో దింతకుఁ బసితనముఁ, రా దేమియుఁ దెలివి నీకు ♦ రాక్షస మతియై
లే దెఱుక వలయు పట్లఁ, భూదయితుఁడ వగుచు నెల్లు ♦ పొలు పొందెదవో.

ఇంతకుఁ = ఇంతవఱకు, పసితనము = బాల్యము, భూదయితుఁడవు = రాజవు.

తా. ఇన్ని యేండ్లు చెల్లి యింతవయస్సు వచ్చినను అవివేకము పోలేదు. వివేకము రాలేదు. ఏవేవి తెలియఁదగినవో యవి నీవెఱుఁగవు. ఇట్టివాఁడవు. రాజవై యెట్లు బాగుపడెదవు.

కం. వేగుల బండారంబుల, నా గగునీతులను నెరఁడు ♦ పరతంత్రుం డౌ
నాగబ్బితనపునున్నీఁ, డో గర్దభకీ ప్రకృతి జనుల ♦ కుద్దియ సుమ్మీ. ౫౫-౮౩

వేగుఁ = వేగులవాండ్ర, శత్రురాజుల చరిత్రము, తన రాజ్యములోని వారి నడవడి విషయమునను, బండారంబులను = ధనగృహంబులందును, గబ్బితనపునున్నీఁడు = గర్వముగలరాజు, గర్దభీ = దిట్టతనము గలవాఁడా, ప్రకృతిజనులకుఁ = పామరులకు, పుట్టినవారు పుట్టినట్లు తెలివితేటలు లేక యుండువారు యథాజాతులు, ఉద్ది = సమానము.

తా. తనకు స్వంత వేగులవాండ్రులేక యితరులేర్పాటుచేసిన వేగులవాండ్ర మాటలు నమ్మి పరీక్షించువాఁడును, ధనకోశమునఁ బనులకుఁ బెత్తన మిచ్చిన వాఁడును, ఇతరులు చెప్పిన నీతుల ననుసరించువాఁడును, వాఁ డెంత దిట్టతనము గల ప్రభువైనను పామరునకు సమానుఁడే.

కం. దూరస్థపువిషయంబుల, జారులచే నెఱుఁగుఁ గాన ♦ క్ష్మారమణునకుఁ
దూరపుఁజూపరి యనుఁ బే, రారయ సార్థకము; లేక ♦ యది నీయందుఁ. ౫౫-౮౪

తా. దూరదేశంబుల జరుగు విషయంబులను వేగులమూలమునఁ దాను సమక్షమునఁ జూచువాఁడే యగును. కాన రాజునకు (దీర్ఘచక్షువు) దూరపుఁ జూపు గలవాఁడని పేరు. నీకు వేగులు లేరు గావున నీ కా చూపు లేదు.

కం. ఈ నెఱిఁగ సచివవర్గము, మానక సేవింప సుఖము ♦ మరగుట నేచం
దాన నెఱిఁగెదు స్వజనవి, తానజనస్థానలయముఁ ♦ దద్వైరులచేఁ ౫౫-౮౫

నెఱిఁగ = విధముగ, సచివవర్గము = మంత్రుల సమూహము, స్వజన వితాన = నీవారి సమూహములగల, జనస్థానలయము = జనస్థానము నాశమగుట, త్వత్ = నీ, వైరులచేఁ = విరోధులచే.

తా. ఈ విధముగ నివ్వాఁడు నీవున్నట్లు మంత్రులగుంపు సేవింపఁగా వారి మాటలు వినుచు సుఖము మరగిన కారణముచే నీ జనస్థానమున నీ బంధువు

లండఱుఁ జచ్చిన వార్త నీ వెఱ్ఱిఱుగఁగలవు। తాను చెప్పఁబోవు నాలోచనకు మంత్రులు విఱుపు చెప్పుదురను సభిప్రాయముతో ముందుగనే వారినిఁంద దెబ్బ తీయుచున్నది.

క్రం. పదునాలుగువేవుర రణ,పదమున ఖరదూషణాది।బంధుయుతముగా
సదమదము చేసెఁ ద్రిజగ,ద్వ్యదితంబుగ రాముఁడొక్కఁడ।వింటిబలమునన్. ౫౨

సదమదము = నాశము, త్రిజగద్వ్యదితంబుగన్ = మూఁడులోకములకుఁ దెలియనట్లు.

తా. ఖరదూషణాది బంధువులతోడఁ బదునాలుగువేల రాక్షసులను రామచంద్రమూర్తి యొక్కఁడే తన వింటిబలముచే యుద్ధభూమిని నాశము చేసెను.

ఆ. నీ సహోదరాళి।సమ్మాల మొసరించి, బుధులకెల్ల నభయ।మిచ్చి కాచె
సర్వజ్ఞుండు జేసె।నీదండకాటవి, సాంద్రబలుఁడు రాము।చంద్రుఁ డిపుడు.

తా. నీ తమ్ములను బంధువులను నండఱను మొదలుమొట్ట నొక్కఁడైన లేకుండునట్లు నాశముచేసెను. నీకు విరోధులై నీ కీడుగోరు ఋషుల కందఱకు మీఁ కిఁక రావణభయము లేదు. నేను రక్షించెదనని చెప్పెను. దండకారణ్యమున నీవారిభయము లేకుండఁ జేసెను. ఇవియన్నియు మిగుల బలముగల రామచంద్రుఁ డొక్కఁడే చేసెను.

చ. పిసినివి, వేగువారలకు। వేతన మీఁకువు, లెస్స మత్తుచే
వసవడి కార్యతంత్రములఁ।వారికి వీరికి మందబుద్ధి వై
యసమతి మీఁ దెఱుంగవు, భూ।రుంబు స్వదేశమునందుఁ బుట్ట నీ
పిసిరొ యెఱుంగ విందనుక। నేమని నిన్ను నవచ్చు రావణా ! ౫౩

పిసినివి = లోభివి, వేతనము = జీతము, వసవడి = వశపడి, మందబుద్ధివై బుద్ధిలేనివాఁడవై, అసము = కీర్తి, అతి = క్షయించి, మీఁదు = రాఁగలది. =

తా. లోభివి కావున వేగులవారికి జీతము లీయవు కావున వా రందందు జరుగు వృత్తాంతములు నీకు వెంటవెంటనే తెలుపరు. బాగుగ మదించి యితరులకు స్వాధీనపడి స్వతంత్రశక్తి లేక యీ మంత్రి యీ మంత్రి చెప్పినట్లు వినుచు రాఁగల కీడు తెలిసికోలేక యున్నావు. నీ రాష్ట్రమునందే భయముపుట్టుట నీ కింత పరికుఁ దెలియదు గదా. రావణా ని న్నేమనవచ్చును.

ఉ. కొంచెపు జీతమిచ్చు నృపుఁ। గ్రూరుని మత్తుని గర్వితున్ శఠున్
మించినవేళ నాపదలు। మోటుకొనం డొకభృత్యుఁడేనిఁ, గో
పించు చకారణంబ యతి।భీమ్మత నామికిఁ దన్నుఁ దాన భూ
మించు నసభ్యు భూపతిని। నేపకులున్ స్వజనంబె చంపెడిన్. ౫౪

శఠుఁ = రహస్యముగాఁ గీడుచేయు ద్రోహిని, మోటుకొనఁడు = పూనుకొనఁడు అతిభీష్మతఁ = మిక్కిలి భయంకరత్వముచే, అలుకఁ = గర్వముచే.

తా. కష్టములకుఁ దగినట్లీయక సేవకులకు జీతము కొంచెముగా నిచ్చు క్రూరునికి, మదముపట్టినవానికి, పొగరుఁబోతునకు, ద్రోహికి నాపదలు ప్రాప్తించునపుడు సేవకులం దొకఁడైనను సహాయముచేయ యత్నింపఁడు. కారణములేక కోపించును. ఇతరులు భయపడునట్లు వర్తించుచు గర్వియై తన్నుఁ దానే పొగడుకొను రాజును వాని బంధువులు వాని సేవకులే చంపుదురు.

చ. తెలివిగఁ గార్యతంత్రములు ♦ దీర్ఘక యాపదలందు శంకచేఁ
జలితుఁడు గానిభూపతికి ♦ సంపద లెల్లను వేగ రూపఱుం
బలుచని గడ్డిపోచకు స ♦ మానుఁడు వాఁడయి దుఃఖ మొందఁగాఁ
జులకనఁ జూతు రెల్లరును ♦ శోకముఁ బొందరు వాని భంగికిన్. ౫౩౦

కార్యతంత్రములు = కార్యాలోచనములు, శంకచేఁ = భయముచే, సందేహముచే, 'శంకాత్రాస వితర్కయోః' నానా॥ చలితుఁడు = చలించినవాఁడు, రూపఱున్ = నాశమైపోవఁగా,

తా. తాఁకు దప్పులు దెలిసి చక్కని యాలోచనతోఁ గార్యములు చేయక యాపదలు వచ్చినను భయముచేఁ దన కార్యములందే స్థిరుఁడయిన రాజునకు నైశ్వర్యమంతయు నాశమై పోఁగా వాఁడు సన్న గడ్డిపోచకు సమానుఁడయి దుఃఖించుచుండఁగా వాని నందఱు సలక్ష్యముగఁ జూతురేకాని యుయ్యో పాపము వాని కిట్టి గతి వచ్చెనే యని యొక్కరైన వ్యసనపడరు.

మత్తకోకిలము. ఎండుకష్టుల మంటిపెళ్ళల ♦ నేనియుఁ మఱి దుమ్ముచే
నొండుకార్యము కల్గుఁ గాని స ♦ మూహ చేయఁగ రాజుగా
నుండి భ్రష్టత నొందినట్టి స ♦ రోత్తముం డొకగర్వకే
ఖండితాహితసంచయా ! కొఱ ♦ గాఁడు నిక్కము సమ్మిరా. ౫౩౧

సమూహ = చక్కని యాలోచన, ఖండిత = నఱకఁబడిన, అహితసంచయ = శత్రు సమూహము గలవాఁడా.

తా. లోకమున దేనికిఁ బనికిరాని వని తలఁచిన యల్పములగు నెండిన కష్టులు, మంటిపెళ్ళలు, నేలదుమ్ము, వీనితోనైన నేదో యొక సమయమునఁ బని యుండును గాని యెంత యాలోచించినను రాజుగానుండి రాజ్యము పోఁగొట్టుకొనిన వాఁడు గర్వకైనను గొఱగాఁడు.

మత్తకోకిలము, రసజభరగణములు. ౧౧-వ యింట యతి.

తే. గట్టివిడిచిన వస్త్రంబు ♦బెట్టి తీసి,నట్టి మాల్యంబుఁబోలుచ ♦నవసివిభుఁడు
రాజపదమునసుండి తా♦భ్రష్టుఁడైన, నాతఁ డెంతెటివాఁడేఁ ♦సార్థకుండు.

తా. ఎంతటి వెలగలదిగాని విడిచిన వస్త్రము, ఎంత రమ్యమైనదిగాని ధరించి తీసిన పూలదండ యెట్లు మరల నుపయోగమునకు యోగ్యములు గావో యట్లు రాజుగానుండి భ్రష్టుఁడైనవాఁ డెంత గొప్పగా బ్రతికినవాఁడైనను గొఱగానివాఁడే. దీనివలన దాను గట్టివిడిచినదైనను మరల నా వస్త్రము తడిపి యుడికి యాఱవేయువఱకు ధరింపరాదు. మరియొకరి వస్త్రము తాను గట్టనే రాదు. అట్టులే యొకరు ముడిచి విడిచినది వాసన చూచినయు గాని పూలదండను ధరింపరాదు.

ఆ. అప్రమాదబుద్ధి♦యయి యున్ని యెఱుఁగుచు, నింద్రియముల గెలిచి♦కృతము దెలిసి
ధర్మశీలుఁడైన♦ధారిణీనాథుండు, చిరముగా సుఖంపు ♦సిరులతోడ. ౩౩

అప్రమాదబుద్ధి = హెచ్చరికతోఁ గూడిన బుద్ధి.

తా. హెచ్చరికగలవాఁడై మీఁదఁజెప్పఁబడినవన్నియుఁ దెలిసికొని యింద్రియములకు వశపడక వానిని దనవశమున నుంచుకొని—తన రాజ్యమునందుఁ బరుల రాజ్యములం దేనేవి యెట్లెట్లు జరుగుచున్నవో తెలిసికొనుచుఁ బరులు తనకుఁ జేసిన మేలు మఱవక ధర్మస్వభావుఁడైన రాజు దీర్ఘకాలము సంపదతో సుఖించును. దుర్మార్గులు తా మెంతి యధర్మమందుఁ బ్రవర్తించుచుండినను బరులకు హితోపదేశము చేయునపుడు ధర్మమునే యుపదేశింతురు.

కం. నయనంబుల నదురించియు, నయదృక్కుల మేలుకొని యు♦నయ ముండి రుషా
దయలను వ్యక్తముఁ జేసెదు, నయకార్యుని నృపతిఁ గొలుచు ♦నఖిజనంబుల్.

నయనంబుఁ = కన్నులచే, నయదృక్కులఁ = నీతి యనెడు కన్నులచే, అనయము = ఎల్లప్పుడు, రుషా=కోపమును, వ్యక్తము = స్పష్టము, నయకార్యుని = నీతితప్పక కార్యములు చేయువానిని.

తా. కన్నులు మూసికొని నిదురించుచుండినను, నీతిశాస్త్ర మనెడి కన్నులచే మేలుకొని యెప్పుడు నుండినవాఁడై యాయా సమయమునకుఁ దగినట్లు దోషులపైఁ గోపము, సాధువులపై దయ, కనఁబరుచుచు నీతిమార్గమున వర్తించు రాజును సర్వసేవకులు భయభక్తులఁ గొలుచుచుందురు.

చ. వెదకిన లేదు నీయెడను♦వీతఁడి యిట్టిగుణంబు లొక్కఁ జోఁ
గదనమునందు రక్కసుల♦కాలయమంబున దండకాటవిన్
సదమద మాట నీ వెఱుఁగ♦జాలవు చాలులు లేమి, శత్రులన్
మదిని నుపేక్ష చేసెదవు ♦మానిత సౌఖ్యరసావశాత్మవై. ౩౪

వీతో.డి = దురుబుద్ధీ, అకాలలయంబునన్ = కాలముకాని కాలమందు వచ్చిన ప్రలయంబునందు, సదమదహాట = చచ్చుట, మానిత = కామకులచే గౌరవింపఁబడు, సౌఖ్యరస = సౌఖ్యానందముచే, అవళ = స్వాధీనము తప్పిన, ఆత్మతన్ = మనస్సుగలవాఁడవగుటచేత.

తా. అవివేకీ! నీయందు వెదకిచూచినను రాజుల కుండవలసిన మీఁద వివరించిన గుణములందొక్కటియైన లేదు. వానలేని పట్టిపిడుగువలె నకాలమున వచ్చిన ప్రలయమందు దండకారణ్యమున నీవు కాపుగా నుంచినవారందఱు యుద్ధమునఁ జచ్చుట వేగులులేమిచే నీవు తెలియకున్నావు. సౌఖ్యములం దాసక్తుఁడవై నిన్నుఁ జంపనున్న శత్రువుల నుపేక్షించుచున్నావు.

శూర్పణఖ యాజ్ఞాపించినది ఖరాదివధవిషయమైమాత్రమే కాదు. నీకు లోపడి నీరాజ్యమునకుఁ జేరిన దండకారణ్యమందు నీకు విరోధులైన మునులకు నభయహస్తమిచ్చి, రాక్షసులఁ జంపెదనని ప్రతిజ్ఞచేసి, తాను రాక్షసులఁ జంపుటకై వచ్చితి నని, రామచంద్రమూర్తి విస్పష్టముగఁ జెప్పుచు విరాధాదిరాక్షసుల నందందు వధించుచు రెండు మూఁడు సంవత్సరములుగాఁ గడుపులోఁ బుండువలె జనస్థాన సమీపమందే వచ్చియుండినను నీవు తెలిసికోలేకయున్నావు. నీకు వేగులవారున్నపక్షమున నీవిషయ మప్పుడే తెలిసియుండును. ప్రతీకారముచేసియు నుందువని దాని యాజ్ఞాపము.

గావః పశ్యంతి గంధేన, వేదైః పశ్యంతి పండితాః।
చారైః పశ్యంతి రాజాన, శ్చతురాభ్యా మితరే జనాః॥

ఆవులు వాసనపట్టి తెలిసికొనుచున్నవి. పండితులు వేదములచేఁ దెలిసికొనుచున్నారు. రాజులు వేగులచేఁ దెలిసికొనుచున్నారు. ఇతరమనుష్యులు కన్నులఁజూచి తెలిసికొనుచున్నారు. పండితులకు శాస్త్రము కన్నువంటిది, కన్ను లెదుట నుండు వానినిమాత్రమే చూడఁగలవు. ఇంద్రియములకు గోచరింపనివానిని లక్షణము శాస్త్రము దెలుపును. అట్టులే వేగులును సమక్షమునఁ జూడకున్నను, వేగులచే నెవఁడెవఁ డేయేదేశమున నేయేకాలమున నేమేమి చేయుచున్నాఁడో చేయఁగలఁడో తెలిసికొనుచున్నాఁడు.

తే. దేశకాలవిభేదంబుఁ ♦ దెలియలేవు, గుణము దోషంబు నెఱిఁగెడి ♦ కొలఁది లేదు
కాన నోరక్కసులతేఁడ♦కలిమిఁ బాసి, వ్యసననములనొందెదవుచూడు♦వైళమీవు.

దేశకాలవిభేదంబు = దేశభేదము, కాలభేదము, రక్కసులతేఁడ = రాక్షసరాజా! కలిమి = సంపద, వైళము = శీఘ్రకాలమందే.

తా. అన్ని దేశములును మనకనుకూలమైన స్వదేశములే. అన్ని కాలములు

మన కనుకూలములయినవే. యనుభొనుచున్నాప్రజాని భిన్నదేశములందు భిన్న కాలములందు జరుగు విషయములను కామాసక్తుడవై, భోగవరతంత్రుండవగుటచేఁ దెలిసికొనలేకయున్నావు. ఎవరియందు దేయ మందు నే మంచి కలదో యే చెడ్డ కలదో యది తెలిసికొనుశక్తిలేదు, కావున నో రాక్షసరాజా! శీఘ్రకాలము నందే నీవు సంపదను బోఁగొట్టుకొనఁగలవు.

శూర్పణఖ సత్యమే చెప్పెను. గుణదోషజ్ఞానము లేకపోవుటచేతను గేవల కామాసక్తుఁడగుటచేతనుగదా శూర్పణఖ చెప్పఁబోవువిధమునఁ జేసి నాశమయ్యెను.

౩౪-వ సర్గము.

చ. అనుచుసభీతచారి యిటు ♦ లాడిన స్వీయము దోషజాలముఁ
ధనబలదర్పదర్పితుఁడు ♦ తద్ద విచారము జేసి యిట్లనున్
గనుఁగవ జేవ్రుతింపఁగను ♦ క్రక్కస మాడెడి చుప్పనాతితో
ననుజ! వచింపు సర్వమును ♦ నచ్చటి వార్తలఁ దమ్ము విడియుఁ. ౩౪

అభీతచార = భయములేక సంచరించునది. అనఁగా నీ పురుషుఁడొద్దకుఁ బోవచ్చును, ఈ పురుషునియొద్దకుఁ బోరాదనికాని, యీప్రదేశమునకుఁ బోవచ్చును ఈ ప్రదేశమునకుఁ బోరాదనికాని సిగ్గు భయము విడిచి తిరుగునది. ధన-బల-దర్ప-దర్పితుఁడు = ధనగర్వము, బలగర్వము కలవాఁడు, దర్పదర్పితుఁడు = పాఱంపచతి యన్నట్లు, కనుఁగవ = రెండుకన్నులు, జేవ్రుతింపఁగను = ఎఱ్ఱపడఁగా, క్రక్క-సము = కఠినపుమాటలు, చుప్పనాతి = శూర్పణఖ-యూ-చుప్పనాక, అనుజ = చెల్లెలా.

తన వికారస్వరూపముతో నిండుకొలువున మంత్రులతోడ నుండునపుడు ఆడుది, రాజు చెల్లెలు, అంతఃపురమున నుండవలసినది బజాతీలఁజవలె నిందఱిలోకి వచ్చి యేమిగోముచున్నో యని యాలోచింపక మాట్లాడినపుడే యది సిగ్గు బిడియము భయము విడిచిన దని స్పష్టపడెను. ఇంతవఱకు శూర్పణఖ తనపరాభవ కారణముగాని పరాభవించినవాని పేరుగాని చెప్పినదికాదు. ఏల? ఆవిషయము ముందుగాఁ జెప్పిన దన్నవమానించిన కారణముచేఁ తన్నుదూషించుచున్నదని యభి ప్రాయపడునేమో, అట్టియభిప్రాయము కలిగెనేని తాను చెప్పినట్లు చేయఁడేమో చేయకుండిన రాముని మరలఁ బరాభవింపవలెఁ జంపవలె ననిన కోరిక కొనసాగదే యని తలంచి నీవారిని నీశత్రువులు వచ్చి మూలమ్మొగఁ జంపిరను నీవు తెలిసికొన లేక వాఁకి నాహాయ్యమునుచేయక నిర్విచారుఁడవై యున్నావని తనదోషముమాత్రము ప్రకటించుటచేతను అకంపనుని మాటలవలన నిది సత్యమని యేర్పడుట చేతను మన మిప్పు డేమి చేయవచ్చునా యెంత ప్రమాదమో తలపక్షింపకుండిన నిది యిట్లు పదుగురులోనికి వచ్చి యిట్లు చెప్పనాయని యిది చెప్పినట్లు దండకలో పదు

మూడు సంవత్సరములుగా దండకలో జరుగు శత్రువుల యాలోచన తెలిసికొన లేకుండుట మన దోషమేకదా యని యాలోచించి

దశరథుని విషయమునఁ గైక యెట్టి యుపాయము చేసెనో యట్టి యుపాయమే శూర్పణఖయుఁ జేసెను. అక్కడఁ గామము. ఇక్కడిఁ క్రోధము.

తా. ఈప్రకారము సిగ్గు బిడియము భయము లేని యా శూర్పణఖ చెప్పిన తనదోషములనుతీంచి ధనగర్వము, దేహబలగర్వము, సేనాబలగర్వము గలవాఁడగు టచే నన్నెవ్వఁడేమిచేయఁగలఁడని మదాంధుఁడై యుండిన రావణుఁడు తన చెల్లెలు చెప్పిన విషయ మాలోచించి కోపముచే గన్ను లెఱ్ఱఁజేసి తన్ను నిష్ఠురములాడు చుప్ప నాతితోఁ జెల్లెలా యచ్చటి వృత్తాంతమంతయుఁ జెప్పుమని మఱియు నిట్లనియె.

ఉ. రాముఁ డనంగ నెవ్వఁడు ప ♦ రాక్రమ మెట్టిది రూప మెట్టి దా
రాముఁడు దండకాటవికి ♦ రా గత మేమి ఖరాదిరాక్షస
స్తోమము నేమియాయుధము ♦ తో వధియించెను జెప్పు మన్న నా
భామిని చెప్పఁగాఁ దొడఁగె ♦ భానుకులేంద్రు చరిత్ర మంతయున్. 31

కతము = కారణము.

తా. రాముఁడనువాఁ డెవ్వఁడు? వాఁ డెట్టిపరాక్రమముగలవాఁడు? దేవతా రూపమా. మనుష్యస్వరూపమా. మఱి యెట్టి స్వరూపముగలవాఁడు? ఏల దండ కాటవికి వచ్చెను? ఖరాదిరాక్షసుల నేయాయుధములతోఁ జంపెను? విల్లు బాణముల తోనా లేక ఏవైన నూతనాయుధములతోనా? యని యడుగఁగా నా శూర్పణఖ రామచరిత్ర మిట్లు చెప్పఁ బ్రారంభించెను.

—♦ శూర్పణఖ రావణుతో శ్రీరాముని వర్ణించి చెప్పుట. ♦—

సీ. నిడుదభాహులవాఁడు ♦ వెడఁదకన్నులవాఁడు, వల్కలాజినాంబరమువాఁడు
దర్పకరూపుఁడు ♦ దశరథతనయుఁడు, రాముఁడు భయదవ ♦ రాక్రముండు
హేమపట్టావృత ♦ భీమచాపముఁ దాల్చి, చిమ్మి బాణముల గ ♦ ర్వమ్ము లట్ల
కాండసంధానంబుఁ ♦ గాండవిసర్జంబుఁ, గాండప్రయోగంబుఁ ♦ గాన నైతిఁ
ఆ. బండియున్న పైరు ♦ వడగండ్లవేటున, నేలఁ బడెడిరీతిఁ ♦ గూలు చున్న
సేనమాత్రఁ గంటిఁ ♦ జెప్పను నేమని, యతనిజవము బలము ♦ నస్త్రబలము.

రాముఁడేమి పరాక్రమము వాఁడు, ఏ యాయుధము గలవాఁడు, మనుష్యుఁడా దేవతయా యని రావణుఁడు తనకుఁ దెలియవలసిన విషయములనుగుఱించి ప్రశ్నిం పఁగా శూర్పణఖ కామోపహతచిత్త గాపున రాముని యాకారము మఱుఁదెఁ

మన్నను మఱిపురాక కన్నులఁ గట్టినట్లుండుటచే నాయన యాకారస్వరూపసౌందర్య వర్ణనముతోఁ బ్రారంభించుచున్నది.

నిడుద = నిడుపాటి, పెడఁద = విశాలములైన, వల్క = నారవస్త్రము, కృష్ణాజిన = జింకచర్మము, అంబరము = వస్త్రము, దర్పకరూపుఁడు = మన్మథుని సౌందర్యమువంటి సౌందర్యము గలవాఁడు, భయద = భయముగలిగించు, పరాక్రముండు = శౌర్యముగలవాఁడు, హేమపట్టపృత = బంగారుపట్టతోఁ గప్పఁబడిన, భీమచాపము = భయంకరమైన వింటిని, కాండసంధానంబు = బాణముఁ గూర్చుట, కాండవిక్షేపంబు = బాణములాగుట, కాండప్రయోగంబు = బాణమును విడుచుట, కానసైతి = చూచినదానఁగాను.

తా. దీర్ఘములైన భుజములుగలవాఁడు, విశాలములైన కన్నులుగలవాఁడు, నారచీరలు జింకచర్మము వస్త్రములుగాఁ గలవాఁడు. మన్మథునివలె సుందరుఁడు. దశరథుని కుమారుఁడు. ఆయన పేరు రాముఁడు. భయంకరమైన శౌర్యముగలవాఁడు. బంగారపుపట్టతోఁ గూడిన భయంకరమైన విల్లుగలవాఁడు. దానితోఁ బుట్టలోని పాములు వెలికివచ్చునట్లు బాణములను జిమ్మును.

ఫలమునుబట్టి బాణములను వైచినాఁడని గ్రహింపవలయునే కాని బాణము వింటఁగూర్చుటగాని యల్లెత్రాడు లాగుటగాని విడుచుటగాని నాకుఁ గానరాలేదు. వండినపైరు పడగండ్లడెబ్బచే నెట్లు నేలపైఁ బడిపోవునో యట్లు పడుచున్న సేననుమాత్రము చూడఁగలిగితిని. ఇఁక నతని వేగము, భుజబలము, అస్త్రబలము నే నేమని చెప్పుదును.

క. ఖరదూషణసహితంబుగఁ, బరఁగిన పదునాల్గువేలు ♦ పటురాక్షసులన్
సరి మూఁడు గడియలను దా, శరముల నుఱుమాడె నొకఁడ ♦ చరణస్థితుఁడై.

తా. ఖరుఁడు దూషణుఁడు లోనుగాగల పదునాలుగువేలమంది రాక్షసులను సరిగా మూఁడుగడియలలోఁ గాళ్ళమీఁద నిలచి యొంటరిగాఁడు బాణములచే నాశముచేసెను.

ఆ. అభయ మొసఁగె దండ♦కాటవిమునులకు, స్త్రీవధంబు శంక♦చేసినట్టి
యమ్మహాత్ముచేత ♦ నెమ్మెయినో విడువంగఁ బడుట నోర్తు♦బ్రదికి యిటకు.

దండకారణ్యమందలి మునులకు నీక మీరు రాక్షసులకు భయపడవలదని వారికి నభయహస్తమిచ్చెను. అందఱు చావఁగా నీవుమాత్ర మిట్లు బ్రతికివచ్చితివి. నీ వచ్చుట లేవా. చూచి చెప్పుచున్నావా వినికిడిచేఁ జెప్పుచున్నావా యందువేమో నే నాగుంపులోనే యుంటిని. కాని నే నాఁడుదాననగుటచే స్త్రీహత్యవలన దోషము వచ్చునని యాయన గొప్ప మనస్సు గలవాఁడగుటచే జంపక వదలెను.

మతియొకఁడైనచో దొలుతఁ బదునాలుగురఁ దరువాత పదునాల్గువేవురఁ దోడి తెచ్చినది. దీని నూపిరితోవిడిచిన నిఁక నెంతఱఁ దెచ్చునో యని చంపియుండును. ఎండఱువచ్చి నన్నేమి చేయఁగలరని యీయనకు ధైర్యము.

విడువఁబడుట యనుటచేఁ జేచిక్కినదానిని బుద్ధిపూర్వకముగా వదలె నని భావము.

ఉ. వచ్చితి, రాముతమ్ముఁ డనిఁ♦వారణతేజుఁడు లక్ష్మణుండు దా
వచ్చు సమంబు రామునకు ♦ వాలి మహాగుణసంపదఁ♦ సతేం
బచ్చపుభక్తిఁ గొల్చును మ♦హాగ్రహశీలి యజయ్యుఁ డాజిలో
సచ్చరితుండు రాము నవ ♦ సవ్యభుజంబు బహిశ్చరాసువుల్. ౩౮౨

అనివారణతేజుఁడు = నివారింపరాని తేజముగలవాఁడు, వాలి = అతిశయించి, అజయ్యుఁడు = జయింపసాధ్యముగానివాఁడు, అపసవ్యభుజంబు = కుడిభుజమైనవాఁడు, బహిశ్చరాసువుల్ = వెలుపలిప్రాణము.

తా. అట్లు చిక్కినను భోపొమ్మని విడుచుటచేత బ్రతికివచ్చితిని. ఆరామునకుఁ దమ్ముఁడు లక్ష్మణుఁడనువాఁడు కలఁడు. తేజోధికత నన్నకు నన్నిట సమానుఁడు. అన్నను భక్తితో సేవించువాఁడు. మిగులఁ గోపముగలవాఁడు. యుద్ధమందు జయింపరానివాఁడు. సాధువర్తనముగలవాఁడు. రామునకుఁ గుడిభుజము వెలుపలిప్రాణము నైనవాఁడు.

—♦ శూర్పణఖ రావణుతో సీతను వర్ణించి చెప్పుట ♦—

సీ. రాముని ప్రియదార ♦ రమణీయసంచార, యురుకీర్తికలిత రం ♦ భోరులలిత
చంపకసుమనాస ♦ చంద్రికాదరహాస, సౌందర్యసదన రా ♦ కేందువదన
పతిహితమతిపూర్ణ ♦ భవ్యకాంచనవర్ణ, నీలకుంతలభార ♦ నీతిసార
హార్యక్షనిధమధ్య ♦ యళులలోకారాధ్య, సీతాభిధాన ను ♦ శ్రీనిధాన
ఆ. మపరలక్ష్మివో లె ♦ నావనలక్ష్మి నా, వెలుఁగు చున్నయదియు ♦ వేల్పుఁజెలులఁ
గిన్నరాంగనలను ♦ గీర్తితగంధర్వసతులఁ గంటి నిట్టి ♦ సతిని గాన. ౩౮౩

ప్రియదార = ఇష్టురాలైన భార్య, రమణీయసంచార = అందమైన నడకగలది, ఉరుకీర్తికలిత = మిక్కిలి కీర్తితోఁగూడినది, రంభా + ఉరు + లలిత = అరటిస్తంభములవంటి తొడలచే నందమైనది, చంపకసుమనాస = సంపెంగపువ్వువంటి ముక్కుగలది, చంద్రికాదరహాస = వెన్నెలవంటి చిరునవ్వుగలది, సౌందర్యసదన = అందమునకు నిల్లైనది, రాకేందువదన = పదునాఱుకళలతోఁగూడిన చంద్రుని గల రాత్రి నాఁటి చంద్రునివంటి ముఖముగలది, పతిహితమతిపూర్ణ = భర్తకుమేలు

చేయు మనస్సుచే సుందరమైన, భవ్యకాంచనపర్ణ = శ్రేష్ఠమైన బంగారువన్నెగలది, నీలకుంతలభార = నల్లనివెండ్రుకలను విశేషముగఁగలది, నీతిసార = నీతియందలి సారమైనది, హార్యక్షనిభమధ్య = సింహమునడుమువంటి నడుము గలది, అఖిల లోకారాధ్య = సమస్తజనులచే సర్చింపఁబడునది, సీతాభిధాన = సీతయనుపేరు గలది, సుశ్రీనిధానము = మంచికాంతికి నిధియైనది, అపరలక్ష్మి = లక్ష్మీదేవికిఁ బ్రతిరూపమైనది.

రావణునకుఁ గామోద్రేకము గలుగుటకై సీతాదేవిని ప్రత్యవయవము వర్ణించి చెప్పుచున్నది.

తా. రామచంద్రునకు శిష్టురాలైనభార్య సీత యనుపేరుగలది యొకతె గలదు. ఆమి యందమైన గమనము గలది. సమస్త సద్గుణములచేత గొప్ప కీర్తిని గాంచినది. ఆమెతోడ లరఁటి స్తంభములవలె నున్నవి. ఆమెముక్కు సంపెఁగ పువ్వువలె నున్నది. వెన్నెలవంటి చిఱునవ్వు గలది. ఆమె సౌందర్యమునకు మునికి పట్టు, పూడశ కళాపూర్ణుఁడైన చంద్రునివంటి ముఖము గలది. పతికి హితము చేయు ధోరిక నిండుగఁ గలది. మంచి బంగారువన్నె గలది. తలనిండ నల్లనివెండ్రుకలు గలది. నీతియందలి స్థిరాంశ మేదియో యది. సింహమునడుమువంటి సన్నని నడుము గలది. సమస్త జనులచే నారాధింపఁబడునది. మంచి శోభకు గనియైనది. రెండవ లక్ష్మియై వనదేవతవలె వెలుఁగుచున్నది. నేను దేవతాస్త్రీలను, కిన్నర స్త్రీలను, పేరైన గంధర్వస్త్రీలను జూచితినిగాని, యిటువంటి స్త్రీని నే నెందును జూడలేదు.

ఉ. కంటిని యక్ష కాంతలను ♦ గంటిని గింపురుషాంబుజాక్షులన్
గంటిని దైత్యకామినులఁ ♦ గాని రఘూద్వహు దేవివంటి దై
కంటికిఁ బండువౌ కలువ ♦ కంటిని మూఁడుజగంబులందు నే
గంటయు వింట లేదు గజ ♦ గామినిచంద మిఁ కేమి చెప్పుదున్. 63

తా. నేను యక్షస్త్రీలను, కింపురుషస్త్రీలను, దైత్యస్త్రీలను, చూచితినిగాని రామచంద్రునిభార్యవంటిదై కన్నులకు నానందము గలిగించు కలువపూవులవంటి కన్నులుగలదానిని మూఁడులోకంబులందును నేను జూడలేదు. ఇట్టిది మఱి యొకటి యున్నదని వినను లేదు. ఇంత కెక్కువ నే నేమి చెప్పఁగలను.

కం. ఎవ్వనికి సీత భార్యయొ, యెవ్వనిఁ గవుఁగింటఁ జేర్చు ♦ నీతి యెలమిచే
నవ్వాఁడు ముజ్జగంబుల, నవ్వాసవుకంటె నధికుఁ ♦ డై వర్ధిల్లున్. 64

ఎలమిచేఁ = సంతోషముతో.

తా. సీత యెవ్వనికి భార్యయో, యెవ్వని నామె సంతోషముతోఁ గవుఁగిలించునో యా పురుషుఁడు నూఁడు లోకంబులందు నింద్రునికంటె గొప్పవాఁడయి వృద్ధిఁ జెందును.

భార్యయై = సీతాలింగనసౌఖ్యము లేకున్నను ఆమె నూరక యింట నుంచుకొని భరించుచుండినను జాలును. అట్టివాఁ డింద్రునివంటి యైశ్వర్యభోగము లనుభవించును. లక్ష్మీదేవిని నింద్రుఁడు, 'ప్రసీద దేవి పద్మాక్షి మాస్మాం స్త్యాక్షీ రదా చన' యనియే కదా కోరెను. లక్ష్మీసాన్నిధ్యమే సకలైశ్వర్యప్రదము గదా.

ఎలమిఁ జేఁ గవుఁగిటఁ జేర్చును = సంతోషముతోఁ గౌఁగిలించునో, భార్య గాకున్నను పుత్రభావముతోఁ నైన సంతోషముతో నామెయే యెవనిఁ గౌఁగిలించునో వాఁ డిందునికంటె గొప్పవాఁడై బ్రహ్మవంటివాఁ డగును. ఇఁక నామె యిల్లాలే యైనచో నట్టి పురుషుని విషయ మేమి చెప్పను ?

ఉ. ఆ రమణీలలామ యసమాంచితరూప సుశీల యౌవనో
దారవిహార సీకుఁ దగు దార సతీపుణి కీవి యవ్వఁ డో
పూరుషుఁ డంచు నిద్దఱను బోలిచి చూచి ధరాత్మజాతఁ దో
తేరఁగ నందుఁ బోయితిని బేరకు ముక్కును గోలుపోయితిన్. ౫౮౬

అసమాంచితరూప = ఈడుచేత ప్రకాశించు సౌందర్యము గలది, సుశీల = మంచి నడవడిగలది, యౌవనోదారవిహారి = వయస్సునలని యతిశయముచే నంచరించునది, దార = భార్య, తోఁ తేరఁగన్ = తీసికొనివచ్చుటకు, తేరకు = నిష్కారణముగ, వృథాగా, గోలుపోయితిన్ = పోగొట్టుకొంటిని.

తా. మంచి సౌందర్యముచేతను, నడవడిచేతను వయస్సుచేతను స్త్రీలయందు శ్రేష్ఠురాలైన యా సీత సీకుఁ దగిన భార్య. ఆమెకు నీవు దగిన భర్తవని యిద్దరను బోలిచిచూచి యా సీతను దెచ్చి నీ కీయఁదలఁచి యందుఁ బోయితిని. ముక్కును బోగొట్టుకొంటిని. 'అంకాడనేర్చినమ్మ బొంకాడ నేరువకున్న బొంత సక్కుల పాలాయె' ననుసామెత గలదుగదా. దీనిపలన స్త్రీలు పురుషుల చిత్తవృత్తి యెటింగి వారు నమ్మునట్టి యచ్చిక బుచ్చికవు టిచ్చకపుమాటలు చెప్పి వారిచేఁ దమ కార్యము సాధించుకొందురని యెఱ్ఱఁడుచున్నది. స్త్రీ లిచ్చకములాడినను, విశేష వినయవిధేయతలు కనఁబఱచినను దమపలన నేదో కార్యము కావలసియు వేమఱు వేసినారని పురుషులెంచి హెచ్చరిక గలవారుగా నుండవలయును. నయము పనిచేయఁ దేని నిష్ఠురములు అవి పనిచేయునియెడఁ బ్రత్యక్షవిరోధము వూని తమపని స్త్రీలు సాధింతురు. వారితోడి యతిస్నేహము కీడే గలిగించును. విరోధము కీడె గలిగించును. పురుషునకు మధ్యస్థవృత్తి క్షేమంకరము.

రామాయణమునఁ జెప్పఁబడుటచే నైక, మంథర, శూర్పణఖ, ప్రసిద్ధికి వచ్చిరి గాని వారిని మించిన స్త్రీ లీనాఁడును గలరు. అటులని యందఱు నట్టివారని భ్రమింపరాదు. కైకయున్న యింటనే కౌసల్యా సుమిత్ర లుండిరి. శూర్పణఖ యింటియందే మండోదరి సరమాదు లుండిరి. ఎవ రెట్టివారైనది నిర్ధారించుట పురుషుని తెలివితేటలపై నున్నది. ఇట్లు స్త్రీల దోషము చెప్పుటచేఁ బురుషు లందఱు పరమసాధుపులని యభిప్రాయము గాదు. కల్లకపటము లెఱుఁగని నిష్కల్మష హృదయులగు నిల్లాండ్రను దుశ్చరిత్రులై నిష్కారణముగ వేఁచి బొక్కలాడు దుష్టపురుషు లెందఱో గలరు.

కం. అత్తాడుచు నట నిట గతి,యట్టునకుం బోవ మోస ♦ మది గని తన కన్నెట్టగ లక్ష్మణుఁ డదయత, మొట్టోయని యఱచఁ గోసె ♦ ముక్కుం జెవులున్.

అటనిటన్ = అక్కడనిక్కడ, అత్తాడుచున్ = తిరుగుచు, అట్టునకు = సమీపమునకు, మోసము = నా కుటిలభావమును, కన్నెఱగన్ = కోపముచేఁ గన్నులు ఎఱ్ఱనగాఁగా, అదయత = దయలేమి.

తా. మగవారికిఁ దెలియకుండ సీతాదేవి నెత్తుకొనిపచ్చి నీ కియ్యఁదలఁచి చుట్టుపట్ల తిరుగుచుండి సీతయొద్దకుఁ బోయితిని. నా కుటిలవర్తన మెఱిఁగి లక్ష్మణుఁడు నేను మొట్టోయని మొత్తుకొనుచున్నను విడువక పట్టుకొని నా ముక్కు చెవులు మొదలంటఁ గోసెను.

కం. నీ వేగి కన్నులారఁగ, నా వగకత్తియను బూర్ణి ♦ మూబ్జాస్యఁ గనన్ బూవిలుతువేల్పుదాసరి,వై విడవే బిరుదు గిరువు ♦ నా ఋణమందున్. 324

వగకత్తియను = వగలాడిని, అందగత్తెను, పూర్ణిమా + అబ్జ + ఆస్యన్ = పున్నమనాఁటి చంద్రునివంటి ముఖము గలదానిని, కనన్ = చూచితివేని, పూవిలుతువేల్పు = పూవులు విల్లుగాఁగల మన్మథునకు, దాసరివై = దాసుఁడవై. దాస శబ్దభవము దాసరి, గిరువు = నిందయందు గిర్రీలగు.

తా. నీవే పోయి యీ సొగసుకత్తెను గన్నులారఁ జూచితివా మన్మథునకు దాసుఁడవై యీ ఋణమందే నీ బిరుదు పడలెదవు.

ఉ. వమ్మినప్రేమ జానకిని ♦ భార్యగఁ గైకొన నిష్టమేని లే
లె మ్మపసవ్యపాదమును ♦ లేవఁగ నెత్తు జయార్థ, మందుఁ బో
పొ మ్మిపుడే, రఘూత్తములఁ ♦ బోర వధించి యనాథ సీతఁ దే
తెమ్ము, సుఖోపభోగములఁ ♦ దేలుము తత్సతితోడ రావణా. 325

వమ్మిన = అతిశయించిన, అపసవ్యపాదము = కుడికాలు, కుడికాలు ముందు పెట్టుట శుభసూచకము, ఎడమకాలు ముందుపెట్టుట నాశసూచకము. జయార్థము

= గెలువుకొఱకు, అనాథ = దిక్కులేనిది, సుఖోపభోగములన్ = సౌఖ్యానుభవములను.

తా. అధిక్రమించుచే నీవు జానకిని భార్యగా గైకొనుట సమ్మత మయ్యెనేని మేలు గలుగుకొఱకై కుడికాలు ముందుంచి, యిప్పుడే లే లెమ్ము. ఇప్పుడే దండకారణ్యమున సీత యుండుచోటికిఁ బొమ్ము. రామలక్ష్మణులను యుద్ధమునందు జంపుము, మగఁడుచచ్చి దిక్కులేకయుండు సీతను దీసికొనివచ్చి నీ యిష్టము వచ్చిన చొప్పున రమింపుము.

మీఁది వ్యాఖ్యానమందు స్త్రీలతోడి యతిస్నేహము కీడునకుఁ గారణమగును. విరోధము కీడునకుఁ గారణమగు నని చెప్పఁబడెను. అతి స్నేహముచేఁ జెడిన వాఁడు దశరథుఁడు. ఇఁక విరోధించినచో వారెంత కీడైనఁ జేయ నెట్లు యత్నింతురో యది యౌర్వణాచార్యులన స్పష్టమగుచున్నది. రామచంద్రమూర్తి తనకు వశుఁడు గాకుండుటచే నాయాసను జంపింపవలయు నని ఖరుని నిష్కారణముగా లాడి యుద్ధమునకుఁ బంపెను. ఇప్పుడిన్నిక్రమములాడి రావణుఁ డభేరించుచున్నది. దొంగతనముగా సీతనుదెచ్చుట మాత్రముతో సంతుష్టిపడక రామలక్ష్మణులఁ జంపు మనుచున్నది. అప్పుడామ్నుష్యరమీఁదఁ దనపగ సాధించిన ట్లగును.

ఉ. రామునిచేతఁ జచ్చినఖరప్రము ఖాసురకోటిమీఁద నీ
కేమియుఁ బ్రేమ యుండిన నహీనముదంబుగ వారి కెల్ల నా
రామునిఁ దోడివారలను రాక్షసరాజ! వధించి రమ్ము, నీ
కీమెయి సమ్మతం బయిన నేగుము నేఁడటకుం దిరుండి వై. ౪౫౧౦

ఆఁడుదానివిషయమై బలద్విరోధమేల యని రావణుఁ డుపేక్షించునో యని మఱి రోషమెక్కించుచున్నది.

ఏమియు = ఏమాత్రమైనను, అహీనముదము = ఎక్కువసంతోషము, తిరుండవై = స్థిరచిత్తము ధైర్యము గలవాఁడవయి.

తా. రామునిచేతఁ జచ్చిన ఖరుఁడు మొదలగు రాక్షససమూహములో నొకనిమీఁదనైన నొకించుకయైనఁ బ్రేమ యునునది నీమనస్సునందుండెనా రాముని వానికి సహాయులగువారినిగూడఁ జంపిరమ్ము. ఇది నీకు సమ్మతమైననే ధైర్యముతోఁ బొమ్ము.

కం. రుచియించె నేనియును నా,వచనంబులు నీకు నసుర ♦ వల్లభ! వేవే
విచికిత్సాహీనుఁడవై, విచికిలగంధిఁ గ్రహింప ♦ పెడలుము మతియున్. ౪౫౧౧

విచికిత్సా = సందేహము, విచికిలగంధి = వ్రాఁపులవాసనవంటి వాసన గలదానిని.

తా. నామాటలు నీకు రుచించెనా శీఘ్రముగ బాగుచేయుక సందేహము విడిచి మల్లెపూవువాసనగల సీతను దోడుకొనిరమ్ము. బయలుదేఱుము.

ఉ. నీబల మెంతమాత్రమొ ము ♦ నిప్రకరార్దన ! మున్న చూచి యా
పై బలవత్కృతంబుగ నృ ♦ పాలసుతన్ హరియించ బూనుమీ
దేబెలువోలె దండకను ♦ దీటిన యాఖరదూషణాదిర
క్షోబలవీరులం దలఁచి ♦ చూచి ప్రతిక్రియకై కడంగుమీ. ౫౫

మునిప్రకరార్దన = మునులసమూహమును దుఃఖపెట్టువాఁడా, బలవత్కృతంబుగన్ = బలాత్కారముగ.

తా. రావణా ! నేను జెప్పితినని నింద నామీఁదఁ బెట్టకుము నాకుఁదోచినది నేను జెప్పితిని. ఎదుటిబలముగుఱించి చెప్పితిని. నీబల మెంతమాత్రమో నీవే యాలోచించి యంత కెక్కువబలము నీకున్నఁ బోయి బలవంతముగ సీతను దెమ్ము. ఇది నీసుఖముసుమీ తమ్ము.

ఇఁక నీనిమిత్తమై దండకయందు దిక్కులేనివారివలెఁ జచ్చిన ఖరాది రాక్షసులయందలి కృతజ్ఞతకై వారికి వచ్చిన యకాలమరణ మాలోచించి దానికి బదు లేమి చేయవలయునో యదిచేయుము.

నింద నామీఁద జెప్పకుము. ఇది స్త్రీలు చెప్పు సమాధానమే. వారు చెప్పినట్లు విని పనిచేయఁగా నాపనివలనఁ గీడుకలిగినప్పుడు నీవు చెప్పినట్లు వినుటచే నా కీకష్ట మవమానమువచ్చెనని మగవాఁడనిన అది యేమో నాకేమి తెలియును. నాకుఁ దోచినది నేను జెప్పితిని. ఆఁడుదానను అంతదూఁగ మాలోచించు తెలివి మాకున్నదా ? నీవును మగవాఁడవే యాలోచించి సరిగానే చేయఁగాదా, నేను వద్దంటినా యనును. అట్టులే సౌర్పణఖయుఁ గార్యము చెడెనేని నింద తనమీఁద రాకుండుటకై హెచ్చరిక చెప్పుచున్నది.

—♦ 3౫-౫ సర్గము. రావణుఁడు రహస్యంబుగ మారీచాశ్రమంబునకుఁబోవుట ♦—

సీ. అన రోమహర్షణం ♦ బై నసౌర్పణఖవా,క్యంబుల విని రావ ♦ ణాసురుండు
మంత్రులతోఁ మంత్ర ♦ మంతనం బుండి కార్యంబుచందంబును ♦ నాత్మ నెఱిఁగి
వారికిఁ దెలవిచ్చి ♦ వనిచి తానును బోయి, యోజించి కార్యంబు ♦ లున్న తెఱఁగు
తనతలపోఁతవి ♦ ధంబునఁ గలమేలు, హానియు వానిఁ ♦ బాబలములు

తే. నట్టియోజించి యిదమిత్థ ♦ మనుచు నిశ్చయించిస్థిరబుద్ధివాహన ♦ గృహముఁజేరి
గూఢగతిసారథిని దేసు ♦ గూర్చఁ బనుప, నతఁడు గ్రక్కునసమకట్టె ♦ స్యందనంబు.

రోమహర్షణము = భయము కలిగించునది యగుటచే గగ్గురుపాటు కలిగించునది. శూర్పణఖ = (౧) శూర్పేణ యజ్ఞాది సత్క్రియాం నఖతి విదూషయతీతి శూర్పనఖా. నఖ విదూషణ ఇతి ధాతుః. చేటచే యజ్ఞాది సత్క్రియలు పాడుచేయునది. (౨) చేటవంటి గోళ్ళుగలది, మంతరంబుడిగి = ఆలోచించి, కార్యంబుచందంబు నాత్మనెఱిగి = కార్యవిధము తెలిసికొన్న వాడై, ఇదమిత్థమ్మనుచు = ఇది యీ ప్రకారము చేయవలసినదనుచు, గ్యంబు = తేగ.

తా. దేహమున గగుర్పాటు గలిగించు భయోత్పాదకములయిన శూర్పణఖ మాటల విని మంత్రులతో నాలోచించి కార్య మున్నవిధము నెఱిగి వారిని పొండని పంపి కార్యము జరుగవలసిన విధము నిట్లు లాలోచించెను. (౧) రాముడు చేసిన కార్యములకు నవగా శూర్పణఖను విరూపనుచేయుట, (౨) ఖరాదులు వధించుట యీ రెంటికిం బ్రతిచేయక తప్పదు. ఊరకయుండినచో బాహుబలహీనుడని బలహీనుడని లోకులు దేవతలు నవ్వుదురు. 'సంభావితస్య చాకీర్తి ర్మరణాదతిరిచ్యతే' మానవంతునకు మరణమునకంటె నపకీర్తి చెడ్డది.

'ప్రాణమేవ పరిత్యజ్య మానమేవాభిరక్షతు' = ప్రాణము పోగొట్టుకొనియైన మానము రక్షించుకొనవలయును. కావున నూరకుండుట మానహాని కరము, అపకీర్తికరము. అట్లు కార్యము చేయవలసియుండెనేని యేది చేయవలె? ఎట్లు చేయవలెను? బహిరంగముగా యుద్ధమునకుం బోదునా, పదునాలుగు వేల మహాబలశాలులు నొక్కడే కాళ్ళుచేతులు నిలబడి మూడు గడియలలోఁ జంపినవాడు సామాన్యుడు గాడు ఇట్టివానితోడి యుద్ధమందు నేనే జయింతునని యేమి నమ్మకము? కనుక నిది సాపాయము, వంచనచేసి సీతను హరించి తెచ్చినా - ఎక్కడనోయున్న వారి నింటివాడికి నేనై తెచ్చినట్లగును. వారిచ్చటికివచ్చి రాయుగాక పోరు. రాము లక్ష్మణులు నా పోబడి తెలియుట, తెలిసినను సముద్రము దాటుట, లంకకు వచ్చుట, యుద్ధమున గెలుచుట, యిది యిరువురు మనుష్యులకు సంభావితమా.

ఒకవేళ నట్లు చేయకున్న భార్యను గోలుపోయిన దున్న ప్పగసముతోనో యవమానముతోనో చావనే చచ్చెనా యతఁడేలు. సీతను వశపఱుచుకొంటినా - నా కేభయము లేదు. ఆ విషయము వారికిఁ దెలియఁగానే చత్తురు.

రావణునకు సీత వశపడినను నవమానము పోగొట్టుకొనుటకై రావణుని రామచంద్రమూర్తి వధించియే యుండును. రావణ వధానంతరము సీతారామ సంభాషణము దీనిని స్థిరపఱుచుచున్నది. సీతయు దక్కును. ఇది నిరపాయమైన మార్గము. సుకరము. కావున నిట్లు చేయుట మేలని యాలోచించి తీర్మానించు

కొనెను. ఇట్లు నిశ్చయించుకొని మనస్సు దృఢము చేసికొని గుఱ్ఱముల లాగుము నకుఁ బోయి రహస్యముగఁ దేరు సిద్ధముచేసి తెమ్మని సారథికిఁ జెప్పగా వాఁ డట్లులే చేసెను.

రహస్యముగ = (౧) బహిరంగముగఁ జేసిన వృద్ధులును విభీషణుఁడు మందోదరి మొదలగువారు పోసీయరను భావముతో వేఁ కొలఁది స్త్రీలను వారి మగవారి యెదుట బలాత్కారముగఁ దెచ్చిన నీవొక స్త్రీని కొంగిలించి తేఁదలఁచు టకు నీకు సిగ్గులేదా యని చీకొట్టి యుందురు. (౨) ఈధర్మమును పౌరుషము విడిచి చోరధర్మము నాశ్రయించుట లజ్జాకరమని రహస్యముగ (౩) మీఁదఁ జెప్పిన మంత్రాలోచన యీ విషయమై కాదు. ఏవో యితర కార్యములఁ గూలోచనము కావున నీ విషయము మంత్రులకును దెలియదు. కావున రహస్యము.

'రామ సౌమిత్రి సంరక్షణీయమును సీత నపహరించి వేరి ఁడిగి నీవు' ఇత్యాది కుంభకర్ణుని వాక్యములవలన (యుద్ధ ప. ౨౮౧) రావణుఁ డీవిషయము మంత్రు లతోఁ గాలోచించినవాఁడు కాఁడని యేర్పడుచున్నది.

నీ కామసంచారంబుఁగాంచసాంచితమును, ఖరపిశాచవదన ఖరయుతంబు
సంబుదధ్వాసమారుతవేగ మంబుధి వాయు, ధవళాతపత్రంబు ధవళమైన
వాలవ్యజనమును వాలఁగఁ గాంచన, కుండలంబులు తేజరిలియ నెక్కి
స్నిగ్ధవైడూర్యస్నిభుఁడును వింశతి, కరుఁడును బంక్తికంధరుండు నగుచు

తే దగ్ధనీయపరిచ్ఛదతతుల వెలిఁగి, భయదదశశీర్షశైలంబు పగిది నొప్పి
చంచలాబలాకసహితతోరద మనఁగఁ, గ్రూరచిత్తుండు మనినింటకుండు చనియె

కామసంచారంబు = ఇష్టము వచ్చినట్లు ఇష్టమైన మార్గమునఁ బోవఁగలది, కాంచనాంచితము = బంగారు రేకులచేఁ బ్రకాశించునది, ఖరపిశాచవదన ఖర యుతంబు = క్రూరములైన పిశాచముఖములలోఁ గూడిన కంచరగాడిదలను గట్టినది, అంబుదధ్వాసము = మేఘము మ్రోసినట్లు ధ్వనించునది, అరదము = రథ శబ్ద భవము - అకారమాగమము, అంబుధిడాయక = సముద్రతీరము చేరఁగా-అనుటచే రథము నింటియొద్ద నెక్కినవాఁడు కాఁడు. సముద్రతీరమునకుఁ దేనుతెమ్మని సారథికిఁ జెప్పి తాను వేఱొకమార్గమున నచటికిఁ బోయి యెవరు లేనిచోట రథ మెక్కెనని యేర్పడుచున్నది. ధవళాతపత్రంబు = తెల్లని గొడుగు, ఆతప + త్రము = ఎండ నుండి రక్షించునది, ధవళమైన = తెల్లని, వాలవ్యజనము = చామరము (తోఁక విసనకఱ్ఱ), వాలఁగన్ = అతిశయింపఁగ, కాంచనమండలములు = బంగారు కర్ణాభరణ ములు, స్నిగ్ధవైడూర్యస్నిభుఁడును = నిగనిగ మను వైడూర్యముతో సమా నుఁడు, వింశతికరుఁడును = ఇరువది చేతులు గలవాఁడును, పంక్తికంధరుఁడు =

పదిమెడలు గలవాఁడు, దర్శనీయ = చూచుట కందమైన, పరిచ్ఛద = వస్త్రముల సమూహములచేత, భయద = భయంకరమైన, దశశీర్ష = పదితలలుగల, శైలంబు = పర్వతము, చంచలా = మెఱుపులతోను, బలాక = కొంగలతోను, సహిత = కూడిన, శరదము = మేఘము, మునికంటకుండు = మునులకు బాధ గలిగించు వాఁడు.

తా. ఇచ్చవచ్చినట్లు పోఁగలదై బంగారు రేకులతో ప్రకాశించుచు పిశాచ ముఖములు గల కంచరగాడిదలతోఁగూడి మేఘగర్జనమువంటిధ్వనిగల తేరిని సముద్రతీరమునకు సారథి తీసికొని రాఁగా దెల్లని గొడుగు వెలిచామరము లతిశయింపఁగా బంగారు చెవుల పోగులు తళుకు క్కని మెఱయ దానిపై నిక్కి మినమిన మెఱయు వైడూర్యకాంతియు నిరువది చేతులు పదితలలు గలవాఁడై సుందరములైన వస్త్రములతో చూచుటకు భయము కలిగించు పదిశిఖరముల కొండవలె నొప్పి మెఱుపులతోఁ గొంగలతోఁ గూడిన మేఘమువలె నాకాశ మార్గమునఁ గ్రూరపు నడవడిగల యీ మునివిరోధి పోయెను.

రావణునకు మేఘమునకు, తేరికిఁ గొంగలకు, సామ్యంబుకు మెఱుపులకు నుపమానంబులు.

ఇందు రావణుఁడు పదితలలు నిరువదిచేతులు గలవాఁడై యున్నట్లు చెప్పఁ బడెను.

సీ. శీతమంగళతోయ ♦ పూతసరస్సుల, బహుపుష్పఫలవృక్ష ♦ పటలిచేత
వేదీసమావృత ♦ విస్ఫుటాశ్రమముల, సాలతాలతమాల ♦ నాళికేర
కదళికాధకిపూగ ♦ క్రమనృక్షంబుల, నాగసువర్ణగం ♦ ధర్వకీర్ణ
రాక్షులచేత న ♦ త్యంతమితాహార, మునులచే జితకామ♦ఘనులచేత

తే. నజుల వైఖానసులచేత ♦ సనఘమామ, నంశజులచే మరీచవ ♦ వాలఖిల్య
గణముచేతను సిద్ధచా ♦ రణులచేతఁ, జెలఁగువేలాప్రదేశంబుఁ ♦ జేరజనియె. ౫౫౫

శీత = చల్లని, మంగళ = శుభకరములైన, తోయ = నీళ్ళచే, పూత = పవిత్రములయిన, సరస్సుల = కొలకులచేత, పటల = సమూహము, వేదీ సమావృత విస్ఫుటాశ్రమముల = వేదులతోఁ గూడిన మిగుల స్ఫుటమైన యాశ్రమములచేతను, యజ్ఞశాలయందలి యరుఁగు వేది-సాల=మద్దిచెట్లు, తాల = తాటిచెట్లు, తమాల = చీకటిమ్రాఁకులు, నాళికేర = కొంకాయచెట్లు, రూ. నారి కేళము, కదళికా = అరటిచెట్లు, ఆధకి = కందిచెట్లు, పూగ = పోకచెట్లు, ఈ మొదలగు క్రమనృక్షంబుల్ = ఇంపైన చెట్లచే, నాగ = పాములు, సువర్ణ గరుడవక్షులు, అత్యంత = మిక్కిలి, మితాహార = కొంచెము ఆహారముగల

వారిచేతను, జితకామఘనులచేతను=జయింపబడిన కామముగల గొప్పవారిచేతను, అజులు = తల్లిగర్భమునుండి పుట్టని, వైఖానసులచేత = బ్రహ్మనోటినుండి పుట్టిన వారిచేతను, 'యోనిభ్యో వైఖానసాః' అని శ్రుతి, అమల = దోషరహితమైన, మానవశిఖులచే = మానవసంఘమునందు బుట్టినవారి చేతను, మరీచప = సూర్యకిరణములను (Ultra Vislet rays) త్రాగువారిచేతను, ప్రాణాధారక్రియా కిరణములందుండు గలదు వాలఖిల్యులచేతను = వాలఖిల్యులను ఋషుల సమూహములచేతను, బ్రహ్మవాలమునందు బుట్టినవారు. 'యేవాలాఖిలే వాలఖిల్యాః' అని శ్రుతి. వాలము లనగా వెండ్రుకలు.

తా. చల్లని మంచినీళ్ళచేత బవిత్రములైన కొలనులచేతను, అనేకములగు పూలు పండ్లు గల వృక్షములచేతను, యజ్ఞమున వేయబడిన తిన్నెలచే నొప్పు నాశ్రమములచేతను, ఉద్ది, తాటి, చీకటి, ఉలకాయ, పోక, కంది, యరటిచెట్ల చేతను, నాగులు, గరుడులు, గంధర్వులు, కిన్నరులు మొదలగువారి గుమూహములచేతను మిక్కిలి మితాహారులుగల మునులచేతను, కామము జయించిన గొప్ప వారిచేతను, వైఖానస, మాష, వాలఖిల్యులచేతను, సిద్ధచారణులచేతను, నొప్పు చున్న సముద్రతీరమునకు జేరబోయెను.

సీ. ఆటలచే బాటలచే ♦ బాటన వేలుపుల, బాటలాధర లెల్ల ♦ నీటు మెఱయ
సంచారులగు లోకములు ♦ సంచితాంబుగ స్వర్గ,సంచయంబులచెల్వు ♦ నించుకుండి
హరిసంభారములో ♦ హరవిశాఖములో, నీహారతుల్యములో ♦ నిర్మలములు
సరమనోహారిగీత ♦ వాద్యత్రిసంజుష్ట, దేవయాసంబులు ♦ దేజరిల్ల
తే. నచ్చరలను గంధర్వవి ♦ యచ్చరలను, నిజతపోబలజితలోక ♦ నిచయఘనుల
మతీశుని ర్యాసరసమూల ♦ మహితచంద, నాగరుధరారుహంబుల ♦ నందమగుమ

పాటలచే = అలంకారముచే, పాటలాధరులు = ఎఱ్ఱని పెదవులుగలవారు స్త్రీలు, నీహారతుల్యములో = మంచుతో సమానమైనని, దేవయాసంబులు = విమానంబులు, విబుచ్చరులను = దేవతలను, నిజతపోబల = తమ తపోబలముచే, జిత = జయింపబడిన, లోకనిచయఘనుల = పుణ్యలోకసమూహములు గల గొప్పవారిచేత, నిర్యాసరస = ఇంగువరసముగల, మూల = మూలమను పేరుగల ఔషధులచేతను (మూలమును వేరునుండి స్రవించు నీరు ఇంగువయని ప్రసిద్ధి), మహిత = గొప్పనగు, చందన = శ్రీగంధము, అగరుధరారుహంబుల = అగరు చెట్లచేత.

తా. ఆటలచేతను బాటలచేత నలంకారములచేత దేవతాస్త్రీలు నీటు మెఱయుచుండగా (పూర్వగ్రంథపరిచయములోని యాంగ్లభాషాభిజ్ఞులు నీటుళిబ్ద

మా భాషలోని సీటు తెలుఁగున సంక్రమించిన దందురు. ఆంగ్లేయు లీ దేశమునకు రాని కాలమున వ్రాయఁబడిన గ్రంథములం దీ పదము కానవచ్చుచున్నది.) హంసలు, క్రౌంచములు మనోహరధ్వనులు నించుచుండ, హారములచే నిండినవి మనోహరముగ విశాలములయినవి మంచుతో సమానమైనవి నిర్మలములయినవి యిం పైన సంగీతము వాద్యము వీనిచేఁ గూడిన విమానములు ప్రకాశించుచుండ, అప్సరసలను గంధర్వులను దేవతలను – తమ తపోబలముచేఁ బుణ్యలోకములఁ జయించినవారిని మార్గమధ్యమునఁ జూచెను. ఇంకఁ బనులు నర్పింపఁబడుచున్నవి. ఇంగువ రసనఁ గాఁగల మూలమను పేరుగల యోషధులచేతను, శ్రీగంధము చెట్లు, అగరుచెట్లు వీనిచేతను నందమై.

తే. ఘ్రాణతృప్తికరంబులై ♦ క్రాలుపనుల, నేత్రతృప్తికరంబులై ♦ నెగడుస్థలుల
శ్రవణతృప్తికరంబులై♦చాగుధ్వనుల, హృదయతృప్తికరంబుగఁ ♦ బొదలుదాని

ఘ్రాణతృప్తికరంబులు = మంచివాసనచే ముక్కులకు సంతోషము గలిగించునవి, నేత్రతృప్తికరంబులు = అందముచే గన్నులకు సంతోషము గలిగించునవి, శ్రవణతృప్తికరంబులు = చెవులకు నిన నింపైనవి, హృదయతృప్తికరంబులు = హృదయమునకు సంతోషము గలిగించునవి.

తా. పరిమళములచే ముక్కులకు సంతోషము కలిగించు వనములచేతను, చూచుట కింపైన వస్తువులుగల స్థలములచేతను, వినుట కింపైన ధ్వనులు గలవాని చేతను హృదయానందకరమగుదానిని.

కం. ముక్తాప్రవాళనీరజ,సక్తము నిర్మలతటాక♦చంచల్లహరీ
యుక్తము మరీచగుల్మ,వ్యక్తము నై విత్తధాన్య♦వనితాయుతమై. ౫౫౮

ముక్తా = ముత్యములచేతను, ప్రవాళ = పగడములచేతను, నీరజ = కమలములచేతను, సక్తము = కూడినది, నిర్మలతటాక = పరిశుద్ధమైన చెఱువులందు, చంచత్ = ప్రకాశించుచున్న, లహరీయుక్తము = అలలతోఁ గూడినది, మరీచ గుల్మవ్యక్తము నై = మిరియాల పొదలచే స్పష్టముగాఁ దెలియఁబడునది, విత్త = ధనముతోను, ధాన్య = ధాన్యముతోను, వనితా = స్త్రీలతోను, యుతము = కూడినది.

తా. ముత్యములు పగడములు కమలములు వీనితోఁ గూడినదియు, నిర్మలములయిన చెఱువులయందుఁ బ్రకాశించు నలలు గలదియు, మిరియాల పొదలు గలదియు, ధనధాన్యస్త్రీసమృద్ధిగలదియు.

కం. కరితురగగవ్యసంపద,భరితం బయి హృద్యమైన♦వట్టనవితతిఁ
బరికించుచుఁ దెమ్మెర లై, సురనగరసమాన మైన♦సుందర వేల. ౫౫౯

కరి, తురగ, స్యందన సంభరితము = ఏనుఁగులచేతను గుఱ్ఱములచేతను, రథములచేతను నిండినది యగు మనోహరమైన పట్టనసమూహమును, తెమ్మెర లెల్ల = చల్లని గాలిగలదై, సురనగరసమానమైన = దేవతాపట్టనముతో సమానమైన, వేల = వాగ ర్ణను - సముద్రతీరమును.

తా. ఏనుఁగులు, గుఱ్ఱములు, తేరులు, వీనిచే నిండిన పట్టనములను జూచుచుఁ జల్లని గాలిగలిగి సుందరమైన సముద్రతీరమును జూచెను.

సీ. కనుఁగొని యటఁ గాంచెఁ ఘనసన్నిభం బయి, శతయోజనాయత శాఖ లొప్పు
పెనుమఱ్ఱిపృథుంబు మును వైనతేయుండు, కవణంబుగా గజకచ్ఛపముల
గోళ్ళలో నిటికి తాఁ గొబ్బునఁ జని దాని,కొమ్మను వ్రాల భాఁ గొమ్మచేత
బల్లున వితతిగిన వాలఖిల్యాదులు, తప మందుఁ జేయుట వయు దలంచి

తే. ముక్కునను దానిఁ గొని జవ మొక్కుడుగను
జనుచుఁ ద్రోవన యొంటికా లను భుజించె
నామిషము నిషాదవిషయ మంత చెఱిచి
మునుల ముక్తుల నొసరించి ముదముఁ జెంది. ౫౬౦

ఘనసన్నిభము = మేఘముతో సమానము, శతయోజనాయత = నూఱా మడ పొడవుగల, శాఖలు = కొమ్మలు, వైనతేయుండు = వినత కుమారుఁడైన గరుత్మంతుఁడు, కవణంబుగా = ఆహారముగా, గజకచ్ఛపములన్ = ఏనుఁగును దాఁబేటిని, ఆమిషము = మాంసము, నిషాదవిషయము = బోయదేశము.

తా. ఇట్లుచూచి యీ ప్రదేశమందు మేఘములతో సమానమై నూఱా మడ పొడవుగల కొమ్మలుగలిగిన పెద్ద మఱ్ఱిచెట్టును జూచెను. అది పూర్వము గరుత్మంతుఁడు స్వర్గమునకుఁబోవు సమయంబునఁ దన కాహారముగాఁ దమలోఁ దాము పోరాడుచున్న గజకచ్ఛపములను, గోళ్లలో నిటికించుకొని తటాలున దాని కొమ్మమీఁద వ్రాలఁగా నాభారము సహింపలేక నాకొమ్మ ఫళక్కని విఱిగెను. ఆ కొమ్మను బట్టుకొని వాలఖిల్యాదులు తపము సేయుచుండిరి. కొమ్మ క్రిందఁబడిన వారు తమతపస్సు విఘ్నమయ్యెనని శపింతురని వెఱచి యీకొమ్మను ముక్కుతోఁ బట్టుకొని త్వరగా బోవుచు నొంటికాలితో నామాంసము భుజించి ఆ మునులను ప్రార్థించి వారు వెడలిపోఁగా బోయపల్లెను నాశముచేసి సంతోషించి.

క౦. ద్విగుణీకృతవిక్రముఁ డయి, గగనంబున కెగసి యినుప కమ్ములకటికీల
పగిలిచి డులిచి మణీమయ, మగునింద్రగృహంబు నమృత మతఁడు హరించెన్.

ద్విగుణీకృతవిక్రముఁడయి = ఆహారము సంతుష్టిగ లభించుటచే నిబ్బ డించిన బలశౌర్యములు గలవాఁడై, గగనమునకున్ = ఆకాశమునకు.

రెండింతలు బలశౌర్యములుగలవాడయి యాకాశమున కెగిరి యినుపకమ్ములకటికీలు పగులఁగొట్టి రాల్చి మణులతోనిండిన యింద్రునిగృహము ప్రవేశించి యాగరుత్మంతుఁడు అమృతము హరించెను.

తే. అట్టితాపసగణజుష్ట ♦ మైనదాని, నరుణసోదరకృతచిహ్న ♦ మైనదాని
పేరున సుభద్రమనఁగను ♦ బెలయుదాని, నటకుజంబును గని దాఁటి ♦ వనధి నమర.

అరుణసోదర = అనూరుని తమ్ముఁడైన గరుత్మంతునిచే, కృత = చేయఁబడిన, చిహ్నము = గుఱుతు, పటకుజంబును = మట్టిచెట్టును.

తా. అటువంటి తాపసుల సమూహముతోఁ గూడినదానిని, గరుత్మంతునిచే గుర్తుపెట్టఁబడిన దానిని, సుభద్రమనుపేరుగల దానిని మట్టిచెట్టును జూచి, సముద్రము దాఁటి యా రావణాసురుఁడు.

ఉ. అందొక చోటఁ బావనవ ♦ నాంతరసీమ మితాశనుండు న
స్పందనిజేంద్రియుండు మృగ ♦ చర్మధరుండు జటాభరుండు నై
పొందుగ నారలూని తప ♦ మొందఁచుచున్న తాలగా
నందనుఁ జేరఁబోవఁగ ఘ ♦ నంబు సమానుషమైనరీతిగన్. ౫౬3

పావన = నిర్మలమైన, వనాంతరసీమన్ = వనములోపలిప్రదేశమున, మితాశనుండు = ఆహారనియమముగలిగి కొంచెముగ భుజించువాఁడు, అస్పందనిజేంద్రియుండు = చలింపని తన యింద్రియములుగలవాఁడు, మృగచర్మధరుండు = జింకచర్మము ధరించినవాఁడు, జటాభరుండు = విశేషము జడలుగలవాఁడు. నారలు = నారవస్త్రములు, తాటకానందనున్ = మారీచుని, అమానుషము = మనుష్యులకుదుర్లభమైన విధముగ, అనఁగా దేవతను బూజించునట్లు పూజించెను. ఇది గోకర్ణక్షేత్రము. ఇప్పటి రామేశ్వరము.

తా. ఆవనమందొక ప్రదేశమున నిర్మలమైన ప్రదేశమున మితాహారుఁడై చలింపని యింద్రియములు గలవాఁడై జింకచర్మముధరించి జడలుగలవాఁడై నారవస్త్రములు కట్టుకొని తపముచేయుచున్న మారీచునిఁ జేరఁబోఁగా నతఁడు మనుష్యులకు దుర్లభమైన విధముగ.

కం. పూజించి పావనోదక, భోజనములఁ దృప్తుఁ జేసి ♦ పొరి మాటి పలుకు
గ్రాజుం గని సేమమె కద, రాజా యీలోన మరల ♦ రాఁ గత మేమీ. ౫౬౮

పలుకుకు రాజు = మాంసమునకు రాక్షసులకు రాజు, కతము = కారణము, ఈలోనన్ = ఇంతలోపలనే మొన్నపోయినవాఁడవు. ఈదినము మరల వచ్చుటకు కారణమేమిటి యనుగుటచే నక్కపను వృత్తాంతము ప్రతీప్తమనువాదము నిరస్తము. ఇదియే మొదటిసారి అయియుండిన సంతలో మరలనని చెప్పఁ గారణ

ముండదు. ముందటినారి రావణుఁడు వచ్చినపు డీమార్గవర్ణనము చెప్పఁబడలే దే. ఇప్పు డేల యీ గొడవ యని సందేహింపరాదు. ఎంతదూరము ఎంతకష్టపడి వచ్చి నది తెలుపుటకును ఇంత శ్రమపడి రెండవసారివచ్చినవాఁ డూరక కార్యము సాధిం పకపో డని తెలుపుటకే యిది చెప్పఁబడెను. సుగ్రీవుఁడు తొలిసారి వాలిమీఁదికిఁ బోయినపుడు పర్ణించని మార్గవిశేషములు రెండవసారి చెప్పలేదా. గరుత్మంతుని వృత్తాంతకథన ముప్రస్తుతముకాదా యనరాదు. భగవంతుని వాహనమైన పక్షి మాత్రమునకు నింత జవస్వాములుండఁగా భగవంతుఁడగు రామున కెంత జవ సత్త్వంబు లుండునో యదియైన నెఱుఁగఁజాలఁ డయ్యెఁగదా యని రావణుని మూఢ్యము దెలుపఁ గవి యావృత్తాంతముఁ జెప్పెను.

—॥ ౩౬-వ సర్గము. రావణుఁడు మారీచుతో జనస్థానవృత్తాంతముఁ జెప్పుట. ॥—

క. అనపుడు రావణుఁ డిట్లను, వినుఁ తండ్రి! నాదువాక్య ॥ విస్తరమును నేఁ
జనుదెంచితి నార్తుఁడ నై, కన నీయార్తునకు నీవ ॥ గతివి మహాత్మా. ౫౬-౫

వాక్యవిస్తరము = మాటలవిరివి, తండ్రి, మహాత్మా యీమాటలు చంక దుద్దుశొరిదార్థియును సామెతకు లక్ష్యభూతములయినవి.

తా. అని యిట్లడుగఁగా రావణుఁడు ముందు నయముగ నిట్లనియె. తండ్రీ! విశదముగ వివరముగఁ జెప్పెదను వినుము. ఆర్తుఁడనై వచ్చితిని. మహాత్మా! నాయార్తి బోఁగొట్టుటకు నీవుతప్ప నేఁటిగతి లేదు.

సీ. నీ సోదరుఁగుఁబు ణ్ణి ॥ నీచరేశ్వర జనస్థానంబునందు నా ॥ తమ్ములఁ డైన
ఖరుఁడు దూషణుఁడును ॥ గాదిలి చెలియలు, చుప్పనాతియు సతీశూరుఁ డైన
త్రిశిరుండు బోరను ॥ తీవ్రతేజులు చతుర్దశసహస్రాసురుల్ ॥ రమణ నాదు
నా దేశమునఁ జేసి ॥ యావాస మొనరించి, బహుధర్మరతులను ॥ బఱచు చుంట
ఆ. యట్టివారి లిపుము ॥ నెట్టన క్రుద్ధులై, వివిధసాధనసము ॥ పేత లగుచుఁ
గూడి యొక్కపెట్టు ॥ క్రూరత రాముపిఁ, జెనయ నతఁడు కోప ॥ చిత్తుఁ డగుచు.

రజనీచరేశ్వరు = రాక్షసశ్రేష్ఠుఁడా, ఆదేశమునఁజేసి = ఆజ్ఞచేత, ఆవాస మొనరించి = కాపురముండి.

తా. రాక్షసశ్రేష్ఠుఁడా! నా యాజ్ఞ ప్రకారము నా తమ్ములు ఖరుఁడు దూషణుఁడు గాదిలిచెల్లెలు శూర్పణఖ అతిశూరుఁడైన త్రిశిరుఁడు మొదలగువారు పదునాలుగువేలమంది రాక్షసులు జనస్థానమునఁ గాపురముండి ధర్మాత్ములగు వారిని బాధలుపెట్టుచుండుట నీకుఁ దెలియనుగదా. అట్టివా రివుడు మిక్కిలి కోపించినవారై నానావిధాయుధములను నొక్కసారిగ రామునిఁదాఁకఁగా నతఁడు కోపించినవాఁడై,

మ. పరుషం బాడక యొక్కఁడేని విశిఖవ్యాపారకోదండుఁ డై
సరగం గూల్చెఁ జతుర్దశాసురసహస్రం బంబుం త్రిశీర్షాదులన్
నగుఁడుం దానను బదాతియై ఖరు బలిష్ఠశ్రీకారినిన్ దూషణున్
సరుగన్ రూపము మాపెఁ, జల్పె నభయవ్యాయామముల్ గండకన్. ౫౬

పరుషము = నిష్ఠురము, విశిఖవ్యాపార కోదండుఁడై = బాణములను బిమ్మ విల్లుగలవాఁడై, సరగన్ = శీఘ్రముగ, చతుర్దశాసురసహస్ర బృ = పదు నాలుగువేల రాక్షసులను, త్రిశీర్షాదులన్ = త్రిశిరుఁడు మొదలగువారిని, పదాతి = కాలినడకగలవాఁడై, బలిష్ = బలవంతుఁడని, శ్రీకారిన్ = ఇంద్రవిరోధిని, అభయ వ్యాయామముల్ = నిర్భయముగా సంచరించుటకును, "పరుషంబాడక = అనుక్తా విక్రమే ద్యస్తు। తద్వై సత్పురుషవ్రతమ్." భార. 7. 158. 19.

తా. మిక్కిలి గా భీర్యగుణముగలవాఁడు కాపున నిష్ఠుర మొక్కటియైనఁ బలుకక వింటిచే బాణములను ప్రయోగించి త్రిశీర్షుఁడు మొదలగు పదునాలుగు వేలమంది రాక్షసులను ఆ మనుష్యుఁడు కాలిమీఁద నిలఁబడి బలవంతుఁడైన ఖరుని, ఇంద్రవైరియగు దూషణుని వరుసగాఁ జంపెను. అంతియగాక మునులు లోనగువారు దండకయందు మనభయము లేక స్వేచ్ఛగా సంచరింపఁజేసెను.

కం. జనకుఁడు వెడలం గొట్టిన, వనులందు సభార్యుఁడతఁడు। వనరెడు నృపపాం
సనుఁడు కుశీలుఁడు తీక్ష్ణుం, డనయుం డజితేంద్రియుఁడు ద।యారహితుండున్.

వనరెడు = దుఃఖించువాఁడు, నృపపాంసనుఁడు = నీచపు క్షత్రియుఁడు, కుశీలుఁడు = కుత్సిత స్వభావుఁడు, తీక్ష్ణుఁడు = క్రూరుఁడు, అనయుఁడు = నీతిలేని వాఁడు, అజితేంద్రియుఁడు = ఇంద్రియనిగ్రహము లేనివాఁడు, దయారహితుఁడు = కృపలేనివాఁడు.

తా. తండ్రి వెడలఁగొట్టఁగా భార్యతోడ నడవులలోఁబడి దుఃఖించు నీచ క్షత్రియుఁడు కుచ్చితపు నడవడిగలవాఁడు కోపగుణముగలవాఁడు నీతి తప్పినవాఁడు ఇంద్రియజయము లేనివాఁడు కరుణాశూన్యుఁడు.

కం. భూతాహితలోలాత్ముఁడు, వీతసుధర్ముండు మిగుల। వీతుఁడి పగకున్
హేతువు లేకయె నా యను,జాతకు ముకుసెవులు గోసె। స త్త్వమదమునన్.

భూత = జీవకోటికి, అహిత = కీడుచేయుటయందు, లోల = ఆసక్తి గల, "లోల శ్చలన తృష్ణయోశ్" నానా. ర. ఆత్ముఁడు = మనస్సుగలవాఁడు, వీత సుధర్ముండు = సరియగు ధర్మప్రవర్తనము లేనివాఁడు, వీతుఁడి = వివేకము లేని వాఁడు, సత్త్వమదమునన్ = బలగర్వముచే.

తా. జీవకోటికిఁ గీడుచేయు నాశగలమనస్సుగలవాఁడు - ధర్మమును వదలిన వాఁడు వివేకమేమియు లేనివాఁడు - నాతో విరోధింపఁ గారణము లేకున్నను నిష్కారణముగ నాచెల్లెలి ముక్కు సెవులను బలగర్వముచేఁ గోసెను.

రావణాసురునిమాట కొకవిధమున నర్థము సమర్థింపవచ్చును.

నృపపాంసనుఁడు = నిష్కారణముగఁ దండి యడవులకుఁ బొమ్మనఁగానే తన తొత్రియుఁ గాపి రాజ్యము దక్కించుకొనక బీదభావనివలె భయపడి యడవులకు వచ్చినవాఁడు క్షత్రియుఁడె యల్లుఁడు? కావున నధమక్షత్రియుఁడే కావు నన్నే.

అశీలుఁడు = మంచి క్షత్రియస్వభావముగలవాఁడు కాఁడు,

తీక్ష్ణుఁడు = వేఁడిమిగలవాఁడు, ఉత్తమక్షత్రియుఁడు సర్వదా తీక్ష్ణుఁడయి యుండరాదు, సర్వదా శాంతుఁడయియు నుండరాదు. కనుకనే.

అనయుఁడు = రాజనీతి తెలియనివాఁడు.

అజితేంద్రియుఁడు = కనుకనే భార్యను విడిచియుండలేక యడవులకును భార్యను బిలిచికొనివచ్చెను.

దయారహితుఁడు గనుకనే యుండఁజేసికాలమందుఁ జంపిన వీరి భార్యల గతి యేమి బిడ్డలగతియేమి యని యాలోచించినవాఁడుకాఁడు.

భూతాహితులోలాత్ముఁడు = ఎప్పుడు దయావంతుఁడుకాఁడో యప్పుడే భూతకోటికిఁ గీడుచేయువాఁడగును.

వీతసుధర్ముండు = స్వధర్మము సుధర్మము దానిని వదలి బ్రాహ్మణులవలెఁ దపస్సుచేసికొనుటకై పరధర్మ మవలంబించినవాఁడు.

వీతఘృణుఁడు=వివేకహీనుఁడు, తాఁకు దప్పు లాలోచింపలేనివాఁడు. ఈ యాఁడుది యొంటరిది యని చూచెనేకాని దీని నవమానపఱచిన దీనివలన నెంతప్రమాదము రాగలదో యని యాలోచించినవాఁడుకాఁడు.

పూర్వప్రతిజ్ఞ ప్రకారము రావణవాక్యములకు సాధ్వర్థము మహేశ్వరతీర్థీయము దిల్లు సమర్థింపఁబడినది. వారివాదము గోడలేని చిత్తరు వని ముందే చెప్పఁబడెను. అయినను రావణునివాక్యములు భక్తవాక్యములని వారు వ్రాసిన యర్థము విశదీకరింపఁబడుచున్నది.

జనకుండు వెడలంగొట్టిన...తండ్రికోపించి వెడలఁగొట్టగా నడవులకువచ్చి వనరుచున్నాఁడా యేమి, కాదు. క్రొకేయీ వరదానమోహితుఁడై తనసత్యము కాపాడుకొనఁ బొమ్మనిన వచ్చినవాఁడు, సభార్యుఁడు, సభా+ఆర్యుఁడు = సభ్యుఁడనుట. నృపపాంసనుఁడు = నరులను పాలించు

వాడు నృపుడు—నృప + న-నృపాణాం + పాతీతి నృపహా. రాజులను భాలించు వాడు నృపుడు, వాడే అంసనుడు = అనఁగా నాశము సేయువాడు. అంసన మాఘాతి ఇతిధాతుః-అనఁగా శత్రువులనాశముచేయువాడు. అట్టివాడు కుశీలుడు. కుశీలుడగునా యేమి కాడనుట కాక్షేపకము - కిమ్మనునది అధ్యాహారము. కావున సద్వృత్తుడే. తీక్ష్ణుడు అనఁగా గార్యములం దలసుడు గాడనుట. అట్టి వాడు అనయుండ. అనయుఁడా! కాడనుట. జితేంద్రియుడు, అనయుండ + జితేం ద్రియుఁడని పదచ్ఛేదము, దయా + అరహితుడు = దయలేనివాడుకాడు, కావున భూత + ఆహిత + లోలాత్ముడు = భూతములకుఁ బూర్ణముగ హితముచేయుటయుం దాస క్తిగలవాడు, అట్టి వీతధర్ముడు, వీతధర్ముడు = వీత + విరుద్ధ + ధర్ముడు, వీతధర్ముడు, మధ్యమపదలోపిసమాసము, విరుద్ధధర్ములు పదలినవాడు, వీఱిడి = అవివేకియాయేమి కాడు.

యథాశ్రుతమగు నర్థము స్పష్టమే - వాస్తవముగ సనత్కుమారవచనము లచే విష్ణురూపుఁడగు శ్రీరాముసకే జంపఁబడి యాయనలోకమునఁ బొందుటకు నాయన భార్యను దెచ్చెదను. ద్రోహబుద్ధిచే గాదు. తీర్థీయము. సనత్కుమార వచనములని చెప్పఁబడిన శ్లోకములు ప్రక్షిప్తము లని మున్నే చెప్పఁబడెను. కావున వీరి వాస్తవార్థ మనుసరియు సిద్ధాంతమే. అదియునుగాక యసందర్భపు గాకువులచే మధ్యమపదలోపులచే, లక్షణావృత్తిచే నర్థము జెప్పమార్గము ప్రశస్త మైనదికాదు. శ్రుతార్థము స్పష్టముగాలేక సందేహముకలిగించెనేని యపుడు లక్షణావృత్తి, మధ్యమపదలోపి, కాకువు గ్రహింపవచ్చునుగాని యిచ్చనిచ్చినటు లెల్ల గ్రహింపరాదు. గంగలో గొల్లపల్లె యున్నది అనుచో గంగసీళ్ళలో పల్లె యుండఁజాలదు కావున గంగాతీరమం దని లక్షణచే గ్రహింపవచ్చును. ౫౭౮ ఏ పద్యమున కాకుస్వరమున్నది. బియ్యపు రామయ్య వచ్చినాఁడు. అన్నప్పుడు బియ్య మమ్మురామయ్యయో కొనురామయ్యయో ఆ యింటిపేరుగల రామయ్యయో యను సందేహము వచ్చినపుడు బియ్యము + అమ్ము + రామయ్య యని మధ్యమ పదలోపి సమాసము చెప్పవచ్చును. అట్టివ్యవస్థలేదేని ప్రతివాక్యమునకు విరుద్ధార్థము కల్పింపవచ్చును. ఒక స్త్రీని మఱియొకఁడు నీసుగఁడనియడిగిన మధ్యమపదలోపి సమాసమని నీ అంకుమగఁడని వాస్తవప్రశ్న యనవచ్చును. రాముఁడా మహా ధర్మాత్ముఁడే యసిన కాకువుచే ధర్మాత్ముఁడుకాఁడని యర్థము చేయవచ్చును. ఎల్లయ్యకొడుకు పుల్లయ్య యన్నప్పుడు ఎల్లయ్య కొరసుఁడు పుల్లయ్యయని యర్థము కాదు. ఎల్లయ్య యింటిలోనో పొరుగింటిలోనో యుండిన వానికొడుకు పుల్లయ్య యని లక్షణావృత్తిచే జెప్పవచ్చును. ఇట్టియర్థములు శాస్త్ర మంగీకరింపదు. కావున వీనిపై నాధారపడిన మతములు వాదములు సంకీర్ణకార్యములు కావు. వీరు

'వాస్తవార్థమేమనఁగా' యనివ్రాసిరికదా. వీరియభిప్రాయప్రకారము వాస్తవము + కాని + అర్థము = వాస్తవార్థమని మధ్యమపదలోపి చెప్పవచ్చునుగదా. వాస్తవార్థమేమి? ఇది వాస్తవార్థ మనుకొంటివాయేమి కాదు సుమా. అని కాకువు. వాస్తవార్థము అనఁగా యథార్థమైన యర్థముగాదు. దానికి దూరమైనదని యర్థము అని లక్షణచే జెప్పవచ్చును గదా. కావున వీరు వ్రాసినది యవాస్తవార్థమని వీరి మార్గి మనుసరించియే చెప్పవచ్చును. కావున నీ వ్యాఖ్యార్థము యథార్థముగాదు. ఆ యర్థమును సాధించిన మార్గము ప్రశస్తమైనది కాదు. రావణుఁడు భక్తుఁడను వీరి యభిప్రాయము సరిగాదని తిలక వ్యాఖ్యాతయు వ్రాసియున్నాఁడు.

ప్రస్తుతమునఁ గొందఱు రావణభక్తులు-రావణుఁడు పరమభక్తుఁడు సాధుపరియు రామునిఁడే దోషియనియు వాదించుటచే ఆ వాదదార్ఢ్యము, నిరాకరత్వము తెలుపఁ బ్రయత్నవలసి వచ్చెను. రావణువంటి రామభక్తులు, శూర్పణఖ వంటి సీతాభక్తులు బయలుదేఱిన నిఁక మనదేశమున కేమికొఱఁతలే?

—♦ రావణుఁడు మారీచుని దోడుపడ వేఁడుట. ♦—

ఉ. కావున వాసిభార్య సుర ♦ కాంతనుబోనిసురూప జానకిఁ
నే వెసఁ దేరఁగాఁ జనెద ♦ నీవు సహాయుఁడు గమ్ము, తమ్ములుఁ
నీవును నాకు బాసటగ ♦ నిర్జరకోటులనైన నాజిలో
భావన సేయుదుఁ దృణము ♦ భంగి నిజం బిది రాముఁ జోత్తమా. ౫౭౦

సురకాంతనుబోని = దేవతాస్త్రీతో సమానురాలైన.

తా. రాముఁడిట్టివాఁడగుటచే దేవతాస్త్రీలో సమానమైన సౌందర్యము గల యతని భార్యను జానకిని నేను తెచ్చుటకు శీఘ్రముగాఁ బోవుచున్నాను. నీవు నాకుఁ దోడురావలయును. నాతమ్ములు నీవు నాకు సహాయులైయుండ యుద్ధములో దేవతలనైన గడ్డిపోచవలెఁ జూతును. ఇది నానిశ్చయము.

ఉ. కావున నాకుఁ దోడ్పడుము ♦ కానను నీకు సముండు వీర్యసం
భావన సేసి దర్పసదు ♦ పాయములందుఁ గ యేని నాజిలో
నీ వొనరింప లేవియవి ♦ నిస్తులమాయలు లేవు లోకమం
దీవిషయం బెఱింగి కద ♦ యేనిటు వచ్చితి నిన్నుఁ జూడఁగన్. ౫౭౧

తోడ్పడుము = సాహాయ్యముచేయుము, దర్పసదుపాయములందునయేని = బలగర్వమునందు మంచియుపాయములు చేయుటయందు.

తా. ఇది నాయభిప్రాయము కావున నీవు నాకు సహాయుఁడవు కమ్ము. శౌర్యమందు బలమందు మంచియుపాయము చేయుటయందు నీకు సమానులు

లేవు. యుద్ధమందు నీవు పన్నలేని మాయలు లేవు. నీ విట్టివాడవని తెలిసికదా నిన్నుఁ జూడ నింతదూరము వచ్చితిని.

ఈ ఏ నొనరింపఁగాఁ దగిన ♦ దెయ్యది యంటివయేని విన్మ్ జాం
బూనదచిత్రబిందుమృగ♦మూర్తి ధరించి చరింప రాముఁడుఁ
జానకి యున్న యాశ్రమము♦చక్కటి, భ్రాతలఁ బాపుఁ బట్టుఁగా
మానిని, రాహు చంద్రుప్రభ♦మాడిక హారించెద నొంటి మ్మెథిలిఁ. ౨౭౭-౩

జాంబూనద = బంగారువంటి, చిత్ర = ఆశ్చర్యకరమైన, బిందు = చుక్కలుగల, మృగమూర్తి = జింకయాకారము. చక్కటిక = ప్రదేశమున.

తా. నే నేమి సాహాయ్యమునఁజేయుదు ననవచ్చేమో నీవు చేయఁదలచిన పని చెప్పుచ విన్నము. బంగారు వన్నె విచిత్రపు చుక్కలు గల జింకవై రాముఁడు సీత యున్న యాశ్రమప్రదేశమందు సంచరించుచుండుము. నిన్నుఁ బట్టుటకై మాము రామలక్ష్మణులఁ బంపుదుము. అప్పుడు నేను రాహువు చంద్రకాంతిని హరించినట్లు లోంటరిగానుండు జానకిని హరించెదను.

రాహువు చంద్రకాంతిని హరించినట్లనుటచే రాహువు కొంచెము కాలము లోకమున కా కాంతి గానరాకుండఁజేయునట్లు రావణుఁడు కొంతకాలము సీత లోకమునకుఁ గానరాకుండఁ జేయఁగలఁడు. రాహువు చంద్రబింబము నేమియుఁ జేయఁజాలనట్లు రావణుఁడును సీత నేమియుఁ జేయఁజాఁడని భావము. లోకమలోని చీకటి చంద్రకాంతి తగ్గుఁగానే యది స్వరూపమును లేకపోవును. అట్టులే సీతాసాన్నిధ్యము దొరకినవాఁడు తను యజ్ఞానమునఁ బోఁగొట్టుకొను బాగుపడుదును. తమోగ్రహమైన రాహువు అట్లు తన చీకటి పోఁగొట్టుకొనలేకయున్నాఁడు, అట్టులే రావణుఁడు సీతాసాన్నిధ్యము లభించియుఁ దన యజ్ఞానమునుఁ బోఁగొట్టుకొనక పోవును.

రాహ్వాదులకు వు లోపంబు వైకల్పికంబు. ఉ. రాహు-రాహువు, బాహు - బాహువు, సాధు - సాధువు, శరర్తు - శరర్తువు - కావున ఇందు రాహు అనియే ప్రయోగింపఁబడెను.

కం. జాయావియోగకర్శితుఁ, డై యడలెడి రామచంద్రు ♦ నంత వధింతుఁ
హాయిగ సుఖియింతును మఱి, మాయయ్యా సలుపు మింత♦మాత్రం బనినఁ.

జాయావియోగకర్శితుఁడు = భార్య నెడఁబాయుటచే నా దుఃఖమున శుష్కించినవాఁడు, అడలెడి=దుఃఖించెడి, మాయయ్యా = మా తండ్రీ, ఇది కార్య సాధనమునకై ప్రార్థన.

తా. భార్య లేకపోవుటచేఁ గృశించి దుఃఖించు రామచంద్రుని నంతట

వధించి సుఖముగా నిర్విచారముగ నుందును. మాతండ్రీ యింతమాత్రము సాహాయ్యము చేయుము.

శా. మారీచుండును రావణుం డనినరా ♦ మత్ప్రాభవోదంతముం
దీర నిస్పృను గుండె రుల్లు మనఁగా ♦ నిశ్చేష్టుఁడై కంపితై
నో రెండుం గనుచూపు నిట్రగొన నెం ♦ డున్వాతెఱల్ నాకుచున్
ధీరత్వం బతి ప్రేతకల్పుఁ డయి దై ♦ తేయాధిపుం జూచుచున్. ౨౮

రామ + ప్రాభవ + ఉదంతము = రామచంద్రరాజు వృత్తాంతము, తీర = సాంతముగ, నిశ్చేష్టుఁడై = చేష్టలుడిగినవాఁడై, కంపితై = వణకుగలవాఁడై, నిట్రగొన = తెప్పపాటు లేకయుండఁగా, వాతెఱల్ = పెదవులు వాయి + తెఱ = వాతెఱ, అతి = తీయించి, ప్రేతకల్పుఁడయి = శవమునకుఁ గొంచెము తక్కువగా సమానుఁడయి, దైతేయాధిపున్ = రావణుని.

తా. రావణుఁడు చెప్పిన రామచంద్రమహారాజు వృత్తాంతమును బూర్ణముగా మారీచుఁడు విని నా ప్రాణమునకే ముప్పువచ్చెఁగదా యని గుండెలు రుల్లన భయపడి తొలుత నిశ్చేష్టుఁడైయుండి తెప్పిరిలి వణకుచు నోట తడిలేకపోఁగా నిలువు చూపులఁ జూచుచు పెదవులు నాకుచు ధైర్యము చెడఁగా శవముతో సమానుఁడయి రావణుని జూచుచు.

కం. రామపరాక్రమవిజ్ఞుం, డౌమానవభోజి భీతి ♦ హతచిత్తను
ద్రోహానూరికిఁ దనకును గడు, నేనుముగా నిల్లు పలికెఁ ♦ జేమోడుపుతోఁ. ౨౯

విజ్ఞుఁడు = చక్కఁగాఁ దెలిసినవాఁడు, మానవభోజి = మనుష్యులను భుజించువాఁడు = రాక్షసుఁడు, భీతిహతాచిత్తతఁ = భయముచేఁ గొట్టఁబడిన మనస్సుతో, నుద్రోహానూరికి = ఇంద్రునకు విరోధియగు రావణునకు, చేమోడుపుతోఁ = అంజలిపూర్వకముగ.

తా రామచంద్రమూర్తి శౌర్యవిధమనుభవముచే బాగుగఁ దెలిసికొనినవాఁడగు మారీచుఁడు భయపడి రెండుచేతులు జోడించి రావణునకుఁ దనకు క్షేమకరమైనవిధముగ నిట్లనియె.

32-వ సర్గము. మారీచుఁడు రావణునకు శ్రీరాముని బలపరాక్రమములు దెల్పుట

కం. అనయము ప్రియవాక్యంబుల, ననియెడి జను లెందు సులభు ♦ లప్రియ మయ్యున్
గనఁ బథ్యమైననగ్తిని, ననువాఁడును వినెడివాఁడు ♦ నరు దసురేంద్రా. ౧

అనయము = ఎల్లప్పుడు, ప్రియవాక్యంబులు = ముఖప్రీతిమాటలు, పథ్యము = హితము, నూగ్తిని = మంచిమాటను.

తా. రావణా ! లోకమునందు స్వార్థలాభపరులై వినుట కింపైన యిచ్చకములాడువారు సుళువుగా లభింతురు. వారిని వెదకి తెచ్చుకొనవలసిన శ్రమ ముతోఁ బనిలేదు. ఆపత్కాలమందైనను వినుటకుఁ గటువై ప్రియముగాకున్నను హితమై కాలాంతరమున మేలుగలిగించు మాటలను జెప్పువాఁడును వినువాఁడును దుర్లభుఁడు. ఒకవేళ యెదుటివాని మేలుగోరి చెప్పువాఁడు దొరికినను వినెడివాఁడు దొరకఁడు. కావున నేను జెప్పఁబోవు మాటలు వినుటకు నీకుఁ బ్రియములు గాకున్నను గాలాంతరమున మేలిచ్చునవి యగును కావున వాని నుపేక్షింపకుము.

ఉ. ఆ మనూనీయవిక్రము గుణాధికు రాముని బాశహస్తసు
క్రామసమానుఁ నీ కెఱుఁగరాదు చలాత్ముఁడ! వేగు లేమిచే
రామున కాగ్రహంబు నది రాజక యుండెడిఁగాక యీ జగ
త్తోమను మరాక్షసు బఱుచుఁదూలక యుండెడిఁగాక నాయనా. ౪౭౭

పాశహస్త = వరుణునితోను, సుక్రామ = ఇంద్రునితోను, సమానుఁ = సాటియైనవానిని, చలాత్ముఁడ = చపలచిత్తుఁడ - తాను జెప్పినది విని యంగీకరించి పోయి వెంటనే మరల వచ్చుటచే చపలచిత్తుఁడు. వేగులేమిచేఁ = చారులు లేని కారణమున, జగత్ + స్తోమము = లోకసమూహము, అరాక్షసంబగుచు = రాక్షస శూన్యమై, తూలక = జీవకోటినుండి తొలఁగక.

తా. రావణా ! రామచంద్రునితో విరోధము వలదని మొన్న నేను జెప్పితిని. సరియని యంగీకరించి పోయితివి. ఇంతలో మనస్సు మార్చుకొని మరల వచ్చితివి. ఇంతటి చపలచిత్తుఁడవు నే నేమిచెప్పిన నీవేమి వినఁగలవు లాభపడఁగలవు. అయినను నీ మేలుగోరువాఁడ నగుటచే నీకు పథ్యములయిన మాటలనే చెప్పెదను. నీకా లోకములో నెక్కడెక్కడ నేమేమి జరుగుచున్నదో వెంట నెంటఁ దెలియఁ జెప్పులకు వేగులవాండ్రు లేరు. ఆ కారణముచే గొప్ప పరాక్రమము గలవాఁడు సుగుణసంపత్తిచే నధికుఁడు వరుణునితో సేంద్రునితో బలమున సమానుఁడు నగు రాముని వృత్తాంతము నీ వెఱుఁగవు. నీవు రామచంద్రునకుఁ గోపముపచ్చు కార్యములు చేయకుము. ఆయనకుఁ గోపముపచ్చెనా లోకమున రాక్షసజాతియని పేరు కూడ నుండదు.

సీ. నీ ప్రాణములు నిట్టనిల్వనఁ దీయఁగ, జన్మమెత్తదుగదా ♦ జనకతనయ
ధారిణిసుతనిమి♦త్తంబుగ నాకేమి, కలుగకుండెడుఁగాక ♦ కష్టములును
గామవృత్తుఁడ వీవు♦గావుట నాథుండు, గాసిగాకున్నె లం♦కాపురంబు
స్వచ్ఛందవృత్తిని♦జరియించు నినుఁ గూడి, పాడుగాకుందురా♦బాంధుజనులు

ఆ. నిన్నుబోటికుమతి ♦ నిష్ఠురశీలుండు, పాపమంత్రితుండు ♦ ప్రభుతఁ గాంచి
తన్ను రాష్ట్ర మెల్లఁ♦దనవారితోఁగూడ,మూలముట్టు చెఱుచు ♦ మూర్ఖుడగుచు.

నిట్టనిల్వునక్ =నిలఁబడినవాఁడు నిలువఁబడినట్టి, కామవృత్తుండవు = కామము స్వభావముగాఁ గలవాఁడవు. కావుటఁ = అగుటచేత, స్వచ్ఛందవృత్తిని = ఇష్టమువచ్చినట్లు, పాపమంత్రితుండు = పాపపుటాలోచన గలవాఁడు జన్మమెత్తదు గదా యనుచోఁగాకువు. జన్మమెత్తినట్లేయున్నది. లేకున్న నీ కీబుద్ధిపుట్టదసిభావము. ఆమె యట్టి దగునో కాదో నీవు చేయుకార్యముచే నిర్ధారింపవలసియున్నది.

తా. లోకమున సాధారణముగాఁ ప్రాణులు నేలపైఁబడి ప్రాణములు విడుతురు. నీకంతటి యుపకారముకూడ నీయఁక నిలువఁబడిన వాని ప్రాణములు నిలిచియుండఁగనే తీయుటకై సీతాదేవి పుట్టినదా యేమి? నీ గతి యెట్టులైన నగును గాక – చేసెడివాఁడ వనుభవించెదవు. ఆమె నెపమున నాకేమి కీడుకలుగకుండ నిమ్ము– కాసుమే శీలముగాఁగల నీవు రాజగుటచే లంకావ్యవహారము కష్టములపాలు గాకుండునా? కానేయగును. మనస్సువచ్చినట్లెల్లపోకలుపోవు నీతోఁడ బంధువులందఱు నాశమైపోకయుందురా? నీవంటి చెడుబుద్ధిగలవాఁడు, కఠినస్వభావముగలవాఁడు, పాపపుటాలోచనలుగలవాఁడు, ప్రభుఁవై చెప్పినను వినిసికోలేనివాఁడు స్వాపరాధమునఁ దాను జెడుటయేగాక రాజ్యమునందలి ప్రజలను జెఱుచును. ఇతరులతోఁ బోవునా యనిగ తనబంధువులనుగూడ సమూలముగఁ జెఱుచును.

ఉ. కాఁడయ కాఁడు రామవిభుఁ♦డ్రక్షితియుఁపాంసనుఁడుం గుశీలుఁడుఁ
గాఁడటు లోభధర్మగుణ♦కాండవిహీనుఁడు గాఁడు తీక్ష్ణుఁడుఁ
గాఁడు సమస్తభూతహిత♦కార్యనిదూరుఁడు గాఁడు కానకఁ
రాఁడయు తండ్రి నెట్టినను ♦ రావణ! నీ కెవ రట్లు చెప్పిరో. ౫౭౯

తా. రావణా! రామచంద్రమూర్తియందు నీ వారోపించిన దోషములం దొకటియైన న్యాయమయ్యదు లేదు. ఆయన నీచక్షత్రియుఁడు కాఁడు. కుత్సిత స్వభావము గలవాఁడు కాఁడు. లోభిగాఁడు. ధర్మగుణ సమూహము లేనివాఁడు కాఁడు. తీక్ష్ణుఁడు కాఁడు. భూతములకు నహితము చేయువాఁడు కాఁడయ్యా కాఁడు. తండ్రి కోపించి నెట్టఁగా నడవికి వచ్చినవాఁడు కాఁడు. ఎవరు నీకావిధముగఁ జెప్పిరో కాని యన్నియు నసత్యములే.

క. తనజనకుఁడు కైకయిచే,తను వంచితుఁ డగుట గాంచి ♦ తండ్రిని బుజ వా
దిని జేయఁ గైక ప్రీతికి, జనకుని ప్రీతికిని వనికిఁ ♦ జనఁ జ్యాతనుఖుఁడై. ౫౮౦

తా. తన తండ్రి కైకేయిచే వంచింపఁబడినాఁడని తెలిసి యాయనను సత్య

వాదిని జేయుటకై, కైకకుఁ బ్రీతి కలిగించుటకు సర్వసౌఖ్యములు తా నిం
మనస్సుతో పదలి యడవులకుఁ బోయెను.

శ్లో. వినురఘురాముఁడు కర్కశుఁడును గాఁడు కళావిహీనుఁ డుం గాఁడనశుం
డును గాఁడు నిక్కమింతియు, నసత్యము దుశ్శ్రుతములేల యూడెను తఁ డ్రీ.౫౮౧

కర్కశుఁడు = కఠినుఁడు, కళావిహీనుఁడు = విద్యావిహీనుఁడు, అవ
శుఁడు = పరతంత్రుఁడై నీవలె నొకరు చెప్పినట్లు వినువాఁడు గాఁడు, నిక్కము = నిజము, అసత్యము = అసత్యము - లేనిది కల్పించి చెప్పుట, దుశ్శ్రుతము = విపరీత ముగ వినినది, ఉద్ధానికి విరుద్ధముగఁ జెప్పుట.

తా. రామచంద్రమూర్తి కఠినచిత్తుఁడు గాఁడు. విద్య లేనివాఁడు గాఁడు. ఇతరుల యిష్టము ప్రకారము వర్తించువాఁడు కాఁడు. ఇది నిజము - లేని లేనివి కల్పించి యున్నవి తాఱుమాఱుగఁ జెప్పినదవు నాయనా.

ఉ. రాముఁడు ధర్మమూర్తి యప రాజిత సత్యపరాక్రముండు, సు
త్రాముఁడు దేవతాతతికి రాణ విభుండు సనుస్థ మూ జగ
త్సోమము పాలిఁ, సుమతి నూర్యునికాంతి హరించునట్లు స్వో
ద్దామసుశీలగుప్త వసు ధాసుతనా హరియింపఁ జూడఁగ లే? ౫౮౨

ఇంక రామచంద్రమూర్తిని గుఱించి వాస్తవమును జెప్పినదను విను మను చున్నాఁడు. అపరాజిత = ఓటమిలేని - సత్యపరాక్రముఁడు = సత్యమైన శౌర్యము గలవాఁడు. యుద్ధమునందు నోడిపోవ్రట యనునది లేదు. ధర్మమూర్తియందు నిలిచియే గెలుచును. సత్యపరాక్రముఁడు = సత్యమే పరాక్రమముగా గలవాఁడు, ఆయన సత్యమే యెట్టివారినైన నోడించి లోపడఁ జేయును. సుత్రాముఁడు = ఇంద్రుఁడు, సుమతి = మంచిమనస్సుగలవాఁడు, స్వోద్దామసుశీలగుప్త = స్వ = తనయొక్క, ఉద్దామ = గొప్పదైన, సుశీల = పాతివ్రత్యముచే, గుప్త = రక్షింపఁ బడునది, వసుధాసుతనా = సీతనా.

తా. రామచంద్రుఁడు ఆకారముగొన్న ధర్మము. యుద్ధమునందుఁ బరా జయములేనివాఁడు. సత్యమైన శౌర్యము గలవాఁడు. కావున మోసపు యుద్ధము లాయన చేయఁడు. దేవతలకు నింద్రుఁ డెట్లో సమస్తజగములకు నాయన యా విధముగ ప్రభువు. మంచిమనస్సుగలవాఁడు, సూర్యకాంతిని హరింప యత్నించునట్లు లట్టి రామునినుండి సీతనా వేఱుపఱుపఁ జూచెదవు! ఇది నీకు సాధ్యమా! రామచంద్రమూర్తిచే నామె రక్షింపఁబడుచున్నది. రామునినుండి వేఱుగఁ దీసిన రక్షకుఁడు లేక నీవు చెప్పినట్లు వినుని తలఁచితివి. ఆమె తన పాతివ్రత్యముచేఁ దన్నుఁ దాను గాపాడుకొనుచున్నది. తన రక్షాభార మితరుల

యందు వైచినదికాదు. కావున నీవు హరించినను నీకు లోపడు నని తలంపకుము. తమ్ముఁడా దాము కాపాడుకొనలేనివారుగదా వరరక్షణము కోరవలె. కావున నీ యుద్దేశము కొనసాగదు.

క. శరకీలామాలికలఁ, దరిఁ జేరఁగ రాని దాని ♦ ధనురింధనసం
భరితంబు సంప్రదీప్తము, వరరాఘవవహ్నిఁ బడఁగఁ ♦ బాఱఁగఁ దగునే. ౫౮3

శరకీలామాలికలఁ = బాణము లను జ్వాలలపరుసలచే, దరిఁ = సమీప మందు, ధనురింధనసంభరితంబు = విల్లనెడి కట్టెలచే భరింపఁ బడినది, సంప్ర దీప్తము = భగభగ మండుచుండునది, వరరాఘవవహ్ని = శ్రేష్ఠమైన రామ చంద్రుఁడను నగ్ని.

తా. సీతాదేవిని నీవు హరింపఁ జూచెదవు. ఆమెసమీపమునకు నీవు పోఁగలిగినఁ గదా హరించుట. ఆమెను రాముఁ డను నగ్నిహోత్రము చుట్టుకొని రక్షించుచున్నది. ఆ యగ్ని యెట్టి దనెదవా? దానికి బాణములే జ్వాలలు. దూర మున నుండఁగానే దహించును. ఇఁక సమీపమునకుఁ బోయి బ్రదుకు కొట్లు? ఆ యగ్నిని ప్రజ్వలింపఁజేయు సమిధ ధనస్సు. ఇట్టి యగ్ని నివురుకప్పియున్నదని తలఁ చెదవేమో? అది భగభగ మండుచునే యున్నది. ఇట్టి యగ్నియందు మిడుతవలెఁ బోయి చావ నేల కోరెదవు?

శా. చాపవ్యాదితతీవ్రపక్ష్మనిక మహా ♦ స్త్రజ్వాలు సామర్షునిఁ
జాపోద్దీపితపాశధారిని వివ ♦ క్షుఁ్రవాతిసంహారు సీ
తాపద్మాయతలోచనాహృదయనా ♦ థ శ్రీద్ధదేవున్ సుఖ
వ్యాపారాసువు లెల్లపీడి చన నే ♦ లా తండ్రి డాయన్ వెసన్. ౫౮౪

చాపవ్యాదితతీవ్రపక్ష్మనిక = విల్లనెడి తెఱవఁబడినదియు మండునదియు నగు నోరుగలవానిని, మహాస్త్రజ్వాలున్ = గొప్ప యస్త్రము లనెడి శిఖలు గల వానిని, సామర్షున్ = సీతను జెనకిన కారణమునఁ గోపముతోఁ గూడిన వానిని, చాపోద్దీపిత పాశహస్తున్ = విల్లనెడి ప్రకాశించెడి పాశమును చేతియందుఁ గల వానిని, విపక్షవ్రాతి సంహారున్ = శత్రుసమూహములను సంహరించువానిని, సీతాపద్మాయతలోచనా హృదయనాథ శ్రీద్ధదేవున్ = పద్మములవలె విశాల మైన కన్నులుగల సీతకు హృదయేశ్వరుఁడనెడి యమునిని, సుఖవ్యాపారాసువులు = సౌఖ్యము, రాజ్యమేలుట, ప్రాణములు-నాలుగపపాదంబున పుట్టియుతి. భీతి – శోక – తర్క – గీత – దూరాహ్వాన । సంశయార్థములను జరగుఁబ్లుతము – ఈ యర్థములందుఁ బ్లుతముగలదు – కాకుస్వరమనఁగా స్వరవికారము (స్వరము మాఱిపోవుట).

తా. తండ్రీ! విల్లనెడి తెఱచిన మండుచున్న నోరుగలవానిని, గొప్ప యస్త్రములనెడి శిఖలు గలవానిని, సీతను నీవు చెనకుటచే గోపించినవానిని, చాప మనెడి ప్రకాశించు వాశమును ధరించినవానిని, శత్రుసమూహముల సంహరించు వానిని, సీతాపతి యనెడి యముని సమీపించుటకు సుఖము రాజ్యకార్యము ప్రాణములు అన్నియు వదలి నాయనా యేల పోయెదవు?

క. జనకాత్మజసంబంధం,బున రాముం డప్రమేయపురుతేజుం డ
య్యెను నట్టిరాముచాపము, తనుఁ గావఁగ నున్నసీతఁదరమా తేరక్. ౫౮౫

తా. సీతాదేవిసంబంధమునఁ జేసి రాముఁడు చేదింపరాని గొప్ప తేజము కలవాఁ డయ్యెను. అటువంటి రాముని విల్లు తన్ను రక్షింపఁగానున్న సీతను దెచ్చుటకు నీకు సాధ్యమా.

జనకాత్మజ = జనకరాజు కూఁతురు, 'ఇదం బ్రాహ్మ మిదం క్షాత్రం శాపాదపి శరాదపి' యని యోగబలముచే శపింపనుగలఁడు విల్లుపట్టి యుద్ధముచేసి శత్రువులఁ జంపను గలఁడు. అట్టివాని కూఁతురు అని సీతకు వంశమునలన వచ్చిన మాహాత్మ్యము చెప్పఁబడెను.

"శ్రద్ధయా దేవో దేవత్వమశ్నుతే" యన్నట్లు సీతాసంబంధముచేత రాము సంతటివాఁడు విశేష తేజోవంతుఁ డయ్యెను అనుటచే సీతాదేవి మాహాత్మ్యము చెప్పఁబడెను.

రాముచాపము తనుఁ గావఁగ = సీతాదేవివలన వచ్చిన మాహాత్మ్యమే కాని రామునకు నైజమాహాత్మ్యము లేదా యందువేమో. అంతటి మహిమగల సీతను రామునివిల్లు గాచుచున్నది. రామసంబంధమున నచేతనమైన వింటికే యంతటి మహాత్మ్యరాలైన సీతను రక్షించుశక్తియుండిన నిఁక రామునం దెంత శక్తియుండవలెను! రామచంద్రమూర్తిలవకాలమాత్రముచేతఁబట్టుటచే దర్భపోచ బ్రహ్మాస్త్రమై బ్రహ్మరుద్రేంద్రాదుల శరీరభేద్యముకాఁగాఁ జిరకాలము చేతఁబట్టిన వింటియం దెంత మహిమ యుండదు! — నిజవంశమాహాత్మ్యము రామునివంటివానికిఁ దేజము కలిగించు మాహాత్మ్యముగల సీతను కోదండధరుఁడైన రామచంద్రమూర్తి రక్షించుచుండఁగా దీసికొనివచ్చుటకు నీకు సాధ్యమా?

జనకాత్మజసంబంధమున రాముం డప్రమేయ పురుతేజుం డనుటచే = రాముఁడు లేని తేజస్సును సీతాదేవి రామునందుఁ బ్రవేశపెట్టి నని యర్థముకాదు. రామతేజస్సు (శక్తియే) సీత కాపున బూర్వము లేనిది ప్రొత్తదొకటి దేహమునఁ బ్రవేశపెట్టఁబడెననుట సరిగాదు. ౧౫౩-వ పద్యంబున సీతాదేవి చెప్పినట్లు సీతా సన్నిధిని రామునితేజమ్ము ఆమె లేనప్పటికంటె నెక్కువగా విజృంభించును. ఇది

వారివారి యనుభవముండే చూడవచ్చును. ఎంత చచ్చు విధనాగన్నయైనను స్త్రీలయెంగిట లేని పౌరుషము కటించును. ఆడువారి దృష్టికిం దా నసమర్థుండుగాఁ గానరాఁగూడదని వాని యభిప్రాయము.

కం. సింహోరస్కుండగు నర,సింహునిపదార్ధాక్షి సత్యశీలాఢ్య వ్యపే
తాఁహార్ధచరితను రాక్షస,సింహా! డాయంగఁబోకు ♦ చెప్పితి హితమిదె. ౨౧

సింహోరస్కుఁడు = సింహమువొ ఱ్ఱెమలె విశాలమగు ఱొమ్ము గల వానిని. పరిసింహునిపదార్ధాక్షి = పురుషశ్రేష్ఠుఁడగు రామచంద్రుని భార్యను, సత్యశీలాఢ్య = సత్యము పాతివ్రత్యము అను సంపద గలది. లేక యథార్థ పాతివ్రత్య సంపద గలది. వ్యపేత + అర్ధ + చరితను = పాపపుఁబుద్ధి లేనిదానిని, రాక్షససింహా = రాక్షసులందు శ్రేష్ఠుఁడా, డాయంగఁబోకుము = సమీపింపకుము.

తా. సింహము ఱొమ్మునంటి విశాల వక్షస్థలము గలవాఁడును, పురుష శ్రేష్ఠుఁడు నగు శ్రీరామునిభార్యను, సత్యశీలసంపన్నను, పాపచిత్త మేమియు లేని దానిని సమీపింపకుము. నీ మేలుగోరి చెప్పుచున్నాను. రాక్షస సింహుఁడవు. ఆయన నరసింహుఁడు. హిరణ్యకశిపునంతటివాఁడు నరసింహుని బారిఁ బడి యేమయ్యెనో యెఱుఁగవా? అట్టివాఁడు రక్షించుకొనిన, అంతియగాక సత్యము పాతివ్రత్యము రక్షించుదానిని, కొంచెమైనను భావమెనుగని దానిని నీవు సమీపింపకుము. నీవు రామునకుఁ గోపముఁగొల్పితివని జెప్పుదువు, సీతకుఁ గోపముఁగొల్పితిని జెప్పుదవు. ఇరువురికిం గోపము గొల్పిన నీ గతియేమి? ఆలోచించి యూరకే బోకుము.

కం. నిను ప్రాణముకంటెను రా,ఘవునకు బ్రియహితుని సీత ♦ మోహముచేతన్
వనహిన్నశిఖను బట్టఁగ, జనుఁబోలిక నిగ్రహింపఁజనకుము శుభమా. ౨౨

తా. సీత యడగా నేరునని కొంటినో – రామచంద్రమూర్తి యామెను దన ప్రాణముకంటెను బ్రియమైనదానినిగాను హితమైనదానినిగాను రక్షించుచున్నాఁడు. అట్టి సీతను నీ యజ్ఞానివై వనచిత్రగ్రహింపఁదలఁచుట కాఱుచిచ్చు శిఖను బట్టుకొనఁ బోవుటే. నీ ప్రయత్నము నీకు మరణాంతకమగునుగాని మానదు. అట్లు పోకుండిన నీకు క్షేమముగలదు. వారైనీమిఁదికి రారు. కావున నీకు భయములేదు.

కం. కొనసాగనియాకార్యము, పనిపూనిన సురారి ♦ యేమిఫలము గుడిచెదో
వినుమతపకంటఁ బడితే, నని నంతెటఁ దీఱు నీదు♦నాయుష్యంబుర్. ౨౩

పడితేర్ = పడితివని.

తా. నీ వనుకొన్న కార్యము కొనసాగునది కాదు. అట్టి యసాధ్యము

సాపాయమునైన పనికిఁ బూని నీవేమి లాభ మనుభవించెదవో నాకుఁ దెలియులేదు. సీతను హరించుచూట యుండనీ, ఆ రాముని కన్నులకు నీవు కనఁబడితివా నీయాయుస్సు ఆగడియలోఁ దీతువని తలంపుము.

ఉ. రామునితోఁ విరోధమును ♦ రాక్షసనాయక! కొంటి వేని నీ
కామిత రాజ్యభోగసుఖ ♦ కాండము ప్రాణము దక్కఁ బోదు నీ
కేమియుఁ గొంతకాల మిల ♦ నింకను సౌఖ్యపడంగ నిష్టమేఁ
రాముసనంబు నొచ్చువని ♦ రావణ చేయకు మన్యు వేఁడెదన్. 3౫౯

తా. రాక్షసరాజా! రామచంద్రమూర్తితో నీవు విరోధించితివా నీకోరికలు రాజ్యభోగములు, సుఖములు ప్రాణము వీటిలో నొక్కటియు నీకు మిగులదు. కాబట్టి నీకింకను కొంతకాలమాసుఖపడఁగోరిక యేమైన నుండెనా రాముచంద్ర మూర్తి మనస్సు నొచ్చుకొనునపనిచేయకుము, నిన్ను నేను ప్రార్థించెదను.

చ. చనుమా పురంబు, ధర్మహిత ♦ సత్యము లైన విభీషణాదులం
గనుము సభక్, నుడి దలఁచు ♦ కార్యమునందు గుణాగుణంబులన్
వినుము, బలాబలంబులను ♦ వెండియు స్వాన్యబలప్రమాణ మొ
య్యన మది నిశ్చయింపుము, హిం ♦ తాహిత మెంచి యొనర్పు కార్యమున్.

తా. నీవు లంకకుఁ బొమ్ము. అందు ధర్మబుద్ధి గలిగి నీ మేలుగోరు విభీషణుఁడు మొదలగువారిని రహస్యముగానైనను సభయందుఁ జూడుము. నీ పనులలోనున్న కార్యమునందు గుణమెంతో యగుణమెంతో వారు చెప్పఁగా వినుము. వానిలో నేది బలమో యేది దుర్బలమో మఱియు నీబలమెంతో రాముని బలమెంతో నిశ్చయింపుము. ఆవల నిది మనకుమేలు ఇది కీడు అని యెంచి కార్యము చేయుము.

కం. నాకుం దోఁచిన యది యిది ఘనకోసలరాజపుత్రు ♦ నాహవమందున్
నీకు నెతీగాదు డాయఁగ, జేసెను నాబుద్ధి నీకుఁ ♦ జెఱఁగు శుభంబుల్. 3౫౧

ఆహవమందున్ = యుద్ధమునందు, నెతీగాదు = నీతిగాదు, క్రమముగాదు.

తా. నాకుఁదోఁచినది నేను జెప్పెదను. రామచంద్రుని నీవు యుద్ధరంగమున సమీపింపఁగలదు. నాబుద్ధి నీకు మేలు కలుగును.

—♦ { 3౫-వ సర్గము. మారీచుఁడు రావణునితో శ్రీరాముచేఁ దాను బడినపాట్లు దెలుపుట. } ♦—

సీ. విసుఁ యుష్ణ దశకంఠ ♦ వివులాతలం బెల్ల, వేయిగణంబులు ♦ వివులబలము
దాలిచి పర్వతో ♦ త్తాలరూపంబున, నీలజీమూతగ ♦ న్నిభశరీర

కాంతితో సంతప్త ♦ కాంచనకుండల,ధారి నై పరిఘాయు ♦ ధంబుఁ బూని
లోకంబు భీతిమై ♦ నాకలపా టొంద, దండకాటవిఁ దపో ♦ ధనుల మాంస

తే. ములను మెక్కుచుఁ దిరుగఁగ ♦ మునివరుండు
గాధిజుఁడు భీతి దశరథుఁ ♦ గాంచి యిట్లు
భయము ఘటియిల్లె మారీచు ♦ వలన నాకు
రామభద్రునిఁ బనుపవే ♦ క్రతువు గావ. ౪౯-౭

విపులాతలంబు = భూప్రదేశము, విపుల = విస్తారము, పర్వతోత్తాలరూపం బునన్ = కొండవలె నెత్తైనయాకారముగలిగి, నీలజీమూతసన్నిభ = నల్లనిమేఘ ముతో సమానమైన శరీరకాంతితో, సంతప్తకాంచనకుండలధారినై = పుటము వేయఁబడిన బంగారుకుండలముల ధరించినవాఁడనై, పరిఘాయుధంబు = ఇనుపకట్ల గుదియ యను ఆయుధమును, క్రతువు = యజ్ఞము.

తా. దశగ్రీవా! వినుము. నేను వేయి యేనుఁగుల విస్తారబలముగలవాఁడనై పర్వతమువలె నెత్తైన యాకారము ధరించి కాఱుమొగిలువంటి దేహకాంతితో నవ రంజి బంగారుకుండలములతో గుదియఁ జేతఁ బట్టుకొని నన్నుఁ జూచి భూతము లన్నియు భయమున వ్యాకులపడుచుండ, మునులమాంసముఁ దినుచు భూప్రదేశ మంతయుఁ దిరుగుచుండ విశ్వామిత్రమును భయపడి దశరథరాజును జూచి రాజేంద్రా! మారీచునివలన నాకు భయము సంభవించెను. నాయజ్ఞము రక్షింప రామభద్రుని బంపుమా యని వేఁడెను.

చ. అనవుడుఁ గౌశికోక్తులకు ♦ నా నరపాలకుఁ డిట్లనుం దపో
ధన వసివాఁడు రాఘవుఁడు ♦ ద్వాదశవత్సరుఁ డస్త్రకౌశలం
బును గలుగండు కావునఁ బ♦మూసహితంబుగ నేను వచ్చి యీ
డనుజులఁ ద్రుంచి మీకును ని♦తాంతము సంతస మారఁ జేసెదన్. ౪౯-౩

కౌశికోక్తులకున్ = విశ్వామిత్రుమాటలకు, ద్వాదశవత్సరుఁడు = పండ్రెండేండ్లవాఁడు, అస్త్రకౌశలంబును = అస్త్రప్రయోగములందు నేర్పు, కలుగండు = కలిగినవాఁడుకాఁడు, చమూసహితంబుగన్ = సేనతోడ, నితాంతము = మిక్కిలి సంతసము = సంతోషము.

తా. ఆవిశ్వామిత్రుఁడు చెప్పినమాటలు విని దశరథుఁ డిట్లనియె. మునీశ్వరా! రామచంద్రుఁడు వసిబాలుఁడు. పండ్రెండేండ్లవాఁడు. అస్త్రవిద్యయందు నేర్పరి గాఁడు. కావున సేనతోడ నేనే వచ్చి యారాక్షసులఁ జంపి మీకు మిక్కిలి సంతో షము గలిగించెదను.

ఇచ్చట విశ్వామిత్రయాగసంరక్షణకాలమునకు రామచంద్రమూర్తి పండ్రెండేండ్లవాడని కంఠోక్తిగ నున్నది. కావున బాలకాండమందుఁ జెప్పిన ఊన షోడశాబ్దుఁడనుటకు పండ్రెండేండ్లవాఁడని యర్థము గ్రహించుటయె సమంజసము. ఇది రావణు బెదరించుటకై తక్కువవయస్సును జెప్పెనని తీర్థీయము. రాముని విషయమై చెప్పిన తక్కిన మాటలకు భయపడని రావణుఁడు పండ్రెండేండ్లవాఁడనఁగానే భయపడునని మారీచుఁడు తెలఁచెఁగాఁబోలు. అట్లు బెదరించుఁ జెప్పెనేని మఱింత భయపెట్టుటకై యెనిమిదేండ్లవాఁడనియే చెప్పియుండును ఈ పయోవిచారము మఱియొకచోటఁ జేయఁబడును.

శా. ఆమాటల్విని కౌశికుం డనియె రాజా! రాముఁ డొక్కండు గా
కామాంసాశనపర్యనీం దలపడం గాఁ జాలఁ డివ్వండు, స్వ
ర్గామస్తోమము నీపు గాచుట ప్రసిద్ధంబే కదా సైన్యముల్
నీమం బారఁగ నుండనిమ్మనుచుఁ శ్రీరాముఁ గొంపోయెడన్. ౩౫-౮

మాంసాశనపర్యంతం = రాక్షసశ్రేష్ఠుని, తలపడంగాఁ = ఎదిరింపఁగా, స్వర్గామస్తోమము = దేవతాసమూహమును.

తా. ఆ దశరథమాటలు విని విశ్వామిత్రుఁ డిట్లనియెను. రాజా! మా రాక్షసుని నెదిరింపఁగలవాఁడు రాముఁడుదప్ప మఱియొకఁడు లేఁడు. నీ విదివఱకు దేవతలను రక్షించుట జగత్ప్రసిద్ధమేకదా. నీ సేన లచటికివచ్చి రాక్షసులచే నిష్కారణముగఁ జావనేల? ఇండే సుఖంబుండనిమ్ము. శ్రీరాముని దీసికొనిపోయెదను

కం. బాలుండయ్యును నాతఁడు, చాలుఁ గ రాక్షసుల నొంపఁగమధిక తేజో
లాలితుఁ డగుటకును నీకుం, జాలశుభంబులు ఘటిల్లుఁ జెల్మిం బెంచఁగ్రదా. ౩౫-౯

తా. శ్రీరామచంద్రమూర్తి పిల్లవాఁడైనను రాక్షసుల జంప సమర్థుఁడు. అంత యధికమైన తేజస్సు గలవాఁడు. నీవు రామచంద్రుని నామెట బంపితివా నీకు మిక్కిలి శుభములు గలుగును.

కం. అనుచుఁ రాముని దోడ్కొని, చని విశ్వామిత్రమౌనిసంతోషమునఁ
దన యాశ్రమమున దండకఁ, బనివూనెఁ సవమునకును వనదేశమునఁ. ౩౫-౧౦

సవమునకుఁ = యజ్ఞమునకు.

తా. అనిచెప్పి రామచంద్రమూర్తిని దనవెంటఁ దీసికొని సంతోషముతో దండకలోఁ తన యాశ్రమమునకుఁ బోయి యా వనములో యజ్ఞముచేయ నారంభించెను.

ఉ. ఆయెడఁ రాముఁ డేకవసనాంచితుఁ డై, శిఖి యై, సరోజప
త్రాయతనేత్రుఁ డై, మెఱయు హాటకమాలిక లీల వ్రేలఁగా
శ్రీయుతమూర్తి యై, ముఖము చెల్వముచందముఁ జాటుచుండ లే
బ్రాయము, విల్లు మీటుచును స్వద్యుతిఁ గాన వెలుంగఁజేయుచున్. ౪౯-౭

ఏకవసనాంచితుఁడై = ఒంటిగుడ్డ గలవాఁడై, శిఖియై = శిఖ (జులుపాలు) గలవాఁడై, సరోజపత్రాయతనేత్రుఁడై = ఉదయమున తామరకొలనులోఁ బూచిన తామర రేకులవలె విశాలములైన నేత్రములుగలవాఁడై, హాటకమాలిక = బాల్యమున ధరింపఁ బులిగోళ్ళు మొదలగునవి కూర్చిచేసిన బంగారు సరము, శ్రీయుతమూర్తియై = లక్ష్మీదేవితోఁగూడిన యాకారము గలవాఁడై, శోభతోఁగూడిన యాకారముగలవాఁడై, ముఖము చెల్వముచందము = ముఖముయొక్క యుదముయొక్క విధము = మీసకట్టులేని ముఖము, లేఁబ్రాయము = లేఁత వయస్సు, స్వద్యుతిఁ = నెమలి మెడవంటి తన దేహకాంతితో.

తా. శ్రీరాముఁడు కాలమున బ్రహ్మచారిగావున నొంటిపట్టుము మొలకుఁ జుట్టుకొని జ్వాలలుగలిగి యుదయమునఁ దామరకొలనిలోఁ బూచిన తామరపుష్పము యొక్క విశాలములగు రేకులనంటి కన్నులు గలవాఁడై, పులిగోళ్ళు మొదలైనవి గ్రుచ్చిన బంగారుతీగ మెడలో వ్రేలాడుచుండ, మిగుల శోభతోఁగూడిన దేహము గలవాఁడై, మీసకట్టుకూడ నేర్పడని ముఖసౌందర్యము లేఁబ్రాయమును స్పష్టముగఁ దెలుపుచుండఁగా విల్లు తంత్రిమ్రోయించుచు నడిపించుతయు నెమలి మెడవంటి తన దేహకాంతిచే శ్యామారుణముగాఁ బ్రకాశింపఁజేయుచు.

క. పొడతెంచు బాలచంద్రుని, వడువున శోభిల్ల లబ్ధవరగర్వమునన్
గడువడిఁ జనుదెంచితి న, య్యెడకున్ సేభూధకాండియెసక మెసంగన్. ౪౯-౮

పొడతెంచు = ఉదయించు, వడువునన్ = విధమున.

తా. అట్టివాఁడయ్యు నుదయించు బాలచంద్రునివలె సౌమ్యుఁడై ప్రకాశించుచుండ వసువులు గలవను గర్వముచే మేఘకాంతి యతిశయించుచుండ విసవిస నచ్చటికి వచ్చితిని.

ఉదయించు బాలచంద్రుఁడనుటచే జన్మప్రభృతి శత్రుసిరిసనము సహజగుణముగాఁ గలవాఁడను భావము. బాలచంద్రుఁడనుటచే నుత్తరోత్తరాభివృద్ధి సూచితము. ఏకవసనాంచితుఁడనుటచేఁ గవచముకూడ తొడుగలేదని భావము.

చ. ఇటు చనుదెంచు నన్నుఁగని యింతియు భ్రాతయుఁ గాక చాపముల్
బటుగతి నెక్కుపెట్టఁ బసిబాలకుఁ డంచు ను పేక్షఁజేసి యా

జటిలుసివేషిచాయకు వె ♦ సం జనుడు స్నను' జిమ్మి రాముఁడుఁ
జటులశరంబునం బడఁగ ♦ సంద్రమునఁ శతయోజనంబులఁ. ౪౯

ఖిన్నుఁడు = కొంచెమైనను, భ్రాంతుఁడు=త త్తరిపడినవాఁడు, జటిలుని=జడిఁజ ధరించినవానియొక్క–మునియొక్క, వెసఁ = త్వరగా.

తా. ఇటువచ్చుచున్న నన్నుఁ జూచి రామచంద్రుఁడు కొంచెమైనను త త్తరపాటులేక విల్లెక్కుపెట్టి నిలిచియుండఁగాఁ బసిబాలుఁడు వీనిలో నేమి యలక్ష్యభావము తో విశ్వామిత్రుఁడు హోమముచేయు వేదియొద్దకుఁబోఁగా నొక తీవ్రమైన బాణముచే నూఱామడదూరమున సముద్రములోఁ బడునట్లు చిమ్మెను.

కం. ఊపిరితో నను విడుచుటఁ, గూపారమునందు మూర్ఛఁ ♦ గూలిరు నెంతో
సేపునకు దెలివిఁ గని బం, కాపురికిం జనితి నేఁడ ♦ గర్వం బూడ్చన్. ౬౦౦

కూపారమునందున్ = సముద్రమందు.

తా. చంపక నన్నుఁ బ్రాణములతో నదలిపఁజారిణమున మూర్ఛపోయి సముద్రములోఁబడియు నెంతో సేపునకు స్మృతిరాఁగా గర్వమును పాసి లంకకుఁ బోయితిని.

౬౦. బాలుఁడు నస్థిశాస్త్రుఁడు, గోలయె నన్నట్లు వఱిచెఁ ♦ గూలిచె సైన్యం
బాలమునకు నిపు డొత్తిన, నేలా వచియింప రాదు ♦ నీశ్వర! ఫలమున్. ౬౦౧

అస్థిశాస్త్రుఁడు = అస్త్రాభ్యాసము సరిగా లేనివాఁడు, గోల = మూర్ఖుఁడు, వఱిచెన్ = బాధించెను, ఆలమునకున్ = యుద్ధమునకు, ఇపుడు = ఈ వయస్సున, ఒత్తిన = దండొత్తిన,

తా. వసివాఁడు, అస్త్రవిద్య తెలియనివాఁడు, మూర్ఖుఁడు నగువాఁడే నన్నట్లు బాధించెను. సైన్యమంతయు ధ్వంసముచేసెను. ఇప్పు డాయన మంచివయస్సునందున్నవాఁడు. ఇప్పుడు నీవు యుద్ధమునకై దండొత్తితివా కలుగఁబోవుఫలము నేనేల చెప్పవలె? అనుభవించి నీవే తెలిసికొనఁగలవు.

ఉ. కావున రాముసిం జెనకఁ ♦ గార్యము గాదని నీ ప్రయత్నమున్
రావణ! యూహపఁగా వలసె ♦ రామునతోఁ బగ గొంటి వీనియున్
బోవదు రిత్త కయ్యదియు ♦ భూరితరాపద రాక్షసాళికిన్
నీవ ఘటించి నట్ల యగు ♦ నిక్కము సమ్ముము పంక్తికంధరా. ౬౦౨

తా. ఈ కారణముచేత రామచంద్రుని నీవు యుద్ధమం దెదిరించుట తగిన పనిగాదని నీ ప్రయత్నము నడ్డగింపవలసెను. రామచంద్రునితో విరోధించితివా యది యూరకపోదు. రాక్షససమూహమునకు నీవే గొప్పవిపత్తు కలిగించినవాఁడ వగుదువు. నిజము. రావణా! నామాట నమ్ముము.

ఉ. క్రీడలు సొంపు పెంపుఁ దన ♦ రి వఁగ నిం పగునట్టి సంబులన్
గూడి చరించు నీయసుర ♦ కోటికిఁ దాపసు కీడుఁ గూర్పఁగాఁ
జూడకు, ధర్మహార్మ్యతల ♦ సుందర సాధవితాన లంకయుం
బాడయి పోవఁ జూచెదవు ♦ మైథిలికై విను రాక్షసోత్తమా. ౬౦౩

ధర్మ = బంగారుమయమైన, హార్మ్యతల = ధనికుల మేడల ప్రదేశము గలదియు, సుందర సాధవితాన=అందమైన రాజగృహముల సముదాయము గలదియు, మైథిలికై = సీతాదేవికొఱకై.

తా. ఆటలును సంతోషాతిశయమును గలిగించు పండుగులందు సందఱుఁ గలసిమెలసి తిరుగు నీరాక్షసులకు నీవే సంతాపము ముప్పు గలుగఁజేయుఁ జూడకుము. బంగారు హార్మ్యములు, సుందరములగు రాజగృహములు గల లంక సీతాదేవికొఱకై పాడుపోవునాలోచన చేయుచున్నావు.

ఉ. పాపముఁ జేయు కెంతయును ♦ భావనరీతిఁ జరించు చుండియున్,
బాపులసంగతిం బరుల ♦ పాపములం జెడుఁ జూచి సజ్జనుఁ;
డాపద నొందుఁ బన్నగజ ♦ లాళయమందలిచేఁ బిండు, నీ
పాపమునన్ సుఖానుభవ ♦ భవ్యులఁ జూచెదు నేలపాలుగాన్. ౬౦౪

పాపనరీతిన్ = శుద్ధమైనవిధముగ, పన్నగజలాళయమందలి = పాముగల పడుగునందలి, చేఁబిండు = చేఁబలసమూహము, సుఖానుభవభవ్యులన్ = సుఖము ననుభవించు మంచిసడపడిగలవారిని.

తా. సత్పురుషుఁడు తా నేపాపముచేయక శుద్ధప్రవర్తనముగలవాఁడై యుండినను పాపులతో సహవాసము గలిగెనేని వారిపాపములచేఁ దానుగూడఁ జెడును. ఎట్లనెనవా! పాములుగల పడుగునందుండు చేప లెవరి కేపాపము గలిగింపకున్నను వానితోడినుండినకారణముచే వానిని జంపవచ్చినవారిచేతనో గరుత్మంతునిచేతనో తాము చచ్చును. ఆ విధముగ నీవు పాపముచేసి నీవు చెడుటయేగాక హాయిగా నిర్విచారముగా నేదోషములేక సుఖ మనుభవించువారినిగూడ నాశముచేయుఁ జూచుచున్నావు.

కం. ఏపాప మెఱుఁగకున్నను, నీపాపముకతన దివ్య ♦ నిరుపమమణిభూ
షాపటలదివ్యచందన, లేపనయుత రాక్షసావ ♦ లిం దెగఁ గనెదే. ౬౦౫

దివ్య = దేవతాసంబంధమైన, నిరుపమ = సమానములేని, మణిభూషాపటల = రత్నములుచెక్కిన యాభరణసమూహములతోను. దివ్యచందనలేపన = దివ్యమైన గంధపుఁబూఁతలతోను, యుత = కూడిన, రాక్షసావలిన్ = రాక్షస సమూహమును, తెగన్ = చావఁగా.

తా. తా మేపాపముచేయమి యటులుండఁ దెలియక యుండియును నీవు చేయు పాపముచే దివ్యరత్నభూషణములచే దివ్యగంధములపూఁతలచే సంతోషించు రాక్షసులను జావఁజేసెదవా ?

చ. అనిమొనఁ జావఁగా మిగిలినట్టినిశాచరు లాత్మదారలం
గానిము నీ వీడియో దెరలకుం బరువెత్తఁగ దిక్కుమాలి లం
కను గల కొంపలెల్ల శర కాండహుతాశనహేతిపాళిచే
తను దెగఁగాలి నీఱుగుటఁతప్పక మూఁచెదు నీవ రావణా. ౬౦౬

అనిమొన = యుద్ధముఖము నందు, దిక్కుమాలి=రక్షకులులేక, శర కాండ = బాణసమూహములనెను, హుతాశన = అగ్నిహోత్రుని యొక్క, హేతి = జ్వాలల - హేతిర్జ్వాలాయుధాగ్నిషు - నానా ॥ర॥ పాళిచే = సమూహమునచే, నీఱు = బూది.

తా. యుద్ధముఖమున రామచంద్రునిచేఁ జావఁగా మిగిలిన రాక్షసులు తమ భార్యలను దమ వెంటఁ దీసికొనియో లేక పదలిపెట్టియో దిక్కులవెంట రక్షకులు లేక పరువెత్తఁగా లంకయందుండు నిండ్లన్నియు బాణసమూహము లను నగ్నిజ్వాల లచేఁ గాలి బూదియయిపోవుట నీవే కన్నులార జూచెదవు.

కం. పరదార వలచుకంటెం, బరికింపఁగ వేఱె భూరిపాపము గలదే ?
సురవైరీ నీ భార్యలఁ, దరుణులు పదివేలు లేరె తర్కింపు మదిన్. ౬౦౭

పరదార = ఇతరునిభార్యను, వలచుకంటె = మోహించుటకంటె, పరికింపఁగ = ఎంతయాలోచించినను, ఇహమునఁజెడినఁ బరమండైన నీకు మేలు లేదు. మహాపాపముచేసినవానికి పరలోకసౌఖ్య మెట్లు వచ్చును ?

తా. ఇతరునిభార్యను మోహించుటకంటె గొప్పపాపము వేఱేదియైనఁ గలదా ! లేదు. నీవా భార్యలేనివాఁడవు కావు. పదివేలనుందిభార్యలు వయస్సున నుండువారు గలరు. వారితో నీ యిష్టముచొప్పున భోగింపవచ్చునుగదా. ఆపదతోఁ గూడిన సీతాసాంగత్య మేల కోరెదవు ? నీవే యాలోచింపుము. ఈ కార్యముచే నీవు నుభయలోకములఁ జెడెదవు.

ఉ. కమ్మ్ల స్వదారలోలుఁడవు ♦ కావుము నీదుకులంబు రాక్షసా
నెమ్మదిగా సురూప లగుఁనీ ప్రియభార్యలతోడఁ గూర్మి మి
త్రమ్ములతోడ సంకయుఁ జిరంబుగ సౌఖ్యము నందఁగోరితే
నెమ్మియి రామచంద్రునకుఁ జెగ్గొనరింపకు చాటి చెప్పితిన్. ౬౦౮

స్వదారలోలుఁడవు = నీ భార్యలయందు నాసక్తి గలవాఁడవు, కోరితే = కోరితివేని, ఎగ్గు = కీడు.

తా. నీ భార్యలతోడ యథేచ్ఛగా నీవు క్రీడింపుము. నీవంశము గ్రక్కింపుము. అందగత్తెలగు నీ భార్యలతో ప్రేమగల స్నేహితులతో సింకను దీర్ఘకాలము సుఖింప వలయునను కోరికయుండెనా రాముచంద్రునకుఁ గీడు గావింపకుము. స్పష్టముగాఁ జెప్పుచున్నాను. ఇది రహస్యవిషయము గాదు.

మాలిని వలదు వలదు సీతా ♦ వారిజాక్షిన్ గ్రహింపన్
జెలిమికలిమి నీకుం ♦ జెప్పెదం, గాదటంచున్
బలిమిసి గ్రహియింపన్ ♦ బంధుమిత్రాళితోడన్
గలపు కలసఁ గూలన్ ♦ త్వన్మనుశ్వానాథుచేతన్. ౬౦౯

తా రావణా ! సీతాదేవిని నీవు హరింపవలదు వలదు. నే నీమాట నీమీఁద నాకుఁగల ప్రేమచే నీ హితముగోరి చెప్పుచున్నాను. నామాట వినక బలాత్కారముగ సీతను గ్రహించితివా బంధువులతో మిత్రులతో యుద్ధమునందు రాముచేఁ జావఁగలవు.

మాలిని = న నమయ య గణంబుల్. తొమ్మిదింట యతి.

{ 3౯-వ సర్గము. మారీచుఁడు రావణునితోఁ దాను రాముని భారి
బడి తప్పించుకొన్నవిధమును జెల్పుట. }

శా. ఎట్టట్టో విడిపించె నన్నవుడు ధాత్రీశుండు సంగ్రామసం
గట్టట్టాడక విన్మ చెప్పెదను దద్వృత్తంబు మూత్నంబు, నే
ట్టుల్ గ్రుక్కియు రాముచేఁ బడి యిదే యారణ్యవీథిన్ బడిన్
దిట్టల్ దైత్యులు జింకగూఁపుల నే తే నద్ధ తే నద్ధకిన్. ౬౧౦

ధాత్రీశుండు = రామచంద్రుఁడు, ఇట్టట్టాడక = అడ్డమాటలు చెప్పక, మూత్నంబు = త్రోత్తది, బడిన్ = నా వెంబడి, ఉద్ధతిన్ = గర్వముచే, ఎట్టో + ఎట్టో = ఎట్టట్టో, అపుడు = విశ్వామిత్రయాగరక్షణకాలమున.

తా. విశ్వామిత్రయాగరక్షణకాలమందు రామచంద్రుఁడు యుద్ధరంగమున నన్ను నూపిరితో విడిచెనుగాని యందఱను జంపినవాఁడు నన్నొక్కని నెట్లు విడిపించెనో యేల విడిపించెనో నే నెఱుఁగను. బ్రదికియుండుటమాత్రము మెఱుఁగుదును. ఇది ప్రాతిపృత్తాంతము. త్రోత్తగా నటీపల జరిగినది చెప్పెద అడ్డమాటలు చెప్పక సావధానచిత్తుఁడవై వినుము. ఆ ప్రకారము రాముఁడు చేఁ దెబ్బతిని దండకారణ్యమందే నా వెంబడి యిద్దఱు రాక్షసులు దిట్టలైనను గలవారు జింకగూపములతో రాఁగా నేను గర్వించినవాఁడనై.

తే. దీప్తజిహ్వాయుఁ బెనుమేను ♦ దీర్ఘదంష్ట్ర
లనరు ఘోరమృగంబయి ♦ యగ్నిహోత్ర
గృహములను దీర్థములఁ జైత్య ♦ వృక్షములను
గ్రమ్మరితి మాంసభోజి నై ♦ క్రూరమతిని. ౬౧౧

దీప్తజిహ్వ = మండుచున్నట్లుండు నెఱ్ఱనినాలుకయు, పెనుమేను = పెద్ద దేహము, దీర్ఘదంష్ట్ర = నిడివియగు కోఱలు, ఘోరమృగంబు = భయంకర మయిన జంతువు, చైత్యవృక్షములన్ = రచ్చమ్రాకులను

తా. ఇతరులను హింసించి తినుటకుఁ గావలసిన మండుచున్న దానివలెనుండు నాలుక, పెద్దదేహము, నిడుపాటికోఱలు గల భయంకర మృగమై, అగ్న్యాశ్రమంబులందలి యగ్నిహోత్రములందును, తీర్థములందును, రచ్చమ్రాకులందును, మాంసమును దినువాఁడనై, క్రూరమైన మనస్సుతో సంచరించితిని.

తే. దండకారణ్యతాపస ♦ కాండములను
గూల నడిచియు రుధిరంబుఁ ♦ గ్రోలి వారి
మాంసములు మిక్కుచు సధర్మ ♦ మార్గపరత
నోడలు దెలియక మత్తెక్కి ♦ యొక్కనాఁడు. ౬౧౨

రుధిరము = నెత్తురు, అధర్మమార్గపరతన్ = అధర్మమార్గమందలి యాసక్తిచే, ఒడలు = దేహము, మత్తు = మదము.

తా. దండకారణ్యమందుండు తపస్సుల సమూహములను బడఁదన్ని వారి నెత్తురు త్రావుచు వారిమాంసమును దినుచు అధర్మమార్గమందలి యాసక్తిచే దేహము తెలియక మదించి యొకానొకదినమునందు.

సీ. తాపసవేషంబుఁ ♦ దాల్చి మితాహార,యుక్తి భూతావనా ♦ సక్తిగల్గు
రామభద్రుఁడు మహా ♦ వ్రత ధరాకన్యయు, మిత్రతేజుండు సౌ ♦ మిత్రి యుండు
చక్కటికిని బోయి ♦ చిక్కెరా మునియని, పూర్వవైరంబును ♦ బుద్ధిఁ దలఁచి
వాఁడికొమ్ములు నంచి ♦ వేఁడిమి దీపింప, బుద్ధిహీనుఁడ నై ♦ పొడుపఁ బోవఁ

తే. జూప మెక్కిడి నాయున్న ♦ చాయఁ జూచి, గరుడమారుతసిస్వన ♦ కలితవజ్ర
సన్నిభాశుగముల మూఁటి ♦ సరిగ విడువ, నుతికిఁదిని వాని వేగంబు ♦ నెఱుఁగుకతన.

మితాహారయుక్తి = మితముగా నాహారమును దీసికొనువాఁడై, భూత + ఆవన + ఆసక్తి = ప్రాణులను రక్షింపఁ గోరికగలిగి, మహావ్రత = పరమపతివ్రత, మిత్రతేజుండు = సూర్యునివంటి తేజస్సుగలవాఁడు, చక్కటికిని = ప్రదేశమునకు,

గరుడమారుతస్వన = గరుడునియొక్కయు గాలియొక్కయు ధ్వనితో, కలిత = కూడిన, వజ్రసన్నిభ = వజ్రముతోసమానమైన, ఆశుగములన్ = బాణములను.

తా. తపసివేషము ధరించి నిరాహారము గొనుచు ప్రాణికోటుల రక్షింపఁ గోరికగల రామచంద్రుఁడును, పరమపతివ్రతయగు సీతాదేవియు, సూర్యకాంతి వంటి కాంతిగల లక్ష్మణుఁడును, నొకచో నుండఁగా నక్కడికిఁ బోయి చిక్కిరాముసిళ్వరుఁ డని పూర్వవైరంబుఁ దలఁచి పదునగుకొమ్ములు వంచి వేడిమి పర్జ్వరిల్ల తెక్కినయందఱు తపస్వులవలె హింసాపరుఁడుకాఁడు కావున మనల నేమి చేయఁ డని బుద్ధిలేనివాఁడనై తలఁచి రామచంద్రుని బొడువఁబోయితిని. ఆయన నావంకఁజూచి చాపమెక్కుపెట్టి గరుడుఁడు గాలి జీవ్వున బోవు నవ్వు డెల్లుశబ్దమునో యట్టిశబ్దముగల వజ్రమువంటి మూఁడుబాణములను విడిచెను. ఆ బాణవేగముదెబ్బ తెలిసినవాఁడనగుట నాయన బాణము సంధించిసంధింపకముందే పరువెత్తితిని.

కం. కావున నే బ్రతికితి నా,తోవచ్చినవారు వాఁడి ♦ తూపులు దాఁకన్
బోవిడిచిరి ప్రాణంబుల, నేవానికి వశము రాము ♦ నెదిరియు బ్రదుకన్. ౬౧౮

తా. రామచంద్రబాణములు వెనుకనుండి తాఁకవు. కావున నేను బ్రతికితిని. నాతోడ నచ్చినవారిద్ద ఱాబాణములు దవిలి చచ్చిరి. రామచంద్రు నెదిరించియు బ్రతుక నెవరికి సాధ్యము.

చ. విదితబలాఢ్యుఁ డైన రఘు ♦ వీరునిభారికిఁ దప్పి యెట్టిటో
బ్రదికితి నాఁటఁగోలె నిట ♦ రాఘవనాయక! సన్న్యసించి ని
ర్మదమున యోగయుక్తి ముని ♦ మాడ్కిఁ జరించుచు నున్నవాఁడ, నా
హృదయము పాటు నే మనుదు ♦ శ్రీరఘురాముని సంస్మరించినన్. ౬౧౯

విదితబలాఢ్యుఁడు = ప్రసిద్ధికెక్కిన బలసంపదగలవాఁడు, ఎట్టిటో = ఏ విధముగనో, అతి కష్టమునఁబై, నాఁటఁగోలె = ఆ దినము మొదలు, ఇట = ఈ యాశ్రమమందు, నిర్మదమునన్ = మదము లేమిచే.

తా. ప్రసిద్ధబలసంపదగల రామచంద్రునిభారిఁబడి తప్పించుకొని యెట్టిటో బ్రతికి యిఁక మొదలాడినఁ జంపు నను భయముచే నా దినము మొదలుకొని యీ ప్రదేశమందు గర్వహీనుఁడనై యోగాభ్యాసముచేయుచు, మునివలె నున్నాఁడను. ఆ శ్రీరాముని మనస్సునఁ దలఁచితినా నా హృదయము పడెడుపాటు నేనేమని చెప్పుదును.

కం. భూరిధనుస్సు మృగాజిన,చీరంబులు దాల్చి చెట్టు ♦ చెట్టున దశకం
ఠా! రాముఁడు గనఁబడెడి న,నారతముం బాశహస్తుఁ ♦డగు యము పోల్కన్.

భూరిధనుస్సు = గొప్పవిల్లు, మృగాజినచీరంబులు = జింకచర్మము నార చీరలు, అనారతము = ఎల్లప్పుడు.

తా. పెద్ద విల్లు పట్టుకొని నారచీరలు జింకచర్మము ధరించి రావణా చెట్టు చెట్టుసంచు నెల్లవేళలఁ జూచినప్పుడంతయు పాశము ధరించిన యమునివలె గాన వచ్చుచున్నాఁడు.

ఈ. రాములు వేనవేలుగను ♦ రావణ! తోఁచెద రెల్లవేళలన్
రామమయంబుగాఁగ విపి ♦ నంబు నసుస్థము గోచరించెడిన్
రాముఁడు లేనిపట్టులను ♦ రాముఁడ కన్పడు, స్వప్నమందునున్
రామునిఁ గాంచి బొబ్బరిలి ♦ రాత్రుల నిద్దుర లేక కుందుదున్. ౬౧౭

విపినము = అడవి, గోచరించెడిన్ = కానవచ్చుచున్నది, బొబ్బరిలి = బొబ్బలుపెట్టి.

తా. రాముఁడు చెట్లమీఁదనెక్కి కూర్చుండి నీకఁ గానవచ్చెనందువేమో, అట్లుగాదు, ఒక్కచోట నొకరాముఁడు కనఁబడిన నీ యూహా సరియనవచ్చును. ఎల్లవేళల వేనవేలుగ రామచంద్రమూర్తులు గానవచ్చుచుందురు. అడవి యంతయు రామమయముగాఁ గానవచ్చుచున్నది. ఇంద్రజాలమునిదవేమో! రాముఁడు లేని దూరపుఁ బ్రదేశములం దుందమని పోయిన నచ్చటను రాముఁడే కానవచ్చు చున్నాఁడు. పగటనేకాదు, రాత్రికన్నులు మూసికొనినను, రాముఁడు కనఁబడఁగా బొబ్బలుపెట్టి లేతును. ఆ కారణమున నిద్దుర యనునది లేక కన్నులు మూసినను రాముఁడే కానవచ్చును. నే నేమి చేయుదును? (భాగవత దశమస్కంధము ౮౫-౮౭ ని ప. చూచునది.)

క. రామునిపే రన విబుధవి, రామా! వేఱు చెప్పనేల♦రత్నము రథముల్
రామ లని రాదిశబ్దస్తోమము చెవిఁబడిన మనము ♦సుడివడు భీతిన్. ౬౧౮

విబుధవిరామా = దేవతల నంతమొందించువాఁడా.

తా. రాముని జూచి భయపడుట యటుండనీ, రాముని పేరనిన భయపడు చున్నాను. రాముని పేరేగాదు. రత్నము, రథము, రామ లని యిట్టి రకారము మొదలఁగల శబ్దములు విన్నను రెండవయక్షరము వచ్చునేమో రాముఁడే వచ్చె నేమో యని మనస్సు కలవరపడుచున్నది.

చ. వలవదు నీకు రాముఁడెడ♦వైరము, యుద్ధమునందు నమ్మహా
బలు నెనయంగ లేవు, రఘు♦వర్యువరాక్రమ మే నెఱుంగుదుం
బలి సముచిన్ వధింపఁగ స♦మర్థుఁడు, శక్తుఁడ వేని నీవ య
చ్చలమునఁ బోరు, కానియెడ♦స్థైరణ సేయుము బంధుశాన్యతిన్. ౬౧౯

బంధుతా = బంధుసమూహములయొక్క, మృతిం = మరణమును, ఈ - 'తా' (తల్) సమూహార్థంబున గ్రామ, జన, బంధు, సహాయ, గజ శబ్దములకుం బరముగఁ జేర్చఁబడును.

తా. రావణా ! రామచంద్రునందు నీవు వైరిబుద్ధి విడువుము. యుద్ధమునందు నీ వాయనకు సమానుఁడవుకావు. నీకన్ శక్తి నాకుఁ దెలియును. ఆయనకన్ శక్తి నాకుఁ దెలియును. ఆయన బలి సముచులన్నైనను వధింపఁగల శక్తిసంపన్నుఁడు. నీకు శక్తి యుండెనా నీవే పోయి యుగ్రహముతో యుద్ధముసేయుము; బలము లేదాయెనా యయినదయినది ఏమి చేయనచ్చునని బంధువుల మరణము సహించి యూరకుండుము. మీ యిరువురనడుమ నా ప్రాణమేల తీయ నాలోచించెదవు ? ఆ రెంటిలో నొకటిచేయి మంతియకాని దొంగతనము చేయకుము.

క. నే పసుధఁ గొన్నిదినములు, జీవించుట యిష్టమేని ♦ చెప్పకు మయ్యా
రావణ ! నాతో నా సీతా,విభుకథఁ జాలుఁ జాలుఁ♦దలపై వచ్చున్. ౬౨౦

తా. ఇంకను నేను గొన్ని దినములు బ్రదికి భూమిపైనుండుట నీకిష్ట మయినా, యీ సీతాపతికథ నాతోఁ జెప్పకుము. అది నా తలపోవుచని యగును.

ఉ. పెక్కురుసాధువుల్ జగతిఁ ♦ బెద్దయు ధర్మరతాత్ములయ్యునుం
దక్కినవారిదోషమునఁ ♦ దారు నశించెద, రట్లు నేను నీ
మ్రొక్కడిసీతలం జెడుట ♦ రూఢియ, నీబడి రాను నేను, నీ
యిక్కృతి నీకభీష్టమగు ♦ వృత్తిఁ జరింపుము, నన్ను వీడుమీ. ౬౨౧

తా. అనేకులు సాధువులు దామును మిగుల ధర్మాత్ములయినను, నితరుల దోషమునఁ దాము నశింతురు. అట్లే నేను నీవు మతిమాలిచేయు కార్యములచేఁ జెడుగలను. ఇది నిజము. నీవెంట నేను రాను. ఈ కార్యమందు నీయిష్టమువచ్చిన చొప్పున చేసికొనుము. నన్ను విడిలిపెట్టుము.

క. రాముఁడు నిస్తులసత్త్వో,ద్దాముఁడు పటుతేజఁ డధిక ♦ దర్పస్థైర్య
శ్లేముఁడు రాక్షసలోకవి, రాముఁడు గా నేల నీకు ♦ రావణ చలువన్. ౬౨౨

నిస్తుల = అసమానమైన, సత్త్వ = బలముచే, ఉద్దాముఁడు = గొప్పవాఁడు, అధిక = విశేషమైన, దర్పస్థైర్యశ్లేముఁడు = గర్వము, మనోధార్ఢ్యము, శరీర బలము గలవాఁడు, రాక్షసలోక విరాముఁడు = రాక్షసప్రపంచమును నాశము చేసినవాఁడు.

తా. రామచంద్రమూర్తి యసమాన బలాతిశయము గలవాఁడు. దృఢమైన

తేజస్సుగలవాడు. అధికమగు గర్వము, మనోదార్ఢ్యము, శరీరబలము గలవాడు, ఇట్టివానిని రాక్షసజననాశకుడుగా నేల చేసెదవు.

ఉ. హామికతోడ నా దశరథాత్మజులన్ మన చుప్పనాతి దా
నే మని డాసి? నంతఁ జనకీను మెయిం బెరఁ బీచె నాఖరున్
స్తోమముతోడ వాఁడు చనిదొమ్మి యొనర్చి గతించె రాముచే,
రాముఁడు చేసినట్టి యప రాధ మ దేదియొ పల్కు రావణా. ౬-93

కారణములేక శూర్పణఖ ముక్కు చెవులు గోసెనన్న మాటకుఁ బ్రత్యుత్తరమిచ్చుచున్నాఁడు.

హామికతోడన్ = గర్వముతోడ, పెరఁబీచెన్ = పురికొలిపెను, దొమ్మి = యుద్ధము.

తా. అడవులలో వారంతట వా రొక చూర్ణభయము కల్పించుకొని యొకరి పేరు ప్రస్తావన లేక యుండఁగా మన శూర్పణఖ పొగరుఁబోతుతనముచే నేమని వారిని బెదరింపఁ బోయెను. అంతతోఁ బోక ఖరాదులను యుద్ధమునకుఁ బురికొలిపెను. వారు గుంపుగాఁ బోయి యుద్ధముచేసిరి. రాముచేఁ జచ్చిరి. ఇందు రామచంద్రమూర్తి చేసిన నేరమేమో చెప్పుము.

కం. చుట్టముల హితముఁ గోరుచుఁ, బట్టుగ నాయాడుమేలుపలుకులు చేఁదై
తిట్టిన రాముని చే నని, గిట్టెదు సహబంధుమిత్రకీర్తిగ ననినన్. ౬-94

తా. బంధువుల మేలుగోరి పట్టునని గట్టిగ నే చెప్పినమాటలు నీకుఁ జేఁదై తోఁచెనా బంధువులతోఁ స్నేహితులతోఁ కీర్తితోఁ యుద్ధమందుఁ జచ్చెదవు.

౯౦-వ సర్గము.

కం. యుక్తంబు శ్రమము నగుతె,శ్రూక్తిని గొనఁడయ్యె దనకుఁ శుభమని మరణా
సక్తుం డౌషధములను విరక్తిని గ్రహియింపనట్లు రావణుఁ డాత్మన్. ౬-95

యుక్తంబు = న్యాయ్యమైనది, శ్రమము = పనిచేయుటకుఁ దగినది, తత్ = ఆ మారీచుని, నూక్తిని = హితవాక్యములను, మరణాసక్తుఁడు = చావఁగోరువాఁడు, విరక్తిని = వైరాగ్యముచే, చచ్చినఁ జచ్చెదను బ్రతికిన బ్రతికెద ననుభావముతో.

తా. న్యాయముతోఁగూడినది కార్యసాధనమునకు నుపయోగించునది యగు మారీచు హితవాక్యమును చావఁగోరెడివాఁడు వైరాగ్యముచే మందు తీసికొనినట్లు గ్రహింపఁబడయ్యెను.

{ రావణుఁడు మారీచునిఁ బరుషంబు లాడి బలాత్కరించి తోడుపడ నంగీకరింపఁ జేయుట. }

క. ఈచొప్పున నయహితవా,చాచతురత బోధ సేయఁగచి వాగ్రణి మా
రీచు విధిచోదితుఁడు త్రి,రాచరపతి పరుషగతిఁ బరా నిట్లనియెన్. ౬౮-౩

నయహితవాచాచతురత = న్యాయము హితముతోఁ గూడి వాక్యనిపుణత్వముచే - బోధించు మంత్రిశ్రేష్ఠుఁడయిన మారీచునిఁ జూచి, విధిచోదితుఁడు = దైవముచేఁ బ్రేరేపింపఁబడినవాఁడు, త్రిరాచరపతి = రాత్రియందుఁ దిరుగు రాక్షసులను, పతి = పాలించువాఁడు, పరుషగతిన్ = కఠినమైన మాటలతోఁ.

తా. ఈ విధముగ నీతియుక్తమై హితమైన మాటలను, మాటల నేర్పు కొలఁది బోధించు మంత్రిశ్రేష్ఠుఁడైన మారీచునిఁ జూచి రావణుఁడు నిష్ఠుర వాక్యములతోఁ నిట్లనెను.

శా. మారీచా! నిను నెవ్వఁ డీ కథల సంభాషింపఁగా గోరె? నో
రారం బ్రేలితి వేలరా చవుట బీజావాపమో నాఁగ వ్యా
హారంబుల్? మనుజుండు మార్కుఁడును భాపాత్ముండు రాముండు; నా
యీరాజన్య నిడాటపుంబనులు నీవా నేర్తు భేదింపఁగన్. ౬౮

ప్రేలితివి = వదరితివి, చవుటన్ = చవిటి నేలయందు, బీజావాపమో = విత్తనము నాటుటయో, వ్యాహారంబుల్ = మాటలు, నా = నాయొక్క, ఆరాజన్య = రాజయిన యీరాముని విషయమునఁ జేయు, పనులు = కార్యములు, సీతాహరణాదులు, భేదింపఁగన్ = నిలిపివేయుటకా.

నాలుగవపాదమున పూర్తయినది.

తా. నయమునఁ దన యిష్టప్రకారము చేయునేమో యని తండ్రి యని సంబోధించెను. నయము వ్యర్థ మనుకొని ప్రభువు మాటలాడినట్లు మాటలాడుచున్నాఁడు ఓరీ మారీచుఁడా? ని న్నెవఁడురా యీ కథలు చెప్పుమని యడిగెను. చవిటినేలయందు విత్తనములు చల్లినట్లు నోరెండి నేలరా వదరితివి. రాముఁడు మనుష్యుఁడు, మార్కుఁడు, పాపాత్ముఁడు, అట్టివాని సరిచేసికొని నేను యుద్ధము చేయఁ బోదునా? ఆ రాజు విషయమై నేను జేయు పనులను నివారింపఁజేయుటకు నీవా శక్తుఁడవు. నీచే నది యగునని తలఁచితివా.

ఇందు రాముఁడు మనుజుండు మార్కుఁడు పాపాత్ముఁడను రావణ వాక్యములు వాస్తవార్థమని తీర్మీయుమున వ్యాఖ్యలేదు. ఇందు రాముఁడు మనుజుఁడని రావణుఁడు చెప్పుటచే వానికి రాముఁడు మనుష్యుఁడను భావమేకాని విష్ణువను భావము లేదని తెలియనయ్యెడినది.

ఆ. ఆడుదాని మొఱుగు ♦ లాలించి రాజ్యంబుఁ, దల్లిఁ దండ్రి హితవి ♦ తానములను
విడిచి తత్క్షణంబ ♦ నడచు చరణ్యంబు,లందుఁ బొ౦చె నెంత ♦ మందుఁ డతఁడు.

తా. ఆడుదాని వ్యర్థ ప్రలాపములను విని రాజ్యమును దల్లిని దండ్రిని హిత సమూహమును వదలి తటాలున నడవులకు వచ్చినవాఁ డెంత బుద్ధిహీనుఁడుగా నుండవలెను. ఇట్టివాని నీ వొక గొప్పగాఁ జెప్పెదవే. నీవెంత బుద్ధిహీనుఁడవు?

కం. నీవ కన ఖరనిహంతకు, భూవరతనయునకుఁ బ్రాణ ♦ ములకుం బ్రియయౌ
శ్రీ వైదేహి గ్రహించెద, నీవశమా త్రిప్ప నాదు ♦ నిశ్చితబుద్ధిన్. ౬౨

తా. నీవే చూచుచుండఁగా నీ కన్నుల యెదుటనే ఖరునిఁ జంపిన రాము నకు నతని ప్రాణంబులకంటె ప్రియురాలగు సీతను పట్టితెచ్చెదను. నేను నిశ్చ యించిన దానిని త్రిప్పుటకు నీకు సాధ్యమా.

ఉ. వాసవుఁ డాదిగా విబుధ ♦ వర్గము లైన మదుద్యమంబులన్
వీసమునంతఁ ద్రిప్ప వన ♦ నీ వటరా ననుఁ జక్కఁదిద్దఁగా?
వాసి గుణంబు దోషము ను ♦ పాయ మపాయము చెప్ప మన్నఁ గా
దే సచివుండు చెప్పఁదగుఁ ♦ దెల్విగఁ గార్యవినిశ్చయంబునన్? ౬౩

వాసవుఁడు = ఇంద్రుఁడు, విబుధ వర్గములు = దేవతా సమూహములు, మత్ + ఉద్యమంబులన్ = నా ప్రయత్నములను, వీసమునంతన్ = వీసమంత యైనను, త్రిప్పవు = త్రిప్పఁజాలవు.

తా. ఇంద్రుఁడు మొదలగు దేవతాసమూహము లన్ని కలిసియైనను నా ప్రయత్నములందు నొక కొంచెమైనను త్రిప్పఁజాల వనఁగా నిఁక నీవా నన్ను దిద్దువాఁడవు. ఏమి నీ యహంకారము, కార్యము చేయువలయునా వని లేదా యని నిశ్చయించుటకై దీనియందు గుణమేమి దోషమేమి వీది యుపాయము ఎట్లు చేసిన నపాయము గలదు. అను విషయములను రాజడిగినప్పుడుకదా మంత్రి యగువాఁడు వానిని చెప్పవలయును.

కం. ఇది యెట్టని ప్రభు వడిగిన, బ్రదుకం గాంక్షించుమంత్రి ♦ బద్ధాంజలి యై
మదిఁ గలరీతి నణంకువ, విదితము సేయంగఁ దగును ♦ వెర వొనరంగన్. ౬౪

తా. ఈ కార్యము నెట్లు చేయవలయు నని రాజడిగినప్పుడు బ్రదుకుమీఁద నాశగల మంత్రి చేతులు జోడించుకొని వినయముతోఁ దన మనస్సునఁ గలది కదు పాయముగ విన్నవింపవలెను.

కం. హితమును మృదుపూర్వము న,ప్రతికూలము శుభము నైన ♦ వాక్యముచేతన్
బతికి వివరింపఁ దగు స,మ్మత మగుగతి మంత్రి వినయ ♦ మండనయుక్తిన్. ౬౫

తా. అదియైన నెట్లు చెప్పవలయును? ఆ చెప్పెడి మాట ప్రభువునకు మేలిచ్చునదిగ నుండవలెను. మెత్తని మాటలఁ జెప్పవలెను. పరుషముగఁ జెప్పరాదు. ప్రతికూలముగఁ జెప్పరాదు. అనుకూలించిన విధముగఁ జెప్పవలెను. శుభమైన వాక్కులచేత వినయమును నలంకారముగఁగలవాఁడై రాజునకు సమ్మతి మగు విధముగఁ జెప్పవలయును.

క. మానార్హుఁడైన నభూపతి, మానవివర్జితములైన ♦ మహితశుభోక్తుల్
వీనులఁ బెట్టఁడదెంతటి,మానిసి పచియించె నేని ♦ మారీచుండా. ౬౩

మానార్హుఁడు = గౌరవ యోగ్యుఁడు, మానవివర్జితములు = మానమంచే వదలిపెట్టఁబడినవి, మానిసి = మనుష్యుఁడు, మనుష్య శబ్దభవము, రాకాసి - రక్కసి శబ్దములవలె దీనికి నుభయ లింగముల నొక రూపమే.

తా. గౌరవ యోగ్యుఁడగు రాజు మానము విడిచిన మాట లవి యెంత శుభములైన వైనను ఎంతటి పెద్దమనుష్యుఁడు చెప్పినను చెవులఁ బెట్టఁడు. 'మారీచుఁడా, నీ తమ్ముఁ లందఱుఁ జచ్చిరఁ జావనీ. నీ చెల్లెలి ముక్కు చెవులు గోసిరఁ గోయనీ నా కేమి యని యూరిక యింటఁ గూర్చుండు' మనిన నవమానము సహించి మానము గోలుపోయి నీవు చెప్పితి వని యెట్లూరకుందును.

ఆ. వాసవాగ్నిసోమ ♦ భానుజవరుణుల, విక్రమాగ్న్యములును ♦ విపులసౌమ్య
దండములుఁ బ్రసన్న ♦ తయుఁ దాల్చుభూపతి, యెల్లవేళఁబూజ్యుఁ ♦ డింతెజమున.

వాసవ = ఇంద్రుని, అగ్ని = అగ్నిహోత్రుని, సోమ = చంద్రుని, భానుజ = యముని, వరుణ = వరుణుని, విక్రమము, వేడిమి, ఆహ్లాదకత్వము, దండము, ప్రసన్నత.

తా. రాజువాఁడు వాసవునివలె విక్రమము, అగ్నివలె, దీక్షత, చంద్రునివలె సంతోషకరత్వము, యమునివలె దండము, వరుణునివలెఁ బ్రసన్నత గల వాఁడై యాయా సమయంబుల నాయా వారిపట్ల నుపయోగించు చుండెనేని పూజ్యుఁడగును.

ఉ. నీవును ధర్మముం దెలియ ♦ నేరక కేవలమోహితుండ వై
యేవియొ కాఱు లాడితివు ♦ హీనమతీ! వసిపోంచి రాఁగ, ని
న్నీవిషయంబునుం దడిగె ♦ నెవ్వఁడు కీడును మేలు? నీకృతిన్
నీ వొనరింపు సాహ్య మని ♦ నే పచియింప నిఁకేల ప్రేలఁగన్? ౬౪

ధర్మము = ఇది మంత్రి ధర్మము. ఇది రాజ ధర్మము అని, మోహితుండవై = జ్ఞానహీనుఁడవై, కాఱులు = వ్యర్థపు మాటలు, హీనమతీ = బుద్ధి లేనివాఁడా, వసిపోంచి = ఒక కార్యము చేయుకొఱకు.

తా. బుద్ధిహీనుఁడా ! నే నొక కార్యము చేయుకొఱకు నీ సాహాయ్యము గోరి రాఁగా సచివధర్మ మిది యను తెలివిలేక నీ వేవియో యింతసేపు వసికిరాని మాట లన్ని నదరితివి. ఈ విషయమునఁ గీడు మేలు ని న్నెవఁడురా యడిగెను. నే నడుగలేదుగదా – ఈ కార్యమందు నీవు సాహాయ్యము చేయవలసినదని నే నడుగఁగా వాఁగెదవేల ?

సీ. వినుము నీసాయంటు♦విధము వచించెద, రజతబిందువులచే♦నమ్యమైన
బంగరుజింక వై♦రంగుగ రామాశ్రమమునొంత రామునిమహిళ యెదుటఁ
దిరుగుచుండుము నీదు♦తీరుఁ గనుంగొని, విస్మయపడుచును♦విభునితోడఁ
బద్మాయతాక్షి నిఁ♦బట్టి తెమ్మను సంత, దవ్వుగఁ గొనిపోయి♦దాశరథిని
తే. జానకీ ! లక్ష్మణా ! యని ♦ చావుకూఁత
రామవాక్యానురూపంబు ♦ గా మహీజ
వినఁగ వేయుము యద్దాన వికల ♦ యగుచు
మెలఁత రామునిఁ జూడ సౌ ♦ మిత్రిఁ బనుచు. ౬౩౬

సాయము = తోడుపాటు, సాహ్య శబ్దభవము, సాహాయ్య శబ్దభవ మని యైనఁ జెప్పవచ్చును.

రజత బిందువులచే = వెండిచుక్కలచే, మహిళ = స్త్రీ, రామవాక్యానురూపంబుగ = రామునివాక్యము ననుసరించి, మహీజ = సీత.

తా. నీవు నాకుఁ జేయవలసిన సాహాయ్యవిధము చెప్పెద వినుము. వెండిచుక్కలు గల బంగారుజింకపు గమ్మ్ము. రామాశ్రమమునొద్ద సీత కెదుట సంచరింపును. నీ విధముఁ జూచి నిజముగా నీవు జింకవని నమ్మి యాశ్చర్యవడి సీతాదేవి నిన్నుఁ బట్టుకొనిరమ్మని మగనిని బనుచును. నీ వా రాముని దూరముగఁ దీసికొనిపోయి యక్కడ జానకీ లక్ష్మణా యని చచ్చెడువారి కంఠధ్వనితో రాముని కంఠమువంటి కంఠముతో బిగ్గ నఱచుము. అది రాముని కంఠధ్వని యని సీత నమ్మి మనస్సు వికలముగాఁగా రామునిఁ జూడ లక్ష్మణుని బంపును.

కం. సౌమిత్రియు సౌహృదమున, రాముని నెమకంగఁ బోవు♦రాకొమరులు పో
రామునిరామ హరించెద, నామఘవుఁడు శచినిబోలె♦హాయిగ నేనన్. ౬౩౭

సౌహృద(య)మునన్ = అన్నయందుండు ప్రేమచే, నెమకంగన్ = వెదకుటకై, రాకొమరులు = రాజకుమారులు, పోన్ = పోఁగా, రామన్ = స్త్రీని, మఘవుఁడు = ఇంద్రుఁడు, శచిని = తనభార్య యగు పులోమజను.

తా. అన్నయందలి స్నేహముచే లక్ష్మణుఁడు రాముని వెదకుటకై పోవును. ఆ రాజకుమారు లిరువురు వెడలిపోఁగా రామునిభార్యను సీతను నింద్రుఁడు పులో

మునినొద్దనుండి శచిని హరించి తన భార్యగాఁ జేసికొన్నట్లు నేను హరించి భార్యగాఁ జేసికొని సుఖపడెదను. ఇంద్రుఁడు శచివలె నని చెప్పిన యువమానము రావణు దురుద్దేశమును స్పష్టపఱుచుచున్నది. రావణభక్తివరముగా నీ యువమానము తీర్థీయమున సమర్థింపఁబడలేదు. కావున రావణుఁడు దురుద్దేశముతోనే సీత నపహరించెనను స్పష్టము.

తే. ఇంతమాత్ర మొనర్చి నీ వేగవయ్యు, యిచ్చ మెయి నర్ధరాజ్యంబు నిచ్చువాఁడ
ముందు నీ వేగు కార్యసంపూర్తిపొంచు, నిన్ను వెనుకొందు రథమున నిర్జరారి.

తా. ఈమాత్రము సాహాయ్యము నీవు చేసి నీ యిష్టమువచ్చినట్లు పొమ్ము. నీకు నా రాజ్యములో సగ మిచ్చెదను. కార్యము పూర్తిచేయుకొఱకు నీవు ముందు పొమ్ము. నీవెంట నేను దేరిమీఁద వచ్చెదను.

కం. వంచించి రాము సీత గ్రహించి రణముమాట లేక యొగిదసుఖుఁడై
యించుక నీవున లంకకుఁ, గొంచెవుఁబని దీని నీవ్రతంబూర్పక యున్నన్. ౬౩

తా. రాముని మోసగించి సీతను హరించి యుద్ధమను మాట లేక సుఖముగాఁ గొంచెము నేపులో నింటికిఁ బోయెదను. నీవు దీనిని జేయుకపోయితివా.

ఉ. కూరుచువాఁడ మృత్యువును గొబ్బున, నీ కిది సమ్మతంబయేఁ
గోరిక సంఘటింపు, మటు గూడనటంచును బ్రేలెదే బలా
త్కారమునన్ ఘటించెదవు తెప్పదు, సెల్వని దెచ్చుకో, సుఖో
దారత నుందు రే బ్రదికి ధారిణిపప్రతికూలభాషణుల్ ? ౬౪

ధారిణిపప్రతికూలభాషణుల్ = రాజాజ్ఞ ధిక్కరించి మాటలాడువారు.

తా. నిన్ను శీఘ్రముగఁ జంపెదను. అటుగాక నేను జెప్పినది నీకు సమ్మత మాయెనా, నేను జెప్పినట్లు చేయుము. అటుగాదు నాకు సమ్మతము లేదని పల్కెదవా, నీచేతి బలవంతముగానైనఁ జేయించెదను, తెప్పదు. కావునఁ దెలివిని దెచ్చుకొమ్ము. రాజులకు విరోధించి మాటలాడువారు సుఖపడుదురా ?

కం. అట కేగ సందియము మృతి, యిటఁ బ్రేలుచునున్న ధ్రువము మృత్యువు నాచే
నటు మేలో యిటు మేలో, పటుమతి యోజించి కార్యపరుఁడవు కమ్మా. ౬౫

తా. నేను జెప్పినట్లు అక్కడికిఁ బోయితివా నీవు చచ్చుట సందేహము. ఒకవేళఁ దప్పించుకొనవచ్చును. ఇక్కడ నిట్టులే వదరుచుంటివా, నాచేత నీకుఁ జావు నిజము. అచ్చటికిఁ బోవుట మేలో యిచ్చటనే చచ్చుట మేలో యాలోచించి యేది తగిన కార్యమో యదిచేయుము.

—♦ ౪౧-వ సర్గము మారీచుఁడు రావణు నిందించుట. ♦—

కం. అని రాజశరణి ముద లిడ, విని మారీచుండు పరుష ♦ వికటోక్తుల న
ద్దనుజాధిపునకు ననియెం, గనఁగాఁ బ్రతికూల మైన ♦ గతి నీగతిగన్. ౬౪ ♦

రాజశరణిన్ = రాజువలె, ముదల = ఆజ్ఞ, పరుషవికటోక్తుల్ = కఠీనములు, వికటములు — విరుద్ధములు పరు మాటలను – రాజువలె సనటచే రాము చంద్రమూర్తితో నెపుడు విరోధించెనో యపుడే వాని రాజత్వము పోయిన దని మున్యాశయము. కావున రాజులు చెప్ప యోగ్యముగు దాని వీడు చెప్పినాఁడు. కాని నీని కిట్లు చెప్ప యోగ్యత తప్పినది. లేక మీఁదఁజెక్కినట్లు లొద్దత్వము గల వాఁడై యని చెప్పవచ్చును. కావున మారీచుఁడు ధిక్కరించి రాజను గౌరవ మెంచక మాటలాడెను.

తా. అని రాజువలె నాజ్ఞాపింపఁగా మారీచుఁడు విని నిష్ఠురములు, విరుద్ధములగు ప్రతికూలవాక్యముల నిట్లు రావణుతో ననెను.

సీ. పుత్రభృత్యామాత్య ♦ మిత్రాన్వితంబుగాఁ, జేటు గూర్చెడి యిట్టి ♦ చెనఁటివానిని
రానరా! యేపాపి ♦ రా నీకు బోధించె, సుఖముగా నీ పుంట ♦ చూడలేక
యేమెచ్చితుఁడొనీకు ♦ మృత్యువ ర్తిముఁ జూపెఁ,బడుపొమ్మటంచును ♦ పాయమునను
బలహీను లగుభవ ♦ త్పరివంథు లిట్లీవు, బలవద్విరోధాన ♦ భంగపడఁగఁ

ఆ. దలఁపు గూర్చినారు ♦ తెలియంగ లే వది, హితముఁ జెప్పనట్లు ♦ హీనుఁ డెవఁడొ
నీదుకూళనీత ♦ నీవ నశింపఁగఁ, గోరుచున్న వాఁడు ♦ కుటిలబుద్ధి. ౬౪౩

వర్తిము = నోరు, భవత్పరివంథులు = నీశత్రువులు, బలవద్విరోధాన్ = బలవంతునితోడి విరోధముచే,

తా. కొడుకులతో సేవకులతో మంత్రులతో స్నేహితులతో నీకుఁ గీడు గలిగించు నీదుష్టకార్యమును నీకు బోధించిన నీచుఁ డెవఁడు, వాఁడు నీచుఁడు గావునఁనే తాను జెడక నీవు చెడునట్లు చెప్పెను. ఉత్తముఁ డైనచో బ్రత్యక్షము గనే నీతో విరోధించి యుండును. నీవు సుఖముగా నుండుట చూడలేక పోయి పడు మని యుపాయముచేసి యీ నెపమున నీకు మృత్యుదేవత నోరు చూపించెను. నిన్ను యుద్ధమున జయింప బలములేని నీశత్రువులు నీవివిధముగ బలవంతునితో విరోధము కట్టుకొని చెడిపోవ నాలోచించినారు. అది నీవు తెలిసికో లేక యున్నావు. నీకు మేలు చెప్పువానివలె నెవఁడో దుష్టుఁడు నీవు చేయు పాప కార్యములో నీవే నశింపఁ గోరుచున్నాఁడు.

తా. లేరా నీకు సమాత్యసద్యశ? లిటు లే ల్వం బాసి వర్తించు నీ
గారా దంచు పచింపరా? హితముఁ బల్కం జూడరే వార లే
లా రక్షోధిప! భూమి సింకఁ గల లే ప్రాణాన? దుర్మార్గసం
చారు భూపతి దిద్దసట్టిసచివుల్ చాకున్నఁ గీడౌఁ దుదిన్. ౬౪౪

తా. నీకు వేగులు లేనట్లు మంత్రులుకూడా లేరా యేమి? అట్లుండిన వా రింకను జీవించియుండినఁ దెలివిలేక నీవు చేయు నీవని సరిగాదని చెప్పలేదా. అట్లు నీమేలు కోరి చెప్పని మంత్రు లుండిన నేమి లాభము! లేకున్న నేమి కొఱతే? వా రింకను బ్రదికి యున్నారా? వక్రమార్గమునఁ బోవు రాజును సరిదిద్దని మంత్రులు చచ్చిరే మేలు. వారు బ్రదికియుండినఁ గడవటఁ గీడే కలుగును.

మూఁడవపాదంబున ప్లుతియగుతి.

క. జనపతి ప్రసన్నుఁ డైనను, మొనయును ధర్మార్థకామములు సచివులకున్
వినుము విపర్యయమునఁ బ్రబ, వనట్టం బగు మంత్రులకు వివిధవ్యర్థంబు లగున్.

జనపతి = రాజు, ప్రసన్నుఁడైనను = సద్గుణవంతుఁ డయ్యేనేని — నిర్మలచిత్తుఁడైనయెడల, సచివులకున్ = మంత్రులకు, విపర్యయమున = విపరీతమైనయెడల, అనఁగా రాజు నిర్మలచిత్తుఁడు కానియెడల, వసటంబడున్ = దుఃఖమొందును, అవి = ధర్మార్థకామములు.

తా. రాజు సుగుణసంపన్ను లి నిర్మలమైనమనస్సు గలవాఁ డయ్యేనేని మంత్రులు ధర్మార్థకామములు కలిగి ధర్మములు చేయుదురు. ధనము సంపాదింతురు. కామము ననుభవింతురు. రా జట్టివాఁడుగాకున్న, మంత్రులకు ధర్మార్థకామములు లేవు. జనులు దుఃఖపడుదురు.

తే. రాజమూలంబు విజయధర్మంబు లగుట, రక్షితవ్యుండు సర్వదా రాజపుత్రుఁడ
క్రూరుఁడ వినీతుఁడును బ్రబ, లారుఁడైన, నృపతియెట్టులు రాజ్యంబు నేలఁగలఁడు

విజయధర్మంబులు = గెలుపు, ధర్మము, రాజమూలము = రాజకారణము — రక్షితవ్యుండు = రక్షింపఁబడదగ్గవాఁడు, అవినీతుఁడు = ఇంద్రియజయము లేనివాఁడు. "వినయోహీంద్రియజయ" యని కామందకుఁడు.

తా. వేరు బాగుండిన నాకులు పూలు పండ్లు బాగుండునట్లు రాజు బాగుండిన విజయము ధర్మము ప్రజలకుఁ గలుగుచుండును. ఆ కారణముచే సర్వవేళల రాజు రక్షింపఁబడఁదగినవాఁడు — అటుగాక రాజు క్రూరదండనము ఇంద్రియలోలత్వము జనవిరుద్ధతగలవాఁ డయ్యేనేని ప్రజల నెట్లు పరిపాలింపఁగలఁడు!

క. క్రూరులు ప్రధాను లైనను, భూరమణునితోడఁ గూలి పోదురు తారున్
వారథి మండుం డైనను, వారువములు వానితోడఁ బడు గుంతలలోఁ.

తా. ఇక మంత్రులు క్రూరములైన యుపాయములు చెప్పువారైరా రాజు తోడఁ దాము నశింతురు. ఎట్లన్న సారథి బుద్ధిలేనివాఁడై గుఱ్ఱములఁ జక్కఁదిద్దు కొనలేనివాఁడు గుఱ్ఱములతోడఁ దాను గుంతలోఁ బడును.

ఉ. పెక్కురుసాధువుల్ జగతిఁ ♦ బెద్దయు ధర్మరతాత్ము లయ్యునున్
దక్కటివారిదోషమునఁ ♦ దాను నశింతురు బంధుయుక్తులై
నిక్కిన భూవిరుద్ధమతి ♦ నిష్ఠురుఁడైన వతి రాజ్యమేలినన్
నక్కలు గాచునేఁక లన ♦ నాశముఁ బొందెదువారు లోకులున్. ౬౭౮

తా. అనేకులు సాధువులు లోకమునఁ దాము మిగుల ధర్మమునఁ దాసక్తి గల మనస్సుగలవారై యట్టులే వర్తించుచున్నను ఇతరులు చేసిన పాపములచే వారును బంధువులతోడ నశింతురు. ఇది నిజము. భూజనులకు విరుద్ధమైన మనస్సు గలవాఁడై రాజు రాజ్యమేలెనేని నక్కలు రక్షించు మేఁకలవలె లోకులు రాజు చేతనే చెడుదురు. కాఁబట్టి రాజును సరియైనమార్గమునఁ దుఁచలసినది మంత్రులకుఁ బ్రజలకు విధి. అట్లుండఁడేని వానిని దొలఁగించి మఱియొకని రాజుగాఁ జేయవలయును. ప్రజలకొఱకు రాజుగాని రాజుకొఱకు ప్రజలు గారు.

ఉ. నాయెద నాకుఁ గాఁగ వ్యసనంబు జనింపదు సుమ్ము కాక తా
లీయముగాఁగ వచ్చి బలిష్ఠపుఁ జేఁతన, కీపు మూర్ఖతన్
న్యాయముఁ దప్పి యింద్రియబలంబు గణింపక దుర్మనీష స
త్వాయతసేనతోఁ జెడెదనంచుఁ దపించెదఁ దద్ఘ్నమిత్తమై. ౬౭౯

నే నింతదూరము సిద్ధింపుగాఁ జెప్పుటకుఁ గారణము నాకు రాఁగల కీడు సతి నెఱిఁగియని తలఁచెదవేమో, అది సరిగా దనుచున్నాఁడు. కాకతాళీయము = అనుకోకుండఁగ వచ్చినది, కాకి వ్రాలుటకు తాటిపండు పడుటకు సరిపోయినట్లు, దుర్మనీషన్ = చెడుబుద్ధితో, అత్యాయతసేనతో = విస్తారసేనతో, నీవుచేసిన పాపమునకు నీ వొక్కఁడవే పోవునట్లుండిన వ్యసనములేదు. విస్తారముగ సేనయంతయు నీ నిమిత్తముగఁ జచ్చెదరు. తద్ఘ్నమిత్తమై = నీకొఱకై.

తా. అకస్మికముగ నిర్నిమిత్తముగ నాకు చెడ్డకీడు గలిగెనని నేను దుఃఖింప లేదు. చెప్పినను దెలిసికొనఁజేసి న్యాయము నదలి యింద్రియదాసుఁడవై కావునసే చెడుబుద్ధిగలవాఁడవై నీ వొక్కఁడవే కాక సర్వసైన్యముతోఁ జెడెదవే యని నీకై తపించెదను.

క౦. నను౦ జ౦పి రామచ౦ద్రుఁడు, నిను వెంటని చ౦పుఁ జుమ్ము ♦ సక్కువుగా ళే
త్రునిచేఁ దనుమ౦బడుటను, ఘనజయలాధీళ నేను ♦ ధన్యుఁడ నగుదున్. ౬౮౦

తా. నాకు రాగల మరణమునకై నేను శోకింపను అని తాను జెప్పిన మాటకుఁ గారణము చెప్పుచున్నాఁడు.

నన్ను రామచంద్రుఁడు చంపి వేంటనే నిన్నును జంపును. ఇది నిజము గావున పరమపాపాత్ముఁడవైన నీచేతఁ జచ్చుటకంటె నీశత్రువై పరమపుణ్యాత్ముఁడైన రాముచేఁ జచ్చితినేని ధన్యుఁడ నగుదును.

విశ్వామిత్రయాగరక్షణము మొదలుకొని ఖరాదివధవఱకుఁ గల రామచంద్రుని యమానుషచరిత్రమువలన నీయన మనుష్యమాత్రుఁడుగాఁడు, భగవంతుఁడే యిట్లవతరించియుండవలెను. లేకున్న విశ్వామిత్రయాగమున నన్నుఁ బరిభవించుట, అహల్యాశాపవిమోచనము, శివధనుర్భంగము, పరశురామపరాభవము, పరసత్యరక్షావ్రతము, రావణుతో సమానబలుఁడగు విరాధు వధించుట, ఖరాదుల వధించుట, యివి మనుష్యసాధ్యములు కావు. భగవత్కృతములే యని నిశ్చయించుకొని రావణునిచేఁ జచ్చుటకంటె రాముని చేఁ జచ్చుటే శ్రేయస్కరమని చెప్పుచున్నాఁడు. ఈ సంవర్భమున.

"రామాదపిహి మర్తవ్యం, మర్తవ్యం రావణాదపి, ఉభయోరపి మర్తవ్యే' వరం రామాస్మరావణాత్" రాముని చేనైనఁ జావవలె. రావణుచేనైనఁ జావవలె. చావవలసినది యొకటి నిశ్చయమై యుండ రావణుచేతఁ జచ్చుటకంటె రాముచేఁ జచ్చుటే మేలు, అను నృసింహపురాణోక్తి స్మరింపనగు.

ఉ. ఆ రఘురాముకంటఁ బడి ♦ నప్పుడె చచ్చినవాఁడ నేను, నీ
వారమణిన్ హరించి హతుఁ ♦ డయ్యెదు నమ్ముము బాంధవాళితో,
వారిజనేత్ర నిత్తఱిని ♦ వచ్చితి వీనియు నీ వ చేడ నీ
యూ రది యేడ గాకిసకు ♦ లో త్తము లెక్కడ నేన దెక్కడన్. ౬౫౧

తా. నేను జెప్పినట్లు నీవు చేసిపోయిన నీ కేల రామునివలన భయ మందు వేమో? నీవుచెప్పిన వేషము వేసికొని యెప్పుడు పోదునో యప్పుడే యాయన యిది నా వంచన యసు యెఱుఁగఁగలఁడు. వంచన యని దుష్టభావముతో వచ్చితి వని యెప్పుడు తెలిసికొనెనో యప్పుడే చంపక విడలఁడు. నేను పోవుటే తిరవాయి చచ్చుటే నిజము. ఆయన కన్నులకుఁ గనఁబడువఱకే నా జీవితము. ఇట్లు నే నొకఁడనే చచ్చెదను నీవో సీతను హరించికొనిపోయి బంధువులతోడఁ జచ్చెదవు. నమ్ముము. నన్నుఁ జంపించి నీవు బ్రదుకుట కల్ల. సీతాదేవిని కొనిపోయితివా నీ వెక్కడ నీ యూరెక్కడ రాక్షసులెక్కడ, నే నెక్కడ అంద అన్ని గతులఁ బోవలసినవారే.

వసంతతిలక. నీమేలు గోరి యిటు ♦ నేను హితంబుఁ బల్కఁ
నామాట నీ వెద సనాదృతిఁ జేసి దయ్యో
యే మందు రావణ సుహృజ్జనపథ్యవాక్యం
బేమాడ్కి మృత్యువశుఁడే ♦ డేర్పడ నాలకించుఁ. ౬౫౭

అనాదృతి = అనాదరణము, సుహృజ్జన = మిత్రులయొక్క, పథ్యవాక్యంబు = మేలుగలిగించుమాటను, మృత్యువశుఁడు = మృత్యుదేవతకుఁ జిక్కినవాఁడు, ఆలకించుఁ = వినును,

వసంతతిలక = త భ జ జ గ గ గణములు, ఎనిమిదింటయతి.

తా. నీమేలుగోరి రావణా నీకు హితమైనదాని బోధింపఁగా నామాట నీవలక్ష్యముచేసెదవు. అయ్యో నిన్ను నేనేమనఁగలను? మృత్యువునకు వశపడిచావనుండువాఁడు మిత్రులుచెప్పెడు పథ్యవాక్యములు వినఁగలఁడా?

ర-౩-వ సర్గము

చ. అని యసుచేశ్వరుం గని భ♦యంబునఁ బోదము లెమ్ము రావణా
ధనురసిబాణపాణి వసు♦ధాతనయాపతి మద్విరోధ్యమున్
గనుఁగొన నిట్టనిల్వఁ గ♦లుగాలునఁ జూవె గలాఁడ, రామచం
ద్రుని నినిఁ దాఁకియు న్నమల♦తోఁ మరలం గలవాఁడుఁ గల్లునే. ౬౫౩

భయంబునన్ = చంపుననుభీతిచేత, ధనురసిబాణపాణి = విల్లు, ఖడ్గ, బాణములు చేతియందుఁగలవాఁడు, మద్విరోధ్యమున్ = నన్నుఁజంపఁ బ్రయత్నించువానిని, దిగాలున = నిర్వీర్యతతో, అనిన్ = యుద్ధమందు, అనులతోన్ = ప్రాణములతో.

తా. అని రావణాసురునిఁ జూచి యూహించిన నిపుడు చంపునను భయముచే రావణా పోదము లెమ్ము. విల్లు బాణములు ఖడ్గ చేతధరించిన రాముని నన్నుఁ జంపఁబూనినవానిఁ జూడఁగనే దిగుల్పడి నిలుచుండినవాఁడను నిలుచుండినట్లే చావఁగలను. నన్నుఁజంపుట కోయనదర్శనమే చాలును. వాస్తవమిట్లుండ యుద్ధమందు రామచంద్రుని దాఁకియు నామరిలో మరలి వచ్చువాఁడున్నాఁడా?

తే. దండధరదండమున నిహ♦తుండ వైన, నీకు నాకును సరిపోయె ♦ నేస్త మిచటఁ
జేటుకాలంబునకుఁ దగు♦చెనటిబుద్ధిఁ, జేసి చెడిపోవు ని న్నేమి ♦ చేయవచ్చు.

దండధర = యముని, దండమున = దండము చే, నిహతుండవు = కొట్టబడినవాఁడవు, నేస్తము = స్నేహము.

శా. యమదండముచేఁ గొట్టఁబడినవా రమగుట నీకును నాకును స్నేహము సరిగానే కుదిరినది. చెడిపోపుకాలము వచ్చుటఁజేసి చెడుబుద్ధిగల నిన్నేమి చేయఁ వచ్చును. చచ్చుటకే సిద్ధముగానుండు నీకంతకుమించిన దండన మెవఁడేమిచేయుఁ గలఁడు?

తే. నాయనా యిదెపోవుచు♦న్నాఁడ నీకు, స్వ స్థియగుఁగాత మనిసను ♦ స ప్రహృష్ట చిత్తుఁడై పలుక్కా రాక్షస ♦ శేఖరుండు, దనదుకొఁగిట జేర్చియూ ♦ తిసిని దనిని.

స ప్రహృష్టచిత్తుఁడై = సంతోషించినమనస్సుగలవాఁడై, తిమిస=ప్రేమతో, నేలగునురా! యని చెప్పఁగా రావణుఁడు సంతోషించి ప్రేమతో నతనిఁ గౌఁగిలించెను.

శా. సైరా! యిట్టులు మాటలాడ వలదా ♦ శౌండీర్యయుక్తంబుగా
నారం భించిన మద్వచస్సరణిగా♦హా యివ్వు డైతీవు పో
మారీచుండవు పూర్వ మెవ్వఁడవో, మా♦మారీచుఁ డట్లాడునే,
యాంగోహింపుము రత్నభూషితమదీ♦యస్యందనంబున్ వెసన్, ౬౫౬

సైరా = అంగీకారమునునూచించు శ్లాఘనార్థ్యము ప్రశంసార్థకము, శౌండీర్యయుక్తంబుగా = వీర్యముతోఁగూడినట్లు, శౌండీరభావము, శౌండీర్యము, వీర్యముపలె, "శౌండీరస్త్యాగివీరయోశ్" నిఘంటు, మద్వచఃసరణిగా = నా మాటలవిధముగ, హా=ప్రశంసార్థకము, ఆరోహింపుము=ఎక్కుము, రత్నభూషిత = రత్నములచే నలంకరింపఁబడిన, మదీయ = నాయొక్క, స్యందనంబున్ = రథమును. వెసన్ = త్వరగా.

తా. సైరామారీచా!! పౌరుషముతోఁగూడినమాట లిట్లుగదా మాటలాడవలె. నామాటల ననుకరించియుండునది యిదిగదా. ఇవ్వుడు నీవు నిజమైన మారీచుఁడవు. పూర్వమెవ్వఁడవో మామారీచుఁడా విధముగఁ బిఱికివలె మాటలాడునా? రత్నములచే నలంకరింపఁబడిన నారథమెక్కుము. త్వరగా నెక్కుము. పోదము.

—♦ రావణమారీచులు పంచవటికిఁ బ్రయాణ మగుట. ♦—

ఉ పచ్చిన నేను దోస, యట ♦ పచ్చి ధరాసుతి మోసగించి నీ
యిచ్చను బొమ్మ, నేనును మ♦హీసుత యెంటిగ నుండ బల్మిమో
జెచ్చెర సంగ్రహించితిని ♦ చేరెద లంక, నటంచుఁ దద్రథం
బచ్చలపాది యెక్కి చనె ♦ నాశ్రమమండలి దాఁటి చయ్యనన్. ౬౫౭

గోస = గొడవ, నీవెంట, బల్మిమై = బలాత్కారముగ, చలపాది = మాత్సర్యస్వభావము గలవాడు.

తా. నేను నీతోడనే వచ్చెదను. అచటికివచ్చి జానకిని మోసగించి నీయిష్టము వచ్చినట్లు పొమ్ము. నేను నీంటరిగానుండు సీతను బలాత్కారమున గ్రహించి లంకకుఁ బోయెదరు. అని యా మచ్చరి యా రథమెక్కి యా యాశ్రమప్రదేశము త్వరగా దాటిపోయెను.

చ. చని చని రాక్షసేశ్వరుఁడు శైలసరిద్వనభూరిరాష్ట్రప
త్తననగరంబులం గడచి డండకలో రఘురామునాశ్రమం
బును గని తేరు డిగ్గి కరమున దనకేలఁ గదించి మిత్రుతో
ననియె నరంటిచెట్లు గలయద్దియె రాముని వాస మో సఖా. ౬౫౮

చనిచని = పోయిపోయి, దూరప్రదేశగమనము కావున ద్వీపము, శైల, సరిత్, వన, భూరిరాష్ట్ర, పత్తన, నగరంబులన్ = కొండలను, నదులను, అడవులను, పెద్దరాష్ట్రములను, పట్టనములను, నగరములను, కరమునన్ = మారీచుని చేతిని - నగరము = క్రీడార్థము వృక్షములు నగ (పర్వతములు)ములుగ లది నగరము. పర్వతసమానములైన రాజగృహములు గలది నగరము. నగరీ యని గూఢాంతరము గలదు. పర్వతులు దీనింగుఱించి నత్తుగు గనుక పత్తనము—పట్టనము. ఈ భేదము లీ శ్లోకములవలనఁ దెలియనగు.

గ్రామశ్చ నగరంచైవ పట్టనం ఖర్వటం పురం। ఖేటకం కసుమంచైవ। శిబిరం రాజవాసికం, సేనాముఖమితిత్వేవం దశధాకీర్తితంబుధైఃll విప్రాణాంచ సభృత్యానాం వాస్తోర్గామ ఇతీరితఃll సవివిధైర్ద్వి రాకీర్ణ స్వగ్రహారఇతిస్మృతఃll కుటుంబి భేద్యై రేకోనవింశద్భిశ్చ సమన్వితఃll అనేకనారీసంబద్ధం నానాశిల్పజనైర్వృతం, క్రయవిక్రయకైర్ణం సర్వదేవైస్సమన్వితం నగరం త్వితి విఖ్యాతం పట్టనం శ్రుణు సాంప్రతం, ద్వీపాంతరాగత ద్రవ్య క్రయవిక్రయకైర్యుతం, పట్టనం త్వబ్ధితీరే స్యా త్తదోర్మిక్షతతు ఖర్వటం, క్రయవిక్రయ కైర్యుక్తం నానాజాతి సమన్వితం, తంతువాయ సమాయుక్తం తత్పురం త్వితి కథ్యతే, వేత్రె రధిష్ఠితా యత్ర ఖేట కం పరికీర్తితమ్। తేపామేకాంతరేష్వేవ వాసఃకుసుమముచ్యతేll వాస్తుశాస్త్రము.

తా. ఇట్లు పోయిపోయి రావణుఁడు కొండలను, నదులను, వనములను, రాష్ట్రములను, పత్తనములను, నగరములను దాటి దండకయందుండు రామచంద్రుని యాశ్రమముఁజూచి తేరుదిగి మారీచునిచేతిని తనచేతఁ బట్టుకొని, మిత్రమా! యదిగో నరఁటిచెట్లు గలదే రాముని నివాసభూమి.

—♦ మారీచుఁడు మాయామృగం బగుట. ♦—

సీ. మనము వచ్చినయట్టిపనిని గానిమ్మన, నసఘమణీద్ధశృంగాగ్రములును
దెలుపు నలుపును గల లలితముఖంబును, గెందమ్మికల్వడాలంద మైన
యాస్యంబు నింద్రనీలాభశ్రవణములు, కించిదభ్యున్నతగ్రీవ మొనరి
నీలదళోదరంబోలిఁ గుంచేందువ, జ్రాభంబు నుదరంబు నబ్జకేస

తే. రములఁ బోలెడివీఁపు పార్శ్వము మధూక
కాంతి వైడూర్యనిభఖురగణము నుతను
జంఘలును గల్గి వాసవచాపతుల్య
మూర్ధ్వపుచ్ఛంబు మెఱుఁగులయొప్పు గలిగి. ౬౫

అనఘమణి = గొప్ప రత్నమైన యింద్రనీలమువలె, ఇద్ధ = ప్రకాశింపఁజేయఁబడిన, శృంగ + అగ్రములు = కొమ్ములకొనలు, లలితముఖము = ముద్దుమోము, కెందమ్మి = ఎఱ్ఱతామర, కల్వడాలు = కలువకాంతి, ఆస్యంబు = ముఖమునులోని పైభాగము, ఇంద్రనీలాభ = ఇంద్రనీలముల కాంతిగల, శ్రవణములు = చెవులు, కించిత్ = కొంచెముగా, అభ్యున్నత = ఎత్తైన, గ్రీవము = మెడ, నీలదళోదరంబు = ఇంద్రనీలముల తునుకలవంటి పెదవి, కుంచేందువజ్రాభంబు = మొల్లలు, చంద్రుఁడు, వజ్రము, వీనివంటిదగు. ఉదరంబు = కడుపు, అబ్జకేసరములు = తామరలయందలి యకరులు, మధూకకాంతి = ఇప్పపూవువంటి రంగుగలది, పార్శ్వము = ప్రక్క, ఒక్కప్రక్కయే యిట్లుండునది. రెండవప్రక్క పసిఁడి వెండి జిగుల్ మిశ్రము ప్రక్కలని. ౬౬ పద్యంబునఁ గలదు. వైడూర్యనిభ = వైడూర్యములతో సమానమైన, ఖురగణము = గిట్టలసమూహము, సుతనుజంఘలు = అందమై సన్నమైన పిక్కలు, వాసవచాపతుల్యము = ఇంద్రధనుస్సుతో సమానము అనఁగా నానావర్ణములుగలది, ఊర్ధ్వపుచ్ఛము = తోఁక పైభాగము. పై పద్యముతో నన్వయము.

తా. మన మేమిపనికై వచ్చితిమో యాపని చేయుమని రావణుఁడు చెప్పఁగా నింద్రనీలమణుల కాంతిగల కొనకొమ్ములును తెలుపు నలుపు గల యందమైన ముఖమును, ఎఱ్ఱతామర - కల్వరంగు గల ముఖము, ఇంద్రనీలములవంటి చెవులు, కొంచె మెత్తైన మెడ, నీలముల పలుకులవంటి పెదవి, మొల్లలు చంద్రుఁడు వజ్రము వలెఁ దెల్లనైన కడుపు, తామరలయందలి యకరులవంటి వీఁపు, ఇప్పపూవుల వంటి ప్రక్క, వైడూర్యములవంటి గిట్టలు, సన్నని పిక్కలు, ఇంద్రధనుస్సువలెఁ బలు రంగులు గల తోఁక పైభాగమునొక్క మెఱుపులు గలిగి.

కం. నిమిషంబున మారీచుఁడు, రమణీయుంబైన హరిణరాజం బగుచున్
గ్రమముగఁ దిరుగుచు రామా, శ్రమముగ నెలిఁగించె నాయరణ్యమునందున్,

హరిణరాజము = శ్రేష్ఠమైన జింక.

తా. నిమిషములో మారీచుడు శ్రేష్ఠమైన జింకయై క్రమముగ దిరుగుచు నాయరణ్యమునందు రామునితపోవనమును బ్రకాశింపఁజేసెను.

ఉ. జానకి బేలుపుచ్చదను♦జవరుం డట లేఁజిగుళ్ళుల్
మానుగ గ్రుంచు, లేఁగసవు♦నం జరియించు, గ్రసించు, వెండి రం
భానవగేహకంబుల న♦మందగతిన్ విహరించుఁ, దన్ను న
జ్ఞానిని చూడఁగల్గుతెల♦నందు యథామతి సంచరించెడున్. ౬౬౧

బేలుపుచ్చ్ = మోసగింప, లేఁగసవున్ = లేతపచ్చికయందు, గ్రసించు = తిను, రంభానవగేహకంబులన్ = అరటిచెట్లచేఁ జేయఁబడిన క్రొత్త కల్పితగృహములందు, అమందగతిన్ = వడిగా, యథామతి = మనస్సునకువచ్చిన చొప్పున.

తా. జానకీదేవిని మోసగించుటకై మారీచుఁడు లేతచిగుళ్ళను క్రుంచుచు లేతపచ్చికబట్టుల సంచరించును. దానిని గొంతుకి తినును. అరటిచెట్లతోఁ గల్పింపఁబడిన క్రొత్తయిండ్లయందు వడివడిగాఁ దిరుగును. ఎచ్చటఁ దిరిగిన సీత తన్నుఁ జూడఁగలదో యచ్చట నిచ్చకొలఁదిఁ దిరుగును.

కం. పఱచుచ్ డవ్వుగఁ బచ్చికఁ, గఱచుచ్ మృగయూథములను♦ గలయుచ్ధ్వనికిన్
వెఱచుం జను మరలుచ్ వా, తెఱచుం బన్నిండు కొన్ని ♦ తెరువులయందున్.

పఱచుచ్ = పరువెత్తును, వా = నోరు, పన్నిండున్ = పండుకొనును.

తా. దూరముగఁ బరువెత్తును, పచ్చిక కొఱుకును. ఇతరములయిన జింకల గుంపులలోఁ గలయును. చప్పుడైన నులికిపడును. పోవును, మరల వెనుకకు వచ్చును. ఆవలించినట్లు నోరు తెఱచును, కొన్నిమార్గములందుఁ బండుకొనును.

కం. ఆశ్రమము జేర వచ్చుచ్, మైశ్రమము హరించునట్లు♦ మహిఁ బచ్చికపై
విశ్రమ మొనరఁ బరుండుఁ గ,తశ్రమ మైనట్లు లేచి ♦ తిరుగుచునఁ బోవున్. ౬౬3

తా. ఆశ్రమసమీపమునకు వచ్చును. దేహమునుబడలికఁ బాపుకొను దాని వలె భూమిమీఁదఁ బచ్చికపై కొంచెముసేపు పండుకొనును. బడలిక తీరినచాలనలె లేచి తటాలున బోవును.

కం. పలురంగుల మెయిబిందులు, తళుకొత్త చివాలటంచు♦ దాఁటుచ్ దోఁటన్
నిలుచుం దరలుచ్ మరలుం, దొలఁగుచ్ మలఁగుచ్ హొరంగు♦దోరముగాఁగన్.

తా. పెక్కువిధములయిన రంగులుగల దేహమునందలి చుక్కలు తళుక్కను నట్లు చివాలున దాఁటును. తోఁటయందు నిలుచును. మరల బయలుదేఱిపో

వును. కొంచెముసేపు దూరముగఁ దొలఁగిపోవును. దేహకాంతి యతిశయించునట్ల మరలును,

ఉ. మండలనుండి వచ్చు నవమండలచిత్రగతిం జరించు నా
సుందరి చూడ సట్టులు ♦ చూచును సిట్లు చరింపఁగా నసం
బందలియన్యజంతుచయ ♦ మాదట డాసియు మూరుకొంచు వే
చిందఱవంగ జై భయము♦చేఁ బఱచున్ దశదిక్తటంబులన్. ౬౬౫

మండలచిత్రగతిన్ = గుండ్రము గుండ్రముగా వింతవిధముగ, అన్యజంతుచయము = ఇతర జంతుసమూహము, ఆదటన్ = ప్రేమతో, మూరుకొంచున్ = వాసనచూచుచు, చిందఱవందఱై = చెల్లాచెదరై పఱచున్, = పరువెత్తును. దశదిక్తటంబులన్ = పదిదిక్కులయందలి ప్రదేశములను.

తా. మృగములగుంపులతోడ, బోయి మరలివచ్చును. క్రొత్తగా మండలాకారముగా గావా తిరిగినట్లు తిరుగును. సీతను జూడనివిధముగ నీ ప్రక్క నా ప్రక్క చూచును. ఈ ప్రకార మడవిలోఁ దిరుగుచుండఁగా తక్కిన మృగములు నిజమైన మృగమని నమ్మించి వాసన చూచి భయపడి చెదఱిపోయి భయముచే దిక్కుదిక్కులకుఁ బరువెత్తును. వాసనచే వాస్తవము తెలిసికొనుశక్తి మృగములకుగలదు.

కం. మృగవధరతుఁడయ్యును నా, మృగలోచన మోసగింప ♦ స్పృశియించును ద
న్మృగముల నుఱుఁగిడుచును నై, జగుణముఁ దత్కులమంద ♦ జానకి నెమ్మిన్.

మృగవధరతుఁడు = మృగములఁ జంపుటయందుఁ బ్రీతిగలవాఁడు, మృగలోచన = జింకకన్నులవంటి కన్నులుగల సీతను-నైజగుణము = స్వభావగుణము, మఱుఁగిడుచును = దాఁచుచు.

తా. మృగములఁ జంపుటయందు నాసక్తిగలవాఁడయ్యును సీతాదేవి యిది నిజమైన జింక యని తెలుచునుగాక యని యవి సమీపమునకు వచ్చినను దన స్వభావము దాఁచి వానిని నూరక స్పృశించునేకాని చంపఁడు. ఇట్లది తిరుగుచున్న కాలమందే జానకి సంతోషముతో.

—♦ ౪౩-వ సర్గము. జానకి మాయామృగంబును జూచుట. ♦—

కం. కుసుమావచయక్రీడా,లసమాన యశోకచూత ♦ లాలితసుమనో
విసరంబులఁ గోయుము నా,యసమానమృగంబుఁ గాంచి ♦ యబ్బురపోయెన్.

కుసుమావచయ = పూలుగోయు, క్రీడా = అటచే, లసమాన = ప్రకాశించునది, అశోక + చూత + లాలిత + సుమనో + విసరంబులన్ = అశోకవనములయు

మామిళ్ళయు కోవిదారములైన పూలసమూహంబులను-దీనివలన నిది వసంతఋతువని యేర్పడెను.

తా. పూలుకోయు క్రీడచేఁ బ్రకాశించుచు అశోకములందలి మామిళ్ళయందలి పూలుగోయుచు నా యీడులేని జింకను జూచి యాశ్చర్యపడెను.

తే. హరిణంతోష్ఠి విస్మయ♦హసితనేత్ర
స్నేహపూర్వంబుగాఁ జూచెఁ ♦ జిత్రమృగము
మదిరలోచన తనుఁ జూచి ♦ ముదము గొనెడి
కొలది నదియును వింత వే♦డ్కల నొనర్చు. ౬౬౮

హరిణ = మనోహరమైన, దంతోష్ఠి = దంతములు, పెదవులుగలది, విస్మయ = ఆశ్చర్యముచే, హసిత = నవ్వుచున్న, నేత్ర = కన్నులుగలది, మదిరలోచన = ఆనందము గలిగించు చూపులుగలది.

తా. మనోహరమైన దంతములు, పెదవులు గలిగి ఆశ్చర్యముచే నవ్వుచున్న కన్నులుగల్దై వింతజింకను ప్రేమతోఁ జూచెను. సీతాదేవి తన్నుఁజూచి సంతోషించు కొలఁది నదియును వింతవింత వేడుకలు సేయును.

తే. పసిఁడిపెండిజిగుల్ మీఱు♦ప్రక్కలమరఁ, గానపెలిగించుచిత్రమ్ము ♦ గంబుఁగాంచి
రంచు రండని సతి పిల్చెఁ ♦ బ్రౌఢనాథు, సంభృతాయుధు లక్ష్మణు సత్వరముగ.

జిగుల్ = కాంతులు, సంభృతాయుధుఁ = ధరింపఁబడిన యాయుధము గలవానిని, ఇట్లు చెప్పుటచే నాయుధములతోడ రండని, సీత పిలిచె నని యూహింపఁ బడును.

తా. పెండిబంగారు కాంతులుగల ప్రక్కలొప్పుచు నడవినిఁ బ్రకాశింపఁజేయు చున్న వింతజింకను జూచి సీత తనభర్తను రామచంద్రుని, ఆయుధధరుఁడైన లక్ష్మణు రండురండని పిలిచెను.

శా. చేర వచ్చి సుమిత్రపట్టి కని యాఁ♦జింకం గనుఁ శంకచే
శ్రీరాముం గని యిట్లు నాకొనియె, మా♦కీచాసుసం డేతదా
కారం బూని మునీశపాళి మృగయా♦కాంక్షాగతోర్వీశులఁ
గ్రూరుం డై నధియించు నీకుడవిఁ గా♦కుత్థాన్వయగ్రామణీ. ౬౬౯

ఏతదాకారంబు = ఇటువంటి రూపమును, మునీశపాళిఁ = మునీశ్వరుల సమూహమును, మృగయా = వేటయుంపలి, కాంక్షా = కోరికచే, ఆగత = వచ్చిన, ఉర్వీశులఁ = రాజులను, కాకుత్థాన్వయగ్రామణీ = కకుత్థ్సుని వంశమునఁ బుట్టినవారిలో శ్రేష్ఠుఁడా, నాకొనియెను = చెప్పెను.

తా. దగ్గఱకు వచ్చి లక్ష్మణుడు దానిని జూచి సందేహించి శ్రీరాములతో నిట్లు చెప్పెను. రఘూత్తమా! మారీచుడను రాక్షసుడిటువంటి యాకార మును బూని మునీశ్వరులను వేటకై వచ్చిన రాజులను క్రూరుడై వధించు చుండును.

క౦. మాయామావి చెల్లుచుసుగుఁడె, మాయామృగరూప మెట్టి♦సులయును గంధ
ర్వాయతపురి యట్టిది యీ, కాయము నిక్క౦బు గాదు ♦ కంజదళాక్షా. ౬౭౧

మాయామావి = మాయాయగలవాడు,-కల యను నర్థమున విత్ ప్రత్యయము వచ్చును. ఆస్మాయామేధాస్రజో వినిః -పాణిని. ౫, 2, 121. మాయావి-మేధావి-స్రగ్వి - తేజస్వి - మలయును = తిరుగును, గంధర్వాయతపురి = విశాలమైన గంధర్వనగరము - ఆశ్చర్యముగా గనఁబడి క్షణములో నశించెడి మేఘాకారము గంధర్వనగర మనఁబడును. మాయామృగరూపము = అద్భుతమైన యోగశక్తిచే గల్పించుకొనిన జింకరూపము.

తా. యోగశక్తి గల రాక్షసుఁడే తన యద్భుతయోగశక్తిచే జింకవలె నై తిరుగుచుండును. ఈ యాకారము గంధర్వనగరము వంటిది, నిజముకాదు. నిజ మైన జింక యెట్లుపయోగపడునో యిది యట్లు లుపయోగపడదు.

—♦ సీత మాయామృగంబును బట్టి తెమ్మని కోరుట. ♦—

ఉ. కంటిమె వింటిమే కనక ♦ కాంతిమణీమయమా మృగంబు, నా
కంటికిఁ జూడ మాయ యనఁ♦గా, శుచిహాసిని భర్తఁ జేరి వా
ల్గంటి మఱంది నాఁగి నిజ♦కాంతునితో మృగచర్మముందు లో
నంటినమక్కువం బలికెఁ ♦ బ్రాణధవా! వినుమా సగొల్వెడిన్. ౬౭౨

కనకకాంతిమణీమయము = బంగారుకాంతియు మణులకాంతులచే నిండి యుండునదియు, మాయ = వంచన, శుచిహాసిని = పరిశుద్ధమైన నవ్వుగలది, ఆఁగి = అడ్డగించి.

తా. బంగారునన్నె కలదియు నవరత్నముల కాంతులుగల చక్కఁదనము గల యునదియు నగు జింక యిన్నిసంనత్సరము లడవులలోఁ దిరిగినను మనము చూచితిమా, లేక శాస్త్రములు-లోకులు చెప్పఁగా వింటిమా? లేదు. కావున నిది మోసపువేషము అని చెప్పుచుండఁగా లక్ష్మణుని నిలిపి, చిఱునవ్వుతో భర్తయొద్దకుఁబోయి యావాలుఁగంటి మృగచర్మమందు మనస్సున నలిగిన ప్రేమచే నిట్లనెను. ప్రాణేశ్వరా! వినుము. ఇది యాశ గలిగించుచున్నది.

ఉ. దాని మహాభుజా! లఘువి♦ధంబునఁ బట్టుము, కేళి కాను, నీ
కాననమందుఁ జూడఁదె మృ♦గంబుల భల్లుకకిన్న ---ళులఁ

వానరచామరంబులను ♦ వానికి నీ తనుశోభగల్గెనే?
కానము దీనితుల్య మగు♦కాంతమృగంబు నిజంబు వల్లభా. ౬౨౩

మహాభుజా = గొప్పభుజములు గలవాఁడా, ఇంత పెద్ద చేతులు బలము గల వాఁడవు. ఈ జింకను బట్టలేవా యని భావము. లఘువిష్ఠంబున = సునాయాసముగ, కేళికిఁ = ఆటకు, భల్లుక = ఎలుగులఁను, కిన్నర = కిన్నర పక్షులఁను, ఆళుల్ = వరుసలను, వానర = క్రోతులను, చామరంబులఁ = చమరమృగంబులను, తనుశోభ = దేహకాంతి, కాంతమృగంబు = మనోహరమైన జింక, వల్లభా = ప్రియుఁడా, అనుటచే నాయందుఁ బ్రీతియుండిన దీనిని బట్టితెమ్మని భావము.

తా. వల్లభా, మహాబాహూ, దీనిని సులభోపాయముగఁ బట్టుము. నే నడిగితి నని ప్రయాసపడవలను. నీకేల యిది యందురా ఆడుకొన నుపయోగించును. ఈ యడవియందు మనమెన్ని యెలుఁగుల్ఁ జూడ్లను, చమరమృగములను, క్రోతులను కిన్నరములను చూడలేదు. దీని దేహకాంతి దేనిక్కైనఁ గలదా? ఇంత వింతయైన కాంతిగల మృగము మనము చూడలేదుగదా.

ఉ. జింకలు లేవె లోకమునఁ ♦ బిత్రమృగంబుల నెన్ని చూడ, మీ
పొంకపుఁ నెన్నెయుం జనవు♦పోణమి కంటిమె దేనియందు? న
ల్వంకల మేనికాంతులు ద♦శంబుగఁ జల్లుచుఁ గానలోన నే
ణాంకునిఁబోలి యున్నది ప్రి♦యా! దయ దానిని బట్టి తేఁగదే. ౬౨౪

ఏణాంకునిఁ = చంద్రుని.

తా. లోకములో నెన్ని జింకలు లేవు. వింతమృగంబు లెన్ని లేవు. వానినెల్ల మనము చూడలేదా. ఈ యందమైనవన్నె, జనవుపొందిక దేనియందైనఁ గంటిమా? దీనిని జూడుఁడు. నాలుగుప్రక్కలఁ దన దేహకాంతులు దట్టముగఁ జల్లుచు చంద్రుని వలె నున్నది. నాయందు దయయుంచి దానిని బట్టుకొని రమ్ము.

తే. ఔరి రూపంబు బళిబళీ♦యురరె లక్ష్మి, స్వరమసంపద బళిర ప్ర♦శస్త మనఘ
మధ్యతం బైన యీలేఁడి ♦ ప్రాణనాథ, లాగుచున్నది నామది ♦ బాగుగాను.

తా. ఆహా! యేమి దీనిచందము. ఔరా! దీని కాంతిసంపద. బలే! దీని స్వర మాధుర్యము. ప్రశస్తము, నిర్దుష్టము అయిన యీ జింక ప్రాణేశ్వరా! నా మనస్సును బాగుగా లాగుచున్నది.

ఉ. జీవముతోడఁ బట్టుపడఁ ♦ బిత్రము గల్గునె దీనికంటె నొం
డావలఁ, గాననస్థితి స♦మీ ప్తము చెందఁ బురంబుఁ జేర మో
చావహభూషణం బగుచు ♦ నక్షిపురంబు నలంకరింపఁ దే
భావనచేసి చూడుము నృ♦పాలశిరోమణి! మద్వచస్థితుల్.

కాననస్థితి = అడవులయందు దునికి, మోదనావభూషణంబు = సంతోషకరమైన యాభరణము, అంతిపురము = అంతఃపురము, మత్ + నచన్ + స్థితుల్ = నాగూటలయొక్క విధము.

తా. ఈ మృగము ప్రాణముతో బట్టువడినా యింతకంటె జీవితమైనది మఱియొకటి యేది యున్నది? మన నవనివాసకాలము పూర్తికాగా మనము పురమునకు పోయినపుడు మనయంతఃపురమునం దిది యొకభూషణమై దానిని సింగారింపదా? రాజసంజీవనీ! నేను జెప్పినది నిజమగునో కాదో యాలోచింపుము.

కం. భరతునకుఁ జిత్రకూటము నా, కరయుము భూయస్త్రిలకును ♦ వ్యక్తంబుగ నీ
హరిణము విస్మయజనకము, పురికిం బోదము దీనిభంగి ♦ బుద్ధిం గనుమీ. ౬౨౨

తా. దీనిని జూచి సంతోషించుదానను నేనొకతెనే కాను. భరతునకు, తెక్కొని మీతల్లులకు, నాకు, మాయస్త్రీలకును, స్పష్టంబుగ నీజింక యాశ్చర్యము కలిగించును. పురుషశ్రేష్ఠా! దీనిని విచారింపుము.

తే. ప్రాణములతోడ నియ్యది ♦ పట్టుపడక, పోయినను దీనిచర్మ మపమేయముదము
గూర్చుఁ బచ్చికబ్బసినిగాదఁ♦బర్చి దీనిఁ, గోర్కిచేసెద నీతోడఁ♦గూరుచుండి.

అపమేయముదము = అపరిమితసంతోషము, పచ్చికబ్బసినిగాద = గడ్డియాస సముచితము కాదు. "ప్రతీనా ప్యాసనం బృసీ" అమరకోశము.

తా. ఒకవేళ నిది ప్రాణముతో బట్టువడకపోయినను దీని చర్మమైనను నపరిమితసంతోషము కలిగించును. కావున లేఁబచ్చికతో జేయఁబడిన దర్భాసనముపై దీనిని బఱచి నీతోడఁ గూర్చుండఁ గోరుచున్నాను.

గ. అది యిది లేదు గానలయు ♦ నంచుఁ బతిన్ వ్యథపెట్టు కొంతెయున్
సుదతికిఁ గ్రూరమైనపని ♦ సుమ్ము, వచోశేయ చిత్తి, మైన నీ
చ్యుది తన మేసికొంటిఁ గడు♦నచ్చెరువుఁ గొటియించె నా కనన్
విదితపరాక్రమంబు మృగ ♦ విస్మయకారణనర్ణ శృంగముల్. ౬౨౩

మదాశేయము = నాయభిప్రాయము, విదితపరాక్రమంబు = ప్రసిద్ధికెక్కిన శౌర్యముగలవాఁడు, మృగ = జింకయొక్క, విస్మయకారణ = ఆశ్చర్యమునకు హేతువైన, నర్ణ = వన్నెగల, శృంగముల్ = కొమ్ములు.

తా. ప్రాణేశ్వరా! నా కది లేదు ఇది లేదు. అది కావలె నిది కావలె నని (నాకనలె) స్త్రీలు భర్తను సంకటపెట్టుట మిక్కిలి క్రూరమైనపని సుమీ. ఇది తగినది కాదని నాయభిప్రాయము. ఆకారణముచే నే నేదియు మిమ్ముడిగినదానఁ

గాను. అట్లైన నిప్పుడుమాత్రమి మిదికావలెనని యేల కోరెనందువా? దీని దేహాకారము నాకు మిక్కిలి చూశ్చర్యమును గలిగించెను. ఆగుదానినుగాన నిబ్బరించుకొనలేకయున్నాను, ఇది మీకు సులభసాధ్యమగుటను, ఊరకిం బోయినపుడు ఇన్నాళ్ళిడుపులలో నుంటిగదే – ఏమి వింతవస్తువు తెచ్చితివని నా చెల్లెండ్రు స్నేహితురాండ్రడుగుదురేమో యనియు దీనిని గోరితిని. (సముచ్చయ మీ యర్థములం స్ఫురింపఁజేయుచున్నది.) ముందు మించినోరు జాతెను. ఓమింపుఁడు. అని సీతాదేవి చెప్పఁగా ప్రసిద్ధికెక్కిన పరాక్రమముగల రామచంద్రమూర్తి యీ యంకెయొక్క యాశ్చర్యకరమైన కొమ్ములు.

కం. కాంచనరోమంబులు ని, ర్మించితశృంగములు సీరిజాప్తప్రభయున్
మించిన నద్భుతంబుల, సంచును, వెర గొల్ప మిగులసమ్మదమొందెన్. ౬౪౧

కాంచనరోమంబులు = బంగారువన్నె గల వెండ్రుకలు. రత్నాంచితశృంగములు = రత్నములవలెఁ ప్రకాశించు కొమ్ములు, నీరజాప్తప్రభయున్ = సూర్యుని కాంతియు, వెర = ఆశ్చర్యము, సమ్మదమొందెన్ = సంతోషించినవాఁడైన.

తా. బంగారువన్నె వెండ్రుకలు, రత్నకాంతులుగల కొమ్ములు సూర్యుని కాంతియు నక్షత్రములవంటి చుక్కలు మిగుల నాశ్చర్యము గలిగింప సంతోషించినవాఁడైన.

—♦ శ్రీరాముఁడు లక్ష్మణునకు సమాధానము చెప్పుట ♦—

కం. సీతావాక్యము విని మృగ, రీతిం గని యాసపడుచు ♦ శ్రీరఘుపతి భూ
జాతాప్రచోదితుండై, భ్రాతం గని యిట్లులనియెఁ ♦ బరమముదమునన్. ౬౪౨

భూజాతాప్రచోదితుండై = సీతచేఁ ప్రేరింపఁబడినవాఁడై, భ్రాతన్ = తమ్ముఁడగు లక్ష్మణుని–మొదటి పద్యమునందలి 'పెరగొల్ప' ననునదిమొదలు నీ పద్యమునందలి 'యాసపడుచు' ననునంతయు శ్రీరాముఁడు కేవల భార్యాసంతుష్టుఁడై యీ మెచేఁ ప్రేరింపఁబడి మృగము వెంటఁ బోలేదనియు నది యీయనకుఁగూడ నాశ్చర్యము గలిగింపఁబడి పోయెనని యీయనయు నాసపడిపోయెనని గ్రహింపఁబడును.

తా. సీతాదేవి మాటలు మృగమునీటులు చూచి జానకిచేఁ ప్రేరింపఁబడినవాఁడై పట్టుకొనఁగోరి శ్రీరామచంద్రమూర్తి సంతోషముతో లక్ష్మణునితో నిట్లనెను.

ఉ. కంటివె లక్ష్మణా! ధరణిఁకన్యకకుం గల జింకయాశ, ము
న్గంటివె యిట్టిరూపమును ♦ గల్లుమృగం, బిక గల్ల నేర్చునే
వింటివె నందనంబునఁ గు♦బేరనగంబున నైన నుంట, మి
న్నంటెను డేఁ హాటకసం♦చిత బిందుకబృంద రమ్యమై. ౬౪౩

మిన్ను = ఆకాశము, హాటక = బంగారువలె, సమంచిత = బాగుగఁ బ్రకాశించు, బిందుక = చిన్నచుక్కలయొక్క, బృంద = సమూహముచే, రవ్యమై = అందమై.

తా. లక్ష్మణా! చూచితివా, యీమృగముమీఁద సీత కెంత యాస యున్నదో. ఆఁడువారిమాటలకు వారికోరికలకు నెమిలే యందువా యీమెమాట నటుండ నిమ్ము. మనమైనను నిటువంటి సౌందర్యముగల జింకను జూచితిమా. ఇంకమీఁదఁ జూడఁగలమా. ప్రపంచమంతయు మనము చూచితిమా. ఎందేమున్నదో యందువేమో. చూడకున్నఁబోనిమ్ము. ఈలోకమునఁగాకున్నఁ బోనిమ్ము. ఇంద్రుని నందన ననమున కుబేరుని చైత్రరథమున నున్న దని యెవ్వరైనఁ జెప్పఁగా విన్నామా? లేదుకదా. దీనికాంతి యాకాశ మంటుచున్నదే. బంగారువన్నెచేఁ బ్రకాశించు చుక్కలసమూహముచే నందమై.

తే. రోమములు ప్రతిలోమానులోమముగను
గొనబు మీఱెడి నావలిం౽చినను వెడలె
మేఘమున నుండి వెల్వడు౽మెఱుఁగువోలె
నగ్నిశిఖలోలు నాలుక ౽ యాననమున. ౬౮౩

రోమములు = వెండ్రుకలు, ప్రతిలోమానులోమముగను = పైనుండి క్రిందివైపుగా వ్రాలియుండునవి అనులోమరోమములు, వానికెదురుగా క్రిందినుండి పైకి వ్యాపించినవి ప్రతిలోమరోమములు-ఒక ప్రదేశమున నటులు నొకప్రదేశమున నిటులుండును. గొనబు = అందము, ఆననమునన్ = నోటియందు.

తా. వెండ్రుకలు కొన్ని యనులోమముగను గొన్ని ప్రతిలోమముగను నందమై యున్నవి. అది యావలింపఁగా మేఘమునుండి వెలువడిన మెఱుఁగువలె నగ్నిజ్వాలవంటి నాలుక నోటినుండి వెడలుచున్నది.

తే. ఇంద్రనీలసమం బయి ౽ యెసఁగు మోము, శంఖముక్తానిభం బగు ౽ జఠరసీమ
మేలిసౌందర్యములదీవి ౽ మృగముఖీవి, యెవనిమానసమును హరి౽యింప లేదొ.

శంఖ, ముక్తా, నిభంబు = శంఖముతోను ముత్యములతోను సమానమైనది, జఠరసీమ = ఉదరము, దీవి = ద్వీపము.

తా. ఇంద్రనీలకాంతిగల ముఖము శంఖమువలె ముత్యములవలెఁ దెల్లనైన కడుపు గలిగి యీజింక దీవి సౌందర్యముల కెల్ల దీవిగా నున్నది. ఇట్టిది యెవని మనస్సును హరింపఁ జాలదు? ఎట్టివాని మనస్సునైన హరించు ననుట.

కం. నానారత్నవచుము జాం,బూనదశోభవర్ణకలిత౽ముఖ రూపంబున్
మానుగ గనఁ గరఁగఁ దెచ్చెమానసమును చాలసీత౽మాలేమిటికిన్. ౬౮౪

నానారత్నమయము = నానారత్నముల కాంతులతో నిండినది, బంగారునగ శుభవర్ణ కలితము = బంగారుయొక్క మంచివన్నెతోఁ గూడినది.

తా. అనేకవిధములయిన రత్నకాంతులతో నిండినదియు, బంగారుయొక్క మంచి వన్నెతోఁ గూడినదియునైన రూపమును చూడఁగానే బాలసీత నాట యేల కాని యే మనుష్యుని మనస్సు కరగకుండును.

సీ. ఆమిషార్థము విహారార్థంబు మృగముల ధానుష్కులైనట్టిధరణిపతులు
మృగయాభిరతిఁ బ్రమత్తులుపృథ్వీశ్వరులేంద్రులు, ధాతువు ల్మణిహేమధననిచయము
లాఖేటమునఁ గాదెయార్జింతు శుక్ర సం, కల్పకల్పితవస్తుకాండము లన
వసుభేశ్వరునకు సర్వంబును వనమునఁ, గలిగిన దే కదా లలితచరిత
తే. యర్థకాములకు లెట్టిపదార్థమందు, నాసచేతను వనచారు లగుచు దాని
సంగ్రహించెదరో యర్థ శాస్త్రవేత్త, లైనవిబుధులు దానినే యర్థ్యమండ్రు.

ఆమిషార్థము = మాంసముకొఱకు, విహారార్థంబు = వినోద సంచారము కొఱకు, ధానుష్కులు = విలుకాండ్రు, మృగయాభిరతిఁ = వేటయందలి విశేషమగు నాశతో, మణిహేమధన నిచయము = రత్నములు, బంగారు ధనసమూహములను, వేటయందు నేనుఁగుల జంపి, వాని కుంభస్థలమందలి ముత్యములు, ధాతువులందుఁ గల బంగారు వెండి మొదలగు లోహములు, శుక్రసంకల్ప = శుక్రుడు సంకల్పించిన వస్తుకాండములు = పదార్థ సమూహములు, శుక్రుఁ డే వస్తువు కోరిన నదిసంకల్పము చేతనే ప్రాయునకుఁ గలుగునని ప్రసిద్ధి. మనుష్యులు చేయు వ్యర్థసంకల్పము లన్నియు శుక్రునకు ఫలవంతములగును. 'మనుష్యేభ్యశ్చ సమాదత్తే శుక్రశ్చిత్తార్జితం ధన' మ్మని భారతము, ఉద్యోగపర్వము. అర్థకాములు = అపూర్వధనము కోరినవారు, అర్థశాస్త్రవేత్తలు = నీతి విషయమైన శాస్త్రమును తెలిసినవారు, అర్థ్యము = అమూల్యవస్తువు, ఏది విశేషము శ్రమించి సంపాదించెదమో యదియే యమూల్యము.

తా. విల్లుకాండ్రగు రాజులు మాంసము నిమిత్తము విహారము నిమిత్తము వేటయందలి యాసక్తిచేత మృగములను జంపుదురు. భూపాలనము చేయు రాజులు ధాతువులను మణులు, బంగారు, ధనసమూహమును వేటయందేకదా సంపాదింతురు. శుక్రుడు తన సంకల్పముచేతఁ గోరిన పదార్థములను సృష్టి చేయునట్లు రాజునకు సర్వము వనములఁ గదా కలుగుచున్నది. అపూర్వ వస్తువుల నపేక్షించువాఁ డే పదార్థము గోరి వనములఁ దిరుగుచు దానిని సంగ్రహించెదరో నీతిశాస్త్రవిదులు పండితులు దానినేకదా ప్రశస్తపదార్థ మనుచున్నారు.

కం. ఈమృగమణికాంచనమయ, మామహితాజినమునందు ♦ నవనీసుతయున్
దా మేలుపడియె నాతో, సౌమిత్రీ! కూరుచుండ ♦ సమ్మదమారన్. ౬౮౭

మృగమణి = మృగశ్రేష్ఠమురియొక్క, కాంచనమయ = బంగారుమయమైన, మహితాజినమునందు = మేలైనచర్మమునందు, మేలుపడియె = ముచ్చటపడియెను.

తా. ఈయొక మృగమును జంపుటవలన నేమి విశేషార్థలాభము గలుగఁగల దనెదవా-బంగారుమయమైన యీశ్రేష్ఠమగు జింకచర్మముమీఁద సీతాదేవి నాతోడ సంతోషముతోఁ గూర్చుండ నాశపడుచున్నది.

కం. మృదులతఁ బ్రసిద్ధిగాంచిన, కదళీప్రియకీప్రవేణి♦కాచర్మములున్
విదిత మగుమేషచర్మము, మడిఁ జూడుము దీనితోఁ గ♦గగానం బగునే. ౬౮౮

మృదులతన్ = మెత్తనిదగుటయందు, కదళీ = నల్లచాఱల యిట్రి, ప్రియకీ = బొల్ల యిట్రి, ప్రవేణికా = ఇది మృగజాతి భేదము. వీని చర్మము లయినను ప్రసిద్ధమైన మేఁకచర్మమైనను, దీనితోఁ సమాన మగునా? మృగచర్మములం దింతకు మేలైనచర్మము మనకు లభింపదు. కావున దీనిని సంపాదింపఁ దగును.

కం. ధారిణి యీమృగరత్నము, తారాపథమందు వెలుఁగు♦ద్వైవతహరిణం
బీరెండు నాకుఁ జూడఁగా రమణీయములు దక్కు♦ గావు నిజముగన్. ౬౮౯

తా. మృగజాతులలో భూమిమీఁద నీ జింక, ఆకాశమున చంద్రునిలోని జింక, యివి రెండే మనోహరములుగాని తక్కినవి కావు. అని నాయభిప్రాయము. అవుననన్నా నీవు చెప్పినది నిజమే. ఇది నిజమైన జింక యయినఁ గదా. ఇది మాయామృగము. ఇది జీవితెమితోఁను బట్టుపడదు. చంపితివా జింక చర్మము నీకు లభింపదు. వ్యర్థశ్రమము. మిగిలోరిక నెఱవేఱఁబో దనెదవా? అట్లైనను దీనిని జంపవలసినదె.

{శ్రీరాముఁడు లక్ష్మణునితో మారీచుమాయామృగమని పలుకుట}

ఉ. నీవు వచించినట్లు రజ♦నీచరమాయయ యేని దీని నా
భావ మడంగఁ జంపుటయె ♦ భవ్యము చూ, యిటు తొంటికేయుఁడే
కావలుఁ డై మునీశ్వరజి♦ఘాంసువు నై చరియింతునన్ నృపా
లావళి రాగ వేటలకు ♦ నన్నియు నధించును వారి నందనన్. ౬౯౦

రజనీచరమాయ = రాక్షసుఁడు తనయద్భుతయోగశక్తిచే నీ రూపము ధరించె నందువా? దీని చెట్టతలఁపు పోవునట్లు దీనిని జంపుటే శ్రేష్ఠమైన పని

సుమా. ఈ ప్రకారముగా తాటకాకుమారుడైన మారీచుడు గర్వించినవాడై మునీశ్వరులను జంపఁగోరి తిరుగుచు వేటకువచ్చిన రాజులను మోసగించి చంపుచున్నాఁడు.

ఉ. ఏపున దీనిఁ జంపుటయె ♦ యెంతయుఁ గార్యము పూర్వి మిందు వా
తాపి యనంగ రక్కసుఁడు ♦ తాపసగర్భములందుఁ జొచ్చి యా
లోపలనుండి తేలువలె ♦ లూనతదీయ పిచండుఁడౌచు హిం
సాపరుఁడై చరించు చవ ♦ సానమునం దొకనాఁ డగస్త్యుచేఁ. ౬౯

ఏపునన్ = పరాక్రమముచే, లూన = చీల్పఁబడిన, తదీయ = ఆ బ్రాహ్మణుల, పిచండుఁడు = కడుపులు గలవాఁడు, తేలునలె = తేలునకు గర్భము వచ్చినేని లోపలిపిల్లలు వల్లికడుపు చీల్చుకొని వెలికి వచ్చును. అనసానమునన్ = కడపట.

తా. ఈ కారణముచేఁ బరాక్రమించి దీనిని జంపుటే తగినకార్యము. ఈ ప్రదేశమందే పూర్వము వాతాపి యను రాక్షసుఁడు మునులకడుపులలోఁ బ్రవేశించి తేలువలె వారిపొట్టలు పగులఁ జీల్చుకొని హింసాపరుఁడై చుండి కడపట నొకనాఁ డగస్త్యమునీశ్వరుచే

క. భక్షింపంబడి యాతఁడు, కుక్షి వెడలి లేవ నున్నఁ ♦ గుంభభవుం డా
కాక్షునకు ననియెఁ హృద,యక్షోభముగాఁగ నగుచు ♦ నమరవిరోధీ! ౬౯-౩

కుక్షి = కడుపు, హృదయక్షోభము = హృదయము కలఁతపడునట్లు.

తా. భక్షింపఁబడి యతఁడు కడుపులోనుండి లేచుటకు యత్నించు సమయమున నగస్త్యుఁ డారాక్షసునితో వానిమనస్సు వ్యాకులపడున ట్లిట్లు పలికెను. ఓరీ రాక్షసుఁడా!

తే. సరకు సేయక బ్రాహ్మణ♦సంతతులను, నీదు తేజంబునను జంపి♦నిష్ఠురతను
బాపచరితుండవైతి వి♦ప్పాట నీవు, జీర్ణమైపొమ్ము నాగర్భ♦సీమ ననియె. ౬౯౩

సరకుసేయక = లక్ష్యములేక, నిష్ఠురతను = కఠినత్వముచే, ఇప్పాట = ఈ విధముగనే, ఈ యర్థమునం దిది ఆ ఈ వీ శబ్దాదిగ్రహణకముగానే ప్రయోగింపఁబడును.

తా. బ్రాహ్మణు లనిన నీకు లక్ష్యములేక నీశక్తిచే దయాహీనుఁడవై పాపపునడవడి గలవాఁడవై, వారి నందఱఁ జంపితివి. ఇప్పుడు నీ వుండు విధముగానే నాగర్భమున నీవు జీర్ణమైపొమ్ము అనెను. ఆ విధముగా నగస్త్యుఁడు వానిని జంపెను.

కం. ఈతండనును జూడఁగ నా, వాతాపిని బోలఁడా యవశ్యము ఘటసం
జాతునిచే నతఁ డీల్గిన, భీతిని నాచే నితండు ♦ పైపడి చచ్చున్. ౮౯

తా. వీఁ డా వాతాపినంటివాఁడు కాఁడా యేమి? కావున నగస్త్యునిచే నెట్లు వాఁడు చచ్చెనో వీఁడు మనల మోసగింపవచ్చెను గావున నాచేఁ జావనలసినవాఁడే.

కం. సన్నాహంబున జానకిఁ, బన్నుగ రక్షింపు వీవు ♦ పదిలంబుగ నీ
కన్నియపై నున్నవి మన,యున్ని ప్రయత్నములు కావు♦మా సతి శ్రద్ధన్.

సన్నాహంబునన్ = దృఢప్రయత్నముతో, పదిలంబుగన్ = అపాయము గాని విధముగ.

తా. నేను వేటకై పోయెదను. నీవు దృఢప్రయత్నముతో నీ సీత కపాయము గాకుండునట్లు కాపాడవలయును. మనప్రత్నయము లన్నియు నీమెపై నాధారపడియున్నవి. కావున శ్రద్ధతో రక్షింపుము.

(మనము ప్రారంభసరాకుసవధాదికార్యములకు నీమె మూలము. ఈమె వేద వతిగా నున్నప్పుడు రావణాది రాక్షసవధ సంకల్పించెను. అది నెఱవేర్చు భారము మనయందున్నది. దానికి భంగము గాకుండునట్లు లీమెను రక్షింపుము.)

కం. ఈ మృగమును వధియింపఁగ,నో మెలపునఁ బట్టుకొనఁగ♦నో నేఁ బోదున్
సౌమిత్రి! కంటె జానకి, యీమృగచర్మంబుఁ జూచు ♦ వ్యామోహంబున్.

తా. ఈ మృగము నీవు చెప్పినట్లు రాక్షసమాయ యాయెనా చంపుదును లేక సహజమృగమయ్యెనా హెచ్చరికగా పట్టితెత్తును. ఈ రెంటిలో నొకటి చేయుటకుఁ బోయెదను. లక్ష్మణా! సీతాదేవిని జూడుము. ఆ మృగచర్మముమీఁద నెంత మోహముపెట్టుకొని చూచుచున్నదో.

ఉ. కావున నొక్క–శాతతర ♦ కాండమునన్ హరిణంబుఁ ద్రుంచి నే
నావరచర్మముం గొని ర♦యంబున వచ్చెద, నంతదాఁక నీ
తావరవర్ణినిన్ మిగులఁ ♦ దత్పరతం గడు నప్రమాద మే
ధావిభనంబు మీఱఁగ స♦దా పరిరక్ష యొనర్ప తమ్ముఁడా. ౮౮

శాతతరకాండమునన్ = పదునైన యొక బాణముచేతనే. వరవర్ణినిన్ = ఉత్తమస్త్రీని.

శీతే సుఖోష్ణ సర్వాంగీ, గ్రీష్మేస్యాతు సుఖశీతలా.

భర్తృరక్షా చ యా నారీ సా భవే ద్వరవర్ణినీ ఇతి రుద్రః చలికాలమందు సుఖోష్ణమైన సర్వావయవములు గలది, ఎండకాలమందు సుఖమైన చల్లదనము గలది. భర్తయందుఁ బ్రీతిగలది వరవర్ణిని యనఁబడును. తత్పరతన్ = ఆపని

యుండే యాసక్తిగలవాఁడవై అనఁగా దిక్కులు చూచుచు నేమఱి యుండక, అప్రమాద = హెచ్చరిక తప్పని, మేధావిభవంబు = బుద్ధిసంపద.

తా. కావున నొక్కవాఁడిబాణముచే నీ జింకను జంపి చర్మము తీసికొని శీఘ్రముగ వత్తును. ఒక బాణప్రయోగమున కెంతకాలమో యంతమాత్రము కాలములోనే వత్తును. నేను బాణము ప్రయోగించుటే యాలస్యము. నేను వచ్చు వఱకు యీసీతను నీవు లక్ష్మణా హెచ్చరిక తప్పక యేకాగ్రమనస్కుఁడవో తమ్ముఁడా సర్వథా కాపాడుము.

మత్తకోకిలము. దక్షుఁడుఁ దృఢసత్త్వుఁడుఁ మతిధైర్యయుక్తుఁడు లక్ష్మణా!
పక్షిరాజు జటాయు వియ్యెడ బాసఁజే చరియింపఁగా
రక్షణంబు ఘటింపుమీ యనుఁ◆రాజబింబసమాస్యకుఁ
దీక్షఁ బూని ప్రమాద మేది ప్రతిక్షణంబును శంకిఁపై. ౬౯౮

దక్షుఁడుఁ = కార్యముచేయుటయందు సమర్థుఁడు, దృఢసత్త్వుఁడు = మిగులబలముగలవాఁడు, మతిధైర్యయుక్తుఁడు = ఆలోచన, ధైర్యములతోఁ గూడిన వాఁడు, బాసఁజే = సహాయుఁడై, ఉడురాజబింబ = చంద్రబింబముతో, సమాన = పోలికగల, ఆస్యకుఁ = ముఖముగలదానికి, ప్రమాదమేది = ప్రమాదములేక, శంకిఁపై = సందేహించువాఁడవై, దీక్షఁబూని = ఇది యొక వ్రతముగా నెంచి-ఇచ్చట జటాయుప్రశంస కాఁగలదానిని సూచించుచున్నది.

తా. పక్షిరాజగు జటాయువు కార్యసాధన సమర్థుఁడు. మిగుల బలముగల వాఁడు. కార్యాలోచనము, కార్యముచేయు ధైర్యము గలవాఁడు. అయన నీకు సహాయుఁడుగా నీసతాదేవిని ప్రతిక్షణము ఏమూలనున నేమి యాపదవచ్చునో యని శంక గలవాఁడవై పొరపాటుపడక యిదియొకవ్రతముగా నెంచి రక్షింపుము. (శ్రీ)రామచంద్రమూర్తి యీచర్యగుఱించి భారతమునఁ గొన్నిశ్లోకములు గలవు.

అసంభవం హేమమృగస్య జన్మ, తథాపి రామో లులుభే మృగాయ।
ప్రాయఃసమాసన్నవిపత్తికాలే, ధియోపి పుంసాం మలినీభవంతి.

బంగారుమయమైన జింక లోకమునఁ గలుగదు. అట్లుండియు రాముఁ డట్టి మృగమునకై యాసపడెను. ఆపత్కాలము సమీపించినపుడు పురుషులమనస్సులు ప్రాయికముగ మలినము లగుచున్నవి.

కర్మణా బాధ్యతే బుద్ధిఃన బుద్ధ్యా కర్మ బాధ్యతే।
సుబుద్ధి రపి యద్రామో, హేమం హరిణ మన్వగాత్॥

కర్మముచే బుద్ధి బాధింపఁబడునుగాని బుద్ధిచేఁ గర్మము బాధింపఁబడదు.

మించి బుద్ధిబలమునుగల రాముఁడు బంగారుజింకఁ జంపఁటం బోయెను. బుద్ధికి కర్మాను సారిణీ = బుద్ధి కర్మమునానుసరించి పోవును.

న భూత పూర్వో న చ కేన దృష్టో, హేమ్నిష్కురంగో న కదాపి వార్తా,
తథాపి తృష్ణా రఘునందనస్య, వినాశకాలే విపరీతబుద్ధిః.

బంగారుజింక పూర్వమున లేదు, ఎవరు చూచినదిలేదు, అట్టి దున్నదన్న వార్తయు నెవఁడు వినలేదు. అట్లుండియు రామచంద్రునకు దానిపై నాశకలిగెను. చేటుకాలమునకుఁ జెడుబుద్ధి పుట్టును.

శ్రీరామచర్యనలను గ్రహింపవలసిన నీతు లివి. అందు విశేష మేమనఁగా దాను భ్రమపడుటయేగాక లక్ష్మణుఁడు చెప్పినను విన్నవాఁడుగాఁడు. మారీచ మాయ యని విశ్వాసముండిన నున్నచోటున నుండియే బాణము ప్రయోగించి యుండవచ్చును. దానిఁ జెంటఁ బోనలసిన పనిలేదు కాకాసుయనిఁ జంటఁ బోయెనా? కావున ఆయనకును నది నిజమైన జింకగా నుండవచ్చు ననను భ్రాంతి పడలినదిగాదు.

సీతాదేవి లోకసామాన్యస్త్రీ యగునా? ఆమెకు దెలియని విషయములు లేవు, బంగారుజింక లోకమున లేదని యామెకుఁ దెలియదా?

'నిన్నుఁబాసి ధరాతినూజయు నేను నొక్కముహూర్తమే! నిన్నిలం గల వారిపై తమ నీటిఁబాసిన చేప లట్లన్న'యని లక్ష్మణుఁడు చెప్పినట్లు 'నను వీడి తేని మెయిదాల్చు నిజంబుగ'ననిన యంతటిపరమభక్తిగల సీతయెట్లు క్షుద్రమృగము నకై భర్తను దొలఁగియుండ నాలోచించెను? కావున కర్మానుసారము బుద్ధి యను నీతి ప్రాతీతికార్థమున నెఱుఁగనగును.

పరమార్థము విచారింతము. మనుష్యులకుఁ గోరికలు గోరు స్వాతంత్ర్యము కలదు. దాని నెఱవేర్చుభారము భగవంతునియందుఁ గలదు. ఎవరేకోరికలు దృఢముగఁ గోరినను భగవంతుఁడు దాని నెఱవేర్చును. కాని దానిఫల మనుభవింపు మనును. కావున మంచికోరికలు కోరువారికి మంచిఫలమేకలదు. చెడుకోరికలు గోరువారికిఁ జెడుఫలమె కలదు. ప్రకృతివిషయమైన కోరికలు గోరువారి కందఱకు సీతాదేవికి నచ్చినగతియే వచ్చును. మారీచునిమాయయే ప్రకృతి. ప్రపంచమున మనము చూచునవి వినునవి యన్నియు ప్రకృతిచిత్రములే. సీతాదేవి మాయజింకను జూచి భ్రమించి మోశపడినట్లు మనము చిత్రవిచిత్రములైన ప్రకృతిపదార్థములను జూచి సత్యమని భ్రమపడుచున్నాము. ఇవి నిత్యములుగావు. క్షణభంగురములు. ఆ జింక వలన సీతాదేవి యెట్లు సుఖింపఁగోరెనో అట్టులే మనము ప్రకృతిపదార్థములవలన నానందింపఁ గోరుచున్నాము. రామచంద్రమూర్తి సీతాదేవికోరిక నెఱవేర్చినట్లు

మనకోరిక నెఱవేర్చును. సీతాదేవి యనుభవించిన ఫలమునంటి ఫలము మన మనుభవించుచున్నాము. సీత కేమిఫలము గలిగెను? అది ముందు విచారింపబడును.

—♦ ౪౪ వ సర్గము. శ్రీరాముఁడు మాయామృగముఁ బట్టఁ బోవుట. ♦—

క. అని మున్నంపులవిల్లుఁ గొని, కనకమయప్రస్తరు కృపాణ♦కాండఢి యుగమున్
మనుకులుఁడు కట్టుకొని చనఁ జనె మాయామృగము బట్టి సంరంభమునన్.

మున్నంపువిలు = మూఁడుసంకరలుగల విల్లు, కనకమయ = బంగారుమయమైన ప్రస్తరు = పిడిగల, కృపాణ = కత్తిని, కాండఢి = కాండఢిరుగమున్ = రెండంగుల పొడుగును. సంరంభమునన్ = త్వరగా.

తా. మూఁడుసంకరలుగల విల్లు, బంగారుపిడిగల బొక్కు, అంగుళపొడుగు రెండు ధరించి యా మృగమును బట్టుకొను త్వరతో బయలుదేరెను.

ఉ. వింటినిఁ గేలఁ బూని నిను♦వెంటన రచ్చెను రామఁ జూచి లో
డుంటయులాడ గుండెలు తి♦ట్టూలునఁ బన్నుడు కేగ నిచ్చి యి
గంటికిఁ దోఁప దూరముగఁ♦ గాంచి రఘూత్తముఁ డుగ్ర వేగుఁడై
నెంటనె కూడఁబాఁ బని వ్యాకిచయంబుల డాఁగుఁ గోఁచెకున్. ౭౦౦

తా. చేత ధనుస్సు ధరించి తినవెంట నచ్చు రామచంద్రుని జూచి చాపను వచ్చుచున్నాఁడుగా రాముఁడిను దిగులుపడి గుండెలుపడపడ కొట్టుకొనఁగా తటాలునఁ గానరాకపోయి యల్లి పోఁడమనిన రావణుఁడు చంపునని భయపడి మరల దూరమునఁ గానరాఁగాఁజూచి రామచంద్రుఁడు మిగుల త్వరగలవాఁడై వెంటనే పట్టుకొనుటకై పరుగెత్తఁగా నది చెట్లగుంపుల చాటున డాఁగును. కానరాలేదు పోనిమ్మనిన మరలఁ గాననచ్చును.

ఏ. చేపడె నిదె యని ♦ వే పట్టఁ గోయినఁ, జంగున మెలపునఁ ♦ జొక్కలించు
గడుపవ్వు చనె నిది ♦ నిను గనుఁగొని నిలిచినఁ, దారసంబున నటఁ ♦ దారుచుంగుఁ
బసువువాఁయుచు దీని ♦ బట్టెద నని చాఁచి, బోవలలోఁపలఁ గాఁగి ♦ యెయ్యొదిగియుండు
జిక్కెఁ బో యిది యసి♦చే చాఁపఁబోవఁ జి, ప్పుక్కున నొక్కపై పు♦చిక్కుకుఱుకుఁ
తే. దోఁచు దోఁపకుండు♦నూరంబుచను డాయి, నెదుటనచ్చు మిగుల♦బెదరి చూచు
మాఱుమొగము పెట్టు♦నూతాడు తాఁగాడు, లేతగనవు మేయు♦లీలఁదిరుగు.

చేపడె = లభించె, చంగున = దాటుటయందు ననుకరణము. ఇందుఁ బ్రథమాక్షర యతులంతమే కాని ఎసంతము గాదు. 'చంగున గోడదాటు నగపాలశిఖామణిఁ జూచితే సఖా'— చూడి శ్రీనాథ ప్రయోగము. మెలపునన్ = హెచ్చరికతో,

చొక్కళించుట = నాలుగుకాళ్ళు కుప్పించిదాటుట, గడుసు = కష్టకార్యము, తారసంబున = సమీపమందు, అటకట = అయ్యోపాటనే, తారుచుండుట = సంచరించుచుండును.

తా. ఒరికెరాయని పట్టుకొనఁబోఁగా చంగున నాలుగుకాళ్ళతో నెగిరి యావల దుముకును. దూరము పోయినది యిఁకఁ జిక్కదు స్వర్థశ్రమమేల యని వెనుక ముఖమైన సమీపమందే తిరుగుచుండును. పరువెత్తి పట్టుకుందమని పరువెత్తఁగాఁ బొద లలోఁదూఱి యొదిగియుండును. చిక్కినని పొదలలోకి చేయిచాపఁగా చివుక్కున యావలవైపు దూఁకి పరువెత్తును. కాసవచ్చును. కాసగాకపోవును. దూరముననుండి మరల సమీపించును. ఎదురుగా వచ్చును. బెదరినట్లు చూచును. వాలుమొగము పెట్టును. పొమ్మనవచ్చును. కదియనచ్చును. పచ్చిక మేయును. వినోదముగాఁ దిరుగును.

మాలి. కనఁగఁ గనఁగఁ గాంతుల్ ♦ గ్రక్కు చుఁ నిల్చు ధన్వి౯
గనుచుఁ గనుచుఁ బొమ్ము ♦ స్తవ్వుగాఁ జిక్కకుండఁ౯
మునుఁగు వెజను బొణం♦బు గనుఁ మింట నాఁఁ౯
వనుల దరుల డాఁగుఁ ♦ గపటనఁ గాసి గ్రమ్మాఁగుఁ౯. ౭౨

గ్రమ్మాఁగుఁ = సోలును.

తా. రామచంద్రమూర్తి చూడఁజూడఁ గాంతులు గ్రక్కుచున్నదానివలె మెఱయుచు నిలుచును. ఆచటన విల్లెత్తెనా వృష్టి దానిమీఁదనేయుంచి దూరముగాఁ జిక్కకుండఁ బరువెత్తును. భయమున మునిఁగినట్లయి బొణమును జూచును. ఆకాశ మందే గంతులుపెట్టుచు నాఁకును. అడవులందుఁ జెట్లచాటున గుహలలో దాఁగును. గాసిపడినదానివలె వంచనచే సోలును.

సీ. వెఱచెఁ బో యని విల్లు♦మఱుఁ గిడి డాయంగఁ, దిన్నతిన్నగ మును♦నున్నవోవుఁ
జంపెన గా కంచుఁ ♦ జాపంబుఁ దీసిన, బెదరినభంగిఁ గు♦ప్పించియెగయు
దనవెంట నచ్చెడు♦జననాథుఁ జూడని, చట్టున్లై పచ్చిక ♦ నాఁకుచుండు
రిద్దు సేయక పొంచు♦రాము లీలాగతి, నోరగంటూపులఁ జూచు ♦ నొంటికంట

ఆ. మఱుగుఁ జేరు బయలు ♦ మెఱయును మబ్బుల, వడినిచందమరుండు ♦ నాఁగ నిట్లు
కాన వచ్చి కొంత ♦ కానరాక యెయికింత, నేగెఁ దీసికొనుచు♦నెంతొదవ్వు. ౭౩

తా. నన్నుఁజూచి భయపడినదని తలఁచి శ్రీరామచంద్రమూర్తి విల్లువెనుక వైపుగా నుంచుకొని దగ్గఱకుఁబోఁగా నదియును మెల్లగనే ముందుముందుగఁబోవును. ఇది చిక్కదు. దీనిని జంపెదనని విల్లు దీయఁగానే బెదరినదానివలెఁ గుప్పించి యెగయును. తనవెంట వచ్చుచున్న రామచంద్రునిఁ జూడనిదానివలెఁ బచ్చికలందు నాడుచుండును. సద్దుసేయక పొంచు రామచంద్రమూర్తిని నోరగంట నొకకంటితోఁ

జూచును. కొంతసేపు చాటుగఁ బోవును. కొంతసేపు బయలునందుఁ దిరుగును. మబ్బుల నడిమి చందురువలె నిట్లు కొంతసేపు కానవచ్చి కొంతసేపు కానరాక యాత్రమమునుండి రామచంద్రుని మిగుల దూరము తీసికొనిపోయెను.

సీ. ఒకమాఱు పొదలలోఁ♦నొదిగినట్లులె కుండు, నంచునఁ జేర వ♦స్తారిగి యుండు
నొకసారి నేలపై ♦ నొయ్యనఁ బన్నుండుఁ, జేసాచునంతలోఁ ♦ జిక్కకుండు
నొకతూరి నాయాస♦వికలత నిలుచుండు, బడలెనం చేఁగఁ గ♦స్బడక యుండు
నొకసారి వింతవే♦డుకల నాడుచు నుండుఁ, బట్టఁజూచినయంతఁ♦బాఱుచుండు

ఆ. వికటహరిణ మిట్లు ♦ గిరుకించి పించించి, యటమాటించి మిగులఁ ♦ గటమటించి
మోసగించి మాయ♦ముంచి తాఁబోలించి, తెచ్చునలను రాము♦దవ్వులాగె. ౭౦౪

తా. ఒక్కొక్కసారి పొదలలో దాఁగినట్లులే యొదిగి కానఁగాకయుండును. రామచంద్రమూర్తి దగ్గఱపోవునప్పటికి దూరముపోయియుండును. ఒక్కొక్కసారి నేలమీఁదఁ బండుకొండును. చేసాఁచిపట్టుకొను లోపలఁ జిక్కకుండఁ బోవును. ఒక్కసారి చాల బడలినదానినలె రోఁజుచు నిలుచుండును. బడలినది చిక్కినది యని చేరఁబోవఁ గానరాకయే పోవును. ఒకసారి వింతవింత యాటలాడును. పట్టఁజూచినఁ బఱచి వెత్తును. ఆ కుత్సితపుజింక యీ విధముగ మోసగించి వంచించి బేలించి రాముని మిగుల దూరమునకు నాకర్షించెను.

ఇందలిగీతములు శ్రీనాథుశైలి యనుకరణము గాననగు. మోహముయొక్క యతిశయము రామచంద్రుని మోహాతిశయము రూపింప సమానార్థక పదములే పెక్కులు ప్రయోగింపఁబడెను.

కం. అంత రుషావివశత సం,క్షోభాంతుం డయి రామవిభుఁడు ♦ బడలిక నిలిచెఁ
బ్రాంతమహోన్నతచ్ఛా,యాంతరమున శాద్వలమున ♦ సంతట నదియుఁ.

అంతఁ = ఈప్రకారము దూరము పోయిన పిదప, రుషావివశతఁ = కోపము వలనఁ గలిగిన పారవశ్యముచే, సంక్షోభాంతుఁడయి = కలతఁజెందినవాఁడై, బడలికఁ = గాసిచే, ప్రాంతి = నివాపమునను, మహోన్నత = పెద్దచెట్లయొక్క, ఛాయాంతరమునఁ = నీడయందు, శాద్వలమునఁ = పచ్చికభూమియందు.

తా. చాలదూరి మిట్లు పోయిపోయి కోపముచేఁ బరవశుఁడయి, మనస్సు కలతఁజెంద బడలి యొకపచ్చికగల ప్రదేశమున పెద్ద చెట్టునీడ నిలుచుండెను. అంతట నా జింకయు.

కం. జింకలమందలలోపలఁ, బొంకంబుగఁ గూడిమాడి ♦ పొదలుచుఁ దోఁచెఁ
సంకటతలమున రాముఁడు, బింకంబునఁ బట్టఁబోవఁ ♦ బెల్కుఱి యుఱికెఁ.

మూడి = మలసి, ఈ శబ్ద మెప్పుడు కూడి శబ్దముతోఁ గూడియే వచ్చును.

తా. జింకల మందలలోఁ గూడి తిరిగి రామచంద్రమూర్తికి నిఱుకు స్థలం బునఁ గానవచ్చెను. చిక్కినులే ఇఁక నెక్కడికిఁ బోవునని పట్టుకొనఁబోఁగా, పెల్కుఁటి = భయముచే విలవిలఁ దన్నుకొని యెగిరి పరువెత్తెను.

ఉ. నెండియు వృక్షషండపద ♦ వీగత మై కనఁబడ్డ రామచం
ద్రుండు నితాంతరోషమునఁ ♦ ద్రుంచెద దీని న టంచుఁ బూని మా
ర్తండరుచిప్రచండభయ ♦ ద్రదుహిణప్రవినిర్మితాస్త్రము
ద్దండత నారిఁ గూర్చి మృగ ♦ దానవునిఁ గుటీచూచి వైచినఁ. ౭౦౭

స్నిగ్ధషండపదవీగతమై = చెట్లగుమూహములగల ప్రదేశమున నుండునదియై, మార్తండ = సూర్యునియొక్క, రుచి — కాంతినంటి కాంతితో, ప్రచండ = మిగుల తీక్ష్ణమైన, భయద = భయము గలిగింప, ద్రుహిణ = బ్రహ్మచే, ప్రతినిర్మితాస్త్రముఁ = చక్కఁగా నిర్మింపఁబడిన యస్త్రమును, ఉద్దండత = భయంకరముగ, నారిఁ = అల్లెతాటియందు. ఈ యర్థమున నిది దేశ్యమని శబ్దరత్నాకరమునఁ గానవచ్చుచున్నది కాని నారీ యోషితి మూర్ధ్వ్యంచ. అను రభసుని ప్రయోగము పలన నిది సంస్కృతశబ్దమే యని గ్రహింపవగు. మృగదానవునిఁ = మృగరూపము ధరించిన దానవుని. మధ్యమపదలోపి సమాసము.

తా. మఱియును నది చెట్లగుంపులుండు ప్రదేశమునందు కానరాఁగా రామ చంద్రుఁడు మిగుల గోపించి దీనిని జంపెదనని సూర్యకాంతిగల బ్రహ్మాస్త్రమును వింట సంధించి యామృగరూపధారియైన రాక్షసుని గుటీచూచి వేయఁగా.

—{ శ్రీరాముని బాణముచే మారీచుఁడు హాలక్ష్మణా యని యఱచి చచ్చుట. }—

శా. ఆనాగాచము తాటకాతనయ హృ♦ద్యూదేహముం దూఱి వే
గానఁ వానిద యూహృదిం బగుల ఫ♦ట్కారంబుతోఁ జీల్చఁగా
నానాకీశవిరోధి తాటిపొడ వా♦చస్పైహతి న్నిట్టిపా
ర్థి నేలం బడె భైరవారవముతో ♦ నల్పాయు వీరీతిఁగ. ౭౦౮

నాగాచము = బాణము, హృదిఁ = వక్షమును, నాకి + ఈశ + విరోధి = దేవతాప్రభువైన యింద్రునకుఁ బగవాఁడు — తాటిపొడవు = తాటిచెట్టునెత్తు, మిట్టి పార్థి = ఎగిరిపడినవాఁడై, భైరవారవముతోఁ = భయంకరధ్వనితోఁ, అల్పాయు = ఆయుస్సు లేనివాఁడు, ఫట్కారంబుతోఁ = ఫట్టనుశబ్దముతోఁ—వానిదయూ హృదిఁ = రాక్షసుని దేయగు హృదయమును—ఇట్లు చెప్పుటచే రాక్షసుఁడు తనయోగబలముచే

జింకగా మాఱితినను హృదయము మునుపటి హృదయమే కలవాఁడై దానియం దున్నాఁడని యెఱుఁగవలయు. హృదయమునఁగాక మఱియెక్కఁడ దెబ్బతగిలినను జచ్చియుండఁడు. తప్పించుకొని పోయియుండును మాయాదేహము అనుటచే, దేహము మాత్రమే యోగశక్తిచేఁ గల్పితము. ఇచ్చట మాయ యనునది యోగశక్తియే.

తా. ఆ బాణము మారీచుఁడు తన యోగశక్తిచేఁ గల్పించుకొనిన శరీరమున దూఱి శీఘ్రముగ మారీచునిదే యైన హృదయము ఘట్టని శబ్దమిచ్చునట్లు చీల్చఁగా ఆ రాక్షసుఁడు ఆ దెబ్బ వేగనునకు తాటిచెట్టు పొడవున భయంకర ధ్వనితో నెగిరిపడెను. ఆ క్షీణించిన యాయుస్సుగల రాక్షసుఁడు.

చ. మరణముఁ గూరుచుం దనదు ♦ మాయశరీరము వీడి యెట్లు లా
ధరణితనూజ లక్ష్మణుని ♦ దవ్వుగఁ బంపును, రావణుండు నే
కరణి హరింపఁ గల్గు నల ♦ కంజదళాక్షి నటంచు యోజనా
పరుఁ డయి యర్ధభంగి రఘు ♦ వర్య నెలుంగునుబోలు నెల్లనన్. ౭౦

వీడి = వదలి, మాయశరీరము వదలకున్న లక్ష్మణాయని యఱుత సాధ్యపడదు. ఏకరణిహరింపఁగల్గున్ = ఏమిచేసిన రావణుఁడు సీతను హరింపఁగలఁడు. తా నూరక చచ్చిన రావణుఁడు బ్రతికిపోవును. తన్నుఁ జంపించిన కారణముచే వాఁడును జచ్చునుగాక యనియే యోజించెను. ఇప్పు డఱుతకున్నను రావణుఁడు చేయఁగలిగి నది యేమియు లేదుకదా. కాఁపున తనతోపాటు రావణాసురుఁడు చావవలయు ననియే మారీచుని యుద్దేశము.

తా. ఈ ప్రకారము దెబ్బతిని మరణించుచు తన మాయశరీరము వదలి యేమిచేసిన సీత లక్ష్మణుని దూరముగాఁ బంపును. రావణుఁ డెట్లు సీతను హరింపఁ గలుగును, అని యోజించి తగినరీతిని రాముని కంఠధ్వనివంటి కంఠధ్వనితో.

కం. హాసీత లక్ష్మణా యని, మాసరరవ మార నఱచి ♦ మనుజాధముఁడు నై
జాసురరూపముతోఁ డని, జాసువులఁ విడిచి యవని ♦ నాక్షణమ పడెఁ. ౭౧

మాసరరవము = అధికమైన ధ్వని, మనుజాధముఁడు = రాక్షసుఁడు, నైజాసుర రూపముతో = తన సహజమైన రాక్షసరూపముతో, నిజాసువులఁ = తన ప్రాణము లను, అవనిఁ = భూమిమీఁద.

దీనివలన మారీచుఁడు మారీచాకారముతోనే చచ్చిపడె నని యేర్పడు చున్నది. మారీచుఁడు మాయామృగ మగుట యోగబలముచే నని తెలియనగు. యోగబలముచేఁ బరకాయప్రవేశము చేయవచ్చును. దీనియందుఁ జీవుఁడు ప్రాణం

ద్రియములనుగూడఁ దీసికొని మఱియొక దేహమునందుఁ బ్రవేశించును. మొదటిదేహ మాకారణమున శవమై పడియుండును. దేహము వేఱు తాను వేఱును జ్ఞానసిద్ధి పొందిన వారు దీనిని జేయవచ్చును. (శ్రీ) శంకరాచార్యులవారిట్లు చేసినవారే. ఇది పరకాయ ప్రవేశము కాదు.

ఇంద్రియములందు సంయమము చేసిన వో శీఘ్రధారణాబలమున నొక దేహమే మఱియొక దేహముగ కీటకము భ్రమరమైనట్లు లగును.

కావునఁ జే భగవత్సారూప్యము సాయుజ్యము కోరువారు ఆయన రూపముఁజే సర్వదా-అంతకాలమందు సహితము తీవ్రముగ ధ్యానించిన భగవత్స్వరూప సాయుజ్య ములు లభించును. తక్కినవారి కిది యెంతో కాలము పట్టును. యోగసిద్ధులం దీమార్పు త్రుటిలోనే వచ్చును. వారి ధారణశక్తి యట్టిది. ఇందొక దేహము మఱియొక దేహ ముగా పరిణమింపుఁగాని ధారణాశక్తి యెంతవఱకుండునో అంతవఱకే ఆ శరీరముండును. ముక్తుని శరీరము భగవద్దత్తము కావున దానికి మార్పు రాదు. శాశ్వతముగానే యుండును. మనశక్తిచే దెచ్చుకొన్నది మనమనోబలముకొలఁది యుండును. ఎప్పుడు మనస్సు చెదరునో యప్పుడా దేహముపోయి యథాప్రకారమగును. కావునఁ జే మరణ-సురత-నిద్రలందు మాయాశరీరములు నిలువవు. ఆ దశలందు ధారణ లేదుగదా ; మారీచుఁ డీ తెగలోఁ జేరినవాఁడు.

దేవతల నరముచే గోరినరూపములు ధరించుశక్తి గలుగును. వారికి సంకల్పము మాత్రము గలిగినఁ జాలును. రావణాసురుఁ డీ తెగలోఁ జేరినవాఁడు. ఈ తెగలోఁ జేరినవా రేరూపముతోఁ జక్కరో నిద్రింతురో యప్పుడును, వారి కా దేహములే యుండునుగాని మాఱవు.

రావణాసురుఁడు సహజముగ పదితలలవాఁడు. కోరినపుడు రెండుతలలవాఁ డగును. మఱి యే రూపమైన ధరించును. ఈ కారణముచేత వాఁడు రెండు తలల వాఁడై చచ్చిపడెనేకాని పదితలలవాఁడు గాలేదు. వానికిఁ దలలు సహజముగ రెం డని శత్రువులను భయపెట్టవలసినపుడు పీర్లపండుగులో బచ్చెన తలకాయలు తగి లించుకొనునట్లు వాఁడును దగిలించుకొనుచుండె ననిఁ గొందఱు వ్రాయుట పరిహాస స్పదము. బచ్చెనతలలు తెగఁగొట్టిన మరల నెట్లు మొలచును. విశాల లక్ష్యము నివారించుటకుఁగాను రామునితో యుద్ధము చేయునపుడు రెండు తలలవాఁడే యయ్యెను.

ఈ కారణముచేతనే

భక్తాస్తే యాదృశేరూపే, సంసారపద మాశ్రితాః
తాదృశం తే సమీక్షంతే పరమవ్యోమవాసినా॥

గృహస్థు లేరూపమునందు భక్తిచేయుదురో పరమపదమందు వా రటువంటి రూపమే చూతురు. అనఁగా సీతారామభక్తులు సీతారామలక్ష్మణాంజనేయు లనే ధ్యానింతురు. లక్ష్మీనారాయణుల ధ్యానించువారు ఆ స్వరూపమునే ధ్యానింతురు. పాషాణము గాఁగోరువారు పాషాణమే యగుదురు—లయము కోరువారు లయమే యగుదురు.

తే. హేమమాలి మహాదంష్ట్రి ♦ హేమభూషుఁ, జిత్ర కేయూరమండితు ♦ శితకలంబ
నిహతు రాక్షసరూపు నిర్నిద్రభయద, వేషు రక్తాంగు క్షితితల♦వేష్టమానుఁ.

హేమమాలిన్ = బంగారుమాలికగల వానిని, మహాదంష్ట్రిన్ = పెద్ద కోఱలుగలవానిని, హేమభూషున్ = బంగారాభరణములు గల వానిని, చిత్ర కేయూరమండితున్ = వింతయగు భుజకీర్తులచే నలంకరింపఁబడిన వానిని, శితకలంబ నిహతున్ = వాఁడి బాణముచేఁ జచ్చినవానిని, రాక్షస రూపున్ = రాక్షస సాకారముగల వానిని – నిర్నిద్ర భయదవేషున్ = హెచ్చరికతోఁగూడిన భయంకర వేషము గలవానిని, రక్తాంగున్ = ఎఱ్ఱని దేహము గలవానిని, నెత్తుటిచేఁ దడియుటచే రక్తాంగుఁడు, క్షితితలవేష్టమానున్ = భూమిమీఁద పొరలెడివానిని.

తా. బంగారుహారములు, పెద్దకోఱలు, బంగారుసొమ్ములు, చిత్రమైన భుజ కీర్తులు గలిగి భయంకరాకారముతో నెత్తుటఁ దడిసిన యెఱ్ఱని దేహముతో వాఁడి బాణముచేఁ గొట్టఁబడి నేలఁబడి పొరలుచుండు రాక్షసరూపుని.

మ. కని సౌమిత్రి నచించినట్టి యలవా♦క్యంబుల్ మదిం దోఁపఁగా
జనకాపత్యముపై మనం బరుగఁ గా♦సల్యాత్మజుం డాత్మలో
ననుజుం డియ్యది తాటకాతనయుమా♦యల్ పో యటం చెంచె మ
త్తునిశాతా♦స్త్రనిహన్యమానుఁ డితఁ డా♦దోషాటనాథుండె గా.

జనక + అపత్యము = జనకునిబిడ్డ – సీత, అనుజుండు = లక్ష్మణుఁడు, మత్ – నాయొక్క – సునిశాత = మంచి పదునైన, అస్త్ర = అస్త్రముచే, నిహన్యమానుఁడు = కొట్టఁబడినవాఁడు, దోషాటనాథుండె = రాక్షసుఁడె, దోషా + అటనుఁడు = రాత్రి యందుఁ దిరుగువాఁడు.

తా. చూచి లక్ష్మణవాక్యములు స్మరణమునకురాఁగా సీతమీఁద మనస్సు పోఁగా రాముఁ డిట్టులు తనలోఁ దలఁచెను. లక్ష్మణుఁ డిది మారీచుమాయలే యని తలంచెను. ఇప్పుడు నా బాణముచేఁ జంపఁబడినవాఁడు ఆ రాక్షసుఁడే యగును.

కం. హాసీతా లక్ష్మణ యని యాసురనాథుండు బిగ్గ ♦ నఱచుచుఁ జచ్చెన్

భూసుతయును సౌమిత్రియు, నేసందమువార లైరొ ♦ యెలుఁగున్ వినుటన్.

చచ్చెడివాఁ డూరక చావక హాసీతా లక్ష్మణా యని యా రాక్షసుఁడు గట్టిగా నఱచి చచ్చెను. ఈ మాటవిని సీత యు లక్ష్మణుఁడు నీఛ్వని విని యెట్లయిరో.

ఏసంబము = ఏ + చందము, ఇది త్రికపూర్వక కర్మధారయ సమాసము. కర్మ ధారయంబునఁ బరంబైన పురుషములకు గసడదవలు వైకల్పికముగనగు. సు. వ్యా. సంధి ౬౧.

ఓ-రామా యిటువంటి కొండదరిలో నొంటిం బులుల్ సింగములుల్
గాసిం బెట్టెడు కుట్ట నట్టడవిలో గల్గువ్వి క్రీనీడ నే
నాసం గట్టితి వేటిగడ్డ నిలు నీ వాకొన్నచో గూమి నీ
ప్రే సుట్టంబులు దెచ్చిపెట్టెదము నీ కిందేటికే లింగమూ। కాది. సుం.

విశ్వామిత్రుని యాగవేళ రామచంద్రమూర్తి వహరీచుసిఁ జంపక విడిచినది ఈకార్యము నిమిత్తమే.

యన్నామాఽక్షోపిమరణే స్మృత్వా। తత్తాస్యా మాప్నుయాత్ । కిము తాగే హరిం పశ్యం స్తేనైవ నిహతో సురః । తద్దేహా దుత్థితం తేజః సర్వలోకస్య పశ్యతః । రామమేవావిశద్దేవా విస్మయం పరమం జగుః । కింకర్మ కృత్వా కిం ప్రాప్తః పాతకీ ముని హింసకః । అథవా రాఘవస్యాయం మహిమా నాత్ర సంశయః । రామ బాణేన సంవిద్ధః । పూర్వం రామ మనుస్మరన్ । భయాత్సర్వం పరిత్యజ్య గృహవిత్తాది కంచ యత్ । హృది రామం సదా ధ్యాత్వా నిర్ధూతాశేషకల్మషః । అంతేరామేణ నిహతః పశ్యన్రామ మాపసః । ద్విజోవా రాక్షసోవాపి, పాపీవా ధార్మికోపివా। త్యజన్ కళేబరం రామం స్మృత్వా యాతి పరంపదమ్. అధ్యాత్మ ౩.

ఎంతటి యజ్ఞుఁడైనను మరణ కాలమందు నెవని నామము స్మరించినచో నవఁబోసి సముఁడగునో (దీనికే సాయుజ్యనుని పేరు) యట్టి హరి నెదుటఁజూచుచు నాయనచేతనే రాక్షసుఁడు చంపఁబడెను. ఆ దేహమునుండి లోకమంతయుఁ జూచుచుండ నొక తేజస్సు వెలువడి రాముని దేహమునందుఁ బ్రవేశించెను. మునుల హింసించుచుండిన పాపి వీఁడుచేసిన కార్యము లేమి వీనికిఁ గలిగిన భగవత్ప్రాప్తి యేమి యని దేవత లాశ్చర్యపడిరి. ఇది రాముని మహిమయే సందేహము లేదనుకొనిరి. రాముబాణముచేఁ గొట్టఁబడుటను, పూర్వమందు రాముని స్మరించుటచేతను, భయముచే విల్లు, ధనము సర్వము వదలి (౬౧౫ – ౬౧౮ పద్యములు చూడుము) హృదయమందు సర్వదా రాముని స్మరించి సమస్త పాపములు నాశము చేసికొని మరణకాలమందు రామునిచేఁ జంపఁబడి యాయనను జూచుచు బ్రాణము విడిచి రామునిఁబొందెను. బ్రాహ్మణుఁడైనను, రాక్షసుఁడైనను పాపి

యైనను ధర్మాత్ముడైనను, రాముని స్మరించుచుఁ బ్రాణము విడుచువాఁడు పరమపద మునకుఁ బోవును.

పరుసవేది లోహభగవద్విగ్రహమువలెనే కటికవాని కత్తిని బంగారు చేయును. దానిస్పర్శ యుండినఁ జాలును.

కం. అని భీతి మేనఁ బులకలు, జనియింపఁగ నొండుమృగముఁ ♦ జంపినమాంసం
బును గొని యాశ్రమభూమికిఁ, జనుచుండెను రాముఁడెంతొ♦సత్వరుఁడగుచున్.

పులకలు...రూ. పులకములు. గగ్గురులు.

తా. అని భయమున దేహమునందు గగ్గురు జనింపఁగా నొక్కమృగమును జంపి యామాంసమును గొని శీఘ్రయానమున రామచంద్రమూర్తి యాశ్రమమునకు వచ్చుచుండెను.

—♦ ౪౫–వ సర్గము. సీతి లక్ష్మణుని రామునకు సహాయుండుఁగఁ బొమ్మనుట. ♦—

ఉ. అక్కడ భర్తృకంఠసదృ♦శార్తరవంబును నాలకించి యు
మ్మక్క యిదేమి లక్ష్మణ! ర♦యంబునఁ బర్వెడు రాముఁ జూడ నా
కక్కట గుండె రుల్లు మనెఁ ♦ ప్రాణము తత్తఱలాడఁ జొచ్చెఁ దా
నెక్కటి యందుఁ జిక్కెనొ మ♦తేమి ఘటిల్లెనొ యేమి సేయుదున్. ౭౧౫

అక్కడ = ఆశ్రమమందు, భర్తృ = పెనిమిటియొక్క, కంఠ = కళిస్వర ముతో, సదృశ = సమానమైన, ఆర్తరవంబును = దుఃఖశబ్దంబును, ఆలకించి = సీత యభ్యాహారము, అమ్మక్క = అయ్యో, ఎక్కటి = ఒంటరిగాఁడు.

తా. ఆశ్రమమందు సీతాదేవి తనపెనిమిటి కంఠస్వరము దుఃఖముతోఁ గూడినదై వినిపింపఁగా విని లక్ష్మణుఁ జూచి యయ్యో లక్ష్మణా! యిది యేమి విపరీతము? రామచంద్రునిఁజూచుటకుఁ ద్వరగాఁ బరువెత్తుము. ఆధ్వని వినఁగానే గుండెలు ఝల్లు మనుచున్నది. ప్రాణము చలించుచున్నది. రామచంద్రమూర్తి యెంటివాఁడు ఎక్కడ నెవరిచేతులలోఁ జిక్కెనో లేక మఱేమైన నాపద గలిగెనో నే నేమి సేయుదును.

పదునాలుగువేలమంది యోధుల నొక్కరుఁడు తనకన్నులయెదుటఁ జంపఁగాఁ జూచియు నాయన కేమో యాపద వచ్చిన దని తలఁచుట కర్మబలిష్ఠ మగుటచేతినే కదా. 'అయ్యవారి పెండ్లాని కాపదవచ్చినను గష్టమే సంపదవచ్చినను గష్టమే' యన్నట్లు స్త్రీలకు సంతోషమువచ్చినను దేహము తెలియదు. శోకమువచ్చినను దేహము తెలియదు. ఉన్న తెలివి యూడిపోవును.

చ. అఱచుచు నున్నవాఁడు భవ ♦ దగ్రజుఁ డాతనిఁ గావఁ బోఁగదే
బిఱబిఱ నాదుతమ్ముఁ డతి ♦ వీరుఁడు బాసట యై నటంచు నె
ల్తెఱఁగున నాసలం గొనెనొ ♦ ధీనుఁడు రాక్షసకోటి ముట్టఁ బె
ల్కుఁటి హరిసంచయావృతము ♦ కోడెవిధంబున నుమ్మలింపఁడే. ౭౧౬

భవత్ + అగ్రజుఁడు = మీ యన్న, బాసట = సహాయుఁడు, పెల్తుటి = భయపడి, విలవిలలాడుచు, హరిసంచయావృతము = సింహముల గుంపుచేఁ జుట్టఁబడినది, ఉమ్మలింపఁడే = దుఃఖింపఁడా.

తా. లక్ష్మణా! మీ యన్న యఱచుచున్నాఁడు. త్వరగా నాయనను గావఁ బోవయ్యా. నాతమ్ముఁడు మిగుల పరాక్రమవంతుఁడు. నాకు సహాయుఁడగును. అని యెంతయాశ పెట్టుకొనియున్నాఁడో రాక్షసకోటులు చుట్టుకొనఁగా సింహముల గుంపులు చుట్టుకొనఁగా నుండెడి కోడెవలె నెంత దుఃఖించుచున్నాఁడో ?

క. అని చెప్ప లక్ష్మణుండును, దినయగ్రజు శాసనంబుఁ ♦ దలఁచి చనక ని
ల్చినఁ గని కుపితాత్మకుఁ డై, జనకతనూజాత యిట్లు ♦ సౌమిత్రి కనుఁ. ౭౧౭

అగ్రజుశాసనంబు = సీతను సర్వవిధములఁ గాపాడుమనిన యన్న యాజ్ఞను, కుపితాత్మకుఁ డై = కోపించిన మనస్సు గలవాఁడై.

తా. అని చెప్పఁగా లక్ష్మణుఁడు సీతను గాపాడుమని చెప్పిన యన్న యానతి దలఁచి పోక నిలిచియుండఁగాఁ జూచి కోపించి సీత లక్ష్మణునితో నిట్లనెను.

—♦ సీత లక్ష్మణునిఁ గోపించి పలుకుట ♦—

శా. సౌమిత్రీ! భవదగ్రజాతునకుఁ గష్టంబైన యీకాలమం
దేమాత్రంబును నీవు దోడ్పడఁగ నూహింపంగనుఁ లేమి నొ
రా మిత్రాకృతి సంచరించెడి మహాప్రత్యర్థి వం చెంతు దు
ష్కామీ! రాముఁడు నీకు నేచెడుగులం గావించె నో వంచకా. ౭౧౮

సౌమిత్రీ = సుమిత్రానందనా. అడవికి నిచ్చునపుడు మీయమ్మ నీకేమి చెప్పెను నీవు చేయునది ఏమి అని భావము. భవత్ + అగ్రజాతునకు = మీ అన్నకు, లోకములో మఱి యెవ్వరికో కాదు. మిత్రాకృతిఁ = మిత్రుని యాకారముతో అనఁగా మిత్రునివలె వేషము వేసికొని, మహాప్రత్యర్థివి = గొప్ప శత్రువవు, దుష్కామీ = చెడ్డ కామము గలవాఁడా, వంచకా = మోసగాఁడా.

తా. సుమిత్రపుత్రా! మీ యన్నకుఁ గష్టము ప్రాప్తించిన యీకాలమునఁ గొంచెమైన సాహాయ్యము చేయుద మని యూహించినవాఁడ వైనను గావు. ఆ కారణముచే స్నేహితునివేషము వేసికొని తిరుగుచుండు గొప్ప శత్రు

వని నేను దలంతును. దుష్ట కామము కలవాఁడా! ఓరీ వంచకుఁడా! నీకు రామ చంద్రమూర్తి యేచెడ్డ గావించెను.

చ. ఎఱిఁగితి లెమ్ము నీ తెఱఁగు ♦ లెల్లను లక్ష్మణ! రామచంద్రుచా
గఱి యభిలాష చేసెదవు ♦ కల్మషచిత్తుఁడ! నానిమిత్త మా
మొఱి చెవులారఁగా వినియు ♦ మోహము సైఁ నడు గెత్తి పెట్ట కి
ట్లుఱిక తిరుండ వైతి, విటు ♦ లోర్వుమెయిన్ సుజనుండు నిల్చునే! ౭౧౯

చాఁగఱి = మరణము.

తా. లక్ష్మణా! నీ విధము నీయాలోచన తెలిసికొంటినిలే. పాపపుమనస్సు గలవాఁడా! ఆయనయార్తధ్వని స్పష్టముగ వినియును, నామీఁద నుండు మోహ ముచే నన్ను గ్రహింపఁ గోరి యచటికిఁ బోవుట్కై యొక యడుగైన నెత్తిపెట్టక స్థిరముగ నిలుచున్నవాఁడవై తివి. అన్నకు నాపద నచ్చిన వేళలో సుజనుఁ డయిన వాఁడు పోక యిట్లు నిలుచునా?

రామునిఁ గాచియుండు మని నీతల్లి నీకుఁ జెప్పెనుగాని నన్నుఁ గాచియుండు మని చెప్పలేదు గదా. ఆమెమాటనే నీవలక్ష్యము చేసినవాఁడవు. నా మాట యలక్ష్యము సేయకుందువా.

ఉ. అన్నకుఁ జేటు గూరుట ప్రి♦యం బగు నీకెద స్నేహ మన్నపై
సున్న నిజంబు నీవు వనిఁ ♦ జొచ్చుట ముఖ్యము రాముకై కదా
యన్నిరఘూత్తమ్రప్రాణమున ♦ కాపద వచ్చిన వేళ నేమిగా
నన్నిటఁ గాచి యుండెదు మ♦నంబున జంకవ యెంత చెప్పినన్. ౭౨౦

తా. ఏల నిలిచితినందువా? అన్నకుఁ గీడుమూఁడుట నీకు సమ్మతము గనుక నిలిచితివి. నీకు నన్నపై స్నేహము సున్న. ఇది నిజము. నీ వడవులకు వచ్చిన యుద్దేశ మేమి? నీతల్లి నీకేమి చెప్పెను? ముఖ్యముగ రామచంద్రుసేవకై కదా వచ్చితివి? రాముని సేవింపుమని కదా నీతల్లి నీకుఁ జెప్పెను. అటువంటి నీ విషయ మున నేపాప మెంచనట్టి రామచంద్రునకుఁ ప్రాణాపాయము వచ్చినపుడు అచ్చ టికిఁ బోక యేమని నన్నుఁ గాచుచుండెదవు. ఇంత చెప్పినను లక్ష్యములేక మనస్సు నండైనఁ గొంచెమైన జంకవే? రాముని రక్షించిన నాప్రాణము రక్షించినట్లు లగునుగాని రాముఁడు లేకున్న నా ప్రాణము నీవు కాపాడిన నిలుచునా?

కం. భీతహరిణాక్షి యీగతి, భీతహరిణిచందమునను ♦ బెగ్గిలి బాష్ప
వ్రాతములు దొరఁగఁ బలికిన, శ్లాతనయామణిని గాంచి ♦ సౌమిత్రి యనున్.

భీతహరిణాక్షి = బెదరిన జింకకన్నులవంటి కన్నులు గలది, భీతహరిణి

చందమునను - భయపడిని యాఁడుజింకవలె, బెగ్గిలి = భయపడి, బాష్పప్రవాతములు = కన్నీళ్ళ సమూహములు, తొరఁగఁ = రాలఁగా.

తా. స్వభావముచేతనే బెదరిన జింక కన్నులవంటి కన్నులు గలది. దానికిఁ దోడుగా నిప్పుడు రామున కేమియో యాపద వచ్చెనని భయపడినది కావున భయపడిన యాఁడుజింకకన్నులవంటి కన్నులుగల సీత కన్నీళ్ళు రాలఁగా పలుకుట విని యామెను జూచి లక్ష్మణుఁ డిట్లనెను.

—• లక్ష్మణుఁడు సీతకు సమాధానముఁ జెప్పుట. •—

చ. వదినె! యి టేటి కమ్మ భయపాటునఁ గుందెదు, నీమనోహరుఁ
త్రిదశమనుష్యయక్షఫణిదేవవిరోధిపిశాచనాయకుల్
కదనమునందుఁ దాఁకియు ముఖాముఖి నిల్వఁ గలారె? వారికిఁ
బ్రదుకులు దీపుగా వె? మాకిప్రాణము లంతటిచేఁదె యేరికిఁ? ౭౨

వదినా = వదినె—వదిన యని రెండు రూపంబులు గలవు - అన్న భార్య - భార్యయక్కకు వదిన యనియే పేరు. వధూశబ్దభవము. మనోహరుఁ = భర్తను, త్రిదశ = దేవతలయు, మనుష్య - మనుష్యులయు, యక్ష = యక్షులయు, ఫణి = సర్పములయు, దేవవిరోధి = రాక్షసులయు, పిశాచ = పిసాసులయు, నాయకుల్ = ప్రభువులు, కదనమునందుఁ = యుద్ధమునందు, ముఖాముఖి = ఎట్టయెదుట.

తా. వదినా! యేలమ్మ యింతఁగా భయపడి దుఃఖించెదవు. నీపతి దేవతల, మనుష్యుల, యక్షుల, సర్పముల, రాక్షసుల, పిశాచముల నాయకులైనను, యుద్ధమునఁ దాఁకి యెట్టయెదుట నిల్వఁగలరా? వారికి మాత్రము బ్రదుకవలెనను నాశలేదా. ఎవరికైనఁ బ్రాణములు చేఁదా? ఏది తీపనినఁ బ్రాణము తీపు అను సామెత వినలేదా?

చ. ఇటు తగు నమ్మ నీకు వచియింపఁగ, రాముఁ డవధ్యుఁ డెందు, నె
క్కటి సిను వీడి నాకుఁ జనఁ గాలెటులాడెడి, ముజ్జగంబు లో
క్కటఁ బయి నెత్తెనేని సనగప్రతిపంథిమరుద్గణంబునేఁ
దిటముగ రాముఁ డాశుగ తతిం బరిమార్చును దీర్చు నందఱిన్. ౭౩

నీకున్ = గొప్పవంశమునఁ బుట్టిన నీకును అయోనిజగాఁ బుట్టిన దేవతవంటి నీకును, శ్రీరామచంద్రు నంతటివానికి భార్యవైన నీకును, పతివ్రత కన్యవైన నీకును, స్వభావముచే సాధ్వీ గుణములు గల నీకును, అవధ్యుఁడు = చంపఁబడ నాధ్యముగాని వాఁడు, ఎక్కటి = ఒంటరిగా, సనగ + ప్రతిపంథి + మరుత్ + గణంబునేఁ = ఇంద్రునితోడి దేవతా సమూహమునైనను, ఆశుగతతిన్ = బాణ సమూహముచే, పరిమార్చును = చంపును.

తా. నీనోర నచ్చిన మాటలు నీవు చెప్పఁదగినవి కావు. రామచంద్రమూర్తి యెవరిచేతను జంపఁబడువాఁడు కాఁడు. ఒంటిగా నిన్ను విడిచిపోవుటకుఁ నే నొకయుడు గైన నెత్తిపెట్ట నెట్లు సాధ్యము? మూఁడులోకము లొక్కటిగాఁ జేరి దండెత్తి వచ్చినను, ఇంద్రుఁడు దేవతలు గలసి వచ్చినను, ధీరుఁడై చలింపక నిలిచి రామచంద్రుఁడు బాణములచేఁ జంపును. అందఱను నాశముచేయును.

కం. నమ్ముము నా మాటను, మది, సిమ్మళిముం గనుము దేవి ♦ నీనాథుఁడు శీ
ఘ్రమ్మున మృగముం జంపి సు,ఖమ్మున నిట వచ్చు నేల ♦ కళవళపడఁగన్. ౭౨౮

కళవళపడఁగన్ = వ్యాకులపడఁగా.

తా. అమ్మా నామాట నమ్ముము. మనస్సున నిశ్చరించుకొనుము. నీ భర్త శీఘ్రముగ మృగమును జంపి సుఖముగ నేకీకు లేక యిచ్చటికి వచ్చును. ఏల కలఁత చెందెదవు?

కం. రామునిస్వరంబు గా దది, యేమాయావియొ రవంబు ♦ నెనఁగించెఁ జుమీ
యే మన గంధర్వనగర, మూ నూడ్కొని గలుగఁజేసె ♦ నాయసుయుండే. ౭౨౯

తా. మనము విన్నది రామచంద్రమూర్తి కంఠస్వరము గాదు. ఏ మాయల మారియో యీ విధముగ ధ్వనించెను. ఆ మారీచ రాక్షసుఁడే గంధర్వనగర మగుట నలె స్వరము కలిగించెను. గంధర్వ నగరము. మేఘముల చిత్రసన్నివేశము – గంధర్వ నగరం ప్రోక్తమింద్రజాలం మనీషిభిః అని గంధర్వనగర మనఁగా, సింద్రజాలమనియుఁ గలదు. లేని దున్నట్లు కనఁబడఁజేయు శక్తి.

ఉ. ఇల్లడి పెట్టి పోయు సిను ♦ నియ్యెడ రాఘవుఁ డిమ్మహాత్ము ఏ
ల్కొల్లను బొల్లు చేసి యెటు ♦ లేగుదు, వైరము పూని యున్నవా
రల్లఖరుండు చచ్చినది ♦ యాదిగ రాక్షసు లెల్ల, వారలే
కల్లరనంబు నించెదరు ♦ భూతుకులై సతి యేల చింతిలన్. ౭౩౬

తా. నీవు పో నీవు పో యనెదవే నే నెటులమ్మా పోదును. నిన్ను నా రక్షణమునం దుంచికదా రామచంద్రమూర్తి పోయెను. ఇల్లడి యుంచిన సొమ్ము పాడుచేసి పోవువాఁడు సొమ్మకాఁడు వచ్చి యడిగిన నేమి యుత్తరము చెప్పఁగలము? రామచంద్రమూర్తి వచ్చెనా యిదియా నిన్ను జేయుమని చెప్పిన పని యని యడుగఁడా? ఆయన యాజ్ఞ నుల్లంఘించి యాయన మాట వ్యర్థము చేసి నేనెట్లు పోదును? నేను వెడలిపోయిన నీగతి యేమి? నా కేమి యపాయము వచ్చె ననెదవా? ఖరుఁడు చచ్చినది మొదలు రాక్షసు లంతయు మనమీఁద పగ పూని యున్నారు. ఏ విధముగనైన మనలను జంపవలయునని కుట్రలు పన్ను

చున్నారు. వారే మనలను వేఱుచేయుటకై యిటువంటి మోసపుధ్వనులు చేయు చున్నారు. ఇది యాలోచింపక నీవేల దుఃఖపడెదవు.

♦— సీత లక్ష్మణుని నిష్ఠురంబులు పలుకుట —♦

కం. అని సౌమిత్రి వచించిన, జనకతనూజాత కోప♦సంరక్తవిలో
చనయై పరుసనివాక్కుల, ననియెఁ బుతవాదియైన♦యాలక్ష్మణునిన్. ౭౨

కోపసంరక్తవిలోచనయై = కోపముచే నెఱ్ఱనైన కన్నులు గలదై, పరుసని = కఠినపు, బుతవాది = సత్యము చెప్పువాఁడు.

తా. లక్ష్మణుఁ డిట్లు చెప్పఁగా విని సీత కోపముచే కన్ను లెఱ్ఱచేసి సత్యము చెప్పుచున్న లక్ష్మణుని నిట్లు కఠినముగా మాటలాడెను.

ఉ. ఓరి దయావిహీన! విన♦రోరి నృశంస! యనార్య! వంచకా!
మోరి సువంశపాంసన! గుణోన్నతుఁడో రఘురాముచేటు నీ
కారయ సమ్మతం బిదియ♦ధార్మసుమ్మటు కాని చోటఁ గ
న్నారఁగఁ గీడు గాంచి యిటు♦లాడెదవా చెడుగా దిటంబుగన్. ౭౩

ఓరి = ఇచ్చట నిందయందుఁ బ్రయుక్తము, దయావిహీన = దయ లేనివాఁడా, అన్యునైనను నాపదయందు రక్షించుట దయానంతరు లక్షణము. అట్టితరుల యందు జూపనలసిన దయయు అన్నయందుఁ జూపకున్నావే, నీవేమి మనుష్యుఁడవు. వినరోరి = వినుమురి + ఓరి = వినరోరి, నృశంస = క్రూరుఁడా, అనార్య = ఆర్య జాతియం దుండవలసిన గొప్ప గుణము లేనివాఁడా, వంచక = మోసగాఁడా, సువంశ పాంసన = మంచివంశమును జెఱుచువాఁడా, గుణోన్నతుఁడు = గుణములచే గొప్పవాఁడు, ఆరయక = ఆలోచింపఁగా, చెడుగా = దుష్టుఁడా, దిటంబుగన్ = ధైర్యముతో.

తా. ఓరీ మనుష్యుఁడగువానికి పరాయివారియం దుండవలసిన దయయు నీ యన్నయందు లేదు. వినఁగా దయ లేకుండినఁ బోనిమ్మనిన చచ్చినఁ జావనీలే యను క్రూరత్వమును గలదు. దీనినలననే నీవు ఆర్యజాతియందుఁ బుట్టవలసిన వాఁడవు కావు. ఏలన ఆర్యుల కుండవలసిన దయాది గుణములు లేకుండుటయే గాక క్రూరత్వము మోసముకూడ నీయందున్నది. నేనేమి వంచన చేసితి ననెదవా. నీకు సేవ చేసెద ననికూడ నమ్మించి వచ్చి యాపదవేళ కాదుకొనకపోవుట వంచన కాదా. ఇటువంటి గొప్ప వంశమునకు నపకీర్తి తెచ్చి దాని గౌరవము నాశముచేయ నెట్లు పుట్టితివిరా. దుర్మార్గుడు చచ్చినఁ జావనీలే యనుటకు రామ చంద్రమూర్తి సద్గుణములచే గొప్పవాఁడు కదా. అట్టివాని కీడు నీకు సమ్మతమై

నవుగు నీ నెట్టివాఁడ వనవలెను? నీవు నిజముగా రామచంద్రుని కీడు గోరువాఁడవే. లేకున్న కన్నారఁగాఁ గీడు వచ్చి యుండుట చూచి యీ ర్తప్రలాపము విని దుష్టుఁడా ఘోరుఁడవై కొంచెమైన సంకోచముగాని యపోపాపమని పరితాపముగాని లేక నేను పోను అని కూడఁ జెప్పుదువా ?

కం. కా దిట్టిది చిత్తము దా యీదులు ప్రచ్ఛన్న వేషు ♦ లై నిత్యంబున్.
లో దయ మాలుచు, నీవలె, నో దుర్మతి కీడు సేయ ♦ నులుకరు వింకే. ౭౨

ప్రచ్ఛన్నవేషులై = మాఱు రూపములు ధరించినవారై. దయమాలుచు = దయ వదలిపెట్టుచు, దుర్మతి = చెడు మనస్సు గలవాఁడా, ఉలుకరు = భయపడరు.

తా. నీనడపడియందు వింత యేదియు లేదు. లోకమున భ్రాతలు మాఱు వేషములు ధరించి దయవదలి ఎప్పుడు నీవలెఁ గీడుచేయ భయపడరు– వింటివా.

శా. నీవే వచ్చితొ కైకయీతనయుఁడే ♦ నిన్నంపెనో కాని మా
యా వేషం బటు లూని నాకొఱకు దు ♦ ష్టా! యెంటివై నొంటివా
డో వాత్సల్యపయోధి రాముబడి ఘో ♦ రారణ్యముల్ సొచ్చి దు
ర్భావా వచ్చితి వీపుదోడ్పడఁగ స ♦ ద్భావంబునన్ వచ్చితే. ౭౩

వాత్సల్యపయోధి = దయారసమునకు సముద్రుఁడగు వాఁడు, దుర్భావా = చెడ్డ తలంపు గలవాఁడా, వాత్సల్యము = తల్లిదండ్రులకు బిడ్డలయందుండు ప్రేమకు వాత్సల్య మనిపేరు, దోషములనెన్నక గుణములనే భావించుట – దోషములున్నను సజ్జనులు దాని గ్రహింపరనికదా రామచంద్రమూర్తి చెప్పెను. రాము బడి = రాము పెంబడి, సద్భావంబునన్ = మంచి యభిప్రాయముతో, రామున కుపకరింప వలెనని వచ్చితివా ?

తా. లక్ష్మణా! నీవు నిజముగా నన్నకుఁ దోడుపడవలయు నని, మంచి యభిప్రాయముతో వచ్చితివా ? లేదు–చెడ్డయభిప్రాయముతోనే వచ్చితివి. ఏమి నా చెడ్డ తలంపు అనెదవా చెప్పెద వినుము. భరతుఁడు నీవు రామచంద్రమూర్తికి సవతి తల్లి కొడుకులు. ఒక సవతితల్లి కొడుకు రాజ్యము నపహరించిన నీవు నన్నపహరింపవలె నని నీవే స్వయముగ వచ్చితివో లేక రాజ్యమపహరించినట్లి భార్యను అపహరించెదను, నీ విందు సాహాయ్యము చేయు మని భరతుఁడు పంపఁగా నొంటిగా భయంకరములైన యడవులకు వచ్చి రాముని పెంబడి వచ్చితివో–ఆయన నీవు చంపుటకు శక్తిలేని కారణముచే నెప్పుడు చచ్చునా యని కాచియున్నావు.

కం. నీ వోరిక యో మతి యా, కై కేయీతనయుతలఁపొ ♦ కడఁ గనునటరా
యా కమలాక్షుని భార్యను, గై కొందువె యొండువాని ♦ గలలో నైనన్. ౭౪

కడఁగను నటఁగా నతదమట్లనా? కార్యాపేక్షా హి వర్తంతే భావస్నిగ్ధాః సుదుర్లభాః. (భా. 12-111-86)

వారివారి కార్యము నిమిత్తము వర్తించువారే కాని మనస్సున స్నేహము గలవారు మిగుల దుర్లభులు.

తా. ఇది నీకూలోచన గానీ భరతునియాలోచనగానీ ఇది తుదమట్టునది కాదు. ఏల చెందువా? అపుండరీకాక్షుని భార్యను మఱియొకనిఁ గలఁగొనైన గ్రహించితినా.

క. రాముండు లోకయుండిన, నీమేనఁ నిలుపుదాన నే ప్రాణంబుఁ
సౌమిత్రి! నీవ చూడఁగ, నే మరణించెదను గనుమ యీనిమిషమునన్. 23-వ

తా. రామచంద్రుఁడే లేకుండెనా ఈ దేహమందుఁ ప్రాణముల నుండనిత్తునా? లక్ష్మణా! నీవు చూచుచుండఁగనే నీ కన్నుల యెదుటనే యీ నిమిషమందే ప్రాణములను విడిచెదను. చూడుము.

సీతాదేవి సాధ్వీలక్ష్మీదేవి. అంతకుమించిన యుత్తమురాలా లేలోకమున లేదు. అటువంటిది లక్ష్మణుతత్త్వము తెలిసి తెలిసి యిటు లాడవచ్చునా యని సందేహము. మనుష్యభావనచే గ్రహింపవలసిన దేమన:—ఏ లోకమున నుండి నను ఎటువంటి యుత్తమురాలైనను స్త్రీ స్త్రీయే. ఉత్తమస్త్రీలకు సధవ స్త్రీలకుఁ దరతమ భేదమే కాని స్త్రీస్వభావము బొత్తిగ లేని స్త్రీ యుండదు. ఆ యల్పగుణము దాని కనుకూలసమయము తటస్థించినపుడు బయలుపడకనుగాని పడక పోదు. ఆ సమయము నచ్చునపుడు నందఱు నుత్తమురాండ్రే. అందఱు సహిళలే. వారి కల్పియకార్యము జరుగునేని యందఱు ప్రతీపదర్శనులే. అందఱు మామలే-అను విషయము దీనివలన గ్రహింపదగి యున్నది. వారికిఁ గోపము వచ్చినపుడు వా రనరానిమాట చేయరానిపని యుండదు. మనుష్యత్వము వారియం దేమువాడల నుండదు.

లక్ష్మణుఁడు నిష్కారణముగా భరతుని ననరాని మాట లనెను. కావున నిపుడు నిష్కారణముగాఁ బడరాని మాటలు పడెను.

నిష్పాపుల నన్నదమ్ముల నిరువుర దిట్టుటచే సీతాదేవియు నిట్టి నిందలకే యావజ్జీవము పాలుగావలసి వచ్చెను. వాక్కుచేఁ జేసిన పాపము వాగ్రూపముగ ననుభవించెదము. ఒకరిని మన మెట్లు చేయుదుమో మన కట్లే కలుగును.

ఇఁక నవతారవిషయమున నాలోచించితిమేని వాస్తవ మేర్పడును. సీత పుట్టినది లంక చెఱచుటకే. సముద్రము దాపునఁ బంపుటకే. 'నీ పీచం బడఁగింతు వెండియును జన్మింతుం జుమీ రావణా' యని కదా వేదవతి చెప్పెను.

ఆకార్యము తాను జేయవలసి యున్నది. ఆ నిమిత్తము లంకకుఁ బోనలసి యున్నది. రామలక్ష్మణులు తనయొద్ద నుండిన యెడల రావణుఁడు రాఁజాలఁడు. కావున మాయామృగము నెపముఁబెట్టి రాముని నయవాక్కులతో దూరము పంపెను. లక్ష్మణుఁ డట్లు పోవువాఁడు కాఁడు. రామాజ్ఞను గూడ నుల్లంఘించి పోవునంత కార్యము చేసినఁగాని యాయన పోఁడు. ఇట్లు నిందలాడినఁ బోవును. అని కార్య సాధనమార్గ మాలోచించి యిట్లు పంపెనుగాని జ్ఞానహీనయై దుష్టురాలై పలికి నది గాదు.

ఈ విషయమే కౌసల్యాపరిణయము పీఠికపద్యములం దీ కవియే యిట్లు వ్రాసెను.

చ. తెలివిదొఱంగి నీవు దెగి తిట్టితివందురు నీ మఱందినిం
దెలియనివారు, రాక్షసతతిఁ వధియింపఁగఁ బ్రాణనాథుఁడుం
బలికినభాస దీర్ఘ నటుపన్ని తుపాయము గాక నీకునుం
గలుగునటమ్మ సీత ! యొకకాలమునఁ భ్రమ మానసంబునఁ.

—♦ లక్ష్మణుఁడు సీత్పై గోపించి రామునొద్దకుఁ బోవుట ♦—

చ. అని వినరానివాక్కు లిటు ♦ లాడిన జానకిఁ జూచి మేనియం
దొనర గగుర్పు రోఁజి కరయుగ్మము మోడ్చి జితేంద్రియుండు ప
ల్కెను బదులాడఁగా మనసు ♦ లే దిఁక, దైవత వీవు నాకు, ని
ట్లనుచితనిష్ఠురోక్తి జనఁకాత్మజ వింతలుగావు స్త్రీలకున్. ౨౩౩

వినరానివ్యాటలు = వినఁదగని మాటలు. వినుటకే యోగ్యము కావు. ఇఁక ననుట విషయమై చెప్పనేల ? మేనియందున్ = దేహమునందు, గగుర్పు = పులకలు-రోమాంచము, ఒనరన్ = కలుగఁగా, రోఁజి = ఉస్సని బుసగొట్టి, జితేంద్రియుఁడు = ఇంద్రియ జయము గలవాఁడు. ఇట్లనుటచే సీతాదేవి యారోపించిన దోషము-లు లక్ష్మణునందు లేవని కవి యభిప్రాయము. అనుచిత = తగని, నిష్ఠురోక్తి = పరుషపు మాటలు, అనుచిత నిష్ఠురోక్తి వింతలుగావు స్త్రీలకున్, అనునది సర్వ స్త్రీసామాన్య గుణమని భావము. వారికిఁ గోపము వచ్చినపుడు ఇది యసత్యము, ఇది సత్యమని కాని, యీమాట యనవచ్చును, యీ మాట యనరాదనిగాని తెలివి బొత్తిగా నుండదు.

తా. ఈ ప్రకారము వినుటకుఁ గూడ యోగ్యములుగాని మాటలను జానకి నటిది పలుకఁగా జితేంద్రియుఁ డగు లక్ష్మణుఁడు దేహమున గగ్గురు పొడువ రోఁజి రెండుచేతులు మోడ్చి నీకు బదులు చెప్పుటకు నాకు మన స్సంగీకరింపలేదు. నీవు నాపాలి దేవతవని నా యభిప్రాయము. యోగ్యాయోగ్య విచారము లేక నోటికి వచ్చినట్లు కఠినముగ మాటలాడుట స్త్రీలయందుఁ గ్రొత్తవిషయము గాదు.

చెడుకార్యమునందైనను మంచికార్యమందైనను వారి యిష్టప్రకారము నడవని పురుషులను నోటికి వచ్చినట్లు తిట్టుదురు. (౨౦౭ ప. చూడు).

చ. ఇది సహజంబు లోకమున ♦ నింతుల కెల్ల, విముక్తధర్మదు
ర్వ్యాదయలు చంచలాత్మికలు ♦ నెంతయుఁ గ్రూరలు భేదకారిణుల్
ముదితలు, కొట్టు గాల్చి చెవి♦లోపలఁ గ్రుచ్చినయట్లు లయ్యెనో
మదవతి నీదుపల్కు రవ♦మాత్రమ యేని సహింప నేర్తునే. ౨౩౪

ఇది సహజంబు = స్త్రీల కీదుర్గుణము ఒకరు చెప్పిన వచ్చినది కాదు. నడు మంతరమున వచ్చినది కాదు. పుట్టువుతోడనే దేహము వచ్చినట్లు అది వచ్చినది. విముక్తధర్మ = విడువఁబడిన ధర్మముగల, దుర్వ్యాదయలు = దుష్టహృదయము గల వారు, చంచలాత్మికలు = చపలచిత్తలు-చపల స్వభావము గలవారు, ఎంతయుఁ = మిక్కిలి, క్రూరలు = దయా దాక్షిణ్యములేని కఠినమనస్కులు, భేదకారిణుల్ = విరోధములు కల్పించి భేదభావము కల్పించి యెంతటి మైత్రిగలవారి నయిన వేఱుగఁ జీల్చుటయందు నేర్పరులు, ముదితలు = స్త్రీలు, కొట్టు = ఇనుపకడ్డి, మదవతి = స్త్రీ - మదముగలది.

తా. స్త్రీల కందఱకు లోకమునం దిట్లు పరుషముగా ననుచితభాషణము లాడుట స్వభావము. స్త్రీలు ధర్మజ్ఞానము లేనివారు. కావుననే దుష్టహృదయము గలవారు. వానికితోడు స్థిరబుద్ధి లేనివారు. చపలచిత్తలు. ఎంత క్రూరకార్యమున కైనను వెనుదీయరు. దయా దాక్షిణ్యములు లేవు. అన్నదమ్ములకో తండ్రి బిడ్డలకో, ఒకరితో నొకరు కూడియుండక కొంపలు దెంచుమూఁడుగాఁ జేయు నేర్పు గలవారు. మదించినదానా! నీమాట కొట్టుగాల్చి చెవిలోఁ గ్రుచ్చినట్లు లయ్యెను. దాని నే నేమాత్రము సహించువాఁడఁ గాను.

అ. సాక్షిభూతు లగుచు ♦ సర్వనసేచరు, ల్వినెడివారు గాక ♦ విశదముగను
న్యాయవాది నగుచు ♦ న్యాయంబుఁ బలికిన, నన్ను నీవనిన చె♦నంటిపల్కు. ౨౩౫

సర్వవనేచరుల్ = వనమునఁ జరించు దేవత లందఱు, చెనంటి పల్కు = చెడ్డమాట.

తా. న్యాయము చెప్పినవాఁడనై న్యాయమందుండు నన్ను నీవు పలికిన దుష్టవాక్యములను, ఈ వనదేవత లందఱు విశదముగ సాక్షులై విందురు గాక.

కం. ఛీ పో పాడుగ నీ విపు, డీ పాపిష్ఠంబు స్త్రీత్వ ♦ మిల సహజముగాఁ
గోపన గురువాక్యస్థితు, నీ వగిది న్ననున్ను సంశ♦యించినకతనన్. ౨౩౬

పాపిష్ఠంబు = మిగుల పాపాత్మకమైనది, కోపన = కోపస్వభావము గల

దానా, 'కోపనా స్త్రైవ భామినీ' అమరకోశము. గురువాక్యస్థితుఁ = పెద్దవాఁడగు నన్న చెప్పిన మాటయందు నిలిచిన వానిని.

తా. ఛీ సహజముగా స్త్రీత్వమే పాపాత్మకము. కోపస్వభావము గలదానా! పెద్దవాఁడు తండ్రితో సమానుఁడగు నన్న శాసనమందుండు నన్ను నీవిధముగా సంహరించిన కారణముచే నీవిపుడే పాడైపోమ్ము.

తమకై తన సర్వసౌఖ్యములు విడిచి యడవులపాలై తల్లికిఁ జేయు సేవకంటెఁ దనకు నెక్కుడగు సేవ సేయువానిని నిట్టి నోటఁబట్టరాని మాటలాడిన నెవరి మనస్సు విఱుగకుండును? సురల దాని ముఖమైనఁ జూడ బుద్ధి పుట్టియుండునా? కావునఁ దగిన ప్రాయశ్చిత్తి మనుభవించువఱకు భగవంతుఁడు ముఖావలోకనమే లేకుండఁ జేసెను. దీనివలన నెంతటి జితేంద్రియులైనను నెంతటి నిష్కామమనస్కులైనను యౌవనవంతులు వయస్సుస్త్రీతోడ నొంటరిగా నే సమయమందు నుండరాదు. నింద తప్పదు.

కం. పోయెద రాముని కడ కిపు, డే యబలా! నీకు స్వస్తి యెసఁగుత దేవీ
యీ యటవిదేవతావళి, పాయక రక్షించుఁగాక పదప్మాక్షి నినున్. 232

అబలా — యిచ్చట నష్ట అల్పార్థమును దెలుపుచున్నది. అల్పబలము కలదని యర్థము. అటవిదేవతావళి = వనదేవతా సమూహము, పాడైపోమ్మ నిన వాఁడు. ఇప్పుడు నీకు స్వస్తి యగుఁగాత, వనదేవతలు నిన్ను రక్షింతురుగాక! యని యెట్లనెను. పాడైపోమ్మ అన్న తర్వాత రామస్మరణ లాభించుటచే నయ్యో రామునకు సంబంధించినదానిని రామునకుఁ బ్రియమైనదాని నేనిట్లంటిని. అని స్మృతి తెచ్చుకొని నీ దోషఫలము నీవే యనుభవించెదవు. నే నేల తిట్ట వలెనని తలఁచి స్వస్తి యగుఁగాక యనెను. దీనివలన రామునకు సంబంధించిన దానిని దేనినిగాని రామభక్తులు పరుషముగ మాటలాడరాదని యేర్పడుచున్నది. ఇతరులు దూషించిగా దూషింపనిండు. వారి పాపఫలము వారే యనుభవింతురు.

కం. నాకు నిమిత్తము లెంతయుఁ, భీకరమై తోఁచె రామవీరునితోనే
నీకడకు వచ్చివై దే,హీ! కందునొ కానలేనొ యిచ్చట నిన్నున్. . 233

నిమిత్తములు = శకునములు, భీకరమై = చెడ్డ సూచించునవి యగుటచే భయము కలిగించునవి, ఇచ్చట = ఈప్రదేశమందు, పునర్దర్శనము లంకయందేకదా.

తా. నాకుఁ జెడ్డసూచించు నవశకునము లగుచున్నవి. రామచంద్రునితో నేనిటకు మరలివచ్చి యిచ్చట నిన్నుఁ జూడఁగలనో చూడలేనో.

చ. అనుచు సుమిత్రపట్టి దను ♦ నాడిన జానకి బాష్పపూరముల్
కనుఁగవఁ గాఱ నేడ్చుచును ♦ గర్ణకఠోరముగాఁగఁ బల్కఁ నేఁ
దినెద విషంబు, గౌతమిని ♦ దీతెఱ, నే నురిపోఁతఁ బత్తు, వ
హ్నిని బడుదానఁ, గాక పరు♦నిఁ స్పృశియింతు నె కాల్మ్రేలనేన్. ౪౩

పట్టి = బిడ్డఁడు, కర్ణకఠోరముగాఁగఁ = చెవులవినుటకుఁ బరుషముగా, గౌతమిని = గోదావరియందు, తీతెఱఁ = దూఁకిచచ్చెదను, ఉరిపోఁతఁ = ఉరిపోసికొనుటచే, వహ్నిని = అగ్నియందు.

తా. ఈప్రకారము లక్ష్మణుఁడు పలుకఁగా జానకి కన్నీళ్ళు కార్చుచు నేడ్చుచు కర్ణశూలములవంటి మాటలు పలికెను. నేను విషము దిని చచ్చెదను. గోదావరిలో దూఁకెదను. ఉరిపోసికొందును. మంటలో బడి చత్తునుగానిఁ యితరుని కాల్మ్రేలిచేనైనఁ దాఁకుదునా.

ఇచ్చట నగ్నిలో దూఁకెదను. అని చెప్పుటచే యగ్నిలో దాఁగెనని కొంద ఱొకయు క్తి కల్పింతురు. ఉరిపోఁతచే, విషము దినుటచే, నీళ్ళలో దూఁకుటచే చావకుండిఁనగదా యీవల నగ్నిమాట.

కం. అని పల్కి బిగ్గ నేడ్చుచుఁ, దనయుదరము బాఁదుకొనుచుఁ ♦ దనహస్తములన్
జనకజ యుండిన లక్ష్మణుఁ,డను నయములుపల్కి మాట ♦ లాడదు సతియున్.

బిగ్గ = గట్టిగా, బాఁదుకొనుచున్ = దబాదబాకొట్టుకొనుచు, అనునయములు = ఊరడింపులు, మాటలాడదు = బదులుచెప్పఁజుండిన నీ ముచ్చటలతో నాలస్యమైపోవును. ఈలో రాముఁడు వచ్చినా తనపన్నాగమంతయు వ్యర్థమై పోవును.

తా. అనిచెప్పి గట్టిగా నేడ్చుచు రెండుచేతులతో దబాదబాయని కడుపు మీఁద కొట్టుకొనుచుండెను. లక్ష్మణుఁ డూరార్చినను బదులుచెప్పినదికాదు.

సీతకంటె పెద్దగయ్యాళి లోకమున నెవతెయో, యెంతటిగయ్యాళియైన సీత చేసినదానికంటె నెక్కువ యేమిచేయఁగలఁగో తెలియ లేదు.

సీత చిలుకవంటిదే కావి రేగిన తోఁచుకుక్క యనుసామెత యీనాఁడు పుట్టినదే.

ఈ సీతాలక్ష్మణసంవాద మిచ్చోటఁదప్ప మఱియెచ్చటను రామాయణమునఁ బ్రస్తాపింపఁబడలేదు. దానివలన నిది ప్రక్షిప్తమని కొందఱభిప్రాయము. భాస్కరరామాయణమున "అన్నా లక్ష్మణ నిన్నుఁ బుణ్యనిధి నే నజ్ఞానినై పల్కితిఁ। నన్నా పాపమువచ్చి చుట్టుకొనియె"నని యేడ్చినట్లు వ్రాయఁబడెనుగాని యది నిరాకరము.

ఒకవిషయము రెండవసారి చెప్పఁబడదేని యది ప్రక్షిప్తమనువాదమే గాని గాదు. కాకాసురవృత్తాంతము రెండవసారి చెప్పఁబడలేదు. సీతాలక్ష్మణ సంవాదము వారి కిరువురకే తెలియును. లక్ష్మణుఁడు చెప్పఁగాఁ గొంచెము రామచంద్రునకుఁ దెలియును. ఇఁక నిది బైటపడు విధ మెట్లు? నేను లక్ష్మణు నిట్లంటి నని సీత యేమని యెవరితోఁ జెప్పుకొనును? ఎవరితోఁజెప్పినను చకారగుడులే యూ మెకు ప్రాప్తించును. రామలక్ష్మణులు చెప్పెడివారుగారు. ఆ కారణమున రెండవసారి ప్రస్తాపింపఁబడలేదు. బ్రహ్మవరముచేతను యోగదృష్టిచేతను నీరహస్యము దెలిసిన వాల్మీకి బయటఁబెట్టెను.

ఈవాదము కారణము గాదేని లక్ష్మణుఁడు సీతను విడిచిపోవలసిన కారణము గలుగదు. లక్ష్మణుఁడు పోకుండిన రావణవధగాని యీవల రామాయణచరిత్రము గాని లేదు. వేదవతి వ్యర్థసంకల్పయై యుండును. రావణుఁడు సుఖజీవియగును.

కం. సౌమిత్రి యంత నించుక,కై మోడ్పున నతియెనర్చి ♦ కదలి పలుమఱుఁ
భూమిజఁ గనుచుం గుపితుఁడు, దా మది గొల్వకయుఁబోయెఁ♦ద్వరఁ జనినట్లుల్.

అంతఁ = ఈగయ్యాళితనమునుజూచి స్త్రీలెంతకైన సాహసింతురు. ఇఁక నుండిన నింకేమి చేఁగునో యని సౌమిత్రియంతటివాఁడు భయపడి, ఇంచుక కైమోడ్పున్ = కొంచెముసమస్కారముతో, అనఁగా నెప్పటివలె వంగిగాని, సుఖము నెఱుకు చేతులెత్తిగాని నమస్కరింపక బొడ్డునఱుకే చేతులు గానిచ్చి ఇట్టి యనిష్ట నమస్కారములు చేయువారిని దేవాలయములందు-పెద్దలయొద్దకుఁ బోవువారి యందుఁ గొందఱియందుఁ గానఁబడు. లక్ష్మణవిషయమునఁ గోపము కారణము. ఈ పెద్దమనుష్యులయందు నభిమానము కారణము-, కుపితుఁడు = కోపించినవాఁడు. మదిగొల్వకయు = పోన మనసున నిష్టములేక, పోకున్న వేఱుపూర్తిములేక. త్వరఁ జనినట్లుల్ = త్వరగాఁబోవువానివలెనే-త్వరగాఁ బోవుటకు కాళ్ళు సాగినవికావు. ఈమె కేమియపాయము వచ్చునో యని భయముచే ప్రయాణము సాగలేదు.

ఇచ్చట నొకసందేహము. శ్రీరామచంద్రమూర్తికి శత్రుభయము లేదని సీతాదేవి ప్రేమాంధయై భర్తృక్షేమము గోరి యజ్ఞానముచేఁ దన్ను దూషించుచున్నదని లక్ష్మణుఁ డెఱుఁగనివాఁడుకాఁడు. సీతకు నపాయము రాఁగలదని భయమునుగలవాఁడు. ఇట్టివాఁడు పోకయేయుండఁగాఁగా? ఒకవేళపోయినను చూపుపరిధినందుఁ బొదలమాటుననుండి కాచియుండఁగాదా? పోయినదేపోకగా నేలపోవలెను? ఈ రెండును సీతాసందేహమును బలపఱుచునవే యగును.

పోక నిలిచినాఁడనుకొందము. సీత తానుజెప్పినట్లు చేయునేమో? ఉరిపోసి కొనియో యడవియొక విధమునఁనో చచ్చె ననుకొండు. అప్పుడు రామునకు లక్ష్మణుఁ

డేమని చెప్పగలడు? ఉన్న వాస్తవము చెప్పిన సీతకుఁ గలిగిన యనుమానమే రామున కును గలుగును. అటుచేయకుండే రామచంద్రమూర్తి వచ్చెననుకొందము. సీత జరిగిన విషయమంతయుఁ జెప్పి నేనెంత చెప్పినను గదలినవాఁడుకాఁడు. ఇతఁడు దురుద్దేశము కలవాఁడని నాకు సందేహముగా నున్నది. కావున వీఁడు మనతోడ నుండరాదని చెప్పనేమో? అప్పుడు రామచంద్రమూర్తి నిరపరాధి లక్ష్మణుని విడువనా? మూర్ఖురాలు సీతను విడువనా? లక్ష్మణుఁడిన్నినాళ్ళు చేసిన కైంకర్యము, ఏటఁబెట్టినపూన్యమగునుకదా. లోకనింద తప్పదుగదా. వీఁడు చెడుకార్యము చేయకుండిన రామచంద్రుఁడు వీనిని బొమ్మనునా యనికదా లోకమనును.

పొదలచాటున డాగియుండెనా రామచంద్రుఁడు వచ్చినపుడు లక్ష్మణుని నేను బంపితినే రాలేదా యని సీత యడుగును. రాలేదని రాముఁడు చెప్పను. అప్పుడు జరిగిన వృత్తాంతము చెప్పి, వాఁడు మీరాయెడ్డకు రాలేదు. ఇక్కడ నుండలేదు. నా సందేహమిది యనిచెప్పను. ఇది ఎక్కువ సందేహమునకుఁ గారణమగును. ఇవన్నియు యాలోచించితే, లక్ష్మణుఁడు ఋజుత్వమే మేలని సరిగా రామునొద్దకే పోయెను.

—♦ ౪౬-వ సర్గము. రావణుఁడు యతివేషము ధరించుట. ♦—

౧. అది సందుగాఁ గొని♦పదిశిరంబులనోరకుఁ, డాసీత డాయంగ ♦ నిగుగ నెంచి
సన్న్యాసివేషంబు ♦ సరిగన ధరియించి, శ్లిష్టకాషాయవస్త్రంబు గట్టి
వామభుజంబున ♦ వెదుల యష్టి, కమండలువులు ఛత్రము సిగ♦లును నహించి
పానలు దొడిగి యుగా♦పద్మాక్షి బోధరు, ల్పిడిచి పోనఁగ రవి♦విధులు లేసి

౨. సంధ్యినలమెడి యిరులన♦శశివిరోధిన, రోహిణీనిడాయుగ్రహమున ♦ గ్రూరబుద్ధి
గదిసె నాతని రాకకు ♦ త్కోశ్రుహములు, కదలవయ్యె సమీరంబు ♦ మెదలవయ్యె.

ఇఁక రామభక్తుని దూషించిన ఫలము చెప్పుచున్నాఁడు. సోకుఁడు = రూక్షుఁడు, శ్లిష్ణ = సన్నని, యష్టి = త్రిదండము, శిఖ చెప్పుటవలన త్రిదండి యనియే చెప్పవలెను. పానలు = పాదుకలు, రవివిధులు = సూర్యచంద్రులు, ఇరులు = చీకట్లు, ఇది నిత్యబ్రహ్మచారాంతము. 'కురులు' అనుపది యిట్టిదే. శశివిరోధిన = చంద్రుని విడిచియుండు, గ్రహము = రాహువు, సమీరంబు = గాలి, ఇచ్చట రావణుఁడు ధరించిన సన్న్యాసివేషము వర్ణింపఁబడినది. ధర్మప్రధాన = జనకవంశమున జనించినదికదా సీత. జనకునియొద్దకు వచ్చు సన్న్యాసుల వేషములు ఆచారములు అందుఁ దారతమ్యములు సీతకుఁ దెలిసినవే. అట్టియామెను మోసగింపవలయు ననిన నుత్తమ వాస్తవ సన్న్యాసివేషమునే వేయవలయును. లేనియెడల వాస్తవ సన్న్యాసిగాఁడని నమ్మను. కావున కాషాయవస్త్రము కట్టి, యెడమభుజముమీఁద త్రిదండము మోపి, కమండలువు, గొడుగు, శిఖ ధరించి పాదుకలు దొడిగికొని,

రావణుడు సీతయొద్దకు బోయెను.

ఇదియే సరియైన సన్న్యాసివేష మని యంగిరసుడు చెప్పెను.

యతే ర్లింగం ప్రవక్ష్యామి యేనాసౌ లక్ష్యతే యతిః
బ్రహ్మసూత్రం త్రిదండంచ, వస్త్రం జంతునివారణం
శిక్యం పాత్రం బృసీంచైవ కౌపీనం కటివేష్టనమ్
యస్యైతి ద్విద్యతే లింగం స యతి ర్నేతరో యతిః॥

ఏమి యుండిన యతి యనఁబడునో యాయతి చిహ్నము లిపుడు చెప్పెదను. యజ్ఞోప వీతము, త్రిదండము, వస్త్రము, చిక్కము, కమండలువు, బృసి, కౌపీనము, నదుముముష్టి, ఇవిగలవాఁడే యతి. ఇవి లేనివాఁడు యతి కాఁడు. ఇట్లనేశ్వరతీర్థీయ మందును, రావణుఁడు త్రిదండివేషమే వేసెననియున్నది.

అథాశ్రమం చరమం సంప్రవిశ్య యజ్ఞోపవీతం, పంచముద్రాధారీ సన్యాస్య త్రిదండ ముపవీతం చ వాసః కౌపీనవేష్టనం॥ శిక్యం పవిత్ర మిత్యేత ద్బిభృయాద్యాన దాయుషంపంచైతా స్తుయతే ర్లింగాతాసాసూత్రాబ్రహ్మణోశ్రుతాః।త్రిదండం వైష్ణవం లింగం విప్రాణాం ముక్తిసాధనం నిర్వాణం సర్వధర్మాణాం మితి వేదానుశాసనమ్॥

గీనిసలసి సన్న్యాసులై ముక్తికాంక్షిగల విప్రులు త్రిదండిసన్న్యాసులు విష్ణుచిహ్నధారులు కానలయునని యేర్పఱుచుచున్నది. ఈ చిహ్నములన్నియు నిందుం జెప్పఁబడకపోయినను సన్న్యాసి యని చెప్పుటచేతను శిఖాదులు చెప్పుటచేతను సన్న్యాసికుండనలసినవన్నియు వానియందు స్థిరంచెనని యెఱుఁగనలెను.

బ్రాహ్మణానాం సుయం ధర్మ్మ యద్విష్ణోర్లింగధారణమ్॥ విష్ణుచిహ్నములు ధరించుట బ్రాహ్మణధర్మము-బోధాయనుఁడు. ఏకవాసా ద్వివాసావా శిఖీ యజ్ఞోపవీతి వాఁ। కమండలుధరో విద్వా న్యాతి తత్పరమం పదమ్॥ వ్యాసులు. మూనవస్త్ర స్త్రయోదండా స్నాన దేకేన పర్యశేత్॥ మేధాతిథి. ఏకంతు వైణవం దండం పాలాశం బైల్వమేవవా। గృహీత్వా విచరే ద్భావ చ్ఛాన్తల్లభ్యే ష్వితిదండకమ్॥

ఇత్యాదివాక్యములు పెక్కులు గలవు. పైవాక్యముల సారాంశ మేమన త్రిదండి సన్న్యాసము సామ్యము, వైష్ణవమనియు, నదియే ముక్తిప్రదమనియు త్రిదండి ధారణశక్తి గలుగునటకు ఏకదండిగా నుండవలయుననియు—వైష్ణవసన్న్యాసులు మూఁడుదండముల నొకటిగాఁగట్టి ధరింతురు. దానియర్థము చిత్తు, అచిత్తు, ఈశ్వరుఁడు మూఁడుభిన్నములయినను శరీర శరీరి భావముచే నొకటియే, యని సూచించు నందుకు. దీనికి మనుస్మృతియం దిట్లు లర్థము వ్రాయఁబడినది.

వాగ్దండశ్చ మనోదండ శ్చ కాయదండ స్తథైవచ
యస్యైతే నిహితా బుద్ధౌ స త్రిదండీతి చోచ్యతే

దండమనఁగా దమనము అణఁచుట. వాక్కును మనస్సును కాయమును యీ మూఁటిని నణచుట త్రిదండమనఁబడును.

వాగ్దండో మానతా ప్రోక్తా కర్మదండ స్త్యనీహతా
మానసస్య తు దండస్య, ప్రాణాయామో విధీయతే.

మౌనము వాగ్దండము, కర్మదండము — కోరికలు లేకుండుట, ప్రాణాయామము మనోనిరోధము. పరమహంస యుత్తమసన్న్యాసి. ఈయనకు జ్ఞానము లక్షణము. జ్ఞానియగు సన్న్యాసికి "స దండం నశిఖాం నాచ్ఛాదనం చరతి పరమహంస॥ మహోపనిషత్ —యథా జాతరూపధరో నాచ్ఛాదనం చరతి పరమహంస॥ దండముగాని శిఖగాని, వస్త్రముగాని పరమహంసకు పనిలేదు. అట్టి జ్ఞానము లేనివాఁడొక దండము ధరించునటెను. 'సాధ్య విదుషః' నిర్ణయసింధువు-వాఁడు తెలిసినవాఁడుకాఁడు. త్రిదండధారణము పరమహంసకుఁ గలదు. 'యతిః పరమహంస స్తు తురీయాశ్రమీ శ్రుతి-చోదితః యస్తుశిఖీ చ నియమైర్యుక్తో విష్ణురూపీ త్రిదండభృత్ —పితామహస్మృతి. పరమహంస సన్న్యాసి తురీయుఁడు, వీఁడా ఋత్విప్రపన్నునివంటివాఁడు.

స్వసంప్రదాయాగ్రహపిశాచమును బాఱద్రోలి శ్రుతులవాక్యములు స్మృతి వాక్యములు శోధించినచో నీకాలమున సన్న్యాసమే నిషిద్ధమగుచున్నది. అధికారి దుర్లభుఁడు.

అశ్వాలంభం సవాలంభిం సన్న్యాసం పలపైతృకమ్। దేవరాచసుతోత్పత్తికలా పంచ నకారాయేత్ —పరాశరుఁడు. అశ్వమేధము, గోమేధము, సన్న్యాసము, పూర్వసౌత్రామణి, దేవరనియోగము ఈయైదు కలియుగమందు నిషిద్ధము. అశ్వాలంభమును బదులు అగ్నిహోత్ర మనుసది పాఠాంతరము కానవచ్చెఁడిని.

యావద్వర్ణ విభాగోస్తి యావద్వేదాః ప్రవర్తతే
సన్న్యాసంచాగ్నిహోత్రం చ తావత్కుర్యా త్కలౌయుగే.

వర్ణభాగము చక్కఁగా నుండువఱకు వేదప్రవర్తన ముండువరకు సన్న్యాసము అగ్నిహోత్రము కలియుగమందుఁ గలవు. ఈ కాలమున వాస్తవ వైరాగ్యము కల మహాపురుషోత్కర్షణ సమయంబున నాతురసన్న్యాసముగ సన్న్యసించితినని చెప్పుట యొప్పునని తోఁచుచున్నది. ఇట్టివానికిఁ బ్రేతత్వము లేదు.

దీని కపవాదము :—

నతాస్వర్వ్యద్ధ సహస్రాణి చత్వార్యబ్ద శతానిచ
కలేర్యదా గమిష్యంతి, తదా ప్రేతా పరిగ్రహాః ॥

సన్న్యాసశ్చ నకర్తవ్యో బ్రాహ్మణేన విజానతా॥ వ్యాసులు – కలియుగమందు నాలుగువేల నాలుగువందల సంవత్సరములు దాటిన తరువాత త్రేతాగ్ని పరిగ్రహము, సన్న్యాసము తెలివిగల బ్రాహ్మణుడు పరిగ్రహింపరాదు.

ఊర్ధ్వపుండ్రాదులవలెఁ ద్రిదండము స్వకృత్యయు జ్ఞప్తికిఁ దెచ్చుచుండును. త్రికరణములను జయించువఱకుఁ నొలుత శరీరమున్నిన నిగ్రహింపనలెను. ఇది దండధారణోద్దేశము. స్వమతాగ్రహము లెచ్చగుటచే వీనికి భిన్నార్థములు కల్పితములయినవి.

ఏకదండం సమాశిత్య, జీవంతి బహవో నరాః।
నరకే రౌరవే ఘోరే, కర్మత్యాగా త్పతంతి తే.

ఏకదండము ధరించి యనేకులు జీవించుచున్నారు. కర్మత్యాగమునలన వీరు ఘోర రౌరవ నరకంబునఁ బడుదురు. రావణాసురునివలెఁ బరుల మోసపుచ్చుటకై ధరించినవాఁడు సన్న్యాసి కాఁడు.

వీఁడు నిజమైన సన్న్యాసి, సౌమ్యుఁడు, విష్ణుభక్తిపరుఁడు, వాఙ్మనఃకాయముల నియమించినవాఁడు, నిషిద్ధకార్యప్రపంచము లేనివాఁడని నమ్మించుటకుఁగాను రావణుఁ డిట్టి వేషము వేసెను.

సన్న్యాసులు సన్న్యాసము తీసికొనుచు సర్వము వదలఁ జలాంజలి యిచ్చి యిట్లు చెప్పెదరు.

దత్వా తోయాంజలిం విప్రో, భక్త్యా సంప్రార్థయే ద్ధరిమ్।
సర్వదేవాత్మకే తోయే, తోయాహుతి మహం హరే।
దత్వా సర్వేషణా స్త్యక్త్వా, యుష్మచ్చరణ మాగతః।
త్రాహి మాం సర్వలోకేశ, గతి రన్యా నవిద్యతే।
సన్న్యస్తం మే జగన్నాథ, పాహిమాం మధుసూదన।
త్రాహిమాం సర్వ సర్వేశ, వాసుదేవ సనాతన ।
సన్న్యస్తం మే జగద్యోనే, పుండరీకాక్ష మోక్షద।
అహం సర్వాభయం దత్వా,భూతానాం పరమేశ్వర।
యుష్మచ్చరణ మాపన్న, స్త్రాహి మాం పురుషోత్తమ॥ యమః.

బ్రాహ్మణుడు జలాంజలి యిచ్చి సర్వదేవాత్మకమైన జలమందు హరిని భక్తితోఁ బ్రార్థింపవలయును. హరీ నేను జలాహుతి నిచ్చి దాశేషణ, ధనేషణ, పుత్రైషణముల వదలి నీచరణము పొందితిని. సర్వలోకేశ నన్ను రక్షింపుము. వేఱు గతి లేదు. జగన్నాథ మధుసూదన సన్న్యసించితిని. సర్వేశ వాసుదేవ సనా

తన నన్ను రక్షింపుము. జగత్కారణా పుండరీకాక్ష మోక్షదా నేను సన్న్యసించి పరమేశ్వర సర్వభూతములకు నభయ మిచ్చి నీచరణములను జేరితిని. పురుషోత్తమా నన్ను రక్షింపుము.

ప్రపన్నుల శరణాగతికిని దీనికిని భేదము గలదేమో పరిశీలింపుడు. స్మృతులు ప్రమాణములైనచో నాలుగువేల నాలుగువందల సంవత్సరములు దాటిన యీ కలియుగమున నెట్టి సన్న్యస్తమైన నిషిద్ధమే యని యీవ్యాఖ్యాత యభిప్రాయము. నిషేధ వాక్యములు ఏకదేశవిషయ మని నిర్ణయసింధుకారుడు వ్రాయుటయు కమండలుధారణ మనఁగా, కుంకాయచిప్పలు నారకాయ లర్థమని వైష్ణవగ్రంథమం దుండుటయు స్మృతిభాష్యనిబంధనములే నని తోఁచుచున్నది. శాస్త్రీయపరమహంగలు మాంసనిషేధస్థలంబే కాని యీ దేశమున దుర్లభులు.

తా. లక్ష్మణుఁడు వెళ్లఁగా సమకాశము గారకేసని రామునిఁడు సీతను సమీపింపఁ బిలిచి సన్న్యసివేషంబు వేసికొని సన్న కాపాయవస్త్రము కట్టుకొని యెడమభుజమునిండఁ ద్రిదండము పట్టుని, చేతఁ గమండలుపు, గొడుగు పట్టుకొని శిఖ గలవాఁడై పాదుకోత్తు తొడిగికొని యన్నదమ్ము లిరువురు విడిచి పోవుటచే సూర్యచంద్రులు లేని సంధ్య నాక్రమించు చీఁకటివలె చంద్రుఁడు లేని రోహిణిని శని అంగారకుఁడు డాసినట్లు సీతయొద్దకుఁ బోయెను. వానికి భయ మొఁసి చెట్లయాకులు కదల నియ్యను. గాలి వీచ నియ్యను. సంధ్యను సీతతో నుపమించుటచే నిక కొంతికాలమువఱకు సీతాదేవి సంధ్యానామక్రియలు లోక మునకుఁ గానరాక మఱుఁగుపడి యుండునని యు, చీఁకటితో రామునిఁ బోల్చుటచే గొంతికాలము వాని యుద్ధతి విజృంభించి క్రమముగా సూపుసూసి పోవునని యు నెఱుఁగనగు.

రోహిణిసక్షత్రమునకుఁ గ్రూరగ్రహచేక్షణము లోకోపద్రవకారణము. అట్లులే రామునిఁడు సీతాదేవిని జూచుటయు మహోనర్థకర మని భావము.

కం. వావిరి త్వరఁ బాఱెడిగో,దావరి మెలమెల్ల నడిచెఁ ♦ దద్దయు భీతిఁ
రావణుఁ డభవ్యుఁడిటు స,ద్భావపు రూపముఁ దృణావృతము కూపమునఁ. ౨౮౩

వావిరి = క్రమముగ, నిలువక యెప్పుడు పాఱునది, లేక వావిరి త్వరఁ = అధిక వేగమున, అభవ్యుఁడు = దుర్జనుఁడు, సద్భావపురూపము = సాధురూపము, తృణావృతము = గడ్డిచేఁ గప్పఁబడినది, కూపము = బావి.

తా. మిగుల వేగముగాఁ బాఱు గోదావరి వానిభయముచే మెల్ల మెల్లగా నడిచెను. దుష్టుఁడగు రావణుఁడు గడ్డిచేఁ గప్పఁబడిన బావివలె సాధురూపము

ఉ. తాలిచి ప్రాణవల్లభుఁడు ♦ దవ్వుగఁ బోవుటకై తపించు న
బ్బాలను నూత్న చంద్రనిభ♦భాలను పూర్ణశీతభానన౯
నీలసరోజలోచన వి♦నిర్మలపీతదుకూలఁ గాంచి దు
శ్శీలుఁడు కాలుసోదరుఁడు ♦ చిత్రను జేరెడిమూఢ్కుఁ డోపఁగన్. ౭౫౪

ప్రాణవల్లభుఁడు = మగఁడు, నూత్నచంద్రనిభ భాలను = క్రొత్త చంద్రునితో సమానమైన నొసలుగలదానిని, 'భవే త్ఫాల్గుని భాలంచ ఫలితం ఫాలితం తథా' యని శ్రీహర్షుని ద్వ్యర్థరూపకోశము. పూర్ణశీతభానన౯ = పున్నమనాఁటి చంద్రుని వంటి ముఖముగలదానిని.

నీలసరజలోచన = నల్లని కలువవంటి నేత్రములు గల దానిని, వినిర్మలపీత దుకూల౯ = మిగుల శుద్ధమైన పచ్చని పట్టుపస్త్రము కలదానిని, దుశ్శీలుఁడు = పాపస్వభావముగలవాఁడు, కాలుసోదరుఁడు = శని, యమునితో బుట్టువు-యముఁడు, శని - సూర్యపుత్రులు, చిత్రను = చిత్రా నక్షత్రమును.

తా. ధరించి తనమగఁడు దూరమునకు పోవుటను సంతాపపడుచున్న యా బాలను క్రొత్తచంద్రునివంటి నుదురు, పున్నమనాఁటిచంద్రునిబోలు నెమ్మోము, నల్లకలువలవంటి కన్నులు గల దానిని, ముతికిలేని పచ్చని పట్టుపస్త్రము ధరించిన దానిని మహా స్వభావము గల రావణుఁడు శని చిత్రా నక్షత్రము సమీపించునట్లు.

ఆ. పద్మహీన యైన♦పద్మను బోలుచు, మేనికాంతి దెసలఁ ♦ మొఱఁగువెట్ట
నాశ్రమాంతరమున ♦ నాసీన యైయున్న, యొంటిదానిఁ జంచ♦లోపమాంగి.

పద్మను = లక్ష్మీదేవిని, ఆశ్రమాంతరమున౯ = ఆశ్రమములోపల, చంచలోపమాంగి = మెఱుపుతోఁ సమానమైన దేహముగలదానిని.

తా. చేతఁ గమలములేని లక్ష్మీదేవివలెనై దేహకాంతి దిక్కులకు మహాంత కాంతిని గలిగింపఁగా నాశ్రమములోపలనున్న మెఱుపుతీఁగతో సమానమైన దేహ కాంతిగలదానిని.

—♦ రావణుఁడు యతివేషంబున సీతయొద్దకు వచ్చుట. ♦—

కం. పంచశరశరావిష్టుఁడు, ఎంచనమెయి రావణుండు ♦ బ్రహ్మరివంబున్
సించుచుఁ జేరంజని యా,చంచలలోచనకు వినయ♦సంగతిఁ బలికెన్. ౭౫౬

పంచశరశరావిష్టుఁడు = మన్మథబాణములచే నావేశింపఁబడినవాఁడు. ఇది రావణుఁడు కాముకుఁడయియే సీతయొద్దకుఁ బోయెనని వాల్మీకియభిప్రాయము. రహస్యమెఱిఁగిన వాల్మీకియో రావణుఁడు దుష్టుఁడని కాముకుఁడై సీతను సమీపించె నని చెప్పుచుండ నితరులు వాఁడు భక్తిచేఁ బోయెనని నమట, వాస్తవవిరుద్ధము

గదా. వంచనమెయ్యక = మోసముతో, బ్రహ్మరవంబుక్ = వేదఘోషమును, ఉపనిషద మంత్ర ర్థయేత్తని శాస్త్రము. చంచలలోచనకు = కదలుచున్న కన్నులుగల దానికి, వినయసంగతిక = వినయముతో రాగూడినట్లు.

తా. ఆవేశించిన కామము గలవాడై మోసబుద్ధిలో వేదఘోషముచేయుచు దగ్గఱకుబోయి సవినయముగా నాతితో నిట్లనియె.

కం. రమణీ పీతసువాసిని, రమణీయ సువర్ణవర్ణ ♦ రాజనిభాస్యా
కమల సుదాంసూలాంకృత, కమలినివలెఁ వెలిఁగె దీన్ప ♦ కలికి యెవతవే. ౨౪౭

పీతసువాసిని = పచ్చనిచీర గట్టినదానా! రమణీయ = అందమైన, సువర్ణవర్ణ = బంగారువంటి దేహకాంతి గలదానా! రాజనిభాస్యా = చంద్రునితో సమానమైన ముఖముగలదానా! కమలసుదాంసూలంకృత = కమలములచే శూర్పంబడిన హారముచే నలంకరింపఁబడిన, కమలినివలెక = తామరతీగవలె, తామరతీగయందు దామరపూవులున్నట్లు లీమెయందు ముఖకమలము, నేత్రకమలములు, హస్తకమలములు, పాదకమలములు గలఫు గాన్పున, నీవు తామర తీగవలె నున్నదని భావము. కలికి = సుందరీ!

తా. మనోహరమైనదానా! పచ్చనివస్త్రము ధరించినదానా! అందమైన బంగారువన్నె గలదానా! చంద్రునివంటి ముఖము గలదానా! కమలములతో రాగూడిన తామరతీగవలె నుండుదానా! సుందరీ! నీవెవతెవు? ఇట్లన్నలు సల్లాపార్థమే కాని తెలియకకాదు.

కం. ధరణివొ కీర్తివొ వెన్ననిఁ, తిరుణివొ స్వైరచరి పుష్పధన్వనిసతివో
హరిణీ సుగమణినివో యో, కరిణీగమనా వచింపు ♦ కలరూపంబుక్.

ధరణివో = భూదేవతవా, వెన్ననితరుణివో = లక్ష్మీదేవివా, విష్ణుశబ్దభవము వెన్నుఁడు, స్వైరచరి = ఇచ్ఛానుసారము తిరుగు, పుష్పధన్వనిసతివో = రతీదేవివా, హరిణీ = చూచువారి మనస్సు హరించుదానా. సుగమణివో = దేవతాస్త్రీవో, కరిణిగమనా = ఆఁడేనుఁగువంటి నడకగలదానా, కలరూపంబు = వాస్తవమును.

తా. నీవు భూదేవతవా? కీర్తివా? లక్ష్మీదేవివా? స్వతంత్రించి తిరుగు రతీదేవివా? దేవతాస్త్రీవా? ఆఁడేనుఁగువంటి నడకగలదానా! నామనస్సు హరించుచున్నదానవు. నీవెవతెవు? వాస్తవము చెప్పుము.

సీ. నీరదంబులు శుచిస్నిగ్ధముల్ సమములు, కుట్మలశిఖులో ♦ కుందరదన
నేత్రముల్ రక్తాంతనిర్మలదీర్ఘముల్, నీలతారములె వి ♦ శాలనయన

చారుపీనంబు విశాలంబు జఘనంబు, కరికరాకారములు ♦ కలికితొడలు
మిట్టలు నట్టువల్ ♦ మిగులసంహతములు, సంప్రపవల్లితములే ♦ స్తనము లబల

తే. తాళఫలసన్నిభములును గాంతములు పీన
కోర్ణ్యముఖములు స్నిగ్ధములు ♦ యువతి నీదు
విరివిచనుదోయి రత్నప్ర♦వేకభూష
ణాంచితమ్ము దివ్యకుహ్యా♦ద్వంచకమ్ము. ౭౫

రదంబులు = దంతములు, శుచిస్నిగ్ధములు = నిర్మలములు, నునుపులు, కుట్మల శిఖరులే = మొగ్గలవంటికొనలుగలవి, కుందరదన = మొల్లలవంటి దంతములు గలదానా, రక్తాంతనిర్మలదీర్ఘములు = కొనలయం దెఱుపుగలిగి నిర్మలములై నిడివి యైనవి, నీలతారములు = నల్లనిగ్రుడ్లుకలవి, విశాలనయన = పెడలుచూపు కన్నులుగలదానా! చారుపీనంబు = మనోహరమై బలిసినది, విశాలంబు = విరివిగలది, జఘనంబు = (i) మొల, (ii) నుడికట్టు; కరికరాకారములు = ఏనుగుతొండములవంటి యాకారములుగలవి, కలికి = ఒప్పుచున్నది. 'కలికియొప్పిదంబు కాంతయయ్యె' మిట్టలు = పైకుబ్బియుండునవి. నట్టువల్ = గుండములై నవి. మిగులసంహతములు = మిక్కిలికదిసియుండునవి, సంప్రపవల్లితములు = పెద్దపిగను నున్నతములుగను నుండుటచే కదలుచున్నవాసినలె నుండునవి, స్తనములు = చన్నులు, తాళఫలసన్నిభములును = తాటిపండుతో సమానమైనవి, కాంతములు = మనోహరములయినవి, పీనగోర్ణ్యముఖములును = ఒకచోట సన్నము ఒకచోట లావు లేక అంతట బలిసినవై నను, వ్రేలఁబడక పైకెగసియుండునవి, స్నిగ్ధములు = బిరుసు లేక నునుపుగలవి, యువతీ = ప్రాయపుదానా, విరివి = పెడలుపగు, రత్నప్రవేకభూషణాంచితమ్ము = శ్రేష్ఠరత్నముల సొమ్ములచేఁ బ్రకాశించినది. దివ్యకు = గుహ్యమువాఁడి. హ్యాతో = హృదయమును, నంచకమ్ము = మోసగించునది.

తా. మొల్ల మొగ్గలనంటి దంతములుగలదానా! నీదంతములు నిర్మలములు, నునుపులు, సమములు, మొగ్గలవంటి కొనలు గలవి. పెడలుపుకన్నులు గలదానా! నీకన్నులు కడకొలుకులందు సెట్టినట్లై నిర్మలములై దీర్ఘములై నల్లనిగ్రుడ్లుగలవి. నీమొల యందముగాఁబలిసి విశాలమైయున్నది. నీతొడలు ఏనుఁగుతొండములనలె నున్నవి (చీరెలోపలనుండునవి యెట్లుండిసవి వీసికట్టు తెలిసెను? ఇది తన కామోద్రేకముఁ దెలుపఁ జెప్పెడుమాటయో) అబలా! నీస్తనము లుబ్బి గుండ్రమై గుంతలు మిట్టలు లేక యంతయు నేకవిధముగనై యొకచాసినాకటి యొఱసికొనుచు తాటి పండ్లనుబోలి మనోహరములై బలిసియు వ్రేలఁబడక మీఁదిచుఁపుగలవై నునుపులై విరువులై శ్రేష్ఠరత్నభూషణములచేఁ బ్రకాశించుచు చూచువారి హృదయము

మును వంచించి హరించుచున్నవి. ఇవి సీతయందుఁ మాతృభక్తి గలవాఁడు జెప్పెడు మాటలా ?

కం. చారుస్మిత చారుదతీ, చారువిలోచన విలాస♦సాగర సుకచా
హారికరాంతమితవల, గ్నా రమణీ సంహతోరు ♦ కఠినకుచాఢ్యా. ౨౫౦

చారుస్మిత = మనోహరమైన చిఱునవ్వు గలదానా, చారుదతీ = మనోహర దంతములు గలదానా, చారువిలోచన = మనోహరములైన నేత్రములు గలదానా, చారుస్మితదంతలోచనయని యొక విశేషణముతోనే చెప్పియుండవచ్చును. ప్రత్యేకముగ చారుచారు అని చెప్పుట కామోద్రేకముచేతనే. ఒక్కొక్క యవయవము వానిని కామదాసుని జేసెనని తెలుపుటకే. ఛందోనదాభ్యాం ఛందసీచేతి సూత్రేణ సమానాంతో దంతస్య దత్రాదేశోవా యని చారుదతీ యను రూపమును సమర్థించినాము. దానిని నలదేహించువారు చారుదద యని పాఠాంతరము గ్రహింపవచ్చును. విలాససాగరీ = శృంగారచేష్టలకు సముద్రమగా, సుకచా = మంచి నల్లని కెండ్రుకలు గలదానా, హారికరాంతమితవలగ్నా = మనోహరమై పిడికిటిచేఁ గొలువఁదగిన నడుము గలదానా.

తా. అందమైన చిఱునవ్వు, అందమైన దంతములు, అందమైన నేత్రములు, అందములైన కెండ్రుకలు గలదానా ! శృంగారచేష్టలకు సముద్రమైనదానా ! పిడికిట నడఁగు నడుము గలదానా ! హృదయమునకు కింపైనదానా ! ఒండొంటినొఱయు తొడలు గలదానా ! కఠినములైన కుచములు గలదానా ! చెప్పిన తొడలను, స్తనములను మరలఁ జెప్పుట కామోద్రేకమున నని తెలంపవలయు.

కం. వారక శైవలినీవా, పూరము తీరంబుఁబోలెఁ ♦ బొలఁతుక నీవ్రక్
సారెకు నామనమును సర,సీరుహలోచన హరించి ♦ చెలఁగెదు గదవే. ౨౫౧

శైవలినీ = వేటియొక్క, వాపూరము = జలప్రవాహము, తీరంబు = ఒడ్డును, పొలఁతుక = చిన్నదానా, సరసీరుహలోచన = కమలములవంటి కన్నులు గలదానా.

తా. వేటిప్రవాహము అడ్డములేక తీరమును గోసి లోపలికిఁ దీసికొనినట్లు కమలములవంటి కన్నులుగల చిన్నదానా ! నీ చూపులచేత నామనస్సును గరగించి హరించితివిగదా.

ఉ. చూచితి దేవకాంతలను ♦ జూచితి యక్షసరోరుహాక్షులన్
జూచితిఁ గిన్నరీమణులఁ ♦ జూడ్కికిఁ బండువుసేయువారలన్ ;
జూచి యెఱుంగ నోసుదతి ♦ సుందరతావిభవంబునన్ మృగీ
లోచన నిన్నుఁబోలు నొక ♦ లోలవిలోచన భూతలంబునన్. ౨౫౨

సుందరతావిభవంబునక్ =, సౌందర్యసంపదచే, మృగలోచన = ఆడుజింక కన్నులవంటి కన్నులుగలదానా, లోలవిలోచన = చలించుకన్నులుగల స్త్రీని.

తా. నేను దేవతాస్త్రీలను, యక్షస్త్రీలను, కిన్నరస్త్రీలను, కన్నులకు సంతోషమును గలిగించువారి నెందఱినో చూచితినిగాని సౌందర్యసంపదయందు నీవంటి దానిని భూలోకమునఁ జూడలేదు.

కం. ఓకోమలి నీప్రాయము, నీకోమలతావిభూతి ♦ నీరూపం బిం
లోకింప నిచట నడవిని, నీకాంతిం బుంట వెట్టిరియ్యెత్తెడి నాకున్. ౨౫౭

నీప్రాయము = నీవయస్సు, కోమలతావిభూతి = సుకుమార్యసంపద, నీ రూపంబు, నీసౌందర్యము, ఆలోకింపన్ = చూడఁగా, ఏకాంతము = ఒంటరిగా, వెట్టిరియ్యెత్తెడిన్ = (1) నీవయస్సు నీరూపము నీసౌకుమార్యము లోనైన పెక్కుడె ? ఈనవవాగ నొక్క డసని నిశ్చయింపలేకున్నాను. (2) నిన్నుఁజూచుకొలఁది కామోన్మాదము ప్రబలసాగుచున్నది.

తా. సుందరీ! నీవయస్సు నీసౌకుమార్యము నీచక్కఁదనము ఆలోచింపఁగా నీవొంటరిగానున్నచో యీచుడవియందుండుటచే నాకు వెఱ్ఱిపట్టుచున్నది.

ఉ. భామ్మిల లతాంగి యింటికిని ♦ భూరిభయంకర కామరూపు లై
త్రిమ్మరుదయ్యమానీచరులు ♦ దీయక యిందుఁ జరిత్రలెన్ గాన నీ
విమ్మెయి నొంటి నుండఁ దగ ♦ వే తిగ వే చను రమ్యసౌమనో
ధమ్మిల నిష్కుటాళి నుచి ♦ తం బగు నీకు నలంకరింపఁగన్. ౨౫౮

భూరిభయంకరి = మిగులభయము గలిగించునట్టి రయి, కామరూపులై = కోరినరూపము ధరించఁగలవారై, త్రిమ్మరుదయ్యమానీచరులు = రాక్షసులు. (రేచిమ్మరులు) రమ్య = మనోహరములైన, సౌమనోధమ్మిల = బంగారుమేడలను, నిష్కుటాళిన్ = ఉద్యానవనములను.

తా. లతాంగి! నీవింటికిఁబొమ్ము. మిగుల భయంకరులై కోరినరూపముల ధరించి తిరుగు రాక్షసులు సర్వదా యిందుఁ దిరుగుచుండుదురు. కావున నీ విట్లు లొంటరిగానుండఁదగదు. నీకుఁదగినపగ్గ మగ్గ మ్మిరిగొనబోయి బంగారు మేడలను,ఉద్యానవనములను, అలంకరింపఁబొమ్ము. నీవు వాసియందుండుటయే వాని కలంకారము.

కం. వరమూల్యము వరభోజ్యము, వరవస్త్రము వరవరుండు ♦ వర మగు నీకున్
వరమేచకలోచన నా, పరమాభిప్రాయ మిదియ ♦ పంకజనేత్రా. ౨౫౯

వరమూల్యము = శ్రేష్ఠమైనపుష్కలదండలు, వరభోజ్యము = శ్రేష్ఠమైయింపైన భోజనము, వరవస్త్రము = శ్రేష్ఠమై యమూల్యమైనచీరలు, వరవరుండు =

శ్రేష్ఠుఁడైన నీ నయస్సునకుఁదగిన నయస్సుగలవాఁడై, నీయోగ్యతకుఁ దగినట్టి భోగము లనుభవింపఁగల మగఁడు, వరము = ఇంపు, పరమేచకలోచన = ఇంపైన నల్లని కన్నులు గలదానా, కాటుక పెట్టుకొనకున్నను. కాటుక పెట్టుకొనునట్లుండు కన్నులు-పరమాభిప్రాయము = వాస్తవమైన యుత్తమాభిప్రాయము.

తా. కమలములవంటి కన్నులుగలదానా! శ్రేష్ఠములైన పూలదండలు శ్రేష్ఠమైన భోజనము శ్రేష్ఠమైన నస్త్రము శ్రేష్ఠుఁడైన మగఁడు నీకుఁ దగును. ఇది నా యుత్తమాభిప్రాయము — అల్పుఁడు సామాన్య పురుషుఁడు నీకుఁ దగిన మగఁడు కాఁడు.

ఉ. నిక్కపు దేవికస్య వని ♦ నే నుది సమ్మతి రుద్రకాంతివో
నిక్కముగా మరుత్సతివొ ♦ నెమ్మి వచింపుము దేవకిన్నరుల్
మిక్కువ నిందు రా రిదియు ♦ మానవభోజులవాస మాట, నీ
వెక్కడి దాన వెక్కటి చె♦లీ యిట నుండఁ గతంబుఁ జెప్పుమా. ౨౫౬

రుద్రకాంతివో = ఏకాదశరుద్రుల యాఁడుదానవా, మరుత్సతివొ = మరుత్తుల దానవా? ఎక్కటి = ఒంటరిగా, కతంబు = కారణము.

తా. మనుష్యస్త్రీలయం దిట్టి యందగత్తెలు లేరు. కావున నీవు దేవకాంతవని నమ్మితిని. అటయినవారిలో నెవ్వతెవు. ఏకాదశరుద్రులకు సంబంధించినదానవా? నిజముగా మరుత్తులకు సంబంధించినదానవా. ప్రేమతోఁ జెప్పుము. దేవతాస్త్రీలు కిన్నరస్త్రీలు ఇది రాక్షసావాసభూమి కావున నిందు రారు. నీ వెక్కడిదానవు. ఒంటిగా నిందేలయున్నావు-చెప్పుము.

నీవంటి సుందరి మనుష్యులలో లేదు. కావున నీవు మనుష్యస్త్రీవి కావు. దేవతాస్త్రీగానే యుండునలె. ఇది రాక్షసభూమి కావున దేవతాస్త్రీలు కిన్నరస్త్రీలు లోనగువారు రారు. అయినను నీవు వచ్చియున్నావు. రాక్షసులకు నిష్టదేవత రుద్రుఁడు కావున ఆ రుద్రులకు సంబంధించినదానవా లేక వాయువిందు సంచరించు మండును, గావున వాయువులకు సంబంధించినదానవా నిజముచెప్పుమనియుఁ జెప్పనచ్చును.

కం. పులులుం క్రోతులు సిం హం,బులుఁ జిఱుతలు నెలుఁగుబంట్లుఁ♦బురుకంకంబుల్
దళముగ నిందుఁ జరింపఁగఁ, గలికీ! నీ కెట్లు భయము♦గలుగదు చెపుమా.

తా. ఇచ్చట పులులు, క్రోతులు, సింహములు, చిఱుతపులులు, ఎలుఁగులు, పెద్దగద్దలు, నిస్తారముగ నిందుఁ దిరుగుచున్నవే నీ కెట్లు భయములేక యిందున్నదానవు.

కం. మదయుతములు ఘోరంబులు, మదావళము లిందుఁ బెక్కు♦మలయుచునుండన్
మదిరాక్షి మది భయమ్మును, బొదలక యె ట్లున్నదాన♦వో కదె చెలువా.

తా. మదమునపట్టినవై, భయంకరంబులైన యేనుఁగు లిందు మందలు మందలుగాఁ దిరుగుచుండఁగా భయపడక యెట్లుండఁగలిగితివి.

ఉ. ఎవ్వరిదాన వీవు మది♦రేఖణ! యెవ్వ లె వీ విటేటి కే
యిస్వని జన్వనీ! తిరిగె ♦ దెక్కటి రక్క-సమూక లెప్పుడున్
గ్రొవ్వున సంచరించు నిటఁ ♦ గ్రూరత, నీవుడు విప్రవేషు నా
క్రొవ్విరిఁబోడి సత్కృతుల ♦ గొబ్బునఁ బూజ లొనర్చి పెండియున్. 2౫౯

మదిరేఖణ = మదముకప్పినకన్నులు గలదానా ? ఎవ్వరిదానవీవు = నీమగఁ డెవ్వఁడు, ఎవ్వలెవు = ఏజాతిదానవు, ఏకులముదానవు, జవ్వని = ప్రాయముగల దానా, విప్రవేషు = బ్రాహ్మణవేషధారిని, క్రొవ్విరిఁబోఁడి = క్రొత్తిగా వికసించిన పువ్వువలె మనోజ్ఞురాలు.

తా. మదిరాక్షీ! నీభర్తయెవ్వఁడు ? నీకులమేది, నీజాతియేది ? వయస్సు దానవయ్యు నిందొంటరిగా నేల యున్నావు? ఇది రాక్షసులగుంపు తిరుగుస్థలము. అని యడుగఁగాఁ బ్రాహ్మణసన్న్యాసి వేషము వేసికొనిన వాని నాసీతాదేవి భీభత్సముగ యతులను బూజింపవలసిన విధమునఁ బూజచేసి మతీయము.

—♦ సీత యతివేషంబున నున్న రావణు సత్కరించుట, ♦—

సీ. తరుణి పాత్రకుసుంభ♦ధారి యౌద్విజవేష,సహితుఁ డపాయద♦ర్శనుని వాని
ద్వేషింప దుస్సాధు ♦ విప్రునిభంగిన, పూజించి యి ట్లనుఁ ♦ బుష్పగంధి
యిదిగొదర్భాసనం♦బిందుఁగూర్చుండుమీ,యిదె యర్ఘ్యమిదె పాద్య♦మివిగో సిద్ధ
ననజాతఫలములు ♦ త్వన్నిమి త్తం బివి, యారగింపుము తని♦వార ననుచుఁ

ఆ. బలుకు చున్నయట్టిపతిపూర్ణభాషిణి, నానరేంద్రపత్ని ♦ నవనితనయ
నాత్మవధముపొంచె♦నసురలోకేశ్వరుం, డపహరింప మనసు♦నందుఁబూనె? 2౬౦

పాత్ర కుసుంభధారి = పాత్రము = పాత్రంబైన చరణార్థమ్మని యుండుటచే భిక్షాన్నము గ్రహించుటకై యుపయోగపడు సొరకాయ చిప్పగాని మంటి పెంకుగాని యని యర్థము. కుసుంభము = కాషాయ వస్త్రముగాని, కమండలువు గాని-ఈ శబ్దమున కీ రెండర్థములు గలవు. కుసుంభం కుసుమే క్లీబం స్యాన్మహార జనేపిచతత్ । కమండలౌపుమాన్-నానా ॥ర॥ కుసుంభం కరకేపుమాన్॥ అమర కోశము. కాషాయవస్త్ర మనుటకంటె నిదియే ప్రశస్తార్థము.

ద్విజవేష సహితుఁ = బ్రాహ్మణ వేషముతోఁ గూడినవానిని, అపాయ దర్శనునిఁ = కీడుచేయు తలఁపు గలవానిని అనఁగా నపహరింపఁ దలఁపు గలవానిని – ద్వేషింప దుస్సాధుఁ = విరోధించి సాధింపరానివానిని, విప్రుని భంగిన = విప్రునిఁ బూజించినట్లే, ఇచ్చట విప్రశబ్దము సన్న్యాసపరమని కొందఱు, సన్న్యాసికాని బ్రాహ్మణుఁడు కాషాయవస్త్రము, కమండలువు, దండము, భిక్షాపాత్రము లోనైనవి ధరింపఁడు కదా. క్షత్రియాదులకు సన్యాసమం దధికారములేదు. కావున బ్రాహ్మణుఁడనియే సీత తలఁచెను. ఇక్కడ నొక సందేహము బాధించుచున్నది. వచ్చినవాఁడు దొంగ సన్న్యాసి యని తెలిసి సీత సత్కరించెనా? నిజమైన సన్న్యాసియని నమ్మి సత్కరించెనా? జనకరాజు కూఁతురై యీ క్రమము దెలిసిన దగుటచే వచ్చినవాఁడు దొంగ సన్న్యాసి యని తెలిసిఁగు విరోధించిన జయింపరాదని తలఁచి 'కాషాయవస్త్రమాత్రేణ యతిఃపూజ్యో నసంశయ' యను వాక్యము చొప్పున సత్కరించెనని గోవిందరాజీయము. కాషాయవస్త్రమున యతి గృహస్థాదులకుఁ బూజ్యుఁడే కాని యతి యనునది వీనియం దన్వయించునా? వీఁడు వాస్తవసన్న్యాసి కాఁడని సీతకుఁ దెలియును గనుక నీ వాక్య మిందన్వయింపదు. కాషాయవస్త్రము ధరించిన వారందఱు యతులని యీ వాక్యమున కర్థము గాదు. యత్యాశ్రమము స్వీకరించిన వాఁడు వానియందు యతి కుండవలసిన జ్ఞానాదులు కొఱత పడినను బూజ్యుఁడే యని యర్థము – ప్రాధాన్యము యతిశబ్దమున కీయవలెఁగాని కాషాయవస్త్ర శబ్దమున కీయఁగాదు. సన్న్యాసి పూజా పరిపాటి తెలిసిన సీతాదేవికి – యతి ధర్మ సముచ్చయము.

యతిర్నష్యేన పతతి, బ్రహ్మజ్ఞానయుతోపిసన్.
ధీపూర్వకేతరత్యాగీ, తథా ధాతుపరిగ్రహాత్,
యతిమాస్థగతం ద్రవ్యం యో గృహ్ణాతి నరఃక్వచిత్,
సమూఢో నరకం యాతి, తేనపాపేన కర్మణా
రాత్ర్యధ్వానంచ యానంచ, స్త్రీకథాలౌల్యమేవ చ,
మంచకం శుక్లవస్త్రంచ, యతీనాం పతనాని షట్.

యతి బ్రహ్మజ్ఞానము గలవాఁడైనను బుద్ధిపూర్వకముగ కేతస్సు విడుచుట, లోహముల పరిగ్రహించుట యను రెంటిచేఁ బతితుఁడగుచున్నాఁడు. సన్న్యాసి చేతి ద్రవ్యమును గొంచెమైనను నెవఁడు తీసికొనునో ఆ మూఢుఁడు ఆ పాపకర్మముచే నరకమునకుఁ బోవును. సన్న్యాసులకు ధన మీయనురాదు. వారిచేతఁ దీసికొనను రాదు. రాత్రి దోవ నడచుట, వాహన మెక్కుట, స్త్రీకథలందు నాసక్తుఁడగుట, మంచము నుపయోగించుట, తెల్లని వస్త్రము గట్టుట ఇవి యీఱు సన్న్యాసులు పతితులగుటకు కారణములు.

పాషండినో వికర్మస్థాన్, బైడాలవ్రతికాన్ శఠాన్।
హైతుకాన్ బకవృత్తింశ్చ వాఙ్మాత్రేణాపి నార్చయేత్॥ మనుస్మృతి,

పాషండులను, శాస్త్ర విరుద్ధ కర్మములచే జీవించువారిని, పిల్లివలె, కొంగవలె మోసబుద్ధితో సాధువులవలెఁ జరించువారిని, వేదములందు నమ్మకము లేని వారిని, వేదవిరోధి తర్కనాదములఁ జేయువారిని, వీరు అతిథులై సకాలమునకు వచ్చినను, వీరిని పూజలచేసైన నాదరింపరాదు.

వైద్యనాథ దీక్షితీయమున హైతుక లక్షణము పాషండ లక్షణ మిట్లు వ్రాయఁబడినది.

యుక్తిచ్ఛలేన సర్వత్ర, యశాస్త్రవిహితేష్వపి।
సంశయం కురుతే నిత్యం, హైతుకో నాస్తికాగ్రణీ॥ ఏనాశిగుఁడు

శాస్త్ర విహితమైన దానిని కుచ్ఛితపు యుక్తులచే నెవఁడు సందేహించునో యానాస్తికాగ్రణుఁడు హైతుకుఁడు డనఁబడును.

యస్సర్వధర్మపరిత్యాగీ పాషండీ ప్యుచ్యతే బుధై॥
తత్సంగకృత్తత్సమస్సన్స్యాత్తావుభావపి పాపినౌ।
యేతు గాఢాన్ధకారేణ, సుప్తంతే పురుషోత్తమం।
తే వై పాషండినో జ్ఞేయా, సరికాన్వా నరాధమాన్॥

తన యధాశ్రమవిహితస్వధర్మము నెవఁడు నడలునో వాఁడు పాషండి యనఁ బడును. వాఁడు వానితో సాంగత్యము చేయువాఁడు రెండవపు పాపాత్ముఁడే.

పురుషోత్తముఁడగు నారాయణుని నితరదేవతలతో సమానుఁడుగ నెవఁడు చెప్పునో వాఁడు పాషండి యనఁబడును. అట్టి నరాధములు నరకమునకుఁ బోదురు. ప్రజాపతి.

నరాహ పురాణమున। కుబుద్ధి రచితం శాస్త్రం పరిత్యా యే కలౌయుగే, న కుర్వంతి వినిందంతి యజ్ఞాన్ వర్ణాశ్రమోచితాన్, తేవై పాషండినో జ్ఞేయా సర్వ కర్మసు గర్హితాః। తేషాం సంభాషణం స్పర్శం ప్రమాదేనాపి నాచరేత్॥

కలియుగమందు కుబుద్ధులచే రచింపఁబడి శాస్త్రమని పేరు పెట్టఁబడిన దానిని (అచల పరిపూర్ణ గ్రంథములవంటి వానిని) చదివి వర్ణాశ్రమోచితములగు వానిని యజ్ఞములను నెవరు నిందింతురో వారు పాషండులు. వీరి నేకర్మమందు నియమింపరాదు. ప్రమాదమునైనను వారితో మాటలాడరాదు. వారిని దాకరాదు.

బౌద్ధభిక్షుకులు, క్షపణకులు, చార్వాకులు, వీరందఱు ఈ తెగలలోఁ జేరినవారే.

ధర్మధ్వజీ సదా లుబ్ధ శ్ఛాద్మికో లోకదంభకః
బైడాలవ్రతికో జ్ఞేయో హింస్ర స్సర్వాభిసంధకః॥ మను.

ధర్మము నెపముగాఁజెప్పి స్వలాభమునకై ధనమార్జించుటో పరస్త్రీలఁ గలియుటో యిట్టి చెడుకార్యములు చేయువాఁడు ధర్మధ్వజి—పరులధనమునం దాశగలవాఁడు లుబ్ధుఁడు, పరులవంచించువాఁడు, జనులు మెచ్చుకొనవలెనని కార్యములు చేయువాఁడు హింసాస్వభావముగలవాఁడు, పరులగుణములఁ దేరకు నాక్షేపించువాఁడు బైడాలవ్రతికుఁడనఁబడును.

అధోదృష్టి ర్నైష్కృతికః స్వార్థసాధనతత్పరః
శఠో మిథ్యావినీతశ్చ, బకవ్రతచరో ద్విజః॥ మను.

పరులు తన్నుఁజూచినపుడు వినయము గలవానివలె నేల చూపులు గలవాఁడు, నిష్కురశీలుఁడు, స్వకార్యధురంధరుఁడు, ఇతరులకార్యము చెఱుచు క్రూరుఁడు దొంగవినయముగలవాఁడు బకవ్రతికుఁడు. ఇట్టిదొంగసన్న్యాసులను మాటచేనైన గౌరవింపరాదని యెఱుఁగదా. వీఁడు దొంగసన్న్యాసియని యీమె కెట్లు తెలియునందువుగా? నీస్తనము లిట్లున్నవి. నీమొల యట్లున్నది. నీతోడ లిట్లున్నవని యెదుటగానే వర్ణించు సన్న్యాసి, దొంగసన్న్యాసిగాక సాధువగునా?

సన్న్యాసుల నోర నీనగ్నాటలయిన వాపచ్చునా. ఇది తెలిసి యెట్లు సీతాదేవి సత్కరించెను?

కుటిలబుద్ధుల గెలుచుటకుఁ గుటిలమతియె యుక్తముగాని నీతిగా దార్జవంబు, నైపథము.

వంచకులను వంచనచేతనే గెలుచునలయినుగాని వారియెడ ఋజుప్రవర్తనము నీతిగాదు, అని నీతిశాస్త్రము చెప్పుచుండ వాని నేదోనిథమున మోసగించి పంపక యున్నదున్నట్లేల చెప్పెను? దీనికిఁ బ్రత్యుత్తరము ౭౬ వ పద్యమునఁ గలదు.

విప్రునిభంగిన యనుటకు సన్న్యాసి బ్రాహ్మణుఁడు తప్ప మఱియొకఁడుండఁడు కావున బ్రాహ్మణుఁడని పూజించెనే కాని సన్న్యాసియని పూజించినదికాదని యీ వ్యాఖ్యాత యభిప్రాయము.

పుష్పగంధి = పూలవాసనగల దేహము గలది, పుష్పగంధమువంటి గంధ మెవతెదేహమునందుఁగలదో యామె పుష్పగంధి. ఇట్లు విగ్రహము చెప్పుటచే నీమెయం దీ పరిమళము సహజమని యేర్పడుచున్నది. కనుకనే యామెకు యోజన గంధి యని పేరు. ఇట్లు సుగంధి – పూతిగంధి – ఉద్గంధి యను శబ్దంబులందును నూహ

గంధి ఘృతగంధి యిత్యాదులుండును గంధశబ్ద మికారాంతమగును. ఘృతగంధి భోజనము అనగా నేతివాసనగల భోజనము. కొంచెము నేయి గలదని యర్థము. సుగంధిశబ్దమునకు పరిమళద్రవ్యము లమ్మువాడని యర్థము. వనజాతఫలమ్ము - అడవియందుబుట్టినపండ్లు-త్వన్నిమిత్తము = నీకొఱకు, తనివారక = తృప్తిగా. తనివి + ఆరక, తనివు + ఆరక, రెండుశబ్దములు గలవందురు. ప్రతిపూర్ణ భాషణ - సర్వము సిద్ధము అని యతిథిపూజచేయువాగు చెప్పవలసినమాట చెప్పుచున్నదానిని, సన్న్యాసులను స్త్రీలు పూజింపవచ్చునని 'యతీనాం పూజనం కార్యం స్త్రియా వా పురుషేణవా' యను వాక్యము తెలుపుచున్నది. కావున సీత యితనిం బూజించుట యుచితము. ఆత్మవధముపొంకెర = తనచావు నిమిత్తము-చేప యెరను మ్రింగు సట్లనిభావము. సీతాహారణ కార్యమువలని ఫలము మరణమేగాని మఱియొకటి గాదని భావము.

ఓయీ! నీ విచ్చట నీయుద్దేశము చెప్పరాదు. పద్మపురాణమందు "జహార భార్యాంరామస్య, భార్యాం స్వర్వధ కాంక్షియా." యని చెప్పి ఆపైనుక 'అశోక వనికామధ్యే నిక్షిప్య జనకాత్మజామ్, నిధనం రామశాణేన కాంక్షియా స్వర్గృహం విశత్' అని చెప్పబడలేదా యందురేమో—వాల్మీకి ఆత్మవధాయ = తన చావు కొఱకే యని చెప్పెనుగాని తాను చావఁగోరి యని పద్మపురాణమునఁ జెప్పినట్లు చెప్పలేదు. అదియునుగాక ఇది యో కల్పమందలి రామాయణవృత్తాంతమో కాని వాల్మీకిరామాయణమందలి రామాయణవృత్తాంతము కాదు. సర్వస్మై వ్యాఖ్యాతము వాల్మీకిరచనచఁబడలేదు.

తా. సీతాదేవి భిక్షాపాత్రము కమండలువు ధరించి బ్రాహ్మణ సన్న్యాసి వేషముతోనుండి తనకుఁ గీడుచేయు నాలోచనఁగలవానిని, విగ్రహించినను దాను గెలువఁజాలనివానిని (దీనినలన వాఁడు తనకుఁ గీడుచేయువచ్చినాఁడనియు నిరాకరించిన పక్షమున నప్పుడే పైపడి పట్టుకొనిపోవుననియు మంచిమాటలతోఁ గాలక్షేపము చేయుచుండిన నింతలో రామలక్ష్మణులు రాకుండురా యనియు సీత యుపాయము తలఁచి వానితో ముచ్చటలాడఁ జొచ్చెను.) కావుననే రాక్షసుఁడని యెఱిఁగియు బ్రాహ్మణుని బూజించు రీతిగానే పూజించి యిట్లనెను. ఈ కారణముచేతనే యతి యని యూహించెనో రా నేలేదు. ఇదిగో దర్భాసనము. ఇందుఁగూర్చుండుము. ఇదిగో అర్ఘ్యము. ఇదిగో పాద్యము సర్వము సిద్ధము. ఇదిగో నీయాహారనిమిత్తమడవి యందలి ఫలములు—తృప్తిగా భుజింపుము. అని శాస్త్రప్రకారము సిద్ధమని చెప్పు చున్న యీరాజభార్యను, భూపుత్రిని తనచావునిమిత్తము రావణుఁడు బలాత్కార ముగ నపహరింపఁగోరెను.

తరలము. వనికి వేటకుఁ జన్నభర్తయు ♦ భ్రాతతోఁ జనుదెంచునా
యనుచు నాలుగుదిక్కులుఁ జల♦జాయతాక్షి వనీదిశఁ
గనియెఁ గాని రఘూత్తముల్ పొడ♦కట్టరై రి, యథాస్థితిఁ
వనకుజంబులు దోఁచుచుండెను ♦ భామచిత్తము కందఁగన్. ౭౬౧

వనికిఁ = అడవికి, వేటకు = మృగమును వధించుట వేటయేకదా, వనీదిశఁ = అడవియుండు దిక్కును, పొడకట్టరైరి = కానఁగాలేదు, యథాస్థితిన్ = పూర్వమున్నట్లే, కందఁగన్ = వాడిపోవునట్లు—తరలము నభరస జజగగణములు పండ్రెండవయింట యతి.

వీరుండిన పర్ణశాలకు (ఇప్పటి పర్ణశాలగాదు) నుత్తరమునఁ బర్వతములు, తూర్పున గోదావరి యున్నది, దక్షిణము పడమర యడవి. మారీచుఁడు రామచంద్ర మూర్తిని బడమరగానే తీసికొనిపోయెను. రావణాసురుఁడు పోవలసినది దక్షిణమార్గ మునఁ గావున నా త్రోవయందు రామచంద్రమూర్తి యుండరాదుకదా.

తా. అడవికి మాయామృగమును వేటాడుటకై పోయిన రామచంద్రమూర్తి లక్ష్మణునితో వచ్చునా యని యడవివైపు నాలుగుప్రక్కల చూచెనుగాని వారు గాన రాలేదు. యథాప్రకార మడవిచెట్లు మాత్రము కాననచ్చుచుండెను. అదిగని సీత మనస్సు భయసంతాపములచే వాడిపోయెను.

—♦ ౮౭—న సర్గము. సీత మాయామృగమునకిఁ దనవృత్తాంతముఁ జెప్పుట ♦—

ఉ. తన్ను హరింప బోడి యయి ♦ దానవనాథుఁడు ప్రశ్న సేయఁగా
సన్నుతశీల వీఁ డతిథి ♦ బ్రహ్మసురవర్యుఁడు మద్విధంబు నే
నున్నటు చెప్పకుండినను ♦ నుగ్రరుష శపియించునో యటం
చెన్నుచు మూర్తమాత్ర మెద ♦ నిట్లని చెప్పఁదొడంగె వానికిన్. ౭౭౨

బోడి = సన్న్యాసి—ముండి, సన్నుతశీల = సజ్జనులచేఁ బొగడఁబడిన ప్రగాఢా రము గలది. అతిథుల నభ్యాగతుల నెట్లాదరింపనలెనో యా మర్యాద పరిపాటి చక్కఁగాఁ దెలిసి వర్తించునది. బ్రహ్మసురవర్యుఁడు = బ్రాహ్మణశ్రేష్ఠుఁడు, మద్విధంబు = నా చరిత్రమును, ఉగ్రరుష = తీవ్రకోపముచే, మూర్తమాత్రము = అల్పకాలము, ఎద = హృదయమందు.

యస్య నజ్ఞాయతే నామ నచగోత్రం నచస్థితిః
అకస్మాదగ్నిహ ఆయాతః సోతిథిః ప్రోచ్యతే బుధైః.

ఎవనిపేరు గోత్రము స్థితి తెలియదో యెవఁ డాకస్మికముగ నింటికివచ్చునో వాఁడతిథి.

తా. తన్ను బలాత్కారముగా దీసికొనిపోవఁదలఁచి రావణుఁడు ప్రశ్నింపఁగా నతిథుల నభ్యాగతుల నాదరింపవలసిన విధము చక్కఁగాఁ దెలిసిన సీత యింగితజ్ఞ కావున వానిమాటలు వాని సంభ్రమము విని మాంచి వీఁడు నిజమైన సన్న్యాసికాఁడు. ఉదరనిమి త్తమై సన్న్యాసివేషమును ధరించిన బ్రాహ్మణుఁడు అని తెలిసికొని యతిథితో నసత్యమాడరాదు. బ్రాహ్మణునితో నసత్యమాడరాదు. ఇఁక నతిథి బ్రాహ్మణుఁడగువానితో నెట్లసత్యము చెప్పుదును. వీఁడు దొంగసన్న్యాసి గావున వంచకులను వంచించుట దోషముకాదు. కావున నసత్యము చెప్పనచ్చునా యందు నేని బ్రాహ్మణుఁడు కావునఁ గోపించి శపించునేమో. అదియునుగాక వంచకుల వంచింపనచ్చునుగాని వంచింపవలయునని విధిలేదుకదా. అది జఘన్యపక్షమే కాని యుత్తమపక్షము కాదుకదా. కానీ-అయినదగును. సత్యమే చెప్పెదను. అని యల్ప కాల మాలోచించి వాని కిట్లని చెప్ప నారంభించెను.

సీత సన్న్యాసిని బూజింపనలసిన విధముగాఁ బూజింపలేదనియు బ్రాహ్మ ణాతిథిని బూజింపవలసిన విధముగాఁ బూజించెననియు నెఱుఁగనగు. అదియునుగాక వీఁడు రాక్షసుఁడు. దురుద్దేశముతో వచ్చినాఁడని సీతాదేవి గ్రహించినట్లు 'తన్ను హరింప బోడియయి దానవనాథుఁడు ప్రశ్నసేయఁగా' ననుమాట లెడమిచ్చు చున్నవి. వాస్తవార్థమున నచ్చినవాఁడు రావణుఁడని యూహ కెఱుకయేకదా.

సీ. మిథిలాధినాథుఁడై ♦ ప్రథితమహాత్ముఁడౌ, జనకుపుత్రిని సీత ♦ యనుదు ర్వి
క్షేమహాతను నీకు ♦ శ్రీరాముభార్యను, సర్వకామసమృద్ధ ♦ జనసుఖములఁ
బరియు నెండేఁడు లి ♦ క్ష్వాకుల యింటను, గడపిటి నేదియుఁ ♦ గడమ లేక
యంతటఁ బరియు మూఁ ♦ డవ సత్సరంబున, గామాభిపేకకా ♦ ర్యంబు పొంచె

తే. రాజు మంత్రులతోఁ డ మం ♦ త్రంబు సేసి, సర్వసంభారములఁ గూర్చఁ ♦ జతురకైక
యనెడినృపుభార్య తనహృద ♦ యాధినాథుఁ, డైనమామామ సుకృతన ♦ శాత్ముఁజేసి.

ప్రథితమహాత్ముఁడు = మహాత్ముఁడని కీర్తింపఁబడినవాఁడు. క్షేమము + అవుతను + నీకు = నీకు క్షేమముగలుగునుగాక. ఇందర్థవిశేషము లేదేని యిది వ్యర్థ పదమగును. నీకు మేలగునుగాక యనుటకు నీవు దురుద్దేశముతో వచ్చిన వాఁడవు. నీ యుద్దేశము కొనసాగించితివా చెడెదవుసుమా, ఇప్పటికైనను దెలివి తెచ్చికో, నిన్ను క్షమించెదను. నిన్ను నాశముచేయఁ బుట్టినదానను సుమా యని హెచ్చ రికగా గ్రహింపవలెను. శ్రీరాముభార్యను నేను. శ్రీరాముఁడు శ్రీరాముఁడు గనుకనే నాయనభార్యనే కాని యితరులకుఁగాను సుమా, కావున నీ సంకల్పము వ్యర్థమే యగును. మఱి యనర్థకమగును. క్షేమహాతను నీకు = నేను శ్రీరాము భార్యను. శ్రీరాముభార్యనగు నన్ను నీవు మాటలాడిన కామోద్రేకపుమాటలు

మిగులఁ బాపకారణములు. అయినను ఆ పాపము ని న్నంటకపోవునుగాక. ఎవ్వఁ తె ననుటకు నా పేరు సీతయని ప్రత్యుత్తరము. యెవ్వరిదానవను ప్రశ్నకు (శ్రీ)రాము భార్యను, అని ప్రత్యుత్తరము. సర్వకామసమృద్ధను = కామింపఁబడునది కామము. ఏవేవి కోరఁదగునో యవియన్నియుఁ గొఱఁతలేక దండిగాఁగలదానను. కామములు అనఁగా భోగోపకరణప్రకృందనాదులు. ఇది రావణుఁడు ముందు చెప్పఁబోవు సర్వ సౌఖ్యములు నీకు నేమఱ్ఱెదననుటకు నాకు నీవలనఁ గావలసిన దేదియులేదని ముందుగానే సూచించుచున్నది. జన సుఖములక్ = మనుష్య సుఖములక్, అనుటచే నిఁగామ్యసుఖములని భావము. మనుష్యసుఖముల నే ననుభవించితి ననుటచే నేను మనుష్యస్త్రీని గానని భావము. 'శీతోదకశిరస్నానం, కించిదుష్ణంచ భోజనం మానవానా మిదంపథ్య ' మ్మను అశ్వనీదేవతలవాక్కుల స్మరించుటది. దీనిచలనఁ దన యమానుషత్వము సూచించినదాయెను. సర్వకామసమృద్ధజనుఁడు (శ్రీ)రాము చంద్రమూర్తి, అవాప్త సమస్తకాముఁడు కదా భగవంతుఁడు. ఆయునలనఁ గలుగు సుఖము-సర్వకామ సమృద్ధ జనసుఖములు. అనఁగా రామకృత సౌఖ్యములు. ఇక్ష్వాకులయింటను = పూజ్యార్థంబున బహువచనము - (శ్రీ)రామునింట నని భావము. ఇచ్చట సిగ్గుచే నిట్లుచెప్పెనని గోవిందరాజీయము. (శ్రీ)రామమూర్తికిఁ బెత్తనము గాని కారణముచే ఇక్ష్వాకులయింట ననునది మామగారియింట ననియు గ్రహింప వచ్చును. దశరథపర్యాయమునఁ బూజ్యతఁ - కడమ - శ్లోఁతె, చతుర = నెఱజాణ, నేర్పుగలది, తన హృదయాధినాథుఁడు = తనభర్త, తన హృదయమునకే యధినాథుఁడు, తక్కినవారి కూరక నాథుఁడే. తనకు లోఁబడి నడచువాఁడని భావము. సుకృతివశాత్మ్ = ప్రమాణములచే బద్ధునిఁజేసి, ధర్మమునకు వశపడిన మనస్సు గలవానిఁగాఁజేసి, కైక తాను జేసిన ప్రాణదాన మనెడి యుపకారమును జ్ఞాపికిఁ దెచ్చి స్వాధీనపఱుచుకొని.

తా. మిథిలకురాజై మహాత్ముఁడను కీర్తిగనిన జనకరాజపుత్రిని-నా పేరు సీత యందురు. నీకు మేలు కలుగునుగాక. నేను (శ్రీ)రాముని భార్యనుజుమీ సర్వవిధము లయిన భోగోపకరణములు గలదానను. మనుష్య సుఖములచే పండ్రెండేండ్లు మా మామగారి యింట నా భర్తతోడ నేకొఱఁతయును లేక గడపితిని. ఆవల మా మామ గారు (శ్రీ)రామునకుఁ బట్టాభిషేకము చేయవలయునని పదుమూఁడవ సంవత్సరమున నాలోచించెను. దానికిఁ గావలసిన పదార్థములనెల్ల సమకూర్చెను. అప్పు డాయనకుఁ బ్రియురాలగు భార్య కార్యసాధనమునందు నేర్పుగల కైక యనునది ముందుగా నీవు కోరినది యిచ్చెదనని ప్రమాణము చేయించుకొని,

కం. నాపతి ప్రవ్రాజనమును, స్వాపత్యం బైనభరతు ♦ నభిషేకంబున్
భూపాలుని సత్యాత్మ్నని, నాపడఁతి వరద్వయంబు♦ నాకాంక్షించెన్. ౩౬౪

ప్రవ్రాజనమును = దేశము విడిచి పోవుటయును, స్వాపత్యము = స్వా + అప త్యము = తనకుమారుడు, సత్యాత్మని = సత్యము స్వభావముగాఁ గలవానిని, వర ద్వయంబు = రెండువరములు, ఆకాంక్షించెఁ = కోరెను.

తా. ఆకైక నాభర్త దేశము వదలిపోవలయునని, తనకొడుకు రాజ్యమునకుఁ బట్టాభిషిక్తుఁడు కావలె నని రెండువరము లా సత్యాత్మని గోరెను.

కం. తిన నన్నముఁ గొన నీరముఁ, గన నిద్దుర యేమిగ్గైనఁ ♦ గానిమ్మా గా
ముని నీ నభిషేకించిన, జననాయక నాకు నుసుఱు ♦ సరి యింతటితోన్. ౭౬౫

ఉసుఱు = ప్రాణము, సరి = ముగింపు, తినను = తినెడిదానఁగాను, కొనఁ = కొనెడిదానఁగాను.

తా. ఎంతటి సత్యాత్మకుఁడైనను ఇట్టి శాస్త్రవిరుద్ధము లోకవిరుద్ధమునైన కోరికల నెట్లు కొనసాగించె నందువేమో. ఆయిల్లాలు నీపు రామునిఁ బట్టాభిషేకించితివా నేను గూడు తినను, నీళ్ళుత్రాగను, నిద్దురపోను. నాగతి యేమైనఁ గానిమ్ము. నేనింతటితోఁ ప్రాణములు విడిచెదను, అని మొండికి వేసికొనెను.

కం. అని పలికెడి కైకేయికి, ననఘుఁడు మామామ సార్థ♦కార్థంబు లివే
కొను మని యెంతయు వేఁడిన, విన దా యిల్లాలు మగని♦విన్నప మేమిన్.

సార్థకార్థంబులు = దానికి ప్రయోజనపడెడి పదార్థములు, సొమ్ములు, చీరలు, ధనములోనైనవి. కైకకోరిన రెండువరములు దాని కుపయోగపడునవి కావు. ఆభరణాదు లామె కుపయోగపడున వని భావము. వేఁడినఁ = ప్రార్థించినను, విన్న పము = మనవి, ఈరెండుశబ్దములచే దశరథుఁ డెంతోదీనుఁడై భార్యను ప్రార్థించె నని, మఱియొకతె యయియుండిన చో దాని మనసున జాలిపుట్టియుండు నని కైక కాపరితాపము కాని పశ్చాత్తాపముగాని కలుగలేదని భావము.

తా. ఈ ప్రకారము హఠముచే బందిపఱుచు కైకేయికి దోషమెఱుఁగని మా నాయనగారు ఆ రెండు వరములవలన నీకు నేమి ప్రయోజనమే, నీకుపయోగ పడు సొమ్ములు చీరలు – ధనము – కావలసినంత యిచ్చెదను దీసికోవే యని యెంతయో ప్రార్థించెను. ఆయన యేమి చెప్పినను ఎంత ప్రార్థించినను ఆయన విన్న పము చెవినిబెట్టినది కాదు.

కం. ప్రతిభటరహితుం డగు నా,పతి కిరువది యేనుసమల♦ప్రాయం బపు డీ
క్షితిఁ బుట్టువాదిగాఁ గన, హితగుణ నా కపుడు పదియు ♦ నెనిమిది యేఁడుల్.

ప్రతిభటరహితుఁడు = (1) యుద్ధమున నెదిరించి నిలువగలవాఁడు లేని వాఁడు. (2) నీఁడు నాకు విరోధియను భీన మెనరియందును లేనివాఁడు – రామ

విషయమై వైరము మరణాంతము అనికదా రామచంద్రమూర్తి చెప్పెను. సమల సంవత్సరముల-ప్రాయము = వయస్సు, క్షితి = భూమియందు, పుట్టువాదిగా = పుట్టినది మొదలుకొని, కన = చూడగా, నేను, భూమిమీద బుట్టినది మొదలు లెక్కింపగా, దీనివలన భూమిలోనున్న కాలము లెక్కింప లేనటుల, తనకుఁ గీడు చేయవచ్చిన వాఁడని తెలిసి యెట్లు హితగుణ యనెనందురేమో. అప్పుడు పుట్టువాదిగా గన + అహితగుణ యని పదచ్ఛేదముచేసి కీడుచేయు గుణము కలవాఁడా యని గ్రహింపవలెను.

తా. నా భర్తను యుద్ధమున నెదిరింపగలవాఁడు లేడు. కావున రాజ్యమును భుజబలమున సాధించి యుండవచ్చునుగాని నా భర్త యెవరిని విరోధిగఁ జూచువాఁడు కాఁడు. తుదకు రాజ్యమునిమిత్తమై మన మొకరిని బాధింపనా యను నభిప్రాయము గలవాఁడు. ఆ పట్టాభిషేక విఘ్నకాలమున్నకు నా భర్త కిరువదియైదేండ్లు వయస్సు. నేను భూమిమీద బుట్టినది మొదలు నాకు పదునెనిమిదేండ్ల వయస్సు. ఇంతటి లేతవయస్సువా రెట్లడవులలోఁ దిరుగఁగలరనికూడ మా యత్తమామలాలోచించినవారు గారు.

రామచంద్రమూర్తి విశ్వామిత్రునితోఁ గరణ్యమునకుఁ బోవునప్పటికి పండ్రెండేండ్లు. ఆయేటనే సీతావివాహము, పిమ్మటఁ బండ్రెండేండ్లయోధ్యలో సుఖముగా నుండుట. ఆపైయేట పట్టాభిషేక ప్రయత్నము కావున రామచంద్రునకు నప్పటి కిరు వదియైదేండ్లు. అరణ్యవాసారంభమైన పిదప ఋష్యాశ్రమములలోఁ బదియేండ్లు గడచెను. పంచవటిలో మూఁడేండ్లు గడచినవి. వనవాసారంభము మొదలు పదునాల్గవ సంవత్సరమున సీతాపహరణము కాఁగా నిప్పటికి శ్రీరామచంద్రునకు ముప్పది యెనిమిదవ యేఁడు. సీత జనకునికి లభించినది మొదలు ఆఱు సంవత్సరములు మిథిలయందుండెను. వివాహోనంతర మయోధ్యలో పండ్రెండు సంవత్సరము లుండెను. పదునూఁడవసంవత్సరమున వనప్రయాణము కాఁగా వనవాసమునకుబయలుదేఱు నప్పటికి సీతాదేవికి పదునెనిమిది సంవత్సరములు గడచినవి. కావున నిప్పటికి సీతకు ముప్పది యొక్క సంవత్సరములు వయస్సు గడచెను. ఇది ముప్పదిరెండవ సంవత్సరము, అని గోవిందరాజీయము. మహేశ్వరతీర్థులును నీ లెక్క ప్రకారమే వ్రాసియున్నారు. పట్టాభిషేక మప్పటికి సీతాదేవికి ముప్పదిమూఁడు సంవత్సరములు. రామచంద్ర మూర్తికి ముప్పది తొమ్మిదియవ సంవత్సరము. ౫౭౧ పద్యము బాలకాండమున దీని వివరము చూచునది.

సీ. రామనామంబునఁ • బ్రథితుండు జగతిని, సత్యనంతుఁడు గుణ • శాలి శుచియు
నీరజాతాయత • నేత్రుండు నాజాను, బాహుండు భూతాన • ర్హీహితాత్మ్రు

డట్టినాపెనిమిటి ♦ కాలిముచ్చట దీర్ప,నభిషేక మొనరింపఁ ♦ డయ్య దశర
థుండు కామార్తుఁడై ♦ పెండి తండ్రిని డాయ, వచ్చినరాముని ♦ బలికెఁ గైక

ఆ. వినుమ రామ నీదు♦జనకునియానతి, భరతునందు రాజ్య♦భార మునిచి
వని వసింపు మీవు ♦ వర్షము ల్పదునాల్గు, జనకు సత్యవాది ♦ సలుపవయ్య.

వయసుచే వనవాసమున కనర్హుఁ డనిచెప్పి యిఁక గుణములచేతను ననర్హుఁ డని చెప్పుచున్నది.

ప్రథితుండు = ప్రసిద్ధికెక్కినవాఁడు, జగతిని = ప్రపంచమందు, శుచి = పరిశుద్ధుఁడు, నీరజాతాయతనేత్రుండు = కమలములనలె విశాలమైన కన్నులుగలవాఁడు, ఆజానుబాహుండు = మోఁకాలినంటుచేతులు గలవాఁడు, భూతావళి = జీవకోట్లకు, హితి = మేలుచేయు, ఆత్ముఁడు = మనస్సుగలవాఁడు.

తా. లోకముల జనులయందు రాముఁడు రాముఁడు రాముఁ డని స్మరింపని వారు గొప్పగఁ జెప్పని వారులేరు. అంతటి ప్రసిద్ధి యెట్లు వచ్చెనందువా అసత్యము చెప్పఁడు. సద్గుణములచేతనే ప్రకాశించువాఁడు. కావునఁ దప్పుపట్ట నొక దోష గుణమైనఁ గలవాఁడు కాఁడు. స్త్రీల విషయమైకాని ధనవిషయమైకాని నిష్కల్మషమైన హృదయముగలవాఁడు. సర్వభూతములకు మేలుచేయుటయందే కోరిక గలవాఁడు. ఈ గుణము లీయనయందుఁ గలవని చాటించిచెప్పుచున్నవా యన్నట్లు కమలములవంటి పెద్ద కన్నులు మోఁకాలినంటు చేతులు గలవాఁడు. కన్నులు చేతులు చూడఁగానే యీయన మహానుభావుఁ డను తలంపు గలిగించువాఁడు. ఇటువంటి నా భర్తకుఁ దన భార్య ముద్దుతీర్చుటకై కామార్తుఁడై దశరథరాజు పట్టాభిషేకముచేసిన వాఁడు గాఁడు. తండ్రిని జూడవచ్చిన రామచంద్రునితోఁ గైక రామా మీ తండ్రి యాజ్ఞాప్రకారము రాజ్యము భరతున కిచ్చి నీవు పదునాలుగేం డ్లరణ్యమున నుండుము. మీ తండ్రిని సత్యవాదిని జేయుము అని చెప్పెను.

కం. అని కైకయి వచియించిన, విని యకుతోభయుఁడు నాదు♦విభుఁ డాపలుకుం
గొని నిశ్చలవ్రతుం డయి, చనుదెంచెఁ జనకు సత్య♦సంధునిఁ జేయన్. ౭౬

అకుతోభయుఁడు = భయమెట్టిదో యెఱుఁగనివాఁడు. దేనివలనను భయము లేనివాఁడు.

తా. సవతితల్లి కైక చెప్పినమాటలు విని దేనికిని భయపడనివాఁడు కావున నరణ్యవాసముచేయుటకు భయపడక పదునాలుగుసంవత్సరము లరణ్యవాసము చేసెద ననియది వ్రతముగాఁ బూని తండ్రిని సత్యవచనుని జేయ నరణ్యములకు వచ్చెను.

తే. ఇచ్చునేకాని యెరులచేఁ ♦ బుచ్చుకొనఁడు, ఁగత్యమాడునకాని యఁసత్య మాడఁ
డెట్టివేళల నివియ చూ♦దిట్టనైన, రామచంద్రునివ్రతములు ♦ బ్రహ్మతేజ. ౨౨౦

బ్రహ్మతేజ = బ్రాహ్మణ తేజస్సువంటి తేజస్సు గలవాఁడా. నాభర్తకు రెండు వ్రతములు గలవు. తా నొకరి కేదైన నిచ్చునేకాని యొకరిచే దేనిని బుచ్చుకొనఁడు. ఎట్టి సంకటవేళనైన సత్యము చెప్పునేకాని యసత్యము చెప్పఁడు. ఇవి యాయనకు వ్రతములు.

పదాద్రాజ న్నయాచేతి, యజేతి నచ యాజయేత్,
నాధ్యాపయే దధీయాత। ప్రజాశ్చ పరిపాలయేత్ ।

భార. రాజధర్మ–౬౦ అధ్యాయము.

ధర్మరాజా, త్రిమూర్తియుఁ డియ్యనిచ్చును. యాచింపరాదు. యజ్ఞము చేయు మన్నను. చేయింపరాదు. వేదాధ్యయనము చేయనిచ్చును. చేయింపరాదు. ప్రజలఁ బాలింపనలెను.

.. రామ్మువైమూత్రేయుఁ ♦ డైమించు లక్ష్మణ. నామఁడు శూరులతో♦ధామఁడు డెన్న
నను సహాయుం డగు♦ననిలోన విజితారి, యతిదృఢవ్రతుఁడు ధ♦ర్మాత్ము డతఁడు
మా వెంటఁ జనుదెంచె♦మహితధనుష్పాణి, యగుచు రాముఁడుజటి♦యగుచుఁ దపసి
యాకృతిఁ గైకొని ♦ యనుజుతో నాశ్రమ, దండకాటవిఁ జొచ్చెఁ ♦ దండితారి

తే. క్ష్వేళ వలసను గాఙ్గంబు♦గరిమఁ బాసి, మేము మున్నుగ బాస్యలీ♦ భూమిఁదిరుగు
చున్న వారము మూ ర్ధమిం♦నుందువేని, వచ్చు నాభర్త వనవాస♦ దివ్య విభ.

వైమూత్రేయుఁడు = విమూతృ + కుమారుఁడు = విమూత = సవతితల్లి, వైమూత్రేయో విమూతృజ। అమరకోశము. అపత్యార్థకతద్ధితము, శూరుఁడు = శౌర్యమునకు స్థానమైనవాఁడు, విజితారి = జయింపఁబడిన శత్రువులు గలవాఁడు, అతిదృఢవ్రతుఁడు = మిగుల స్థిరమైన చలింపని వ్రతము గలవాఁడు, ధర్మాత్ముఁడు = ధర్మము స్వభావముగఁ గలవాఁడు, మహిత ధనుష్పాణి = గొప్పవిల్లు చేతియందుఁ గలవాఁడు, మమ్ము రక్షించుటకై యని భావము. జటి = జటలు గలవాఁడు–జడలుగల వాఁడు, తపసి రూపకృతి = తపస్సుచేయు మునులవేషముధరించి, దండితారి = దండింపఁబడిన శత్రువులు గలవాఁడు, గరిమ = గొప్పతనము, క్ష్వేళవలసను, హేత్యర్థంబున బంచమి, వనాళి = అడవియందలి ఫలములు లోనైనవి.

తా. నా భర్తయగు రామచంద్రమూర్తికి సవతితల్లి కుమారుఁడు లక్ష్మణుఁ డనువాఁడు మిగుల శూరుఁడు. అన్నకు సహాయుఁడుగా నుండనచ్చెను. యుద్ధము నందు జయింపఁబడిన విరోధులు గలవాఁడు. వ్రతము ననుష్ఠించుటయందు మిగులఁ బట్టుదల గలవాఁడు. ధర్మస్వభావుఁడు. మమ్ము రక్షించుటకై విల్లు బాణ

ములు ధరించి యాయన మాతోడి నడవులకు పచ్చెను. క్షేత్రకారణముగ రాజ్య సారసమును భోగభాగ్యములను విడిచి మేము ముప్పురము అడవిలోదిరుగుచున్నారము. కొంచెముసేపు నీ విందు నిలిచితివేని నాభార్య వచ్చును. నీకు వనఫలములు లోనైనవి యిచ్చును.

కం. తావకనామము గోత్రము, భూవిబుధా! కులము సత్త్వమును నిక్కముగా
నావిష్కృతి సేయుము మీ,లా విహరించెదవు గండకాటవి నొంటిన్. ౨౭౨

తావకనామము = నీపేరు, గోత్రము = వంశము, కులము = జాతి, సత్త్వము, సత్త్వము = బలము, ఆవిష్కృతిసేయుము = విపరించుము.

తా. బ్రాహ్మణుడా నీపేరేమి. నీగోత్రమేది? నీవేకులమువాడవు? ఏమి జాతివాడవు? వినరింపుము. ఎండ్రైన నాశ్రమమున నుండక ఏల యొంటరిగా నీయరణ్యములందుఁ దిరుగుచున్నావు.

బ్రాహ్మణుడా యని సంబోధించుటమ నీజాతియొగి, కులమునుఁ బట్టి యడుగు టచే నీవు బ్రాహ్మణవేషధారివిగా నున్నావు. నిజముచెప్పి మని సందేహించి యడిగినట్లులు సూచితము. రావణుడు నిజమైన బ్రాహ్మణుడు కాఁడుగదా. సన్న్యాసులను నీకులమేమి, గోత్రమేమి, యని ప్రశ్నింపరాదుకదా. ఎట్లు ప్రశ్నించెను? సన్న్యాసు లరణ్యములలోఁ దిరుగుట ధర్మమేకదా, ఏల యొంటరిగాఁ దిరిగెదవని యడిగెను? పూర్వాశ్రమ కులగోత్రాదులప్రశ్న యసంగతముకాదు. అందును మేము మొకవిధము మాటలలోకవినముగా నుండుటచే సందేహముకలిగి నప్పుడు నిజము చెప్పుము. నీవు దొంగవలెనున్నావని యడుగుట తప్పుగాదు. సన్న్యాసి భిక్షచే జీవింపవలసినవాఁడు. ఆకారణమున గ్రామములకు సమీపమునందుండు నరణ్యముల సంచరింపవలసినవాఁడై యుండఁగా మనుష్యసంచారములేని యడవిలో నేల యొంటరిగాఁ దిరుగుచున్నావనుట దోషముగాదు.

కం. అని తన్నడిగిన సీతా,వనజాక్షికి నసియె నుగ్రవర్తనుఁ డగుస
ద్దనుజేంద్రుఁడు తీవ్రంబుగ, వినవే యోసీత నాదువృత్తాంతంబున్. ౨౭౩

ఉగ్రవర్తనుఁడు = క్రూరప్రవర్తనుడువడిగలవాఁడు, తీవ్రంబుగ = పరుషముగ.

తా. అని సీతాదేవి యడుగఁగా క్రూరప్రవర్తనుడైనరావణుఁడు యోగాత్మకశ్రేష్ఠుఁడు నాచరిత్రముచెప్పెద వినుమని పరుషముగా నిట్లనెను.

{ రావణుఁడు సీతకుఁ దనవృత్తాంతంబుఁ జెప్పు
యీమెను దురుక్తులాగుట. }

ఉ. ఎవ్వనిపేరు విన్న జగ మెల్లవణంకు సదేవదైత్యమై
యివ్వఁడు రాక్షసావళుల కెల్లను నాయకుఁ డట్టివాఁడ నో

క్రొవ్విరిఁబోణి రావణుఁడఁ ♦ గూరుత క్షేమము నీకు నిర్జనన్
బువ్వులుకానిలీలలకుఁ ♦ బోదు మనంబు స్వదారపాళిపై. ౨౭౪

సదేవదైత్యమై = దేవతలతోఁ దైత్యులతోఁగూడినదై, కూరుత క్షేమము నీకున్ = నీకు మేలుకలుగునుగాక. ఇది ౭౬౩ లో నీకు క్షేమమాతను - అన్న సీతానచనమునకుఁ బ్రత్యుత్తరము - నాక్షేమము నీవేమికోరెదవు. నీక్షేమము చూచుకొనుము. నిన్ను వదలిపెట్టిపోను - పువ్వులుకానిలీలలకున్ = మన్మథక్రీడలకు, స్వదారపాళిపైన్ = నాభార్యలసమూహముమీఁద. ఇచ్చట స్వదారపాళిపై మనంబు పువ్వులుకానిలీలలకుఁబోదనుటచే నీవు నాకుఁదల్లివి. నిన్నుఁజూడ కామ్యభోగములపై మనస్సుపోక పై రాగ్యముకలఁగుచున్నదని తీర్థీయవ్యాఖ్య.

తనమగఁడు ప్రథితుండు జగతి నని మనుష్యులందుఁ బ్రసిద్ధుఁడని సీతాదేవి చెప్పిన మాటకుఁ, దనపేరువిన్న దేవతలు, దైత్యులుకూడ గడగడలాడుదురని తన ప్రతిష్ఠ చెప్పుకొనుచున్నాఁడు. నీపెరేమి యనిన ప్రశ్నకు రావణుఁడని తనపేరు చెప్పుచున్నాఁడు. పేరువినఁగానే గడగడలాడు సీతకు భయపడవలదని నీకు క్షేమము గలుగునుగాక యనుచున్నాఁడు. నీపు మనుష్యుల భక్షింపువాఁడవే. నన్ను బ్రతుకనిత్తువా, యనునేమోయని నీమీఁద మోహముకలుగుచున్నది. కావున నిన్నుఁజంపనని చెప్పెను. నీకు భార్యలులేరా యనునేమోయని కలరుగాని నిన్నుఁజూచినది మొదలు వారివిఁగాఁద హేయబుద్ధిపుట్టుచున్నదనుచున్నాఁడు.

తా. ఎనసిపేరువిన్న మనుష్యులుమాత్రమేగాక దేవతలు దైత్యులుకుండ గడగడలాడుదురో యట్టివాఁడను, రాక్షసులనాయకుఁడను, నాపేరు రావణుఁడు, నీకు మేలుగలుగునుగాక. నిన్నుఁజూచినది మొదలు నాభార్యలమీఁదఁ గ్రీడార్థమై మనస్సుపోకున్నది.

ఉ. ఎందఱనో సరాంగనల ♦ నేపున నే హరియించి తెచ్చితిఁ
సుందరి! వారి కందఱకు ♦ సొంపుగ దేవివి గమ్ము, నా లస
న్మందిర మామహోంబునిధి ♦ మధ్యమునన్ నగమూర్ధ దేశమం
దుం దిరమైసలంక, యటఁ ♦ దోయజలోచన! నన్నుఁ బొందుమీ. ౨౭౫

వరాంగనల = స్త్రీలయందు శ్రేష్ఠురాండ్రను, ఏపునన్ = పరాక్రమముచే దేవివి = రాణివి, నీయిల్లెక్కడనునటకుఁ బ్రత్యుత్తరము చెప్పుచున్నాఁడు. నా లస న్మందిరము = ప్రకాశించు నాయొక్క గృహము - మహోంబునిధిమధ్యమునన్ = సముద్రము నడుమ, నగమూర్ధదేశమందున్ = పర్వతముయొక్క శిరోభాగమున, తిరమైన = నిలుకడగానుండు.

తా. నాకు స్త్రీలకఱవుగాలేదు. ఉత్తమస్త్రీల నెందఱనో బలాత్కార

ముగఁ బట్టితెచ్చితిని. అట్టిన నిఁక నేనేలయందువేమో వారికందఱికు నీవు ప్రభ్వివై యుండుము. నా గృహము లవణసముద్రము నడుమ కొండశిఖరముమీఁద నున్నది. దానికి లంకయని పేరు అచ్చటికి వచ్చి నాతోఁ గలియుము.

ఉ. అక్కడి భర్మహార్మ్యముల ♦ నక్కడి సుందరనందనంబులం
దక్కడి సౌధవీథికల ♦ నక్కడి చారువిహార భూములన్
బెక్కువ మక్కువం జెలఁగి ♦ పెంపును సొంపు రహింప నుండెదే
నిక్కడి భీకరాటవుల ♦ వేల రుచించెడి నీకు మోహినీ. ౨౭౬

మోహినీ = పురుషుల మోహింపఁజేయుదానా! రాక్షసుల మోహింపఁజేయ మోహిని యవతారమెత్తిన విష్ణువునలె నుండుదానా! అక్కడి = లంకయందలి, భర్మహార్మ్యములన్ = బంగారు మేడలందును, సుందర నందనంబులన్ = అందమై నందనమువంటి యుద్యాననంబులందును, సౌధవీథికలన్ = అక్కడి మేడల వరుసలయందును, చారువిహారభూములన్ = మనోహరమై విలాసముగాఁ దిరుగుట కుపయోగపడు ప్రదేశములందును, పెక్కువ మక్కువన్ = హెచ్చగు ప్రేమచే, భీకరాటవులు = భయంకరములైన యడవులు.

తా. ఆ లంకలయందుండు బంగారు మేడలమీఁదను, నందనమువంటియందమైన యుద్యానవనములందును, అక్కడి తెల్లని మేడల చాలులందును, విలాససంచార యోగ్యములైన ప్రదేశములందును, నతిశయప్రీతితో పెంపు సొంపు రాణింపనుండెద వేని యిచ్చటి ఈ భయంకరారణ్యములు నీకెట్లు రుచింపఁగలవు?

కం. నా భార్యవైన నిను స, ద్భూషణభూషిత లైనయబ్జాక్షులు శ్ర
ద్ధాభక్తుల భజియించెద, రో భామిని యేను వేవు ♦ రుత్తమ కులజల్. ౨౭౭

సద్భూషణభూషితలు = సమస్తభూషణములతోఁ గూడినవారు, అబ్జాక్షులు = కమలములవంటి కన్నులుగల స్త్రీలు, ఏను వేవురు = ఐదువేలమంది, ఉత్తమకులజల్ = గొప్ప వంశమునఁబుట్టినవారు, భజించెదరు = సేవించెదరు, రెండవయర్థమున, భార్య = భా + ఆర్య, భా = కాంతిచేత, ఆర్య = పూజ్యురాలు, నా భార్యవు = నాకు నీవు పూజ్యురాలవైతివేని, నాతోడ నైదువేలమంది స్త్రీలు నిన్నుఁ బూజించెదరని గ్రహింపవలయును.

తా. నాభార్యవు నీవైతివా సమస్తాభరణములతో నలంకరింపఁబడిన యైదువేల మంది ఉత్తమవంశమునఁ బుట్టిన స్త్రీలు శ్రద్ధాభక్తులతో సేవించెదరు.

♦ సీత రావణు నిష్ఠురంబులు పలుకుట ♦

కం. రావణుఁ డిటుపల్కిన సీ, తా వనజాక్షియును దీనతరమానసయై
క్లోవిభుఁ దృణీకరించుచు, నీవిధమున మాటు పలికె ♦ దృఢమానసయై. ౨౭౮

తీవ్రతరరుషచేత = మిక్కిలి తీవ్రమైన కోపముచే, సీతావసజ్ఞాక్షియను, ఈ సముచ్చయము సీత మునుపటి యుపచారవాక్యములు వదలి యని సూచించును. తృణీకరించుచు = గడ్డిపోచవలెజూచుచు, లక్ష్యముసేయక, దృఢమాన సత్వయై = గట్టిమనస్సుగలదియై - రావణుడు చెప్పినమాటలు భక్తితో వెప్పబడియుండిన సీత యేలకోపింపవలె ? సీతాదేవి భర్తనిహృదయము తెలిసికోవలెనని మూఢులాలా ? దీనికిసమాధానముగ రావణుడు పుత్రునితో గూడనుండని యధ్యాహారముచేయవలయుననియు, వాడుచేసినది ప్రార్థనయైనను రావణుడు తాను భక్తుడగుటచే (శ్రీ)రామవియోగము సంపాదించునని కోపించి సీత పలికెనని తీర్థీయము. అధ్యాహార కాకులకిణులచే చేయబడు సిద్ధాంతిము గ్రాహ్యము కాదని యీవలకే చెప్పబడెను.

తా. ఈప్రకారము రావణుడు చెప్పగా మునుపటి యుపచారపద్ధతి వదలి, సీతాదేవి మిగుల గోపము పొంది రావణునితో బభువైనను నీనిని లక్ష్యముసేయక గట్టిమనస్సుగలదై యిట్లు బదులుచెప్పెను.

కం. భూనిర్ధాత్రి మన సకంప్యుండు, భాస్కరుసతి యుదధినాగ సక్షోభ్యుండు (శ్రీ)
రాముండు నాహృదయేశుండు, రామానుగతిను నేను రాక్షసరాజా. 22౯

భూనిర్ధాత్రి = పర్వతము, అకంప్యుడు = కదలింపరానివాడు, పర్వతము వలె స్థైర్యధైర్యములు గలవాడు. భాస్కరుసతి = కాంతిచేత, అమరపతి దేవేంద్రుడు, దీనిచే పతివ్రతాస్త్రీమిత్రములు చెప్పబడెను. ఉదధినాగక్ష = సముద్రమువలె, అక్షోభ్యుడు = కలతపుట్టనివాడు, సముద్రము పైభాగమున కలతపడినట్లున్నను లోపల నేకలతయులేక యుండును. అట్లులే రామచంద్రుడు బాహ్యమున నేకలత నటనచిచ్చినను నది హృదయమున వ్యాకులత కలిగింపడని నిశ్చయము. నాహృదయేశుడు = నాభర్త, నా = అయోనిజనై పుట్టుమాహాత్మ్యముగల నాయొక్క, వీర్యశుల్కనైన నాయొక్క, సహధర్మచారిణినైన నాయొక్క, అయుత చొహుచ్ఛాయాశ్రేయబలమున నిశ్చయురాలైన నాయొక్క, నీకొంపకూల్చుటకు నచ్చియుండు నాయొక్క భర్త - నాహృదయేశుడు = నాహృదయమునకు నీశు రాలను నేను గాను-ఆయనయే-ఆయనహృదయానుసారముగ నాహృదయ ముండును. ఈశ ఈశితవ్యన్యాయము తప్పించి పోవలదని భావము. కావున నీయిష్ట ప్రకారము వర్తింప నాహృదయము నంగీకరింపదు. రామ + అనుగతను రాము నకు ననుకూలనై యుండుటయే వ్రతముగాగలదానను, ఆయనకనుకూలనై వర్తించుటే నాకు వ్రతముగాని నాకు మతియొకవ్రతము లేదు. వ్రతభంగము నైచేదాసంగాను. (శ్రీ)రాముండు లక్ష్మీదేవియందు రమించువాడు - నా భర్త అట్టి భగ

సంతుని పూర్వజన్మములందు నాయనకై తపస్సులుచేసి నాకుఁ బతిగా స్వామిగా సంపాదించుకొన్నచానను. నా హృదయేశుఁడు (శ్రీ రాముఁడు = నాహృదయమునకు సఖిపతి లక్ష్మీసల్లభుఁడేకాని యితరుఁడు కాఁడనుట. నాభర్త పర్వతమువలెఁ బీడు గులు మోఁదబడినను చలించువాఁడుకాఁడు. నీవో గాలికి గడ్డిపోచవలె బాణభూత ములకే సడఁకువాఁడవు. 'అట్టివీరుఁడు రామబాణార్తి మిగుల నడలి వడఁకుచు ధను వును విడిచెఁ బుడమి' (యుద్ధ ౧౩-౨౮ప) నాభర్త భూమరపతి, నీవో యమరపతిచే యుద్ధమున ప్రగ్గుడ్డినవాఁడవు. ఆయనకొడుకుచేతను బరాభవింపఁబడినవాఁడవు. రాముఁడు డక్కుఁభ్యుఁడు. నీవు కార్తవీర్యార్జునునిత్ యుద్ధమునఁ గలసరిపడి కాఁగా గృహవాసిన్వైనవాఁడవు. అట్టి కార్తవీర్యార్జునునిజంపిన పరశురాముని జయించిన వాఁడు నాభర్త.

తా. కొండవలెఁ గదలింపరాని స్థైర్యధైర్యములుగలవాఁడు. కాంతియందు దేవతలకు స్వామియుఁ బతియున్నైన యింద్రునివంటివాఁడు. సముద్రమువలె కలఁత పెట్ట సాధ్యపడనివాఁడు అట్టి (శ్రీ రామచంద్రమూర్తి నాహృదయేశ్వరుఁడు. నేను రామున కనుకూలమైన వ్రతముగలదానను.

క. (శ్రీ)మహితలక్షణుఁడు నట,భూమిజపరిమండలుండు ♦ పురుతేజుఁడు స
త్యామితకర్తుఁడు రాముఁడు, రాసూనువ్రతను నేను ♦ రాక్షసరాజా. ౭౮

(శ్రీ)మహితలక్షణుఁడు = సంపత్కరములు పూజ్యములు నైన శుభగుణ ములు గలవాఁడు. నీకో విష మపిచతగుఁడవు. (శ్రీ) -- విషము. '(శ్రీ) శ్చేషగరనా శ్లోగా సంపత్సరశశాంకేషు, విషే బిల్వే లవంగేచ॥నానా॥ర॥ ఇటభూమిజపరిమండలుండు-ఇటభూమిజ — మట్టిచెట్టులె, పరిమండలుండు — విస్తారముగా వ్యాపించి యుండువాఁడు, మట్టివిస్తనములవలె సూక్ష్మప్రకృతియందు నణువులలోఁ నణువుగానుండి నను వ్యాపించుచున్నపుడు జగత్ప్రకృతియు స్వరూపగుణములచే వ్యాపించువాఁడు. మట్టి చెట్టుకొమ్మలచే దిక్కులందు వ్యాపించినట్లు బంధువులచే వ్యాపించినవాఁడు (ii) చాని వలె నంటఱకు నాశయణీయుఁడు (iii) 'కూపోదకం వటచ్ఛాయా యువతీనాం స్తన ద్వయమ్ । శీతకాలే భవేత్ఉష్ణ ముష్ణకాలేచ శీతలమ్॥' భావినీళ్ళు మట్టిచెట్టు నీడ వయస్సుస్త్రీల స్తనము లుష్ణకాలమునఁ జల్లగాను, చలికాలమున వేఁడిగా నుండునన్నట్లు సర్వకాలములందు నందఱకు ననుకూలుఁడని భావము — గోవింద రాజీయము. పురుతేజుఁడు = గొప్ప తేజస్సు గలవాఁడవు, సత్యామితకర్తుఁడు = సత్యమునందు నమితప్రేమగలవాఁడు. నీ వసత్యామితకర్తుఁడవు.

తా. (శ్రీ)రామచంద్రమూర్తి సంపత్కరములై యాకారణముచేఁ బూజ్యము లైన గుణములే చిహ్నములుగాఁ గలవాఁడు. మట్టిచెట్టు కొమ్మలచే నలుప్రక్కల

నావరించునట్లు ప్రపంచమంతయు స్వరూపముచేతను, గుణముచేతను వ్యాపించు వాఁడు. గొప్ప తేజస్సుగలవాఁడు. సత్యమునందు మితములేనియనురాగముగల వాఁడు. అట్టి రామునకు నే ననువ్రతను.

క. రాముఁడు నరకేసరి సిం,హామితవిక్రాంతగామి ♦ హరితుల్యుఁడు దే
జోమేదురభుజవక్షుఁడు, రామానువ్రతను నేను ♦ రాక్షసరాజా. ౪౭౧

నరకేసరి = పురుషసింహము, పురుషులందు శ్రేష్ఠుఁడు పురుషోత్తముఁడు గదా, సింహ = సింహమువలె, అమితవిక్రాంతిగామి = మిగుల గర్వముతోఁగూడిన గమనముగలవాఁడు, హరితుల్యుఁడు = విష్ణుసమానుఁడు, సమానుఁడనుటచేఁ దద్భిన్నుఁడని యర్థముకాదు. ఆదీపమువంటిదే యీదీపమనినట్లు ఒకపదార్థమే రెండుగాఁ గావచ్చునని యర్థము. పరమపదమందలి హరియే లీలావిభూతిరాముఁడనిభావము. నీవు కప్పవంటివాఁడవు- తేజస్ = పరాక్రమముచే- మేదుర = దట్టమైన, భుజవక్షుఁడు = భుజములు వక్షము గలవాఁడు. నీవు మాంసముచే నిండిన భుజ వక్షస్సులు గలవాఁడవు.

క. భూమీశకుమారుఁడు సమ,సోమసమాననుఁడు సద్య♦శోభరితుండున్
రాముఁడు జితేంద్రియుండు శ్రీ, రామానువ్రతను నేను ♦ రాక్షసరాజా.

రాముఁడు భూమీశకుమారుఁడు = రాజపుత్రుఁడు, నీవో భూమీశ + కు + మారుఁడవు = రాజులపాలిటి కుత్సితశత్రువు, సమసోమ = పూర్ణచంద్రునితో, సమ = సరిపోలు, ఆననుఁడు = ముఖముగలవాఁడు. సద్యశోభరితుండున్ = సత్కీర్తిచే నిండినవాఁడు-నీవు తద్విరోధియగు కేతువుముఖమునంటి ముఖముగలవాఁడు. నీవు దుష్కీర్తిచే నిండినవాఁడవు. జితేంద్రియుఁడు = ఇంద్రియముల జయించినవాఁడు. నీవు ఇంద్రియజితుఁడవు. నీ వింద్రియములచే జయింపఁబడినవాఁడవు.

రామానువ్రతనని నాలుగుమార్లు చెప్పుట దార్ఢ్యము దెలుపుటకు.

ఉ. చెన్నఁటినక్క వీవు, నను ♦ సింహి సుదుర్లభఁ గోరువాఁడవా
నన్ను ఖరాంశుదీధితిని ♦ నా స్పృశియింపఁగ నీకు శక్యమా?
యిన్నెఱి రామచంద్రుహృద ♦ యేశ్వరిఁ గోరుట మందభాగ్యుఁడా
కన్నుల నిప్పె కాంచెదవు ♦ కాంచనవృక్షచయంబు రాక్షసా. ౪౭౩

సింహి = ఆఁడుసింహమును, సుదుర్లభ = మిగుల, దుర్లభ = లభింపనిది, ఖరాంశు = సూర్యునియొక్క, దీధితినా = ప్రకాశమనునట్లు, స్పృశింపఁగ = తాఁకఁగ, మందభాగ్యుఁడా = నిర్భాగ్యుఁడా, భాగ్యము తీయించుకాలము దాపరించినవాఁడా, కాంచనవృక్షచయంబు = బంగారువృక్షముల గుంపు. ఇది

మరణచిహ్నము. సూర్యుని ప్రకాశమును దాకుటయనఁగాఁ బట్టుకొని వేఱొక చోటికిఁ దీసికొనిపోవుట, ఎట్లు సూర్యకాంతిని మనము పట్టుకొని గాఁజె బుట్టలో వేసి వేఱొకచోటికిఁ దీసికొనిపోయి రాత్రియందు విడువ సాధ్యపడదో, ఎట్లు ఎండను సూర్యుని వేఱుపఱుప సాధ్యముగాదో యట్టులే నన్ను శ్రీరాముని వేఱుపఱుపఁ జాలవు. నీ యిష్టమువచ్చినట్లు నీ కనుకూలముగా నన్నుపయోగించుకొనుటకు సాధ్యపడను. అని భావము.

తా. నీవు చెడ్డనక్కవలె వంచకుఁడవు, క్షుద్రజంతువవు. నేను ఆఁడుసింహమును-లభించుదాననుగాను. ఇట్టి నన్ను నీవాకోరెదవు? సూర్యతేజస్సును పట్టుకొనఁ రాని యట్లు నీవు నన్ను స్పృశింపఁగల్గిన సాధ్యమా? బలవంతమున నీవున్నచోటికి నెండ నచ్చునా? ఇటువంటి రామచంద్రమూర్తిభార్యను గోరుటచే నీకు మరణకాల మాసన్నమయ్యెను. బంగారు చెట్లను నిపుడే చూడఁగలవు.

ఉ. నిష్ఠురదుఃక్షుధాకుపిత ♦ నిర్భరవేగ మృగేంద్ర గూఢపా
ద్ప్రేష్ఠకఠోరదంష్ట్రలను ♦ బీకఁగఁ బూనుట, ధారిణీధర
శ్రేష్ఠము మందరంబు నఱ ♦ చే హరియింపఁగ నూనుటల్ నర
జ్యేష్ఠరఘూత్తమాత్మసతి ♦ నీ వెదఁ గోరుట యోడు రాత్మ్మఁడా. ౭౮౪

ఈ ప్రకారము రామచంద్రమూర్తి గొప్పతనము ఆయసకుఁ దనకుఁ గల సంబంధము దెలిపి యిఁక రామునిని నీచత్వతమును దెలుపుచున్నది.

నిష్ఠుర = క్రూరమైనదియు, దుఃక్ష = సహింపరానిది, క్షుధా = ఆఁకలిచేత, కుపిత = కోపించినదియు, నిర్భరవేగ = అధికవేగముగలదియు నగు, మృగేంద్ర + గూఢపాత్ ప్రేష్ఠ = గొప్ప సింహములొక్కటియు, సర్పములొక్కటియు, కఠోర దంష్ట్రలను = కఠినములైన కోఱలను, ధారిణీధర శ్రేష్ఠము = గొప్ప పర్వతమగు, మందరంబున్ = మందరపర్వతంబును, నర శ్రేష్ఠ = పురుషులందు శ్రేష్ఠుఁడగు రఘూత్తమ + ఆత్మ + సతి = శ్రీరామచంద్రమూర్తికి నాత్మయగు భార్యను, దురాత్మ్మఁడా = చెడ్డమనస్సు గలవాఁడా.

తా. సహింపరాని యాఁకలిచే నాహారార్థమై వేగముగఁ బోవుచున్న సింహమును బెనుబామును గోఱలు పీఁక యత్నించుటయు, మందరపర్వతము నఱచేత నిమిడించుకొని పోవఁజూచుటయు నీవు పురుషశ్రేష్ఠుఁడైన శ్రీరామచంద్రమూర్తి కాత్మయగు భార్యను హరించుటయు పాపాత్ముఁడా సమానములు.

రాక్షసులు చేసిన దుష్టకార్యములకుఁ గోపించి వారిని జంపుటకై వచ్చి యుండు శ్రీరామచంద్రుని భార్యను హరింపఁజూచుట ఆఁకలిగొన్న సర్ప సింహముల కోఱలు పీఁకఁబూనుట వంటిది.

ఇందు సింహమునకు – పామునకు – రామచంద్రమూర్తికిని, కోఱకు – సీతాదేవికిని నుపమానోపమేయములు. రామ సర్పమునకు, రామసింహమునకు, సీతాదేవి కోఱ-కోఱలో నే సింహము పాము ఎట్లు జంతువుల బాధించునో యట్లే శ్రీరామచంద్రమూర్తి సీతాదేవిమూలమున రాక్షససంహారము చేయుననున్నాఁడని భావము. కోఱలేని సింహము పాము-సింహమును పామును విడిచిన కోఱలు దుర్బలములు-కావున సీతలేని రాముఁడు, రాముఁడులేని సీత, దుర్బలులే యనియు, తన కోఱను సింహము పాము రక్షించుకొనువిధమున సీతను రామచంద్రమూర్తి రక్షించుకొనుననియు, ఆ విషయమున సీతాప్రయత్న మనావశ్యక మనియు నేను రామునకు సాధనమాత్ర మనియు భావము.

యథా మయా జగద్వ్యాప్తం, స్వరూపేణ స్వభావతః।
తథా వ్యాప్తమిదం విశ్వం, నియంతృత్వేన తత్త్వతః॥

అన్నట్లు సమస్త ప్రపంచమున వ్యాపించియుండు నన్ను నీవు మందరమును నఱచేతిలో నిమిడించుకొనఁ జూచెదవే! ఇది నీకు సాధ్యమా?

మందరపర్వతమునకంటె గొప్పవి శ్రేష్ఠములైనవి హిమవత్పర్వతము, మేరు ప్రుండఁగా మదరమును బోల్చి చెప్పనేల? భగవంతుఁడు మందరధరుఁడు గాని హిమవత్పర్వత ధరుఁడు కాఁడు. మేరు ధరుఁడు గాఁడు. మందరపర్వతమునకు విష్ణ్వాధారము రక్షకుఁడైనట్లు నాకు శ్రీరామమూర్తి యని భావము. సుతీయును మందరము తన్నాశ్రయించిన వారికి నమృత మెట్లుత్పాదింపఁజేసియుండెనో యట్లులే నన్నాశ్రయించిన నీకు మేలు గలదు గాని నాతో విరోధించినఁ జెడుదుమని భావము. నిదర్శనాలంకారము. సమానవాక్యార్థముల ఐక్యము చెప్పుట నిదర్శనాలంకారలక్షణము.

చ. పటుతర కాలకూటవిష◆పానముఁ జేసియు సౌఖ్యరీతిఁ గో
రుట, శితసూచికాగ్రములఁ◆గ్రొవ్వున లోచనమార్జనంబు సే
యుట, పెనుబండ కంఠమున ◆నుండఁగ నంబుధి దాఁట నెంచుటల్
చటులపరాక్రమ◆ప్రకట◆స్థిరసత్త్వమభార్యఁ గోరుటల్. ౭౮౫

కాలకూటవిషపానముఁజేసియు = కాలకూటమను పేరుగలవిషమును ద్రావియు, శిత = కూర్చిదైన, సూచికాగ్రములన్ = సూదికొనలచే, లోచనమార్జనంబు = కన్నులు గోఁకుకొనుట, చటుల పరాక్రమప్రకట = యుద్ధమందు మెఱుఁగుతీఁగవలె మెఱయు పరాక్రమముచేఁ బ్రసిద్ధమైన, సత్త్వ = బలముగల, నిదర్శనాలంకారము.

తా. చంపుటయందు మిక్కిలి సామర్థ్యముగల కాలకూటవిషమును ద్రావియును సుఖముగా జీవింపఁ గోరుటయు, సూదికొనలచేఁ గన్నులు గోఁకికొను

టయు, పెద్దబండి మెడికుఁ గట్టుకొని సముద్రము నీఁదఁబూనుటయు నెట్టిచేఁ వాయ కరము లైన కార్యములో యుద్ధమునందు మహాబలపరాక్రమసంపన్నుఁడైన శ్రీరాముని భార్యను గోరుటయు నట్టి యపాయకరమైనదే.

ఆ మూఁటివలనఁ జెడుఁదువాఁ డొక్కఁడొక్కఁడే. శ్రీరాముని భార్యను హరిం చుటవలన వంశమే నాశమగును.

కం॥ కాలాయసశూలాగ్రము, పై లాఁగులు వేయుఁగనుట ♦ ప్రజ్వలితాగ్నిక్
జేలాగ్రంబున ముడుచుట, నాలుక నసి నాకుటగును♦నను నీ కొనుటల్. ౨౫

కాలాయస = ఉక్కుతోఁ జేయఁబడిన, శూలాగ్రముపైక్ = శూలము కొన మీఁద, లాఁగులు = గంతులు, లంఘన శబ్దభవనము లాఁగు. ప్రజ్వలితాగ్నిక్ = మండు చున్న యగ్నిని, చేలాగ్రంబునక్ = వస్త్రము కొనయందు, ముడుచుట = ముడి వేయుట, అసిక్ = కత్తిచే.

తా. నీవు నన్ను గ్రహించుటలు ఉక్కు శూలము కొనమీఁద లాఁగులు వేయుట, మంటను గొంగున ముడివేయుట, నాలుకతోఁ గత్తిని నాకుట యెట్టిదో యట్టిదే యగును.

కం. ఖరకర హిమకరులను నీ, కరతలములఁ బట్టుకొనుట♦గాఁ దలఁపుము భీ
కరశరుఁడగు శ్రీరాముని, పరమప్రియ నన్నుఁ బట్ట ♦ భావించుటయున్. ౨౬

ఖరకర-హిమకరులను = సూర్యచంద్రులను, భీకరశరుఁడు = భయంకరము లైన బాణములు గలవాఁడు, పరమప్రియక్ = మిగులఁ బ్రియురాలిని, భావించుట = ఆలోచించుట.

తా. సూర్యచంద్రులను నఱచేతఁ బట్టుకొనుట యెట్టిదో, భయంకర బాణ ములు గల శ్రీరామునికి మిగులఁ బ్రియురాలగు నన్నుఁ బట్ట నాలోచించుట యట్టి దిగాఁ దలంపుము.

చ. హరిమృగభూర్తకంబులకు ♦ సంబుధి కుల్యలకుఁ విహంగరా
డ్వరపికవర్ధనంబులకు ♦ వారణమూషక బర్హ్మిమద్గులక్
బరమసురాగ్ర్యకుండలవి♦భాసిత చంచన పంకవారులం
బరఁగెడు నంతరంబె రఘు♦వగ్యునకుఁ విను నీకు రావణా. ౨౭

హరి = సింహమునకు, మృగ భూర్తకము = నక్క, స్త్రియాం శివాభూరి మాయు గోమాయు మృగభూర్తకాశ్శృగాల సంనకక్రోష్టు ఫేరు ఫేరన జంబుకాశ్॥ అమరకోశము. అంబుధి = సముద్రము, కుల్య = చిన్న కాలువ, విహంగరాట్ = పక్షిరాజు, గరుత్మంతుఁడు, పికవర్ధనము = కోకి, వారణ = ఏనుఁగు; మూషక =

ఎలుక, బర్హి = నెమలి, మద్గువు = నీరుకాకి, సురాగ్ర్యము = శ్రేష్ఠమైనకల్లు. కుంజల = పులియఁబెట్టఁబడిన కడుగునీళ్ళు, కుంజలము, ఆరనాళకసౌవీర కుల్మాషా భిషు తానిచ। అనంతీసోమధాన్యామ్లకుంజలానిచ కాంజికే॥ అమరకోశము. విభాసిత = పరిమళముచే మిగులఁ బ్రకాశించు, చందన = శ్రీగంధమునకు – పంకవారుల్ = బురదనీళ్ళయందు, అంతరము = భేదము. అంతరము – అంతర మనకాశావధి, పరిధా నాంతర్ధి భేద తాదర్థ్యే, ఛిదాత్మీయవినా బహి రవసర సుధ్యేంతరాత్మనిచ॥ అమరకోశము.

తా. రాముఁడుమాత్రమా మగవాఁడు శూరుఁడు నేను గానా యందువేమో? సింహమునకు నక్క–కు, సముద్రమునకు–వీధులపెంటఁ బాఱు చిన్నకాలువకు, గరుత్మంతునకుఁ గాకికి, నేనుఁగునకు నెలుకకు, నెమలికి సీమకాకికి, శ్రేష్ఠమైన సారాయమునకు పుల్లని కడుగునీళ్ళకు, శ్రీగంధమునకు బురనీటికి నెంత తారతమ్యముగలదో శ్రీరామచంద్రునకు నీకు నంత తారతమ్యము గలదు.

కం. కాంచన సీసములకు రా,యంచకు గ్రద్దగును గల్గు♦నంతర మే యూ
సంచితగుణి రామునకు, న్వంచకుఁడగునీకుఁ గలదు♦పరిశీలింపన్. ౭౮౯

రాయంచ = రాజహంస.

తా. బంగారునకు సీసమునకు, రాజహంసకు గ్రద్దకు గల భేదమే సుగుణ శ్రేష్ఠుఁడైన శ్రీరామునకు మోసగాఁడగు నీకుఁ గలదు.

ఉ. కర్బురపుంఖసంకలిత ♦ కాండవిభాసితచాపహస్తుఁడై
బబ్బరపాణి రాఘవుఁడు ♦ వాసవతుల్యుఁడు నాకుఁ గల్గఁగా
దుర్బల నంచు నీవు నను ♦ దోర్బలవృత్తి హరించి తేనియుం
గర్బురనాథ మక్షికము ♦ గల్గినయాజ్యమ నౌదు నీ కెటుల్. ౭౯౦

కర్బురపుంఖ = బంగారుపిడులతో, సంకలిత = కూడిన, కాండ = బాణము లచే, విభాసిత = ప్రకాశింపఁజేయఁబడిన, చాపహస్తుఁడై = విల్లు చేతియందుఁగల వాఁడై, బబ్బరపాణి = కఱుకైన హస్తముగలవాఁడు, వాసవతుల్యుఁడు = ఇంద్రు నితో సమానుఁడు, దుర్బల = బలహీనురాలు, దోర్బలవృత్తి = భుజబల వ్యాపార ముచే, కర్బురనాథ = రాక్షసరాజా, మక్షికము = ఈఁగ, ఆజ్యమను = నేతిని.

తా. బంగారుపిడుగులుగల బాణములచేఁ బ్రకాశించు విల్లు ధరించు రామ చంద్రుఁడు యుద్ధమునందు బిఱుసగు చేయిగలవాఁడు నాకు రక్షకుఁడై యుండఁగా నిది యాఁడుది యబల యేమిచేయఁగలదని నీవు నీభుజబలముచే హరించినను, నీఁగతోడ నేతిని బ్రాగిన వానికడుపులో నిందక నేతితోడ నెట్లు లీఁగ వాంతిపుట్టించి

యీ నేతిని జీర్ణముకాకుండఁ జేయునో యట్లులే చేయుదును. నన్ను నీవు జీర్ణించుకొనలేవు. నీవు నీవారితోడఁ బెడుదువు.

కం. అని దృఢమతిఁ బరుసంబుల, నినయు సెఱఁ గాలిఁ గదలు ♦ నలఁతియరటిచెట్టో
యన గడగడనడఁకఁగ న, ద్దనుజుఁడు భయపెట్టఁ బలుకుఁ ♦ దనకులబలముల్.

దృఢమతిక్ = జంకుగొంకులేక దిటమగు మనస్సుతో, పరుసంబులు = కఠినోక్తులు, అనియుక్ = పలికియును, సెఱఁ = భయముచే, అలఁతియరటిచెట్టో = లేతయరటిచెట్టో. రావణుని సమూలము నాశముచేయనలయునని కంకణము గట్టుకొని వచ్చియుండు నామె సమయమునిచ్చినపుడు భయపడనేల? రావణుఁడు హరించి తన్నుఁ జెఱచునో చంపునోయన్న భయము సీతకులేదు. రామునియోగ్యతకుఁ గలదే. అది యెట్లు సహింపఁగలనని భయమేకాని యితరభయ మామెకు లేదు. అదియునుగాక గొప్పకార్యము తలపెట్టినపుడు కార్యారంభమున జంకు కొంచమైనుండుట సాధారణముగాఁ గలుగును. అన్నిసంవత్సరములు రహస్యప్రయత్నముచేసి యుద్ధరంగమునవచ్చి నిలిచిన యర్జునుఁడు గెలుతుఁ వారలు గెలువనందలేమో గెలుతుఁ రేమోవారే యని సందేహించెఁగద. ఈమెకుఁ బ్రాణభయములేదుగాని యియోగ్యమునకు సెఱచెను.

తా. అట్టి గట్టిమనస్సుతోఁ గఠినవాక్కులాడియు భయముచే నోరుగాలికి నణఁకు లేతయరటిచెట్టునలె గడగడవడఁకసాగెను. అదిచూచి యామెను మఱింత భయపెట్ట రావణాసురుఁడు తన కులము బలము వర్ణించుచున్నాఁడు.

—♦౨౬-న సర్గము. సీతకు రావణుఁడు తనస్వరూపముఁజూపి భయోత్పాదనుఁడగుట.♦—

చ. విపులలాట దేశపరి♦వేల్లితభ్రూకుటిచ్ఛై సురారి దు
ష్కృపితకఠోరవాక్యములఁ ♦ గోమలి కిట్లను నన్ను నేమిగాఁ
జపలమృగాక్షి చూచెదవు ♦ శంకరమిత్రసహోదరుండ య
క్షపుఁడు విమాత్రృజుండు దశ♦కంధరుఁడ రావణనామధేయుఁడన్. ౨౬-౧

విపుల = విశాలమైన, లలాట దేశ = నొసటి స్థలమునందు, పరివేల్లిత = ఆడుచున్న, భ్రూకుటిచ్ఛై = బొమముడిగలవాఁడై, సురారి = దేవవిరోధి, దుష్కృపిత కఠోరవాక్యములఁ = చెడ్డకోపముగలవాని కఠినపుమాటలతో, చపల మృగాక్షి = చలించు జింకకన్నులనంటి కన్నులుగలదానా, శంకరమిత్ర = ఈశ్వరునికి స్నేహితుఁడైన కుబేరుని, సహోదరుఁడ = తోడఁబుట్టినవానిని, తమ్ముఁడను, యక్షపుఁడు = కుబేరుఁడు, విమాత్రృజుండు = సవతితల్లికొడుకు, దశకంధరుఁడ = నీ

నుగఁ డొక తలగలవాఁడైన నేను బదితలలుగలవాఁడను. రావణు డనుసార్థక నామధేయము గలవాఁడను.

ఏ. ఎవ్వనిఁ గని భీతి ♦ మృత్యువుఁ గని నట్లు, వఱచు గంధర్వాహి ♦ పతగవితతు
లెవ్వని ననిఁ జూచి ♦ హేత్వంతరంబున, నరవాహనుం డోడి ♦ పరువు వాఱె
నెవ్వనిభీతి స♦మృద్ధిమన్నిజపురి, వీడి (శ్రీ)దుఁడు చేరె ♦ నెంచికొండ
నెవ్వఁ డాతని కామ♦గేద్ధపుష్పాఖ్యవి, మానంబు నొడిచె స్వ♦యానముగను

తే. సట్టినామోమూఁ జూచిన ♦ నడలి నడలి, వడఁకి తడఁబడి పఱతెంచు ♦ వాసవాది
విబుధు లెవ్వఁడుగల చోట♦ వెఱచిగాలి, వీవఁ దుష్ణాంశుఁడగుఁజలి ♦ వెలుఁగుగాఁగ.

గంధర్వ – అహి – పతగ – వితతులు = గంధర్వులు, పన్నగులు – గరుడులు–సిద్ధసాధ్యులు, హేత్వంతరంబున = వేఱొకకారణముచే, ఇది మయూరన్యాయసకసమాసము. నరవాహనుఁడు = కుబేరుఁడు, సమృద్ధిమత్ = విశ్వర్యముతోఁ గూడిన, నిజపురి = తనపట్టనమగులంకను, శ్రీదుఁడు = కుబేరుఁడు, నెండికొండ = కైలాసమును, కామగ = కోరినట్లుపోఁగల, ఇద్ధ = ప్రసిద్ధికెక్కిన, పుష్పకాఖ్య విమానము = పుష్పకమనుపేరుగల విమానము, ఒడిచె = లాగుకొనెను, స్వయానముగను = తనవాహనముగ, ఉష్ణాంశుఁడు = వేఁడికిరణములుగల సూర్యుఁడు, చలివెలుఁగు = చంద్రుఁడు.

తా. గంధర్వులు, పన్నగులు, గరుడులు, లోనగువారు, మృత్యువును జూచినట్లు లెవ్వనిఁ జూచినంత మాత్రమునఁ బరువెత్తుదురో, ఏదో యొకకారణముచే యుద్ధమందు నెవనితో డీకొని కుబేరుఁడు పరువెత్తెనో, ఎవనికి భయపడి సర్వైశ్వర్య సంపూర్ణమగు తనపట్టనము లంకను విడిచి కుబేరుఁడు కైలాసముఁ జేరెనో, యెవ్వఁ డతని కామసంచారముచేయు శక్తిగల విమానమును పుష్పకమను దానిని లాగికొని తనవాహనముగఁ జేసికొనెనో యట్టి నాముఖముఁ జూచినంత మాత్రమున భయపడి క్రిందపడి వడఁకి కాళ్ళు తడఁబడ నింద్రుఁడు మొదలైనదేవతలు పఱతెంచుదురు. నే నున్న చోట గాలి కదలదు. సూర్యుఁడు చంద్రునివలెఁ జల్లగ నుండును.

కం. ఎట నెట నే నిలిచినఁ జన, నట నట నల్లాడ దొక్క ♦ యాకేఁ జెల్లున్
బటురయము వదలి నదులును, గుటిలాలక పాఱి వెఱచి♦గుదినడి నిలుచున్.

కుటిలాలక = వంకరయగు ముంగురులు గలదానా, ఉంగరములనలెఁ జుట్టుకొనియుండు ముంగురులు గలదానా.

తా. ఎందెందు నేను నిలుతునో యక్కడఁ జెల్లయం దొక యాకైన నా

భయమునఁ గదలదు. నదులుకూడ వానివేగము వదలి కట్లచేఁ గట్టఁబడినట్లు కదలక నిలుచును.

సీ. కూరులై భీకరా ♦ కారులై వెలసిన, రాకాసిజనులచే ♦ జోకఁ గూడి
పూర్ణమై ప్రాకార ♦ కీర్ణమై కాంచన, కక్ష్యావితతుల సం♦లక్ష్యమగుచు
వారణాదులమణి♦తోరణాదులఁ బొల్చి, తూర్యనినాదగాం♦భీర్య మగుచు
నుద్యానచరశోభి♦తోద్యానసర్వర్తు, సూనఫలావళీ♦స్థాన మగుచు

తే. మత్పురము పొల్చు సాగర ♦ మధ్యమునను శక్రపురితుల్యమగుచు ని ♦ ర్వ్యక్రవిభవ
మలర లంకాఖ్యపట్టన ♦ మలరుఁబోణి. కానఁగా రమ్మి కన్నుల♦కమరు దీఱు.

ప్రాకారకీర్ణమై = ప్రాకారముచేఁ జుట్టఁబడినదై, పూర్ణమై = మంచిపదార్థములచే నిండినదై, కాంచనకక్ష్యావితతులఁ = బంగారు తొట్టికట్ల సముహములచే, సంలక్ష్యము = చూడఁబడినది, వారణాదులఁ = ఏనుఁగులు మొదలైన వాసిచే తూర్య = వాద్యములయొక్క, నినాద = ధ్వనిచే, తోరణము = ఒహిర్ద్వారము, ఉద్యానచర = దేవతలచే, శోభిత = ప్రకాశించు, ఉద్యాన = తోఁటలయందలి, సర్వర్తు = అన్ని ఋతువులయందలి, సూన = పుష్పములయొక్కయు, ఫల = పండ్లయొక్కయు, ఆవళీ = సమూహమునకు, స్థానము + అగుచు = నెలవై, మత్ + పురము = నాయొక్క పట్టనము, సాగరమధ్యమునను = సముద్రమునడుమ, శక్రపురితుల్యము = ఇంద్రుని పట్టనముతో సమానము, నిర్వ్యక్రవిభవము = వంకరపోని సంపద, లంకాఖ్య = లంక యను పేరుగల పట్టనము.

తా. క్రూరులును, భయముగలిగించు నాకారముగల రాక్షసులను గలదై, సర్వపదార్థములచే నిండిప్రాకారముచేఁ జుట్టఁబడి బంగారు మయములైన తొట్టికట్లు, ఏనుఁగులు, రథములు, గుఱ్ఱములుగలదై మణులతోఁ జేయఁబడిన తోరణములుగలిగి మంగళవాద్యములు భోరుమొలుపుచుండ గంభీరమై దేవతలు సంచరించుటచే శోభించు నుద్యానమందలి సర్వఋతువులందుఁ బూచుకాచు ఫలాలు పండ్లుగల చెట్లకు నెలవై సముద్ర మధ్యమునందు నింద్రపురితో సమానమ్ము లంక యను పేరుగల నాపట్టనము గలదు. కుసుమకోమలా! చూచుటకు రమ్ము. ఈ పాడి డవులు నూచిచూచి మంచివస్తువులఁ జూడఁగోరు నీ కన్నులకు సంతోషము కలుగును.

తే. అందు నాతోడ నీవు సా♦నంద మగుచు
మందగమనరో క్రీడల ♦ నుందు వేని
డెందమునయందుఁ దలఁపఁగఁ ♦ గొందె మనుజ
సుందరీబృందముల నోసి ♦ కుందరదన.

సానందపు = ఆనందముతో నూడిన దానవు, మందగమనరో = మెల్లని నడకగలదానా, "రో"శబ్దంబొందు సంబోధనంబున స్త్రీవాచకంబునకుం బరంబుగ నగు-అయ్యది హాస్యాంతంబును నగు-స్త్రీవాచకమనుటచే, అన్నరో, ఏనుంగురో యనునవి యపప్రయోగములు-బృందములను = సమూహములను, కుందరదన = మొల్ల మొగ్గలనంటి దంతములు గలదానా.

తా. నీవు సంతోషముతో నా పట్టనమందు నాతోడఁ గ్రీడింపఁ గలిగెనేని నీవు నీ వేల మనుష్యస్త్రీల గుంపును, మనస్సునందైన స్మరింతువు ?

కం. మానుషసురసుఖములఁ జం, ద్రానన యట మరిగి యనల ♦ నాత్మఁ దలఁతువే
మానవు గతాయు వగు నొక, హీనుని గుర్బలుని భాగ్య ♦ హీనుని రామున్.

౭౬-న పద్యమున మనుష్యసుఖము లెల్ల ననుభవించితినని మాటకు గాసాఁబడు మిథ్యాస్థిరమిచ్చుచునున్నాఁడు. అట్ట = లంకాపురమునందు, చంద్రాననఁ = చంద్రబింబమువంటి ముఖము గలదానా, మానుషసురసుఖములన్ = మనుష్యులనుభవించు సుఖములను దేవతల సుఖములను, మరిగి = అలవాటుపడి, గతాయువున్ = క్షీణించిన యాయుస్సు గలవానిని.

తా. నీ వయోధ్యయందు మనుష్యసుఖము లనుభవించితి వని చెప్పితివి. లంకకు వచ్చితివా యందు మనుష్యసుఖములు దేవసుఖములుగూడ ననుభవింపఁ గలవు. వానికి నలవాటుపడితివా యీ పిమ్మట నిప్పుకు నీవు సరిపోవువానిగాఁ దలఁచు కొనుము మనుష్యుఁ డల్పాయుష్కుఁడు. నీ సిరిమోగముఁ బాసియుండే వచ్చినవానిని, నీచుని, బలహీనుని, దరిద్రునిఁ దలఁపనైనఁ దలఁతువా ?

ము. తన గాదాబుకుమారు రాజ్యమున గం ♦ స్థాపించి నీమామ జ్యే
ష్ఠునిఁ దన్ను న్నిరసింప హీనబలుఁ డై ♦ వొచ్చి వనాంతంబులన్
జనునే నీ కటువంటి దుర్బలుని రా ♦ జ్యభ్రష్టు నల్పాయుర్
వనచారి న్మునివేషుఁ గట్టుకొని యే ♦ డ్వం గానలో సుందరీ. ౭౯

గాదుసియందలి గుణములను దోషములుగాఁ జెప్పుచున్నాఁడు. గాదాబుకుమారున్ = ముద్దులకొడుకును-భరతుని, జ్యేష్ఠున్ = పెద్దవానిని, నిరసింప = తెలుసుకోలేకగా, హీనబలుఁడై = బలహీనుఁడై, వనాంతంబులన్ = అడవులందు, దుర్బలునిన్ = బలహీనుని, రాజ్యభ్రష్టున్ = రాజ్యమునలన భ్రష్టుని, అల్పాయుర్వున్ = అల్పకాలము మాత్రమే జీవింపఁ గలవానిని, వనచారిన్ = అడవులందుఁ దిరుగువానిని, ఏడ్వన్ = దుఃఖింపఁగ.

తా. తన ముద్దుకొడుకు భరతునకుఁ బట్టాభిషేకముఁ జేసి నీమామ పెద్దవాఁడగుటచే న్యాయముగ రాజుగావలసిన తన్ను నూరనుండి వెడలఁ గొట్టఁగా

రాజ్యము సాధించుబలము లేని కారణమున నడవులందుఁ బ్రవేశించెను. న్యాయముగఁ దనకు రావలసిన రాజ్యమును దక్కించుకొనుశక్తి లేని బలహీనుని, నా కారణమున నూరిలోనైన నుండనీక తఱుమఁగొట్టఁగా రాజ్యమును వదలిన వానిని ఆ కారణముచేతనే జీవనమునకు లేని కారణమున క్షీణించిన యాయుస్సుగల వానిని, ఊరనుండినఁ జంపుదురను భయముతో నడవుల పాలయి యొంటిగా నిందువచ్చి డాఁగినవానిని, "భగ్నాశ కృషే ర్బాగవతా భవంతి" యన్నట్లు, కృషిభగ్నము కాఁగా భాగవతుఁడై మునివేషము వేసికొనినవానిఁ గట్టుకొని యడవులలో దుఃఖించుచుండ నెంతో యందక త్తెవగు నీకుఁ దగునా.

ఉ. నీ కిది ధర్మ మా నటవె ♦ నిష్ఠురశీలిని! పంచబాణబా
ణాకులితాంతరంగమున ♦ నాసమెయిం దమిఁ దాస వచ్చి ని
న్నో కమలాక్షి వేఁడికొను ♦ చున్ననిశాచరలోకనాథునిం
బ్రాకటలీల నేల కవ ♦ మానముగాఁగఁ దృణీకరింపఁగన్. ౨౯

నిష్ఠురశీలిని = కఠినస్వభావము గలదానా, పంచబాణ = మన్మథునియొక్క, బాణ = బాణములచే, ఆకులిత = కలతచెందిన, అంతరంగమునన్ = మనస్సుచే, ఆసమెయిన్ = ఆశచే, తమిన్ = మోహముచే, తృణీకరింపఁగన్ = గడ్డిపోచవలె నలక్ష్యముగాఁ జూచుట.

తా. సీతా నీవెంత కఠినస్వభావము గలదానవే. అట్లుగాకున్న మన్మథ బాణములచేఁ గలతచెందిన మనస్సుగలవాఁడై, యెంతో యాశపడి, నీతో సుఖ మనుభవింపఁగోరి వచ్చియున్న రాక్షసలోకమున కంతయుఁ బ్రభుఁడైన నన్ను గడ్డిపోచను జూచినట్లు లలక్ష్యముగా నవమానకరముగఁ జూచుచున్న దానవే. ఇది నీకు ధర్మమా, ఎదుటివారి పరు వాలోచింపవలదా.

ఉ. భీరు! నిరాకరించి ననుఁ ♦ బిమ్మట వేఁగెదు మారుకాకలన్
ధారిణి మున్ను దాఁ జరణ ♦ తాడితుఁ జేసి పురూరవున్ వ్యథన్
గూరిన యుర్వశీ తరుణి ♦ కోపున, రాముఁడు యుద్ధభూమి నా
గోరికి సాటిరాఁడు, ననుఁ ♦ గూడుటకు న్మది సంశయించెదే. ౩౦

భీరు = పిఱికిదానా, వేఁగెదు = సంతాపపడెదవు, మారుకాకలన్ = మన్మథ తాపముచే, చరణతాడితున్ = కాలితోఁ గొట్టఁబడినవానిని, ఉర్వశీ = దీనిని గొందఱు ఊర్వశి యని వ్రాసెదరుగాని ఉర్వశి యను రూపమే సాధువని "దధత్యురోజ ద్వయమూర్వశీతలం, భువోగతేన స్వయమూర్వశీతల" మ్మను మాఘుయమకము నలనఁ దెలియనగు. నారాయణుని ఊరువులందుఁ బుట్టినది యను నర్థమందును పృథోదరానులలోఁ జేరుటచే వర్ణము లోపించి వ్రాస్యాదితాలవ్యాంతమునగు

పాపమే సాధువు అని గోవింద రాజీయము. ఉగ్ర = అధికం, షష్టి = ప్రకాశత యిత్ ఊర్వశీ-నశకాంతో = మిక్కిలి ప్రకాశించునది. పా - ఊర్వశి - నారాయణు తపస్సు చెఱుప నప్సర స్త్రీలు రాగా నాయన తన తొడయందు దీనిని బుట్టించెను. దాని సౌందర్యమును జూచి వారు సిగ్గుపడి దానినే తమకు నాయికగా గ్రహించి కొని పోయిరి. యిది కొన్నాళ్ళు పురూరవు భార్యగా నుండెను. దీని కథకే కాళిదాసు విక్రమోర్వశీయ మనుపేర నాటకము వ్రాసెను. దీని చరిత్రము భారతమున ఆది పర్వమునందును, విష్ణుపురాణము IV 6-15 నందును గలదు. భాగవతము ౯-౧౫ నందును గలదు.

తా. పితృకిదానా ? యిప్పుడు లోకమునకో - మగనికో బంధువులకో భయ పడి నన్ను దిరస్కరించుచున్నదానవు. కాని యీవల నీవే మనస్తాపముచే పరితాప పడెదవు. నీవలె పూర్వ మూర్వశి తన్నుఁగోరిన పురూరవుని కాలితోఁదన్ని యీసడ నయ్యో యెంత పోరపడితిని. అటువంటివానిఁ బోగొట్టుకొంటినే. ఇప్పుడు నా తాప మెన్నఁడు తీర్చఁగలరని పశ్చాత్తాప పడలేదా. నీ గతి యంతే యగును. గాముఁ డేమో మహా బలపరాక్రమ సంపన్నుఁడని చెప్పెదవు. నా కోరికిఁ గూడ సమానుఁడు కాఁడు. నన్ను = లోకము లన్ని హాహా యని యేడ్పించువానిని నన్ను - దేవతా స్త్రీల గర్భములు పేరు చెప్పినంత మాత్రమున విచ్ఛిత్తిచేయువానిని నన్ను - పది తలల వానిని నన్నుఁ - గైలాసపర్వత మెత్తిన వానిని నన్ను - ఖబేరు నోడించి పుష్పకము హరించినవానిని నన్ను - సిందుసి బందీలో నుంచిన వానిని నన్ను బ్రహ్మచే, శివునిచే వరములు నొందినవానిని నన్ను - ముఱుఁడు లోకములు జయించిన వానిని నన్ను - నిట్టి నన్నుఁ గూడుటకు నీకు సందేహమటవే. నీవైనచ్చి నన్ను ప్రార్థింపవలసి యుండఁగా నేనై నచ్చి వేఁడినఁ గూడునా వలదా యని యేమో సందేహించెదవా.

తే. నీ యదృష్టంబు పండుట ♦ నీవుఁ జూచి
నచ్చినాఁడను ద్రోసంగ ♦ వలదు నన్నుఁ
బొందుమీ యన నగ్రుద్ధ మై ♦ భూమిజాత
పుణ్యవాక్కుల పసిఁకంకుఁ ♦ బలికె నాంటి. ౨౦

అదృష్టంబు = భాగ్యము, నీవు పూర్వజన్మమునఁ జేసిన పుణ్యము ఫలించుట చేత - క్రుద్ధయై = కోపించినదై.

తా. నీ పూర్వపుణ్యము ఫలించుటచే సీతా ! నేను నచ్చితిని. కావున నన్ను నిరాకరింపవలదు. నన్ను నిరాకరించుట యన నీ పూర్వపుణ్యమును ననుభవింపక పోవుటయే. యని తెలుపుము. కావున నన్నుఁ గూడుము. అని రావణుఁడు

ఎలుకగా నొంటిదానినే పురుషసాహాయ్యము లేనిదానినే. కఠినపుమాటలాడిన వీడేమి చేయునో యను భయములేక కోపించినద్ది సీతాదేవి కఠినములైన మాటలు నిట్లనియె.

వాగగం వివిక్తా ఇతివర్ణయంతి = ఏకాంతము వాగస్పద్ధికి వాసణమైయున్నను, సీతాదేవి మహాపతివ్రత కావున నాయెను వాగాభిస్పద్ధి కాలేదు. ఈ విషయమును నీ వాక్యము లనుసంధింప దగినవి.

సకామం వీక్షితాప్యన్యైర్యా, ప్రియై వాక్యైర్యా ప్రలోభితా ।
స్పృష్టావా జనసమ్మర్దే, నవికారా ముపైతి సా ॥
పురుషం సేవతే నాన్యం, మనోవాక్కాయ కర్మభిః ।
లోభితాపి పరేణార్థై, నాసతి లోకభూషణా ॥

ద్రవ్యేణ ప్రార్థితా వాపి, బలేన విధ్వతాపివా ।
నష్టాపి ద్రవ్యాన్వేషితావాపి, నైవాన్యం భజతే సతీ ।
వీక్షితా వీక్షతే నాన్యం, హసితా నహసత్యపి ।
భాషితా భాషతేన్యేన, వాసాధ్వీ వాధు లక్షణా ।
ప్రాప యూనస్య యుక్తాపి, గీతవ్యక్తే పి కోవిదా ।
స్వానుభావం సరం దృష్ట్వా, నయాతి వికృతిం సతీ ।
సుభావం తరుణం రమ్యం, కామినీనాంచ సల్లభమ్ ।
యానేచ్ఛతి పరం కాంతం, విజ్ఞేయా సుభావసతీ ।
భుంక్తేభుంక్తేథ వాపతేర్య, దుఃఖితే దుఃఖితాచ యా ।
ముదితే ముదితాత్యర్థం, శోషితే మలినాంబరా ।
సు ప్తేపశ్చాచ్చయానశేతే, పూర్వమేన ప్రబుధ్యతే ।
నాన్యం కామయతే చిత్తే, సావిజ్ఞేయా పతివ్రతా॥

ఇతరపురుషులు తన్ను సకామదృష్టితో జూచినను, ఇచ్చకముల నాశగొల్పినను, జనులగుంపులోఁ దాకినను, నెవఁతె వికారము చెందదో యామె పతివ్రత. ఎవఁతె మనోవాక్కాయముల నైనఁ బరపురుషు సేవింపదో, ఇతరుఁడు ధన మిచ్చెద ననినను నాశపడదో యామె పతివ్రత. ఆమె జనభూషణ మనఁబడును. దీనులై యితరులు ప్రార్థించినను బలాత్కారముగ నీడ్చినను, వస్త్రాదులు తెచ్చి యిచ్చినను పతివ్రత యితరుని గామింపదు. ఇతరుఁడు తన్నుఁజూచి నవ్వినను దానును నవ్వదు. తన్ను వాఁడు పలుచినను బాను వానిని జూడదు. ఇతరుఁడు ఏలుక

రించినను పలుకదు. అట్టిది పతివ్రత. సౌందర్యము, యౌవనము గలదైనను సంగీత స్త్రీత్వములుండుఁ బండితురాలైనను తన కనుచూపు పురుషుని జూచి యెవఁతె మనస్సున వికారము చెందదో సుందరుఁడు నయస్కుఁడు స్త్రీజనమనోహరుఁడు, ప్రియుఁడునగు పరపురుషు నెవఁతె కోరదో యామె మహాపతివ్రత. మగఁడు భుజించెనా తాను భుజించును. మగఁడు దుఃఖించెనా తాను దుఃఖించును. మగఁడు సంతోషించెనా, తాను యెక్కువగ సంతోషించును. మగఁడు గ్రామాంతరము పోయినా మలినవస్త్రము కట్టును. మగఁడు పండుకొనిన తరువాతఁ బండుకొనును. ఆయనకంటె ముందు నిద్ర లేచును. ఇట్టిది పతివ్రత.

—♦ సీత రావణు నిందించుట ♦—

ఉ॥ ఏమిరి యక్షగుహ్యకగణేశ్వరుఁ డైన మతీ భూతవంద్యుఁ డైన
ధీమహితాత్ముఁడౌ ధనద♦దేవుని తమ్ముఁడ వౌచునా యఘం
బీయెయిఁ జేయఁబూనితి వి♦ట్లు యజితేంద్రియు బుద్ధిహీను నిఁ
భూమిపుఁ గాఁగఁ బొందు పొరి♦పోదు రనశ్యము సర్వరాక్షసుల్. ౨౦–౨

యక్ష, గుహ్యక, గణ, ఈశ్వరుఁడు = యక్షులయు, గుహ్యకులయు, సమూహములకు నధిపతి, భూతనవద్యుఁడు = దిక్పాలకుఁడు కావున నందఱచే నమస్కరింపఁబడినవాఁడు, ధీమహితాత్ముఁడు = గొప్ప బుద్ధి మనస్సు గలవాఁడు, అఘంబు = పాపము, ఇసి = ధీ, అజితేంద్రియునిఁ = ఇంద్రియముల జయింపనివానిని, బుద్ధిహీనుఁ = బుద్ధిలేని వానిని, పొరిపోదురు = చత్తురు, 'తన పొరిపోవునంతకు నుదగ్రతయుం గపటంబు మానసనేర్చిన కృతరాక్షససూనుఁడు'.—భారతము.

తా. ఏమిరా? దేవజనులకు యక్షులకు, గుహ్యకులకు నాథుఁడై సర్వభూతసంవ్యుఁడైన కుబేరుని తమ్ముఁడవయియూ యిట్టి పాపపుఁబనిఁ జేయఁబూనితివి. ఛీ! సిగ్గులేనివాఁడా! ఇంద్రియజయములేని నిన్ను రాజుగాఁ గలవారగుటచే నీ మూలమున రాక్షసులందఱు జచ్చెదరు.

కం. హరిహయసతిఁ బౌలోమిని, హరియించియు నైన బ్రదుక ♦ నగుఁగా కెట్లో
వరబలుఁ డగు రామునిసుం,దరి నను హరియించి బ్రతుకఁ♦దరమా నీకున్. ౨౦౩

హరిహయుఁడు = ఇంద్రుని, సతిన్ = భార్యను, పౌలోమిని = పులోముని కూఁతురగు శచీదేవిని, ఎట్లో = ఏదోయొక విధముగనైన.

తా. ఓరీ! ఇంద్రుని భార్యను శచీదేవిని హరించియైన నేదోయొక విధముగ నెట్లోట్లో బ్రదికను బ్రతుకవచ్చునుగాని రామచంద్రుఁడు రి భార్యను హరించియు మరల బ్రతుక నీకు శక్యమా.

ము త్తకోకితము. దుష్టచిత్తుండ వజ్రజాస్తుని♦తో యజాక్షిం బులోమజక్

భ్రష్టశీలుఁడ! యాహరించి మ♦నంగవచ్చును గాక యు

త్కృష్టతేజుఁడు రామచంద్రుని♦యిూశ్వరిక్ ననుబోటి నీ

కష్టవాక్యము లాడి మోక్షము ♦ కానవుక్ సుధఁ ద్రావినన్. ౨౦౯

వజ్రహస్తుని = ఇంద్రునియొక్క, తోయజాక్షిని = స్త్రీని, భ్రష్టశీలుఁడ = పతితుల నడవడి గలవాఁడా, మనంగవచ్చును = బ్రదుకనిచ్చును, ననుబోటిక్ = నావంటిదానిని, అనఁగా నన్ను బోలినదానిని హరించియు బ్రతుకలేవు. ఇక నన్ను హరించిన నీగతి చెప్పనేల ? అస్థిరనివారణార్థము నన్ను అనక నావంటి యనెనని గోవిందరాజీయము. కష్టవాక్యము లాడి నీచపుమాటలు పలికి, నీచపు మాట లాడుటచేతనే చెడెదవు. సుధక్ అమృతమును, మోక్షము విముక్తల, కానవుక్, పొందనే పొందవు.

తా. చెప్పినమాటయే కోపాతిశయమున మరిమరి జెప్పనన్నది. ఓరీ! చెడ్డమనస్సు గలవాఁడా! యింద్రునిభార్యను హరించియైన బ్రతుకఁ జనునఁట గాని రామచంద్రునిభార్య సీత నన్నుఁ బోలినదాని నీచవాక్యము లాడుటచేతనే నీ యమృతము ద్రావినను నీకు మోక్షము లేదు. ఇక హరించిన నేమగుదువో ? మోక్షము మృత్యుప్రసాదమున నగు శేషము. మృత్యుప్రసాదముండి నీకు విముక్తల లేదు. మిక్కిలి మలినమైన యంతఃకరణము కలవాఁడ వగుటచే జ్ఞానముచేతనే కలుగ నలసిన మోక్షము నీకు లేదని భావము. అని తిలకవ్యాఖ్య.

౨౯-వ సర్గము.

కం. అని పలుకుసీతవాక్కులు, విని దశకంఠుండు కోప ♦ వివశుం డగుచుం

దనకరములఁ జఱచుచు ని, విను వే నావిక్రమము వి ♦ వేకవిహీనా. ౨౦౫

కోపవివశుండు = కోపముచే పరవశుఁ డైనవాఁడు, చఱచుచుక్ = తిట్టుచు, వివేకవిహీనా = ఇది తగును ఇది తగ దను తెలివిలేనిదానా.

తా. సీతాదేవి యిూప్రకారము చెప్పఁగా విని రావణుఁడు, కోపముచే దేహము తెలియనివాఁడై భుజము లుల్లసించుచు నిట్లనియె. బుద్ధిలేనిదానా ! నా పరాక్రమము చెప్పెద వినుము.

ఉ. ఎత్తుదునో ధరాతలము ♦ నేపునఁ జేతులఁ బట్టి మింటికిన్

మొత్తుదునో రణంబునను ♦ మ్రొయ్యలు పెట్టఁగ మృత్యుదేవతన్

రుత్తుదునో హిమాచలము ♦ రూఢత బ్రద్దలువాఱ సూర్యునే

నొత్తుదునో శరంబుల మ♦హోదధినీరము ద్రావి వైతునో. ౨౦౬

గూఢితక్ = కోపమున, పుట్టదునో = కొట్టుదునా.

తా. నేనాకాశమున నిలఁబడి భూమిని రెండుచేతులఁ బట్టి పైకెత్తునా? మృత్యుదేవత మొట్టో యని యేడ్చునట్లు యుద్ధమందు మొత్తుదునా? హిమవత్పర్వతమును బ్రద్దలగునట్లు కొట్టుదునా? సూర్యుని నేలఁబడి నొత్తుదునా? సముద్రములోని నీళ్ళన్ని త్రాగుదునా?

క౦. వెంబరవిత్తా! కామసు,ఖంబులఁ గలిగించుసన్నుఁ ♦ గామాకృతి నా
భీం బరికింపుము యని చూ,పెం బడఁతికిఁ దనదురూపు ♦ భీతిఁ గలుపఁగ.

వెంబరవిత్తా = నుగాపుగాలా! కామాకృతిక = మన్మథుని యాకారము గల వానిని, కోరినస్వరూప మెత్తఁగలవానిని.

౪౯. ఓ! మూపుగాలా! కోరినరూపములఁ నెత్తఁగలిగిన మన్మథునంటి నాకారముఁగల నన్ను, సర్వసుఖములఁ గలిగించు నన్ను, నాథుని నిజమైన స్వరూపముఁ జూడుము అని నీవాఁడైన భయపెట్టుటకై తన నిజస్వరూపమును జూపించెను.

శా. మాయాభీకరరూపము స్వీడిచి దు♦ర్మార్గంబు పెంకొన్యస్య మూ
స్వీయాకారము సూర్యకల్పదహనో♦ద్వేలంబు సంతప్తగాం
గేయోదంచితకుండలంబును గ్రుధా♦కీర్ణాక్షము న్నేచక
చ్ఛాయాభ్రప్రతిమానముఁ శేరిశరా♦సస్పృతి కాలాభముఁ.

మాయాభీకరరూపము = నగంగసన్నాహసి యాకారము, పెంకొన్యస్యము = పదితలలుగలది, స్వీయాకారము = తనరూపమును, సూర్యకల్పదహన ఉద్వేలంబు = ప్రళయకాలసూర్యునివలె నగ్నివలె మితిమీఱి వెలుఁగునది, సంతప్తగాంగేయ = స్రుటము వేసిన బంగారుచే, ఉదంచిత = ప్రకాశించు, కుండలంబును = కుండలములు గలది, క్రుధా = కోపముచే, ఆకీర్ణ = వ్యాపించిన, అక్షము = కన్నులుగలది. నేచక = నల్లని, ఛాయా = కాంతిగల, అభ్ర = మేఘముతో, ప్రతిమానము = సమానము, శిరశరాసస్పృతి = బాణములచేతను వింటిచేతను ప్రకాశించునది యు, కాలాభము = యమునితో సమానమైనది యగు తనరూపము చూపించెను.

తా. దొంగసన్నాహసి వేషము నదలి చూడుచుండు పదితలలు గలదియు ప్రళయకాలమందలి సూర్యాగ్నులవలె మితిమించిన తేజముగలదానిని పుటము వేసిన బంగారుకుండలంబులు గలదియు కోపయుక్తమైనదియు నల్లని మేఘముతో సమానమైనదియు విల్లుబాణములు కలదియు యమునితో సమానమైనదగు తన స్వరూపమును చూపించెను.

క౦. రక్తాంబరధరుఁడై సం,రక్తాక్షుఁడయి నిదాఘ♦రవితేజస్సం
సక్తుం డిట్లనియెం గ్రూ,రోక్తుల దై త్యేశ్వరుఁడు సము♦జ్జ్వలితుఁ డై.

రక్తాంబరధరుఁడై = ఎఱ్ఱనివస్త్రము ధరించినవాఁడై తమోగుణ ప్రధానమగు క్రూరస్వభావము గలవారు రక్తవర్ణముగల వస్త్రములు, పూలు లోనైనవి ధరింతురు. వీఁడట్టివాఁడు కావుటను సీతాదేవిని భయపెట్టుటకును వాఁడిట్టి వస్త్రములు ధరించెను. సంరక్తాక్షుండయి = మిగుల నెఱ్ఱని కన్నులు గలవాఁడై, నిదాఘ = గ్రీష్మ ఋతువునందలి, రవితేజస్ = సూర్యకాంతితో, సంసక్తుండు = కూడినవాఁడు, సముజ్జృంభితోఁడై = మిగుల దేహము పెంచినవాఁడై.

తా. ఎఱ్ఱని వస్త్రములు ధరించినవాఁడై, ఎఱ్ఱని కన్నులు గలవాఁడై యెండకాలమందలి సూర్యుని తేజస్సు వేడిమి కలవాఁడై విజృంభించి కఠినవాక్యముల రావణుఁడు సీతాదేవితో నిట్లనియెను.

—♦ రావణుఁడు సీతను బలాత్కారముగ నెత్తుకొని పోవుట ♦—

మ. వినవే సీత భవత్సమాస విభునిన్ ♦ విశ్వత్రయీఖ్యాతునిన్
గనఁగాఁ గోరెద వేని నట్లలయువిన్ ♦ కల్యాణి! శ్లాఘ్యుండ నే
ననురక్తుండను నీకు నప్పిమముఁ జే ♦ యం బోసి నెన్నండు నా
మనుజు న్వీడును గూడు నన్నుదనుజా ♦ మూఁగళ్యసంధాత్రిఁనై. ౪౧౦

భవత్సమాసవిభునిన్ - నీకు సమానుఁడైన భర్తను, విశ్వత్రయీఖ్యాతునిన్ = ముల్లోకములందుఁ బ్రసిద్ధికెక్కినవానిని, శ్లాఘ్యుండన్ = పొగడ్తగలవాఁడ, అనురక్తుండను = నీయందు ననురాగము గలవాఁడను, పరుఁగళ్యసంధాత్రిఁనై = శుభము గూర్చుదాననై.

తా. వినవే నామాట సీతా నీ సమానుఁడైన నీ యోగ్యుఁడుఁ గల పెనిమిటిని మూఁడు లోకములందుఁ బ్రసిద్ధికెక్కినవానిని పొందఁగోరెదవా? కల్యాణి నన్నుఁ గూడుము. నేనట్టి పొగడ్తగన్నవాఁడను. నీయందుఁ బ్రేమగలవాఁడను. నీకు సమ్మతముగానిది యెన్నఁడు చేయను. నామాట విని యీమనుజుని వదలి దనుజుఁడనైన నన్నుఁ గూడి నాకు శుభము గూర్చుము.

ఉ. ఏమని మోహ ముంచితివె ♦ యేమిగుణంబులఁ జూచి మెచ్చితే
యోమతిహీనురాల! యొక ♦ యుగ్మలిమాటను బట్టి రాజ్యముఁ
భూమ సుహృజ్జనంబులను ♦ బాయుచు వ్యాళనిసేవితాటవిఁ
దీమస మేది క్రుమ్మరెడి ♦ దీనునిఁ బండితమానినీమణీ. ౪౧౧

వ్యాళనిసేవితాటవిఁ - వ్యాళ = దుష్టసర్పములచేతను దుష్టగజముల చేతను, దుష్టమృగములచేతను, దుష్టులగు రాక్షసులచేతను, నిసేవిత = మిక్కిలి యాశ్రయింపఁబడిన, అటవిఁ = అడవియందు. వ్యాళ స్సర్పే దుష్టగజే శ్వాపదే

నా శ శే త్రిషు॥ నా. ర. దీమసమేది = ధైర్యములేక, ఉగ్గలి= స్త్రీ, పండితమానిని = పండితురాలనని తలంచుకొనుదానా.

తా. ఓసి బుద్ధిలేనిదానా ! నీవు తెలిసినదాననని తలంచుకొనుచున్నావుగాని నీకు వివేకములేదు. నీకు వివేకముండెనేని యొక యాఁడుదాని మాటప్రకారము రాజ్యమును స్నేహితులను బంధువులను అందఱను వదలి క్రూరములైన సర్పములు, ఏనుఁగులు, మృగములు, క్రూరరాక్షసులు సంచారముచేయు నడవియందు సంచరించుచు శత్రువుల నెదిరించి రాజ్యము సంపాదించుకొను ధైర్యములేని దరిద్రునేమని మోహించితివి ? ఏమి గుణములనుజూచి మెచ్చితివే.

కం. అని ప్రియవాదిని సత్ప్రియఁ, గనలున దుష్టుండు పల్కఁ ♦ కామవివశుఁ డై
జనకజను బుధుఁడు రోహిణి, వినువీధిని బట్టునట్లు ♦ వెసఁ బట్టుకొనెన్. ౮౧_౨

అని= ఈ ప్రకారముచెప్పి, ప్రియవాదిని = స్నేహముతోఁ గూడిన యిష్ట వాక్యములు చెప్పుదానిని, ప్రియశబ్దమునకు స్నేహము, సంతోషమును నర్థములఁ బ్రయోగములు గలవు. స్నేహభావముతో సంతోషము గలిగించు వాక్యములు చెప్పుదానిని, సత్ + ప్రియఁ = సజ్జనులకు నిష్టమైనదానిని, కామవివశుఁడై = కామముచే దేహము తెలియనివాఁడై, ఇట్లని రావణుని భావమును వాల్మీకి వెల్లడించెను. వినువీధిని=ఆకాశమున, బుధుఁడు = చంద్రుని కుమారుఁడు, రోహిణి = చంద్రునిభార్య అగుటచే రావణుఁడు సీతను బట్టుట కుమారుఁడు కామాతురుఁడై తల్లిని బట్టుకొనుటవంటి మహాపాపకార్యము అని కవి యభిప్రాయము.

సీతాదేవి 'శివోభవ !' చల్లగా నమ్మినఁగానే యిన్ని హానుమంతుని విషయమునఁ జల్లనయ్యెఁ గదా. ఇప్పుడు తన విషయమున రావణాసురు నేల హాని భవ = చావుము అనలేదు.

i. ఒకరికి మేలుచేయుటచేఁ దపస్సు వృద్ధియగును. కీడు చేయుటచే క్షీణించును.

ii. తన గతభారము రామచంద్రమూర్తిపై వైచి కేవల పరతంత్రయై యున్నది. ఆయన నిన్ను నీవు రక్షించుకొనుమని యాజ్ఞ యీయలేదు. ఆ కారణమున దన్నుఁదాను రక్షించుకొనుట స్వాతంత్ర్యము సహించినట్లైన స్వరూప విరుద్ధమగును.

iii. లంకకుఁబోయి రావణు సమూలము నాశము చేయవలయును ననికదా యామె సంకల్పము.

తా. ఈ ప్రకార మయ్యో వీఁడు చెడిపోవునే యని స్నేహభావముచేఁ జెప్పుచున్న దానిని సజ్జనులకు నిష్టమైనదై సంతోషము గలిగించు దానిని, కోపము

తోడఁబలికి కామముచేఁ బరవశుఁడై బుధుఁ డాకాశమునఁ దన తల్లియగు రోహిణిని బట్టునట్లు త్వరగాఁ బట్టుకొనెను.

ఈ సమయమున సీతాదేవి మూర్ఛపోయి యుండినట్లు 'నే వినశగ వ్రాలి నచో నావపు వతఁడంకెఁగాని నాసమ్మతిఁ గాదు' (యుద్ధ ౩౬౮౦) 'రాముని వప్ప నాక నెవ్వరిని స్పృశింపనొల్ల, దశవక్త్రుఁడు. దాఁకడె నిన్ను నంటివా? పరసతుఁగాల దుర్బలను ప్రాపునులేద, యనాథ నొంటి' నను (సుందర ౨౧౧) సీతాదేవి వాక్యములచే నెఱుఁగనగు. మఱియు సన్నిహితమాత్రుఁడును అస్వతంత్ర యనియే చెప్పను. (యుద్ధ) ఈ కాండమున ౮౩౮-న పద్యమున జూడుఁడు. మూర్ఛపోయి పడియుండిన కారణమునఁ దొడలక్రిందఁ జేయి వేయఁ గలిగెను. కూర్చుండి యుండినచోఁ దొడల క్రిందఁ జేయి వేయుటకుఁ గాని తొడల మీఁద జెయి వేసి పట్టుకొనుటకుఁ గాని సాధ్యపడదు. సీతాదేవి యసామాన్య బలిష్ఠురాలు. మనోబలమం దెంతి యుత్తమురాలో దేహబలమం దంత యుత్తమురాలు. అట్టిదని తెలిసిగదా యీమెకుఁ దగిన వరుఁడు బలిష్ఠుఁడు కావలెనని జనకుఁడు వీర్యశుల్క యని చాటించెను. స్మృతి గలిగి యున్నప్పుడు దాఁకి యుండినచో ప్రాపదిచే కీచకునివలె రావణుఁడు మూఁడు పొర్లిగింతలు పెట్టియుండును. రావణుఁడు ఇతరుల విషయమున దుష్టాత్ముఁడైనను రామమోహితుఁడైనను సీతా విషయమునఁ గాఁడు. కావునఁ బుధుఁడు తన తల్లిని రోహిణిని బూజార్థము గ్రహించినట్లు సీతను రావణుఁడు పూజార్థమై గ్రహించెను. తనయింట నుంచుకొని యిష్ట దేవతను బూజించినట్లు పూజించుటకై గ్రహించెనని భాసము. ఓయీ! నల కూబరి వేదవత్యాదుల శాప ముండఁగా నెట్లు బలాత్కారముగ పరదారను దాఁకెను. అనిన సత్యము రావణుఁడు సీతను సాక్షాత్తుగాఁ దాఁకలేదు. మోఁకాళ్ళయు తల పెండ్లుకలయు నీడను ఛాయాత్మ గ్రహించెను. రాక్షసులకు ఛాయాగ్రహణ శక్తి గలదు.

ఛాయాగ్రాహిత్వ మప్యస్తి సర్వవిద్యావిశారదే
కేశేచ్ఛాయాం పరామృశ్య జానుచ్ఛాయాం తథైవచ
గృహీత్వా జానకీం హృష్టో లంకాం ప్రాయాత్సరావణః ॥ అని స్కాందమందు గలదని మహేశ్వరతీర్థీయము.

ప్రియవాదిని = రావణుని విషయమునఁగాక యితరుల విషయమున నని శేషము. సీతాదేవి వాని నాక్షణమే శపించి నాశముచేయఁ గలదయ్యును సమూలము నాశము చేసెదనని వేదవతిగా నున్నప్పుడు సంకల్పించుటచేతను రాముఁడును ఋషుల దేవతల యెదుట నట్లు ప్రతిజ్ఞ చేసియుండుటను దాని నిర్వహించుకొఱకు

శపింపదయ్యెను. తొడ లనఁగాఁ గాళ్లు-కాళ్లు పట్టుకొని లంకకు రమ్మని ప్రార్థించె నని భావమని తిలకవ్యాఖ్య.

కం. సీతాశిరోజముల డా,చేత వలచేతఁ దొడలు ♦ శీఘ్రము కొని మా
యాతతఖరయుత మగుతే, రాతలమునఁ దోఁపఁగా బ♦శాస్యుం డంతన్.

శిరోజములక్ = తలవెండ్రుకలను, డాచేతక్ = ఎడమచేతితో, వలచేతక్ = కుడిచేతితో, మాయాతతఖరయుతము = మాయాశక్తిచే నింతవఱకుఁ గానరాక యిపుడు కానవచ్చి కంచరిగాడిదలు కట్టినది, ఆతలమునక్ = ఆశ్రమమునందు.

తా. ఎడమచేత సీతాదేవి తలవెండ్రుకలను కుడిచేతఁ దొడలను శీఘ్రముగఁ బట్టుకొని మాయాగర్ధ మాచోటికి రాఁగా రావణాసురుఁడు

సీతాదేవిని రావణాసురుఁడు ప్రత్యక్షముగఁ దాఁకెనా లేదా యను విషయము విమర్శింపనలసి యున్నది.

వాల్మీకిరామాయణము స్పష్టముగా రావణుఁడు సీతాదేవిని దాఁకి తీసికొని పోయెనని చెప్పుచున్నది. ఇచ్చట, ౮౧౨, ౮౧౩, ౮౧౪ పద్యములందే గాక ౮౧౫ పద్యమున, 'మదనతి తీఁగెనాఁబెనఁగ మానసభోజియు వీడు వీడు మం'చదలిచి జంకెనల్వలికి యొక్కి సతీపణి కేగ పాశముల్ వనలకపట్టి యీడ్చె' నని యున్నది.

౮౧౬ అసురినాథాంకసీ౮౧౭ రావణాంక సంకలిత సతీముఖంబు, అని యీవిషముగఁ బెక్కు ప్రయోగములున్నవి. అయినను దుష్టుఁడైన రావణుఁడు సీతను దాఁకుట యనునది సహింపని భక్తులు భక్త్యతిశయముచేఁ గొన్నివింతలు వ్రాసియున్నారు.

౧. కొంఁదఱు రామచంద్రమూర్తి మాయామృగమునెంటఁ బోవునపుడు నిజమైన సీతను దాఁచి మాయాసీతను నాశ్రమమం దుంచి పోయెననియు, ఈ మాయాసీతను రావణుఁడు గ్రహించెననియు రావణవధానంతరము మాయాసీతి యగ్నిలోఁ బ్రవేసించి మాయమయ్యెననియు నిజమైన సీత యగ్నిలోనుండి వెలు వడి వచ్చెననియు నందురు.

౨. మఱికొందఱు లక్ష్మణుఁడు రామునిమిత్తమై పోవుచు సీతాదేవిచుట్టు గిఱగీచి దీనిని నీవు దాటి రావలదని చెప్పినట్టును రావణుఁ డాపెళ్ళను లేవఁదీసి కొనిపోయెనే కాని సీతను దాఁకలేదనియు నందురు.

3. మాహేశ్వరతీర్థీయమున నున్నట్టు సీతాదేవివెండ్రుకల మోఁకాళ్ళ చాయ గ్రహించె నందురు.

౨. తతో విదార్య ధరణీం, నక్షత్రురుద్ధృత్య బాహుభిః।

తోలయిత్వా రథే క్షిప్త్వా యయౌ క్షిప్రం విహాయసా॥ అధ్యాత్మ.

ఇవన్నియు సద్భావముతో భక్తితో వ్రాయఁబడినవే కాని సత్య చరిత్రములు గావు. వాల్మీకి రామాయణ మొక్కటియే యున్నదున్నట్లు వ్రాయఁబడినది.

వ్యవసాయాత్మికాబుద్ధి రేకేహ కురునందన। బహుశాఖా హ్యనంతాశ్చ బుద్ధయోఽవ్యవసాయినామ్॥ అన్నట్లు నిశ్చయవిషయ మొకవిధము. అది తెప్పించి చెప్పఁ బూనినఁ బలువురు పలుపలు విధములఁ జెప్పుదురు.

ఈ చిత్రకథలు కల్పింపఁగారణ మేమి?

(i) రావణాసురుఁడు తాఁకుటచే సీతాపాతివ్రత్యమునకు హానియనియా, (ii) అట్టి పతివ్రతను దాఁకి రావణుఁడు బ్రదుకుటచే రావణునకుబలమునకంటె సీతామహిమ తక్కువ యనియా? ఈ రెండు కారణములు సరియైనవి గావు. రావణాసురుఁడు తాఁకుటచే సీతాపాతివ్రత్యమునకు హాని కలుగునేని యామెపాతివ్రత్యము విరాధుఁడు తాఁకియే స్థిరమొంది పోయిననాఁడే నాశనమయి యుండవలె. ఏలన రావణుఁడు జేదుష్టభావముతో సీతదు హరించెనో యాదుష్టభావముతోనే విరాధుఁడు హరించెను. ఆరణ్య ౩౨-వ పద్యముఁ జూడుఁడు. 'యీవనితను నాదు పెండ్లి ముగ వారక్కకి కొనువాఁడ నమ్మ్రొక్కి' యని వాఁడును జానకిని యంకతలమునఁ జేర్చినవాఁడేకదా. అప్పుడు పోని పాతివ్రత్య మిప్పుడెట్లు పోయెను? సీతకు మతి మాఁతలైనా? స్త్రీలకుఁ బాతివ్రత్యహాని వారి మనోవికారముచేఁ గలుగునా? ఇతరుల సంకల్పముఁ బట్టి కలుగునా? లేక యే పురుషుఁడైనను దాఁకినంతమాత్రమునఁ బాతివ్రత్యము చెడునా? ఏ పురుషుఁడైనను దాఁకుటచేతనే పాతివ్రత్యమునకు హానికలుగునేని కొమకులను దమ్ములను దాఁకు స్త్రీలు పతివ్రతలు గారా? సీత దశరథునిఁ దాఁకెను గదా. (అయోధ్య) అంతెత్తో నామెపాతివ్రత్యము చెడెనా? స్త్రీ కామవికారము నొందదేని పరపురుషులు కామదృష్టిఁ జూచినను, దాఁకినను, దమయంతికి వలె, ద్రౌపదికివలె, పాతివ్రత్యమునకు హాని లేదు. అట్టులే పురుషుల మనస్సు గామవికారము నొందదేని నగ్నస్త్రీలఁ జూచినను, దాఁకినను దోషములేదు. శుక భీష్మ హనుమంతులు సాక్షులు. సీతాదేవియందుఁ గామ వికారము లేదు గావున విరాధ రావణులు దాఁకినను దానినలన నామెకు శీలహాని లేదు. కీచకుఁడు దాఁకిన ద్రౌపదికి శీలహాని కలిగెనా? సైంధవుఁడు దాఁకుటచే నామె పాతివ్రత్యమునకు హాని కలిగెనా? కావున రావణుఁడు తాఁకినంతమాత్రమున సీత కొక లోపము వచ్చునని తలఁచుటే దోషము. కావున నీ వింతెకల్పనములు నిరాధారములు. ఈ విషయమునఁ గొన్ని సందేహము లీవ్యాఖ్యాతను బీడించుచున్నవి.

౧. రావణుఁ డెత్తికొని పోయి యశోకవనమం దుంచి బాధించునది మాయాసీత నగునేని లోక మేల సీతనిమిత్తమై జాలిపడుచున్నది? ఇంద్రజిత్తు కల్పించిన మాయాసీతకై రాముఁడు వానరులు నేడువలేదా యందురేమో? ఎంత వఱకు? సత్యము తెలియకుండువరకు. ఈ కల్పకులు సత్యము బయటఁ బెట్టిరి కదా? ఇప్పటి కేల లోకము వగచుచున్నది.

౨ నీ వధకు నేను గారణ మయ్యెదనని వేదవతి చెప్పెను గదా? ఆమె యెందో దాఁగియుండెనేని యీమెకూఁటి వ్యర్థమైనట్లే కదా.

౩. ఆమె యిట్లు డాఁగఁ గారణమేమి కలిగెను?

౪. గడ్డతోఁడ సీతాదేవి యెత్తికొనిపోఁబడెనేని జటాయువాదులయుద్ధ మందు రథచుతోఁడి సర్వము హతమయ్యెఁ గదా? ఇప్పు డాగడ్డి పోయెనా యుండెనా?

౫. సీతాదేవిచ్ఛాయను గ్రహించి రావణుఁడు పోయెనేని సీతాదేవి యెందుండెను? రావణుఁ డాకాశమునఁ బోవుచుండిన సీతాదేవి నేలమీఁదఁ బోవుచుండెనా? సింహిక హనుమంతునిచ్ఛాయను సముద్రములో గ్రహింపఁగా హనుమంతుఁ డాకాశమున నుండెను గదా? రావణుఁ డాకాశమునఁ బోవునపుడు సీతాదేవి యెందుఁ బోవుచుండెను?

౬. రావణుఁడు చంకలో నిఱికించుకొనినది సీతనా సీతనీడనా? నీడను చంకలో నిఱికించుకొనిపోవు టెట్లు?

౭. సీత భూమిపై నుండిన నీడ యాకాశమున నెట్లుండఁ గలదు?

౮. మాయాసీతను కల్పించి దాని నెత్తుకొని పోవునట్లు మోసముచేసి తనభార్య పోయినట్లు దొంగయేడ్చు యేడ్చి యాపెమున వాని నిర్వంశముగఁ జంపిన రామచంద్రుఁ డెట్లు ధర్మాత్ముఁడు? రామ రావణ మాయలలో ఘోర మైనది యేది?

౯. మాయచేఁ (నీడ) గల్పించిన మూర్తియందలి సొమ్ములు వేఱుగఁ దీయ సాధ్యపడునా? అట్లు చేసెనేని దీర్ఘకాలము సత్యముగ నిత్యముగ నిలుచునా?

౧౦. (నీడ) మాయాసీతాపాతివ్రత్యమహిమచేతనా హనుమంతుని తోఁక కాలకుండుట.

౧౧. సీతాదేవిని రామచంద్రున కర్పించుచు నగ్నిహోత్రుఁడు 'నిన్నెడఁ బాసి దీనయయి నిర్జరసీమను నస్వతంత్రయై। యున్న సుశీల నీమె దురితోగ్ర చరిత్రుఁడు బల్మిఁ దెచ్చెనుగా। చెన్నిజగేహమందు నటు చేసి ననుఁ నినుఁ జింత సేయుచుఁ। నిన్నె భజించెజూ వికృతనేత్రలు రక్కెస లెప్డు గావఁగఁ; గీ. మోస గించెను గా నెంతో యాసముంచి। ధిక్కరించెను బెదరించెఁ గ్రక్కసించె। నేమి

చేసిన లక్ష్మీపతి దీమె యతని' నను .అగ్నిహోత్రుని యీవాక్యములు మాయాసీత యందుఁ గదా నన్వయింపవలె? వాస్తవ సీతయం దెట్లు సార్థకములు? అగ్ని హోత్రుఁడు సమర్పించినది వాస్తవ సీతనేకదా? ఒకతెను జూపించి మఱియొకతె వృత్తాంత మెట్లు చెప్పెను? ఇది బొంకే కదా?

౧౨. సీతాదేవిని విడిచి మారీచుని వెంట రామమూర్తి పోయినపుడు రావణుఁడు వచ్చినపుడు ఆవల వాఁ డెత్తుకొనిపోయినపుడు హనుమంతుఁడు వచ్చి నపుడు సీత పచ్చనిచీరె కట్టియుండెను. వాస్తవసీతనింటిదే కదా మాయాసీతయును? అగ్నిహోత్రునిలో బయలు వెడలినపుడు విభీషణుఁ డిచ్చిన యెఱ్ఱనిచీర నామ్నులతో నెలువడెను. వాస్తవసీత కివి యెందుండి వచ్చెను? ఆమె ధరించిన నామ్నులు చీర యేమాయెను?

౧౩. హనుమంతుఁడు సంభోషించినది యుంగు మిచ్చినది రొంగ సీతకా? రాక్షస స్త్రీల భయ మిచ్చినది, హనుమంతుని బలము రక్షించినది రొంగ సీతయా? రొంగసీత యిచ్చిన చూడామణి మాయ యే కదా?

౧౪. జటాయువు రావణుఁడు సీతను హరించిన ముహూర్తము వానిని నాశనము చేయునది యని చెప్పెను గదా. ఇట్టి ఫలము యథార్థవస్తువుల విష యమా? నీడలకు మాయా వస్తువులను హరించిన నిట్టి ఫలము కలుగునా? ఇట్టిది శాస్త్రము దెంతైన నున్నదా?

౧౫. ఒకవేళ ఛాయాదేవిని దృష్టాంతముగఁ జెప్పెదరేమో? ఛాయాదేవి సూర్యునికిఁ రూపము గాదు. సత్యమూర్తియే. బిడ్డలు గనెను గదా? ఉత్తనీడలు బిడ్డలఁ గనునా? సూర్యునిభార్య స్వశక్తిచే దనవంటిదానిని గల్పించి సూర్యు నొద్దనుంచి తాను బోయెను.

ఇంత యేల? రావణుఁడు హరించినది మాయాసీత ననుటకు వాల్మీకిరామా యణమునఁ బ్రమాణవాక్యము లేకాన్యము.

కం. దారుణబిభీషికల నా క్రూరుఁడు బెదరించి యెత్తికొని యంకమునన్
జేరిచె శతాంగమునఁ గమలారమణీరూపిణిన్ బలాత్కారముగన్. ౧౧౧౮

దారుణబిభీషికలన్ = భయంకరములైన బెదరింపు మాటలచేత, అంక మునన్ = ఒడియందు, శతాంగమునన్ = తేరియందు, కమలారమణీరూపిణిన్ = లక్ష్మీస్వరూపము గలదానిని.

తా. ఆ క్రూరుఁడు భయంకరములైన బెదరింపు మాటలచే బెదరించి బల త్కారముగ నొడిలో కెత్తుకొనిన యెత్తుకొని రథమును జేర్చెను.

క౦. మృత్యుప్రాయుని భృశతీక్ష్ణోత్యంతస్ఫురితదంష్ట్రి ♦ నద్రిసమానున్
దైత్యునిఁ గని వనదేవత, లత్యర్థభయంబునన్ వణాళులఁ బాఱెన్. ౨౧౫౫

మృత్యుప్రాయుని = మృత్యువువంటి వానిని, భృశ...దంష్ట్రిన్ = మిక్కిలి క్రూరములై విశేషించి ప్రకాశించు కోఱలు గలవానిని, అద్రిసమానునిన్ = పర్వతముతో సముఁడగు వానిని, అత్యర్థభయంబునన్ = మిగుల భయముతో, వణాళులన్ = అడవుల వెంట, పాఱెన్ = పరువెత్తెను.

తా. యమునితో సముఁడై మిగుల తీక్ష్ణములై ప్రకాశించు కోఱలుగల వానిని, పర్వతమంత దేహము గలవానిని నా రాక్షసుని జూచి వనదేవతలు భయపడి యడవులలోఁబడి పరువెత్తిరి.

క౦. రావణగృహీతి యగ్గా, రావంబున నఱచె రామ ♦ రామా యని యా
శీవిషసతి యనఁ బొరలెడి, యావనిత నణంచి యగపై ♦ నసురుఁడు దికివిన్.

ఆశీవిషసతి = ఆఁడుపాము, అణంచి = అడఁగఁబట్టి, దివికిన్ = ఆకాశమునకు.

తా. రావణుచేఁ బట్టుకొనఁబడిన సీతాదేవి దుఃఖస్వరముతో రామా రామా యని యేడ్చుచు నాఁడు పామువలెఁ బొరలుచుండఁగాఁ గదలకుండ నణఁగఁబట్టి యాకాశమున కెగసెను.

క౦. ఉప్పరవీథిని నీగతిఁ, దెప్పునఁ జను తేరిమీఁదఁ ♦ దీవ్రాతుర యై
యప్పుడతి వేదు ఱుసురగా, నిప్పగిదిని నేడ్చె భ్రాంతిహృదయయు పోలెన్.

ఉప్పరవీథిని = ఆకాశమార్గము, తెప్పునన్ = త్వరగా, తీవ్రాతుర యై = క్రూరమైన బాధపడుచున్నదై, వేదుఱు = పిచ్చిపట్టినది, భ్రాంతహృదయయు పోలెన్ = భ్రమచెందిన మనస్సుగల దానివలెనే.

తా. ఈవిధముగ నాకాశమున శీఘ్రముగఁ జను తేరిమీఁద మిగుల బాధగలదై యా సీతాదేవి పిచ్చిపట్టినదో యన్నట్లు భ్రమచెందిన దానివలెనే యిట్లు లేడ్చెను.

—♦ సీత రామలక్ష్మణులఁ బేర్కొని యేడ్చుట ♦—

క౦. హా లక్ష్మణ గురుపదచే, వాలోలా యీరసమునఁ ♦ బాపాత్ముం డ
య్యో లావున ననుఁ ద్రుంచిలి, వాలాయము చనెడి నెఱుఁగవా భూరిభుజా.

గురుపదసేవాలోలా = పెద్దల (అన్న) పాదముల సేవించుటయం దాశగల వాఁడా, ఈరసమునన్ = ఈర్ష్యచేత, ఖరాసురుని జంపినార మను నీర్ష్యచేత, లావునన్ = బలవంతముగ, త్రుంచిలి = దొంగిలి, వాలాయము = అడ్డములేక, భూరిభుజ = గొప్పభుజములు (బలము) గలవాఁడా,

శ్రీరామచంద్రమూర్తి చాలదూరమున నుండుననియు, నెనుకఁ బోయిన వాఁడు కావున లక్ష్మణుఁడు సమీపమందే యుండుననియుఁ దలఁచి ముందు లక్ష్మణునిఁ గూర్చి యిట్లు పలుకుచున్నది.

తా. అయ్యో లక్ష్మణా! పెద్దల పాదసేవ చేయుటయుం దాసక్తి గలవాఁడా! మీరు ఖరాదులఁ జంపితి రను నీసుచేత నీపాపాత్ముఁడు నన్ను బలవంతముగా దొంగిలి యడ్డములేక పోవుచున్నాఁడు. మహాభుజబలము గలవాఁడా! ఇది నీకుఁ దెలియలేదా?

కం. జీవితమును సుఖ మర్థముఁ, గేవలధర్మార్థముగను ♦ గీడ్పఱచిన నీ
వీవిధి నధర్మగతిఁ గొని, పోవఁగ నన్నసుర కాన ♦ వో రఘుగామా. ౪౦౯

జీవితమును = బ్రబుకు, కేవల ధర్మార్థముగను = ఒకధర్మము నిమిత్తమే, కీడ్పఱచిన = వదలుకొనిన నాలుగవ పాదమున ప్లుతియతి.

తా. నీ బ్రబుకు, సుఖము, ధనము కేవల మాశ్రితరక్షణార్థముగ నదలి పెట్టిన నీవు రామచంద్రా! నీ యాశ్రితుఁడాలనగు నన్ను వీడు ధర్మము తప్పి తీసి కొని పోవుట చూడలేదా?

కం. అవినీతు లైనదుర్జన, నివహంబుల కెప్పుడుఁ వి ♦ నేతుఁడ వయ్యుఁ
బొవరునఁ బాపముఁ జేసెడి, యవినీతు దశాస్యునేల ♦ యణఁపవు రామా.

అవినీతులు = దుష్టులు, నివహంబులకు = సమూహములకు, వినేతుఁడవు = శిక్షకుఁడవు, పొవరునఁ = గర్వముచే, అవినీతుఁ = దుర్మార్గుని.

తా. రామా! న్యాయము తప్పి చరించు దుష్టుల సమూహముల శిక్షించు వాఁడ వయ్యు గర్వమున నన్ను దొంగిలించుట యను పాపముచేసిన యీ దుష్టుని రావణుని నేల యణఁపవు?

కం. పాపులఁ బాపఫలంబులు, ప్రాపింపవు తోడుతోన ♦ పరిపక్వము లై
ప్రాపించుఁ గాలగతి నో, పాపీ యసు రేంద్ర పండు ♦ పైరులమాడ్కిన్. ౪౧౦

తా. పాపాత్ముఁడా, రావణా! పాపాత్ములుచేయు పాపముల ఫలములు వెంటనే యనుభవమునకు రావు. కొంతకాలమైన తరువాత పక్వములై ఫల మిచ్చును. విత్తనములు భూమియందుఁ జల్లగానే పైరుపండదు గదా. నీవు చేయు పాపఫలము శీఘ్రకాలమందే యనుభవింపఁ గలవు.

కం. కాలోపహతమనంబున, నీలీలం బాపకృతికి ♦ నే తెంచుటచే
బాలిశ! పొందెద వాయరి, కాలునిచే జీవితాంత ♦ కరదుఃఖంబున్. ౪౧౧

కాలోపహతమనంబునన్ = చెడిపోవు కాలము వచ్చుటచేఁ జెదరఁగొట్టఁ

డిన మిసమునుచే, ఈ లీలన్ = ఈ విధముగా, పాపకృతికిన్ = పాపకార్యమునకు, బాలిశ = మూర్ఖుడా, అరికాలనిచేన్ = శత్రువులకు మృత్యువగు రాముని చే, జీవితాంత కరదుఃఖంబున్ = ప్రాణమును దీయు కష్టమును.

తా. నీకుఁ జెడిపోవు కాలము దాపరించుటచే గావణా ఇటువంటి పాపకార్యము చేయ నచ్చితిపి కావున శత్రువులకు మృత్యువగు శ్రీ రాముని చే నీ ప్రాణము పోవఁ జేయు కష్టమును బొందఁగలవు.

కం. అయ్యో యిప్పుడు కైకయి, నెయ్యురతిం గోర్కి- దీర ♦ నెఱి సుఖియించుఁ
గుయ్యిడ హరియించుటచే, నియ్యధముఁడు ధర్మశీలు ♦ నిల్లాలి ననున్. ౫-౩౩

నెయ్యురు = నెయ్యముగలవారు, నెయ్యము = స్నేహము, తనకుఁ గావలసిన వాఁడు, నెఱి = పూర్ణముగా.

తా. అయ్యో! కైక యిట్టిపాపపు మాకు గావలయునని కోరికదా మమ్మడి పులపాలు చేసెను. ధర్మాత్ముఁడైన రాముని భార్యను నన్ను నీ నీచుఁడు హరింపఁ టచేఁ దన కోరిక నెఱవేఱెను గావున గైక తనకుఁ గావలసిన వారితోఁ బూర్ణముగ సుఖించును. రామచంద్రుని నడవికిఁ బంపినఁ దానుగూడఁ బోదుననియు, నడవిలోఁ ద న్నే రాక్షసుఁడో హరించుననియు, నా కారణమున రామచంద్రుఁడు చచ్చు ననియు, ఆవల తన కొడుకు సుఖముగా నిష్కంటక రాజ్య మేలుననియుఁ దలఁచి తిమ్మడిపుల కంపెఁగని సీతాదేవి మనస్సు నిలుపఁ లేదు. ఇప్పుడేకొక్కి యీమె యీ యభి ప్రాయము లంకలోఁ గూడి సోకిన రీతి బయలుపఱచెను. 'సు ప్తప్రమత్త కుపితానాం భావజ్ఞానం దుష్కరం' మ్మను న్యాయముచే శోకాతిశయముచేఁ గ న మనస్సులో నణఁగి యుండిన దానిని బయలు పఱచెను. ఈ యభిప్రాయము రామునకును గలదు. సత్యమింతయే కదా.

ఉ. వేమఱు మ్రొక్కుదాన నట♦వీసలి నున్న ఫలప్రసేనకో
ద్దామములాగ భూమిరుహ♦పిండములారి లతాళులార యో
వ్యోమచరిష్ణులారి యయ♦యో రఘురాముని గాంచి చయ్యనన్
నాను! హరించె సీతి నిదె ♦ గానణుఁ డించుఁ వచింపఁ గీ రిటన్. ౫-౩౪

ఫలప్రసేవకోద్దామములార = పండ్లచేతను పూవులచేతను నతిశయించిన వార లారా, భూమిరుహతండములారా = వృక్షసమూహములారా, లతాళులారా = తీఁగల గుంపులారా, వ్యోమచరిష్ణులారా = ఆకాశమున సంచరించు వారలారా.

తా. ఓ యడవియందు పూలతోఁ బండ్లతోఁ నిండియుండు వృక్షసమూహము లారా, తీఁగెలారా, ఆకాశమున సంచరించు వారలారా, అయ్యో! మీరు రామునిఁజూచి చూమా! నీ భార్యను రావణుఁడు హరించెనని దయతోఁ జెప్పుఁడు.

శోకాతిశయముచే భ్రమగొన్న కారణమున చేతనాచేతనవివక్ష లేక యట్లు చున్నది. రామలక్ష్మణులకుఁగాని యాయనపత్ముపారికిఁగాని దనధ్వని వినఁబడ వలయుననియే యామె యుద్దేశము. తొలుత నృక్షములను సంబోధించి యవి రామచంద్రమూర్తి తమయొద్దకు వచ్చినఁగదా చెప్పను అని తలఁచి రాముఁడున్న చోటికిఁబోయి చెప్పఁడని ఆకాశసంచారములచేయు భూతముల సంబోధించెను. ఎత్తున నున్న కారణముచే నాకాశసంచారులకు రాముఁ డెందుండినను గాన వచ్చును. సమీపమునకు వచ్చినఁగాని చెట్లు తెలిసికోలేవు.

కం. సుందరశృంగాన్వితమా, వందన మోమాల్యవంతి ♦ ప్రస్రవణగిరీ
బృందారకారి యిదెనీ,సుందరి హరియించె రాము♦ సూడుము యనుమా. ౪౯-౩౫

సుందర = అందమైన, శృంగాన్వితమా = శిఖరముతోఁ గూడినదానా, ప్రస్రవణగిరీ = కొండవంకలు, జలపాతములుగల కొండా, బృందారకారి = దేవ విరోధి = రాక్షసుఁడు-రావణుఁడు.

తా. చక్కని శిఖరముతోను కొండవంకలతోను, జలపాతములతోను గూడిన మాల్యవంతమను పర్వతమా, దేవవిరోధి రావణుఁడు నీభార్యను హరించి కొనిపోవుచున్నాఁడు ఇదిగో చూడుమని చెప్పము.

కం. దండము నీకిదె సారస, కాండసితగరుద్విలాస♦ గౌతమి యాకో
దండగురుతోడ నీవే,తండగమన ప్రుచ్చిలించె ♦ దశముఖుఁ డనుమా. ౪౯-౩౬

సారసకాండ = హంసల సమూహముల, సితగరుత్ = తెల్లని రెక్కలచే, విలాస = అందమైనది.

ఈవిశేషణములవలనఁ బ్రయోజన మేమన, రామచంద్రమూర్తిని నీవు చూచుటకలుగఁ దేని నీలోని హంసలచేనైన నావార్త రామునకుఁ దెలుపుమని భావము.

తా. హంసలతోఁగూడిన గోదావరీ నీకు దండము దండము-కోదండ గురుఁడైన శ్రీరామునితో నీభార్యను రావణుఁడు హరించెనని చెప్పము.

ఉ. ఈవనసీమలో వివిధ♦వృక్షతలంబులయందు నుండునో
దైవతకోటులార యిట ♦ దండక వాసము చేయు మన్ననా
నావిహగోరుగ ల్వ్యమృగ ♦ నాయకులారి సమగ్రరించెదన్
నావిభు రాముఁ జేరి కరు♦ణామతి నాగతి యెల్లఁ జెప్పరే. ౪౯-౩౭

నానా = అనేకవిధములయిన, విహగ = పక్షులయు, ఉరుస ల్వ్య = గొప్పబల ముగల, మృగ = మృగములయొక్కయు నాయకులారా.

తా. ఈయడవియందు పలువిధములగు చెట్లయందు నుండు దేవతా సమూ-

సామిలారా! దండకలో నసించు నానావిధములైన పక్షినాయకులారా! మృగ నాయకులారా! మీకు నమస్కారము. నాయందు దయయుంచి శ్రీరామునొద్దకుఁ బోయి నాగతి యిట్లైనదని చెప్పుఁడు. మీకు దయగలదేని త్వరగాఁ జెప్పుఁగలరు.

కం. రామా నీప్రాణములకుఁ బ్రేమాస్పదమైన యట్టిప్రియను బరవశతన్
భూమిజ హరించె రావణుఁ, డో మఁగఁడను మనుచుఁ జెప్పలోగిరులారా.౫౮

పరవశత = స్వాధీనము తప్పియున్నదానిని, మూర్ఛపోయి పడినదానిని, ఓమఁగడ రక్షించుటకు, నాలుగవపాదంబున ప్లుతియతి.

తా. ఓ పర్వతములారా! మీరు రామా నీకుఁ బ్రాణములకంటెఁ బ్రేమకు స్థానమైన నీ ప్రియురాలిని మూర్ఛపోయి పడియుండినదానిని సీతను రావణుఁడు హరించెనని రక్షింపఁగా బోమ్మ అని చెప్పుఁడు.

కం. నాపయి దయ నింతటివా,చాపుణ్యము గట్టుకొన్న సరగున రాముం
డేపున విడిపించును స్వ,ర్గాపితి నైనను యముండు దాఁచిన యేనిన్. ౫౯

వాచాపుణ్యము = వాక్కురూపకమైన సాహాయ్యము, చేయుటచేఁగలుగు పుణ్యము, సరగునన = శీఘ్రముగా, ఏపున = పరాక్రమముచే, స్వర్ + స్థాపితనైనను = స్వర్గమందు వీఁడు నన్నునిచినను.

తా. పర్వతములారా! నాపిఁదట నయఁముంచి యింతమాత్రము మీరు మాటమాత్రము సాహాయ్యముచేసిన యెడల రామలక్ష్మణులన్న స్వర్గినుండున్నను యమలోకమందున్నను గాయచంద్రమూర్తి నన్ను విడిపించి తనయొద్దకుఁ దీసికొనును.

పుణ్యములుచేసి స్వర్గిమున కిర్హులైనవారినైనను, పాపములుచేసి యమలోకమునకు నర్హులైనవారినైనను, బురుషకారబలముచే భగవంతుఁడు సాయుజ్యమొసఁగునని ధ్వని.

—♦ సీత జటాయువుం జూచి విలపించుట. ♦—

కం. అని విలపించుచు సతి యొక,ఘనతరువున నున్న గృధ్రకాంతుఁ జటాయున్
గనుఁగొని దుఃఖభయంబులఁ, బెనఁగొనుమతి తోడఁబల్కెఁ బెద్దయెలుఁగునన్.

విలపించుచున్ = ఏడ్చుచు, ఘనతరువునన్ = పెద్దచెట్టుమీఁద, గృధ్రకాంతున్ = గ్రద్దలరాజును. జటాయున్ = జటాయువును పక్షిని. జటాయుశ్చ జటాయుషా'యని ద్విరూపకోశము. 'పటాసంహతమాయురస్య' అని త్రీ॥ శే॥ వ్యాఖ్య. 'జటాయు పుంసి సంపాతేఃకనీయసిచ గుగ్గులౌ' త్రికాండశేషము. జటాయు, జటాయుస్సని రెండు రూపంబులు గలవు.

తా. అని యేడ్చుచు సీతాదేవి యొక పెద్దచెట్టునుండి భగ్నుడైయేడు జటాయువునుజూచి రామునియోగమువలన దుఃఖమున రామచంద్రమూర్తి యేమగునో యను భయము పెనసికొనిన మనస్సుతో పెద్దగొంతున గట్టిగా బిలిచెను.

ఉ. అయ్య జటాయువా! యిదె దురాత్ముడు రావణుఁ డుగ్రకర్ముఁ డై
కయ్యిడు చుండ నన్నుఁ గడుఁగ్రూరత దిక్కెఁది లేనిదాని నా
నియ్యెడఁ గాంచుచుం బోయెడి నహీనబలుఁ జితకాశిఁ గ్రూసి దు
ర్జియ్యు దురాత్మ సాయుధుని ♦ సాధ్యముగా దెదిరింప నీ కనిన్. ౪౨

అయ్యా = తండ్రీ, మామగారి స్నేహితుఁడు గావున మామగా రెట్టి వరుస వాఁడో యాయన యట్టివరుసవాఁడని తండ్రీ యనుచున్నది. కయ్యిడుచుండఁ = ఏడ్చుచుండఁగా, జితకాశిఁ = జయశీలుని, దుర్జియ్యు = నీవు జయింప సాధ్యముగాని వానిని, సాయుధుని = ఆయుధములు ధరించియుండువానిని.

ఇఁక జటాయు దాస్య విధముఁ జెప్పఁబడును. స్వామి కార్యము ప్రతిష్ఠాపేక్ష లేక హెచ్చరికగలిగి చేయువాఁడు చాలుఁగు. దానుఁడు స్వామికార్యమునందు నీచ మనుసది యెఱుఁగఁడు. ప్రాణభయ మెఱుఁగఁడు. లజ్జ యెఱుఁగఁడు. ఈ కార్యము నేను జేయఁగలనా నా శక్తికి మించినదే యనఁడు. యథాశక్తి నిర్వంచెనుగా బనిచేయుట నానంతు. జయాపజయములు భగవంతునినంతు అని తలఁచును. ఇట్టివాఁడు గనుకనే ముసలివాఁడు నిరాయుధుఁడు అసహాయుఁడు నయ్యు జటాయువు తనప్రాణ మిచ్చి రామసేన చేసెను గనుకనే మోక్షఫలము లభించెను. కాపున మోక్షమనుఁది మనుష్యులకుమాత్రమేగాక విష్ణుదాస్యముచేయు భూతకోటి కంతయుఁ గలదు.

తా. తండ్రీ జటాయూ! యిదిగో చూడు. ఈపాపాత్ముఁడు రావణుఁడు క్రూర కార్యము తలపెట్టి నే నేడ్చుచున్నను వదలక దయాహీనుఁడై దిక్కులేనిదాని నతి నిస్పృహ తోసికొనిపోవుచున్నాఁడు. నీవు చాల బలవంతుఁడవు. జయములచేఁ బ్రసిద్ధినొందినవాఁడవు. దయాదాక్షిణ్యములు లేనివాఁడు. నీకు జయింప సాధ్యపడెడి వాఁడు కాఁడు. ఏల యందువా? వీఁడు సాయుధుఁడు. నీవు నిరాయుధుఁడవు. పాపపుమనస్సు గలవాఁడు కావున నిరాయుధునిఁ గొట్టవచ్చునా యని ధర్మజ్ఞానము లేనివాఁడు.

ను త్తకోకిలము. అన్న ! తండ్రి ! జటాయువా! దురితాత్ముఁ డీయసురుండు న
న్ను న్నెటిక హారియించి యేగెడి ♦ నిట్టినాదురవస్థలన్
విన్నవింపఁగదయ్య యిప్పుడ ♦ వేగ మేగి సమస్థ మా
యన్నిదమ్ములలోమహోత్మక ♦ యార్తనన్ దయఁ బ్రోవుమా. ౪౩

దురితాత్ముఁడు = పాపపు మనస్సు గలవాఁడు, ఈనెతీ = ఈవిధముగా, దురవస్థలక్ = చెడ్డస్థితులను, ఆర్చ్ = దుఃఖించుచుండుదానను.

తా. అన్నా! తండ్రి! జటాయువా! పాపాత్ముఁడగు నీ రాక్షసుఁడు నన్నీ విధముగా బలవంతముగాఁ బట్టుకొనిపోవుచున్నాఁడు. యుద్ధము చేయనలదంటివే. ఇఁక నేమి చేయఁగలనందువేమో? ఇప్పుడే శీఘ్రముగఁ బోయి నా కష్టస్థితి సమస్తము రామలక్ష్మణులకుఁ దెలుపుము. నీహితాత్మ ఈ యాత్రము సాహాయ్యముచేసి దయతో నీ దీనురాలిని రక్షింపుము.

ఎంత కష్టదశయం దున్నను ధర్మాత్ములు ధర్మబుద్ధి నదలరు. అధర్మ మార్గమున మెలుపడఁ గోరరు. నీవు యుద్ధముచేసి నన్ను విడిపింపుమని సీతా దేవి గోరినది కాదు. అది యపాయ కార్యమని యామెకుఁ దెలియును. రామలక్ష్మణులకు నావార్త దెలుపుమనియే యామె కోరెను. ఆమె కోరిక నెఱవేర్చెను గాని యప్పుడే పోయిన వాఁడు కాఁడు. తాను వారియొద్దకుఁ బోయి తోడితెచ్చులోపల వాఁడు లంకఁ జేరును. ఏమి ప్రయోజనము? ప్రాణభయమున నీ కార్యముఁ జేసినవాఁడు కాకపోవును. అది దాసలక్షణము కాదు. కొంత కాలమైన వీని నిలువఁజేసిన సంతలో రామలక్ష్మణు లెదిగిరా సంధిసమయము ఎదురగకుండిన నేను జేయనలసిన కార్యము చేసిన వాఁడ నగుదు నని యతఁడు తలఁచెను.

—♦ ౫౦-వ సర్గము. జటాయువు రావణుని దూషించుట ♦—

౫. కుఱకుఱ కూర్కుచున్న విహఁగుండు జటాయువు సీత పేయు నా
మొఱ విని లేచి రావణుని ♦ ముగ్ధరాసుతఁ గాంచి రావణా
సుఱకుఁగు గనాతనోల్లసద♦హీనసుధర్మరతుండ సత్యధీ
గొఱలెడివాఁడ గృధ్రపతిఁ ♦ గ్రూరబలుండను నే జటాయువన్. ౫౭౬

కుఱకుఱ కూర్కుచున్న = కొంచెము కొంచెముగా నిద్ర కునికిపాటు పడుచున్న, విహగుండు = పక్షి, నుహద్వివక్షియందుఁ గొన్ని యమహచ్ఛబ్దంబులకు ముజ్జగు. సముద్రుఁడు, మేఘుఁడు, వాయసుఁడు, వానరుఁడు, ఉరగుఁడు లోనగు శబ్దంబులవలె నిందును 'ఱు' వచ్చెను. ముగ్ధ-చక్కనిదానిని - పెద్ద దేహము గల రావణుని తొలుతఁ జూచెను. ఆవల సీతను జూచెను. సనాతన = ప్రాచీనమైనదియు, ఉల్లసత్ = ప్రకాశించునదియు, అహీన = శ్రేష్ఠమైన, ధర్మ = భగవద్దాస్య మను ధర్మమందు, రతుండక = ప్రీతిగలవాఁడను-సత్యధీక = 'సత్యంజ్ఞాన మనంతంబ్రహ్మ' యన్నట్టిపరమాత్ముని స్వరూపజ్ఞానముచే, కొఱలెడివాఁడను = ప్రకాశించువాఁడను,

సత్యస్వరూపుడగు భగవంతుడే రక్షకుడను బుద్ధి గలవాడును, గృధ్రపతి గృద్ధలకు రాజును, క్రూరబలుండును = తీక్ష్ణమైన బలము గలవాడను.

తా. కొంచెముగా దూగుచున్న జటాయువు సీతచేయుచున్న మొఱ విని లేచి తొలుత మహాకాయుడగు రావణుని, వానియంకమున సన్నసి సీతను జూచి యడ్డము పోయి, రావణా! నే నెవడని తలంచితివో? శాశ్వతమై శ్రేష్ఠమైన భగవద్దాస్య మను ధర్మకార్యమునందు బ్రీతిగల వాడను, సత్యస్వరూపుడైన భగవంతుని విషయధ్యానరూపకమైన బుద్ధిగల వాడను. కావున నట్టి భగవంతుని భార్యను నీవు హరించుకొనిపోవుటచే నా దాస్యధర్మము నిర్వహింప నిచ్చిన వాడను. గృధ్రలకు రాజను-పక్షి! నీవేమి చేయగల నందువేమో? మహాబలుడను నా నేను జటాయువు. ఇట్టి నేను జీవించియుండ నీ వెట్లు లీమెను హరింపగలవు.

క్రం. రామాయుడు సర్వజగద్ధితి, ధీమహితోదయుడు దాశరథి సుధీమహితోదయుడు సు
శ్రీమహితోత్తమోత్తమ్యుడు భూ,వ్యోమంబుల కెల్ల రాజు♦సుశ్రీశాతివ్రుడా! ౮౦౪౯

సర్వజగత్ = సమస్తప్రపంచమునకు, హితి = క్షేమకర్తయైన, ధీ = బుద్ధిచే, మహితోదయుడు = పూజ్యుడు, సుధీమహితోదయుడు = హితము చేయనలయును సను తలంపు కొక ముల్లు చేసిన లోకము భగవంతునిపై యాబుద్ధి మాత్రలోచనగలవాడు, సుశ్రీమ = ఇంద్రునితోడను, అప్పతి = వరుణునితోడను, తుల్యుడు = సమానుడు, సుశ్రీమాడు లోకములను జక్కగా రక్షించువాడు. ఇట్టివాడు భగవంతుడే. ఇది యింద్రునియందు గౌణము. అప్పతి = అపాంపతి, జలములకు నధిపతి 'సమ్రాడాపో విరాడాపో' అను శ్రుతి వచనమునలసను, 'ఆపోనారా ఇతి'యను వచనము చేతను సమస్త చేతనాచేతనములను భరించువాడు ఇట్టివాడు భగవంతుడు, భూవ్యోమంబుల కెల్ల = భూమిమొదలు పుట్టిన జీవజంతువుల కన్నిటికిని, ఇట్లను టచే నీకును అని భావము. సురిశ్రీతివ్రుడా = దేవవిరోధి సుశ్రీతాపహారి - ఉపలక్షణచే నెనిమిది దిక్పాలుర కర్థము.

తా. ఓరీ నాస్వరూపస్వభావములు చెప్పితిని. ఇక శ్రీరామచంద్రమూర్తి స్వరూపస్వభావములఁ జెప్పెద వినుము. రాముఁ డనఁగా నేనుని తలఁచితివో సమస్త ప్రపంచమునందలి భూతములకు మేలుకోరువాఁడు కావున నీ మేలును గోరువాఁడే. అట్టి నీమేలు కోరువానికిఁ గీడు చేయు నీవు కృతఘ్నుఁడవు కదా.

ప్రపంచక్షేమము కోరువాఁడు భగవంతుఁడు కదా, యందువేమో? ఆ భగవంతుఁడే దశరథుకుమారుఁడను పేరిఁ గానసమ్మతుఁడయ్యెను. మేలుచేయ నిలంపుండఁగనే లాభ మేమి యందువేమో ఆయాలోచన కార్యరూపమునఁ

బరిణమింపఁ జేయు బుద్ధిబలము గలవాఁడు. ఆయనయందే సుత్రామ వరుణ శబ్ద ములు ముఖ్యముగ నన్వయించును నీ వెఱిఁగిన సుత్రామ వరుణాదు లాయన తన శక్తివలము ననుగ్రహించుటచే గౌణముగ నా పేరు గలవారైరి. కావునసే యింద్రుఁడు తూర్పునకు, వరుణుఁడు పడమరకు రాజులు కాఁగా నీయన సమస్త ప్రపంచమునకు రాజై యున్నాఁడు. రాజు శబ్దము భగవత్పర్యాయముగా యమో వైశ్రవస్వతో రాజా యస్మైమ హ్యాది స్థితః । తేనచేద వివాదస్తేమా గంగాం మా కురూంగమః॥ అని ప్రయోగము గలదు.

ఆయన దేవతలకురాజు మాకుఁ గాదందువేమో, 'దేవానాం దానవానాంచ సామాన్య మధిదైవత' మ్మన్నట్లు నీకును ఆయనయే ప్రభువు.

లోకమున కంతయు నీశ్వరుఁ డొకఁడే కాని పలుగురు లేరని భావము.

సీ. ఆలోకనాథుని ♦ ల్లాలి యశస్విని, సీతను హరియింపఁ ♦ జెల్లు నటర
ధర్మతత్పరుఁ డైన ♦ ధారిణీపతికిని, బరదారహరణంబు ♦ భాన్య మటరి
దానిలో వినుఁ రాజ ♦ దారి ముఖ్యంబుగఁ, గాపాడఁ దగు నంట ♦ గాన నటరి
పరదారమర్మన భానంబు నీచందు, ధీరగర్హిత మూట ♦ తెలియు వటర

ఆ. నీకు బుద్ధిగాఁ ♦ నీరిజలోచనఁ, గొంచు బోఁ పిమ్మపు ♦ స్రుంగి చరిత
మొత్మి దారి రక్ష్య ♦ యగురీతిఁ బరసతుల్, రక్ష్య లనుచుఁ దలఁపు♦ ప్రాజ్ఞ తతిక.

ఆ = అంతి ప్రసిద్ధి-మహిమగల, లోకనాథు = జగన్నాథు, యశస్విని = కీర్తిగలది, ధర్మ తత్పరుఁడు = ధర్మమునందు విశేషాసక్తి గలవాఁడు, పరదార హరణంబు = ఇతరుల భార్యలను హరించుట, పరదార మర్మన భావంబు = ఇతరుని భార్యను చాకవలయినను తలంపు. ధీరగర్హితము = జ్ఞానులచే నిందింపఁబడినఁడ, రక్ష్య = రక్షింపఁ దగినది.

తా. అంతి ప్రసిద్ధికెక్కి యంతటి మహిమగల జగన్నాథుభార్యను మహా సాధ్వి యని జగన్మాత యని ప్రసిద్ధి కెక్కినదానిని నపహరింప నీకుఁ దగునా ? ఆమె యందు నీకట్టి గొప్పభాన ముండిన నుండుఁగాక ! నా కట్టి యభిప్రాయము లే దనె దవా ? నీవు రాజవు గదా. రాజు ధర్మపద్ధతి నడవవలయును గదా. అట్టివాఁడు పర స్త్రీ నెట్టిదానినైన నపహరించుట తగునా ? అందు ముఖ్యముగ రాజుభార్య తల్లి గదా ? తల్లిని గాపాడినట్లు రాజభార్యలఁ గాపాడవలెఁ గదా. ఇతర స్త్రీల నపహరించిన నేమి యందువా ? పగులసొత్తు లవమైన నపహరించుట, నీచకార్య మైనపుడు పరులభార్యను నపహరించుట మఱి యంతి నీచమో యాలోచింప

లేవా? అంతటి నీచకార్యమగుటచేఁ గదా జ్ఞానము ధైర్యము గలవారు దాని నిందించుట. అట్టి యకార్యమువలన నితరులకు నీవు కలిగించు కీడునకంటె నీకు నీవు విశేష హాని కలిగించుకొనుట యాలోచింప లేవా? నహీదృశం మనాయుష్యం లోకే కించన విద్యతే। యాదృశం పురుష స్నేహ, పరదారోపసేవనమ్॥ పరభార్యను గోరుటవలన నగు నాయుక్షయము మఱి దేనివలనఁ గాదను మను వాక్యము నీ కెఱుఁగవా? కావున నీపెను నీవు తీసికొనిపోవుట నీకు బుద్ధిగాదు. వదలిపెట్టుము. ఓరీ క్రూరుఁడా, నీ భార్య యెట్లు లితరులు దాఁకరాదో యట్లులే యితరులభార్యను నీవు బుద్ధిగలవాఁ డైతివేని దాఁకరా దనుట తలంపుము.

ఆ. ధర్మనిరతులైన♦ధారిణీపాలురు, కాంక్షపడరు శాస్త్ర♦గర్హితంబు
లైన ధర్మములకు♦ సర్వకామములకు, వినుపుల స్త్యస్పాత్ర♦వినిశదముగను. ౪-౩౬

తా. ధర్మశుండుఁ బ్రీతిగలరాజులు శాస్త్రముచే నిందింపబడిన ధర్మము అర్థము కామము నను వీనికి నాశపడరు. పులస్త్యుని మనుమఁడా? యీ విషయము తెలియఁజెప్పెదవినుము. నీవు పులస్త్యు నంతటి గొప్పవానికి మనుమఁడై పుట్టియు ధర్మజ్ఞానము నీకు శూన్యముగదా.

కం. ధర్మార్థకామములకు సు,కర్మపరుండైనరాజు♦ ఘనతరనిధి యౌ,
ధర్మమొ పుణ్యమొ, పాపమొ, యుర్మిలివిను రాజమూల♦మైనఁ బ్రిల్లున్. ౪-౩౭

తా. ధర్మము, అర్థము, కామముఁ జక్కఁగ నెఱిఁగి ధర్మ మనుసరించి సుకార్యములుచేయు రాజు పెన్నిధివంటివాఁడు. ధర్మముగాని, పుణ్యముగాని, పాపముగాని రాజు లెట్లుచేయుదురో ప్రజలు నట్లులే చేయుదురు. నీవు దొంగతనము, పరదారహరణము చేసితివేని నీరాజ్యమునందలి ప్రజలు రాజానుమతము ధర్మము 'యథారాజా తథాప్రజా'యన్నట్లు వారును దొంగతనము పరభార్యాపహరణము చేయుదురు. అప్పుడు రాజ్యము ధర్మము నేగతిపట్టునో యాలోచింపుము. కావున ధర్మార్థకామములకు రాజు మూలము. కావున నీవు స్వచ్ఛందవ్యాపారము మాని శాస్త్రప్రకారము నడచుకొనుము.

కం. పాపస్వభావ చపలా, యేపగిదిం గంటి వీ వ♦హీనశ్రీలక్
ష్మీపాత్రుఁడు సురయానము, ప్రాపించినరీతి సాధు♦బాధాచరణా. ౪-౩౮

తా. పాపపు స్వభావముగలవాఁడా! ఇంద్రియచపలత గలవాఁడా! సాధువు లకు బాధకలిగించువాఁడా! పాపాత్ములకు దేవలోకమార్గము లర్చిరాది మార్గము లభించినట్లు నీకు గొప్ప సంపద యెట్లురా లభించెను? సురయాననునుటకు విమాన మనియుఁ జెప్పనగు. ఏదో యల్పపుణ్యముచే స్వర్గము లభించినను శీఘ్రశాలము

నందే క్రిందఁబడునట్లు నీవు నైశ్వర్యము చెడి శీఘ్రకాలమందే భ్రష్టుఁడవయ్యెదవు.

క. పుట్టఁగ వచ్చినగుణములు, కట్టెలతోఁ గాని పోవె ♦ కలుషాత్ములకుఁ
గట్టిగఁ జెప్పినబుద్ధులు, పట్టునె మనీమునకు నిలువఁ ♦ బడునే తిర్మై. ౮౩౯

కలుషాత్ములకుఁ = పాపపు మనస్సుగలవారికి.

తా. పుట్టఁగా వచ్చినది పుడుకలతోఁగాని పోదన్నట్లు నీకుఁబుట్టఁగావచ్చిన పాపగుణము నీశవమును గాల్చినపుడుగానిపోదు. కట్టియిచ్చిన సద్ది-చెప్పి పెట్టిన బుద్ధి దీర్ఘకాలముండనట్లు నేను జెప్పిన బుద్ధులు పాపాత్ముడవైన నీమనస్సునకుఁబట్టునా? ఒకవేళ నిప్పుడు పట్టినను స్థిరముగా నిలుచునా?

ఉ. నీనగరంబునందొ మఱి ♦ నీవిషయంబునయందొ జానకీ
జాని విరోధ మే మయినఁ జల్పెనుగా? యిటు లేల రిత్తక
య్యానకుఁ గాలు ద్రవ్వి యన ♦ ఘాత్మ్నిని రామునిపట్ల నేరముం
బూనితి చేయఁగా వినుము ♦ మోసము చేకుఱు నీకు దీనిచేఁ. ౮౪౦

జానకీజాని = జానకి యెవని జాయయో వాఁడు జానకీజాని. బహువ్రీహి సమాసాంతమున జాయ జానియగు. జాయాయానిఙ్ - పాణిని ౫-౪-౧౩౪-విధి యము = దేశము.

తా. విరోధమునకుఁ గారణముండనలెను. అపకారము విరోధిలక్షణము. నీలంకానగరమందుఁగాని నీదేశమందుఁగాని శ్రీరామచంద్రమూర్తి నీకేమైనఁ గీడు చేసెనా? ఏల యీవ్యసకారము నిష్కారణముగా గలహమునకు గాలుద్రవ్వి పాప మెఱుఁగని శ్రీరాముసిసియమున దోషముఁ జేయఁబూనితివి? దీనివలన నీకు నష్టమే కాని మేలులేదు.

కాలుద్రవ్వు = దీనిని గొందఱు కాలుదువ్వు అనుదురు. ఎద్దులు క్రుమ్ము లాటలకుముందు కాలిగిట్టతో నేల గీఱును. అనఁగా యుద్ధమునకుఁ బిలుచుట యని యర్థము.

ఉ. ధానవలోకనాథ యతిదర్పితుఁడై యతివృత్తుఁడై జన
స్థాననివాసి యూఖరుఁడు ♦ చచ్చెను శూర్పణఖానిమిత్తమై
ఫూని రఘూద్వహుం జెనకి ♦ పూరుషపుంగవుచేసినట్టికా
రానిది యెద్ది తత్పతిసి ♦ రావణ నీవిటు ప్రుచ్చిలింపఁగన్. ౮౪౧

అతిదర్పితుఁడై = మిగుల గర్వించినవాఁడై, అతివృత్తుఁడై = మర్యాద నతిక్రమించినవాఁడై, శూర్పణఖా నిమిత్తమై = శూర్పణఖకొఱకై, ప్రుచ్చిలింపఁగన్ = దొంగిలించుటకు.

తా. ఓరీ రాక్షసరాజా! నాతమ్ముడు ఖరుడు మొదలగువారిని జంపుట నాకపకారముచేసినట్లుగా దా యందువేమో? శూర్పణఖ చెప్పినమాటలు విని గర్వించి మర్యాద దప్పి ప్రయత్నపూర్వకముగా (శ్రీ)రామునిమీఁదికి యుద్ధమునకుఁ బోయి ఖరుఁడు చచ్చెను. యుద్ధమందు తనప్రాణరక్షణము తానుచేసికొనుట తప్పా? అట్లుకే నీవు మగతనము గలవాఁడవైతివేని (శ్రీ)రామునిమీఁదికి యుద్ధము సకుఁ బొమ్ము. ఏదోషమెఱుఁగని సీతను దొంగిలించికొనిపోయి మహామెను బాధ పెట్టుటకుఁ బురుషశ్రేష్ఠుఁడైన శ్రీరాముఁడు చేసిన నేరమేమి?

మాలిని. వలదు వలదు రక్షోవల్లభా నీవు సీతన్
బలిమిని గొనిపోనం బాప మాభూనరుండున్
దెలిసినయెడ సిన్నన్ దృష్టిచేనే దహించున్
గులిశమునను వృత్రుం గూల్చు జంభారిమాడ్కిన్. ౮౮

తా. రాక్షసరాజా! నీవు సీతను బలాత్కారముగఁ దీసికొనిపోవలదు. వలదు. అది మిగులఁ బాపకార్యము. నీవిట్లు చేసితివని రామచంద్రునకుఁ దెలిసెనా వజ్రముచే నింద్రుఁడు వృత్రుని వధించినట్లు చూపులచేతనే నిన్ను దహించును.

మాలిని, నగణమయగణంబులు. ౮ న యక్షరము యతి.

కం. కోఁగుచు నాశీవిషము భు,జంగమమున్ ముడిచి మెడకు ♦ జమపాశము జ
క్కఁగ బిగించికొనియెడు నెఱుఁగంగా జాలవు దురాత్మ ♦ కాఁగలకీడున్. ౮౯

ఆశీవిషము భుజంగమము = కోఱలయందు విషముగల సర్పము, ఆశీవిషమను పేరుగల క్రూరసర్పము. ముడిచి = ముడివేసి, జము = యమునియొక్క, కాఁగల = కలుగఁబోవు.

తా. క్రూరసర్పమును గుడ్డికొంగున ముడివేసికొని మెడకు యమపాశ మురి పోసి బిగించికొనియెడు వానివలన రాఁబోవు కీడు నెఱుంగలేక యున్నావు. పామును ముడివేసికొనినవాఁడు యమపాశము నురిగా మెడకుఁ బగిలించుకొనినవాఁడట్లు తప్పక చచ్చునో యట్లులే సీతను హరించి నీవు చత్తువని అనుటచే నలంకారము వ్యాజస్తుతి.

కం. మోవఁగల యంతభారమె, మోవం దలకొనఁగనలయు ♦ మొగి రోగముఁ దే
కేవస్తు వెంత యఱుగునొ, యీవస్తువు నంతె తినుట♦యర్హము కుమతీ. ౯౦

తా. ఓరీ బుద్ధిలేనివాఁడా! యెంతబరువు మోయ సాధ్యమో యంతబరువే తలమీఁది కెత్తుకొనవలయును. ఎంతదినిన రోగము కలిగింపక సులభముగ జీర్ణించునో యంతే తినవలయును. మోయలేని బరువు తలమీఁది కెత్తినను జీర్ణముకాక

రోగము తెచ్చునట్లు తినినను అపాయము కలిగినట్లు సీతను హరించితివేని నీకును అపాయము తప్పదు.

క. ఏకార్యంబునఁ జెడునో, లోకమునఁ యశంబు కీర్తి ♦ లుఁ ధర్మంబుఁ
జేకుఱునొ దేహఖేదం, బాకార్యము బుద్ధిమంతుఁ ♦ డగునే చేయన్. ౨౨౫౫

తా. ఏపనిచేసిన లోకమున దానాదులచే వచ్చిన యశము, పరాక్రమముచే సంపాదించిన కీర్తి నాశమగునో, దేనివలన దేహమునకు వ్యసనము ప్రాప్తించునో బుద్ధిమంతుఁడగువాఁడు దానిని జేయరాదు.

చ. అఱువదివేలయేం డ్లిపుడు ♦ ప్రాయమునన్ సురవైరి నాకు నే
యఱిగొఱలేక యేలితిని ♦ హోయిగఁ బైతృకమైన రాజ్య మీ
వుఱిది గలట్టియీవనము ♦ నొప్పుగువాఁడవు విల్లు తేరు మై
మఱువు శరంబులుం గలుగు ♦ మూగటి వేముదుకండ, నైనను. ౨౨౫౬

అఱిగొఱ = కొఱత, పైతృకము = పితృ పితామహుల వలన వచ్చిన రాజ్యము, ఉఱిది = దార్ఢ్యము, మైమఱువు = కవచము, మూగటివి = తూణీరము. ఇందు జటాయువు తనకు నఱువదివేల యేండ్లని చెప్పకొనెను. దశరథుఁడు యీతఁడు వాఁడే కాగా దశరథుని తాతలు, ముత్తాతలు మాంధాత అనరణ్యుఁడు మొదలగు వారితో యుద్ధముచేసిన రావణుఁడు వయస్సువాఁ డెట్లయ్యెను? జటాయువు ముసలి వాఁడెట్లయ్యెను? జన్మకాలమునుబట్టి చూచిన జటాయువుకంటె రావణుఁడు పెద్ద వాఁడగుటయందు సందేహము లేదుగాని, కైలాస మెత్తినప్పటికి నెంత యాయుస్సు క్షీణించినదో యంత యాయుస్సు మరల బూర్తిచేసి శివుఁ డిచ్చినట్లు లుత్తర కాండమున 33వ - 36వ - 36వ పద్యములవలన దెలియుచున్నది. రావుణ మరల వయస్సు నూతనముగ లభించినట్లు తెలియుచున్నది, దీనివలనను తపోబలము వలనను, ఆహారబలము వలనను జటాయువుకంటె జిన్నవాఁడుగా రావణుఁడు గాన వచ్చుచుండెను.

తా. ఓరీ! వీఁడు ముసలివాఁడు అని యలక్ష్యము చేయకుము. నిజమే నా కిప్పుడఱువదివేల సంవత్సరముల వయస్సు. ఇన్ని సంవత్సరము లేలోపములేక తండ్రిరాజ్యమును పాలించితిని. నీవో దృఢమైన వయస్సుయందున్న వాఁడవు. విల్లు, తేరు, కవచము, బాణములు గల శూరుఁడవు, నేను ముసలివాఁడను.

ఉ. జానకినిన్ హరించుకొని ♦ సౌఖ్యముగాఁ జనలేవు చెప్పితిన్
నేను గనంగ నీవ యవ ♦ నీతనయన్ ధ్రువనైగమార్థమున్
బూనిక న్యాయహేతువుల ♦ పోలికగా హరియింప నేర వో
దానవ! పౌరుషంబు గల ♦ దా నిలుమీ నిమిషంబు పోరఁగన్ ౨౨౫౭

ధ్రువనైగమార్థమ్ = శాశ్వతమగు వేదముల యర్థమును, న్యాయహేతువుల్ = తర్కయుక్తులచే, పౌరుషంబు = మగతనము - అనుమానప్రమాణము ముఖ్యముగాఁ గలది తర్కము - వేదము స్వతఃప్రమాణము. వేదవిద్రోహరుఁడు వినుచుండఁగా వేదార్థములను యుక్తులచేఁ బాడుచేయుట సాధ్యపడనట్లు నేను జూచుచుండఁగా నీవు సీతను హరింపలేవనిభావము. ఆ వేదజ్ఞుఁ డెట్లు తనవలన నైనంత శ్రమించి వేదార్థమును స్థిరపఱిచి తప్పు యుక్తులను ఖండించునో అట్లే నేనును నిన్ను ఖండించి సీతను రామునకుఁ జేర్చెదను. వేదార్థవిషయమునఁ గుయుక్తివరునకు శ్రమమాత్రమే ఫలమైనట్లు సీతావిషయమున నీకును శ్రమమాత్రమే లాభము.

తా. అయినను సీతను దీసికొని నీవు సుఖముగా నాకన్నులయెదుటఁ బోఁ జాలవు. చెప్పినమాట విను. వేదముల యర్థమును తర్కయుక్తులచే హరించి యపార్థము కల్పింప నెట్లు సాధ్యపడదో యట్లు సీతను నీవు హరించి రామునుండి విడఁదీయలేవు. ఓరీ రాక్షసుఁడా పరువెత్తి పోయెదవే, మగవాఁడవైతివేని యల్ప కాలము యుద్ధముసేయ నిలుము.

కం. మున్ను ఖరాసురవలె నీ, విన్నేఁ డీర్ష్ణిద్ర ♦ యోగెదు రాముం
డెన్నియొ మాఱులు దైత్యుల, మన్నిగొనినయట్లు పిలుకు♦మార్చు న్నిన్నున్.

దీర్ష్ణిద్ర=మృతి, మన్నిగొనినయట్లు=చంపినట్లు, పిలుకుమార్చు=చంపు.

తా. అల్పకాలము నిలుపఁబడితివా ఖరుఁడు ముందుచచ్చినట్లు నీవును బచ్చెదవు. ఎన్నిమార్లో రామచంద్రమూర్తి రాక్షసుల వధించినట్లు నిన్ను వధించును.

కం. శూరులు రాజకుమారులు, దూరగతుల్ గాఁగఁ జూచి ♦ తోయ్యలి నబలన్
గూరినభీతిని భాతెద, వారక్కస! కొనుచు; నేమి♦వలఁతిని జేయున్.

దూరగతుల్ = దూరము పోయినవారు, వలఁతిని = సమర్థుఁడను.

తా. శూరులగు రాజకుమారులు దూరముపోవుటఁ జూచి ఆఁడుదానిని సల్పబలముగలదానిని దీసికొని ప్రాణభయమునఁ బరుగెత్తెదవా? ఇప్పుడు నేనేమి చేయఁగలవాఁడను? నీవు నిమిషము నిలిచెదవేని రామలక్ష్మణులఁ దేఁగలను. నేను వారికై పోయితినా నీవు పోయి లంకఁ జేరుదువు.

మ. వినరా నామెయిఁ ప్రాణము ల్గలుగఁ బృథ్వీకన్యకన్ జానకిన్
వనజాతాయతపత్రనేత్రను రఘు♦స్వామిష్టఁ జిత్తేశ్వరిన్
గొనిపోనీ నిదె ప్రాణగొడ్డు మయినం ♦ గూర్తుం బ్రియం బామహా
త్మునకున్ రామున కాజిలో వెలయుదున్ ♦ దుర్వారవిక్రాంతిచేన్.

ప్రాణగొడ్డము = ప్రాణమునకు నపాయము కలిగించునది, వినరా = వినుమురా. ప్రార్థనార్థకమధ్యమపురుషంబున నెడాదు లనుప్రయుక్తంబు లగుచో మఁడుబ్బులకు పురు లగు, సు-వ్యా-క్రియ 3వ సూ. వినురా, కనురా. ఇత్యాదు

లసాధువులు – పనజాతాయతపత్రనేత్రను =కనులలముల విశాలదళములవంటి కన్నులు గల దానిని, ఆజికి = దశరథునకు – స్నేహితుఁడగు దశరథునకు. 'ఉపకారఫలం మిత్ర'మ్మన్నట్లు ఉపకారముచేయుట. మిత్రలక్షణము. మిత్రుని కుమారునకు సాహాయ్యముచేసిన మిత్రునకుఁ జేసినట్లేకదా. దుర్వార = అడ్డగింపరాని, విక్రాంతిచేఁ = పరాక్రమముచేత.

తా. ముసలివాఁడు వీఁడేమిచేయఁగలఁడులే యని తలఁచెదవేమో? వినరా చెప్పెదను. నాదేహమునందుఁ బ్రాణము లుండువఱకు సీతాదేవిని, రామచంద్ర మూర్తి ప్రియురాలిని, యీయన యాత్మేశ్వరిని, దీసికొని నిన్నుఁ బోనీయను. నాప్రాణమునకు నపాయమైనను సంతోషమే. నాచేత్తనైనంతచేసి మహాత్ముఁడగు శ్రీరామునకు నామిత్రుఁడగు దశరథునకు నా యనివార్యపరాక్రమముచే సంతోషము గలిగింతును.

ఉ. పోకుర పోకు నిల్వు నిలు ♦ పోఁగల వెం దిఁక బంక్తికంఠ నిఁ
దీకొని విక్రమంబుఁ జొలఁ♦దిఁ సమకూర్తు రణాతిథేయముఁ
జోక గ్రహింపుమీ కనుమి ♦ శూరత నిన్నె రథంబునుండి య
స్తోకజవంబునఁ ధరణిఁ ♦ ద్రోయుదు వృంతమునుండి పండనఁ. ౮౫౧

పోకుర = పోకుమురా. వ్యతిరేకప్రార్థనంబున సన్నాదు లనుప్రయుక్తంబులై నపుడు వు, రు, లు రావు. కావున పోకుర అనియే రూపము. త్రిప్పకుమన్న మాటమతము దీర్ఘములైన విరోధిపాఠములో చెప్పకుమన్న ఇత్యాదులు. వృంతము = తొడిమ.

తా. నీ వేమిచేయఁగల వందువా? పోకు పోకు. నిలువుము. రావణా! నేనేమి చేయఁగలనో చెప్పెదను. నీవు పోఁజూచినను నాకంటఁబడి నీవెందుఁ బోఁగలవు? ఎదిరించి నాశక్తికొలఁది నీకు నుత్సాహముతో యుద్ధభిక్ష పెట్టెదను. దానిని గ్రహింపుము. నాశౌర్యము చూడుము. తొడిమనుండి పండును నేలరాల్చినట్లు నిన్ను రథమునుండి మిక్కిలి వేగముతో నేలఁబడఁగొట్టెదను. జటాయువు నిన్నుఁ జంపెద ననలేదు. పౌరుషమునకైన సనత్యమాడినవాఁడు కాఁడు. చెప్పినంత చేసెను. ఇది దాసలక్షణము.

—♦ ౫౧–వ సర్గము. జటాయు రావణుల యుద్ధము ♦—

చ. అది విని పంక్తికంఠుఁడు దు♦రాగ్రహరోషవశాత్కృఁ డౌచు ని
ర్వదికనుల న్నిణుంగురులు ♦ రాల జటాయువుఁ దాఁకెఁ దాఁకినఁ
జదల మహోప్రవాతధుత♦సారఘనాఘనయుగ్మ భంగిగఁ
ఛదయుతమాల్యవంతములు♦చందమునం గనుపట్టి రిద్దఱుఁ. ౮౫౨

దురాగ్రహ = చెడ్డపట్టుదల. వీనికిఁటులైన హేతునిఁజేయువలయు నను పట్టుదల

రోషము=కోపము, వీనికి-వశ = స్వాధీనపడిన, ఆత్మ్నుఁడు = మనస్సుగలవాఁడు, చదలఁ = ఆకాశమందు, మహాప్రవాత = గొప్పవాయువుచేత, ధుత = ఎగురఁగొట్టఁబడిన, సార = బలిష్ఠమైన, ఘనాఘనయుగ్మము = రెండు మేఘముల, భంగిఁ = వలె, ఛదయుత = తొక్కలతోఁగూడిన, మాల్యవంతముల = మాల్యవంత మను పేరుగల.

తా. ఆమాటలు విని దశకంఠుఁడు వీని నెట్టులైన హతునిఁ జేయువలయునను పట్టుదలతో కోపించినవాఁడై యిరువదికన్నులనుండి నిప్పులమిణుఁగురులు రాలఁగా జటాయువును దాఁకెను. అట్లు వారిద్దఱు నొకరి నొక రెదిరించుట పెద్దగాలిచేఁ జిమ్మఁబడిన మేఘములు రెండొకచానినొకటి దగిలినట్లును తొక్కలు గల రెండు మాల్యవంతములు డీకొనినట్లు లుండెను.

ఇరువురు సమానబలవేగములు గలవారై యుండిరని భావము.

ఇంతకుముందు గోదావరీసమీపమున నొకమాల్యవంతము చెప్పఁబడెను. కిష్కింధా సమీపమున నొక మాల్యవంతము చెప్పఁబడును. ఈ రెండు పర్వతములఁ గవి యుద్దేశించెనని తోఁపదు. ఒక్కమాల్యవంతమునే మనస్సునం దుంచుకొని సమానత్వమును జెప్పుటకై యట్టిదే మఱియొకటి యనుటకై పేరు చెప్పెనని తోఁచెడిని.

రథము గుట్టలకుఁ గ్రిందివైపు వారి పర్ణశాల. అక్కడికి జటాయువృత్తి మించు మించు మైలులోఁగా నుండును. అక్కడ యుద్ధము ప్రారంభము చేసి యక్కడికి రమారమి ౫-౬ మైళ్ళ దూరమునఁ గల దుమ్ముగూడెమునొద్ద నున్న జటాయువుగుట్టవఱకు యుద్ధము చేయుచుఁ దఱుముకొని వచ్చి నీ పర్వతమునొద్ద తొక్కలు ఖండింపఁబడి పడిపోయెను.

ఉ. వారికి నద్భుతాహవము ♦ వర్తిలు చుండఁగఁ బంక్తికంఠుఁడున్
ఘోరనిశాత బాణములు ♦ కుప్పనఁగూరలు గృధ్రరాజుపై
వారక వృష్టిగాఁ గురియ ♦ వాని జటాయువు చండతుండళా
తోరుసనఖాగ్రపాళులను ♦ నుర్వరఁ గూలిచి వేర్చి తీవ్రతన్. ౮౫౩

అద్భుతాహవము = ఆశ్చర్యకరమైన యుద్ధము, ఘోర నిశాత బాణములు = భయంకరములైన వాఁడిగల బాణములు, కుప్పనఁగూరలు = కుప్పలుకుప్పలుగా, వృష్టిగాఁ = వర్షమువలె, చండ = తీక్ష్ణమైన, తుండ = ముక్కుతోను, శాత = పదునైన, ఊరు = గొప్పవైన, నఖాగ్ర = గోళ్ళకొనలయొక్క, పాళులను = వరుసలచేతను-ప్రదేశముల చేతను, ఉర్వరఁ = భూమియందు.

తా. ఆ యిరువురకు నాశ్చర్యకరమైన యుద్ధము జరుగుచుండఁగా రావణుఁడు జటాయువుమీఁదఁ గుప్పలు కుప్పలుగా వర్షమువలె వెఱపు పుట్టించు పదును

గల బాణములను నడ్డములేక ప్రయోగింపఁగాఁ జటాయువు వానినెల్ల దన ముక్కు తోను గోళ్ళతోను నేలఁ బడఁగొట్టి విజృంభించెను.

ఉ. దానవుగాత్ర మెల్ల వ్రణి ♦ తంబుగ గోళ్ళను గాళ్ళ గీఱి యెం
తే నొగు లొందఁజేయు నసు ♦ రేశ్వరుఁడుఁ యమధండతుల్యతా
మానితఘోరశాతదశ ♦ మార్గణముల్ గుతిగా జటాయువా!
వీనను జచ్చి తీ వనుచు ♦ వే వయిచెం దెగ నిండఁ దీయుచున్. ౪౫౫

వ్రణితంబుగన్ = పుండువలె నగునట్లు, నొగులు = బాధ, యమదండ తుల్యతా = యమ దండముతోడి సమానత్వముచే, మానిత = గౌరవింపఁ దగిన ఘోరశాతదశమార్గణముల్ = భయంకరములై పదునైన పదిబాణములను, వీనను = వీనిచే, వే = త్వరగా, తెగ = అల్లెత్రాడు, నిండన్ = ఆకర్ణాంతము, తీయుచున్ = లాగుచు.

తా. రావణుని దేహమంతయు పుండువలె నగునట్లు జటాయువు గోళ్ళను గాళ్ళను చీల్చి మిగుల బాధ కలిగింపఁగా రావణాసురుఁడు వీనితోఁ జచ్చితివిరా జటాయూ యని పదునైన బాణములు నల్లెత్రాటికిఁ గూర్చి చెవికొనవఱకు లాగి గుఱిచూచి వైచెను.

వీనన్ = అది యిది యెది యనువానికిఁ దృతీయాసప్త మ్యేకవచనములందు దాన దీన దేన ననియు, వాని బహువచనములందు వాన వీన వేన ననియు రూపంబులు. ప్రౌ. వ్యా. శబ్ద ౬౨ సూ.

ఉ. వానికి నీడఁబోక సుర ♦ వైరిరథస్థ సభాప్పలోచనన్
జానకిఁ జూచి వైచివయి ♦ సాహసికత్వము దోఁప దూఁకి ము
క్తానిచయాన్వితంబు శిత ♦ కాండసమన్విత మైనచాపమున్
దా నిరుతుంటలై పడఁ బ ♦ తంగకులాగ్రణి ద్రుంచి వైచినన్. ౪౫౬

ఈడఁబోక = వెనుదీయక, సురవైరి రథస్థన్ = రావణుని తేరిమీఁద నుండు దానిని, సభాప్పలోచనన్ = కన్నీళ్ళతోఁగూడిన కన్నులుగలదానిని, ముక్తా నిచయాన్వితంబు = ముత్యాల సమూహములచేఁ గూడినది. శిత కాండ సమన్వి తమున్ = పదునైనబాణములతోఁ గూడినదానిని, ఇరుతుంటలై = రెండు తునుకలై, పతంగకులాగ్రణి = పక్షిజాతులందు శ్రేష్ఠుఁడగువాఁడు.

తా. ఆ బాణములకు వెనుదీయక రావణుతేరిపైఁ గన్నీరు కార్చుచున్న జానకిని జూచి మనస్సు తపింప సాహసించి రావణుమీఁద దూఁకి ముత్యాలసరులు వ్రేలఁగట్టినట్టియు ప్రయోగింప బాణములను సంధించియున్నట్టియు వింటిని రెండు తునుకలుగా జటాయువు విఱిచెను.

ఉ. వే ఱొకవిల్లు పుచ్చికొని ♦ విక్రమవంతుఁడు రావణాసుఁ
డాఁటనికీక్ష బాణనిచ ♦ యాధికవృష్టిని ముంప గూఁట నో

టాటోపపక్షి యో యన జటాయువు కొండొక సేపు చిక్కియుక్
మీటినపక్ష వేగమున ♦ మీటి శరంబులు విల్లు ద్రుంచుచున్. ౪౫౬

ఆజినికిన్కన్ = శమింపని కోపముచే, బాణనిచయాధిక వృష్టిని = బాణ సమూహముల పెద్దవర్షమును, గూటన్ = గూటియందు, ఓటాటిన = నిస్సత్త్వమైన, పక్షి యో యనన్ = బాణముల నడుమఁ జిక్కిన జటాయువు గూటియందుఁ జిక్కిన పక్షివలె నుండెనని భావము. కొండొక సేపు = కొంచెము కాలము, పక్ష వేగమునన్ = తెక్కలవేగముచే,

తా. పరాక్రమశాలి రావణుఁడు మఱియొక విల్లు దీసికొని శమింపని కోపముతో బాణవర్షమున జటాయువును ముంపఁగా నా బాణముల మధ్యమున గూటియందుఁ జిక్కి కదలమెదలని పక్షివలెఁ గొంచెముసేపుండి యావల తెక్కల వేగముచే వానినెల్లఁ దెదరఁగొట్టి బాణములను వింటిని ద్రుంచివైచెను.

సీ. సురవైరిఘనశరా♦వరమువక్షాహతిఁ, దుత్తుమురై నేలఁ దొరఁగఁ జేసి
కాంచనోరశ్ఛదో♦దంచితదివ్యసి, శాచాస్యఖరముల ♦ క్షమను గూల్చి
కామగంబు త్రివేణు♦కలితంబు పావకా,ర్చిష్మక మహారథము ధ♦రిత్రి డొల్చి
చంద్రసన్నిభసిత ♦ చ్ఛత్రంబు సగ్రహి, సవ్యజనంబుగఁ ♦ జదును సేసి
తే. ముక్కునను సూతుతల పట్టి♦నొక్కి త్రుంప
భగ్నచాపుండు హతయంత ♦ పతితతార్క్ష్యఁ
డగుచు ధారిణిఁ ద్రెళ్లె ను♦దారనేత
యంకమున బిగ్గ గ్రహియించి ♦ యవనిసుతను. ౪౫౭

శరావరము = కవచము, పతత్రిహతిన్ = తెక్కల దెబ్బచే, తుత్తుమురు = తుమురు + తుమురు = తుత్తుమురు = మిక్కిలి తుమ్ముర్లై, తొరఁగఁజేసి = పడునట్లు చేసి, కాంచన + ఉరశ్ఛద = బంగారుకవచముచేత, ఉదంచిత = బాగుగఁ బ్రకాశింపఁజేయఁబడినవియు, దివ్య = శ్రేష్ఠములయినవియు, పిశాచ + ఆస్యఖర ములన్ = పిశాచముఖముగల కంచరగాడిదలను, మగగాడిదలకు ఆడు గుఱ్ఱము లకుఁ బుట్టినవి కంచరగాడిదలు. క్షమను = భూమిపై, కామగము = కోరినట్లు పోవునది, త్రివేణుకలితంబు = మూఁడువెదుళ్లనొగతోఁ గూడినట్టిది, పావక + అర్చిష్మము = అగ్నివంటి కాంతిగలది, డొల్చి = త్రోసి, సితచ్ఛత్రంబు = తెల్లగొడుగు, సగ్రాహిగన్ = దానిని బట్టుకొనువారితోడ, సవ్యజనంబుగన్ = చామరముతోడ, చదును జేసి = నేలతో సమముగాఁ జేసి, సూతు = సారథియొక్క, హతయంత = చంపఁబడిన సారథిగలవాఁడు, పతితతార్క్ష్యుఁడు = పడఁగొట్టఁబడిన గుఱ్ఱములు గలవాఁడు, అంకమునన్ = తొడయందు.

తా. అంతతోఁబోక జటాయువు రావణాసురుని గొప్పకవచమును తెక్కల దెబ్బలచే మిక్కిలి పొడిపొడియై నేలఁబడఁజేసి బంగారుకవచములచేఁ బ్రకాశించు

పిశాచముఖములు గల కంచరగాడిదల నేలఁ బడఁడన్ని కోరినటు పోవు నదియు నగ్నివలెఁ బ్రకాశించునదియు నగు మూఁడువెదుళ్ళకొఁగ గలదియు నగు రథమును నేలఁబడఁ జేసి చంద్రునివంటి తెల్లగొడుగును దానిని బట్టుకొనువారి తోడను, చామరముతోడను, నేల నగుముచేసి సారథి శిరస్సును ముక్కుతో నొక్కి త్రుంపఁగా-విల్లు విఱిగినవాఁడు సారథి చచ్చినవాఁడు గుఱ్ఱములు నేలఁబడిన వాఁడు నగుచు రావణుఁడు సీతాదేవిని రొండిపై గట్టిగఁ బట్టుకొని నేలమీఁదఁ బడెను.

ఆ. భగ్నచాపుఁ డగుచు ♦ భగ్నవాహనుఁ డయి, నేలఁ ద్రెళ్లినట్టి ♦ నిర్జరారిఁ
గాంచి భూతకోటి ♦ ఖగరాజు మెచ్చెను, మేలు మేలటంచు ♦ మేలినుతుల.

తా. విఱిగిన విల్లు విఱిగినతేరు గలవాఁడై నేలమీఁదఁబడిన రావణునిఁ జూచి భూతమ్ములన్నియు జటాయువును మేలుమేలని స్తోత్రము చేసెను.

కం. ముదుకం డగుటను బడలిన, విదితబలుఁ గృధ్రరాజు ♦ వీక్షించి మహా
మదమున మింటికిఁ నెగసెను, మదిరాయతనేత్రతోడ ♦ మనుజాశనుఁడున్. ౫౫౯

తా. ముసలివాఁ డగుటచే బడలిక చెందిన మహాబలుని జటాయువును జూచి యిఁక వీఁడు నన్నేమియుఁ జేయఁజాలఁడని సంతోషించి సీతతోడ రాక్షసుఁ డాకాశమున కెగసెను.

ఉ. పోవుచు నున్నయాయసుర♦పుంగవుఁ గాంచి జటాయు పంతఁ దెం
పావహిలంగ నడ్డ మయి ♦ యాతనితో ననువజ్రతుల్యబా
ణావలిదీపితుం డయిన ♦ యారఘునాయకుదేవి నీవు గొం
పోవుట రాక్షసాన్వయము ♦ మూలముతోఁ జెడిపోక కే చుమీ. ౫౬౦

వజ్రతుల్యబాణావలిదీపితుండు = వజ్రముతో సమానమైన బాణసమూహముచే ప్రకాశించువాఁడు.

తా. ఇట్లుగిరిపోవుచున్న రాక్షసుని జూచి చాల బడలినవాఁడయ్యు జటాయువు తెంపుజేసి వానికడ్డమయి యిట్లనియె: ఓరీ! వజ్రసమానములైన బాణములు గల రామచంద్రునిభార్యను నీవు తీసికొనిపోవుట రాక్షసవంశము సమూలము నాశమై పోవుటకే సుమా.

—♦ రావణుని జటాయువు పరుషోక్తు లాడుట ♦—

కం. మిత్రులతో బంధులతోఁ, బుత్రులతో సచివసైన్య ♦ పూగంబులతోఁ
బౌత్రులతో గరళంబుఁ బ,విత్రం బని త్రాగెదే వి ♦ వేకవిహీనా. ౫౬౧

సచివ, సైన్య, పూగంబులతోఁ = మంత్రులయు సేనలయు సమూహములతో, గరళంబు = విషము, పవిత్రంబని = మంచినీళ్లని. 'దధికలశగోమయాంబుషు కుశతామ్ర బ్రహ్మనూత్రమంత్రేషు హేమ్న్య శ్చైవ పవిత్రం' అని నా॥స్మృ॥

తా. స్నేహితులతోఁ, బుట్టాలతోఁ, గొడుకులతో, మంత్రులతో, సేనా

సమూహములో, మనుమలతో, వివేకహీనుఁడా విషమును మంచినీళ్ళని త్రాగెదవా? ఇందఱితోడ విషమత్రాగుట యెట్టిదో సీతను నీవు హరించి కొనిపోవుట యట్టిదని భావము.

క. రాఁగలఫలముం దమమది,లోఁ గానఁగ లేక బుద్ధిలోపమున జడుల్
రేగి యకార్యం బొనరిచి, తోఁగుదురు విపత్తునందుఁదుది నీకరణిన్. ౫౬-౭

తా. బుద్ధిలేనిజను లీకార్యముచేసిన నీఫలముగలుగునే యను నాలోచన లేక నీవలెఁ జేయురానిపనిచేసి కడపట నాపదలందు మునుఁగుదురు.

క. కాలుఁడు పాశము నీమెడఁ, బోలం బిగియింప నెందుఁబోయిన నీకే
లీల మృతి దప్పు మీనము, గాలం బెరతోడ మ్రింగుగతి నైతివిరా. ౫౬-౩

తా. యముఁడు నీమెడకు పాశము దగిలించి బాగుగ బిగియించెను. కావున నీ వెందుఁబోయినను నీకుఁ జావేల తప్పును? చేప గాలముతోడ నెరను మ్రింగినట్లు నైతివి.

చ. అలవి యెఱుంగనేర్చి మహితాత్ములతోఁ బగఁగొంటి, వారు నీ
కలఁతలు గారు, నీ విటు నిజాశ్రమవాసిని సంగ్రహించుటన్
బలితపుఁగోప మెత్తి సహబాంధవుగాఁగ రణంబులో నినుం
బొలియుఁగఁ జేయువారు, చెడిపోకుము పోకుము రోరి రావణా. ౫౬-౪

అలవి = కొలఁది, నీకు = నీకంటె, అలఁతలు = తక్కువవారు. నిజాశ్రమవాసిని = తమయాశ్రమమందున్నదానిని.

తా. రావణా! వారి బలపరాక్రమములపరిమాణము తెలియక నీవు వారితో విరోధించితివి. వారు నీకంటెఁ దక్కువవారు గారు. నీ వీ ప్రకారము తమయాశ్రయమందున్నదానిని హరించుటచే, వారు మిగులఁగోపించి నిన్ను బంధువులతోడ యుద్ధమందుఁ జంపుదురు. చెడిపోకుము. పరువెత్తిపోకుము. నిలునిలుము.

క. భీరుత్వంబున నీకర,ఖోరువు హరియించి కోఁచ యతికెద విది లో
నారయ జగంబు దిట్టఁడి,చోరునికర్మంబు గాక శూరునివిధమే. ౫౬-౫

భీరుత్వంబునన్ = పిఱికితనముచే, కరభోరువున్ = స్త్రీని, కరభ + ఊరువున్ = కరభమువంటి తొడలుగలదానిని, కరభము = మణికట్టుమొదలు చిటికెనవ్రేలిమొదలుదాఁకఁ గల చేతి వెలుపలిచోటు, కోఁచ = పిఱికి.

తా. ఓరీ పిఱికీ! ఈ యాఁడుదానిని హరియించి ప్రాణభయమునఁ బరువెత్తుచున్నావే. ఇది లోకమునిందించు దొంగపనియే కాని శూరునివిధమా?

క. శూరుఁడ వేనియు నిలువుము,రా రావణ మూర్ఖ మొండు రణమున నీవున్
గూరెదవు పెద్దనిద్దుర, నారాముని చేత నీదు ననుజునిపోల్కిన్. ౫౬-౬

పెద్దనిద్దుర = మరణము.

నీవు శూరుఁడవైతివేని కొంచెముసేపు విలుము, రామునిచే నీ తమ్ముఁడు చచ్చినట్లు నీవును యుద్ధమునఁ జావఁగలవు.

క. మరణం బాసన్నంబై, పొరసిన స్వవినాశమునకుఁ ♦ బూనరుచు నఘమ్ముం
బురుషుం డట్టియకార్యము, దురుసున నీవిపుడు సేయుఁ ♦ దొడఁగితి వనురా.

ఆసన్నము = దాపు, సమీపించినది.

తా. తనకు మరణకాలము సమీపించినపుడు తననాశమునకై పురుషుఁ డెట్టి పాపకార్యమును జేయునో యటువంటి చేయరానిపనిని నీవు దుష్టతనముచేఁ జేయఁబూనితివి. కావున నీకుఁ జావు సిద్ధము.

క. పాపానుబంధకార్యం, బేపురుషుఁడు లోక మిల్ల ♦ నేలెడువాఁడే
నాపరమేష్ఠియు యేనియుఁ, బాపాత్మా! చేయఁ బూను ♦ ప్రాభవ మఱిగన్?

పాపానుబంధకార్యము = పాపసంబంధముగలపని, పరమేష్ఠి = బ్రహ్మదేవుఁడు, పరమే = ఉత్కృష్టే పదే బ్రహ్మలోకాఖ్యే తిష్ఠతీతి - పరమేష్ఠి = ఉత్కృష్ట స్థానమందుండువాఁడు, ప్రాభవము = ప్రభుత్వము.

తా. ఏపురుషుఁడైనను అనఁగా లోకమునంతయు నేలెడి రాజయినను లోకములను సృష్టించు నాబ్రహ్మదేవుఁడే యైనను తనప్రభుత్వము నశించునట్లు పాపి యెవఁడురా నీవలెఁ బాపసంబంధముగల కార్యము చేయును. నీవు చేసితివి కావున నీవు నాశముకాఁగలవు. బ్రహ్మదేవుఁడైనను పాపకార్యముచేసెనేని చెడుచుండఁగా నీవనఁగా నెంతమాత్రము.

చ. అని హితనీతివాక్యములు ♦ నాడి జవంబున వ్రాలి వీఁపుపైఁ
దన నఖపాళి నాతని వి♦దారితగాత్రునిఁ జేసి వేగముం
బూనుఁగుపడంగఁ జేసె మద♦ముం గొని రేఁగ గజంబు మూపటిఁ
డనుపమితాంకుశంబున ర♦యంబునఁ దాఁ గుదియించుకైవడిన్. ౪౬

జవంబునన్ = వేగముగ, విదారితగాత్రునిన్ = చీల్చఁబడిన దేహముగల వానిని, పూనుఁగుపడంగన్ = క్రీఁగించునట్లు, రేఁగన్ = విజృంభింపఁగా, మూపటిఁడు = మూపటివాఁడు, అనుపమిత = అసమానమైన, అంకుశంబునన్ - కుదియించుకైవడిన్ = మరలునట్లు చేయు విధముగ; వీఁపుమీఁద వ్రాలినాఁ డనుటచే జటాయుమాట లలక్ష్యముచేసి ముందు పరువెత్తుచున్నాఁడని యేర్పడుచున్నది.

తా. ఈప్రకారము హితము నీతి యగుమాటలు చెప్పి జటాయువు వేగముగ వానివీఁపుపై వ్రాలి గోళ్లతో వానివీపును జీల్చి మూపటివాఁడు మదమున విజృంభించిపోవుచున్న యేనుఁగును అంకుశముపోటున మరలఁజేసినట్లు రావణుఁడు పోకుండఁజేసెను.

క. తన ఖరనఖరంబులచేఁ, దన ముఖవిశిఖమున దైత్య ♦ తలవెండ్రుకలన్
ఘనబలుఁడు మొఱుక దైత్యుఁడు, కినుకఁ బెదవిఁగొఱికొనుచు ♦ గిఱ్ఱునఁదిరిగెన్.

తా. తన వాడిగోళ్ళచేతను, బాణమువంటి ముక్కుచేతను, రావణుని తల వెండ్రుకలను, మహాబలుడగు జటాయువు పెఱుకఁగాఁ గోపముచే రావణుఁడు పెదవి కొఱుకుచు గిఱ్ఱున వెనుకకుఁ దిరిగెను.

క౧. తిరిగియు సవ్యాంకంబున, ధరణిసుతం బూదివి పాణి ♦ తలమున ప్రేసెఁ
గురువేగమున జటాయుని, నరుణుఁడు డది తప్పఁగొట్టి♦యభిముఖుఁ డగుచుఁ.

సవ్యాంకంబునఁ = ఎడమతొడమీఁద, పాణితలమునఁ = అఱచేతితో, అభిముఖుఁడు = ఎదురుముఖమైన వాఁడు.

తా. ఇట్లు వెనుకకుఁ దిరిగియు సీతను నెడమచేత రొండ్రిపై బిగఁబట్టి కుడి చేత జటాయువును గొట్టెను. ఆయన దానిని వేగముచేఁ దప్పించుకొని వాని కెదురు ముఖమై.

క౦. వామకరంబులు పదియును, భూమిపయిం దొరఁగఁ దుండ ♦ మునఁ జిమమఁ గర
స్తోమము వెంటనె పుట్ట వి,షామితదంష్ట్రాహి లోదవు♦నట్లులు పుట్టెఁ. ౮౭

వామకరంబులు = ఎడమచేతులు, దొరఁగఁ = పడునట్లు, తుండమునఁ = ముక్కుతో, చిదుమఁ = గిల్లివేయఁగా, కరస్తోమము = చేతులసమూహము, పుట్టఁ = పుట్టయందు, విషామితదంష్ట్రాహులు = విషము విశేషించిన కోరలు గల పాములు. ఇట్లనుటచే సాయుధములై చేతులుపుట్టినని యేర్పడు చున్నది.

తా. జటాయువు తనముక్కుచే సీతను బట్టుకొనియుండిన యెడమచేతులను బదింటిని ద్రుంపఁగా నవి పుట్టలోనుండి వెలువడు కోఱలతోడి పాములవలె మరలఁ బుట్టెను.

ఈ చేతులు పడిపోయినవీ మరల కఱచుకొనెనా, లేఁ వేఱేపుట్టినా, యివి కృత్రిమములా నైజములా, యను విచారము మఱియొకచోఁ జేయఁబడును.

ఇచట నొకటిమాత్రము గమనింపవలసియున్నది. ఎడమచేతులు దెగి క్రిందఁ బడియుండెనేని సీతయు నేలఁబడియుండవలెను. అట్లు పడలేదనియు వాఁడే నేల దించెననియు ౮౩ వ పద్యము వలనఁ దెలియుచున్నది.

ఉ. అంతటఁ బంక్తికంఠుఁడు దు ♦ రంతరుషానల దీప్తనేత్రుఁ డై
కాంతను వీడి ముష్టిపద ♦ ఘాతములం బతగాన్వయేంద్రు దు
ర్దాంతపరాక్రమం బడరఁ ♦ దాఁచిన నేచెను బోరు ఘోర మై
కొంతవడిఁ శకుంతపున ♦ కుం బలలాశన లోకభర్తకున్. ౮౩

దురంత = అంతములేని, రుషానల = రోషమనెడి యగ్నిహోత్రముచే, దీప్త = వెలుంగుచున్న, నేత్రుఁడై = కన్నులుగలవాఁడై, ముష్టి, పద, ఘాతములఁ = పిడికిళ్ళయొక్కయు, కాళ్ళయొక్కయు దెబ్బలచేత, పతగాన్వయేంద్రుఁ = పక్షివంశమున శ్రేష్ఠుఁడగు జటాయువును, దుర్దాంతపరాక్రమంబు = అంతములేని శౌర్యము, దాఁచినఁ = కొట్టఁగా, ఏచెను = పెరిఁగెను, కొంతవడిఁ = కొంత

కాలము, శకుంతవునకు = పక్షిరాజునకు, పలలాశనలోకభర్తకు = మాంసభక్షకులైన రాక్షసజనముల రాజునకు.

తా. ఆపిమ్మటఁ దన చేతులు చిదుముటచే మిక్కుటమైన రోషమున మండుచున్న కన్నులు గలవాఁడై రావణుఁడు సీతను పదలిపెట్టి పిడికిళ్ళచేతను పాదముల చేతను జటాయువును గొట్టఁగా నా పక్షిరాక్షసరాజులకు యుద్ధము ఘోరముగాఁ బెరిఁగెను.

—♦ రావణుఁడు జటాయువు తెక్కలు నఱుకుట. ♦—

కం. ఆయెడ శ్రీరామునకై, వ్యాయామము సేయు చున్న ♦ పతగేంద్రుని పా
దాయతపక్షంబులు కొ, క్షేయకమున ననుర నఱికె ♦ క్షితిపైఁ గూలన్. ౪౭౪

వ్యాయామము = దేహపరిశ్రమము. 'శరీరాయాసజనకం కర్మ వ్యాయామ ఉచ్యతే' యని వాగ్భటుఁడు. యుద్ధము- పాదాయతపక్షంబులు = కాళ్ళ పెద్దతెక్కలు, క్షేయకమునన్ = కత్తిచే.

తా. ఇట్లు ఘోరయుద్ధము జరుగుచుండుసమయంబున రావణుఁడు కత్తిచే జటాయువు కాళ్ళను, తెక్కలను, నేలపైఁ బడ నఱికెను.

కం. నఱికిన నేలన్ వ్రాలుచుఁ, గొఱకొఱ మని కుత్తుకందుఁ ♦ గుట్టుసు ఱుండన్
బిఱు మఱికిన జటాయువునకుఁ, దెఱువ స్వబంధునకుఁ బోలె ♦ దీనత నేడ్చెన్. ౪౭౫

కుట్టుసురు-కుఱు + ఉసురు=కొంచెము ప్రాణము. కుఱు, చిఱు, కడు, నడు, నిడు శబ్దంబుల ఱడ లకచ్చుపరంబైనపుడు ద్విగుక్తటకారంబగు. సు. వ్యా, సంధి 3౯. పిఱుము + అఱిన = పరుషభావము క్షీయించిన, తెఱువ = స్త్రీ, సీత.

తా. ఇట్లు రావణుఁడు నఱుకఁగా నేలఁబడి కుత్తుకలోఁ గొంచె మూపిరి కొఱకొఱ యని ధ్వనికలుగుచుండ, పారుష్యముచెడిన జటాయువునుజూచి సీతాదేవి తననిమిత్తముగ నాయనకుఁ గలిగిన విపత్తునకై మిక్కిలి దుఃఖించి యేడ్చెను.

తే. కాలజీమూతనిభుఁ డయి ♦ నేలఁబడిన, పాండురోరస్కుఁడగు రావణుండు శాంత
దావదహనునిమాడ్కిని ♦ ధరణికన్య, రాఘవాశ్రమనికటోర్వి ♦ వ్రాలియున్న.

కాలజీమూతనిభుఁడు = నల్లనిమేఘముతోసమానుఁడు, పాండురోరస్కుఁడు = తెల్లని యొమ్ముగలవానిని, శాంతదావదహనునిమాడ్కిని = చల్లాఱిన కాఱుచిచ్చు వంటివానిని, రాఘవాశ్రమనికటోర్వి = రాముని యాశ్రమమునకు సమీప ప్రదేశమందు.

తా. నల్లని మేఘము వంటివాఁడును, దెల్లని యొమ్ముగలవాఁడును నై నేలఁబడియున్న జటాయువును రావణుఁడు చూచెను. సీతాదేవియును జల్లాఱిన కాఱుచిచ్చువలె నై రామాశ్రమమునకు సమీపమందే పడినట్టి-జటాయువును.

—♦ ౫౩-వ సర్గము. సీత రామలక్ష్మణులఁగూర్చి యాక్రోశించుట. ♦—

ఉ. కంఠగతాయు నాశకును♦ కాంతునిఁ గాఁగిటఁ గ్రుచ్చి యా పికీ
కంఠ భృశార్తి బాష్పములు ♦ కాల్వలు గట్టఁగ నేడ్చి నిట్లు, ని
ష్కుంఠత సౌఖ్యదుఃఖములఁ ♦ జూపు శరీరజలక్షణంబు లు
త్కంఠ దొలంగఁ బింగళప ♦ త్రిముఖాండజకంఠరావముల్. ౮౨౨

కంఠగతాయుఁ = కంఠమునం దూపిరిగలవానిని, శకునకాంతుని = పక్షీ రాజును, పికీకంఠి = ఆఁడుకోవెల కంఠస్వరమువంటి స్వరముగలది. భృశార్తిఁ = మిగుల దుఃఖముచే, నిష్కుంఠత = కొఱతలేకుండ, శరీరజలక్షణంబులు = శరీరము నందుఁబుట్టిన కన్ను లదరుట, భుజము లదరుట, తొడ లదరుట, లోనగుగుర్తులు. ఉత్కంఠ = తహతహపాటు, పింగళపత్త్రి = పింగళపక్షి, ముఖ = మొదలుగాఁ గల, అండజ = పక్షుల, కంఠరావముల్ = కంఠధ్వనులు.

తా. ప్రాణములు వెడలిపోవుటకై స్వస్థానములు విడిచి కంఠముదాఁక వచ్చిన యాపక్షిరాజు జటాయువును జూచి సీతాదేవి మిగులఁ బరితాపముచే కన్నీళ్లు కాల్వలుపాఱ నిట్లు లేడ్చెను. దేహమునందుఁ బుట్టిన లక్షణములు – వెలుపల పైఁడికంటి మొదలగు పక్షులకూఁతలు రాఁగలసుఖదుఃఖములను సంపూర్ణముగాఁ దెలుపును.

కావున రామచంద్రా! నాకుఁ గలిగినకష్టము దెలుప నీకు నెడమకన్ను, ఎడమభుజము అదరియుండునుగదా. పక్షులలో పాల గరుడ భరద్వాజములు దప్పఁ దక్కినవి కుడినుండి యెడమకుఁ బరువెత్తియుండునుగదా. ఈయపశకునముల వలననే నాకేదియో కీడుకలిగియుండును అని నీవూహించి త్వరగా రావచ్చును.

ఉ. ఈమృగపక్షిసంతతియు ♦ నిప్పుడు పాతెడి నిన్నుఁ గూర్చి యే
మామకదుర్దశం దెలుప ♦ త్కౌశధవ నీవిపుడే నెఱుంగ వా
రామ! భవత్సతీగతప ♦ రాభవ మింతకు నీ వెఱుంగఁగా
లేమిని నాదు దుష్కృతము ♦ లేశముగా దని నిశ్చయించితిన్. ౮౨౨

ఈమృగపక్షిసంతతి = ఈమృగములయు పక్షులయు గుంపులు, మామక దుర్దశన్ = నాకష్టదశను, భవత్సతీగతపరాభవము = నీభార్యకు సంభవించిన యవమానము, ఇంతకున్ = ఇప్పటివఱకు, జటాయువువలన నింతయాలస్యము జరిగినను.

తా. రామచంద్రా! నీ దేహమునందును నీవున్నచోట మృగపక్ష్యాదుల వలనను దోఁచునపశకునములే కాక యిచ్చట నుండుమృగములు, పక్షులుకూడ నీకడకు గుంపులుగుంపులుగా వచ్చుచున్నవి. వీనిని జూచియైన నాకుఁ గలిగిన కష్టస్థితి తెలిసికొనియుండవచ్చును. ఇంతవఱకు నీ భార్యకుఁ గలిగిన యవమానము

నీకుఁ దెలియకుండుటచే నేను మహాపాప మేదియో చేసితి నని నిశ్చయించితిని. అల్పపాపమైనయెడల నింతవఱకు ననుభవించినదానితో సమసిపోయియుండును. నీ విచ్చటికైన వచ్చి యెదిగియుందువు.

కం. నన్నుం గావఁగఁ బూనుట, ని స్నీచునిచేత మడసె ♦ నీ పుణ్య ధనుం
డి స్నీడోద్భవుఁ డౌరా, మన్నిర్ఋతి యదేల యితని ♦ మనఁగా నిచ్చున్. ౮౭

నీడోద్భవుఁడు = పక్షి, జటాయువు-మత్ + నిర్ఋతి = నాపాలిటి పెద్దమ్మ, దాత్యాగ్యము-మనఁగానిచ్చున్ = బ్రతుకనిచ్చును.

తా. నా పాపము గొప్పదనుటకు నావార్త నీకుఁ దెలియకపోవుట యొకటే కాదు కారణము. నన్ను రక్షించుటకుఁ బ్రయత్నించిన యీ పుణ్యధనుఁడు జటాయువు ఈ నీచునిచేఁ జచ్చెను. నాపాపము గొప్పదిగాకున్న నీయున జయించియే యుండును గాని నాపాలి పెద్దమ్మ నావంటిపాపాత్ములకి సాహాయ్యము చేయఁ బూనిన యీయున నేల బ్రతుకనిచ్చును ? మహాపాపాత్ములకు సాహాయ్యము చేయఁ బూనిన వారికిని నా పాపాత్ములపాపము వారా సాహాయ్యము చేయకుండునట్లు బాధించును.

తా. రామా ! కావఁగ రమ్ము లక్ష్మణ ! వెగ ♦ రక్షింపుమా తండ్రి ! సు
త్రామద్వేషి హరించి వే యరిగెడిఁ ♦ భూత్రీభవ న న్నటం
చీ ముండ్కిఁ బినువాఁడుగాక రఘునం ♦ శేశుల్ సమీపక్షితిఁ
దా ముంటల్ లభియించెనేనియు మదా ♦ ర్తధ్వాన మం చేడ్వఁగఁ. ౮౮

సుత్రామద్వేషి=ఇంద్రవిరోధి, భూత్రీభవ = భూపుత్రిని, సమీపక్షితిఁ = దగ్గఱిప్రదేశమున, మదార్తధ్వానము = నాయేడుపుధ్వని.

తా. రామా ! నేను సీతను. భూమిపుత్రిని. నన్నీరాక్షసుఁడు పట్టుకొని పోవుచున్నాఁడు. రక్షింపరమ్ము. తండ్రీ ! లక్ష్మణా ! త్వరగా రమ్ము. అని యీ ప్రకారము సీతాదేవి రామలక్ష్మణులు సమీపమం దుండిరేని విని వత్తురుగాక యని యేడ్చెను.

మారీచుఁడు, 'హా లక్ష్మణా! సీతా!' యని యఱచిన నాశబ్దమం దున్న వారికి వినవచ్చెనుగదా! సీతయేడ్పుధ్వని యింతకు ముంచెముముందే పోయిన లక్ష్మణునకైన నేల వినఁబడలేదు ? ఆకాశమునఁబోయిన రావణుఁ డేల వారికిఁ గాన రాలేదు ?

(i) గాడిదకూసిన వినవచ్చినంతదూరము చిలుక పలికిన వినరాదు. శంఖధ్వని వినవచ్చినంతదవ్వు వీణానాదము వినరాదు. కావున రాక్షసుని చావు కేక యెక్కడ ? సీతాదేవి కాకలీధ్వని యెక్కడ ! (ii) రావణుఁ డాకాశమున మాయామేఘములచాటునఁ బోయినవాఁడు. "సమీరదుద్దినసమాకులవి స్తృత మాయు గూఢుఁడై రావణుఁ డేగె" నని జటాయువు రామునకుఁ దెలిపెను.

౧౧౬౧-వ పద్యము. అకారణముగా సీతారావణులకు కానరాకపోరి. ఆకాశమున మేఘమండలమున నఱచిన మనుష్యులధ్వని నేలమీఁదివారి కెట్లు వినఁబడును? జటాయువు గ్రద్ద, గ్రద్దలకు దూరదృష్టిబలము గలదు. అందు నెత్తైన చెట్టుమీఁద నుండినది. కావున జటాయువు వినఁగలిగెను. చూడఁగలిగెను. (iii) ఆరబయలులో వినవచ్చినంతదూరము చెట్లలో ధ్వని వినరాదు. లక్ష్మణుఁడు దూరముపోయి నది చూచియే రావణుఁడు వచ్చెను. (iv) మారీచుఁడు రామచంద్రుని నుత్తరముగాఁ దీసికొనిపోయెను. రావణుఁడు దక్షిణముగాఁ బోయెను. కావున దూర మెక్కు-నుగాని తగ్గదు.

చ. కదుకొనిబామ్మవారి జడి ♦ కాఱి సమీపధరారుహంబు న
మ్మదవతి తీఁగెనాఁ బెనఁగ ♦ మానవభోజియు వీడు వీడు మం
చదలిచి జంకెన ల్వలికి ♦ యట్లు సతీమణి కేశపాశముల్
వదలక పట్టి యీడ్చె నమ ♦ వర్తి తనుఁ సిగఁ బట్టి యీడ్వఁగన్. ౪౪౧

కదుకొని = అతిశయించి, జడికాఱి = జడివానవలెఁ గాఱఁగా, సమీప ధరారుహంబు = దగ్గఱనున్న చెట్టును, జంకెనల్ = బెదరింపుమాటలు, కేశ పాశముల్ = వెండ్రుకలసమూహములు – 'పాశః పక్షేచ హస్తేచ కలాపార్థా॥ కచాత్పరే' – అమరకోశము. కచాత్పరే కచపర్యాయశబ్దాత్ పరతః ప్రయుజ్య మానాః పాశాదయ స్త్రయఃకలాపార్థా స్సమూహవాచకా భవంతి. కచశబ్ద పర్యాయములైనశబ్దములమీఁదఁ బ్రయోగింపఁబడిన పాశాదిశబ్దములు మూఁడు సమూహవాచకములు. గురు, బాల. కేశపాశమనఁగా కొప్పు అని యొకరు వ్రాసిరి గాని యది సరిగాదు. బహువచనప్రయోగము డానిని బాధించెడిని. ఒక స్త్రీకి రెండు మూఁడు కొప్పు లుండవుగదా. ఒకవేళ సీతాదేవి కొప్పుపెట్టుకొనియే యుండె నని తలఁచినను పొర్లాడుటలో నది నిలిచియుండునా? సమవర్తి=యముఁడు, సిగ = శిఖ – వెండ్రుకలు – పతివ్రతలతలవెండ్రుకలు పట్టుకొనువాఁడు తప్పక నాశమగు నని భావము. రావణుఁడు తన తలవెండ్రుకలు పట్టుకొనుటచేఁగదా వేదవతి నిన్ను నాశముచేసెద నని శపథముచేసెను. సీతాదేవి రావణుఁడు చచ్చువఱకుఁ దల వెండ్రుకలు ముడివైచినదికాదు. ఇట్టులేకదా ద్రౌపదియు దుశ్శాసనుఁడు తన తల వెండ్రుకలు పట్టుకొనె నని దుర్యోధనదుశ్శాసనులు చచ్చువఱకు తల ముడివేసి నదికాదు. "తడసిన యేకవస్త్రపరిధానముతోడ విముక్తకేశియై! తోడరుచు దుఃఖభారమున ద్రౌపది వోయె." –సభాపర్వము. ఈ సందర్భమున ద్రౌపదివాక్యం బులు స్మరింపఁదగినవి.

ఉ. నీవు సుభద్రకంఁటె గడునెయ్యము గారవముం దలిర్ప సం
భావనసేయు దిట్టి ననుఁ బంకజనేత్ర యొకండు రాజనూ

యావభృథంబునందు శుచియైపెనుపొందిన వేణి వట్టి యీ
యేవురు జూడఁగా సభకు నీడ్చెఁ గులాంగన లిట్టు లోర్వరే॥

సీ. ఈ వెండ్రుకలు పట్టి యీడ్చిన యాచేయి, దొలుతగాఁ బోరిలో దున్నసేను
తను వింతలింతలు దునియలై చెదరి రూ, పటీయున్నఁ గని యుడుకాఱుఁగాక
యలుపాలఁ బొనుపడునట్టి చిచ్చే యిది.''
యని కదా ద్రౌపది శ్రీకృష్ణునితోఁ జెప్పెను.

వేణీసంహారనాటక మీవిషయమును బోధించునదే. నిప్పుదాఁకి బ్రదుకవచ్చునుగాని పతివ్రతలవెండ్రుకలఁ బట్టువాఁడు వాఁడు సమూలముగ రావణ దుర్యోధనులవలె నాశమగును.

తా. విస్తరించి కన్నీళ్ళు జడివానవలెఁ గాఱుచుండ దాపునందున్న చెట్టును సీతాదేవి తీఁగవలెఁ బట్టుకొని పెనఁగులాడెను గాని రాక్షసుఁడు విడు విడు విడిచెదవా తన్నుదునా చంపుదునా యని బెదరింపుమాటలు పలికి యుదలించి యక్కడికి విడిచిరాకుండఁగాఁ దన్ను యముఁడు తలవెండ్రుకలు పట్టి లాగుచుండుటచేఁ దాను సీతాదేవి తలవెండ్రుకలు పట్టుకొని లాగెను. ఇచ్చట ఛాయావాదము సరి పడదు.

శా. రామా రామ రఘూత్తమా యని మహా ధ్వానంబు మై నేడ్వ నా
శ్యామారత్నశిరోజము ల్దిగిచె ర క్షోధీశుఁ డవ్వేళ దు
ర్దామధ్వాంతసమావృతం బయి యమ ర్యాదంబు నై యీజగ
త్స్తోమంబుల్ సచరాచరంబులు వగం దూలెన్ విషణ్ణంబులై. ౮౮

మహాధ్వానంబుమైఁ = గొప్పధ్వనితో, శిరోజములు = తలవెండ్రుకలు, దుర్దామ = అణఁపరాని, ధ్వాంత = చీఁకటిచే, సమావృతంబు = బాగుగ ఆవరింపఁబడినది, అమర్యాదంబు = కట్టుపాటు చెడినది. జగత్ + స్తోమంబుల్ = లోకసమూహములు, సచర + అచరంబులు = కదలునవి కదలనివి యగువానితోడ, విషణ్ణంబులై = దుఃఖించినవై, వగఁ = వ్యసనముచే, తూలెఁ = సోలెను.

తా. రామా రామా రఘురామా యని పెద్దయెలుఁగున నేడ్చుచుండఁగా వాఁడామెతలవెండ్రుకలను బట్టి యీడ్చెను. ఆసమయంబున జంగమస్థావరములలో లోకములు గాఢమైన చీఁకటిచే వ్యాపింపఁబడి స్వస్థావస్థ తప్పి వ్యసనముచే సోలెను. చీఁకట్లు క్రమ్మినఁగా శోకాంధకారమున మునిఁగి దిగ్భ్రమ పొందియుండెనని భావము.

ఉ. వీవఁడు మారుతుం డవుడు వెల్వలఁబాఱె దివాకరుండు రా
జీవబంధుఁ డో నెఱిఁగి సీతను రావణుఁ డీఁచు చుండుటల్
కావర మెక్కి, చక్కఁబడఁ గార్యము పొమ్మని, శోకమోదముల్
దీవబుద్ధి లుబ్ధించిరి స తీవ్రవ్యధ రావణుచేటు మాఱుచున్.

మారుతుఁడు = వాయువు, దివాకరుండు = సూర్యుఁడు, రాజీవభవుండు = బ్రహ్మ, పీచుచుండుటలో = బాధించుటలు, కావఁగ మెత్తి = పొగరుపట్టి, కార్యము = దేవతలకార్యము, రావణవధ. శోకమోదములో = శోకము సంతోషము, సీత బాధపడునని శోకము. రావణుఁడు చెడునని సంతోషము. క్రమాలంకారము.

తా. వాయువు విసరలేదు. సూర్యుఁడు వెలవెలఁ బోయెను. బ్రహ్మదేవుఁడు రావణుఁడు సీతను బాధించుట మనస్సునం దెఱిఁగి 'దేవకార్యము చక్కఁబడెను, రావణుఁడు చచ్చెను, నిశ్చయము.' అనెను. దేవతలు బుషులు సీతపడిబాధ చూచి దుఃఖించిరి. రావణునిచేలు చూచి సంతోషించిరి.

—♦ రావణుఁడు సీత నెత్తుకొని పరువెత్తుట. ♦—

కం. రామా రామా యనుచును, సామిత్రీ యనుచు నేడ్చు ♦ జనకతనూజన్
వ్యోమపథంబునఁ గొని యు, ద్దామజవంబునను బఱచె ♦ దశకంధరుఁడున్. ౧౮౧౪

తా. రామా రామా లక్ష్మణా యని యేడ్చుచుండు సీతా దేవిని నాకాశ మార్గమునఁ దీసికొని మిగుల శీఘ్రముగ రావణుఁడు పరువెత్తెను.

ఉ. నీరదదేహుఁడైన రజ ♦ నీచరు చెంగట స్వర్ణవర్ణ క్రొ
క్కారు మెఱుంగునాఁ బొలిచె ♦ గాలికిఁ బై నెగయఁ సతీమణీ
భూరిమయాంశుకాంచలము ♦ పూర్వసుధాశనలోకభర్తయున్
మారుతమిత్ర దీప్తగిరి ♦ మాడ్కి రహించెను జేటు దోఁపగన్. ౧౮౧౫

నీరదదేహుఁడు = మేఘమువలె నల్లని దేహము గలవాఁడు, చెంగటన్ = ప్రక్కన, స్వర్ణవర్ణ = బంగారుచాయగల దేహముగలది, క్రొక్కారు మెఱుంగునాఁ = తొలకరిమెఱుపో యన్నట్లు, సతీమణీ = పతివ్రతలలో శ్రేష్ఠురాలైన సీతా దేవియొక్క, భూరిమయ = బంగారుమయమైన, అంశుకాంచలము = చీరకొంగు, పూర్వసుధాశనలోకభర్త = పూర్వదేవతలగు రాక్షసుల సమూహమునకు రాజు, మారుతమిత్ర = అగ్నిహోత్రముచే, దీప్త = మండుచున్న, గిరిమాడ్కి = కొండవలె, చేటుదోఁపఁగన్ = కీడుసూచింపఁగా = మెఱుపుదీఁగ యుపమానముగాఁ జెప్పుటచే నవి యెట్లు క్షణకాలము మేఘమునొద్ద నుండునో యట్టులే యల్పకాలమే రావణునొద్ద సీతయుండు నని వస్తుధ్వని.

తా. నల్లనిమేఘమునంటి కాంతిగల రావణుప్రక్కన బంగారువన్నెగల సీతాదేవి తొలకరిమెఱుపువలెఁ బ్రకాశించెను. బంగారుమయమైన యామెపైటకొంగు గాలికి పైకెగసి రావణు కప్పటచూడఁగా కాలుచున్నకొండవలె నతఁడు కానవచ్చి యతఁ డట్టులే కాలఁగలఁడని రాఁగలకీడును సూచించెను.

కం. తరుణీమణి ధరియించిన, పరిమళభరితములు తామ్ర ♦ పంకజదళముల్
సురకాంత్రవనాయకుపై, మరుదాహతిఁ దొరఁగి ధరణి♦ మండలి డొల్లెన్. ౧౮౧౬

పరిమళభరితములు = సువాసనచేనిండినవి, తామ్రపంకజముల్ = ఎఱని

కమలములశోకులు, సురశత్రువనాయకుపై = దేవవిరోధులగు రాక్షసుల రాజుపై, మరుదాహతిన్ = గాలిదెబ్బలచే, తొరఁగి = పడి, డొల్లెన్ = రాలెను. దీనివలన రావణునైశ్వర్య మిట్టులే పడిపోవు నని వస్తుధ్వని.

కం. ఆకల్యాణిదుకూలం, బాకాశమునందు వెలిఁగె ♦ హాటకరుచి న
స్తోకాతపమున రవిశో,ణీకృతధారాధరంబు ♦ నెఱి చూపట్టన్. ౮౮౩

ఆకల్యాణిదుకూలము = మంగళకారిణియగు సీతాదేవి పచ్చనిపట్టువస్త్రము, హాటకరుచిన్ = బంగారుకాంతితో, అస్తోక = అధికమైన, ఆతపమున = ఎండచే. రవిశోణీకృత = సూర్యునిచే నెఱ్ఱగాఁజేయఁబడిన, ధారాధరంబు నెఱి = మేఘము వలె, చూపట్టన్ = కనఁబడఁగా - అస్తోకాతప మనుటచే నిది మధ్యాహ్నసమయ మని యేర్పడుచున్నది. మధ్యాహ్నసమయమున మేఘ మెఱ్ఱనగుట యశుభసూచకము.

తా. ఆ మంగళకారిణియగుసీత కట్టిన పచ్చని పట్టువస్త్రము ఆకాశమందు సూర్యుని కిరణములచే నెఱ్ఱనైన మేఘమువలెఁ గానవచ్చెను.

కం. ఆసురనాథాంకగ యగు, నాసుందరి సునసవక్త్రి ♦ మారాముఁడు తో
వాసింపమి భాసిల్లదు, వాసి దఱుగఁ దూఁడులేని ♦ వనజం బనఁగన్. ౮౮౪

ఆసురనాథాంకగ = రాక్షసనాయకుని రొండియందుండు సీతాదేవియొక్క, సునసవక్త్రిము = మంచినాసికగలముఖము, నాసికాశబ్ద ముపసర్గముసకుఁ బరమై నవుడు నసయగు. "ఉపసర్గాచ్చ" పాణిని, ౫-౪-౧౧౯, తోక్=తోడుగ. వాసింపమిన్ = లేమిచే, తూఁడు = తామరకాఁడ, వనజము = కమలము. దీనిచే సీతాఖన్నత విశేషించె నని సూచితము.

తా. రావణాసునితోడయందుండు నా సీతాదేవియొక్క చక్కనిముక్కుగలముఖము రాముఁడు చెంతలేనికారణమునఁ దామరకాఁడలేని కమలమువలెఁ బ్రకాశింపలేదు.

కం. సులలాటము కురులొంతము, సలలిత మవ్రణము ఫుల్ల ♦ సారససమ మా
జలజాక్షిమోము పొలిచెను, జలదంబును వ్రచ్చి తోఁచు ♦ చందురుఁ డనఁగన్.

సులలాటము = మంచినొసలుగలది, కురులొంతము = ముంగురులు గొనగాఁ గలది, సలలితము = అందమైనది, అవ్రణము = దోషములేనిది, ఫుల్లసారససమము = వికసించినకమలముతో సరియైనది, జలదంబును = మేఘమును, వ్రచ్చి = పగులఁ దీసికొనివచ్చి, తోఁచు = కానవచ్చు. ప్రతిచంద్రదర్శన ముత్పాతసూచకము.

తా. మంచినొసలు గలదియు, ముంగురులవలన వ్యాపించినదియు, నందమైనదియు, దోషరహితమైనదియు, వికసించినకమలముతో సమానమైనదియు నగు సీతాదేవిముఖము మేఘమును బగులఁదీసికొని వచ్చి కనఁబడు చంద్రునివలెఁ గానవచ్చెను.

చం. గలలితశుక్లదంతమును ♦ జంపకకుట్మలతుల్యనాసముక్
విలసితహాటకాభరణ♦విభ్రమముం బతదుత్పతత్పక్ష్మం
తలమును బక్వబింబఫల♦నవ్యతరోష్ఠము రావణాంకసం
కలితసతీముఖంబు దివిఁ♦గ్రాలె దినోదితచంద్రబింబమై. ౪౯౦

గలలితశుక్లదంతమును = అందమైన తెల్లనిదంతములు గలదియు, కాంబూల మభావమగుటచేఁ దెల్లగా నున్నవి. చంపకకుట్మల = సంపెగమొగ్గతో, తుల్య = సమానమైన, నాసముక్ = నాసికకలదియు, విలసిత = విశేషముగఁ బ్రకాశించు, హాటకాభరణ = బంగారుభూషణముల, విభ్రమము = విలాసముకలదియు, పతత్ + ఉత్పతత్ + సుముంతలమును = పడుచు పైకెగయుచు నుండు మంచివెండ్రుకలు గలదియు, పక్వబింబఫల = పండినదొండవండువలె, నవ్యతరోష్ఠము = మిగుల మనోహరమైన పెదవికలదియు, రావణాంకసంకలిత = రావణునితొడయందుండు, సతీ = సీతాదేవియొక్క, ముఖంబు = మోము, దినోదితచంద్రబింబమై = పగలుపుట్టిన చంద్రబింబమువలెఁ గాంతిహీనమై.

తా. అందమైన తెల్లనిదంతములు, సంపెగమొగ్గవంటి నాసిక, బంగారు సొమ్ముల విలాసము, వడుచు నెగురుచు నుండువెండ్రుకలు, దొండపండువంటి పెదవి గలిగి రావణాంకమున నుండుసీతాదేవిముఖంబు పగలుదయించిన చంద్రబింబమువలె నుండెను. సీతాదేవి సహజసౌందర్యము గలదయ్యును బొగ్గులోఁ బొదివిన మణివలె రావణునొద్ద నుండుటచే కాంతిహీనయై కానవచ్చెను.

కం. ఎంచఁగ నీలాంగాసురు, సంచునఁ గాంచనసువర్ణ♦యపసీసుత దా
గాంచనకాంచిక హరినీ,లాంచితయై నట్లు పొలిచె ♦ నంబరవీథిన్. ౪౯౧

నీలాంగాసురు = నల్లనిదేహముగల రాక్షసుని, కాంచనసువర్ణ = బంగారు, వంటి మంచివన్నెగలది, కాంచనకాంచిక = బంగారొడ్డాణము, హరినీలాంచిత = ఇంద్రనీలముతోఁ గూడినట్లు, ఇది వ్యతిరేకోక్తి. తెలుపుమీఁద నలుపునకాంతియొక్కవ. వెండితోడ నింద్రనీలము విశేషముగఁ బ్రకాశించును గాని వచ్చని బంగారుమీఁదఁ బ్రకాశింపదు. అంబరవీథి = ఆకాశమార్గము.

తా. నల్లనిదేహముగల రావణునొద్ద బంగారువన్నెగల సీత బంగారొడ్డాణము నీలమణితోఁ గూడినట్లు ప్రకాశింపదయ్యెను.

కం. భానురతప్తసువర్ణో, ద్భాసితభూషామనోజ్ఞ ♦ పంకజగౌర
శ్రీసీత మొగులుచెంగట, వాసించినమెఱుఁగు ఓలె ♦ వర్తిలుచుండెన్. ౪౯౨

భానుర = ప్రకాశించు, తప్తసువర్ణ = పుటము వేయఁబడిన బంగారుచే, ఉద్భాసిత = మిగులఁ బ్రకాశించు, భూషామనోజ్ఞ = ఆభరణములచే మనోహరమైనది, పంకజగౌరశ్రీ = కమలమువంటి గౌరకాంతిగల సీత.

తా. పుటము వేయఁబడిన బంగారుసొమ్ములచే నింపై కమలమువలె గౌర

కాంతిగల సీత రావణునొద్ద మేఘము చెంగటి మెఱుపువలె నుండెను. అనగా మెఱుపువలన మేఘమునకుఁ గాంతియే గాని మేఘమువలన మెఱుపునకు వచ్చు శోభ లేదనిభావము.

తే. పగడపుఁదీగెఁ బోలిన♦పడఁతి సీత, నల్లనగుమేనివాని నా♦ నల్లదిండి
బంగరువుకట్యూచేత ని♦బద్ధ మైన, వారణంబువిధంబున ♦ వఱలఁ జేసె. ౮౯3

నల్లనిండి = రాక్షసుఁడు, నల్ల = నెత్తురు. ఏనుఁగునకుఁ గట్టఁబడిన గొలుసు మాపటివానికి నేనుఁగు పట్టుపడునట్లు చేయును. అట్టులే సీత రావణుఁడు రాము నకు లోపడఁజేసెను.

తా. పగడపుఁదీగవంటి సీత నల్లనిరావణునొండినుండి బంగారుగొలుసు గట్టఁబడిన యేనుఁగువలెఁ బ్రకాశింపఁజేసెను.

కం. చంచలనేత్రాసంభృత, కాంచనభూషావితాన ♦ ఘుల్ఘుల్ నినదో
దంచితరాక్షసపతి రా,ణించె సశంపారసితము ♦ నీరద మనఁగన్. ౮౯౪

చంచలనేత్రా = చలించునేత్రములుగల సీతచే, సంభృత = భరింపఁబడిన, కాంచనభూషావితాన = బంగారుసొమ్ముల సమూహము యొక్క, ఘుల్ ఘుల్ నినద = ఘుల్లు ఘుల్లుమను ధ్వనిచే, ఉదంచిత = ఒప్పుచున్న, రాక్షసపతి = రావణుఁడు, సశంపారసితము = మెఱుపుతో నుఱుముతోఁ గూడినది, నీరదము = మేఘము.

తా. సీతాదేవి ధరించిన బంగారుసొమ్ముల ఘలుఘల్లనుధ్వని రావణుని మెఱుపులతోను ఱుఱుముతోను గూడినమేఘమువలెఁ గనఁబడఁజేసెను.

ఱుఱుములు మెఱుము లెక్కువగాఁగల మేఘము తక్కువగా వర్షించును. శీఘ్రమునఁ దే రూపుమాయును. అట్టులే రావణుఁ డనిభావము.

చ. జనకసుతాశిరస్స్ఖలిత ♦ చారునుమంబులు నేల వ్రాలు చ
ద్దనుజుఁడు పాఱువేగమునఁ ♦ దద్దయు నుల్లను బెట్టి కొన్ని యా
తనిమెయిఁ బుట్టుచుం దిరిగెఁ ♦ దారక లోలి సుపర్వమందిరా
వనిధరనాథుఁ బుట్టి చెలు ♦ వంబుగఁ గ్రుమ్మరు చున్నరీతిగన్. ౮౯౫

జనకసుతా = సీతాదేవియొక్క, శిరస్ = తలనుండి, స్ఖలిత = రాలిన, చారునుమంబులు = మనోహరములైనపూవులు, మెయిన్ = దేహమును, సుపర్వ మందిరావనిధరనాథున్ = దేవతల కాలయమైన మేరుపర్వతమును, 'మేరు స్సుమేరు ర్హేమాద్రి రత్నసాను స్సురాలయాః'—అమరకోశము.

తా. సీతాదేవిశిరస్సునుండి రాలిన యందమైన పూవులు నేలపైఁ బడుచు రాక్షసుఁడు పఱువెత్తువేగమునఁ గలిగిన సుడిగాలిచే నవియును సుళ్ళుపెట్టుచు వాని చుట్టు తిరిగి నేలఁబడుట చూడ నక్షత్రములు మేరుపర్వతమును జుట్టి తిరుగు నట్లుండెను. ఇది వానిగమనవేగము నూహించుచున్నది.

కం. ధరణీతనయోదంచిత, వరరత్నవిభూషణంబు ♦ పదకటకం బు
ర్వర జాతి వడియె మధుర, స్వరయుతముగ మెఱుఁగుదీఁగె ♦ చక్రమువగిదిన్.

ధరణీతనయా = భూపుత్రియగు సీతాదేవియొక్క, ఉదంచిత = మిగుల ప్రకాశించు, వరరత్నవిభూషణంబు = శ్రేష్ఠమైన రత్నములు చెక్కిన యాభరణము, అగు పదకటకము = కాలికడియము, ఉర్వరన్ = భూమియందు.

తా. రత్నములు చెక్కఁబడి సీతాదేవి ధరించిన కాలికడియము జాతి భూమి మీఁద మధురధ్వనితో చక్రాకారమైన మెఱుఁగుదీఁగవలెఁ బడెను.

సీ. రావణుం డారాము ♦ రమణి మహోల్కానాఁ, బ్రసభంబునను గొని ♦పాఱుచుండ
నాసతి యగ్నివ ♦ ర్ణాభరణంబులు, దివినుండి చుక్కల ♦ ట్లవని రాలె
స్తనతలభ్రష్టచం ♦ ద్రద్యుతిహారాళి, యాకాశగంగనా ♦ నమరెఁ బడుచుఁ
బడఁతి ఖగయుక్త ♦ పవనకంపితతరుల్, ధూత్కారముల భీతిఁ ♦ దొలఁగు మనియో

ఆ. త్రస్తమీనజలచ ♦ రంబులతో ధ్వస్త, నలినతతులతోడఁ ♦ గొలఁకు లెల్ల
నూర్పు నిలచియున్న ♦ యుత్తమసఖునాఁగ, భూమిసుతకుఁ గాఁగఁ ♦ బొక్కుచుండె.

మహోల్కా = పెద్దయుత్పాతనగాచకనక్షత్రము. ఉల్కా యనఁగా కొఱివి. సీతను రావణుఁడు తన యింటికిఁ దీసికొనిపోవుట కొఱివిని దీసికొనిపోయినట్లని భావము. అగ్నివర్ణాభరణంబులు = అగ్నికాంతిగలసొమ్ములు, దివినుండి = ఆకాశము నుండి, స్తనతల = స్తనప్రదేశములనుండి, భ్రష్ట = జాఱిన, చంద్రద్యుతి = చంద్రుని కాంతిగల, హారాళి = ముత్యాలదండలవరుసలు, ఖగయుక్త = పక్షులతోఁ గూడిన, పవనకంపిత = గాలిచేఁ గదలుచున్న, తరుల్ = చెట్లు, ధూత్కారముల్ = ఎగురుచున్న కొనలచే, త్రస్తమీనజలచరణంబులతోన్ = భయపడిన చేపలు మొదలగు నీటిజంతువులతో, ధ్వస్తనలినతతులతో = ధ్వంసము చేయఁబడిన కమలముల సమూహముతో, ఊర్పునిలిచియున్న = శ్వాసమాడకయున్న, అనఁగా మూర్ఛిల్లిన.

తా. రావణుఁడు సీతను బలవంతముగఁ దీసికొనిపోవుట తనయింటఁ జెక్కుటకుఁ గొఱివిని దీసికొని పోయిన ట్లుండెను. ఆమెధరించిన యగ్నికాంతిగల బంగారు సొమ్ము లాకాశమునుండి చుక్కలు రాలినట్లు నేలఁబడెను. ఆమె మెడలో ధరించిన ముత్యాలసరము లాకాశగంగవలెఁ గానవచ్చెను. పక్షులతోఁగూడి గాలికి కదలు కొమ్మలుగల చెట్లు ఎగురుచున్న కొమ్మలతో భయపడవల దని చెప్పుచు చేత సైఁగలుచేసిన ట్లుండెను. (పక్షుల కూఁతలు అభయవాక్యములుగాను, కొమ్మలు కదలుట అభయహస్తాభినయముగా నెంచవలెను.) సీత భూమిజాత. తాము భూమిజాతములు గావున నీస్నేహప్రదర్శనము. భయపడిన చేపలతో చెదరిన కమలములతో సరసులు మూర్ఛపోయిన స్నేహితురాలివలె సీతాదేవికై పొక్కుచుండెను. (చేపలు కన్నులుగాను, కమలములు ముఖములుగాను భావింపవలెను.)

కం. కలయఁగ నెల్లెడ నెరయుచు, బలితపుసింహములు పులులు♦ పక్షులు మృగముల్
తలఁగనిరోసంబున ను, గ్మలిసీడలజాడఁ బఱచెఁ ♦ గను చుప్పరమున్. ౮౯

ఉప్పరము = ఆకాశమును. ఉగ్మలి = స్త్రీ.

తా. సింహములు, పులులు, పక్షులు, మృగములు, అన్ని చోటుల వ్యాపించి శమింపని కోపంబున సీతాదేవి సీడజూడఁబట్టి యాకాశముఁ జూచుచుఁ బరువు లెత్తెను. భూతమైత్రిగలవారివిషయమున నెంతటిక్రూరజంతువైనను మైత్రినే చూపించును. రావణుఁడు భూమిమీఁద దిగియుండిన నివియన్నియు వానిని బీఁకి తినియుండును.

చ. ఉరలఁగ నిర్ఝరాశ్రుగణ ♦ ముచ్ఛ్రితశృంగకరంబులన్ గుహాం
తరతలనిర్గతానిలన ♦ దంబునెపంబున నేడ్చె సర్వభూ
ధరములు వంచనాపహృత ♦ ధారిణికన్య విపద్దశాప్తికిన్,
సరసిజమిత్రమండలము ♦ సాగెను దీనత వెల్లవెల్లనై. ౮౮

నిర్ఝరాశ్రుగణము=కొండవంకలనెడికన్నీళ్లు, ఉరలఁగన్ = రాలఁగ, ఉచ్ఛ్రిత శృంగకరంబులన్ = మీఁదికెత్తఁబడిన శిఖరము లను చేతులతో, నిర్గత = వెడలు చున్న, అనిలనదంబునెపంబున = గాలియొక్క చప్పుడు మిషగా, సర్వభూధరములు= అన్ని పర్వతములు, వంచనాపహృత = మోసముచే హరింపఁబడిన, ధారిణికన్య = సీతాదేవికి, విపద్దశాప్తికిన్ = ఆపదదశ లభించినదానికై, సరసిజమిత్రమండలము = సూర్యమండలము.

తా. కొండవంక లను కన్నీళ్లు రాలఁగా నెత్తైన శిఖరము లను చేతు లెత్తి గుహాలలోనుండి వెలువడు గాలిచప్పుడు రోదనధ్వనిగా పర్వతము లన్నియు మోసముచే సీతాదేవికిఁ గలిగిన విపత్తునకై యేడ్చెను. సూర్యమండలము కాంతి హీనమై వ్యసనముతో మెల్లగఁ బోయిన ట్లుండెను.

ఉ. ఎక్కడిధర్మ మింక నిల ♦ నెక్కడిసత్యము నార్జవం బయో
యెక్కడ నానృశంస్య మది ♦ యెక్కడ నిక్కుటిలుండు జానకిన్
దిక్కులేనట్లు వంచనను ♦ నిష్ఠురతం గొనిపోవ లోకమం
దొక్కఁడు నైనఁ గాదనఁ డ♦ యో యని యేడిచె భూతసంఘముల్. ౯౦

ఆర్జవము = కపటములేమి, ఆనృశంస్యము = దయ, కుటిలుండు = మోస గాఁడు, వక్రబుద్ధిగలవాఁడు, దిక్కులేనట్లు = దిక్కులేనిదానివలె, నిష్ఠురతన్ = కఠినమనస్సుచే.

తా. ఈ వంచకుఁడు సీతాదేవిని దిక్కులేనిదానివలె మోసగించి కఠినుఁడై హరించి కొనిపోవుచుండఁగా లోకమున నిందఁజెందియు నొకరైన నయ్యో పాప మని ఛీ నీకిది తగదు విడువు మని యనరే! ఇంకను లోకమున ధర్మము సత్యము

ఋజుత్వము దయ యనునవి యున్నవా ? ఈ గుణములు గలవారు లేరు లేరు అని భూతము లేడ్చెను.

క. వేలెడు మోములతో భయ,లోలత మృగశాబకములు ♦ లుఠదశ్రులతో
బాలామణి చనుమార్గము, వాలాయము చూచిచూచి ♦ వనరుచు నుండెన్.

మృగశాబకములు = మృగములపిల్లలు, లుఠత్ + అశ్రులతోన్ = పొరలి పొరలివచ్చు కన్నీళ్ళతో.

తా. పెద్దమృగములు సీత నీడవెంటఁ బరువెత్తుచుండ పిల్లమృగములు ముఖములు వేలవైచికొని భయముచే వణఁకుచు కన్నీళ్ళు పొరలిపొరలిరాఁగా సీతాదేవి పోవుమార్గమును గనుతెప్ప వాల్పక చూచి చూచి మిగుల దుఃఖించుచుండెను.

చ. కనుఁగొనుచున్ ధరాతలముఁ ♦ గ్రమ్మరపంబున రామ లక్ష్మణా
యని పలవించుచున్ దెసల ♦ నడ్డము రారె మహాత్ము లెవ్వరే
నని తిలకించుచుం జను మృ ♦ గాక్షినిగాంచి వణంకు మేనులో
ప్పున వనదేవతావితతి ♦ బోరన యేడ్చె మహాస్వనంబునన్. ౯౦౨

క్రమ్మరపంబునన్ = మనోహరమైన ధ్వనితో, తిలకించుచున్ = చూచుచు.

తా. భూమిప్రక్కఁ జూచుచు మనోహరధ్వనితో రామా లక్ష్మణా యని యేఁచ్చుచు పుణ్యాత్ములు గొప్పమనస్సు గలవా రెవ్వరైన నడ్డము రారా విడిపింపరా యని దిక్కులు చూచుచు పోవుచున్న సీతను జూచి తమదేహములు వణఁకుచుండఁగా వనదేవతలు పెద్దపెట్టున నేడ్చిరి.

చ. పెరిగిన తారహారములు ♦ బీటలు వాఱిన దొప్పబింబముల్,
గరఁగిన చిత్రకంబుఁ గను ♦ కాటుక, వ్యాకులకుంతలంబులన్
బరఁగు సతీమణిన్ నిజవి ♦ నాశముపొంటె గ్రహించి రావణుం
డరుగ వివర్ణవక్త్రియు భ ♦ య వ్యధితాత్మయు నౌచు సీతయున్. ౯౦౩

పెరిగిన = తెగిన, తారహారములు = ముత్యాలసరములు, బీటలువాఱిన = పగిలిన, ఓష్ఠబింబము = దొండపండువంటిపెదవి, చిత్రకము = తిలకము, వ్యాకుల = చెదరిన, కుంతలంబులు = తలవెండ్రుకలు, వివర్ణవక్త్రియు = వన్నెమాఱిన ముఖము గలదియు, భయవ్యధితాత్మయు = దిగులుచే బాధపడు మనస్సు గలదియు.

తా. ముత్తైపురములు తెగిపోఁగా, పెదవి యూర్పుకాఁకకు వగుళ్ళుపాఱఁగా, తిలకము, కాటుక, గరఁగఁగా, వెండ్రుకలు చెదరఁగా, నుండు సీతాదేవిని తన చావు కొఱకే పట్టుకొని రావణుఁడు పోవుచుండఁగా తెల్లబాఱిన ముఖము భయముచే బాధపడు మనస్సు గలదై యుండెను.

క. రోదనరోషములను నెఱి, జాదుకొన న్నేత్రయుగళి ♦ జనభీకరు వ్యా
పాదరతాత్మకు మర్మవి, భేదనముగ నిట్టులనియె ♦ బెట్టిదపు నుడుల్. ౯౦౪

రోదనరోషములను = ఏడుపుచేతను కోపముచేతను, నెఱిజాదుకొనగ = మిక్కిలి యెఱ్ఱనగాగా, వ్యాపాదరాత్మకు = ద్రోహచింతనమందే యాసక్తిగలఁ మనస్సుగలవాఁని, బెట్టిదవృనుడుల్ = భయంకరములైనమాటలు.

తా. ఏడ్చుటచేతను గోపముచేతను గన్నులు రెండెఱ్ఱగాఁ గాఁగా ప్రజలకు భయంకరుఁడై పరులహింసించుటయందే ప్రీతిగలమనస్సుగల రావణుని మర్మములు ఛేదించు భయంకరవాక్యముల నిట్లనెను.

—♦ 43-వ సర్గము. సీత రావణు నిందించుట ♦—

ఉ. ఏమిర సిగ్గు లేదటర ♦ యేకత మేనటు లుండఁ జూచి నీ
వీమెయి ముచ్చిలించుకొని ♦ యెత్తినభీతిని బాఱిపోయెదే
నీ మటుమాయయే కద స ♦ ద్ధి మృగరూపముచేత నామనో
రాముని దవ్వుగాఁ బనిచె ♦ రాక్షసవంశదవాగ్నిహోత్రుఁడా, ౯౦౫

తా. ఓరీ! రాక్షసవంశమను వెదుగుపొదకుఁ గాఱుచిచ్చువంటివాఁడా! ఆఁడుదానము నే నొంటిఁగా నుండుటఁ జూచి నీ వీవిధముగా దొంగిలించుకొని పరువెత్తి పోయెదవే నీకుఁ గొంచెమైన సిగ్గులేదేమిరా! నీవు చేసినమాయయే గదా యడవియందు మాయామృగరూపముచేత నామనోవల్లభుని దూరముగాఁ గొనిపోయినది. రాక్షసవంశ మనెడియడవికి నీవే చిచ్చయినా వేమిరా.

ఆ. నాదుమానసఖుని ♦ నన్ను సంరక్షింప, మొనసి వచ్చినట్టి ♦ ముసలిగద్దఁ
పెద్దపెనఁగి నీవు ♦ పిలుకుమార్చితి వౌర, యెంతశూరుఁడవుర ♦ హీనచరిత. ౯౦౬

పెద్దపెనఁగి = దీర్ఘకాలము పెద్దయుద్ధము చేసి, పిలుకుమార్చితివి = చంపితివి, హీనచరిత = నీచవృనడవడిగలవాఁడా.

తా. నామామమిత్రుఁడై నన్నుఁ గాపాడుటకై వచ్చిన ముసలిగద్దతోఁ బెద్దయుద్ధముచేసి చంపితివి. నీచచరిత్రుఁడా! ఆహా! నీ వెటువంటిశూరుఁడవురా. ముసలిగద్దతోనే యింత పెద్దయుద్ధము చేసినవాఁడవు రామలక్ష్మణుల బారిపడిన నీగతియేమో.

ఆ. పేరు చెప్పుకొనెడి ♦ బింక మేమియు లేక, కలనిలోన నన్ను ♦ గెలువ లేక
దుష్టరాక్షసుండ ♦ దొంగిలి పఱచెదే, యహహ యేమి నీయ ♦ హాబలంబు! ౯౦౭

బింకము = పౌరుషము, కలనిలోన = యుద్ధమందు.

తా. యుద్ధమందు నిలఁబడి యిదిగో రావణుఁడను యుద్ధమునకు వచ్చితిని, అని పేరుచెప్పుకొను పౌరుషములేక యుద్ధమందు నాభర్తను గెలువలేక నన్ను దొంగిలించికొని బఱువెత్తుచున్నావే! పాపాత్ముఁడా యేమి యహహా నీపౌరుషము!! ఏమి నీబలము!

ఉ. ఈదృశమైన గర్హితపు ♦ హేయపుఁగార్యముఁ జేసి యన్య యా
పైదలి దొంగిలించుకొని ♦ పాఱెదు భీతి దురాత్మ బాలిశా

లేదట రోరి సిగ్గు లవ♦లేశము చీ నిను శూరమాని వ్యా
పాదర తాత్ము గాంచి మగ♦వాడు హసింతురు సుమ్ము నీచుఁడా. ౯౦౯

ఈదృశము = ఇటువంటి, గర్హితవు = నింద్యమైనది, హేయపుఁగార్యము = నీచమైనపని, అన్య=ఇతరునకుభార్యయగుదాని, పైదలిఁ = ఆఁడుదానిని, బాలిశా = మూఢుఁడా, లవలేశము = మిక్కిలిగొంచెము, శూరమాని = శౌర్యములేకున్నను శూరుఁడనని తలఁచువాని, వ్యాపాదరతాత్మ = ద్రోహచింతనమందుఁ బ్రీతిగల మనస్సుగలవానిని.

తా. స్త్రీచౌర్యమను నింద్యమైన నీచపుఁగార్యము చేసి యితరునిభార్య యగు నాఁడుదానిని దొంగిలించుకొని భయపడి పరువెత్తెదవే, మూర్ఖుఁడా, నీకుఁ గొంచెమైన సిగ్గులేదటర. చీ. శూరుఁడు గాకున్నను శూరుఁ డను పేరుచెప్పుకొను ద్రోహచింతగల నిన్ను మగవారు నవ్వుదురు సుమ్ము.

ఉ. ప్రేలితి కాఱుకూఁతలను ♦ బెద్ద బలంబును శౌర్య మంచు చీ
కాలుపనే దురాత్మ కల ♦ కాల మకీర్తియు వంశనాశముఁ
బోలఁగఁ జేయు కార్యమును ♦ బూని తిసీ నిలు పోటుబంట వై
చాలు ముహూర్త మంత, జనఁ ♦ జాలుదె యీమెయిత్తోడ నీగతిఁ. ౯౦౮

ప్రేలితి = పదరితివి - కాఱుకూఁతలను = నిష్ప్రయోజనములైనమాటలను, పోటుబంటవై = శూరుఁడవై.

తా. నేను శూరుఁడ నని దొడ్డబలవంతుఁడ నని వ్యర్థపుఁ గూఁతలు కూసి తివిగదా? పాపాత్ముఁడా! కాల మనునది యిస్సంతవఱకు నీకపకీర్తి గలిగించి నీ వంశము నాశముఁజేయు కార్యమును జేయఁబూనితివి. చీ, శూరుఁడవై కొంచెము నీవు నిలిచితివేని నీ వీదేహముతో నిట్లు పోఁగలవా? యీతినాశరీరముతో యమ లోకమునకుఁ బోదువేకాని.

తే. చావుపరువునఁ బరువెత్తి♦చనెడినిన్ను, నవనివల్లభుఁ డేమి చే ♦ యంగఁ గలుగు
నేది నిల్వము క్షణమాత్ర ♦మిందు నీదు, ఘోరకృత్యఫలంబును♦ గుడువఁజేయు.

తా. మృత్యుదేవత తఱుముచున్నట్లు చావుభ్రతుకు దెలియక పరువెత్తు చున్నావే! నిన్నారామరా జేమి చేయఁగలఁడు? ఏదీ మగవాఁడవైతివేని క్షణము నీవు నిలువుము. నీ పాపకార్యఫలము నీ వనుభవింపఁజేయును.

కం. భూవరపుత్రులకంట, న్నీ విప్పుడు పడితివేని ♦ నీసైన్యములుఁ
నీవును ముహూర్త మైనను, జీవముతో నుండఁగలవె ♦ చెనటిపలాశీ. ౯౧౧

పలాశీ = రాక్షసుఁడా, పల + ఆశీ = మాంసము భక్షించువాఁడా.

తా. ఆరాజకుమారులకన్నులకు నీవు కనఁబడితివా నీవు నీసైన్యములు నొక ముహూర్తకాలమైనను బ్రతుకసాధ్యపడునటరా? దుష్టరాక్షసుఁడా!

ఆ. కారుచిచ్చు రేగఁ ♦ గాననాంతరములఁ, బులుఁగు దానిఁ జేర ♦ బలములేని
యట్లు నీవు వారి ♦ యంబకములఁ జేతి, చూడఁజాల లేవు ♦ సోకుజోడ. ౯౧౨

సోకుజోడ = రాక్షసరాజా!

తా. అడవులందుఁ గారుచిచ్చు విజృంభించినపుడు పక్షులు దాని సమీపింప బలములేనియట్లు నీవు రామలక్ష్మణులు ప్రయోగించుబాణములను కన్నెత్తియైన జూడఁజాలవు, ఇఁక నీవు వానిని ఖండించు కేమి? యుద్ధము చేయుకేమి?

మ. వినరా నీకు హితంబుఁ జెప్పెద ననుఁ ♦ బె వీడుమీ నానుడుల్
వినవేని ♦ భృశమత్ప్రధర్షణరుషా ♦ వేశంబునఁ ♦ భూమిభృ
త్తనయుం డాత్మసహోదరాన్వితుఁ డసిఁ ♦ దర్పించి యర్పించు నీ
తనువుం గంకశృగాలగృధ్రతతికిం ♦ దన్విం గొన న్వించుగఁ. ౯౧౩

భృత + మత్ + ప్రధర్షణరుషావేశంబునఁ = అధికమగు నన్ను నవమానపఱుచుటచేఁ గలిగినకోపావేశముచే, భూమిభృత్తనయుండు = రాజకుమారుఁడు, రాముఁడు, అసిఁ = యుద్ధమునందు, దర్పించి = బలాతిశయముచే గర్వించి, తనువుఁ = శరీరమును, కంక = రాబులుఁగులయు, శృగాల=నక్కలయు, గృధ్ర = గ్రద్దలయు, తతికిఁ = సమూహమునకు, తన్విం = తృప్తి.

తా. ఏలరా చెడిపోయెదవు? నేను జెప్పిన మంచిమాట వినరా. నన్ను మరలఁ దీసికొనిపోయి రామున కర్పింపుము. అట్లు నామాటఁ జొప్పఁడఁ జేయకపోయితివా నన్ను నీవవమానించుటచేఁ గలిగినకోపమునావేశంబున యుద్ధమున నీ దేహమును రాబులుఁగులకు నక్కలకు గ్రద్దలకు తృప్తిగలుగ విందుగాఁ జేయును.

శా. ఏమోరిక నన్నఁ, హించికొని నీ ♦ వెంతే వడిం బాతెదే
నామాట ల్వినఁ నీ వయత్న మది యై ♦ న్నం డైన నాగంగఁ బో
దోమాయావి మదీయ భర్తృ నవిజ♦య్యుఁ లోకనాథోపముఁ
రాముం బాసి చిరంబుగా బ్రదుక నేఁరక శాత్రవాధీనుఁడై. ౯౧౪

శాత్రవాధీనుఁడై = శత్రువులకు లోపడినవాఁడనై.

తా. ఏదో చెడ్డతోరిక మనస్సునందుంచుకొని నన్ను తీసికొని పరువెత్తిపోవుచున్నావు. నామాట వినుమ, నమ్ము. ఎప్పటికైన నీతోరిక కొనసాగునదికాదు.

ఓరీ మాయలమారీ! నామగని జయింపసాధ్యపడనివానిని జగన్నాథసమానుని రామునిఁ బాసి శత్రువు స్వాధీనమందు దీర్ఘకాలము బ్రదుకఁజాలను

కం. కృపణుఁడు మృతికాలంబున, వివరీతమ్ములఁ భుజించు♦విధమున నీవుఁ
జపలత నీసేమం బే, వ్యపగతమతి నెఱుఁగ లేవు ♦ పాపాత్ముండా. ౯౧౫

కృపణుఁడు = నీచుఁడు, వివరీతమ్ములఁ = అపథ్యపదార్థములను, చపలత = బుద్ధినిలుకడలేమిని. వ్యపగతమతిఁ = బుద్ధిహీనతచే.

తా. నీచుఁడు మరణకాలము ప్రాప్తించినపు డపథ్యపదార్థములఁ దినునట్లు

నీవును నింద్రియచపలతచే నీకు మేలేదో తెలిసికోలేక బుద్ధిహీనుఁడవై యున్నావు. ఏలయందువా? నీవు పాపాత్ముఁడవు. కావున నీకు మేలగుమార్గము స్ఫురింపను.

క్రం. పథ్యము చేఁదగు నరునకుఁ, దథ్యము చానున్న వేళఁ ♦ దగులదు సుమి వై
తథ్యము నా నుడికిని నా,తిథ్యమునకు నిన్ను నీడ్చి ♦ దినకరసుతుఁడున్. ౯౧౬

తథ్యము=నిజము, చానున్న వేళ = చచ్చుటకు సిద్ధముగానున్న సమయమున, వైతథ్యము = వ్యర్థము, దినకరసుతుఁడు = యముఁడు.

తా. చావు సమీపించిన సమయంబున మనుష్యునకుఁ బథ్యవస్తువులు దిన మనస్సుపోదు. పథ్యము చేఁదగును. చేఁదు పథ్యముగఁ దోఁచును. ఇది సత్యము. నామాట యసత్యముగాదు. ఏమి నీమాట యనెదవా? నిన్ను యముఁడు విందుపెట్ట నీడ్చుకొని పోవుచున్నాఁడు.

ఉ. ఇంతటిపాపకార్య మొక ♦ యింతయుఁ గొంకును జంకులేక ని
శ్చింతతఁ జేయఁ బూనుటను ♦ జెచ్చెరఁ గాంచెదు హేమభూమిరు
ట్సంతతి, నీఁదె దగ్రచయ ♦ సద్మము వైతరణిం, గలాఁడవుర్
స్వాంతమునందు నమ్ము మసి♦పత్రవనంబునఁ గ్రీడ సల్పఁగన్. ౯౧౭

హేమభూమిరుట్సంతతి = బంగారుచెట్లసమూహమును, అగ్రచయసద్మము = నెత్తుటివెల్లువకు స్థానము, వైతరణిన్ = నిప్పలయేఱు, ఇది యమలోకమును జుట్టి యుండును. పాపాత్ములను కింకరులు దీనిలోవైచి యీడ్తురు. కలాఁడవు = కల వాఁడవు. ఉన్న, కల, న. పడ్డలమీఁది తచ్ఛబ్దవకారంబునకు లోపంబు విభాషనగు. సు. వ్యా. క్రియ ౧౨౯. స్వాంతమునందు = మనస్సునందు, అసిపత్రవనము = ఇది యమలోకములోని యొకనరకమునకు పేరు. ఇందలి చెట్లయాకులు కత్తులవలె నుండును.

తా. ఇంతఘోరపాపకార్యమును గొంచెమైన జంకుగొంకు లేక నిర్విచార ముగాఁ జేయఁబూనుటచే శీఘ్రకాలమునందే బంగారు చెట్లను జూడఁగలవు. యమ లోకమందలి నెత్తుటియేఱు నిప్పలయేటియందు నీఁదఁగలవు. అసిపత్రవనంబునఁ గ్రీడింఁడఁగలవు. నమ్ముము.

క. సంతప్తహేమపుష్పా, క్రాంతము వైడూర్యదళము ♦ కాలాయసశా
ఖాంతదృఢకంటకచితము, నంతకశాల్మలిని గలవ ♦ యాలోకింపన్. ౯౧౮

సంతప్త = బాగుగఁగాల్పఁబడిన, హేమపుష్ప = బంగారు పూవులచే, ఆక్రాంతము = నిండినది, వైడూర్యదళము - సంతప్తయనుపదము వైడూర్య కాలాయసపదములతోను సన్వయింపవలెను. = బాగుగఁ గ్రాఁగిన వైడూర్యమయ ములగు నాకులు గలది, సంతప్త = బాగుగఁగాలిన, కాలాయస = ఉక్కుమయమై, శాఖాంత = వాఁడిగొనలుగలదియు, దృఢ = గట్టివియునగు, కంటక = ముండ్లచే, చితము = నిండినదియగు, అంతకశాల్మలిని = యమునిబారుగువృక్షమును.

ఒక్కొక్కచో సమాసగత పూర్వపదంబు వ్యవహితోత్తరపదం బొంటితోడను వాని పెక్కింటితోడను నన్వయించెడి. ప్రౌ. వ్యా-సమాస 3వ - ఈ సూత్ర ప్రకారము సంత ప్తశబ్దము వైడూర్యకాలాయసశబ్దములతోడను నన్వయించును.

తా. బాగుగఁగాలిన బంగారుపుప్పములతో నిండినదియు, బాగుగఁ గాలిన వైడూర్యపుటాకులు గలదియు, బాగుగఁగాలిన యుక్కుమయమైన పదునైన కొనలు గలదై దృఢమునైన ముండ్లచే నిండినదియు, నగుయమపురంబునఁ గల బూరుగు చెట్టును జూడఁగలవు. పరస్త్రీలఁ గామించిన నీకీ నరకబాధలు తప్పవని యర్థము.

ఉ. అల్పచరిత్ర యంతటిమహాత్ముని వంచనచేసి మేనిలో
నిల్పఁగ నేర్తువా యసుము ♦ నిర్ఘృణుఁడా విషపాయిభంగి నీ
కల్పము నేటితో ముగిసెఁ ♦ గాలభటోత్కటపాశబద్ధునిన్
వేల్పులసూడ ! రాఘవుఁడు ♦ నిన్వధియించెడి నెందుఁ జొచ్చినన్. ౨౮

అల్పచరిత్ర = నీచపు నడవడిగలవాఁడా ! అంతటి జగత్ప్రసిద్ధుఁడైన = మహాత్మునిని, ఉసుము = ప్రాణము, నిర్ఘృణుఁడా = దయలేనివాఁడా ! విషపాయిభంగిన్ = విషముద్రాగినవానివలె, నీకల్పము = నీ జీవితకాలము, కాలభట = యమకింకరుల, ఉత్కట = భయంకరమైన, పాశబద్ధునిన్ = త్రాళ్ళచే గట్టఁబడినవానిని, వేల్పుల సూడ = దేవవిరోధీ !

తా. నీచపు నడవడిగలవాఁడా! యింతటిని చెప్పరాని గొప్పస్వభావము మనస్సుగలవానిని శ్రీరాముని మోసగించి విషము ద్రాగినవానివలె నీ దేహములోఁ ప్రాణములు నిలుపఁగలవా ? అది నీకు సాధ్యమా ? దయాహీనుఁడా ! నీకు జీవితకాలము నేటితో ముగిసెను. నేను లంకలోఁ ప్రవేశించిన రాముఁడు న న్నేమి చేయఁగలఁడందువేమో ? దేవతాశత్రువా ! యమకింకరులు నీమెడకుఁ బాశములు తగిలించి యున్నారు. కావున నీవు లంకలోనే గాదు స్వర్గ పాతాళములఁ ప్రవేశించినను నిన్నుఁ దప్పక రామచంద్రమూర్తి వధింపఁగలఁడు.

ఉ. భ్రాతయుఁ దోడు లేక ఖల ♦ రాక్షసులం బదునాల్గు వేలురక్
జేతులతీట పోఁ దుమురు ♦ సేసె నిమిషములోన రాముఁడా
ఖ్యాతమహాస్త్రవేది సుస ♦ మర్థుఁడు భార్యను ద్రుచ్చిలించు దు
ర్జాతుని నిన్ను సైఁచునె దురంబున ప్రక్కలు చెక్కలుండునే. ౨౯

ఖ్యాతమహాస్త్ర వేది = ప్రసిద్ధికెక్కిన గొప్పయస్త్రముల నెఱిఁగినవాఁడు, సుస మర్థుఁడు = ఎంతటి గొప్పకార్యమయిన సాధింపశక్తి గలవాఁడు, దుర్జాతునిన్ = నీచపుఁ బుట్టుపుగలవానిని, దురంబునన్ = యుద్ధమునందు, ప్రక్కలు = ప్రక్కలగునట్లు.

తా. తమ్ముఁడుకూడఁ దోడులేక యొంటరిగాఁడు దుష్టులను రాముఁడు రాక్షసులఁ బదునాలుగువేలమందిని చేతుల దురద పోవునట్లు లల్పకాలములో చూర్ణముచేసెను. అటువంటి గొప్పయస్త్రముల నెఱిఁగినవాఁడు ఎంతటికార్యమైన

సాధింప మనోబల దేహబల సాధనసంపత్తి గలవాఁడు. తనపెండ్లామును దొంగిలించిన నీచజాతు నిన్ను యుద్ధమందో ముక్కలుముక్కలుగా నఱక సహించి యూరకుండునా ?

కరిబృంహితము. ఇట్లు పలుకుచుఁ బెక్కువిధముల ♦ నేడ్చి కరుణము దోఁపఁగాఁ
దిట్టుచును ఘనశోకభరమున ♦ దీన యయి స్మృతి దప్పుచున్
గట్టిగను విలపించి పొరలుచుఁ ♦ గంప మొనరఁ దపించుచో
దిట్ట యయి యసురాధముఁడు నృపు ♦ దేవిఁ గొని చనెఁ బాపియై.

తా. ఈ విధముగాఁ బలువిధముల మాటలాడుచు నేడ్చుచుఁ దిట్టుచు శోకాతిశయముచే దీనురాలై స్మృతితప్పి పడుచు గట్టిగా నేడ్చుచుఁ బొర్లుచు దేహమున వణఁకుపుట్టి తపించుచుండఁగా రాక్షసాధముఁడు దిట్టతనంబున సీతను దీసికొని పోయెను.

కరిబృంహితము. భ న భ న ర గణములు, పదుమూఁట యతి.

—♦ ౫౪-వ సర్గము. సీత తనయాభరణంబులు కపులమీందట వైచుట. ♦—

చ. అతఁ డటు పోవుచుండ నొకఁ ♦ డైనను గానఁగ రామిఁ బొక్కుచున్
క్షితిసుత కాంచి భూమిధర ♦ శృంగ చరత్కపిపంచకంబు నీ
క్షితిరుహచారు లేనియును ♦ జెప్పక యుందురె రాముఁ డోడ నా
గతి యని కొంగునన్ ముడిచి ♦ కాంచనభూషలు వారి ముంగలన్. ౯-౨

భూమిధరశృంగ = పర్వతశిఖరమునందు, చరత్ = తిరుగుచున్న, కపిపంచకంబు = ఐదుగ్రోఁతులను, క్షితిరుహచారులు = చెట్లయందు సంచరించువారు - గ్రోఁతులు, కాంచనభూషలు = బంగారు సొమ్ములు.

తా. ఆపాపాత్ముఁ డిట్లు పోవుచుండఁగా నింతలోఁ బొకఁడైనఁ గానరాకుండెను. దానికై తపించుచు నొకచోటఁ గొండశిఖరమునందున్న నైదుగురు వానరులఁ జూచి వీరైనను నాసీతి రామునిఁ జేర్చి చెప్పకుందురా యని తన సొమ్ములను దీసి కొంగున ముడివైచి వారిముందు పడునట్లుగా.

ఉ. వైచెను వైచు టాఖలుఁ డ ♦ వారణసంభ్రమ సాధ్వసాత్ములఁ డై
వే చనుచుంటఁ గన్గొనఁడు ♦ వృక్షచరావళి నిర్నిమేష లో
చనములఁ బహించుచు వి ♦ శాలవిశాలవిలోచనామణిన్
జూచెను రామ రామ యని ♦ శోకమునం బలవించు చుండఁగన్. ౯-౩

ఖలుఁడు = దుష్టుఁడు, అవారణ = అడ్డములేని, సంభ్రమ = తొట్రుపాటు, సాధ్వస = భయములగల, ఆత్ములఁడై = మనస్సుగలవాఁడై. "సభయవాగ్జనితచిత్త క్షోభమువలన నని" తిలకవ్యాఖ్య. రావణుఁడు సీతను జంకలో నిటికించుకొని పోయినవాఁడు, ఆమె తుదురుగ నుండినది కాదు. ముందువెనుకలకు వ్రాలు

చున్నట్టులు చెప్పఁబడెనుగదా. ఎవరడ్డమువత్తురో యెప్పఁడెపుడు పోయి లంకలోఁ బడుదునా యని రావణుదృష్టి ముందుండెను. రామలక్ష్మణులు వత్తురేమో యని సీతాదృష్టి వెనుకప్రక్కనుండెను. ఇట్లు చంకలోఁ బొర్లులలో వెనుకప్రక్కఁగ వ్రాలి సీత సొమ్ములు త్తరీయమున ముడిగట్టివైచెను. కొందఱు చెప్పినట్లు పైఁట కొంగు సీత చింపలేదు. ఇప్పటి స్త్రీల పైఁటవలె సీతకు పైఁటలేదు. కట్టుకొను వస్త్రము మొకటి, కప్పుకొను నుత్తరీయ మొకటి. ఈ కప్పుకొన్నదానితో సొమ్ములు మూట కట్టివైచెను, కట్టుకొన్నది కప్పుకొన్నది రెండు నొక వన్నె గలవే. ఈ వైచిన సొమ్ములలో కొన్ని దేహమున నొక్కప్రక్క ధరింపఁబడినవే వైచెను. అనఁగా ఒక చెవికమ్మ, ఒకముక్కుపోగు, ఒకచేతి బాజుబందు-వంకీవైచెనని సుందర కాండమందలి హనుమంతుని వాక్యమువలనఁ దోఁచెడి. ఇది తన్ను గుర్తింప ననుకూలపడుటకై చేసిన యుపాయము. వే=శీఘ్రముగ-ఆదరబాదర, నిర్ని మేషము = తెప్పపాటులేది లోచనముల్ =కనులు, విలోల=విశేషముగాఁజలించు, విశాల = వెడలుపైన, విలోచనామణి = కన్నులుగల శ్రేష్ఠురాలిని.

తా. ఆమాటను బడవైచెను. మిగులఁ బొట్టిపాటుతోను భయపడిన మనస్సుతోను, నాదరబాదర వేగముగాఁ బోవుచున్నవాఁ డగుటచే రావణుఁడు దానిని జూచిన వాఁడు కాఁడు. చూచియుండిన నానవాలు లేకుండఁజేయు దానిని హరించి యుంచును. ఆక్రోశములు తెప్పపాటులేని దృష్టులతో విశాలములై చలించుచున్న కన్నులుగల దానిని రామరామ యని శోకముస నేడ్చుదానిని జూచిరి. వాఁడు రావణుఁడని సుగ్రీవాదులు గుర్తించిరి కాని యీమె యెవతెయో వారికిఁ దెలియదు. ఈ ప్రకారము వాఁడెందఱినో యెత్తుకొని పోవుచుండును. ఎవతెయో యేమో యని రిత్తకలహము మనకేల యని వారూరకుండిరి. ఎవతె యైన నేమి! ఆఁడుకూయిలు ఆలకూయిలు వినినవాఁ డక్షింపుట ధర్మముగదా యందు రేమి! బలవద్విరోధము. అదియునుగాక వాలికి రావణునకు సఖ్యము గలదు. ఈ వార్త తెలియఁగానే వాఁడు బయలుదేఱి సుగ్రీవుని జంప నిదే సమయమని బయలుదేఱి వచ్చును. అని యివి యన్నియు నాలోచించి వారూరక యుండిరి.

ఉ. ఆసురభర్తయుం గడుర భంబునఁ బంపను దాఁటి తీక్ష్ణదం
ష్ట్రాసహితాహికన్యకఁ దొడఁ ధరియించినభంగి దోఁప బృ
థ్వీసుత మృత్యుదేవి నన ఁ దెంపున బల్మి గ్రహించి పర్వతా
ధీసరసీనదీవనుల లీల నిరస్తళరంబుపోలికన్. ౯-౭౮

తీక్ష్ణదంష్ట్రాసహిత = విషముచేఁ గ్రూరమైనకోఱలతోఁ గూడిన, అహికన్యక = ఆఁడుపామును, పర్వతాధి = పర్వతములవరుసలను, సరసీ = సరస్సులను,

నదీ = ఏళ్లను, వనుల = అడవులను. ఇట్లనుటచే నూళ్ళమీఁదుగా వాఁడు పోలే దని కేవలనిర్జనమైన యడవిమార్గముననే పోయె నని యేర్పడుచున్నది.

తా. రాక్షసరాజు మిగులవేగముగఁ బంపను దాఁటి క్రూరవిషముగల కోఱలుగల యాఁడుపామును దొడమీఁద నుంచుకొన్న వానివలె సీతను బట్టుకొని తనమృత్యుదేవతనో యన్నట్లు సీతాదేవిని సాహసముచే బలాత్కారముగఁ బట్టు కొని పర్వతములు తటాకములు నదు లడవులు దాఁటి యనలీలగా వింటినుండి విడిచిన బాణమువలె నడ్డములేక యతివేగముగ చక్కఁగా.

ఆ. వడిగ దాఁటి నక్ర ♦ పాఠీనతిమితిమిం,గిలచ యూన్వితంబు ♦ జలధి డాసి
తీఱెఁ బోనురారి ♦ దీనితో నన సిద్ధ,వితతి హృష్టుఁ డగుచు ♦ వేగి యగుచు.

నక్ర = మొసళ్లు, పాఠీన = చేప, తిమి = ఇదియొక పెద్దచేప, తిమింగిల = తిమినిమింగునది తిమింగిలము, వీని-చయ = సమూహముతో, అన్వితంబు = కూడి నది, జలధిన్ = సముద్రమును, డాసి = సమీపించి, సిద్ధవితతి = సిద్ధులసమూహము, దీనితోన్ = ఈ సీతాహరణ కార్యముతో, తీఱెఁబో = నిశ్చయముగా జచ్చెను. హృష్టుఁడు = లంకచేతిని గదా యిఁక భయములేదని సంతోషించిన వాఁడు, హృష్టుఁడు = పొందఱు రాముని చేఁ జచ్చుమార్గము గలిగెఁగదా యని సంతోషించెను. పుణ్యము క్షయింపక పాప మతిశయించినఁగాని మృత్యువు కలుగదు, కావునఁ దమోగుణావృతుఁడై తెలిసి తెలిసి తల్లినిగూడ విరుద్ధవాక్యములు పలికె నని యందురు. దీనికి సర్గాంతమందుఁ జెప్పఁబడు. "బభూవ మోహాన్మతిః" 'విమోహి మోహాదిలే' (౯౩౩-వ పద్యము) అసంగతమగుచున్న. అట్టులే "ఆత్మానం బుద్ధివైక్లవ్యాత్ కృతకృత్య మమన్యత, కృతకృత్యోఁడ ననుచు బుద్ధిహీనతఁ దలఁచెఁ, ౯౩౮ పద్యము అనునదియు నసంగతమే అని తిలకవ్యాఖ్య.

తా. శీఘ్రముగ దాఁటిపోయి మొసళ్ళు, పాఠీనములు, తిములు, తిమింగిల ములు గలసముద్రమును సమీపించి గడ్డనఁ బడితిని. ఇఁక భయములే దని రావ ణుడు సంతోషించుచు సిద్ధులు దీనితో రావణుఁడు చచ్చెను, సిద్ధమని యనుచుండ వేగముగ.

—♦ రావణుఁడు సీతతో లంకఁ బొచ్చుట. ♦—

క. తననగరంబు లంకను న ♦ తండ్రగతిం జొరఁబాఱి రావణు
డనయత సీత నుంచెఁ గన ♦ యంతిపురంబున దైత్యశిల్పి ము
న్ననువుగఁ దాను మాయసతి♦యట్టుల, యంతఁ బిశాచకాంతలన్
గనుఁగొని మీరు హెచ్చరికఁ ♦ గావలి యుండుఁడు సీత కెప్పుడున్. ౯౩౯

అతండ్రగతిన్ = హెచ్చరికతో, ఎవ్వరికిఁ దెలియకుండునట్లు, అనయతన్ = నీతితప్పినవాఁడై, దైత్యశిల్పి = మయుఁడు, మున్ను = పూర్వము; మాయన్ =

మాయచే, సతియట్టులు = తానుంచుకొన్న హేమనువలె-మాయచే తనసతి నుంచి నట్టు లనుటచే (1) ఈగుహ దుర్గమము. దీనిలో నెవరుండునది లోకమునకుఁ దెలి యగు. అట్టులే సీత యిందుండుట యెవరికిఁ దెలియ నసాధ్యము. (2) మయునకు హేమ యుంపుడుక త్తె. వాఁడు దానవుఁడు. అది దేవతాస్త్రీ. ఇక్కడ నట్టిభావమే గ్రహింపవలెను. (3) మయు నింద్రుఁడు చంపినట్టులు యుద్ధమున రామచంద్ర మూర్తి రావణు వధింపఁగలఁ డని యీయువమానసారస్యము.

పూర్వము దైత్యశిల్పియగు మయుఁడు తా నుంచుకొన్న హేమ యను దానికై తనయద్భుతశక్తిచే గల్పించిన గుహయందు దాని నుంచినట్టులు-ఈకథ కిష్కింధాకాండమందు ౫౧-వ సర్గమునఁ గలదు. ఇచ్చటఁ దిలకవ్యాఖ్యయందు 'మాయామి వాసుర' మ్మని పాఠము గ్రహింపఁబడినది. ఇట్లు గ్రహించి లంకకుఁ దేఁబడిన సీత మాయారూప యనియు ముఖ్యమాత సీత ముండే యగ్నియందుఁ బ్రవేశించె నని ధ్వనిత మనియు, కావునఁ నే రావణు డీసీతను మోయఁ గలిగె ననియు మాయవలననే రావణుఁడు వాస్తవము తెలిసికొన లేకపోయెననియు వ్రాయఁబడినది. సీత మాయారూపము గనుక రావణుఁడు మోయఁ గలిగె నట. విరాధుఁ డీసీతను మోసెను? అప్పు డెవ రేమాయ చేసిరి? కావున నీయభిప్రాయము సరిగాఁ దోఁపదు. ఇఁక నీవ్యాఖ్యాత యభిప్రాయ మేమన, మయుఁడు దానవశిల్పి. వీఁడు దేవతాస్త్రీ యగు హేమను నుంచుకొన్న వాఁడు. దానికై స్వయంప్రభాగుహ తనశక్తిచే నిర్మించి యందు దాని దాఁచి యుంచెను. తనకు శత్రువు, దానవుఁడు నగువాఁడు తనజాతి దేవతాస్త్రీ నుంచుకొన్నాఁ డనుట యింద్రునకు సహింపరానిదై వానిని జంపెను. ఈ విధముగ నా దేవతాస్త్రీ మయునిపాలిటికి మృత్యుదేవత యయ్యెను.

అట్టులే సీతయు రావణునకు మృత్యు కారణ మయ్యె నని యుపమాన భావము. కావున నిక్కడ మాయ యనఁగా మయసంబంధమైన యద్భుతశక్తియే కాని యింద్రజాలము కాదు. స్వయంప్రభాగృహ యింద్రజాలము కాదు గదా.

మాయ యనఁగా నింద్రజాల మని యర్థము వ్రాసినవారామాయాస్త్రీ యెవ్వ రె? అది యెందుకు నేలయుంచఁ బడె నను నైతిహ్యము వ్రాసినవారు కారు.

తా. తనలంకానగరమును మిగులహెచ్చరికతోఁ బరువునఁ బ్రవేశించి సీతి హీనుఁడై రావణుఁడు పూర్వము మయుఁడు మాయచేఁ దాను నిర్మించిన గుహా యందు హేమనువలెఁ దనయంతఃపురంబున నుంచి పిశాచస్త్రీలఁ బిలిచి మీరు సర్వకాల సర్వావస్థల సీతపైఁ గావలియుండుఁడు.

ఉ. కాంతలఁ గాని పూరుషులఁ గాని యిటం జొరనీయ కుండుఁ, డే
కాంతము స్వర్ణరత్నవస నాదుల దేనిని సీతగోర నా

వంతయు నడ్డు చెప్ప కిడుఁ డానలయు గల్గినయేని మేనిపై;
నింతి నెటింగియే నెఱుఁగ ♦ కేఁ బరుషంబులు పల్కఁబోకుఁడీ. ౯-౨౭

ఏకాంతము = మిక్కిలి, స్వర్ణ, రత్న, వసనాదులక్ = బంగారు మణులు వస్త్రములు లోనైనవానిని, పరుషంబులు = కఠినవాక్యములు.

తా. సీతయున్న చోటికి స్త్రీలనుగాని పురుషులనుగాని రానీయకుము. ఆమె బంగారో, రత్నములో, వస్త్రములో, యేది గోరిన నది విశేషముగాఁ దెచ్చి యిండు. మీకు దేహములమీఁద నాశయుండెనా యడ్డము చెప్పవలదు. తెలిసి కాని తెలియకకాని యీమెను కఠినోక్తులు వలుకవలదు.

కం. అని యిట్లు లాజ్ఞయిడి య,మ్మనుజాశనుఁ డంతిపురము ♦ మాని యిఁ కేమీ
ననువగుఁ జేయఁగనని వర, మున మోహితుఁ డగుచు నెంచి♦ పురుబలయుతముగ్.

తా. అని యీప్రకార ముత్తరువుచేసి యీరాక్షసుఁడు అంతఃపురము వదలి యీవల వచ్చి యిఁక నేను జేయవలసిన దేమి యని యాలోచించి బ్రహ్మవరము నాకుఁ గలదు. నా కేమిభయ మని బుద్ధిలేనివాఁడై తలఁచి గొప్పబలముతోఁ గూడినవారిని.

—♦ రావణుఁడు జనస్థానమునకుఁ గాపు పంచుట. ♦—

కం. అష్టపలాశిని గనుఁగొని, స్పష్టంబుగ ననియె మీరు ♦ చనుఁడీ మీమీ
యిష్టాయుధములఁ గొనుచు న,వష్టంభముతోడ వేగ ♦ వని దండకకున్. ౯-౨౯

అష్టపలాశిని = ఎనమండ్ర రాక్షసులను. ఇది ద్విగుసమాసము, సంఖ్యా పూర్వోద్విగుః-పాణిని ౨. ౧. ౫౨ సమాహారమున 'ద్విగురేకవచన' మ్మని యుండుటచే నేకవచనరూపము. అవష్టంభముతోఁ = తగినప్రయత్నముతో, వని = అడవి.

తా. ఎనమండ్రుగురు రాక్షసులను జూచి సందేహము లేకయుండునట్లు ఇట్లు పలికెను. మీకు మీకు నిష్టములైన యాయుధము లన్నియుఁ దీసికొని ప్రయత్నముతో దండకారణ్యమునకుఁ బోవలసినది.

సీ. అందుహతస్థాన ♦ మగుజనస్థానంబు,నందు నిల్వుఁడు మీర ♦ లంద ఱిరిగి
మున్ను ఖరాసురుం ♦ డున్న చో టది మీరు, సాధ్వసపడక రో ♦ పంబు చలము
పౌరుషమూరంగఁ ♦ బరికించు చుండుఁడు, మున్ను నే నుంచిన ♦ యన్నిశాట
నాథుల ఖరదూష♦ణప్రముఖులఁ జంపె, రాముండు దాన వై♦రంబు పుట్టి
తే. వైరనిర్యాతనమునకు♦ వలనురోయు,వాఁడ ధైర్యంబుకంకెఁ గో ♦ పంబు మించె
జానకీనాథు రణమునఁ ♦ జంపి కాని, యాద మఱచి నే నిద్రింప ♦ నసురులార.

అందుక్ = ఆదండకయందు, హతస్థానము = ఖరాదులుచంపఁబడినస్థలము, సాధ్వసపడక= భయపడక, పరికించు చుండుఁడు = పరీక్షించుచుండుఁడు, నిశాటనాథు

లక్ = రాక్షసనాయకుల, వైరనిర్యాతనమునకున్ = పగదీర్చుకొనుటకు. వలను = మార్గము, రోయువాఁడక్ = వెదకుచున్నాఁడను, ఆదమఱచి = ఆత్మమఱచి.

తా. ఆ దండకయందు ఖరాదులు చంపఁబడిన స్థలమునందే మీరుండుఁడు. అది పూర్వమునుఁ ఖరుఁ డున్నస్థలము. మీరు భయపడవలదు. రోషము చలము పౌరుషము అతిశయించునట్లు శత్రువుల బోకలరాకలఁ బరీక్షించుచుండవలయును. పూర్వము నే నందుంచిన ఖరాదు లగు రాక్షసనాయకుల రాముఁడు చంపెను. దానిచే విరోధము కలిగెను. ఆ పగదీర్చుకొనుట కుపాయము నాలోచించుచున్నాఁడను. ప్రత్యక్షముగాఁ బోయి యుద్ధముచేయ ధైర్యముచాలదు. అట్టులని యూర కుండుటకుఁ గోపము కారణమున వశపడకున్నది. ఏవిధముగనైన రాముని రణమునఁ జంపి కాని మైమఱచి నిద్రింపను.

ఉ. కావునఁ బేర వి త్తమును ♦ గాంచినయట్లు ఖరారిఁ జంపి సౌ
ఖ్యానహవృ త్తి నుండుఁ, జని ♦ యయ్యెడ కీలు రాముపోకలన్
రేనగ లప్రమాదగతిఁ ♦ ద్రిమ్మరి కాంచుచుఁ దద్విశేషవా
ర్తావళి నాకుఁ బుచ్చుఁడు, నృ ♦ పాత్మజులన్ వధియింపఁ బూనుఁడీ. ౩౭

వి త్తము=ధనము, ఖరారిన్=ఖరునిఁజంపినరాముని, సౌఖ్యానహవృ త్తిన్ = సుఖమును గలిగించు వ్యాపారమునందు, ఈరలు = మీరలు, రేపగలు - రే + పగలు. రాత్రియుఁబగలు = ద్వంద్వంబునఁ బదంబుమీఁది కచటతపలు గసడదవలగు. సమాహారద్వంద్వసమాసము - సమాహారద్వంద్వము తెనుఁగునఁ బ్రాయికంబుగ బహువచనమగు. అప్రమాదగతిన్ = పొరపాటులేనివిధముగ, త్రిమ్మరి = తిరిగి.

తా. కాఁబట్టి పేదవాఁడు ధనమును సంపాదించుకొన్నట్లు బలవద్విరోధము వలన సుఖవిషయమున దరిద్రుఁడనై కన్నార నిద్రలేక యుండు నేను ఖరుని జంపిన వాని నెట్లు చంపుదునా యని యాలోచించుచుండు నేను రాముని జంపి మరల సుఖపడుదును. మీ రచ్చటికిఁ బోయి రామునిచర్య లన్నియు కనిపెట్టి రాత్రియునక పగలునక దినదినము వెచ్చరిక తప్పక తిరుగుచు నాకచోటనే యుండక యూరాముని విషయమైన విశేషవృత్తాంతముల నాకుఁ జెప్పి పంపు చుండుఁడు. మీరు నా రాజకుమారులఁ జంప యత్నింపుఁడు.

కం. మీ బలమును మీ శౌర్యం, బే బహుకరణములను జూచి ♦ యెఱుఁగుట మిమ్మే
యీ బలితపుఁ గార్యంబున, నీ బారకమునకుఁ, బూన్చు ♦ టయ్యెనటంచున్.

బారకము = భారము.

తా. ఇంతయుండఁగా మీ యెనిమిదిమంది నే పంప నేల యందురేమో ? మీ బలము మీ శౌర్యము నేను అనేక యుద్ధములందుఁ జూచి మీ విషయము బాగుగఁ దెలిసినవాఁడ నగుటచే నీమహాకార్యభారమును మీయం దుంచినవాఁడనైతిని. ఇతరు లింతకార్యము నిర్వహింపలేరు.

ఈ. ఈనెతీ నింపు పెంప నసు♦రేంద్రుఁడు పల్కిన రాక్షసాష్టకం
బానతిఁ జేసె, రావణుని♦యూనతిఁ జేసి జవంబుమై జన
స్థాన మలక్ష్యదర్శనులు♦దారుణభంగిని జొచ్చి, రీగతిన్
జానకిఁ దెచ్చి రాము నెడ♦శాత్రవ మూని విమోహి మోదిలెన్. ౯33

ఈనెతిన్ = విధముగ, ఆనతిన్ = నమస్కారమును, ఆనతిఁజేసి = ఆజ్ఞచే, జవంబుమై = వేగముచే, అలక్ష్యదర్శనులు = వేగాతిశయముచే నాకారము కనఁబడనివారు, విమోహి = జ్ఞానహీనుఁడు, మోదిలెన్ = సంతోషించెను.

తా. ఈ విధముగ సంతోషమతిశయించు మాటలను రావణుఁడు చెప్పఁగా విని యా యెనమండ్రుగురు రాక్షసులు రావణునకు నమస్కరించి యతని యాజ్ఞ చొప్పున తాము కాననానంతటి వేగాతిశయమున దండకయం(ం)దుఁ బ్రవేశించిరి. ఈవిధముగ రావణుఁడు రాము నెడ పగపూని సీతను దెచ్చి యజ్ఞానముచేఁ గృత కృత్యుఁడనైతిని-సీత దక్కెను-రాముఁడు చచ్చెను అని సంతోషించెను. 'శాత్రవ మూని విమోహి మోదిలెన్' అను వాల్మీకివాక్యము భక్తిభావనతో రావణుఁడు సీతను హరించె ననుట నిరసించుచున్నది.

—♦ ౫౯-వ సర్గము. రావణుఁడు సీతకుఁ దనసౌధంబుఁ జూపుట ♦—

క. విత్తబలిష్ఠాదిత్యా, హితులఁ బనిచి సంతసించె♦నెనమండ్రను దా
జితదిక్పాలుఁడు తనలో, గృతగృత్యుఁడ ననుచు బుద్ధి♦హీనతఁ దలఁచెన్. ౯

విత్తబలిష్ఠ = విస్తారమైనబలముగల, ఆదిత్యాహితులన్ = దేవవిరోధులగు రాక్షసులను, జితదిక్పాలుఁడు = జయింపఁబడిన దిక్పాలురుగలవాఁడు. దిక్పాలకులగు ఇంద్రాగ్నియమాదుల జయించినవాఁడు. బుద్ధిహీనతన్ = బుద్ధిలేకపోవుటచే, కృతకృత్యుఁడను = ధన్యుఁడను. చేయవలసినదానిని జేసినవాఁడను అయితి నని తలఁచెను. ఇదియును రావణుఁడు జ్ఞానముననే జేసెనని తెలుపుచున్నది గాని సీతా రాములయందు భక్తితోఁ జేసెనని తెలుపదు.

తా. పరాక్రమవంతులని కీర్తిచే వ్యాపించిన బలముగల రాక్షసుల నెనమండ్రను దండకకుఁ బొమ్మని యాజ్ఞ చేసి దిక్పాలుర జయించిన రావణుఁ డట్టిదే యిది యనుకొని చేయవలసిన కార్యము చక్కఁగాఁ జేసితిని. ఇఁక నాకు రామువలన భయము లేదని జ్ఞానహీనతచేఁ దలఁచెను.

కం. వెండియు సుమకాండాసన, చండతరాశుగనికాంత♦సంతాడితుఁడై
దండితసురరాజుఁడు వే,తండగమనసీతఁ దలఁచి♦తటుకునఁ జనియెన్. ౯3౫

వాల్మీకి రావణునకు భక్తిలేమి యటుండ సీతావిషయమునఁ గామాసక్తి కలదని స్పష్టముగఁ జెప్పుచున్నాఁడు. సుమకాండాసన = పూవిలుతుఁడైన మన్మథునియొక్క, చండతర = మిగులఁ దీక్ష్ణములైన, ఆశుగ = బాణములచే, నికాం

త = మిక్కిలి, సంశాడితుఁడై = బాగుగఁ గొట్టబడినవాఁడై, దంతసురరాజుఁడు = దండింపఁబడినదేవేంద్రుఁడు గలవాడు. ఇది బాహువ్రీహిసమాసము. రావున రాజుశబ్దమునకు డుబ్బు వచ్చెను. వేతండగమనన్ = వీనుఁగునడకవంటి నడకగల దానిని.

తా. ఇట్లు తలఁచినవాఁడై యింద్రుని జయించిన యారావణుఁడు మన్మథునిబాణములచే బాగుగఁ గొట్టబడినవాఁడై సీతను దలఁచుకొని వెంటనే యామె యున్న చోటికిఁ బోయెను.

చ. చని యట దైత్యనేత నిజశాసితదైత్యసతీపరీత, లో
చనయుగళీగళత్సలిలజాత, నతాస్యవరాంబుజాత, భూ
ర్యనిలసమాహతోడుపనిభాతిసమాకుల ధీసమేత, ద
ర్శనవిముఖీకృతాత్ముఖసాగరజాతను, సీతఁ గన్గొనెన్. ౮౩౬

దైత్యనేత = రాక్షసప్రభువు, నిజశాసిత = తనయాజ్ఞకు లోపడిన రాక్షస స్త్రీలచేఁ జుట్టఁబడినదానిని, లోచనయుగళీ = రెండుకన్నులనుండి, గళత్ = జాఱుచున్న, సలిలజాత = నీటిసమూహముగలదానిని, నతాస్యవరాంబుజాత = వంచుకొనఁబడిన ముఖకమలము గలదానిని, భూరి + అనిల = గొప్పగాలిచే, సమాహత = కొట్టఁబడిన, ఉడుప = పడవలో, నిభ = సమానమైన- అతిసమాకుల = మిగులకలవరపడున్న, ధీసమేత = బుద్ధితోఁగూడినదానిని, దర్శన = రావణుఁడు చూచుటకు, విముఖీకృత = పెడవాటుగాఁజేయబడిన, ఆత్ముఖ = తనముఖమునెడి, సాగరజాతను = చంద్రబింబముగలదానిని.

తా. పోయి యాప్రదేశమందు రావణుఁడు తనయాజ్ఞకు లోపడిన రాక్షస స్త్రీలచేఁ జుట్టఁబడి, రెండుకన్నుల నీళ్ళు కాలువలుగాఁ బాఱి, ముఖము వంచుకొని, పెనుగాలిచే సముద్రమునందుఁ గొట్టఁబడుటచేఁగలతఁ బొందిన పడవవలె వ్యాకులపడు మనస్సుగలదై తన్నుఁ జూడకుండునట్లు వానికి మాఱుముఖమై యుండుదానిని సీతను జూచెను.

ఉ. తేఁచులు తన్నుఁ జుట్టుకొని తేసిన నిచ్చెలి తీచ్చపాటు దన్
లోఁచఁగఁ జిక్కి స్రుక్కు మృగలోకవిముక్తకరంగిఁ బోలుచున్
శ్రాఁచనదీర్ఘనిశ్వసనరాజి నిగుడ్చుచు నున్నదానిఁ దా
బూఁచి బలాత్కృతిన్ నగరుపోఁడిమిఁ జూపఁగఁ బట్టి లాగుచున్ ౮౩౭

తేఁచులు = తేఁచుకుక్కలు, తేసినన్ = అతిశయింపఁగా, నిచ్చెలి = నిండువెఱపుచే, తీచ్చపాటు = నిశ్చేష్టత, తన్ = తన్ను, లోఁచఁగన్ = అణఁపఁగా, మృగలోకవిముక్త = జింకలసమూహముచే విడువఁబడి యొంటిగానుండు, కరంగిన్ = ఆఁడుజింకను, శ్రాఁచు + అనన్ = శ్రాఁచుపామువలె, దీర్ఘనిశ్వాసనరాజి = నిట్టూ

ర్పుసమూహాములను, పూఁచి = ప్రయత్నించి, బలాత్కృతిక = బలవంతముగ, పోడిమి = అందము, లాగుమ = ఈడ్చుచు.

తా. తనతోడి జింక లన్నియుఁ దన్ను వదలిపెట్టిపోఁగా నొంటరిగానై తేఁచుకుక్కలు తన్నుఁ జుట్టుకొనఁగా భయపడి చేష్టలుమాని ప్రక్కిన యాఁడు జింకవలెనై త్రాఁచుపామువలె నిట్టూర్పులు విడుచుచు నున్నదానిని రావణుఁడు ప్రయత్నపూర్వకముగ బలాత్కారముగా తనసగరుసౌందర్యముఁ జూపుటకై యీడ్చుకొనిపోయి.

క. ముద్దియలు వేలకొలఁదులు, సిద్ధపురతనములతోడ ♦ నెఱి గలమేడల్
మిద్దెలు నగళ్లు వన్నెల,ముద్దులు గొలిపెడిశకుంత ♦ ములు గలయింటన్ ౯౩౮

తా. వేలకొలఁదులు స్త్రీలును,నిగనిగ మనురత్నములు గల యందమైన మేడలును మిద్దెలు నగళ్లు-ముద్దుపెట్టుకొన బుద్ధిపుట్టించు పక్షులుగల యింటియందు.

క. స్ఫాటిక రాజతదాంతక, హాటకవైడూర్యవజ్ర ♦ హారిస్తంభో
త్కూటము కాంచనతోరణ, ఝాటము సోపాన మెక్కి ♦ సతి కనురుఁ డనున్.

స్ఫాటిక = స్ఫటికమయములను, రాజత = వెండిమయము, దాంతక = దంతమయములునై, హాటక = బంగారుచేతను, వైడూర్య = వైడూర్యములచేతను, వజ్ర = వజ్రములచేతను, హారి = మనోహరమైన, స్తంభ = స్తంభములుగల, ఉత్కూటము = గొప్పచావళ్ళుగలది, కాంచనతోరణఝాటము = బంగారువాకిండ్ల సమూహములుగలది, సోపానము = మెట్లవరుస. ఇంతకుముందు తన ప్రభావము తెలిపి సీత కాశగలిగింప యత్నించెను. ఇప్పుడు భోగ్యపదార్థములఁ జూపి యాశగలిగింప యత్నించుచున్నాఁడు.

తా. స్ఫటికములు, వెండి, దంతములు, బంగారు, వైడూర్యములు, వజ్రములు వీనిచే మనోహరములైన స్తంభములు గలపెద్దచావిళ్ళు గలిగి బంగారు వాకిండ్లు గల సోపాన మెక్కి సీతకు రావణుఁ డట్లనియె.

సీ. ఇదె చూడవేసీత ♦ హేమదంతసమేత, పూతవాతాయన ♦ వ్రాతములను
నదె చూడవే భామ ♦ హృదయంగమోద్దామ, ధామనిర్జితసోమ ♦ ధామములను
నటు చూడవే గోల ♦ హరి కేళీలోల, జాలపాదాంగనా ♦ జాలములను
నిటు చూడవే చాన ♦ యింపుసొంపుల సీన, మానితనవనవో ♦ ద్యానములను
తే. జూచితే యల్లలొలఁకుల ♦ సొంపుపెంపు, కొమరుఁజిలుకలపలుఁగుల ♦ గుంపుటింపు
నెల్లపుష్పితవృక్షంబు ♦ లింపునింపు,మగువరో యింక నైననీ ♦ మంపు దింపు. ౯౩౯

హేమదంతసమేత = బంగారుతోను దంతములతోనుకూడిన. పూత = పవిత్రములైన, వాతాయనములను = కిటికీలను, హృదయంగమ = మనోజ్ఞములును, ఉద్దామ = గొప్పవియునయి, ధామ = కాంతిచే, నిర్జిత=జయింపఁబడిన, సోమ = చంద్రునిగల, ధామములను = ఇండ్లను, గోల = ఓముగ్ధా! హరికేళీలోల = మనో

హరక్రీడలయం దాస క్తగల, జాలపాదాంగనా = ఆడుహంసల, జాలములను = సమూహములను, మానిత = పూజ్యమగు, నవనవోద్యానములను = క్రొత్తక్రొత్త తోటలను, మంపు = మత్తు - దింపు = తొలగింపుము.

తా. ఓ సీతా! యీ ప్రక్క చూడుము. బంగారు-దంతము-వీనితో గూడి నిర్మలములైన కిటికీలెట్లున్నవో, ఆ ప్రక్క మనోజ్ఞములై గొప్పవై చంద్రకాంతివంటి కాంతిగలగృహము లెట్లున్నవో చూడుము. ఓసిముద్దరాలా! ఆవైపు మనోహరక్రీడ లయం దాస క్తిగల యాడుహంస లెట్లున్నవో చూడుము. ఈవైపు ఇంపుసొంపు గలుగు పూజ్యములైన క్రొత్తక్రొత్త ప్రమదావనము లెట్లున్నవో చూడుము. అదో ఆ కొలఁకుల సొంపుయొక్క యాధిక్య మెట్లున్నదో, ప్రాయంపుఁ జిలుకలగుంపుల కల కల ధ్వను లెట్లున్నవో చూచితివా? అన్ని వూచినచెట్లు సంతోషమును నిండించు చున్నవి. చూచితివా. ఇంకనైన నీ మైకమును వదలుము.

చ. అని యిటు లాత్మదివ్యభవనావళినందము మందయాన దాఁ
గనుఁగొనఁజేసి మోసపడఁ గ్రమ్మఱ నిట్లను నన్నుఁ గొల్చుచుఁ
గొనకొని యెప్పు డుండుదురు కోటులు మూఁపదిరెండు రాక్షసుల్
వనిత తలంపు మేఁ బ్రభుత వాలెద నిందఱి నేలుచుఁ సతీ! ౯౨౧

ఆత్మ = తనయొక్క, దివ్య = దేవతలగృహములవంటి, భవనావళి = ఇండ్ల వరుసల, చందము = విధము, మోసపడఁ = మోసపోవుటకై.

తా. అని యీ ప్రకారము దేవతల యిండ్లవంటి తనయిండ్లను జూపి యింకను నామెను మోసగింప నిట్లనియె. నాసేన సేయుచు మూపదిరెండుకోట్ల రాక్షసు లెప్పుడుందురు. నే నిందఱిఁ బ్రభుత్వ మ్ము పాలించుచుందును. చూచితివా నా ఐశ్వర్యము ప్రభుత్వము.

కం. పరిచర్యల నొకొక్కపని, యరయఁగ నొకొక్కఁ-వేవు రసురవరేణ్యుల్
పరిగణనము సేయఁగ బా, లుర ముదుకలఁగలరు సుమ్ము లోలాక్షి యిటన్. ౯౨౨

తా. నాకుఁ జేయవలసిన సేవలయందు నొకొక్క సేవసేయుటకు బాలురు ముసలివాండ్రుగాక యొకొక్క వేయిమంది రాక్షసశ్రేష్ఠులు గలరు.

ఉ. ఈవరమందిరావళులు నీయసమానసుపూజ్యరాజ్య మిం
దీవరనేత్ర! నాయనుఁగు దేవులు వేలకొలంది వెండి నా
జీవనమున్ భవద్వశముఁ జేసెద, నిన్నిటి కీవ యిప్పుడే
దేవివి కమ్ము లెమ్ము పరి దేవన మేటికిఁ గొమ్ము నన్ బతిన్. ౯౨౩

వరమందిర + ఆవళులు = శ్రేష్ఠములైన యిండ్లవరుసలు, అసమాన = ఈడులేని, సుపూజ్యరాజ్యము = మిగుల గౌరవమునకుఁదగిన రాజ్యము, ఇందీవర నేత్ర = కలువలవంటి కన్నులుగలదానా, అనుఁగుదేవులు = ప్రియురాండ్రను

రాణులు, జీవనముక్ = బ్రదుకు, భవత్ + వశము=నియధినము. దేవివి = పట్టపు రాణివి, పరిదేవనము = ఏడ్పు – పతిక్ = భర్తగా.

తా. ఈ శ్రేష్ఠములైనగృహములు అసమానమై గారవార్హ మగు రాజ్యము, వేలకొలందులుగా నుండు నా రాణులు నాబ్రతుకు నివియన్నియు నీ స్వాధీనము చేసెదను. ఇప్పుడే నీవు వీని కన్నిటికి పట్టపురాణివి కమ్ము. ఏల యేడ్చెదవు? నన్ను భర్తగా గ్రహింపుము.

ఉ. ఏల దురంతతాపమున ♦ నేడ్చెద వెట్లు? మదీయవాక్యముల్
లాలన నాదరింపుము వి ♦ లాసిని! మేలగుమార్గ మిద్దియే.
యాల మిఁ కేల యేమొ యడి ♦ యాసల నేటికి వేఁగె, దర్ప్ర మే
బాలిక! పుష్పచాపశర ♦ బాధితునిక్ ననుఁ ద్రోసి పుచ్చుఁగన్ ౯౨౮

దురంతతాపమునక్ = అంతములేని సంతాపముచే, మదీయవాక్యముల్ = నామాటలు, లాలనక్ = బుజ్జగింపుతో, ఆలము = ఉపేక్ష, అడియాసలక్ = వ్యర్థమైనయాశలచే, వేఁగెదు = తపించెదవు, పుష్పచాపశరబాధితుక్ = మన్మథ బాణములచే బాధపడువానిని.

తా. సంతాపముచే నేడ్చుచుండెదవా, నీయేడుపునకు నంతములేదు. యావజ్జీవము నీ విట్లు లేడ్చుచుండవలసినదానవే. అటుగాకపోయెనా సుందరీ! నీ యోగ్యతకుదగిన మంచిమార్గము చెప్పెదను. నామాట లాదరించి వినుము. 'ఇంకను రాముఁడు వచ్చును నన్నుఁ దీసికొని పోవును ఇంకను నాయడవిలో నల్లాడుచుందును' అని యేవో యాసలు పెట్టుకొని యేల వేఁగెదవు? ఇఁక నామాట నుపేక్ష సేయకుము. కామబాణములచేఁ బీడితుఁడైన నన్ను ద్రోచిపుచ్చుట నీకుఁ దగునా?

ఉ. ఏమని యెంచితే ఖలుల ♦ యేక్షణరో శతయోజనాయతం
బై మహితోగ్రరాక్షస స ♦ హస్ర సమావృత మైన లంక? సు
త్రామముఖామరాసురులు ♦ దాయఁగ నైనను లేరు, నాకు సం
గ్రామమునందు యుత్సుర ♦ కాండములక్ సరిరావు బల్మిచేన్. ౯౨౯

ఖలయేక్షణరో = ఓ కలుపకంటీ! శతయోజనాయతము = నూఱామడ నిడివిగలది, మహితోగ్రరాక్షస సహస్రసమావృతము = గొప్ప భయంకరులైన వేలకొలఁది రాక్షసులచే నావరింపఁబడినది. సుత్రామముఖామరాసురులు = ఇంద్రుఁడు మొదలగు దేవతలు, రాక్షసులు, దాయఁగన్ = సమీపింపఁగా, సంగ్రామమునందున్ = యుద్ధమందు, బల్మిచే = బలముచే.

తా. నామగఁడే లరాఁడు నావి స్వర్థాశ లెట్లును నందుచేమో వినుము. నూఱామడ నిడివిగలదై వేలకొలఁది భయంకరరాక్షసులు నిండియుండు లంకను నీ వేమి తలఁచితే? నీయూహవంటిదే యనుకొంటివా? ఇంద్రుడు మొదలైన దేవతలుగాని రాక్షసులుగాని సమీపమునకైన రాలేరు. ఇఁక రాముఁడు లంకలోనికి

వచ్చు టెట్లు సాధ్యపడును? సముద్ర మెట్లు దాటును? కోట లెట్లు భేదించును? ఇందఱురాక్షసు లూరక చూచుచుందు రని తలఁచితివా? ఒక వేళ వచ్చినాఁడనుకో- యుద్ధమందు యక్షుల దేవతల సమూహములుకూడ బలమునందు నాతో సరిరావు. ఇఁక నొంటిగాఁడు మనుష్యుఁడా వచ్చి నాతో యుద్ధము చేసి గెలువఁగలవాఁడు? కావున నీ కోరికలు గొంతెమ్మకోరికలే.

ఉ. రాముఁడు రాముఁ డంచు నొక ♦ రాజ్యవిహీనుని దీను జోగినిఁ
దేమఱు నల్ప తేజుని న ♦ నేకవిధంబులఁ గూర్చి యేఁడ్చె దో
భామిని! నీకు దోగ్యుఁ డగు ♦ భర్తను నేనె, ననుఁ బ్రభింపుమీ
శ్యామరో! యీవనంబు గత ♦ మా పిఱికీ! ననుఁ గూడు హాయిగన్. ౯౨౬

దీను = దీనుని, జోగినిఁ = జీవనాధారము లేనివానిని, అల్పతేజుని = కొంచెము తేజస్సుగలవానిని.

తా. రాజ్యములేని వానిని, దీనుని, బ్రతుకుమార్గము లేనివానిని, కొంచెపుఁ దేజము గలవానిని, రాముఁడు రాముఁ డని వలుమాఱు తలఁచితలఁచి పెక్కు- లెఱఁగుల నేల యేఁడ్చెదవు? అట్టివాఁడు నీకుఁ దగినభర్తగాఁడు. నీకుఁదగినభర్తను నేనే. కావున నన్నుఁ బొందుము. చాపూ! ఓసీ పిఱికిదానా! యీవనము శాశ్వతమా? కాదు. వృథా వయస్సు పోయెనేని యీవల నేమి సుఖంపఁ గలవు? కావున నిప్పుడే నన్నుఁ గూడి సుఖంపుము.

ఉ. ఏటికి రిత్తయాస సుద ♦ తీ రఘురాముని జూతు సంచు, ని
చ్చోటు మనస్సుచే నయిన ♦ జొచ్చి నినుం గన వాని కొ నఁకే?
వ్రాటను గట్టఁగా వశమె ♦ తన్వి నభోగత వేగితానిరా
ఘాటసదాగతిన్, శిఖిశి ♦ ఖానిచయంబును బట్ట శక్యమే. ౯౨౭

రిత్తయాస = ప్రయోజనములేనియాశ, నభోగత = ఆకాశమందుండు, వేగి తానిరాఘాట = వేగముచే నడ్డములేని, సదాగతిన్ = వాయువును, శిఖిశిఖానిచ యంబును = అగ్నిజ్వాలల సమూహమును.

తా. రామునిఁ జూచెద నని యింకను నీకు నేల యుత్తయాశ? దేహముతో వచ్చి నిన్నుఁ జూచుట యటుండనీ. మనస్సుతో నైన నిచటికి రాఁగలఁడా? నీ వం దున్నావని తెలియు టెట్లు? తెలిసెనుబో, వచ్చు టెట్లు? ఆకాశమున నతివేగముగా నడ్డములేక వీచువాయువును వ్రాటితోఁ గట్టుటకు సాధ్యపడునా! అగ్నిజ్వాలలఁ జేతఁ బట్టుకొన శక్యమా?

ఉ. లోకమునందు లేఁడు వినుఁ ♦ లోలవిలోచన మామకీన బా
హాకులపాలిత న్నినుఁ బ ♦ రాక్రమ వృత్తిని నన్ను గెల్చియున్
దోకొనిపోవువాఁడు, విబు ♦ ధుల్ సచరాచర భూతకోటులున్
నీకు సపర్య్య జేయుఁ, దరు ♦ ణీ నను నేలుము రాజ్యభూతికిన్. ౯౨౮

తా. చలించు కన్నులు గలదానా! వినుము. నాభుజసమూహములచే గాపాడఁబడు నిన్ను పరాక్రమముచే నన్ను గెలిచి తీసికొని పోఁగలవాఁడు లోకము నందు లేఁడు. నన్ను రాజ్యసంపదతో నేలితివా దేవతలు చరాచరములైన భూతసంఘములు నీకు సేవచేయుచుండును.

క. శంకాతంకం బేటికి, లంకారాజ్యంబు నెల్ల ♦ లలనా యభిషే
కాంకితవై యేలుము నీ, కింకరుఁగా నన్నుఁగొనుము ♦ క్రీడలఁ దేలన్. ౯౮౯

శంకాతంకము = సందేహము, భయము.

తా. నీ వేల సందేహించెదవు? ఎవరికి భయపడెదవు? లంకారాజ్యమున కంతయుఁ బట్టాభిషిక్తవై యేలుము. క్రీడించుటకుఁగాను నన్ను నీకింకరుగా నేలుము. నీ వెట్లు చెప్పిన నట్లు వర్తించుచుందును.

క. మును నీ చేసినపాపము, వనవాసాయాసమున నివర్తించెను నీ
యొనరించినపుణ్యఫలములు, కనకాంగీ నీవు పొందఁ ♦గాలం బొదవెన్. ౯౯౦

వనవాస + ఆయాసమునన్ = అడవులందువసించి పడిన ప్రయాసముచే, నివర్తించెను = తీఱెను.

తా. కష్టము లనుభవించినఁ బాపములు క్షయించును. కావున నీవు పూర్వము చేసిన పాపములు కాఱడవులలోఁ గష్టపడుటచే నశించెను. పూర్వము నీవు చేసినపుణ్యములు నీ వనుభవించు కాలము వచ్చెను.

క. ఈచందన మీసరములు, నీచామీకరవిభూష ♦ లిద్దఱి మిచటన్
వాచాఽగోచరసుఖలీ, లాచతురతఁ బూసి ముడిచి ♦ లలి దొడుగుద మే. ౯౯౧

చామీకరవిభూషలు=బంగారునొమ్ములు, వాచాఽగోచరలీలాచతురతన్ = మాటలచేఁజెప్పసాధ్యముగాని విలాసచాతుర్యముచే, పూసి = గంధముపూసి, ముడిచి = పూలుముడిచి, లలిన్ = అందముగా, దొడగుదమే = భూషణాదులు ధరింతమా.—క్రమాలంకారము.

తా. వాక్కుచేఁ జెప్ప సాధ్యముగాని విలాసచాతుర్యముచే నీ చందనము మన మిరువురము పూసికొందమా! ఈపూలరసములు ముడుతమా! ఈ బంగారు నొమ్ములు ధరింతమా!

షష్టివాగురిరల్లోప మవాప్యో రుపసర్గయోశ్చ। ఆపం చైవ హలంతానాం యథా వాచా నిశా దిశా॥ అని వాచాశబ్దము.

మత్తకోకిలము. ఇంచుఁబోణిరొ పుష్పకాఖ్యస♦మిద్ధ మైనవిమాన మ
భ్యంచదర్కవిభావికాశము ♦ యత్నుఁ నగ్రజుఁ బోర ని
ర్జించి తెచ్చితి హృద్య మయ్యెడఁ ♦ జేరి యిద్దఱి మెంతయున్
బంచదివ్యసుఖోపభోగము ♦ జాన! పొందుచు నుందమా. ౯౯౨

ఇంచుఁబోణిరొ = చెఱువవలె మనోజ్ఞమైనదానా, పుష్పకాఖ్య = పుష్పక

మనుపేరుగల, సమిద్ధవిమానము = మిగులఁ బ్రసిద్ధికెక్కిన విమానము,అభ్యంచత్ = అన్నిప్రక్కలఁ బ్రకాశించు, అర్క-విభా = సూర్యకాంతివంటికాంతిచే, వికాసము = విచ్చినట్లుండినది, హృద్యము = మనోజ్ఞమైనది, చంచత్ = ఒప్పుచున్న, ఇష్ట = మనసునకు సరివడిన సుఖోపభోగమున్ = సుఖానుభవమును.

తా. సీతా! పుష్పక మని ప్రసిద్ధికెక్కిన యీవిమానము నలుప్రక్కల వ్యాపించు సూర్యకాంతివంటి కాంతిగలది. దీనిని మాయన్నయగు కుబేరుని యుద్ధమందు జయించి తెచ్చితిని. ఇది మిగుల మనోజ్ఞమైనది. దీనియందు మన మిద్దఱము గడియ గడియకు మాఱుచున్న క్రొత్తక్రొత్త సుఖభోగముల ననుభవించుచుందమా!

మత్తకోకిలము—ర స జ జ భ వ—గురువు యింట యతి.

క. వదనము తామరస(శ్రీ), సదనము నునుముద్దు గుల్కు ♦ చందము చెడె నీ
యదనున రోదనమున నీ,యదవద నెద వదలి నేలు♦మా నన్ను దయన్. ౫౫౩

వదనము = నీముఖము, తామరస(శ్రీ) = కమలశోభకు, సదనము = స్థానము, అదనునన్ = సమయమందు, రోదనమునన్ = ఏడ్చుచే, అదవదన్ = కలఁతను, ఎదన్ = హృదయమందు.

తా. కమలములకాంతిగల నీముఖము చూచుటకు ముద్దుగుల్కుచుండునది యీసమయమున నీవు ఏడ్చుటచే దానికి సహజవిధము చెడినది. ఈవ్యాకులత్వము వదలి నన్ను దయతో నేలుము.

క. ఈ రీతి నమురుఁ డాడఁగ, నారీమణి చీరకొంగు ♦ నం దనవదనం
బారఁగఁ గప్పుచుఁ గన్నుల, నీరొడికఁ గట్టు చుండ♦నివ్వెఱనుండెన్. ౫౫౪

తా. ఈవిధముగ రాక్షసుఁడు తన్నుఁ బలుకఁగా స్త్రీరత్నమగు సీతాదేవి వాని ముఖము కానరాకుండునట్లు చీరకొంగునఁ బూర్ణముగఁ గప్పి కన్నుల నీరు కాల్వలుగాఁ బ్రవహింప నిండు భయమున నుండెను.

చ. అది గని రావణుం డను ధ♦రాత్మజతో సతి! ధర్మలోపబు
ద్ధ్యుదితము సిగ్గు చాలు, వల ♦ దూరక యేడ్వఁగ, ధర్మలోప మిం
దెది వచియింపుమీ, కన ఋ ♦ మీశులు దైవకృతానుబంధమున్
మది గణియింప రోటు, విను ♦ మా పలుమాటలిఁకేల మైథిలీ. ౫౫౫

తనముఖమును వాఁడు వర్ణించుటచే నదియును గానరాకుండునట్లు కట్టుకొన్న చీరకొంగున ముఖము మూసికొనఁగా సిగ్గుచే మూసికొన్నట్లు రావణుఁడు తలఁచి చెప్పుచున్నాఁడు.

ధర్మలోపబుద్ధ్యుదితము = సతిననుధర్మమునకు హాని వచ్చు ననుబుద్ధి వలనఁ గలిగినది, దైవకృతానుబంధమున్ = దైవముచేఁ జేయఁబడిన సంబంధము గణియింపరోటు = లెక్కింపరాదేమి.

పరపూర్వా స్త్రియా స్త్వన్యా స్నప్తప్రోక్తా స్వయంభువా।
పునర్భూ స్త్రివిధా తాసాం స్వైరిణీతు చతుర్విధా।
కన్యా వా ఋతయోని ర్వా పాణిగ్రహణదూషితా।
పునర్భూ ర్ప్రథమా ప్రోక్తా పునస్సంస్కారకర్మణా।
దేశధర్మా నపేక్ష్య స్త్రీ గురుభిర్యా ప్రదీయతే।
ఉత్పన్న సాహసాన్యస్మై సా ద్వితీయా ప్రకీర్త్యతే।
మృతే భర్తరి తు ప్రాప్తా దేవరాదీ నపాస్య యా।
ఉపగచ్ఛే త్పరం కామా త్సా తృతీయా ప్రకీర్తితా।
ప్రాప్తా దేశా ద్ధనక్రీతా క్షుత్పిపాసాతురా చ యా।
త వాహా మిత్యుపగతా సా చతుర్థీ ప్రకీర్తితా॥—నారదుఁడు.

రెండుమార్లు పెండ్లాడినదానిపేరు పునర్భువు. ఇది మూఁడు విధములు. అందు స్వైరిణి యనునది నాలుగు విధములు. ఋతయోనికాని యఋతయోని యైన కన్య కాని ముం దొకని పెండ్లాడి వాని వదలి మఱియొకనిఁ బెండ్లాడినేని యది మొదటిపునర్భువు. ఎవతె దేశధర్మముల నలక్ష్యపఱిచి వ్యభిచరించునో దానిని దాని పెద్దవాండ్రు మఱియొకని కిచ్చిరేని యది రెండవది. ముగఁడు మరణిం పఁగా మఱఁదుల మాటలో నిలువక మఱియొక మగవాని మన్మథవశయై మఱగునో యది మూఁడవది. ధనమునకుఁ గొన్నదికాని, యూఁకలిదప్పులు సైపలేక నా కన్నము పెట్టి భరింపుము నీయొద్ద నుండెదనని భార్యగా నుండునది నాలుగవది. వీరందఱు ఋషిప్రోక్తలే కావున నిం దేదో యొకవిధము ననుసరించి పునర్భువు ధర్మముచొప్పున నన్ను నీవు గ్రహింపవచ్చునని రావణు నభిప్రాయము—గోవింద రాజీయము. అష్టవిధవివాహములలో రాక్షసవివాహము అనఁగా బలాత్కారముగఁ గన్యను గ్రహించుట (కృష్ణుఁడు రుక్మిణిని హరించినట్లు) ఋషులు గణించియే యున్నారు. కావున నేను నిన్ను బలవంతముగాఁ దెచ్చితిని. కావున నీవు నా భార్య పగుట ధర్మవిరుద్ధము గాదు అని రావణు నభిప్రాయము. రాక్షసవివాహము కన్య విషయమైయేగాని వివాహితస్త్రీ విషయము గాదు. ఇట్లు వాఁడు చెప్పుట తమో గుణప్రాధాన్యమున నని మాహేశ్వరతీర్థీయము. ఇంత తమోగుణప్రధానుఁడు సాత్త్విక భక్తుఁ డెట్లు కాఁగలఁడో వా రాలోచించినవారు గారు. ఈ కారణముచేతనే తిలక వ్యాఖ్య వారివాదమును ఖండించెను.

తా. సీతాదేవి తన ముఖమును గప్పుకొనుట చూచి రావణుఁ డామెతో నిట్లనియె. సతీ! పతివ్రతాధర్మము చెడునను నభిప్రాయముతో సిగ్గువడుచున్నావు. చాలుఁ జాలుఁ సిగ్గుపడవలసిన పనిలేదు. వీడువవలసిన పనిలేదు. ధర్మమునకు

లోపము కలిగించు కార్యమిం దేమున్నది ? దైవకృతసంబంధమును వివాహము లందు ఋషీశ్వరు లొకటిగా లెక్కింపలేదా ! ఏల యూరక యెక్కువ మాటలు ?

ఉ. జానకి త్వత్పదాంబుజర ♦ జస్తిలకాన్విత శీర్షయు క్తిఁ జం
ద్రాసన వేఁడువాఁడను, ద ♦ యామతి నేలుము నీదు దాసుఁడన్
సూనశరార్తిఁ జిక్కి యిటు ♦ శూన్యతరోక్తులు పల్కినాఁడ నో
మానిని! రావణుండు నొక ♦ మానవతిం బడ మంటి మ్రొక్కనే. ౯౫౬

త్వత్ = నీయొక్క, పదాంబుజ = పాదకమలముల, రజన్ = ధూళియు నెడి, తిలకాన్విత = తిలకముతోఁగూడిన, శీర్ష యుక్తిన్ = పదితలలతో, సూనశరార్తిన్ = కామబాధచే, శూన్యతరోక్తులు = నీచపుమాటలు, వాఁడు స్త్రీకి నమస్కరించుట వానికే యాశ్చర్యకరముగా నున్నది.

తా. జానకీ! నీ పాదధూళి నాశిరస్సున ధరించి నిన్నుఁ బ్రార్థించెదను. నేను నీ దాసుఁడను. దయతో నన్నేలుము. మన్మథతాపమునఁ జిక్కి యీ ప్రకారము నీచపుమాట లాడితిని. నీ పాదములకు నాపదితలలు సోఁక నమస్కరించితిని గాని రావణుఁ డొక యాఁడుదాని కాలు దాఁకి మ్రొక్కునా ? ఇందు రసాభాస మని తీర్థీయులు, రసాభాస మనఁగాఁ దనకు నిష్టములేని స్త్రీతోఁ గలియఁ గోరుట.

తోటకము. అని యీగతిఁ బల్కి ద ♦ శాస్యుఁడు దా
జనకాత్మజ నాత్మను ♦ సంతసిలెన్
వనితామణి దక్కును ♦ నా కిఁక బో
యని యంతకపాళవ ♦ శాత్మకుఁ డై. ౯౫౭

అంతకపాశ = యమపాశమునకు, వశ = స్వాధీనపడిన, ఆత్మకుఁడై = ప్రాణము గలవాఁడై.

తా. ఈ ప్రకారము సీతను బలికి రావణుఁడు తనలో నీస్త్రీరత్నము నాకుఁ దక్కును నిజము అని యమపాశములకు వశపడిన వాఁ డగుటచేఁ దలఁచెను.

తోటకము—నాలుగు స గణంబులు. తొమ్మిదవయింట యతి.

—♦ ౫౬-వ సర్గము. సీత రావణునిఁ బరుషోక్తు లాడుట. ♦—

కం. వలలాశనుఁ డిటు పల్కిన, పలుకులు విని సీత దుఃఖ ♦ భరకర్శిత యై
పులుపోఁచ యడ్డముగఁ దాఁ, బలికెన్ నిర్భీతి నసుర ♦ పాలకుతోడన్. ౯౫౮

వలల+అశనుఁడు = మాంసభక్షకుఁడు-రాక్షసుఁడు, దుఃఖభరకర్శితయై = దుఃఖాతిశయముచేఁ జిక్కినదై, పులుపోఁచ = గడ్డిపోఁచ, నిర్భీతిన్ = భయములేక, పతివ్రతలగు స్త్రీలు పరపురుషులతో సాక్షాత్తుగ సంభాషింపరాదు గనుక గడ్డి పోఁచ యడ్డము వైచెను. నీ వీ గడ్డిపోఁచతో సమాన మని భావము. నిర్భీతిన్ = తన పాతివ్రత్యబలముచే వీఁడు తన్నేమియుఁ జేయఁజాలఁ డను ధైర్యముగలదు

కావున భయములేదు. భయము లేనపుడు దుఃఖ మెట్లు వచ్చు ననిన రామవియో గము కలుగుటచేతను, దననిమిత్తమై రామచంద్రుఁ డెంతశోకించుచున్నాఁడో యను కారణముచేతను శోకించెను. ఈమెయం దిట్టిశక్తిగల దని రామచంద్రమూర్తియు నెఱుఁగు నని యుద్ధకాండము ౨౭౧ వ పద్యము.

చ. చెలువల మిన్న ద న్నిపుడు శీలమహత్త్వముపేర్మిఁ గాచుకోఁ
గలదని పంక్తికంధరుఁడు కాండధి వేలను బోలె మీఱుఁగాఁ
వలతియుగాఁడటంచు నతిబాపుఁడు మండెడుమంటపోలికం
దలఁపున నేని ధిక్కృతి యొనర్పఁగ లేఁడని నే నెఱుంగుదున్.

స్త్రీలతో బలవంతముగా భోగించినవాఁ డలపగిలి చచ్చు నన్న యువ్వరస రావణున కిచ్చిన శాపము మనస్సునం దుంచుకొని నిర్భయ యయ్యెను. బలాత్కరించెనా యోగబలముచే నదృశ్యను అస్పృశ్య నగుదును అనుబుద్ధిచే నిర్భయ యని తెలిక వ్యాఖ్య.

బలాత్కారమును నిషేధించు శాపము రావణునకుఁ గలదని సీత కిప్పటికిఁ దెలియదు.

సీ. సత్యసంధుఁడు పరి ♦ జ్ఞాత సుస్థిరుఁడును, ధర్మసేతువు నగు ♦ దశరథునకుఁ
బుత్రుండు త్రిభువన ♦ పూజ్యుండు రాముండు, విశ్రుతనాముండు ♦ విపుల నేత్రుఁ
డాయతబాహుఁ డ ♦ త్యంతధర్మాత్ముండు, ప్రాణవిభుండు దై ♦ వంబు సుమ్ము
నిన్నుఁ జంపఁగ నున్న ♦ నిస్తులవీరుఁడు, నవాలక్ష్మణుఁడు హరి ♦ స్కంధుఁ డాతఁ
తే. డవని జనియించె నిక్ష్వాకు♦నన్వయమున, నేమియో ప్రేలెదవు రాము♦ నెదుటనీవు
నన్నుఁ జెనకియయుండిన ♦ నిన్ననంద, ధరకు బలిపెట్టియుండఁడే ♦ ఖరునిమాడ్కి.

సత్యసంధుఁడు = సత్యప్రతిజ్ఞగలవాఁడు, సత్యమే మేరగాఁగలవాఁడు, పరిజ్ఞాత = లోకప్రసిద్ధుఁడు, ధర్మసేతువు = ధర్మముయొక్క మర్యాద చెడనీయక నిలుపువాఁడు, ధర్మమునకు సేతువు = అనకట్ట = ఏటిలో నీళ్లు వ్యర్థముగాఁ బోకుండ నిలుపునది యనకట్ట కావున నట్టులే యీయన ధర్మము చెడకుండ రక్షించువాఁడు (లేక) ధర్మమును సేతువుగాఁ గలవాఁడు ధర్మసేతువు. దాఁటరానియేటికి నీ ప్రక్కను లాప్రక్కఁ బోవుటకై సేతువు నిర్మింపఁబడును. కావున సంసారనది తరించుటకు ధర్మమును సేతువుగాఁ గలవాఁడు. ఇట్టివాని కోడలనయియుండి యెట్టు లధర్మకార్యమును జేయుదును? దీనివలన నాకకార్యము చేయువారు తమవలనఁ బూర్వుల కపకీర్తి పాపము రాకుండునట్లు కనిపెట్టవలయు నని భావము. పరుల కపకీర్తి నరకబాధ వచ్చుకార్య మెవరును జేయరాదు. దైవంబుసుమ్ము = నాకు మాత్రమే కాదు సర్వలోకములకు. ఇట్టివాని భార్య నే నెట్లు చేయరానిపని చేయఁగలను? నిన్ను జంపఁగ నున్న నిస్తులవీరుఁడు = నిన్ను నెప్పుడెపుడు చంపుదునా దానికిసమయము దొరకునా యని యుండువాఁడు, హరిస్కంధుఁడు = సింహము

మూఁపురములపంటి మూఁపురములు గలవాఁడు, అవని జనియించె న్వికుక్షి నన్వయమున=వీయిక్ష్వాకువంశమునఁ బుట్టినయనరణ్యుఁడు నిన్నుఁజంపునని శపించెనో యీవంశమున నాకార్యమునకై పుట్టినవాఁడు, ప్రేలెదవు = వడరెదవు. రాముఁడు దేవెయని, దీనుఁడని, దుర్బలుఁడని మనుష్యుఁ డని రావణుఁ డన్నమాటల కిది ప్రత్యుత్తరము.

తా. ఓరీ! నీవు దిక్కులేని దానిని శీలహీనను బలికినట్లు పలుకుచున్నావు. నన్ను నీ వేమని తలఁచితివిరా? సత్యప్రతిజ్ఞ కలవాఁడును, సత్యము మేరగాఁ గలిగి దానిని దాఁటనివాఁడును, ధర్మాత్ముఁడని జగత్ప్రసిద్ధుఁడును, ధర్మమందు నిలుకడ గలవాఁడును, ధర్మమున కనకట్ట యయి ధర్మమే తరణోపాయముగాఁ గలవాని కోడలను-నీ వొక్కరథము మీఁద నొక్కదిక్కునఁ బోఁగలవాఁడవు. ఆయన పది దిక్కులఁ బోఁగలవాఁడు. ఒక్కతేరిని నడపినట్లు పదితేరుల నేకకాలంబున నడపఁ గలవాఁడు. అట్టిన బండితవుత్రుఁ డన్నట్లు రాముఁడు శూరపుత్రుఁ డని యందువా? ఆయననికొడుకు రామచంద్రుఁడు ముల్లోకములందుఁ బూజ్యుఁడు. నీవలె భయముచేఁ గాదు, భక్తిచేఁ బూజ్యుఁడు. కొందఱిచేత మాత్రమే కాదు. దేవ మనుష్య తిర్య గ్జాల వృద్ధ స్త్రీ పురుష పశు పక్ష్యాదులచేతను బూజ్యుఁడు. రాముఁ డని ప్రసిద్ధి కెక్కినవాఁడు. నీవో హింసించి బాధించి రావణుఁ డని ప్రసిద్ధి కెక్కినవాఁడవు. ఆయనయో రమింపఁజేసి రమించి రాముఁ డని ప్రసిద్ధి కెక్కినవాఁడు. విశాలములయిన నేత్రములు గలవాఁడు. నీవలె భయంకరము లైన మిడిగ్రుడ్లు గలవాఁడుకాఁడు. దీర్ఘములైన బాహువులు గలవాఁడు, ఆయనచేతులు చూడఁగానే యెట్టివారికైన నీయన మహాపురుషుఁ డను నభి ప్రాయము గలిగించువాఁడు, నీవలె తుక్కిపురుగులవలె విశేషహస్తమస్తక పాదములు గలవాఁడుకాఁడు. మిక్కిలి ధర్మస్వరూపుఁడు. నీవలె ధర్మవిరుద్ధస్వభా వుఁడు కాఁడు. నాకుఁ బ్రాణవిభుండు, నా ప్రాణములకు నధిపతి, నా ప్రాణము లాయనస్వాధీనమందు ఆయనధారణ పోషణములకు లోపడియున్నవి. నా ప్రాణము లపై విభుత్వము నాకును లేదు. కావున నే నాయనసొత్తు. దీనిని మఱియొకరి స్వాధీనముచేయు నధికారము నాకు లేదు. దీనిని భోఁగొట్టుకొనుట కాపాడుకొనుట యాయనకార్యము. నీవనుకూలుఁడవైతివా నాకువలె నీకును ప్రాణవిభుఁడే, కాక ప్రతికూలించితివా నీకుఁ బ్రాణవిభుఁడే. యముఁడు (ఇచ్చటఁ బ్రాణవిభుశబ్దము జీవితేశశబ్దపర్యాయముగా గ్రహింపవలయును. భవేత్ప్రియే జీవితేశో నాయమే నానా॥ర॥ ప్రాణములుదీయువాఁడు యముఁడే కదా) కాఁబట్టియే దైవము. నాకు మాత్రమే కాదు నీకును. కావున నీ వాయనను బూజింపవలయును గాని ధిక్కరించి చెడిపోరాదు. నీవు మొదటినుండి యాయనను ధిక్కరించుచున్నాఁడవు కావున నిన్నుఁ జంపుటకై యుండు నసమానశౌర్యముగలవాఁడు, చిచ్చునకుఁ

దోఁడు కరువలి వచ్చినక్రియ లక్ష్మణునితోఁ గూడియుండువాఁడు. ఆయన దరిద్రుఁడంటివి. కాఁడు, సర్వదా సలక్ష్మీకుఁడు. (చిహ్నా మోహ్నస్సలక్ష్మీకే సామిత్రౌ సారస స్త్రియాం అని నానా॥ ర॥ లక్ష్మి యూయవఁను విడిచియుండదు. ఎట్లు తెలియవలె నందు వేమో? స + హ + లక్ష్మణుఁడు = పరబ్రహ్మలక్షణమువంటి లక్ష్మణములు గలవాఁడు. పరబ్రహ్మలక్షణములు పరబ్రహ్మమందుఁ గాక మఱియెందుండును? పరబ్రహ్మ మంత్రణయో. ॥నానా॥ సింహము మూఁపురములవంటి మూఁపురములు గలవాఁడు కావున సింహము క్షుద్రమృగమును జూచునట్లు నిన్నుఁ జూచును. అట్టి దైవము, లక్ష్మీవంతుఁడు, వైకుంఠమున నుండక యిక్కడి కేల వచ్చెనందువా? అనరణ్యుని శాపప్రకారము నిన్నుఁ జంపుట కే యిక్ష్వాకువంశమునఁ బుట్టెను. ఈ విషయములు దెలియక యేమేమో పదరెదవు. అట్లయిన నన్నేల యింతపఱుఁ జంపరాదందువా? నెపమున్నకై కాచి యున్నాఁడు. నన్ను నీవాయనయెదుట దాఁకియుండిన ఖరుని బలిపెట్టినట్లు నిన్ను నేలకు బలియిచ్చియుండును. ఎదుటఁ బడలేదు, కావున బ్రతికియున్నావు. ఎదుటఁ బడినఁ జచ్చినవాఁడ వనియే నమ్ము.

ఉ. భీకరరూప మంచుఁ బటు ♦ భీమబలాఢ్య మటంచు రాక్షసా
నీకము నెన్ని దీ విచట ♦ నిర్విష హూచును దార్క్ష్య త్రోల ద
ర్వీకరరాజి యట్లు తల ♦ త్రేలఁగ వైచి పడున్ మదీశచా
మీకరపుంఖ బాణతతి ♦ మ్రింగఁగ వీచులు గంగయొ డ్డనన్. ౬౮౦

భీకరరూపము = భయము కలిగించు నాకారము గలది, పటుభీమబలాఢ్యము = గృఢమై భయంకరమైన బలముయొక్క యతిశయము గలది, రాక్షసానీకము = రాక్షససేన, నిర్విషము = నిర్గతవిషము, పోయినవిషముగలది. తార్క్ష్యత్రోల్ = గరుత్మంతునియెదుట, దర్వీకరరాజి = పాములగుంపు, మత్ + ఈశ = నా భర్తయొక్క, చామీకరపుంఖ = బంగారుపిడులుగల, బాణతతి = బాణముల సమూహము, వీచులు = అలలు.

తా. నారాక్షససేన భయంకరాకారము గలది, దృఢమై భయంకరమైన బలముగలది యని యూఁడుది యగు నా యెదుట నిచ్చట నీ మూలయింట్లో గేహేశూరుఁడవై వ్రజ్ఞలు పలికెదవు. నీ సేనాబలము భయంకరత్వ మెంతపఱకు? గరుత్మంతుని కంటఁబడువఱకేకదా పాములభయంకరత్వము బలము. ఆవలఁ దల వంచుకొని నేలఁబడునుగదా. అట్టులే నీ బలమంతయు నా భర్త ప్రయోగించు బంగారుపిళ్ళుగల బాణములు గంగానది యల లొడ్డును మ్రింగినట్లు నీ సేనను మ్రింగును.

చ. వరమున దేవదైత్యుల క ♦ వధ్యుఁడ వైనను నాదుభర్త కా
కరమును గల్గఁ జేసి బ్రదు ♦ క్క వశమా రణనీమ నీకు, న

ధ్వరమున యూపబద్ధపశు ♦ భంగిని నీవు మనంగఁ జాల వా
శరవర! రామభీకరని ♦ శాతశరాళికి గోచరుండ వై. ౯౬౧

అవధ్యుఁడవు = చంపరానివాఁడవు, ఆకరము = ఆగ్రహము, అధ్వర మున = యజ్ఞమందు, యూపబద్ధపశుభంగిని = యూప స్తంభమునకుఁ గట్టఁబడిన పశువువలె, మనంగఁజాలవు = బ్రతుకలేవు, ఆశరవర = రాక్షసశ్రేష్ఠుఁడా! రామ= శ్రీరామునియొక్క, భీకర = భయంకరమైన, నిశాత = పదునైన, శరాళికి = బాణసమూహమునకు, గోచరుండవై = కనఁబడినవాఁడవై.

తా. నీవు వరబలమున దేవతలచే దైత్యులచేఁ జావకపోదువుగాక. నాథర్తకుఁ గోపము వచ్చినట్లు చేసితివేని యుద్ధమందు నాథర్తచేఁ జావకుండ నావరములు కాపాడఁజాలవు. నాథర్త దేవదైత్యుల తెగలలోఁ జేరినవాఁడు కాఁడు. నామగఁడు సంకల్పించెనేని నీకు వరము లిచ్చిన బ్రహ్మరుద్రాదులను గూడఁ జంపఁగలఁడు. ఇఁక వారివరములు నిన్నేమి కాపాడఁగలవు? అదియును గాక మనుష్యులచేఁ జావనట్లు నీకు వరము లేదుకదా. కావున యజ్ఞమందు యూప స్తంభమునకుఁ గట్టఁబడిన పశువు చచ్చుట యెట్లు సిద్ధమో నామీఁద మనస్సు పెట్టిన నీవు చచ్చుట సిద్ధము. రామబాణముల బారిఁబడి నీవా బ్రతుకఁగలవాఁడవు?

కం. రాక్షస! కోదండోద్దీపిత, చక్షువులన్ నిన్ను రామ ♦ చంద్రవిభుండున్
వీక్షించిన దగ్ధుఁడ వై, నీక్షితి తత్క్షణము కూల ♦ వే నీచమతీ. ౯౬౨

తా. నీచబుద్ధిగలరాక్షసా! రామచంద్రమూర్తి కోపముచే మండుచున్న కన్నులఁ జూచినంతమాత్రముచేతనే యానిమిషమునందే కాలి నేలఁబడవా? కుక్కను గొట్టను బచ్చెనకోల కావలయునా, యున్నట్లు నిన్నుఁ జంపుటకు బాణ ప్రయోగములు కావలయునా?

శా. పాలేయాంశుకబింబముఁ వసుమతిం ♦ పాతంబుఁ గావించు, దో
ర్లీల న్నాశము నైనఁ జేయు జలధిం ♦ గ్రీడాగతిఁ శోషిలఁ
హేలారీతిని జేయఁజాలు ఘనుఁ డా ♦ నిస్తుల్యవీర్యుండు పో
యాలిఁ రక్తను బందినుండి విడఁ జే ♦ యం జాలఁడే రక్కసా. ౯౬౩

సముద్రము దాఁటి రాముఁ డిల్లు రాఁగలఁ డను రావణుమాటకు సీతా దేవి ప్రత్యుత్తర మిచ్చుచున్నది.

పాలేయాంశుకబింబముఁ = చంద్రబింబమును, వసుమతిఁ = భూమి మీఁద, పాతంబుఁగావించుఁ = పడునట్లుచేయును. ౧౧౧౩ పద్యము చూడుఁడు. దోర్లీలఁ = భుజబలవిలాసముచే, జలధిఁ = సముద్రమును, శోషిలఁ = ఎండు నట్లు, హేలారీతిని = అవలీలగా, చేయఁజాలును = చేయఁశక్తిగలవాఁడు. యుద్ధ కాండము రరర పద్యము చూడుఁడు. పద్భ్యాం యాంతు ప్లవంగమాః॥ వానరులు

కాలినడకతో బోదురుగాక యని రామచంద్రమూర్తి చెప్పెనుగదా. నిస్తుల్య = సమానములేని, వీర్యుండు = శౌర్యముగలవాడు, ప్రోయాలిన్ = ఇల్లాలు, ప్రోలు + ఆలు — ప్రోయాలు. పురశబ్దభవము ప్రోలు, తద్భవమున నర్థభేదము. రక్తను = తనయం దనురాగముగల దానిని, బంది = చెఱ, విడఁజేయంజాలఁడే = విడిపింప లేఁడా!

తా. నీ బలపరాక్రమముల గుఱించి నీవు చెప్పినవి దంభవాక్యములు. వాస్తవము చెప్పెదను వినుము. రామచంద్రమూర్తికిఁ గోపమువచ్చినా చంద్రునైన నేలఁ బడఁగొట్టును. రూపము కానరాకుండనైన భుజబలముచేఁ జేయఁగలఁడు. సముద్రము నాటవో లె నెండింపఁగలఁడు. అటువంటి యసమానబలుఁ డీతుచ్ఛసముద్రమును దాఁటి వచ్చి తనయం దనురాగముగల తన యిల్లాలిని జెఱనుండి విడిపింపలేఁ డని తలఁచితివటరా, రాక్షసా! అవశ్యము విడిపించును.

క. గతరముఁడవును గతాయువు, గతేంద్రియుఁడు గతబలుఁడవు ♦ కావుట ఖల నీ
కతమున వైధవ్యంబున, గుతిలపడుట లంక యేటి ♦ గో యీపొగరుట. ౬౬౨

నా యైశ్వర్యము చూడు, నా యిండ్లు మేడలు పట్టనము చూడు అనిన మాటకుఁ బ్రత్యుత్తర మిచ్చుచున్నది.

నీవుగతరముఁడవు = తొలఁగిపోయిన లక్ష్మీకలవాఁడవు, నాభర్త రమాగతుఁడు. నీవు గతాయువు = క్షీణించిన యాయువు గలవాఁడవు, ఏకపత్నీవ్రతుఁడైన నాభర్త దీర్ఘాయుష్మంతుఁడు. గతేంద్రియుఁడవు. నీవు స్త్రీవ్యసనాసక్తుఁడవు కావున నింద్రియబలము క్షీణించినవాఁడవు. నాభర్త జితేంద్రియుఁడు. నీవు గతబలుఁడవు = ఆకారణముచేతనే నీవు బలహీనుఁడవు. నాభర్త బలయుతుఁడు. కావుటన్ = అయినకారణముచే, ఖల = దుష్టుఁడా, నీకతమునన్ = నీవు కారణముగా, లంక - వైధవ్యంబునన్ = విధవాత్వముచే, భర్తలేనిదై. ఇక్కడ లంకయనఁగా లక్షణచే లంకాపురస్త్రీలు విధవలగుదురని భావము. కుతిలపడుట = బాధపడును. "ఆయుర్బలం యశోలక్ష్మీ పరదారాభిమర్శనాత్, సద్యఏవ వినశ్యంతి" యను స్మృతి వాక్యము గ్రహింపనగు.

తా. నీ యైశ్వర్యము, నీ గృహములు, లంక నీకింకను గల దని నన్నాశ గొలిపెదవు. ఎప్పుడు నీవు పరస్త్రీని కామదృష్టి స్పృశించితివో యప్పుడే నీసంపద నాశము. ఆయున్ను ఇంద్రియబలము దేహబలము సర్వము నాశమైనదని తలంపుము. నీకారణమున లంకాపురము పతిలేని దగును. అందలి స్త్రీలు విధవ లగుదురు. ఇంతమాత్రమునకా యీపొగరు. వినాశకాలము సమీపించినను పొగరుచేఁ దెలసికొనలేక యున్నావు. ఎంత మూఢుఁడవురా!

క. నాపతిపార్శ్వంబును నెడఁ, బాపుటచే నన్ను నబలఁ ♦ బాపాత్మా యీ
పాపంబు సుభోదర్కం, బేపాటియుఁ గాదు చూడు ♦ మీ నీ కెటులుట. ౬౬౩

అబల = అల్పబలముగలదానను, సుఖోదర్కంబు = ముందుసుఖమిచ్చునది, వీపాటియు = వీమాత్రము, ఎటులు – కళయైనను అర్థవిశేషమున మఱి, లేక, ఉండి, మొదలగువానివలెను వర్ణము వచ్చెను.

తా. అల్పబలముగల నన్ను నాభర్తయొద్దనుండి యెడఁబాపుటచే పాపాత్ముఁడా నీపాపము నీకుఁ గొంచెమైనను సుఖము గలిగింపఁజాలదు. చూచుచుండుము.

ఉ. దైవబలంబుఁ గల్గు మహిఁ ♦ తద్యుతిమంతుఁడు ధర్మశీలి స
ద్భావుఁడు నిర్భయుండు వితత ♦ ప్రతిమానవిహీనశౌరతన్
గేవలుఁ డుగ్రసత్త్వమృగ ♦ కీర్ణమహాటవి నున్నవాఁడురా
రావణ బాణవర్షమునఁ ♦ గ్రక్కఁగఁ జేయు భవద్బలోద్ధతుల్. ౬౬

మహితద్యుతిమంతుఁడు = గొప్పకాంతిగలవాఁడు, వితత = విస్తారమైన, ప్రతిమానవిహీన = అసమానమైన, శౌరతన్ = శౌర్యముచే, కేవలుఁడు = అద్వితీయుఁడు, అటువంటివాఁడు రెండవవాఁడు లేనివాఁడు. ఉగ్రసత్త్వ మృగకీర్ణ మహాటవిన్ = భయంకరమైన బలముగల మృగములచే వ్యాపించిన పెద్ద యడవియందు, భవత్ = నీ, బలోద్ధతుల్ = బలగర్వములను.

తా. నామగనికి దేహబలమే కాదు, దైవబలము గలదు. కావున మిక్కిలి తేజస్సు గలవాఁడు. నీకు దైవబలములేదు. కావునఁ దేజస్సు లేదు. నీవు చెప్పిన దేవె, జోగి నీవే కాని రామచంద్రుఁడు కాఁడని వానిమాట కిది సమాధానము. ధర్మయుక్తమైన నడవడిగలవాఁడు, మంచిమనస్సుగలవాఁడు. భయమెట్టిదో యెఱుఁగనివాఁడు. విస్తారమై యసమానమైన శౌర్యమునందు నంతటివాఁడు వేఱొకఁడు లేనివాఁడు. భయంకరములైన మృగములచే నిండినయడవియం దున్నాఁడు. నీబలమును నీగర్వమును బాణవర్షమున గ్రక్కించును, ప్రతిమానవిహీనుఁ డనుట చేతనే కేవలత్వము బోధపడుచుండ మరల కేవలుఁ డనుట వునరుక్తికాదా యని శంకింపరాదు. "ఏక మే వాద్వితీయం బ్రహ్మ" అనుచో నన్వయించిన ట్లన్వయింప వలెను. కేవలశబ్ద మేకత్వమును, ప్రతిమానవిహీనుఁ డనుట అద్వితీయత్వమును బోధించెడిని. అట్టివాఁ డాయవ యొకఁడే కాని రెండవవాఁడు లేఁ డనుట.

కం. కాలవశులైన పురుషులు, కాలప్రేరణముఁ జేసి ♦ కార్యములందున్
జాలఁ బ్రమాదము పడుదురు, మేలని దుష్కార్యములను ♦ మేకొందు రుమీ.

కాలవశులు = మృత్యువునకు నధీనపడినవారు, ప్రమాదము = పొరపాటు, మేకొందు = అంగీకరింతురు.

తా. మృత్యువు సమీపించినవారు కాలప్రేరణముచేత వారువారు చేయఁదగు కార్యములందు వెచ్చరికపడ్డవారై చేయరాని చెడుకార్యములవలన మేలున్న దని యవి చేయ సంగీకరింతురు.

కం. అట్టివినాశపుఁగాలము, పుట్టెం జుమి నీకు ననుర♦పుంజమీఁకు నిఁ
గట్టికొని యున్నసతులకు, నిట్టు ననుఁ నీవు బల్మి♦నిటఁ దెచ్చుటచేఁ. ౬౬౮

అసురపుంజములకుఁ = రాక్షససమూహములకు.

తా. ఆ విధముగా నాశమై పోవుకాలము, నీకు రాక్షససమూహమునకు నిన్నుఁ గట్టుకొన్న స్త్రీలకు నీవు నన్ను బలవంతముగాఁ దెచ్చుటచే, నేకకాలమునఁ గలిగెను.

తే. క్రతుపుమధ్యంబునందు స్రు♦గ్భాండమండి,తంబు బ్రాహ్మణమంత్రపూ ♦ తంబువేది
మాలఁ డంటఁగ వశమె యా♦లీల సతిని, రామపత్నిని నఁ జూడ♦రా దురాత్మ.

క్రతువు = యజ్ఞము, స్రుక్భాండమండితంబు = స్రుక్కులు మొదలగు నుపకరణములచే నలంకరింపఁబడినది, బ్రాహ్మణమంత్రపూతంబు = బ్రాహ్మణులచ్చరించు వేదమంత్రములచేఁ బవిత్రమైనది, వేది = తిన్నెను, సతిని = పతివ్రతను, రామపత్నిని = రామచంద్రమూర్తి భార్యను, దురాత్మ = చెడుమునస్సు గలవాఁడా!

తా. యజ్ఞశాలమధ్యమున స్రుక్కులు మొదలగు నుపకరణములుగల పాత్రములచే నలంకరింపఁబడి వేదమంత్రములచే బ్రాహ్మణులచే పవిత్రము చేయఁబడిన వేదిని మాలవాఁడు తాఁక వశమా? ఆ విధముగ పతివ్రతను రాముభార్యనైన నన్ను వేదినిగాను నిన్ను మాలవాఁడుగాను నెంచుకొనుము.

ఆ. ధర్మనిత్యుఁడైన ♦ దశరథ సుతవర్య, ధర్మపత్ని సాధ్విఁ ♦ దరమె నీకు
రాక్షసాధముండ♦రూక్షదుశ్చరితుండ, పాపి నన్నుఁ దాఁక♦జాలిశుండ! ౬౭౦

తా. ధర్మము విడనాడని దశరథకుమారుని ధర్మపత్నినై పతివ్రతనైన నన్ను రాక్షసాధముండా! పాపుండా! దుష్టచరితుండా! మూఢుండా! నీవు తాఁక సాధ్యమా!

కం. అరవిందబృందముల నన,వరతము రాయంచతోడ ♦ వరకేళీత
త్పర యగుహంసాంగన యే,కరణిఁ దృణస్థంబు నీరు ♦ కాంక్షిం గనెడిఁ. ౬౭౧

అరవిందబృందములఁ = కమలసమూహములందు, అనవరతము = ఎల్లప్పుడు, రా+అంచ = రాజహంస, హంసాంగన = ఆఁడుహంస, ఏకరణిఁ = ఏ విధముగ, తృణస్థంబు = గడ్డిలోనుండు.

తా. తామరలసమూహమందు రాజహంసతో నెల్లవేళల విలాసముగాఁ గ్రీడించు నాఁడుహంస యేవిధమున గడ్డిలోఁదిరుగు నీరుకాంక్షిని జూడఁగలదు?

చ. తనువు విసంజ్ఞ మియ్యది మ♦దంబునఁ గాదవేని కట్టుమీ
కనలునఁ దిందు వేని తిను ♦ కా దనుదానను గాను, నాకు నీ
తనువును జీవితం బయిన ♦ దానవ! రక్ష్యము గాదు రోరి, నా
మన మిది మద్వశంబు యువ ♦ మానము పాల్పడ నొల్ల నమ్మితిన్. ౬౭౨

తనువు = దేహము, విసంజ్ఞము = జడము, మదంబునఁ = గర్వముచే,

కనలునట = కోపముచే, రక్ష్యను = రక్షింపఁదగినది, మనము = మనస్సు, మద్వశంబ = నాయధీనము.

తా. ఓరీ! నీవలన నేను జెడను. నా కా భయములేదు. నాభర్త యిచ్చటికి రానే వచ్చును. నిన్ను జంపనే చంపును. లంక నాశముచేయనే చేయును. ఇది నిశ్చయము. నీకు నేను భయపడను. వశపడను. నీమగఁడు జెప్పుడో వచ్చును. నిన్ను రక్షించు నధికదా యనెదవు. ఇప్పుడే నిన్ను నటికిపాఱుచేసి నేమిచేసెదవు అనెదవా? వినుము. ఈదేహము జడము. దీనిని గర్వించి కట్టెదవా కట్టుము. కోపించి తినెదవా తినుము. నేను వలదనను. వీలయందువా? దానివలన నా కేహానియు లేదు. ఈదేహము నేను రక్షింపవలసినది కాదు. ఉన్నను బోయినను సంతోషములేదు వ్యసనములేదు. ఇఁక నేదిపోయిన వ్యసన మందువా? నా దేహము జెడిన నేను జెడను. నామనస్సు జెడిన నేను జెడుదును. నామనస్సు నా స్వాధీనమం దున్నది. దానిని నీ వేమియుఁ జేయఁజాలవు. మనస్సు నన్యులకు వశపఱచి యపమానపడ నొల్లను.

క. అని పరుసంబుగ వాఁకొని, కనరున మతియేమి యనక ♦ త్రోకన్యక యుం
డిన ననురుఁడు భయసంద, ర్శనముగ మండుచును ననియె ♦ సస్మితవదనా. ౮-23

పరుసంబుగన = కఠినముగ, వాఁకొని = చెప్పి, కనరునన = కోపముచే, భయసందర్శనముగ = భయముకలుగునట్లు, సస్మితవదనా = చిఱునవ్వుతోడిముఖముగలదానా! కొందఱియం దేడుపు ముఖము లెట్లుసహజములో కొందఱియందు నవ్వుముఖము లట్లు సహజమగును. అట్లు చెప్పిన ఘాటయేకాని యీదళయం దామె నవ్వుచుండిన దని భావముగాదు. అదియునుగాక యామెముఖము గుడ్డచేఁ గప్పుకొనియుండఁగా నది యెట్లుండినది వాని కెట్లు తెలిసెను?

తా. ఈప్రకారము కఠినముగ మాటలాడి కోపముచే నేమియుఁ బలుకక సీతాదేవి యూరకుండెను. అప్పుడు రాక్షసుఁ డామెకు భయము కలుగునట్లు మండిపడుచు నిట్లనియె. ఓసి నవ్వుమోముదానా!

—♦ రావణుఁడు సీతమీఁద రాక్షసస్త్రీల కావలియుంచుట. ♦—

మ. విను సీతా పదిరెండుమాసములలో ♦ విశ్వాసపూర్వంబుగా
నను గామింపఁగఁ గోరవేనియును నం♦తం భ్రాతరాశార్థ మై
నిను నావంటలవారు తున్కలుగ ఖం♦ డింపంగలా రంచు న
ద్దనుజుం డచ్చటికావుకత్తెల కనున్ ♦ దైత్యాంగనల్ వింటిరా. ౮-24

తా. సీతా! వినుము. ఇఁక పండ్రెండుమాసములలో నీవు నాయందు విశ్వాసము గలదానవై నన్నుఁ గామింపకపోయితివా పండ్రెండునెలలు వెళ్లఁగానే (భ్రాతరాశార్థము) ఉదయమున భోజనమునకై నావంటలవారు నిన్ను ముక్కలుగఁ గోసి

వండుదురు. అని చెప్పి యచ్చటి కావున్న స్త్రీలను జూచి ఓరాత్రిసాంగనలారా! విన్నారా?

ఒకరాజు మఱొకరాజును జయించి యతనిస్త్రీలను చెఱిగొనినేని వండ్రెండు నెలలు గడు వియ్యవలయు ననియు-ఆలోపల వారిమగలు వారిని విడిపించుకొనిపోవ రేని వారు చెఱపెట్టిన రాజస్త్రీలే యగుదురని భారతమున శాంతిపర్వమున రాజ నీతిపర్వమందుఁ గలదు.

ఇది జ్యేష్ఠమాసము. రామరావణయుద్ధము ఫాల్గునమాసమునందుఁ గృష్ణ పక్షమున:- హనుమంతుఁడు సీతాదేవిని దర్శించినది ఫాల్గునారంభమున, అప్పటికది పదియవ నెల జరుగుచున్న దని సీతాదేవి హనుమంతునితోఁ జెప్పెను. కావున రావ ణుఁడు సీతను హరించినది జ్యేష్ఠమాస మని యేర్పడుచున్నది. హేమంతవర్ణనము నకు-శూర్పణఖాగమనమునకు సంబంధములేదు. అది రామచంద్రమూర్తి తపో విధము దెలుప వర్ణింపఁబడెను. ఇచ్చట గోవిందరాజీయమందు సీతాపహరణము చైత్రమాసమున ననియు పంచవటీవాసము మూఁడుసంవత్సరము లనియు వ్రాయఁ బడినది. ఈ విషయము ముందు చర్చింపఁబడును.

ఉ. దింపుఁడు దీనికొవ్వు కసి ♦ దీఱఁగ నంచు వచింప వారు నై
లింపవిరోధిఁ జూచి ముకు ♦ లింపఁ గరంబులు పాదఘట్టనో
త్కంపితభూమిభాగుఁ డయి ♦ దానవనాథుఁడు దీని నిష్ఠ నా
పంపునఁ గొంచుఁ బొండు నవ ♦ పల్లవపుష్పలతావికీర్ణమై. ౯-౨౫

కసి = కోపము, నైలింపవిరోధి = దేవతాసమూహాహముల శత్రువు, ముకు లింపఁ = మోడ్వఁగా, పాదఘట్టన = కాలికొక్కుడులచే, ఉత్కంపిత = మిగుల వణఁకుచున్న, భూమిభాగుఁడయి=భూమిపరిదేశముగలవాఁడయి, పంపునఁ = ఆజ్ఞచే, నవ + పల్లవ + పుష్ప + లతా + వికీర్ణమై = కొత్తలగు చిగుళ్ళు పూలుగల తీఁగలచే నిండినదై.

తా. నా కోపము చల్లారునట్లు దీనికొవ్వు దిగఁజేయుఁడు అని చెప్పఁగా వా రంగీకారసూచకముగ నమస్కరించిరి. అంతట వాఁడు భూమి యదరునట్లు కాలితో నేల తన్నుచు రావణుఁడు దీని నిప్పుడే క్రొత్తచిగుళ్లు పూలుగల తీఁగలచే నిండినదై.

క. మానిత మైన యశోకో, ద్యానమునకు నంద మీర ♦ యనవరతము ర
క్షోనియతి నుండి యీవన,జానన నరయుండు కడు ర ♦ హస్యముగాఁగన్. ౯-౨౬

మానితము = గౌరవింపఁబడినదైన, అశోకోద్యానమునకున్ = అశోకవృక్ష ములు విశేషముగాఁగల ప్రమదావనమునకు. అశోకము మన్మథోద్దీపనము కావున నచ్చటికిఁ దీసికొని పొమ్మనెను. అనవరతము = ఎల్లవేళ, రక్షోనియతి = కాపాడు నేర్పాటునందు, అరయుండు = కనిపెట్టియుండుఁడు.

తా. గౌరవింపఁబడు నశోకవనమునకుఁ దీసికొనిపోయి యచ్చట నీమె

నుంచి యెల్లవేళ విడువక యీమె చేష్టలను మిగుల రహస్యముగా గనిపెట్టి యుండుఁడు.

తే. ఘోరదర్శనలార వి ♦ కారరూప, లార మాంసాస్రభోజన ♦ లార సతిని
బెడిదములనొండె మె త్తని ♦నుడులనొండె, వశమునకుఁ దెండు వనగజ♦వధువునట్లు.

తా. భయంకరములగు చూపులుగలవారలారా ! వికారములగు రూపములు గలవారలారా ! మాంసము నెత్తు రాహారముగఁ గలవారలారా ! ఈ స్త్రీని బెనరింపుమాటలచేఁ గాని మంచిమాటలచేఁగాని యడవియేనుంగును మచ్చికపఱచి కొనునట్లు నాకు స్వాధీనపడఁ జేయుఁడు.

కం. అని చనిన నసురవనితలు, జనకసుతం దోడుకొనుచుఁ ♦ జని రనవరతం
బును సర్వకాలఫలపు,ష్ప నికరములు గల యశోక ♦ వనతలమునకున్. ౬౭

అనవరతంబును = సర్వదా, సర్వకాల = అన్నికాలములయందలి, ఫలపుష్ప నికరములు = పండ్లయుఁ బూవులయు సమూహములు.

తా. ఈ ప్రకారము చెప్పి రావణుఁడు పోఁగా రాక్షసస్త్రీలు సీతాదేవిని దోడుకొని సదా యన్ని ఋతువుల పండ్లపూలు గుంపులుగుంపులుగాఁ గల యశోక వనప్రదేశమునకుఁ బోయిరి.

కం. విడువనివగపున మిగులన్, నుడివడుచును నాఁడుపులులు ♦ చుట్టుకొనంగా
మిడికెడుహరిణి యనంగాఁ, బడఁతుక రాకాసిగుమికి ♦ వశపడి యుండెన్. ౬౮

హరిణి = ఆఁడుజింక, రాకాసిగుమికి = రాక్షసస్త్రీల గుంపునకు.

తా. వదలని వ్యసనముచే మిగులఁ గళవళపడుచు నాఁడుపులులు చుట్టుకొనఁగా దుఃఖించు నాఁడుజింకవలె సీత రాకాసులగుంపునకు వశపడియుండెను.

కం. అమ్మగుద దుస్సహవ్యస, నమ్మున సంగ్రస్త యగుచు ♦ నవయుచు దృఢపా
శమ్ములకట్టులఁ జిక్కి సుఖ మ్మెఱుఁగని యాఁడుజింక ♦ కరణిని నుండెన్. ౬౯

దుస్సహ = సహింపరాని, సంగ్రస్త = మిగులఁ గ్రమ్మికొనఁబడినది, నవయుచున్ = కృశించుచు, దృఢపాశమ్ముల = గట్టిత్రాళ్ళు.

తా. ఆసుందరి సీత సహింపరాని వ్యసనముచే మిగుల క్రమ్మిగఁబడినదై కృశించుచు గట్టిపగ్గములచేఁ గట్టఁబడి సుఖమెఱుఁగని యాఁడుజింకవలె నుండెను.

కం. భీకరవికటేక్షణ ల, స్తోకము భయపెట్ట మగువ ♦ దూలుచు నుండెన్
శోకమున దయితుఁ బతినిన్, శ్రీకరు దైవతము నెవ్వడుఁ♦ జింతించు చెదన్. ౭౦

భీకరవికటేక్షణాలు = భయంకరములై విరుపులైన కన్నులు గలవారు, అస్తోకము = మిక్కిలి, దయితున్ = ప్రియుని, శ్రీకరున్ = శుభముకలిగించువానిని.

తా. భయముకలిగించు పెద్ద కన్నులుగల రాక్షసస్త్రీలు భయపెట్టుచుండఁగా

సీతాదేవి శోకమున సోలిపడుము, తనప్రియుఁడు శ్రీకరుఁడు దైవము సగు మగని సర్వదా ధ్యానించుచుండెను.

సందేహము — యుద్ధకాండమున ౧౩౦౭-వ పద్యమున

ఉ॥ మానితశక్తి మేరువును మందరమున్ దుహినాచలంబు దో్య। యానచరాన్వితంబగు సమస్తజగంబును గేలనెత్తనా। దానవభర్త యాభరతు తమ్ముగదల్పఁగ నేరఁడయ్యె బల్। వూనిక పంగటించి పెదవుల్ బిగియించియు నీలకర్చియున్॥ అని – లక్ష్మణు నెత్తఁజాలని రావణుఁడు సీతాదేవి నెట్లెత్తఁగలిగెను। ఈ రామాయణమందే "శ్రీలక్ష్మయే సీత్య — విష్ణుండవే నీవు" అని (యుద్ధ ౩౭౦౭) విష్ణుపురాణము. రాఘవత్వే భవే త్సీతా యనియుఁ గలదుగదా. సమాధానము:

లక్ష్మణుఁడు రావణునకు గదలింపరానివాఁ డయ్యేఁగాని హనుమంతునకుఁ దేలికగానేయయ్యెను. "గీ. పవనతనయుండు సుహృదుండుఁ బరమభక్తి। గలుగు వాఁడును నగుట లక్ష్మణుఁడు పగఱి। కప్రపంపువ్వుఁడు నయ్యు వనాటునకును। దేలికగ నయ్యె నంతనా" అని యుద్ధ ౧౩౧౩, స్మృతితప్పి స్వాధీనత చెడి పడినవాఁ డొకనికి భారముగాను మఱియొకనికిఁ దేలికగను గాఁజాలఁడుగదా. కావున లక్ష్మణుఁడు స్మృతి తప్పినవాఁడుకాఁడు. కావున స్వసంకల్పముచే రావణునకు భారమయ్యెను. స్వసంకల్పముచే భక్తుఁడగు హనుమంతునకుఁ దేలికయయ్యెను. అట్టులే సీతాదేవియును.

లక్ష్మీదేవి రావణుఁడు పతివ్రతలఁ బెట్టుబాధ చూడఁజాలక వానిని సంహరింపఁగోరి యేదైన నొక నెపము లేక చంపరాదు. కావున వేదవతిగాఁ బుట్టి వాఁడు తాఁకినాఁడన్న నెపమున నేనయోనిజగాఁ బుట్టి నీ మరణమునకుఁ గారణమయ్యెద నని శపించి జానకిగా నవతరించెను. ఆ సంకల్పము నెఱవేఱి వలసియున్నది. కావున రావణునకుఁ దేలికగ నయ్యెను. తెలిసి తెలిసి తాను చేసికొనిన కార్యమునకు శోకింప నేల యనిన రామవియోగము సహింపలేకయే యని యెఱుంగఁగలఁగు. తనబిడ్డను బులి పట్టుకొనవచ్చినేని తాను బులినోటి కడ్డము పోయి తల్లి బిడ్డను రక్షించును. అట్టులే తనబిడ్డలయి పతివ్రతలయిన స్త్రీలను రక్షించి చెఱనుండి విడిపించుటకుఁ దానే చెఱలోఁ బడెను.

ఈ యర్థమును సుందరకాండమున ౫౮-వ పద్యమున, ''హరింపఁజాలుదే దానవ నన్ను నిన్నెడపు తత్పరతఁ విధి యిట్లు చేసెడిఁ'' — అని సీతయే రావణునకుఁ జెప్పెను.

మఱియొక విచారము — సీతారామాదులు లోకమున కుభయవిధధర్మము అనుష్ఠానముచే నుపదేశింప నవతరించి రని బాలకాండవ్యాఖ్యయందుఁ దెలువఁబడెను. సీతాదేవిపాతివ్రత్యధర్మము స్పష్టముగఁ దెలియుచున్నది. ఆమె యుపదేశించిన పారలౌకికధర్మము అనఁగా ముముక్షువునకుఁ గర్తవ్య మేదియో దాని నెట్లు తెలిసెనో విచారింపవలయును. మతత్త్వజ్ఞులందు ముముక్షుచర్యవిషయమై

రెండు భిన్నాభిప్రాయములు గలవు. మోక్షేచ్ఛగలవాఁడని యెప్పుడు చెప్పితిమో వాఁడు బద్ధుఁడై చెఱయందుఁ బడియున్నాఁడని యప్పుడే యేర్పడుచున్నది. బంధములేనివానికి మోక్షములేదు. అయినను అపహతపాప్మత్వాది షడ్గుణ రహితుఁడైన జీవుఁడు జననమరణాదులకు లోపడి సంసారమను చెఱయందుఁ బడఁగారణ మేమి? అది దొలఁగిపోవు నుపాయ మేది? యని విచారింపఁగాఁ గొందఱు జ్ఞానములేమిచే సంసారప్రాప్తి యనియు మఱల జ్ఞాని యయ్యెనేని ముక్తుఁ డగు ననియు నందురు. మఱికొందఱు అది సరిగాదు. భక్తిలేకపోవుటచే జీవునకు సంసార ప్రాప్తి యనియు, భక్తి యుదయించిన సంసారము వదలిపోయి బద్ధుఁడు ముక్తుఁ డగుననియు నందురు. మొదటివారు జ్ఞానవాదులు. రెండవవారు భక్తివాదులు, జీవునకు సంసార మారోపితమే కాని స్వభావసిద్ధము కాదని యుభయవాదు లంగీకరించినవారే. ఇది యెట్లు వచ్చెను? ఎట్లు పోవును? అను విషయమందే యభిప్రాయభేదము. జీవునకు సంసారము ప్రకృతిసాంగత్యముచేఁ గలిగినది. ప్రకృతిసాంగత్యము తొలఁగిన సంసారము పోవును. ఎట్లన స్ఫటికమునకు ధావళ్యము సహజము. అయినను దాసానిపువ్వుతోఁ గూడెనేని యెఱ్ఱగాఁ గానవచ్చును. కావున స్ఫటికము నందు రక్తవర్ణ మారోపితము. దాసానిపువ్వు నశించెనేని స్ఫటికమునందలి రక్తవర్ణము తొలఁగిపోయి యథాప్రకారము తెల్లగా నగును. అట్టులే జీవుఁడును ప్రకృతిసాంగత్యమున సంసారి యగుచున్నాఁడు. ప్రకృతి తొలఁగిపోయిన శుద్ధుఁడగుచున్నాఁడు. ఈ సంబంధము తొలఁగు నుపాయ మేది? జీవుఁడు నిత్యుఁడు శాశ్వతుఁడు. నశించువాఁడు కాఁడు. ప్రకృతి నిత్యము, శాశ్వతము. నశించునది కాదు. కావున నీ రెంటికిఁ గల సంబంధము దొలఁగింపలేను. జీవునకుఁ బ్రకృతిసంబంధము జ్ఞానమువలనఁ దొలఁగునా? తొలఁగదు. ఎట్టులన, స్ఫటికము తెలుపన్నజ్ఞానము మనకుఁ గలదు. దాసానిపువ్వుసాంగత్యముచే నెఱ్ఱనిరంగు పచ్చినదన్నజ్ఞానము గలదు. స్ఫటికము తెలుపు అని యెన్నినాళ్లు స్మరించినను స్ఫటికము తెలుపగునా? కానేరదు. అట్టులే జీవుఁడును నేను నిర్మలుఁడను అపహతపాప్ముఁడ నని యెన్ని కల్పములు ధ్యానించినను ప్రకృతి తొలఁగదు. త్రిగుణాత్మకమైన ప్రకృతి తొలఁగుట కుపాయము భక్తి యని భగవంతుఁడు శ్రీకృష్ణుఁడు భగవద్గీత గర-వ అధ్యాయమున ౨౬ శ్లో.

మాం చ యోఽవ్యభిచారేణ భక్తియోగేన సేవతే।
సగుణాన్ సమతీత్యైతాన్ బ్రహ్మభూయాయ కల్పతే॥

అని భగవంతుఁడగు విష్ణునందు సనన్యమైనభక్తి (పతివ్రతయొక్క పతి భక్తివంటిదిగాని నాకు నందఱు పురుషులు సమానులే యను జారిణివలె నందఱు దేవతలు నాకు సమానులే యను భక్తి గాదు). ప్రకృతిబంధమును దొలఁగించి ముక్తునిఁ జేయు నని చెప్పెను. కావున సనన్యభక్తి లేకపోవుటయే సంసారప్రాప్తికి

హేతువు. అనన్యభక్తి కుదురుటయే సంసారముక్తికి హేతువని యేర్పడెను. ఇది లక్షణము. దీనికి సీతాచరిత్రము లక్ష్యము. ఎట్లులన :—

పంచవటియం దున్నసమయంబున మారీచుఁడు మాయామృగమై వచ్చెను. దానిని జూచి సీతాదేవి రామచంద్రమూర్తితో మృగచర్మమందు లోనంటిన మక్కువం బలికెఁ బ్రాణధవా వినుమాసగొల్పెడిఁ. "దయ దానిని బట్టితేఁగదే." యని కోరెను.

వెంటనే లక్ష్మణుఁడు శ్రీరాముఁ గని యిట్లు వాకొనియె. "మారీ చాసురుండే తదాకారం బూని ముసీశపాళి మృగయాకాంక్షుగతోర్వీశులఁ గ్రూరుండై వధియించు నీయడపి" "మాయావి యల్లయసురుఁడె మాయామృగరూప మెత్తి మలయును గంధర్వాయతపురి యట్టిది యీ కాయము నిక్కంబు గాదు" అని చెప్పెను. దీనివలన సీతాదేవికి మృగవిషయమైన వాస్తవజ్ఞానము లేదని చెప్ప సాధ్యపడదుగదా. ఇట్లు చెప్పినను వినక రామచంద్రమూర్తి తన్ను బాసి మృగము వెంటఁ బోవుట కంగీకరించెను. ఇక్కడ నొకవిషయ మాలోచింపవలయును. ఇచ్చట సీసమయమున సీతాదేవికి రామునందు ప్రేమ యెక్కువయా? మృగమందుఁ గామ మెక్కువయా ? కామముసకంకెఁ బ్రేమమెక్కువయై యుండెనేని ఛీ యీ తొడచర్మమునకై నామగని నేను కష్టపెట్టవచ్చునా ? ఆయనను విడిచి నే నుండవచ్చునా? యని యాలోచించి తనమిత్తముగా రామచంద్రుని విడనాడియుండుట కంగీకరించియుండదు. ఎక్కడ నొకకష్టమైన వియోగము వచ్చునో యను భయమే పరమభక్తి "పున ర్విశ్లేషభీరుత్వం పరమాభక్తి రుచ్యతే" యని పరమభక్తి లక్షణము. సీతాలక్ష్మణు లిరువురు నిట్టి రామవియోగము సైఁపనివారే. కావుననే కదా లక్ష్మణుఁడు "నిన్నుఁ బాసి ధరాతనూజయు నేను నొక్కముహూర్తమేని నిలం గలవారమె తమ నీటిఁబాసిన చేప లట్లన్న" యని చెప్పెనుగదా. అంతటిభక్తిగల సీత కామముచే రాముని నెడఁబాయఁగోరుటచే నాక్షణంబున కామముకంటె భక్తి తక్కువయనియె చెప్పకతప్పదు.

ఇది మొదటిపొరపాటు. సీతాదేవి యిట్టులే రెండవపొరపాటొకటి చేసెను. అది లక్ష్మణుని నెడఁబాయుట. లక్ష్మణుఁడు పరమభాగవతోత్తముఁడు. భగవంతుని సాహాయ్యము లేకున్నను భాగవతానుగ్రహముండినచో భయము లేదు. భగవంతుఁడు కోపించినవానిని భాగవతుఁడు కాపాడఁగలఁడు. భాగవతాపచారము చేసినవారిని భగవంతుఁడును గాపాడలేఁడు.

అంబరీషోపాఖ్యానమే దృష్టాంతము. ఇట్లు రామలక్ష్మణసాహాయ్యము (భగవద్భాగవతసాహాయ్యము తోలఁగఁగానే) దశకంఠుఁడు, (దశేంద్రియములు) వచ్చి సీతనుఁ (జీవుని) బట్టుకొని పోయి లంకలోఁ (దేహములో) బ్రవేశపెట్టెను. లంక =

లం అనునది పృథివీబీజాక్షరము. కావున వృథినీత త్వమును దెలుపును. పృథివి యెక్కువగాఁగలది లంక = దేహము.

సీత జీవునిఁగాఁ జెప్పుటకుఁ గారణ మేమన:— స ఏవ వాసుదేవోయం, సాక్షా త్పురుష ఉచ్యతే। శ్రీప్రాయ మేత త్తత్సర్వం, జగద్బ్రహ్మపురస్సరమ్॥ విష్ణు పురాణము. భగవంతుఁ డొక్కఁడే పురుషుఁడు. తక్కినదంతయు శ్రీప్రాయమే. కావున శ్రీ యను సీత జీవుఁడుగాఁ జెప్పఁబడెను. ఎప్పుడు కామ ముదయించి భగవంతునియందుఁ బ్రేమ తగ్గునో యప్పుడే సంసారప్రాప్తి యని తెలియునది. కావున సీతాచరిత్రమువలన భక్తిహీనతయే సంసారహేతువని యెఱ్ఱఁజెను. మోక్షమునకు ననన్యభక్తియే కారణమని సీతాదేవిచరిత్రమునుబట్టి మఱియొకచోఁ దెలుపఁబడును. దీనివలన భక్తిలేనిజ్ఞానము వ్యర్థమని తెలియునది. దేహవంతుఁడైన జీవుఁడు దుఃఖభూయిష్ఠంబైన సంసారమునుండి తరించుమార్గము ఈ ౯౯౧-వ పద్యమున నుత్తరార్ధమునఁ జెప్పఁబడెను. దీని వివరణమె తక్కిన సీతాచర్య సమస్తము. ఈ జీవునకు భగవంతుఁడే దయితుఁడు, ప్రియుఁడు, పతి (ఆత్మేశ్వరగ్) శిక్షకుఁడు దైవము. కావున సీతవలె సర్వదా యాయనను దృఢవిశ్వాసముతోఁ దలఁచుచుండుటే మోక్షోపాయము.

సీతావృత్తాంత మింతతో నిలిపి యిఁక రామచంద్రమూర్తి వృత్తాంతము చెప్పఁబడును.

—♦ ౫౭-వ సర్గము. రాముఁ డపశకునములఁ గని పరితపించుట. ♦—

ఉ. అక్కడఁ గామరూపి బలశాలి మృగాకృతిఁ బూని యున్నయా
టక్కరిఁ దుంచి యాశ్రమము ♦ డాయు త్వరం జనుదెంచుచోట వె
న్వెక్క శివారుతంబు విని ♦ రాముఁడు దారుణ మీరవంబు నా
కెక్కుడు కీడుఁ దెల్పె, ననుఁ ♦ దెందులు మిగ్గరు గాదె జానకిన్. ౯౮-౩

అక్కడన్ = అడవియందు, కామరూపి = కోరినరూప మెత్తఁగలవాఁడు, బలశాలి=మాంసభక్షకుఁడు, రాక్షసుఁడు, మృగ + ఆకృతి = జింకయొక్క యాకారము, టక్కరి = మోసగాని, తుంచి = చంపి, వెన్వెక్క = వెనుకతట్టు, శివారుతంబు = నక్కకూత, దారుణము = భయంకరము, ఆరవము = ధ్వని, మిగ్గరు కాదె = మిగఁగలేదుకదా.

తా. అక్కడ రామచంద్రమూర్తి కామరూపియు మాంసభక్షకుఁడునై జింకరూపము ధరించిన యా వంచకుని మారీచుని జంపి యాశ్రమమునకు రావలయునని త్వరత్వరగా వచ్చుచు వెనుకపక్క నక్కకూత విని, యిది యశుభమును దెలుపుచున్నది. దీనివలనఁ గీడుకలుగును. రాక్షసులు జానకిని మిగిలిరో యేమో!

మ. ఖలమారీచుఁడు మదీవానుకృతి బి ♦ గ్గం గూసె, నానాడ మా
జలజాతాక్షియు లక్ష్మణుండు విని రా ♦ సంభ్రాంతు లై తత్సతీ

తిలకప్రేషితుఁ డై నమిత్రసుతుఁ డెం ♦ తేవేగ వ చ్చి రోయుచుఁ
జెలువం గానల వీడి వచ్చు నటపై ♦ జేటమి గా నున్నదో. ౯-౪౩

ఖలమారీచుఁడు = దుష్టుఁడగు మారీచుఁడు, మద్రవానుకృతి = నా కంఠధ్వని వలె, బిగ్గ = గట్టిగా, సంభ్రాంతులై = నాధ్వనియే యని భ్రమచెందినవారై, తత్ + సతీతిలక = ఆస్త్రీరత్నము, సీతాదేవిచే, ప్రేషితుఁడై = పంపఁబడినవాఁడై, రోయుచుఁ = వెదకుచు.

తా. దుష్టుఁడగు మారీచుఁడు నా కంఠస్వరమువంటి స్వరముతో గట్టిగా నఱచెను. ఆధ్వని సీతయు లక్ష్మణుఁడు వినిరా సీత తప్పక లక్ష్మణుని నానిమిత్తమై పంపును. లక్ష్మణుఁడు నన్ను వెదకుచు నడవిలో సీత నొంటిగా వదలి వచ్చును. అవల నేమికీడు గలుగునో యేమో ?

ఉ. ఎక్కడి పైఁడిజింక, నను ♦ నీగతిఁ దాటకసూతి దూరముఁ
దక్కక తెచ్చి నాశరము ♦ తాఁకునఁ జచ్చుచు సీత లక్ష్మణా
చిక్కితి నిందటం చఱచె ♦ సిద్ధము దీనను జూడ జానకిం
బ్రొక్కొన నున్నవారు రజ ♦ నీచరు లేవటుమాయ చేతనే. ౯-౪౪

తాటకసూతి = తాటకాసుమారుఁడు, మారీచుఁడు, ప్రొక్కొనఁ = చంపఁగా, మ్రింగఁగా, రజనీచరులు = రాత్రించరులు = రాక్షసులు.

తా. ఔరా చిత్రము ! లోకమున బంగారుజింకయుఁ గలదా ? మారీచుఁడు నన్నిమోసవిధముగా దూరముగా తెచ్చి నా బాణముచేతఁ జచ్చుచుఁ జచ్చెడివాఁ డూరకచావక, సీతా లక్ష్మణా యిందుఁ జిక్కులఁబడినా వని యఱచెను. ఇదంతయు నాలోచింపఁగా నాకుఁ బ్రత్యక్షముగాఁ గీడుచేయలేరు కావున రాక్షసు లేగొప్ప మాయచేతనైనను సీతను మ్రింగ నుద్దేశించియున్నవా రనుట సిద్ధము.

సీ. కాన నేకత ముండు ♦ కలికిఁ నాతమ్ముఁ, గుట్టకు సేమంబు ♦ గొఱలుఁ గాక
తెగనివైరము గల్గె ♦ దితిజులతో జన,స్థానవాసంబు ని ♦ దానముగను
ఘోరనిమి త్తముల్ ♦ గొల్లలుగాఁ దోఁచె, నఱచుచు నున్నవి ♦ వఱిడు లెందు
నే కీడు మూఁడునో ♦ యెది కనఁగల్గునో, యేమి సేయుదు వార ♦ లెట్టు లైరొ
తే. యనుచు దీనతఁ జనుచోట ♦ నఖిలపక్షి
మృగవితానము సవ్యంబు ♦ నేగు చతుల
భీకరారావములు నింపఁ ♦ బృథ్విసుతను
దమ్ముఁ జింతించుచును బోయెఁ ♦ దడయ కెందు. ౯-౪౫

ఏకతము = ఒంటి, తమ్ముఁగుట్టకు = చిన్నతమ్మునకు. ఇది విశేష్యపూర్వపద కర్మధారయము. తమ్ముఁడైన కుట్టివాఁడు. "తమ్ముఁగుట్టలు నీవుఁ దగ విపినంబున కరిగితిరి." భార, ఆర ౭. నిదానము = ఆదికారణము, ఘోరనిమి త్తముల్ = భయంకరములైన యపశకునములు, గొల్లలుగా = విశేషముగ, వఱిడులు =

సక్కలు, అఖిలపక్షిమృగవితానము = సమస్తములైన పక్షులయు మృగములయు సమూహము, సవ్యంబు = ఎడమవైపుగా, అతుల = అసమానములైన, భీకరారవములు = భయంకరధ్వనులు, తమ్ముక = తమ్ముని, తడయుక = జాగుచేయుక.

తా. కాఁబట్టి యెంటరిగానుండు కలికి సీతకు, నా పిన్నతమ్మునకు, క్షేమము కలుగునుగాక! జనస్థానవాసము కారణముగా రాక్షసులతో నంతములేని విరోధము సంభవించెను. అపశకునములు విస్తారముగఁ దోఁచుచున్నవి. ఎక్కడఁ జూచినను నక్క లఱచుచున్నవి. ఏమి కీడుమూఁడునో, ఏ ఘోరవిషయము చూచుట తటస్థించునో తెలియదు. ఏమి చేయఁగలను? సీతాలక్ష్మణు లేమిగతి పట్టిరో యనుచు వ్యసనపడుచు, వచ్చుచుండఁగా మృగములు పక్షులు కుడినుండి యెడమవైపుగా భయంకరధ్వనులు గావించుచుఁ బోవుటఁ జూచి లక్ష్మణుని సీతను గుఱించి యాలోచించుచు నెందును జాగుసేయక పోయెను.

—• రాముఁడు లక్ష్మణుఁ జూచి సీతఁ దలంచి దుఃఖించుట. •—

ఉ. పోవుచు నిట్లు లాశ్రమము • పొంతకు వేగ నదూరమంద సీ
తావిభుఁ డేగుదెంచు తన • తమ్ముని దీనతరాస్యుఁ గాంచి దుఃఖావిలచిత్తుఁడై కదిసి • యాతని సవ్యకరంబుఁ బట్టి తా
సీవిధి నార్తిదోష నని • యెం బరుషంబును మార్దవంబుగన్. ౬౮

అదూరమందు = మిక్కిలి దవ్వుగాని ప్రదేశమందు, దీనతరాస్యున్ = మిగులఁ జిన్నపోయిన ముఖముగలవానిని, దుఃఖావిలచిత్తుఁడై = దుఃఖముచే వ్యాకులపడిన మనస్సుగలవాఁడై, కదిసి = సమీపించి, సవ్యకరంబు = ఎడమచేయి, పరుషంబుగన్ = కఠినముగ, మార్దవంబుగన్ = మృదువుగ.

తా. ఇట్లు పోవుచు నాశ్రమమునకు సమీపమందే ముఖము వ్రేలవైచుకొని యెంటరిగావచ్చు తమ్ముని జూచి వచ్చెనే యేదో కీడని వ్యసనముచేఁ గలఁత చెందిన మనస్సుగలవాఁడై యాయనను సమీపించి యెడమచేతిని బట్టుకొని వ్యసనముతోఁ దొలుత బరుషంబుగను, నావల మృదువుగను నిట్లు లనెను. తొలుతఁ దెలివితక్కువని చేసినాఁడని తలఁచి కఠినముగను, ఇం దతని దోషము లేదని యాలోచించి మృదువుగను బలికెను. కుడిచేతియుం దాయుధ ముండుటచేత నెడమచేతిని బట్టుకొనెను.

శా. అయ్యో లక్ష్మణ యేమి చేసితి వినీ • యాసీత నీ వొంటిగా
నయ్యారణ్యతలంబున స్వదలి యే•లా వచ్చితిం దక్కటా
యయ్యన్నన్ మనుజాశనుల్ మెసవిరో • హా కొంచునే పోయిరో
యయ్యా సందియ మింతలే దశుభమే • యత్యంతముం గల్గెడిన్. ౬౯

అయ్యన్నన్ = ఆ యాఁడుదానిని, మనుజాశనుల్ = మనుష్యులఁదినువారు, రాక్షసులు, మెసవిరో = భక్షించిరో?

తా. అయ్యో లక్ష్మణా ! ఏమిపని చేసితివి ? సీత నేల యింటిగా నడవిలో విడిచి యిచ్చటికి వచ్చితివి ? రాక్షసు లాయాఁడుదానిని దినిరో, తీసికొనిపోయిరో ? ఈ రెంటిలో నొకటి జరిగియుండును, సందేహములేదు. అశుభచిహ్నములే కానవచ్చుచున్నవి.

శా. అన్నా ! లక్ష్మణ ! చూడఁగాఁ గల మొగో ♦ యన్నారి జీవంబుతో
నున్నఁ సేమముగాఁగఁ, గంటివె యడే ♦ యుగ్రంబుగాఁ గూసె నా
సన్నంబై వటిడుల్ ఖగంబులు మహా ♦ సత్త్వంబులుఁ నూర్యసం
పన్నాశాభిముఖంబులై, శుభ మెటుల్ ♦ ప్రాపించు నోతమ్ముఁడా. ౫౭౭

అన్నారి = ఆస్త్రీ, నూర్యసంపన్నాశాభిముఖంబులై = నూర్యుడుండు దిక్కు ముఖములుచేసి.

తా. అన్నా ! లక్ష్మణా ! సీతాదేవి ప్రాణములతో నుండఁగా మనము చూడఁగలమా ! లేము. ఏ లందువా ! అదె చూడుము. నక్కలు, పట్టులు, పెద్దమృగములు, నూర్యున కెదురుముఖమై పరుషధ్వనులు చేయుచున్నవి. ఈ యపశకునములఁ జూచిన తమ్ముఁడా మన కెట్లు మేలుగలుగును ? దీనివలన నూర్యున కెదురుముఖమై పట్టులు మృగములు నక్కలు కూసెనేని కీడు కలుగును అని సూచితము.

కం. హరిణముఁబలెఁ దోఁచిన యీ, ఖరదైత్యుఁడు వాలకమునఁ ♦ గడుదవ్వుననుఁ
సరగఁ గొనియేగ నెట్లో, పొరిపుచ్చితి వాని మోస ♦ పోకలు దెలియన్.

వాలకమునఁ = మోసమున, పొరిపుచ్చితిఁ = చంపితిని.

తా. జింకవలెఁ గానవచ్చిన యీ దుష్టరాక్షసుఁడు మోసగించి, నన్ను మిగులదూరము తీసికొనిపోయెను. వాని మోసపుఁజేష్టలు మనస్సునకు రాఁగానే వాని నెట్లో చంపితిని.

తరలము. అదరె వామవిలోచనంబు, ప్ర ♦ హర్ష మేమియు లేదు నా
మదిని, నాశ్రమభూమి నిక్కము ♦ మానినీమణి లేదురా
సుదతినిఁ హరియించిరో తమ ♦ నూడు దీఱఁగ రక్కసుల్
ముదిత దా నురణించెనో వని ♦ లోనఁ ద్రోవయె తప్పెనో. ౫౭౦

వామవిలోచనంబు = ఎడమకన్ను, నూడు = పగ.
తరలము. న భ ర స జ జగములు – పండ్రెండవయింట యతి.

తా. లక్ష్మణా ! ఎడమకన్నదరుచున్నది సంతోష మేమియు మనస్సునందు లేదు. నాయనా యాశ్రమమందు సీత లేదురా. తమ పగదీర్చుకొనుటకై రాక్షసులు దానిని పట్టుకొనియే పోయిరో లేక వారిచే బాధపడలేక తానే చచ్చెనో లేక మనలను వెదకుచు వచ్చి త్రోవ తెలియక వేఱొకత్రోవ నెందేని పోయెనో.

౫౮-వ సర్గము.

ఉ. ఇమ్మున సౌఖ్యములో విడిచి ♦ యెంతయు నావయి భక్తి దండకా
ర్ణిమ్మరి రాజ్యహీనుఁడును ♦ దీనుఁడుఁ ద్రిమ్మటకాఁడు నైన నా
కమ్మయి దుర్దశాప్తిని సహాయుఁగనై చరియించు జానకిం
దమ్ముఁడ వీడి వచ్చితివి ♦ నాసతి యేగతిఁ బట్టుఁ జెప్పుమా. ౫౯

ఇమ్మునన్ = సంతోషముతో, ఇంపుగ, త్రిమ్మటకాఁడు = తిరుగుచుండువాఁడు, దుర్దశాప్తిని = కష్టదశప్రాప్తించినపుడు, సహాయుఁగనై = తోడై.

నాలుగవపాదంబున బిందుయతి, ందఁ = న.

తా. ఇంట సుఖము లమరలే దనియే సాధారణముగ స్త్రీలు దుఃఖింతురు. స్త్రీలబుద్ధిత్వమిట్టిదై యుండఁ దానై యొకరు చెప్పక, బలవంతపెట్టక వినోదములఁ జూచుటకు (సుఖపడుటకుఁగాదు) దండకారణ్యమందుఁ గాలినడఁ దిరుగుటకు (నావలన సుఖముగోరికాదు) నాయందలి భక్తిచే వచ్చెను. నే నెటువంటివాఁడను? రాజ్యహీనుఁడను. దుఃఖములఁ దపించువాఁడను. నిలువనీడ నీవా రమ్మని పిలుచువారు లేని త్రిమ్మరిని ఇట్టి నాకు నట్టి కష్టదశయందు సహాయురాలుగనై నాకుఁ దనచేనైన సుఖము కలిగింపఁగోరి తిరుగుచుండు జనకరాజపుత్రికను తమ్ముఁడా వదలి వచ్చితివే. నాభార్య యేమైపోయెనయ్యా చెప్పుము. ఊపిరితో నున్నదా? లేనా? రామచంద్రమూర్తి శోకమునకు ముఖ్యకారణ మిదియేకాని కామము కాదు. అది నాలుగింట నొకటి.

ఉ. ప్రాణ సహాయురా లెవతెఁ ♦ బాసి ముహూర్తమ యేని దేహసం
త్రాణపరాయణత్వమునఁ ♦ దాళఁగఁ జాల, ధరాపతిత్వగీ
ర్వాణపతిత్వముల్ కమల ♦ పాణి యెవర్తుక యొద్ద లేనిచో
పోణిమిఁ గోర నట్టిపుఁడు ♦ పోణి ధరాత్మజ యేది లక్ష్మణా. ౫౯-౨

ప్రాణసహాయురాలు = నాప్రాణ మీదేహమున నిలుపుటయందు సహాయపడునది. ఆమెసాహాయ్యము లేకున్న, నాప్రాణము లెప్పుడో పోయియుండు నని భావము. దేహసంత్రాణపరాయణత్వమున = దేహమును రక్షించు సభిలాషతో, ధరాపతిత్వ = రాజుగానుండి భూలోక మేలుట, గీర్వాణపతిత్వము = ఇంద్రుఁడుగానుండి స్వర్గమేలుట, కమలపాణి = (౧) కమలమువంటి చేయిగలది, (౨) కమలమును బాణియందుఁగలది = లక్ష్మి, పోణిమి = సుఖము.

తా. నాప్రాణములు దేహమున నిలుపుటయందు, సాహాయ్యపడు నెవతెను నెడఁబాసి యీదేహమును రక్షింపఁజాలనో, యెవతె నాయొద్దలేనిచో సార్వభౌమత్వముఁగాని ఇంద్రత్వముగాని కోరనో యటువంటి సుమకోమల సీత యేదిరా లక్ష్మణా? కమలపాణి = లక్ష్మీదేవి. ఈమెసాహాయ్యము లేకున్న భగవంతుఁడు నిష్క్రియుఁడే. ప్రాణముండియు లేనివానితో సముఁడే. ఈ మాయా

శక్తి నాశ్రయించియే దేహధారినై కానవచ్చుట. ఈమె లేదేని భూలోకక్రీడ లేదు. స్వర్గలోకక్రీడ లేదు. లీలావిభూతియందలి క్రీడకు సహాయురా లీమెయొక్కటే. "స వీకాకీ నరమేత" యనికదా శ్రుతి చెప్పుచున్నది.

ఉ. ప్రాణములంకె నాకుఁ బ్రియ మైనమహీసుత సీత దండకా
ర్ణాణముతోడ నున్నదియె మల్కొవయా, పదునాలుగేఁడు ల
క్ష్మీణముగా వసిష్ఠలి ప సింతునటన్న మదుక్తి బంధురీ
వేణినెపానఁ గల్లయయి పెంపఱఁ జేయదుగా కుమారకా. ౬౮౩

అక్షీణముగా = కొఱతలేక, వసిష్ఠలి = అడవిప్రదేశమందు, మదుక్తి = నామాట, బంధరవేణి = ఱాడుతుమ్మెదల చాపువంటి జడగలదాని, పెంపఱ = గొప్పతనము నశించునట్లు, కుమారకా = నాయనా. ఆదరార్థంబున కప్రత్యయము.

తా. అన్నా లక్ష్మణా! నా ప్రాణములకంకె నాకుఁ బ్రియమైనది యగుటచే నా ప్రాణ మిచ్చియైన నే నెవతెను రక్షింపవలయునో యట్టిసీత దండకయందుఁ బ్రాణముతో నున్నదా లేదా! అది ముందు చెప్పుము. నేను బదునాలుగు సంవత్సరము లరణ్యములందుఁ గొఱతలేకుండ వసింతునని చెప్పితిని. ఇప్పుడు సీత లేదాయెనా నేను లేనివాఁడనే కావున నేను జెప్పినమాట సీతకారణముగ నసత్యముకాదు గదా. దానివలన రాముఁడు సత్యప్రతిజ్ఞుఁడను గొప్పతనమునకు వాని రాదుకదా. నాయనా చెప్పరా.

కం. సీతాకారణముగ నే, సీతాసుఁడ నైన నీవు వే పురి కరుగన్.
జేతము రంజిలఁ గామా, స్వీత యగుచు భరతుమాత వెలసిల్లుఁ గదా. ౬౮౪

సీతాసుఁడను = ప్రాణముపోయినవాఁడను, వే = త్వరగా, చేతము = మనస్సు, కామాస్వీత = నెఱవేతిన కోరికతోఁ గూడినది.

తా. సీత మరణించిన కారణమున నేను మరణించినవాఁడనే. మీ మిరువురము లేనప్పుడు నీ కీయడవులలో నేమిపని? ఊరికిఁ బొమ్ము. నీ వూరికి వచ్చుటఁ జూచి నే నడవులలోఁ జావఁగోరుచున్న కైక తన కోరిక నెఱవేఱఁగా సంతోషించును గదా. మనస్సులో దాఁగియుండినది శోకాతిశయకారణమున స్మృతిదప్పుటచే బయలుపడెను. "సుప్త ప్రమత్త కుపితానాం భావజ్ఞానం దుష్ట"మ్మని న్యాయము గలదుకదా.

కం. సుతరాష్ట్రసహితఁ గైకను, మృతపుత్ర తపోవ్రతాఢ్య మృదుశీలిని స
న్నుతగుణ కౌసల్య యదే, గతిఁ జిత్త మెటింగి కొలువఁ గా నేర్చు నదొకో.

సుత రాష్ట్ర సహితక = కొడుకుతోను రాజ్యముతోను కూడినది, మృతపుత్ర = కొడుకు చచ్చినది; తపోవ్రతాఢ్య = తపస్సులచే వ్రతములచే సంపన్న, మృదుశీలిని = మెత్తని స్వభావము గలది, సన్నుతగుణ = సత్పురుషులచేఁ బొగడఁబడు గుణములు గలది.

తా. కొడుకుతోను రాజ్యముతోను గూడియుండు కైకను కొడుకు చచ్చె నని వృత్తశోకమున నేడ్చునదియు, తపములు వ్రతములు విశేషించిగలదియు, మృదుస్వభావముగలదియు, సత్పురుషులచేఁ గొనియాడఁబడు గుణములు గలదియు నగు నాతల్లికౌసల్య యేవిధముగఁ గైకమనస్సు నెఱిఁగి సేవింపఁగలదు. ఇందొ క్కటి సేవాధర్మమునకు విరుద్ధమైనది. కొడుకు చచ్చెనను శోకముతో వికల మయిన మనస్సుగలది యితరుల చిత్తవృత్తి నెఱిఁగియుఁగఁగలదు? అట్టులే తక్కినవి యూహించునది. సేవాభంగమున కొక్కటొక్కటియే చాలియుండఁగా నిఁక నాలుగుచేరిన నెట్లు సేవచేయ సాధ్యపడును? కావున నాతల్లి యేగతిఁ బట్టునో?

క౦. వచ్చెద నాశ్రమమునకును, సచ్చరితా సీత ప్రాణ ♦ సహితయు యేనిఁ
జచ్చెద నిచ్చట లేదే, న చ్చిగురుంబోఁటి యాశ్ర ♦ మాంతరమందున్. ౯౯౬

తా. లక్ష్మణా! సీతాదేవి ప్రాణములతో నుండెనా యాశ్రమమునకు వచ్చె దను. లేదా అంతదూరము రానేల? నేనిందే చచ్చెదను. కావున సీత జీవించి యున్నదా లేదా చెప్పుము.

క౦. ముద్దులు గులికెడినవ్వున, ముద్దియ నా కెదురు వచ్చి ♦ మురిపంబున మేల్
సుద్దులు చెప్పద యేనియు, బిద్దెద నాశ్రమమున్ మ్రోలఁ ♦ బెక్కు లీఁకేలా.

బిద్దెదను = చచ్చెదను.

తా. నేను వచ్చునప్పటికి జీవించియుండెను, ఇప్పు డెట్లున్నదో నాకుఁ దెలియ దనెదవా? ముద్దులుగులుకుచు నవ్వుచు నాకెదురుగ వచ్చి యాముగ్ధ నాకు మంచిమాటలు చెప్పకపోయెనా యాశ్రమములోనికి రాను. దానిముందే మరణించె దను. ఎక్కువ మాటలవలన నేమి లాభము?

క౦. పలుకుము లక్ష్మణ జానకి, గలదా ప్రాణంబుతోడఁ ♦ గడ తేతినదా?
వలలాశులు భక్షించిరొ, యెలనాఁగను నీవు చిత్త ♦ మేమతి యుండన్.

ఎలనాఁగ = స్త్రీ.

తా. లక్ష్మణా! చెప్పుము. సీత ప్రాణముతో నున్నదా, తానై చచ్చినదా, లేక నీవు హెచ్చరిక తప్పియుండు సమయమున రాక్షసులు మ్రింగిరా?

క౦. బాలిక యవిదితదుఃఖ సు,శీల సలీల సుకుమారి ♦ సీతాసతి యా
గోల మదీయవియోగం, బేలాగునఁ దాళఁజాలు ♦ నెటు వగచెడినో. ౯౯౭

బాలిక = చిన్నవయస్సుది, అవిదితదుఃఖ = ఇంతవఱకు దుఃఖమెఱుఁగనిది. సుశీల = మంచిస్వభావము గలది, సుకుమారి = కోమలదేహముగలది, ఆ గోల = అటు వంటి ముగ్ధ.

తా. ప్రాణముతోనే యున్నది. రాక్షసులు హరించి రనెదవా? అయ్యో చిన్నవయస్సుది. ఇంతవఱకు దుఃఖ మెఱుఁగదు. మంచిస్వభావము గలది. విలాస

ముతో గూడినది. కోమలాంగి యగు సీత నన్ను విడిచి యెట్లు సహింపగలదు ? ఎందెట్టు లేడ్చుచున్నదో !

కం. నీచుఁడు క్రూరాత్ముఁడు మా,రీచుఁడు వంచకుఁడు సాదురీతిని నిన్నున్
వాచాకుశలత నఱచిన, నోచెల! నీకును భయంబు నొదవెనె చెపుమా.

సాదురీతిని = నే నఱచినట్లును, వాచాకుశలత = మాట నేర్పుచేత, ఓచెల = అయ్యో ! ఇది సంతాపార్థకము - ఓ చెల్లియొక్క రూపాంతరము.

తా. నీచుఁడు, కఠినచిత్తుఁడు, మోసగాఁడు నగు మారీచుఁడు నే నఱచినట్లే గొంతుమార్చుటయందు నేర్పుగలవాఁడు కావున నఱవఁగా నయ్యో నీకును భయము దోఁచెనటయ్యా ! ఆఁడుది కావున సీతాదేవి మోసపోయినఁ బోవచ్చును గాని నీ వెట్లు మోసపోయితివి ?

ఉ. మామకకంఠనిస్వనస మానవిరావము నాలకించి యా
భూమిజ భీతిఁ జెంది నినుఁ బొమ్మని నంతనె నానిమిత్తమై
యీమెయి వచ్చినాఁడవు మహీజ మహాటవి నొంటి వీడి, చు
ట్టామిషభుగ్విశానమున కంతర మిచ్చితి నూడు దీర్ఘముగ. ౧౦౦౧

మామక = నాయొక్క, కంఠనిస్వన = కంఠధ్వనితో, సమాన = సమమైన, విరావము = ధ్వని, ఆలకించి = విని, భూమిజ = సీత, జ్ఞానములేని జడమువంటిది. కనుకనే నా కంఠస్వర మవునా కాదా, నే నట్లఱతునా యని యాలోచింప శక్తి లేని - భూమిజశబ్దము వృక్షమునందు నన్వయించును గావున సీ యర్థము సూచితము. నానిమిత్తమై = నన్ను రక్షించుటకై. నన్ను నీవా రక్షించువాఁడ వని భావము. దుష్ట = దుర్మార్గవర్తనముగల, ఆమిషభుక్ = మాంసముదినురాక్షసుల, విశానమునకు = సమూహమునకు, అంతరము = సందు, నూడు = పగ.

తా. నా కంఠస్వరమువంటి స్వరము విని యా యాఁడుది సీత భయపడి నిన్నుఁ బొమ్మని చెప్పఁగానే రక్షింపవలసినదానిని నబలను నొంటిగా నడవిలో విడిచి నన్ను నేను రక్షించుకొనలేనని నీవు నన్ను రక్షింపవచ్చితివి. వచ్చిన నేమి యందువా ? మనకు విరోధులగు రాక్షసులు మనకుఁ గీడుచేయ నెడమిచ్చితివి.

కం. ఖరవధమునకును వగచెడి, సురవైరులు సందుఁ గాంచి నుందరి నెల్లన్
బరిమార్చియుండ్రు నిక్కము, పరికింపఁ జూవె యిఁతియట్టు కుమారా. ౧౦౦౨

తా. ఖరుఁడు చచ్చెనని యేడ్చు రాక్షసులు సీత యొంటరిగా నుండుట తెలిసి యిదియే సమయమని యామెను చంపియుందురు. ఇది నిజము నాయనా ! ఇది యిట్లు జరుగఁగలదని యింతమాత్ర మాలోచింపవైతివి గదా !

కం. మునిఁగితి దుఃఖసముద్రము, నను బడితిం జెడితిఁ గూలి నాఁడను నింకే
మనుదుం జేయుదు నీగతి, పొనరుట ప్రాప్తవ్యమంచు బుద్ధిం దలఁతున్.

తా. నాయనా ! నిన్నని ప్రయోజనములేదు. సీతనని లాభములేదు. దుఃఖ

సముద్రమునందు ముసిఁగితిని పూర్ణముగాఁ బడితిని, దెడితిని, చచ్చితిని. ఇంత కెక్కువ నే నేమందును ? ఈగతి నాకు రావలసి మీ కీబుద్ధులు పుట్టెనని తలఁతును.

మఁజుభాషిణి. అని మంజుభాషిణిని ♦ నాత్మ నెంచుచుఁ
జనియెం బిపాస తుధ ♦ జాలి గొల్ప మో
మును వాఁడగాఁ దొలఁగ ♦ ముర్వ్వ, స్వాశ్రమం
బున కింతిలేమి నటఁ ♦ బొక్కి యేడిచెన్. ౧౦౦౪

మంజుభాషిణిని = ఇంపైనమాటలుగల సీతాదేవిని, పిపాస = దప్పి, తుధ = ఆఁకలి, జాలి = దుఃఖము, ముర్వ్వ = అందము.

తా. అని సీతాదేవిని తలఁచుచు నాఁకలి దప్పి బాధింపఁగా ముఖము వాడఁగా నఁదము దొలఁగఁగాఁ దనయాశ్రమంబున సీతలేమికై యందు వెక్కి వెక్కి యేడ్చెను.

—♦ { ౫౯-వ సర్గము. రాముఁడు లక్ష్మణుని సీతను విడిచి యేల వచ్చితి వని యడుగుట } ♦—

కం. తన యుటజమునకు వచ్చుచుఁ, దనుఁ జూడఁగ వచ్చియున్న ♦తమ్మునిఁ గని యి
ట్లని ప్రశ్నించెను దెరువున, జనకసుతాధవుఁడు శోక ♦సంతప్తుండై. ౧౦౦౫

ఉటజమునకు = పర్ణశాలకు.

తా. తనపర్ణశాలకు వచ్చుచుఁ దన్నుఁ జూడ వచ్చియున్న తమ్ముని జూచి త్రోవలో రామచంద్రమూర్తి శోకముచేఁ దపించుచు నిట్లనెను.

ఉ. ని న్నెద నమ్మికాదె హరి ♦ ణీనయనన్ వని నొంటి వీడి మో
యన్న యిచేను వచ్చితిని ♦ న్యాయమె నీకు సరణ్యమధ్యమం
ద న్నవలామిహిన్ విడిచి ♦ యాదరబాదర పాఱు తేర, నిఁ
గన్నదియాది నామనము ♦ కాతరతన్ వహియించె లక్ష్మణా. ౧౦౦౬

నవలామిహిన్ = స్త్రీలయందుశ్రేష్ఠురాలు, ఆదరబాదర = త్వరత్వరగా, కాతరత = భయము.

తా. నీవు సీతను రక్షింపఁగల వని నిన్ను నమ్మికదా సీత నొంటిగా నీ స్వాధీన మందుంచి నేనిట్లు వచ్చితిని. నేను గాపాడుకొనలేక నీకా వని చెప్పితినా ? ఆ స్త్రీరత్నమును నడవిలో నొంటిగా విడిచి యిందేమో మునిఁగిపోయినట్లు లాదర బాదర పరువెత్తివచ్చితివి. నిన్నుఁ జూచినది మొదలు లక్ష్మణా ! నాకు మిగుల భయము కలుగుచున్నది.

కం. సీతావిరహితుఁడవు నీ, వేతేరుట దూరమంద ♦ యేఁ గనినంతన్
జేతం బగలెను నదరెను, నాతమ్ముఁడ వామబాహు♦నయనంబు లదో. ౧౦౦౭

సీతావిరహితుఁడవు = సీతను విడిచినవాఁడవు, చెలిమి = గుండె, అగలెను = పగిలెను, వామబాహూనయనంబులు = ఎడమభుజము కన్ను అదరెను.

తా. వచ్చినవాఁడవు సీతనుగూడఁ బిలిచికొని వచ్చియుండరాదా ! ఆమె లేక నీ వొంటరిగా వచ్చుట దూరమునుండి చూడఁగానే నాగుండె పగిలెను. ఎడమ భుజము ఎడమకన్నదరెను. అయ్యో ! మునిఁగెకదా కొంప యనుకొంటిని.

చ. అన భృశదుఃఖితప్తమతి ♦ యై యను లక్ష్మణుఁ డార్తిఁ దూలు రా
మునకు స్వతంత్రతన్ మతివి ♦ మోహముచేఁ బిలి రాను, గావరే
జనకజ లక్ష్మణా యనుచు ♦ శబ్ద మరణ్యమునందుఁ గల్గినన్
విని సతి పొమ్మ్ల పొ మ్మనియె ♦ నీపయిఁ జెల్మిని భీతి నేడ్చుచున్. ౧౦౦౫

భృశదుఃఖితప్తమతియై = అధికవ్యథనే తపించిన మనస్సుగలవాఁడై, స్వతంత్రతన్ = నేనై స్వతంత్రించి, మతివిమోహముచే = బుద్ధిమోసముచే, రాను = వచ్చినవాఁడఁగాను.

తా. ఈ ప్రకారము రామచంద్రమూర్తి తనయందు దోష మారోపించుట చేతను, నాయన పడుచున్న శోకబాధచేతను, నిదివఱకు సీత పలికిన పలుకులకే మిగులఁ దపించిన మనస్సుగల లక్ష్మణుఁడు మఱింత తపించి యిట్లనియె. అన్నా ! యార్ధ్వని నీకంఠధ్వని యని మోసపోయి స్వతంత్రించి నేనై రాలేదు. సీతా లక్ష్మణా కావరే యను ధ్వని యరణ్యమునందుఁ గలుగఁగ సీత విని భయపడి పోపొమ్మని నీయందు నుండు స్నేహముచే నన్నుఁ దీవరించెను.

కం. ఈరీతిఁ దీవరించిన, నారీతిలకంబుఁ గాంచి ♦ నయమున నెంతో
దూరము నమ్మిక పుట్టఁగ, ధీరగుణా నిన్నుఁగూర్చి ♦ తెలిపితి మఱియున్. ౧౦౦౬

తా. ఈ ప్రకారము తొందరపెట్టఁగా నిన్నగుఱించి యమ్మా రామునకు భయములేదు. ఆయన కపాయము కలుగఁ జేయువాఁడు లోకమున లేఁడు. అది రామునికంఠధ్వని కాదు. ఎవరో మాయలమారులు చేసినపని. రాముఁడు తన్ను రక్షింపుమని యొకరిని వేఁడునా యని యీ ప్రకారము నమ్మికగలుగుటకై యెంతెంతో చెప్పితిని.

చ. వదినె ! యి టెట్టికమ్మ భయ ♦ పాటున గుందెదు, రాక్షసాళిచే
గదనమునందు రామునకు ♦ కల్గు భయం ? బది యేటిమాట యి
య్యది రఘురామువ ల్కనుచు ♦ నాత్మ స్మరింపదు, దైత్యుఁ డొవ్వఁడో
యదను నెఱింగి యిట్లఱచె ♦ నంగన నెమ్మది నిమ్మళింపుమీ. ౧౦౧౦

తా. వదినె ! ఏలమ్మా, ఇంతభయపడెదవు ? రామచంద్రునకు రాక్షసుల చేతనా యుద్ధమందా భయము కలుగును ? ఇది యేమి మాటమ్మా, నమ్మఁదగినదా ? అనఁదగినదా ! అది రామచంద్రమూర్తి కంఠధ్వని యని నాకుఁ దోఁపలేదు. ఎవ్వఁడో

రాక్షసుఁడు సమయ మెఱిఁగి యట్లఱిచెను. అమ్మా! తొందరపడకుము. నిబ్బరించు కొనుము.

క. దేవతలన్నైనఁ గడిమిని, గానంగాఁ జాలు నట్టి ♦ కడిఁదిబలుండా
యీవిధమున నీచంబుగ, వా విడి నీనుఁ గావు మనుచు ♦ వాపోవు సతీ? ౧౦౧౧

కడిమిన్ = బలముచే, కడిఁదిబలుండా = అధికబలిష్ఠుఁడు, వా విడి = నోరు తెఱచి, వాపోవున్ = వేడ్చును, అఱచును, నీచంబుగన్ = రక్షింపు మని యాఁడు దానిని బిలుచుట యనునది శూరునకు నీచకార్యము, బలుండా = కాకుపు.

తా. రామచంద్రుఁ డనఁగా నేమని తలఁచితివమ్మా? దేవతలన్నైనను దనభుజ బలముచేఁ గాపాడఁగల యధికబలముగలవాఁడా తన్ను రక్షింపు మసి నిన్నుద్దే శించి నీచముగ నీవిధముగ నోరు తెఱచి యఱచును? ఇది యెట్లమ్మా నీవు నిజమని నమ్మెదవు?

మ. ఎవఁడో యేమినిమిత్తమో యఱచెఁ ద ♦ ల్లీ నమ్ము మాయన్న యా
రవముం బోలఁగఁ గాహి పాహి యని యా ♦ రావంబు వైస్వర్య మా
త్మ వినోకింపఁగ రాముకంఠ మని న ♦ మ్మఁ రాదు శాంతింపుమీ
తవునే నీకుఁ గుయోషితాజనముచం ♦ డిం బంది దుఃఖింపఁగన్. ౧౦౧౨

పాహి = రక్షింపు, వైస్వర్యము= మాఱుగొంతు, కుయోషితాజనము = నీచస్త్రీజనసమూహము. యోషిత్, యోషా-యోషితా యను రూపములు గలవు. "స్త్రీ షధూ ర్యోషితా రామా మండయంతీ వధూజనాః" అని త్రికాండశేషము.

తా. ఎవఁడో యేదో కారణముగా మాయన్నగొంతువంటి గొంతుతో రక్షింపు రక్షింపు మని యఱచెను. ఆ ధ్వనిమాత్రు వినఁగా నది మాయన్నగొంతు కాదు. కాన్పున తొందరపడకుము. శాంతింపుము. నీవును నీచస్త్రీలవలె నిన్ను దుఃఖింపవచ్చునా.

ఉ. పుట్టినవారిలో జగతిఁ ♦ బుట్టెడువారలలో రఘూ త్తమా
గిట్టి రణంబునన్ గెలువ ♦ నేర్చెడువారలు కల్ల రమ్మ, లో
దొట్టినభీతిఁ బోనడిచి ♦ తోయజలోచన స్వస్థచి త్తవై
దిట్టవు గమ్మ యయ్యుఁడు స ♦ తీ రఘురాముఁడు దేవకోటికిన్. ౧౦౧౩

లోఁదొట్టిన = మనస్సునఁగలిగిన, పోనడిచి = పోఁగొట్టి, అజయ్యుఁడు = జయింపసాధ్యముగానివాఁడు.

తా. ప్రపంచమందు నింతవఱకుఁ బుట్టినవారిలో, నీకఁ బుట్టబోవువారిలో యుద్ధమునందు రామచంద్రు నెదిరించి గెలువఁజాలినవారు లేరు. కావున నీకు మనస్సునఁ గలిగినభయము వదలి స్వస్థచిత్తవు గమ్ము. దేవతలందఱు నేకమైనను రామచంద్రుని యుద్ధమందు జయింపలేరు. ఇఁక నీముక్కఁడి రాక్షసు లేమిచేయఁ గలరు?

క్రం. నావుడు నతిమోహితమతి, యై వసుధాకన్య యనియె ♦ నగ్రజుఁ డిల్లఁ
నీవు ననుఁ గోరి కల్మష, భావుఁడ వై తట్టికోర్కి ♦ పారముఁ గనునే. ౧౦౧౪

అతిమోహితమతియై=మిగులనజ్ఞానమునకు వశపడిన మనస్సుగలదై, వసుధాకన్య = సీత, ఇల్లఁ = చావఁగా, కల్మషభావుఁడవు = పాపపుటాలోచన గల వాఁడవు. పారముగనునే = తుదముట్టునా.

తా. అని నేను చెప్పఁగా మిగులమతిభ్రమముగలదై సీత యిట్లనెను. నీవునన్నుఁ గోరి యన్న చావపలయు ననుపాపచింతకులవాఁడవైతివి; నీకోరిక కొనసాగునా?

సీ. తెలిసెను లెమ్ము నీ ♦ తెఱఁగెల్ల భరతుండు, నీవు సంకేతంబు ♦ నిశ్చయించి
కొని రాము వెనువెంటఁ ♦ జనుదెంచితివి నీవు, కాకున్నఁ దనయన్న ♦ కావుమనినఁ
బలుకరింపని యట్టి ♦ భ్రాతయుఁ గలుగునే, ప్రచ్ఛన్నచారి శా ♦ త్రవుఁడ వగుచు
నానిమిత్తంబుగా ♦ నానాథు వెంబడి, నంతరాన్వేషి వై ♦ యరుగుదెంచి

ఆ. తనినఁ బెదవు లదుర ♦ నాగ్రహంబున ర క్త, నేత్రకుండ నగుచు ♦ నిలువలేక
యాశ్రమంబునుండి ♦ యరుదెంచినాఁడ నో, యన్న యున్నవిధము ♦ నాడినాఁడ.

ప్రచ్ఛన్నచారి = మాటువేషమువేసికొని తిరుగువాఁడు, సంకేతము = ఒడఁబాటు. నీ విట్లుచేయుము, నే నిట్లుచేసెదనని యేర్పాటు. శాత్రవుఁడు = విరోధి, అంతరాన్వేషివై = సందువెదకువాఁడవై.

తా. లక్ష్మణా! నీయభిప్రాయము దెలిసె లెమ్ము. నీవు నాకు సీతను లభింపఁ జేయుము. నీకు నేను సహాయముచేసెదనని నీవు భరతుఁ డొడంబడిక చేసికొని రాముసివెంట వచ్చితివి. అట్లుకాదేని నన్నుఁ గాపాడు మని యన్న యఱవఁగాఁ గాపాడఁబోని తమ్ముఁడుండునా? నీవు రహస్యవర్తనముగల పగవాఁడవుకాని రాము నకుఁ దమ్ముఁడవు కావు. నానిమిత్తముగా నామగనివెంట నెప్పుడు సందుదొరకునా యెప్పుడు సీతను హరింతునా యని వచ్చితి వనెను. ఆ మాటలు వినఁగానే నాకు బెదవు లదరెను. కన్ను లెఱ్ఱనయ్యెను. కోపమువట్టలేక యచ్చట నుండలేక యాశ్రమమునుండి వచ్చితిని. అన్నా! ఉన్నవిధము చెప్పినాఁడ.

—♦ { రాముఁడు లక్ష్మణుతో నతఁడు సీతను విడిచి వచ్చుట
తగనివని యని చెప్పుట. } ♦—

క్రం. అని లక్ష్మణుఁ డన దశరథ, తనయాగ్రణి శోకమోహ ♦ శాపార్దితుఁ డై
యను సీతవిడిచి వచ్చుట, యనఘా సరిగానికార్య♦మన నేమి యిఁక. ౧౦౧౬

తా. అని లక్ష్మణుఁడు పలుకఁగా శోకమువలనఁ గలిగిన మోహముచేతను దాపముచేతను బీడింపఁబడినవాఁడై రామచంద్రమూర్తి లక్ష్మణుఁ జూచి, పాపరహితుఁడా! నీవు సీతను విడిచివచ్చుట సరియైనకార్యముకాదు. ఇఁక నేమి యను కొనిన నేమి ప్రయోజనము? అనఘ యనుటచే సీత సందేహించిన దోషము నీయందు లేదని యా విషయమైన సందేహమును దీర్చెను.

(i) సీతాదేవి ప్రేరింపఁగా రాక్షససంహారమందు నాకు శక్తిలేదని శంకించి వచ్చితివా?

(ii) సీతపరుషవాక్యములవలన నీకు లోకనిందవచ్చునని శంకించి వచ్చితివా?

(iii) పరుషవాక్యములు సహింపలేక వచ్చితివా?

(iv) సీత నేను లక్ష్మణు నిట్లంటిని, అనినను బోలేదని నాతోఁ జెప్పిన నేను నీవిషయమున సందేహింతునని వచ్చితివా—అని వికల్పించుకొని యిందేకారణముచే నీవు వచ్చియుండినను నీవు చేసినది సరిగా దనుచున్నాఁడు. ఇందు నాలవది యసహ్యమనుటచే బరిహరింపఁబడెను.

ఉ. ఆఁడుది కింకచేఁ గఱుకు ♦ లాడి నటంచును గోప మెత్తి నా
వాఁడిమగంటిమిఁ దనుజ ♦ వారణమందలి శక్తిను త్వమున్
బోఁడిమి నీవెఱింగియును ♦ బొల్తుకఁ గానల వీడి వచ్చితే!
వేఁడియ కాని నీయెడ వి ♦ వేకము లేదు సదయ్య తమ్ముఁడా. ౧౧౮౭

ఆఁడుది "పెడతలనుండుఁగా యువతిబృందము కెల్లను బుద్ధి" యన్నట్లు సత్యాసత్యవిచారములేని యాఁడుది. కింకచేఁ = కోపముచే, కఱుకులు = పరుషపు మాటలు, నా వాఁడిమగంటిమిఁ = నాశౌర్యమును, దనుజవారణమందలి శక్తి మత్త్వమున్ = రాక్షసులనివారించుటయందు శక్తిగలవాఁడనగుటను, వేడియ = తీక్ష్ణకోపమే.

అయ్యో పాపము! లక్ష్మణుస్థితి శోచనీయము. ఇటు చెంపదెబ్బ, అటు చెంపదెబ్బ, సీతారాములవంటివారి సేవయందే నిష్కామసేవయందే యింతకష్టముండె నేని కడుపుకూటికై ప్రతిఫలముగోరి భాగసులై సేవచేయువారిగతి యేమనుకొన వలయును. సేవాధర్మము పరమగహనము, యోగులకు సగమ్యము, అను భర్తృహరినుక్తి గలదుగదా, నిష్కామముగ సీతారామసేవచేయువారికిని నిష్కారణముగఁ జెంపదెబ్బలు తప్ప వనియే యనుభవమునుబట్టి చెప్పవలసియున్నది.

తా. స్వస్థావస్థయందే స్త్రీప్రతీపదర్శిని, వామ, దార, ప్రతీపదర్శిని = వక్రముగా నాలోచించునది, వామ = వక్రమైనశీలముగలది, దార = భర్తను భయపెట్టునది. "ప్రతీపదర్శినీ వామా వనితా మహిళా తథా" యని యమరకోశము. ఇట్టివారికిఁ గోపముకూడ వచ్చిన నెట్లు లాలోచించుకో ఎట్లు పర్యవసింతుకో యూహింపలేవైతివిగదా.

ఇట్టిది పరుషములాడుట యేమి వింత! మంచివారికిఁ గోపమువచ్చిననే యిది చెప్పవచ్చును, ఇది చెప్పరాదను జ్ఞానముండదు. (సుందర ౧౨౯౯-౧౨౧౦-౧౨౧౧-౧౨౧౨ పద్యములఁ జూడుఁడు.) ఇఁక స్త్రీలకు గోపమువచ్చిన నడుగ వలయునా? అందుఁ దనభర్త కేదో కీడుమూఁడె నని భయము శోకముచేఁ బీడింపఁబడినదానివిషయము చెప్పవలయునా? ఇవన్నియు నీవాలోచింపక యది

కోపించెనని నీవు కోపించి నాశౌర్యము రాక్షసుల నణఁచు నాశక్తి నీవు తెలిసి తెలిసి యీఁడుదానిని నొంటిగ నడవులలో విడిచి వచ్చితివే-ఏమందును ? ఎదుటివారు కోపించిన నేను గోపింపవలె నని తలంచితివే కాని తాఁతతప్పు, దానివలనఁగలుగు నపాయము నాలోచింపవైతివిగదా తమ్ముఁడా !

కం. అంగన నినుఁ బల్కిన దని, చంగునఁ గోపించి యిట్లు ? చనుదెంచుటయుఁ
సంగతమే ? నాయాజ్ఞా,భంగముఁ గావించి తిదియుఁ బాడియె నీకున్. ౧౦౧

సంగతమే=యుక్తమా ? పాడియె=ధర్మమా ? నీకున్=నీవంటి పరతంత్రునకు.

తా. ఆఁడుది నిన్నుఁ గఠినోక్తు లాడె నని కోపించి యిట్లుపచ్చాట తగునా ? స్త్రీజాతి కిది స్వభావము,తిట్టినఁ దిట్టనీ, మనకార్యము మనము చేయవలసినదే యని సహించియుండరాదా ? "కఱకుఁదనంబునను వాఁడికత్తుల బిఱుసున్," అని యగస్త్యుఁడు స్త్రీలస్వభావము చెప్పినే మఱచితివా ? తిట్టుచుండిన నెదుటనుండి యెట్లు వినుచుందు ననెదవా ? ఈవల వచ్చి దూరమునుండి రక్షించుచు నేను రాఁగానే యీ వృత్తాంతము నాకుఁ జెప్పిన నేను విచారింపనా ? నేను బెండ్లాము మాటలు విని నిన్ను సందేహింతు నని తలఁచితివా ? అటుచేయక యిటుచేయక దూరమున విడిచివచ్చుట తగునా ? అట్లు చేయుటచే నా యాజ్ఞమీఱితివే పరతంత్రుఁడవైన నీ కది తగునా ? అమిది యాజ్ఞయేకదా యందువేమో కాదనను. తల్లిదండ్రులయాజ్ఞలు పరస్పరవిరుద్ధములైనపుడు నే నెట్లు వర్తింతునో యదియైన నాలోచింప వైతివిగదా ! రామచంద్రమూర్తి చెప్పిన వన్నియు సత్యములేకాని యీమాన మొకవిషయ మాలోచించినవాఁడు కాఁడు. ఆమాన చెప్పిన పద్ధతులలోనేది యవలంబించినను ఆయనకు సందేహము లేకుండును గాని సీతకు సందేహము బలపడును. ఈ సందేహము విషమభావమునకు విరోధమునకుఁ గారణ మగును. ఇట్టి సందర్భములందు స్త్రీలు చేయు కుచేష్టలు, భర్త పరోక్షమున మెటికవిఱుపులు, ముక్కువిఱుపులు, మూఁతివిఱుపులు, కనుగిఱుపులు, కూడునీళ్లయొద్ద ననాదరణము, బిగింపులు లోనైన వెన్ని యో చేయుదురు. ఇందొకటియైనను భర్తకుఁ దెలియదు. అనుభవించువాఁడు నీభార్య యిట్లు చేయుచున్న దని చెప్పుటకు వలనుపడదు. అనుటకు లేదు. అనుభవించుటకుఁ గాదు. అట్టికొంపలో నెవఁ డెట్లుండఁగలఁడు ? గృహస్థుని యాదరణములేని యింట కొన్నిపూఁట లుండవచ్చునుగాని గృహిణి యాదరణము లేని యింట మానవంతుఁ డొకపూఁట యుండుటయుఁ గుంభీపాకమున వాసము చేయుటగా నెంచును. ఈ కష్టము లక్ష్మణుఁ డాలోచించెఁగాని రామచంద్రమూర్తి యాలోచించినవాఁడు గాఁడు. భార్యాభర్తలు సుఖపడియుందురు గాని లక్ష్మణుఁడు చెడియుండును. కావున లక్ష్మణుని ఋజువర్తనమే సాధువు. ఇప్పుడట్టి మనస్తాపములకుఁ గుటుంబకలహములకుఁ గారణము లేదయ్యె.

సీ. హరిణరూపంబున ♦ నాశ్రమంబుననుండి, నన్నుఁ గొని తెచ్చినఁదనుఁజూ డిదిగో
నతులశరం బొండు ♦ నవలీల నే వైవ, దాఁ తాఁటకి మృగ♦తనువు విడిచి
కేయూరభూషణా♦లీయుత దేహుఁడై, ప్రాణముల్ ద న్నిప్డు ♦ పాసి పోవ
వసుధపైఁ బడి యున్న♦వాఁడు దురాత్ముండు, దారుణంబైన మ♦ద్బాణహూత
ఆ. మోర్వలేక యాతఁ ♦ డూపిరి విడుచుచు, నెద్ది వినుటఁజేసి ♦ యిచటి కీవు
నాతి విడిచి వచ్చి♦నాఁడవా దూరసం, శ్రవము నించె నాదు ♦ రవముపోల్కి.

హరిణరూపంబునన్ = జింక యాకారమున, మృగతనువు = జింక శరీరము, కేయూరభూషణాలీయుతదేహుఁడై = అంగదములు లోనగు సొమ్ములతోఁ గూడిన దేహముగలవాఁడై, మద్బాణహూతము = నా బాణముదెబ్బను, నాతిని = సీతను, దూరసంశ్రవము = దూరమునకు వినవచ్చు ధ్వని.

తా. జింకశరీరముతో నాశ్రమమునుండి నన్నుఁ దీసికొని వచ్చిన రాక్షసుఁడు నే నొకబాణ మవలీలగా వేయఁగా నది తగులుటచే జింకశరీరము విడిచి యంగదములులోనగు సొమ్ములు ధరించిన దేహము గలవాఁడై, తీక్ష్ణమైన నా బాణము దెబ్బను సహింపలేక ప్రాణము లెవుఁడో తన్ను వదలిపోవ భూమిమీఁదఁ బడి యున్నవాఁడు. వాఁ డూపిరి విడుచుచు దూరము వినఁబడ నే నఱచిన ట్లఱచిన యఱుపు విని నీవు సీతను విడిచి వచ్చితివి.

—♦ ౬౦-వ సర్గము. రాముఁడు పర్ణశాలలో సీతలేమిఁ గని దుఃఖించుట. ♦—

క. అని బిట్టి బిట్టిఁ జను రామునకును గ్రీ డాకన్నకదలెఁ♦గూలెం బదముల్
దనువు వణఁకంగఁ దొడఁగెను, గని యా యవలక్షణములఁ ♦ గళవళపడుచున్.

క్రీ+డా+కన్ను = ఎడమకంటి క్రిందివైపు. ఇది ప్రబలాసిష్టసూచకము. "అథో వామదృశో స్ఫార్తౌ బహ్వనిష్టో భవే త్పుమాన్" అని లక్షణము. కాళ్ళు కూలఁబడెను. ప్రయాణకాలమునఁ గాళ్లు కూలఁబడుట ఇష్టవిఘ్నమును సూచించును. దశావస్థలయందు నెనిమిదవ యవస్థ వర్ణింపఁబడుచున్నది.

శృఙ్గినస్సంగసంకల్పా జాగరశ్శృఙ్గతారతిః।
హ్రీత్యాగోన్మాద మూర్ఛాంతా ఇత్యనంగదశా దశ॥ యని యవస్థలు పది. ఇవి విప్రలంభశృంగారమునకు సంగములు. ఇం దెనిమిదవయది యున్మాదావస్థ.

తా. ఇట్లు చెప్పి త్వరత్వరగాఁ బోవు రామచంద్రమూర్తికి నెడమకన్ను క్రిందివై పదరెను. కాళ్ళు కూలఁబడెను. దేహము వడఁకుటకుఁ బ్రారంభించెను. ఆ యవళికునములఁ జూచి వ్యాకులపడుచు

మ. కలదా యింకను సీమ మా సుదతికిం ♦ గంజాక్షి నే జూడఁగాఁ
గలనా యంచు నిజాశ్రమస్థలిని వే♦గన్వార్తిమైఁ జొచ్చి లో

గలనాదామణి లేమిఁ గాంచి భృశశోఁ ♦ భ్రాంతచిత్తాకృతిఁ
గలఁకం బాఱుచుఁ గేల్విదుర్చుచును భూ ♦ కన్యామనోనాథుఁడున్. ౧౦౩

కలనాదామణి = సీత, భృశశోక = అధికమైన శోకముచే, భ్రాంత = భ్రమచెందిన, చిత్తాకృతిఁ = చిత్తము ఆకారముగ గలవాఁడై, కలఁకంబాఱుచున్ = వ్యాకులపడుచు, కళంకము (వికృతి) కలఁక.

తా. సీతాదేవి యింకను క్షేమముగా నున్నదా నేనామెను జూడఁ గలనా యని తనయాశ్రమములోఁ ద్వరగాఁ బ్రవేశించి సీత లేకుండుట చూచి యధికశోకముచే భ్రమచెందిన మనస్సు ఆకారము గలవాఁడై చేతులు జోడించుచు రామచంద్రమూర్తి

సీ. సీమంతినీమణి ♦ లేమిచే హేమంత,మునఁ బద్మిని యనంగఁ ♦ బొలుచుదాని
నేడుచు చున్నట్లు ♦ వాడినసుమములు, శకునాళి గల్గు వృ ♦ క్షములదానిఁ
గాంతిహీనంబుగఁ ♦ గ్లాంతమృగం బగుఁ చ్యుతవనదేవతా ♦ తతులదాని
విప్రకీర్ణాజిన ♦ విప్రవిద్ధబృసీక, కటకుశం బగుచును ♦ గ్రాలుదానిఁ

ఆ. బాడు పెట్టినట్లు ♦ ప్రభ చెడి యున్నట్టి, స్వాశ్రమంబుఁ జొచ్చి ♦ యరసి చూచి
సీత లేమి దెలిసి ♦ చిత్తము త్తలపడఁ, దలఁచి తలఁచి యేడ్చెఁ ♦ దరుణిఁ గూర్చి.

సీమంతినీమణి = స్త్రీరత్నము, లేమిచే = లేకయుండు కారణమున, హేమంతమునఁ = మంచుకాలమందు, పద్మిని = తామరతొలను, శకునాళి = పక్షులవరుసలు, క్లాంతమృగంబు = డస్సినమృగములుగలది, చ్యుత = విడువఁబడిన, వనదేవతాతతులు = వనదేవతల సమూహములు. విప్రకీర్ణ = చెదరిన, అజిన = జింకచర్మములు, విప్రవిద్ధ = వ్యత్యాసములై పడియున్న, బృసీక, కట, కుశంబు = ఆసనములు, చాఁపలు, కుశలు గలదానిని. రావణుఁడు సీత నీడ్చునపుడు ఆమె వానిని దన కాధారముగఁ బట్టుకొనుట వాఁడు వానిని దీసి పాఱవేయుట మొదలగు కార్యములచే, నాశ్రమములోని పదార్థములు చెల్లాచెదరైన వని భావము. ఇట్లు చెప్పుటచే, సీత గిఱిలో నుండె నని నేలను బెకలించి రావణుడు సీతను దీసికొనిపోయె నని చెప్పఁబడు వాదములు నిరస్తములు. ఆమె తనచేతనైనంత మాత్రము రక్షించుకొన యత్నము చేసె నని యేర్పడుచున్నది. కూర్చుండిన దానినో నిలుచుండినదానినో యట్టులే యెత్తికొని పోయియుండిన సీపదార్థములు చెదరవలసిన కారణము లేదు. ఉత్తలపడఁ = కలతపడఁగా, దర్భకట్టలతోను, కృష్ణాజినములతోను, దర్భాసనములతోను, రావణునిఁ గొట్టి ననియు వాఁడు వానిని దీసివై చెననియుఁ దోఁచెడి. ద్రౌపదీస్వయంవరమునందు "శరణాగతుండయిన ద్రుపదు నోడికొండు మని బ్రాహ్మణులు తమ తమ దండాజినంబు లెత్తి ప్రతిబలంబులపయి వీచుచున్న" ఆంధ్రభారతము, ఆది, ౭-వ ఆశ్వాసము, ౧౯-౨. ఏటిలోఁ గొట్టుకొనిపోవువాఁడు సన్నకట్టగాని గడ్డిగాని దొరకినను నది తన్ను

రక్షించు నని పట్టుకొన్నట్లు సీతయుఁ జేసెనని భావింపవగు. ప్రభ = కాంతి, అరసి = వెదకి.

తా. గృహాలక్ష్మ్యాయగు స్త్రీరత్నము సీతాదేవి లేనికారణమున మంచు కారునందు కమలములేని కొలనువలె నుండుదాని, వాడిపోయిన చెట్లు మొగములు వ్రేలవైచికొనియుండు పక్షులుగలవై యేడ్చుచున్నట్లుండు వృక్షములు గలదాని, బడలిపడిన జింకలుగలదై వనదేవతలచే విడువఁడుటవలన కాంతిహీనమైన దానిని, చెదరిపడిన కృష్ణాజినములు దర్భాసనములు చాఁపలు దర్భకట్టలు గల దాని, పాడుపెట్టఁబడినట్లు ప్రభచెడి యున్న తనయాశ్రమము ప్రవేశించి వెదకి చూచి సీత లేదని నిశ్చయించుకొని మనస్సు కలఁతచెందఁగా నామెను దలఁచితలఁచి రామచంద్రమూర్తి యేడ్చెను.

సీ. అపహరించిరొ కదే ♦ యసురులు పగఁబట్టి, ఘాతుకమృగములే ♦ కాంతిఁ దినెనొ
యే హేతువున నైన ♦ నెం దేని యరిగెనో, దాఁగియున్నదొ వినో ♦ దంబుపొంకు
భీరువుగానఁ గాం ♦ తారంబు జేరెనో, ఫలపుష్పములఁ దేరి ♦ వలచి చనెనొ
స్నానార్థ మేగెనో ♦ సరసులపొంతకు, సంబువులకు నేటి ♦ కరిగె నొక్కొ

ఆ. యేమి సేయువాఁడ ♦ నెక్కడ వెదుకుదు, నెందుఁ జొత్తు నిందు ♦ నెవరి నడుగ
ననుచు రోసి రోసి ♦ యబుజాతేక్షణఁ, గనులు వాఁచ నేడ్చె ♦ ననఘుఁడుండు.

ఘాతుకమృగములు = హింసించుస్వభావముగల మృగములు. భీరువు = పిరికి, కాంతారంబు = అడవి, వలచి = కోరి.

తా. సీత యేమైయుండునా యని పలువిధముల నాలోచించుచున్నాఁడు. "సామ్మొకచో నుండిన నవసమ్మొక మొకచోట నుండు" నన్నట్లు సత్యము తెలియు వఱకు మనస్సు నానావిధముల నాలోచించుచుండును. సీతను రాక్షసులు పగఁబట్టి యపహరించిరో – క్రూరమృగములే భక్షించెనో – ఏకారణముచేనైన నెండైనఁ బోయెనో – నన్నుఁ బరిహసింపఁ గోరి దాఁగియున్నదో – పిరికి గాపున నొంటిగా నిందుండలేక యడవులలోనికిఁ బోయెనో – పూవులు పండ్లు తేఁగోరి పోయెనో – సరస్సులయొద్దకు స్నానముచేయఁబోయెనో – మంచినీళ్లు తెచ్చుటకై యేటికిఁ బోయెనో – నే నేమి సేయుదును – ఎక్కడ వెదకుదును, ఎందుఁ బ్రవేశింతును. ఈ పాడడవిలో నెవరి నడుగుదురు, అని సీతను వెదకి వెదకి కన్ను లుబ్బునట్లు రామచంద్రమూర్తి యేడ్చెను.

ఈ. వేదుఱు గొన్నయట్లు, నెఱి ♦ వెంగలిరీతిని, బిచ్చి యెత్తెనాఁ
గాఁ, దలదిక్కు నెమో యన, వి ♦ కారపుదృష్టి వెడంగుభంగిఁ, దా
టూఁదులు చూచు దుఃఖభర ♦ మేదురర క్తవిలోకనంబులన్
మోఁదుకొనున్ శిరంబుఁ దన ♦ ముంగయిచే నిఁక నేది దిక్కనున్. ౧౦-౭౪

వేదుఱుగొన్నయట్లు = ఉన్మాదముపట్టినట్లు, నెఱి=పూర్ణముగా, వెంగలి =

అవివేకి, వెడంగుభంగి = జ్ఞానహీనునివలె, దుఃఖభర = శోకాతిశయముచే, మేదుర= దట్టముగ, రక్త=ఎఱ్ఱనైన, విలోకనంబుల్ = కన్నులచే, మోఁదుకొనుఁ = కొట్టుకొనును, ముంగయిచేఁ = ముందరిచేతితో, వేఁదుఱు = వెంగలి, వెడఁగు = పిచ్చి, యివన్నియు నించుమించు సమానార్థములే - దుఃఖాతిశయముఁ దెలుపఁ బ్రయోగింపఁబడెను.

తా. శోకాతిశయముచే నెఱ్ఱనైన కన్నులతో వికారపుఁజూపులతో పిచ్చి పట్టినవానివలె మూఢునివలె ముందేతితో తలకొట్టుకొనును - ఏడ్చును - ఇఁక నా కెవరు దిక్కనును.

—♦ రాముఁడు సీతను వెదకుట ♦—

చ. పరువిడుఁ జెట్టుచెట్టునకుఁ ♦ బొదలును బల్వడి గుట్టగుట్టకున్
జరగును బుట్టబుట్టకును ♦ సాగును దొందర వాఁకవాఁకకున్
గరము విలాపయుక్తుఁ డగు ♦ గాఢతరార్తిమహాబ్ధిమున్గు నక్
వరఁకులు పెట్ట సీతకుఁ దగ♦వా మగువా యని యేడ్చు దీనుఁ డై. ౧౦ ¾

బల్వడిక్ = మిగులఁద్వరగా, కరము = మిక్కిలి, వరఁకులు = చిక్కులు.

తా. సీతాదేవి మఱుఁగున నున్నదేమో యని చెట్టుచెట్టునకుఁ బరువెత్తును. మిగులఁద్వరగా గుట్టగుట్టకుఁ బరువెత్తును. పుట్టపుట్టకుఁ బోవును. వాఁకవాఁకకు నీళ్ళకై పోయెనేమో యని పోవును. మిక్కిలియేడ్చును. అతిశయించిన శోకము ద్రమున మునుఁగును. ప్రియులారా! నన్నుఁ జిక్కులఁ బెట్ట సీకు మరియాదా యనును. దీనుఁడై యేడ్చును. ఇప్పు డిచ్చట నొకవిషయము విచారింపవలసి యున్నది. శ్రీరామచంద్రమూర్తి సీతకై యేడ్చినయేడుపు వగలయేడుపా నిజమైన యేడుపా? లోపల దుఃఖము లేకున్నను తనకార్యము సాధింపఁ బురుషుని మోసగింప స్త్రీలు దుఃఖమున్నట్టు లేడ్చు నేడుపు వగలయేడుపు - మనస్సు నొప్పితగిలి మనసు కరిఁగి యేడుచు నేడుపు సిజమైనయేడుపు. ఈరెంటిలో శ్రీరామచంద్రమూర్తి యేడ్చిన యేడుపేది? మొదటిదా రెండవదా? మహేశ్వరతీర్థులవా రిట్లు వ్రాసిరి. వారువ్రాసినది చక్కఁగ బోధపడుటకై మూలశ్లోకముల ననువదించెదను.

యత్నాన్మృగయమాణస్తు, నాససాద వనే ప్రియాం।
శోకరక్తేక్షణ శ్శోకా, దున్మత్త ఇవ లక్ష్యతే॥
వృక్షాద్వృక్షం ప్రధావన్ స గిరేశ్చాద్రిం నదాన్నదీం।
బభూవ విలపన్రామ శ్శోకవంకార్ణవే ప్లుతః॥౧౧॥

శ్లోకార్థము—ఎంత యత్నముచేసి వెదకినను ప్రియురాలు కానరాలేదు. శోకముచే నెఱ్ఱనైన కన్నులుగలవాఁడై యున్మత్తునివలెఁ గానవచ్చెను॥ ౧౦॥ చెట్టునుండి చెట్టునకు కొండనుండి కొండకు నదినుండి నదికి పరువెత్తుచు - విలపిం

చుచు శోక మను పంకసముద్రమున మునిఁగెను. దీనికి వ్యాఖ్య యిట్లు వారు వ్రాసిరి. ఇందు నున్మత్తునివలె నను చోనుండు 'వలెను' అనుపదము సర్వత్ర శ్లోకము నందు సంబంధింపఁ జేయవలెను. అనఁగా ఎట్టినినకన్నులు గలవానివలె, నున్మత్తునివలె, శోకముచేఁ బరువెత్తినవానివలె, నేడ్చినవానివలె, శోకార్ణవమున మునిఁగినవానివలెఁ గానవచ్చెను అని సంబంధము.

వాస్తవ మేమనఁగా శ్రీరాముఁ డట్టివాఁడు కాఁడు అని యర్థము. (అనఁగా నాయనకుఁ గన్ను లెఱ్ఱన కాలేదు, ఏడుపను లేదు, పరువెత్తను లేదు, శోకమున మునుఁగను లేదు అని వారిభావము.) ఈ కారణముచేతనే సీత నుద్దేశించి యేడ్చుట సీతను వెదకుసమయమున సీత నుద్దేశించి చెట్లను మృగములను ప్రశ్నించుట సర్వము శ్రీరాముని చే లోకమునకు నేర్పుటకుఁగాను నటనము చేయఁబడెను అని తెలుపుటకే సర్వజ్ఞుఁడైన భగవంతుఁడు వాల్మీకి భ్రమగొన్నవానివలె నున్మత్తునివలె నని యీ యందు వలెశబ్దమును బ్రయోగించెను. ఆ కారణముచేతనే శిష్యులును "రక్షోధనేన వృకవద్విపినే సమక్షం। వైదేహగాఁ బదుహితరృపి మోహి తాయామ్। భ్రాతా సనే కృపణవత్ప్రియయా వియుక్తఃకి। స్త్రీసంగినాం గతి మితిప్రథయంశ్చచార ॥ మర్మాపతార స్వీహా మర్మశిక్షణం। రక్షోధాయైవ నకే వలం విభోఃకి। కుతోన్యథా సూర్యమత స్వ ఆత్మని। సీతాకృతాని వ్యసనా నీశ్వ రస్య, సవై స ఆత్మాత్మవతా మధీశ్వర స్సక్త స్త్రీలోక్యాం భగవాఁ వాసుదేవఃకి స్త్రీకృతి ర్దిశ్చలుచున్నవీ లక్ష్మణుఁడు చూపి విపరీతు నిచ్చితి॥ దీని యర్థము — రాక్షసాధముఁడు తోడేలువలె నడవియందు భర్తయెదుట లేనియప్పుడు సీతాదేవిని తోలుకఁదీసికొనిపోయెను. అంత రాముఁడు తెమ్ముసిలోడఁ బ్రియురాలిని బాసి దీనునివలె స్త్రీసంగము గలవారిగతి యిట్టిదగును, అని చాటుటకై యడవిలోఁ దిరిగెను. ఆవిభుని నెఱిఁగి మనుష్యావతారంబు రాక్షసవధకొఱకే కాదు. మనుష్యులకు ధర్మములు నేర్పుటకును, అటుగాదేని తనయాత్మేశుండే రమించు సీశ్వరునకు సీతవలన నేల వ్యసనములు గలుగును? ఆత్మవంతులకు నెల్ల నాత్మయు సధీశ్వరుఁడును, భగవంతుఁడు, వాసుదేవుఁడు సగువానికి స్త్రీ సమిత్తమైన కష్టముల మిట్లంటును? లక్ష్మణుని విడువఁగోరినవాఁడును గాఁడు" అని చెప్పెను. అట్లే స్కాందమున నుమాసంహితయందు.

"అహం దాశరథిర్భూత్వా, హన్మి రావణ మాహవే।
శ్రీమద్రామావతా రేస్మి, న్న జ్ఞవ త్కీర్తయే మయా।
తత్ర శంకా నకర్తవ్యా, సర్వజ్ఞోనా పి మాయయా।
మన్మాయా మోహితం రక్షో, మనుష్యం మా మవేక్ష్యతి।
అన్యథా తస్య సామాన్యం, నభవే ద్వ్యత్ర కుత్ర చిత్."

అని విష్ణువు దేవతలకుఁ జెప్పెనని యున్నది. అనఁగా "నేను దశరథునకు

గొడుకనై రావణుని యుద్ధమందుఁ జంపెదను; శ్రీరామావతారమందు సర్వజ్ఞుఁడ నైనను మాయ నాశ్రయించి జ్ఞానము లేనివానివలెఁ గార్యములు చేసెదను. అందు సందేహము లేదు. నా మాయచే మోహితుఁడై రావణుఁడు నన్ను మనుష్యునిఁగానే భావించును. అటుకాదేని వాఁడెంతను జానఁడు." అని యర్థము. మఱియు నాత్మవస్తువుగాని దేహాదులందు నాత్మబుద్ధి సేయుటచేతనే అనేకవిధ దుఃఖవిలాపములు కలుగుచున్నవి. అనాత్మయం దాత్మబుద్ధి కజ్ఞానము కారణము. అట్టి యజ్ఞానము సర్వజ్ఞునకు నెందుండి వచ్చును ? మఱియు తనలీలలు వినుటవలన సర్వజనులకు ముక్తి నిచ్చుటకై రాజరూపమున ననతరించిన సచ్చిదానందవిగ్రహుఁడును పరమాత్మయు నగు శ్రీరామునకు మాయాధిష్ఠాతకు వరమేశ్వరునకు భృగుశాపాదులచేనైనను సజ్ఞానవాసన గలదని చెప్పుటకు సాధ్యపడదు. కావున నిట్టి విలాపాదులు సర్వము శ్రీరామునిచే లోకశిక్షార్థమునకే చేయఁబడె నని తెలియవలయును. ఇతరస్థలములందును నిట్టిచోటుల సిట్టులే యర్థము ననుసంధింప వలెను. ఇట్లని మహేశ్వరతీర్థులవారు వ్రాసిరి.

స్వానుష్ఠానముచేత ధర్మములను లోకమున కుపదేశింప వచ్చిన యవతారము శ్రీరామావతారి మనుటయు సందు పర్వతాదికాని సర్వజ్ఞత్వాదిని కాని లేదనియు నంగీకరింపవలసిన విషయములే. విలాపాదులు లోకశిక్షకై చేయఁబడె నని చెప్పఁబడెను గదా ! ఇప్పుడు మీరు చెప్పెడు నర్థప్రకారము లోక మేమి నేర్చుకొనవలెను ? భార్యను పోలుపోయినవాఁడు శ్రీరామచంద్రమూర్తి వలె పగలేడ్పు లేడువలయు ననియా నేర్చుకొనవలెను ? నీకంటెఁ నేమునకయే యుండి భార్య పోయినను ఎంత యపమానమును వచ్చినను పురుషుఁడు నిబ్బరించు కొనవలయు ననియు నేడువరాదనియు నేర్పిన భాగుండును గదా !

ప్రియవియోగమున నేడువవలయు నని లోకమునకు భగవంతుఁడవతరించి నూతనముగ నేర్పవలయునా ? భగవద్గీత కష్టదశలందు లోకసంగ్రహార్థ మేడువు మని చెప్పుచున్నదా ? సహింపు మని చెప్పుచున్నదా ? సీతాదేవియు శ్రీరామచంద్రమూర్తివలె స్త్రీలకు స్త్రీధర్మము స్వానుష్ఠానముచే నుపదేశింపఁ బుట్టినదే దా ? ఆమె యేడ్పు పగలేడ్పా ? పతివియోగమున సతులు పగలేడ్పు లేడ్వవలయుననియా యామె యుపదేశము ? కావున శ్రీరామచంద్రమూర్తి పగలేడుపు లేడిచె ననుట సంగీకార్యముగాదు.

శ్రీశుకులు— "స్త్రీసాంగత్యముగలవారి కిట్టిదశ లభించుననని చాటుటకై రామచంద్రమూర్తి చరించెననుటయు సంగీకార్యమే. లోకులారా ! స్త్రీసాంగత్యము వలన నా కీకష్టము, అవమానము కలిగెను. మీరును స్త్రీసాంగత్యము చేసిన మీకు నిట్టి కష్టదశయే లభించును" అని తాను దుఃఖమనుభవించుచుఁ జెప్పిన లోకము విశ్వసించునుగాని తాను పగలేడ్పు లేడ్చుచుఁ జెప్పిన లోక మిది టక్కని

యెంచునేకాని నిజమని విశ్వసించునా? విశ్వసింపదు. కావున వాస్తవముగ రామచంద్రమూర్తి కన్నీరు గార్చెననియు నాయనకుఁ గన్నులెఱ్ఱనగుట ఆయన చెట్టు చెట్టునకు గుట్టగుట్టకుఁ బరువెత్తుట వాస్తవమనియు గ్రహింపవలెను. వాస్తవదుఃఖ మనుభవించువానివిషయమున లోకము పరితాపపడునుగాని వగలమారుల విషయమునఁ బరితాపపడునా? రావణానుఁడపహరించినది వాస్తవసీతను గాదు గావున రామచంద్రమూర్తియేడుపు వాస్తవము గాదనుట వారివాదము పరికారము సరియే. భార్య పోయినఁగదా దుఃఖము! భార్య యింట సుఖముగా నున్న దను జ్ఞానముగలవానికి దుఃఖ మెట్లు వచ్చును? అట్లు వచ్చినట్లు నటించెనేని యది వంచనమే.

శ్రీరామచంద్రమూర్తి లోకమును వంచింప వచ్చినవాఁడు కాఁడు. రావణాసురుఁడు పట్టుకొని పోయినది వాస్తవసీతనే. ఆమె పతివియోగమునకును తన వలనఁ దనభర్తకు మిగులఁగష్టము కలిగెఁగదా ఆయన యెంతపరితపించుచున్నాఁడో యని దుఃఖించుటయు వాస్తవమే. అట్టులే శ్రీరామచంద్రమూర్తి దుఃఖించుటయు వాస్తవమే. వీరు తాముద్దేశించిన యర్థము సాధించుటకై మాటమాటకు వలెవలె నని కవి చెప్పనిదానిని దాము చేర్చిందా యీయర్థమును గల్పించిరి? కావున నిది వీరియర్థమేగాని వాల్మీకి యుద్దేశించినది కాదు. వ్యాఖ్యాతలు మూలమున కర్థము వ్రాయునపుడు నాయభిప్రాయము ప్రకారము దీని కీయర్థమనవచ్చునుగాని లేనిదానిని లక్షణలచే సధ్యాహారములచే కాకువులచే విరుద్ధార్థముఁ గల్పించి యిది కవియుద్దేశ మనుట సరిగాదు.

ఉన్మత్తునివలె నని వాల్మీకి చెప్పలేదా యందు రేమో! చెప్పెను. సత్యమే. దాని కేమియర్థము? ఒకఁడు న్మత్తుఁ డెప్పు డగును? మతిచెడి యది వాని స్వాధీనమందు లేకపోయినపుడుగదా? అట్టులే శోకాతిశయముచే మతిచెడి స్వస్థావస్థయందుండువాఁడు వర్తింపవలసినవిధముగ వర్తింపకున్నప్పు డున్మత్తునివలెఁ గానవచ్చును. శోకముపోయెనేని మరల స్వస్థుఁ డగును. ఉన్మత్తునివలె నని చెప్పకయున్మత్తుఁడే యైనాఁడని చెప్పియుండిన శ్రీరామచండ్రమూర్తి వైద్యశాలకుఁ బోవలసినవాఁడే యైయుండును. ఇతరచికిత్సలేక స్వస్థావస్థ వచ్చియుండదు. ఉన్మత్తునివలె నని చెప్పుటకుఁ గారణము చెట్టు చెట్టునకు గుట్ట గుట్టకుఁ బరువెత్తుట, మృగపక్ష్యాదులఁ బిల్చించుటవలన ననియు దానికిఁ గారణము శోకసముద్రమున మునిఁగియుండుట యనియు గ్రహింపవగు.

కావునసే వలె (ఇవ) నను నుపమావాచక మొక్కచోటనే ప్రయోగించి తక్కినతావులఁ బ్రయోగింపఁడయ్యె. కావున నున్మత్తునివలెఁ గానవచ్చుటకు శోకాతిశయమే కారణ మని యెంచవలయును. లోకశిక్షకై యిట్టివేషమునటించె ననిరికదా! ఆ యడవియందు మనుష్యుఁడనువాఁడే యూసయుయమున లేఁడయ్యెఁ

గదా? ఆవల నెన్నిసంవత్సరములకో వాల్మీకి రామాయణము ప్రాయువఱకు నప్పుడు జరిగినవృత్తాంతము లోకమునకుఁ దెలియదయ్యెనుగదా! ఇఁక నాశ్చర్య మెవ్వరికి? ఓయీ! రామచంద్రమూర్తి వాస్తవముగ శోకించె నని చెప్పెదవు గదా! ఆయన భగవంతుఁ డనువిషయము నీవు నంగీకరించిన విషయమేకదా! భగవంతునందు హేయగుణమైన శోకముండునా? అను ప్రశ్న వచ్చును. భగవంతుఁడు సమస్తకళ్యాణగుణవిశిష్టుఁడు హేయగుణపరిత్యక్తుఁ డనుట నిస్సందేహము. శోకావేశము హేయగుణ మనువారు 'క్రోధ మాహారయ త్వీవ్రం వధార్హం సర్వ రక్షసామ్' రాక్షసుల సందఱను వధించుటకై రామచంద్రమూర్తి క్రోధమును గ్రహించె నన్నప్పుడు క్రోధావేశ మెట్లు మీరంగీకరించితిరి! క్రోధము హేయగుణము గాదా! అవతారదశయందేకాక విష్ణుత్వంబునను, మాల్యవదాదులతోఁ బోరినపు డాగ్రహించె నని యుత్తరరామాయణమునఁ జెప్పఁబడెనుగదా! దాని కేమిప్రత్యుత్తరము? శ్రీరామచంద్రమూర్తియందు హేయగుణమైన శోక మెందుండివచ్చె ననువారు రజోగుణతమోగుణవిశిష్టులైన మనుష్యులతో రామచంద్రునిఁ బోల్చి మాటలాడు చున్నారు. అది సరిగాదు. ఒకబిడ్డ తీవ్రవ్యాధిచే బాధపడుచు నాబాధ సహింపలేక యేడ్చును. వానిబాధ చూడలేక తల్లి యేడ్చును. రెండు నొకటి యగునా? మనస్తత్త్వమున భేదములేదా? పరదుఃఖమును దనదుఃఖముగా నెంచి యేడ్చుట రెండవది. దీనికే దయ యనిపేరు. దయ హేయగుణముకాదు – మఱి కళ్యాణగుణమే. ఇట్టిదయ విస్తారముగ రామునియందుఁ గలదు. ఇది వాల్మీకియే ప్రాసియున్నాఁడు: "క. వ్యసనంబులు జనములకును, బాసఁగినఁ దా నధికదుఃఖమును బొందును సం। తసమును గన జనములు సం,తసమును దా నొందుచుండుఁ దండ్రి విధమునన్॥" అయోధ్య ౬౬ వ.

ఇచ్చటఁ దండ్రివిధమున ననునది దుఃఖమందు సంతోషమందుఁ గూడ నన్వయింపవలెను. ఇది హేయగుణమా? కళ్యాణగుణమా? తననిమిత్తమై యితరుల కింతదుఃఖము వచ్చెఁగదా యని రామచంద్రమూర్తి దుఃఖించెనని యయోధ్యాకాండమందుఁ జెప్పఁబడియుండుట పాఠకులకు విదితమేకదా! "నే వనవాస నిష్ఠపై। మనము దిటంబుసేసియును మాన్యుని సబ్భరతుం దలంచినన్। వనటను మానసంబు కడుభాలిశవృత్తి భజించు లక్ష్మణా?" యనియు, "సీతావిరహాజం దుఃఖం, నమే సౌమ్య తదాగతం। యథా వినాశో దుఃఖస్య మత్కృతేచ పరంతప॥" యనియు రామచంద్రమూర్తియే చెప్పెగదా! కావున సీతావిషయమున దుఃఖించుటకు నిదియే కారణముగాని కేవలకామముగాదు – అజ్ఞానముగాదు – పగలమారితనము గాదు. శ్రీరామచంద్రమూర్తి దుఃఖించుకారణము హనుమంతుఁ డిట్లుచెప్పెను: "క. శ్రీరాఘవుఁ డేమెకుఁగాఁ, గారుణ్యం బాసృశంస్యగరిమయుఁ గడుదు। ర్వారశోకము మదనుఁడు గావింపఁగ వేఁగునట్టి కాంత యిదే యూ॥ సీ. ఆపదవేళల

సంగతనొక్కర్తుబ్రోవలేదనెడి కారుణ్యమునను। నన్ను నమ్మినదాని కిన్నిపాట్లబడ
స్తెంచితి ననుమానస్యమునను। అర్ధాంగలక్ష్మిని నకట గొల్పడితిఁగా నుందరి
నవియెడిశోకమునను। నొద్దలేదాయెఁగా యొప్పులకుప్ప నాప్రియు యన్న వెరవేఁకి
వేఁకరమున। తే. నకట యీనాలుగింటను నడలుచుందు। రామచంద్రుండు హృదయ
మీరామయంద। నిలిపె నీమిత్రుఁ బతియంద నిలిపె మనము। గాన బ్రదికిరి వీరలు
గడియయైన॥" (సుం. ర౫౩-ర౫౩ పద్యములు.)

ఈపద్యముల కర్థము సుందరకాండయందు వ్రాయఁబడును. ఆరణ్య కాండ-
కాండ-౫ పద్యములు మాత్రమునది. కానున శ్రీరామచంద్రమూర్తి శోకించుట
కీనాలుగు కారణము లని యెఱుఁగ నగు. తన కెట్టిసంబంధములేని స్త్రీకైనను
ఆపదవచ్చినవేళ దయతో నామెకు సాహాయ్యము చేయువలసినది పురుషునకు విధి.
ఇఁక దన్ను నమ్మి తనసేవకై వచ్చిన భానిసదానికైనను నాపదవచ్చినేని దాని
యందు దయదలఁచి రక్షింపవలసినది విధి. అట్లు వచ్చినది భార్యయగునేని దాని
నట్టులే రక్షింపవలసినది పురుషున కనన్యకర్తవ్యము. అట్టిభార్య పరమపతివ్రతయై
తనయం దత్యంతప్రేమగలదై తన్నుఁ బ్రాణముగా నెంచిమొని యుండునపుడు
దానికై దయదలఁపవలసిన దత్యంతావశ్యకము అని వేఱుగఁ జెప్పవలయునా?
పామరజనులవిషయ మిట్లుండ పరమకారుణికుఁడగు భగవంతుఁడు తన్నాశ్రయించిన
వారివిషయమున వగలేఁకుండునా? మనము గ్రహింపవలసిన వాస్తవార్థ
మేమనఁగా సీతాదేవి జీవస్థానమున గ్రహింపవలె ననియు, నొకక్షణమునఁ బ్రమాద
పడి కామవశమయి భక్తితప్పటచే నింద్రియములకు వశపడి, దేహప్రాప్తి గాంచె
నని ముందు చెప్పఁబడెను. ఇఁక పరమదయాళువగు నీశ్వరునికృత్యము శ్రీరామ
చంద్రమూర్తి చర్యవలనఁ దెలియునగు. జీవకోటికంతయు భగవంతుఁడు - మాత -
ధాత-శరణము-సుహృత్తు అని యీ ప్రకారము భగవద్గీత చెప్పుచున్నదికదా!
జీవకోటికంతయు ధారణపోషణకర్త భగవంతుఁడేకదా!

ఇట్టిబిడ్డలు సంసారసాగరమునఁ బడి దరిగానక యల్లాడుచుండ కన్నతల్లి
దండ్రు లూరక చూచుచుందురా? ఉండరు. కానుననే "ఏవంసంసృతిచక్రే,
భ్రామ్యమాణే స్వకర్మభిః। జీవే దుఃఖాకులే విష్ణో కృపా కా వ్యుపజాయతే."
ఈవిధముగ తాముచేసిన కర్మములచే సంసారచక్రమునఁ దగులుకొని భ్రమించు
చుండు జీవులయందు భగవంతుఁడు దయగలవాఁడై వారికి వచ్చిన కష్టములకై
యెంతయో పరితపించి వారి నుద్ధరింప యత్నించును. అట్టులే లౌలివిషయమున
వచ్చే ప్రకృతిపదార్థమందు (మాయామృగము) కామముగలిగిన జీవుఁడు
(సీత) లంకయందుఁ (దేహమందు) దగులొంది దుఃఖింపఁగా "నన్నెకాని
యన్య మెన్నఁడు నెఱుఁగనివారి విడువ నెట్టివారినైన" ననియు నన్నే
యాశ్రయించినవారి నన్నివిధములు నేనే రక్షింతు ననియు వ్రతముగాఁ గొన్న

భగవంతుఁడు అయోధ్యా ననాథ్రక్షయించిన దానికి (జీవునకు) కష్టమువచ్చెనే యని యాజీవికష్టమునకై పరితపించుట యరణ్యకాండమందును, ఆజీవుని రక్షించుటకై యత్నించుట కిష్కింధా సుందరకాండములందును, రక్షించి యనుగ్రహించి స్వీకరించి సాయుజ్య మిచ్చుట యుద్ధకాండమందును జెప్పఁబడుచున్నది. వక్రమార్గమునఁ బోయిన బిడ్డలకై తలిదండ్రు లెంతవరితపించునది బిడ్డలు తెలిసికొనఁజాలరు. అట్లులే మనకై భగవంతుఁ డెట్లు శ్రమించుచున్నాఁడో మన మెఱుఁగఁజాలము. ఆవిధము రామచంద్రుని చరిత్రమువలనఁ దెలిసికొనవలసియున్నది. కావున మానుష భావముచేతఁ జూచినను రామచంద్రమూర్తిశోకము వాస్తవమే. "తొయ్యలుల కన్న రమ్యవస్తువులు లేవు వారలే కష్టములకెల్లఁ గారణములు" అను నీతియుఁ, బతివ్రతయు ననుకూలయు నగు భార్యవిషయమున భర్త యెట్లులఁబడసినదియు మనము నేర్చుకొనవలయును. పరమార్థదృష్టిఁ జూచితిమేనా, మనము ప్రాకృత విషయములపై మనస్సు పోనీయరాదు, దృఢముగ మనము భగవంతుని కనుకూలుఁడై యుండితిమేని మనకై యెన్నికష్టములయిన బడి భగవంతుఁడు రక్షించుననియు, దృఢవిశ్వాసము గలిగి ఆశ్మనివేపము చేసినవారము కావలయు ననియు నేర్చుకొనవలయును. కావున నీతాదుఃఖము మిథ్యగాదు. పరమభక్తి లక్షణమిదియు, రామచంద్రమూర్తి శ్రీమదు పరమకారుణికుఁడు భక్తవత్సలుఁడగు భగవంతుఁడిట్లక్షణ మనియు గ్రహింపనగు. భగవంతుఁ డింతటి దయాళువు గాకుండిన జీవకోటి యాయన మనుసగింపఁ బనియే యుండదు. ఇది భగవంతుని పూర్ణవగుణమును బ్రకటించుచున్నది. "ఆశ్రితవిరహాసహత్వమ్ మార్దవ"మ్మని సుదర్శనాచార్యులు. ఆశ్రితవిరహము సహింపలేకపోవుట మార్దవ మనఁబడును. బోయవానిచేఁ జంపఁబడిన పక్షిని దానికై వగచు నాఁడుపక్షిని జూచి వాల్మీకి శోకించెఁగదా! కరుణామయుల చిత్తమిట్టిదియై యుండ, స్త్రీ - అందు నాశ్రితురాలు - తన సమిత్తమై సర్వభోగములు వదలి యడవులపాలైనది - భార్యయగుటచే రక్షింప వలసినభారము దనయందుంచినది యిట్టిదానికి నాపదవచ్చినపుడు మగవాఁడు వగలేడ్పు లేడ్చినన నేమనుకొనవలెను?

భగవంతుఁడు, స్వాభావి కానవధి కాతిశయ జ్ఞానబలైశ్వర్య వీర్యశక్తి తేజ సౌశీల్యవాత్సల్యమార్ద వార్జవ సౌహార్ద సామ్య కారుణ్య మాధుర్య గాంభీర్యౌదార్యా ద్యనేక కళ్యాణగుణములు గలవాఁడు. తన స్వజనుల కాపదవచ్చిన నెట్లు సహింపఁగలఁడు?

అట్లైన నాయనశోకమునకును మనశోకమునకును భేద మేమందువా? మన శోకవస్తువు ప్రియమగుట మనకు దానివలన నొకలాభమో సంతోషమో యేదో నొక ప్రయోజనము సంబంధించియుండుటచేతనే. అట్టి ప్రయోజనము లేనిచోట ప్రేమలేదు. మన బిడ్డలు వృద్ధికివచ్చిన సంతోషించునట్లు వారు చచ్చిన యేడ్చు

నట్లు పరులబిడ్డలకై సంతోషింపము వీడువము. వారివలన మనకుఁ గలిగిన లాభము సంతోషము దొలఁగె నని మనకై యేడ్తుము. చచ్చినవానికై యేడ్చువారు లేరు. భగవంతుఁ డట్టివాఁడుకాఁడు. అవాప్తసమస్తకాముఁడు. మనవలన నాయన కేవ్యయోజనము లేదు. సర్వనా మనశ్రేయస్సు గోరియుండువాఁడు. మఱున జగత్పితయగు నాయన తనబిడ్డలమైన మనకు దుఃఖముకలిగిన నయ్యో మనబిడ్డల కిట్లు వచ్చెనే యని దుఃఖించును- మనకు స్వలాభాపేక్ష గలదు. ఆయనకు లేదు.

ఓయీ! అట్లైనచో శ్రీరామచంద్రమూర్తి శుద్ధసత్త్వమయచైతన్య స్వరూపుఁడుగదా! పాంచభౌతికములైన కన్నీళ్లెట్లు కార్చెను! కన్నీళ్లు రక్తము లోనైన వి లోకవిడంబనార్థము స్వమాయాకల్పితము. మాయయనఁగా మిథ్యయని యర్థముగాదు. సంకల్పరూపజ్ఞానశక్తి. సత్యజ్ఞానములేదేని రసోదయములేదు. రసోదయకారణముగాని కావ్య మస్పృశ్యము. కొంద ఱీ న్యాయమున రామచంద్రమూర్తి తనస్వరూపస్వభావముల మఱచెనంతము. ఇది సరిగాదు. ఆయనకే విస్మృతి వచ్చినచో మఱుల నాయనను జక్కఁబఱుచువారెవరు? దీనికి ప్రత్యుత్తరము భగవద్గీత చెప్పుచున్నది.

అవ్యక్తం వ్యక్తిమాపన్నం మన్యతే మామబుద్ధయః।
పరంభావమజానంతో మమావ్యయ మనుత్తమమ్॥ ౭-౨౪.

అనుత్తమము నవ్యయము నగు నాపరమభావము తెలియనిమూఢులు నే నొకప్పు డవ్యక్తుఁడుగా నుండి యిప్పుడు వ్యక్తుఁడ నైతి నని తలఁతురు. "సదా పశ్యంతి సూరయః" యన్నట్లు చూడఁగలవారి కక్కడ వ్యక్తుఁడనే- ఇక్కడ వ్యక్తుఁడనే. తెలిసికొనలేక నేను దమవలెఁ గర్భబద్ధుఁ డనుకొనువారికి నిచ్చట నవ్యక్తుఁడనే. బిడ్డలకు రోగము వచ్చినదని యేడ్చువారు తమ్మె దాము మఱతురా?

సీ. బింబమా! రుచిరక ♦ దంబమా! కంటివే, బింబోష్ఠిని గదంబ ♦ ప్రియను బ్రియను
గీరమా! పక్వమా ♦ లూరమా! కంటివే, కీరవాణిని బిల్వ ♦ హారికుచను
సాలమా! మృగచక్ర ♦ వాళమా! కంటివే, సాలప్రియను కృష్ణ ♦ సారనయనఁ
గకుభమా! చెపును వే♦గ యిభమా! కంటివే, కకుభోరుఁ గరిరాజ♦గమనరమణిఁ

తే. దిలకనూనమ! ప్రియసతిఁ ♦ దిలశనగమ!, నీవయైనను గంటివె ♦ నెలఁతఁ జెపుము
యింపు మీఱఁగ జంబు! ని♦జంబు చెపుము, జంబుసుస్నిగ్ధ గంబు వ♦నంబులోన,

బింబమా = దొండతీఁగా, రుచిర = మనోహరమైన, కదంబమా = కడప చెట్టా, బింబ+ఓష్ఠిని = దొండపండువంటి పెదవికలదానిని, కదంబప్రియను = కడపపూవులిష్టముగాఁ గలదానిని, బింబమా! బింబోష్ఠిని జూచితివా? కదంబమా! కదంబప్రియను జూచితివా? యన్నప్పుడు వానిసంబంధము తెలియనగును. ఇట్టులే యితరమీఁదఁ దెలియవలెను. కీరమా = చిలుకా, పక్వ = పండిన, మాలూరమా =

మారేడుచెట్టా, కీరవాణిని = చిలుకపలుకులవంటి పలుకులుగలదానిని, బిల్వ = మారేడువండువలె, హారి = మనోహరమైన, కుచను = స్తనములుగలదానిని. దీని వలన సీత పద్మినీజాతిస్త్రీయని యేర్పడెను. "స్తనయుగ మపి యస్యా శ్రీఫల శ్రీవిడంబి" యని పద్మినీజాతిస్త్రీలక్షణము. ఇవి మాత్సర్యముచేఁ బ్రత్యుత్తర మీయలేదని మతికొన్నిటి నడుగుచున్నాఁడు. సాలమా = మద్దీ, మృగచక్ర వాళమా = జింకలసమూహమా, సాలప్రియను = మద్దివండ్లయందుఁ బ్రీతిగల దానిని, కృష్ణసారనయన = జింకకన్నులవంటి కన్నులుగలదానిని, అవి యూరక యుండుటచే వానికిఁ దెలియ దని మతికొన్నిటి నడుగుచున్నాఁడు. కకుభమా = వీణనుద్దీ, ఇభమా = ఏనుఁగా, కకుభోరు = కకుభమువంటి తొడలుగలదాని. ఇచటఁ గొందఱు కకుభోరును కరభోరు అని పఠించెదరుగాని యది ప్రకృత శైలికి విరుద్ధము. బింబమా బింబోష్ఠిని, కీరమా కీరవాణిని, సాలమా సాలప్రియను, అని యీ ప్రకారము చెప్పుచు నడుము ఇచ్చటమాత్ర మావరుస దప్పించె ననుట సరిగాదు. కరిరాజగమన = శ్రేష్ఠమైన యేనుఁగునడకవంటి నడకగల దానిని, తిలకనూనమ = బొట్టుగుపుష్పమా, తిలకనగమా = బొట్టుగుచెట్టా, జంబు = నేరేడా, జంబునుస్నిగ్ధ = నేరేడువండువలె నునుపైన దేహముగల దానిని.

తా. దొండతీఁగా! దొండవండువంటి పెదవిగలదానిని జూచితివా? కడప చెట్టా! నీపూలయందుఁ బ్రియముపడు నాప్రియురాలిని, జూచితివా? చిలుకా! నీవలెఁ బలుకుదానిని, జూచితివా? మారేడువండా! నీవంటి స్తనములుగలదానిని కంటివా? మద్దీ! నీవండ్లయందుఁ బ్రియముగలదానిని వీక్షించితివా? జింకలమంద లారా! మీకన్నులవంటి కన్నులుగలదాని నీక్షించితిరా? కకుభమా! నీవంటి తొడలుగలదానినిఁ గాంచితివా? ఏనుఁగా! నీవలెనడచుదాని దిలకించితివా? తిలకమా! స్త్రీలలోఁ శ్రేష్ఠురాలగు నాప్రియురాలిని గంటివా? నేరేడా! నీవైన నిజము చెప్పుము. నీవండ్లవలె నునుపై మినమిన మెఱయు దేహకాంతిగలదానిని నీవనములో విలోకించితివా?

కం. శోకాపహమ యశోకమ, శోకోపహతాత్మ్ నన్ను ♦ శోభ మగుఁ ద్వన్నా
మాకలితునిఁ జేయఁగదే, యీకలకంఠీవిధంబు ♦ నని నాతోడన్. ౧౦-౭౭

శోకాపహమ = శోకమును బోఁగొట్టుదానా, శోకోపహతాత్మ్న = శోక ముచేఁ గొట్టఁబడినవానిని, త్వన్నామాకలితునిన = నీపేరుగలవాని ననఁగా నశోకుని = శోకములేనివానిని, కలకంఠీవిధంబు = మధురస్వరముగల సీతాదేవి తెఱఁగు.

తా. అశోకమా! నీవు శోకమును బోఁగొట్టుదానవు కనుకఁగదా నీకాపేరు వచ్చెను. నేను శోకముచే బాధపడుచున్నాను. సీతాదేవివృత్తాంతముఁ జెప్పి నన్ను నీపేరుగలవానిఁగాఁ జేయుము.

సీ. తాళమా! యింత కాంతాళమా, చెప్పమా, తాళఫల స్తని ♦ దార లేదె
చూతమా నీదయ♦చూత మానూతన, చూతపల్లవపాణి ♦ జూడలేదె
నీపమా! వృక్షావ♦నీపమా యిద్యోడ, నీపమూధర ♦ నీపు కంటె
జంభమా! యింతటి♦జంభమా చెప్పమా, జంభపయోధర♦జూడ గంటె

తే. పాటలాధర గంటినే♦పాటలంబ, నవయవస్థను గంటినే♦నవవయస్థ
సరళభూజమ! కంటినే♦సరళహృదయ, మల్లికావల్లికా కంటె♦వల్లికాంగి.

తాళమా = తాటిచెట్టా, కాంతాళమా = కోపమా, తాళఫల స్తని = తాటి పండ్లవంటి స్తనములు గలది, తారలేదె = నీయొద్దకు రాలేదా, చూతమా = మామిడీ, నూతన = క్రొత్తదగు, చూతపల్లవ = మామిడిచిగురువంటి, పాణి = అఱచేయిగలదానిని, నీపమా = మంకెనా, వృక్షావనీపమా = వృక్షరాజమా, నీపమూధర = నీప పుష్పములవంటి పెదవిగలదానిని, జంభమా = నిమ్మా, జంభమా = దంభమా, "జంభాదంభజంబీరదానవా॥ "నానా ॥గ॥ జంభపయోధర = నిమ్మపండ్లవంటి చన్నులుగలదానిని, పాటలాధర = ఎఱ్ఱని పెదవిగలదానిని, పాటలంబ = కలిగొట్టా, నవవయస్థను = క్రొత్తయీవనమున నుండుదానిని, నవవయస్థ = క్రొత్తయుసిరికా, సరళభూజము = తెల్లతెగడచెట్టా, మల్లికావల్లికా = మల్లెతీగా, వల్లికాంగి = తీగవంటి దేహముగలదానిని.

తా. ఓ, తాటిచెట్టా! నాపై నీకేల యింతకోపము? నీ ఫలములవంటి కుచములు గలది నీయొద్దకు రాలేదా మామిడీ! నీదయ యెట్టిదో చూతును. నీ క్రొంజిగురువంటి యఱచేయి గలదానిని నీవు చూడలేదా? ఓ నీపమా! నీవు చెట్లకు రాజువు. నీ పుష్పములవంటి పెదవిగలదానిని జూచితివా? నిమ్మా! వీల నీకింత దంభము? పిలిచినను బలుకవే. నీపండ్లవంటి పాలిండ్లు గలదానిని చూచితివా? పాటలమా! నీపుష్పములవలె నెఱ్ఱనైన పెదవిగలదానిని జూచితివా? క్రొత్తయుసిరికా! నీవు క్రొత్తవయస్సున నుండుదానిని జూచితివా? సరళమా! సరళమైన హృదయము గలదానిని జూడలేదా? మల్లెతీగా! తీగవంటి దేహముగలదానిని కంటివా?

కం. కరిణీ! కరినాసోరువు, హరిణీ! హరిణాక్షి భృంగ♦మా! భృంగకచ
హరివర! హరివరమధ్యను, గరిగమనఁ మీర లెందుఁ♦గానఁగ లేదే. ౧౦౨

కరిణీ = ఆడేనుఁగా, కరినాసోరువు = ఏనుఁగు తొండమువంటి తొడలు గలదానిని, హరిణీ = ఆడుజింకా, భృంగమా = తుమ్మెదా, భృంగ కచ = తుమ్మెదలవంటి వెండ్రుకలుగలదానిని, హరివర = శ్రేష్ఠమైన సింహమా, హరివర మధ్యను = సింహము నడుమువంటి నడుముగలదానిని.

తా. ఆడేనుఁగా! నీముక్కువంటి తొడలుగలదానిని, ఆడుజింకా! నీ కన్నుల వంటి కన్నులుగలదానిని, తుమ్మెదా! నీవలె నల్లనగు వెండ్రుకలు గలదానిని.

సింహమా ! నీ నడుమువంటి నడుముగలదానిని, మీ రేనుగువలె నడచుదానిని జూడలేదా ?

నీ మిార్నైనఁ జెప్పరే ♦ మీలోన నున్నదే, మృగవిలోచన చారు ♦ మృగములార
నీ వెఱుంగుదు చూడ ♦ నెలఁతి యేగినజాడ, గజగాజ ! గజరాజ ♦ గమనలీల
శార్దూలమా ! నీకు ♦ జం కేల చెప్పుమా, యింతి యెం దరిగెనో ♦ యెఱుకగలదె
కలకంఠమా ! నీకుఁ ♦ దెలిసి యుండఁగవచ్చుఁ, గలకంఠకంఠిని ♦ గానలేదె
తే. హంసమా ! నీవు కంటివే ♦ హంసయూరఁ, గీరమా ! నీవు కంటివే ♦ కీరవాణి
భ్రమరమా ! నీవు కంటివే ♦ భ్రమరవేణిఁ, జెప్పరే మీరు కరుణించి ♦ సీత తెఱఁగు.

జగు=సందేహము, కలకంఠమా = కోకిలా, కలకంఠకంఠిని = కోకిలకంఠము వంటి కంఠముగలదానిని.

తా. మనోహరములైన జింకలవంటి కన్నులుగలది మీలోన నున్నదా ? మీర్నైనఁ జెప్పుఁడు. గజరాజమా ! నీవుఁగువలె నడచునది పోయినజాడ నీకుఁ దెలిసియుండవచ్చును. చెప్పుము. పులీ ! నీల నీకు సందేహము ? నీవు క్రమింగితి వని నే ననలేదు. సీత యెం దరిగెనో చెప్పుము. ఓసీ కోకిలా ! నీకంఠమువంటి కంఠముగలది యెందుపోయెనో నీకుఁ దెలిసియుండవచ్చును. తెలుపుము. హంసమా! హంసగమనను నీవు చూచితివా ? చిలుకా ! నీవలె పలుకుదానిఁ గంటివా ? తుమ్మెదా! తుమ్మెదలనంటి జడగలదానిని జూచితివా? అయ్యో ! నాపై దయయుంచి సీత యేమైనది చెప్పుఁడు.

కవిరాజవిరాజితము

నీలు నీలు మేఘకు మోహకలికీ ! యెద ♦ నిర్దయమే మరుపూములికీ !
యలుఁగఁగ నేటికి ప్రాణసఖీ ! పరి ♦ యాచకమా యిని చంద్రముఖీ !
కులుకుచుఁ గులుక్కుచుఁ బర్వెడిదే కనుఁ ♦ గొంటిని లే జిగిచీర యదే
పలుకవు కోపమ సీలకచా ! ననుఁ ♦ బాలన సేయుము కుంభకుచా ! ౧౦3౧

కలికీ = కాంతా, నిర్దయమే = దయలేనిదా, మరుపూములికీ = మన్మథుని పుష్పబాణమా, అలుఁగఁగ = కోపింపఁగా, పరియాచకమా = నవ్వులాటలా, జిగిచీర = కాంతిగలచీర, కుంభకుచ = కుంభములవంటి పయోధరములుగలదానా.

తా. కాంతా! పోకుము. పోకుము! నిలునిలు. మన్మథపుష్పబాణమా ! నీమ్మా దయ మింతదయలేనిదా ? ప్రాణసఖీ ! ఏల నాపై నీవలిగితివి ? ఇది పరిహాససమయమా కులుకుచుఁ గులుకుచుఁ బరువెత్తుచున్నావు. అదో నేను చూచితిలే. నీచీర నాకుఁ గానవచ్చెను. నల్లనివెండ్రుకలుగలదానా! ఇట్లు నేను జూచి పిలిచినను బలుకవే కోపమా ? నన్ను రక్షింపుము.

కవిరాజవిరాజితము—ఒక్క న గణము, ఆఱు జగణములు, వ గణము, యతివిషయ మింతకుముందే చర్చింపఁబడినది.

చ. అడిగినవాని నిట్లడిగి ♦ యాడినమాటయె వెండి యాడి బ
ల్వడి మును పోయి చూచినత♦లంబులకే మటిపోయి యాత్మలో
నడలుచు సోలి సొక్కుచును ♦ నారట మందుచు నా ర్తిఁ గుందు చా
యడవిని ధారిణీతనయ ♦ నంతట రోసియుఁ గాన కెయ్యెడన్. ౧౦౩-౭

తా. ఈవిధముగ నడిగినవానినే యడిగి, చెప్పినమాటయే చెప్పి, ముందు పోయిన చోటికే మరలఁబోయి, యందు సీత లేకుండుటచే మనస్సునఁ దల్లడిల్లుచు మూర్ఛపడి, లేచుచు సొక్కుచు నారటపడుచు దుఃఖపడుచు నాయడవియందు సీతను వెదకి యెందును గానక.

—♦ సీత రాక్షసహత యైన దని యెంచి రాముఁడు పలవించుట ♦—

కం. వ్యాలోలచేతము నని, ట్లాలోచించెను రఘూత్తమాగ్రణి యయ్యో
బాలామణి పలలాశన, జాలంబులచేతఁ జిక్కి ♦ సమయుఁగఁ బోలున్. ౧౦౩౩

వ్యాలోలచేతమునన్ = వ్యాకులపడినమనస్సుచే, పలలాశనజాలంబుల చేతన్ = రాక్షససమూహములచే.

తా. మిగులఁ గలతజెందిన మనస్సుగలవాఁడై రామచంద్రమూర్తి సీతాదేవి రాక్షసులచేతఁ జిక్కి మరణించెను గాఁబోలు? లేకున్న నింతలో నెందుఁ బోఁగలదు?

కం. అంగనను బట్టి రక్కసు, లంగంబులఁ బంచికొంచు ♦ హర్షంబున ను
ప్పొంగుచు నుందురు నా లే, మిం గట్టా యెంతచెట్ట ♦ మ్రింగెను సీతన్. ౧౦౩౪

తా. సీతాదేవిని బట్టుకొని రాక్షసులు చంపి 'నీ పీతల తీసికో, నా కీ చేతి నిమ్ము,' అని యీప్రకార మొకరొక రొక్కొక్క యవయవమును సంతోషముతోఁ బంచుకొనియుందురు. అయ్యో! నేనులేనికారణముచే సీత కెంత చెడ్డ గలిగెను.

సీ. చారుకుండల మబ్జ ♦ సఖ మైన నెమ్మోము, కాంతి వాసెనొ కదే ♦ యింత కయ్యో
హారచంపకవర్ణ ♦ తారహారోదీర్ణ, యబలవంగ ననుపులు ♦ నటకి రేమి
పల్లవకోమల ♦ బాహువుల్ తెగఁద్రుంచి, కొఱకెదనో యింత ♦ వటకుఁ బగఱు
చెఱకుతుంటనుబోలె ♦ విఱిచి నెన్నడుమును, భక్షించు చున్నారొ ♦ పాపమతులు
ఆ. గుంపు విడిచి చనిన ♦ కువలయాక్షిని వన్య, సత్త్వచయము లెల్లఁ ♦ జంపుపగిదిఁ
గానలోన నొంటి ♦ గా వీడి నేఁ బోవ, నంబుజాక్షిఁ జంపి ♦ రసురశిలలు. ౧౦౩౫

చారుకుండలము = మనోహరమైన కమ్మలు గలది. అబ్జసఖము = చందురు నితోను, కమలముతోను సమానమైనది. హార = మనోహరమైన, చంపకవర్ణ = సంపెంగపూవునలె వచ్చనికాంతిగలది, (ఎట్టిసంపెఁగయుఁగలదు) తారహారోదీర్ణ = ముత్యాలసరములచే గొప్పదైనది. "హారోముక్తావళీ" యని యమరకోశము.

హారశబ్దమే ముత్యాలసరమునకుఁ బేరు. తారహారమనుట 'దోషమనరాదు. ఇట్టి చోట రెండవపదము సామాన్యవాచకముగా గ్రహింపఫలసిన దని వామనమతము. పల్లవకోమల = చిగురువలె కోమలమైనది, కుసుమకోమలి, పల్లవకోమలి, యిత్యాదులవర్తమోగములు, పగఱు = పగవారు, అనురక్తులు — విశేష్యపూర్వపదకర్మధారయము.

తా. అయ్యో! అందములైన కన్నులుగలిగి చంద్రబింబముతోను, కమలముతోను సమానమైన ముఖము మిప్పటికి నెంత వాడిపోయినదోకదా! మనోహరమైన సంపెంగపువ్వువలెఁ బచ్చని దేహము గలిగి ముత్యాలసరములు వ్రేలాడుచుండు దానిని నది యటువఁగ నటువఁగ రాక్షసులు నటికిరేమో! చిగురువలెఁ గోమలములైన చేతులు తెగునట్లు విఱిచి చెఱకుతుంటనువలె శత్రువులు నమలుచున్నారేమో! చెఱకుతుంటను విఱిచినట్లు నడిమికి రెండుగా నడుము విఱిచి పాపాత్ములు తినుచున్నారేమో! అడవిలో సంచరించు బిడారువా రొంటిగా విడిచిపోయిన స్త్రీని నడవిమృగములు భక్షించినట్లు లడవిలో నొంటిగా విడిచి నేఁ బోవుటచే దుష్ట రాక్షసులు సీతను జంపిరి.

మొదటి నాలుగుపాదములందుఁ గ్రమము వివక్షితము.

క. అన్నా! లక్ష్మణ నీకై, న న్నవలామిన్న వనిఁ గనంబడియెనె యో
చిన్నారికన్నియా! నా, కన్నారఁగఁ జూడఁగలనె కాంతా! నిన్నున్. ౧౦౩౬

నవలామిన్న = స్త్రీరత్నము, వనిన్ = అడవియందు.

తా. అన్నా లక్ష్మణా! నేను చిత్తభ్రమ గొనియున్నవాఁడఁ గావున నాకు సీత కానరాలేదేమో – నీకైనఁ గానవచ్చెనా? చిన్నారి చిన్నదానా! నిను నేను మరలఁ గన్నారఁ జూడఁగలనా?

క. విలపించుచు నిటు రాఘవుఁ, డలఘుగతిన్ వనము వనము నరయుచు భ్రమచేఁ
బిలుచుచు నిలుచుచుఁ దొలఁగుచు, మలయుచు దూపిల్లె వెఱలిమాడ్కిన్ సతికై.

తా. ఈ ప్రకార మేడ్చుచు రామచంద్రమూర్తి వేవేగ నొకవనము వెనుక నొకవనము వీక్షించుచు వెదకుచు భ్రమచే "సీతా సీతా" యని పిలుచుచు నందు లేదేని తొలఁగిపోవుచు నందందుఁ దిరుగుచు వెఱ్ఱివానివలె శోకించెను.

౬౧-వ సర్గము.

క. దీనుండై భయశోకా, ధీనుండై యాశ్రమాంత దేశమునఁ బరి
ధ్యానుండై ధృతవస్తువి, తానముఁ గని చేతులెత్తి తద్దయు నేడ్చెన్. ౧౦౩౮

పరిధ్యానుఁడు = మిక్కిలి ఖేదము నొందినవాఁడు, ధృతవస్తువితానము = విసరివేయఁబడిన పదార్థముల సమూహము, దీనివలన నాశ్రమము చుట్టుప్రక్కలఁ

దిరిగి మరల లోవలికి వచ్చెనని యేర్పడుచున్నది. ఇట్ల దశావస్థలోఁ దొమ్మి దవదగు మూర్ఛావస్థ వర్ణింపఁబడుచున్నది.

తా. దర్ప ముడిగినవాఁడై,, భయముసకు శోకముసకు వశవడినవాఁడై యూత్రశమమందుఁ జెదరఁగొట్టఁబడినవి విసరివేయఁబడినవి యగు వస్తువులఁ జూచి మిగుల ఖేదము నొందినవాఁడై రెండుచేతు లెత్తి హో యని యేడ్చెను.

శా. ఏరా లక్ష్మణ! సీత లేదుగదరా ♦ యెచ్చోటికిం బోయెనో
క్రూరంబైన మృగం బెదే మెసవెనో ♦ కొంపోయిరో యెవ్వరే
నీరేజేక్షణఁ బాసి నిల్వఁగలనా ♦ నే నొక్కఁ డూర్తంబు, క
న్నారఁ నాచెలి! నిన్నుఁ జూడఁగలనా ♦ హా మానినీరత్నమా! ౧౦౩

మెసవెనో = తినెనో.

తా. ఏరా తమ్ముఁడా! సీత యూత్రశమమందు లేదుగదరా! ఎక్కడికిఁ బోయెనో కదరా! ఘాతుకమృగ మేదైనఁ దినెనేమోకదరా! ఎవ్వరైనఁ బట్టుకొనిపోయి నారో యేమో! కమలములవంటి కన్నులుగల సీతాదేవిని బాసి నే నొక్క ముహూర్తకాలమైన బ్రతుఁకఁగలనటరా? నాచెలి! మురల నిన్నుఁ గన్నారఁ జూడఁ గలనా? అయ్యో స్త్రీరత్నమా!

కం. డాఁగిలిని చెట్లమాటున, డాఁగుమిమూఁతాడి నన్నుఁ ♦ దపియింపిపుం
గాఁ గాలమెయిది యాయెల,నాఁగా! పరిహాస మేఁ ♦ సన్నేలఁ గదే. ౧౦౪

తా. చెట్లచాటున డాఁగి నన్నుఁ దపియింపఁజేయ డాఁగుమిమూఁతలాడుటకు నిది యా సమయము? కాంతా! ఏల పరిహాసమూడెదవు? సన్నేలుకొనుము.

కం. బాలామణి! నీ చెలిమిని, గోరీరతి మరిగి తిరుగు ♦ క్రీడామృగముల్
హేలావతి! నినుఁ బాయుట, వాలాయము నేడ్చు చున్న ♦ వడు వెఱుఁగుదువే.

తా. బాలారత్నమా! నాయేడు పటుండనీ. నీవు మచ్చిక చేయుట నీతోడ నాడ సభ్యసపడి తిరుగుచుండు క్రీడామృగములు నిన్నుఁ బాయుటచే విశేషముగ నేడుచున్నవే! అదియైన నీకుఁ దెలియునా?

శా. భామారత్న వియోగభారమున స్వ ♦ ర్గం బేగ నాతండ్రి యే
మేమీ రాముఁడ! యిందు వచ్చి తిటు లీ ♦ రేడేండ్లు దుర్గాటవీ
సీమావాసముఁ జేయుమం చనఁ నీ ♦ స్సీ తీతెనా కాల? మం
చీమాడ్కి ననుఁ గల్లరీనిఁ బలుకుఁ ♦ స్వేచ్ఛావిహారుఁ శఠుఁ. ౧౦౫

ఈరేడేండ్లు = పదునాలుగు సంవత్సరములు, దుర్గాటవీసీమావాసము = చొరరాని యడవిప్రదేశములందుఁ గాఁపురము, తీతెనాకాలము = గడువు ముగిసి నదా? కల్లరీనిఁ = అసత్యవాదిని, స్వేచ్ఛావిహారుఁ = నియతిదప్పి వర్తించువాని, శఠుఁ = మోసగానిని, పదునాలుగు సంవత్సరములు గడచువఱకు నాకుఁ జచ్చుటకు నధికారము లేదుగదా యని భావము.

తా. శ్రీలయందు శ్రేష్ఠురాలగు సీతాదేవిని విడిచిన దుఃఖాతిశయముచే మరణించి స్వర్గము బోయితినా, యక్కడ నాతండ్రి "ఏమిరా రాముఁడా ! నీకు నేనేమిరా చెప్పితిని ? వదునాలుగేం డ్లడవులలో నుండు మనలేదా ? ఆగడువు ముగిసినదా ? ఇక్కడికి వచ్చినావేల ? ఛీ !" యని యీ విధముగ సత్యవాదిని, మోసగానిని, మర్యాదదప్పినవానిని, నా తండ్రి చీవాట్లు పెట్టును.

ఉ. చక్కటి లేనివూరుషుని ♦ సద్యశ మెల్లను బాయుభంగి నో
చక్కెరబొమ్మ ! శోకమున ♦ సంతపియింపఁగ నేను దీనతన్
మక్కువలేక పోవఁ దగు ♦ నా నినుబోఁటికిఁ, నిన్ను బాసి నే
నెక్కడ కేగువాఁడ ? నిఁక ♦ నేగతి మేను ధరింతు ? సం చిటుల్. ౧౦౮౩

చక్కటి = ఋజువర్తనము, సద్యశము = మంచికీర్తి.

తా. చక్కనిసడలనడిలేని పురుషుని మంచికీర్తియంతయు వదలిపోవు విధముగ చక్కెరబొమ్మవలె దియ్యని గుణము గలనీవు నేను దుఃఖమున సిల్లు సంతాపము నొందుచుండఁగా నాపై దయలేక నన్ను వదలి నీవంటిది పోవచ్చునా ? నన్నుఁ బాసి నీవెందో పోవఁగలిగితివిగాని నిన్నుఁ బాసి నే నెందుఁ బోఁగలను ? ఇఁక నాగతి యేమి ? ఈ దేహమును నే నెట్లు మోసికొని తిరుగఁగలను ?

కరి భీరుహాలోచన వెదకుచు, నసలున మునిఁగిన గజంబు ♦ నట్లులు భృశదు
ర్వ్యసనమున మునుఁగుచున్నకు, నసదృశహితనూక్తి నిట్లు ♦ ననుఁ లక్ష్మణుఁడుక్.

బిసరుహాలోచన = కమలమువంటి కన్నులుగలదానిని, అసలున = బురద యందు, అసదృశ = అసమానమైన, హిత = మేలైన, నూక్తి = మంచిమాట లతో.

తా. సీతాదేవి నిట్లు వెదకుచు బురదలో మునిఁగిన యేనుఁగుపలె మిగుల సహింపరాని వ్యసనమున మునిఁగిన యన్నకు లక్ష్మణుఁడు హితములైన మంచి మాట లిట్టు లనెను.

—♦ లక్ష్మణుఁడు రామునకు సమాధానము జెప్పుట. ♦—

ఉ. ఏమిటి కన్న ! శోకమున ♦ నింతయు నేఁగెద వీదరీరుహీ
భూముల లోప త్రోపలను ♦ బొల్పగుకాననఁ గోనలన్ గుహా
సీమల భూమిజన్ వెదకఁ ♦ జేవడ కుండుదు ! ధీరవర్య లె
మ్మా మహిజాత కాననఁ దిరు ♦ గాడఁ బ్రియంపడు టీ వెఱుంగవే. ౧౦౮౫

వేఁగెదవు=తెపించెదవు, దరీ=గుహాలయు, రుహీ = పంక్తులయు, భూములన్ = ప్రదేశములందు, లోపత్రోపలను = కొండపగుళ్ళమార్గములందు, లోప = లోయ-రెండుకొండలకు నడిమిసందు, గుహాసీమలన్ = కొండలయందలి గుహాప్రదేశము లందు. ముందుచెప్పినది యేళ్ళయొడ్డులనుండునది. చేవడకుండుదు నే = లభింపకుండునా ?

తా. అన్నా! వీల యీ ప్రకారము శోకముచేఁ దపించెదవు? ఈవంకల వాఁగులయొడ్డులఁ గల గుహలలో లోయలలో కానలలో గోనలలో కొండగుహలలో సీతను వెదకితిమేని లభింపకుండునా? ఎక్కడనుండక యెందుఁ బోఁగలదు? ధీరులలోశ్రేష్ఠుఁడా! లేలెమ్ము. సీతాదేవి వనసంచారమందుఁ బ్రియము కలదని నీ వెఱుఁగవా యేమి?

మ. జలకేళిఁ విహరింపఁగాఁ జనియెనో ♦ చంద్రాస్య ఫుల్లాబ్జసం
కులసీరాకరతీరమే తటిసెనో ♦ కూలంకషల్ చూడఁగా
వలపుంగైకొనెనో మఱుంగుపడెనో ♦ వామాక్షి హాసార్థమై
తెలుపుల్ చూత మటంచునే మనకు భీ♦తిం గొల్పనే డాఁగెనో. ౧౦౨౬

ఫుల్లాబ్జ = వికసించినకమలములచే, సంకుల = నిండిన, సీరాకర = సరస్సుల, తీరము = ఒడ్డు, కూలంకషల్ = నదులు, వలపుంగైకొనెనో = మోహపడెనో, హాసార్థమై = నవ్వులాటకై, మఱుంగుపడెనో = దాఁచుకొనెనో, తెలుపుల్ = మన వివేకము, భీతింగొల్పనే = భయపెట్టుటకునై.

తా. స్నానముచేయుటకయిఁ బోయెనో, వికసించినకమలములుగల సరస్సులయొడ్డునకే పోయెనో, వీల్లు చూతమనిభ్రాంతిపడెనో, మన తెలువు లేమాత్రమో కనుఁగొనఁగలమో లేమో యని నవ్వులాటకై దాఁగుకొనెనో మనలను భయపెట్టుటకే దాఁగెనో?

ఉ. ఎక్కడ కేఁగఁజాలుఁ దర ♦ శ్రేక్షణ వే జతనంబు చేసినన్
జిక్కకపోని శోకమున ♦ జిక్కకు మన్న వృథావ్యథామతిన్
దక్కు మటన్న రాఘవుఁడు ♦ తమ్మునివాక్యము లాలకించి తా
గ్రక్కున లేచి వెండియును ♦ గాంతను రోయఁ దొడంగెఁ గానలన్. ౧౦౨౭

వే = త్వరగా, జతనంబు = ప్రయత్నము. యత్నశబ్దభవము జతనము. రోయన్ = వెదకుటకు, తొడంగెన్ = ప్రారంభించెను.

తా. సీతాదేవి యెక్కడికి బోఁగలదు? మనము ప్రయత్నముచేసి వెదకితిమా చిక్కకపోవునా? అవశ్యము చిక్కును. "ఉద్యోగినం పురుషసింహ ముపైతి లక్ష్మీ" యని కలదుగదా. నీవు నిరుపయోగమైన వ్యసనముగల మనస్సును వదలుము. శోకమున కృశింపకుము. అని చెప్పఁగా రామచంద్రమూర్తి లక్ష్మణు వాక్యములు విని త్వరగా లేచి యడవియందు మరల వెదక నారంభించెను.

ఉ. కొండలు గుట్టలున్ నదులుఁ ♦ గోనలుఁ గానలు మేల్కొలంకులున్
వెండియు రోసి రోసి పృథి♦వీసుతఁ గానక భ్రాతతోడ నీ
దండక నెల్లఁ గాంచితిమి ♦ దండుగ యయ్యెను గాదె మత్తవే
తండసుయాన యెందరిఁగెఁ ♦ దమ్ముఁడ యేమిఁకఁ జేయ సంచనన్. ౧౦౨౮

దండుగు + అ - దండుగ = వ్యర్థమే. భార్యలేక యెసర్చువండువు దండువు.

"భూవరునకుఁ గొంతదండువును వెట్టఁదగుఁ." విజ్ఞా-ప్రా-కాండము. రూ-దండుగ. అట్టులే దండుగు - దండుగ, అనియు రూపాంతరములు గలవు.

తా. కొండలు గుట్టలు నదులు కోనలు కానలు కొలఁకులు మఱియుఁ వెదకి వెదకి సీతాదేవిని జూడలేక రామచంద్రమూర్తి లక్ష్మణునితోఁ ల్లనియె. "లక్ష్మణా! దండకయంతయు వెదకితిమి. వృథాశ్రమ మయ్యెనుగదా. ఆ పదగజగామిని యెక్కడికిఁ బోయెనో యేమిసేయుదము." అనఁగా లక్ష్మణుఁ డిట్లనియె :

కం. సామిత్రి యిట్టు లను శీ, రామా పొందెదవు మరల ♦ రాజీవాక్షీ
వామనుఁడు మున్ను బలిమిని, భూమిని బలియొద్దఁ గొన్న ♦పొలువున ననినన్.

తా. అన్నా! పూర్వము బలియొద్దనుండి బలాత్కారముగ భూమిని గ్రహించినట్లు సీవు సీతను మరలఁ బొందఁగలవు అని చెప్పఁగా రామచంద్రమూర్తి యిట్లనియె.

కం. వెతకితి మీసర్వంబును, వెత యొక్కఁ కాక లేదు ♦ వెలఁదుక యెందున్
క్షితిధరము బహుళకందర, మతివను నిఁక నెందు నెమక♦ననువగు ననుచున్.

తా. ఈ ప్రదేశమంతయు వెదకితిమి. శ్రమయొక్కటియె కాని సీత యేమో కనఁబడలేదు. ఈ పర్వతమందా యనేకగుహ లున్నవి. ఎక్కడనని మనము వెదకఁ గలము?

కం. వ్రాలున్ మూర్ఛల నేలను, సోలున్ దుఃఖమునఁ దూలు ♦ శోషిలి వ్రేలున్
బాలా! సీతా! సీతా!, యేలాగైతివె యటంచు ♦ నేడ్చుచుఁ బొరలున్.

తా. అని మూర్ఛపోవును, నేలఁబడును, దుఃఖమున శోషిల్లును; బాలా! సీతా! సీతా! ఎక్కడఁ బోయినావే యని నేలఁబడి పొరలుచు నేడ్చును.

కం. తమ్ముం డూఱటగా వా,క్యమ్ములఁ నే వేవొ చెప్పఁ ♦ నాకొనఁ డెద శో
కమ్మున సీతా! యని కడు, నుమ్మలికం బందుఁ గుందు ♦ ను త్తలమందున్.

తా. లక్ష్మణుఁడు సమాధానముమాట లేవేవో చెప్పినను వాని నంగీకరింపఁడు. శోకముచేఁ బరితపించుచుండెను.

కం. నీరజలోచనఁ గానక, నీరజలోచనుఁడు ధర్మ♦నిరతుఁడు సుమనో
నారాచోపహతాత్ముం,డై రోదన మారఁ జేసె ♦ సతివా! యనుచున్.

నీరజలోచన = కమలములవంటి కన్నులుగలదానిని, నీరజలోచనుఁడు = కమలములవంటి కన్నులు గలవాఁడు. ఇట్లు చెప్పుటచే భర్తకుఁదగిన భార్య - భార్యకుఁ దగిన భర్త యని యభిప్రాయము. ఈ విషయమే సుందరకాండమందు నాంజనేయుఁడును, "రామున కీయసితేక్షణ రాముఁడు నీ సతికిఁ దగును" అనికదా యెంచెను. (సుందర. ౪౬) ధర్మనిరతుఁడు = భార్య భర్తవ్య యనియు నాశ్రిత త్యాగము మహాదోషమనియు నెఱింగినవాఁడు. సుమనోనారాచ = మన్మథునిచే, ఉపహత = నొట్టఁబడిన, ఆత్ముండై = మనస్సుగలవాఁడై.

తా. సీతాదేవిని గానక రామచంద్రమూర్తి భార్యను భర్త భరింపవలసినది-ఆమెకు వచ్చునాపదల రక్షింపవలసినది, భార్యయొక్క ధారణపోషణములు భర్తకార్యము, అందు నాశ్రితురాలైన పతివ్రతను వదలుట మహాపాపము, ధర్మ విరుద్ధకామము దోషముగాదు శ్లాఘ్యము-అనుధర్మ మెఱిగినవాఁడు. మన్మథ బాణపీడితుఁడై "సీతా" యని గట్టిగా నేడ్చెను.

—• ౬౨-వ సర్గము. రామఁడున్మత్తువలె దుఃఖించుచు సీతను రోయుట •—

ఉ కన్నులమ్రోల లేయును • గంజశరవ్యధ మ్రోల నున్నయా
కన్నియఁ గూర్చి దుర్వచము • గా వ్యసనార్తిని బల్కు జానకీ !
క్రొన్నలందు నీకుఁ గల • కూరిమి పేరిమి బాధపుష్ప సం
పన్న మశోకశాఖఁ గొని • మాటుగ డాఁగితిలే యెఱింగితిన్. ౧౦౫౮

దశావస్థలలో నాఱవయవస్థయగు నరతి యిఁక వర్ణింపఁబడును. కంజ శరవ్యధ = మన్మథబాధచే, దుర్వచము = (i) గద్గదకంఠమగుటచే మాట తెలియువచ్చి తెలియరాక యుండునట్లు. (ii) సంతాపవిషయము గావున నసూయ ముచేఁ దెలిసికొనవలసినదేకాని చెప్ప సాధ్యముకానట్లు - వ్యసనార్తిని = వ్యస నమువలనఁగలిగిన బాధచే, క్రొన్నలందు=క్రొత్తపుష్పములందు, క్రొత్త+నన = క్రొన్నన; క్రొత్త-కెంపు-క్రిందు శబ్దముల కాద్యక్షర శేషంబునకుఁ గొన్నియెడల నుగాగమంబును- గొన్నియెడల మీఁది హల్లునకు ద్విత్వంబును నగు. బాధ+ పుష్ప+సంపన్నము = విస్తారముగ పూలచే నిండినది.

తా. వాస్తవముగ సీతాదేవి యెదుట లేకుండినను మన్మథతాపముచే ధ్యానబలంబునఁ గన్నులఁ గట్టినట్లున్న యీ సీతనుగూర్చి గద్గదస్వరముతో మాట సరిగాఁ దెలియరాకుండునట్లు - ఆ సంతాప మిట్టిదని చెప్ప సాధ్యము కానియట్లు వ్యసనముపలనఁ గలిగిన బాధచే నిట్లనెను : జానకీ ! క్రొత్తపుష్పములందు నీకుఁగల ప్రేమాతిశయముచే బాగుగ పుష్పించిన యశోకవృక్షపు గొమ్మచాటున డాఁగితి విలే. తెలిసికొంటిని. నేను గనుఁగొన్నతరువాత డాఁగనేల ?

కం. కదలీదండనిభంబులు, కదలీలావతిరొ నీదు•క్రమోరువు లా
కదలీసంవృతములె యై, మదిరేక్షణ యవిగొఁ దోఁచె•మఱుఁగిడ వశమే.

కదలీదండనిభంబులు = అరటిబోదెతో సమానమైనవి, క్రమోరువులు = మనోహరములైన తొడలు, కదలీసంవృతములు = అరటిచెట్లచే దాఁపబడినవియై, అవిగొ = చూపి తెలుపుటయం దీ శబ్ద ముపయోగింపఁబడును. అవిగో రూపాంత రము. "వూని కర్ణాత్మజుఁడు వృషసేనుఁ డాత్మోపాయము దాఁటించినట్టి వాఁ గల్ల యదిగొ." కళా—౨ ఆ. "రామానుజుం డదిగో మహాయతిరాజునాయకుం డనఁగ నున్నాఁడు వెలసి". పర. ౫ ఆ. ఇది ద్రుతాంతము. ఈశబ్దములు 'అది కనుఁగొనుము, అవి కనుఁగొనుము' అనువాని హ్రస్వరూపములు. వీనిలోఁ గను లోపింపఁగా అది

కొనుము, అవికొనుము అని, నిలిచి కొనుము, కొకాఁగా, అదిగో అదిగో, అవిగో అవిగో యని రూపంబు లయ్యె. ఇవి లింగవివక్షలేక యువయోగింపఁబడును. రామానుజుం డదిగో, ఈ శబ్దంబులు చూపుట యనుసర్థంబునఁ బ్రయోగింపఁబడును. ఆయర్థంబున కో లేకయుఁ గవులు ప్రయోగించియున్నారు. 'ధీరతఁ బుమ్కరాదులగు దీపులసన్నిటినుండి వచ్చియున్నా రిదె శీతభాను దిననాథుక వంశజులైన రాజబృందారకులు', శృం-సై. ౫-౭౯. ఇదె రాజబృందారకులు, అదిగో అవిగో యనుప్రయోగంబులు కానవచ్చుచున్నవికాని యిప్పటివారి అరుగో-వారుగో యనుశబ్దములకుఁ బూర్వకవిప్రయోగములు మృగ్యములు. 'ఇదిగో, అదిగో' కథలా ద్రుతప్రకృతికములా యనువిషయంబునఁ గవులం దభిప్రాయ భేదము గలదు. పింగళనూరకవి కళాపూర్ణోదయంబున "కం. వూఁబోఁడి యొరసి కొనిచనఁ, గాఁ బయ్యెద యొడిసి పట్టుఁ గనుఁగొంఁ చెలీ! లేఁబొన్నను భళిరా యిది, గోఁ బురుపాహ్వాయము నిలుపుకొను సమయంబుఁ." ౧ ఆ. అని ప్రయోగించెను.

తా. లీలావతీ! నీయందము లైన తొడ లరఁటిబోదెలవంటివికదా! అట్టి లయ్యి కదళీవృక్షముల మధ్యమునసుండియు వానికంటె నందముగ నుండుటచే నాకు నదిగోఁ గానవచ్చుచున్నవి. దాఁచిపెట్ట నీకు సాధ్యమా?

ఆ. కర్ణికారపనముఁ ♦ గర్ణాంతలోచన, సవ్వులాట కరిగి ♦ పువ్వుల కని
సన్ను నాలిగొనఁగ ♦ నాయమా యోబాల! నిన్ను గానలేక ♦ నేను మిడుక.

కర్ణికారవమునక్ = గొండగోగుతోఁపునందు, కర్ణాంతలోచన = చెపుల వఱకుఁగల కన్నులుగలదానా, ఆలిగొనక్ = పరిహాసముచేయ, మిడుకక్ = దుఃఖింపఁగా.

తా. విశాలములు దీర్ఘములు నైన కన్నులుగలదానా! గొండగోగుఁ బూవుల కని గొండగోగుపనమునకుఁ బోయి నవ్వులాటకని నన్నుఁ బరిహాసము చేయుట నీకు ధర్మమా? నిన్నుఁ జూడఁజాలక మిడుకుచున్నవాఁడనే!

కం. హేలనవర పగు టెఱుఁగదు, హేలావతి యిదియు సమయ♦మే గేలిగొనక్
బాలా! గాసిలితిని నా, కేలా పరిహాస మిట్టి♦యెడరున నడవిక్. ౧౦౫౭

హేలనవరవు = పరిహాసప్రియవు, గేలిగొనక్ = పరిహసించుటకు, ఎడరునక్ = ఆపదయందు.

తా. సీతా! నీవు పరిహాసప్రియ వని నాకుఁ దెలియును. అయినను పరిహాస సమయమా యిది? తిరిగి తిరిగి యేడిచి యేడిచి చాల బడలితిని. ఇట్టి యాపదదశ యందు నా కెగతాళితో నేమిపని?

సీ. అన్న! లక్ష్మణ! సీత ♦ యున్న నో యని రాదె, మ్రింగినో వరులు హ♦రించినారొ
కన్నీరు దొరఁగ మృ♦గంబులు రక్కసుల్, సీతను దిని రని ♦ చెప్పి చున్న

వెటు పోయితే తన్వి ♦ యెం దున్నదానవే, కైక కోరిక నీదు♦కతనఁ దీగు
జానకితో వచ్చి ♦ జానకిఁ గోల్పోయి, యె ట్లుంతిపురిలోని ♦ కేగువాఁడ

తే. రిత్త యంబేద రాముఁడు ♦ సత్తలేదు, నిర్దయుం డని పలుకఁ రే ♦ నిఖలజనులు
కాంత లేకున్న సౌఖ్యమే♦కరణిఁ గాంతు, లేబరముగాదె యిల్లాలు ♦ లేనిబ్రదుకు.

కోల్పోయి = పోగొట్టుకొని, అంబేద = అసమర్థుఁడు, సత్త = సత్తువ, లేబరము = శూన్యము.

తా. అన్నా!లక్ష్మణా! నేనింతగాఁ బిలుచుచున్నానే! ఉండెనా ఓయనిబదులు పలికి రాకయుండునా! శత్రువులు క్రమింగ నేర్చిరింకో, వాఁడంపనే హరించిరో రెంటిలో నొకటి జరుగకుండిన సీత కానరాకయుండదు. ఈ మృగములు కన్నీరుగార్చుచు సీతను రాక్షసులు దిని రని దుఃఖపడుచున్నవి. ఎందుఁ బోయితివే సీతా? ఎందున్న దానవే? నీవు కారణముగఁ గైక నన్నుఁ జంపఁ దలఁచిన కోరిక నెఱవేఱునా? జానకితోడ నరణ్యమునకు వచ్చి జానకిని బోగొట్టుకొని గడువుతీఱఁగానే నే నేమని యంతఃపురమునకుఁ బోదును? పోయితినిబో, లోకు లేమందురు? రాముఁడు కేవల మసమర్థుఁడు చూపుఱుల్లమేకాని సత్తువలేదు సత్తువ లేకేమి కలవాఁడే అయినను జానకిమీఁద దయలేనివాఁడు కాపున నామెను దక్కించుకొన నిష్టపడలేదు అని యనరా? ఒకరననీ యనకపోనీ, నీ కలేకుండెనేని నాకు సౌఖ్య మెక్కడిది? ఏక పత్నీవ్రతుఁడనే. భార్యలేనివాని బ్రదుకు బాడిగదా? సౌఖ్య మెందుండి వచ్చును?

సగృహం గృహమిత్యాహుఃగృహిణీ గృహముచ్యతే।
గృహంతు గృహిణీహీన మరణ్యసదృశం మతమ్॥ భార 12-244-6.

"భార్యాహీనం గృహస్థస్య, శూన్యమేవ గృహం భవేత్" భార్యలేని గృహస్థునియిల్లు పాడు.

ఉ. క్రచ్చఱఁ దీర్చుచుఁ మన మ♦రణ్య నివాసము, నూరి కేగినఁ
వచ్చిరి కూఁతు రల్లుఁ డని ♦ వచ్చి మముం గన మైథిలుండు నిం
పెచ్చఁగ క్షేమమా యనిన♦నే మని యాతనిమోముఁ జూతు, నా
సచ్చరితుం డెఱింగి తను♦జాతఁ దలంచి తపించి మూర్ఛిలున్.

క్రచ్చఱ = వేగముగ, మైథిలుండు = జనకుఁడు, సచ్చరితుండు = మంచి యాచారముగలవాఁడు, తనుజాత = పుత్రిక.

తా. అరణ్యమందు మనము కాఁపురముచేయవలసిన గడువు త్వరగాఁ దీర్చి యయోధ్యకుఁ బోఁగా కూఁతురల్లుఁడు దీర్ఘకాలమునకు వచ్చిరని జనకుఁడు చూడవచ్చి సంతోషముతో 'నల్లుఁడా' యందఱు క్షేమమాయనిన నే నేమని చెప్పుదును? 'మీకూఁతురుతప్ప'నని చెప్పుదునా? చెప్పఁట యెట్లయిన వగుఁగాక. అయన ముఖము నే నేమని చూతును? జానకి లేదనువార్త యితరులచే సాధువర్త

నముగలయాయనచెవినిబడినా కడుపుదుఃఖమునఁ దనచిత్తమందు శోక ముచేఁ దపించి తపించి యుసాపు చక్కనుగదా ?

సీ.*నాతోడ లేదిరా ♦ నాయనా! యని నంత, మాయమ్మ కేమని ♦ మాఱు పలుక రావా! జానకి యేది♦రా యంచు నడుగు మీ,యమ్మ కేమనఁగ నో♦రాడు నాకు ధారపోసితిన సీ ♦ తను గాన కని ముసి, ముసి నవ్వుకైక కే ♦ ముసి పచింతు వది నె రాదాయె నే ♦ మిది యని ప్రశ్నించు,తమ్ముల కేమి యు♦త్తరము లిడుదు

తే. సీత రాదాయె రాముండు ♦ చేతఁగాక
యసురవాతను ద్రోచె ని ♦ ల్లాలి ననుచు
నెల్లిదము సేయు జనుల నో ♦ ల్లు మాయుఁ
జెప్పమా తమ్ముఁడా ! యేమి ♦ చేయువాఁడ. ౧౦౬౦

ముసిముసినవ్వు = కల్ల చిఱునవ్వు. అతిశయార్థమున ద్విరుక్తి. కేవలము కల్ల. ఎల్లిదము = చులుకదనము. రూ. ఏలిదము, ఏముసి = ఏమిబొంకు.

తా. నే నింటికిఁ బోగానే మాయమ్మ కౌసల్యాదేవి యెదుటఁగా వచ్చి కుమారా ! నాతోడ లేదిరా! యని యడుగఁగనే-నే నేమని చెప్పఁగును ? అసల మీ యమ్మ వచ్చి రామచంద్రా యేదిరా జానకి యనునే - వీమని చెప్ప నోరెట్లాడును? ఆవఁ గైకమ్మ కల్లచిఱునవ్వుతోఁ బరిహాసముగా సీతను నడవిఁ ధారపోసి వచ్చి తివా యనునే,నే నేమని బొంకుదును? భరతశత్రుఘ్నులు వచ్చి యున్నా! మావదిని రాలేదా యేమి ? యని ప్రశ్నింతురే, యేమి బదులుచెప్పఁగును ? సీత రాలేదు. రాముఁడొక్కయోఁడుదానిని గాపాడుకొనలేక పెండ్లామును రాక్షసులవాతఁ బెట్టి తానుమాత్రము వచ్చినాఁ డని పలుచఁదనముగా మాటలాడువారి నోళ్లెట్లు మూయు దును ? లక్ష్మణా ! నే నేమి చేయుదును ? చెప్పుము.

కం. పోసీ భరతుఁపురి కే, రా నే పో స్వర్గ మేగ ♦ రాకేందుముఖీ
హీనుఁడ నైచనుటను నది, కానంబడు శూన్య మగుచుఁ ♦ గాడుంబోలెకా.

తా. ఇప్పుడు నేను చెప్పినదంతయుఁ బోనిమ్ము. భరతునిపురమునకు నేను రాను. స్వర్గమునకుఁ బోయెద ననుకో. సీతలేనికారణమున నదియు స్మశానమువలె శూన్యముగానే కాననమ్మను.

—♦ రాముఁడు లక్ష్మణుని నయోధ్యకుఁ బొమ్మనుట. ♦—

సీ. తమ్ముఁడా! నీ వింక ♦ దడయకు మిచ్చటఁ, బొమ్మయోధ్యాపురం ♦ బునకు వేగ బిరియూర భరతునిఁ♦ బ్రేమఁ గౌఁగిటఁ గ్రుచ్చి, యనుము నామాటగా♦నతనితోడఁ జిరముగా రాజ్యంబుఁ♦ జేయుమీ భరత! రా,మనియాజ్ఞ యిది యని ♦ యనుము మాయమ్మకైకకుఁ♦మీయమ్మకును గోస,లాత్మజ కెఱిఁగు నా♦యాజ్ఞ భ క్తి [నీవు

తే. నడిగితిని జాల ననుమ మా ♦ యమ్మతోడ
సీతపోకయు నాచావుఁ ♦ జెప్పవయ్య

యామె నెల్లవిధంబుల ♦ నరయ రయ్య
పోయి రా నాయనా! నీకుఁ ♦ బొదలు శుభము. ౧౦౬–౩

తా. లక్ష్మణా! నీవిఁక నిచట నాలస్యము చేయక యయోధ్యకుఁ బొమ్ము. భరతుని గట్టిగాఁ గౌగిలించి నేను జెప్పితి నని యిట్లు చెప్పుము. "భరతా! నీవు శాశ్వతముగా రాజవై రాజ్యమును బాలింపుము. ఇది రామాజ్ఞ"యని చెప్పుము. ఇంతటికార్యము చేసిన మాతల్లి కైకకు, మాయమ్మకు, కౌసల్యకు నాయాజ్ఞచే భక్తితో నమస్కరింపుము, మాయమ్మను బాల నడిగితి నని చెప్పుము. సీత పోయిన విధము నాచావుకూడఁ జెప్పుము సర్వవిధముల నీవామిను విచారించుచుండుము. నాయనా! ఇఁక బోయిరమ్ము, నీకు మేలఁగునుగాక!

మాతల్లి కైక కనునది ప్రీతిపూర్వకముగఁ జెప్పినమాటగాదు. శోకము వలనఁ గలిగిన కోపముతోఁ జెప్పినమాట. 'మహా' యనునది తెలుగున 'మా' యగును. మాయమ్మ యనఁగా నాపాలిపెద్దయమ్మ యని యిట్లు ధ్వనింపనగు.

కం. నను నీవు రాచి తిరుగఁ, బని లేదిఁక లక్ష్మణా! వృ ♦ థా మానుత లేదేఁ
దనువున ప్రాణము నిల్పఁగ, వినుఁ శక్యముగా దటంచు ♦ విహ్వలుఁ డైనన్.

తా. నాయనా! నన్నుఁగాచి నీవు తిరుగవలసిన పనిలేదు. సీతాదేవి లేదా యెనా దేహములందుఁ ప్రాణములు నిల్పఁగ సాధ్యముగాదు, అని వెలవెలఁబోఁగా

కం. హెచ్చిలుతాపభరమ్మున, నచ్చపలాక్షిని దలంచి ♦ హావడి గొని యా
ముచ్చిరి ముచ్చిర లక్ష్మణుఁ, డుచ్చలితమనస్కుఁ డగుచు ♦ ను త్తలపడియెన్.

హావడి = ఆపద, ముచ్చిరి = శోకముగలవాఁడు, ముచ్చిరన్ = శోకింపఁగా, ఉచ్చలితమనస్కుఁడు = మిగులఁ జలించిన మనస్సుగలవాఁడు.

తా. అతిశయించినసంతాపముచే, సీతాదేవిని దలంచి రామచంద్రమూర్తి యుపద్రవపడి శోకింపఁగా లక్ష్మణుఁడు చలించిన మనస్సుగలవాఁడై కలవరపాటు చెందెను.

౬౩–వ సర్గము.

ఆ. స్నేహమోహశోక ♦ సిస్తులసంతాప, భరముఁ బేర్మిఁ దాను ♦ గరము కుంది
తనదు దుఃఖమునకుఁ ♦ దనయుల్లతపియించు, ననుజతోడరాముఁ ♦ డనియె మఱియు.

ఇఁక చాపమనెడి మదనాస్త్ర మెప్పుఁబడును. స్నేహము=కామము, కరము = మిక్కిలి.

తా. ప్రియురాలిని స్మరించుటచేఁ గలిగినకామముచేతను, ఆమెకుఁ గలిగిన యాపదను స్మరించుటచేఁ గలిగిన పరవశత్వముచేతను, ప్రియావిరహముచేఁ గలిగినశోకముచేతను, గలిగిన యసమానమైనసంతాపాతిశయముచేఁ దాను మిగుల శోకించి తనకు వచ్చినదుఃఖమునకుఁగాను దనవలెనే తాపము నొందుచున్న లక్ష్మణునితో రామచంద్రమూర్తి యిట్లనెను.

క౦. శోకముపై శోకం బ,స్తోకము నాగుండె లవియఁ ♦ దూలించెడి; నీ
లోకంబున ననువంటిమ,హాకిల్బిషకారి గలఁడె ♦ యన్యుం డొకఁడున్. ౧౦౬౬

అస్తోకము = గొప్పగా, తూలించెడి = చలింపఁజేయుచున్నది, కళవళ పడఁజేయుచున్నది, అవియఁ = పగులునట్లు, మహాకిల్బిషకారి = మహాపాపము చేసినవాఁడు, అన్యుఁడు = మఱియొకఁడు.

తా. శోకముమీఁద శోకము విశేషముగాఁ ప్రాప్తించి నాగుండెలు పగులునట్లు కళవళపడఁజేయుచున్నది. ఈ లోకమునందు నావంటి మహాపాపి మఱియొకఁడుండునా ? ఉండఁడు.

ఇది మనుష్యస్వభావము. ప్రతిమనుష్యుఁడు తనకుఁ గష్టమువచ్చినపుడు తన కష్టమువంటి కష్టము లోకమున నెవరికిని లేదు-అని చెప్పుచుండును. ఎవరి కష్టము వారి కట్లే తోఁచుచుండును. హరిశ్చంద్రుని దుఃఖములో సగముదుఃఖము శ్రీరామునకులేదని రాములదుఃఖములో సగముదుఃఖము పాండవులకులేదని నాబాల్యమున మాతండ్రి చెప్పుచుండ వినియుంటిని. ఒకవిధమున నది సత్యమునివలెఁ తోఁచుచున్నది.

క౦. తొలిభామునఁ బాపపుఁబను, లెలమిని నెన్నేనిఁ జేయ ♦ నీభామునఁ ద
త్ఫలమై చేకూరెను ని,స్తులదుఃఖమునుమీఁద ఘోర♦దుఃఖం బిట్టుల్. ౧౦౬౭

తొలిభామునఁ = పూర్వజన్మంబునందు, భవశబ్దభవము భాము. "ఏ భాము లెఱుఁగక యేపాఱుమేటికిఁ బసులకాఁపరియింట భాము గలిగె"—భాగ. ఎలమిని = సంతోషముతో, ఎన్నేనిఁ = ఎన్ని యో - లెక్కలేక.

తా. పూర్వజన్మంబునందు నేను విస్తారముగ నెన్ని యో పాపకార్యములు చేసినకారణముచే నీజన్మమునందు వానిఫలముగ పెద్దదుఃఖమునుమీఁద దుఃఖ మిూరీతిఁ ప్రాప్తించెను.

చ. అనుపమరాజ్యనాశము, హితాప్తవియోగము, తండ్రిచావు, నా
జనసిని బాసి వచ్చుటయు ♦ సర్వము దేహము నిర్దహింపఁగా
వనగతదేహకష్టమున ♦ వంబున నన్నటి విస్మరించితిఁ
వనితను బాయు నింధనవి ♦ వర్ధిత పహ్నియ యయ్యెఁ గ్రమ్మఱిఁ. ౧౦౬౮

దుఃఖపరంపర చెప్పుచున్నాఁడు — అనుపమ = అసమానమైన, రాజ్యనాశము=రాజ్యము లభింపకపోవుట, హితాప్తవియోగము=నామేలుగోరు ముఖ్యబంధువుల నెడఁబాయుట, నిర్దహింపఁగాఁ = విశేషముగఁ గాల్పఁగా, ఇచ్చట నిర్ అను నుపసర్గము ధాత్వర్థమునకు విశిష్టత్వమును గల్పించుచున్నది. 'ఉపసర్గేణ ధాత్వర్థో బలా దన్యత్ర ప్రతీయతే। ప్రహారాహార సంహార విహార పరిహార వత్ ॥ ధాత్వర్థం బాధతే కశ్చిత్కశ్చిత్త మనువర్తతే। తమేవ విశిష్టస్య ఉపసర్గగతి స్త్రిధా॥ యని యుపసర్గలక్షణము. నిర్ణయమన్నవ్వుడు ధాత్వర్థమున బాధింపఁబడెను. నిరుద

రుఁడు=అల్పమైన యుదరముకలవాఁడు. ఇట్టులే సందర్భానుసారము గ్రహింపనగు. పనగత దేహకష్టము=అడవియం దనుభవించు దేహముయొక్క కష్టము, నెపంబున = నెపము రూ - నెవము. సాకు = మిష, విస్మరించితిన్ = మఱచితిని, ఇంధన = కట్టలచే, వివర్ధిత = మిగుల వృద్ధిచేయఁబడిన, వహ్ని = అగ్నిహోత్రము.

తా. ఒకటి రెంట నొకటిగ వచ్చిన కష్టము లేవియు నెఱవా ? చెప్పెద వినుము. మొదటిది న్యాయ్యముగ నాకు రావలసిన రాజ్యము నాకు రాకపోవుట - ఆ కారణమున నా మేలుగోరు ముఖ్యబంధువుల నెల్ల వదలుట - నాకమిత్తమై తండ్రి చచ్చుట- తల్లిని దిక్కులేనిదానిని జేసి నేను వచ్చుట యివియన్నియు దేహమును గాల్చుచుండెను గాని యడవులలోఁబడు దేహకష్టము నెపంబున నవన్నియు మఱచితిని. ఇప్పుడు భార్యను పోయుటచే నవన్నియు స్మరణమునకు వచ్చి కుములుచున్న యగ్నికిఁ గట్టలుచేర్చినట్లయి భగ్గని మండునట్లయ్యెను.

కం. అనుచుం జెప్పఁడొ జానకిఁ, బ్రసభంబునఁ దిగిచి పట్టి ? పాఱఁగ దివి సా
ధ్వసమున నపస్వరంబున, దెరమాలినభంగి నేడ్వ ? దే కోమలియున్.

ప్రసభంబునన్ = బలాత్కారముగ, తిగిచి = ఈడ్చి, సాధ్వసమునన్ = భయముతో, అపస్వరంబునన్ = మాఱుగొంతుతో, దెరమాలినభంగిన్ = దిక్కులేనిదానివలె - ఇది యెట్లు రామాయణమందుఁ జూపింపఁగలిగెనని :- ఆశ్రమమందుఁ బదార్థములన్నియుఁ జెదరినట్లు విసరిపాఱవైచిన ట్లుండుటచే బలాత్కారముగ గ్రహించినట్లూహింపనగును. చంపుటకు వచ్చినవాఁడైనచో నందే చంపియుండును. నిత్తురో శవమో కానవచ్చియుండును. కావున వచ్చినవాఁడు ఆమెను జంపవచ్చినవాఁడు కాఁడు. నేలమీఁదఁ బోయియుండిన మంటియందుఁ గాళ్ళజాడలు కానవచ్చియుండును. అవిలేవు. కావున నాకాశమార్గముననే పోయియుండును. దుస్సహశోకసమయమునఁ గావున డగ్గుత్తికచే గొంతు మాటీయుండును. మనకు విరోధులు రాక్షసులే కావున రాక్షసుఁడే యీవని చేసియుండును.

తా. రాక్షసుఁ డెవ్వఁడో బలాత్కారంబున సీడ్చి పట్టుకొని యాకాశమునఁ బరువెత్తఁగా భయపడి సీతాదేవి మాఱుపడినగొంతుతో దిక్కులేనిదానివలె నేడువకుండునా ?

కం. లోహితచందనలిప్తము, హృద్యములైన నీర ? జాక్షీకుచముల్
లోహితధారలు గాఁ న, యో హతకుం డెవఁడొ పీఁక ? నొప్పఁగ నున్నే.

లోహితచందనలిప్తములై = ఎఱ్ఱని శ్రీగంధముతోఁ బూయఁబడినవై, హృద్యములైన = మనోహరములయిన, లోహితధారలు = రక్తధారలు, హతకుండు = దుష్టుఁడు.

తా. బలవంతముగఁ దీసికొనిపోయి యేమి చేయఁగలఁడు ? వశపఱుచుకొనుట సాధ్యముకాని కార్యము కావున నాకోపముతోఁ జంపియుండును. చంపి యెఱ్ఱచంద

నముతో బూయఁబడిన పవుటచే మనోహరములయిన యామెపుచములను నెత్తురు ధారలు కాఱునట్లు దుష్టుఁడవఁడో శీఘ్రఁగా నందము చెడియుండునుగదా.

కం. ఆమృదుమధురాలాపం, బామేచక కేశభార ♦ మారుచిరం బై
గోమిొనుమోము రాహువు, చేమిడికెదు సోముపగిదిఁ♦జెన్నఱి కున్నే. ౧౦౭౧

మేచక కేశభారము = నల్లని వెండ్రుకల గుంపు.

తా. మృదువులై తియ్యనైన యామాటలు, ఆ నల్లనివెండ్రుకలు, అందమైన ముద్దులుకాఱుమోము రాహువుచేఁ జిక్కి దుఃఖపడు చంద్రునివలెఁ గాంతి హీనమై యుండునుగదా.

సీ. తారహారవిహార ♦ హారికంధరఁ జీల్చి, నెత్తురు ద్రావికో ♦ నీచమతులు
నే నొంటి విడిపోవఁ ♦ గానలో రాక్షసుల్, హింసింపఁ గురరినా ♦ నేడ్వకున్న
యిదియు గోదావరి ♦ యిది ప్రియురాలికి, నతులితప్రియ మిందు ♦ నరుగుదెంచు
దినము దినం బిట ♦ వనజాక్షి యుండునే, యుఁడదు రా దెవ్వ ♦ డొంటి నిట్లకు
ఆ. నీశిలామనోజ్ఞ ♦ దేశంబునందు ను, దారశీల మున్న ♦ దా వసించి
కాంతహాస నవ్వు♦ గదుర నీతోఁ బలు,మాట లాడె నాస ♦ మక్షణందు. ౧౦౭౨

తారహారవిహారహారికంధర–తారహార=ముత్యాల సరములయొక్క,విహార= సంచారముచే-అనఁగా కదలుటచే; హారి = మనోహరమైన, కంధర = మెడను, (కం + ధర =శిరస్సును ధరించునది) కురరి=ఆఁడు లకుముకిపక్షి, ఉదారశీల = త్యాగ స్వభావము గలది, మున్న = పూర్వము, కాంతహాస = మనోజ్ఞమైన నవ్వుగలది.

తా. ముత్యాలహారములు వ్రేలాడు మెడను జీల్చి నీచమనస్సు గలవారు నెత్తురు ద్రావిరేమో ? నే నొంటిగా నడవిలో విడిచిపోయిన కారణమున రాక్షసులు హింసింపఁగా, నాఁడులకుముకివలె నేడ్వకుండునా? ఇది గోదావరి. దీనియందు సీతకు మిగులఁబ్రేమ. ఇచ్చటికిఁ బ్రతిదినము వచ్చుచుండును. ఇందున్నదేమో ? ఉండదు. ఏలన నెన్నఁడొంటిగా వచ్చినదిగాదు. లక్ష్మణా! ఈబండచే సంపైనప్రదేశమునందు– ఉదారశీల=అయోధ్యయందుండుసమయమున సీత యుత్తమాలపలని భయముచేఁ దనభర్తతోడ సరసలీలావిహారములలో సంకోచించియుండును. అదియును గాక యయోధ్యయందు రామచంద్రమూర్తి పితృసేవకని, మాతృసేవకని, పిన తల్లుల విచారణమునకని, భృత్యవిమర్శకుఁ గార్యాంతరముల సంచరించుచుండి యేకొంచెముకాలమో యంతఃపురంబున నుండువాఁడు. ఆకారణముచే సరసలీలా విహారసంభాషణములు మితములయియే యుండును. ఈ కారణముచేతనే శ్రీరఘు రామచంద్రుఁడును సీతను గూడి యని సీత కప్రాధాన్యమియ్యఁబడెను. (బాల ౧౩౬౮ ప.).ఇప్పుడన్ననో సీతారాముల కిరువురకు నితరకార్యములు లేమిని వియోగములేదు. విజనస్థలము కావున నేకాంతముగ నుండుటంబట్టి సరసవిహారసౌఖ్యములను శ్రీరామునకు సంపూర్ణముగ నటగొఱలేక యిచ్చుచున్న దని భావము.

మున్ను శిలామనోజ్ఞ దేశమందుఁ దా వసించి = రామచంద్రమూర్తి సీతాదేవితో గోదావరీజలములందు జలక్రీడ నారంభించి బహుకాలము జరిపి యందు గాసిపడి యొడ్డునకుఁ బోవ నెంచి యొకశిలామార్గమునఁ బోవ యత్నించెను. ఇంగిత జ్ఞానముగల సీతాదేవి యాయనచూపులచేతనే యాయనభావము గ్రహించి యింకను రామచంద్రుని శ్రమపఱుపఁ దలఁచి యాయన పోవఁదలఁచిన దేవునఁ దాను బూర్వమే యొక్కి యొడ్డునకు రాకుండునట్లు ఆయన యేయే రాతిమీఁదఁ గాలుపెట్టఁబోవుచున్నాఁడో యారాయి కనఁబడకుండునట్లు ముఖముమీఁద జల్లు పోరాడఁగాఁ దప్పటడుగుపడెను. ఈ విధముగ నన్నుఁగూడ సీత లీలావిహారము లందు జయించెను గదా యని భావము.

కాంతహాస = అనుకొన్నచోట నడుగుపెట్టలేక తప్పడుగుపెట్టిన నన్నుఁజూచి సీత నవ్వెను. సప్రకోదుర = ఈజలకేళియందుఁ దాను జయించితి నని యధిక సంతోషము కలదై.

నా సమక్షమందు సీతో పలుమాటలాడెఁ - లక్ష్మణా నే నెన్నఁడును నెచ్చటను పరాజయ మొందినది లేదు. నేఁడు స్త్రీచేఁ బరాభవింపఁబడితినిగదా యని యవమానముచేఁ దలపంచుకొనియుంటిని. కావున నన్ను వదలి సీతాదేవి సీతో మాటలాడ నారంభించె నని భావము.

పలుమాటలాడెఁ = మీ రన్నదమ్ము లిరువురు హేమాహేమీలు, ఘటాఘటీలు, జగజ్జెట్టులు. మీరు పట్టినపట్టు జయింప సామర్థ్యముకలవారుగదా. నేనో యాఁడుదానను, అబలను. మీరు వేట కని యుద్ధమున కని పలుమాఱు పోవుచుండువారు. నే నంతఃపురము విడిచి వెలుపలరానిముద్దను, సుకుమారిని. ఇట్లుండ నాఁడుపిల్లనగు నాచే మీయన్న పరాజయము పొందెను గదా లక్ష్మణా యని యిట్టి సరసోక్తులు నాయెదుటనే ని న్ననుగదా.

నాసమక్షమంద-'తోడుతో-నైన నందనుతోడనైన నొంటిపాటున భాషించుటుదుగవమ్మ!' యున్నట్లు లొంటిగఁ బరపురుషులతో మాటలాడరాదు.

క౦. పద్మాస్య పద్మలోచన, పద్మములకు గౌతమికిని ♦ వచ్చెనొకో తా
సద్మంబు విడువ దెన్నఁడు, పద్మిని నేఁ డేకతంబ ♦ వచ్చునె యిటకున్. ౧౦౨౩

గౌతమికి = గోదావరికి, సద్మము = ఇల్లు, పద్మిని = శ్రీసీతాదేవి, ఏకతంబ = ఒంటిగా.

తా. పద్మమువంటి ముఖము, పద్మములవంటి కన్నులు గల పద్మిని, సీతాదేవి పద్మములకై గోదావరికి వచ్చెనేమో? ఒంటరిగా నెప్పు డిల్లు విడువనిది నేఁ డిచ్చటికి వచ్చునా? రాదు.

క౦. అసమసుమవిసరసరసము, భసలీకీలీవిహంగ ♦ భరితం బగు నీ
కుసుమకుడుంగము డాసెనొ, పొసఁగదు సతి పిఱికి యొంటిఁ ♦ బూనుట రాఁగన్.

అసమ = అసమానమైన, సుమ = పుష్పముల, విసర = సమూహముచే, సరసము = అందమైనది, భసలీ=ఆడుతుమ్మెదలచేతను, కీరీ = ఆడుచిలుకలచేతను, విహంగ = పక్షులచేతను, భరితము = నిండినది, కుసుమకుడుంగము = పూలపొద, ''బంభరశ్చ, మిళిండశ్చ, హిందోళ, భసలా సమా॥''

తా. అసమానమైన పూలసమూహములచే నందమై ఆడుతుమ్మెదలు ఆడుచిలుకలు పక్షులు వీనిచే నిండిన యీపూఁబొదయొద్దకు వచ్చెనేమో ? వచ్చి యుండదు. ఏలన సదిపిటికి. ఒంటిగా వచ్చుటకు యత్నింపదు.

కం. నీకుఁ ద్రియొక్కఁద భువనక్ర, తాకృతసత్యాసత్యతజ్ఞ ! ♦ యాదిత్య ! రవీ !
నాకాంత యెందుఁ బోయెనొ, యేకతినుండేని కొంచు ♦ నేగెనొ చెపుమీ.

ఇట్లు వెదకివెదకి యెందునుగానక జగచ్చక్షువు గావున సూర్యునకుఁ దెలిసి యుండవచ్చు నని తనవంశమునకు మూలమైనసూర్యు నడుగుచున్నాఁడు: భువన = లోకులచే, కృత = చేయఁబడిన, అకృత = చేయఁబడని, సత్య = సత్యమును, అసత్య = అసత్యమును, జ్ఞ = తెలిసినవాఁడా, ఆదిత్య=సూర్యుఁడా,రవీ ! నాభార్య యెందుఁ బోయెను ? ఏ క్రూరుఁడైన హరించెనా ? చెప్పుము.

తా. రవీ ! నీకు నమస్కారము. లోకమునందలి వారి సత్యప్రవర్తనము అసత్యప్రవర్తనము తెలిసినవాఁడవుగదా ! నాభార్య యెందు బోయెను ? ఎవ్వఁడైన నెత్తుకొని పోయెనా ? చెప్పుము.

కం. పవనా! నీయెఱుఁగనియది, భువనాళిని లేదు పొలఁతి ♦ పొలిసెనొ లేదే
నెవఁడైన హరించెనొ యీ,దవసీమల జిక్కెనోటు ♦ తడయక చెపుమా.

తా. ఆకాశమున నుండెడి సూర్యుఁడు భూమిమీఁద గృహములలో జరుగు నవి చూచి యుండఁడేమో యని వాయుదేవుని ప్రశ్నించుచున్నాఁడు. పవనా = వాయుదేవా ! నీకుఁ దెలియనిది లోకమునందు లేదు. సీత మరణించెనా, లేక యెవఁడైన హరించెనా ? ఈ యడవులలో నెందైనఁ బిక్కవడి త్రోవ తెలియక చిక్కులఁబడినదా ? బాగులేక చెప్పుము.

కం. అని యీగతిఁ గౌసల్యా,తనయుఁడు పలవింప భూరి ♦ ధైర్యాన్వితుఁ డి
ట్లనుఁ గాలోచితవాక్యం, బనఘుఁడు లక్ష్మణుఁడు రాము ♦ నారట మిడఁపక.

తా. ఈ ప్రకారము రామచంద్రమూర్తి విలపింపఁగా మిగులధీరుఁడగు లక్ష్మణుఁడు రామునియారట మడఁపఁ గాలయోగ్యములగు మాటల నిట్లు చెప్పెను.

ఉ. శోకము మాన వన్న ! వెత ♦ సాక్కఁ తపింపకు మన్న ! ధైర్యమ
జేకొన వన్న ! దీనతఁ గృ ♦ శింపకు మన్న ! తలోదరీమణిం
బ్రాకటరీతి రోయుదము ♦ రాఁగద వన్న ! నుపాత్మ్ల లెందు న
స్తోకము గుండ రన్న ! కడు ♦ దుమ్కరముల్ ఘటియించు వేళలన్. ౧౦౭౯

తల్లోదరీమణిక = అఱచేయివలెనుండు కడుపుగలది, స్త్రీలలో శ్రేష్ఠురాలగు సీతను, దుష్కరములు = కష్టకార్యములు, ఘటియించు = చేయు.

తా. అన్నా! యేడువకుము. సంతాపముచే శుష్కించి తాపము చెందకుము. ధైర్యముగలవాడవు కమ్ము. శోకముచే గృశింపకుము. స్త్రీరత్నమగు సీతాదేవిని వెదకుదము రమ్ము. మహాత్ములగువారలు కష్టకార్యములు చేయుటయందుఁ గొంచెమైనను శోకింపరు.

క. అని యీగతిని సుమిత్రా,తనయుం డెన్నేవిధాల ధైర్యముఁ బలుకన్
వినినొల్లక దుఃఖించుచు, జనకసుతాధవుఁడు మఱియు సౌమిత్రి కనున్.

తా. ఈవిధముగ లక్ష్మణుఁ డెన్నివిధములఁ ధైర్యము తెచ్చుకొమ్మని సమాధానపఱచినను నాయనమాటలు వినక దుఃఖించుచు లక్ష్మణున కిట్లనియె:

ఈ క్రిందివిషయము తిలక వ్యాఖ్యానమందుఁ బ్రాయఁబడినది. ఈ ప్రకారము రామచంద్రమూర్తి యేడ్చుట చారులవలన విని రావణుఁడు మనుష్యుఁడే యని తలఁచునట్లు చేసి తనకు వధ్యుఁడగునట్లు చేయుటకే. బ్రహ్మాండపురాణమున నిట్లు చెప్పఁబడెను—స్త్రీపుంబలానుమంగాత్మా, దేహో నాస్య విజాయతే। కింతు నిర్దోష శ్చైతన్యం, సుఖనిత్యాం స్వకాం తనుం। ప్రకాశయతి సైవేయం, జని ర్విష్ణో నచాపరా। తథా వ్యసుర మోహార్థం పరేషాం చ క్వచిత్క్వచిత్। దుఃఖాజ్ఞానశ్రమా దీంశ్చ, దర్శయేచ్ఛుద్ధసద్గుణః। క్వచిదాది క్వచాజ్ఞానం స్వతంత్రాచింత్యశక్తుకో। మోహాద్భావాయ తేషాంతు దర్శయత్యా నజో హరిః॥

స్త్రీపురుషుల సంయోగమువలనఁ గలిగిన దేహము భగవంతునకు లేదు. అయినను విష్ణుమూర్తియొక్క యితరావతార మేదియుఁగాక యీ యవతారము మాత్రమే దోషరహితమైన చైతన్యముగలదై నిత్యసుఖస్వరూపమైన తన శరీరమును ప్రకాశింపఁజేయుచున్నది. ఇట్టులుండియు రాక్షసులను నొక్కొకచో సీతకు లను మోహింపఁజేయుటకై దుఃఖము అజ్ఞానము శ్రమము మొదలైనవానిని శుద్ధ సత్త్వుఁడు భగవంతుఁడు కనఁబడఁజేయును. ఇంతియకాని స్వతంత్రుఁడు ఇట్టి వాఁడని చింతింప సాధ్యముకానివాఁడునై సత్త్వగుణము గలవానియందు గాయము లెక్కడ? అజ్ఞాన మెక్కడ? అజుఁడైన విష్ణువు రాక్షసులకు మోక్షములేకుండఁ జేయుటకై యవి యిట్లు కనఁబడఁజేయును. దీనివలన రామచంద్రమూర్తియందు రావణునకు భగవంతుఁడనుబుద్ధి లేకుండఁజేసి వానికి మోక్షములేకుండఁ జేయుటయే రామచంద్రునిశోకమునకు ఫలమని చెప్పఁబడెను. ఈ విధముగ రావణునిచే సీతను హరింపఁజేయుటయు, వాని పుణ్యాతిశయమును నాశముచేసి వాఁడు తనచేఁ బంపఁబడునట్లు చేయుటకే. ఆవిధముగ కేదారఖండమున "మహా తా తవసా లబ్ధ బలో రావణ స్తదధికతపోబలం వినా, జేతు మశక్యో దేవాశ్చ స్వయం తదధికం తవ కర్తు మశ్మా అత స్తేషాం కార్య మత్యంత మనుచిత సీతానురాగమోహను

వృత్తి సంపాదనేన రావణస్య తపోనిర్వ్యభంశం సంపాద్య కర్తవ్య మితి లక్ష్మ్యా సహ విచార్య తదర్థం విష్ణు స్సీతయా బ్రహ్మవిద్యయా సహావతీర్ణ ఇతి."గొప్పతపస్సు చేసి సంపాదించిన బలముగల రావణుని సంహరించు నధికతపోబలములేక జయింప సాధ్యముగాదు. దేవత లంతకంటె గొప్పతపస్సు చేయఁజాలరు. కావున మిక్కిలి యనుచితమైన సీతయందలి యనురాగము పుట్టించి దానిచే వానిని మోహితునిఁ జేసి వాని (రావణుని) తపశ్శక్తి నాశముచేసి దేవతలకార్యము చేయవలయు ననిలక్ష్మీదేవితో నాలోచించి సీతతో బ్రహ్మవిద్యతోడ నవతరించెను అనియున్నది.

రామచంద్రమూర్తి మాయామానుషవేషధారి యనుట యంగీకరింప వలసినదే. అనఁగా నేయేసంబంధములకర్మబద్ధులై జనించిన ప్రాకృతజను లెట్లెట్లు వర్తింతురో యట్లె శ్రీరామచంద్రమూర్తియు వర్తించె నని యర్థము. ఇప్పుడు భార్యయందుఁ బ్రీతిగలభర్త భార్యను భోగించుకొనినని యెట్లేడ్చునో యట్లేడ్చెను. ఇవి పగలేమ్పులు – కన్నీరుకాఁజాలదు – వీడువలదు. అవిధముగా మాయచేఁగనఁబడినాఁడని కొందఱ యభిప్రాయము. కన్నీరుకార్చినది వీడ్చినది సత్యమేకాని యది తామసశోకమువలనఁ గలిగినదికాదనియు సాత్త్వికదయాగుణముచేఁ గలిగెననియు మఱికొందఱవాదము. ఈ వ్యాఖ్యాత యీరెండవతెగకుఁ జేరినవాఁడు. ఇది వాల్మీకియభిప్రాయానుసారము. మొదటిది యన్యగ్రంథానుసారము. రావణాసురుని మోహగించియైనను వానికి దుర్బుద్ధినిలిగించి వానికి మోక్షములేకుండఁ జేయవలయునను పట్టుదల భగవంతున కేల? వానికి మంచిబుద్ధి పుట్టించి శరణాగతునిఁ జేసి రక్షింప నేలసంకల్పింపరాదు? "యదివా రావణ స్స్వయం" ఈవచ్చినవాఁడు రావణాసురుఁడే యైనను సభయమిచ్చితి ననిగదా రామచంద్రమూర్తి చెప్పెను. ఇతరగ్రంథములు చెప్పు మోహగుణమునకు వాల్మీకి చెప్పినయార్జవమునకు సంబంధము గలదా? రావణుని తపస్సు గొప్పది యనికదా చెప్పెదరు. రావణుతపస్సు గొప్పదా? కార్తవీర్యార్జునుని బలము గొప్పదా? అప్పుడు నిట్టనిల్వున రెండుగఁ జీల్చియుండిన వీనితపస్సుగాని బ్రహ్మవరముగాని రావణుని రక్షింపఁగలిగియుండునా? రావణుని వాలి తనచంకలోనే నలిపివేసియుండిన వీనితపోబలము బ్రహ్మవర మేమియుండును? వీరిరువురకంటె భగవంతుఁడు తక్కువవాఁడయియా యీమాయోపాయము చేసెను? రావణునియందుఁ దమోగుణము ప్రకోపించుటచే వాని జారత్వదోషమే వానిని జంపఁగాచియుండఁగా వానిని జంపుటకు వేఱే మాయోపాయము చేయవలయునా? తవుడుతిని చచ్చువానికి విషముఁబెట్టువాఁడు వెఱ్ఱివాఁడన్నట్లు వానిసహజశ్చేష్టలచేత వాఁడు చెడుచుండఁగా నీకార్యము లేల యని సందేహము బాధించెడిని.

జయవిజయులకు మూఁడవజన్మమందుఁగాని ముక్తిలేదనువిషయము భగవంతునకుఁ దెలియనిదికాదు. రావణకుంభకర్ణులది రెండవజన్మమే కావున ముక్తి

లేదు. ఇట్లు లేనిదానిని లేకుండఁజేయ నిన్ని మాయోపాయములు భగవంతుఁడు వేయనేల ?

భగవంతుఁడు రావణునకు మోక్షము లేకుండఁజేయుటకై వానికి దుర్బుద్ధి పుట్టించి వానిచే నొక యకార్యము చేయించి యది నెపముగా వానిని వధించెనేని దానివలన లోకము గ్రహింపవలసిన నీతియేమి ? లోకశిక్షకై వచ్చినవాఁడుగదా రాముఁడు ?

తిలకవ్యాఖ్యాత యభిప్రాయపరిష్కారము సత్యసీత యగ్నిలో దాఁగుటచే రావణుఁడు నీచోక్తులాడినది మాయాసీతనే. ఈ మాయాసీత రామునిభార్య గాదు కదా–అటులుండ రావణునకు దోష మెట్లు కలిగెను ? ప్రతిబింబమును హరించిన మూలమూర్తిని హరించినదోషము వచ్చునా ?

లక్ష్మీదేవి సహాయురాలుగా వచ్చి రావణవధయుం దా మెచేసిన సాహాయ్య మేమి ? మూల దాఁగియుండుటయా ?

భుజబలమునందు నస్త్రబలమునందుఁ దపోబలమునందు రావణునికంటె నింద్రాదులు హీనులుగారు. బ్రహ్మవరమున వాఁడు బలిష్ఠుఁడు. దాని నిందాదులు మీఱఁజాలరు. యముఁడు దండమెత్తినపుడు బ్రహ్మ యేమి చెప్పెను?

౬౪–వ సర్గము.

శా. పౌమ్మా లక్ష్మణ ! గౌతమీనదికి నాఁపూఁబోణి పోనోపుఁ బ
ద్మమ్ములో గోయఁగ నన్న లక్ష్మణుఁడు స్రోతస్తీరముం జేరి సీ
తమ్మా ! యోవదినా ! యటం చఱచి ప్రత్యాలానమాలింపలే
కమ్మార్గంబున నెల్ల రోసి కమలాస్యం గాన కవ్వార్తయున్. ౧౦౨

స్రోతస్ + తీరమున్ = నదిగొడ్డు, ప్రత్యాలానము = బగులునూట, రోసి = వెదకి.

తా. లక్ష్మణా ! నీవు గోదావరికిఁ బొమ్ము. అక్కడ సీతాదేవి పద్మములు గోయుటకై పోయియుండును అని చెప్పఁగా లక్ష్మణుఁ డల్లే గోదావరీతీరము జేరి యోసీతమ్మా యోవదినా యని యఱచి బదులునూట వినక యా మార్గమంతయు వెదకి కమలముఖిని గానక యా వార్తను

కం. రామునకుఁ దెలిపి యిట్లను, నామహిళారత్నమున్న యడ పొడ గానన్
భూమిజ పలుకదు పిలిచిన, నా మహిపసుతుండు దాన నదిని గనుచున్.

అడ = ఆకారము, పొడ = జాడ, చిహ్నము, కానన్ = చూచినాఁడను గాను, 'అడపొడ గానరాక లెగటాతీయు'ఁ నను పెద్దన ప్రయోగమునందు, అడ + పొడ గానరాకయని ఛేదించిరి. ఇది తప్పనిచెప్ప వలనుపడదుగాని వాడుక యందు వాఁడు అడపొడలేకపోయినాఁడు, వాని అడలేదు పొడలేదు, అని చెప్పుట గలదు. పొడ అనఁగా గుర్తు–మచ్చ–చిహ్నము. కావున అడపొడగానరాక యన్న

వప్పుడు రూపము గానరాలేదు. పోయినజాడయుఁ దెలియులే దని యర్థము గ్రహించుట బాగని తోఁచుచున్నది.

తా. రామచంద్రమూర్తికిఁ దెలిపి యిట్లనియె-ఆ సీతాదేవి యాకారము కనఁబడలేదు. ఆమె యెందుఁ బోయినదో జాడయుఁ గనఁబడలేదు. పిలిచినను సీత పలుకలేదు. అని చెప్పఁగా రామచంద్రుఁడు నదిని జూచి

౬౦. తల్లీ! గోదావరి! నా,వల్లవపద సీత యిందు ♦ వచ్చెనె చెపుమూ
హల్లకపాణి యెటేగెనో, యెల్లాఁపి హరించెనొక్కొ ♦ యెవ్వం డైనన్. ౧౦౮-౩

వల్లవపద = చిగురువంటి పాదములు గలది, హల్లకపాణి = దొంగలువవంటి చేయి గలది, ఎల్లాఁపి = దొంగ.

తా. తల్లీ గోదావరీ! చిగుళ్ళవంటి కోమలములైన పాదములుగల నా సీత యిచ్చటికి వచ్చెనా! మఱి యెచ్చటికైనను బోయెనా! దొంగ యెవఁడైన వచ్చి హరించికొని పోయెనా! చెప్పుము.

చ. అనవుడు భూతకోటి చెపు♦మా చెపుఁమా యని యెంతచెప్పినన్
మనుజవరుండు వేఁడినను ♦ మౌనముఁ దాల్చె సురారిభీతి నా
ధుని; నది మాఱు పల్క దిఁకఁ♦దోయజలోచన యీశ లేద; త
జ్జనకసనక్ష మదంబుకొను ♦ జానకి యే దన నేమి చెప్పుదున్. ౧౦౮-౩

భూతకోటి = భూతముల సమూహము, సురారిభీతి = రావణునివలని భయము చే, ధుని = నది.

నద్యశ్చ పర్వతాస్సర్వే, ద్విరూపాశ్చ స్వభావతః।
తోయం నదీనాం రూపంతు, శరీర మవరం తథా।
స్థావరం పర్వతానాం తు, నూప కాయ స్తథావరః।
నదీనాం కామరూపిత్వం, పర్వతానాం తథైవచ।
జగత్స్థిత్యై పురా విష్ణుః, కల్పయామాస యత్నతః॥

కాళికాపురాణము.

నదులకుఁ బర్వతములకు స్వభావముచేతనే రెండురూపములు గలవు. నదులకు జల మొకరూపము. రెండవది వేఱుగా నున్నది. పర్వతములకు స్థావరరూప మొకటి కలదు. వేఱుగా మఱియొక దేహము గలదు. నదులకుఁ బర్వతములకుఁ గామరూపిత్వము పూర్వము విష్ణువు జగత్స్థితికై కల్పించెను.

తా. అని రామచంద్రమూర్తి ప్రశ్నింపఁగా భూతములసమూహము రావణుఁడు హరించె నని చెప్పుము చెప్పుము అని యెంతచెప్పినను నది రావణుఁ డేమిచేయునో యనుభయముచే రామచంద్రమూర్తి ప్రార్థించినను జెప్పినదిగాదు. 'ముక్కు దేవర కెఱుఁగునా, మొట్టు దేవరలే కెఱుఁగునా!' అని సామెతకలదు కదా. ఇట్లు నది

మానము పహించుటచే నిఁక సీతాదేవి లభించునని యూహలేదు. ఇఁక సీత తండ్రి నా తల్లి సీత యేదని యడిగిన నే నేమని చెప్పుదును ?

కం. ధారిణిఁ గోల్పడి వన్యా,హారంబులఁ గడుపు నించుఁనగచా ల్లల్లన్
దూరంబుగ నెట్టిడి యీ, సారసదళనేత్ర యెందుఁజనియెనొ వనిలోన్. ౧౦౪

తా. రాజ్యమును భోఁగట్టుకొని యడవులలోఁ బుట్టిన కందమూలాదులచేఁ గడుపునించుకొను కష్టములన్నియు మనస్సునకు రానీయక కాపాడెడి యీ కమలదళాక్షి యడవిలో నెందుఁబోయెనో ?

కం. ఏ మను బంధులు లేమిని, రామను బెడబాసి జాగఁరంబుల స్రుక్కన్
యామవతు లింక బహుళా,యామవతుల్ గావె లక్ష్మణా! యే మనఁగన్.

యామవతులు = రాత్రులు, బహుళ + ఆయామవతుల్ = మిక్కిలి దీర్ఘములు.

తా. సీగతి యేమి యని విచారించి యాదరించు చుట్టములులేని కారణము చేతను సీతాదేవిని బాసి నిద్రలేకుండుటను రేలు మిక్కిలి దీర్ఘములుగాఁ గాన వచ్చును గదా.

తే. అహహా జానకి నాకిపు ఁడబ్బెనేని, యీ జనస్థానమందాకినీజలములఁ
బ్రస్రవణగిరిఁ గేల్గేల ఁరాజిలంగ, నేఁకటలు వాయఁ దిరుగనే ఁయింతితోడ.

కేల్గేలక = సీతాదేవి చేతిని నాచేత, ఏఁకటలువాయ = నా యాపేక్షదీర, 'ఏఁకటవాయంగ భిక్షలిడియెద రండి' అని భీముఖండము, ౨ ఆ. మందాకిని = ఈ పేరుగల చిన్ననది యీ ప్రాంతమందుఁ గలదని చెప్పఁబడెను. కాని సమీపమందున్న గోదావరిని విడిచి యెక్కడనో యున్న చిన్ననదికిఁ బోవుదు ననుటకంటె గోదావరి పంచగంగలలోఁ జేరినదగుటచే మందాకిని యనఁగా గోదావరి యని చెప్పుటే బాగని తోఁచినది. కావేరి, తుంగభద్ర, కృష్ణవేణి, గౌతమి, భాగీరథి, యివి పంచగంగలు.

తా. ఆహా ! ఇపుడు గనుక నాకు జానకి లభించెనా యీ జననస్థానమందుండు గోదావరీజలములందు కొండవంకలు దూఁకుచున్న ప్రస్రవణగిరియందును, సీతాదేవిచేతిని నాచేతఁ బట్టుకొని నా యాపేక్షలన్నియుఁ దీర సంచరింపనా ?

—ఁ అడవిమృగములు రామునకు సీతపోబడి నూచించుట. ఁ—

సీ. కంటివే లక్ష్మణా ! ఁ కాననమృగములు, సారెసారెకును నాఁచాయఁ జూచి
యేమియో చెప్పంగ ఁ నింగితం బెఱిఁగించు, చున్నవి యెఱుఁగునోఁయువతిజాడ
మృగములారా! మీరఁలెఱుఁగుదురే సీత,పోబడి యని బాష్పఁములు దొరంగ
శ్రీరాముఁ డడిగినఁ ఁ జివుకున నవి లేచి, దక్షిణముఖములై ఁ తరలి మోర
ఆ. లాకసమున కెత్తి ఁ యామ్యదిక్కును బట్టి, వారిమోముఁ గనుచుఁ ఁబఱుపువాఱి
వానిబాసఁ దెలిసి ఁ వరమతి లక్ష్మణుం, డన్న తోడ నిట్టుఁలనియె నపుడు. ౧౦౫

మోరలు = ముఖములు, యామ్యదిక్కును = దక్షిణదిశను, భాస = అభిప్రాయము.

తా. లక్ష్మణా, చూచితివా! అడవియందలి మృగములు పలుమాఱు నా ప్రక్క చూచి యేమియోఁ జెప్పఁదలఁచినట్లు ముఖనేత్రవికారములు గనఁబడఁ జేయుచున్నవి. వీనికి సీత పోయినజాడ తెలియునేమో అని వానిని జూచి మృగములారా! సీతజాడ మీకుఁ దెలియునా యని కన్నీరుగార్చుచు నడుగఁగా నవి చివాలున లేచి దక్షిణదిక్కుగాఁ బ్రయాణమై తలలు పైకెత్తికొని రామలక్ష్మణుల ముఖములు చూచుచుఁ బరువెత్తెను. అప్పుడు లక్ష్మణుఁడు వాని యభిప్రాయమెఱిఁగి యన్నతోడ నిట్లనియె.

సీ సీత యేదనుచుఁ బ్ర ♦ శ్నించిన నినుఁ జూచి, దివి భువి దక్షిణ ♦ దిక్కు గాఁగఁ
గానిపించెడిని మృ ♦ గములు నైఋతిదిశ, పోదమా యాదెసఁ ♦ బోవు చోట
జానకి లభియించు ♦ సదుపాయ ముబ్బదే, నావుడు లెస్సని ♦ నళినసేత్రుఁ
డనుగతలక్ష్మణుం ♦ డై యరుగుచు నెల్ల, రోయుచుఁ బోవుచోఁ ♦ ద్రోవలోన
తే. నేలపైఁ బుష్పచయములు ♦ రాలి యున్న
వడువుఁ గనుఁగొని దుఃఖిత ♦ స్వాంతుఁ డగుచు
వానిదెసఁ జూపి రఘువంశ ♦ వర్ధనుండు
తమ్మునకు నిట్లు లనియెఁ గ ♦ ద్గదిక దనర. ౧౦౮౮

నైఋతిదిశ = దక్షిణమునకుఁ బడమరకు నడుమమార్గము, అనుగత = వెంట వచ్చిన, పుష్పచయములు = పూలసమూహములు, వడువు = విధము, దుఃఖిత స్వాంతుఁడు = దుఃఖముగల మనస్సుగలవాఁడై, గద్గదిక = డగ్గుత్తిక.

తా. అన్నా! నీవు సీత యేది యని యడుగఁగా నిన్నుఁ జూచి మృగములు భూమి యుఁ గాకాశము దక్షిణదిక్కుగాఁగఁ జూపుచున్నవి (ఆకాశము రావణుఁడు పోయినమార్గము) దానికి సరిగా భువి వీరు పోవలసినమార్గము. మనము నైఋతిదిక్కుగాఁ బోదమా? చక్కఁగాఁ బోయిన గోదావరి దాఁటి పోవలసివచ్చును. కొంచెము ప్రక్కగాఁ దిరిగిపోయిన నేఁడ్డములేదు. కావున నట్లు పోదము. మన మామార్గమునఁ బోయితిమేని జానకి లభించు మంచియుపాయమేదైన దొరకకపోవునా - అని చెప్పఁగా రామచంద్రమూర్తి విని మాఁగున్నది యాలోచన యని లక్ష్మణుఁడు తన వెంటరాఁగా నన్నియు విదకుమఁ బోవునపు డొకచోట నేలమీఁదఁ బూవులు రాలియుంటఁ జూచి మిగుల దుఃఖముగలవాఁడై వానివైపు లక్ష్మణునకుఁ జూపి రఘువంశవర్ధనుఁడైన రామచంద్రమూర్తి డగ్గుత్తికతో లక్ష్మణునితో నిట్లనియె నూత్నాలంకారము.

కం. ఈసునుములు వనమున నేఁ,గోసి ధరాతనుజ కీయఁ ♦ గోమలి ముడిచెఁ
భానురవేణిని శ్వసన,త్కాసూర్యులు కాచి రిట్లు ♦ మత్ప్రీతికి నై. ౧౦౮౯

భానురివేణిసి = ప్రకాశించు జడయందు, శ్వసన,హ్మ్మా, నూర్యులు = గాలి, భూమి, నూర్యులు, మత్ప్రీతికై = నన్ను సంతోషపెట్టుకొఱకు.

తా. ఈ పువ్వులు నేను గోసి తన కీయఁగా సీత తనజడయందు ముడిచెను. ఇవి కొట్టుకొనిపోక దుమ్మునిండక వాడక యుండునట్లు నేను గుర్తించుటకై వాయువు భూమి నూర్యులు రక్షించిరి.

కం. అనుచు మహాభుజుఁ డగు ల,క్ష్మ్మణుతో వచియించి ధర్మ ♦ సద్భావుం డ
ల్లనఁ జని ప్రస్రవణాశుల, ఘనశైలేంద్రంబు గాంచి ♦ కరుణోక్తి ననున్. ౧౧౦

మహాభుజుఁడు = గొప్పభుజములు గలవాఁడు, అనఁగా విశేషభుజబలము గలవాఁడు అని యర్థము. దీనిచేత శ్రీరామునకు తనబలపరాక్రమములేకాక బల పరాక్రమసాహాయ్యముకూడఁ గలదని భావము. ధర్మసద్భావుండు = ధర్మముతోఁ గూడిన మంచి యభిప్రాయము గలవాఁడు, గనుక నీపర్వతము ధ్వంసము చేయలేదని భావము. ప్రస్రవణ = కొండపంకలచే, ఆకుల = కలఁతనొందిన, ఘనశైలేంద్రంబున్ = గొప్పపర్వతశ్రేష్ఠమును, కరుణ + ఉక్తి = శోకముతోఁగూడిన మాటలచే,

తా. అని మహాభుజబలసంపన్నుఁడైన లక్ష్మ్మణునితోఁ జెప్పి ధర్మముతోఁ గూడిన మంచిభావముగల రామచంద్రమూర్తి మెల్లగఁ బోయి జలపాతముగల పెద్దకొండను జేరి వ్యసనముతోఁగూడినమాటలచే నిట్లనెను.

తే. అబల సర్వాంగసుందరి ♦ యవనిభృద్వ, రా! మనోహర మగువన ♦ రాజీ వాజఁ
బడియెనాసీతసీచేత ♦ విడువఁబడుట, నొంటి నాచేత నడయాడు ♦ చుండ నిచట.

సర్వాంగసుందరి = ప్రత్యవయవము సుందరమైనది. అవనిభృద్వరా = పర్వతశ్రేష్ఠమా, వనరాజి = వనములసమూహమందు, నడయాడుచుండఁ = తిరుగుచుండఁగా.

అన్వయక్రమము

అవనిభృద్వరా యబల సర్వాంగసుందరి సీత మనోహరవనరాజి నాచేత నొంటి విడువఁబడుట నిచట నడయాడుచుండ సీచేతఁ జూడఁబడియెనా?

ఇది శ్రీరామచంద్రమూర్తి పర్వతము నడిగినప్రశ్న. ఇందుఁ జిత్రాలంకారము గలదు. ప్రశ్నయే ప్రత్యుత్తర మయ్యెనేని చిత్రాలంకార మనఁబడును. పశువులు, పక్షులు, చెట్లు ప్రతిధ్వనులీయవు. పర్వతముగావునఁ బ్రతిధ్వని పుట్టును. ప్రతిధ్వనియు మన మఱచినధ్వనియే వినవచ్చును గాని మన మొకటియనిన వేఱొక ప్రతిధ్వని పుట్టదు. కావున రామచంద్రమూర్తి చెప్పిన అబల సర్వాంగసుందరి యవనిభృద్వరా, ఇత్యాదివాక్యములే మరల వినవచ్చెను. వాల్మీకిప్రతిభావిశేష మిందుఁ గానవచ్చు. ఇట్లు వినవచ్చిన ధ్వని రామచంద్రమూర్తి ప్రశ్నకు ప్రత్యుత్తర మగుచున్నది ఎట్లన.

అవనిభృత్ + వరా = రాజశ్రేష్ఠా. తత్కి-నవపదములకు ముందరివలెనే యర్థము గ్రహింపవలెను. ఇవ్వు డన్వయక్రమ మెట్టులన:-

ఓయవనిభృద్వరా (రాజా) అబల సర్వాంగసుందరి సీత నీచేత నొంటి విడువఁబడుట మనోహరవనరాజి నిచట నడయాడుచుండ నాచేతఁ జూడఁబడియె.

నీవు విడిచిపోయినసీతను నే నిచ్చటఁ జూచితి నని యర్థము-ఈ శ్లోకమును గాళిదాసు తన విక్రమోర్వశీయమందుఁ గనువదించెను. (ఈవద్యవిషయము పీఠికయందుఁ గనఁగలఁ.) అడుగఁబడిన ప్రశ్నకుఁ బ్రత్యుత్తర మభిన్నముగునేని చిత్రాలంకారము. దీనినే చిత్రోత్తరాలంకారము - చిత్రాలంకారము సంఘటించుట యొక గొప్పగాదు. ఏమహాకవియైనను వ్రాయఁగలఁడు. జటాయురావణులయుద్ధకాలమున సీత నొంటిగా పిందుండుటయు పర్వతము ప్రతిధ్వనియిచ్చునని స్మరించుటయు, ఆ ధ్వనిని ప్రత్యుత్తర మగునట్లుచేయుటయు నిట్టి సందర్భోచితప్రతిభ కదురుట సామాన్యవిషయముకాదు.

కం. అనఁగఁ దనయట్ల పలికిన, పని క్షుద్రమృగంబుఁ గసరు♦పంచాస్య మనఁ
బనరుహనయనుం డాగిరిఁ, గనుఁగొని యిట్లనియె గెంపు♦గదురం గనులన్.

అనఁగన్ = రామచంద్రమూర్తి యీప్రకారము ప్రశ్నింపఁగా, తనయట్ల = తానుజెప్పినట్లే, క్షుద్రమృగంబున్ = నీచమృగమును - అల్పమృగమును, కసరు = కోపించు, పంచాస్యమనన్ = సింహమోయనునట్లు, పంచాస్యము = వెడలువయిన ముఖము గలది. పనరుహనయనుండు = కమలనేత్రుఁడు, కెంపు = ఎఱ్ఱనికాంతి.

తా. అని తాను జెప్పినమాటలే మరల వినరాఁగా నిర్లక్ష్యభావమునఁ దన్నుఁ బరిహసించుచున్నది యని కోపించినవాఁడై రామచంద్రమూర్తి యాపర్వతమును సింహా మల్పమృగంబును జూచినట్లు చూచి గన్నులెఱ్ఱనగాఁగా నిట్లనియె.

కం. బంగారువన్నె గల నా,బంగరుబొమ్మను మృగాక్షిఁ ♦ బర్వతమా! చూ
పం గడఁగ వేని నాశం, బుం గావించెదను నెత్త♦ముల గిత్తములన్. ౧౦౯-3

బంగరుబొమ్మయనుటచే లావణ్యము చెప్పఁబడెను. నెత్తములన్ = కొండ నూఁత విశాలములైన ప్రదేశములను, గిత్తములన్-ఇది నిందయందుఁ జెప్పునది

తా. బంగారుకాంతియు మెఱుపును గల నాసీతను జూపఁ బ్రయత్నముచేయ లేని యోపర్వతమా నిన్ను నీ నెత్తములను గిత్తములను నేలఁబడ మొత్తెదను.

కం. అని పర్వతమును రాముఁడు,జనకసుతం గూర్చి యడుగ ♦ శైలంబు ప్రతి
ధ్వనిసెపమున బదు లిడి యా,వనితామణిఁ జూపకున్న ♦ వసుధాధిపుఁడున్.

తా. అని రామచంద్రమూర్తి జనకసుతను జూచితివా యని యడుగఁగాఁ జూచితినని ప్రతిధ్వనిసెపమున బదులుచెప్పి యూరకుండఁగా రామచంద్రమూర్తియు,

కం. మంచితనంబున సతి న,ర్పించిన సరి కాకయున్నఁ ♦ బృథివీధర! కా
రించెద శరముల మసి గా,వించెదఁ బాడయును వేరు♦వెల్లంకులలోన్. ౧౦౯-౫

తా. మంచిమాటలచే నడిగినవుడు నీవు సౌమ్యమార్గమున సీతను నర్పించితివా సరే-అటు చేయకపోతివా నా బాణములచే నిన్ను బాధించి నీ వేరువెల్లాకులతో గాల్చి బూదిచేసెదను.

కం. చిగురుంబోడి తెఱంగును, దగువిధమునఁ జెప్పకున్నఁ♦దమ్ముఁడ! నదినీ
రిగిరించెద నని కినుకం, దెగఁ బల్కుచుఁ జూడ నొక్క-♦దెస నేలపయిన్.

తా. సీతాదేవివృత్తాంత మీనది చెప్పకుండిన దీనిలోని నీళ్ళంతయు నిగుర్చ జేసెదను అని కోపముచే సానాసించి వలుకుచు నందు వెదకఁగా నొకచోట నేల మీఁద

—♦ రాముఁడు సీతాదేవిభూషణాదుల నేలపైఁ జూచుట. ♦—

చ ఇల నట భీతి గొంచుఁ బరు♦వెత్తినజానకి పాదచిహ్నముల్
స్ఫుటముగ నామె వెనుకొ-నెడి♦సోఁకుల తేనివి పెద్దపాదముల్
త్రుటితధనూరథంబులను♦తూణియు నిందును నందు వ్రీలి యుం
డుట గని సంభ్రమించుచు ని♦మంగుసహోదరుతోడ నిట్లనున్. ౧౦౯౭

స్ఫుటముగ = స్పష్టముగ, సోఁకులఁజేనివి = రాక్షసరాజువి, త్రుటితధనూరథంబులును = విఱిగిన విల్లు తేరును, తూణి=అంబులపొదియును, సంభ్రమించుచున్ = తొట్రుపాటుపడుచు.

తా. భయపడి యిక్కడ కక్కడకుఁ బరువెత్తిన సీతవి చిన్నపాదములును, ఆపాదములఁ బెంబడి పోయిన రాక్షసుని పెద్దపాదములును, విఱిగిపడిన ధనుస్సు, తేరు, అమ్ములపొదియును, నిచ్చటనచ్చటఁ బడియుండఁ జూచి తొట్రుపడుచు లక్ష్మణునితో నిట్లనియె

సీ. చూడుమా లక్ష్మణ! ♦ సుదతి ధరించిన, జోమాలెవ్రాఁతలు ♦ సొన్ననగలు
మాల్యముల్ ధరరాలె♦మహిఁ బడ్డ బైడివ్రాఁతలువోలె రక్తబిం♦దులు రహించెఁ
గావున నాసతిఁ ♦ గామరూపాసురుల్, ఖండించి ఖండించి ♦ ఖండములుగ
భక్షించిరని యెంతుఁ ♦ బడఁతికిఁ యిద్దఱు, పిరువీఁకలాడుచు ♦ బిరుదు లగుట
తే. రాక్షసులు తమలోన సం♦గ్రామమునకుఁ
దొడరి యిట్లు రటంచును ♦ దోఁచె నాకుఁ
గాక యుండిన నిచ్చోట ♦ గార్ముకాది
ఖండములు రాలుటకు నేమి ♦ కారణంబు. ౧౦౯౮

సొన్ననగలు = బంగారుసొమ్ములు, రక్తబిందులు= నెత్తురుచుక్కలు, కామరూప + అసురుల్ = కోరినరూపము ధరింపఁగల రాక్షసులు, పిరువీఁకలాడుచున్ = సీతకొఱకై పెనుఁగులాడుచు, బిరుదులు = సమర్థులు, సంగ్రామమునకున్ = యుద్ధమునకు, తొడరి = ఒకరినొకరు ఎదిరించి, కార్ముకాదిఖండములు = విల్లు మొదలైనవాని తునుకలు.

తా. లక్ష్మణా! సీతాదేవి ధరించిన బోమాలెపూసలు బంగారుసామ్ములు నివె చూడుము. ఆమె ధరించియుండిన పూలదండలు నేలరాలినవి. నేలమీఁద బంగారుపూసలవలె నెత్తురుబొట్లు పడినవి. కాఁబట్టి కోరినరూపము ధరింపఁగల రాక్షసులు నాసీతను బట్టి తెచ్చి యిక్కడ తునుకలు తునుకలుగా నటికి తిన్నవారని తలంచెదను. అట్టిన నీవిల్లు లోనైనవి విఱిగి పడనేల యుండువేమో? సీతా నిమిత్తమై యిరువురు రాక్షసులు నాకు నాకని సుందోపసుందులవలెఁ గలహించిరని తోఁచుచున్నది. ఈ వింటితూంటలు లోనైనవి వారివే. అటుగాకపోయిన నిర్మానుష్యమైన నీయడవియం దిచ్చట నివి యిట్లు లుండుటకుఁ గారణమేమి గలదు?

క. కాంచనభూషాన్వితమై, చంచన్మణిముక్తికాదిసంగతమై రా
జించెడివి ల్లేరిదో యీ,సంచున నిట విఱిగి పడినచందం బెటులో. ౧౦౯

కాంచనభూషా + అన్వితమై = బంగారాభరణములతోఁ గూడినదై, చంచత్ + మణిముక్తికాది సంగతమై = మెఱయుచున్న రత్నములు, ముత్తెములు, మొదలయినవానితోఁ గూడినదై, ఈసంచున = ఈవిధముగ.

తా. లక్ష్మణా! బంగారుసామ్ములచే నలంకరింపఁబడి తళతళమెఱయు రత్నాలు ముత్యాలు గలిగియున్న యీవిల్లెవరిదో కదా! ఇది యిచ్చట విఱిగిపడి యుండఁ గారణమేమో?

క. తరుణార్కనిభము చామీ,కరకృతము విదూరజమణిఖచితం బగుచున్
ధరణివయిఁ దునుక లగుచును,దొరఁగిన యది కవచ మెవరిదో యనఁగలవే.

తరుణార్కనిభము = లేతసూర్యునివంటి కాంతిగలది, చామీకరకృతము = బంగారుతోఁ జేయఁబడినది, విదూరజమణిఖచితంబు = వైదూర్యములచేఁ జెక్కఁబడినది.

తా, లేతసూర్యునివలె నెఱ్ఱనైయుండునదియు బంగారుతోఁ జేయఁబడినదియు వైదూర్యములు చెక్కఁబడినదియు నయ్యు నేఁబోఁదఁ దునుకలై పడిన యీకవచ మెవరిదో చెప్పఁగలవా?

ఆ. శతశలాక మైనఛత్రంబు దివ్యమా,ల్యోపశోభితంబు నుర్వీమీఁద
భగ్నదండ మగుచుఁబడియున్న దిట్లాట, కేమిహేతువొక్కొఁయెవరిదొక్కొ.

శతశలాకము=నూఱుకమ్ములు గలది, ఛత్రము = గొడుగు, దివ్యమాల్యోప శోభితంబు = శ్రేష్ఠములైన పూలదండలచేఁ బ్రకాశించునది, భగ్నదండము = విఱిగినదండము గలది.

తా. నూఱుకమ్ములు గలిగి మేలైనపూలదండలతోఁ బ్రకాశించునదియై పట్టుకొనుకట్టె విఱిగినదై యీగొడుగు భూమిమీఁద నిట్లు పడియుండ నేమి కారణము? ఇది ఎవరిది?

క్రం. హేమతనుత్రాణబులు, భీమాకృతు లురుతనువులు ♦ భీష్మపిశాచో
ద్దామాస్యంబులు ఖరములు, భూమండలిఁ దెరలె నెవరి♦నో యివి తలఁపన్.

హేమతనుత్రాణంబులు = బంగారుజీరాలు, భీమాకృతులు = భయంకరాకారములు, ఉరుతనువులు = గొప్పదేహములు, భీష్మ = భయంకరమైన, పిశాచోద్దామాస్యంబులు = పిశాచములముఖములవంటి పెద్ద ముఖములు గలవి, ఖరములు = కించరగాడిదలు, తెరలెన్ = పడెను.

తా. బంగారుకవచములు, భయంకరాకారములు, పెద్ద దేహములు, భయముగలిగించు పిశాచముఖములు గల కించరగాడిద లిచ్చటఁ బడియుండనేల ? ఇవి యెవరివి ?

సీ. దీప్తాగ్నినిభ మయి ♦ తేజరిల్లుధ్వజంబు, విఱిగినయడియు నే♦వీరునిదియొ
యగ్రముల్ దునిఁగిన ♦ యక్షమాత్రస్వర్ణ, పుంఖబాణంబు లే♦పురుషునివియొ
నించినబాణముల్ ♦ నించినల్లున్న వీ,దొనలను గంటివే ♦ తునఁగి పడియె
నొకచేత పగ్గంబు ♦ లొకచేత సెలగోల, యెసఁగి సారథి చచ్చె ♦ నెవరివాఁడొ
ఆ చెవులఁ గుండలములు♦శిరమునఁ బాగయుఁ, గొమరుమీఱి నేలఁ♦గూలినారు
చామరములు దాల్చు♦జను లిర్వు రిదెచూడు, మెవరివారొ వీరు♦హితచరిత్ర.

దీప్తాగ్నినిభము = మండుచున్న యగ్నితో సమానమైనది, అగ్రముల్ = కొనలు, అక్షమాత్ర = ఇరుసంతపొడుగై, స్వర్ణపుంఖ = బంగారుపిడిగల బాణంబులు, ఇరుసనిచెప్పుటచే శిల్పశాస్త్రప్రకార మెనుబదినాలుగంగుళములుగల పొడుగని యేర్పడినది. నించినబాణముల్ = నిండించిన బాణములు, దొనలను = అంబుల పొదులను, దీనివలన నివి యుద్ధయబాణతూణీరములని యేర్పడుచున్నవి. సెలగోల = కొఱడా – చబుకు.

తా. మండుచున్న యగ్నితో సమానమై ప్రకాశించు ఒక్కటు విఱిగిపడినది. ఇది యేవీరునిదో ? ములుకులుండుకొనలు విఱిగి యిరుసు పొడవుగలవై బంగారుపిడుగలిగిన యీ బాణము లెవరివో ? ఈ పొదులందు బాణములు నిండించినని నిండినట్లే యున్నవి. వెలితిపడలేదు. తునఁగిపడియున్నవి. ఒకచేతఁ బగ్గములు నొకచేత కొఱడా పట్టుకొని సారథి చచ్చిపడియున్నాఁడు. వీఁ డెవని సారథియో ? చెవులందుఁ గుండలములు తలమీఁద పాగా కలవారై చామరములు పట్టుకొన్నవా రిరువురు నేలఁబడియున్నారు. వీ రెవరివారో ?

జటాయువుచేఁ ద్రుంపఁబడిన పదార్థములన్నియుఁ దెలుపఁబడినవి. కాని యిందుఁ దెగిపడిన రావణాసురుని చేతులు చెప్పఁబడలేదు. దానివలనఁ గాండీవము నల్లెత్రాటివలెఁ దెగిపడిన చేతులే మఱలఁ గఱచుకొనెనని యెంచవలసియున్నది.

—• రాముఁడు దేవతలపైఁ గోపించి జగత్సంహారముఁ జేయఁబూనుట •—

ఉ. ఈవిధ మంతయుం గనఁగ • నెవ్వఁడొ రాక్షసుఁడే యి టీవనిఁ
నావనితఁ హరించె నని • నాకు నిజంబుగఁ దోఁచెఁ దమ్ముఁడా
యీవఱ కేమిలే యనుచు • నెంచితి నిం కిట జీవితాంతకం •
బై విడరానికోపు దను • జావళితో ఘటియిల్లె దీనిచేఁ. ౧౧౦౪

జీవితాంతకము = ప్రాణముపోవువఱకుండునది. కోపు = పగ.

తా. ఇక్కడ జరిగియుండువిషయ మంతయు నాలోచింపఁగా నెవ్వఁడో రాక్షసుఁడే యీప్రకార మీయడవియందు నాభార్యను హరించె నని నిజముగాఁ దోఁచుచున్నది. ఇంతవఱకు సీతయే తనంతటఁ దానే యెందైనఁ బోయెనో, మృగములే భక్షించెనో, మాంసార్థియైన బక్కరాక్షసుఁ డెవఁడైన హరించెనో యని యెవరియందును నిందమోపలేక యెట్లు పోయినదో యేమో యని యుపేక్షవహించియుంటిని. ఇఁక నిక్కడస్థితిని జూడ బలిష్ఠుఁడైన రాక్షసుఁడే విరోధబుద్ధిచే నా కపకారముచేయఁగోరి సీతను హరించె నని తోఁచుచున్నది. కావున మనకు రాక్షసులతో ప్రాణాంతకమైన విరోధము కలిగెననుట నిశ్చయము

కం. హృతయో మృతయో సతి భ,క్షితయో రాక్షసులచేత • క్షితిసుత రక్ష
స్తుతిచేతఁ జిక్కఁగా న,ర్హతధర్మం బైనఁ గావఁ • జాలదు కంటే. ౧౧౦౫

హృత = పట్టుకొనిపోఁబడినది, మృత = చంపఁబడినది, భక్షిత = తినఁబడినది, రక్షస్తుతిచేత = రాక్షససమూహముచేత, అర్హతధర్మము = నే ననుష్ఠించుకొఱతలేని ధర్మముకూడ.

తా. రాక్షసులు సీతాదేవిని హరించి యెందైన దాఁచియుంచిన నుంచియుండవలయును, లేక యామె చచ్చియైన నుండవలెను, లేదా రక్షస్సులు తినియైన నుండవలఁయును. ఇందేదియో యొక్కటి జరిగియుండుట సత్యము. ఇట్లు రాక్షసులు బాధపెట్టఁగా అస్ఖలితముగ ననుష్ఠింపఁబడుచున్న ధర్మమైనను రక్షింపదుగదా! ధర్మో రక్షతి రక్షితఃఆపత్సు రక్షతో ధర్మ యని,ధర్మము తన్ను రక్షించువారిని రక్షింపు ననుటయు సరిగాదుగదా! తన యిష్టము వచ్చినపుడు తనయిష్టము వచ్చినవారిని రక్షించునేగాని సర్వత్ర సర్వజనులను సర్వవిధములఁ బ్రతిసమయమందును రక్షించు ననుట సత్యమని నమ్మరాదు.

కం క్షితిసుత యపహృత యై భ,క్షితగా నైనఁ దిరుగు • కైలసము దీర్ప
మతి నొనరు వీరె నా కప,కృతిఁ జేసియు శ్రేయముగనుఁ • గాకలెడివారల్. ౧౧౦౬

క్షితిసుత = భూపుత్రి, అపహృతయై = అపహరింపఁబడినదై, భక్షితగా = భక్షింపఁబడినదియగుచుండఁగా, కైలసము = కార్యము, మతినొనరు = ఇష్టపడగు, అపకృతి = అపకారము.

తా. రాక్షసు లీప్రకారము సీతను భక్షించుచుండ, లక్ష్మణా! ధర్మఫలదాత

లగు దేవతలైనను సక్కఁజేసి నాదుకొనఁ దలఁపరైరికదా! కావున వీరును నాకపకారము చేసినవారే. వీ రిట్లు నాశత్రువుల కనుకూలులై నాకు నపకారము చేయుఁ బూని సుఖపడఁగలరా?

ఆ. భువనసంభ్రమంబులను ♦ బుట్టింపఁ బోలియింప, శక్తి గలిగి కరుణ ♦ సాధు వైన
యట్టిపురుషు లక్ష్మణా! యెల్లవా రప,మానపఱుచు వారు ♦ జ్ఞానమేది. ౧౧౦౭

భువనసంభ్రమంబులను = లోకసమ్మోహములను, పోలియింప = సంహరించుటకును, జ్ఞానమేది = జ్ఞానములేక.

తా. దేవతలు ధర్మపక్షమువారుగదా! వారేల నీకపకారము చేసెదరందువా? లక్ష్మణా! బ్రహ్మాండకోటులను బుట్టింపను గిట్టింపను శక్తిగలిగియు నట్టి శక్తిచూపక దయచే సాధుపగువానిని జ్ఞానము లేనికారణమున ధర్మపక్షమువారు సధర్మపక్షమువారు నందఱు నవమానపఱచువారే. శిష్టులు శిష్టులచేతనే పూజింపఁబడుదురు. దుష్టులు సర్వత్ర పూజింపఁబడుదురు. కేవలశుద్ధసాత్త్వికులగువారిని మిశ్రసాత్త్వికులుకూడ నధిక్షేపింతురు. అసూయింతురు. అపకారముకూడఁ జేయుదురు. జగత్సృష్టిసంహారశక్తి నాయందుండినను దయను బురస్కరించుకొని సాధుసృత్తినుండుటచే కేవలతామసులు రాక్షసులే గాక మిశ్రసాత్త్వికులు దేవతలుకూడఁ జులుకనచూతురు.

కం. లోకహితయుక్తు సాధువు, ప్రాకటకరుణాత్తు డాంతు ♦ బలహీనునిఁగా
లోకంబు దలఁచు సత్యము, నాకథ యిపు డట్టిదయ్యె♦నాయన వింటే. ౧౧౦౮

లోకహితయుక్తు = లోకమునకు మేలుచేయుతలంపుతోఁ గూడినవానిని, సాధువు = అపకారముచేయక నుపకారమేచేయువానిని, ప్రాకటకరుణాత్తు = స్పష్టముగాఁ గరుణతోఁగూడినమనస్సుస్వభావము గలవానిని, డాంతు = ఇంద్రియనిగ్రహముగలిగి శాంతివరుఁడైనవానిని, బలహీనునిఁగా = బలములేనివానిఁగా లోకము తలఁచును.

తా. లోకమునకు మేలుచేయఁగోరి యీకారణముచే నెవ్వరికి నపకారముఁ గోరక మొత్తనివాఁడై మిక్కిలిదయయే స్వభావగుణముగాఁ గలవాఁడై యీ కారణముచే శాంతుఁడైనవానిని, లోకము వీఁడు బలహీనుఁడు కాఁబట్టి నా లోపమును గుణముగాఁ గనఁబడునట్లు నటించుచున్నాఁడుగాని సామర్థ్యము కలిగి యీరకున్నవాఁడు కాఁడని లోకముఁ దలఁచి యాదరింపదు. ఇది సత్యము నా చరిత్ర మిప్పు డిట్టిదే యయ్యెను. సంహారశక్తి, డాండించునధికారము గలిగియు వానిని వెలిపెట్టక మేలే చేయవలయు ననిపూనిన కారణముచే సురాసురులిరువురు నన్ను దుర్బలుఁడగుటచే సాధువువలె నటించుచున్నాఁడని తలంచుచున్నారు.

హీరమ్యా జడుఁగాఁగ, నుద్రతుని మాయింగా, శుచిం దంభిగా। సూరుఁ నిర్దయుఁగా మునిఁ విమతిఁగా శ్రోత్రప్రియాలాపు నిస్సారుంగా, బలవంతు గర్వి

తునఁగా, సద్వాక్య వాచాలుఁగాఁ। గ్రూరుం డెన్ని సుధీగుణంబు, దురితారూఢంబుఁ జేయుంగదా.—"భర్తృ.

ఏకః క్షమవతాం దోషో, ద్వితీయో నోపపద్యతే।
యదేనం క్షమయాయుక్తమశక్తం మన్యతే జనః॥ భార.•౫-33-౪౮.
క్షత్రియాణాం బలం తేజో, బ్రాహ్మణానాం క్షమా బలమ్।
క్షమమాణం నృపం నిత్యం, నీచః పరిభవే జ్జనః।
హస్తియంతా గజస్యేవ, శిరవేవారుుక్షతి।
క్షమా గుణో హ్యశక్తానాం, శక్తానాం భూషణం క్షమా।
క్షమా ప్రశస్యతే లోకే, సతు పాపో ర్హతి క్షమాఁ।
క్షమావంతంహి పాపాత్మా, జితోయమితి మన్యతే।
క్షమా వాఁ నిరమ్వర్థశ్చ నైవస్త్రీ స పుసఃి పుమాఁ ॥

క్షమగలవానిని లోకులశక్తుఁ డందురు. ఆయొక్కదోషముతప్ప రెండవ దోష మతనియందు లేదు.

క్షత్రియులకుఁ దేజస్సు బలము. బ్రాహ్మణులకు క్షమ బలము. సర్వదా క్షమయేగల రాజును సీచులు పరిభవింతురు. ఏనుఁగు క్షమగలదగుటచే మావటి వాఁడు తలపై కెక్కుచున్నాఁడు. అశక్తుల గుణము క్షమ. శక్తుల కది భూషణము. క్షమ లోకమునఁ బ్రశంసింపఁబడునుగాని పాపులను క్షమింపరాదు. పాపాత్ములు క్షమ గలవానిని జూచి మనమే గెలిచితిమని తలఁతురు. కోపమేలేక క్షమయే గలవాఁ డాఁడుదిగాఁడు-మగవాఁడు గాఁడు.

కం. కుట్టినచోఁ దే లందురు, కుట్టగదే యుండెనేని ♦ కుమ్మరపురువం
చెట్టును లక్ష్యముసేయరు, కట్టఁడిజను లిదియు జగము ♦ క్రమము కుమారా.

కట్టఁడిజనులు – కట్టు + ఇఁడి = కట్టుబాటు లేనివారు, బుద్ధిహీనులు.

తా. లోకమువిధ మెట్టిదనఁగా కుట్టినా తేలు తేలని భయపడి దూరదూర మునసే జనులుందురు. కుట్టకయేపోయెనా ఇది కుమ్మరపురువు అని చానిని లక్ష్యమే సేయరు. వుల్లలతోఁ బొడిచి బాధయుఁ బెట్టుదురు. ఇది బుద్ధిహీనులగు లోకుల లక్షణము.

కం. నాయెడఁగల సద్గుణతతు, లీయెడ దోషంబు లగుచు ♦ నేర్పడఁగదఁ జా
సీ యసురభూతచయములు, పాయక కను మిప్పు డెట్టి♦పాటులు పడునో. ౧౧౧౦

తా. నాయందుఁగల కళ్యాణగుణము లీసమయంబున వీరిచే దోషంబులుగా భావింపఁబడెనుగదా! కానిమ్ము. రాక్షసులు, భూతసమూహము లీక నాపౌరుషగుణ ముచే నెట్టిపాటులు పడునో చూచుచుండుము.

కం. కఱకఱ మని తొలిమలపై, గఱుకువెలుఁగు దోఁచి శీత♦కరు తేజంబుఁ
బిఱబిఱ హరించు గతి నే, బిఱుసున మృదుగుణములఁ దెచ్చి ♦ వెలిఁగెదఁ గనుమీ.

కటకువెలుగు = సూర్యుడు, బిఱుసున = బరుషగుణముచే, తొలిమలు = తూర్పుకొండ.

తా. తూరుపుకొండమీఁద నరుణుమను చుఱుకుగలకిరణములతో ఖర కరుఁడగుసూర్యుఁడుదయించి చంద్రునితేజస్సు హరించువిధమున నేనును బరుష గుణములను గలవాఁడనై మృదుగుణములను నణఁచి ప్రకాశించెదను. అప్పటికిఁ గాని వీరికి నాయందు భయభక్తులు పుట్టవు.

కం. రాక్షసపిశాచకోటుల, యక్షులగంధర్వతతుల ♦ నవనీజనులన్
వీక్షింపు మొక్కఁడేనియు, నీక్షణమున సుఖముగాఁగ ♦ నెనఁగెడి నేమో. ౧౧౧.౨

తా. రాక్షసులందును, పిశాచములందును, యక్షులందును, గంధర్వు లందును, భూమిజనులందును నొకఁడైన సుఖపడునేమో నీక్షణమున నా పరా క్రమముఁ జూపెదఁ జూడుము.

చ. హతమరుదర్క పావక మహాప్రభ మై మథితాద్రిశృంగ మై
గతిరహితగ్రహంబు నయి ♦ స్కన్నసితాకరబింబ మూఁచు శో
షితజలరాశిసంఘ మయి ♦ ఛిన్నలతాద్రుమగుల్మ మై జగ
త్తతి పొలియంగఁ జేసెద శితప్రదరప్రకరప్రభాళుల. ౧౧౧౩

హత = కొట్టఁబడిన (చెడిన), మరుత్ + అర్క + పావక + మహాప్రభ మై = వాయువు, సూర్యుఁడు, అగ్ని మహాతేజుఁడు, వీరియొక్కగొప్పకాంతిగలదై, మథితాద్రి శృంగ మై = పీకువఁబడినకొండశిఖరములుగలదై, గతిరహితగ్రహంబులయి = పోవు టకుమార్గములేని గ్రహములుగలదై, స్కన్నసితాకరబింబము = జాఱిపడిన చంద్ర బింబము, ఔచు = గలదై, శోషితజలరాశిసంఘమయి = ఎండినసముద్రముల గుంపులుగలిగి, ఛిన్న = ఛేదింపఁబడిన, లతా + ద్రుమ + గుల్మము = తీఁగలు, చెట్లు పొదలు, జగత్ + తతి = లోకములసమూహము, పొలియంగ = నాశమగునట్లు, శిత = పదునైన, ప్రదర = బాణములయొక్క, ప్రకర = సమూహములయొక్క, ప్రభాళుల = కాంతులసమూహములచే.

తా. లక్ష్మణా! వాఁడిగల నాబాణపరంపరల తేజస్సులచే వాయుసూర్యాగ్ని హోత్రులప్రభ చెడ, కొండలశిఖరములు విఱిగిపడ, గ్రహంబులు దోవలులేక తిరుగ లాడ, చంద్రబింబము జాఱిపడ, సముద్రము లన్నియు నెండిపోవ, చెట్లు తీఁగలు పొదలు తెగిపడ, లోకములు నాశమగునట్లు చేసెదను.

మ. అదిగో జూడు మదస్త్రబాణనిచయ ♦ వ్యాప్తంబు నాకాశము
బ్రిదులం జేసెద వ్యోమచారులను సంపీడింతు ముల్లోకముల్
సుదతిం జెక్కుచెమర్ప మండ విబుధుల్ ♦ చూపంగఁ దా రొల్లరే
విదితామోఘనుదీయవిక్రమ మిదే ♦ వీక్షింపు మా కేడ్చుచున్. ౧౧౧౪

ముల్ = నాయొక్క, అస్త్రనిచయ = అస్త్రసమూహములచే, వ్యాప్తంబు =

వ్యాపింపఁబడినదానిని, ప్రిదుల్ = వడునట్లు, వ్యోమచారులను = ఆకాశమున సంచరించుదేవతలను, చెక్కు చెమర్పికుండ=కొంచెమైనను బాధలేకుండునట్లు, విబుధుల్ = దేవతలు, ఒల్లకే = ఇష్టపడరని, విదిత = ప్రసిద్ధికెక్కిన, అమోఘము = వ్యర్థముకాని, మదీయవిక్రమము = నా పరాక్రమము, ఇదే = ఇట్టిది, వీక్షింతు గాక = చూచెదరుగాక.

తా. అదిగో నా యస్త్రములచే వ్యాపింపఁబడిన యాకాశమును దలయెత్తి చూడుము. విమానములమీఁదఁ దిరుగు దేవతలను నేలఁబడఁగొట్టెదను. మీఁదు లోకములు బాధపడఁజేసెదను. నాసీత కేబాధ లేకుండునట్లు మంచితనమునఁ దెచ్చి దేవతలు సమర్పించిరా సరి – లేదా ప్రసిద్ధమై వ్యర్థముపోని నా పరాక్రమమును నేడ్చుచుఁ జూతురుగాక.

సీ. అతలకుతలమునై ♦ హల్లకల్లోలమై, చెల్లాచెదరు నయి ♦ చెల్లచెదరు
పచ్చముపాడు నై ♦ పంచబంగాళమై, పాండవబీడు నై ♦ పగులువాఱి
ఘటీ పటాపంచ మై ♦ మామకీనాకర్ణ, పూర్ణబాణావళీ ♦ పూరితభువన
మిపు డమర్యాద మై ♦ యేర్పడఁగల దిదే, చూడుమీ లక్ష్మణ ♦ చొక్కి సోలి
ఆ. వ్రాలి తూలి వ్రేలి ♦ మూలి యీ దేవతల్, యుక్తరాక్షసాళు ♦ లదవదపడి
పటుతరాస్మదీయ♦బాణనికృత్తులై, వారు వీరె యోర్చు♦వారు నన్ను. ౧౧౧౫

అతలకుతలమునై = క్రిందిదిమీఁద బైదిక్రింద, అతలము = అధోలోకము లలో నొకటి. ఇది భూమికిఁ గ్రిందిలోకము. కుతలము = భూలోకము, అతలము భూలోకమునట్లు. హల్లకల్లోలము రూ. అల్లకల్లోలము = తాఱుమాఱు, చెల్లాచెదరు రూ. చెల్లచెదరు = మిక్కిలిచెదరు. పచ్చముపాడు=పాడు + పాడు=పచ్చము పాడు=మిక్కిలిపాడు, పంచబంగాళము = మిగులదూరము, పాండవబీడు = ఏభూమి యైనను తరాలనాఁటినుండి చిరకాలముగ దున్నఁబడకయుండునది పాండవబీడు అందురు. పాండవులనాఁటికాలమునుండి బీడని యర్థము. పటాపంచము = అగో చరము – కానరాకపోవుట. రూ. పటాపంచ. మామకీన = నాయొక్క, ఆకర్ణ పూర్ణ = చెవులవఱకు పూరింపఁబడిన, ఆకర్ణపూర్ణము – అవ్యయీభావసమాసము. ఆబాలగోపాలము ఇత్యాదులు. ఆ = వఱకు – బాణావళీ = బాణములపరుగులచే, పూర్ణ = నిండిన, భువనము = ప్రపంచము, అమర్యాదమై = కట్టుపాటుతెప్పినదై, మర్యాద = మేర, అదిలేనిది అమర్యాదము. చొక్కి = దేహము తెలియకపోయి, సోలి = నేలఁబడి, వ్రాలి = వంగఁబడి, తూలి = స్థానభ్రష్టమై, వ్రేలి = వ్రేలాడి, మూలి = చెడి, అదవదపడి=కలతపడి, పటుతర=మిగుల బలముగల, అస్మదీయ = నాయొక్క, బాణ = బాణములచే, నికృత్తులు = ఖండింపఁబడినవారు.

తా. నే నివు డాకర్ణాంతము లాగివిడిచిన బాణముల సమూహములచే ప్రపంచ కుతలకుతలమై యల్లకల్లోలమై చెల్లాచెదరై పచ్చముపాడై పంచబంగాళమై

శ్మమై పాండవబీడునై పగుళ్ళుపాఱి పటాపంచలై మర్యాదతప్పినది కాగలదు చూడుము. ఈ దేవతలు రాక్షసులు లోనగువారు చొక్కి సోలి వ్రాలి కూలి తూలి వ్రేలి మాలి నా బాణములచే ఖండితులగుదురు. నేను ధ్వంసము చేయఁబూనిన వీరా సహింపఁగలవారు ?

క. నాముద్దురాలి సీతను, సామంబునఁ దెచ్చి యీయఁ జాలక యున్నన్
సౌమిత్రీ! భువనత్రయి, యేమయి రూపఱునో చూడు మీ నాశక్తిన్. ౧౧౧౬

ముద్దు + ఆలు = ముద్దురాలు. కర్మధారయము. కావున రకారాగమము. సామంబున = పంచిమాటలచే, భువనత్రయి = మూఁడులోకములు, రూపఱునో = రూపము లేకపోవునో.

తా. నాకుఁ బ్రియురాలగు సీతను మంచితనమునఁ దెచ్చి దేవతలులోనగువారియ్యలేని, లక్ష్మణా ! యీ మూఁడులోకము లేవిధమునఁగా రూపములేక నాశమగునో నాశక్తి చూడుము.

చ. అని కటములఁ చలింప భయదాసమరోషకషాయితాక్షుఁడై
ధనుతరకార్ముకంబు వెరఁగొక్కగొని భీషణపన్నగోపమం
బనుపమతేజమైన వికటాశుగ మొండు గుణంబుఁ గూర్చి యి
ట్లను సనుజాతుఁగోడఁ బ్రళయాగ్నివిధంబునఁ దేజరిల్లుచున్. ౧౧౧౭

కటనములఁ = చెక్కిళ్ళు, భయద = భయమునుగలిగించు, అసమ = అసమానమైన, రోష = కోపముచే, కషాయిత = ఎఱ్ఱవాఱిన, అక్షుఁడై = కన్నులు గలవాఁడై, ధనుతర = మిగుల గొప్పదగు కార్ముకంబు = విల్లు, వెరఁగ = శీఘ్రముగా, కొక్కొని = చేత గ్రహించి, భీషణ = భయంకరమైన, పన్నగోపమంబు = పాము వంటిది, అనుపమతేజము = అసమానమైన కాంతిగలది, వికటాశుగము = చక్కని బాణమును, గుణంబున్ = అల్లెత్రాటియందు, ప్రలయాగ్నివిధంబునన్ = ప్రలయకాలమందు లోకము దహించుటకై ప్రజ్వరిల్లు నగ్ని దేవునివలె, తేజరిల్లుచున్ = ప్రకాశించుచు

అని చెక్కిళ్ళదరుచుండ భయంకరమైన కోపముచే నెఱ్ఱనైన నేత్రములు గలవాఁడై తన పెద్దవింటిని చేతఁ దీసికొని భయంకరమైన పాముఁవంటివై మిగులఁ దేజముగల చక్కని బాణము నల్లెత్రాటియందు సంధించి ప్రలయకాలాగ్ని వలె మండుచుఁ దమ్మునితో నిట్లనియె.

క. ఏవిధి జరయును మరణం, బేవిధిఁ గాలం బదృష్ట మే ట్లనివార్యం
బావిధిఁ గోపప్రాప్తిని, నేవిధి నప్రతిహతుండ నే సౌమిత్రీ. ౧౧౧౮

జర = ముసలితనము, మరణము = చావు, అదృష్టము = పూర్వజన్మమునఁ జేసిన కర్మముల ఫలము, అనివార్యంబు = నివారింపరానిది, కోపప్రాప్తిని = కోపము వచ్చినపుడు, అప్రతిహతుండన్ = ఎదిరించి చెఱుచువాఁడు లేనివాఁడను, అడ్డము

లేనివాఁడను. ఇది శ్రీరామచంద్రమూర్తిసంకల్పమునకు నడ్డములేదనియు, ఆయనను దిరస్కరింప నెట్టివారు చాలరనియుఁ దెలుపుచున్నది. 'సత్యకామస్సత్యసంకల్ప' యను శ్రుతి స్మరింపఁదగును. దీపకాలంకారము.

తా. ఎవరెన్ని విఘ్నములు చేసినను ముసలితనము, మరణము, కాలము, అదృష్టము వానివాని కాలమున నవి రాకతప్పినట్లు నాకును గోపమునచ్చినపుడు నేను జేయఁబూనినపనిని నివారించువాఁడు లేఁడు.

క. సల్లలితచరిత స్మితము, ఖ, మెల్లగ నర్పించిరేని ♦ మేలగుఁ గాదే
న్నుల్లల నుడికింతును జుమి,హల్లోహలముగ జగంబు ♦ లని రోషింపన్. ౧౧౧౯

సల్లలితచరిత = మిగులమనోహరమైన నడవడిగలది, స్మితముఖ = నవ్వుతోఁ గూడిన ముఖము గలది, అర్పించిరేని = తెచ్చియిచ్చిరేని, మేలగున్ = దేవతలు మొదలగువారికి శుభమగును. ఇట్లనుటచే నాయాశ్రమముపొంతకు మాయామృగము వచ్చినపుడు ఏనవ్వుముఖముతో సీతాదేవి నాకామృగమును బట్టి తెమ్మని కోరెనో-అటువంటి నవ్వుముఖముఁ గలదానినిగాఁ దెచ్చి యియ్యవలె ననిభావము. ఉల్లలనడికింతును - ఉల్లల = ఉడుకుటయందు ధ్వన్యనుకరణము. కుతకుతలాడింతును. హల్లోహలముగన్ = మజ్జనోన్మజ్జనముగ, మునుఁగుచుఁదేలుచుఁ దేలుచు మునుఁగుచు-ఈశబ్దమును ఓగిరాలజగన్నాథకవి తన సుమనోమనోభిరామంబునను అలసానిపెద్దనయుఁ బ్రయోగించియున్నారు. ఈశబ్దము నునికి లెస్సియక మనుచరిత్ర వ్యాఖ్యాతలు ప్రమాదపడినారు. సుమనోమనోరంజనము - ప్రథమోల్లాసము, "శ్రీనారాయణదేవ దివ్యపదరాజీవద్వయీ సంతత ధ్యానానూన సుధాపయోధిలహరీ హల్లోహలాత్మీయచేతోనాళీకుఁడన్నై తదంచితకథాస్తోమంబు లాసక్తి నాశుత్వా రంబుగ నాలకించుచు సమస్తాహోనిశల్ పుచ్చుదున్." ౯౭

నారాయణదేవుపయొక్క ధ్యానమునెడి సుధాసముద్రప్రవాహమందు మునుఁగుచుఁదేలుచున్న మనశ్చకర్మము కలవాఁడనై యన్ని వేలుంబగ్గు గడుపుచున్నాఁడను. హల్లోహలము = మగ్నోన్మగ్నము. 'పరిమళలహరీ హల్లోహలమద భరభర' అని మనుచరిత్ర. 'ప్రగల్భాంగనాకలనాదోదిత పాహిపాహి ముఖవాక్కల్లోలహల్లోహల', అని, ద॥ గంగాహల్లోహల వాగ్విలాస॥ పాం॥

తా. మనోజ్ఞమైన నడవడిగలదియు నవ్వుముఖముగలదియు నగు నాసీతను మృదుహార్దమునఁ దెచ్చియిచ్చిరా సురానురులు లోనగువారు బాగుపడుదురు. ఈయకపోయిరా కుతకుత యుడికించి యాపత్సముద్రమున ముంచి తేల్చెదను - అని కోపింపఁగా

— ♦ ౬౫-వ సర్గము లక్ష్మణుఁడు శ్రీరాముని శాంతునిఁ జేయుట. ♦ —

సీ. సీతాపహరణక ♦ ర్తృతుఁ దవ్యమానుని, సంవర్తకాగ్నియో ♦ జను జగంబు
న్నిర్దగ్ధముగఁ జేయ ♦ నిష్ఠురుం డగువాని, సజ్యకోదండంబు ♦ చాయఁ జూచు

చున్నవానిని వేడిఁగూర్పులూర్చెడువానిఁ, బ్రళయరుద్రునియట్లుఁవెలుఁగువాని
నెన్నఁడుఁ గోపించిఁ యెఱుఁగనివానిని, రాముఁ గన్గొని నుమిఁత్రాసుతుండు
ఆ. పెదవు లెండ ముఖము ఁ వెలవెలఁ బోవఁగ, నిట్టు లనియె భూతఁహితరతుండ
వెవుడు శాంతమతివి ఁ మృదువవు తగునయ్య,కోపమొ త్తినైజఁగుణము విడువ.

ఇట్లుచేసినను ప్రాజ్ఞులు నన్ను నిందింపరు, అనిభావము. 'ఈమొక్క రాముఁడు లోకమెల్ల దహియించిన యుక్తమ నాతఁడూడఁగ', అనికదా హనుమంతు నంతటి వాఁడు చెప్పెను. సుం. శ౬౩ ప. సీతాపహరణకర్శితుఁ = సీత యపహరింపఁ బడిన కారణముచే గృశించినవానిని, తప్యమానుని = తపించుచున్నవానిని, సీతాపహరణము తాపమునకుఁ గారణము. తాప మీ క్రోధమునకుఁ గారణము. ఇట్లనుటచే సీతను మరల గ్రహించుటకై తెచ్చుకొన్న కోపావేశమీకాని స్వభావ సిద్ధమైనది ద్వేషమువలన వచ్చినది కాదనియుఁ గార్యము నెఱవేఁటిన నుండునది కాదనియు భావము. సంవర్తకాగ్ని యోజను = ప్రలయకాలమందలి యగ్ని విధమున-సంవర్తఃప్రలయఃకల్పఃక్షయఃకల్పాంత 'ఇత్యపి' అమరకోశము.

నిర్దగ్ధుఁగఁ = పూర్తిగఁగాలినదిగ, సజ్య = ఎక్కుపెట్టఁబడిన, కోదండంబు= విల్లు, భూతహితరతుండవు = భూతములకు మేలుచేయుటయందే ప్రీతిగలవాఁడవు, శాంతమతివి = శాంతిగల మనస్సుగలవాఁడవు కోపములేనివాఁడవు, మృదువవు = కఠినత్వము లేనివాఁడవు మొత్తనివాఁడవు, నైజగుణము = సహజగుణము.

తా. సీతాదేవి యపహరింపఁబడిన కారణమునఁ గలిగిన దుఃఖముచేఁ జిక్కినవానిని, శోకముచేఁ దపించుచున్నవానిని, ప్రలయకాలాగ్నివలె లోకమును సమూలముగఁ గాల్చివేయఁ బరుమగుణము వహించినవానిని, ఎక్కుపెట్టిన వింటి చాయఁ జూచుచున్నవానిని, వేడినట్టూర్పులు విడుచుచున్నవానిని, సర్వప్రాణి సంహారముచేయ విజృంభించిన ప్రలయకాలరుద్రునివలె వెలుఁగుచున్నవానిని, శత్రుసంహారము నిమిత్తమైతప్ప నెన్నఁడుఁగోపించి యెఱుఁగనివానిని, రామచంద్రునిఁ జూచి లక్ష్మణుఁడు పెదవు లెండ ముఖము వెలవెలఁబోవ నిట్టులనియె. అన్నా ! నీవు సర్వదా జగమునకు మేలుచేయుటయందుఁ బ్రీతిగలవాఁడవే, కోపములేని వాఁడవే, మృదుస్వభావుఁడవే, ఇట్టి నీ వివుడు కోపము దెచ్చుకొని నీసహజగుణమును విడువవచ్చునా ? ఇది నీకు ధర్మమా ?

దీనివలనఁ దన్నే నమ్మియుండువారి కాపదగలిగినపుడు భగవంతుఁడు వారిని రక్షించుటయుం దెట్టివాఁడగునో తెలియనగు. ఇది యాశ్రితవాత్సల్యాతిశయ మును దెలుపును. ఇట్లుతే మయు మాశ్రితుల రక్షించుటయందు సర్వవిధప్రయత్న ములు చేయవలె ననినూచన.

ఉ. ఇందునియందు లక్ష్మి యయు, నఃహీనతరప్రభ సూర్యునందునుఁ
దందడియొర్పు ధాత్రిని, నఃదాగతియందు సదాగతిత్వ, మ

సక్కందగతిం దిరం బగుచు ♦ జా నగు; నిన్నియుఁ గీర్తిఁ బోడ సీ
యంద వసించు నిత్యముగ ♦ హావడి పెట్టఁగఁ జన్నె లోకముల్ ! ౧౧౩౧

ఇంద్రునియందు = చంద్రునియందు, లక్ష్మి = శోభ, లక్ష్మీస్సంపద్రమా శోభా' ॥ నానా ॥ ర ॥ చంద్రునికాంతి సౌమ్యమై ఆబాలగోపాలము ♦ సంతోషపఱిచి సుఖ మిచ్చునది. అమావాస్యయందు చంద్రకాంతి లేదుగదా యందు రేమో ? మనకులేదు. అ తియకాని చంద్రకాంతికి హానిలేదు. గ్రహణకాలమున మనకు నెండలేనికాలమున సూర్యకాంతి లేదనవచ్చునా ! అదియునుగాక సూర్యుని యందు నారాయణుఁ డున్నట్లు. చంద్రునియందు లక్ష్మీదేవి కలదు. సినీవాలీశబ్ద మిట్టియర్థమునే బోధించుచున్నది. అ ॥ అనఁగా విష్ణువు, స + అ = సా అనఁగా విష్ణువుతోఁగూడినది లక్ష్మి, ఆలక్ష్మి కలది కనుక సిని యనఁగాఁ జంద్రకళ, ఆ చంద్రకళ దీనియందు లేఁతదై యుండునుగాన సినీవాలి, పబల కభేదము అని గురుబాలప్రబోధిక, అహీనతరప్రభ = మిక్కిలిగొప్పదగుకాంతి, దండడియోర్పు = అధిక మైనయోర్పు, ధాత్రిని = భూమియందు, సదాగతియందు = వాయువునందు, సదా + గతిత్వము = ఎప్పుడుపోవుచుండుట, అసక్కందగతిక = జాతిపోనివిధముగ, తిరము = స్థిరము, జానగుఁ = మనోహరమగును, ఇన్నియు = చంద్రసూర్యాదులం దొక్కొక్క గుణమే యున్నది. నీయందో యివన్నియుఁ గీర్తిఁబోడ పసించును. హావడి = బాధ, ఉపద్రవము, చన్నే = చనునా, ఒకానొకచోఁ దద్ధర్మార్థకంబు లగు నుండు, చను, చేరు, గొనులు ప్రశ్నార్థ కైకారపరకంబులనుసరించు వాని కడయచ్చులకు లోపంబు విభాషగను, అగుచో నుండుడకారంబునకు వకారంబగు. చేరుగొను అనఁగా ననుప్రయుక్తమగు గొనుధాతు పని యర్థము. ఉండునే = ఉన్నే, గొనునే = గొన్నే, చనునే = చన్నే, ప్రౌ-వ్యా. క్రియ. ౭.

తా. చంద్రునియందు లక్ష్మి, సూర్యునియందు విశేషప్రభ, భూమియందు విశేషముగ నోర్పు, వాయువునందు సదా గమనించుట, కొంచెమైన స్థలనములేక స్థిరముగ నుండును వానియం దాయొక్కొక్కగుణమే యుండును. నీయం దవి యన్నియు పై పెచ్చు కీర్తిలో శాశ్వతముగఁ గాఁపురము చేయుచుండును. ఇట్టి నీవు లోకములను బాధింప న్యాయ్యమా ?

సీ. అపరాధ మెవ్వఁడో ♦ యాచరించిన నెల్ల,జగముల సమయింపఁ ♦ దగు నటన్న
యీభగ్నమైనతే ♦ రెవ్వనిదో యేల, యెవనిచే హత మయ్యె ♦ నెఱుకపడదు
తుఁ;సినగొఱిజలు ♦ దొరలినసేమి యై, నెత్తురుబొట్ల నీ ♦ నేల యొప్పె
సైన్యంబు పోరిన ♦ చందంబు లేదొంటి, కాని దురం బయి ♦ కానఁబడియెఁ
ఆ గాన నొక్కఁ డై ♦ జగంబుల నెల్లను, రూపుమాపఁ దగునె ♦ రూక్షవృత్తి
రాజులైనవారు ♦ రాజిల్ల వలదె మార్దవము శాంతి యుక్త ♦ దండ మొనరి.

ఎవ్వఁడో = ఊరుపేరు తెలియనివాఁడు, ఆచరించినన్ = చేసిన, భగ్న

మైన = విఱిగిన, హతము = విఱుగఁగొట్టఁబడినది, తునిసిన = విఱిగిన, గొఱతి జలు = గుఱ్ఱపుగిట్టలు, నేమి = బండికమ్మి, పరంబు = యుద్ధము.

తా. శాంతింపుము. ఓర్చుకొను మనెదవే – ఇంతసే పోర్చుకొనిన నవరైన నీస్థితియే మి గతియేమి–ఏల యేడ్చెదవు, సీత యిచ్చోటనున్నదని వలుకరించినవాఁ డొకఁడైన గలిగెనా ? ఎంతకాల మోర్చుకొనిన నింతయేకదా ఫలము. అందు వేమో ? అన్నయ్యా అట్లుకాదు. ఊరుపేరు తెలియనివాఁ డెవ్వఁడో యొక్కఁడు నేరముచేసిన వానిని గనిపెట్టు శక్తిలేక లోకమునంతయు నాశముచేయు న్యాయ్యమా ? ఇట్టిపని చేయుఁరాదని నీవే నాకు బోధించితివికదా. (యుద్ధ ౧౯౦౩ పద్యము). ఈ విఱిగిన తే రెవ్వనిదో యేల యెవనిచే విఱువఁబడెనో తెలియలేదు. ఇది మనము విచారించి తెలిసికొనవలసియున్నది. గుఱ్ఱపుగిట్టలు విఱిగినవి. చక్రముల కమ్ములు దొరలినవి. నెత్తురుబొట్లు నేలపడినవి. ఇవన్ని పరిశీలించి చూడఁగా నొకనికే యిన్నియుఁ దటస్థించినవిగాని యుద్ధమునందు రెండవవాఁ డెవఁడో తెలియదు. నీవలు పోరాడినవిధమును లేదు. ఒక్కఁడే తన రథమును దాను విఱుచుకొని తనసారథిని గుఱ్ఱములను జంపుకొనునా ? కావున నివియన్నియు నీవాలోచింపక యొకనినిమిత్తమై లోకమంతయు నాశముచేయఁదగునా ? రాజులగువారు మృదుత్వము శాంతి గలిగి యెప్పు డెవరి నెట్లు దండింపవచ్చునో యట్లుగదా దండింపవలెను ? ఇష్టమువచ్చినట్టు లెవరి ననిన వారినందఱఁ గఠినముగ దండింప వచ్చునా ?

కం. నీ వఖిలభూతములకుం, గేవలము శరణ్యుఁ డవ్వనుఁ ♦ గీర్తిత పరమం
బై వఱలు గతియుఁ గావున, నేవాఁడొకొ నీవిపత్తి ♦ కెలమిం గాంచున్. ౧౦-౭౩

తా. ఎవఁడో యొక్కఁ డపరాధముచేయఁగా లోకమంతయు దాని నామోదించెను గావున లోకమంతయు వధ్యమని నీవు తలఁచుట పొరపాటు. ఎట్లన:– తమ రక్షణముకోరు సర్వభూతములకుఁ శరణుచొరఁదగినవాఁడవు నీ వొక్కఁడవేకాని నీవుతప్ప వేఱొకఁడు లేఁడు. అట్టివారు పొందఁదగినదై యన్నిటికంటె శ్రేష్ఠమైన దని కీర్తింపఁబడిన పరమగతియు నీవుతప్ప వేఱులేదు. ఇట్లు ప్రాపకము ప్రాప్యమునై యుండు నీకు నాపదవచ్చిన నెవఁడు సంతోషించును ? సహాయము చేయుటకు సామర్థ్యములేక కొందఱు, తెలియక కొందఱు దురాత్ములుగాని బుద్ధిపూర్వకముగా నీకపరాధము చేయఁదలఁచినవా రుండరు. ఇందు శ్రీరామచంద్రమూర్తి సర్వ శరణ్యత్వము, సర్వప్రాప్యత్వము చెప్పఁబడెను.

తే. సురలు గంధర్వదానవుల్ ♦ గిరులు నగులు, నీకు విప్రియ మొనరింప ♦ నేరవయ్యా
ఋత్విజులు దీక్షితునివట్ల ♦ నెగ్గు దలఁపఁ, జాలనివిధాన యోజింపు ♦ శాంతమతిని. ౧౦-౭౪

తా. యజ్ఞమునందు ఋత్విజులు దీక్షగొని యజ్ఞముచేయువానికిఁ గీడు కోరినఁ దమకే నష్టికావున వానికీడు కోరరు. మేలే కోరుదురు. అట్టులే దేవతలు

గంధర్వులు దానవులు కొండలు నదులు సీకు దుఃఖమును గలిగింపవు. నిబ్బరించు కొని యాలోచింపుము.

ఉ. కేల శరాసనంబుఁ గొని ♦ క్రేవల నే నడతేరఁగాఁ దప
శ్శీలుర బాసట్ నెమకు ♦ సీతను బర్వతకాననంబులట్
శైలగుహాంతరంగిణుల ♦ సారసకైరవ వాటికాళులం
బాలిమి దేవతాదిభువ♦ నంబుల నెంతయు జాగరూకతన్. ౧౧.౭౫

కేలన్ = చేతియందు, శరాసనంబు = విల్లు, క్రేవల = ప్రక్కల, నడతేరఁగా = నడచిరాఁగా, తపశ్శీలుర బాసటన్ = తపస్సు నేసికొనువారి సాహాయ్యముచే, నెమకుము = వెదకుము, శైలగుహాంతరంగిణులన్ = కొండ గుహలందు, నదులందు, సారస + కైరవ + వాటికాళులన్ = కమలములు, కలువలు నుండు ప్రదేశములందు, తాలిమిన్ = ఓర్పు గలిగి, దేవతాదిభువనంబులన్ = దేవతలు మొదలగువా రుండుచోటులందు, జాగరూకతన్ = హెచ్చరికతో.

తా॥ చేత విల్లుపట్టుకొని నేను ప్రక్కల నడచిరాఁగా తపస్సుల సాహాయ్యముతో సీతను బర్వతములందు నడవులందు గుహలయందు నదీతీరములయందు కమలములు, కలువలు నుండు కొలంకుల తీరములందు దేవతాదులుండు స్థలములందు నోర్పుతో హెచ్చరికతో వెదకుము. ఇచ్చటఁ దపస్సుల సహాయముతో వెదకుము అనుమాట యెంతయుఁ దగియున్నది. వీరికిఁ దెలియని ప్రదేశములు వారికిఁ దెలిసి యుండుటకాక యోగదృష్టిచే సీత యెందుండునది వాకు చెప్పఁగలరు. ఋష్యశృంగ ముని సాహాయ్య మేల పీరు గోరలేదో – ఇద్దఱు మగవారుండి యొక యాడుదాని రక్షింపలేకపోయితిరా యని నవ్వుదురనియో – నీ యాఁడుదానినే రక్షించుకొనలేక, హరించినవానిని శిక్షింపలేనివాఁడవు మమ్మేమి రక్షింపఁగలవని యందురనియో వారి సాహాయ్య మపేక్షింపలేదు. అదియునుగాక యుగస్త్యాశ్రమము పోవువఱకు ఋష్యాశ్రమములు లేవు. రాక్షసుల తలవాకిట నెవరుందురు?

కం. అప్పటికి మంచితనమున, నప్పింపరయేని శీత ♦ నమరులు మీఁదం
దప్పక కాలోచిత మగు, నప్పనిఁ గావింప న్యాయ ♦ మగుఁబో సీకున్. ౧౧.౭౬

తా. మనము చేయవలసిన కార్యమంతయుఁ జేసి యప్పటికి మంచితనమున దేవతలు సీతను సమర్పింపకపోయిన పక్షమున నప్పటికి నుచితమగు పని యప్పుడు సీపు చేయుట న్యాయముగా నుండును. నింద సీయం దుండదు.

మానిని. సామముచేతను శీలముచేతను ♦ సాధుమతీ! వినయాదులచే
భూమితనూభవ చేపడకున్నను♦ భూవరనందన! యాపయిను
క్రామకఠోర సుసాధనసన్నిభ ♦ రాజతపుంఖశరౌఘములన్
సీమదివచ్చినచొప్పున లోకము♦ సీఱుగఁ జేయుము యుక్తమగున్. ౧౧.౭౭

చేపడక = లభింపక, క్రామ = ఇంద్రునియొక్క, కఠోర సుసాధన =

కఠినమైన మంచియాయుధమగు వజ్రముతో, సన్నిభ = సమానమైన, రాజతపుంఖ= బంగారు పిడులుగల, శరౌఘములన్ = బాణసమూహములచే, నీఱుగన్ = భస్మ ముగా, యుక్తమగున్ = న్యాయ్యమగును.

తా. మంచిమాటలచేత, మంచి నడపడిచేత, వినయము మొదలగువానిచేత సీతాదేవి లభింపకపోయెనా, సాధుమనస్సుగల రాజనందనా యీ మీఁద వజ్రముల వంటి కఠోరములై బంగారుపింజలుగల బాణములచే నీ యిష్టప్రకారము లోకమును భస్ముచేయుము. తగిన కార్యముగ నుండును. ఈ విషయమున హానుమంతుని వాక్యములు చూడుడు.

"కం. మేలో త్రిభువనరాజ్యము। మేలో జానకియటన్న మేదినిసుతకున్ ।
దైలోక్యరాజ్యమెల్లను। జాలదుపో యొక్కకళకు సరిపోలంగన్॥" సుందర ౪౩౪.
వా స్తవమింతయేకదా. "విష్టభ్యాహ మిదంకృత్స్న మేకాంశేన స్థితో జగత్." భ. గీ. ౧౦-౪౨. ఛందస్సు—మానిసికి నేడు భగణములు, గురువు. ౧౩ వ యింట యతి.

౬౬-వ సర్గము.

కం. అని పాదంబుల వ్రాలుచు, వినయంబున మతియు ననియె ♦ విపులతపమునన్
ఘనసత్కర్మములను నిను। గనె జనకుఁడు సుధను సురలు ♦ గాంచిన భంగిన్.

విపులతపమునన్ =విస్తారమైన తపస్సుచేత, ఘనసత్కర్మములను = గొప్ప పుణ్యకార్యములచేతను, సుధను = అమృతమును.

తా. ఈ ప్రకారము చెప్పి యాయన పదములపైఁబడి నమస్కరించి వినయ మున మతియు నిట్లనియె. అన్నా! పూర్వజన్మంబునందే కాక యీ జన్మమందును విస్తారముగఁ దపస్సుచేసి యెన్నియో యశ్వమేధయాగాదులు గొప్ప పుణ్యకార్య ములు చేసి మనతండ్రి యతిప్రయాసమున దేవత లమృతమును బడసినట్లు నిన్ను బడసెను.

శ్రీరామచంద్రమూర్తిని అమృతమునకుఁ బోల్చుటచే నీ యర్థములు స్ఫురించెడిని. అమృతమువలన నమృతమున కేలాభము లేదు. దాని ననుభవించిన దేవతలకే లాభము. అట్టులే నీవు దేవతలకు లోకులకు భోగ్యుఁడవై వారికి మేలు చేయ జనించినవాఁడవు. ఇట్లు లోకము నుద్ధరింపఁబుట్టిన నీవు లోకమును నాశనము చేయుట అమృతము చంపుటవలె స్వభావవిరుద్ధకార్యము. ఈ యర్థమునే సీతయుఁ జెప్పెను. అమృతమునకై ముప్పదిమూఁడుకోట్ల దేవతలు చేసిన కష్టమును నీకై దశరథుఁడొక్కఁడే చేసెను. అమృత మెట్లు రాక్షసవినాశకారణ మాయెనో యట్లు నీవును రాక్షసులవినాశము చేయవలసియున్నది. కావున దేవతలమీఁద మనుష్యుల మీఁద నితర భూతకోటిమీఁద గోవము మానుము. అమృతమువలె నీవు సదా నిర్మ లుఁడవుకదా. కళ్మలభావము తగదు.

కం. వరకేవలయుష్మద్గుణ, పరవశుఁడై తండ్రి నిన్నుఁ ♦ బాయుటచేతన్
సురలోక మరిగె ననుచున్, భరతుఁడు మనమెల్ల విపఁగఁ♦బలికెను గాదే.

వరకేవలయుష్మద్గుణపరవశుఁడై = శ్రేష్ఠములై నీయందుఁదప్ప నితరుల యందు లేనివగు నీ కళ్యాణగుణములకుఁ బరవశుఁడై తండ్రి నిన్నుఁ నెడఁబాసిన కారణమున మరణించె నని యందఱు వినఁగా భరతుఁడు చెప్పెనుగదా. అట్టి కళ్యాణగుణములను వడలి యిట్టి హేయగుణమును జేపట్టి లోకమున కపద్రవము గలిగించితివేని నతండు నీ విషయమై యేమి తలంచును? రాముఁడు సౌమ్యుఁడు, సాధువు, జితేంద్రియుఁడు, శాంతుఁడు ననుకొంటినే, యింతటి క్రూరుఁడాయని తలఁపఁడా? నీవు చేయఁబూనిన లోకోపద్రవము తండ్రికిని జేసినవాఁడవేకదా యగుదువు? తన నాశమునకా నిన్నుఁ దండ్రి కనెను.

కం. కాకుత్స్థవర్య! నీ వే, శోకము సహియింపలేక ♦ క్రుక్కెద వేనిన్
లోకమున నల్పసత్త్వులు, ప్రాకృతులా సైఁచువారు ♦ పటుసహనంబుల్? ౧౧3౦

కకుత్స్థునివంశమునఁ బుట్టినవారిలో శ్రేష్ఠుఁడవైన నీవు, మహాశుద్ధసత్త్వము గల నీవు, అప్రాకృతుఁడవగు నీవు, కకుత్స్థునివలె దేవతల లోకుల రక్షింపవలసిన నీవు శోకమును సహింపలేక పరితపించెదవేని యిక లోకమునందు కొంచెము సత్త్వగుణముగలవారు కావుననే దుర్బలులు, ప్రకృతిబద్ధులగుటచేతనే యవశులు, నీచులు నగువారు దుఃఖములను సహింపఁగలరా? అట్టివారియందే శోకమును సహించినవారు కానవచ్చుచుండ నీవు శోకవశుఁడ వగుట శోచనీయము.

కం. వలవంత నీవె జగములఁ, బొలియింపఁగఁ జూచె దేని ♦ భూప్రజల కెవం
డలవడును గావ దిక్కై, వెలుగే చే న్మేయఁగాచు♦వెర వెయ్యదియో. ౧౧3౧

వలవంతన్ = వ్యసనముచే, నీవే = సర్వరక్షకుఁడవైన నీవే - పొలయింపన్ = సంహరింప, అలవడును = లభించును, దిక్కై = రక్షకుఁడై, వెలుగు = కంచె - పైరును పశువులు మేయకుండునట్లు నాటినకంప. చేను = చేనియందలి పైరు, వెరవు = ఉపాయము.

యయాతిమహారాజు బహువిధపుణ్యకార్యములు తపస్సులు చేసి కొంత కాలము బ్రహ్మాదిలోకంబులందును సుఖమనుభవించి యింద్రునియొద్దకుఁ బోయెను. అప్పు డింద్రుఁడు నీవేమి తపస్సులుచేసి యింతటివదవి నొందితివనెను. ఆ యయాతి "కం. సుర దైత్య యక్ష రాక్షస! నరఖేచర సిద్ధ మునిగ,ణ ప్రవరుల భా।సురతపములు నాదగు దు! ష్కరఘోరతపంబు సవతు గా పమరేంద్రా'॥ అని యాత్మశ్లాఘ చేసికొని మహర్షులనవమానించి వలుకుటచే నీవు గర్వివి - గర్వముగలవారి పూర్వపుణ్యములు నశించును కావున నీవు మరల భూలోకమునకుఁ బొమ్మని పంపెను. సాధుసాంగత్యముచే నా దోషముఁ బోఁగొట్టుకొని మరల స్వర్గమునకుఁ బోయెను. యాదవపాండవులకు మూలపురుషుఁ డీ యయాతియే.

తా. జగములను బుట్టించుభారము బ్రహ్మది, సంహరించుభారము రుద్రుని దైనట్లు రక్షించుభారము నీయందుఁగల నీపు నీ ధర్మమును వదలి జనుల సంహరింపఁబూనెదవేని భూప్రజలకు రక్షకుఁ డెవఁడు దొరకును? పైరును రక్షించుటకై వేయఁబడిన కంచెయే పైరును మేయఁబూనిన నిఁక దాని రక్షించు నుపాయ మేది కలదు.

సీ. నహుషనూతి యయాతి♦నాకంబునొందియు, నవివేకియయి దుఃఖ♦మందలేదె
మనపురోధవసిష్ఠ♦ముని సుతశతమును, గన నొక్కఁ-పరి వారు♦చనరె దివికి
భువనవందిత సర్వ♦భూతధాత్రి ధరిత్రి, గడగడ లాడదే ♦ వడఁకు గదుర
భువనచక్షుస్సులుఁ♦బూజ్యులు సూర్యజైవాతృకుల్ గ్రహముల♦వాతఁ బడరె

తే. యెంతటిమహాత్ముఁడైన సు♦ఖేందులైన, దైవసంకల్పమును దారు ♦ దాఁటఁగలరె
కష్ట మెఱుఁగక కాలఁబు♦గడిపినారె, ప్రాణు♦కు మేలు కీడు స్వ♦భావ మధిప.

నహుషనూతి = నహుషుని కుమారుఁడు యయాతి, నాకంబు = స్వర్గ ము, కము అనఁగా సుఖము. అదిగానిది అకము. అనఁగా దుఃఖము న + అకము = అట్టిదుఃఖము దేనియందు లేదో యది నాకము.-నఞ్ "నలోపోనఞ్ కతస్మాన్నుడచి"-పాణిని ౬-౩-౬౬, ౬-3-23-౭౪ ప్రకారము నకారమునకు ఉచ్చ పరమైనపుడు నకారము అఁగా మాఁఅవలయును. న + ఉచితము = అనుచితము. వీని కపవాదములు నాకము, నాసత్యులు, నారాయణుఁడు, (న + అరాయణుఁడు), అవివేకి = వివేకము లేనివాఁడు. ఇచ్చట ఞ్ హల్లు పరమగుటచే అకారముగ మాఁతెను. పురోధ = పురోహితుఁడు, ఒక్కఁపరి = ఒక్కసారిగ - ఏకకాలమున. కొందఱు వసిష్ఠుఁ డొక్కఁడేకాఁడనియు, సూర్యవంశపురాజుల పురోహితులకెల్ల గౌరవార్థము వసిష్ఠనామధేయము కలదనియు నందురు. ఇది వారి వాదమును ఖండించుచున్నది. వసిష్ఠుని కుమారులనందఱి నేకకాలమున నాశముచేసినవాఁడు విశ్వామిత్రుఁడు. ఆ వసిష్ఠుఁడే మన పురోహితుఁడగు వసిష్ఠుఁడనుటచే నిరువురు భిన్నులుగారనుట నిర్వివాదము. కావున నొక్కొక్కరాజున కొక్కొక్కపురోహితుఁ డుండెననియు నాయన వసిష్ఠుఁడను బిరుదముచేఁ బిలువఁబడుచుండె ననుటయు నిరాకరము. భువనవందిత = విష్ణుపత్నియగుటచే లోకములవారిచే నమస్కరింపఁబడినది, సర్వభూతధాత్రి = సమస్తభూతములను ధరించునది, ధరిత్రి = భూదేవి, భువనచక్షుస్సులు = లోకములకుఁ గన్నులగువారు. వారికాంతి లేకున్న కన్నులు వ్యర్థములు, పూజ్యులు = లోకులచేఁ బూజింపఁబడువారు, సూర్యజైవాతృకులు = సూర్యచంద్రులు, గ్రహములవాత = రాహుకేతువుల నోట. 'ఆదిత్యాజ్జాయతే వృష్టి స్తతోన్న మభిజాయతే', యని సూర్యునివలన వర్షము, వర్షమువలన నన్నము గలుగును. కావున సూర్యుఁడు పూజ్యుఁడు. ఓషధులకెల్ల చంద్రుఁ డధిపతి, రక్షకుఁడు. కావున లోకపూజ్యుఁడు.

తా॥ లోకమునందు నే నొక్కడనే దుఃఖ మనుభవించుచున్నాను. నా కున్నంతదుఃఖ మెవరికి లేదనుకొనకుము. ఇంద్రుఁడుగా నుండిన నహుషుని కుమా రుఁడు స్వర్గమునకుఁ బోయియు నవివేకముచే నహంకార కారణమున మరల భూమి పైఁ బడలేదా? మన పురోహితుఁ డగు వసిష్ఠుని పుత్రులు నూర్గు రేక కాలంబున నశింపలేదా? సమస్త భూతములను సర్వదా మోచియుండు భూదేవి యొక్కొక్క సారి గడగడలాడదా? లోకములకు కన్నులవంటివారగు సూర్యచంద్రులు రాహు కేతు గ్రహములవాతఁ బడరా? ఎంతమహాత్ములైనను దేవతాశ్రేష్ఠులైనను దైవ సంకల్పమును దాఁటగలవా రున్నారా? ఎవరైనను గష్ట మొఱుఁగక కాలము సుఖము గానే కడపినారా? లేదుగదా. కావున ప్రాణులకు మేలుకీళ్ళు స్వభావముగవచ్చును, పోవును. దైవసంకల్పము దాఁటరా దనుటచే రాముఁడు వీఱు దైవము వీఱని తలఁప రాదు. ఇదంతయు నీవు ముందు సంకల్పించి యవధరించినవాఁడవేఁదా! ఇప్పుడేల విచారపడెదవు? అని భావము.

కం. హృత మైనను మృత మైనను, క్షితినయ తదర్థ మిూవు ♦ చిత్తం బగలన్
వెత నొంద వలదు పామరు, గతి శోకము కార్యలాభ ♦ కరమే చెపుమా.

హృతమైనను = అపహరింపఁబడినను, మృతమైనను=చచ్చినను, తదర్థము = అమి నిమిత్తము, అగలన్=పగులునట్లు.

తా. సీతాదేవి రాక్షసులచే నపహరింపఁబడినను, చచ్చినను ఆ నిమిత్త ముగా నీవు గుండెలుపగుల నేడ్వవలదు. అది జ్ఞానములేనివాఁడు చేయు కార్యము. ఏడ్చుటవలన రాఁగల లాభమేమి? నీ విల్లేడ్చుచుండిన సీతాదేవి వచ్చునా? ఏడ్చుట వలన దేహము మనస్సు చెడుట లాభమేకాని మఱియేమి లాభములేదు. జ్ఞానము కలవాఁడు దేనికిని దుఃఖింపఁడు.

కం. నినుబోఁటి సత్యదర్శను, లనయము దుస్సహతరార్తు ♦ లంటిన యేనిన్
మనమున నేనియు పగ గొన, రనఘు యనిర్విణ్ణదర్శ ♦ నాధ్యులు గావన్. ౧౮కిర

నినుబోఁటి = నీవంటి, సత్యదర్శనులు = యథార్థము తెలిసినవారు, అన యము = ఎల్లప్పుడు - ఏకాలమందైనను, దుస్సహతర + ఆర్తులు = కొంచెమైనను సహింపరాని వ్యసనములు, మనమునఁనేనియున్ = మనస్సునందైనను, మనస్సునందే లేశపుఁ వెలువల నెల్లు కానవచ్చును? అనఘు = దోషరహితుఁడా, అనిర్విణ్ణదర్శ నాధ్యులు = విషాదములేని యంతఃకరణముచే సంపన్నులు.

తా. అనఘా! జీవకోటుల యథార్థస్థితి యనఁగా జననమరణములు, సుఖదుఃఖ ములు, శోకసంతోషములు, సంయోగ వియోగములు లోనైనవి నిత్యములు గావు, వచ్చుట, పోవుట వాని స్వభావగుణములు. కావున వానికి పరితాపపడరాదని తెలి సినవారు సహింపరాని యెంతటి వ్యసనము కలిగినను వెలువల రోదనము మొదలయి నవి చేయమి యటుండ మనస్సునందైనను నిట్టి వ్యసనము వచ్చెనేయని తలఁపరు,

క. వరమతి నాలోచింపుము, సరి యగునే నీకు నిట్లు ♦ సంతాపింపన్
గురుబుద్ధి శుభాశుభములు, పరికింతురు నైజమేధ♦బలమున విబుధుల్. ౧౬౩౫

వరమతి = గొప్ప మనస్సుతో నాలోచింపుము, నైజమేధ = స్వభావసిద్ధమైన బుద్ధియొక్క, విబుధుల్ = జ్ఞానము గలవారు, పండితులు.

తా. నీచమైన హృదయదౌర్బల్యము వదలి గొప్పమనస్సుచేసి యీ ప్రకారము వ్యసనపడఁ నీకు దగునేమో యాలోచింపుము. జ్ఞానముగలవారు స్వభావసిద్ధమైన బుద్ధిబలముచే మేలుగీళ్ళను బరీక్షింతురు.

క. కనరాని దోషగుణతతు, లను గలిగి యనిశ్చితపు ఫ♦లంబును నౌ క
ర్మనిచయముల నొనరింపక, మనుజుం డిటు సౌఖ్యదుఃఖ♦మగ్నుం డగునే.

ఆ మేలుగీళ్ళు పూర్వజన్మంబులందు మనముచేసిన పుణ్యపాపములని చెప్పుచున్నాఁడు.

కనరానిదోషగుణతతులను = ప్రత్యక్షముగాఁ గనబడక శాస్త్రము చేతనే తెలిసికొనదగిన సుఖదుఃఖము లనెడి గుణదోషములఁను, అనిశ్చితపు ఫలంబును = ఇట్టికర్మమున కిట్టిఫల మనిప్రత్యక్షముచే నిశ్చయింప సాధ్యముకానిదియగు, కర్మనిచయములన్ = పుణ్యపాప కర్మములఁను, ఒనరింపక = చేయక, సౌఖ్యదుఃఖమగ్నుండగునే = సుఖదుఃఖములందు మునుఁగునా ?

తా. పూర్వముచేసిన పుణ్యపాపకర్మముల గుణములుగాని దోషములుగాని మన మిప్పుడు ప్రత్యక్షముగాఁ జూడఁజాలము. మన మీకర్మము చేసితిమి, మన కీఫలము కలుగునని నిశ్చయముగాఁ జెప్పుటకును సాధ్యపడదు. ఈ కర్మము నీవిధముగఁ జేయుటచే నీఫల మిప్పు డనుభవించుచున్నా మని కర్మముచేసిన విధము చెప్పుటకును సాధ్యపడదు. కాని, కారణములేక కార్య మెన్నఁడును గలుగదు. ఫలమును మన మిప్పు డనుభవించుచున్నాము. కావున దీనికిఁ గారణమైన కర్మమును దేనినో చేసితి మని చెప్పవచ్చును. అట్టి కర్మము చేయుటచేతనే యిప్పు డీ ఫలము గలిగినదనియుఁ చెప్పవచ్చును. మనకుఁ గారణము తెలిసిననుఁ దెలియకున్నను ననుభవము తప్పదు. కావున సుఖ మనుభవమునకు వచ్చినపుడు మన మేదో పుణ్యము చేయుటచేగదా మన కీ సుఖము గలిగెను, గనుక మనము పుణ్యమే చేయుదము, అనియు, దుఃఖ మనుభవించునపుడు మనము పూర్వమున నేదోపాపము చేయుటచేఁ గదా మన కీ దుఃఖము ప్రాప్తించెను. మన మింకఁ బాపము చేయరాదనియుఁ దెలిసికొని, మనము చేసిన కర్మముఫలము మన మనుభవింపకతీఱదని మనస్సు దృఢపఱచికొని సంతోషమునకుఁ బొంగక, వ్యసనమునకుఁ గ్రుంగక యుండవలెను.

క. ఈవిధమున రామా ! ము, న్నీ వే బోధించినాఁడ ♦ వీ విపుడు వగఁ
బోవడి పడియెదవేనియు, దేవగురుం డైన నీకుఁ ♦ దెలుపం గలఁడే. ౧౬౩౬

తా. ఈ విధముగ రామచంద్రా ! నీవే నాకుఁ బూర్వము బోధించితివి.

ఇప్పుడు నీవే వ్యసనముచే బాధపడుచున్నావు. నీవు తెలిసినవాఁడ వనుకొందునా? తెలియనివాఁడ వనుకొందునా? తెలిసియుఁదెలియనొల్లని నీకుఁదెలుప దేవతల గురు వగు బృహస్పతియుఁ సమర్థుఁడుగాఁడు. ఇంక నేనెంతవాఁడను?

కం. "మఱిచినఁ దలఁపింపఁగను। నెఱుఁగనినాఁ డెల్లపాట్ల నెఱిఁగింపనగున్। ఎఱిఁగి మఱి యెఱుఁగనొల్లని, కఱటిం దెలుపంగఁ గమలగర్భుని వశమే।" భార. "తెలిసియుఁ దెలియని నరుఁ దెల్ప బ్రహ్మాదేవుని వశమే" ॥ భర్తృహరి.

కం. నీ నిశ్చలమతి సురలకు, నేనియు దుర్లభము వగవు ♦ నెఱ్ఱన యుష్మత్ జ్ఞానము ప్రసుప్తమైనను, మానక బోధింపవలసె ♦ మఱియుప దీఱన్. ౧౧౩౮

తా. రామచంద్రా! నీవు మూర్ఖుఁడవు గావు. కార్యాకార్య ధర్మాధర్మ విషయమునఁ నీకుఁ గల స్థిరజ్ఞానము దేవతలకును లేదు. అయినను దుఃఖాతిశయ ముచే నీజ్ఞానము నివురుగప్పిన నిప్పువలె నిద్రబోవుచున్నది. కాఁబట్టి నీమఱపు పోవ బోధింపవలసివచ్చెనుగాని నీకుఁ దెలియనిది నేను గ్రొత్తగాఁ జెప్పరాలేదు.

కం. నో రెఱుఁగని నరులను నప,కారులు గానట్టి సురలఁ ♦ గారింపకు నీ శౌరతఁ దలంపు భవదప,కారిం గని పట్టి దండ్యుఁగా జేయు మనఘ. ౧౧౩౯

నో రెఱుఁగని = చెప్పుకొనుటకుఁ జేతఁగాని, అపకారకారులు=కీడు చేసినవారు, కారింపకు = బాధింపకుము, శౌరతఁ = శౌర్యమును, భవదపకారిఁ = నీకు నప కారముఁ జేసినవానిని, దండ్యుఁగా = శిక్షకుఁ బాత్రునిగా.

తా. రామచంద్రా! మనుష్యులను జూతమా వారు నీయొద్దకువచ్చి మాపై నీకేల కోపము? మేమేమి చేసితిమి పాపము? నీకుఁ గీడుకోరువారము కామే యని యామాత్రము చెప్పుటకుఁ దెలియనివారు. దేవతలందమా నీవలన భాగువడఁగోరు వారు. కావున నీ కపరాధము చేసినవారుగారు. కావున వారి నేలఁ బాధింపఁ దలఁచెదవు. వ్యర్థకోపమువలన వ్యర్థశోకమువలన నేకార్యము కాఁజాలదు. మన కపకారముచేసినవాఁ డెవఁడు అని వానిని గనిపెట్టి నీవు శూరుఁడవు కావున వానిని దండింపుము. దానివలన నీకు సీత మరల లభించును, కీర్తియుఁ గలుగును. 'ఉద్యోగినం పురుషసింహ ముపైతిలక్ష్మీ' యన్నటు లుద్యోగవంతునిఁగదా సర్వశ్రేయస్సులు వరించును. బంధువియోగముచే దుఃఖించువారికి వారిహితు లిట్లు బోధింపవలయు నని సూచన.

{ ౬౭-వ సర్గము. రాముఁడు లక్ష్మణు వాక్యంబుల శాంతుఁడై సీతను వెదకుట. }

శా. సారంబైనసుభాషితార్థముల నా♦సౌమిత్రి యున్నంతనే సారగ్రాహి తదగ్రజుఁడును మహా♦సారంబు గైకొంచుఁ గో పారంభం బుపసంహరించి ధను ♦ వాధారంబుగా నిల్చి వ శ్యా! రామం గన నెందుఁ బోద మెది సే♦యంబోలు భావింపుమా. ౧౧౪౦

సారంబు = శ్రేష్ఠము, సుభాషిత + అర్థములన్ = యుక్తియుక్తముగా శాస్త్ర సమ్మతముగా జెప్పిన మంచిమాటల యర్థమును, తదగ్రజుండును = ఆయనకు జ్యేష్ఠుడు, సారగ్రాహి = సారమును గ్రహించువాడుకావున తాను పెద్దవాడయ్యు చిన్నవాడైన లక్ష్మణుని వాక్యములను వినెను. మహాసారంబు = విశేషసారాంశమును, 'యుక్తియుక్తంవచోగ్రాహ్యం, బాలాదపి సుభాషిత'మ్మను నీతివాక్యముప్రకారము - ఉపసంహరించి=లెక్కించి, ధనువాధారంబుగా = విల్లూతగా, పతి = నాయనా, రామ = స్త్రీని, సీతను.

తా. శ్రేష్ఠమైన మంచి నీతివాక్యముల యర్థమును చిన్నవాడైనను లక్ష్మణుడు చెప్పగా విని, పెద్దవాడగు రామచంద్రమూర్తి దానియందలి సారము గ్రహించి, కోపముచే జేయఁదలఁచిన పనిని వదలి, విల్లాధారముగా నిలఁబడి, నాయనా! సీతను విడుటకు నేమి చేయవచ్చు, నెందుఁ బోదము చెప్పుము.

'యుక్తియుక్తం వచోగ్రాహ్యం, బాలాదపి సుభాషితమ్' యుక్తియుక్తమైన వాక్యము బాలుఁడు చెప్పినను గ్రహింపవలయునను నీతిని బోధించుచున్నది. ప్రమాద మెవరికైనఁ గలుగునని యు, నట్టిచోటఁ బెద్దవారికైనను బిల్లవాఁడు హిత ముపదేశింపవలయునని యు, బెద్దవారు బాలుఁడు చెప్పినది యుక్తియుక్తమగునా కాదా యని యాలోచించి యుక్తియుక్తముగ నుండిన గ్రహింపవలయు ననియు, 'బాలుఁడవు నీవా నాకుఁ జెప్పువాఁడ' వని యనరాదనియు బోధ.

ఉ. దీనత రాముఁ డిట్లనిన ♦ ధీరుఁడు లక్ష్మణుఁ డన్న ! యీజన
స్థాన మనేకభూరిమృగ♦సంకులకందరశైలదుర్గసం
తానము కిన్నరాళిభవ♦నప్రచయాన్విత ముగ్ర రాక్షసా
ధీనము భూరిభూరుహత♦తిప్రవికీర్ణము గానఁ గోమలిక. ౧౧౨౧

అనేక = పెక్కులగు, భూరి=గొప్పవగు, మృగ=జంతువులచే, సంకుల = నిండిన, కందర = గుహలుగల, శైల = కొండలయు, దుర్గ = చొరరానిప్రదేశములు, సంతానము = సమూహములుకలది, కిన్నర + ఆళి = కిన్నరుల సమూహముల యొక్క, భవనప్రచయ = ఇండ్లగుంపులచే, అన్వితము = కూడినది, ఉగ్రరాక్షసాధీనము = భయంకరులగు రాక్షసుల యధీనమందుండునది, భూరి = గొప్పనగు, భూరుహ = చెట్లయొక్క, తతి = సమూహముచే, ప్రవికీర్ణము=మిక్కిలి వ్యాపించి యుండునది.

తా. శోకితవుఁడై రామచంద్రమూర్తి యిట్లనుగఁగా లక్ష్మణుఁ డిట్లనియె. ఈ జనస్థానము పెక్కులు గొప్పవగు మృగములచే నిండిన గుహలుగల కొండలు చొరరాని మార్గములు గలది. కిన్నరుల యిండ్లచేఁ గూడియుండునది. భయంకర రాక్షసుల యధీనమందుండునది. పెద్దచెట్లచే వ్యాపించియుండునది. కావున రాక్షసులు సీతను దెచ్చి యిందే యెందో యుంచియుండవచ్చును.

కం. ఇండే రోయఁగఁ దగు నీ, చందంబునవాఁడు బుద్ధిసంపన్నుఁ డనిం
పందుండగు నాపదలం, దెంతేనియు గిరులు కదలుఁ కదలునే గాడ్పునకుఁ. ౧౧౫౪-౭

నీ చందంబునవాఁడు = నీ విధముగలవాఁడు, నీవంటివాఁడు, . బుద్ధి సంపన్నుఁడు = బుద్ధిసంపదగలవాఁడు, అనింపందుఁడు = చలింపనివాఁడు, గాడ్పునకుఁ = వీచుగాలికి. ఈ చందంబువాఁ డనుటకు, " ఇట్టినిన్నతేజంబునవాఁ డధ మాన్వయమునఁ బుట్టునె చెపుమా " భార-ఆ-౬.౫౭.

తా. కావున సీతాదేవిని నిచటనే వెదకఁబలయును. నీవంటి బుద్ధిసంపదగలవాఁ డాపదవేళలఁ జలించునా ? ఎంత యోరుగాలి వీచినను కొండలు కదలునా ?

కం. అని పలికిన రాముఁడు తన, యనుజుఁడు వెనువెంట రా నఁ గానని సర్వం
బును రోసెఁ గ్రోధవశతఁ, ధనుపున శ్రుతిశరము గూర్చి ఁ తాలిచి కేల్.

వనావనిఁ = అడవి ప్రదేశమును, శ్రుతిశరము = మంగలిక త్తివలెఁ బదు నైన బాణమును,

తా. అని చెప్పఁగా రామచంద్రమూర్తి తమ్ముఁడు తనవెంటరాఁగా నడవి ప్రదేశమును సర్వమును సీతాహార్తయంచుఁ గోపము గలవాఁడై ధనుస్సునందు మంగలిక త్తివంటి బాణము సంధించి చేత ధరించి వెదకెను.

ఁ— రామలక్ష్మణులు జటాయువును చూచుట ఁ—

కం. ఇటు వెదకుచుఁ జనఁ జన న, చ్చట నొకచో భూరిశైలసంకాశుని నె
త్తుటఁ దోఁగియున్నపుణ్యుని, జటాయువు మహానుభావుశకునిప్రవరున్. ౧౧౫౫

భూరిశైలసంకాశున్ = పెద్ద పర్వతముతో సమానుఁడైనవానిని, తోఁగి = మునిఁగి, పుణ్యుని = పరోపకారమును పుణ్యముచేసినవానిని, మహానుభావున్ = గొప్ప మహిమ గలవానిని, ప్రాణ మిచ్చియైనను స్వామికార్యము చేయునంతటి భక్తి మహిమ గలవానిని, శకునిప్రవరున్ = పక్షిశ్రేష్ఠుని.

తా. ఇటు వెదకుచుఁ బోఁగాబోఁగా నాపర్వతమంచే యొకచోటఁ బెద్ద కొండవలె నుండువానిని, నెత్తుటఁదడిసియున్నవానిని, పుణ్యాత్ముని, ప్రాణము విడిచి యైన స్వామికార్యము చేయనలయు ననుభక్తివిశేషము గలవానిని, పక్షిశ్రేష్ఠుని, జటాయువును.

కం. వీక్షించి పలుకు ననుజుని, శిక్షితపరిపంథి కంటి ఁ సీతను వీఁడే
భక్షించె నిజము గ్రద్దై, రాక్షసుఁ డే యున్నవాఁడు ఁ గ్రాలుచు సుఖమై.

వీక్షించి=చూచి, శిక్షితపరిపంథి=శత్రువుల దండించినవాఁడా.

తా. చూచి తమ్మునితో నిట్లనియె : విరోధులను శిక్షించినవాఁడా ! చూచి

తివా, వీడు రాక్షసుడు, సీతను క్రింగి మనను చంపుదుమను భయముచే గ్రద్ద హాయిగా నున్నాడు.

కం. వీనిని మద్ఘో శేషువి,ల నంబులఁ జల్చువాఁడఁ ♦ డడయక యని సీ
తానాయకుఁ డభిముఖుఁడై, పూనఁగ శర మొండు వణఁకె♦భూతల మెల్లన్.

మద్ఘోర = నాభయంకరములైన, ఇషు = బాణములయొక్క, వితానంబులన్ = సమూహములచే, అభిముఖుఁడై = ఎదురుగాఁబోయి.

తా. వీనిని నా భయంకర బాణసమూహముచే నిప్పుడే యాలస్యము లేక చీల్చెద నని వెనుకనుండి కొట్టరాదుగావున నెదురుగఁ బోయి యొక తీక్ష్ణబాణమును సంధింపఁగా భూతలము వణఁకెను.

కం. నెత్తురు లాలలు గ్రక్కుచు, హత్తినమరణాంతబాధ ♦ నారటమున డ
గ్గుత్తికతోడ విహంగమ, సత్తముఁ డిట్లనియె రామ♦చంద్రునితోడన్. ౧౧౪౭

లాలలు = జొల్లునీళ్ళు, మరణాంతబాధ = మరణము సమీపించినపుడు కలుగు వేదనయొక్క, ఆరటమునన్ = రూ. ఆరాటమునన్ = తాపముచే, డగ్గుత్తిక తోడ = గద్గదస్వరముతో, విహంగసత్తముఁడు = పక్షిశ్రేష్ఠుఁడు.

తా. నెత్తురు చొంగ గ్రక్కుచు మరణతాపముచే బాధపడుచు గద్గద స్వరముతో రామచంద్రునితో పక్షిరాజిట్లనెను.

—♦ జటాయువు రామునకు సీతాపహరణవృత్తాంతము జెప్పుట. ♦—

కం. ఆయుష్మంతుఁడ ! యోమధి,నో యన వని నెద్ది రోయ♦చున్నారో మీ
రాయంగన నాప్రాణం, బీయెడ రావణునిచేత ♦ హృత మీ రెండున్. ౧౧౪౮

ఆయుష్మంతుఁడ = దీర్ఘాయుష్కులవాఁడా ! ఇది దీవన. బిడ్డలను చిరంజీవులన్నట్లు, ఖరాదుల వధవలన రామచంద్రమూర్తి బలాదు లెఱిఁగియు సీతావిషయము వినఁగానే యేమగునోయని శంకించి యాయుష్మంతుఁడా యని దీవించెను. "జీవన్ భద్రాణి పశ్యతి" బ్రతికియుండిన శుభములు పడయవచ్చునని. కావున సాహసము చేయకుము, అని బోధ. ఓషధినో = మూలికయన - ఓషధినోయన్నట్లు. ఓయన - ఉత్ప్రేక్షావాచకము. హృతము = అపహరింపఁబడెను. అడవులలో వెదకువారు మూలికలనేకదా వెదకుదురు.

తా. ఆయుష్మంతుఁడా ! అడవియందు నోషధిని వెదకినట్లు దేనిని వెదకుచున్నారో యట్టిసీతయు నా ప్రాణము రెండును రావణుచే నపహరింపఁబడినవి.

ఉ. నీవును లక్ష్మణుండును వ♦నీక్షితి నొంటిగ వీడి చన్నయా
పావని సీత నెత్తికొని♦బల్మిని రావణుఁ డుప్పరంబునన్
బోవుచునుండఁ జూచి యొక♦పూవున నడ్డముదాఁకి వానితో
లావునఁ బోరి తద్రథ మి♦లాస్థలిఁ గూల్చితి వాని డొల్చితిన్. ౧౧౪౯

పావని = పవిత్ర చరిత్రను, బల్మిని = బలవంతముగా, ఉప్పరంబున = ఆకాశమున, వూఁపున = ప్రయత్నముచే, బలావునఁబోరి = బలముతోపోరి, యుద్ధముచేసి, ఇలాస్థలిన్ = భూమియందు, డొల్చితిన్ = పడఁద్రోచితిని.

తా. నీవును లక్ష్మణుఁడు నిరువురు పావనియగు సీతను నొంటిగా నడవిలో విడిచిపోఁగా రావణుఁడు బలవంతముగా సీతను బట్టుకొని యాకాశమునఁ బోవు చుండఁగా నేను జూచి యొకనిసరుస వారి కడ్డముపోయి యెదిర్చి వానితో బలము కొలఁది యుద్ధముచేసి వానిరథమును నేలఁ బడఁగొట్టి వానిని గ్రిందఁద్రోచితిని.

క. అదె నే విఱిచినచాపం, బదె తూణి మదీయపటు హతసారథి వా
డచో తేరు నేను డస్సిన, ముదుక నగుట నతఁడు ఖడ్గముమున నా తెక్కల్.

తూణి = అంబులపొది, మదీయపటుహతసారథి = నా తెక్కల దెబ్బచేఁ జచ్చినసారథి, డస్సిన = బడలికచెందఁగా, ముదుగన్ = ముసలివాఁడను.

తా. నేను విఱిచిన విల్లదిగో బడియున్నది. అదిగో బొది. నా తెక్కల దెబ్బచేఁ జచ్చిన సారథి యదిగో బడియున్నాఁడు. అదిగో నేను బడఁగొట్టిన తేరు. నేను ముసలివాఁడనై బడలితిని. అప్పుడు తన కత్తిచే నా తెక్కలను

క. తెగ నఱికి తెఱువఁ గొనుచున్, గగనంబునఁ బఱచెఁ బంక్తికంధరుఁడు మున్నే
మగువకయి చంపె నీవుం, దగవే వెండియును జంప దశరథపుత్రా. ౧౧౫౧

తెగన్ = దేహమునుండి తెగిపోవునట్లు, తెఱువన్ = స్త్రీనిసీతను, మున్నే = ముందే.

తా. తెగి నేలఁబడినట్లు నఱికి సీతను బట్టుగొని రావణుఁ డాకాశమునఁ బరు వెత్తెను. నీభార్యకై ముందే దశకంఠుఁడు నన్నుఁ జంపెను. నామిత్రుఁడగు దశరథుని పుత్రా ! చావనున్న వానిని నీవుకూడఁ జంపవలయునా ?

— జటాయుదుస్థితికి రాముఁడు దుఃఖించుట. —

చ. అన విని బాష్పపూర్ణముఖుఁడై ద్విగుణీకృత తాపసక్తుఁడై
ధను వటు పాఱవైచి నృపతల్లజుఁ డాతని గౌఁగిలించి హా
యని వివశాత్ముఁడై పడి సహాతనుజుఁడై పలవించె నొంటివా
నిని వనిఁ గాలిత్రోవఁ బడి నిశ్వసనంబులు పుచ్చుపుణ్యునిన్. ౧౧౫౨

ద్విగుణీకృత = ఇబ్బడించిన, తాపసక్తుఁడై = తాపముతోఁ గూడిన వాఁడై, నృపతల్లజుఁడు = రాజశ్రేష్ఠుఁడు వివశాత్ముఁడై = పరవశమైన మనసు గలవాఁడై, సహాతనుజుఁడై = తమ్మునితోఁగూడినవాఁడై, ఇట్లనుటచే లక్ష్మణుఁడు కూడ నేడ్చునని భావము. ఈ జటాయువు మురలిగ్రద్ద చేసినంతసేవ నేను జేయలేక పోయితినిగదా ! కలకాలము కాచికాచి సమయమునకు ముఖముతప్పించితినిగదా ! అని లక్ష్మణుఁడు దుఃఖించెను. వలవించెన్ = విలపించెన్, నిశ్వసనంబులు = నిట్టూర్పులు.

తా. అని చెప్పఁగా విని కన్నీళ్ళచేనిండిన ముఖము గలవాఁడై యిబ్బడించిన తాపముగలవాఁడై వెల్లు దూరమున బాఱవేసి రాజశ్రేష్ఠుఁడగు రామచంద్ర మూర్తి యతనిని గౌఁగిలించి 'హా' యని పరవశుఁడై పడి తమ్మునితోఁ నేడ్చెను. లక్ష్మణా! ఒంటరివాని నడవిలోఁ ద్రోవలోఁ బడి యెగయూపిరివిడుచు పుణ్యాత్ముని

పరమేశ్వరుఁడగు శ్రీరాముఁడు భక్తపక్షపాతమువలన భక్తుఁడగు జటాయువుసకుఁ గలిగిన యాపదఁజూచి పరమప్రియయగు సీత రావణునిచే నపహరింపఁబడెనని విని, "వ్యసనంబులు జనములకును, బొసఁగినఁ గా నధికదుఃఖమును బొందును" (అయోధ్య ౬౫). అని యంటచే "భక్తాపదఁ జూచి యిబ్బడియగు తాపమున నార్తుఁడయ్యెను" అని మహేశ్వరతీర్థీయము. ఈ న్యాయ్యమే సీత యందు నన్వయింపనలసినదని యీ వ్యాఖ్యాత యభిప్రాయము. ఇది గోవిందరాజ సమ్మతము. ఒకటి వగలేడుపు, ఒకటి నిజమైన యేడుపయ్యెనేని యట్టి వగవు ద్విగుణితమనఁదగునా? రెండు సమానములైనఁగదా ద్విగుణితము.

ఉ. తమ్ముఁడ చూడుమీ యకట ♦ ధారిణిరాజ్యముఁబాఱుపాటు భీ
మమ్మగు కాననస్థలిని ♦ సంకటపాటు ధరాత్మజాత సిం
దిమ్మెయిఁ గోలుపాటు విహ ♦ గేశ్వరు త్రుంగుడుపాటు నా యభా
గ్యమ్మెటువంటిదో కనితె ♦ కాల్పఁగనోపుఁ గృశానునేనియున్. ౧౧౫౩

అభాగ్యము = దురదృష్టము, కృశానుఁ = అగ్నిహోత్రుని.

తా. లక్ష్మణా! నా నిర్భాగ్యదశ యెట్టిదో చూచితివా? అయోధ్యా రాజ్యము పోవుట, భయంకరారణ్యముల దుఃఖపడుట, సీతను నిందు పోఁగొట్టుకొనుట, జటాయు మరణము ఇవియన్నియు గర్వము దహించు నగ్నిహోత్రినైనఁ గాల్పఁగ నోపును.

అయోధ్యాకాండము దు రాత్రి చంద్రునికాంతి హరింపలేఁట్లు రాజ్య నాశము రాముని కాంతిని హరింపలేదు అనియు, రాజ్యాభిషేకము మేలా, వనవాసము మేలా యన్నప్పుడు వనవాసమే మేలని ముందు చెప్పఁబడెను. అట్టిది యిప్పు డేల దుఃఖకరమయ్యె ననిన

"ఒనర భార్యారమేశుఁడై యున్నవాని
కెంత యాపదలయ్యును నెఱుకపడవు."

కం. అలయునెడ డయ్యునెడనా, కలియుఁ దృషయునైన యెడలఁ♦గడుగొని ధరణీ।
తలనాథపురుషునకు ని,మ్మలభార్యయ పాచుచిత్త♦మున దుఃఖంబుల్॥భా॥

సీ. ధర్మార్థకామసా♦ధన కుపకరణంబు, గృహనీతివిద్యకుఁ♦గృహము విమల
చారిత్రశిక్ష కా♦చార్యకం బన్వయ,స్థితికి మూలంబు స♦ద్గతికి నూత
గౌరవంబున కేక♦కారణం బున్నత, స్థిరగుణగణుల కా♦కరము హృదయ
సంతోషమునకు సం♦జనకంబు భార్యయ, చూవె భర్తకు నొండ్లు♦గావు ప్రియము

లెట్టిపుట్టములను♦నెట్టియూవదలను, నెట్టితీరములను♦ముట్టఁబడిన
వంతలెల్ల బాయు♦నింతులఁ బ్రజలను, నొనరఁజూడఁగనిన♦జనుల కెంపు ॥భార॥

అనియుండుటచే నవును సీతాదేవికూడ నుండుటచే రామున కిప్పు డట్లుండెను. భర్తకు మనస్సునకు దుఃఖము స్పృశింపరామండునట్లు మాటలచేత, నుప చారాదులచేత సంతోషపెట్టుచుండెను. ఇప్పు డామె పోవుటచే నన్నియు దుఃఖ కరములై కానవచ్చెను.

ఈ పెక్కుదినియ లున్న♦జక్కవచెలి యున్న, రిక్కరాయఁడున్న♦జక్కలున్న
జిన్నిలేడిచూడ్కి ♦చేడియ నెడఁబాయ,నప్పుడంధకారి♦మయ్యె జగము ॥భర్తృ॥

కావున రాజ్యముపోవుట దుఃఖకర మయ్యెను. ఆకస్మికముగ వచ్చిన రాజ్యము పోయినఁబోనీ, లోకములో నందఱు రాజ్య మేలి సుఖించుచున్నారా? అనిన సీటిలోఁ బడియుండుటకైనలేక వనవాసప్రాప్తి, అడవులలో భార్యలతో వానప్రస్థులు సుఖముగ లేరా యనిన భార్యను గోలుపోవుట, అందఱు భార్యల తోనే యున్నారా? బంధువులలోఁడన్నైన నుందమనినఁ బ్రాణస్నేహితుఁడు తమకై చచ్చుట యివియున్నియు నుత్తరోత్తరదుఃఖాభివృద్ధికిఁ గారణములు. తగిలినకాలే పలుమాఱు తగిలెనేని మొదట లక్ష్యపెట్టకున్నను మఱాఁడు నాలుగుమార్లు గాయ పడినపిమ్మట నొప్పి తెలియకపోదు. అప్పుడు ప్రాతవికూడ జ్ఞప్తికి వచ్చును.

కం. ఘోరార్తితాప మాఱుగఁ, బారావారంబుఁ జొరగఁ ♦ బాతితి నేనిఁ
నీరము నాచౌర్భాగ్యము, పేరిమి శోషిల్లు నేల ♦ బీటిక లెగయుఁ. ౧౧౫౪

పారావారంబు = సముద్రమును, బీటికలు = పగుళ్లు.

తా. సహింపరాని యీ తాపము చల్లార్చుకొన నేను సముద్రములో దూకి నను నాదేహమునుఁ వేఁడిమిచే సముద్ర మెండుటయేగాక నేలగూడఁ బగుళ్ళు పాఱును.

కం. నాకంటెను నిర్భాగ్యుఁడు, లోకంబున లేఁడు వరివి♦లోకించినచో
నీకరణి దుస్తరం బగు, ప్రాకటమర్వ్యసనవాగు ♦ రం జిక్కుటచేఁ. ౧౧౫౫

వాగురఁ = వలయందు.

తా. ఈ విధముగ దరింపరాని చెడ్డవ్యసన మను వలయందుఁ జిక్కుటచే నెంత వెదకిచూచినను నాకంటె సదృష్టహీనుఁడు లోకమున లేఁడు.

కం. మనజనకసమిత్రుండీ, యనఘుఁడు ముదుకఁడు వివాంగ♦మాధిపుఁ డయ్యో
వినిహతుఁ డై పడియెను ధాత్రిని నాదురదృష్టవశత♦దీనతఁ గంటే. ౧౧౫౬

అనఘుఁడు=పుణ్యాత్ముఁడు, 'పరోపకారిణి పుణ్యాయ' యన్నట్లు పరోపకార మందు దేహము విడిచినవాఁడు.

తా. ఈయన మనతండ్రి స్నేహితుఁడు, పుణ్యాత్ముఁడు, ముసలివాఁడు, పక్షి రాజు నానిర్భాగ్యదశవలన కొట్టఁబడినవాఁడై నేలఁబడెను చూచితివా!

కం. అని జనకస్నేహమ్మున, ననుజునితో లూనపక్షు ♦ నగ్రసుసక్తున్
దనకేలఁ బడవి యేఁదీ, యనఘా! నాప్రాణతుల్యుఁ♦డని ధర వాఁగెఁ. ౧౧౫౭

తా. తండ్రి మిత్రుఁడను స్నేహముచేఁ దమ్మునితోఁ జెప్పి తెక్కలు నఱకఁ బడి నెత్తురుకారుచున్న వానిని తనచేతితోఁ దుడిచి 'పుణ్యాత్ముఁడా' నా ప్రాణము లతో సమానుఁడాలగు సీత యేదీ యెందున్నది యని నేలపైఁ బడెను.

—♦{ ౬౮-వ సర్గము. జటాయువు రామునకు సీతావృత్తాంతము సవిస్తరంబుగఁ జెప్పుట. }♦—

ఉ. తెప్పిఱి లేచి లక్ష్మణునితోఁ♦దికుఁ గనుంగొని కంఁపె తమ్ముఁడా
యిప్పరమోపకారి వివఁ♦గేందుఁడు నాశయి పూని తెంపుపెం
పొప్పఁగఁ బోరి కూలి కొఱఁ♦యూపిరితోఁ బడినాఁడు, పల్కఁగ
చొప్పును దోఁప, దెల్లు కడుఁ♦నూఱ్మ్ల మటంచును బఱ్ఱి కిట్లనున్. ౧౧౫౮

తెప్పిరి = మూర్ఛనుండి తేఱి.

తా. ఇట్లు మూర్ఛనుండి లేచి లక్ష్మణునితో రామచంద్రమూర్తి యిట్లనియె : 'తమ్ముఁడా మహోపకారముచేసిన యీ పక్షిశ్రేష్ఠుఁడు నాశయి ప్రయత్నించి తెగించి యుద్ధముచేసి పడి కొట్టనుకుతోఁ బడియున్నాఁడు. మాటలాడ శక్తి యున్నట్లును గానరాదు. ఏదో యొకమాట చెప్పినను చాల హీనస్వరము' అని జటాయువుతో నిట్లనియె :

శా. ఓదశకాయ్యకులాధినాయక ! జటా♦యూ ! పల్కనేర్చేని సీ
తాదేవిగుఱియించి నీవధముచం♦దంబున్ ధరాశన్య నే
లా దైత్యుండు హరించె ? నాతఁ డెద నఁల్లం గారణం బేమి ? మి
త్రా! దేవ్యాస్యము చంద్రతుల్య మెటు తఁ♦త్కాంలంబునం దుండెనో ? ౧౧౫౯

దశకాయ్యకులాధినాయక = గ్రద్దకులమునకు ప్రభువా, జటాయూ! ఇది సంబోధన ప్రథమ. భూసురోత్తమ 'జగత్కారూ'యని నన్నయభట్టుప్రయోగము. ఈ రూప మాచ్చికశబ్దంబుల రాదు. నా కొడుకూ, నా తమ్ముఁడూ అనరాదు. దేవ్యాస్యము-దేవి+ఆస్యము=సీతాదేవి ముఖము. సీతాదేవిముఖ మెట్లుండెననుటకుఁ గారణము, సంతోషముతోఁ బోయెనా దుఃఖించుచుఁ బోయెనా ? తనయందలి ప్రీతి యేమాత్రము తెలిసికొనుటకును సంతోషముతోఁ బోయెనేని యామెకై శ్రమపడ వలసినపని లేదనుటకును.

తా. ఓ గ్రద్దజోఁడా, జటాయూ! మాటలాడ శక్తిగలదేని, సీతాదేవి గుఱిం చియు నీవు చంపఁబడినవిధము, ఏల సీతను రాక్షసుఁడు పట్టుకొనిపోయెను, వాని కేల నామీఁదఁ గోపము కలిగెను ? అప్పుడు సీతాదేవి ముఖ మెట్లుండెను ? చెప్పుము.

ఉ. ఆమెయిఁ గొంచు నేగ దురి॥తాత్ముఁడు తన్ను ధరిత్రికన్య దా
నే మనుచుండె? నప్పలుకు ॥ లేర్పిడఁ జెప్పను, దైత్యుఁ డెట్టివాఁ
డేమెయివాఁడు? వానిపుర ॥ మెయ్యది! శౌర్యము దెంతమట్టు? తం
డ్రీ! మనమారఁగాఁ బలుక॥ వే సతి నెట్లు హరించి యేగెనో?. ౧౧౬౦

తా. ఆ విధముగఁ బాపాత్ముఁ డా రాక్షసుఁడు తన్నుఁ దీసికొనిపోవుచుండ నప్పుడు సీత యేమనుచుండెను? ఆమాటలు స్పష్టముగఁ జెప్పము. ఆరాక్షసు డెట్టి వాఁడు, ఏదేహమువాఁడు, వాఁ డుండుపుర మేది? వాఁడేమాత్రము శూరుఁడు? తండ్రీ! సీత నేవిధముగఁ బట్టుకొనిపోయెనో సర్వము చెప్పము.

ఛందస్సు-రెండును బ్లుతాక్షరములే యయినప్పుడు సర్వమైత్రియుండినఁజాలును. వ్యంజనమైత్రితోఁ బనిలేదు. దీనికి ప్లుతయుగ విశ్రామయతి యనిపేరు.

కం॥ తామేవర్ణ ములైనను, తొమ్మండలమునను బ్రాణ॥మైత్రిగలిగినఁ।
దామోదరప్లుతయుగ వి,శ్రామములనఁగా బ్లుతాక్షరద్వయ మమరున్॥అవ్వకవి.
ఇందు నాలుగవపాదంబున రెండును బ్లుతాక్షరములే.

ఉ. ఈవిధి రాముఁ డాడ విహ॥గేంద్రుఁడు మెల్లన విచ్చి తెప్పలఁ
భూవిభు మోముఁ జూచుచు న॥నుం గడు నీరెలుఁ గొప్ప రామ! మా
యావి సమారదుర్దినస॥మాకుల విస్తృతమాయ గూఢు డై
రావణుఁ డేగె మింటను ధ॥రానుత బల్మి హరించి క్రూరుఁడై. ౧౧౬౧

విహగేంద్రుఁడు = పక్షిరాజు, జటాయువు, ఈరెలుఁగు = సన్ననిధ్వని. మాయావి = మాయలమారి, సమార = గాలితోఁగూడిన. దుర్దిన = మేఘములచేఁ గప్పఁబడిన దినముచే, సమాకుల = మిక్కిలి నిండిన, విస్తృత = విస్తరింపఁబడిన, మాయ=అద్భుతశక్తిచే,తనశక్తిచే పెనుగాలి వీచునట్లును ఆకాశమున మబ్బులుక్రమ్మునట్లును జేసి యెవరికిఁ గనరాని విధమున-గూఢుఁడై = ఎవరికిఁ గానరాకఁ డాఁగిన వాఁడై, మింటన్ = ఆకాశమార్గమున, బల్మిన్ = బలవంతముగ.

తా. ఈప్రకారము రామచంద్రమూర్తి యడుగఁగా జటాయువు మెల్లగ తెప్పలు తెఱచి రామునిజూచుచు మిక్కిలి సన్ననిగొంతుతో నిట్లనియె: 'రామా! వాఁడు మాయగాఁడు. తనశక్తిచే పెనుగాలిని మబ్బులగుంపును గల్పించి వాని చాటున నెవరికిఁ గానరాకుండ రహస్యముగ సీతాదేవిని శూరుఁడై బలాత్కారముగఁ బట్టుకొని యాకాశమార్గమునఁ బోయెను.

కం. బెడిదపుసంగరమున నే, బడలిన ననుఁ గాంచి మీఁదఁబడి తొక్కలఁ దా
నడిదమున నడిచి యనురుఁడు, కడుపడి దక్షిణముఖంబుఁగాఁ బరువెత్తెన్.

తా. భయంకర యుద్ధమందు గాసిపడిన ననుఁ జూచి నామీఁదఁబడి కత్తిచే నాతొక్కలు నఱికి మిగుల వేగముగ దక్షిణపుదిక్కుగా వరువెత్తెను.

కం. రామా! కన్నులు తిరుగెడి, నామనము వశంబు గాదు॥నాయన! శావుల్

దా మిడలెను బ్రాణంబులు, హేమాంగము లవిగొ నభయకృతకేళము లై.

శావుల్ = స్థానములు,ఇది యన్యదేశ్యము. హేమాంగములు = బంగారుచెట్లు, అభయ = వట్టివేళ్ళచే, కృత=చేయఁబడిన, కేళములై = పెండ్లికలుగలవై. మరణకాలమున నిట్టిచెట్లు కానవచ్చును.

తా. రామా! కన్నులు తిరుగుచున్నవి. నా మనస్సు నా స్వాధీనమందు లేదు. ప్రాణవాయువులు వానివాని స్థానములను వదలినవి. అవిగో వట్టివేళ్ళకొనలు గల బంగారుచెట్లు కానవచ్చుచున్నవి.

ఉ. ఆ యసురారి భూమితనయన్ హరియించినమూ ర్తముం గనన్
బోయినసొమ్ము స్వామి దెసఁ బొందుట తప్పదు, తత్తఱాన దై
తేయుఁడు తన్మహూ ర్తము సుధీంద్రులకెల్లియం, డది విందయండ్రు, నీ
జాయ హరించి వాఁడు బడిశంబును మ్రింగిన చేఁపయట్లు లో. ౧౧౬౪

స్వామి = సొమ్ముగలవాఁడు, స్వమ్ము = సొత్తు - అదిగలవాఁడు స్వామి. భగవంతుని స్వామి యనుటకు చరాచరము లాయన సొమ్ముగుటచేతనే. తత్తఱాన = తొందరచే, జాయన్ = భార్యను, బడిశంబును = గాలమును, విందన్ = నష్టమైనధనము, దీనిచేఁ బొందునుగాన దీనికి విందయని పేరు. ఇది పగటి పదునొకండవ ముహూ ర్తము.

రౌద్ర శ్శ్వేతశ్చ మైత్రశ్చ తథా సారభటఃస్మృతఃి
సావిత్రో వైశ్వదేవశ్చ గాంధర్వ కుతప స్తథా
రౌహిణ స్తిలకశ్చైవ విజయో నైరృత స్తథా
శంబరో వారుణశ్చైవ భగఃి పంచదశస్మృతఃిి ఈ పదునైదు పగటి ముహూ ర్తములు. ఇందు విజయముహూ ర్తమునకు విందయని నామాంతరము - మహేశ్వర తీర్థీయము.

తా. రాక్షసుఁడు సీతాదేవిని హరించిన ముహూ ర్తమును జూడఁగా నం దపహరింపఁబడిన సొమ్ము మరల స్వామిని జెందును, తప్పదు. ఆ రాక్షసుఁడు తొంద రచే దీని గమనించినవాఁడు కాఁడు. ఆ ముహూ ర్తము పేరు విందఁ. పోయినసొమ్ము మరల సొమ్ముగలవానిని జేరునుగావున దానికి విందయని పేరు. కావున నీ భార్య నపహరించినవాఁడు గాలము మ్రింగిన చేఁపవలె నగును.

కం. వ్యథపడకును జనకజకై, ప్రథితగుణా ! నీవు ద్రుంచి రాక్షసనాథున్
బ్రథనమున మరల సతిఁగొని, పృథుయశ మొప్పారఁ బురికి నేగెదు నెమ్మిన్.

ప్రథనమునన్ = యుద్ధమందు, పృథుయశము = గొప్ప కీర్తి.

తా. రామా! సీతకై నీవు వ్యసనపడవలదు. కీర్తికరములైన గుణములు గలవాఁడా ! నీవు రాక్షసపతిని యుద్ధమునఁ జంపి మరల సీతను గ్రహించి గొప్ప కీర్తిని సంపాదించి సంతోషముతో నయోధ్యఁ జేరఁగలవు.

కం. అని తెలివి చెడక యింతయు, మనుజేంద్రునితోడఁ బలికి ♦ మతియు వచింపఁ
బనుపెడ మాంసము నెత్తురు, ఘనముగ వక్త్రంబునుండి ♦ క్రక్కుచుఁ బైపై.

తా. ఇంతవఱకు స్మృతితప్పక తెలివితోఁ బలికి యాయన యడిగిన తక్కిన ప్రశ్నలకు ప్రత్యుత్తర మీయఁదలఁచి మాటాడఁ ప్రయత్నింపఁగా నింతలోఁ మాంసము, నెత్తురు నోటనుండి మీఁదమీఁద విస్తారముగఁ గ్రక్కుచు

కం. ఔరసుఁడు విశ్రవునకుఁ, గౌరీవల్లభునిమిత్రుఁ♦డనకు సోదరుఁ డంచిరీఁ జెప్పనాలో, నా రవయూపిరియు నక్కటా వెడలి చనెఁ. ౧౭౬౭

విశ్రవునకుఁ = విశ్రవసుఁడనువానికి, ఔరసుఁడు = సొంతకొడుకు, గౌరీవల్లభుని = శివునియొక్క, మిత్రునకుఁ = స్నేహితుఁడగుకుబేరునికి, సోదరుఁడు = తమ్ముఁడు, రవయూపిరి = కొంచెముగా ప్రాణవాయువు, అక్కటా వెడలిచనెఁ = అయ్యో వెడలిపోయెనే, చెప్పనలసిన విషయము పూర్ణముగాఁ జెప్పకముందే ప్రాణము పోయెఁగదా యని కవి వ్యసనపడుచున్నాఁడు.

దీనికిఁ దరువాత జటాయువు చెప్పఁదలఁచినది "పేరను రావణుఁడు మదంబారఁగ వసియించు లంకయను నగరమునఁ" అనునది కిష్కింధాకాండమున సంపాతి యీ పూర్వార్థమునే తీసికొని యుత్తరార్థమును జెప్పఁగలఁడు. ౧౩_౩౩-వ పద్యమును జూచునది. కవితాచమత్కృతి యెంతయు వంద్యము.

తా. విశ్రవుఁ డను ముని కన్నకొడుకు, కుబేరునికి సోదరుఁడు అని యీ మాటలు చెప్పుచుండఁగాఁ గొంచెము మిగిలియుండిన యూపిరియు వెడలిపోయెను.

రామచంద్రమూర్తి శంబరాసురుకొడుకును జయించుటకై దండకారణ్యమునకు వచ్చియుండెను. విశ్వామిత్రుడు, శూర్పణఖ వీరు రావణాసురుని పేరెత్తిన వారేకాని వాని యునికిపట్టు లోనగువిషయములు చెప్పినవారు గారు. సముద్రతీరప్రదేశముతప్ప చిత్రకూటము మొదలు దక్షిణముధురవరకు దండకారణ్యమే. దీనిలో శంబరుఁ డేప్రదేశమున నుండెనో తెలియలేదు. మునీశ్వరులు రాక్షసులని రాక్షసులని సమష్టిమీదను, ఖరుఁడని చెప్పిరిగాని రావణునివిషయముఁ జెప్పినవారు గారు. పీరందఱు శూర్పణఖతప్ప బుద్ధిపూర్వకముగా నా విషయము దాఁచిరనియే యెంచవలసియున్నది. ఏలన, నీలోవల జరుగవలసిన చరిత్ర కొంత గలదుగదా!

కం. నుడువుమునుడువుమటంచుం, బుడమివిభుఁడు కేలుముడువఁ♦బులుఁగులతోఁడుఁ
విడిచి తనువు దివికిం జన, నుడుకుచు రాముండు చూచు♦చుండఁగ వెతచేఁ.

నుడువుము = చెప్పుము, కేలుముడువఁ = చేతులుజోడించి నమస్కరింపఁగా.

ఇంతకాలము జటాయు పెట్లు ప్రాణము బిగఁబట్టఁగలిగెను? ఒకనికి మనస్సున బలిష్ఠమైన కోరిక వేదన యుండెనేని యది నెఱవేఱువఱకుఁ ప్రాణముపోదు. ఇది యనుభవవిదితమే. ఆ భారము తగ్గెనా వెంటనే ప్రాణముపోవును. నా విషయము రామునకు నీవు చెప్పవలసినదని సీతాదేవి కోరెను. ఈ విధమైన సాహా

య్యమైనను జేయవలయునని జటాయువునకుఁ బూర్ణసంకల్ప ముండెను అది నెఱ వేఱుగానే ప్రాణము పోయెను ఇట్లు జటాయువు జీవించుట సీత యనుగ్రహముచే నని సాకాండమునఁ జెప్పఁబడినది. "దేవీ మాం ప్రహ రాజేంద్ర యావత్సం భాషణం నుమ," భవతస్తావదాగన్మే ప్రాణా ఇత్యాహ జానకీ" నేను నీతో మాట లాడువఱకు నీ ప్రాణములుండునని సీత నాతోఁ జెప్పెను—తీర్థయము. సీతాదేవియం దిట్టి యనుగ్రహశ క్తి పూర్ణముగఁ గలదు. అట్లు సంకల్పించియు నుండవచ్చును. ఈ మాటలు రావణుఁడు వినలేదు కాఁబోలు, వినియుండిన నప్పుడే జటాయు తల నఱకియుండును.

తా. చెప్పము, చెప్పము అని రాముఁడు చేతులు జోడించుకొని యడుగు చుండఁగా పక్షులరాజగు జటాయువు రామచంద్రమూర్తి సంతాపపడుచు చూచు చుండఁగా దేహమువిడిచి స్వర్గమునకుఁ బోయెను.

క. ఎఱు పొత్తఁ గనులఁ దుండము, దెఱచుచుఁ దల వ్రేలనైచి♦స్థిరఁ బాదంబుల్
వితవిగను సాఁచి దేహము, తఱచు వణఁక నుసుఱు విడిచి♦ధరపైఁ బ్రెళ్ళెన్.

తుండము = నోరు, తఱచు = విశేషముగ, స్వభావోక్త్యలంకారము.

తా. కన్ను లెఱ్ఱనకాఁగా నోరు తెఱచి తల వ్రేలవైచి భూమిమీఁద భాద ములు వెడలువుగను బొడుగుగను జాఁచి దేహము వణకుచుండ నూపిరి విడిచి నేలపైఁ బడెను.

—♦ జటాయుమృతికి రాముఁడు శోకించుట ♦—

ఉ. ఆ పడియున్నగృధ్రము జ♦టాయువుఁ గన్గొని రాముఁ డాత్మగం
తాపము దోఁప నిట్లు లనుఁ♦దమ్ముని కీతఁ డనేకవర్షముల్
పాపపుఁగ్రూరసావలికిఁ♦బట్టగు దండక సిర్భయంబుగా
నేపున నుండియుం దుదకు♦నిచ్చటనే మృతుఁడయ్యెఁ గంటివే. ౧౧౭౦

తా. ఆ విధముగ నేలపైఁబడిన జటాయువును జూచి రామచంద్రమూర్తి మిగులఁ బరితాపముగలవాఁడై లక్ష్మణుతోఁ నిట్లనెను. తమ్ముఁడా! ఇతఁడనేక సంవత్సరములు పాపాత్ములగు రాక్షసులకు స్థానమైన దండకయందు తన పరాక్రమ ముచే భయములేక యుండి కడపట యిచ్చటనే మరణించెఁ జూచితివా!

క. బాలత్వం బాదిగ నిట, వేలకొలఁదియేఁడు లిచ్చ♦విహరించి తుదిన్
గూలి యిచటఁ బడియెఁ గదే, కాలము దాఁటంగ రాదు♦గా యెవ్వరికిన్.

తా. చిన్నతనము మొదలుకొని యిచ్చట వేలకొలఁది సంవత్సరములు తన యిష్టప్రకార మీ యడవియందు సంచరించి కడపట నిచ్చటనే పడియెను. కాలము దాఁట నెవ్వరికి శక్యము?

ఈ రామాయణమందు కాలము దాఁటరాదు, విధి దాటరాదను నీతి పలు మాఱు చెప్పఁబడినది. కావున శుభాశుభములు భగవత్సంకల్పముకొలఁది మన

యుద్ధమ్మముచొప్పున వచ్చును, పోవును. వానినిగుఱించి విచారపడి మనము చేయఁ గలది యేమిలేదు. కావున దానికి విచారపడక పరమపురుషార్థము సాధించి మరల నట్టిస్థితికి రాకుండ యత్నముచేయఁదలిచిన దనుసీతి బోధింపఁబడుచున్నది.

ఉ. కంటివె లక్ష్మణా ! జనకరాజన్యక ముందట నిల్చి దేవతా
కంటకుతోడ డీకొని యఖండవిహంగమ రాజ్య మాయువున్
రెంటిని బాసి నాకయి ధరిత్రిపయిం బడినాఁడు; ధాత్రిపైఁ
గంటిమె యెన్నఁ డిట్టి యుపకారపరుఁ గముదారుఁ బుణ్యునిన్. ౧౧౭-౨

ఇఁక జటాయువు ముక్తికి మోక్షుఁడని రామచంద్రమూర్తి చెప్పుచున్నాఁడు.

దేవతాకంటకుతోడన్ = రాక్షసునితో.

తా. లక్ష్మణా ! చూచితివా, సీతను రావణుఁడు దాఁకకుండునటుల ఆమె ముందటఁ దాను నిలిచి రాక్షసు నెదిరించి యుద్ధముచేసి తన యఖండపక్షి రాజ్యమును ఆయుస్సును రెంటిని నాకయి పడలి నేలఁబడినాఁడు. భూమిపై నిటువంటి పరోపకార పరుని నుదారచిత్తుని పుణ్యాత్మునిఁ జూచితిమా !

లక్ష్మణా ! తండ్రినిమిత్తమై నేను రాజ్యము పడలితినని గొప్పగాఁ జెప్పదురు. తండ్రినిమిత్తమై కొడుకు చేయకుండిన దోషముగాని చేయుట గొప్పగాదు. ఇతఁడో మన మనుష్యజాతియందుఁ జేరినవాఁడుగాఁడు. మనకు బంధువుగాఁడు. మన పోష్య వర్గములోఁ జేరినవాఁడుగాఁడు. జీతము తీసికొను సేవకుఁడుగాఁడు. మన మాయనకుఁ జేసిన యుపకార మేదియులేదు. మనయుపకార మాయన యాశించినవాఁడునుగాఁడు. ఇట్టివాఁ డొకయాడుదానిని రక్షింపవలయునని దీర్ఘకాలముగ నేలుచున్న రాజ్యమును అంతకంటెఁ దీపై నప్రాణమును రెంటిని వదలిపెట్టెను. ఇట్టి కార్యమునకేకదా యుప కారమనియు నౌదార్యమనియుఁ బుణ్యమనియుఁ భక్తియనియుఁ బేరు. ఇతనికి నేను మోక్ష మీయఁదగిన సుకృతవిశేష మితనియందుఁ గలదని చెప్పుచున్నాఁడు. ఎట్టులన అఖండ విహంగమ రాజ్యముం బాసి యనుటచే నప్రాప్యప్రాప్తి పరిత్యాగము సూచితము. జటాయువు నీచములును నశ్వరములు నగు నైహికపదార్థములందలి యభిలాష సమూలము వడలెనని భావము. నాకయియనుటచే ననొక్కనినే తన యిష్టసిద్ధికరునిఁగా నెంచెనని భావము. దీనిచే నుపాయానుష్ఠానము చెప్పఁబడెను. దీనివలన ముక్తిఁ గోరువాఁడు ప్రకృతిపదార్థములందు నభిలాష వదలుటయు, రామచంద్రమూర్తి యొక్కఁడే మన కిష్టార్థసిద్ధికరుఁడని విశ్వసించి యాయన కార్యములు చేయుచుండుటయు నని యేర్పడుచున్నది.

అభ్యాసేప్యసమర్థోసి, మత్కర్మపరమో భవ।
మదర్థమపి కర్మాణి కుర్వన్ సిద్ధి మవాప్స్యసి॥ భ. గీ. ౧౨.

అభ్యాసమందు నీకు శక్తిలేదని నాకార్యములు చేయువలసినది. నానిమిత్తమై కార్యములు చేసిన మోక్షము కాంచెదవు.

క. శూరులు శరణ్యులును హిత, చారులు సాధులును ధర్మశీలసత్పథవర్తుల్
భారిణిఁ గల రెల్లయెడ, ధీరగుణా! యరసి చూడఁ దివ్యకులనేఁ. ౧౧23

తా. లక్ష్మణా! పరోపకారులు మనుష్యులందే కలరని, యితరజాతులందు పట్టనములఁదప్ప నితరప్రదేశమందు లేరని తలంపకుము. ఇతరజాతులగుపశు పక్ష్యాదులందును శూరులు, రక్షించుయోగ్యతగలవారు, ఘనులకు మేలు చేయఁ దిరుగువారు, సాధుశీలులు, ధర్మమార్గమున వర్తించువారు భూమియందు నిన్నిప్రదేశములఁ గలరు.

క. నాతండ్రియట్లపూజ్యుఁడు, స్నేహయశోఁడు మాన్యుఁడితఁడు ప్రియుఁడును జుమ్మీ
యీతెరిపాటు గనుంగొన, సీతాహరణార్తి సమసెఁ జిత్తమునందున్. ౧౧24

తా. మనతండ్రి నాకెట్లు పూజ్యుఁడో యితఁడు నట్లు పూజ్యుఁడే అది యెట్లందువా? తండ్రియగుదశరథమహారాజు నాకొఱకై యెట్లు ప్రాణమువిడిచెనో తండ్రిమిత్రుఁడగునితఁడు నట్లులే నాకై ప్రాణము విడిచెను. కావునఁ దండ్రినలె నాచే సంస్కారము పొందఁ దగ్గవాఁడు. మంచికీర్తిగలవాఁడు, గారవింపఁదగ్గవాఁడు, ప్రియుఁడు, కావున సీతనుపాటు చూడఁగా సీతను గోలుపోయినదుఃఖము నామనస్సునందు లేదు. ఏలయందువా? సీతాదేవి నాసేవఫలమఁ గలుగునానంద మనుభవింపఁ గోరిక కలిగి వచ్చెను. అది సకామసేవగదా. ఇఁకఁడో నావలన నేలాభము గోరక నాకై ప్రాణములనే యిచ్చెను. కావున నిది విశేషదుఃఖకరమై యున్నది.

—• రాముఁడు జటాయువున కగ్నిసంస్కారాదులు చేయుట •—

క. సౌమిత్రీ! చితఁ బేర్పుము, యీ మతాకార్యార్థనిహతు • నీపతగేంద్రున్
నేమమున నగ్ని దరిచి య, థామతి దహియింతు ననుమఁ • దదభిముఖుండై

చితిన్ = సొదను, మతాకార్యార్థనిహతున్ = నాపనినిమిత్తమై చంపఁబడిన వానిని, పతగేంద్రున్ = పక్షులందు శ్రేష్ఠుని, నేమమున్ = శాస్త్రప్రకారము, తరిచి = మథించి, తదభిముఖుండై = జటాయువున కెమురై.

తా. లక్ష్మణా! నాకార్యమునినిమిత్తమై ప్రాణము విడిచిన యీపక్షీరాజును శాస్త్రప్రకారము నాతండ్రినివలె దహింతును. కావున చితిఁ బేర్పుము అని జటాయువుదిక్కు ముఖమై

తే. ఏది గతి యజ్ఞశీలుర • కేది గూహి, తాగ్నులకు నపరావర్తు • లైనవారి
కుర్వీదాతల కట్టియ • ను త్తమగతి, కరుగు మత్సంస్కృతి మచాజ్ఞ • నమితసత్త్వ,

యజ్ఞశీలురకున్ = యజ్ఞముచేయుట స్వభావకృత్యముగాఁ గలవారికి, గృహస్థులకు, ఆహితాగ్నులకున్ = పంచాగ్ని మధ్యమందుండి తపస్సు చేసినవారికి, ఉర్వీదాతలకున్ = భూమిభోగత్యాగము చేసినవారికి, నైష్ఠికులకు. అపరావర్తులైన

వారికిక = "అరణ్యమియాత్ తతో నపునరేయాత్" అరణ్యమునకుఁ బోయి మరల రాఁగూడదను నియమముగల సన్న్యాసులకు, ఏదిగతి = "గమ్యతఇతిగతిః" పొందవలసిన లోకమో. "ప్రాజాపత్యం గృహస్థానాం బ్రాహ్మ్యం సన్న్యాసినాం స్మృత"మ్మన్నట్లు సన్న్యాసులు పోవు బ్రహ్మలోకమని యర్థము. "నపునరావర్తతే" యని శ్రుతి. మత్సంస్కృతిక = నేను నీకు సంస్కారముచేయుటచేత, అనుత్తమగతికి = దేనికంటె నుత్తమమైనగతి లేదో యట్టిగతికి, మత్ + ఆజ్ఞక = నాయాజ్ఞచే, అమిత సత్త్వ = మితిలేని సత్త్వగుణముగలవాఁడా. విశేష సత్త్వగుణముకలవాఁడగుటచేతనే కదా పరమప్రేమయు, పరార్థము ప్రాణత్యాగము సహించుటయును.

యజ్ఞశీలాదుల లోకమార్గమున పునరావృత్తిరహితులగు ముక్తుల లోకమును వైకుంఠమను పేరుగలదానిని పొందుము. పక్షి కావున కర్మాధికారము లేక పోవుటచేతను, అగ్నిసంస్కారమునకు యోగ్యత లేకపోవుటచేతను, నుత్తమలోకములు లేకపోయినను నాచే నాజ్ఞాపింపఁబడినవాఁడవై ముక్తిని పొందు మని మహేశ్వరతీర్థీయము. అపరావర్తులైనవారి కనఁగా యుద్ధమందు వెనుకంజ పెట్టనివారికని కొందఱు చెప్పెదరు. అట్టిలోకము జటాయు తానే సంపాదించుకొనియున్నాఁడు. దానిని రాదుచంద్రుఁడిచ్చినాఁడనిన నేమియర్థము ? కావున మరల రానివారనఁగా మోక్షమునుండి యనియే గ్రహింపవలెను. ఇందఱి గతులు చెప్పినయేగతి కెప్పుడందురేమో ? ఆ లోకముల మార్గమున మోక్షమునకుఁ బొమ్మని యర్థము. శ్రీరామచంద్రమూర్తి జటాయువునకు మోక్ష మిచ్చినట్లు లీ గ్రంథమునసే గాక మఱికొన్ని పురాణములందును జెప్పఁబడినది.

"ఉవాచ గచ్ఛ భద్రం తే మమవిష్ణోః పరంపద" మ్మని యధ్యాత్మరామాయణము.

సంస్కార మకరో ద్రామః తస్మై బ్రహ్మవిధానతః।
స్వపదం చ దదౌ తస్మై యోగగమ్యం సనాతనమ్।
రాఘవస్య ప్రసాదేన స గృధ్రః పరమంపదమ్।
హరేః సామాన్యరూపేణ, ముక్తిం ప్రాయో త్తగో త్తమఃపద్మపురాణము.

"సుగ్రీవో హనుమాన్ ఋక్షో గజో గృధ్రో వణిక్పథ" యని ముక్తుల నడుమ గణింపఁబడుటచే జటాయువు ముక్తుఁడే.—తిలకము,

రామచంద్రమూర్తి బ్రహ్మవిధిప్రకారము సంస్కరించి యోగులు పొందు సనాతనమైన తనలోకమును నిచ్చెను. రామానుగ్రహముచే నా గ్రద్ద పరమపదము నకుఁ బోయి విష్ణుసారూప్యమును బొందెను.

ఈ విషయమై బాలకాండము ౧౧౬-వ పద్యము వ్యాఖ్య చూడుఁడు.

మోక్షమిచ్చుట పరమాత్మ కార్యము గదా, అట్టి కార్యము రాముఁడు చేయుటంబట్టి యితఁడు పరమాత్మయని స్పష్టమగునుగదా. అట్లైనచో రామ

చంద్రమూర్తి తా నందఱకు మనుష్యుఁడుగా కనఁబడవలయునని ప్రయత్నించుట "ఆత్మానం మానుషం మన్యే" నేను మనుష్యుఁడ నని తలఁచెద నని చెప్పుట వ్యర్థమేకదా యని పూర్వపక్షము. సమాధానము—(౧) ఇచ్చట నడవిలో నేమి జరిగినది వాల్మీకి చెప్పవఱకు నెవరికిఁ దెలియదు. రావణవధలో నా రహస్యము బయలుపడెను.—(౨) మనుష్యభావముచేఁ జూచినను "సత్యేన లోకాన్ జయతి" యని సత్యముచే రామచంద్రుఁడు లోకములనెల్లఁ దన స్వాధీనపఱచుకొ నెనఁటకదా యర్థము. విశ్వామిత్రుఁ డల్పతపస్సుచే చండాలుని స్వర్గమునకుఁ బంపఁగలిగెనేని యట్టి విశ్వామిత్రుఁడుచే పరమాత్మగా గ్రహింపఁబడిన రామచంద్రమూర్తి వైకుంఠమును, ముక్తికి యోగ్యుఁడగు జటాయువంటివాని కిచ్చుట యేమి యబ్బురము! కావున నిందు విపరీతచర్య యేదియుఁ గానరాదు.

ఈ రహస్యవిషయము బ్రహ్మపరముచే యోగబలముచే వాల్మీకి తెలిసి కొనెనుగాని తక్కినవా రేమి యెఱుఁగుదురు? కావున మాయామానుషత్వమునకు హానిలేదు.

జటాయువు ఋషులవలె మోక్షార్థమై పరమాత్మోపాసనము చేయు లేదు. అట్టివానికి రాముఁడెట్లు మోక్షమిచ్చెను? అనుచో నందఱకేల యిచ్చు రాదు? అని ప్రశ్నింపము. సమాధానము-మోక్షమున కాత్మోపాసన యొకటిగా మార్గముకాదు. మార్గములు పెక్కు లున్నవి. భగవద్గీతయందు కర్మము, జ్ఞానము, రాజయోగము, భక్తి, ప్రపత్తి, క్షేత్రక్షేత్రజ్ఞజ్ఞానము, అవతారజ్ఞానము, లోనైనవి చెప్పఁబడెను. బ్రహ్మసూత్రములందు మువ్వురిండువిద్యలు చెప్పఁబడెను. ఇం దేది లేకున్నను పేరిమి యొక్కటియే మోక్షసాధనమని శాస్త్రములు చెప్పుచున్నవి. విష్ణుపురాణమున "తేషు భగవదంశే ష్వనురాగిణ: కోసలసగర జానపదా స్తేపి తన్మానసా స్తత్సాలోక్యతా మాపుు" అని కోసలదేశమందలి సగరములవారు పల్లెలవారు రాముని జూచినను జూడకున్నను ఆయనయం దనురాగముగలవారై మోక్షముగాంచిరని విష్ణుపురాణమునఁ జెప్పఁబడెను. శ్రీ భాగవతంబున బృందారణ్యమందలి కృష్ణునందలి యనురాగముచే బశుపక్ష్యాదులు మోక్షముగాంచెనని చెప్పఁబడెను. కామముచే గోపికలు, భయముచే గంసుఁడు, వైరముచే శిశుపాలుఁడు, ముక్తిగాంచిరని చెప్పఁబడెను. కావున సనన్య మనస్కుఁడై భగవంతునకై రాజ్యము ప్రాణము ధారవోసి యాయన సముఖమందు నాయనపై దృష్టి మనస్సు నిలిపి ప్రాణమువిడిచి యాయనచే శాస్త్రవిహిత సంస్కారము పొందిన జటాయువునకే మోక్షములేదేని మఱి యెవరికిఁ గలదు? ఇట్లుచేసినవారి కెవరికైన శ్రీరామచంద్రమూర్తి మోక్ష మిచ్చునుగాని వికృతి బద్ధులై కామదాస్యులై భక్తిశూన్యులైన యందఱకు మోక్ష మిట్లు కలుగును? ఏ మార్గమునైన మనస్సును భగవంతునందు నిలుపకున్న ముక్తిలేదు. మార్గము

ప్రథానముకాదు. జటాయువునకంటె నెక్కువత్యాగి యెవడు? కావున జటాయువు నకు మోక్షమిచ్చుట యుక్తమే. ఈ జటాయువునకు శ్రీరామచంద్రమూర్తి సంగల్పమాత్రముననే మోక్షమిచ్చుటచే శ్రీరామచంద్రమూర్తి మాయలో మునిగి నాడనియు స్వరూపజ్ఞానము లేనివాడయ్యెనియుఁ జెప్పెడివారి దుర్వాదము నిర్మూలితము.

కం. అని వులుఁగుఁజేనిఁ జితపై, నునిచి శిఖిం గొలిపి, రఘుకులోత్తముఁ డార్ద్ర
దన చుట్టనువలె దహనం, బును బొనరించి గోహిమాంసమున బిండంబుల్.

తా. అని జటాయువును చితపైఁ బెట్టి యగ్నిరగిల్చి రామచంద్రుఁడు శోక ముతోఁ దన తండ్రికివలెనే నిష్పాపెట్టి జింకమాంసముతోఁ బిండములుచేసి;

తండ్రికివలెనే నిష్పాపెట్టి యనుటచే నౌరసుఁడు కొడుకు తండ్రిని దహించునపు డేమంత్రములు చెప్పునో యామంత్రములు చెప్పెనని భావము.

సీ. ఘటియించి లేఁబచ్చి ♦ కను వాని నిల్పి ద్వి, జాతులు మానవ ♦ ప్రేతమునకు
స్వర్గసంప్రాప్తికై ♦ చదివెడు పైత్యక, మంత్రంబులెల్ల స ♦ మ్మతి జపించి
గోదావరిన రాచ ♦ కొమరు లిద్దఱుఁ దోఁగి, గ్రద్దతేనికి నుద♦కంబు లీసు
మిసుల దుష్కరమును♦ మేలి కీర్తికరంబు, కార్యంబు గావించి♦కదనమునను

ఆ మృతిని గాంచియున్న ♦ గృధ్రరాజు మహర్షి, కల్పుఁ డైనయవని ♦ కాంతుచేత
సంస్కరణముఁ గాంచి ♦ చనె సుధపుణ్యలో, కముల కంతఁ బుణ్య♦కర్మనిధులు.

లేఁబచ్చికక = లేతపచ్చికమీఁద, ద్విజాతులు = బ్రాహ్మణులు, అనఁగా క్షత్రియుఁడగు రామచంద్రుఁడు కర్తగావున క్షత్రియోచితమైన మంత్రములు బ్రాహ్మణులు చదువునట్లుఁజేసి చెప్పవలెను. దుష్కరమును కీర్తికరంబు కార్యంబుఁ గావించి యనుటచే నిష్కారణముగా క్షిప్రసంగమము లేదు. మానవప్రేతమునకు = మనుష్యశవమునకు. ప్రేతశబ్దము శవమునకు, దేహము విడిచిపోయిన జీవునికిఁగూడ నన్వయించును. కొన్ని కార్యములు శవమునకై చేయఁబడలయును. కొన్ని జీవునకై చేయఁబడలయును. అవి రెండును చేసెనని భావము. నరకమునకుఁ బోఁజీవుఁడు కదా ప్రేత మనిపించు కొనును! జటాయు వట్టివాఁడుకాఁడే! కావున ప్రేతమునకుఁ జెప్పు మంత్రములు ముక్తుని కన్వయించునా యని సందేహము.

మనకు శాస్త్రము ప్రమాణము. ముక్తునకు సపిండాదులు నిషేధింపఁబడలేదు. ఒకఁడు ముక్తుఁడుకానీ కాకపోనీ, ఈ మంత్రములవలన వానికి లాభముండనీ లేకపోనీ, శాస్త్ర ప్రకారము కర్మమంతయుఁ జరుగవలసిందే. ముక్తుఁడెవఁడో, ప్రేత మెవ్వఁడో, నిర్ణయింపఁగలవా రెవ్వరు? ఒకఁడు ముక్తుఁడనుకొని కర్మహీని గావించినమేని వాఁడు ముక్తుఁడు కాకుండినచో ప్రేతమునకుఁ గర్తకుఁ కూడ హాని కలదు. జటాయువు ముక్తుఁడని రామునకుఁ దెలియుండియుఁ బ్రేత కార్యములు చేయుటచే నెట్టివాఁడైన యథావిధి ప్రేతకార్యములు వరుగవలయును. ఇంతకు

నీకర్మము పితృపూజ కావున పూజాంగముల లోపముకారాదు. మోక్షప్రవక్తి శూద్రాదులకు పశుపక్ష్యాదులకుఁ గలదా? ముక్తికిమార్గ మొక్కటియే యను నియమ మెట్లులేదో యొక్కజాతికేము క్తి యనునియమము లేదు.

గీ॥ దనుజ భుజగ యక్ష ♦ దైత్య మృగాభీర, నుందరీవిహంగ ♦ శూద్రశబరు
లైనఁ బావజీవు ♦ లైన ముక్తిఁబొందు, రఖిలజగము విష్ణుఁ ♦ డనుచుఁ దలఁచి.
—భాగవతము.

శ్లో॥ పశు ర్మనుష్యా పక్షీ వా యేచ వైష్ణవ సంశ్రయాఃl
తేనైవ తే ప్రయాస్యంతి, తద్విష్ణోఃపరమంపదమ్॥

ఇట్టిప్రమాణము లుండుటచే ముక్తి యొకరిసొత్తుగాదు. ప్రేమ సర్వజీవి సామాన్యము. పరమప్రేమయే ముక్తికి సాధనము. కావున నదిగలయేజీవియైనను ముక్తికి యోగ్యతగలదగును. ఆత్మలన్నియు సమానములు, ఏకాకారములు, సచ్చిదానందస్వరూపములు, సచ్చిదానందగుణకములు, కావున భేదములేదు. ప్రేమ ఆత్మగుణముగాని దేహగుణముకాదు. కావున నుపాధులైన దేహము లేవియైనను ప్రేమను బాధింపఁజాలవు. కావున పరమప్రేమగల యేయాత్మయైనను వీయుపాధి యం దున్నను ముక్తికి యర్హమేయగును, లేదా పరిపూర్ణత్యాగమైన నుండ వలెను. అట్టిగుణము జటాయువునందుఁ గలదు. కావున నట్టిఫలము నొందుట వింత గాదు. సన్న్యాసులు బ్రహ్మలోకమునకుఁ బోయి, పరాంతకాల మందుండి బ్రహ్మ తోడ ముక్తులగుదురు. భక్తులు నూటిగాఁ బోవుదురు. మధ్యమార్గమున నిలువరు. ఇది భేదము.

తా. పిండములుచేసి, లేతపచ్చికమీఁద వాని నుంచి బ్రాహ్మణులు స్వర్గ సంప్రాప్తికై మనుష్యప్రేతముల నుద్దేశించి చదువుమంత్రములఁ జదివి గోదావరిలో నిరువురు స్నానముచేసి జటాయువునకు నీళ్లువిడిచి చేయుటకు మిగుల నసాధ్యమై నదియు మిక్కిలికీర్తినిగలిగించునది యగుకార్యంబు గావించి యుద్ధమునందు (శస్త్రాస్త్రసంపన్నుఁడైన రామచంద్రమూర్తి రావణు నెట్లుపరిభవించెనో యట్లు జటాయువు నిరాయుధుఁడై బహుగై పరిభవించెను. ఇది యసాధ్యము కీర్తికరము గాదా) మరణించియున్న గృధ్రరాజు మహాత్మాగమానుఁడైన రామచంద్రుచేత సంస్కారమునొంది పుణ్యలోకములకుఁ బోయెను. జటాయువును దహించి యామ్య సూక్తవైష్ణవసూక్తముల జపించి గోదావరిలో స్నానముచేసి తర్పణముచేసి రోహిణీమాంసమున పిండము లిచ్చి రని క్రమ మెఱుఁగునది. ఈకార్యము దుమ్మగూడి మున కెదురుగాఁ బడమటవైపున నుండుగుట్టమొద్ద జరిగెను. ఇచ్చట నొకయాక్షేపము—రామచంద్రమూర్తి యుత్తమక్షత్రియుఁడుకదా! తిర్యగ్జాతియైన పక్షికిఁ బైతృకకర్మము చేయవచ్చునా? జాతివిహీన భక్తివిహీను లగువారియండే కాని పరమభక్తిపరులందు గాదు. కావున "నశూద్రా భగవద్భక్తా, విప్రాఃభాగవతా

స్మృతాః, సర్వవర్ణేషు తే శూద్రా, యేష్వభక్తా జనార్దనే." విష్ణుభక్తి గలవాడు శూద్రుడనబడడు. వాడు విప్రుడు, భాగవతుడు అని చెప్పబడును. అన్ని వర్ణములయందు విష్ణుభక్తి లేనివాడు శూద్రుడని యుండుటచే నిచ్చట జాతివిపక్షకారాదు. ఈవచనము "అపశ్యోవా అన్యోగో అశ్వేభ్యః" లోనగువానివలె ప్రశంసాపర మనరాదు. ఏలన నున్నదున్నట్లు గ్రహించుటవలనఁ గలుగుబాధలేదు. మఱియు బ్రాహ్మణత్వము మొదలయినజాతులు శాస్త్రమువలనఁ దెలియఁదగినవే కాని గోవుల వలె రూపముచేఁ దెలియఁదగినవి కావు. గోత్వాదులవలెఁ దెలియ సాధ్యమగునేని వానితో సమానముగా శంకింపవచ్చును. ఈ కారణముచేతనే విశ్వామిత్రునకి క్షత్రియత్వము తొలగించి బ్రాహ్మణత్వము కలిగింపఁబడిన దని బాలకాండమునఁ గలదు. ఈయర్థము శబరీవృత్తాంతమందును జెప్పఁబడును. మఱియు నిది దేవీవివాహమువలె నితిహాససంబంధమైన యొకానొక వ్యక్తి విశేషమునకు మాత్రము చెల్లునని చెప్పనవకాశములేదు.—గోవిందరాజీయము.

ఓయీ! మృతులయినవారికిఁ బుత్రులో జ్ఞాతులో ప్రేతకార్యములు చేయవలయును గాని యితరులు చేయవచ్చునా?

శ్రాద్ధేన పరదత్తేన గతః ప్రేతోపి సద్గతిమ్।
కిం పునఃి పుత్రదత్తేన పితా యాతీతి చాద్భుతమ్॥ గరుడపురాణము, 7-64.

మరణించినవానికిఁ బరులు శ్రాద్ధము పెట్టినంతనే ప్రేతత్వము పోయి సద్గతి లభించును. ఇఁక పుత్రులు పెట్టిన శ్రాద్ధముచేఁ దండ్రులకుఁ బరలోకము వచ్చుట చెప్పనేల?

ప్రేతస్యపుత్రో దాహాది దద్యాచ్చే దౌరస స్సుతః।
బహుత్వేతు గుణే దద్యాత్, సామ్యేతు జ్యేష్ఠ ఏవతు॥

మరణించినవానికి దహనాదికర్మములు ఔరసుఁడే చేయవలయును. అట్లు కాన కన్నకొడుకు లెక్కువమంది యుండిరా వారిలో గుణవంతుఁడు చేయవలెను. అందఱు గుణవంతులేయైరా, వారిలోఁ బెద్దవాఁడు (వయస్సుచేఁగాని సవర్ణస్త్రీయగు పెద్ద భార్యకుఁ బుట్టినవాఁడుగాని) చేయవలెను.

పుత్రాణాం మధ్యమో వాపి కనిష్ఠో జ్యేష ఏవవా।
పితుర్యస్తు ప్రియతమఃి సర్వం తేనైవ కారయేత్॥

కొడుకులందు నడిమివాఁడుగాని, కడపటివాఁడుగాని, పెద్దవాఁడుగాని తండ్రి కెవఁడు ప్రియుఁడో వాఁడే యన్నికార్యములు చేయవలెను.

పుత్రా స్సర్వే పితుర్ద్విష్టాఃి, పత్నీ భ్రాతా సఖాపివా।
అగ్నిదాహాది కర్మాణి కుర్యుఃి పుత్రాదయఃి పితుఃి॥ వైద్యనాథీయము.

అందఱు కొడుకులు తండ్రి కిష్టులు గారేని మరణించినవాని భార్యయో,

సోదరుఁడో, స్నేహితుఁడో, పుత్రికలో, శిష్యులు మొదలైనవారో దహనాదికార్యములు చేయవచ్చును.

ఎవరు చేయరేని యీదేహపు రాశినఁ జేయవచ్చును. కావున రామచంద్ర మూర్తి చేసినది యకార్యముగాదు.

కం. మన సెల్ల నతనిపై నిడి, మనమునఁ దద్వాక్యములను ♦ స్మరియించుచు భూ
తనయాధిగమనవాంఛను, వససీమం జనిరి విష్ణు ♦ వాసవులక్రియ౯. ౧౧౭౯

తా. ఇట్లు వారు కర్మము నిర్వర్తించి జటాయువుపై మనస్సుంచి సీతాదేవి మరల నీకు లభించునని యతఁడు చెప్పిన మాటయందు విశ్వాసముంచి సీతాదేవిని బొందు కోరికతో నింద్రోపేంద్రులవలె నడవులజాడఁ బట్టుకొని పోయిరి.

—♦ ౬౯-వ సర్గము. లక్ష్మణుఁడు రామోముఖిని విరూపఁ జేయుట. ♦—

చ. పడమరదక్షిణంబుగను ♦ భార్థివపుత్రకు లేగి కొంత యా
యడవికి మూఁడుక్రోసులు మ ♦ హాటవిఁ గ్రొంచమునఁ బొచ్చి యందుఁ దా
రెడ నెడ మార్గఖేదమున ♦ వృక్షమునీడలఁ గూరుచుండుచున్
బడఁతుక రోయుచుం జనిరి ♦ వ్యాళమృగాండజబంధురాటవిన్. ౧౧౮౦

పడమరదక్షిణంబుగను = నైఋతిమూలగ, ఎడనెడన్ = నడుమనడుమ, మార్గఖేదమునన్ = దారినడచుటవలనఁ గలిగిన బడలికచే —ఇట్లు చెప్పుటచే దీర్ఘప్రయాణము చేసినట్లు తోఁచెడిని. వ్యాళ = సర్పములచేతను, మృగ = జంతువులచేతను, అండజ = పక్షులచేతను, బంధుర = నిండిన-దట్టమైన, అటవిన్ = అడవియందు.

తా. ఆ రాజకుమారు లిరువురు నైఋతిమూలగ కొంతదూరము పోయి యా యడవికి మూఁడుక్రోసులదూరమున నున్న క్రొంచారణ్యమునఁ బ్రవేశించి యందు దారినడచిన బడలికదీఱ నడుమ నడుమ చెట్లనీడలఁ గూరుచుండుచు, సర్పములు మృగములు పక్షులు విశేషముగఁ గల యా యడవియందు సీతను వెదకుచుఁ బోయిరి.

ఉ. దానిని దాఁటి తూర్పుగ మ♦ండగసంబున మూఁడుక్రోసులన్
గోన రసాతలాభ మయి ♦ ఘోరమృగం బయి శాశ్వతాంధ మా
దానిని డాయఁ బోఁ గలఁతి ♦ దవ్వున భీకరదైత్య తీక్ష్ణదం
ష్ట్రానన ముక్తమూర్ధజ మృ ♦ గాదన లంబచిపిండ వారలన్. ౧౧౮౧

రసాతలాభము = పాతాళముతో సమానమయి, శాశ్వతాంధము = సూర్యరశ్మి ప్రవేశింపకుండుటచే నెడఁదెగని చీఁకటిగలదై, అలఁతిదవ్వునన్ = కొంచెము దూరమునందు, భీకరదైత్య = భయముకలిగించు రాక్షసి, తీక్ష్ణదంష్ట్రానన = వాడి కోఱలుగల నోరుగలది, ముక్తమూర్ధజ = విరియఁబోసికొనిన తలవెండ్రుకలు గలది, మృగాదన = మృగములఁదినునది, లంబచిపిండ = ప్రేలాడు పొట్టగలది.

తా. ఆ క్రౌంచారణ్యము దాటి తూర్పుగఁ బోయి, మతంగ వనంబునందు మూఁడుక్రోసులదూరమున పాతాళస్థువలెనై మిగుల భయంకరమై శాశ్వతమైన గాఢాంధకారముగల యొకకోనను సమీపింపఁగాఁ గొంచెము దూరమునందే భయంకరరాక్షసి వాఁడికోఱలు గలదై తలవెండ్రుకలు విరియఁబోసికొని మృగములఁ దినుచు క్రేళాడు పొట్టగలది.

చ. కనుగొని చేర వచ్చి మునుఁగాఁ జనులక్ష్మణు నాఁగి కేల నా
తని బిగిఁగౌఁగిలించి తమి ♦ దానవి యిట్లను నీకుఁ బెండ్లమా
దును జనుదెమ్మ యీడుకొనఁ ♦ దూర్ణమజీవితకాల మంతయున్
ననతటినీతటాళిఁ ; బ్రియ♦నాథ! యయోముఖి యుండు నజ్ఞనుల్. ౧౧౮ ౨

ఆఁగి=నిలిపి, బిగిఁ = గట్టిగా, తూర్ణము = వేగముగ, పనతటినీతటాళిఁ = అడవి ప్రదేశములందు, వీటియొడ్డులందు.

తా. వారల నడ్డగించి వారిలో ముందుపోవుచున్న లక్ష్మణు నిలిపి చేతులతో నాయనను గట్టిగాఁ గౌగిలించి మోహముతో నారాక్షసి యిట్లనియె 'ప్రియనాథ! నీకు నే బెండ్లము నయ్యెదను. మనము బ్రతికినంతకాలము మడపులందు నేళ్ళయొడ్డులందు నాడుకొందము. త్వరగా రమ్ము పోదము నాపే రయోముఖి యందును.' అయోముఖికి హయముఖి యని పాఠాంతరమున గలదు.

క. అనుడు సుమిత్రాపుత్రుఁడు, కనలున ఖడ్గంబు దూసి ♦ క్రూరమున ముక్కున్
జనులున్ వీనులు నఱికిన, ననితయు మొత్తాడు చరిగె♦ వచ్చిన క్రోవక్.

కనలున్ = కోపముచే, వీనులు = చెవులు.

తా. అని చెప్పఁగా లక్ష్మణుఁడు కోపించి కత్తిదూసి దాని ముక్కు చెవులు చన్నులు కఱుక్కున నఱికఁగా నది మొఱ్ఱో యని మొత్తుకొనుచు వచ్చినదోవఁ బట్టుకొనిపోయెను.

క. అది చనఁ జనుచో గహ్వర, పదమున సోదరులు రాముఁ ♦ బలికెం దమ్ముం
డెద చెదరె నెడమ బాహువు నదరెడి నశుభంబు గలుగు ♦ నని తోఁచె జుమీ.

తా. అది వెడలిపోఁగాఁ దమదోవనఁ జా మాయడవియందుఁ బోవు సమయంబున రామచంద్రమూర్తితో లక్ష్మణుఁ డిట్లనియె–'అన్నా! గుండె చెదరెను. ఎడమభుజ మదరుచున్నది. ఏదియో కీడు కలుగునని తోఁచుచున్నది చుమా!

క. అన్నా! నావలుకులు విని, సన్నాహంబున నుండు ♦ సంకల మెదో రా
నున్నది పంచులకము మన, కు నిశ్చయజయముఁ దెల్ప ♦ గూసెడి వింటే.

సన్నాహంబునను=యుద్ధప్రయత్నమున, పంచులకము=ఒకానొక పక్షి పేరు, నిశ్చయజయము=జయము నిశ్చయమని, శౌర్యనిధివలె నీ యయోముఖి యెవరినో రాక్షసులను బిలుచుకొని వచ్చునని సందేహము.

తా. అన్నా! నామాట వినుము. మనకేదో నష్టము రాఁబోవుచున్నది. యుద్ధ

ప్రయత్నమున నుండుము. కష్టమువచ్చినను మనకు నిజముగా జయము కలుగునని యీ వంచులక్షణము కూతనలనఁ దెలియుచున్నది.

చ. అని నిటు వార లిర్వురు పథాంతరవీథుల రోయుచుం జనఁ
ఘనతరనిస్వనంబు వన కాండ విదారణదక్షమై నభం
బును నిబిరీసవాతపరిపూరితముం బచరించి వీచినఁ
విని యిది యేమటంచు నటపీస్థలి రోయుచుఁ గాంచి రొక్కెడన్. ౧౧౪౬

ఘనతరనిస్వనంబు = మిగుల గొప్పధ్వని, వన కాండ = వనసమూహములను, విదారణదక్షమై = చీల్చు సామర్థ్యముగలదై, నభంబును = ఆకాశమును, నిబిరీస = దట్టమైన, వాత = గాలిచే, పరిపూరితంబు = నిండినది, పచరించి = చేసి, అటవీస్థలిన్ = అడవియందు

తా. అని లక్ష్మణుఁడు చెప్పఁగా వార లిద్దఱు నడవులలో వెదకుచుఁ బోవుచుండఁగా నా యడవియందు నాకాశమును పెద్దగాలిచే నించి యడవిని చీల్చునట్టి పెద్దధ్వని వినవచ్చెను. అదివిని యేమి యిదియని యడవియందు వెదకుచుండఁగా నొక్కచోట.

—• రామలక్ష్మణులు కబంధునిచేఁ జిక్కుట •—

మ. గిరిసంకాశుని భూరివక్షుని శిరోగ్రీవావిహీనున్ మహా
ఖరరోమావృతు నీలమేఘనిభు మే ఘస్వాగ్జగుర్ఘోషు భీ
కరవక్త్రస్థలలాట దేశగపిశంగస్ఫార పక్ష్మాయతా
గ్నిరుచిస్ఫీతశుభేతరైకనయను స్దీప్తన్మహాదంష్ట్రునిన్. ౧౧౪౭

గిరిసంకాశునిన్ = కొండవంటివానిని, భూరివక్షుని = పెద్దయొమ్ముగలవానిని, శిరోగ్రీవావిహీనునిన్ = శిరస్సు మెడ లేనివానిని, మహాఖరరోమావృతున్ = మిగుల బిఱుసైన వెండ్రుకలచే గప్పఁబడినవానిని, నీలమేఘనిభున్ = నల్లని మబ్బుతో సమానమైనవానిని, మేఘనిస్వాగ్జగుర్ఘోషున్ = మేఘధ్వనివలె పెద్దధ్వనిఁ జేయువానిని, భీకర = భయంకరమైన, వక్త్రస్థల = మోమ్ముననందుండు, లలాట దేశ = నొసటియందలి, పిశంగ = పచ్చవర్ణముచే, స్ఫార = ప్రకాశించు, పక్ష్మ = ఱెప్పలుకలదై, ఆయత = నిడుపైన, అగ్నిరుచి = అగ్నినంటి కాంతిచే, స్ఫీత = ఎక్కువైనదియు, శుభేతర = అశుభమైన, ఏకనయనున్ = ఒంటికన్ను గలవానిని, "ఊరమున రెండుకన్నులు" అను భాస్కరుని వాక్యమునకు నాధారము గానరాదు, దీప్తత్ + మహాదంష్ట్రునిన్ = ప్రకాశించు పెద్ద కోఱలు గలవానిని.

తా. పర్వతమువలెఁ బెద్దదేహము గలవానిని, పెద్దయొమ్ముగలవానిని, తల మెడలేనివానిని, బిఱుసువెండ్రుకలు గలవానిని, నల్లనిమబ్బువంటివానిని, ఉఱుమువంటి ధ్వనిగలవానిని, మోమ్మునఁగల నొసటియందు పచ్చనివన్నె గలిగి నిప్పులవలెనుండు పెద్దకన్ను నొకటిగలవానిని, పెద్దకోఱలు గలవానిని.

మ. అటవీస త్త్వమృగద్విపాదికవికర్షాకర్షఖేలాప్రలం
పటునిక్ యోజనదీర్ఘ బాహుయుగళిక్ మార్గస్థితుక్ భీముఁ బ్ర
స్ఫుట ఘోరాస్యుఁ గబంధుఁ గాంచి తతిక్షుం బోవంగ నా దైత్యుఁడుక్
బటుదోర్దర్ప మెలర్ప నాయువుపురక్ బాహాయుగిం బట్టినక్. ౧౧౮౮

అటవీస త్త్వ = అడవి జంతువులగు జింకలను నేనుఁగులు మొదలగువానిని, వికర్ష = ఎదలుట, ఆకర్ష = లాగుకొనుటయనెడి, ఖేలాప్రలంపటునిక్ = ఆటయందు సభిలాషగలవానిని, యోజనదీర్ఘ బాహుయుగళిక్ = యోజనము నిడివియగు రెండు చేతులు గలవానిని, మార్గస్థితుక్ = తమత్రోవ కడ్డముగా నుండువానిని, భీముక్ = చూచువారికి భయము కలిగించువానిని, పరిస్ఫుటఘోరాస్యుక్ = తేజరిచిన భయంకర మైన నోరుగలవానిని, కబంధుక్ = మొండెము గలవానిక్, బాహాయుగిక్ = రెండు చేతుల.

తా. జింకలు, ఏనుఁగులు మొదలగు నడవిమృగములను విసుచుట లాగుట యనునాటయందు నాసక్తుఁడగువానిని, యోజనము పొడవు చేతులు గలవానిని, తమ త్రోవలో నుండువానిని, నోరు తెఱచికొనియుండువానిని, కబంధుని గమనింపఁగా నా రాక్షసుఁడు తన భుజబలముఁ జెంపున రెండుచేతులతో వారిని బట్టుకొనెను.

కం. ఖరకర తేజో యుతతను, ధరులు భయంకరశరాసధరులు కృపాణీ
కరులు మహాబలు లిద్దఱు, పరుచేతికిఁ జిక్కి కీడుపడి రవ్వేళక్. ౧౧౮౯

ఖరకర తేజోయుత=సూర్యుని తేజస్సువంటి తేజస్సుతోఁగూడిన, తనుధరులు=దేహములు ధరించినవారు, భయంకరశరాసధరులు=భయంకరమ్మైన విండ్లను ధరించినవారు, కృపాణీకరులు=చేతఁగత్తులుగలవారు, మహాబలులు = విశేషబలము గల వారు, పరుచేతికిక్ = శత్రువుసిచేతికి.

తా. సూర్యుని తేజస్సువంటి తేజముగల దేహముగలవారు, పెద్దవిండ్లను ధరించినవారు, చేఁగత్తులుగలవారు, మహాబలము గలవారయ్యును నాసమయమున వారిద్దఱు శత్రువులచేతఁ జిక్కి యాపదపడినవారైరి.

కం ధీరుఁడు శూరుఁడు రాముఁడు, ధీరతఁ గొల్పడఁడ విగతధృతి తమ్ముఁడు కా
మారమున ధైర్య మానమి, చే రామునితో విషణ్ణచిత్తుం డగుచున్. ౧౧౯౦

కొల్పడఁడు = పోగొట్టుకొనినవాఁడుకాఁడు, విగతధృతి = ధైర్యముపోయిన వాఁడు, కౌమారమునక్ = బాల్యముచేత, విషణ్ణచిత్తుండు = వ్యసనముతోఁ గూడిన మనస్సుగలవాఁడు. రాముఁడుకూడఁ జిక్కుపడుటచే ధైర్యముచెడె నని భావము.

తా. రామచంద్రమూర్తి ధైర్యముగలవాఁడు, పరాక్రమముగలవాఁడు. కావున ధైర్యము వదలినవాఁడుకాఁడు. లక్ష్మణుఁడు చిన్నవాఁడు, ధైర్యము చాలనివాఁడు. కావున వ్యసనపడుచు నన్నతో నిట్లనెను.

వయస్సుపట్టిచూచిన రామచంద్రమూర్తికంటె లక్ష్మణుఁడు రెండు దినములు

చిన్నవాఁడు. ఇంతభేదము వయస్సునుబట్టి వచ్చినదికాదు. పాయసపరిమాణమునుబట్టి వచ్చినది కావున రామచంద్రమూర్తిలో సగమువాఁడే లక్ష్మణుఁడు. ఆ కారణముచే లక్ష్మణుఁడు తుమారుఁ డనఁబడెనుగాని వయస్సుచేఁగాదు.

శా. అన్నా ! నాగతిఁ గంటె చిక్కితిని దేవారాతిచే వీనివా
త న్నన్నుం బడ వీడి పర్వెడుము దూఁద వ్వీవడే నెట్టులే
జెన్నార్ సతిఁ గాంచనేర్తు వని తోఁచెఁ, రాజ్యలక్ష్మి సుసం
పన్నత్వంబునఁ గ్రాలువేళ ననుఁ మర్షం బోకుమీ యెన్నఁడుఁ. ౧౧౯-౧

దేవారాతిచే = రాక్షసునిచేత, వాతఁ=నోట, రాజ్యలక్ష్మి సుసంపన్నత్వం బున = రాజైశ్వర్యము పూర్ణముగా ననుభవించునపుడు.

తా. అన్నా ! నాగతి చూచితివా ? రాక్షసునిచేతఁ జిక్కితిని. వీనినోటం బడునట్లు నన్ను వదలి నీవైసను దూరముగాఁ బరువెత్తుము. ఇరువురిలో నొకరు బ్రదికినను మేలేకదా ! ఏవిధముగానైన నీవు నీభార్యను గలిసికొనఁజాలుదువని తోఁచుచున్నది. కాఁబట్టి నేను నిన్నొకటి ప్రార్థించెదను. నీవు రాజువై రాజ్యసంపద పూర్ణముగా ననుభవించువేళ నన్ను మఱచిపోకుము. జటాయువువలె లక్ష్మణుఁడును రామునకై ప్రాణము గోలుపోయి సేవసేయఁగోరెను.

కం. అని సౌమిత్రి వచించిన, విని రాముఁడు నీవు నిట్టివిధమున వగవఁ
జనునే యనుచుండఁగ న,ద్దనుజుఁడు వారలకు ననియెఁదారుణ ఫణితిఁ. ౧౧౯-౨

తా. అని లక్ష్మణుఁడు చెప్పఁగా విని రామచంద్రమూర్తి లక్ష్మణా ! నీవు గూడఁ బిటికినావలెఁ బామరువలె వ్యసనపడవచ్చునా ! ఇప్పుడేమి మించిపోయినదని చెప్పుచుండఁగా నారాక్షసుఁడు భయంకరమైన విధముగ నిట్టులనెను.

ఉ. ఎవ్వరు మీరు? చాపనిశితేషువు లూని విషాణు లట్టు లి
ట్లిప్పని నేల క్రుమ్మరెదరెంతయు నాఁకొను నాదునోటిలో
నివ్విధిఁ గూల నేమిటికినిచ్చటికిం జనుదెంచినారు ? మీ
కెవ్వలనఁ మనంగ వశమే యిఁక, నిండెను నూఱు వర్షముల్. ౧౧౯-౩

చాపనిశిత + ఇషు + అసులు = విల్లు, వాఁడిబాణములు, కత్తులు, విషాణు లట్టులు=కొమ్ములుగల యెద్దులవలె, ఆఁకొను=ఆఁకలిగొనిన, ఎవ్వలనఁ=వీయుపాయ ముచేనైనను, మనంగఁ = బ్రతుకుటకు.

తా. మీరెవ్వరు ? విండ్లు, బాణములు, కత్తులు ధరించి వాడికొమ్ముల కోడెల వలెఁ దిరుగుచున్నారు. ఆఁకలిగొనిన నా నోటిలోఁ బడుటకై యింత దూర మేల వచ్చితిరి? నాబారిఁబడి మీరేయుపాయముచేనైనను బ్రదుకఁజాలరు. మీకు నూఱు వర్షములు నేటితో ముగిసెను.

కం. అని క్రొవ్వడర వచించెడి, దనుజుని పలుకాలకించి తమ్మునితో భూ
తనయావల్లభుఁ డను మో, మున వెల్లఁడనంబుదోఁప మునుకొను వగచేఁ.

క్రొవ్వడరక = గర్వమతిశయింపఁగా, వెల్లఁదనంబు = తెలుపు.

తా. అని గర్వించి పలుకుచున్న రాక్షసునిమాట విని లక్ష్మణునితో రామచంద్రమూర్తి మోము వెలవెలఁబోఁగా వ్యసనము ముంచుచుండఁ దమ్మునితో నిట్లనియె.

క. కష్టంబు మీఁదఁ గష్ట మ,నిష్టంబుగ దాపరించి ♦ యిటు మనుగడకే
రిష్టంబు గూర్చె వ్యసనం, బిష్టాంగన లభ్యపడక♦యే పోయెఁ గదా. ౧౧౯-౫

అనిష్టంబుగక = దుఃఖకరముగ, మనుగడకే = బ్రతుకుపాటునకే, రిష్టంబు = అశుభము, ఇష్టాంగన = ప్రియురాలు.

తా. దుఃఖకరముగఁ గష్టముమీఁదఁ గష్టము కలుగుచుఁ దుదకు మనకు బ్రతుకునకే ముప్పువచ్చెను. ప్రియురాలు లభింపకయే పోయెను. భార్యను బోఁగొట్టుకొని మరల రాఁబట్టుకొనకయే రాముఁడడవిలోఁ జచ్చెనను నపకీర్తి వచ్చెను. అట్లు ప్రియురాలిని కష్టమునుండి తప్పించినవాఁడను గాకపోయితిని. ఆ కార్యమైయుండిన మరణభయము లేదు.

క. అన్నన్న ! కాలశౌర్యం బెన్నఁటి నవ్యాహతంబొ ♦ యెఱిఁగితె భూమ్యు
త్పన్నప్రాణులపై నిను, నన్నుఁ దుఃఖములచేత♦నవయఁగఁ జేసెఁ. ౧౧౯-౬

అవ్యాహతంబో = ఎదురులేనిదో, భూమ్యుత్పన్నప్రాణులపై = భూమియందుఁ బుట్టిన భూతములమీఁద, మనుష్యవేషములు ధరించినంతమాత్రమున మనకే యిన్నికష్టములు వచ్చుచున్నవే. యిఁకఁ గర్మబద్ధులై పుట్టినవారి గతి యేమియను భావము. నవయఁగఁక = కృశింపఁగ, అన్నన్న-ఆశ్చర్యార్థకము.

తా. కౌసల్యకుమార ! ఏమి యీ యాశ్చర్యము ! భూమిమీఁదఁ బుట్టిన ప్రాణులపైఁ గాల మెంతశౌర్యముగలదో చూచితివా ! నిన్ను నన్నుఁగూడ దుఃఖములచేఁ గృశింపఁజేసెను. మనగతియే యిట్టులయినపుడు కాలమున వశపడక తప్పించుకొన నెవనికి సాధ్యము !

చ. గురుతరధైర్యవంతులు నకూటబలుల్ కృతహస్తు లాజి దు
ర్ధరవరతేజు లయ్యు సిక♦తామయసేతువులోలె బీఱుపో
దురు మనుమి కాలమో యనఘ ♦ తోడ్పడ కెంతయుఁ దప్పివచ్చినన్;
బరఁగునె దుష్కరం బగుచుఁ ♦ బ్రాణుల దైవము చంపఁ జూచినన్. ౧౧౯-౭

గురుతరధైర్యవంతులు = మిక్కిలి గొప్ప ధైర్యముగలవారు, అకూట బలుల్ = వంచనలేని బలముగలవారు, ఆజిన్ = యుద్ధమందు, దుర్ధరతేజులు = శత్రువులకు సహింపరాని తేజముగలవారు, కృతహస్తులు = గుణితప్పక కొట్టువారు, సికతామయసేతువు = ఇసుకతో నేర్పఱచిన యనకట్ట, బీఱుపోదురు = దుర్బలులగుదురు.

తా. ఎంత గొప్పధైర్యము కలవారు, సత్యపరాక్రములు, లక్ష్యసిద్ధి గల

వారు, యుద్ధములందు శత్రువులకు సహింపరాని తేజముగలవారైనను కాల మనుకూలింపక ప్రతికూలించి వచ్చినేని యిసుకకట్ట యల్ప ప్రవాహమునకే యురువు లేక పోవునట్లు నిర్వీర్యులయి చెండుపడిపోదురు. దైవము ప్రాణులఁ బంపఁ దలచిన నసాధ్య మేది కలదు ? విధి కసాధ్యము కలదా ?

దీనికి దృష్టాంత మర్జునుఁడే. యాదవస్త్రీలను రక్షింపలేక బోయలపాలు చేసి యేడ్చుచు వ్యాసులయొద్దకుఁ బోఁగా "కం. బలమును బుద్ధియుఁ జేయ, నలఘునుతీ యుల్లసిల్లు నగుకాలమునన్ ! బొలియుం గాలవిపర్యయ కలనంబున బుధుల కబ్బు కలఁకయుఁ గలదే." మాసల.

రామాయణమున నేర్చుకొనవలసిన నీతులలో ముఖ్యమైన దిదియే. "ఏరికి బుద్ధిబలంబులు, గారణములు గావు చూవె కలరె ధరిత్రిక్ ! నేరిచి బ్రతికినవారలు, నేరక చెడ్డటివారు నీరజనేత్రా." యన్నట్లు మన సామర్థ్యముచే నొకకార్యము చేసితి మనియు మనయసామర్థ్యముచే నొకటి చేయఁజాలమైతిమనియుఁ దలఁచుట కేవలము మతితక్కువ కార్యము.

అహంకార విమూఢాత్మా కర్తాహమితి మన్యతే॥- భగవద్గీత. అహంకారముచే బుద్ధిలేనివాఁడు నే నీ కార్యము చేసితి ననుకొనును.

—: ౭౦-వ సర్గము. రామలక్ష్మణులు కబంధుని బాహువుల నఱుకుట :—

కం. అని తనమది దిటవఱుచుచు, ననవంశవరేణ్యుఁ డుండ : నిట్లనుఁ బలలా
శనుఁడు ననుఁ జూచి నివ్వెఱఁ, గనసేటికి మిమ్ము నోటి:కడి విధిచేసెన్. ౧౧౯౮

దిటవఱుచుచుక్ = దృఢముచేయుచు, తనమదిక్ = లక్ష్మణుని మనస్సును, నివ్వెఱ-నిండు + వెఱ = పూర్ణభీతము, కడి = కబళము, విధి = బ్రహ్మ.

కా. అని లక్ష్మణుని మనస్సునుఁగట్టివఱుచు రామచంద్రునిఁ జూచి రాక్షసుఁ డిట్లనెను. నన్నుఁ జూచి మీరేల యింత భయపడెదరు, మిమ్ము నా నోటిముద్ద యగునట్లు బ్రహ్మ చేసెను.

ఉ. ఈగతి నోఁకుఁ డాడఁగ నహీనపరాక్రముఁ డుగ్రవిక్రమో
ద్యోగముమై నిజాగ్రజునితోఁ ననులక్ష్మణుఁ డింక వీఁడు బ
ల్వేగమ నిన్ను నన్ను బలిపెట్టకమున్న శితాసిధార ర
క్షోగురుబాహుయుగ్మమును:గూల్చుట మేలు వధింపరామిచేన్. ౧౧౯౯

సోకుఁడు = రాక్షసుఁడు, విక్రమోద్యోగముమైన్ = పరాక్రమముతోడి ప్రయత్నముతో, నిజ + అగ్రజునితోన్ = తనయన్నతో, బలిపెట్టక = చంపక, శితాసిధారన్ = వాఁడిగల కత్తివాదరచే, రక్షో = రాక్షసుని, గురుబాహుయుగ్మమును = పెద్దచేతులరెంటిని, వధింపరామిచేన్ = చంపరాకుండుటచే, తలయుంచిన నటికినఁ జచ్చును. తలలేనివానిఁ జంపుటెట్లు ? ఇదియునుగాక చంపరామికి గారణము ౧౩౦౧ వ పద్యమున లక్ష్మణుఁడే చెప్పుచున్నాఁడు.

క౦. వీఁడు మహాబలముం గల, వాఁ డెంతయు భీమమైన♦వపువుగలాఁడుఁ
దూఁడరి మనలఁ ద్రిమ్మెడు, వాఁడివిఁ జగమెల్ల గెలిచి ♦ వర్తిలుచుంటఁ. ౧-౭౦౦

వపువు = శరీరము, తూఁడరి = దుష్టుఁడు. రూ. తూఁటరి, వాఁడిమిఁ = శౌర్యముచే.

తా. వీఁడు మహాబలము, భయంకరదేహము గల దుష్టుఁడు. పరాక్రమముచేఁ బ్రపంచము నంతయు గెలుచువాఁడు కావున మనలను మ్రింగును గాని వదలఁడు.

క౦. ప్రతికార శక్తిహీనుల, మృతిఁ గూర్చుట పాడిగాదు ♦ నృపవర్యులకుఁ
గ్రతుమధ్యానీతముఁ బశు,తతిఁ గూల్చినభంగిఁ గుత్సి♦తంబు మహాత్మా. ౧-౭౦౧

ప్రతికారశక్తిహీనులఁ = ఎదిరించి యుద్ధముచేయ శక్తిలేనివారిని, క్రతుమధ్యానీతము = యజ్ఞకాలమున నడుమఁ దీసికొనిరాఁబడినది-(౧) ఆదినుండి యజ్ఞాంగముగా గ్రహింపఁబడి సంస్కరింపక నడుమఁ దేఁబడినది. (౨) యజ్ఞము నిమిత్తమై యాగశాలకు దేఁబడి యెదిరించి యేమియుఁ జేయఁజాలనిది. ఈ కారణముచేతనే ప్రతికార శక్తిహీన మని చెప్పఁబడెను. (3) 'పర్యగ్ని కృతా నారణ్యానుత్సృజం త్యహింసాయై' యన్నట్లు అశ్వమేధయాగమునందుఁ దేఁబడిన యరణ్యపశువులను జంపక విడువవలయును. వానిని జంపుట నీచకార్యము. (౪) యజ్ఞప్రదేశమునుండి యావలఁ దేఁబడినది యూపస్తంభమునొద్దఁ దప్ప నితరప్రదేశముల జంతుహింస చేయరాదు.

తా. మహాత్మా! రాజులగువారికిఁ దమ్మఁ దాము కాపాడుకొనలేక ఎదిరించి యుద్ధముచేయలేక యుండువారిని యజ్ఞమధ్యమునఁ దేఁబడిన పశువుల హింసించుట వలె నీచకార్యము. అది న్యాయ్యముగాదు.

క౦. అను లక్ష్మణువాక్యంబులు, విని దనుజుఁడు వారి వాత ♦ వేసికొనంగఁ
గను నింతలోన నానృప, తనయమణుల్ దేశకాల ♦ తత్త్వవిధిజ్ఞుల్. ౧-౭౦౨

దేశకాల తత్త్వవిధిజ్ఞుల్ = ఏ ప్రదేశమున నేకాలమున నేకార్య మెట్లు చేయవలయునో శాస్త్రప్రకారము దాని వాస్తవార్థము తెలిసినవారు.

తా. లక్ష్మణుఁడు చెప్పినమాటలు విని యారాక్షసుఁడు వారిని నోట వేసికొనవలోచించులోపలనే దేశము కాలము వీనితత్త్వము దెలిసి పనిచేయువారు.

క౦. రాముఁడు దక్షిణబాహువు, సౌమిత్రియు సవ్యభుజముఁ ♦ జటులాసిహతిఁ
భీమగతి నఱుక వాఁడును, భూమిం బడె దిగ్ధరాది♦పుల్ ధ్వని నిండఁ. ౧-౭౦౩

దక్షిణబాహువు = కుడిచేయి, సవ్యభుజము = ఎడమచేయి, చటులాసిహతిఁ = తళుక్కని మెఱసి మెఱుపుదీఁగవలెఁ జలించుకత్తిచే, రాముని కుడిచేయి లక్ష్మణుఁడన్నట్లు రామునకుఁ గుడిప్రక్క లక్ష్మణుఁ డుండినవాఁడు కావున వారి కట్లుచేయ నను కూలపడెను. దిక్ + ధరా + దివుల్ = దిక్కులు, భూమి, ఆకాశము.

తా. రామచంద్రమూర్తి కుడిచేతిని నఱికెను. ఆయనకుఁ గుడిప్రక్కన నున్నవాఁడగుటచే కత్తిదెబ్బచే లక్ష్మణుఁ డెడమచేతిని నఱికెను. ఇట్లు నఱికఁగా వాఁడు భూమి, ఆకాశము, దిక్కులు ధ్వనిచే నిండునట్లు నేలఁబడెను.

—♦ లక్ష్మణుఁడు కబంధునకుఁ దమవృత్తాంతముఁ జెప్పుట ♦—

కం. దీనుండై దోర్యుగళవి,హీనుండై దనుజవర్యుఁ ♦ డెవ్వరు మీరల్
గానఁ బని యేమి యనఁగా, వానికి లక్ష్మణుఁడు పలికెఁ♦స్వచరిత మెల్లన్. ౧౯౦౮

దోర్యుగళవిహీనుండై = రెండుచేతులు లేనివాఁడై.

తా. దుఃఖముతోఁ గూడినవాఁడై, రెండుచేతులు లేనివాఁడై యారాక్షసుఁడు మీరెవ్వరు? ఈ యడవియందు మీకేమిపని? యని యడుగఁగా లక్ష్మణుఁడు తమ చరిత్రము నిట్లు చెప్పెను.

సీ. ఇక్ష్వాకునంశభ♦వేంద్రుఁ డీయనఘుండు, రాముఁ డటందురు ♦ ప్రజలు దనుజ!
మాయన్న యితఁడు ల♦క్ష్మణుఁ డంఁపు నాపేరు, దేవప్రభావుండు♦దేవితోడ
దండకాటవిలోన ♦ నుండ సుఖంబుగ, రాక్షసుల్ మాయఁజే ♦ రాజవదన
ప్రుచ్చిల నామెను♦రోయుచు నిట వచ్చినార; మెవ్వఁడ వీవు ♦ కారణం బ
తే. దేమియొ కబంధ మైనయా♦కృతి వహింప?
నురమునను నోరు జంఘుల♦యొప్ప లేదు
పొరలు చున్నాఁడ వన వాఁడు ♦ సురచయేంద్రు
వాక్యములు స్మరియించుచు ♦ నఖిల ప్రీతి. ౧౯౦౯

తా. ఈ పుణ్యాత్ముఁ డిక్ష్వాకువంశమునఁ బుట్టినవాఁడు. ఈయనను లోకులు రాముఁ డందురు. ఈయన మాయన్న. నాపేరు లక్ష్మణుఁ డందురు. దేవతల నుపాయుగల యీయన తన భార్యతోడ దండకారణ్యమం దుండఁగా రాక్షసులు మాయఁజేసి యీ చంద్రవదనయగు సీతను దొంగిలింపఁగా నామెను వెదకుచు నిచ్చటికి వచ్చితిమి. నీ వెవ్వఁడవు? ఇట్లు మొండెముమాత్ర ముండు నాకారము ధరింపనేల? ఓమ్మున నోరున్నది. పిక్కలులేవు. పొరలెదవు. అనిన వాఁడు దేవేంద్రుని వాక్యములు స్మరించి శాపమోక్షణకాలము వచ్చెఁగదా యని సంతోషముతో నిట్లని బదులుచెప్పెను.

కం. ఉత్తర మిట్లను నో రఘు,సత్తమవరులార! మీకు ♦ స్వాగత మీ నా
హత్తిన భాగ్యంబున మిము, నిత్తఱి బొడగంటిఁ జేతు♦లివి పోఁగంటిన్. ౧౯౦౬

తా. ఓ రాఘవులారా! మీకు స్వాగతము. నా భాగ్యము పండుటచే మిమ్ము నీ సమయంబున నిందుఁ జూడఁగంటిని. చేతులు పోఁగొట్టుకొంటిని. చేతులు పోవుట నా యదృష్టముచేతనే.

ఆ. అవినయంబుచేత ♦ నబ్బె నీవికృతంపు, రూపు దాని యున్న ♦ రూపు నీకుఁ
జెప్పవాఁడ వినుము ♦ శ్రీరామచంద్ర! ని, ర్వ్యక్రమగుణసాంద్ర! ♦ రాఘవేంద్ర!

అవినయంబుచేత = వినయము తప్పినపని చేయుటచేత, వికృతంపురూపు = వికారస్వరూపము, ఉన్నరూపు = యథార్థము, నిర్వక్ర = వంకరలేని, సుగుణ = కళ్యాణగుణములచే, సాంద్ర = దట్టమైనవాఁడా.

తా. శ్రీరామచంద్రా ! గర్వముచే వినయము దప్పినకార్యము చేయుటచే నిట్టి వికారస్వరూపము నాకుఁ గలిగెను. యథార్థము చెప్పెద వినుము.

—♦ ౭౧-వ సర్గము. కబంధుఁడు రామలక్ష్మణులకుఁ దన వృత్తాంతముఁ జెప్పుట ♦—

కం. సోమఖరధామవిబుధ, స్తోమధవసమాన మైన ♦ సుందరరూపం
బే మును దాల్చి జగంబుల, రామా! విశ్రుతిని గంటి ♦ రమణీయతకున్. ౧

సోమ = చంద్రునితోను, ఖరధామ = సూర్యునితోను, విబుధస్తోమధవ = ఇంద్రునితోను, సమానమైన = సరిపోలుచున్న, విశ్రుతిని = ప్రసిద్ధిని, రమణీయతకున్ = అందమునకు.

తా. నేను దొలుత సూర్యచంద్రేంద్రులతో సమానమైన సుందరాకారము గలవాఁడనై లోకములందు రామచంద్రా ! అందమునకుఁ బ్రసిద్ధిగంటిని.

కం. ఆమిక నే నీరూపము,తో మునులుఁ గహనచరులు ♦ దూలఁగ భీతిఁ
వేమఱు గోడాడించుచుఁ, దామసమతి స్థూలశిరునిఁ ♦ దలరఁగఁ జేయన్. ౨

ఆమికన్ = గర్వముచే, గహనచరులు = వనములందు సంచారముచేయువారు, గోడాడించుచున్ = బాధపెట్టుచు, తామసమతి = తమోగుణమువలనఁ గలిగిన దుర్బుద్ధిచే, తలరఁగన్ = కలఁతచెందునట్లు.

తా. గర్వముచే నిట్టి యాకారము గలవాఁడనై మునులును అరణ్యవాసులును భయపడునట్లు పలుమాఱు దుఃఖపెట్టుచు తమోగుణము ప్రకోపించుటచేఁ గలిగిన దుర్బుద్ధిచే స్థూలశిరుఁ డనుమునినిఁ గలఁత చెందింపఁగా.

కం. శాపాయుధుఁ డాసంయమి, కోపంబునఁ దిట్టె నన్ను ♦ గుచ్చిత మగు నీ
రూపంబున బెదరించెద, వా పాపీ ! రూప మిదియె ♦ యగుత సతంబున్. ౩

శాపాయుధుఁడు = శపించుటయే యాయుధముగాఁ గలవాఁడు, సంయమి = ముని, సతంబున్ = ఎల్లప్పుడు. నాలుగవపాదంబునఁ బ్లుతయతి.

తా. శపించుటయే యాయుధముగాఁగల ఋష్యశృంగుఁడు, "ఓరి పాపాత్ముఁడా ! నింద్యమగు నీ రూపమున నన్ను బెదరించెదవా ? నీ కీరూపమే శాశ్వతమగును గాక !" యని కోపంబున శపించెను.

కం. అని తిట్టిన శాపాతం, బనఘా ! కరుణింపవే య ♦ టంచును వేఁడన్
వని రాముఁడు నీ కరములు, దునిమి దహించినను గల్లుఁ ♦ దొల్లిటిరూపున్.

తా. అని శపింపఁగా శాప మెప్పుడు పోవునో చెప్పుమని వేఁడఁగా 'నీయడవియందు రామచంద్రుఁ డెప్పుడు నీ చేతులు తెగనఱకి దహించునో, యప్పుడు నీకీ శాపము దొలఁగిపోవును. నీ పూర్వస్వరూపమును నీవు పొందుదువు' అనెను.

కం. అని యనుసరించి శ్రీయుత,దనుసంజాతుండ నేను ♦ దగ వికృతశరీ
రిని నగుటకు లక్ష్మణ, శ,క్రునికోపము కారణంబు ♦ క్రొవ్వున సతనిక్. ౧-౭౧-౨

అని యాజ్ఞచేసెను. ఇఁకఁ గబంధరూపము నచ్చినకారణము చెప్పెదను వినుము. శ్రీయుతదనుసంజాతుండక్ = (౧) శ్రీతోఁ గూడిన దనువనువాని పుత్రుఁడను. (౨) శ్రీయనుపేరితోఁగూడినవానివలనఁ బుట్టినవాఁడను, దనువను వాఁడను. 'ఏనుగ్నామ శ్రియఃపుత్రః శాపా వ్రాఁకిసతాం గతిః' అనియుఁ, 'దను గ్నామ దితేఃపుత్ర' యనియుఁ బ్రాతాంతరములు గానవచ్చుచున్నవి. వికృతశరీరిని = వికారపు శరీరము గలవాఁడను.

తా. అని చెలవిచ్చెను. నేను శ్రీయుతుఁడగు దనుపుత్రులనఁ గలిగినవాఁడను. ఈ వికారాకారము వచ్చుటకు నింద్రుని కోపము కారణము. ఆయన కేల నీపైఁ గోపము వచ్చెనందువేమో!

కం. నా రమ్మని రణమునకుం, జీరితి ఘోరింపుఁదపముఁ ♦ జేసి విధాతం
గోరుట దీర్ఘాయుష్యం, బేరీ నా సము లటంచు ♦ నెంచి వికల్పై. ౧-౭౧౩

తా. నేను గొప్ప తపముచేసి దీర్ఘాయువు కలుగునట్లు బ్రహ్మచే వరము గొంటిని. ఆ కారణమున నిఁక నాకేమి భయమని బుద్ధిహీనుఁడవై నా సమానులెవరని పొగరున నింద్రుని యుద్ధమునకు రా రమ్మని పిలిచితిని.

కం. ఆతఁడు శితారధారా,పాతంబున శిరము గుదియఁబడ వజ్రమునం
దా తతిసకిని గడుపున, వీతదయుం డగుచు నణఁప♦వేడితిఁ జంపన్. ౧-౭౧౪

శితధారాపాతంబునక్ = నిజాయుధము వాదరపడవేయుటచే తల తెగ్గుటకంటె, కడుపునందుఁ దొడలు కుగించుకొని యుంగునట్లు (దిగఁబడునట్లు) వజ్రముతోనుండి యణఁగఁజేయఁగా 'నయ్యా! నాకీ దురితస్థకంటె మరణము మేలు. చంపు' మని ప్రార్థించితిని.

కం. ఎంతయు వేడిన నను దా, నంతికుకడ కనుపఁడయ్యె ♦ ననృతమె భాషా
కాంతుని పలుకని సీతా,కాంతా! రెంటికిని జెడితిఁ♦గావరి మాఱున్. ౧-౭౧౫

తా. ఎంత నేను వేడినను బ్రహ్మదేవుని వాక్కసత్య మగునా యని నన్నుఁ జంపఁడయ్యెను. ఈ విధముగఁ బొగరు చచ్చినవాఁడనై చచ్చినవాఁడను గాక బ్రదికి బొగుబ్బనాఁడనుగాక రెంటను జెడితిని.

ఇట్లు రెంటికిఁ జెడినవారిని రేవణుతోఁ బోల్చుట కలదు. 'ఉంభేకఃకారి కాంవేత్తి। తత్సంవేత్తి ప్రభాకరః। మండన స్తూభయంవేత్తి। నోభయంవేత్తి రేవణఃi'అని కలదు. ఇది తెలిసి అల్లసానిపెద్దన 'రెంటికిఁజెడిన రేవణుఁడొదునే' యని ప్రయోగించెను. ఇది తెలియక శబ్దరత్నాకరమున రేవడనొదునె యని సవరించి వ్రాయఁబడి రేనఁడనఁగాఁ జాకలవాఁడని యర్థము కూడఁ గల్పింపఁబడినది. ఈ కబంధునిచరిత్రముఏలన గర్వము సర్వానర్థకమనియుఁ బెద్దలతోఁ బరిహాసమాడ

రాదనియు నేర్చుకొనవలసియున్నది. యాదవులు మునులతోడ బరిహాసమాడి వంశ నాశమై పోయిరికదా! దంభోద్భవుఁడనువాఁడు, గర్భుడుఁడు గర్వముచేతనే కదా భంగపడినది.

కం. ఎటు లన్యా! నే బ్రదుకుదు, నిటు లాహారంబులేక ♦ యేగతిఁ దినుదుఁ.
గటకట భగ్నముఖుండ వి,ఘటితశిరస్కుఁడవు♦గరుణింపు మనక్. ౧౨౧౬

తా. ఈవిధముగా నాహారములేక యెట్లు బ్రదుకుదునయ్యా? అయ్యో! నోరు లేక శిరస్సు తొడలులేక యెట్లు తిందును? నాయందు దయఁజలంపుము.

కం. సురపతి యూమడ నిడు పగు, కరములు వగనంటుదన్ని♦కలు జతరమునక్
గరుణించె దాన ద్విపకే,సరిశార్ఙ్గాలాదిస త్త్వ♦సంతతిఁ దినుదుఁ. ౧౨౧౭

తా. అని ప్రార్థింపఁగా ఆమడనిడివిసఁల చేతులు, కసుప్పుసుందు నోరు కోఱలు ననుగ్రహించెను. వానిచే నేనుఁగులయు, సింహములఁయు, పులులఁయు, నీలోనుగాఁగల మృగసమూహములను భక్షింతును.

కం. రాముఁడు లక్ష్మణుయుతుఁ డై, నీ మహితకరాళి నిశిత♦నిస్త్రింశహతిన్
భూమిఁ బడుం నడువ నిర్జర,ధామము నీ కబ్బునని బు♦ధ్రప్రభు వరిగెన్. ౧౨౧౮

నీమహితకరాళిన్ = నీపెద్ద చేతులను, నిశిత = పదునైన, నిస్త్రింశ = కత్తి యొక్క, హతిన్ = దెబ్బచే, అడువన్ = కొట్టఁగా, నిర్జరధామము = స్వర్గము, బుధ ప్రభుఁడు = దేవేంద్రుఁడు. 'బుధ స్సూరౌ సురే సౌమ్యే' యని నానా॥

కల్క్యవతార విషయము మనకిప్పుడు తెలిసినట్లు శ్రీరామావతారవిషయము దేవతలకు ఋషీశ్వరులకు ముందుగానే తెలిసియుండెను.

తా. లక్ష్మణునితోడ రాముఁడు నీచేతులను కత్తులతోడ నెప్పుడు నేలఁబడనటుకునా యప్పుడు మరల నీవు స్వర్గమునకు వత్తువని చెప్పి యింద్రుఁడు పోయెను.

ఉ. ఆమునిమాట నమ్మి విక్ర♦తాకృతి వేగమ పాఁడు గోరి నే
నేమృగ మే పదార్థమును♦దృష్టిపథంబునఁ బట్టఁ బట్టినన్
రాముఁడు చిక్కఁడే యని ఘ♦నం బగునాశను నేదియోని నీ
యూమడలోనఁ దోఁచిన ర♦యంబునఁ బట్టుదు కోటఁ బొందుదున్. ౧౨౧౯

విక్రతాకృతి = వికారస్వరూపము.

తా. ఆ స్థూలశిరుని మాట నమ్మి యీ వికారస్వరూపము వదలి పోవఁగోరి నాకంటిదృష్టికి నేపదార్థము ఏ మృగము కనఁబడినను వానిని బట్టుకొనుచుంటి నా రాముఁడు చిక్కకపోవునా యను నాశతో నీ యూమడలోపల నేది కనఁబడినను బట్టుకొని తినుచుందును.

కం. ఆమౌనివరుఁడు చెప్పిన, రాముఁడ వీవే మనుచున్! ♦ రణసీమమున న
న్నీమెయి వధియింపఁగ లే, రేమగపంతంబువారు ♦ లేనిది రామా! ౧౨౨౦

తా. మహాత్మా! నన్ను యుద్ధమం దెంతటి పౌరుషముగలవారైనను నీవిధముగఁ జంపలేరు. కావున ఆ మునీశ్వరుఁడు చెప్పినరాముఁడు నీ వే.

మ. మతిసాచివ్య మొనర్తు, మిత్రవరు సం ♦ పాదింతు, న న్నగ్ని సం
స్కృతుఁ గావింపుఁ డటన్న రాముఁ డనియెన్ ♦ స్వేచ్ఛన్ జనస్థానమం
దితఁడు న్నేనుఁ జరింప రావణుఁడు నా ♦ యిల్లాలి గిల్చాఁడె; దు
ర్మతి పేరొక్కటి మే మెఱుంగుదుము, శౌ♦ర్యం బేని రూపంబు నేఁ. ౧౭–౨౧

మతిసాచివ్యము = ఆలోచనయందు సాహాయ్యము, మిత్రవరున్ = మంచి గొప్ప స్నేహితుని, అగ్నిసంస్కృతున్ = అగ్నిచే సంస్కరింపఁబడినవానిని, అనఁగా దహింపఁబడినవానిని, గిల్చాఁడెన్ = హరించెను.

తా. మీకు నాలోచనయందు సాహాయ్యము చేసెదను. మీకు మీ కార్య మనుకూలమగు నాలోచన చెప్పెదను. మీ కార్యము సాధింపఁగల స్నేహితుని దొరకఁ జేసెదను. నన్ను నగ్నిచే దహింపుము. అనఁగా రామచంద్రమూర్తి వీనిని దహించిన పిమ్మట తెలియవలసిన విషయము తెలియకపోవు నని తలఁచి యిట్లనియె. ఇతఁడు నేను జనస్థానమందు మా యిష్టానుసారము తిరుగుచుండ రావణుఁ డను వాఁడు నా భార్యను దొంగిలించెను. ఆ దుర్బుద్ధి పేరుమాత్రము మాకుఁ దెలియును. వాని శౌర్య మేమాత్రమో, వాని రూప మెట్టిదో ?

చ. అతని నివాస మైనఁ దెలి ♦ యంబడ, దాతని నీ వెఱిఁగినన్
మతి చెడి కానకాన దెస ♦ మాలి చరించెడిమమ్ముఁ దీవ్రదుఃఖ
ఖ్యతుల హితోక్తి న ర్హనులఁ ♦ గేనలసత్కృపఁ జూచి చెప్పవే
స్థితిగతి యిట్టి దంచు నఱ ♦ సేయక వీర! మహోపకారివై. ౧౭–౨౨

తా. వాఁడుండుస్థలమైనను దెలియరాదు. వానిని నీ వెఱిఁగియుండినఁ జెప్పుము. మనస్సు వికలతనొంది దిక్కులేక యడవి యడవి తిరిగి బహుదుఃఖ మనుభవించుచున్నాము. మేము పరుల కుపకారము చేయుదుముకాని యపకారము చేయము. నీవు కోరినట్లు నీ కుపకారమే చేయుదుము. కావున మాయందు దయ దలఁచి యలక్ష్యము సేయక పంచింపక గొప్ప యుపకారము చేసినవాఁడవై వాని స్థితిగతి యిట్టిదని చెప్పుము.

కం. కుంజరము లప్పు డప్పుడు, భంజించిన శుష్కకాష్ఠ ♦ పటలంబులు ప్రో
వుం జేర్చి బిలమునను ని, న్నుం జతన మొనర్తు నీదు♦నుడిమైఁ గాల్పన్. ౧౭–౨౩

తా. నా కేమి యుపకారము చేసెదవందువా, యేనుఁగు లప్పుడప్పుడు విఱిచిన యెండు కఱ్ఱల గుంపులను కుప్పచేర్చి బిలమునందు నిన్ను నీ మాటప్రకారము కాల్చుటకు యత్నించెదను.

కం. ఎవ్వఁడు హరించె జానకి, నెవ్వలనం దాఁచినాఁడొ ♦ కృపచే మా కా
సవ్వడి తెలిపి శుభమునన్, నివ్వటిల నొనర్పవయ్య ♦ నీ వెఱిఁగిన నాన్.

తా. నీవలన మాకుఁ దెలియవలసిన దేమనిన జానకిని హరించినవాఁ డెవ్వఁడు? ఆమె నెక్కడ దాఁచినాఁడు? నీకుఁ దెలిసినయెడల ఆజాడ మాయందు దయయుంచి తెలిపి మాకు మేలుసేయుము.

ఉ. తీఁపురముల్ ఘటించి కొని ♦ తెచ్చినయీవికృతింపుచూపుతో
దోఁపుడుపోయితిం దెలివి ♦ తోయజలోచన సీతగాథయున్
దోఁపదయిన్న నాతనువుఁ ♦ దూర్ణమ కాల్చిన దాఁపరీని యా
దాఁపటికంబు నంతయును ♦ దాఁపక నీకు నెఱుంగఁ జేసెదన్. ౧౭౨౫

తీఁపురముల్ = అగడము, ఘటించి = చేసి-కొని తెచ్చిన = కానలయుసని తెచ్చికొనిన-ఇచ్చటఁ దెచ్చికొనిన సని యాత్మనేపదముండుట బాగు. అయినను ఆగమసూత్రి మనిత్య మగుటనలన తెచ్చిన యనియె ప్రయోగింపఁబడె. 'పట్టముఁ గట్టి యేలుము కృపన్ మము నెల్లర' యని భారతిప్రయోగము కలదు. దాఁపరీని = దాఁచినవాని.

తా. ఆగడములగు కార్యము చేసి కొని తెచ్చికొనిన యీ వికారస్వరూపముతో నా తెలివికూడఁ బోఁగొట్టుకొంటిని. సీత చరిత్రయు నాకు స్ఫురింపలేదు. వేగమే నా దేహమును గాల్చితిరేని నాస్వస్వరూపము నొంది సీతను దాఁచిన వాని రహస్యమంతయు దాఁపక నీకుఁ జెప్పెదను.

కం. అవటమున నన్ను వెస నిడి, సవిత పరిశ్రాంతహాయత ♦ జాఱక మున్నే
సవిధిగ దహియింపుము మఱి, యనసిసుతాహర్తఁ దెలియు♦నతని వచింతున్.

అవటమునన్ = బిలమునందు, సవిత = సూర్యుఁడు, పరిశ్రాంత = గాసిపడిన, హాయతన్ = గుట్టములు గలవాఁడగుటచేత, జాఱకమున్నే = అస్తమింపకముందే, సవిధిగ = శాస్త్రప్రకారము, అనసిసుతాహర్తన్ = సీతనుహరించినవానిని, తెలియు నతనిన్ = తెలిసినవానిని, వచింతున్ = చెప్పెదను.

తా. నన్ను బిలమునందుంచి సూర్యుఁడస్తమింపకముందే దహించితివేని సీతను దొంగిలించినవానిని తెలిసినవానిని తెలిపెదను.

ఉ. వాని నెఱుంగఁగా గలుగు♦వాఁ డొకరుండు గలండు, వానితో
మానుగ న్యాయమార్గమున ♦ మైత్రి యొనర్పుము, కారణాంతరం
బైనఁ జరించె వాఁడు భువ♦నావళి నెల్ల, నతండు ధాత్రిపైఁ
గానని చోటు గల్గ, దుప♦కారము నీకొనరించు నావుడున్. ౧౭ ౨౮

న్యాయమార్గమునన్ = న్యాయముతోఁగూడిన విధమున, కారణాంతరంబు = వేఱొకకారణము, భువనావళి = లోకసమూహము.

తా. వానిని దెలిసికొనఁగలుగువాఁ డొకఁడున్నాఁడు. వానితో ధర్మ పద్ధతిని నీవు స్నేహము సేయుము. ఒకానొకకారణమున వాఁడు ప్రపంచమంతయుఁ దిరిగెను. వాఁడు చూడనిచోటు భూమియందు లేదు. నీకు వాఁ డుపకారము

చేయును. ఇన్నియుఁ జెప్పి వానిపే రేల చెప్పలే దనిన తన్నుఁ గాల్చుటకుఁ బూర్వమే చెప్పినఁ దన కుత్సితశరీరమును జూచి రోసి క్షాల్పకుండునని యని గోవిందరాజీయము. రాముఁ డసత్యవాదియని తన్ను మోసము చేయునని కబంధుఁడు తలఁచెననుట సరిగా దోఁపదు. చెప్పనలసిన విషయము చాలఁగ నుండుటచేతను ఆ నింద్యశరీరమునఁ జేతులు దెగిన బాధ పడుచు నొక నిమిషమైన నుండుట సహింపలేమిని దన్నుముందు దహింపఁగోరె నని తోఁచెడిని.

—♦ ౭౨-వ సర్గము. కబంధుఁడు స్వస్వరూపంబు నొందుట ♦—

వ. తొఱటను వానిదేహమును ♦ దోఁపి సుమిత్రసుతుండు మండుచె
న్నొఱవులు దెచ్చి కాష్ఠమునఁ♦ గూరిచి నహ్నుల నూలుకొల్పఁగా
నెఱిచిని నేతిముద్దకును ♦ నీ డగు దేహముఁ గాల్ప నగ్నియున్
జుఱుకరి గాక మందుఁ డయి ♦ చూఁడుచు నుండఁగ వారు చూడఁగన్.

తొఱటను = బిలమునందు, దోఁపి = తూర్చి, ఎఱిచిని = మాంసముచే, ఈడగు = సమానమైన, చుఱుకరి = చుఱుకుఁదనముగలవాఁడు, చూఁడుచున్ = కాల్చుచు, వారు = రామలక్ష్మణులు.

తా. వఁ డీ ప్రకారము చెప్పఁగా వానిదేహమును నొక బిలమందు దోఁపి లక్ష్మణుఁ డెండినకట్టెలు వేర్చి మండెడు కొఱవి యాకట్టెలలోనుంచి యగ్నులను పుట్టి నాల్గఁగా ప్రకాశముగుల్గ కావున క్రొవ్వుతోఁ నిండి నేతిముద్దవలె నుండు దేహమును నగ్నిహోత్రాత్రయము వేగముగఁ గాల్పక మెల్లగఁ గాల్చుచుండెను. ఇంతలో రాము, లక్ష్మణులు చూచుచుండఁగా.

ఉ. మండెడుమంటనుండి యసఁ♦మానవినిర్మలచేలుఁ డుజ్జ్వల
స్మండనమండితుండు ఖప♦థంబున కుద్గమనం బొనర్చి శ్వే
తాండజయుక్త మైనసుర♦యానమునఁ దిశ లెల్ల వెల్గఁగా
నుండి కబంధుఁ డిట్లనియె ♦ నుర్విజఁగాంచు తెఱంగు రాముతోన్. ౧-౭-౭౯

అసమాన = సమానములేని, వినిర్మల = మలినములేని, చేలుఁడు = వస్త్రము గలవాఁడు, ఉజ్జ్వలత్ = మిగులఁ బ్రకాశించుచున్న, మండన = అలంకారములచే, మండితుండు = అలంకరింపఁబడినవాఁడు, ఖపథంబునకున్ = ఆకాశమునకు, ఉద్గమనం బొనరించి = ఎగసి, శ్వేతాండజయుక్తము = తెల్ల పక్షులగు హంసలతోఁ గూడిన సురయాన మునన్ = విమానమునందు – హంసల విమానము బ్రహ్మలోకప్రాప్తిని దెలుపుచున్నది. రామచంద్రమూర్తి కొఱవివేసిన కారణమున నిట్టి యుత్తమలోక ప్రాప్తి.

తా. మండుచున్న మంటలోనుండి మిగుల నిర్మలమైన వస్త్రములు గలిగి తళతళలాడుసొమ్ము లలంకరించుకొని యాకాశంబున కెగసి, హంసలఁ గట్టిన విమా

నముమీఁద దిక్కులు వెల్లఁగానుండి సీతను జూచువిధము రామునితో నిట్లనియెను.

మ. అనఘా! రామ జగంబునందు షడుపా ♦ యజ్ఞుల్ క్రియాళీవిమ
ర్శనముం జేయుదు రందు దుష్ప్రకృతిసమా ♦ క్రాంతుల్ సమావస్థ లా
జనులక్ రోసి ఘటింతు మైత్రి నిపుడో ♦ జాయానిమిత్తంబు నీ
ననుజాన్వీతుఁడ వౌచు నీచదశచే ♦ నాయాసపా టొందవే? ౧౭౩౦

షట్ + ఉపాయజుల్ = ఆఱుపాయములు తెలిసినవారు-సంధి, విగ్రహము, యానము, ఆసనము, ద్వైధీభావము, సమాశ్రయము-ఇవి యాఱుపాయములు. క్రియా + ఆళీ + విమర్శనముల్ = సమస్త కార్యములను న్యాయ్యముగా నాలోచించుటను, దుష్ప్రకృతిసమాక్రాంతుల్ = కష్టదశయందుండువారు, సమాసస్థులు = తనవలె కష్టదశయందుండువారు, రోసి = పెదకి, జాయానిమిత్తంబు = భార్యకొఱకు, అనుజాన్వీతుఁడవౌచు = తమ్మునితోఁ గూడినవాఁడవై, నీ భార్య నిమిత్తముగా నీకుఁ గష్టదశవచ్చినది. నీ నిమిత్తముగా నీ తమ్మునికిఁ గష్టదశవచ్చినది.

రామచంద్రా! లోకమునందు సంధివిగ్రహ యాన ద్వైధీభావ సమాశ్రయంబు లను నాఱుపాయములను రాజులగువారు కార్యములు సాధింపఁట యం దాలోచింతురు. ఈ యాఱింటియందు సంధితప్పఁ దక్కినవి నీకుఁ బ్రకృతము సరిపడునవికావు. విరోధి యునికి తెలిసినఁగదా యుద్ధము ప్రయాణము లోనైనవి. కాన్పున సంధివిషయ మొకటే యాలోచింపఁబలసియున్నది. ప్రత్యక్ష శత్రు వెవఁ డైనది నీకుఁ దెలియలేదు గనుక నీవు వానితో సంధిచేయుద మన్నను బొసఁగదు. కాఁబట్టి తొలుత నీ శత్రువిషయము - సీతయునికి తెలిసికొనవలసియున్నది. ఇది మీ యిరుప్రవలన సాధ్యమగునదికాదు. కావున నన్యసాహాయ్య మావశ్యకమై యున్నది. ఇతరులతో సంధి యెట్టివారితోఁ జేయనలయును? కయ్యమునకు నెయ్యమునకు వియ్యమునకు సమత్వము వలయును. తనకంటె గొప్పవానితోఁడ స్నేహము సదురదు. తక్కువవానితో మైత్రిచేసియుఁ బ్రయోజనములేదు. తనకంటె నెక్కువవాఁడు తన్నుఁ జులుకన చూచునుగాని నిండు మనస్సుతో నాదరింపఁడు. ఇప్పుడు మీ యన్నదమ్ము లిరువురు సమర్థులే యైనను నీ భార్య నిమిత్తమై నీకుఁ గష్టదశ ప్రాప్తించినది. నీ నిమిత్తమై నీ తమ్ముఁడు కష్టదశయందే యున్నాఁడు. ఈ కారణముచే వాలితో మైత్రి నిషేధించుచున్నాఁడు. అది నీతిశాస్త్రానుసారముగాదు.

—♦ కబంధుఁడు రామునకు సుగ్రీవునితో మైత్రి చేసికొనఁ జెప్పుట. ♦—

ఉ. కాన భవత్సమానదశుఁ ♦ గాంచి ఘటించుట మేలు మైత్రి, కా
దేనియు నీదుకార్యము తు ♦ దిం గను మెట్టులొ తోఁపదయ్యె రా

మా! నగచారి క్రుద్ధుఁ డయి ♦ యున్నసురాధిపసూతి వాలి రా
జ్యానకుఁ గాఁగఁ దాఁపఁగ వ♦నాటచతుష్క–సహాయుఁడై వెతన్. ౧–౭౨౧

కానక = కావున, భవత్సమానదశుఁ = నీదశవంటి దశయందుండు వానిని, నగచారి = క్రోతీ, క్రుద్ధుఁడయి = కోపించినవాఁడై, సురాధిపసూతి = ఇంద్రుని కుమారుఁడు, వాలి = వాలియనువాఁడు, తాఁపఁగ = తన్నఁగా, వనాట చతుష్క–సహాయుఁడై = నలుగురు క్రోతులను సహాయులుగాఁగలవాఁడై, వెత = దుఃఖముచే.

తా. కాఁబట్టి నీస్థితివంటి స్థితియందుండువానినిగాఁ జూచి నీవు స్నేహము చేయుటఁబాగు. అటుచేయనొల్లవేని నీకార్యము కొనసాగు నుపాయము నాకుఁ దోఁపలేదు. అట్టివాఁ డెవఁడైన నున్నాఁడా యందువా ? రామా! వానరుఁడును నింద్రునికొడుకును తనయన్నయు నగు వాలియనువాఁడు కోపించి రాజ్యము నిమిత్తమై తన్నుఁ దన్నఁగా నలుగురువానరులను సహాయులుగాఁ దీసికొని దుఃఖపడుచు.

ఉ. పావనఋశ్యమూకగిరిఁ ♦ బంపతటిం జరియించుఁ, బేరు సు
గ్రీవుఁడు, వీర్యవంతుఁడు న♦రీణచరిత్రుఁడు సత్యవాది ప్ర
జ్ఞావిభవుండు ధీరుఁడు ప్ర♦శస్తపరాక్రమశాలి వానితో
నీవు పొనర్పు నెయ్యమును ♦ నీప్రియురాలిని రోయ బాస లౌ. ౧–౭౩–౭

పావన = పవిత్రమైన, ఋశ్యమూకగిరిఁ = ఋశ్యమూక మనుపర్వతము నందు, పంపతటిఁ = పంపయొడ్డున, అరీణచరిత్రుఁడు = చక్కటిసడవడిగలవాఁడు, బాసట లౌ = సహాయపడును.

తా. అతఁడు పవిత్రమైనఋశ్యమూక పర్వతమునందు పంపయొడ్డున సంచరించుచుండును. ఆయనపేరు సుగ్రీవుఁడు. అతఁడు పరాక్రమవంతుఁడు. ఋజువర్తనము గలవాఁడు. సత్యము చెప్పువాఁడు. బుద్ధిసంపద గలవాఁడు. ధైర్యవంతుఁడు. శౌర్యమునఁ బ్రసిద్ధుఁడు. వానితోఁ నీవు స్నేహముచేసితివేని నీభార్యను వెదకుటయుఁదు నీకు సహాయుఁ డగును.

కం. ఏలా దుఃఖించెదు నర, పాలా! యెవ్వరికి నైన ♦ భవితవ్య మిలన్
దూలం బుచ్చఁగ వశమే, కాలము దురతిక్రమంబు♦గా యెవ్వరికిన్. ౧–౭౩౧

భవితవ్యము = జరుగవలసినది – అదృష్టము, తూలంబుచ్చఁగ = త్రోసివేయుటకు, దురతిక్రమంబు = దాఁటరానిది.

తా. రాజా! నీ వేల దుఃఖించెదవు? ఏది యెట్లుజరుగవలసియున్నదో యది యట్టులే జరుగును గాని దానిని ద్రోచివేయ నెవరికి సాధ్యము? ఎట్టివారికైన నను గాలము దాఁటరానిదిగదా !

కం. గమనింపు మచటి కిప్పుడ, యమలమతీ ! యిచటనుండి ♦ యతిజవమున స్నే
హము సుగ్రీవునితోఁ జే,యుము వాఁడు మహాబలుం డ ♦ ను త్తమగుణుఁడుక్.

అమలమతీ = నిర్మలమైన మనస్సుగలవాఁడా, గమనింపుము = ప్రయాణమై పొమ్ము, అతిజవమునక్ = మిగుల వేగముగ, అనుత్తమగుణుఁడు = మిక్కిలి యుత్తమమైన గుణములు గలవాఁడు.

తా. నిర్మలమనస్సు గలవాఁడా ! నీ వచ్చటి కిపుడే శీఘ్రముగఁ బ్రయాణమై పొమ్ము. సుగ్రీవునితో స్నేహము చేయుము. వాఁడు మహాబలవంతుఁడు. శ్రేష్ఠతమములైన గుణములు గలవాఁడు.

ఉ. వంచన యింతలేక, యొక ♦ వానరుఁ డెయ్యది చేయనోపు నం
చెంచక, చెల్మి సేయుము క ♦ పీశునితోడుత నగ్ని సాక్షిగా;
నంచిత వీర్యవంతుఁడు, స ♦ హాయతఁ గోరినవాఁడు, మేలు గా
వించుఁ గృతజ్ఞుఁ, డెల్లకపి ♦ వీరుల కేలిక, కామరూపియున్. ౧–౭౩౫

సహాయతక్ = సాయమును, ఏలిక = ప్రభువు.

తా. మోసబుద్ధిలేక వీఁ డొక క్రోఁతి వీఁ డేమిచేయఁగలఁ డని యలక్ష్యము సేయక యగ్ని సాక్షిగా వానరరాజుతో మైత్రి చేయుము. వాఁడు మిగుల పరాక్రమవంతుఁడు. ఎవ్వరైన సహాయుఁడు దొరకునా యని కోరియున్నాఁడు. మీకు మేలే చేయును. నీవు చేసిన మేలు మఱువఁడు. వానరులకెల్లఁ బ్రభువు. కోరిన రూపము ధరింపఁ గలవాఁడు.

కం. మీ రాతని వాంఛితమును, దీరుపఁ గల రతని కోర్కిఁ ♦ దెప్పున మీరల్
దీరిచినఁ దీర్ప కున్న న, వారణ మీకార్య మతఁడు, ♦ వలనుగఁ గూర్చున్.

వాంఛితమును = కోరికను, తీరుపఁగలరు = చక్కఁజేయఁ శక్తిగలవారు.

తా. ఆతని కోరిక నెఱవేర్చుశక్తి మీయందున్నది. ఆయనకోరిక మీరు వెంటనే నెఱవేర్చినను నెఱవేర్పకున్నను మీ కార్య మాతఁడు చక్కఁబఱచును.

సీ. అతఁడు ఋక్షరజుని ♦ యాత్మసంజనితుండు, జలజాప్త నౌరస ♦ సంభవుండు
పంపాసరోవర ♦ ప్రాంత దేశంబున, నగ్రజుఁ డగువాలి ♦ కాత్మఁ దలఁకి
చరియించుచున్నాఁడు ♦ సకలాయుధంబుల, నంటి ప్రతినచేసి ♦ యతనితోడ
నెయ్యం బొనర్పుము ♦ నిర్జరారులయిక్క, లతఁ డెఱుంగనియవి ♦ యవని లేవు

తే. తరణికిరణాళి ప్రసరించు ♦ ధరణిలోనఁ గల నదీసదపర్వత ♦ కాననముల
రోయఁ గపులను బంచి నీ♦జాయ వెదక, వా ర్తఁ దెప్పించు నమ్ము♦కీ ర్తిపూత.

ఆత్మసంజనితుండు = దేహమునఁబుట్టినవాఁడు, జలజాప్త = సూర్యునియొక్క, ఔరససంభవుండు = సొంతకొడుకు. ఇందు స్నానముచేసినవారు స్త్రీలగుదురని పార్వతీదేవి శపించిన యొక సరస్సునందు ఋక్షరజుఁడు స్నానముచేసి స్త్రీయయ్యెను. దానిని ఇంద్రసూర్యులు మోహించిరి. ఇంద్రునికొడుకు వాలి, సూర్యునికొడుకు సుగ్రీ

వుఁడు. తలఁకి = భీతిల్లి, నిర్జరారుల = రాక్షసుల, ఇక్కలు = వాసస్థానములు, తరణికిరణాళి = సూర్యుని కిరణముల సమూహము, నదీ = పడమటి ముఖమై పాఱు నేళ్ళు, జాయన్ = భార్యను.

తా. అత్తఁడు ఋక్షరజుఁడు స్త్రీయై యున్న కాలమున నామె దేహమున సూర్యునకుఁ జనించినవాఁడు. పంపాసరోపరమ్ము ప్రక్కఁ-ప్రదేశమందు నన్నయగు వాలికి భయపడి తిరుగుచున్నాఁడు. వాఁడు నమ్మునట్లు నీవు సకలాయుధములను బాఁకి ప్రతిజ్ఞ చేసి స్నేహముచేయుము. వాఁడెఱుఁగని రాక్షసులుండుచోటులు భూమిమీఁగ లేవు. సూర్యకిరణములు వ్యాపించు భూమియందుఁగల నదులు, నదములు, కొండలు, అడవులు వెదకి, నీభార్య యెందున్నది వార్త తెప్పింపఁగలఁడు. నమ్ముము.

కం. నీదువియోగముకతమున, ఖేదంబునఁ గుందు విమల♦క్షితిసుత సవ్యా
పాదుఁ డగు రావణునిప్రా, సాదంబున నుండువార్త♦శక్తుఁడు దెలియన్. ౧-౨౬౮

వియోగముకతమునన్ = ఎడఁబాసిన కారణమున, ఖేదంబునన్ = శోకంబున, సవ్యాపాదుఁడు = క్రోహచింతగలవాఁడు, ప్రాసాదంబునన్ = అంతఃపురంబున, మేడయందు, శక్తుఁడు = సమర్థుఁడు, విమలన్ = అనుటచే నామె పాతివ్రత్యము గుఱించి నీవు సందేహింప వలదని భావము.

తా. ని న్నెడఁబాసిన కారణమున దుఃఖించుచున్న సీతాదేవి క్రోహచింతఁగల రావణుని మేడయందుండువార్త తెలిసికొన సమర్థుఁడు.

కం. ఆ రావణుని నిశాంతము, నారసి పాతాళలోక ♦ మం దుండిసతోఁ
మేరువుకొన నుండిన సీ, తారమణిం దెచ్చుఁ జంపి♦డ్డైత్యచయంబున్. ౧-౨౬౯

నిశాంతము = ఇల్లు, ఆరసి = విచారించి, వెదకి, డైత్యచయంబున్ = రాక్షస సమూహమును,

తా. ఆరావణునియిల్లు వెదకి వాఁడామెను పాతాళమందు దాఁచినను మేరువు కొనయందుంచినను రాక్షసులగుంపును జంపి సీతాదేవిని దేఁగలఁడు.

—♦ 23-వ సర్గము. కబంధుఁడు రామునకుఁ బంపామార్గంబుఁ జెప్పుట. ♦—

సీ. అనుచు సీతాప్రాప్త్య♦పాయంబు వచియించి, పల్కఁ-వెండియును గ♦బంధుఁ డిచట
నుండి ప్రతీచిగా♦నొప్పు చుంపు వనాళి, ఫలపుష్పసముదాయ♦కలిత మగుచు
మా రేళ్ళు నే రేళ్లు♦ మంచిగ న్నేరులు, గోఁగులుఁ బనసలు ♦ రేగుచెట్లు
రావులు మావులుఁ ♦ గ్రోవులు ముంతమా,మిడులు వారిజములుఁ ♦ గడుపలాది

తే. గాఁగ ధరణీరుహంబులు ♦ గలవు పెక్కఁ,
చెట్లు లెక్కయొ ఫలములు ♦ గొట్టి నేలఁ
ద్రోచియో మీరు మెసవుచుఁ ♦ ద్రోవఁ బోవ
నవులఁ బుష్పితతరువనం ♦ బలరు చుండు. ౧-౨౭౦

సీతాప్రాప్త్+ఉపాయంబున్ = సీతలభించు నుపాయమును, ప్రతీచిగా = పడ

మరగా, ఫలపుష్పసముదాయకలితము = పండ్లు పూలు వీని రాసులచేఁ గూడినది, మావులు = మామిడిచెట్లు, పుష్పితతరువనంబు = పూచిన చెట్లుగల వనము.

ఇంతవఱకు రామలక్ష్మణులు దక్షిణముగానే పయనించిరి. తూర్పు దక్షిణము పడమర సముద్రములతీరములందు నంధ్ర పాండ్యాది దేశములు గలవు. కావున వారు తూర్పు పోలేదు. అదియునుగాక కొండ లడ్డమునచ్చును. అదియునుగాక జటాయువు దక్షిణముగానే పొమ్మనెను. ఈ మార్గమునకుఁ గిష్కింధ పడమరగానున్నది. అదియునుగాక శబరియాశ్రమము జేరుటకుఁ దూర్పునఁదప్పఁ దక్కిన దిశలఁ బోవ మార్గము లేదు. కొండ లడ్డము కావున వీరు పడమరగానే పోయి యానలఁ తూర్పు తిరుగవలసినవారైరి. నాసిక పంపవటి యను వారి వాదమున కిది యడ్డమగుచున్నది.

తా. అని సీతలభించు నుపాయము చెప్పి కబంధుఁడు మఱియు నిట్లనియె. ఇచ్చటనుండి పడమరగాఁ బోయిన పండ్లతోను బూవులతోను నిండిన వనములు గలవు. అందు మారేళ్ళు, నేరేళ్ళు, గన్నేరులు, గోఁగులు, పనసలు, రేఁగులు, రావులు, మామిడులు, క్రోవులు, ముంతమామిడులు, వారిజములు, కడపలు మొదలుగాఁ బెక్కులు చెట్లు గలవు. ఆ చెట్లెక్కిగాని నేలరాలఁగొట్టిగాని, మీరు వాని పండ్లను దినుచుఁ బోఁగా నావల పూచినచెట్లుగల వనమొకటి గలదు.

కం. నందనసుందరమై ని, ష్యందమధురసంబు నగుచు ♦ నఖిలర్తుఫలా
స్పందితవిటపియుతం బై, పొం దగువన ముత్తరకురు♦ భూముల కెనయై. ౧౨౮౧

నందనసుందరము = నందనవనమువలె నందమై, నిష్యంద = కాఁఅుచున్న, మధురసంబు = తేనెవలెఁ దియ్యనైన రసముగలది, అఖిలర్తు = అన్ని ఋతువుల యందలి, ఫలాస్పందితవిటపి = ఫలములు లేకుండని చెట్లుగలది. అన్ని ఋతువులయందుండు ఫలములును గలవని భావము. ఉత్తరకురుభూములకుఁ = హిమవత్పర్వతమున కుత్తరమున నుండు కురుదేశమునకు, ఎనయై = సమానమై.

తా. నందనవనమువలె నందమై స్రవించుచున్న తియ్యని రసముగలదై యన్ని ఋతువులయందలి పండ్లు పూలు గల చెట్లతోఁ గూడి యుత్తరభూములకు సమానమై.

కం. ధారాధర ధరణీధర, వారంబులఁ బోలి పక్వ ♦ ఫలభారనతం
బై రమ్యవిటపియుత మై, శ్రీరంజిలు నచట నచట ♦ వృక్షచయంబుల్.

ధారాధర = మేఘములయు, ధరణీధర = పర్వతములయు, వారంబులకు = సమూహములను, పక్వ = పండిన, ఫల = పండ్లయొక్క, భార = బరువుచే, నతంబు = నంగిసది, రమ్యవిటపి = మనోహరమైన చెట్లతో, యుతమై = కూడినదై, శ్రీ = కాంతిచేత, వృక్షచయంబుల్ = చెట్లగుంపులు.

తా. మేఘములతోను పర్వతములతోను సమానమై పండినపండ్ల బరువుచే నేలకు వంగినవై కాంతిచే నచటి వృక్షసమూహములు శోభిల్లుచుండును.

కం. ఆ చెట్లు లెక్కి-యో యిలఁ. ద్రోచియు ఫలములను నీకుఁ ♦ దోరము గూర్చున్
నీచిన్నతమ్ముఁ డటపై, నే చనినం గొండకొండ ♦ విపినముఁ గనుచున్.

తోరము = విశేషముగ, విపినము = ఆడవి.

తా. ఆ చెట్లు లెక్కి-గాని, ఫలములు నేలరాల్చి గాని నీకు విశేషముగా లక్ష్మణుఁడు తెచ్చియిచ్చును. అది చాటి కొండకొండ యడవియడవి చూచుచుఁ బోఁగా.

—♦ కబంధుఁడు రామునకుఁ బంపాసరస్సు వర్ణించి చెప్పుట ♦—

మానిని. సారసరాజమరాళరథాంగక♦చారురవంబు, లశ్లేవలవ
న్నీరములున్, సికతాతలరాజిత♦నిర్మలగాఢసమావను లౌ
తీరములున్, నవసారసకైరవ♦దివ్యసుగంధిఘుమంఘుమవాశి
పూరములున్, విలసిల్లఁగఁ బంప ♦ యపూర్వముదావహమై యెసఁగున్.

సారస = బెగ్గురులయు, రాజమరాళ = రాజహంసలయు, రథాంగక = చక్రవాకములయు, చారురవంబులు = మనోహరమైనధ్వనులు, అశ్లేవలవత్ = పాఁచిలేని (నాఁచులేని), నీరములు = నీళ్ళు, సికతాతల = ఇసుకప్రదేశములచే, రాజిత = ప్రకాశించు, నిర్మల = మలినములేని, గాఢ = దృఢమైన, సమ = చదరమైన, అవనులు = భూములు, ఔ = కల, తీరములు = ఒడ్డులు, నవ = క్రొత్తగా వికసించిన, సారస = కమలములయు, కైరవ = కలువలయు, దివ్య = మిగుల శ్రేష్ఠములయిన, సుగంధి = మంచివాసనచే, ఘుమంఘుమ = గుమగుమలాడుచున్న, వాశిపూరములున్ = జల ప్రవాహములును, అపూర్వముదావహమై = క్రొత్త సంతోషము గలిగించునదియై, ఎసఁగున్ = అతిశయించును.

మానిని-ఏడు భగణములు, గురువు. ౧౩ న యింట యతి.

తా. బెగ్గురులయు రాజహంసలయుఁ జక్రవాకములయు మనోహరధ్వనులును, పాఁచితీగలులేని జలములును, ఇసుకనేలచేఁ బ్రకాశించు నిర్మలమై గట్టియగు చదరపు నేలలుగల తీరములు, క్రొత్తగా వికసించిన కమలములయు, కలువలయు, మేలగు మంచివాసనలచే గుమగుమలాడు జలప్రవాహములును గలిగి పంప యిదినఱకు ననుభవింపని సంతోషము కలిగించునది యగును.

ఆ. వధముఁ దెలియనట్టి♦వనచారిపక్షులు, ముదము మీఱఁ దిరుగు ♦ నదరుబెదరు
గొనక నరులు తమ్ముఁ గూడవచ్చిన నైన; నేతిముద్ద లట్లు ♦ భాతిమెఱయు.

వధము = చంపఁబడుటను, వనచారి = నీటఁదిరుగు పక్షులు.

తా. వేటలాడువారు లేమిచేఁ జంపఁబడుట యెట్టిదో తెలియని జలముల విహరించు పక్షులు మనుష్యులు తమయొద్దకు వచ్చినను, బెదరక చలింపక సంతోషముతో దిరుగుచు భాగుగఁ గ్రొవ్వి నేతిముద్దలవలె నుండును.

ఉ. మీఁదలు గండుమీఁలుఁ జొర ♦ మీఁలును రొయ్యలుఁ గొట్టిచేఁప లి
వ్వారిగ బొమ్మడాయలును ♦ వాలుగలుఁ మఱి ముండ్లు లేని వౌ
వారిచరంబు లెన్నియొ ని ♦ వాసము చేయు సరోవరంబునఁ
గోరిన వెల్లనుం గొనుఁడు; ♦ గూల్చుచు ఱానిని దమ్ముఁ డమ్మలఁ. ౧౭౪౬

వారిచరంబులు = జలంబులందు సంచరించునవి, చేఁపలు.

తా. ఆ సరస్సునందు గండుచేఁపలు, చొరలు, రొయ్యలు, కొట్టలు, బొమ్మ డాయలు, వాలుగలు, మఱియును ముండ్లులేని చేఁపలు ననేకములు వాసముచేయు చుండును. మీకుఁ గావలసినవి గ్రహింపుఁడు. లక్ష్మణుఁడు వానిని బాణములచేఁ గొట్టి,

తే. ఒలిచి చర్మంబు తెక్కలు ♦ డులిచి వైచి
యినుపకాఁడలకును గ్రుచ్చి ♦ యనలమందుఁ
బక్వ మొనరించి చిక్కని ♦ వాని ముండ్లు
దీసి సద్భక్తి నీకయి ♦ తెచ్చి యిచ్చు. ౧౭౪౭

తా. చర్మ మొలిచి తెక్కలు పీకివైచి యినుపకడ్డీలకుఁ గ్రుచ్చి నిప్పునందుఁ బక్వముచేసి బలిసినవానిముండ్లు దీసి భక్తితోఁ దెచ్చియిచ్చును.

చ. తనివి సనఁ భుజించి నవ ♦ తామరసామలగంధ మై సుఖో
ద్జనకసుశీతలం బగుచు ♦ స్ఫాటికరూప్యవినిర్మలంబు నై
యనిశము మోదహేతు వగు ♦ న క్కమలాకరవారిఁ గ్రోలుమీ
యనుజుఁడు పద్మపత్రపుటి ♦ యం దొగిఁ దేరఁగ హాయి మీఱఁగఁ. ౧౭౪౮

తనివిసనఁ = తృప్తికలుగ, నవతామరస = క్రొత్త తామరలయొక్క, అమల = శుద్ధమైన, గంధమై = పరిమళముగలిగి, సుఖోద్జనక = సౌఖ్యమును విశేష ముగఁ గలిగించు, సుశీతలంబు = మిగులఁ జల్లనిది, స్ఫాటికరూప్యవినిర్మలంబు = స్ఫటి కమువలెను వెండివలెను దెల్లనిది, అనిశము = ఎల్లవేళల, మోదహేతువు = సంతోషకారణము, కమలాకరవారిఁ = సరస్సునందలి జలము, క్రోలుమీ = త్రాగుము, పద్మపత్రపుటి = తామఁగాకుదొప్ప, తేరఁగఁ = తీసికొనిరాఁగా.

తా. తృప్తికలుగఁ దిని క్రొత్త తామరపూలవాసన గలదై సుఖకరమగు చల్లఁదనముగలఁదై స్ఫటికము వెండివలెఁ దెల్లనై సర్వదా సంతోషకరమైన యీ సరోవరజలమును నీ తమ్ముఁడు తామరాకుదొప్పయందుఁ దీసికొనిరాఁగా సంతోషముగఁ ద్రాగుము.

కం. వాలుమెకంబులు నీరము, గ్రోలుతమిఁ తొప్పలొనుచుఁ ♦ గోడెల రీతిఁ
వాలాయము నచ్చుట నర, పాలా ! కానంగఁ గలవు ♦ పంపతటమునఁ.

వాలుమెకంబులు = అడవిపందులు.

తా. అడవిపండులు నీరు ప్రాప్తమగుటకోరికతో గొడెలవలె తొప్పుచు విశేషముగ వచ్చుట రాజా! పంపాతీరమందుఁ జూడఁగలవు.

క. సుమనోభరరంజిత మగు, కమనీయకుజాళి శీత♦కాండము సంధ్యా
సమయమునఁ బచారముగొని, యమలమతీ! యుల్ల మలర ♦ నటఁగనెదు సుమీ.

సుమనోభరరంజితము = పూవుల యతిశయముచేత మనోహరమైనది, కమనీయకుజాళి = అందమైన చెట్లవరుసలు. సాయంకాలముగాన చెట్లు పూచియుండును. శీతకాండము = చల్లని జలము, సంధ్యాసమయమునన్ = సాయంకాలమందు, పచారముగొని = ప్రచారశబ్దభవము-తిరిగి, ఉల్లము = మనస్సు.

తా. సాయంకాలమువేళఁ దిరిగితివేని పూలు విశేషించి పూయుటచే సంతోషకరములైన చెట్లవరుసలను చల్లనినీళ్ళను మన స్నానందింపఁ జూడఁగలవు.

—♦ కబంధుఁడు రామునితో శబరికి దర్శన మిమ్మని చెప్పుట. ♦—

సీ. విరిదమ్మి గలువలు♦వరసుమనశ్చితి, నక్తమాలతిలక♦నవ్యతరులు
సంతసం బిడు మీకు ♦ జనము లాపూవులుఁ ధరియింప రెవ్వరుఁ ♦ దరణికులుఁడ
వాడవు తొడిమెల ♦ నూడ వెన్నఁడును, నచట మతంగసం♦యమివరుండు
తప మొనరింప నా♦తనిశిష్యగణములు, వన్యముల్ దేరంగ ♦ వనిని దిరుగ

తే. నమ్మహాత్ముల చెమ్మట♦లవని వ్రాల, వాన జనియించె నవి గాన ♦ వసుమతీశ!
యట్టిమహిమంబుఁగాంచె స♦య్యనఘు లచటు, వీడి చన వారివరవుడు♦వీడ దధిప!

విరిదమ్మిగలువలు = వికసించిన కమలములు, కలువలు, వర = శ్రేష్ఠములైన, సుమనస్ = పుష్పములచే, చితి = నిండిన, నక్తమాల = కానుగుచెట్లు, తిలక = బొట్టుగుచెట్లు, నవ్య = అందమైన, తరులు = చెట్లు, తరణికులుఁడ = సూర్యవంశమునఁ బుట్టిన వాఁడా, వన్యముల్ = అడవియందు బుట్టినవి కందమూల ఫలాదులు, వానన్ = వాని యందు, వరవుడు = దాసి.

తా. వికసించిన కమలములు కలువలు శ్రేష్ఠములై యింపైన పూలచే నిండిన కానుగుచెట్లు బొట్టుగుచెట్లు మొదలగు మనోహరములైన చెట్లు మీకు సంతోషము గలిగించును. ఆ పూవులను మనుష్యు లెవ్వరు ధరింపరు. అవి యెప్పుడును వాడవు. తొడిమ లూడవు. ఆ స్థలమునందు మతంగుఁడను మునిశ్రేష్ఠుఁడు దపముచేయఁగా నతని శిష్యు లడవినుండి కందమూలఫలాదులఁ దెచ్చు సమయంబున వారి దేహములనుండి చెమటలు గాఁగాఁ వానివలనఁ బుట్టినవి కావున వాని కట్టి మహిమము వచ్చెను గాని చెమట వలనఁ గలిగినవి కావున నెవరు ధరింపరు. వా రాస్థలము విడిచిపోయిరి కాని వారిదాసిమాత్ర మాచోటు విడిచినది కాదు. ఈ మతంగునకు భారతమందలి చండాలమతంగునకు సంబంధములేదు. ఇరువురు భిన్నపురుషులు. ఈ పేరుగలవారు మఱియు నొకరిరువురు గలరు. చెమట బిందు

వులు చెట్లమీఁదఁ బడి పుష్పము లాయెనని గోవిందరాజీయము. పుష్పములు విస్తారముగ నుండుటచే వీని నెవరు భరింపరని గోవిందరాజీయము.

అచటు, అచొటు, అచ్చటు, అచ్చోటు, అచ్చోటు రూపాంతరములు.

క. చిరజీవిని శ్రమణీనుణి, వరధర్మచరిత్ర శబరి॥స్వర్గముఁ జేయ
దరిసించి దేవసము నన, వరతంబు సమస్తభూత॥వందితు నిన్నున్. ౧౩౫౩

చిరజీవిని = దీర్ఘకాలముగఁ బ్రబికీయుండునది, ముసలిది, శ్రమణీమణి = గొప్ప ఆఁడుసన్న్యాసి, చతుర్థాశ్రమస్వీకారము చేసినదని యర్థముకాదు. సన్న్యాసి ధర్మములైన జ్ఞానవైరాగ్యాదులు కలది. జ్ఞానమేకదా సన్న్యాసలక్షణము. వర ధర్మచరిత్ర = శ్రేష్ఠమైన గురుశుశ్రూషాధర్మము నాచరించునది, శబరి = బోయస్త్రీ. దేవసమున్ = నారాయణునితో సముఁడవైనవానిని, అనవరతంబు = సర్వదా, సమస్తభూతవందితున్ = దేవతిర్యఙ్మనుష్యాది సమస్తభూతచయములచే స్తోత్రము చేయఁబడువానిని, దరిసించి = దర్శించి, దీనివలన రామచంద్రమూర్తి పరత్వ జ్ఞానము కబంధునకుఁ గలదని యేర్పడుచున్నది.

తా. దీర్ఘకాలముగ జీవించియుండునది యతిధర్మమున జరించునది గురు శుశ్రూష యను పరమధర్మ మనుష్ఠించునది బోయెత భగవత్సముఁడవైన నిన్ను సర్వభూతములచే నమస్కరింపఁబడువానిని దర్శించి స్వర్గముఁ జేసెను. నీ రాకకై కాచియున్నది.

ఉ ఆమహి నాగపాళి చ॥రలాడుచు నుండియు నమ్మతంగు తే
జోమహిమాన నాశ్రమము॥నూరెలఁ జేర దొకండుఁ, దత్పరో
భూమికిఁ బశ్చిమంబునను॥బొల్చును గుహ్యతరాశ్రమోర్వి, యం
దామహిళావతంసము నిరంతరముం దప మాచరించెడిన్. ౧౩౫౩

ఆమహిన్ = భూమియందు, నాగపాళి = ఏనుఁగులగుంపు, చరలాడుచున్ = తిరుగుచు, నూరెల = ప్రాంతముల, గుహ్యతర = మిగుల రహస్యమైన, ఆశ్రమోర్వి = ఆశ్రమప్రదేశము, మహిళావతంసము = స్త్రీలయందు శ్రేష్ఠురాలు, నిరంతరమున్ = సర్వదా.

తా. ఆ పనప్రదేశమందు నేనుఁగులగుంపు సంచరించుచు నుండునుగాని మతంగుని తపోమహిమచే నొక యేనుఁగైనను ఆ ప్రక్కలకు రాదు. ఆ సరస్సు సమీపమున మిగుల రహస్యమైన యాశ్రమ మొకటి గలదు. అం దా స్త్రీరత్నము సర్వదా తపము చేయుచుండును.

క. బృందారక వననిభమై, నందనసంకాశ మగుచు॥నవ్యగరుత్మ
ద్బృందాకుల మగునావని, నందింపఁగలాఁడ వీవు॥నానాగతులన్. ౧౩౫౪

బృందారకవననిభము = దేవతల యుద్యానవనమగు చైత్రరథము మొదలగు వనములతో సమానము, నందనసంకాశము = ఇంద్రుని వనమగు నందనముతో

సమము, నవ్య = క్రొ త్తక్రొ త్తలగు, గరుత్మత్ = పక్షులు, బృంద = సమూహముచే, ఆకులము = కలతచెందినది, వనిత = అడవియందు, సందింపఁగలాఁడవు = ఆనందింపఁగలవాఁడవు.

తా. దేవతలచైత్రరథము మొదలగువనములతోను నిండ్రునినందనముతోను సమానమై వింతవింతపక్షులగుంపులచే వ్యాకులమైన యీయడవియందు నానావిధముల సంతోషింపఁగలవు.

సీ. ఆమెను గనుఁగొని ♦ యరుగుమీ యీపలఁ, బంపాసరోవర ♦ ప్రాంతమునకు
సచ్చట సుమభార ♦ హారిశైలము ఋష్య, మూకంబు పొలుచు న ♦ నేకపముల
సమ్మర్దమునఁ జేసి ♦ సౌఖ్యంబుగాఁ గొండ, నెక్కఁగ, రా దది ♦ నిక్కువంబు
ఆ మలపై నిద్ర ♦ నందువాఁ డేసొమ్ము, గలలోనఁ గాంచు మే ♦ ల్కనినయంత

తే. దానిఁ బడయును; భావు లా♦ధరణిధరము
పైకిఁ జనరాదు; చని నిద్ర ♦ గైకొనినను
రాక్షసులు వారిఁ బ్రహరింత్రు ♦ రామచంద్ర!
బ్రహ్మనిర్మిత మియ్యది ♦ పార్థివేంద్ర! ౧-౨౫౫

ప్రాంతమునకు = సమీపమునకు, సుమభారహారిశైలము = పువ్వుముల యతిశయముచే మనోహరమైనపర్వతము, అనేకపముల = వీనుఁగుల, సమ్మర్దమునఁ జేసి = రాయిడిచేత, మలపై = కొండమీఁద, ధరణీధరము = పర్వతము, ప్రహరింత్రు = తన్నుదురు, బ్రహ్మనిర్మితము = బ్రహ్మచే నేర్పాటుచేయఁబడినది.

తా. ఆమెను జూచి యీపిమ్మట పంపాసరోవరసమీపమునకుఁ బొమ్ము. ఆసరోవరతీరంబున ఋష్యమూక మనుపర్వతము విశేషముగఁ బూచినచెట్లచే మనోహరమైనది కలదు. అందు నేనుఁగులు విశేషించి తిరుగుచుండుటచేత వాని రాయిడికిఁ గొంత యెక్కుట సులభముగాదు. ఇది నిజము. ఆకొండమీఁద నిద్రించువాఁ డేసొమ్ము కలలోఁ జూచునో యాసొమ్ము మేలుకొనఁగానే లభించును. పాపాత్ములాకొండమీఁద నిదురింపరాదు. అట్లు వారు నిద్రపోయిరా నిద్రలో వారిని రాక్షసులు కొట్టుదురు. రామచంద్రా! ఇది బ్రహ్మచేసిన యేర్పాటు.

తే. మనికి గొనుచు మతంగాశ్ర ♦ మంబునందుఁ
బంపయొడ్డునఁ జరలాడు ♦ వారణముల
పోతములు గీఁక లిడినను ♦ భూమిధరము
మీఁదఁ జక్కఁగ వినవచ్చు ♦ మిహిరవంశ్య. ౧-౨౫౬

మనికిగొనుచు = వాసముచేయుచు, చరలాడు = తిరుగు, వారణముల = వీనుఁగుల, పోతములు = బిడ్డలు, గీఁకలు = ఘీంకారములు, మిహిరవంశ్య = సూర్యవంశమునఁబుట్టినవాఁడా. పంపసమీపమందే పర్వత మున్నదనిభావము.

తా. మతంగాశ్రమంబునందు వాసముచేయుచుఁ బంపాతీరంబున సంచరించు నేనుఁగుపిల్లలు ఘీంకరింపఁ గొండమోఁదికి బాగుగా వినఁబడును.

కం. జలధర వర్ణంబులునై, బలితము లగుకరులు మదము ♦ బలమునఁ దమలోఁ
గలహించి త్రోఁగి నెత్తుటఁ, దొలఁగి చనుఁ వేఱు వేఱు ♦ త్రోవల నచటన్.

జలధరవర్ణంబులునై = మేఘముల కాంతిగలిగి, బలితములు = బలముగలవి, మదము బలమున = గర్వాతిశయమున, త్రోఁగి = తడిసి.

తా. నల్లమబ్బులవలె నల్లనై బలిష్ఠములైన యేనుఁగులు మదమునఁ దమలోఁ దాము కలహించి గుమ్మలాడి నెత్తుటఁ దడిసి యేదియు నోడిపోవమిచే వేఱు వేఱు త్రోవలఁ బోవును.

కం. విమలం బై శీతం బగు, కమలాకర వారిఁ ద్రావి ♦ కాననగజములు
తమిమీఱి సచ్చట యథే, చ్ఛముగా విహరించు సౌఖ్య ♦ సమ్మదమతులన్.

కమలాకర వారిన్ = సరోవరజలమును, కాననగజములు = అడవియేనుఁగులు.

తా. పరిశుద్ధమై చల్లనై యుండు కొలనినీటిని ద్రావి యడవి యేనుఁగులు కోరిక లతిశయింపఁగా సచ్చటనే యిష్టప్రకారము సౌఖ్యముచే సంతోషించిన మనస్సులచేఁ దిరుగుచుండును.

సీ. ఎలుఁగులఁ బులులను ♦ నింద్రనీలచ్ఛాయ, మృగములఁ గనశోక ♦ మెడలు నీకు
నాపర్వతమున మ ♦ హాగుహా యొక్కటి, యుర్వీశ యొప్పారు ♦ చుండు నదియు
రాతి పెనుమ్నాతచేఁ ♦ గ్రాలెడు నద్దానిఁ, జొరఁగఁ బూనుట సుఖ ♦ కరము గాదు
తద్గుహకును దూర్పు ♦ ద్వారంబుకడ నొండు, మంచి చల్లనినీటి ♦ మడుఁగు గలదు
తే. ఆజలాశయతీరంబు ♦ తేజరిల్లు, హరిఫలమూలయుత మయి ♦ హరిణనికర
యుక్తి నాగుహాసుగ్రీవుఁ ♦ డుండు నయ్యా, వానరచతుష్కయుతుఁ డయి ♦ వాలిభీతి.

వానరచతుష్కయుతుఁడు = నలుగురు వానరులతోఁ గూడినవాఁడు, వాలిభీతి = వాలివలనిభయముచే.

తా. అంజలి ఎలుఁగుగొడ్డులను, పులులను, ఇంద్రనీలముల వన్నెగల జింకలను జూడఁగానే నీకు శోకముపశమించును. ఆ పర్వతమునందుఁ బెద్దగుహా యొక్కటి గలదు. అది పెద్దరాతిమూఁత గలది. దానిలోఁ బ్రవేశించుట సుకరముగాదు. ఆగుహకును తూర్పువాకిట నొకమంచి చల్లనినీళ్ల మడుఁగు గలదు. ఆమడుఁగునొడ్డున మంచి ఫలమూలములతోఁ గూడిన చెట్లు జింకలమందలు గలవు. ఆ గుహయందు సుగ్రీవుఁడు వాలివలని భయముచే నలుగురు వానరులతోఁ గూడియుండును.

కం. ఎవుడేనియు గిరిశిఖరము, నుపరితలమునందు నిలుచు ♦ చుండు నటంచున్
విపులాధీశులకును విశ, దపడఁ వచియించి మింటఁ ♦ దరలుచు నిలువన్. ౧౩౬౦

ఉపరితలమునందు = మీఁదిభాగమున, విపుల + అధీశులకున్ = భూపతులకు, తరలుచున్ = పోవుచు.

కీడుగాఁ బరిణమించునని మనము దేనికి భయపడుదుమో భగవత్సంకల్పము
లొలఁది యది మేలుగానే పరిణమించును. తమకు మృత్యువని తలఁచిన శబంధుని
వలన నెంత మేలుగలిగెనో చూడుఁడు. మనము మేలు కలుగునని తలఁచినవారి
వలనఁ గీడు కలుగుటయు భగవత్సంకల్పమే.

తా. ఒకానొకప్పుడు పర్వతము పై భాగమందు గుహా విడిచి నిలుచుండును
అని యా రాజకుమారులకుఁ జెప్పి ప్రయాణమునకు సిద్ధపడఁగా.

క. పొమ్మని పెలవిచ్చిన వా, డుమ్మదమునఁ బోయె రాముఁడుం దమ్ముఁడు శీ
ఘ్రమ్మునఁ బడమటిదెస గో, త్రమ్ములు మధురఫలయుతమ్ములు వనముల్.

వాఁడుమ్మదమునక్ – వాఁడుక్ + ముదమునక్ – పొసంబున మకారంబు
పరమగుచో ద్రుతమునకు మకారాదేశమగు – త్రి. శే సంధి ౩౨ నూ.

గోత్రమ్ములు=కొండలు, మధు=తేనెవలె, మధుర=తియ్యనైన, ఫల =
పండ్లతో, యుతమ్ములు = కూడినవి.

తా. పొమ్మని యాజ్ఞసేయఁగా వాఁడు సంతోషముతోఁ బోయెను. రాముఁడు లక్ష్మణుఁడు త్వరగాఁ పడమటిదిశగా కొండలు, తియ్యని పండ్లుగల యడవులు.

—: ౭౮-వ సర్గము. రామలక్ష్మణులు శబరిం జూచుట. :—

క. తరువులు గనుచుం జని భూ, ధరసమీపమున నాఁటి :తమిఁ బుచ్చి తమో
హరుఁ డుదయించిన నిర్మల, తరవారిమనోజ్ఞపంప :తటముం గనుచున్. ౧౩౬

తరువులు = చెట్లు, భూధరసమీపమునక్ = పర్వతముదగ్గఱ, నాఁటి
తమిన్ = ఆ దినము రాత్రి, నాఁడు = ఇచ్చట, నాఁడశబ్దమునకు ఆదినమని యర్థము.
ఇది భూతమునను ప్రయోగింపఁబడును. 'నాఁటి కై దేండ్లవాఁడను నాఁడు నృపాలపుత్రి
వనినమ్మి వరించితిఁగాక,' భాస్కరుఁడు. తమోహరుఁడు=చీఁకటిని బోఁగొట్టువాఁడు,
సూర్యుఁడు, నిర్మలతర = మిగుల బరిశుద్ధమైన, వారి = నీళ్ళుగల, మనోజ్ఞ = అంద
మైన, పంప = పంపయొక్క, తటమున్ = తీరమును.

తా. చెట్లుఁ జూచుచుఁబోయి కొండదగ్గఱ నారాత్రి గడపి సూర్యోదయము
కాఁగానే పరిశుద్ధజలముగల పంపయొక్క తీరముఁ జూచుచు.

క. వరుణదిశాతీరంబున, నరసి యచట శబరి రమ్యమగు నాశ్రమమున్
బరికించి చేరఁజని న, త్తరుణియు వెస లేచి మోడ్చి :తన హస్తంబుల్.

వరుణదిశా = పడమటిదిక్కు, అరసి = వెదకి.

తా. పడమటిదిక్కు నొడ్డునందు వెదకి యచట శబరియుండు రమ్యమగు నాశ్రమమును జూచి సమీపింపఁగా ఆమె త్వరగాలేచి చేతులు మోడ్చి.

పంపయొడ్డున నీయాశ్రమ మిప్పటికి నున్నది. ఈ గుహావాకిటఁ బట్టపగ

లెండలు మండిపోవుసమయంబునఁ గూర్చుండినను వస్త్రము కప్పుకొనవలసినంత చల్లనిగాలి వీచుచుండును.

క. వారలపదములు సోఁకఁగ, సారమతిఁ గ్రమొక్కి పాద్యజల మిడి తగు స
త్కారము లెల్ల యథావిధిఁ, దీరిచి నిలుచున్న రామదేవుం డనియెన్.

తా. వారి పాదములంటి నమస్కరించి పాద్యమిచ్చి తగిన యుపచారములు నెల్ల శాస్త్రప్రకారము గావించి నిలువఁబడియుండఁగాఁ శ్రీ రామచంద్రదేవుం డిట్లనెను.

సీ. నీ తపోవ్రతములు నిర్విఘ్నితంబులై, సాగుచున్నవిగదా సాధుశీల !
యుగ్రహమునయందు నాహారమునయందు, నియమంబు గలదుగా నిర్మలాత్మ
నీనియమంబులు నెఱవేరుచున్నవే, మనసు నిమ్మళమయి యొనరు నమ్మ
గురుపరిచర్యలు ఘోనసాగుచున్నవే, సఫలంబులా యవి చారుచరిత

ఆ. యనుచు రాముఁ డడుగ నత్తపోధనురాలు, సిద్ధసమ్మతయగు సిద్ధురాలు
కౌసలేయుఁజూచి ఘనభక్తి యుక్తి నిట్లనియెఁ దన తెఱంగు వినయమునను.

నిర్విఘ్నితంబులు = విఘ్నములులేనివి, ఉగ్రహమునయందు=కోపమునందు, ఆహారమునయందు=తినెడి పదార్థమందు మితమందు, నిమ్మళము = శాంతి, కలవరపాటులేనిది, కౌసలేయుఁ = కౌసల్యాపుత్రుఁడగు రాముని-అవత్యార్థకతద్ధితాంతము.

నిర్విఘ్నితంబులు—కామము, క్రోధము, లోభము, వీనివలని విఘ్నములు కలుగుటలేదుకదా. ఈమూఁడును దపస్సు నాశముచేయుటయేకాక నరకమునకు ద్వారము లగును.

త్రివిధం నరకస్యేదం, ద్వారం నాశన మాత్మనః।
కామః క్రోధ స్తథా లోభ, స్తస్మాదేత త్త్రయం త్యజేత్॥

భగవద్గీత, ౧౬-౨౧

కామముచేఁ దపస్సు నాశముచేసికొన్నవారు విశ్వామిత్రాదులు. కావున ఋష్యశృంగులు రీమూఁటికి నెడయొయ్యరాదు. ఉగ్రహము తపస్సునకు విఘ్నము కలిగించునదేయైనను కామాదులకంటె దుర్జయమైనది కావున నిది ప్రత్యేకముగఁ జెప్పఁబడెను. అక్రోధనుఁడ కరం బధికుఁడండ్రు తత్త్వవిధిజ్ఞుల్' భార.

ఆహారమునయందు = నిషిద్ధపదార్థములఁ దినకుండుట నిషిద్ధకాలములఁ దినకుండుట, నిషిద్ధవిధముగఁ దినకుండుట, మితభుక్తి, సాత్త్వికపదార్థభుక్తి లోనైనవి.

ఆహారశుద్ధా సత్త్వశుద్ధిః సత్వశుద్ధా ధ్రువా స్మృతిః" "తపోనానశనాత్పరం" మున్నగు యుపనిషత్తులు చెప్పుచున్నవి.

పంక్తిలోభుజించువారితో నుపచారవాక్యములు మాట్లాడవచ్చును. ఇతర విషయములు మాటలాడరాదు. అట్లు మాటలాడినయెడల 'భూర్భువస్సువరోమ్'

అని జపించి శేషమును (మిగిలినపదార్థము) భుజించవచ్చును. నోటినుండి జాఱి పడినదానిని, భుజింపఁగా మిగిలినపదార్థమును, బలిశేషమును మరల తినరాదు. పిండివంటలేము, కూరలు, దుంపలు, ఫలములు మొదలగువానిని చేలితోవిఱిచి తినవలెను. వండ్లతో నొత్తికి తినరాదు. విస్తరియందు ఉప్పునొకటి ప్రత్యేకముగా వేయరాదు. పెరుఁగులోఁగాని, మజ్జిగయందుఁగాని చేర్చియుంచవలెను. నూనెతో వండినవిగాని, పచ్చివిగాని, గరిటెలతో నుంచరాదు. అన్నము, వ్యంజనములు (కూరలు, పచ్చడులు), మంచినీరు, పెరుఁగు, పాలు, నెయ్యి చేతితో నుంచరాదు. గరిటెలు మొదలగువానితో వడ్డింపవలెను. అట్టివిలేనిచో ఆకునైన నాధారముచేసికొని వడ్డింపవలెను. అన్నమునందుగాని, వ్యంజనములందుగాని భుజించునప్పుడు దోషములనుఁ జెప్పరాదు.

దేవాలయమందునుఁ, జీకటియందును, బట్టబయటను, మిద్దెలపైభాగమునను, వట్టినేలయందు, పాడువడినయింటియందు భుజింపరాదు. పగటియందుఁగాని, రాత్రియందుఁగాని, రెండుపర్యాయములు భుజింపరాదు. రాత్రి రెండుజాములు దాటినతరువాత, అర్ధరాత్రియందు, పగలు రెండుజాములందు (అనఁగా 12 గంటలప్పుడు) భుజింపరాదు. నిలుచుండిగాని, కుర్చీ మున్నగువానిమీఁదఁ గూర్చుండిగాని, ఆచమనముచేయకుండఁగాని, ఒంటివస్త్రముతోఁగాని, తలగుడ్డతోఁగాని, ఇతరులనుదాఁకిగాని, చండాలురయు, బయటఁజేరినవారియొక్కయు (ముట్టువారు), శూద్రులయొక్కయు మాటలనువినుచుఁగాని, పతితాదులతో సహపంక్తినగాని భుజింపరాదు. చేతియందుఁగాని, దోసిలియందుఁగాని విడిఆకులోఁగాని, మట్టిపాత్రయందుఁగాని, వస్త్రమునందుగాని భుజింపరాదు.

ఒకపంక్తిలో భుజించుచుండఁగాఁ దాను ముందుగా భుజించి లేచి వెళ్ళరాదు. త్వరగా లేచివెళ్ళవలసివచ్చినయెడల అప్పుడు అగ్నిహోత్రము, బూడిద, స్తంభము, ఉదకము, దర్భలు, ద్వారబంధము హెచ్చుతగ్గుప్రదేశములో నొకదానిని పంక్తిభేదము గల్పించి లేచి వెళ్ళవచ్చును.

నూనెగానుగ, చెఱకుగానుగ, పతితులు, శూద్రులు, ముట్టుతలు, రోఁతలిపోటు, మొదలగువానిశబ్దము వినుచు భుజింపరాదు, భోజనసమయమందు భార్య మొదలగువారితో పోట్లాడుట, పుత్రులు మొదలగువారిని కోపించుట, ఎంగిలిపదార్థములు పెట్టుట పనికిరాదు. పాయసము, పెరుఁగు, క్షీరములు, ఉదకము, నెయ్యి, వీనిని చప్పిడికాకుండఁ (శబ్దముకాకుండ) ద్రాగవలెను. పాత్రలో నున్నయుదకమునుగాని, త్రాగఁగా మిగిలిననీరుగాని భూమియందు గొంచెము పోసి పుచ్చుకొనవచ్చును. పెరుఁగు, పాలు, నెయ్యి, నీరు, పిండి, మొదలగునవి పాయసాన్నముతప్ప నన్నియు నశేషముగా భుజించవలెను. రాత్రిభోజనసమయమందు దీప మారిపోయినయెడల ఆసమయమందు సూర్యుని మనస్సున స్మరించి చేతులతో పాత్ర

మును దాఁకియుండి తిరిగి దీపమంచువఱకు భుజింపరాదు. దీపముంచినతరువాత పాత్రమందున్న పదార్థము మాత్రమే భుజింపవలెను. ప్రతికబళమునకు గోవింద నామ ముచ్చరించుచు భుజింపవలెను.

జాతిదుష్టము:—ఎఱ్ఱగడ్డ, తెల్లగడ్డ, ములగ్గంగి, తెల్లవంకాయ, సొరకాయ, మునఁగకాయ, తొండ్ర, అడవికంద, ఎఱ్ఱఅవిస, కుమ్మటి, తొగికాయ, మునగకూర, చిల్లగింజ, మట్టికాయ, అత్తికాయ, బీరకాయ, గోంగూర, చిట్టికూర, చేఁదుపొట్ల, చవిటిఉప్పు, గానుగపిండి (నువ్వుపిండి), ఎఱ్ఱయింగువ, దొండకాయ, కుక్కగొడుగు, రావి, గంజాయి, గుజ్జలు, జొన్నలు, ఆళ్ళు, తునుములు, రాగులు, (నువ్వులు, మినుములు) ఇదిగాక మిగిలిన నల్లధాన్యములు గవ్వసున్నము మొదలైనవి.

క్రియాదుష్టము:— ఋతుస్నానదినమున స్త్రీచే తగిలినపదార్థము (౪–వ దినము), పంచసంస్కారములుగానివారిచే వక్వముచేయఁబడిన యన్నము, జేతితో కలిపినపెసఁగు, నోటితోనూఁదబడినది, ఇతరులచేతితో ముట్టుకొనఁబడినది, వస్త్రము చేత పడకట్టఁబడని యుదకము, పునఃపాకము చేయఁబడిన యన్నము, విక్రయాన్నము, వేయించిన యుప్పు, సారముతీసికొనఁబడిన పిప్పిపదార్థములు, దీపములేకుండ వెన్నెల, అగ్ని మొదలగు వెలుతురులందు రాత్రులందు భుజించిన యన్నము, భోజన మధ్య మందుంచుకోఁబడిన నెయ్యి, గోటితోఁ జీల్చఁబడిన (గిల్లఁబడిన) వస్తువులు, తాత, ఆచార్యులు, పెద్దఅన్న, భర్త, వీరియొక్క యుచ్ఛిష్టముతప్ప మిగతావారి యెంగిలి (యుచ్ఛిష్టము), కాఁచిన కొబ్బరినీరు మొదలైనవి.

కాలదుష్టము:—మూఁడు సంవత్సరములకు పైఁబడిన ధాన్యము, ఒకమాసము పైఁబడిన బియ్యము, నొకమాసమునకు మించిన వడియములు, పదునైదుదినములకు పైఁబడిన నెయ్యి, నూనె, పెసరపప్పు, పదునైదు దినములకు మించి వాఁడునట్టి మట్టిపాత్రములయందు వండెడి పదార్థములు, ఒక దినమునుమించి నిలువయున్న యుదకము, ఒక రాత్రికి పైఁబడిన పక్వపదార్థములు, పాలు, ఉప్పు, పక్కలు, పసుపు, వడియాలు, పిండివడియములు, వేయించినబియ్యము, వేయించిన కందులు, పెసలు, మొదలైనవానికి పర్యుషిత (చలిది) దోషములేదు సున్నము, మిరియాలు, ఊరుఁగాయలు, అల్లము, బెల్లము పాకము, పిండితోఁచేరిన పెసఁగు, అటుకులు, క్షీరాన్నము, పేలాలు, నీటియందుంచిన యన్నము, నూనె, నెయ్యి, పెసఁగు, వీనియందు దేనితోనైనను చేర్చినయన్నము, ఫలములు, కోవా, మండా, పునఃపాకము చేసిన కూరలు, అకాలమందు ఉత్పత్తిచేయఁబడిన ఫలములు. పాడ్యమినాఁడు గుమ్మడికాయ, విదియయందు వంకాయ, అష్టమిదినమున బొంకాయ, దశమి పొట్లకాయ, ఏకాదశి చిక్కుడుకాయ, త్రయోదశి నువ్వులు, చతుర్దశి చింతవండు, సప్తమి ఆదివారము ఉసిరిక, పగటియందు పాలు, పెలగపండు, పేలపిండి, రాత్రు

లందు నువ్వులుకలసిన పదార్థములు పెరుగు, పిండి, తేన, నూన, అల్లము, పితృదినములందు బూడిదగుమ్మడి, వంకాయ, పచ్చిమిరపకాయ, పొట్లకాయ, కొతిమీర, ఇంగువ, నిమ్మపండు, బత్తెపాలు, కందిపప్పు, ఆవాలు, శనగపప్పు, బొబ్బరులు (అలచందలు), ఉలవలు, తెల్లచిక్కుడు, కొయ్యగోటకూర; ద్వాదశిపారణయందు చింతపండు, ఆవాలు, మినుములు, శనగపప్పు, నువ్వులనూన, వంకాయ, కదళీవంచకము (అరటిఆకు, పువ్వు, కాయ, పండు, ఊచ) వదలకిరావు.

సంసర్గదుష్టము :— ఉప్పుతోగూడిన నెయ్యి, పాలు; పురుగులు, ఈగలు, మెండుకలు, గోళ్ళు వీనితోనిండిన యన్నము (ఆపత్కాలమం దట్టి యన్నము తిన వలసివచ్చినచో వానికి సంబంధించిన పిడికెడు అన్నమును తీసివేసి మిగతా ప్రసాదమందు భగవత్పాదతీర్థము ప్రోక్షించి భుజింపవచ్చును.) సన్న్యాసుల భిక్షాపాత్రమందున్న యన్నము, సన్న్యాసులచేత యియ్యబడిన యన్నము, పొంకాయతోడి జేరినపాలు, చింతపండు చేర్చిన పెసరపప్పు, చిక్కుడు, ధనియాలు, పొట్లకాయ మొదలైనవి.

ఆశ్రయదుష్టము :— కంచుపాత్రయందుంచిన కొబ్బరినీరు, రాగిపాత్రయందుంచిన తేన, నెయ్యి,పాలు;ఇనుపపాత్రతో పట్టించిన పదార్థములు, ఇనుపపాత్రమందుంచబడిన నీరు, ఆవుయీనిన పదినాళ్ళలోని పాలు, మజ్జిగకలిసిన పాలు, చూడియావుపాలు, దూడచచ్చిన ఆవుపాలు, రెండుదూడలు పుట్టిన ఆవుపాలు (కవలదూడలు), పింగాణి మొదలగు పాత్రములందుంచబడిన యుదకము మొదలగునవి.

నిమిత్తదుష్టము:— బ్రాహ్మణులచే విక్రయించబడిన పాలు, పెరుగు, మజ్జిగ; కుక్క, కాకి, కోడి, ఎలుక, పిల్లి, ముంగిస మొదలగువానిచే తగిలిన యన్నము, కూరలు మున్నగునవి; మనుష్యులు, ఏనుగులు వీనిచే వాసనచూడబడిన యన్నము, కాళ్ళుకడుగుకొనగా మిగిలిన నీరు, కాలికి తగిలిన యన్నము, కాళ్ళతో దాటిన యన్నము, నక్షత్రమందు పెట్టిన యన్నము, చలివేంద్రయందు ఉదకము, విసుకు కొనుచు (తిట్టుచు) పెట్టిన యన్నము, సింహద్వారమందుగాక దొడ్డివాకిటనుండి లోపలికి తీసికొనివెళ్ళబడిన యన్నము, మూడినయన్నము; నాలుగుసారులు బియ్యము కడుగక వండిన యన్నము; పెసరపప్పుకూరలు, ఫలములు, పేరు తెలియని పదార్థములు; తనకొఱకై చేయించుకోబడిన పదార్థములు, భూమిమీదపడని వర్షపునీరు మొదలగునవి.

తా. సాధుచరిత్రా! నీ తపస్సులు వ్రతములు విఘ్నములులేక జరుగుచున్నవి కదా! కోపమునందు ఆహారమునందు నిర్మలమగు మనస్సుగలదానా! నియమము గలదుకదా! నీవు నియమించుకొన్న వ్రతములు నెఱవేఱుచున్నవా! మనస్సు సర్వదా ప్రసన్నమయి శాంతమైయున్నదా! గురుసేవలు కొనసాగుచున్నవా! దాని

వలనిఫల మనుభవమునకు వచ్చుచున్నదా ? యని రామచంద్రమూర్తి ప్రశ్నించగా తపస్సే ధనముగాఁగల యా పుణ్యస్త్రీ ముక్తులగువారికి సమ్మతమైన నడవడిగల యా యోగసిద్ధురాలు కౌసల్యాపుత్రునిఁ జూచి మిగులభక్తితోఁ దనవిధము వినయముతో నిట్లనెను :

గురువు, గురుపుత్రులు లేరుగదా. ఇప్పు డేమి గురుశుశ్రూష యనరాదు. గురువుపోయినను నిజమైనశిష్యులు గురుపాదుకలున్నవి నుంచుకొని వానికి గురుపూజ విధముగనే పూజ చేయవలయును. 'యస్య దేవే పరాభక్తి ర్యథా దేవే తథా గురౌ। తస్యైతే కథితా హ్యర్థాః ప్రకాశంతే మహాత్మనః॥' శ్వేతాశ్వతర. భగవంతుని యందు పరమభక్తియు, దేవునియందువలె గురువునందు నట్టిభక్తియుఁగల మహాత్ముని కే యీచెప్పఁబడిన రహస్యవిషయములు మనస్సునఁ బ్రకాశించును. ప్రత్యక్ష గోచరము లగును. కావున గురుబోధ మనస్సునఁ బ్రకాశించి దానిఫలము నంద వలయునను వాఁడు నిర్మలచిత్తుఁడగుటయే గాక దేవునియందు గురువునందు పరమ భక్తిగలవాఁడై యుండవలెను. గురుభక్తిలేనివానికి నాయనచెప్పిన విషయములు మనస్సునకేరావు. ఇఁక ఫలానుభవ మెక్కడ ? ఈమి త్తమయియే కదా రామ చంద్రమూర్తి 'సాధుశీల, నిర్మలాత్మ మనసు నిమ్మళమయి యొనరునమ్మ' యని ప్రశ్నించి యావల గురుపూజాఫలముగలదా యని ప్రశ్నించెను. సిద్ధురాలనుటచే నీమె యోగారూఢ యనియే చెప్పవలసియున్నది. అందు సిద్ధసమ్మతయఁట.

సీ. ఇపుడికా ఫలియించెఁహితగురుశుశ్రూష, నిన్నుఁ జూచుటఁజేసిఁనిర్మలాత్మ
యిపుడికా సిద్ధించెఁదపములు వ్రతములు, నీదర్శనంబునఁనీరజాక్ష
యిపుడికా నాజన్మమెల్ల సార్థకమయ్యెఁ, గనులార నినుఁ జూడఁగాసలేయ
యిఁకనికా స్వర్గంబుఁనే నేగఁగందును, దివుట నీ బూజింపఁదేవవర్య

ఆ. నీదయార్ద్రదృష్టినిహతపాతకనైతి, నరివిదారి ! యక్షయంబు లైన
పదము లందుదానఁబరమభవ్యచరిత్ర, యఘులతాలవిత్రయసితగాత్ర.

రామచంద్రుప్రశ్నకుఁ బ్రత్యుత్తరముగా పరమార్థవాక్యములను నుపచార వాక్యములవలెనే చెప్పుచున్నది. ఇపుడికా=ఇప్పుడేఁ దా, దేవవర్య = దేవతల యందు శ్రేష్ఠుఁడా యనుటచే శబరికి శ్రీరామచంద్రమూర్తివిషయమునఁ బరత్వ జ్ఞానమగలదని సూచింపఁబడియె. దయార్ద్రదృష్టి = దయారసముచేఁ దడిసిన చూపుచే, నిహతపాతక = నాశముచేయఁబడిన పాపముగలదానను, అరివిదారి = భక్తులయందలి అరిషడ్వర్గమగు కామక్రోధలోభమోహమదమాత్సర్యములను జీల్చు వాఁడా, కామాదిజయము భగవదనుగ్రహమునఁ గలుగవలయునేకాని కేవల స్వప్ర యత్నమున నగునదికాదు. భగవంతుఁడు హృషీకేశుఁడు (ఇంద్రియముల శాసించు వాఁడు) చ॥ యమనియమాదియోగముల నాత్మ నియంత్రితమయ్యెఁ గామరో। షములఁ బ్రచోదితంబ యగు శాంతివహింపదు విష్ణుభక్తిచేఁ గ్రమమున శాంతి

గైకొనినకైవడి॥ భాగ॥ అట్టులే పాపములు భగవదనుగ్రహముచే నశింపవలయును గాని కేవల పుచేతనకర్మములగు కృచ్ఛ్రాంద్రాయణాదులచే నశింపవు. అక్షయం బులు = ఇంద్రలోకబ్రహ్మలోకాదిసౌఖ్యములు, నశ్వరములు = శాశ్వతంబులుగావు, 'ఆబ్రహ్మభవనాల్లోకా పునరావర్తినోర్జున' అన్నట్లు కావున పునరావర్తిలేని లోక ములను - ముక్తిని, అఘలతాలవిత్ర = పాపమనుతీగలకు కొడవలియైనవాఁడా, అసిత = నల్లని, గాత్ర = దేహముగలవాఁడా: నీదయార్ద్రదృష్టి నిహతపాతకనైతి. నీదయార్ద్రదృష్టి యరిషడ్వర్గము జయించితిని. నీదయార్ద్రసృష్టి యక్షయపుణ్యలోక ములను గందు నని యన్వయము.

ఐహికసుఖములైనను ఆముష్మికసుఖములైనను మోక్షమైనను భగవ దనుగ్రహముచే లభించునుగాని మనము చేయుకర్మజ్ఞానయోగములచేఁ గాదు. ఇవి వ్యవధానకారణములు. అవ్యవధానకారణము భగవత్సంకల్పమే. అది వచ్చు నట్లు చేయునది భక్తియే. దానికి కర్మజ్ఞానయోగములు సాధనములు. భక్తిలోఁ గూడినవే ఫలవంతములు, లేకున్న వ్యర్థములు.

మనస్సు వాక్కు కాయము శుద్ధములుగా నుంచుకొని గురుభక్తి దైవభక్తి గలవారమైతిమేని భగవంతుఁడు మనల వెదకికొనుచుఁ దానే వచ్చు నని యీశబరీ రామచరిత్రమువలన నేర్పడుచున్నది. భగవద్దర్శనాపేక్షయుండిన జాలును. రామచంద్రమూర్తిని వెదకుచుఁ బోయి దర్శింప శబరికి సాధ్యమా ?

తా. అవహితపాపా! నాగురుశుశ్రూషకు ఫలము నిన్నుఁ జూచుటచే నిప్పుడే కదా ఫలించెను. గురుశుశ్రూషకు ఫలము భగవత్సాక్షాత్కారము. అది నా కిప్పుడే కలుగుటచే గురుశుశ్రూష యిప్పుడే ఫలించెను. అట్టులే నాతపములకు వ్రతములకు ఫలమేమి ? భగవత్సాక్షాత్కారమే. అదియు నీదర్శనంబునఁ బండరీ కాక్షా! ఇపుడే ఫలించెను. భూమి జన్మించినవారిలో సార్థకజన్ముఁడెవఁడు ? భగ వంతుని సాక్షాత్కరింపఁజేసికొనినవాఁడే. ఇప్పుడు నేను నిన్నుఁ గన్నులారఁ బ్రాకృత చక్షువులచేఁ జూడఁగలుగుట నాజన్మము సార్థకము. దేవతాశ్రేష్ఠుఁడా! నిన్నుఁ జేతు లారఁ బూజించుటచే నిశ్చఁగదా మోక్షము పొందఁగలను. నీదయార్ద్రసృష్టి పాప ములు నశించెను. అరిషడ్వర్గము హతమయ్యెను. మోక్షము లభించెను.

ఉ. శ్రీరఘురామ! నేఁ బరిచరించుచు నుండినమద్గురూత్తముల్
సారతపోధనుల్ చనుచు స్వర్గముఁ జేరఁగ మీరు చిత్రకూ
టోరుధరంబునం దుషితయుం బితమ్ముఁడు నీవు నీయెడఁ
జేరఁగ వత్తు రంచును విశిష్టగతిఁ మిమ్ముఁ జూచినంతటఁ. ౧౭౬౭

పరిచరించుచుఁ = సేవసేయుచు, చిత్రకూటోరుధరంబునఁ = చిత్రకూట పర్వతంబున, విశిష్టగతిఁ = మిగుల శ్రేష్ఠమైనవిధముగ.

తా. శ్రీరఘురామచంద్రా ! నేను శుశ్రూషచేయుచుండిన నాగురువులు

మీరు చిత్రకూటమునకు వచ్చినారనియు నిందు వచ్చెదరనియు. మీ దర్శనము చేసి కొంటినేని.

చ. ఒదవెడు నవ్యయం బగు న ♦ నుత్తమలోకము లంచుఁ జెప్ప స
న్మ్నద మెదఁ గ్రమ్మ నీ కొఱకు ♦ మంచివి మంచివి యేఱి కోరి పె
క్కు దెగల వన్యసంతతులఁ ♦ గూరిచి యించిన దాన; నన్ను ని
ర్విదళితవైరి జ్ఞానపద ♦ వీపరిణద్ధ దృఢాత్మమానసక. ౧౬౮౮

తా. మరల జన్మమునకురాని లోకము లభించు నని చెప్పిన కారణమున సంతోషముతో మీకొఱకు మంచివి కోరి యేఱి నానావిధములయిన కందమూల ఫలాదులు సంపాదించియుంచితిని. అని చెప్పఁగా శత్రుసంహారకుఁడగు రామచంద్ర మూర్తి జ్ఞానపదమునఁ జక్కఁగాఁ గట్టఁబడినదానిని, దృఢాత్మమానసక = దృఢమైన పరమాత్మవిషయమైన మఁనస్సుగలదానిని.

ఉత్తమలోకము ఆత్మావలోకనపరులకు లభించు కైవల్యమునియు, అనుత్తమలోకము భగవదపలోకనపరులకు లభించుము క్తియునియు గోవిందరాజీయము. జ్ఞానపదవీపరిణద్ధ - దృఢాత్మమానస ననుటచే, జీవాత్మపరమాత్మసంబంధజ్ఞానము దృఢముగఁగలదని యేర్పడుచున్నది. దీనిచే నీమెకు భోగమందేకాక జ్ఞానమందును భక్తియందును పారముమట్టినట్లు గ్రహింపవలను.

ఇచట శబరియందు సహజస్త్రీత్వము వ్యక్తము. శరభంగాది పురుష ఋషులు రామునికాక ముందుగ నెఱిఁగినవారే. ఆవేళకు నాశ్రమమున నున్న పండ్లకాయలు సమర్పించినవారే. శబరియో ముందుగానే యేర్పఱిచి తెచ్చియుంచినది. 'మాతాసమో నాస్తి శరీరపోషణే' యన్నట్లు దేహపోషణ ముత్తమస్త్రీల లక్షణము. అది వారికి సహజగుణము. అతిథి వచ్చిన నాఁకలిదప్పులు విచారించువారు వారేకదా.

చ. శ్రమణిని గాంచి యిట్లనియె ♦ రాముఁడు త్వద్గురుసత్ప్రభావమున్
శ్రమణిరొ యాదను ప్రభవు ♦ లన్నిధి వింటిని, గన్నులార నా
శ్రమము విచిత్రముల్ గనఁగఁ ♦ జాలఁ గుతూహల మయ్యె వానినిన్
గ్రమముగ గానిపింపు మది ♦ గల్గినయోని యటన్న నామెయున్. ౧౬౯

తా. శబరిని జూచి రామచంద్రమూర్తి యిట్లనియె. 'అమ్మా! నీ గురువుల ప్రభావము దనుపుతుఁడు చెప్పఁగా వింటిని. అది ప్రత్యక్షముగాఁ జూడఁగోరెదను. కావున నీకు నిష్టమున్నయెడల నాచిత్రములను గనఁబఱుపుము.'

—♦ శబరి రామలక్ష్మణులకు మతంగాశ్రమమునందలి వింతలు చూపుట. ♦—

సీ. ఇదె ఘనాఘనతుల్య ♦ మృగపక్షిసంకీర్ణ, మైనమతంగవ ♦ నాంతరంబు
ఇచ్చోటఁ దమమంత్ర ♦ భృశశక్తి దీర్ఘముల్, కల్పించి మాగురుల్ ♦ గ్రాలినారు
ఫణిగుటివేది మ ♦ త్స్నానములు వణఁకుచేతులఁ బూలఁ బూజలు ♦ సలిపినారు

వారితపఃప్రభావంబున వేదులు, నేడును వెలిఁగించె నిఖలదిశల

ఆ. నిట్టుపావసములనుఁనిర్గతసత్త్వులై, నడువఁజేమిఁ జింతనంబు సేయ
సప్తసాగరములుఁచనుదెంచె నిచటికిఁ, జూడవయ్య రామసుగుణధామ.

ఘనాఘనతుల్యవర్షించు మేఘముతో సమానమైన, "ఘనాఘన స్వింద్రే వర్షకమేఘే, ఘాతుకమత్తేభే, త్రిషు త్వయం సాంద్రే ॥నానా॥ మృగపక్షిసంకీర్ణము మృగములచేతను పక్షులచేతను నిండినది. ఇది విశేషణోభయపదకర్మధారయము. భృశ = అధికమైన, నిట్టుపావసములను = శుష్కోపవాసములచే, నిర్గతసత్త్వులై = సత్తువలేనివారై.

అని యడుగఁగా శబరి యిట్లనియె. రామచంద్రా! వర్షించు మేఘము వలె నల్లనై వ్యాపించి మృగములచేతను పక్షులచేతను నిండియుండు నిదియే మతంగవనము. ఈ స్థలమునందుఁ దను మంత్రముల యధికశక్తిచే మా గురువులు తీర్థములను గల్పించినారు. పడమటివేదిమీఁద మాస్వాములు (శిష్యులు గురువు సొమ్ము కావున స్వామియని ప్రయోగము.) మునలితనముచే వణఁకుచున్నను భగవదారాధనము మానక పూలచేఁ బూజించిరి. వారి తపోమహిమచే వేదులు వారులేకున్నను దిక్కులనన్నిటిని ప్రకాశింపఁజేయుచున్నవి. దీనివలన నాచార్యులు లేకున్నను వారి విభవమైన ప్రదేశములు పదార్థములు శిష్యులకు సత్యంతోద్దేశ్యములని సూచితము. శుష్కోపవాసములుచేసి బలహీనులయి నడువలేని కారణమున సముద్రములకుఁ బోఁజాలక పిలువఁగా నేఁడు సముద్రము లిచ్చటికే వచ్చెను. రామచంద్రా! చూడుము.

ఉ. స్నానములాడి వల్కపరిధానము లీద్రుమశాఖలం దిడఁ
మానవనాథ! యీ నవినాగురువర్యు తపంబు పెంపునఁ
మ్లానత నొందకున్నవి సుమంబులు చూడుము దేవపూజయం
దా నియమాఢ్యు లంచినవియాదర మార సుశీలతానిధీ. ౧౭౭౦

స్నానములు = స్నానములు, వల్కపరిధానము = నారలచేనైన కట్టువస్త్రము, ద్రుమశాఖలఁ = చెట్లకొమ్మలందు, ఇడఁ = ఉంచఁగా, మ్లానత = వాడకుండుట, సుశీలతానిధీ = సద్వర్తనమునకు స్థానమైనవాఁడా, ఈ పద్యమువలన శిష్యుఁడు గురువుయుహిమ ప్రకటింపవలయునని సూచితము. 'గురుం ప్రకాశయే ద్ధీమాఁ' అని శాస్త్రము.

తా. మా గురువులు స్నానముచేసి తడిసిన నారవస్త్రములను నీ చెట్లకొమ్మలందుంచి పోయిరి. వారి తపఃప్రభావముచే నేటికి నవి యాఱకున్నవి. వారు దేవతారాధనమందుఁ బూజించిన పూలు నేటికిని వాడకున్నవి.

కం. వింటివి వినఁదగుదానిని, గంటివి వనమెల్ల నింకఁగాయము విడి నే
దంటలగు నాదుగురువులఁ, గంటకుఁ జన నానతిమ్మఁకాకుత్థ్స యనఁగ.

కాయము = దేహము,విడి = పదలి, దంటలు = సమర్థులు, కంటకు = చూచుటకు, ఆనతి = ఆజ్ఞ.

తా. వినదగువాని నెల్ల వింటివి. చూడదగినవానిని జూచితివి. ఇక నేను నాగురువులున్న చోటికిఁ బోయి వారల దర్శింపవలెను. రామచంద్రా! ఆజ్ఞయిమ్ము.

ఇది యాచార్యాభిమానముచేఁ గలుగుఫలము. ఆచార్యు లేలోకమునకుఁ బోవురో వారిశిష్యు లాచార్యునం దభిమానముగలిగి వారిప్రీతికిఁ బాత్రులయిన వారును ఆలోకమునకే పోవుదురు. ఇది నిర్వంచనశ్రోత్రోపాఫలము.

క. అచ్చెలువపలుకులను విని, మెచ్చుచు శ్రీరామవిభుఁడు ♦ మెలఁతకు ననియెన్
వచ్చెను నీమనపర్యలు, సచ్చరిత ! యథాసుఖంబు ♦ చను కోర్కి మెయిన్.

తా. ఆపుణ్యాత్మురాలు చెప్పినపలుకులు విని యామెగురుభక్తికి దైవభక్తికి మెచ్చుకొని రామచంద్రమూర్తి యామె కిట్లనియెను. సాధుచరిత్రా! నీవు చేయనుద్దేశించిన సత్కారములన్నియు గ్రహించినట్లే యెంచుము. నీకోరికప్రకారము పొమ్ము.

ఉ. అజసకాత్మజేశుఁ డిటు ♦ లాజ్ఞ యిడన్ ముదిబోయచేడె కృ
ష్ణాజినచేల యాయతజటాన్విత యాత్మసమాధి వహ్నులం
దోజమెయిం గళేబరము ♦ నొప్పుగ వీడి లసత్పరిష్కృయా
రాజితదివ్యదేహ యయి ♦ త్వరచ్చుఁ జేరె ముసీంద్రసన్నిధిన్. ౧౭౭౮

కృష్ణాజినచేల = కృష్ణాజినము వస్త్రముగాఁ గట్టుకొన్నది, ఆయతజటాన్విత = దీర్ఘములయినజడలుగలది, ఆత్మసమాధి = ఆత్మవిషయయోగబలముచే, వహ్నుల = యోగబలముచేఁ గల్పించినయగ్నులందు, ఓజమెయిన్ = ఉత్సాహముతో, కళేబరము = దేహము, కళే + అవరము = కళేబరము, వబల కభేదము. లసత్ = ప్రకాశించుచున్న, పరిష్కృయా = అలంకారములచే, రాజిత = ప్రకాశించు, దివ్య = దేవతాసంబంధమైన, దేహాయయి = శరీరముగలదై, త్వరచ్చున్ = శీఘ్రముగా, ముసీంద్రసన్నిధిన్ = గురుపులగు ఋషుల సమీపప్రదేశమును.

దీనివలన నాచార్యశుశ్రూష భగవదనుగ్రహమును సంపాదించి మోక్షమునకుఁ గారణమగునని యేర్పడుచున్నది.—గోవిందరాజీయము.

ఈశబరిచరిత్రవలన విదురాదిశూద్రవిశేషులకుఁబోలె స్త్రీలకు - జ్ఞానమందు యోగమందు దేవపూజాదులందు నధికారము గలదు. యజ్ఞాదులగు వైదిక కర్మములందు నధికారములేదు. వానిస్థానమున గురుశుశ్రూష నియమితము. దీని వలని ఫలము స్వర్గము, అవ్యయలోకము చెప్పఁబడెను. దేవతలుండు స్వర్గము అవ్యయముగాదు. 'ఏవమేవాముత్ర పుణ్యచితోలోకః క్షీయతే' యన్నట్లు స్వర్గాదులు నశ్వరములుకాఁబట్టి పునరావృత్తిలేని వైకుంఠము చేరినదని యెఱుంగునది.—గోవిందరాజీయము, స్వర్గశబ్దము మోక్షస్థానపర్యాయముగఁ బ్రయోగములు

గలవు. 'విద్వేషా దసిగోవిందం దమఘోషాత్మజ స్మరక । శిశుపాలో గత స్స్వర్గం కింపున స్తత్పరాయణ' అత్రిస్మృతి.

భక్తిసంజీవని యందలి శబరివిషయమైన వ్యాసమిందుఁ బ్రకటింపఁబడెను.

—♦ శబరి ♦—

శబరియనఁగా శబరజాతిస్త్రీ. శబరులు బోయలు. శబరి బోయస్త్రీ. ఈమె విషయము శ్రీమద్రామాయణమున నరణ్యకాండమునఁ గలదు. ఈమె శ్రమణి యని చెప్పఁబడెను. శ్రమణియనఁగా సంసారసంగము లేక నియతవ్రతమూని బ్రహ్మచర్య మవలంబించి విరక్తురాలై తపస్సుచేయుచుండుస్త్రీ. శ్రీరామలక్ష్మణులు సీతను వెదకుచు నరణ్యసంచారము చేయునప్పుడు మార్గమధ్యమునఁ గబంధుని వధించిరి. ఆయన దివ్యరూపము ధరించి శ్రీరాముని కిట్లు చెప్పెను.

సీ. ...అచట మతంగసం♦ యమివరుండు, తప, మొనరింప నా ♦ తని శిష్యగణములు
వన్యముల్ దేరంగ ♦ వనిని దిరుగ.

తే. నమ్మహాత్ముల చెమ్మట ♦ లవనిపాల, వానజనియించె నవిగాన ♦ వసుమతీశ
యట్టిమహిమంబుఁ గాంచెన♦య్యనఘు లచటు, వీడిచన వారివరవుడు♦వీడ దధిప.

కం. చిరజీవిని శ్రమణీమణి, వరధర్మ చరిత్రి శబరి ♦ స్వర్గముఁ జేరుఁ
దరిసించి దేవసము నన, వరతంబు సమస్తభూత ♦ వందితు నిన్నుఁ.

ఆమెను గనుఁగొని యరుగు మావల నని కబంధుఁడు బోధింప శ్రీరాము లట్టులే యామె యొద్దకుఁ బోయి యామెను దర్శింప నామెయు లేచి మ్రొక్కి లిడియెను. అంత శ్రీరాముఁ డిట్టు లామెను బ్రశ్నించెను.

సీ. నీ తపోవ్రతములు ♦ నిర్విఘ్నితంబులై, సాగుచున్నవిగదా ♦ సాధుశీల !
యుగ్రహమునయందు♦నాహారమునయందు, నియమంబుగలదుగా ♦ నిర్మలాత్మ !
నీ నియమంబులు ♦ నెఱవేఱుచున్నవే, మనసునిర్మలమయి ♦ యొనరుసమ్మ !
గురుపరిచర్యలు ♦ సాగుచున్నవే, సఫలంబులా యవి ♦ చారుచరిత !

ఆ. యనుచు రాముఁడడుగ ♦ నత్తపోధనురాలుఁ, సిద్ధసమ్మతయగు ♦ సిద్ధురాలు
కాసలేయుఁ జూచి ♦ ఘనభక్తి యుక్తిని,ట్లనియెఁ దన తేజంగు ♦ వినయమునను.

సీ. ఇపుడికా ఫలియించె ♦ హితగురుశుశ్రూష, నిన్నుఁ జూచుటఁ జేసి♦నిర్మలాత్మ !
యిపుడికా సిద్ధించెఁ ♦ దపములు వ్రతములు, నీ దర్శనంబున ♦ నీరజాక్ష
యిపుడికా నా జన్మ ♦ మెల్ల సార్థకమయ్యెఁ, గనులార నినుఁ జూడఁ♦గాసలేయ
యిఁక నెకా స్వర్గంబు ♦ నేనేఁగఁగందును, దివుట నిఁ బూజింప ♦ దేవవర్య

ఆ. నీదయార్ద్రదృష్టి ♦ నిహతపాతకనైతి, నరివిదారి యుష ♦ యంబులైన
పదములందుదాన ♦ పరమభవ్యచరిత్ర, యఘులతాలవిత్ర ♦ యసితగాత్ర.

ఉ. శ్రీరఘురామ ! నేఁ బరిచ ♦ రించుచునుండిన మద్గురూ త్తముల్
సారతపోధనుల్ చనుచు ♦ స్వర్గముఁ జేరఁగ మీరు చిత్రకూ

టోరుధరంబునం దునికి ♦ యుం బినతమ్ముఁడు నీవు నియెడఁ
జేరఁగవత్తు రంచును వి ♦ శిష్టగతిఁ బిమ్ముఁ బూచినంతట్టఁ.

చ. ఒదవెడునవ్యయంబగు న ♦ నుత్తమలోకములంచుఁ జెప్ప స
మ్మదమెదఁ గ్రమ్మ నీకొఱకు ♦ మంచివి మంచివి యేఱి కోరి పె
క్కుఁదెగల వన్యసంతతులఁ ♦ గూరిచియుంచినదాన నన్న ని
ర్వ్యదళితవైరి జ్ఞానపద♦వీపరిణద్ధ దృఢాత్మమానసఁ.

చ. శ్రమణిని గాంచి యిట్లనియె ♦ రాముఁడు త్వద్గురుసత్ప్రభావముఁ
శ్రమణిరొ యాదనుప్రభవు ♦ సన్నిధి వింటిని గన్నులార నా
శ్రమము విచిత్రముల్ గనఁగఁ ♦ జాలఁగుతూహలమయ్యె వా
నిఁ గ్రమముగఁ గానిపింపు మది ♦ గల్గినయేని యటన్న నామెయిఁ.

—♦ శబరి రామలక్ష్మణులకు మతంగాశ్రమమునందలి వింతలు చూపుట. ♦—

నీ ఇదె ఘనాఘనతుల్య ♦ మృగపక్షిసంకీర్ణమైన మతంగ ♦ వనాంతరంబు
ఇచ్చోటఁదమమంత్రభృశ ♦ శక్తిఁ దీర్థముల్, కల్పించి మాగురుల్ ♦ గ్రాలినారు
పడమటివేది మ ♦ త్స్యాములు వణఁకుచేఁ, తులఁ బూలఁ బూజలు ♦ సలిపినారు
వారితపఃప్రభా ♦ వంబున వేఁపులు, నేఁడును వెలిఁగించె ♦ నిఖలదిశల

ఆ. నిట్టుపాసములను ♦ నిర్గతసత్త్వులై, నడువలేమిఁ జింత ♦ నంబుసేయ
స ప్తసాగరములు ♦ చనుదెంచె నిచటికిఁ, జూడవయ్య రామ ♦ సుగుణధామ.

ఉ. తానములాడి వల్క-పరిధానము ♦ లీర్దుమశాఖలం దిడఁ
మానవనాథ యాఱి వవి ♦ నాగురువర్యుతపంబు పెంపునఁ
ప్లానత నొందకున్నవి సుమంబులు ♦ చూడుము దేవపూజయుం
దానియమాధ్యు లుంచినవి ♦ యాదరమార సుశీలతానిధీ.

కం. వింటివి వినఁదగుదానిని, గంటివి వనమెల్ల నింకఁ ♦ గాయము విడి నే
దంటలగు నాదుగురువులఁ, గంటకుఁ జన నానతిమ్ము ♦ కాకుత్థ్స యనఁ.

కం. అచ్చెలువపలుకులాను విని, మెచ్చుచు శ్రీరామవిభుఁడు ♦ మెలఁతకు ననియెఁ
వచ్చెను నీదుసపర్యలు, సచ్చరిత! యథానుఖంబు ♦ చను కోర్కి-మెయిఁ.

ఉ. అజనకాత్మజేశుఁ డిటు ♦ లాజ్ఞయిడఁ ముదిబోయచేడె కృ
ష్ణాజినచేల యాయతజ ♦ టాన్విత యాత్మసమాధి వహ్నిలం
దోజమెయిం గళేబరము ♦ నొప్పుగ వీడి లసత్పరిష్కృ-తి యూ
రాజితదివ్యదేహయయి ♦ వ్రచ్చుఱఁ జేరె ముసీంద్రసన్నిధిఁ.

ఇప్పుడు మన మాలోచింపవలసిన విషయములు :—

౧. శబరి బోయెతెగదా యామెకు బ్రహ్మజ్ఞానమం దధికారము గలదా ?

౨. శూద్రుఁడైన శంబుకుఁడు తపస్సుచేసె నని యతనివధించిన రాముఁడు శబరి నెట్లు గారవించి కృతార్థురాలను జేసెను ?

3. శబరి రామునకుఁ జెట్టినవి యొంగిలిపండులా ?

—♦ శూద్రులకు బ్రహ్మజ్ఞానమఁ దధికారముగలదా? ♦—

ఇది మొదటఁ జర్చింపవలసిన విషయము:—

'రాఘవాః ప్రాహ విజ్ఞానే తాం నిత్యమబహిష్కృతామ్,' అని మూలమందుఁ గలదు. అనఁగా విజ్ఞానమునందు నిత్యముగ బహిష్కరింపఁబడనిది యని యర్థము. ఇచట విజ్ఞానమనఁగా, విశేషజ్ఞానము బ్రహ్మజ్ఞాన మనియర్థమేకాని యమరుఁడు చెప్పిన శిల్పజ్ఞానముగాదు శబరికి లభించినబ్రహ్మలోకము శిల్పజ్ఞానముచే రాదు. అదిగాక యోగసమాధిచే దేహము విడిచె నని చెప్పటచే నామె మహాయోగిని యని స్పష్టపడుచున్నది. కావున శబరికి బ్రహ్మజ్ఞానము లేదనుట సరిగాదు. అట్లైనచో బ్రహ్మసూత్రములందు నపశూద్రాధికరణంబున 'సూ॥ శుగస్యతదనాదర శ్రవణా త్తదాద్రవణాత్సూచ్యతేహి॥'

3౫ ఋత్విగ్యత్వ గతేశ్చో త్తరత్ర చైత్రరథేన లింగాత్

3౬ సంస్కారపరామర్శాత్ తదభావాభిలాపాచ్చ

3౭ తదభావనిర్ధారణేచ ప్రవృత్తేః

3౮ శ్రవణాధ్యయనార్థప్రతిషేధా త్స్మృతేశ్చ.

ఈ సూత్రములు శూద్రుఁడు బ్రహ్మజ్ఞానమున కధికారికాఁడని స్పష్టముగ నిషేధించుచున్నవి. ఈసూత్రములకు వ్యాఖ్యానము వ్రాసిన శ్రీశంకరరామానుజ మధ్వశంకబలదేవ నింబార్కాచార్యులందఱు శూద్రుల కధికారములేదని వ్యాఖ్యా నము వ్రాసియున్నారు.

నారదచరిత్రమునందు నారదుఁడు పూర్వజన్మంబున దాసికిఁబుత్రుఁడై యుండినపుడు ఋషులచే జ్ఞానోపదేశము పొందినట్లు భాగవతమునఁ గలదు. విమరుఁడు బ్రహ్మజ్ఞానియగుట స్పష్టము. ఇట్టివారు మతికొందఱు గలరు.

ఈ పరస్పరవిరుద్ధవిషయములకు సమన్వయమెట్లు ? గతసంచికయందు శూద్రు లకు బ్రహ్మజ్ఞానమం దధికారములేదని శారీరకమీమాంసాసూత్రము లనుపదింపఁ బడెను. ఆసంచికయందే నారదుఁడు తనపూర్వజన్మమునఁ బరిచారికాపుత్రుఁ డుగా నున్నప్పుడు కొందఱుఋషులను, శబరికి మతంగమహాముని శిష్యులను బ్రహ్మజ్ఞాన ముపదేశించినట్లు వ్రాయఁబడెను. ఋషీశ్వరచర్య శాస్త్రవిరుద్ధమా యని యాలోచింపవలసియున్నది. సామాన్యవిధి యని విశేషవిధి యని విధులు రెండువిధములు. "సత్యంవద" సత్యమునుజెప్పుము. అని శ్రుతిసామాన్యధర్మము విధించుచున్నది. అట్లుండియు నిష్కారణముగ నిరపరాధులకుఁ గీడుగలుగు నట్లు చెప్పెడుసత్యమువలనఁ బాపము సంభవించుననియు నట్టి సందర్భముల సత్యముఁ జెప్పరాదనియు శాస్త్రములు చెప్పుచున్నవి. మొదటిది సామాన్య విధి. రెండవది విశేషవిధి. 'అహింసా పరమో ధర్మః॥' అహింసయే యుత్తమధర్మ

మనునది సామాన్యవిధి. యజ్ఞములందుఁ బశుహింసచేయవచ్చు ననుట విశేష విధి. సామాన్యవిధికంటె విశేషవిధి, బలీయము. సామాన్యవిధిననుసరించి దశరథుడు భగవంతుఁడైన శ్రీరాముని విడనాడి స్వర్గలోకగతుఁడయ్యెను. విశేష విధి ననుసరించి యసత్యమాడి వసుదేవుఁడు కృష్ణుని దక్కించుకొని ముక్తుఁడయ్యెను. అన్ని సామాన్యవిధులకు ఫలము సోపానమార్గమున భగవత్ప్రాప్తియే. భగవద్ధర్మమునకు ఫలము సద్యోముక్తియే. కావున సామాన్యవైదికధర్మమునకంటె భగవద్ధర్మము బలీయము. అనఁగా నట్టిదావశ్యకమైనపుడు వైదికధర్మము నదలియైనఁ దనకులధర్మమువిడిచియైన భగవద్ధర్మము ననుష్ఠించుట శ్రేయస్కరము. భక్తిసంజీవని బోధించునది భగవద్ధర్మమే. భక్తిప్రపత్తులనుస్థానమార్గములు. కర్మము ప్రధానముగానెంచి తరించుటకు దానిపై నాధారపడక భగవంతునే యాధారముగాఁ గొని కర్మము గౌణముగానెంచువారు భగవద్ధర్మనిష్ఠులు. వీరి మతము ననుసరించి శబరికి బ్రహ్మజ్ఞానమం దధికారము కలదు. వైదికధర్మము ప్రకారము సంస్కారార్హులై వైదికకర్మయోగ్యులైన బ్రాహ్మణాదులుమాత్రమే ముక్తి కర్హులు. స్త్రీశూద్రాదులు కారు. భగవద్ధర్మముప్రకారము భగవంతుఁడు సర్వసముఁడు, భక్తప్రియుఁడు, దీనజనపక్షపాతి, లోకజనకుఁడు. కావున నాధర్మమం దుండువారందఱు జాతివివక్షలేక వీరువారనక, పుణ్యులు, పాపులు, బాలురు, వృద్ధులు, స్త్రీలు, పురుషులనుభేదములేక భగవంతునాశ్రయించినవారందఱు భగవత్కటాక్షమునకుఁ బాత్రులే. ఎట్లన:-భక్తులు ప్రపన్నులు, శూద్రులైనను బోయలయినను జండాలురైనను భగవద్ధర్మనిష్ఠులైరేని వారిని జాతిసామాన్యదృష్టి ననఁగా వారిని దక్కిన శూద్రులను బోయలను జండాలురను జూచునట్లు చూచును వారు నరకమునకుఁ బోదురని భగవద్ధర్మశాస్త్రము చెప్పుచున్నది.

శ్లో॥ య శ్శూద్రం భగవద్భక్తం, నిషాదం శ్వపచం తథా।
వీక్షతే జాతిసామాన్యా, త్స యాతి నరకం నరః॥

అని ప్రమాణము. అట్టిన వారిని నేదృష్టితోఁ జూడవలయు ననిన

శ్లో॥ నశూద్రా విష్ణుభక్తాశ్చ, విప్రా భాగవతా స్స్మృతాః।
విష్ణుభక్తులు శూద్రులుగారు. విప్రులు, భాగవతులు.

అని చెప్పటచే నట్టిభక్తులను బ్రాహ్మణులను నందు భాగవతులను జూచు దృష్టిచేఁ జూడవలయునని యర్థము. ఇట్టి విష్ణుభక్తులలక్షణ మెట్టిదై యుండవలయు ననిన:—

శ్లో॥ మద్భక్తజనవాత్సల్యం, పూజాయాం చానుమోదనమ్
తత్కథాశ్రవణేభక్తిః, సర్వనేత్రాంగవిక్రియా ।
స్వయమారాధనే యత్నో, మదర్థే దంభవర్జనమ్।
మమానుస్మరణం నిత్యం, యచ్చ మాం నోపజీవతి॥

భక్తిర్నవవిధా హ్యేషా, యస్మిన్ మ్లేచ్ఛేపి వర్తతే।
స విప్రేంద్రో, ముని, శ్రీమాన్, స యతి శ్చ పండితః।
తస్మై దేయం తతో గ్రాహ్యం, సచ పూజ్యో యథాహ్యహమ్।

అర్థము: నాభక్తజనులయందుఁ బ్రేమ, పూజచేయుటయందు సంతోషము, నాకథలు వినుటయం దత్యాంతానురాగము, నాకీర్తనలు పాడుటయందు నన్ను గుఱించి చెప్పుటయందు డగ్గుత్తిక, దేహముసందు గగ్గురుపాటు, కన్నులయందు నీరు, తాఁనై నన్నారాధించుటయందుఁ బ్రబలత్నము (పూజాద్రవ్యములు స్వయంకృషిచే సంపాదించి స్వహస్తములఁ బూజించుట), నానిమిత్తముగ దంభములేక (మెఱ మెచ్చులకుఁగాదు) కార్యములుచేయుట, ఎల్లప్పుడు నన్నే స్మరించుచుండుట, నన్ను విడిచి జీవింపలేకయుండుట యను నీయెనిమిదివిధములభక్తి మ్లేచ్ఛునియందుండినను వాఁడే విప్రశ్రేష్ఠుఁడు, వాఁడే ముని, వాఁడే శ్రీమంతుఁడు, వాఁడే యతి, వాఁడే జ్ఞాని. వానినిమిత్తమై దానమీయవచ్చును. వానిచే గ్రహింపనచ్చును. నానతి నాఁడును బూజ్యుఁడు, అని భగవద్వాక్యము.

ఇట్టిభక్తిగలవాఁడు వర్ణహీనుఁడని నీచపుపృష్టిఁ జూడరాదు. పూజ్యుఁడనియే గౌరవింపవలయును. ఏలన, అతనియందు మ్లేచ్ఛ, నిషాద, శ్వపచాది శబ్దములు సార్థకములుగావు. ఏల ? ఆ శబ్దార్థముల కతఁడు విషయభూతుఁడుకాఁడు కావున :—

ఈయెనిమిదింటియందు ముఖ్యముగఁ గడపటిదానిగుఱించి కొంచెము చెప్ప వలసియున్నది. అది భక్తికిఁ బరాకాష్ఠ కావునఁ గడపటఁ జెప్పఁబడినది.

"నన్ను విడిచి జీవింపలేకయుండుట" యన నేమి ? ఈగుణము పరమభక్తిని దెలుపుచున్నది.

శ్లో॥ "మయ్యేవ మనఆధత్స్వ, మయి బుద్ధిం నివేశయ।
నివసిష్యసి మయ్యేవ, అత ఊర్ధ్వం నసంశయఃఁ॥ భగ. ౧౨ వ అధ్యా.

నాచుండే మనస్సుంచుము. బుద్ధి నాయందే నిలుపుము. ఇటు చేసినయెడల నిటుపిమ్మట నీవు నాయందే వసింతువు. సందేహములేదు, అనియర్థము.

ఏవకారార్థము (అందే) ప్రాకృతపదార్థములందు విషయములందు నేమాత్ర మైన మనస్సును బోనీయరాదని నిషేధించుచున్నది. అనఁగా నేయుపాయముచే నైన సర్వకాల సర్వావస్థలయందు నేయవయవముతో నేకార్యమును చేయు చున్నను మనస్సు బుద్ధి భగవంతునియందే యుంచవలయును.

అనఁగా ననన్యుఁడై యనన్యశరణ్యుఁడై యనన్యోపాయుఁడై యనన్య ప్రయోజనుఁడై సర్వదా యుండవలయును. అనన్యుఁడు = సూర్యునకు నెండ, చంద్రు నకు వెన్నెల, సముద్రమునకు నల, అగ్నిహోత్రమునకు మిణుఁగురు నెట్లో యట్లే

తాను భగవంతునంశమై విశేషణమై ధారణపోషణములకు భగవంతుని యందే యూధారపడి తాను భగవంతునివాఁడేగాని వేఱుగాదను నభిప్రాయము గలవాఁడు.

అనన్యశరణ్యుఁడు = భగవంతునికంటెఁ దన్ను రక్షింపఁగలవాఁడు, తన్ను రక్షింపుమని కోరఁదగిన యోగ్యుఁడు వేఱొకఁడు లేఁడని తలఁచువాఁడు.

అనన్యోపాయుఁడు = తరించుటకు భగవంతుని కృపదప్ప వేఱుపాయము లేదనుకొనువాఁడు.

అనన్యప్రయోజనుఁడు = భగవత్ప్రాప్తి దప్ప వేఱుఫలము కోరనివాఁడు, ఇట్టి వాఁడు భక్తుఁడు. ఇట్టివాని భక్తి యనన్యభక్తి.

భగవదనుగ్రహముఁ దప్ప వేఱేదియుఁ భక్తుఁడు కోరఁడు. కావున నది యెంత శీఘ్రముగా లభించునాయని తహతహపడుచుండును. వీని తహతహ పాలొట్టిదై యుండు ననిన రామకృష్ణపరమహంస లిట్లు తమశిష్యున కొకనికిఁ దెలిపిరి.

రామకృష్ణపరమహంస శిష్యులలోనొకఁడు భగవద్విషయమై భక్తుని మన సెట్టిదై యుండునని ప్రశ్నించెను. ఆశిష్యుని గంగకు స్నానార్థమై పిలుచుకొనిపోయి గంగయందు వాఁడు మునిఁగినప్పుడు రామకృష్ణ పరమహంసలవారు వానిని నీళ్ళలో నట్టె యదిమెను. కొంతసేపు వాఁడు నీటిలో గిజగిజ తన్నుకొన్న తరువాత చేయి విడిచి వాఁడు లేచినతరువాత నీటిలో మునిఁగినప్పుడు నీ మనస్థితి యెట్టిదై యుండె నని యడిగెను. ఎప్పు డీముప్పునుండి తప్పించుకొని బయటఁబడుదునా, యెప్పుడు గాలి పీలుతునా, యని యుండెనని శిష్యుఁడు చెప్పెను. అట్టి పరితాపమే నీకు సంసార విషయమై యెప్పుడు కలుగునో భగవత్ప్రాప్తి యెప్పు డేకారుదువో యప్పుడు నీకు భక్తి కలదని యనుకొనుము, అని చెప్పెను.

ఇది నిజమైన భక్తిలక్షణము. దీనికే పరమభక్తి యని పేరు. ఇదియే యూర్ధ్వ ప్రపత్తి. ఇట్టిదశ వచ్చునటకు నెన్నఁడు భక్తుఁడనుపేర బిలువఁబడుటకు యోగ్యుఁడు కాఁడు. పూజాదులు గౌణభక్తియే. యోగసమాధియు గౌణభక్తియే, గౌణభక్తి యవ్యవధాన మోక్షకారణము గాదు. క్రమముగనగును. పరమభక్తుఁడే సద్యోముక్తి కర్హుఁడు. (అవ్యవధానము = ఎడములేనిది)

శ్లో॥ నచసీతా త్వయాహీనా, నచాహమపి రాఘవ।
ముహూర్తమపి జీవావో, జలాన్మత్స్యావివోద్ధృతౌ॥

నిన్ను విడిచి సీతగాని నేనుగాని రామా! నీటినుండి బయటవేసిన చేపవలెఁ గొంచెము కాలమైన జీవింపఁజాలము, అని లక్ష్మణుఁడు చెప్పెను. అట్టులే చేసెను. ఇది పరమభక్తి. ఇది పరమప్రేమస్వరూపము.

శ్లో॥ యన్ముహూర్తం క్షణంవాపి, వాసుదేవో నచింతితః।
సాహానిస్తన్మహచ్ఛిద్రం, సాభ్రాంతి స్సచవిక్రియా॥

ఏకస్మిన్నప్యతిక్రాంతే, ముహూర్తే ధ్యానవర్జితే।
వసుభిర్ముషితానేన, యుక్తమాక్రందితుం భృశమ్।

వాసుదేవునిఁ జింతింపని యొకముహూర్తమైనను ఘడియైనను గలిగెనేని యదియే ప్రాణహాని. అదియే మహాచ్ఛిద్రము. అదియే భ్రాంతి. అదియే వికారము. అల్పకాలమైనను భగవద్ధ్యానములేక కాల మతిక్రమించెనేని దొంగలచే సర్వస్వము దోఁపుడు పోయినట్లు పెక్కిపెక్కి యేడువవలయును. ఇది పరమభక్తి లక్షణము. "యచ్చమాం నోపజీవతి" నన్ను విడిచి జీవింపలేకయుండుట యనుట కిది లక్షణమని యెఱుంగవలయును. ఇదియే భగవద్ధర్మసారతమము. శ్రీకోదండరామ సేవక సమాజసభ్యులందఱు నన్ని నిర్ణములవారు స్త్రీలు, పురుషులు నిట్టి యుత్తమస్థితి కీ జన్మముదే, దేహము పడిపోవుటకుముందే వచ్చుటకు దృఢప్రయత్నము చేయుదురుగాక యని వాసుదాసుఁడు ప్రణామపూర్వకముగాఁ బ్రార్థించుచున్నాఁడు. ఎట్టిభక్తుఁడైన, మ్లేచ్ఛుఁడైనను, మనీషాపంచకమందు శంకరాచార్యులవారు "చండాలోస్తు సతుద్విజోస్తు" అని చెప్పిన ట్లనిష్టమైన చండాలుఁడుగానిఁ తన పూర్వపుణ్యనశముచే వాసుదాసుఁడు పైకి లభించునా యని యేకాయచున్నవాఁడు.

బ్రహ్మయి ఘటకారుఁడే, నేను ఘటకారుఁడనే కాపున బ్రహ్మనలె నన్ను గౌరవింపుఁడని కుమ్మరివాఁడనుటయు, ఖద్యోతశబ్దము సూర్యుఁడందు నాయందు సర్వంచును గనుక నేను సూర్యుఁడు సమానులమని మిణుఁగురుపురు గనుటయు, శబరి విదురాదులు శూద్రులు కాపున వారికిపలె మోక్షమును బ్రహ్మజ్ఞానమం దధికారము గలదని జాతిమాత్రసామాన్యముచే వారిజాతిలవా రనుటయు సమానములు. బ్రహ్మజ్ఞానమునకు నధికారి మహాసన్యాసకము. బ్రాహ్మణుఁడైనను జాతిమాత్రోపజీవి యగు బ్రహ్మబంధువగునేని బ్రహ్మజ్ఞానమున కధికారిగాఁడు. బ్రహ్మసూత్రమునందలి నిషేధసూత్రములు సామాన్యవిధులు. మిగిలిన పనుపదించిన భగవద్ధర్మశాస్త్రవాక్యములు విశేషవిధులు.

మీఁదఁజెప్పిన పరమభక్తి పరజ్ఞానములేక రాదు. పరభక్తిలేక పరజ్ఞానము రాదు. అప్పాంగయోగయుక్తమయిన గౌణభక్తి లేక పరభక్తి లభింపదు.

శ్లో॥ దర్శనం పరభక్తిస్యాత్, పరజ్ఞానంతు సంగమమ్।
పునర్విశ్లేషభీరుత్వం, పరమాభక్తిరుచ్యతే॥

అర్థము : దర్శనము (ఆత్మసాక్షాత్కారము) పరభక్తియగును. ఈదశయందు నాత్మను జూచుటమాత్రము కలుగును. దానితోడి కొంచెముకాలము సంగమము పరజ్ఞానము. దానితోడి వియోగము కలుగునేమో యను భీతి పరమభక్తి యగును.

"సాక్షాత్కారతుల్యవైశద్యవతీ ధ్యానశబ్దవాచ్యా పరభక్తిః। తతః సాక్షాత్కారవానిత్యభివేశానంతర తత్కాలనియతసాక్షాత్కారః పరజ్ఞానమ్। తతో నిరంతరసాక్షాత్కారాభివేశహేతుభూతానాసాక్షాత్కృతే బ్రహ్మణి నిరతిశయ విపుల

సుఖత్వవిషయణీ యావిశేషప్రీతి స్సావరమభక్తిరితి నిష్కర్షః॥" కనులకు నెదురం గానవచ్చినవు డెంతవిశదముగా నొకరూపము గానవచ్చునో యంతవిశదముగా ధ్యానవేళ మనస్సున నాత్మగోచరించెనేని యట్టిధ్యానము పరభక్తి యనఁబడును. ఆ పిమ్మట భగవంతునిసాక్షాత్కారము చేసికొందు నని పట్టుపట్ల గలుగఁగా నా సమయమందుమాత్రము కించిత్కాలము సాక్షాత్కారము గలుగుట పరజ్ఞానము. ఇది యాసాక్షాత్కార మెడఁబెడగక యెల్లప్పు డుండవలయు ననుపట్టుదలకుఁ గారణ మగును. అట్లు సాక్షాత్కరించిన బ్రహ్మమనందు నిరతిశయమై విపులమై సుఖకారణ మైన ప్రీతి కలుగును. ఇది విశేషప్రీతికిఁ బరాభక్తి యనిపేరు.

కావునఁ బరభక్తి లభించుటకు నాత్మజ్ఞాన మవశ్యమగుచున్నది. ఈ కారణ ముచే సప్తవిధభక్తులు సాధించిన యోగసాధనకు నాత్మజ్ఞాన ముపదేశింపనచ్చును.

శబరి యెంతగొప్పతల్లియో యెంతసాధించినదో తెలుపుటకుఁగాను నింత దూరము వ్రాయనలసివచ్చెను.

మోక్షమున కుపాయములు కర్మజ్ఞానభక్తిప్రపత్తులేగాక యాచార్యాభి మాన మనునైదవయుపాయము పేరుకొనఁబడినది. ఇందు శిష్యునకుఁ బరమార్థము పరమోపాయము సర్వస్వము గురువే.

శ్లో॥ యస్యదేవే పరాభక్తి ర్యథాదేవే తథాగురౌ।

అని శ్వేతాశ్వతరోపనిషత్తు చెప్పినట్లు దేవునియం దెట్టి విశేషభక్తియో యట్టిభక్తి తమభక్తి గురువులయందుఁ గలిగి శిష్యుఁడు శబరివలె యోగ్యుఁడైనచో నారదునకుఁ బూర్వజన్మమందువలె గురువు లనుజ్ఞ యిచ్చినఱికో ఎఱుఁగవలసియై యుండి వారలకు సేవలుచేయుచు వారుచెప్పినట్లు సేసి యీ ప్రకా రము నడచుకొనుచు వారనుగ్రహించినది సాధింపనలయును. ఒకఁడు దీపము చేతఁబట్టుకొని ముందుపోవుచుండ మఱికొందఱు వెలుతురునందుఁ బోవుట యట్టిదో యాచార్యాభిమాన మట్టిది. ఇందు శబరివలె శిష్యులు గురువు పోవులోకమునకుఁ బోవుదురు. కావున నీమార్గమున నడచువారు తా మెట్టివానిని గురువుగా గ్రహింప నలయునో వారే యెఱుంగుదురుగాక! గ్రుడ్డిపెంటఁ బోవుగ్రుడ్డి గుంతలోఁ గూలును. ఈ కారణముచే శబరిచర్యగాని యీ మెగురువులచర్యగాని శాస్త్రవిరుద్ధమైనది కాదు. కావున రాముఁ డామెను దప్పపట్టలేదు. మతి మెప్పి పలికెను. అను గ్రహించెను.

శబరి ముముక్షువు, మోక్షమందాశగలది. శంబుకుఁడు బుభుక్షువు, భోగవసం దాసక్తిగలవాఁడు. కావుననే యతఁడు హఠయోగమార్గమున విపరీతకరణి (తలక్రిందుగ వ్రేలాడుట) సాధింపఁజొచ్చెను. శంబుకవధనాటకమందు శంబుకుఁడు ముముక్షువుగాఁ జెప్పుట సత్యవిరుద్ధమైన కవికల్పితము.

శబరితపస్సు సక్రమము, శాస్త్రీయము, అచారోపదిష్టము, శంబుక తపస్సు అక్రమము, అశాస్త్రీయము, అనాచారోపదిష్టము.

మోక్షాధికారికి శాస్త్రము, క్రమము, విధినిషేధములు లేవు.

శ్లో॥ అత్యంతభక్తియుక్తానాం, నచశాస్త్రం నచక్రమః।
నిస్త్రైగుణ్యే పథి విహరతాం, కోవిధిః కోనిషేధః॥

త్రిగుణాతీతమైనమార్గమందు నడచువానికి విధినిషేధములు లేవు. అత్యంత భక్తియుక్తునకు (పరమభక్తునకు) శాస్త్రము క్రమములేవు. ఈవాక్యములు త్రిగుణాతీతుఁడు పరమభక్తుడు నగునారూఢున కన్వయించునుగాని బిడాలకాదులకుఁ గాదు, సాధకదశయందుండువారికిని గాదు.

ఇట్టి యధికారియైనవాఁ డేవర్ణమువాఁడైనను జ్ఞానోపదేశమునకు సర్వుఁడే యనుభగవద్ధర్మశాస్త్రముకూడ హీననర్ణునకు మంత్రోపదేశాధికార మున్నట్లు చెప్పఁగా నిదివఱకు నేను జదివినగ్రంథములందుఁ గానరాలేదు. అట్టిశాస్త్ర వాక్యము లున్నయెడల నెవర్నైన వానిననుసరించుచు సప్రమాణముగ వ్రాసిచేసి సంజీవని సంతోషముతోఁ బ్రకటింపఁగలదు. సంజీవని సత్యాన్వేషియే కాని హేతవాదినిగాదు. మంత్రోపదేశముచేయువిషయమున శాస్త్రవాక్యములు నాకుఁగాన రాలేదుగాని (అల్పజ్ఞుఁడగుటయేకారణము) జ్ఞానోపదేశముచేయు విషయమునఁ బ్రమాణవాక్యములు కానవచ్చుచున్నవి. జ్ఞానమనఁగా హితాహితబోధ. ఇది మంచి యిదిచెడ్డ యని చెప్పుట.

శ్లో॥ ప్రాప్యం జ్ఞానం బ్రాహ్మణా త్క్షత్రియా ద్వా
వైశ్యా చ్ఛూద్రా దపి నీచా దభీక్ష్ణమ్॥

బ్రాహ్మణునివలనఁగాని క్షత్రియునివలనఁగాని వైశ్యునివలనఁగాని శూద్రుని వలనఁగాని, నీచునివలనఁగైనను జ్ఞానమును బొందవచ్చును.

శ్లో॥ నాచార్యాః కులజాతోపి, జ్ఞానాభక్త్యాదినర్జితః।

ఉత్తమకులమందుఁబుట్టినవాఁడైనను, జ్ఞాన, భక్తి, సదాచారసంపత్తులు లేనివాఁ డాచార్యుఁడుగా నుండఁజాలఁడు.

శ్లో॥ స్త్రీయశ్శూద్రాదయశ్చాపి
బోధనీయా ర్హితాహితమ్
యథార్హం మానసీయాశ్చ
నార్హంత్యాచార్యతాం క్వచిత్ —భారద్వాజ సంహిత.

స్త్రీలు, శూద్రులు మొదలగువారు హితమిది యిదియహితమని బోధింప వచ్చును. యోగ్యతకొలఁది నీయఁ గారవింపఁదగినవారే యగుదురు. కాని యాచార్యత్వమునకుఁ గొంచెమైన నర్హులుగారు.

సజాతు మంత్రదా నారీ నాశూద్రో నాంతరోద్భవః।

స్త్రీగాని, శూద్రుడు గాని యొకప్పుడైన మంత్రమిచ్చువారు కారాదు. అష్టవిధభక్తులుగల మ్లేచ్ఛుడు విప్రుడు, ముని, యతి యని చెప్పుటచే వారికిగల యధికారములు వర్ణనములు కర్మములు వీనికిఁ గలవని కొందఱు సందేహింప నచ్చునుగాని దాని కవకాశము లేదు. పరమభక్తుడైన మ్లేచ్ఛుని మ్లేచ్ఛుడని చూడనలదని శాస్త్రము చెప్పెనే కాని విప్రుడుగా యతిగా మాఱెనని చెప్ప లేదు. పరమభక్తుడు బ్రహ్మచారిగానో గృహస్థుడుగానో వానప్రస్థుడుగానో యే యాశ్రమము లేనివాడుగానో యుండనచ్చును. యతి యట్లుండరాదు గదా. పరమభక్తుఁ డే యాశ్రమమందుండి మరణించెనో దానికి హితమైన పరలోక క్రియలే జరుపనలయునుగాని భక్తుఁ డను కారణమునఁ దక్కినవారికిఁ జరుపు పర లోకక్రియలు యతికి జరుపరాదుగదా. భక్తుడు బోడియై కాషాయవస్త్రములు దండకమండలువు ధరించి భిక్షాచర్య నడపనలసిన పని లేదుగదా. జనక ప్రహ్లాదాదులు సంసారులు గారా? కావునఁ బరమభక్తుడైన మ్లేచ్ఛుడు విప్రునితో యతితో సమానముగఁ బూజింపఁబడ నర్హుఁడేకాని విప్రున కున్న యధికారములు గలవాఁడగునని యర్థముకాదు. ఇచ్చట విప్ర యతి శబ్దములు జీవచ్ఛవ జీవన్ముక్త పురుషసింహములనంటివి. జీవచ్ఛవమనఁగా బ్రతికిన పీనుఁగు. ఒక కళేబరమునందు జీవుఁ డుండువఱకు దానికిఁ బీనుఁగనుపేరు రాదు. పీనుఁగను పేరు వచ్చిన తరువాత జీవుఁ డుండఁడు. కావున జీవచ్ఛవమనఁగా బ్రతికియుఁ జచ్చినవానితో సమానుఁడని యర్థమేకాని శవమునకుఁ జేయు దహనాదిక్రియల కతఁ డర్హుఁడని యర్థము కాదు.

దీర్ఘరోగియుఁ జిరతరప్రవాసియుఁ బరాన్నభోక్తయు జీవన్మృతులని నీతి శాస్త్రము చెప్పుచున్నది. ఇట్టివారిని వారు బ్రదికియుండగానే దహింపనచ్చునా? పూడ్పనచ్చునా? (చిరతరప్రవాసి = ఇల్లువిడిచి దీర్ఘకాలము గ్రామాంతరముల దిరుగుచుండువాఁడు. పరాన్నభోక్త = విశేషకాల మితరుల యన్నముఁ దిని బ్రతుకువాఁడు) అటులే పాంచభౌతికదేహధారియగు జీవి ముక్తుఁడుకాఁడు. ముక్తునకుఁ బ్రాకృత దేహ ముండదు. కావున జీవన్ముక్తుఁ డనగా జీవించియుండినను బాహ్యులకువలెఁ బ్రాకృతబంధములు సంసారబాధలు లేనివాఁడని యర్థము. పురుషసింహ మన్నప్పుడు మృగములందు సింహ మెట్లు విక్రమసాహసాదుల శ్రేష్ఠమో యట్లు వీఁడును బురుషులందు శ్రేష్ఠుఁడని యర్థమేకాని సింహమున కుండు తోఁక కోఱలు మెడవెండ్రుకలు గలవాఁ డని యర్థముకాదు. అట్టులే మ్లేచ్ఛయతి మ్లేచ్ఛవిప్రు డన్నప్పుడు మ్లేచ్ఛుఁడు గుణములందు యతితోఁ విప్రునితోఁ సమానుఁ డని యర్థమే కాని సంబంధబాంధవాదుల కర్హుఁడనియు యజనయాజనాదులకు సపంక్తిభోజనమునకు యోగ్యుఁడనియు నర్థముగాదు.

అధికారముగలవార లే వర్ణమువారైనను, స్త్రీలైనను, బురుషులైనను

బ్రహ్మజ్ఞానోపదేశముగాన నర్హులే యని భగవద్ధర్మశాస్త్రసమతము. అధికారులందఱు నట్లులు జ్ఞానము సంపాదించుకొని బాగుపడువలయుటనియు నధికారము చాలనివా రధికారులగుటకు సాధనముల సాధింపవలయుననియు సంజీవని యభిలాష. ఆ విషయ మందే దాని పరిశ్రమము. నిజముగ బాగుపడఁగోరిక గలవారికి సదుపదేశముఁ జేసి బాగుపఱుచుటయందు సంజీవనికి జాతిమతాదిభేదములు తెలియవు. యోగ్యతాను సారముగఁ గ్రమమార్గమున బోధించును. శిశ్నోదరపరాయణులైన కొందఱు సన్న్యాసులమని యోగులమని వేదాంతులమని వేషములు వేసికొని తెలి పనివారిని మోసగించుచున్నాము. ఇట్టివారి నుపాయదూఁటలకు లోపడి లోఁగులు చెడనలదని సంజీవని భోగించుచున్నదిగాని నీచస్థాన జాతిమతద్వేషమునకు వశిఁ చెనెరని గాని మిమ్ము జ్ఞానము గుఱుతింప నధికారములేదు బాగుపడుయోగ్యత లేని యధమ దశఁ చుండే యుండుఁడని చెప్పను. కామచారస్థులై దొంగవేషములు వేసికొని తిరుగు వారు తమ యశనశిశ్నములందు సంజీవి మన్ను వేయుచున్నదని వాపోయినఁగాని, కాని తెలితెల్లము స్వప్నేయం మనులు వారి నిరాధార ప్రలాప నిష్ఫలాపములు నిని చెవినఁబెట్టవలసిపనిలేదు.

—♦ శంక ♦—

బ్రహ్మవిద్య వీరికిఁ దెలుపవచ్చును, వీరికిఁ దెలుపరాదను విధినిషేధము లేల ? అనఁబడుఁ జెప్పిన వారివారి శక్తికొలఁదివారివారు సాధించి బాగుపడఁగా యనుశంక కొంతవఱకుఁ గలుగనచ్చును కాని యది నిర్మూలమైనదిగాదు.

బ్రహ్మవిద్య పిచ్చిలవిడిగా నెవ్వరికైనఁ జెప్పరాదని ఛాందోగ్యాతైత్తిరీయాదిపురాణ ములు చెప్పుచున్నవి. ఇట్లు చెప్పుటకుఁ గారణము లేకపోలేదు.

శ్లో॥ ఉత్తిష్ఠత జాగ్రత! సంప్రాప్యవరాన్ నిబోధత। క్షురస్యధారా నిశితా దురత్యయా దుర్గం పథం తత్కవయో వదంతి-కఠోపనిషత్తు. లెమ్ము. మేలుకొమ్ము. సద్గురు వులను జేరి చక్కఁగఁ దెలిసికొనుము. ఈ మార్గమును మిగుల దుర్గమము. అతిప్రయాస ముచే నడవఁదగినది. కష్టముతోడఁ బాఁటఁదగినది. మంగలకత్తి వాదరినలె మిగులఁ బదునైనది యని బ్రహ్మజ్ఞానులు చెప్పుచున్నారని యర్థము.

లెమ్ము, మేలుకొమ్ము .. తెలిసికొమ్మనుటకు మేలుకొలుపను గ్రంథమునందు విశేషముగ సర్గము నాయఁబడినది. తెలిసికొనఁగోరువా రా గ్రంథమును బఠింప నలయును.

ఈమార్గము మంగలక త్తియొక్క పదునైన కొనమీఁద నడచుట యెట్టిదో యంత కష్టమైనదని యీ మార్గమున నడచిన బ్రహ్మవేత్త లెఱుఁగుదురు. అనిన నేమిభావము? ఆ మార్గమున నడచువారు మిక్కిలి హెచ్చరికతో నడువవలయు నని ప్రమాదపడిన మిగుల సహాయకర మని యట్లు నడువఁబూనినవారు సాధన సామగ్రి యభ్యాసము లభింపఁజేసికొని యుండవలయుననికదా! ఆ మార్గమునందలి

యపాయము లుపాయములు ననుభవముచేఁ దెలిసినవారిగుటచే వా రామార్గ
మున నడువఁగోరువారికి హెచ్చరికశ్లోకములు పలికియున్నారు. భోగబండిమీఁద
మనము ప్రయాణముచేయునపుడు ప్రక్కల 'హెచ్చరిక, అపాయము' అని వ్రాసిన
పలకలు స్థాపించియుండుఁ దేల? అట్లులే యిదియును.

ఈ మార్గమందు నడువఁబూనినవారికి రాఁగలయపాయములు నవి తప్పించు
కొను నుపాయములు ముందుగ సాధింపనలసిన సాధనములు చేయనలసిన యభ్యా
సములు నివి వ్రాయుట కిది సమయముగాదు.

శ్లో॥ ఇదం తే నాతపస్కాయ, నాభక్తాయ కదాచన।
నచాశుశ్రూషవే వాచ్యం, నచ మాం యోభ్యసూయతి॥ భ-గీ. ౧౮ అ.

ఈ భగవద్గీతాశాస్త్రము తపస్సులేనివానికి భక్తిలేనివానికి గురుశుశ్రూష
చేయనివానికి నాయం దసూయించువానికి నెప్పుడైనఁ జెప్పరాదని యర్థము. ఇది
శ్రీకృష్ణవాక్యము.

ఇం దసూయయసఁగా స్పర్ధస్వభావము. కృష్ణుఁడు మనవంటి మనుష్యుఁడే.
వాఁడు చెప్పుట మనము వినుటయా! వాఁడు మనకంటె నేమిట గొప్పవాఁడు! అను
తిరస్కారభావముతో మనపెద్దలుండు నిట్టిచోటులం దనుకరణబుద్ధి లేక
యుండుట.

శ్రీమద్రామాయణమందును "శ్రోతవ్యో మతిమద్భిర్యో" అసూయలేక
వినఁదగినది యని చెప్పఁబడెను. ఇప్పటికొందఱు తామసులు మనస్వార్థులు
యసూయాగ్రస్తులగుటచేతనే రామాయణమందును భగవద్గీతయందును భిన్న
మతస్థులను విపరీతాభిప్రాయములఁ గలుగుచున్నారు. నిర్మలస్ఫటికమద్దమందు గ్రోతులకు
గ్రోతలరుషములు, సుందరులకు సుందరముఖములుగాఁ గనవచ్చును! ఇం తీక్ష్ణులకు
సర్వస్వము యర్థమే రామాయణభగవద్గీతాదులందుఁ దోఁచును.

శ్లో॥ నవిశ్వాసఃక్వచిత్కార్యో, విశేషాత్తు కలౌయుగే।
పాపిష్ఠా వాదవర్షేణ, మోహయం త్యవిచక్షణాన్।
గోపయే న్నోచ్చరే ద్ధర్మం, నాపృష్టఃకించి దుచ్చరేత్।
పృష్టోపి న వదే దర్థం, గుహ్యం సిద్ధాంత మేవచ।
ఆశ్రితా యాతిభక్తాయ, శాస్త్రశ్రద్ధాపరాయచ।
న్యాయేన పృచ్ఛతే సర్వం, వక్తవ్యం శౌచయోగినే।
ఆత్మపూజార్థమర్థార్థం, నభార్యామపి భిన్నధీఃl
అయోగ్యేషు నవక్తవ్యం శాస్త్రం, సన్మార్గ మాత్మిచ్ఛతాభవేత్।
ఊషరే నవపే ద్బీజం, మండే కన్యాం ప్రయోజయేత్।
స్వజేద్వా వానరే మూలాం, నాపాత్రేశాస్త్రముత్సృజేత్॥ శాండిల్యసంహిత.

అర్థము: సదాచారసంపత్తి, భక్తి, గురుసేవ, పెద్దలవలన వినికి లేని

వారలయందు కొంచెమైనను సందువిశేషించి కలియుగమందు విశ్వాసముంచ రాదు. పాపిష్ఠులు వాదవ్యర్థముచేఁ దెలియఁజనివారిని మోహపఱిచెదరు. రహస్యమైన సిద్ధాంతవిషయమును దాఁపనలయునుగాని తానైనఁ గొంచెమైనను ధర్మ రహస్యమడుగనివారికిఁ జెప్పరాదు. కొందఱఁ కడిగినను జెప్పరాదు. (అటయిన శాస్త్రజ్ఞానము లోకమున నశింపదా యందురేని) ఆశితుఁడుగానుండి యతిభక్తిపరుఁడై శాస్త్రవిశ్వాసముకలిగి న్యాయ్యమైన మార్గమున నాదమునకుఁగాక తత్త్వము తెలిసికొని బాగుపడనలయు ననుతలంపుతోఁ నడిగెనేని మనోవాక్కాయశౌచముగల వానికిఁ జెప్పవలయును. తనగౌరవముగోరిగాని ధనాశచేఁగాని దంభమునకై కాని భేదబుద్ధిగలవాఁడు అయోగ్యులకు శాస్త్రవిషయము చెప్పెనేని సన్మార్గమునుండి భ్రష్టుఁడగును. చవిటినేల విత్తినములు నాటవచ్చును. నృషణహీనునకుఁ గన్య నీయవచ్చును. క్రోతిమెడలోఁ బూలదండ వేయవచ్చును గాని యసహ్యునకు శాస్త్ర తత్త్వములు చెప్పరాదు.

ఇట్టినాక్యములు ప్రతితత్త్వశాస్త్రమందును గలవు. ఇట్లు వ్రాయుటయందు శాస్త్రకారుల యభిప్రాయమేమి? లోకమున జ్ఞానము వ్యాపింపరాదనియా? అటయినచో వా రాశాస్త్రములు వ్రాయనేల? ధర్మజ్ఞానముచే లోకము బాగుపడవలయు ననెడివారియుద్దేశ మెట్లుసార్థకముకాఁగలదు? ఇతరులు నేర్చుకొనినఁ దమ యంతటివారగుటచేఁ దమగౌరవము చెడుననియా? అడవులలోఁ గందమూలాదులు దిని యేకాంతనిరతులై "స్వస్తిప్రజాభ్యః" "లోకాస్సమస్తాస్సుఖినో భవంతు" అని పూఁటపూఁట చెప్పుచుండువారికి తమరు చెప్పినవిషయము లోకమెఱిఁగి బాగుపడవలయు ననునభిప్రాయముండునే కాని దానివలనఁ దమకు గౌరవహాని కలుగు ననునభిప్రాయ ముండఁజాలదు. పలువురు చదివిన కీర్తి హెచ్చును. 'సమ్మానః కాలకూట'మ్మని గౌరవమును విషముగాఁ జూచువారికి నగౌరవభయ మెందుండివచ్చును? కాఁబట్టి యిట్టిదురభిప్రాయములు వారికి లేవు. సదభిప్రాయముతోనే యోగ్యులుగానివారు పఠింపరా దని శాసించిరి. ఇది వారిమేలు కోరి చేసినపనియేకాని యితరముకాదు. ఈతనేరనివారు నీళ్ళలో దుముకనల దనుట యసూయచేతనా? సామునేరనివాఁడు కత్తిని ద్రిప్పనలదనుట యసూయచేతనా? జీర్ణశక్తిలేనివారు గట్టిపదార్థములు దినవల దనుట యసూయచేతనా? అట్లులే యిదియును. యోగ్యతలేనివారు తత్త్వశాస్త్రము చదివినఁ జెడుదురు. వీనికి ననర్థకరమైన యల్పజ్ఞానముకంటె నజ్ఞానము మేలు. అజ్ఞాని కాపదలేదు. పెద్దలు చెప్పినమాటయందు విశ్వాసముంచి యాప్రకారము వర్తించి బాగుపడును. వీనికి శాస్త్రపఠన మనానశ్యకము. శబరినారదాదులే (పూర్వజన్మమున) నిదర్శనములు. అల్పజ్ఞుఁడో కొంచె మేదో తెలిసి యది యహంకారమునకుఁ గారణముకాఁగా ప్రగల్భతచే శాస్త్రవాక్యముల కపార్థముచేసి సర్వజ్ఞత్వభ్రమ నెత్తిపై వేసికొని వక్ర

మార్గములఁ బోయి చెడును. తాను జెడిన మేలే. 'తాఁజెడ్డక్రోతి వనమెల్లఁ జెఱిచినట్లు లితరులనుగూడఁ జెఱుచును. అనుభవమే సాక్ష్యము. యెట్లందురా? భగవద్గీతయందు "సోమపాః పూతపాపా" యని యుండుటఁ జూచి సోమమునఁగా గల్లని యర్థముచేసికొని భగవద్గీత కల్లు ద్రాగవచ్చునని చెప్పుచున్న దని యొక ప్రబుద్ధుఁడు వ్రాసెను. 'మద్యాజీ మాం నమస్కురు'అనుచో మద్య + అజ + ఇ = సారాయము మేకమాంసము గలవాఁడవై నాకు నమస్కరింప వలయునని కృష్ణుఁడు చెప్పినట్లు కొందరు మాంసభక్షక గురువులు శిష్యులకు శిష్యురాండ్రకు బోధించుచున్నారు. 'ఇంద్రియాణేంద్రియార్థేషు నర్తంత ఇతి ధారయ్' ఇంద్రియము లింద్రియార్థములందు నర్తించుచున్నవి. నేను జేయునది యేమియును లేదు. ఇంద్రియము దాని పని యది పనిచేసినపుడు పాపము నా కెట్లు కలుగును? చేసినవాఁడను నేను గానని వ్యభిచరింప భగవద్గీత యనుజ్ఞ యిచ్చుచున్నదని కొందఱు పరస్త్రీలకు బోధించి వారలఁ జెఱుచుచున్నారు.

కం. జిలపెల్లెనేని పీనులు. కలియుంగాఁ బెట్టుటకును ♦ గలకాలంబుఁ
గలదే పుడకల నియమము, దలఁపఁగ నాఁటికాదె యోనిధర్మం బకటా.

చెవులందును, గన్నులందును, ముక్కులందును దురద ఎత్తినపుడు యావజ్జీవము నొక్కవేలే యొకపుల్లయే కాని వేఱొండు కూడదను నియతి గలదా? అట్టులేకదా, యోనిరంధ్రము ధర్మమని యీ దుష్టగురువులు స్త్రీలకు, వయస్సువిధవలకు బోధించుచున్నారు. తక్కెళ్ళపాటిలోను, అచ్చమ్మపేటలోను నిటువంటి మతగురువులకు వాసుదాసునకు జరిగిన సంవాదము మఱియొక పత్రికలో వ్రాయఁబడును. ఇట్టి మతాధిపతులు సన్న్యాసులు అనుపేరి కలిదూతలు పెక్కురున్నారు.

హింసచేసి నేను జేయలేదనుకొనిన హింసాదోషము రాదని భగవద్గీత చెప్పుచున్నది కావున నెవరైన నెవనినైనఁ జంపి నేను గాడనిన దోషము రాదని యొకరు చెప్పిరి. ఇట్టు లర్థము చేసి యట్లు వర్తించువారు చెడుదు రనుటకు సందేహము కలదా?

అట్టులే కామదాసులు శ్రీకృష్ణచరిత్రము చదివి కామజయము సంపాదించుటకుమాఱు కృష్ణుఁడు అంకాడైననియు మన మట్టులే చేయవచ్చుననియు కొందఱు వదరుచున్నారు. రాముఁడు దుష్టుఁడు రావణాసురుఁడు శిష్టుఁడని చెప్పు పుణ్యజనులు కలరుగదా!

"ఆకాశోబ్రహ్మ" యను నుపనిషద్వాక్యమునకు నమరమందు "ఆకాశం గగనం శూన్య" మని యుండుటచే బ్రహ్మము శూన్యమని యర్థముచేసి కొందఱు దుర్బోధములు చేయుచున్నారు. శూన్యమనఁగా నాస్తియని యీ మూఢుల తలంపు. "తస్య ధీరాః పరిజానంతి యోనిం" ఆయన యోనిని పండితులు చక్కగా నెఱుఁగుదురు అనియుండుటచే బ్రహ్మమునకు స్త్రీలకువలె యోనియున్నదఁట. ఇది "మమ యోని

ర్మహాద్బ్రహ్మ” నాయోని పెద్దబ్రహ్మయంతది యని కృష్ణుఁడే యంగీకరించెనఁట. అట్లు యోనివ్యాపారములేదేని “ప్రజాపతి శ్చరతి గర్భే అంతఃఁ” ప్రజాపతి గర్భములోపల సంచరించుచున్నాఁడనుశ్రుతివాక్యము సార్థకమగునా? యోనిలేకపోయిన ప్రజాపతి గర్భములోని కెట్లుపోవును? ఇది యీవేదవేత్త లెఱిఁగినయర్థము. ఇది యూహగాదు. కల్పితముగాదు.

నేను వేలుపుర్రుగ్రామప్రాంతమందు దిరుగునపు డొకఁడు ‘బ్రహ్మముఖము నందుండి బ్రాహ్మణులు పుట్టుచున్నారని వేదముచెప్పుచున్నదే బ్రహ్మకు ముఖము నందుఁగూడ యోనులున్నవా’ యని ప్రశ్నించెను. అవునని చెప్పినను లేదనిచెప్పి నను విపరీతప్రశ్నలు వాదములు బయలుదేఱునని తలఁచి ‘నీతలలో పేలున్నవే. నీతలలో నెన్ని యోనులున్నవని యడిగితిని’. మరలప్రత్యుత్తరము వాదము లేక పోయెను. ఈ కాలపుపైతండికుల కియ్యవలసినవి యిట్టిప్రత్యుత్తరములే. మూఢుల శాస్త్రజ్ఞాన మెట్లుపరిణమించెనో కంటిరిగదా! రహస్యములు గొప్పవిషయము లల్పులు గ్రహింపఁజాలరు. ఆ విషయమందుఁ గొంతపరిచయము జ్ఞానము అను మూలభాగము గలవానికిఁగాని చెప్పినను బోధపడదు.

“విమఁజొక్కించె బ్రహ్మల్లపద్మనయనావీధాయితం బెంతయున్”అను నలం కారశాస్త్రవాక్యముసకుఁ బిన్నప్రాయమందలి సాహిత్యవిద్యార్థికి నుపాధ్యాయుఁ డేమని యర్థముచెప్పి పంపుపంఁడలఁడు? చెప్పకుండుటకుఁ గారణ మసహాయయగా, నిజగౌరవహానిభయమా? ‘ఒ’ ఇట్లేలవాఁచుచలె ‘ఌ’ యిట్లు ఏలవాయఁగాదను చేమిచెప్పనలయును? ౧+౧=౨ అని తెలియనివానికి సిద్ధాంతగణిత మెట్లు బోధపడఁగలదు? ఒకబ్రాహ్మణబాలుఁడు గురువునొద్ద సాహిత్యశాస్త్ర మధ్యయనంబు పనగాఁ గావ్యమునఁ చక్కఁగనల్లించెను. అందు సూక్ష్మాక్షరవ్యంజనస్త్రీలయందుగా మ్యతము విశేషించి వర్ణింపఁబడెను. విద్యయంతయు సాంతముగఁ జదివి సంగువ నసుజ్ఞగొనఁగోసరి తిరుగుఁ కా విద్యార్థిపోపుచుండ దారిలో నొక యొంటికలిది కల్లు ద్రావి నోటఁదమ్ములనుండి నోడలెఱుఁగక పడియుండ దానినోరునుండి వొల్లు కాఁయుచుండెను. ఆ బ్రాహ్మణబాలుఁడు మూఢకాన్యయందుఁ దాఁ జదివిన యట్లుగా మృత మిదియే యనితలఁచి దానియొద్దకుఁ బోయి పెదవులకింద దోసిలిపట్టెను. కొంతసేపటికి దోసిలినిండఁగా దానిఁ దననోరఁ బోసికొనెను. కల్లుత్రాగిననోరు పొగాకుతోడితమ్ములము ఆయథగ్గామృత మహాహా (అధరము = పెదవి, అమృ తము = నీళ్ళు. పెదవినుండినచ్చు నీళ్ళు) యెంతరుచి యెంతరుచి యెంతరుచిగా నుండెనో! హరిహరీ! ఆవిద్యార్థియవస్థ నేమని చెప్పనుఁ? రుచి తలకెక్కెను. కన్నులు గిఱ్ఱునఁదిరిగెను. వాంతులుపుట్టెను. కడుపులోపలి ప్రేగులు పెలికి వచ్చెను. వాసనకు ముక్కులోనిపెండ్రుకలు కమరెను. నాలుక బఱికికొనెను. చింతాకు వేసి రుద్దెను. పుక్కిలించి యుమ్మివేసెను. నోరు తెఱచికొని కూర్చుండెను.

ఏమిచేసిన నేమి ? ఆ యధరపీయూషమువాగిన నతని నిదలలేదు, చాల బాధపడి యా మూఢుడు మాఖముపై గోపించి మాఖమును గాల్పవలయునని గట్టిగా నఱచుచుఁ బోయెను. తక్కిన కథ యప్రస్తుతము. ఇప్పుడు కొందఱు వృద్ధసేవ లేక గురుశిక్ష లేక సంప్రదాయజ్ఞానము లేక పాండిత్య మాత్రము గొని యిద్దగ్రంథములఁ జదివి యీ విద్యార్థిగణికి నచ్చుచున్నారు. ఇతరులను జెఱుచుచున్నారు. ఎన్ని అసత్యములకు నెన్ని దురూహములకైన జీవబ్రహ్మైక్య వేదాంతరహస్య మును గ్రంథమందు లక్ష్యములు దొరకఁగలవు. ఆ పుస్తకమును జదివి చెడినవా రెందఱో కలరని వింటిని. ఈ గ్రంథములోని కొన్ని యసత్యవిషయములను సంజీవని ముందు ముందు లోకమున నెఱిఁగింపఁగలదు. "మేలుకొలుపు" చూచినఁ గొన్ని తెలియఁగలవు. ఐహికవిషయములందుఁ జెడినను బ్రాయశ్చిత్తము పెట్టుకొనవచ్చును. ఆత్మవిషయమందుఁ బ్రమాదము గలిగిన నధోగతియే. కావునఁ యధికారి కాని శిష్యునికి నాత్మజ్ఞాన ముపదేశింపరాదని శాస్త్రములు శాసించెను. శబరి తొలుత మునీశ్వరులయొద్దఁ బరిచారికగాఁ గుదిరినను గురువాక్య శ్రవణము వలనఁ గలిగిన శ్రద్ధాభక్తులు గలదై చివరి విషయమునే మననము చేయుచు శిష్యురాలి ధర్మమైన శుశ్రూష చేయుచు " తద్విద్ధిప్రణిపాతేన పరిప్రశ్నేన సేవయా " యని శ్రీకృష్ణభగవాను లుపదేశించి నట్లు నమస్కారాదిపూర్వక పరిచర్య చేయుచు గురువాక్యమునమ్మి వితండావాదము సేయక న్యాయ్యమైన ప్రశ్నలు వేయుచు యావజ్జీవ మంతేవాసినియై శిష్యశబ్దమును సార్థకపఱచుచుఁ గ్రమక్రమమున యోగ్యత సంపాదించుకొని ముముక్షువై యోగ సిద్ధికి బ్రహ్మజ్ఞానమునకుఁ బాత్రురాలయ్యెను. ఇట్టిశిష్యులకు శిష్యురాండ్రకు యోగ్యులైన గురువులు తత్త్వరహస్య ముపదేశింపవచ్చును గాని యిట్టి యోగ్యత లేనివాఁడైన నుపదేశింపరాదు. ఇఁక శిష్యలక్షణ మెఱిఁగించెద. దానివలన శబరి యోగ్యత తెలియును.

శిష్యలక్షణము

ఇది కొంత మేలుకొలుపునందుఁ జెప్పఁబడినది. అయినను మరలఁ గొంత చెప్పనెలసియున్నది.

శ్లో॥ సద్బుద్ధి ర్సాధుసేవీ, సముచితచరిత, స్తత్త్వబోధాభిలాషీ, శుశ్రూషు, స్స్వక్తమానశ్, ప్రణిపతనపరశ్, ప్రశ్నకాల ప్రతీక్షశ్ శాంతో దాంతో ఽనసూయు, శ్శరణముపగత, శ్శాస్త్రవిశ్వాసశాలీ శిష్యశ్, ప్రాప్తశ్ పరీక్షాం, కృతవి, దభిమత, స్తత్త్వత శ్శిక్షణీయశ్.

అర్థము : సద్బుద్ధి = మంచిబుద్ధి గలవాఁడు, చెప్పిన విషయమును జక్కఁగా గ్రహించుశక్తి గలిగి సాత్త్వికమైన మనస్సు గలవాఁడు, సాధుసేవీ = సాధువుల సేవించినవాఁడు. జ్ఞానవృద్ధులు సదాచారవృద్ధులు నగువారి యొద్దనుండి వారి సేవ చేయుచు వారు చెప్పువిషయములు శ్రద్ధాభక్తులతో వినుచు, వారి యాచారమును

గనుచు లోప మున్న యెడల దన నడనడి సవరించు కొనువాఁడు. శ్రేయస్కా-ము నకుఁ బ్రభవసోపానము సాధుసేవ, సముచితచరితఃఁ = గురువుపట్లఁ, పెద్దలపట్ల, విజ్ఞులపట్ల, సమానులపట్ల, నెట్టి మర్యాదతో నర్తింపవలయునో యది యెఱిఁగి భయభక్తులతో వినయవిధేయతలతో స్నేహభావముతో నర్తించువాఁడు. తత్త్వబోధాభిలాషి = ఈశ్వరజీవప్రకృతుల వాస్తవరహస్యమును సలక్షణముగ సప్రమాణముగఁ దెలిసికొనుటయందు మిక్కిలి తోడికగలవాఁడు. శుశ్రూషుఃఁ = గురువు చెప్పినది వినుటయం దాసక్తి గలవాఁడై యా ప్రకారము నడచువాఁడు. త్యక్తమానసఃఁ = లజ్జాభిమానములు వదలినవాఁడు. ఇతరులు చూచుచుండఁ దన గురువునకో తల్లిదండ్రులకో పెద్దలకో చేయుసేవ (కసవు చిమ్ముట, నీళ్లుమోయుట, అలుకుట, పాదము లొత్తుట) లోనగుకార్యములను జేయ బిడియపడుట లేనివాఁడు. నే నింతటి గొప్పవాఁడనే, ధనికుండనే, అధికారము గలవాఁడనే, బలము గలవాఁడనే, దేశప్రభువనే, గొప్ప విద్వాంసుఁడనే, నన్ను వీఁడు నేలఁ గూర్చుండమనెనే, నా కీ యల్పకార్యము చేయుమని చెప్పెనే, నా గౌరవ మెంచఁడాయెనే, నేలఁ గూర్చుండిన నా చలువదోవతి మాయునే, నేలఁబడుండిన దేహము ధూళియగునే యని యిట్టి దురభిప్రాయములు లేనివాఁడు. ప్రణిపతనపరఃఁ = సాష్టాంగనమస్కారముచేయుట యందు నాసక్తిగలవాఁడు. బోరగిలఁబడిన దేహమునకు మట్టియగునే, యెట్లుపడు దునా యని రెండుచేతులు జోడించి కుడిభుజముమీఁదనో యెడమభుజముమీఁదనో యుంచువాఁడు కాఁగూడదు. ముసుఁగులోఁ జేతులు జోడించువాఁడును గాఁగూడదు. ఏ వర్ణము వారైనను దమకంటెఁ దక్కువవర్ణమువారికి ననుస్కరింపరాదు.

ఉచ్ఛిష్టము, సూతకము, అశౌచము – వీనితోఁ గూడినవానికిని, పరుషోక్తివానికిని, ధనమదముగలవానికిని, చెట్టెక్కియుండువానికిని, అపరిశుద్ధునకును, బరువు మోసికొనిపోవువానికిని, దూరమునందుండువానికిని, తలంటుకొనియుండువానికిని, విరుద్ధకర్మములు చేయువానికిని, పతితునకును, భగవద్భక్తి లేనివానికిని, కర్మచండాలునకును నమస్కరింపరాదు. భరద్వాజులు.

శ్లో. పితాచ మాతాచ పితామహశ్చ
జ్యేష్ఠఃఁ పితృవ్యఃఁ శ్వశురస్తథార్త్విక్
మాతామహోధ్యాపక మాతులాశ్చ
మాన్యాస్స్వ రేతే క్రమతోఽభివాద్యాఃఁ స్మృతిపర్వణాము.

తండ్రి, తల్లి, తండ్రితండ్రి, అన్న, తండ్రి తోడఁబుట్టినవాఁడు, మామ, ఋత్విజుఁడు, తల్లితండ్రి, వేదాధ్యయనము చేయించువాఁడు, మేనమామ, వీరందఱు మాన్యులే. వీరికి వరుసగ నమస్కరింపవలయును.

శ్లో. స్వనామ పూర్వం పరికీర్త్య పశ్చాత్
భోశబ్ద ముచ్చార్య గురోస్తు శిష్యఃఁ

వ్యత్యస్య పాణిం పరిలభ్యపాదా
పిధాయకర్ణా2వభివాదయీత॥ స్మృతిదర్పణము.

ముందు తనపేరు ఆవల భోశబ్దము చెప్పి శిష్యుఁడు గురుపుఁడిపాదమును గుడిచేత నెడమపాదమును నెడమచేత నంటి రెండుచెవులు మూసికొని గురువునకు నమస్కరింపవలయును. కాని గురువులపాదములు గాయపడునట్లు, నరము లుబ్బునట్లు, ఎముకలు విఱుగునట్లు, పొడిచి, పిసికి, నలిపి, గురువుప్రాణములు కంరగత ములు చేయరాదు. ఈ వైభవము వాసుదాసునకుఁదప్ప నితరులకుండదని తలఁచెదను.

తలవిరియఁబోసికొని యుండువానికి, జపము, హోమము, భోజనముచేయు వానికి, చీఁకటియుండుమువానికి, నిద్రించువానికి, పతితునకు, శవమునకు, నమస్కరింపరాదు. తలమీఁద ముసుఁగువేసికొనికాని, తలంటుకొనికాని, నమస్కరింప రాదు. క్షత్రియుఁడు వైశ్యునకు నమస్కరించెనేని ౮-౧౦ మందిబ్రాహ్మణులకు నమస్కరించిన శుద్ధుఁడగును. బ్రహ్మక్షత్రియవైశ్యులందెనరైన శూద్రులకు నమస్కరించి రేని కట్టువస్త్రములతో స్నానము చేయవలయును; శివునిఁగాని విష్ణువునుగాని పూజింపవలయును; లేదా మహాభాగుఁడైన బ్రాహ్మణునకైన నమస్కరింపవలయును. దీనికిఁ బ్రమాణవాక్యములు—స్మృతిదర్పణము.

శ్లో. క్షత్రవైశ్యాభివాదేన, ప్రాయశ్చిత్తం కథం భవేత్
బ్రాహ్మణానాం దశాష్టౌ వా, అభివాద్య విశుద్ధ్యతి
అభివాద్య ద్విజ శూద్రం, సచేలస్నాన మాచరేత్
అర్చయే త్పుండరీకాక్షం, దేవం వాపి త్రిలోచనమ్
బ్రాహ్మణంవా మహాభాగ, మభివాద్య విశుద్ధ్యతి॥

శ్లో. ఉపక్ష్యాం, సూతికాం, నారీం, భర్తృహీన్నిం, గర్భభూతినీమ్
అభివాద్య ద్విజో మోహా, దహఃరాత్రేణ శుద్ధ్యతి॥

ఏవర్ణముదైనను ముట్టయినదానికి, పురిటిదానికి, భర్తనుజంపినదానికి, గర్భమును బోఁగొట్టుకొనినదానికి, బ్రాహ్మణుఁడుగాని క్షత్రియుఁడుగాని వైశ్యుఁడు గాని యజ్ఞానముచే నమస్కరించెనేని యొకరేయిపగ లువసించి శుద్ధుఁడగును.

పతితుఁడనఁగా భ్రష్టుఁడు. తాను జనించిన వర్ణమునుండి పడిపోయినవాఁడు. పుట్టుపుచే బ్రాహ్మణుఁడైనను పతితుఁడయ్యెనేని వానికి జాతిచండాలుఁడును నమస్కరింపరాదు. పతితుఁ డేవర్ణమునందును జేరఁడు. కొట్టకొనకొమ్మనుండి పడినకాయ నేలఁబడునేకాని నడుమఁ గ్రిందికొమ్మలకుఁ దగులుకొనదు కదా!

దీని కపవాదము.

సర్వాత్మకబ్రహ్మోపాసనము చేయువానిని వైసామాన్యవిధులు బాధిం పవు. వీఁడు మనుష్యులకేకాదు కుక్కలకు గాడిదలకు ఎద్దులకుఁ జెట్లకుఁగూడ

సర్వము బ్రహ్మాకళావిశిష్టమని బ్రహ్మస్వరూపమని నమస్కరించును. దృష్టిభావ భేదము కారణము. ప్రశ్నకాలప్రతీక్షి = ఎప్పుడు గురువు విరామముగా నితరచింతలు లేక యేకాంతిస్తై ప్రసన్నుడై యుండునా, యెప్పుడు ప్రశ్న లడుగసమయమగునా, యని సమయము వేచియుండువాడు. రాత్రి పదిగంటలమీదఁ బరుండిన గురువును లేపి అయ్యా మాకు మంత్రార్థము చెప్పమని యడుగువారు కాఁగూడదు.

శాంతిదాంతిః = అంతరింద్రియనిగ్రహము బాహ్యేంద్రియ నిగ్రహము గలవాఁడు.

అనసూయుఃి = అసూయలేనివాఁడు. మనకంటె వీని కెక్కువ యేమి తెలి యును? మనముచదివిన పుస్తకములలోవే కాదా వీఁడు చెప్పుచున్నాఁడు. ఇఁక నిన్ని పుస్తకములు చదివిన వీనియంతటివారము మనము కాఁగలము. అనునిర్లక్ష్య భావముకలవాఁడు కాఁగూడదు.

శరణముపగతఃి = శరణము వొచ్చినవాఁడు. నన్ను రక్షింపఁ బోషింప నీవు దప్ప మఱియెవరులేరు. నీవే నాకుదిక్కు. నన్ను రక్షించుభారము నీది. నీయాశ్ర యమునఁ దాపత్రియబాధలులేక సుఖింతును. అని పాదములపైఁబడువాఁడు. అట్టి నిశ్చయము, నిశ్చలమైనశ్రద్ధయు, భక్తియుఁ గలవాఁడు.

శాస్త్రవిశ్వాసశాలీ = శాస్త్రమునందుఁ జెప్పఁబడినది వాస్తవము. ఆప్రకా రము నడచుకొనిన నందుఁజెప్పినఫలము తప్పక కలుగును, అని దృఢనిశ్చయము. నమ్మకములవాఁడు (శ్రుతిస్మృతీతిహాస పురాణములందు నమ్మకములేనివానిని దగ్గఱ చేర్పఁగూడదు. శాస్త్రవిశ్వాసలక్షణము శాస్త్రీయాచారము. నాకు శాస్త్రవిశ్వా సముకలదని నోరఁజెప్పుచు శాస్త్రీయాచారము లేనివాఁడు శాస్త్రవిశ్వాసియనఁ బడఁడు.

ప్రాప్తపరీక్షాం = శిష్యునినడవడిని భక్తిశ్రద్ధలను సంవత్సరమో, యాఱు నెలలో, మూఁడుమాసములో, మూఁడుపక్షములో (రఁగి దినములు), మూఁడు దినములో, సందర్భముకొలఁది పరీక్షింపవలయును. ఇట్టిపరీక్షయందుఁ గృతార్థుఁడై గురువును మెప్పింపఁగలుగువాఁడు శిష్యుఁడుగానుండ యోగ్యుఁడు.

కృతవిద్ = గుఱుతు తెనకుఁ జేసినమే లెఱింగినవాఁడు. నేను 'సేవచేసితిని, ఆయన యుపదేశ మిచ్చెను కాయకుఁగాయ చెల్లుపోయెను, ఇఁక నాయనతో నాకేమిపని, యనుట కృతఘ్నుల లక్షణము. ఇట్టివానికి మంత్రము జ్ఞానబోధ ఫల మియ్యవు. ఎన్నిజన్మములెత్తి యెన్నినరకములపాలై యెంతయో బాధపడు నాకు నీనరకబాధ యైహికబాధ తోలఁగునుపాయము తెలిపిన మహోత్మునకు నే నెంత యిచ్చిన నెంత సేవచేసిన నాయనఋణమునుండి ముక్తుఁడఁ గాఁగలనుఁ నే నాయన నుపేక్షించితినేని నాకంటెఁ గృతఘ్నుఁ డెవఁడుఁ అని తలఁచువాఁడు.

అభిమతఃి = గురువునకిష్టుఁడై సమ్మతింపఁబడినవాఁడు. ఆయన యనుగ్ర

హమునకుఁ బాత్రుఁడై యాయనచే నభిమానింపఁబడినవాఁడు. 'వీనివలన నాకుఁ గీర్తిప్రతిష్ఠలు గలుగును. వీనికిఁ జెప్పిన విద్య సార్థకము' అని గురువునకు నమ్మకము గలిగించువాఁడు. ఇట్టి శిష్యుఁడు గురువుచే బోధగొన యోగ్యుఁడు.

అంతేవాసి లక్షణము.

గురువుసమీపమున యావజ్జీవము శిష్యుఁడుండి చేయవలసిన కార్యములను గుఱించి భగవద్ధర్మశాస్త్రవాక్యము లుదాహరించుచున్నాఁడను.

శిష్యో యావజ్జీవం గురూపదేశ ముపతిష్ఠ, న్నాచార్యాధీనవృత్తి, స్తమేవ పరంబ్రహ్మేతి మన్వానఃి, తమేవ సతతం ధ్యాయఁ, జపఁ, నమఁ, అర్చయఁ, తన్నామోచ్చారయఁ, తత్పదతీర్థం, తదుచ్ఛిష్టం, తదుపభుక్తం, వాసోభూషణాది నిత్యముపయుంజాన, స్తదర్థమేవ శరీరాదిధారయఁ, తదనుజ్ఞాప్రతీక్షఁ, ఓవంచన యా వరివస్యఁ, సర్వదా స్వాత్మయాత్రా మనపేక్షఁ, తచ్ఛరీర సంరక్షణపరో భవఁ, గురోర్గురూనపిత్రాదీత్యేయజఁ, తద్దారాదీంభాగవతేష్వపిచ సబ్రహ్మచారిషు గురువృత్తి ర్వ్యథాయోగ్యంచ తేషుపరివర్తఁ, గురుకృతముపకారమూదేహా పాతమప్రత్యుపకృత్యనుసందధఁ, నవిస్మరఁ, తదారాధ్యే భగవతి అధిక్రీతి స్తమేవ ఉపాయోపేయభావేనాలంబమాన స్సర్వశోనద్రుహ్యఁ, గురునిందాద్యశ్రుణ్వఁ, ఐహికామముష్మికం సర్వం గురురేవేతిభావయఁ, నియమాతిక్రమే రహసిబోధయేత్ పతనీయంవారయఁ అతికృచ్ఛ్రగతం భగవత్ప్రపత్త్యాదిభి స్సముద్ధరఁ అవశ్యవారణే తదంతర్యామిణే తదాచార్యంవా భజఁ తన్నివర్తనావకాశం ప్రతీక్షమాణో వాతేవ కాశే సంబోధ్య మూర్ధ్నిస్థాపయఁ గురుసన్నిధానప్రగల్భమానఃి స్వసమానశీలై రేవ సహావసఁ యావదాయుషం గురుముపాసీత.

దీని కర్థము

శిష్యుఁడు తానుబదికియుండువఱకు గురు వుపదేశించినపద్ధతి నడచుకొనుచు నాచార్యున కధీనమైనవర్తనముకలవాఁడై యాయన చెప్పినదాని నతిక్రమించి నడవక యాచార్యుఁడే పరబ్రహ్మ మనితలఁచుచు నాయననే నారాయణుఁ డని ధ్యానించుచు జపించుచు నమస్కరించుచు నర్చించుచు నాయన పేరే యుచ్చరించుచు నాయన పాదతీర్థము ఆయనయుచ్ఛిష్టము ఆయన యుపయోగించివిడిచిన వస్త్ర ములు భూషణము లుపయోగించుచు నాయననిమిత్తమై శరీరము మొదలైనవాని ధరించుచు నాయనయనుజ్ఞను వేచి వంచనలేక శుశ్రూషచేయుచు నెల్లప్పుడుఁ దనదేహయాత్రయందుఁ గాంక్షలేక యాచార్యునితపస్సు కార్యాంతరముల వ్యర్థ పడిపోకుండునట్లు ఆయనశరీరరక్షణమం దాసక్తిగలిగి గురుప్రసంప్రీతిమిత్తమై యాయనగురువును బూజించుచు నాయన భార్యాదులందు భాగవతులందు తన తోడిశిష్యులందు గురువృత్తిచే యోగ్యతకు దగినట్లు సేవసేయుచు, గురువుచేసిన

యుపకారము తన దేహము పడిపోవువఱకుఁ జేసినను జాలినంత మఱుమేలుచేయు సాధ్యముకానిదని తలఁచుచు; దానిని మఱిపక్క, యీయన యీరాధించు భగవంతుని యందు విశేషప్రీతి యుంచి యీయనయే ముక్తికుపాయము, ముక్తిఫల మనుతలంపు గలవాఁడై యెప్పుడుగాని ద్రోహ మెంచక గురునిందాదులు వినక నైహికాముష్మికము లు సర్వము గురువని తలఁచుచు గురువు నియమ మతిక్రమించెనేని రహస్యముగ బోధించుచు పతితుఁడుగాకుండ నేవిధముగనైన వారించుచు నదియు నతికష్టమైనయెడల భగవత్ప్రీత్యాదులచే నతని నుద్ధరించుచు నట్లును వారింప నసాధ్యమైనయెడల తదంతర్యామియైన భగవంతునిఁగాని యీయన గురువునుగాని భజించుచు నాయనను జక్కఁజేయ నెప్పు డవకాశము దొరకునా యని యెదురుచూచుచు నవకాశము దొరకినపుడు బోధించి సరియైన మార్గమున నుంచి గురుసన్నిధియందుఁ బ్రభృతులు మాని తన నడవడికి సమానమైన నడవడిగల వారితోఁ గలిసి వర్తించుచు నాయన్నుండునటుల నాచార్యు నుపాసింపవలయును. ఇదియంతయు యావజ్జీవము గురువుల సమీపమందుండి సేవించు నంతేవాసుల లక్షణము. అట్లుండుటకు సాధ్యపడనివారు దూరమునందుండినను దేహముతో హోమాదులు చేయకపోయినను మానసికారాధనము, చేతనైన సాహాయ్యము, యోగక్షేమవిచారణము లోనైనవి చేయుచుండవలయును. శబరి యావజ్జీవము గురువులఁ గొలిచి వారి యుపదేశప్రకారము వర్తించి దానిఫలముగ భగవత్సాక్షాత్కారము దాని ఫలమైన పుణ్యలోకము సంపాదించెను. మీఁదఁజెప్పినట్లు గురుభక్తి దైవభక్తి గలిగి వర్తించువారికే తత్త్వార్థము స్ఫుటముగ మనస్సునఁ బ్రకాశించునుగాని తక్కినవా రెంత శ్రమించినను నావిరికప్పిన యద్దమువలె నుండును.

మీఁదఁజెప్పిన వాక్యములందలి గురుశరీరరక్షణము గురూచ్ఛిష్టభోజనము గుఱించి కొంచెము చెప్పవలసియున్నది. గురుశరీరరక్షణము శిష్యునికార్యము. శిష్యుని యాత్మరక్షణకార్యము గురువుకార్యము. శాస్త్రము గురుశరీరరక్షణ మని చెప్పెనేకాని గురుశరీరపోషణమని చెప్పలేదు. గురువు తన కడుపుకూటికై దేవురులాడుచుండినయెడల నాయన తపస్సు పూర్ణముగఁ జేయఁజాలకపోవును. ఆకారణముచేఁ గొంతయాయు స్సుదరనిమిత్తమై వ్యర్థమగును. ఆ విచారభారము గురువు సకుఁ దప్పించినయెడల నాయన శీఘ్రముగఁ గృతకృత్యుఁడగును. అందు సగభాగము ఫలము శిష్యునికి లభించును.

శ్లో॥ యస్యాన్నపానపుష్టాంగాః, కురుతే ధర్మసంగ్రహమ్ ।
అన్నప్రదాతు స్తస్యార్ధం, కర్తుశ్చార్ధం నసంశయః॥

అని ప్రమాణము గలదు.

శరీరపోషణమనఁగా శరీరము బలియునట్లు చేయుట. ఇట్టితిండి శిష్యుఁడు పెట్ట

రాదు. శిష్యుఁడు బీదవాఁడై గజాతీయుఁడైనచో మాధుకర మెత్తి తెచ్చినదాని న్యాయసముందుంచి యాయన కావలసినది తీసికోఁగా మిగిలినది తాను భుజింప వలయును. మాధుకరమెత్తునపుడు గురువునిమిత్తమై భిక్ష మెత్తుచున్నానని చెప్ప వచ్చును. గురువునకు శిష్యుఁడు పెట్టునది మితాహారపదార్థముగా నుండవలయును. కాని యాహారములుగాని కాఫీ, టీ, కోకో, పొగాకు, సారాయి, కల్లు, గంజాయి, లోనగు పదార్థములుగ నుండరాదు. గురువులవారు దీనికై లబలబ నోరుకొట్టు కొన్నను శిష్యుఁ డీయరాదు. ఆహారపదార్థమైనను తామసాహారములైన మాంసము గ్రుడ్లు మొదలైన వీయరాదు. సాత్త్వికాహారమైనను మితిమించి యీయ రాదు. అమితాహారమైనను తపోవిఘ్నకారియే. అమితసాత్త్వికాహారము తామ సాహారము సమానములు. ఎక్కువతినుటచే నోడలు మాఱుసగలును, చిత్తము స్వస్థముగాదు. కావున నిట్టి దుష్టాహారము నిచ్చు శిష్యుఁడు గురువును జెఱిచినవాఁ డగును. ఆ పాపఫల మనఁగా తపస్సునకు విఘ్నముకలిగించినపాపము శిష్యుఁడను భవింపవలసియుండును. చేయుసత్కార్యమునకు శిష్యుఁడు యథాశక్తి సాహా య్యముచేయవచ్చునుగాని గురు వకార్యము చేయఁబూనిన నేమాత్రమైన సాహా య్యముచేయరాదు. ముందుపోవువాఁడు తప్పుత్రోవఁబోయి గుంతలోఁబడిన వాని నాధారముగఁ గొనివచ్చు గ్రుడ్డివాఁడును వానివెంట గుంతలోఁబడినట్లు గురువు దుర్గతికిఁబోయిన శిష్యులను బోవకతప్పదు. కావునఁ దెలివిగలవారు సరియైన నడవడి జ్ఞానము గలవానిఁగాఁ జూచి గురువుగ గ్రహింపవలయును. గురువుచేత సత్కార్యములే చేయింపవలయును. గురువు తెలిసి గర్వముచేతఁగాని తెలియకగాని యతిక్రమించిపోవుచుండెనేని బోధింపవచ్చును. ఎటునినకపోయిన దండింప వచ్చును.

శ్లో॥ గురోరపి ప్రవృత్తస్య కార్యాకార్యమజానతా।
ఉత్పథం ప్రతిపన్నస్య కార్యంభవతి శాసనమ్॥

ఇట్టికష్టదశ కోదండరామసేవకసమాజమువారికిఁ గలుగకయుండునుగాక !

గురుశరీరరక్షణ మనునది యాహారవిషయమాత్రముగాదు. సన్న్యాసుల కేకభిక్ష సిద్ధము. (ఏకభిక్షయనిన నొకయింటమాత్రమే కావలసిన యాహారము తినుట) కావున 3, 5, 7 యిండ్లభిక్షమెత్తి తినవలయును. ఇట్లు భిక్షకుఁ దిరుగుకాల ములో నెవ్వరైన నమస్కరించిరేని యానాఁ డుపవసింపవలయును.

శ్లో॥ భిక్షాకాలేచ కేనాపి, నమస్కారః కృతో యది।
తదన్నంతు పరిత్యాజ్యం, భుక్త్వా చాంద్రాయణం చరేత్॥

భిక్షాకాలమం దెవ్వఁడైన నమస్కరించెనేని యాయన్నము పరిత్యజింప వలయును. తినినా చాంద్రాయణము జరుపవలయునని ప్రమాణము.

శ్రీరామానుజాచార్యులవా రొకనాఁ డిట్లు తిరుగుకాలమునం దొకయింటికి

భిక్షకుఁ బోఁగా నాయింటియిల్లాలు భిక్షవేసి తటాలున నమస్కరించి గిట్టునతిరిగి పోయెను. మతవిద్వేషకారణమున నామె మగఁడు భిక్షొన్నములో విషముఁగలిపి యీయన్న మాయనకుఁ బెట్టుమని బలవంతపఱిచి పంపెను. బిచ్చగాఁడు బ్రాహ్మణుఁడు యతి ఇట్టివానికి నెట్లు విషముఁ బెట్టుదునా యని యాయిల్లా లేమిచేయుటకుఁ దోఁపక మగనిని పోరుపడలేక యీ విషాన్నముపెట్టి ధర్మశాస్త్రము తెలిసినది గావున నమస్కరించెను. అట్లు చేయుటచే నాయన యీ యన్నము తినఁ డని యెఱుఁగును.

భిక్షవేసి యీ యిల్లాలు నమస్కరింపఁగనే యీయన తటాలున మఠమునకుఁ బోయి యీయన్న మావలవైచి యాదిన మహోపవాసముందునని శిష్యులకు జెప్పెను. వారును దానిలో నేదో కృత్రిమ మున్నది. లేకుండిన నాయిల్లా లట్లుచేసియుండదు. ఈ యన్నము మీరు తినరాదని యీమె యభిప్రాయము అని చెప్పి పరీక్షార్థ మాయన్న మొక కుక్కకు వేయఁగా నది తిని వెంటనే చచ్చెను. వారి సందేహము స్థిరపడెను. ఇంతటి విరోధులు గల గ్రామమందు వసింపరాదని యీయన శిష్యుల తోడ వెంటనే బయలుదేఱి యెందుల నిలువక చక్కగ శ్రీరంగమునకు వెళ్ళెను. అప్పుడు మధ్యాహ్నవేళ యయ్యెను. కావేరి దాటి వారు వెళ్ళునప్పటికి శ్రీరామానుజాచార్యులవారి గురువు కావేరికి మధ్యాహ్నస్నానార్థమై వచ్చుచుండెను. గురువును జూడఁగానే రామానుజాచార్యులవా రాయనపదములపైఁ బడిరి. నిండువేసంగి మండు టెండలు. ఇసుక పెనమువలెఁ గాలుచుండెను. ఆ మండు టిసుకలోనే యీయనపడెను. ఎంతసేపైనను గురువు లెమ్మన్నవాఁడుకాఁడు. శిష్యుఁడు గురువునాజ్ఞ లేక లేచినవాఁడుకాఁడు. అప్పుడు రామానుజాచార్యులవారి శిష్యులలో నొకశిష్యుఁడు కోపముచే మండిపడుచు నా గురువును బలువిధముల దూషించి యీ కోమలశరీరుని జంపఁజూచెదవా యని తా నాయిసుకలోఁబడి తనపై రామానుజాచార్యులవారిని వేసికొని యింక నెంతసే పూరకుండెదవో యుండుమనెను. అప్పుడాగురువు, నాయనా ! యీయనకు మీరిందఱు శిష్యులున్నారు. ఈయనదేహరక్షణమం దెక్కువ శ్రద్ధగలవాఁడెవఁడో తెలిసికొనఁగోరి యిట్లు పరీక్షించితిని. ఇఁకమీఁద నీ వొకఁడవే యీయనకు నాహారము కల్పించుచుండుము. వీరభిక్ష కనుజ్ఞ నిచ్చితి ననెను. ఈ శిష్యుఁడే రామానుజాచార్యులవారి కాదినమునుండి యాహారముచేసి పెట్టుచుండెను. ఇట్లులుండ నొకనాఁడు శ్రీరంగములో స్వామి యూరేగింపు జరుగఁ బెరుమాళ్ళు వీథులవెంట వచ్చిరి. రామానుజాచార్యులవారు పోయి నమస్కరించిరి కాని లోపలనున్న యీ శిష్యుఁడు పాలుగాఁచుచు స్వామిని దర్శింపరాఁడయ్యెను. రామానుజాచార్యులవా రావల లోపలికిఁబోయి, ఏమిరా ! పెరుమాళ్ళు వాకిట విచ్చేసియుండఁగా నీవు వచ్చి దర్శింపవైతివని యడిగిరి. సరేసరే మీ స్వామిని నేను దర్శింపవచ్చిన నా స్వామికి పాలెవరు కాఁచి యిత్తురు అనెను.

చోళదేశంబునఁ గ్రిమికంఠుఁ డనునొకప్రభువుండెను. ఈయన కేవల శైవమతపక్షపాతి. ఇతఁ డొకపత్రమామీఁద 'శివాత్ పరతరం నాస్తి' శివుని కంటె గొప్పవాఁడు లేఁడు, అని వ్రాసి వైష్ణవులందఱిచే చేవ్రాలుచేయించుకొని రమ్మని సేవకుల కాజ్ఞాపించెను.

దుష్టుఁడైన యతనికి భయపడి యందఱు సంతకములుచేసిరి. రాజభటులు రామానుజాచార్యులవా రున్నచోటికి వచ్చిరి. వారు లోపలనుండిరి. శిష్యులందఱు వాకిటనుండిరి. సేవకులు వారిచేత నాకాగిద మిచ్చిరి. అందొకశిష్యుఁడు దానిని జూచి 'ద్రోణ మస్తి తతఃపరం'అని దాని క్రింద వ్రాసెను. సేవకుఁ డావ్రాసినవాఁడే రామానుజాచార్యు లనుకొని పోయెను. ఈ సంగతిని రామానుజాచార్యులవారికి శిష్యులు తెలిపిరి. ఇఁక నిచ్చటనున్న యపాయముతప్ప దని వా రెల్ల నొక యాలోచనచేసిరి. ఆవ్రాసినశిష్యుఁడే తాను రామానుజాచార్యుల నని యీసారి భటులు వచ్చినపుడు చెప్పనంగీకరించెను. ఇట్లు తన్ను భటులు పట్టుకొని పోయినయెడల నక్కడివారు వీఁడు రామానుజాచార్యులుకా డని చెప్పినఁ దన్ను రాజు విడిపించును. ఈ మధ్యకాలములో రాజ్యముపొలిమేర దాఁటి రామానుజాచార్యులు తక్కినశిష్యులు పోవచ్చునని యీ యుపాయముచేసిరి. రామానుజాచార్యులవా రొకఁడని నాతనితోడ నుంచి తక్కినశిష్యులతోడ శీఘ్రగమనంబున నాయూరువిడిచి పలాయనమైరి. రా జాపత్రమునుజూచి మండిపడెను. 'శివాత్ పరతరం నాస్తి' యను టకు శివునికంటె గొప్పవాఁడులేఁడని రాజు నభిప్రాయము. వైష్ణవశిష్యుఁడు శివ శబ్దము సేరువంటికొలఁతపాత్ర కర్థముగలదియు నగుటచే నాయర్థము గ్రహించి సేరుకంటె తూము పెద్దదున్నదని యర్థమగునట్లు 'ద్రోణమస్తి తతఃపరం' దానికంటెఁ బెద్దది తూముగల దని యర్థ మిచ్చునట్లు వ్రాసెను. ఇది యెవరువ్రాసిన దని రా జడుగ రామానుజాచార్యులవారువ్రాసిరని వారు బదులుచెప్పిరి. వెంటనేయాయ నను బట్టితెమ్మని భటులఁ బంపెను. వారు వెదకుచు వచ్చి యెవరు రామానుజా చార్యులనియడుగ నేనేయని యాశిష్యుఁడు చెప్పెను. వెంటనే యాయనను గట్టి భటులు కొంపోయిరి. రాజు నీ వెవఁడ వేమని విచారింపఁ యాయనయే రామా నుజాచార్యులని కొట్టులు గాల్చి యతనిరెండుకన్నులఁ బొడిపించెను. ఆవల నీవార్త రెండవశిష్యుఁడు వచ్చి తెలిపెను. ఆ రాజు పుత్తుకలో పురుగులుపుట్టి చచ్చెను. ఈ విధముగ నీశిష్యుఁడు గురువుప్రాణము రక్షించెను.

గురువుదేహమును శిష్యుఁడు తనసొంతధనముతోనో బిచ్చమె త్తిపెట్టియో రక్షింపవలయునుగాని తనదేహమును గురుద్రవ్యముతోఁ బోషించుకొనరాదు. ఇట్టివాఁడు శిష్యుఁడుగా నుండఁదగఁడు. గురువు తానై యేదైన నిచ్చిన గ్రహింప వచ్చునుగాని నిరాకరింపరాదు.

గురూచ్ఛిష్టభోజనము – ఉచ్ఛిష్టము=ఉత్ + శిష్టము, భుజించి ఎక్కువ

కాఁగా మిగిలిన దనియర్థము. భుజించుట యనఁగా నేయింద్రియముతోనైన ననుభవించుట. ఒకఁడొక యురటిపండులోఁ గొంచెము త్రుంచి నోర వేసికొనినఁ దక్కినపండు ఉచ్ఛిష్టము. కొఱికి తినవలసినపనిలేదు. గిల్లి నోరవేసికొనినను బాలును. ఒకగెలలో నొకపండు తినినఁ దక్కినపండ్లన్నియు వానియుచ్ఛిష్టమే. ఒకతపిలెఁడన్నములోఁ గొంత నొకఁడు ముందు తినినఁ దక్కినదంతయు యుచ్ఛిష్టమే. ఇట్టి గురూచ్ఛిష్టమును శిష్యుఁడును, భర్తయుచ్ఛిష్టమును భార్యయుఁ దినవచ్చును కాని యొకఁడు కొఱికి తినఁగా మిగిలినది నములుచు నోటనుండి తీసినది సర్వథా దుష్టములు. ఇట్టియెంగిలి గురూచ్ఛిష్టమని శిష్యుఁడు తినరాదు. ఇప్పుడు కొందఱు పరమనీచు లెక్కువకులమువారిని జెఱుపుటకై తమనోటి యెంగిలి తీసిపెట్టుచున్నారు. బుద్ధిలేని పశుప్రాయులు తినుచున్నారు. ఇగురుపు పావులే. 'కూటికిఁ దక్కువయైనఁ గులమునకుఁదక్కువా' యనుసామెతయైన మనసునఁ దలఁపక గొందఱు కమ్మవారు కమసాలులు కాపువారు కొందఱు బ్రాహ్మణులు తమకులగౌరవమును గోదావరిపాలుచేసి నీచులనోటియెంగిలి తినుచున్నారు. రామరాను! ఇదియేమి కలికాలమహిమయో యెఱుఁగరాకున్నది. మేము బ్రాహ్మణుల మని మేము క్షత్రియులమని చెప్పుకొను వర్ణములవారు ఉత్తరూచారముల నవలంబించి బాగుపడుటకుమాఱుగా నిట్టి లోగులై పోవులకు సంజీవని దుఃఖించుచున్నది. సత్యముగాని యసత్యముగాని యెవరేవర్ణమువారని చెప్పుకొనినను సంజీవని తప్పుపట్టదుగాని చండాలుఁడైనను నేను బ్రాహ్మణుఁడ ననిచెప్పెనేని బ్రాహ్మణాచారమందుండుమని బోధించును. ఉండకుండిన దుఃఖించును. మరియొక భ్రష్టుఁడు దేశమునఁజేరెఁగదా యనితలంచును. ఇటుండ గొప్పకులమువారు దొంగపరమహంసల మాయామోహగీశ్వరుల మాటలు నమ్మి పశుప్రులును దినఁ కూడని యుతరులనోటియెంగిలి దిని భ్రష్టులగుచున్నారుగదా యని సంజీవని యెంతపరితపించుచున్నదో శ్రీరామునకే యెఱుక. ఈసందర్భమున నాచిన్న నాఁడు మాపినతండ్రి లక్ష్మణరావుగారు చెప్పిన యొక చరిత్రము స్మృతికివచ్చుచున్నది.

ఆంధ్రదేశము తురకలకు లోపడిపోయినపిమ్మట మన స్వదేశ ప్రభువులకు రెండుకన్నులు పోయెను. ఆయన యెంతో పుణ్యాత్ముఁడు, భక్తుఁడు. ఇట్టివాఁడు తనకుఁ గన్నులుపోయెనే యని వ్యసనపడి భగవంతు ననేకవిధముల నారాధించెను. ఒకనాఁటిరాత్రి స్వప్నమందు శ్రీరాముఁడు ప్రత్యక్షమై 'రాజా! నీవు గోలొక్కండనవాఁబు నుచ్ఛిష్టము తింటివేని నీకుఁ గన్నులు వచ్చు' నని చెప్పెను, రాజు మేలుకొని భగవదనుగ్రహమునకు సంతోషించెను గాని తురకవాని యెంగిలి యెట్లు తిందునా యని చాలవిచారపడి కాని కన్నులువచ్చినతరువాతఁ బ్రాయశ్చిత్తమైనఁ బెట్టుకొందునని తగినపరివారముతోఁ గోలొక్కండకుఁ బోయి నవా

బునకుఁ జెప్పిపంపెను. నవాబు సభతీరి రాజునకు వార్తపంపెను. రాజొగ వెండి పళ్ళెరమందుఁ గొన్ని యురటిపండ్లు మొదలైన ఫలములు తగినసజధానా తీసికొని పోయి నవాబున కర్పించి తనస్థితి యున్నదున్నట్లు చెప్పెను. ఆ నవాబు సరే యని యురటిగొలలో నొక పండు తిని మఱియొకపం డొలిచి రాజు చేతిలోఁ బెట్టి 'తిను మనెను. ఆపం డారాజు దినెను. రెండు కన్నులు వచ్చెను. రా జాశ్చర్యపడి నవాబు నకు సలాములుగొట్టి 'మహాప్రభూ! మీ యుచ్ఛిష్టము దినినఁ గన్నులువచ్చు నని భగవంతుఁడు చెప్పెనుగదా! మీ రూరక యిచ్చినదానితోనే కన్నులువచ్చెనే యిదియె'ట్లని ప్రశ్నించెను. అప్పు డానవాబు 'రాజా! గొలలో నే నొకపండు తిని నీ కొకపం డిచ్చితిని. ఎప్పుడు నే నొకపండు తింటినో యప్పుడే తక్కినపండ్లు నా యుచ్ఛిష్టము లయ్యెను. ఆకారణముచే నీకుఁ గన్నులు వచ్చెను. దైవ మనుష్య మాడునా' యనెను. రా జానవాబుఁ జూచి మీ రింత గొప్పవారు గనుకనే భగవంతుఁడు మీ యొద్దకుఁ బొమ్మని చెప్పెను. మఱియొకఁడై యుండిన నేను గుల భ్రష్టుఁడనై యుందుఁగదా యని యభివాదనము లాచరించి తన రాజ్యమునకు వచ్చెను.

తన వెనుకఁ దన యుచ్ఛిష్టము దినువారుఁ డిరేని భర్తలైనను విస్తరిలోని కూరలుగాని యూరుగాయలుగాని యప్పళములుగాని మఱియేవైన కొంతికి సగము నోరనుంచుకొని సగ మాకులో వేయరాదు. చేతనుంచుకొనరాదు. నోటికిఁ బెద్ద దిగా నుండిన నాళలోనే గ్రుంచి నోరివేసికొనవలయును. సగము నమలి తక్కినది తుప్పుక్కున విస్తరిలో నుమ్మివేయరాదు. చేతఁదీసి యాకులో నుంచరాదు. ఒక వేళ నోటినుండి తీసువలసి వచ్చినేని తీసి యాకున కెడముగా నుంచి చేయి కడుగు కొని మరల భుజింపవలయును. ఎంగిలిచేతితో భుజింపరాదు. ఒక పెద్దమనుష్యుని యింటికి నొక యాచకుఁడు వచ్చెను. ఆ పెద్దమనుష్యుఁ డాయనను జూచి నీకేవిద్య యందుఁ బ్రవీణత గలదని యడిగెను. భోజనమందని యాచకుఁడు చెప్పెను. భోజ నముచేయ నీకు వచ్చునా యని పెద్దమనుష్యుఁ డడిగెను. వచ్చునని యాచకుఁడు చెప్పెను. అటైన రమ్మని తన ప్రక్క నతనికి విస్తరివేయించి తనతోపాటు పదా ర్థములన్నియుఁ బిండివంటలతోడ వడ్డింపఁజేసెను. ఇరువురు భోజనమున కుపక్ర మించిరి. పెద్దమనుష్యుఁ డేమియు మాటలాడినవాఁడుగాఁడు. యాచకుఁడు మౌనము వహించియే యుండెను. మజ్జిగ వడ్డించిరి. ఆ యన్నము తినుచు యాచకుఁ డూరు గాయ తటాలున నోరనుంచి కొఱికికొనెను. అప్పు డా గృహస్థుఁడు అయ్యా మీ దేయూ రని యడిగెను. తన తెలివితక్కువచేష్ట తెలిసికొనినాఁడురా యని లజ్జించి యాచకుఁడు అయ్యా యీయూరుపేరు చెప్పను. ఊరుగాయ కొఱకనినను. గృహస్థుఁడు నవ్వుకొని ప్రమాదపడె నని తలఁచి తోఁచిన సత్కారము చేసి పంపెను. ఇట్టిది భోజనలక్షణము. ఈ విషయమున శాస్త్రవాక్యములు కొన్ని యనువదించెద.

శ్లో॥ వక్త్రిప్రమాణపిండాంశ్చ, గ్రసేదేకైకశః పునః
నక్తాధికంతు యత్పిండ, మాత్మోచ్ఛిష్టం తదుచ్యతే
పిండావశిష్ట మన్నంచ వక్త్రా న్నిస్సృతమేవచ
అభోజ్యం తద్విజానీయా ద్భుక్త్వా చాంద్రాయణం చరేత్॥

అశ్వమేధికము.

నోట నెంతమాత్రము ముద్దపట్టునో యంతమాత్రము ప్రమాణముగల ముద్దనే యొక్కొక్కసారిగ నోర నుంచుకొని తినవలయును. నోరఁబెట్టుకొనఁగా ముద్దలో మిగిలినయన్నము ఆత్మోచ్ఛిష్ట మనఁబడును. నోరఁబెట్టుకొనఁగా ముద్దలో మిగిలిన యన్నముగాని నోటనుండి వెలువడినదిగాని మరల భుజింపరాదని తెలియవలెను. అట్లు భుజించెనేని చాంద్రాయణవ్రతము జరుపవలయును. (చాంద్రాయణవ్రతమనఁగా శుద్ధపక్షమునఁ బాడ్యమినాఁడొక ముద్ద యన్నము, విదియనాఁడు రెండు, తదియనాఁడు మూఁడు యిట్టులే హెచ్చించి పున్నమనాఁడు 15 ముద్దలు తినవలయును. ఆపల మరల బహుళపక్షమునఁ బాడ్యమినాఁడు 14, విదియనాఁడు 13, ఇట్లు వరుసగ అమావాస్యనాఁటివఱకుఁ దగ్గింపవలయును.) ఇట్లుచేయుట చాంద్రాయణవ్రత మనఁబడును.

దీనివలనఁ దన యెంగిలికూడుఁ దాను దినరాదని యేర్పడుచుండ నితరుల నోటి జొల్లుతోడికూడు తినుట నిషిద్ధకార్య మని వేఱుగఁ జెప్పవలయునా ?

శ్లో॥ ఏకపంక్తిషు భుంజానా, ఉచ్ఛిష్టం స్పృశతో యది।
ద్వావిప్రౌ విసృజేదన్నం, భుక్త్వా చాంద్రాయణం చరేత్॥

ఆచారసంగ్రహము.

ఏకపంక్త్యుపవిష్టానాం, విప్రాణాం సహభోజనే।
యద్యేకోపి త్యజేత్పాత్రం, శేషమన్నం నభోజయేత్।
మోహాద్భుంజీతచే ద్విప్రః, పంక్త్యా ముచ్ఛిష్టభోజనమ్।
ప్రాయశ్చిత్తం చరేద్విప్రః, కృచ్ఛ్రం సాంతపనం స్మృతమ్॥ పరాశరము.

ఒకపంక్తిలో భోజనముచేయుటకుఁ గూర్చుండినవారిలో నొకఁడు డాకువిడిచి లేచిపోయెనేని తక్కినవారు తమ యాకులలోని మిగిలిన యన్నము తినరాదు. మోహముచే బ్రాహ్మణుఁడాయుచ్ఛిష్టమును దినినేని కృచ్ఛముగాని సాంతపనముగాని ప్రాయశ్చిత్తము పెట్టుకొనవలయును. ఇది బ్రాహ్మణులకు నన్వయించును. ఇతరులును దీనిని బాటించినఁ బాటింపవచ్చును.

శ్లో॥ భార్యాభృతకశిష్యేభ్యః ఉచ్ఛిష్టం శేషయేద్బుధః।
భోజనంతు ననిశ్శేషం కుర్యాత్పాత్రిష్ణుకదాచన॥

వంటచేసినదానిలో భార్యకు పోష్యులకు శిష్యులకు మిగులునట్లు బుద్ధిమంతుఁడు తినవలయును. వీరికి మిగులకుండునట్లు చేసినదంతయుఁ దానే తినరాదు.

ఇది పాత్రలందు మిగిలిన శేషముగుఱించియేకాని. యాకులో మిగిలిన యన్నముగుఱించి కాదు.

తనయెంగిలియే తనకుఁబనికిరాదని శాస్త్రము మొత్తులుపెట్టుచుండ, నారోగ్య శాస్త్రము నిషేధించుచుండ, కన్నతనుమూలపు నీచజాతివానియెంగిలి కమ్మ, కాపు, కమసాలులు, (బ్రాహ్మణులుకూడ) తినుట దోషమని వేఱే చెప్పవలయునా! ఈ దోష మన్నవిషయమాత్రమే కాదు. త్రాగెడినీటికి నన్వయించును.

శ్లో॥ నహస్తేన పిబేత్తోయం, నపిబత్ శయనం చరేత్।
పీత్వావశిష్టం చషకే, పునస్తన్నపిబే జ్జలమ్॥

భోజనకాలమందును, గుడిచేతితో నీళ్ళు త్రాగుటకు సాధ్యపడని సమయంబులందుఁ దప్ప నెడమచేతితో నీళ్ళుత్రాగరాదు. నీళ్ళుత్రాగి వండుకొనరాదు. త్రాగగాఁ బాత్రయందు మిగిలిన నీటిని మరలఁ ద్రాగరాదు. అనఁగా జలపాత్రము నోటఁ గఱచుకొని యెంగిలిచేసి త్రాగరాదు. పాత్రలోనినీళ్ళు కొంతత్రావి తక్కిన నీళ్ళు పాత్రమునం దల్లీయుంచి మఱియొకసారి దానిని ద్రావరాదు. పాత్రమునందు నీరు మిగులకుండునట్లు ద్రావవలయును. పాత చేతనుండఁగా నే గుటకలుగాఁద్రాగవచ్చును గాని క్రిందనుంచిన తరువాత మరల దాని నెత్తి త్రాగరాదు. ఈ విషయ మింకను సదాచారపద్ధతి వ్రాయునపుడు విపులముగ వ్రాయఁబడును.

ఉచ్ఛిష్టమనఁగా ననుభవింపఁగా మిగిలినదని చెప్పట యేల? ఒకరు మడిఁచి తీసినపూలు మూఁచూచినపూలు మఱియొకరు ధరింపరాదు.

ఒకరు కట్టివిడిచిన వస్త్రముగాని యుపయోగించిన వస్త్రముగాని యితరులుపయోగింపరాదు. కట్టరాదు. ఒకని శయ్యా పాదుకలు మఱియొకఁడుపయోగింపరాదు.

ఒకఁడు స్నానముజేయఁగా మిగిలిననీళ్ళు మఱియొకఁడు స్నానమాడరాదు.

ఒకఁడు పీల్చి విడిచినగాలి మఱియొకఁడు పీల్వరాదు. ఒకఁ డనుభవించిన స్త్రీని మఱియొకఁ డనుభవింపరాదు. ఇది యుచ్ఛిష్టలక్షణము. ఇఁక శబరి శ్రీరామునకు నెట్టి ఫలము లిచ్చెనో చూతము.

ఉచ్ఛిష్ట (ఎంగిలి) మనఁగా నెట్టిదైనదియు నెట్టిది యెవరికి గ్రాహ్యమును నదియు నెట్టిది యెవరిది త్యాజ్యమయినదియుఁ బూర్వసంచికయందు వ్రాయఁబడెను. ఇప్పుడు కొందఱు నీచజాతిగురువులు తమ నోటి యెంగిలి శిష్యులకు గురూచ్ఛిష్టమని పెట్టి వారిని కులభ్రష్టులను జేయుచున్నారు. అంతియ కాదు. వైద్యశాస్త్ర ప్రకారము గను, అనుభవమువలనను, ఒకని ఎంగిలి మఱియొకఁడు తినినేని వానిరోగములన్నియు నీ తినినవానికి లభించును. ఇందు సందేహములేదు. మోక్షమునకు నసిపోయిన మొగలి యెత్తుకొనిపోయినట్లగును. కావున నీమోసగురువులు తమ్మునమ్మి బాగుపడఁదలచిన శిష్యులను నుభయలోకభ్రష్టులఁ జేయుచున్నారు.

ఎవరైన నాహ్వేషించిన శబరి శ్రీరామున కెంగిలిపండులు పెట్టలేదా యని బదులు చెప్పుచున్నారు. ఈ యుపమానము వీరు చెప్పుటచేతనే వీరి యవివేకము జ్ఞానహీనత బయలుపడుచున్నది. ఎట్టులన—

నీచపుగురుపులుకదా శిష్యురాండ్రకు నోటియెంగిలి పెట్టుచున్నారు? శబరి కదా శ్రీరామునకు నెంగిలిపండ్లుపెట్టినది? శబరి శ్రీరామునకు గురువా? కాదేని వీరియుపమాన మెట్టుసార్థకము? శబరి వీరియుపమానప్రకారము శిష్యురాండ్ర నోటియెంగిలి గురుపులుకదా తినవలయును? అందఱు శిష్యుల శిష్యురాండ్ర నోటి యెంగిళ్లు దొంగగురువులు తినుచున్నారా? శబరి శ్రీరామునకుఁ దాను గొఱికి యమలిన ఫలములా పెట్టెను? శ్రీమద్రామాయణమునఁ దియ్యని యడవిపండ్లు తెచ్చి పెట్టె నని యున్నది. అన్ని యేండ్లుగా గురువులకు నడవిఫలములఁ దెచ్చియిచ్చుచున్న శబరికి నేచెట్టుపండ్లు తియ్యనివో తెలియకుండునా? గొఱికి తిని రుచిచూడవలసిన పనియేమి?

చిత్రకూటమందు రాముడుండఁగానే శబరి కామెగురువు లావిషయముఁ దెలిపి శ్రీరాముని నీవు పూజించి కడతేఱు మనిచెప్పిరి. వీరూపముగనో భగవ త్సాక్షాత్కారములేక ముక్తిలేదు. శబరిగురువులు తమయోగదృష్టిచే శ్రీరాము దర్శించి తరించిరి. శబరి కంతటిశక్తిలేదు. కాని భగవత్కటాక్షమునకుఁ దద్దర్శన మునకు యోగ్యురాలుకావున వా రామె కల్లుబోధించిరి.

చిత్రకూటమునువిడిచిన పదునాలుగవసంవత్సరమందు శ్రీరాముఁడు పంప చేరెను. అప్పటినుండి ఫలములెత్తియుంచినఁ గుళ్లక చెడక యుండునా? శ్రీరామ లక్ష్మణులు పంపాతీరమును జేరవచ్చువార్త గురువాక్యములవలన శబరికి ముందుగాఁ దెలియును. ఏదినమువచ్చునదియును వారు ముందే చెప్పియు నుందురు. అట్లు తెలియదేని ముందుగా ఫలములెత్తి దాఁచ సాధ్యపడియుండదు. ఇట్లు దాఁచిన ఫలములను శబరి ముందుగాఁ గొఱికి తినియుండెనా యవి చెడియే యుండును. కావునఁ గొఱికితినిన యెంగిలిపండ్లు రామలక్ష్మణులకుఁ దిన శబరి యిచ్చెననుట యసంగతము. అన్నిసంవత్సరములు గురుశుశ్రూషచేసి శబరినేర్చుకొనిన యాచార మిదియా! గురుభక్తికలదిగదా! శబరి గురువుల కిట్లే యెంగిలిపండ్లిచ్చుచుండెనా? ఇట్లు లామె యసాస్త్రీయమై లోకగర్హితమై పాపావహమైన కార్యమును జేయు చుండెనని బుద్ధిగలవాఁడు నమ్మునా? కావున శబరి తానుగొఱికి తినిన యెంగిలి పండ్లు రామలక్ష్మణులకు నిచ్చెననుట సర్వథా దుష్టము. అటయినచో

శ్లో॥ ప్రత్యుద్గమ్య ప్రణమ్యాథ నివేశ్య కుశవిష్టరే
పాద్యప్రక్షాళనం కృత్వా, తతోఽయం పాపనాశనమ్॥
శిరసా ధార్య పీత్వాచ, వన్యైఃపుష్పైరథార్చయత్
ఫలాన్యచ సుపక్వాని మూలాని మధురాణిచ

స్వయమాసాద్య మాధుర్యం, పరీక్ష్య పరిభక్ష్యచ
పశ్చా న్నివేదయామాస, రాఘవాభ్యాం దృఢవ్రతా
ఫలాన్యాస్వాద్య కాకుత్స్థ, స్తస్యై ముక్తిం పరాం దదౌ

అని పాద్మపురాణంబున నున్నట్లు కొండఱువాసియున్నారుకదా! ఇందు శబరి ఫలములను దెచ్చి తీపుపరీక్షించి భక్షించి యీవల రామలక్ష్మణుల కిచ్చెనని యున్నది గదా యందు రేమో? పై పాఠ మెందుండి గ్రహింపఁబడినదో నాకుఁ దెలియదుగాని ముద్రితములైన పాద్మపురాణములం దీవాక్యములు లేవు.

శ్లో॥ ప్రత్యుద్గమ్య ప్రణమ్యాథ నివేశ్య కుశవిష్టరే
పాదప్రక్షాళనం కృత్వా వన్యైః పుష్పైస్సుగంధిభిః
అర్చయామాస భక్త్యావై హ్యర్షనిర్భరచేతసా
ఫలానిచ సుపక్వాని, మూలాని మధురాణిచ
నివేదయామాస తదా, రాఘవాభ్యాం దృఢవ్రతా
ఫలాన్యాస్వాద్య కాకుత్స్థ స్తస్యై ముక్తిం పరామ్ దదౌ

అనియే యున్నది. అనఁగా—

శబరి శ్రీరామలక్ష్మణుల కెదురుగాఁ బోయి నమస్కరించిన దర్భాసనమునఁ గూర్చుండఁబెట్టి పాదములు కడిగి మంచివాసనగల యడవిపూలనే పూజించి భక్తిచే సంతోషముచే నిండినమనస్సుగలదై మాగినపండ్లను తియ్యనిమూలములను దృఢవ్రతయగు శబరి రామలక్ష్మణులకు నివేదించెను. శ్రీరాముఁ డాఫలముల నారగించి యుగమెకు శ్రేష్ఠమైన ముక్తి నొసఁగెను.

ఇందు ముందుఁగాఁ దిని యాఫలములను శ్రీరామలక్ష్మణుల కిచ్చినమాటయే లేదు.

పాఠాంతరమందున్నదిగదా యందురా? అందు "భక్షించి" యని యున్నది కాని "భక్షితిని" యనిలేదు. కావున భక్షించియనుటకు మనము దోసపండ్లను టాకావేసి కొంచెము గిల్లి నోర వేసికొన్నట్లు లెంచవలయునేకాని యితరముకాదు. శబరి శ్రీరాముని భగవంతుఁడని భక్తిచే గలిగినసంతోషాతిశయముచే మైమఱచి నదై పూజించెనుగాని మనుష్యుఁడనుదృష్టిచే గాదు. ఇది నిస్సందేహము. భక్త్యతిశయముచే స్త్రీలు దేహము మఱచుట యీ కాలమందును ప్రత్యక్షముగఁ గానఁ బడుచుండుట యనుభవైకవేద్యము. ఇట్టి భక్తిపరవశలయిన స్త్రీలు కార్యములు తాముమాఱుచేయుటయుఁ గలదు. భక్తిలక్షణము భావోల్బణము విధము నెఱిఁగిన భాగవతులు దానిని దోషముగ గ్రహింపరు; మఱి యనుగ్రహింతురు.

కృష్ణుఁడు విదురునింటికి విందునకై పోయినపు డాయనభార్య 'కృష్ణా! భోజనమునకుఁ బ్రొద్దుపోవును. ఆఁకలితాళఁజాలవు. ఫలాహారముఁ బెట్టెదర'మ్మని యెదురుగఁ గూర్చుండఁ బెట్టుకొని సంతోషాతిశయముచే మైమఱచి యరటిపండు

లొలిచి చెక్కును కృష్ణునిచేతిలోనుంచి పండు పాఱవైచెను. ఇట్లు కొన్ని పండు లిచ్చినతరువాత దేహస్మృతిగలదై చూడఁ బండ్లు పడియున్నవి. చెక్కులు కానరా లేదు. కృష్ణుఁ డాచెక్కులే నములుచుఁ దినుచుండెను. అప్పు డా యిల్లాలు మిగులఁ బరితపించి యెంతటి పాపి నని యాపల మటియొకపం డొలిచి చెక్కుపాఱవేసి పండు కృష్ణునిచేతిలో నుంచెను. కృష్ణుఁడు దానిని నోరనుంచుకొని యబ్బబ్బా యిది బాగుగలేదు నా కాచెక్కే యిమ్మనెనఁట.

దీనివలన గ్రహింపవలసినదేమి ? భక్తి ప్రధానముగాని వస్తువుగాదు పూతన విషము, కారుచిచ్చు, యశోద చనుఁబాలు, గొల్లెతల పాలు పెరుఁగు సమానముగ నారగించువానికి భగవంతునకు విధినిషేధములు గలవా ? గుణాతీతుఁడైన మనుష్యు నకే విధినిషేధములు లేవే ? భగవంతున కెందుండి వచ్చెను? అంతటి భక్తి గలిగిన దనుటచేతనేకదా శబరికి పెంటనే ముక్తి లభించెను.

ఈనాటి సీచగురువులు తమనోటియెంగిలి శిష్యురాండ్రకుఁ బెట్టుట ప్రేమ చేతనా ? కామముచేతనా ? మోక్షాసక్తిచేతనా ? నీపీమోక్షాసక్తిచేతనా ? ఏమని వీరు తమ దుష్టచరిత్రమునకుఁ బ్రమాణముగాఁ బరమభాగవతురాలు దృఢవ్రత మహాతపస్విని యోగసిద్ధయగు శబరిచరిత్రమును దృష్టాంతముగాఁ జెప్పిదరు. వినెడివారు పశువులు. తామేమి చెప్పినను వారు చెవులు ప్రేలవైచి విందురుగదా ! అనియేకదా యిట్టి కుచేష్టలు చేయుట.

(1) తక్కువకులమువా రెక్కువకులమువారికి మహాసంత్రోపదేశము చేయుట (2) ఎవరైన నెట్టివారికైనఁ దమనోటి యెంగిలి పెట్టుట, యీ రెండును దుష్టకార్యమని యేసంజీవని యభిప్రాయము. అయినను సంజీవని సర్వజ్ఞత్వము నభినయింపదు కావున నది పొరపడి యుండవచ్చును. కావున సత్యము స్థిరపడుటకై యది పై రెండు విషయములు శాస్త్రీయములని శ్రుతిస్మృతీతిహాస వాక్యములు ప్రమాణములుగ ననువదించుచు, సిద్ధాంతముచేసి పై రెండు కార్యములు చేయు చుండు గురునామధారులు వ్రాసిరేని యీ వ్యాసమును సంజీవని ప్రకటించును. అట్లు సిద్ధాంతము చేయఁజాలరేని యీ గురువులు చేయు కార్యము మహాపాపకార్య మని లోక మెఱుంగఁగలదు.

—♦ గురులక్షణము ♦—

మీఁద వివరించిన లక్షణములు గల శిష్యునకు గురు వెట్టివాఁడై యుండ వలయును !

శ్లో. సిద్ధం, సత్సంప్రదాయే స్థిరధియ, మనఘం, శ్రోత్రియం, బ్రహ్మనిష్ఠం,
సత్త్వస్థం, సత్యవాచం, సమయనియతయా సాధుశాస్త్యా సమేతమ్,
దంభానూయాదిముక్తం, జితవిషయగణం, దీర్ఘబంధుం, దయాళుం,
స్థాలిత్యే శాసితారం స్వపరహితపరం, దేశికం భూష్ణురీప్సేత్.

సిద్ధం=మంత్రసిద్ధుఁడుగానైనను, యోగసిద్ధుఁడుగానైన నుండవలయును.

సత్సంప్రదాయే స్థిరధియం = శాస్త్రసమ్మతమై పూర్వాచార్యులచే ననుష్ఠింపఁబడినదైయుండు సంప్రదాయంబున స్థిరమయిన మనస్సు గలవాఁడై యుండవలయును. దురాచారములు దుష్ట సంప్రదాయములు గలవాఁడు గురువుగా నుండ యోగ్యుఁడుకాఁడు.

శ్రోత్రియం = వేదములు నేర్చి పెద్దలవలన విసికిడి కలిగినవాఁడుగా నుండవలయును.

బ్రహ్మనిష్ఠం=బ్రహ్మవిచారమందు విశేషముగ మనసునిలిపి దానియందే విశేషకాలము గడుపువాఁడు.

సత్త్వస్థం = సత్త్వగుణమును విడువక దానియందే స్థిరముగా నుండువాఁడు.

సత్యవాచం=సత్యము చెప్పువాఁడుగా నుండవలయును. శాస్త్రమునం దున్నదున్నట్లు చెప్పిన శిష్యులు మనస్సు నొచ్చుకొని తొలఁగిపోదురేమో ? దానివలన లాభము తగ్గునేయని యిచ్ఛకములు చెప్పువాఁడుగా నుండరాదు.

సమయనియతయా=శాస్త్రము విధించిన కట్టుపాటుల యందలి నియతిచేతను.

సాధువృత్త్యా=సాధువర్తనముచేతను,

సమేతం=కూడినవాఁడుగా నుండవలయును.

దంభాసూయాదిముక్తం=మోసబుద్ధి, ప్రతిష్ఠయందు గాంక్ష, మనకుఁ దెలిసిన దంతయు నేర్పిన శిష్యుఁడు మనలను మించినవాఁడగునేమో యనుతలంపు లోనైనవి లేనివాఁడుగ నుండవలెను.

ఆదిశబ్దముచే దుష్కామక్రోధలోభాదులు లేనివాఁడని గ్రహింపవలయును.

జితవిషయగణం=విషయసమూహములను జయించినవాఁడుగా నుండవలెను. విషయము లీడ్చినట్లు పోవు మనస్సుగలవాఁడుగా నుండరాదు.

దీర్ఘబంధుం = యావజ్జీవము నెనరుగల చుట్టమువలెఁ బ్రేమగల వాఁడయి యుండవలయును.

దయాళుం=దయగలవాఁడుగా నుండవలయును.

స్ఖలిత్యేశాసితారం=శిష్యునినడవడియందు దోషముగలిగినేని వానిని దండించి యైనఁ జక్కఁదిద్దువాఁడుగా నుండవలెను.

స్వపరహితపరం=తనమేలు, ఇతరులమేలు గోరువాఁడు పరులనిమిత్తమై తాను జెడరాదు. తననిమిత్తమై పరులను జెఱుపరాదు.

ఉపదేశము చేయుశాస్త్రమిదాని నుపదేశించినను ఉపదేశము చేయురాని వాని కుపదేశించినను గురువు చెడును.

స్వశ్రేయస్కాముఁడగు శిష్యుఁడిట్టి గుణము గలవానిని గురువుగా గ్రహింప వలయును.

మీఁద దీర్ఘబంధువై గురువుండవలయునని చెప్పఁబడెను. దీర్ఘబంధువగు గురు వెట్టివాఁడన—

—• దీర్ఘబంధువగు గురువు లక్షణము •—

గురు రపి శిష్య మూరసవ త్పుత్ర మ్నుపాధిం వినా విద్యా
గ్రాహయ్ స్వదేహయాత్రాపేక్ష మేత దుజ్జీవన
వదో యథాగ్రహణ మూపనిషదీం విద్యాం మాతృ
పత్న్వాయమే వాస్య రక్షణే ప్రవృత్తో ధర్మాన్ పూర్వా
చార్య పరిగృహీతాన్ చిన్వ, న్నతి దుష్కరే కర్మణ్య
నియోజయన్, అర్థలోభే నాగర్హయన్, అంతరాంత
రానధ్యయన విఘ్నం దాస్యేషు నియుంజాన: స్ఖలనే
భర్త్సయన్ స్ఖలనం పరేభ్య: ప్రకాశయన్, అస్ఖలనే
ఉపలాలయన్, మనసి ప్రియమాణే విద్యమానస్య
గుణస్యాభినందయన్, అవిద్యమానస్య శిక్షయన్,
అనుగృహ్ణన్, మార్గాత్పతంతం వారయన్, అతిక్ర
మ్యగతం భగవత్పిపత్ర్యాదిభి రుద్ధరన్, అశక్యవార
ణేపి స్వహృదయా సముద్ధరన్, ఏవ మన్యద్యథా
శాస్త్రమాచరన్ దీర్ఘబంధు ర్భవేత్.

అర్థము: గురువు తనశిష్యుని దన కడుపునఁ బుట్టిన బిడ్డవలెఁ జూచుచుఁ బ్రతిఫలమేదియుఁ గోరక విద్య గ్రహింపఁ జేయుచుఁ, దన దేహయాత్రకూడ నుపేక్షించిన శిష్యుని నుజ్జీవింపఁ జేయుటయుం దాన కి గలవాఁడై వాఁడు గ్రహింపఁ గలిగినంత యుపనిషద్విద్యను నేర్పుచుఁ దల్లివలెఁ దానే యతని రక్షణమునకుఁ జేయవలసినపనులు చేయుచుఁ బూర్వాచార్యు లనుష్ఠించిన ధర్మములను దెలుపుచు మిక్కిలి కష్టమైన పనులుచెప్పక ధనలోభముచే నిందింపక, యతఁ డెంతయిచ్చునో యంతతోనే తృప్తిపడుచు నతఁడు సమర్పించిన దానియందు భేదబుద్ధిపడలి వాని యభ్యాసమునకు విఘ్నము కలుగకుండునట్లు విరామకాలములందుఁ బనులు చెప్పుచు నేదైనలోపముచేసినా బెదరించుచు నాలోపములను నితరులకుఁ జెప్పక దానిని మనస్సున నుంచుకొనక, స్ఖలనములేక యభ్యసించు శిష్యుని లాలించుచుఁ దన మనస్సునకుఁ బ్రియమైన కార్యములను జేసినయెడలఁ దనకుఁ దెలియవచ్చిన

వానినిమెచ్చుకొనుచుఁ దెలియనివి నేర్చుచు ననుగ్రహించుచు సరియైన త్రోవ నుండి పడిపోకుండ నివారించుచు శిష్యునికి మిక్కిలి కష్టము ప్రాప్తించినపుడు భగవత్ప్రవత్తిచేయుఁచి యుద్ధరించుచు వారించుటకు సశక్యమైనవాని విషయమునఁ దానే కల్పచే నుద్ధరించుచు నీవిధమున శాస్త్రప్రకార మీతరకార్యములను జేయు గురువు దీర్ఘబంధువనఁబడును.

ఇది యంతేవాసియగు శిష్యునియందు సన్వయించునుగాని భిన్నదేశముల నుండువారిపట్లఁ బూర్ణముగ సన్వయింపదు.

బుభుక్షువై సైన్యుఁడగు శంబుకునకు, ముముక్షువై శాస్త్రబద్ధుఁడగు శబరికిఁ గల తారతమ్య మెఱిఁగి వారివిషయమున నజ్ఞలోకము దురభిప్రాయములు మానునుగాక !

—• ౭౫-వ సర్గము. రామలక్ష్మణులు పంపాతీరంబుఁ జేరుట. •—

కం. ఆసతి యీగతిఁ బరగతి, నాసిన నేకాగ్రచిత్తుఁ • దమ్మని హితునిక్
వాసవనిభుఁ డగురాముఁడు, సూరసుతముదమునను బల్కెఁ • మానివిషండై.

పరగతి = పరమపదము, ఏకాగ్రచిత్తుఁ = గురుశుశ్రూషమహిమ యేమని చెప్పుదురు. క్రూరాత్మకమైన బోయకులమునందుఁబుట్టియు, నాఁడుదియయ్యు గురు శుశ్రూషామహిమచే నిత యుత్తమయోగ్యత సంపాదించెఁగదా! నేనిట్టులే నాగురువగు శ్రీరామచంద్రమూర్తికి శుశ్రూషచేసితినేని నాకు నిట్టి యోగ్యత గలు గునుగదా, యని యీవిషయమందే మనస్సునిలిపి యాలోచించుచున్న వానిని, మాసరమొదము = అధిక సంతోషము. ఇది యస్థానసంతోషముకాదు. పుణ్యాత్ముల దర్శనము లభించెను. ఇఁక నిది మొదలు మనకష్టములు నశించును. కార్యము జయమగును. మహాత్ములదర్శనము శుభము గలిగించునుగాని వ్యర్థముపోదు అని సంతోషము.

తా. ఆమె యీవిధముగఁ 'దద్విష్ణోః పరమంపద'మ్మన్నట్లు పరమపదము సకుఁబోఁగా నేకాగ్రమనస్కుఁడయి తనమేలుకోరు లక్ష్మణుని జూచి యింద్రునితో సమానుఁడగు రామచంద్రమూర్తి యధికసంతోషముతో మతంగమునివిషయమై యిట్లు చెప్పెను.

శా. ఎమీ వారలసత్త్వభావము! లవెం • తే నక్క-జం బయ్యెడిఁ
సౌమిత్రీ! మృగముల్ పులుల్ చనవు హెం • చ్చక నమ్మికం గ్రుమ్మరెఁ
నేనుం బారఁగఁ బైత్రతర్పణము మా • నిశ్శేషసంసృష్టత
స్నానుద్రాంబులఁ దీర్చినారము శుభో • దర్కంబుగా నీయెడఁ. ౧-౭౬

అవి + ఎంతేఁ = ఆప్రభావములు మిక్కిలి, అక్కజంబు = ఆశ్చర్యము, పైత్రతర్పణము = తీర్థములకుఁబోయినపుడు పితృతర్పణము చేయవలయును.

ఇచ్చట సముద్రతీర్థములు లభించుటచే పితృతర్పణము చేయఁబడెను. మానిశ్రేష్ఠ = మునులందు శ్రేష్ఠుఁడైన అగస్త్యునిచే, సంసృష్ట = సృజింపఁబడిన, తత్సాముద్రాంబుల్ = ఆ సముద్ర సంబంధ జలములచే, శుభోదర్కముగా = ముందు శుభము గలుగునట్లు.

తా. ఆహా ! ఏమి యీ ఋషుల మహామహిమ ! అవి చూడఁజూడ మిక్కిలి యాశ్చర్యమగుచున్నది. లక్ష్మణా ! ఇచ్చట జింకలు, పులులు మచ్చికచేత సహజ విరోధము మాని నమ్మికతోఁ దిరుగుచున్నవి. మునీశ్వరు లున్నప్పుడేగాక వారు పోయిన తరువాతఁ గూడ వారి తేజస్సు వ్యాపించియుండుటచే హింస యనునది కనరాకయున్నది. మునీశ్వరుఁడు సృష్టించిన సముద్రజలములతో పితృతర్పణము చేసితిమి. ఇఁక మనకు మేలగును.

ఉ. హాపడి దీఱె, సౌఖ్య మిఁక ♦ నబ్బెడుఁ, జిత్తము తుష్టి చెందె, సు
గ్రీవుఁడు సంచరించెడి గి ♦ రిం గడుదూరము లేదు, పంపకై
పోవలదా యిఁక మనము ♦ పోల్చుఁ గదా యట ఋష్యమూక మ
గ్రావము, సూర్యపుత్రుఁ డటఁ ♦ గ్రాలుఁ గపీంద్రచతుష్కయుక్తుఁ డై. ౧౨౭

హాపడి = ఉపద్రవము, కష్టకాలము, తీఱె = నశించెను.

తా. లక్ష్మణా ! మన కష్టకాలము నశించెను. ఇఁక సౌఖ్యమే కలుగును. మనస్సుకూడ వ్యసనము దొలఁగి సంతోషముతోఁ గూడియున్నది. ఇక్కడికి సుగ్రీవుఁడుండు పర్వతము సమీపమే. మిగుల దూరముగాదు. ఇఁక మనము పంపకై పోదము. అచ్చటఁగదా సుగ్రీవుఁడు కలువుర వానరులతో నుండు ఋష్యమూక మున్నది.

ఉ. పోదము లెమ్ము పద్మహిత ♦ పుత్రునిఁ గానఁగ వేగ, వానిచేఁ
గాదె ధరాతనూజ వెద ♦ కిం దగు కార్యము తీరు, నన్న సీ
తాదయితుఁ డచించు విను త ♦ ద్విషయంబునయంద నామనం
బాదటఁ దీవరించెఁ బద ♦ మా యనివారలు చేరి పంపనున్. ౧౨౮

పద్మహితపుత్రునిఁ = సూర్యునికొడుకును, తీరుఁ = చక్కఁబడును, అదటఁ = ప్రేమచే.

తా. మనము సుగ్రీవుని జూచుటకుఁ బోదము లెమ్ము. సీతను వెదకుకార్యము వాఁడుగదా చేయవలసియున్నది. అని చెప్పఁగా లక్ష్మణుఁడును 'నే నా విషయమే యాలోచించుచున్నాను. ఇక్కడ జాగుసేయక పోదమని తొందరపడుచున్నాను.' అని వారలు పంపాతీరముఁ జేరి.

సీ. నానాలతాకీర్ణ ♦ నవ్యభూరుహపూర్ణ, పానీయవాహినీ ♦ భవ్య మగుచు
నిష్యందమకరంద ♦ నీరంధ్రదరవింద, కహ్లారవితతి ర ♦ క్తంబు నగుచుఁ

బుండరీకవితాన♦పుక్షైరవాదీన, లలితరోచులచే వళక్షు మగుచు
నవగణనాతీత♦కువలయసరజాత, నిబిడకాంతులచేత ♦ నీలమగుచు ·

తే. గుథముఁబోలిన యూపంప♦కొలఁకుఁ గాంచి·
నియమసముదార జనసమ♦స్సీత మైన
దాని మహిమకు మిగులఁ బో♦వ్యంబు నొంది
కనులపండువుగా దానిఁ ♦ గనుచు నరిగి. ౧–౨౬–

నానా...భవ్యము = పెక్కు–తీఁగ లల్లుకొనిన యనేక వృక్షములచేత నిండినది యయి, పానీయవాహినీ భవ్యము = త్రాగుటకు యోగ్యమైన జలముచే శుభమైనది, నిష్యంద = స్రవించుచున్న, మకరంద = తేనెచే, నీరంధ్రత్ = ఎడములేనిదగు, అరవింద = ఎఱ్ఱకమలములయు, కహ్లార = ఎఱ్ఱకలువయు, సంస్కృతమున కహ్లారమనియే రూపము. దీనికిఁ ప్రాకృతరూపము కల్హారము. ఇక్కడ సంస్కృతసమాసమున నుండుటచేఁ గహ్లారమనియే పఠింపనగు.–హ్లోల్హా॥ హ్లకారస్య లాక్రాంత హకారస్స్యాత్ । అత్రప్రాయోలుగితి డలోపా–కహ్లారపరా, కహ్లారపరా॥ ఇట్టిదే పరిహాదశబ్దము–సంస్కృతమున హ్లా, ప్రాకృతమున ల్హాయగు. షడ్భాషాచంద్రిక ౧–౪–౬౬· వితతిక = సమూహముచే, రక్తంబయి = ఎఱ్ఱనికాంతి గలది, పుండరీక వితాన = తెల్లతామరలసమూహముయొక్కయు,పుర = గొప్పవగు,కైరవ = తెల్లకలువలయు,అదీన = విస్తారమగు, లలిత = మనోహరమైన, రోచులచేక = కాంతులచే, వళక్షము = తెల్లన, నవ = క్రొత్తవగు, గణనాతీత = లెక్కకుమించిన, కువలయ = నల్లకలువలచే, సంజాత = పుట్టిన, నిబిడ = దట్టమైన, కాంతులచే నీలమగుచు = నల్లనై, కుథమ్ = తివాసిని, నియమ = వ్రతములచే, సముదార = గొప్పవారగు, జన = ఋషులచే, సమన్వీతము = కూడినది.

తా. అనేకవిధములైన తీఁగలచే నల్లుకొనఁబడి యందమైనచెట్లు తీరమునందు గలదై త్రాగుట కుపయోగించు మంచినీళ్ళు గలదియు, తేనెచే నిండిన ఎఱ్ఱని కమలములచేతను, ఎఱ్ఱని కలువలచేతను నెఱ్ఱనై, తెల్లదామరలచేతను, దెల్లకలువల చేతను తెల్లనై, లెక్కకు మిక్కుటమైన నల్లకలువలచేఁ దట్టమగు కాంతులచే నీలమై, నానావర్ణములు గల తివాసివలె నుండు పంపాసరోవరముఁజూచి వ్రతనిష్ఠగల మునులతోఁ గూడిన దాని మహిమకు నాశ్చర్యపడి నేత్రానందముగా దానిని జూచుచుఁబోయి.

తే. దానికిని నాతిదూరాన♦మాననీయ, మగు మతంగసరసమున ♦ నా ధరాధి
పతికుమారులు దోఁగి త♦త్తీరంతరమ్య, వనములను తిలకించుచుఁ జనుచునుండ.

నాతిదూరాసన్న = కొంచెము దూరమునను, మానసీయ = గౌరవింపఁదగినది, మతంగసరసమున = మతంగుని సరోవరమునందు, తోఁగి = మునిఁగి, తత్ = దానికి, సాంత = సమీపమున నుండు, రమ్య = మనోహరములగు, తిలకించుచుక్ = చూచుచు.

తా. దానికిఁ గొంచెము దూరమునందు గౌరనయోగ్యమైన మతంగు కొలని యందు స్నానముచేసి యా రాజకుమారులు ఆ సమీపమునన్నున్న యందములైన వనములను జూచుచు పోవుచుండఁగా.

తే. లలితలతికావిరాజిత♦తిలకబీజ, పూరకరసీరయుత భాం♦శీరస ష్ట
పర్ణ కేతకనిచుళాగ్ర♦నవవిభాసి,త మయి భూషితప్రమద నాఁ ♦ దనరుదాని.

లలిత + లతికా + విరాజితి = అందములైన తీఁగలచేఁ బ్రకాశించు, తిలక = బొట్టుగుచెట్లు, బీజపూరక = మాదిఫలముచెట్లు, కరవీర = గన్నేరుచెట్లు, కుంద = మొల్లతీఁగలు, భాంకర = మల్లెచెట్లు, స ప్తపర్ణ = ఏడాకుల యురటిచెట్లు, కేతక = మొగలిచెట్లు,నిచుళ = ఎఱ్ఱగన్నేరు,ఆగ్రమనన = (ఆగ్ర + నన) పూమిడితోఁపు వీనిచే, విభాసితమై = ప్రకాశించునదియై,భూషితప్రమదనాక్ = అలంకరింపఁబడిన తరుణియో యన్నట్లు, తనరుదాని = ఒప్పుచున్న దానిని.

తా. అందములైన తీఁగలచేఁ బ్రకాశించు బొట్టుగుచెట్లు, మాదిఫలనృక్షములు, గన్నేరులు, మొల్లతీఁగలు, మల్లులు, ఏడాకుల యురటులు, మొగలిచెట్లు, ఎఱ్ఱ గన్నేరులు, మూనిడితోఁపులు వీనిచేఁ బ్రకాశించుచు సలంకరింపఁబడిన పడుచున లె నుండుదానిని.

తే. కీరకోయష్టికార్జున♦హారిపక్ష్, చయనినాదితసమును ♦ స్ఫటిక శుద్ధ
వారి నిర్మలవాలుకఁ ♦ బంప డెండి, జేరి తమ్మున కనియె (శ్రీ) ♦ సీతనేత.

కీర = చిలుకలు, కోయష్టిక = చీఁకుకొక్కిరలు, అర్జున = నెమిళ్ళు అనెడి, హారి = మనోహారములయిన, పక్షిచయ = పక్షులసమూహముచే, నినాదిత = ధ్వని, కలఁదిగా జేయఁబడిన, వనమును = తోఁపును, ఎలమి = సంతోషముతో, రాగము = ప్రేమ.

వనము పై పద్యమున శృంగారవతియగు పడుచుగాఁ జెప్పుటచేఁ గంఠ స్వరము దానికిఁ దగినట్లు చెప్పఁబడెను. శుభశకునమైన ముత్తైదువ దర్శనము సూచితము.

తా. చిలుకలు గ్రుడ్డికొంగలు నెమిళ్ళు అను మనోహారములైన పక్షుల ధ్వనికల వనమునుఁ జూచుచు సంతోషముతోఁ బోయి పంపఁజేరి రామచంద్రమూర్తి లక్ష్మణునితో నిట్లనియె.

కం. ఈ పంపాతీరంబున, నేపారెడు ఋశ్యమూక♦పృథ్వీధర మం
దాపుణ్యుఁడు సుగ్రీవుం, డీపట్ల వసించుచుండు♦నిష్టులతోడన్. ౧౭౮3

పృథ్వీధరము = పర్వతము.

తా. ఈ పంపయొడ్డుననుండు బుశ్యమూక పర్వతమునందు ఆ ప్రాణాత్ముండైన సుగ్రీవుడు డిప్పుడు మిత్రులతో వసించుచుండును.

క. దీనుండ నై రాజ్యశ్రీ, హీనుండ నై సీతఁ బాసి ♦ యెట్లు మనవచ్చున్
గాన దివాకరతనయుని, గానఁగ నీ వరుగ వచ్చి ♦ కార్యము పొంకున్.

దీనుండనై = దుఃఖితప్రుండనై, రాజ్యశ్రీహీనుండనై = రాజ్యలక్ష్మి లేని వాఁడనై, మనవచ్చున్ = బ్రతుకవచ్చును, దివాకరతనయున్ = సూర్యపుత్రుఁడగు సుగ్రీవుని, కార్యముపొంకున్ = మనపనికొఱకు.

తా. శోకితప్రుండనై రాజ్యము పోయ్పోయి, భార్యను పోఁగొట్టుకొని యెట్లు బ్రదుకనేర్తును? కావున మనకార్యము నిమిత్తమై సుగ్రీవునిఁ జూడ నీవు పొమ్ము. నేను బోవుట మర్యాదగాదు.

దుఃఖమువచ్చినను రాజ్యమైన నుండిన నది సహ్యముగ నుండును. రాజ్యము పోయినను భార్యయైననుండిన ఆదుఃఖము తెలియకయుండును. అన్నిటిని పోఁగొట్టుకొని దుఃఖించుచు మనచేతి క్రిందివాఁడగు వానరునొద్దకు నే నేమని వత్తును? నీవే పోయి సంధి కుదుర్చుకొని రమ్ము.

క. అని లక్ష్మణసహితుండై, యినకులచంద్రుఁడు విషాద♦భృశతాపితుఁడై
తనయనుఁగుఁదమ్ముతోఁ బం,పను దృష్టిమనోహరైక♦భాగముఁ జేరెన్.

తా. ఈప్రకారము లక్ష్మణునితోఁ జెప్పుచు రామచంద్రమూర్తి యధికదుఃఖముచేఁ దపించి (తన సామంతరాజునొద్దకుఁ దాను దీనుండై కార్యార్థియై పోవుట సుఃఖకరము గదా) తన చిన్నతమ్మునితోఁ బంపాతీరమునఁ జూచుటకు నింపైన స్థలముఁజేరెను.

మానిని. ఈవిధి దుఃఖకరంబులఁ గానల ♦ నెల్లను దాఁటి క్రమంబుగ వి
ఘ్నావళిఁ బాయఁగఁ జేయుచు దవ్వు ప్ర ♦ యాణముచేసి మనోజ్ఞకనా
నావిధిపక్షిసమాకులఁ బంపను ♦ నవ్యజలాశయస్థ్యమ నా
భూవరనందనయుగ్మము గాంచి యు♦పూర్వముదంబున నుల్లసిలెన్.

తా. ఈ ప్రకారము దుఃఖముల కలిగించు నడవులనెల్ల వగుసగ దాఁటి నడుమ నడుమవచ్చిన విఘ్నములనెల్లఁ దొలగించుకొనుచు దూరప్రయాణముచేసి మనోహరములై యనేకవిధములయిన పక్షులచేనిండిన యందమైన కొలఁకగు పంపను జేరి, యిన్ని దినములుగ నెఱుంగని సంతోషముచే రాజకుమారు లిరువురు ముఖవికాసము నొందినవారైరి.

అభ్రమండలమునుజొచ్చు జలజాప్తులీల మబ్బుమాటునకుఁ బోయిన సూర్యుని

వలెనని చెప్పఁబడెను. ఇప్పు డా మబ్బు తొలఁగిపోయెను. సూర్యుఁడు యథాప్రకారము ప్రకాశింపఁబోవుచున్నాఁడు.

ఆరణ్యకాండాంతపద్యములు

కం. రామా! గుణధామా! రిపు, భీమా! సౌందర్యకామ! ♦ విశ్రుతతేజ
స్సోమా! శుభనామా! రుచి, సీమా! లసదొంటిమిట్ట ♦ సీతారామా! ౧-౮౭౭

రామచంద్రా! ఆశ్రితరక్షణాది కల్యాణగుణములకు స్థానమైనవాఁడా! దీనిచే ఋషుల శరణాగతి సభయప్రదానము చెప్పఁబడెను. రిపుభీమా = శత్రువులకు భయంకరుఁడా! దీనిచే విరాధఖరాది రాక్షసవధ చెప్పఁబడెను. సౌందర్యకామా = అందమునందు మన్మథుఁడా! తరుణులు ప్రాప్తరూపులని చెప్పిన శూర్పణఖావాక్యములు స్మరింపనగు. విశ్రుత = ప్రసిద్ధికెక్కిన, తేజస్ = తేజమునందు. సోమా = చంద్రుఁడా, శుభనామా = పాపముల హరించి మేలును గలిగించు నామము గలవాఁడా, రుచి సీమా = కాంతికి పుట్టిమేరయైనవాఁడా. అందఱు కాంతులు సీయనకాంతికి లోపడిన వని భావము. లసత్ = ప్రకాశించు, ఒంటిమిట్టయందలి సీతావిశిష్టుఁడైన శ్రీరామచంద్రమూర్తీ! పాహి పాహి పాహి!

చ. అయగతి వందనీయ దుర♦వాప్తపదార్థరతైకచేతనో
చ్చయసువిదూర యింద్రియవ♦శంగత దేహిభృశార్తి మోక్షణా౨-
వ్యయదయ యాజనంజవని♦బద్ధసదైకగతీ మహామతీ
జయజయ ధర్మభృద్వర ప్ర♦శస్తసమస్త గుణైకమందిరా. ౧-౮౭౮

అయగతి = శుభకరమైన నడకగలవాఁడా. ఈయన యరణ్యమునకు వచ్చుటకు వాస్తవకారణము ఋషులకు మేలుచేయనేకదా. వందనీయ = ఋషుల నమస్కారమునకుఁ యోగ్యుఁడైనవాఁడా. దురవాప్త = పొందఁదగని, పదార్థ = వస్తువులయందు, రత = ఆశగల, ఏకచేతన = ప్రధానముగాఁగల మనస్సు గలవారి, ఉచ్చయ = సమూహమునకు, సుదూర = మిగుల దవ్వైనవాఁడా. సీతాదేవి ప్రాకృత మాయామృగముపై మనస్సు పోనిచ్చుటచేఁగదా శ్రీరామచంద్రమూర్తి యామెను వదలిపెట్టి దూరము పోయెను, ఇంద్రియ వశంగత = వంశగతేంద్రియుఁడనిభావము. ఇంద్రియములను తన వశముచేసికొనిన దేహి = జీవుల = ఋషుల, భృశార్తి = విస్తారమైన దుఃఖమును, మోక్షణ = పోఁగొట్టుటయందు, అవ్యయదయ = క్షీణింపని దయగలవాఁడా, ఆజవంజవ = సంసారమున, నిబద్ధ = బాగుగఁ గట్టఁబడిన, సత్ = మంచి, ఏక = ఒక టేయగు, సదా = సర్వదశల—ఏక = ఒక్క టేయగు, గతీ = యుపాయమైనవాఁడా, జటాయువునకు మోక్షము దీనిచే సూచితము. సంసారులకు మోక్షము కైంకర్యముచేఁదప్ప వేఱొకవిధముగా రాదనిభావము. మహామతీ = గొప్పమనస్సు గలవాఁడా, జయజయ = జయముకలుగునుగాక! జయ

ము కలుగునుగాక! ధర్మభృత్ + వర = (1) వింటిని పట్టెడువారిలో శ్రేష్ఠుఁడా, (2) ధర్మమును భరించి రక్షించువారిలో శ్రేష్ఠుఁడా, ప్రశస్త = మిగులఁ గొనియాడఁబడు, సమస్త = సకల, గుణ = వాత్సల్యసౌశీల్యౌదార్యదయాదిగుణములకు, ఏక = ఒకటియే యైన, మందిరా = వాసస్థానమైనవాఁడా.

మందాక్రాంత. ధీరా! యూర్ధ్వేశ శుచినముచి ♦ ద్వేషిదిక్సాంఖ్యపద్యో
దారారణ్యప్రథితచరితో ♦ ద్దామ వాత్సల్యసీమా
క్రూరారాతిక్రథనకలిత ♦ క్రూరకోపా యపాపా
వారాశీడ్జాకమలమధుపా ♦ భక్తహృత్పద్మసద్మా. ౧-౮౯

ధీరా = ధైర్యముగలవాఁడా, ఊర్ధ్వ = పడిదిక్కులలో నూర్ధ్వము తొమ్మిద నది, ఈశా = ఈశాన్యదిక్కు ఎనిమిదవది, శుచి = ఆగ్నేయము రెండవది, నముచి ద్వేషిదిక్ = ఇంద్రునిదిశ మొదటిది, ౯-౮-౭-౧ వీనిని తలక్రిందుగఁ జూచిన ౧౮౯ యగును. సాంఖ్య = సంఖ్యగల, పద్య = పద్యములచేఁ (అనఁగా నీకాండ మందు ౧౮౯ పద్యములున్నవని యర్థము.) ఉదార = గొప్పదగు, అరణ్య = వనమునందు, ప్రథిత = ప్రసిద్ధికెక్కిన, చరిత = చరిత్రముచే, ఉద్దామ = గొప్పయైనవాఁడా, వాత్సల్య = కరుణకు, సీమా = ఎల్లయయినవాఁడా, క్రూరారాతి = క్రూరులైన శత్రువుల, క్రథన = వధించుటయందు, కలిత = తెచ్చుకొనఁబడిన, 'కలితకామధేనుః' అని ప్రమాణము. క్రూరకోపా = తీవ్రమైన కోపముగలవాఁడా! శత్రువు లెంత క్రూరులో యీయనకోప మంత క్రూరమని తెలుపుటకై క్రూరశబ్దమే రెండుస్థలములఁ బ్రయోగింపఁబడెను. అపాపా = అపహతపాప్మా, పాపస్పర్శ లేనివాఁడా, వారాశీట్ + జా = సముద్రతనయ యగు లక్ష్మీదేవి యనెడి, కమల = తామరకు, మధుపా = తుమ్మెదయగువాఁడా, భక్తహృత్ = భక్తుల హృదయమనెడి, పద్మ = కమలము, సద్మా = గృహముగాఁ గలవాఁడా.

— గద్యము. —

సీ. తనపాదభక్తుల ♦ తనయునిగాఁ జేసి యనుకంపవీక్షించె ♦ జననమంద
ఆవలఁ దాలక్ష్మ్మ♦ణార్యుఁడై రక్షించి రామాయణం బను♦గ్రహముచేసె
స్వీయమంత్రంబును♦జేట్లూరినరసింహ, దేశికుండై యుప♦దేశమిచ్చె
ఏకశిలానగ♦రాకుఁడై గ్రహియించి, యాంధ్రవాల్మీకిరా♦మాయణంబు
వ్యాఖ్యదానికిపుడు♦వ్రాయించుకొనియెను, గరిమెతోడను వన♦కాండమునకు
వాసుదాసుచేత స్వ♦ప్రభావంబును, బ్రకటపఱుప రామ♦భద్రవిభుఁడు.

ఇది శ్రీమద్రామచంద్ర చరణారవింద మిళిందాయమాన,
మానసత్వమహావైభవ వావిళ్ళకొలను రామచంద్ర
రాయతనూభవ సుజనవిధేయ సుబ్బరాయ
(వా సు దా స) నామధేయప్రణీతంబైన
మందరాఖ్య స్వయంకృత వ్యాఖ్యాన
సమేత శ్రీమదాంధ్ర వాల్మీకి
రామాయణమను నిర్వచన
మహాకావ్యంబునందు
నారణ్యకాండము

శ్రీ రా మా ర్ప ణ మ స్తు.

శ్రీ. శ్రీ. శ్రీ.

శ్లో॥ నమోస్తురామాయ సలక్ష్మణాయ, నమోస్తు దేవ్యై జనకాత్మజాయై।
నమోస్తు వాతాత్మభువే వరాయ, నమోస్తు వల్మీకభవాయ తస్మై॥